శ్రీరస్తు.

శ్రీకృష్ణాయ పరబ్రహ్మణే నమః.

ఆంధ్ర శ్రీవిష్ణుపురాణము.

శ్రీవెన్నెలకంటి సూరనార్య ప్రణీతము.

చెన్నపురి:

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్

వారిచేఁ బ్రకటితము.

1923.

All Rights Reserved.

"VAVILLA" Press, Madras.

పీఠిక.

విష్ణుపురాణమును దెనిఁగించినది వెన్నెలకంటి సూరయకవి. ఇతఁడు నియోగి బ్రాహ్మణుఁడు. తాత సూరనామాత్యుఁడు, తండ్రి అమరనామాత్యుఁడు. హారితస గోత్రుఁడు. విష్ణుపురాణముదక్క నితరగ్రంథము లేవి రచించెనో తెలియదు. గద్యములో నీకవి విష్ణుపురాణము బ్రహ్మాండపురాణములోని దని తలంచి కాఁబోలు "ఆదిపురాణం బగుబ్రహ్మాండంబునందలి పరాశరసంహిత యైనవిష్ణుపురాణమునందు" అని వ్రాసినాఁడు. ఇది యెట్లు పొసఁగునో తోఁపదు. అష్టాదశపురాణములలో విష్ణుపురాణ మొక్కటి. చూడుఁడు —

*శ్లో. "బ్రాహ్మం పాద్మం వైష్ణవం చ శైవం లైంగం చ గారుడం
నారదీయం భాగవతమాగ్నేయం స్కాందసంజ్ఞికమ్
భవిష్యం బ్రహ్మవైవర్తమ్ మార్కండేయం చ వామనమ్
వారాహమత్స్యకౌర్మాణి బ్రహ్మాండాఖ్యమితి త్రిషట్."

పురాణములయందు బ్రహ్మాండాంతర్గతమని విష్ణుపురాణము నేరేని చెప్పిరేమో ? విచారణీయము.

విష్ణుపురాణము మూలమును నెనుబదివేలగ్రంథముగా (పరాశరమహర్షి చెప్పినటుల) వ్యాసులవారు రచించిరి. ఇది రెండుభాగములు. దాదాపుగా మొదటిభాగమును వెన్నెలకంటి సూరనకవి తెనిఁగించినాఁడు. రెండవభాగమునందు వివిధధర్మములు, వ్రతనియమాదులు, ధర్మశాస్త్రరహస్యములు, అర్థశాస్త్రము,

---

*బ్రహ్మాండము, విష్ణుపురాణములకు సంబంధములేదని యీకవియే చెప్పినాఁడు. చూడుఁడు.—

మ. "భువి బ్రహ్మాండము వామనంబు గరుడంబుఁ స్కాందముఁ గూర్మభా
గవతాగ్నేయకమాత్స్యలైంగములు మార్కండేయముఁ బాద్మవై
ష్ణవశైవంబులు నారదీయము భవిష్యద్బ్రహ్మకైవర్తది
వ్యవరాహంబులు నాఁ బురాణములు మున్వ్యాఖ్యేయ విప్రోత్తమా." (విష్ణుపు. ఆ 4-ప 99.)

A

వేదాంతము, జ్యోతిషము నిరూపింపఁబడెను. రెండవభాగమును సూరన తెనిఁగింప లేదు. పూర్వభాగము విష్ణుప్రభావాదికములు, శ్రీకృష్ణజీవితము తెలుపుచిత్రకథలు కలది గావుననే యిక్కవి వలయుచోటులఁ బెంచియుఁ గుదించియు నాంధ్రీకరణమునఁ గ్రొత్తత్రోవలుదీసి యొక్క చక్కనికావ్యగ్రంథముగాఁ దెనిఁగించినాఁడు. సంస్కృతమునున్న విష్ణుపురాణమునకుఁ జరిత్రదృష్టితోఁ జూచినను గొప్పవిలువ గలదు. పురాణములన్నియు వ్యాసకల్పితములు గావను పాశ్చాత్యనాగరకులు సైతము భారతముతోఁబాటు దాదాపుగా విష్ణుపురాణముకూడఁ బూర్వతరమని విశ్వసించుచున్నారు. పురాణలక్షణములని చెప్పఁబడు,

శ్లో. "సర్గశ్చ ప్రతిసర్గశ్చ వంశమన్వంతరాణి చ
వంశానుచరితం చేతి పురాణం పంచలక్షణమ్"

అను నైదులక్షణములు విష్ణుపురాణమున సక్రమముగా సరిపడియున్నవి. అన్ని విధముల గణనీయమని పేరొంది సాత్త్వికపురాణరాజములలో నొకటి యని ప్రసిద్ధిగాంచినయీవిష్ణుపురాణమును సరసముగాఁ దెనిఁగించి యాంధ్రలోకమునకుఁ బ్రసాదించిన వెన్నెలకంటి సూరనార్యుఁడు ఆంధ్రలోకమునకుఁ బ్రశంసాపాత్రుఁడు. విష్ణుపురాణప్రశస్తి నీక్రిందివిధముగా సూరనార్యుఁడు బేర్కొనినాఁడు.

సీ. "వేదంబులందు నెల్ల వేదంబు ధర్మశాస్త్రంబులలోపల ధర్మశాస్త్ర
మాగమార్థములలో నాగమార్థం బగు జ్యోతిషంబులలోన జ్యోతిషంబు
బహుపురాణములలోపల పురాణం బితిహాసంబులం దితిహాస మఖిల
నీతిశాస్త్రములలో నీతిశాస్త్రము మహాయోగవిద్యలలోన యోగవిద్య
తే. కావ్యములలోనఁ గావ్యంబు భవ్యతరము, సకలలోకైకవేద్యంబు సకలసుకవి
చిత్తరంజనకారణం బుత్తమంబు, క్షోణి నొప్పారు విష్ణుపురాణ మనఘ."

భాగవతమునందుఁ బేర్కొనఁబడిన విష్ణుభక్తులకథలలోఁ జాలభాగ మిందుఁ గలవు. శ్రీకృష్ణావతారఘట్టము హరివంశమునందును భాగవతమునందును విష్ణుపురాణమునందును గలదు గాని కథాభాగములలోఁ గొంచెము వ్యత్యాసము గలదు. చారిత్రకదృష్టితో నరయువారు విష్ణుపురాణమునుండి శ్రీకృష్ణునిజీవితరహస్యములు గ్రహించుచున్నారు. సకలపురాణసారభూతము పవిత్రతరమునగు నీవిష్ణుపురాణమునందలి యుత్తరభాగము కవితాకళ కంతగా సంబంధించినది కాదని కాఁబోలును సూరనార్యుఁడు తెలిఁగింపక విడిచినది !

విష్ణుపురాణము నంకితముగాఁ గొన్నధన్యుఁడు రావూరి రాఘవరెడ్డి. ఈయన పంటరెడ్డికులజుఁడు. యానపాలగోత్రుఁడు. రాజధాని గుడ్లూరు. సూరనార్యుఁడు గుడ్లూరు నీవిధముగా నభివర్ణించియున్నాఁడు —

సీ. "గౌరీసమేతుఁడై గరిమతో నేవీట నేపారు నీలకంఠేశ్వరుండు
వారాశికన్యతో వర్తించు నేవీట గిరిభేదినుతుఁడైన కేశవుండు
యోగినీసహితయై యొప్పారు నేవీటఁ బసిఁడిపోలేరమ్మ భవునికొమ్మ
పాపవినాశ యై ప్రవహించు నేవీట మన్నేఱు మిన్నేటిమాఱు టగుచు
ఆ. కుంజరములు వేయి కొలువంగ నేవీట, గొడగుచక్రవర్తి పుడమి యేలె
నట్టిరాజధానియై యొప్పు గుడ్లూరి, నొనర నేలుచుండి యొక్కనాఁడు." (ఆ. 1 ప. 16)

ఇందుఁ బేర్కొనఁబడిన గుడ్లూరును, భారతాంధ్రీకర్తలలో నొకఁడగు శంభుదాసు నివాసస్థలమగు గుడ్లూరును నొకటియె. శంభుదాసుఁడు తనగుడ్లూరును గూడ నీలకంఠస్థానమని యభివర్ణించినాఁడు.

సీ. "... ... ...
నందనుం డిలఁ బాకనాటిలో నీలకంఠేశ్వరస్థానమై యొసఁగ మెసఁగు
గుడ్లూరు కొలువుగ గుణగరిష్ఠత నొప్పుధన్యుఁడు ధర్మైకతత్పరాత్ముఁ"

డెఱ్ఱనార్యుఁడు—(భారతారణ్యపర్వము.)

భారత, హరివంశ, నృసింహపురాణాదిమహాగ్రంథరచనమున కాలవాలమైన గుడ్లూరు విష్ణుపురాణరచనమునకుఁగూడ మాతృభూమి యగుట స్థలవిశేషము కానోపు. కృతిభర్తయగు రాఘవరెడ్డి సప్తమచక్రవర్తి యనియు, ధర్మమూర్తి యనియు, భాషాపోషకుఁ డనియుఁ బ్రఖ్యాతిగాంచిన అనవేమారెడ్డివంశమున జనించినవాఁడు. కవియో అనవేమారెడ్డికిని ఆయనసహోదరుఁడగు అనపోతారెడ్డికిని గ్రంథసముదాయ మంకితముగా నొసంగిన వెన్నెలకంటి సూర్యకవివంశము లోనివాఁడు. కృతికర్తకును గృతిభర్తకును గల్గిన యీవిష్ణుపురాణవిషయిక సంబంధ మాకారణముచే నెంతయుఁ బొసఁగియున్నది. మహాకవియగు సూరనార్యునిచే విష్ణుపురాణము వ్రాయించి యంకితముగొని వాఙ్మయప్రపంచమున యశఃకాయుఁడై పేరొందిన రాఘవరెడ్డిసుకృతము ప్రశంసాపాత్రము. కృతిభర్త వంశావతారము విష్ణుపురాణమునుబట్టి నిర్ణయించినవిధ మిది.—

అనవేమారెడ్డి
అతనివంశమున
|
లింగారెడ్డి
|
పేరమరెడ్డి
|
తమ్మారెడ్డి
భార్య మాచమాంబ

బసవన్న భార్య అమలాంబ	అన్నారెడ్డి	లింగారెడ్డి

రాఘవరెడ్డి (కృతిభర్త)	తమ్మారెడ్డి	లక్ష్మారెడ్డి

వీరిలో బసవన్న ప్రముఖుఁడు. కృతిరచనాకాలమునకు వలయుఁ జరిత్రాంశము లీతని ప్రశంసాపద్యములనుండియే గ్రహింపవలసియున్నది. బసవన్న భార్య అమ్మలాంబ పాకనాటిలోని అల్లూరి అనమానా రెడ్డి మనుమరాలు. పెమ్మమహీపతి కుమార్తె. బసవన్ను గూర్చి సూరనార్యుఁ డిటులఁ బ్రశంసించినాఁడు.—

క. "వారలలోపల బసవ, క్ష్మారమణుఁడు పేరుపెంపు గలమన్నీఁడై
భూరిప్రతాపజయుల, త్కీరితుఁడై వెలసె నుదయగిరిరాజ్యమునన్." (ఆ. 1 ప. 37)

సీ. "కటకాధిపతి యైనగజపతిరాజుచేఁ బ్రతిలేనిపల్లకి బడవులందె
మహిమచేఁ గర్ణాటమండలాధిపుచేతఁ గడలేని రాజ్యభాగములు గాంచె
ప్రౌఢపౌరుషమున రాజిల్లి మెఱయఁగా మలకపజీర్ల తమ్మలికఁ జేసె
తెలగాణభూములఁగల మన్నెవారిచే బలవంతమునను గప్పములు గొనియె
తే. చాటుధాటీ నిరాఘాటఘోటకావ, లీఖురోద్ధూతనిబిడధూళీవిలిప్త
మండితాశాంగనాకుచమండలుండు, బాహుబలశాలి తమ్మయబసవవిభుఁడు." 41

కృతికర్త తండ్రియగు బసవనృపాలుఁడు గజపతులకాలమునందుండి యాందోళికాదిగౌరవములు బడసెను. కర్ణాటనృపులచే రాజ్యములను బడసెను. గజపతుల యనంతరము ఉదయగిరిదుర్గాధిపత్యముగూడ వహించెను. కాన బసవభూపాలుని కాలము తెలిసికొన యత్నించుదము. కృష్ణదేవరాయలకాలమున కొండవీడు,

కొండపల్లి, ఉదయగిరిగజపతుల స్వాధీనములో నుండెను. కృష్ణదేవరాయలే యీ మూఁడుదుర్గములను జయించెను; గజపతులమన్ననలను బొందుటయుఁ గర్ణాట రాజులమన్ననలచే నుదయగిరి రాజ్యముబడయుటయు కృష్ణదేవరాయలకు బసవ నృపతి సమకాలికుఁడు గాకున్నఁ బొసఁగదు. తరువాత అచ్యుతదేవరాయల కాలము ననో రామరాజుకాలముననో కృతికర్తయగు రాఘవరెడ్డి సూరనకవియు నుండి యుందురు. ఇందులకుఁ దగు నుపపత్తులను విచారింపవలసియున్నది.

వెన్నెలకంటి వెంకటాచలకవి శ్రీకృష్ణవిజయమను ప్రబంధము రచించుచు నందుఁ దనవంశజుఁడును బూర్వుఁడు నగు ప్రకృతసూరకవి నీవిధముగస్తుతించెను.

సీ. "సూరనకాంతిచే సూర్యప్రకాశుడు వేదాదివిద్యల వెలసినాఁడు
విష్ణుపురాణంబు వేడుకఁదెనిఁగించి విమలయశంబున వెలసినాఁడు
రావూరిబసవన్న రమణతోనిచ్చిన యలమొగుల్లూరగ్రహారమందె
వెలుగోటి తిమ్మ భూవిభునిచేఁగొనియె దా నాందోళికాచ్ఛత్రమగుపదవిని
తే. కవికపుట్టిల్లు వెన్నెలకంటియిల్లు, నసెను పౌరుషనామధేయంబు నిలిపె
సరసగుణములు గలిగిన సాధుసుకవి, మానినీయుఁడు సూరనామాత్యవరుఁడు."

ఈసూరనార్యునకు వెంకటాచలకవి ఆఱవపురుషుఁడు. సూరనార్యునికుమారుఁడు లక్ష్మన్న అతనికొడుకు చక్రప్ప వానికొడుకు గంగయ్య వానికొడుకు సూరపరాజు. అతనికొడుకు జగ్గన్న. జగ్గన్నకుమారుఁడు వెంకటాచలకవి. వెంకటాచలకవి తన పితామహునకుఁ బితామహుఁ డని విష్ణుపురాణకర్తను జెప్పి యతనినుండి వరుసగా వంశవృత్తము నొసంగినాఁడు. తనపితామహునివలన వెంకటాచలకవి ఆతనిపితామహుఁడగు నీసూరనకవి పుట్టుపూర్వోత్తరములు వినియుండును. సూరనార్యునియెడఁ జెప్పినవిశేషములు విశ్వాసపాత్రము లనుటలో సంశయింపఁ బనియుండదు. ఈపద్యసహాయమునఁ గవికాల మిఁక స్పష్టపడును. సూరనార్యునకు అందలము గొడుగు ఇచ్చి మన్నించిన వెలుగోటి తిమ్మనృపాలుఁ డెవఁడో శోధింప వలసియున్నది. గురుజాడ రామమూర్తిగారు, రేచెర్ల అనపోతనాయకుని కుమారుఁడగు తిమ్మనాయనినే వెలుగోటి తిమ్మభూపతి యని చెప్పి సూయలు చెప్పినటుల నితనికాలము క్రీ. శ. ౧౩౬౦ కాదనియు ౧౩౦౦ అనియు జెప్పిరి. ఈనిర్ణయము సర్వవిధములఁ బ్రమాదభూయిష్ఠమైనది.

రేచెర్లగోత్రీయులగు వెలమవీరులు ప్రతాపరుద్రదేవునికాలమువఱకుఁ గాకతీయులకడ సేనానాయకులుగ నుండిరి. ప్రతాపరుద్రుఁడు క్రీ. శ. ౧౩౨౫

లో బంధీకృతుఁ డైనదిమొదలు వీరు స్వతంత్రులైరి. స్వతంత్రరాజ్యస్థాపకులలో అనపోతనాయకుఁడు మొదటివాఁడు. ఈతఁడు మహాసంగరములలో గెల్చి దక్షిణాపథమునందలి యాంధ్రదేశమునంతయుఁ బాలించెను. క్రమముగా నీతనివంశజులు మ్లేచ్ఛరాజుల యొత్తిడి కాగఁజాలక పూర్వార్జితరాజ్యములు గోలుపోయి చివరకు దేవరకొండదుర్గమును రక్షించుకొనిరి. అక్కడఁ గూడ నిలువ వీలుజిక్కకపోవుటచేఁ దుంగభద్రదాటి కృష్ణదేవరాయకాలములో కర్నూలుమండలములోని వెలుగోటిలో రాజ్యము స్థాపించి రాయల కంకితులైరి. ఇట్లొనరించినది నిర్వాణరాయఁడప్ప. ఈయంశము లోకల్ రికార్డులందును కర్నూలుజిల్లా మాన్యుల్ లోను వెలుగోటివంశచరిత్రమునందును జెప్పఁబడినది నిర్వాణరాయఁడప్ప వెలుగోటిలోఁ గోటకట్టినది క్రీ. శ. ౧౪౩౦ ప్రాంతముననుండె నని చెప్పఁబడెను. అదిమొదలు రేచెర్లగోత్రీయులు వెలుగోటివారని పేరొందిరి తరువాత యాచనామము, వేంకటగిరిసంస్థానపాలనము సిద్ధించినది. ఇందుచేఁ బైనిపేర్కొనబడిన వెలుగోటి తిమ్మనృపాలుఁడు క్రీ. శ. ౧౪౩౦ కు ఈవలివాఁ డగుట స్పష్టము. నిర్వాణరాయఁడప్ప కుమారుఁడు మనుమఁడు మునిమనుమఁడు గూడ తిమ్మానాయకులె. ఈముగ్గురికిఁ బైనఁ దిమ్మానాయకుఁడు లేఁడు. ఉండెబో వానికి వెలుగోటివంశనామము లేదు. ముగ్గురు తిమ్మానాయకులలోఁ జివర తిమ్మానాయకుని కాలము క్రీ. శ. ౧౪౭౨- అనఁగా చంద్రగిరిలో తిరుమలదేవరాయలకుమారుఁడు రాజ్యమేలుకాలము. వెలుగోటి తిమ్మభూపాలునిశాసనములు రెండు లభించినవి అందొకటియగు నెల్లూరు రంగనాయకులగుడి ఉత్తరపుగోడమీఁదిశాసనము.

స్వస్తిశ్రీజయాభ్యుదయ శాలివాహనశకవర్షంబులు ౧౫౯౪ అగునేటి శ్రీముఖసం॥ వైశాఖ శు ౧౪ లు శ్రీమద్రాజాధిరాజ రాజపరమేశ్వర శ్రీవీరప్రతాప శ్రీరంగరాయదేవ మహారాయలు అయ్యవారికార్యకర్తలయిన వెలుగోటి తిమ్మపనాయనింగారి ముద్రకర్త వెంకటప్పనాయండు రాయలవారికిన్ని తిమ్మపనాయనికిన్ని పుణ్యముగాను......వివరం

వేంకటగిరి సంస్థానమునకుఁ జెందిన పొదిలెదుర్గాలయములో నున్న శిలాశాసనము.

స్వస్తిశ్రీ జయాభ్యుదయ శాలివాహనశకవర్షంబులు ౧౪౧౪ అగు స్వభాను సంవత్సర శ్రావణ శు ౧౦ లు శ్రీమతు రేచర్లగోత్రోద్భవులైన వెలిగోటి పెద తిమ్మానాయనింగారి పౌత్రులైన కొమారతిమ్మానాయనింగారి పుత్రులైన కుమార

కుమార చినతిమ్మానాయనింగారు పొదిలెస్థలం దేవబ్రాహ్మణులకు .... ఇచ్చిన ధర్మశాసనము.

మొదటిశాసనము క్రీ. శ. 1573 లోను రెండది క్రీ. శ. 1583 లోను నెలకొల్పఁబడినవి. నిర్వాణ రాయడప్ప వెలుగోటి యను నుపనామము సంపాదించినది 1530 ప్రాంతమునందు. వెన్నెలగంటి సూరనార్యుఁడు ఈముగ్గురు వెలుగోటి తిమ్మానాయకులలో రెండవతిమ్మానాయకుని కాలమునందున్నందున నీకవి క్రీ. శ. 1530 మొదలు 1555 లోఁగా నుండియుండెననుట సత్యము. ఈనిర్ణయమువలన బసవరెడ్డి కృష్ణరాయలకాలమునను దరువాతికాలమున నాతనితనయుఁడగు రాఘవరెడ్డియు నుండిరనుట సరిపడును ఇదిరెు నిర్వివాదమగు నిర్ణయము. *

గురుజాడ శ్రీరామమూర్తిగారు విష్ణుపురాణరచనాకాలము క్రీ.శ ౧౩౦౦ అనిరి. వీరేశలింగము పంతులువారు క్రీ. శ ౧౩౫౦——౧౩౬౦ అనిరి. లాక్షణిక కవులలో నెల్ల ప్రసిద్ధులగు నప్పకవ్యాదులు విష్ణుపురాణమునుండి యుదాహరణములు గైకొనలేదు. అల్లయవీరభద్రుని (కాలము ౧౪౨౬——౧౪౪౦) కూడఁ గూటస్థునిగఁ గృతిపతిఁజెప్పుకొనినాఁడు. ప్రకృతకవికి అనవేముని మెప్పించిన వెన్నెలకంటి సూర్యండును కృతిభర్తకు అనవేమారెడ్డి కూటస్థులు. ఆవలి తరములు తెలియవు. వీని నన్నింటిని సమన్వయించి చూడ విష్ణుపురాణరచనాకాలము పదునాఱవశతాబ్దాంతమనుట పొసఁగియున్నది. వంశీయుఁడొసంగిన యాధారము కృతిభర్తతండ్రినిఁగూర్చిన యాధారములుగూడ సాక్ష్యములైనవి. కృతిభర్తగురువగు తిరుమలతాతాచార్యునిబట్టి కాలనిర్ణయముసేయుట నిరాధారశ్రమ. పదునెనిమిదవ శతాబ్దముఁలోని ముద్దుపళని గురువుగూడ నొకతిరుమల తాతాచార్యులె. ఇంక మధ్యకాలమున నెందఱో కలరు. ఇట్టినిర్ణయముల విమర్శించుట వృథాకాలహరణము.

వెన్నెలకంటివారి కుటుంబము పూర్వవాసస్థలము నెల్లూరుమండలము. "కవులపుట్టిల్లు వెన్నెలకంటియిల్లు" అనువిశేషణమున కనుకూలముగా నీకుటుం

---

* విష్ణుపురాణ కృతిభర్తయగు బసవయరాఘవుఁడు క్రీ. శ. 1526-29 ప్రాంతమున నుండెననియుం నితనిశాసనము బట్టరువర్తుగారి శిలాశాసనముల వాల్యూము ౨ లో నెల్లూరుజిల్లా కనిగిరిశాసనములలోఁ జూడుమని వేటూరి ప్రభాకరశాస్త్రిగారు ప్రబంధరత్నావళి పీఠికలోఁ జెప్పిరి. ఆశాసనముచూచి విమర్శింపవలసిన యవసరమున్నది. ఈ యంశము పీఠికయంతయుఁ ముగిసినపిదపఁ జూచుటచేఁ జర్చింపఁజాలక పోతిమి. ఈ నిర్ణయము మేము నిరూపించినకాలమునకు సరిపడియున్నది.

బములందుఁ బలువురుకవు లుండియుందురు. మనకు అనవోతరెడ్డి కాలమునాటి వెన్నలకంటి సూర్యుఁడు, ప్రకృతగ్రంథకర్తయగు సూరనార్యుఁడు, కృష్ణవిజయ కర్తయగు వేంకటాచలకవి మాత్రమె పరిచితులు. ఇంక నీకుటుంబమున నెందఱు కవులుండిరో యేగ్రంథములు రచించిరో యెఱుంగరాదు. జక్కనచే విక్రమార్క చరిత్రము అంకితముగాఁగొన్న సిద్ధమంత్రి వెన్నెలకంటివంశజుఁడె. ఈయనకవియుఁ గవిపోషకుఁడునునై యున్నాఁడు ఇంక నీకుటుంబములో నెందఱుకవు లుండి యుండిరో ? వెన్నెలకంటివారి యిండ్లలో నెంతయో తాళపత్రపుస్తకభాండా రముగలదు. అది యేనాఁటికి శోధింపఁబడునో యెప్పటికి నూతనవిశేషములను గ్రహింపఁ గల్గుదుమో !

కృతిభర్తయగు రాఘవరెడ్డి అనవేమారెడ్డి వంశజుఁడని కవి స్పష్టముగాఁ జెప్పినాఁడుగాని వంశసంబంధము చెప్పలేదు దౌహిత్రసంతతిలోనివాఁడో పౌత్రసంతతివాఁడో రాఘవరెడ్డిని గుఱుతింప వీలుగాకయున్నది రాఘవరెడ్డికి నాతనిపూర్వులకుఁ జెప్పఁబడిన పల్లవాదిత్య, రాయవేశ్యాభుజంగ, చంచుమల చూరకార, హేమాద్రిదానచింతామణి మున్నగుబిరుదములు అనవేమాదులవే ! రాఘవరెడ్డియు నతనిపూర్వులును రెడ్డిసామ్రాజ్యము అస్తమించినపిదప సామాన్య గృహస్థులుగానుండి రాజసేవతోఁ గాలముగడిపిన భాషాభిమానులు. కృతి భర్తతండ్రి మఱలఁ గొంచెముగనో గొప్పగనో పూర్వగౌరవము నిలువఁ బెట్టినాఁడు. ఇతఁడు సూరకవికి మొగల్లూరను అగ్రహారమిచ్చినటులఁ జెప్పఁబడినది.

సూరనార్యుని కాలనిర్ణయమునుగూర్చి చర్చ యింతతో ముగించి యతని కవితానైపుణ్యమునుగూర్చి యించుక ప్రసంగించుదము. ప్రబంధరచనమునకుఁ బెద్దనార్యుఁడు త్రోవదీసినదాది ఆంధ్రవాఙ్మయమున లోకనూతన పరివర్తన మేర్ప డెను. తఱుచుగాఁ గవు లుపజ్ఞను గోలుపోయి వసుచరిత్రమునో మనుచరిత్ర మునో దృక్పథమునందుంచుకొని ప్రాఁత త్రోవలఁబోవ మొదలిడిరి. సూరనార్యుఁ డీయుగసంధిలో నున్నవాఁడు. ఆదికవుల నిరుపమానధారాశుద్ధియుఁ బ్రబంధ కవుల చిత్రకవితావిలాసము సూరనకవియొడఁ జూపట్టుట యొకవిశేషము. ఈతఁడు సంస్కృతసమాస జటిలముఁగను మిశ్రరీతిగను దేటతెనుంగుగను గవితరచించుటలో మిగుల గడుసరి. మొత్తముమీఁద నీతనికవిత ద్రాక్షాపాకములో నలరి యాపాత రమణీయముగా నున్నది. తిక్కన, శ్రీనాథుఁడు, ప్రబంధపరమేశ్వరుఁడు కథాభాగ ములలోఁ జూపునుద్వేగము వర్ణనాంశములలోఁ జూపు భావసౌష్టవము ప్రకృతి

వర్ణనములలోఁ జూపునిసర్గరమణీయభావసమృద్ధి సూరనార్యుని విష్ణుపురాణము లోఁదక్క నితరాధునికగ్రంథములలోఁ గానరాదు. నిరర్గళమగునీతనిశైలి కొన్ని కొన్నియెడల శ్రీనాథునిశైలి ననుకరించినతావులు గలవు. కొలఁదిగ కృత్యాది యందుఁ బ్రబంధకవుల వర్ణనపద్ధతి ననుకరించినాఁడు. అంతియగాని యితరస్థలము లలో సూరనార్యుఁడు తనకవిత స్వతంత్రరీతి నలరించినాఁడు. కథాంశములలో వచ్చు నాయారసముల నౌచితినెఱింగి సమయానుకూలముగ వర్ణించుటయందును గథాంశమును బెంచి గ్రంథప్రశస్తి నినుమడించుటయందును నీకవివరున కుత్సాహము మెండు. ఇంతియగాదు. మధ్యకాలపుఁ గవులవలె శృంగారము నతిమాత్రముగ వర్ణించి కథోద్వేగము చల్లార్పుట యీకవియెడఁ గానరాదు. విష్ణుపురాణము వంటి మహాపురాణము వ్రాయుట కీకవి యన్నివిధములఁ దగినవాఁడు. ద్వితీయాశ్వాసములోని మారిషవృత్తాంతము పంచమాశ్వాసములోని తారాశశాంక చరిత్రము జూచిన నీకవికిఁ గల శృంగారరసకల్పనమున నౌచితిఁగూడఁ గొంత వఱకు బాటించువాఁడని తెలిసికొనవచ్చును.

నరకాసురవధము, ప్రహ్లాదచరిత్రము, ధ్రువోపాఖ్యానము, శ్రీకృష్ణావతారఘట్టము, రుక్మిణికల్యాణము లోనగుకథాభాగము లీవిష్ణుపురాణమున సంగ్రహరూపముగ నున్నవి. పోతనరచనమునకుఁ దీసిపోవుచున్నది. ఈభేదము పోతన చిత్రకవితాప్రియుఁడు, సూరన నిరర్గళధారావశంవదుఁడు నగుటచే నేర్పడినది. కావున నాయాభాగములు గైకొని తారతమ్యచర్చ గావించుట యుచితముగాదని మాతలంపు.

విష్ణుపురాణమునందలి కథలకును భాగవతమునందలి కథలకును గొంత మార్పు కానవచ్చుచున్నది. కారణము తెలియదు. భాగవతమున ఉత్తానపాదునకు సునీతి పెద్దభార్యగను సురుచి చిన్నభార్యగను జెప్పఁబడియుండ విష్ణుపురాణములోఁ దలక్రిందుగా నున్నది. విష్ణుపురాణములో ధ్రువుఁడు తనంత తపమునకుఁ బోయినటులుండ భాగవతములో తల్లిమాటలమీఁద నేగినటులను, విష్ణుపురాణములో సప్తర్షులు ధ్రువునకు ద్వాదశాక్షరి నుపదేశించినటులుండ భాగవతములో నారద మహాముని వాసుదేవమహామంత్ర ముపదేశించినట్లును గలదు. విష్ణుపురాణములో దేవతలు మాయావినిబంపి ధ్రువునితపము కలచినటులుండ భాగవతములో నావిషయమే లేదు. ఈకథలో నింకనెన్నియోమార్పులు గలవు. ఇటులేఁ దక్కిన కథలలోఁగూడ మార్పు లారయనగును. పురాణములను జరిత్రదృష్టితో పషస్వ

యించువారి కీభేదములుఁ ముఖ్యముగాఁ బరిగణనీయములు. కథాభాగములందలి న్యూనాధికభేదములకతన సంస్కృతవిష్ణుపురాణము ప్రాచీనతరమని సుబోధమగును.

సుధీలోకమున కీకవి విన్నవించుకొనిన ప్రార్థనారూపముగానున్న యీ క్రింది

ఉ. "ఏను పరాశరుండు రచియించినవిష్ణుపురాణ మాంధ్రభా
షానిపుణోక్తులం బలుకఁజాలెదనంచుఁ దలంచినాఁడ శే
షానిలభుగ్విభుం డురుసహస్రశిరంబులఁ దాల్చు లోకముల్
హీనపుఁ బూరిపాము ధరియించెద నంచుఁ దలంచు చాడ్పునన్."

అనుపద్యమును, దానిక్రింద నాల్గుపద్యములును కుకవి నిందయొనరింపమియుఁ జూడ సూరనార్యుఁడు సత్త్వగుణప్రధానుఁడనియు విద్యావివాదములలోఁ బాల్గొని జీవితము గడపినవాఁడు కాఁడనియుఁ దోఁచును. విష్ణుపురాణము మొత్తముమీఁద నిర్దుష్టముగా నున్నది. వ్యాకరణదోషములుగఁ బూర్వులచే గణింపఁదగినవి కొన్నితావులలో లేకపోలేదు.

క్త్వార్థక ఇకారసంధులు.

మ. హిమవత్పర్వత కూటసానువులనుం డేతెంచు (ఆ. 2 ప. 322)

క. ఇత్యాద్యాహారంబులచే, నత్యాశ్య బడలికలు దీర నానంతోషం బయ్యున్నది (ఆ. 3 ప. 352)

ఇ కా ర సం ధు లు.

మ. బెడఁగుంజూపులు క్లిన్నదంతచయముల్ వెఱ్ఱాటలుల్ (ఆ. 3 ప. 274)

సీ. శైశవక్రీడాప్రసంగముల్ కొన్నేండ్లు కొన్నేండ్లు ముద్దుపల్కులబెడంగు (ఆ. 5 ప. 187)

ఇటులె యింకఁ గొన్నిస్వల్పలోపములు గలవు. సర్వసుగుణభరితమగు నీయుద్గ్రంథమునఁ గలస్వల్పలోపములు బరిగణనీయములు కావు. మొత్తముమీఁద నీకవిని కౌచికుఁడనియు నుచితజ్ఞుఁడనియు లాక్షణికుఁడనియుఁ జెప్పక తప్పదు. విష్ణుపురాణమున సూరనార్యుఁడు సందర్భానుసారముగా నవరసములకుఁ దావొసంగినాఁడు. వీరసమునందేని యితరకవుల ననుకరించినటులఁ గానరాదు. దుర్వాసునిశాపము పరశురామకథలో బీభత్సరౌద్రభయానకరసముల యుచ్ఛస్థితియుఁ బురూరవుఁడు భరతుఁడు లేడికొఱకును ఊర్వశికొఱకును బరితపించుఘట్టమునఁ గరుణరసము. ఇటులె యాయాస్థలములలో నితరరసములు యథాయోగ్యముగఁ బోషించి

నాఁడు. భూదేవి పృథుచక్రవర్తికి వెఱచి పాఱుటయు సముద్రమథనమును జడభరతచరిత్రమును మనోహరముగా నున్నవి. రామకథయుఁ గృష్ణాదులు బ్రాహ్మణకుమారుల బ్రదికించినకథయు నరకాసురవధయు మిగుల సంక్షేపింపఁబడుటచే నాభాగములలో రసము కొఱఁతపడినది. అవకాశమును బురస్కరించుకొని సూరనార్యుఁడు కవితానైపుణ్యము ప్రదర్శించినతావులు గొన్నికలవు.

అంత్యనియమము.

"మ. కనియెన్ భాగవతోత్తముండు త్రిజగత్కల్యాణవర్ధిష్ణునిన్
వనజాతాసనవాసవప్రభృతిదేవప్రాభవాధిష్ణునిన్
ఘనగర్వాంధనిశాచరేంద్రవరభాగ్యప్రక్రియాజిష్ణునిన్
కనదంభోధరకృష్ణునిన్ సుజనరక్షాతృష్ణునిన్ గృష్ణునిన్." (ఆ. 7 ప. 335)

ఉత్ప్రేక్షాలంకారము.

చ. పడమటివంకఁ గ్రుంక నురుభాస్కరబింబము తూర్పుకొండపైఁ
బొడిచిన చంద్రమండలముఁ బొల్పెసలారెఁ బయోజసంభవుం
డెడపక రాశి మానగతు లెక్కువ తక్కువ లైనకాలముల్
తడఁబడు నంచుఁ దూఁచునెడఁ ద్రాసునఁ దేలెడుచిప్పలో యనన్." (ఆ. 7 ప. 333)

అచ్చతెనుఁగుఁ గూర్పులు.

"క. పచ్చనికసవులు పసులను, విచ్చలవిడి మేయఁదోలి వేడుకతోఁ గ
న్నిచ్చకువచ్చిన యచ్చట, మెచ్చులతాళములలోన మెలఁగుచు నున్నన్." (ఆ. 7 ప.192)

విష్ణుపురాణమును ఈసూరనార్యుఁడెగాక పశుపతిపుత్త్రుఁ డగునాగనాథుఁ డనుకవియు క్రీ. శ. ౧౩౮౦ ప్రాంతమునఁ దెనిఁగించినాఁడు. ఇతఁడు ప్రౌఢకవి యని యాతనిశాసనశ్లోకములును విష్ణుపురాణములోనిదని ప్రబంధరత్నావళిలో నుదాహరింపఁబడిన యీక్రిందిపద్యమువలనను దెలియవచ్చును.

"ఉ. మాసరమయ్యె నంత మధుమాసము పాంథవిలాసినీజన
త్రాసము పుష్పబాణనవరాజ్యవిలాసము వల్లరీవధూ
హాసము మత్తకోకిలసమంచితపంచమనాదమంజిమ
వ్యాసము జీవలోకహృదయంగమసౌఖ్యవికాస మెంతయున్.

ఇంతవఱకీగ్రంథరాజము లభింపకపోవుట సంతాపకరము. ఆధునికుఁ డగు సీతారామసిద్ధాంతికవిగూడ విష్ణుపురాణమును బద్యకావ్యముగఁ దెనిఁగించెనట గాని

దానిని మేము చూడలేదు. తుపాకుల అనంతభూపతి విష్ణుపురాణమును వచనకావ్యముగా వ్రాసెను. అది ముద్రితమైనదటగాని మే మాప్రతిని జూడకుండుటచే నం దెంతవఱ కీపద్యకావ్యమునకు సంబంధముగలదో నిశ్చయింపలేకపోతిమి.

సూరనార్యుఁడు కవితారచనమున శ్రీనాథాదిపురాణకవులకు జోడైనవాఁడు. కొన్నియెడల ధారాశుద్ధి పద్యగమనము సమాసకల్పనము మున్నగువాని కీకవిరాజు శ్రీనాథునియెడ లక్ష్యభావ ముంచె ననుటకుఁ దార్కాణలు విష్ణుపురాణమున లేకపోలేదు. చర్చింప మొదలిడినవిషయము విస్తరమగునని విడిచితిమి.

విష్ణుపురాణము చిరకాలముక్రిందట బాజారుప్రతిగ ననేకదోషములతో ముద్రితమై ప్రతులు చెల్లిపోయెను. తదాదిగ నీమహాగ్రంథము ఆంధ్రభాషాప్రియులకు లభించుటయే కష్టమయ్యెను. సులలితముగ నాగ్రంథమును వ్రాఁతప్రతులతోఁ బోల్చి శుద్ధప్రతి వ్రాయించి లఘుటిప్పణముగూడ సమకూర్చి యాంధ్రలోకమునకు సమర్పించిన ఆంధ్రభాషాభిమానులగు బ్రహ్మశ్రీ వావిళ్ల వేంకటేశ్వరశాస్త్రులుగారి ప్రయత్నము ప్రశంసాపాత్రము. ఈ యుద్గ్రంథము మూలముతోఁ బోల్చి చూపుదమన్న ఎంతప్రయత్నించినను మూలము లభింపకపోయెను త్వరగఁ బీఠికవలయు నని ప్రకాశకులు సెలవిచ్చుటచే విశ్రాంతిభాగ్యమునకు నోఁచుకొనకున్నను బరిశ్రమజేసి యిటు వ్రాసితిమి. సాహాసమునకు క్షంతవ్యులము.

ఇట్లు భాషాసేవకులు,
శేషాద్రిరమణకవులు,
శతావధానులు.

నందిగామ.
20-8-1928.

పు.	ప.	తప్పు	ఒప్పు
149	21	మానులు	మనువులు
117	162	శ్రీకరంబుగ విభావరి	శ్రీకరంబు విభావరీ

విషయసూచిక.

విషయము. — పుట.

పీఠిక.

పద్యాంతములు ... 14

ప్రథమాశ్వాసము.

మైత్రేయుండు పరాశరమునివరునిఁగూర్చి కొన్నిప్రశ్నలు సేయుట ... 16
వాసుదేవశబ్దనిర్వచనము ... 20
సృష్టిక్రమము ... 21
నారాయణశబ్దనిర్వచనము ... 23
నిమేషాదిమహాకల్పపర్యంతకాలవిభాగక్రమము ... ,,
శ్రీమన్నారాయణుండు వరాహరూపంబునొంది సముద్రమగ్నంబైయున్న భూమిని నుద్ధరించుట. 24
నారాయణుండు బ్రహ్మరూపంబుదాల్చి దేవాసురమనుష్యాదుల సృజించినక్రమము 25
భృగుపులస్త్యాదులసృష్టిక్రమము ... 29
రుద్రోత్పత్త్యాదికథనము ... ,,
క్షీరసముద్రపుత్రి యని ప్రసిద్ధినొందియున్న లక్ష్మీదేవి భృగుపుత్రి యెట్లయ్యె ననుశంకను బరిహరించుట ... 31
దుర్వాసునిశాపంబువలన నింద్రునిసంపద సముద్రముపాలై పోవుట ... 32
సంపద్విహీనుం డైన యింద్రుండు బ్రహ్మపురస్సరుండై శ్రీమన్నారాయణసన్నిధి కేగుట. 37
ఇంద్రుండు శ్రీమన్నారాయణాజ్ఞచే రాక్షసులతోఁగూడి సముద్రమథనంబు సేయుట. 39
ఇంద్రుండు తనకుఁ బ్రత్యక్షం బైనలక్ష్మీదేవిని స్తోత్రముసేసి వరంబులు గొనుట ... 43
భృగ్వాదిమునికర్తృకసృష్టిక్రమము ... 45

ద్వితీయాశ్వాసము.

ధ్రువునిచరిత్రము ... 47
ఇంద్రుఁడు ధ్రువునితపము విఘ్నముచేయఁ బూనుట ... 52
ధ్రువునిపూర్వజన్మవృత్తాంతము ... 58
ధ్రువుండు విష్ణుదేవునివలన ధ్రువస్థానంబుఁ బడయుట ... ,,
వేనునిచరిత్రము ... 60
మునులు వేనుని శపించుట ... 62
పృథుచక్రవర్తిచరిత్రము ... 65
ప్రచేతసులు తపస్సుచేసి శ్రీహరివలన వరంబులు వడయుట ... 70
మారిషవృత్తాంతము చంద్రుండు ప్రచేతసులకుఁ జెప్పుట ... 73
మారిష యనుస్త్రీ పూర్వజన్మవృత్తాంతము ... 79
ప్రచేతసపుత్రుం డగుదక్షునిచరిత్రము ... 80
ప్రహ్లాదచరిత్రము ... 82
హిరణ్యకశిపుఁడు తనకు జ్ఞానోపదేశము చేయవచ్చినకొడుకును శిక్షించుట ... 87
భక్త్యతిశయముచే వినుతించు ప్రహ్లాదునకు శ్రీహరి ప్రత్యక్షంబగుట ... 88
చంద్రాదులయాధిపత్యవివరణము ... 94

విషయము. పుట.

తృతీయాశ్వాసము.

ప్రియవ్రతునివంశానువర్ణనము ... 96
జడభరతోపాఖ్యానము ... 130
ఋభుమహర్షి నిదాఘునకు తత్త్వోపదేశంబు సేయుట ... 141

చతుర్థాశ్వాసము.

మన్వంతరమనుపుత్త్రాదివివరణము ... 147
వ్యాసకృతవేదవిభాగాదిక్రమము ... 154
అష్టాదశపురాణముల యనుక్రమణికయు, చతుర్దశవిద్యల తెలివిడియు ... 158
యమయాతనానివృత్త్యుపాయమును దెలుపుట ... 159
యముండు తనకింకరులకు వైష్ణవమాహాత్మ్యమును దెలుపుట ... ,,
వైష్ణవలక్షణము ... 160
వర్ణాశ్రమ ధర్మాద్యభివర్ణనము ... 163
సదసత్కన్యకాస్వరూపనిరూపణము ... 169
గృహస్థసదాచారరూపములైన నిత్యకృత్యముల వివరించుట ... 170
పైతృకకర్మక్రమమును వివరించుట ... 178
నిమంత్రణబ్రాహ్మణనిరూపణము ... 179
శ్రాద్ధయోగ్యాయోగ్యద్రవ్యప్రశంస ... 182
నగ్నలక్షణము ... ,,
మాయామోహుండు తనమాయోక్తులచే నసురుల వేదబాహ్యులుగాఁ జేయుట ... 185
శతధన్వుం డనురాజు పాషండసంభాషణదోషంబున శునకాదిజన్మంబులఁ బొందుట. 188

పంచమాశ్వాసము.

సూర్యచంద్రవంశపురాజులచరిత్రములు ... 192
రేవతీబలరాములవివాహప్రకారము ... 196
సౌభరి యనుమునీంద్రుండు మాంధాతకూఁతులఁ బెండ్లియాడి భోగంబు లనుభవించుట. 206
సగరునిచరిత్రము ... 215
సౌదాసుండు వసిష్ఠశాపంబున నరమాంసభక్షకుం డగుట ... 220
శ్రీరామచరిత్రము ... 224
నిమిచక్రవర్తి వసిష్ఠశాపంబున విదేహుండై లోకులనేత్రముల నుండునట్లు దేవతలవలన వరంబు వడయుట ... 227
జనకవంశానుక్రమము ... 229

షష్ఠాశ్వాసము.

చంద్రవంశపురాజులచరిత్రము ... 232
తారాశశాంకకథ ... 233
పురూరవుండు ఊర్వశీసక్తుండై విహరించుట ... 239
పురూరవవంశానుక్రమము ... 245

విషయము.		పుట.
జమదగ్నివిశ్వామిత్రులజన్మప్రకారము	...	246
నహుషక్షత్రవృద్ధరజిప్రముఖులజననము	...	248
రజియనువాని కింద్రపదమువచ్చుట	...	249
యయాతిచరిత్రము	...	251
యదువంశమహిమానువర్ణనము	...	252
తనపుత్రుండగు విదర్భునకు వయోధికస్త్రీని పెండ్లిసేసిన జ్యామఘునివంశానుక్రమము.		255
సత్రాజిత్తునకు సూర్యునివలన శ్యమంతకమణి లభించుట	...	258
శ్యమంతకమణిమూలంబున శ్రీకృష్ణునకు జాంబవతీసత్యభామలు భార్యలగుట	...	261
సత్రాజిత్తుని జంపి శ్యమంతకము నపహరించిన శతధన్వుని శ్రీకృష్ణుండు సంహరించి అక్రూరునియొద్దనున్న ఆశ్యమంతకమణిని గ్రహించుట	...	263
శ్రీకృష్ణుం డక్రూరునకు శ్యమంతకమణి నొసంగుట	...	270
అనమిత్రప్రభృతులవంశానుక్రమము	...	271
పౌరవవంశానుక్రమము	...	276
కలియుగదోషాదివివరణము	...	277

సప్తమాశ్వాసము.

శ్రీకృష్ణావతారకథాప్రస్తావము	...	281
భూదేవి ప్రజాభారపీడితయై తనమనఃక్లేశమును బ్రహ్మకుఁ దెలుపుట	...	282
శ్రీకృష్ణావతారఘట్టము	...	286
వసుదేవుఁడు శ్రీకృష్ణునిఁజూడ గోకులంబునకు వచ్చుట	...	292
పూతనావధశకటాసురవిధ్వంసనాదివివరణము	...	293
రామకృష్ణుల జాతకర్మ నామకరణాదిప్రశంసనము	...	295
గోపికలు శ్రీకృష్ణునిదుండగములు యశోదతోఁ జెప్పుట	...	296
శ్రీకృష్ణుండు ఉలూఖలబద్ధుండై యమళార్జునభంజనంబు చేయుట	...	297
నందాదిగోపకులు రామకృష్ణసమేతులై బృందావనంబునకుఁబోవుట	...	298
కాళియమర్దనము	...	302
ధేనుకాసురసంహారము	...	305
బలభద్రుండు ప్రలంబాసురుని సంహరించుట	...	306
శరత్కాలవర్ణనము	...	308
శ్రీకృష్ణుఁడు గోవర్ధనపర్వతము నెత్తుట	...	309
శ్రీకృష్ణునిసన్నిధికి నింద్రుండు వచ్చుట	...	313
శ్రీకృష్ణుండు వేణుగానము సేయఁగా గోపికలు విని మోహించుట	...	315
రాసక్రీడావిహారము	...	318
అరిష్టాసురవధ	...	319
కంసుండు నారదువలన రామకృష్ణులప్రభావము విని సహింపక ధనుర్యాగవ్యాజంబున వారల మధురకుఁ దోడ్కొనిరమ్మని యక్రూరు నంపుట	...	,,
కేశి యనువాని వధించుటవలన నారదుండు కృష్ణునికిఁ గేశవుఁ డని పేరిడుట	...	321
అక్రూరుండు వ్రేపల్లెకువచ్చి భగవత్సందర్శనంబు సేయుట	...	322
గోపికలు శ్రీకృష్ణవిరహాభీతలై చింతించుట	...	325

విషయము.		పుట.
అక్రూరునకు యమునానదీజలములందు శ్రీకృష్ణభగవంతుఁడు ప్రత్యక్షమగుట	...	326
శ్రీకృష్ణుండు మధురాపురంబుఁ బ్రవేశించి రజకుని వధించి చలువవలువలు గొనుట		328
శ్రీకృష్ణుండు తనకు పరిమళగంధం బొసంగిన కుబ్జను సుందరాంగిగాఁ జేయుట	...	329
శ్రీకృష్ణుండు కంసుని ధనుర్యాగార్థ మలంకరింపఁబడినవిల్లు విఱుచుట	...	330
శ్రీకృష్ణబలభద్రులు కువలయాపీడం బను గజంబును చాణూరముష్టికులను మల్లులను జంపుట.		331
శ్రీకృష్ణుండు కంసుని సంహరించుట	...	333
ఉగ్రసేనుండు యాదవరాజ్యమందు పట్టాభిషిక్తుఁ డగుట	...	334

అష్టమాశ్వాసము.

శ్రీకృష్ణబలరాములు సాందీపునియొద్ద విద్యాభ్యాసంబు నేసి సాందీపునికి మృతపుత్త్రుని బ్రదికించియిచ్చుట	...	336
జరాసంధుండు పదునెనిమిదిమాఱులు మధురాపురముపై దండెత్తివచ్చి యోడిపోవుట.		337
ద్వారకానిర్మాణ కాలయవనవధ ముచికుందానుగ్రహాదివివరణము	...	338
బలభద్రుండు రేపల్లెకు వచ్చియుండి వరుణదేవునివలన వరంబుగొనుట	...	340
రుక్మిణీకల్యాణము	...	342
ప్రద్యుమ్నానిరుద్ధాదులచరిత్రములు	...	344
నరకాసురవధప్రస్తావము	...	346
శతాధికషోడశసహస్రకన్యాపరిగ్రహేంద్రలోకగమనాదిశ్రీకృష్ణదివ్యచరితానువర్ణనము.		349
పారిజాతాపహరణము	...	351
బాణాసురయుద్ధము	...	357
శ్రీకృష్ణుండు పౌండ్రకవాసుదేవుని సంహరించుట	...	359
దుర్వాసఋషిశాపవ్యాజంబున యాదవవంశము పరిసమాప్తినొందుట	...	362
శ్రీకృష్ణనిర్యాణము	...	366
అర్జునపరాజయము	...	367
అష్టావక్రచరిత్రము	...	368
కలియుగధర్మము	...	370
నైమిత్తికప్రాకృతాత్యంతికము లనెడుమూఁడుప్రళయముల వివరణము	...	373
దేహధారికిఁ గలుగుగర్భజన్మజరాదిక్లేశముల వివరణము	...	376
జన్మజరాదిక్లేశనివృత్తిహేతుభూత భగవచ్ఛబ్దవాసుదేవశబ్దవాచ్య వస్తువివేచనము	...	378
కేశిధ్వజఖాండిక్యజనకసంవాదము	...	380
కేశిధ్వజుండు ఖాండిక్యజనకునకు యోగవిద్య నుపదేశించుట	...	383
యమనియమాదియోగలక్షణములు	...	384
భావనాత్రయవివరణము	...	385
శ్రీవిష్ణుపురాణపఠనశ్రవణలేఖనాదిఫలవివేచనము	...	387

శ్రీ ర స్తు.

శ్రీ వి ష్ణు పు రా ణ ము

(స టి ప్ప ణ ము)

పీ ఠి క.

శా. కాంతాకుచహేమకుంభములపైఁ జెల్వారుకాశ్మీర మ
స్తోకంబై తనపేరురంబునఁ గడున్ శోభిల్లి దీప్తిచ్ఛటా
వ్యాకోచంబుగఁ గౌస్తుభంబునకు జోడై యున్న మోదించు సు
శ్లోకుం డబ్బసవేంద్రరాఘవున కిచ్చున్ సుస్థిరైశ్వర్యముల్. 1

ఉ. సల్లలితాస్యపంచకము శాఖలు చారుజటారుణద్యుతుల్
పల్లవకాంతి చందురుఁడు పక్వఫలంబు శిరోగ్రగంగ సం
ఫుల్లసుమంబు సత్కరుణ పుష్పరసం బగుచున్న పార్వతీ
వల్లభకల్పశాఖ బసవప్రభురాఘవు ధన్యుఁ జేయుతన్. 2

చ. సరసిజనాభునాభిజలజాతము పుట్టినయిల్లు సత్కవీ
శ్వరులకుఁ బల్కుఁదోడయినశారద పట్టపుదేవి వేదముల్
పరఁగువినోదవాక్యముల పద్ధతులై కనుపట్టు భారతీ
వరుఁడు శుభంబు లిచ్చు బసవప్రభురాఘవభూమిభర్తకున్. 3

మ. జననీస్తన్యము గ్రోలుప్రాయమున నుత్సాహంబుతో దేవతా
వనితల్ వేడుకపుట్టఁ దాళగతులన్ వాయించుచుం బాడఁగాఁ
గనదుల్లాసముతోడ బొజ్జ గదలంగా నాడులంబోదరుం
డనురాగంబున రాఘవప్రభుని నిత్యశ్రీయుతుం జేయుతన్. 4

---

1 హేమకుంభములు = బంగారుకుండలు, కాశ్మీరము=కుంకుమపువ్వు - కుంకుమపువ్వు చేర్చిన పరిమళచందనమని యర్థము. అస్తోకము=అల్పము కానిది-మిక్కుటము అనుట, పేరురంబునన్=విశాలమైన ఱొమ్మునందు, దీప్తిచ్ఛటావ్యాకోచంబు=కాంతిసమూహముచేత వికాసము నొందినది, సుశ్లోకుఁడు=మంచికీర్తిగలవాఁడు. 2 ఆస్యపంచకము=అయిదుముఖములు, అరుణద్యుతులు=ఎఱ్ఱనికాంతులు, శిరోగ్రగంగ=తలమీఁదనుండు గంగానది, సంఫుల్లసుమంబు=చక్కఁగా వికసించినపువ్వు, కల్పశాఖ=కల్పవృక్షము. 3 జలజాతము=తామర, శారద=సరస్వతి, పద్ధతి=మార్గము-సరణి, కనుపట్టు=కానఁబడు. 4 స్తన్యము=చనుఁబాలు, గ్రోలు=త్రాగు, లంబోదరుఁడు=వ్రేలుబొజ్జగలవాఁడు-వినాయకుఁడు,

చ. అరుదుగ నాదిలక్ష్మి పరిణయైన మహీసుతతోడఁ బంకజో
దరనిభుఁడై యయోధ్యఁ బ్రమదంబు చెలంగఁగ నుండునై వడిన్
వరవిభవంబుతోఁ జెదలువాడపురంబున నుండు రాఘవే
శ్వరుఁ డిలువేలుపై యొసఁగు సంతతమున్ గృతినాథుకోరికల్. 5

చ. మెఱసి శశాంకపోత మను మెచ్చులక్రొవ్విరి కొప్పు చెంగటన్
దుఱిమి కృపారసామృతము తొంగలిఱెప్పలతోడికన్నులన్
నెఱయఁగ యోగినీజనులు నెమ్మిమెయిన్ భజియింప నున్న మా
కరిముఖదేవుతల్లి దయఁ గాచుఁ గృతీశ్వరుఁ డైన రాఘవున్. 6

శా. వేదంబుల్ పరమార్థచోదితములై విఖ్యాతసాంగంబులై
యాదిం బంకజగర్భుచే రచితమైన ట్లంశషట్కంబునం
బాదై యుండ నొనర్చె వైష్ణవపురాణం బట్టి విజ్ఞానవి
ద్యాదీక్షాగురునిం బరాశరుని నిత్యప్రీతితోఁ గొల్చెదన్. 7

శా. ఆరూఢస్థితి నెల్లలోకములఁ బ్రఖ్యాతంబుగా భారత
శ్రీరామాయణముల్ రచించినమనీషిస్తుత్యచారిత్రులన్
సారస్ఫారగభీరచారుకవితాసంపన్నవాచాసుధా
ధారాసారవిహారులన్ గొలుతు వేదవ్యాసవాల్మీకులన్. 8

ఉ. మున్నిటి కాళిదాసకవిముఖ్యులకుం బ్రణమిల్లి వారిలో
నెన్నికగాఁ బ్రబంధపరమేశ్వరుఁ దిక్కనసోమయాజినిన్

నిత్యశ్రీయుతున్ = శాశ్వతమైన ఐశ్వర్యముతోఁ గూడుకొన్నవానిగా. 5 మహీసుతతోన్ = సీతతోడ, పంకజోదరనిభుఁడు = విష్ణువుతో సమానుఁడు, ప్రమదము = సంతోషము, చెలంగఁగన్ = అతిశయింపఁగా, ఇలువేలుపు = పరంపరగా తమ పెద్దలు సేవించెడు దేవత - గృహదేవత. 6 శశాంకపోతము = బాలచంద్రుఁడు, మెచ్చులక్రొవ్విరి = మెచ్చుకోఁదగిన క్రొత్తగా పూచినపువ్వు, చెంగటన్ = సమీపమునందు-దీని ప్రథమైకవచనము చెంగలి, తుఱిమి = చెరివి, కృపారసము = దయారసము, తొంగలిఱెప్పలతోడికన్నులన్ = వాలుగలకండెఱతోడి కన్నులయందు, నెఱయఁగన్ = వ్యాపింపఁగా, నెమ్మిమెయిన్ = భక్తితో, భజియింపన్ = సేవింపఁగా, కరిముఖదేవుతల్లి = వినాయకుని తల్లియగు పార్వతి. 7 పరమార్థచోదితములు = పరతత్త్వభావమును బోధించునవి, విఖ్యాతసాంగంబులు = ప్రసిద్ధములైన శిక్షాదిఅంగములతోఁ గూడినది, పంకజగర్భుచేన్ = బ్రహ్మచేత, అంశషట్కంబునన్ = ఆఱుఅంశములతో, పాదై = నెలకొనినదై, విజ్ఞానవిద్యాదీక్షాగురునిన్ = విశేషజ్ఞానయుక్తమైన విద్యకు దీక్షవహించిన యాచార్యుఁడైనవానిని. 8 ఆరూఢస్థితిన్ = మిక్కిలి నిలుకడ చెందినయునికిచేత, మనీషిస్తుత్యచారిత్రులన్ = విద్వాంసులచేత స్తోత్రము చేయఁదగిన చరిత్రగలవారిని, సారస్ఫారగభీరచారుకవితాసంపన్నవాచాసుధాధారాసారవిహారులన్ = రసవంతములును అర్థస్ఫురణకలవియు గంభీరములును మనోజ్ఞములు నై కవిత్వసంపత్తిగలవాక్కులనెడు అమృతధారావర్షమునందు విహరించునట్టివారిని. 9 ప్రణమిల్లి = నమస్కరించి, ఎన్నికగాన్ = లెక్కపెట్టినట్లు, ఇందు చెప్పఁబడినవార్థ

నన్నయభట్టు భాస్కరుని నాచనసోముని రంగనాథునిన్
వెన్నెలగంటిసూర్యుఁ బదివేలవిధంబులఁ గొల్చి భక్తితోన్. 9

ఉ. ఏను పరాశరుండు రచియించినవిష్ణుపురాణ మాంధ్రభా
షానిపుణోక్తులం బలుకఁజాలెద నంచుఁ దలంచినాఁడ శే
షానిలభుగ్విభుం డురుసహస్రశిరంబులఁ బాల్పులోకముల్
హీనపుఁబూరిపాము ధరియించెద నంచుఁ దలంచుచాడ్పునన్. 10

మ. హరిసంకీర్తన లైననాకవితయం దాక్షేపముల్ గల్గినన్
సరసత్వంబుల కామదిం దలఁపుఁడీ సర్వజ్ఞులై సత్కవుల్
కర మొప్పారెడుచంద్రబింబము కళంకగ్రస్తమయ్యున్ సుధా
పరిపూర్ణస్థితి నెల్లలోకముల సంభావ్యంబునం బొందదే. 11

ఉ. పన్నగశాయిసత్కథ లపారము లన్నియుఁ జెప్పనోపుదే
సన్నపుబుద్ధివాఁడవని సత్కవులాఁడిన విన్నవించెదన్
మున్ను పితామహుండు మునిముఖ్యులు విష్ణుపురాణపద్ధతుల్
కొన్నియె కాక యన్నియును గోరి నుతించిరె యేయుగంబులన్. 12

ఉ. తామరసాక్షుపుణ్యచరితంబు లనంతము లందులోపలన్
నామది భక్తియుక్తియును నానిపుణత్వము నెట్టి దట్టివా
చామలవృత్తి నెన్నెద సుధాంబుధిలోపలినీరు చూచి తృ
ట్కాముఁడు వచ్చి దప్పి యడఁగందగుమాత్రము గ్రోలుచాడ్పునన్. 13

ఉ. ఆదర మొప్పఁగా సుకవు లారసి చాటుతరప్రబంధసం
పాదము మేలుమే లనుచుఁ బల్కిన నొప్పు జగత్ప్రసిద్ధమై
కాదని తప్పఁబట్టి కొఱగామిఁ దలంచినఁ దొంటికాళిదా
సాదిమహాకవీశ్వరులకైనను నేరము లేకయుండునే. 14

వ. అని యిష్టదేవతాప్రార్థనంబును, పురాతనకవిస్తోత్రంబును, మదీయచిత్తసమా

ఆంధ్రకవులలో ముఖ్యులు అని తెలియవలెను. 10 అనిలభుగ్విభుండు = గాలిని భుజించువారైన పాములకురాజు, భూరిపాము = పసిరికపాము. 11 ఆక్షేపములు = ఆక్షేపింపఁదగినవిషయములు, సర్వజ్ఞులు = అన్నియుఁ దెలిసినవారు, కళంకగ్రస్తము = కళంకముయొక్క మంచియునికిగలది, సుధాపరిపూర్ణస్థితిన్ = అమృతముయొక్క నిండినయునికిచేత, సంభావ్యము = సంభావింపఁదగినది-గౌరవింపఁదగినది. 12 పన్నగశాయి = శేషుఁడుపాన్పుగాఁగల విష్ణువు, అపారములు = దరిలేనివి, సన్నము = అల్పము, పితామహుఁడు = బ్రహ్మ. 13 తామరసాక్షుఁడు = తామరలవంటి కన్నులుగల విష్ణువు, అనంతములు = అంతములేనివి, యుక్తి = కూడిక, నిపుణత్వము = నేర్పరితనము, వాచామల వృత్తి = వాక్కులయొక్క నిర్మలమైన వ్యాపారము, సుధాంబుధి = పాలసముద్రము, తృట్కాముఁడు = దప్పిచేత కోరఁబడినవాఁడు - దప్పిగొన్నవాఁడనుట. 14 చాటుతరప్రబంధసంపాదము = మిక్కిలి స్తోత్రార్హమయిన ప్రబంధమును కలుగఁజేయుట, మేలుమేలు = ఇది ప్రశంసార్థము, కొఱగామి = పనికిమాలినతనమును గా, తలంచినన్ = తలంచెడుపక్షమున. 15 ముద్రితము = ముద్రవేయఁ

ఘాతంబునుం జేసి శ్రీవిష్ణుపురాణవిజ్ఞానప్రవీణహృదయుండనై యుండునప్పుడు సకలసముద్రముద్రితాఖిలవసుంధరాచక్ర పరిపాలనపరాయణుండును, రూపనారాయణుండును, చటులకుటిలవిరోధియూథగహనధనంజయుండును, సంగ్రామధనంజయుండును, సంగరోత్సాహసంగత చతురంగసేనాసమేతారాతిగర్వాంధకారసముజ్జ్వలాదిత్యుండును, పల్లవాదిత్యుండును, సముద్దండప్రచండవిరోధిమండలేశ్వర ప్రాణానిలమండలాగ్రభుజంగుండును, రాయవేశ్యాభుజంగుండును, అనవరతసుకవినికరస్తోత్రవచనరచనాసమయనిర్వికారుండును, చంచుమలచూఱకారుండును, వేదశాస్త్రపురాణప్రవీణ భూసురాశీర్వాదప్రవర్ధమానగోత్రుండును, యానపాలగోత్రుండును, పంటవంశపయఃపయోరాశిరాకాశర్వరీశ్వరుండును, రావూరిపురవరాధీశ్వరుండును నైనబసవభూపాలురాఘవుండు.

సీ. గౌరీసమేతుఁడై గరిమతో నేవీట నేపారు నీలకంఠేశ్వరుండు
వారాశికన్యతో వర్తించు నేవీట గిరిభేదినుతుఁడైన కేశవుండు
యోగినీసహితయై యొప్పారు నేవీటఁ బసిఁడిపోలేరమ్మ భవునికొమ్మ
పాపవినాశయై ప్రవహించు నేవీట మన్నేఱు మిన్నేటిమారటగుచుఁ
ఆ. కుంజరములు వేయి కొలువంగ నేవీటఁ, గొడగుచక్రవర్తి పుడమియేలె
నట్టిరాజధాని యై యొప్పుగుడ్లూరి, నొనర నేలుచుండి యొక్కనాఁడు. 16
సీ. వేదాంతవిదులైన విద్వాంసు లొకవంక నుభయభాషాకవు లొక్కవంక
సకలాప్తబాంధవ సంబంధు లొకవంక నుదుటుమన్నెకొమారు లొక్కవంక
నీతికోవిదులైన నెఱి మంత్రు లొకవంక నుద్దండరణశూరు లొక్కవంక
సంగీతసాహిత్యసర్వజ్ఞు లొకవంకఁ జొక్కపుభరతజ్ఞు లొక్కవంక
తే. రాజరాజులు పంచినరాయబారు
లొక్కవంక విలాసిను లొక్కవంక

బడినది—ఆవరింపఁబడినదనుట, పరాయణుఁడు=ఆసక్తుఁడు, చటులకుటిలవిరోధియూథగహనధనంజయుండు = గడుసైనవారును చెడ్డనడతగలవారునగు పగవారిగుమియనెడు అడవికి అగ్నిహోత్రుఁడైన వాఁడు, సంగ్రామధనంజయుఁడు = యుద్ధమునందు అర్జునుఁడు, సంగరము=యుద్ధము, సంగతము = కూడుకొన్నది, ఆరాతి=శత్రువు, పల్లవాదిత్యుఁడు=బాలసూర్యుఁడు, సముద్దండప్రచండవిరోధిమండలేశ్వరప్రాణానిలమండలాగ్రభుజంగుండు = గర్వించిన ప్రతాపవంతులగు శత్రురాజులయొక్క ప్రాణవాయువులను (హరించునట్టి) కత్తియనెడు సర్పముగలవాఁడు, రాయవేశ్యాభుజంగుండు = రాచభోగమువారికి విటుఁడు, చూఱకారుఁడు=కొల్లపెట్టినవాఁడు, ఈరెండునుబిరుదుపేళ్లు, ఇట్టివి గ్రామ్యములైనను గ్రహింపఁబడును. గోత్రము=భూమి-వంశము, పంటవంశపయఃపయోరాశిరాకాశర్వరీశ్వరుఁడు = పంటవంశమనెడు పాలసముద్రమునకు పున్నమనాటిచంద్రుఁడు. 16 గరిమ=గౌరవము, వీటన్=పట్టణమునందు, వారాశికన్య=లక్ష్మి, గిరిభేది=ఇంద్రుఁడు, మారట=మాఱు, కుంజరము=ఏనుఁగు. 17 వేదాంతవిదులు=వేదాంతము నెఱిఁగినవారు, ఒకవంక=ఒకతట్టు, ఉభయభాషాకవులు=సంస్కృతాంధ్రకవులు, ఉదుటు=గర్వము, మన్నెకొమారులు=రాజపుత్రులు-లేక, సామంతరాజపుత్రులు,

బలసి కొలువంగ నతులవైభవముతోడ
రమణఁ గొలువుండె బసవయరాఘవుండు 17

సీ. కరమూలరుచులబింకపుఁబింకజాతులు రమణతో వింజామరములు వీవ
గుబ్బపాలిండ్లనిగ్గులుదేరు నొకయింతి ప్రమదంబుతో నడపంబుఁ బూన
వాలుచూపులచే నివాళించి యొకలేమ కాళాంజిపూని చెంగట నటింప
పంచమస్వరమునఁ బద్మాక్షి యొక్కతె యవధారు చిత్తేశ యనుచుఁ బలుక
తే. లలితబిబ్బోకహేలావిలాసములను
రాజబింబాస్య లుభయపార్శ్వములఁ గొలువ
రాజసంబున బసవయరాఘవుండు
నిండుకొలువుండెఁ గన్నులపండు వగుచు. 18

క. పౌరాణికు లఖిలకళా, పారీణులు బహుపురాణసద్ధతు లతిగం
భీరోక్తుల వినిపింపఁగ, గారవమున వినుచుఁ బరమకౌతుక మొప్పన్. 19

క. అనవేమమండలేశ్వరుఁ, డును నల్లయ వీరభద్రుఁడును మొదలుగఁ గ
ల్గినతొంటిరెడ్డిరాజులు, ఘనకీర్తులు గనిరి కృతిముఖంబున ననుచున్. 20

తే. కృతిముఖంబునఁ దానును గీర్తిపడయఁ,బూని పెద్దలయనుమతంబునఁ దెనుంగు
బాస విష్ణుపురాణ ముపన్యసింప, సరసుఁ డైనట్టిసత్కవీశ్వరుని నరసి. 21

ఉ. ఈనిఖిలంబు మెచ్చ నమరేశ్వరదేవుఁడు చూడఁ గృష్ణవే
ణీనది సాక్షిగా ననికి నిల్చినరావుతుఁ గేసభూవిభుం
గానకుఁ దోలి వెన్నడిచి కాచినవేమయయన్నపోతభూ
జానికి సత్ప్రబంధము లొసంగిన వెన్నెలగంటివారిలోన్. 22

సీ. భవ్యచరిత్రు నాపస్తంబమునిసూత్రు, శుద్ధపారస్వతస్తోత్రపాత్రు
హారితగోత్రపవిత్రు నాంధ్రభాషా కావ్యరచనాభినయవిశారదుఁ బ్రబంధ
కర్తను వెన్నెలకంటిసూర్యనిమనుమనిఁ జెరుకూరియమరయమంత్రి
సత్పుత్రు నాశువిస్తారవిచిత్రమాధుర్యకవిత్వచాతుర్యశీలు
తే. నిజకులాచారమార్గైకనిపుణుఁ బరమ, సాత్వికోదయహృదయు వైష్ణవపురాణ

భరతజ్ఞులు = భరతశాస్త్రము నెఱిఁగినవారు, రమణన్=ఒప్పిదముగా. 18 కరమూలరుచులు=చంకలయందలికాంతులు, నిగ్గులుదేరు=వన్నెమీఱు, నివాళించి = ఆరతులెత్తి, కాళాంజి=తమ్మపడిగము, అవధారు=అవధరింపుము, చిత్తేశ=మనోనాయకా, బిబ్బోకము=స్త్రీలయొక్క విలాసవిశేషము, రాజబింబాస్య=చంద్రబింబమువంటి ముఖముకలది, కన్నులపండువు = నేత్రోత్సవము. 19 అఖిలకలాపారీణులు=ఎల్లవిద్యలు తుదముట్టనెఱిఁగినవారు. 21 కృతిముఖంబునన్=గ్రంథమూలమున, ఉపన్యసింపన్ = చెప్ప, అరసి=విచారించి 22 వెన్నడిచి = వీఁపుతట్టి, భూజాని=రాజు. 23 నయవిశారదుఁడు = నీతివిద్యయందు నేర్పరి, పరమసాత్వికోదయహృదయున్=శ్రేష్ఠమైన సాత్వికగుణమునకు జన్మస్థానమైన హృదయముగలవానిని = మిక్కిలి సాత్వికగుణము కలవాననుట, సారస్వతము=

వేది సారస్వవిద్యాప్రవీణు సుకవి, మాననీయుని సూరనామాత్యవరుని. 23

క. నన్నుఁ బిలిపించి పెద్దయు, మన్నించి గురూపచారమార్గంబులు సం
పన్నములు చేసి వినయము, దన్నెంతయుఁ బ్రోదిసేయఁ దగ నిట్లనియెన్. 24

క. నీ విప్పు డాంధ్రభాషం, గావించుచు నున్న చంపుకావ్య మ్మగునీ
శ్రీవిష్ణుపురాణము నా, కీవలయు మదీయకీర్తి యిలలో నెగడన్. 25

క. క్షితిలోనఁ బసిఁడి పరిమళ, యుతమై రత్నమును గూడి యున్నట్లు సుమీ
కృతి శ్రీవిష్ణుపురాణము, కృతికర్తవు నీవు నేను గృతిపతి నగుటల్. 26

వ. అని బహుమానపూర్వకంబుగా గంధాక్షతంబు లొసంగి కనకమణిభూషణాంబరంబులు గట్టనిచ్చి కర్పూరసహితంబుగాఁ దాంబూలంబు సమర్పించి తమతండ్రి పేర బసవాపురం బనునగ్రహారం బేకభోగంబుగా నొసంగి గారవించిన నేనును బరమసంతోషపరిపూర్ణహృదయుండనై మదీయప్రణీతకావ్యకన్యామనోహరుం డగు రావూరిబసవభూపాలు రాఘువువంశం బభివర్ణించెద. 27

ఆ. జలజనాభునాభిజలజాతమున బ్రహ్మ, జనన మొందె నతనిచరణపంక
జమున శూద్రజాతి జన్మించి వారల, యందుఁ బంటవంశ మతిశయిల్లె. 28

ఆ. అట్టిపంటకులంబునందు నేడవచక్ర, వర్తి యన్న వేమవసుమతీశుఁ
డుద్భవించి కీర్తియును సత్ప్రతాపంబు, నెసఁగ భూమియెల్ల నేలుచుండె. 29

క. తన బ్రతుకు భూమిసురులకుఁ, దనబిరుదులు పంటవంశధరణీశులకున్
దననయము భూమిప్రజలకు, నన వేమన యిచ్చెఁ గీర్తి నధికుం డగుచున్. 30

క. ఆపంటవంశమునఁ గుల, దీపకుఁ డగు లింగశౌరి తేజోధికుఁడై
యేపారెఁ గీర్తిలక్ష్మికిఁ, బ్రాపై తొల్లింటిరెడ్డిరాజులకరణిన్. 31

క. ఘనుఁ డా లింగారెడ్డికి, తనయుఁడు కీర్తిప్రతాపధాముఁడు తేజో
ధనుఁడై పేరమరెడ్డి సు, జనవినుతుఁడు పుట్టె భాగ్యసంపద వెలయన్. 32

క. పేరుగల లింగయప్రభు, పేరన నుదయించె సుతుఁడు పెంపున్ సొంపున్

సరసభావము. 24 పెద్దయున్=మిక్కిలి, గురూపచారమార్గంబులు = గొప్పయుపచారములను నడపెడు త్రోవలను, సంపన్నములు = కలిమికలవి-గొప్ప యుపచారములను నడపి యనుట, ప్రోదిసేయన్=గొప్పపఱుపఁగా. 25 చంపుకావ్యము = పద్యములును వచనములునుగల కావ్యము, ఇలలోన్=భూమియందు, నెగడన్ = వ్యాపింపఁగా. 26 పసిఁడి=బంగారు, కృతికర్త=ప్రబంధరచన చేయువాఁడు, కృతిపతి=ప్రబంధమును రచింపించినవాఁడు. 27 కనకమణిభూషణాంబరంబులు = బంగారుమయములును రత్నమయములునగు సొమ్ములను వస్త్రములను, మదీయప్రణీతము = నాచేఁ జేయఁబడినది. 28 జలజనాభుఁడు=విష్ణువు, చరణపంకజమునన్=పాదకమలమునందు. 29 సత్ప్రతాపము=మేలైనప్రతాపము. 30 నయము=నీతి. 31 ఏపారి=అతిశయించి, ప్రాపు=రక్షకము. 32 కీర్తిప్రతాపధాముఁడు=కీర్తికిని ప్రతాపమునకును ఇల్లయినవాఁడు, తేజోధనుఁడు=పరాక్రమమే

బౌరుషమును యశమును గలత, న్మూరెడ్డి ప్రస్తుజనులు ప్రస్తుతిసేయన్. 33

సీ. తనగుణశ్రేణి దిగ్ధరణీశకోటీరపదముదయంబులకు రత్నములు చేసెఁ
దనసాహసము సముద్యద్దర్పవిద్వేషిజగతీశులకు గుండెదిగులు చేసెఁ
దనకీర్తి తారకాధవతారకాతారవసుధాధరములకు వన్నె చేసెఁ
దనదానమహిమ మందారగుహ్యకరాజశిబిదధీచులకును సిగ్గు చేసెఁ

తే. దనవిభవలక్ష్మి మిత్రబాంధవకవీంద్ర, నీలపంకేరుహంబుల నెలవుచేసె
బసవశంకరజగరక్షపాలబిరుద, ధనుఁడు రావూరిపేరయతమ్మవిభుఁడు. 34

క. ఆతమ్మక్షితిపాలుఁడు, పాతివ్రత్యమున సకలభాగ్యశ్రీలన్
సీతకుఁ బ్రతివచ్చినవి, ఖ్యాతగుణాలంబ మాచమాంబ వరించెన్. 35

తే. ఆవధూటికి నుదయించి రమితగుణప, మగ్రవైభవు లత్యంతమహితయశులు
బసవశౌరియు నన్నయప్రభువరుండు, లింగవిభుఁడు ననంగ నుత్తుంగయశులు.

క. వారలలోపల బసవ, శౌరమణుఁడు పేరుపెంపు గలమన్నీఁడై
భూరిప్రతాపజయలక్ష్మీరతుఁడై వెలసె నుదయగిరిరాజ్యమునన్. 37

సీ. కుటిలతరారాతికుంభినీధవమహాభూభృత్కదంబదంభోళిధరుఁడు
దారుణాహితపయోధర పాటనవ్యగ్రబంధురఝంఝాప్రభంజనుండు
పటుతరప్రతిపక్షపక్షఘోరారణ్య సముదగ్రచటులవైశ్వానరుండు
కఠినాహితవ్రాత గాఢాంధకారలుంటాకప్రచండప్రభాకరుండు

ధనముగాఁగలవాఁడు. 33 పెంపు=అభివృద్ధి, సొంపు=బాగు, యశము=కీర్తి ప్రస్తుతిసేయన్=పొగడఁగా. 34 దిగ్ధరణీశకోటీరపదముదయంబులకున్=ఎల్ల దిక్కులయందునుండెడు రాజులయొక్క కిరీటములయొక్క సమూహములకు,సముద్యద్దర్పవిద్వేషిజగతీశులకున్=మిక్కిలియు గర్వముగలశత్రురాజులకు, తారకాధవతారకాతారవసుధాధరములకున్=చంద్రునకును నక్షత్రములకును వెండికొండకును, మందారగుహ్యకరాజశిబిదధీచులకున్ = కల్పవృక్షకుబేరచంద్ర శిబిచక్రవర్తి దధీచిమునులకు, వీరు మిక్కిలి దాతలని చెప్పుదురు, నీలపంకేరుహము = నల్లకలువ, ఇట్టిచోట్ల పంకేరుహశబ్దమునకు కమలమనియర్థము చెప్పుట సరికాదు, నెలవు=స్థానము, బసవశంకరజగరక్షపాల బిరుదధనుఁడు-ఇది బిరుదును దెలుపునదికాన జగరక్షపాల యనునది దుష్టముగా గ్రహింపఁదగదు. 35 పాతివ్రత్యము=పతివ్రతాత్వము, విఖ్యాతగుణాలంబ = ప్రసిద్ధగుణములకు అవలంబమైనది. 36 ఉత్తుంగయశులు= అధికకీర్తి గలవారు. 37 మన్నీఁడు=రాజు (మన్నెము=సర్వాదాయము ననుభవింపఁదగినభూమి ఆదికలవాఁడు అని వ్యుత్పత్త్యర్థము. 38 కుటిల ..ధరుండు=మిక్కిలి క్రూరులగు శత్రురాజులనెడు గొప్పకొండలగుమికి ఇంద్రుఁడైనవాఁడు, దారుణా...ప్రభంజనుండు=భయంకరులగు శత్రువులనెడు మేఘములను ఎగురఁగొట్టుటయందు భయంకరమై యతిశయించిన వానగాలి, పటు...వైశ్వానరుండు = మిక్కిలి సామర్థ్యముగల శత్రువులపక్షము నవలంబించినవారనెడు భయంకరమయిన అడవికి మిక్కిలి విజృంభించిన తేజముగల అగ్నిహోత్రుఁడు, కఠినా...ప్రభాకరుండు=కఠినులైన శత్రువులసమూహమనెడు దట్టమైన చీఁకటిని హరించెడు మిక్కిలి వేఁడిమిగల యెండను కలుగఁజేయునట్టి సూర్యుఁ

తే. సమదవిద్వేషి రాజన్యసైన్యజలధి, ఘోరసంరావశోషణకుంభజుండు
భీమబలశాలి నిస్సీమభూమిదాన, పరశురాముఁడు తమ్మయబసవవిభుఁడు. 38

సీ. నిరుపమగుణశీల నిజబంధులోచనోత్పలకలాపమున కుత్సవ మొనర్చి
నిఖిలభూజనచిత్తనిస్తంద్రనవచంద్రకాంతరత్నంబులఁ గరఁగఁజేసి
సంభృతైశ్వర్యప్రశస్తవంశామృతాంభోనిధానంబు నుప్పొంగఁజేసి
సన్నుతసత్కవీశ్వరగాయకచకోరసమితి కానందంబు సంతరించి
తే. వైరిరాజన్యకామినీవదనపంక, జములు ముకుళింపఁజేయుచు జగములందు
నెసఁగు రావూరితమ్మయబసవవిభుని, కీర్తిచంద్రుఁడు సత్కళాకీర్ణుఁ డగుచు. 39

సీ. కపటారివాహినీకాంతారములఁ గాని దరికొల్పఁ డతులప్రతాపవహ్ని
బంధుమిత్రనిశాంతపంకజంబులఁ గాని భాసిల్లనీఁడు సౌభాగ్యలక్ష్మి
బ్రహ్మాండమండలోపఘ్నసీమలఁ గాని వర్తింపనీఁడు సత్కీర్తిలతల
రాజరాజాస్థానరంగస్థలులఁ గాని యాడనీఁ డురుచరిత్రాప్తి నటుల
తే. సకలసుకవీంద్రబంధునిర్జరులఁ గాని, యాననీఁడు వచోమధురామృతంబు
నవ్యసంగ్రామకేళీధనంజయుండు, పల్లవాక్కుండు రావూరిబసవవిభుఁడు. 40

సీ. కటకాధిపతియైన గజపతిరాజుచేఁ బ్రతిలేనిపల్లకిపదవి నొందె
మహిమచేఁ గర్ణాటమండలాధిపుచేతఁ గడలేనిరాజ్యభాగములు గాంచెఁ
బ్రౌఢపౌరుషమున రాజిల్లి మెఱయఁ గామలకవజీర్ల కుమ్మలికఁ జేసెఁ
దెలగాణభూములఁ గలమన్నెవారిచే బలవంతమునను గప్పములు గొనియెఁ
తే. జాటుధాటీనిరాఘాటఘోటకావ, లీఖురోద్ధూతనిబిడధూళీవిలిప్త
మండితాశాంగనాకుచమండలుండు, బాహుబలశాలి తమయబసవవిభుఁడు. 41

క. ఇతనిసహోదరుఁడు జల, జాతప్రియతేజుఁ డహితశాసనకేళీ
కౌతూహలుఁ డన్నయధా, త్రీతలనాథుండు వెలసెఁ దేజోధికుఁడై. 42

డు, సమద...కుంభజుండు=మదించిన శత్రురాజులసేనయను సముద్రముయొక్క భయంకరమైన ధ్వనిని అణఁచుటయందు అగస్త్యుఁడైనవాఁడు, భీమబలశాలి=భీమునితో సమానమయిన బలముగల వాఁడు, నిస్సీమభూమిదాన పరశురాముఁడు = ఎల్లలేనిభూమిని దానముచేయుటయందు పరశు రాముఁడైనవాఁడు. 39 ఉత్పలకలాపమునకున్ = నల్లగలువలసమూహమునకు, నిస్తంద్ర= చలింపని, అమృతాంభోనిధానము = పాలసముద్రము. సంతరించి = బాగుపఱచి-కలిగించి యనుట, కళాకీర్ణుఁడు=కళలను వెదచల్లినవాఁడు. 40 వాహిని=సేన, దరికొల్పఁడు=కాల్పఁడు, నిశాంతము= ఇల్లు, ఉపఘ్నము=ప్రాకుడు, రంగస్థలి = నాట్యమాడెడుచోటు 41 రాజిల్లి=ఒప్పి, మలకవ జీర్లకున్=తురకయోధులకు, ఉమ్మలిక=పరితాపము, చాటు...మండలుండు= స్తుతిచేయఁదగిన యుద్ధ యాత్రయందు తడఁబాటులేని గుఱ్ఱపుబారులయొక్క గొరిసెలచేత ఎగుర జిమ్మఁబడిన దట్టమయిన దుమ్ముచే పూయఁబడుటచేత అలంకృతములైన దిక్కులనెడు స్త్రీలయొక్క సుందరమైన స్తనప్రదేశ ములుగలవాఁడు. 42 జలజాతప్రియతేజుఁడు=సూర్యుని తేజస్సువంటి తేజస్సుకలవాఁడు, అహిత శాసన కేళీకౌతూహలుఁడు=పగవారిని శిక్షించుట యనెడు క్రీడయందు కుతూహలము కలవాఁడు,

సీ. గురుభుజాస్తంభాసికుంభీనసస్వామి కరినృపప్రాణానిలాన్న మొసఁగి
లలితసత్కీర్తివల్లరుల కుల్లసితోరుసుగుణాలవాలంబు నిగుడఁజేసి
భవ్యప్రతాపదీపజ్వాలికకును దామరసగర్భాండమందిర మొనర్చి
సుకవిగాయకచకోరకనికాయములకు నిజకృపాపాంగచంద్రికల నొసఁగి
తే. గగనజగతీహరిత్కుడుంగప్రకీర్ణ, దానధారాభిరామచేతఃప్రవర్తి
యతఁడు పంటకులాంబుధి కబ్జవైరి, సన్నుతోదారి తమ్మయయన్నశౌరి. 43
చ. అరుదుగఁ దమ్మభూవిభునియన్ననిదాడికి నోడి శాత్రవుల్
దిరుగనిడొంకలుం బడనితెక్కలిటెంకులు పాదచారులై
యరుగనికానలుం జొరనియీఱమికోనలు భీతచిత్తులై
సురుఁగని త్రోవలుఁ నిలువఁజూడనిక్రేవను లేవు భూస్థలిన్. 44
ఆ. అట్టితమ్మరెడ్డి యన్నభూపాలుని, యనుగుఁదమ్ముఁ డైనవినుతయశుఁడు
లింగభూమిభర్త సంగీతసాహిత్య, సరసవిద్యలందుఁ జతురుఁ డయ్యె. 45
సీ. కుంభినీభృత్కుంభికుంభీనసేంద్రుల కూఱట యెవ్వనియురుభుజంబు
పాథోధిరాధేయపారిజాతములకు వీడుదో డెవ్వనివితరణంబు
కందర్పచంద్రసంక్రందనసుతులకుఁ దలవంప దెవ్వనిలలితమూర్తి
రాధేయబాహులేయాదితేయజులకు వెక్కసం బెవ్వనివిక్రమంబు
తే. కంజబాంధవశంపాథసంజయులకు, వెఱపుఁ బుట్టించు నెవ్వనివిపులతేజ
మతఁడు సంతతదానవిద్యావినోది, లేఖనిభుఁ డైనతమ్మయలింగవిభుఁడు. 46
సీ. పరమయోగజ్ఞానపారీణతలయందు ఖాండిక్యజనకులకంటె మేలు
సంతతత్యాగసిద్ధాంతవిద్యలయందుఁ గమలాప్తసూనునికంటె మేలు
సమ్మోహనాకారసౌందర్యములయందుఁ గమ్మవూవిలుకానికంటె మేలు

43 గురు...స్వామికిన్ = గొప్పభుజమనెడు స్తంభమునందలి కత్తియనెడు సర్పరాజునకు, వల్లరులకున్=తీఁగలకు, ఆలవాలము=పాది, జ్వాలికకున్ = జ్వాలకు, తామరసగర్భాండ మందిరము=బ్రహ్మాండమనెడి యిల్లు, అపాంగచంద్రికలన్=కడగంటి చూపులనెడు వెన్నెలలను, గగన...ప్రవర్తి= ఆకాశమునందును లోకమునందలి యెల్లదిక్కులనెడు పొదరిండ్లయందును చల్లఁబడినదానోదకధారలచేత మనోజ్ఞముగా చేయఁబడిన మనోవ్యాపారము గలవాఁడు, అబ్జవైరి = చంద్రుఁడు. 44 దాడికిన్ = ధాటికి - యుద్ధయాత్రకు, తెక్కలిటెంకులు = దొంగచోట్లు—రహస్యప్రదేశములనుట, కానలు=అడవులు, ఈఱమికోనలు=చెట్లచే దట్టమైనకొండలు, సురుఁగని=దాఁగని, క్రేవలు= పార్శ్వములు. 46 కుంభినీ...కుంభీనసేంద్రులకున్ = భూమిని భరించునట్టి దిగ్గజములకును ఆదిశేషునకును, కూఱట = అలఁపుదీర్చుకొనఁదగిన సహాయము, పాథోధి=సముద్రము, వీడుదోడు=అంపుదోడు, కందర్పచంద్రసంక్రందన సుతులకున్ = మన్మథచంద్రజయంతులకు, తలవంపు = అవమానకరము, బాహులేయుఁడు = కుమారస్వామి, ఆదితేయజుఁడు=అర్జునుఁడు, కంజబాంధవశంపాథసంజయులకున్ = సూర్యునకు మెఱపునకు అగ్నికిని, లేఖనిభుఁడు = దేవసముఁడు. 47 కమలాప్తసూనుఁడు=కర్ణుఁడు, కమ్మవూవిలుకాఁడు=మన్మథుఁడు, కౌరవాధీశ్వరుఁడు = దుర్యోధనుఁడు, కనక

సకలభోగాప్తవసంతశ్రీకరములందుఁ గౌరవాధీశ్వరునకంటె మేలు
తే. గురుతరస్థానధీరతాగుణములందుఁ, గనకధరణీధరేంద్రునికంటె మేలు
చటులకుటిలవిరోధిరాజన్యశైల, లేఖవిభుఁడైనతమ్మయలింగఘనుఁడు. 47
క. ఘనుఁ డగుతమ్మయలింగన, వినుతజ్ఞానమున నీగి విభవమునందుం
జనకునిఁ బయోధికన్యా, జనకుని మతిఫుణ్యభాణజనకునిఁ బోలున్. 48
క వీరలకెల్లను గులగురుఁ, డై రాజులపూజలింగమై సుకవిమనః
పూరితఘనవితరణవి, ద్యారసికుఁడు బంగులూరియన్నయ వెలసెన్. 49
సీ. వినుతనానావేదవేదాంగశాస్త్రపురాణేతిహాసనిర్వాహకుండు
శైవవైష్ణవసౌరశాక్తగాణాపత్యమంత్రతంత్రాగమమర్మవిదుఁడు
పరమపావనపరాపశ్యంతిమధ్యమావైఖరిమార్గప్రవర్తకుండు
ఆధారమణిపూరకాదిపంకజపత్రనిక్షిప్తపంచదశాక్షరుండు
తే. కావ్యనాటకాలంకారభవ్యమూర్తి
పరమగురుసంప్రదాయప్రభావనిరతుఁ
డగుచు ఘోడియరాయవిఖ్యాతి నొందెఁ
బంగులూరన్నయార్యుండు బ్రహ్మవిదుఁడు. 50
ఆ. అట్టిబంగులూరియన్నయాచార్యుని, కరుణ వడసి సిరులఁ గాంచి మించె
రసికశేఖరుండు రాపూరితమ్మయ, బసవభూవిభుండు వసుధయందు. 51
వ. అతనికాంతారత్నంబు. 52
ఆ. ఘనత నశ్వదానగజదానదీక్షాగు, రుండు నాఁగ నవని రూఢికెక్కి
నట్టిమేటితాత యల్లూరియనమార, విభుఁడు పాకనాట విస్తరిల్లె. 53
క. ఆయన మారనపుత్త్రుఁడు, పాయనిపౌరుషము యశము భాగ్యము విభవ
శ్రీయును గలపెమ్మఘనీ, నాయకరత్నంబు పాకనాటను వెలసెన్. 54
వ. అతనికుమారులు. 55
సీ. నానాజనప్రమోదానూనపంచపర్వాన్నదానవినోది యన్నఘనుఁడు
కంటకాచలపక్షులుంటాకనాకాధివాసవల్లభుఁడైనవల్లభుండు

ధరణీధరేంద్రుఁడు=పర్వతరాజగు మేరువు, లేఖవిభుఁడు = ఇంద్రుఁడు. 48 వినుతజ్ఞానమునన్ = పొగడఁబడిన తెలివియందును, ఈగిన్ = దాతృత్వమునందును, పయోధికన్యాజనకునిన్ =సముద్రుని. 49 సుకవి మనఃపూరితఘనవితరణ విద్యానిపుణుండు = సత్కవులయొక్క మనస్సులను నిండించునట్టి (తృప్తినొందించునట్టి) దాతృత్వవిద్యయందు నేర్పరి. 50 వేదాంగములు = శిక్షావ్యాకరణాదులు, పురాణములు = బ్రాహ్మము మొదలగునవి, ఇతిహాసములు = పూర్వకాలపువృత్తాంతములు, సౌరము=సూర్యునికి పర్వతమును స్థాపించెడుమతము, పరాపశ్యంతిమధ్యమా=(ఇవి యీపేళ్లచే ప్రసిద్ధములైన) శాస్త్రవైఖరులు, పంచదశాక్షరుఁడు=పంచదశాక్షరీ విద్యను నేర్చినవాఁడు, భవ్యమూర్తి=శుభస్వరూపుఁడు. 56 నానాజనప్రమోదానూనపంచపర్వాన్నదానవినోది = సకలజనులకు సంతోషకరమయి మిక్కుటమైన పంచపర్వములయందలి అన్నదానముచేత వినోదించువాఁడు, (పంచపర్వ

సకలవిద్వత్కవీశ్వరమనోరథదానచింతామణినిభుండు చింతవిభుఁడు
చటులాహితవ్రాతసంహారదోస్సారగాంగేయసదృశుండు గంగశౌరి
ఆ. దాశరథులకరణ ధరణీధరునిబాహు, దండములవిధమునఁ దమ్మిచూలి
మోము లనఁగ ధర్మమూర్తుల నలువురఁ, బెమ్మవిభుఁడు గాంచెఁ బెంపుతోడ.
క. ఆనలుగురికి సహోదర, యై నెగడినయమ్మలాంబ యతులితభాగ్య
శ్రీ నుల్లసిల్లి తనసరి, మానవతులలోన నెల్లమహిమలు గాంచెన్. 57
సీ. ప్రకటసౌభాగ్యసంపదల నాదిమలక్ష్మి యఖిలశోభనముల నద్రికన్య
చతురభాషావిశేషముల సరస్వతి సౌకుమార్యంబున జనకతనయ
పరమపతివ్రతాగరిమ నరుంధతి ధైర్యంబుపెంపున ధరణికాంత
రూపలావణ్యనిరూఢి రతీదేవి సంతానమహిమచేఁ గుంతిదేవి
తే. తోడఁ బ్రతివచ్చుఁ గీర్తులు దొంగలింపఁ, బరఁగురావూరితమ్మయబసవవిభుని
కులవధూమణియై మహి నలరి మించె, నమితసౌభాగ్యనికురుంబ యమ్మలాంబ.
క. కులశీలంబులఁ బుట్టిన, యిలు చొచ్చిన యిల్లు వన్నెకెక్కఁగఁ జేసెన్
లలనలు రావురిబసవయ, కులసతి యగునమ్మలాంబకును సరిగలరే. 59
క. ఆరమణీరమణు లతి, శ్రీరమ్యునిఁ జెదలువాఁడ శ్రీరఘునాథున్
గోరి భజించిరి యవ్విభు, కారుణ్యమువలన సుతులఁ గాంచిరి ముగురిన్. 60
వ. అం దగ్రజుండు. 61
సీ. చూడ నేర్చిననాఁడె చూడంగ నేర్చెను గవిగాయకులయిండ్లఁ గలిమిగలుగ
నవ్వ నేర్చిననాఁడె నవ్వంగ నేర్చెను ధనలోభులైనదుర్జనులజతులఁ
బలుక నేర్చిననాఁడె బలుకంగ నేర్చెను సుజనసమ్మతముగా సూనృతంబు
నడవ నేర్చిననాఁడె నడవంగ నేర్చెను మహనీయ మగుధర్మమార్గమునను
తే. జదువ నేర్చిననాఁడె తాఁ జదువ నేర్చెఁ, దార్కికసిద్ధాంత వేద్యంబులైనకథలు

ములు, పున్నమ, అమావాస్య, కృష్ణాష్టమి, కృష్ణచతుర్దశి, సంక్రాంతి.) కంటకా...వల్లభుఁడు = క్షుద్రశత్రువులనెడు పర్వతములయొక్క రెక్కలను విఱుగఁగొట్టుటయందు దేవేంద్రుఁడు, సకల... చింతామణినిభుండు = ఎల్లవిద్వాంసులయొక్కయుఁ గవీశ్వరులయొక్కయుఁ గోరికలను యిచ్చుట యందు చింతామణిని పోలినవాఁడు (చింతామణి = కోరినదాని నియ్యఁజాలినరత్నము), చటుల... సదృశుండు = క్రూరులైన శత్రువులసమూహమును చంపఁజాలిన భుజపరాక్రమమునందు భీష్మునితో సమానుఁడు, ధరణీధరుఁడు = విష్ణువు, తమ్మిచూలి = బ్రహ్మ, ధర్మమూర్తులన్ = ధర్మస్వరూపులను. 57 అతులితభాగ్యశ్రీమహిమలన్ = సరిపోల్పరాని మంచియదృష్టము కలిమివలని గొప్పతనములచేత. 58 సౌభాగ్యము = సుభగత - సౌందర్యము, పెంపు = సమృద్ధి, ప్రతివచ్చు = సమానమగు, తొంగలింపన్ = అతిశయింపఁగా. 59 వన్నెకెక్కన్ = ప్రసిద్ధివహింప, కులసతి = ఇల్లాలు. 60 రమణీరమణులు = ఆలుమగలు, అతిశ్రీరమ్యున్ = అధికైశ్వర్యముచేత మనోజ్ఞుఁడైనవానిని, భజించిరి = ఉపాసించిరి. 62 సూనృతము = సత్యము, నడవంగన్ = ప్రవర్తింప, వేద్యములు = తెలియఁదగినవి. 63 ఖద్యో

రాయవేశ్యాభుజంగుండు రమ్యకీర్తి, రతుఁడు రావూరిబసవయ రాఘవుండు. 62

మ. అవలీలన్ జయలక్ష్మితోడను విహారుం డైన రావూరి రా
ఘవభూపాలునకున్ దిశావనితలాఖద్యోతనీరాజనో
త్సవము ల్సేయఁ దదీయదీపకలికాసంభూతధూమాసితం
బవలంబింపఁగ నల్లనై మెఱసె నయ్యాకాశమాద్యంతమున్. 63

సీ. తనప్రతాపాగ్ని శాత్రవగర్వనిర్భరాంభోనిధానమున కౌర్వానలంబు
తనకీర్తిబింబ ముద్దండారివదనాబ్జమండలంబున కబ్జమండలంబు
తనబాహుదండ ముద్ధతవిరోధికదంగరీయంబులకు శిరోధీయష్టి
తనగుణశ్రేణి మత్తవిరోధిసామంతపాఠీనతతులకు బడిశరజ్జు
తే. తనసముజ్జ్వలతేజ ముద్దామవిమత, గర్వతమసంబులకుఁ బ్రభాకరమరీచి
చేసె జగనబ్బగండఁ డక్షీణవిజయ, రతుఁడు రావూరిబసవయరాఘవుండు. 64

చ. ఇతఁడు భుజంగవల్లభుఁడు హీనవివేకి యనంతభోగసం
శ్రితుఁ డిటువంటి శేషునియశేషసుఖంబులు పాముతోడిపొ
త్తలివలకంచు రోసి వసుధాంగన చెందె నవక్రవిక్రమ
వ్యతికరుఁ డైన రెడ్డిబసవప్రభు రాఘవుబాహుపీఠమున్. 65

సీ. అఖిలలోకాధీశుఁ డయ్యుఁ దాపసవృత్తి నడవినుండిననాఁటిహైన్య మొకటి
యమరేంద్రసేవితుఁ డయ్యు వానరులతోఁ గూడియుండిననాఁటికొంచె మొకటి
యసహాయరణశూరుఁ డయ్యు మాటుననుండి శత్రుఁ జంపిననాఁటిశంక యొకటి
యతిదయారసచిత్తుఁ డయ్యుఁ దమ్ముని నిల్లువెడలఁ ద్రోచిననాఁటివెలితి యొకటి.

తనీరాజనోత్సవము = సూర్యుఁ డనెడు కర్పూరహారతి వేడుకలు, తదీయదీపకలికాసంభూత ధూమాసితంబు = దానియొక్క దీపపుకొడివలనఁ బుట్టినపొగచేత నల్లదనమును. 64 శాత్రవగర్వనిర్భరాంభోనిధానమునకున్ = శత్రువులగర్వములనెడు నిబ్బరముగల సముద్రమునకు, ఔర్వానలము=బడబాగ్ని, ఉద్దండారివదనాబ్జమండలంబునకున్ = గర్వించినశత్రువుల మొగములనెడు కమలములగుంపులకు, అబ్జమండలము = చంద్రబింబము, ఉద్ధతవిరోధికదంగరీయంబులకున్ = అణఁగనిపగవారలెడువృషభములకు, శిరోధీయష్టి = తలమీఁదికఱ్ఱ, మత్తవిరోధిసామంత పాఠీనతతులకున్ = మదించినవిరోధులైన సామంతరాజులనెడు చేఁపలసమూహములకు, బడిశరజ్జు = గాలాపుత్రాడు, సముజ్జ్వలతేజము=లెస్సగా వెలుఁగునట్టి ప్రకాశము, ఉద్దామవిమతగర్వతమసంబులకున్ = అణఁపరానిశత్రువుల గర్వమనెడుచీఁకట్లకు, ప్రభాకరమరీచి = సూర్యకిరణము, అక్షీణవిజయరతుఁడు = తక్కువకానిగెలుపునందు ఆసక్తి గలవాఁడు. 65 భుజంగవల్లభుఁడు = సర్పరాజు - విటులకుప్రియుఁడు, హీనవివేకి = వివేకముచేత తక్కువైనవాఁడు, సర్పము తిర్యగ్జంతువు కనుక వివేకహీనతస్వాభావికము, అనంతభోగసంశ్రితుఁడు = మితిలేనిపడగలచేత పొందఁబడినవాఁడు—పెక్కుపడగలుగలవాఁడు, మేరలేనిభోగములచే ఆశ్రయింపఁబడినవాఁడు—బహువిధభోగముల నపేక్షించువాఁడు, అవక్రవిక్రమవ్యతికరుఁడు = క్రమమైన పరాక్రమముచేత మీఱరానివాఁడు. 66 తాపసవృత్తిన్ = తపస్వియొక్క వ్యాపారముతో, మాటు

తే. మానకుండినఁ గాదని మదిఁ దలంచి, యుర్విఁ గీర్తిప్రతాపంబు లుల్లసిల్ల
రాఘవేంద్రుండు బసవయరాఘవేంద్రుఁ, డై ధాత్రీతలంబున నవతరించె.
క. ఆతనియాచార్యుఁడు వి, ఖ్యాతయశోధనుఁడు సింగనార్యుఁడు వెలసెన్
భూతలమునందుఁ దిరుమల, తాతయవంశమున సకలధర్మజ్ఞుండై. 67
సీ. వేదాంతవిద్యాభివేశిషడ్దర్శనపారంగతుఁడు పరాపరరహస్య
వేది బ్రహ్మాండాదివివిధపురాణజ్ఞుఁ డసమానధర్మశాస్త్రాభినేయ
కుశలుఁడు పరమార్థకోవిదుం డఖిలాధ్వరక్రియానిపుణుఁ డవక్రకావ్య
నాటకాలంకారనానాకళాభిజ్ఞుఁ డుభయభాషాకవితోజ్జ్వలుండు
తే. పరమవైష్ణవమార్గతత్పరుఁడు కీర్తి, ధనుఁడు తిరుమలతాతయ్యమనుమఁ డైన
సింగరాచార్యు గురువుగా సేవసేసి, రమణఁ జెలువొందె బసవయరాఘవుండు.
క. ఆరాఘవునిసహోదరుఁ, డై రమణీయప్రతాపహరిదశ్వుఁడు త
మ్మారెడ్డి తేజరిల్లెను, నారీనికురుంబములకు నవమన్మథుఁడై. 69
ఉ. మండితకాంతిభూతిమహిమన్ బసవప్రభుతమ్మభూవిభున్
రెండవచందురుండు పదిరెండవశంకరమూర్తి యంచు భూ
మండలిఁ బ్రస్తుతింతురు సమస్తజనంబులు నవ్విధంబు గా
కుండినఁ గల్గునే కళలయొప్పిదముల్ జితమన్మథత్వమున్. 70
మ. అసకృత్తేజము మిన్నుముట్టి రిపుభార్యానేత్రనీలోత్పల
ప్రసవంబుల్ నలఁగించి యాశ్రితముఖాబ్జశ్రేణికిన్ సంతసం
బెసఁగంజేసి విరోధిగర్వతమసం బింకింప దీపించుఁ బో
బసవక్ష్మావిభుతమ్మయప్రభుప్రతాపద్వాదశాత్మప్రభల్. 71
సీ. భాగ్యసంపదలచే భాసిల్లు టరిదియే రంజిల్లురూపనారాయణునకు
రిపుభూపతుల విదారించుట కడిఁదియే సవ్యసంగ్రామధనంజయునకు
భూమిభరం బెల్లఁ బూనుట చోద్యమే భాసిల్లుజగరక్షపాలకునకు
సంగీతసాహిత్యసరసత చిత్రమే తలపోయ రాయపితామహునకు
తే. నీప్సితము లర్థులకు నిచ్చు టెంతపెద్ద, తలఁప హేమాద్రిదానచింతామణికిని
అనుచుఁ గొనియాడుదురు జను లనుదినంబు, ధర్మమతి యైనబసవనితమ్మవిభుని.

నన్ = మఱుఁగున. 68 పరాపరరహస్యవేది=పరతత్త్వరహస్యము నెఱిఁగినవాఁడు. 69 హరిదశ్వుఁడు = సూర్యుఁడు, నికురుంబము = సమూహము. 70 మండిత = అలంకరింపఁబడిన, భూతి= ఐశ్వర్యము, కళలయొప్పిదము=పదియాఱుకళలచేతనైన ఒప్పిదము, విద్యలచేతనైనఒప్పిదము. 71 అసకృత్తేజము = ఎడతెగనిప్రతాపము, విరోధిగర్వతమసంబు=పగవారిగర్వమను చీఁకటి, ఇంకించి = అణఁచి, ద్వాదశాత్మప్రభ = సూర్యకాంతి. 72 అరిది = దుర్లభము, విదారించుట = భేదించుట, కడిఁది = అశక్యము, హేమాద్రిదానచింతామణికిన్ = బంగారుకొండను దానముచేయుటయందు చింతామణివంటివానికి-కొండవలె మిక్కిలియైన ధనమును యాచకులకిచ్చుటయందు వెనుదీయనివాఁడని

క. ఆతమ్మ రెడ్డితమ్ముఁడు, చేతోజాతోపమానశృంగారకళా
చాతుర్యుఁ డై పలక్ష్ముఁడు, భూతలమున వెలసెఁ గల్పభూరుహ మనఁగన్. 73

ఉ. చెంగటిబోటికత్తియలు సిగ్గులు రేఁచఁగ లేఁతనవ్వుతోఁ
దొంగలితెప్పలన్ వలపు మూకొనఁ బయ్యెదకొంగు జాఱఁగా
ముంగిటిమేడపైఁ జిలుక ముద్దులుచూచుచు నిల్చియున్న య
య్యంగన నిన్నరాత్రి బసవాధిపులక్ష్మునిఁ గూడెనే చెలీ. 74

చ. రసికపుమాటలన్ మనసు రంజిలఁజేయఁగ నేర్చునీగులన్
బిసిడితనంబు లేదు వలపించి యలంపఁడు మోహనాకృతిన్
బసగన జాణరాయఁడని పల్కినఁ బల్లికిఁ గూడ దక్కటా
బసవయలక్ష్మునిన్ రతులఁ బాయుట కంతునిఁ బాయుటే చెలీ. 75

షష్ఠ్యంతములు.

క. ఈతమ్ము లిరువురును దన, చేతులయందమున బనులు సేయఁగఁ ద్రిజగ
త్పూతాత్ముఁ డగుచు వెలసిన, యాతతగుణశీలునకు దయాలోలునకున్. 76

క. శ్రీమత్పంటకులాంబుధి, సోమునకు ననంతభోగసుత్రామునకున్
హేమాద్రిదానవరచిం, తామణికిఁ బ్రతాపసంభృతనభోమణికిన్. 77

క. తిరుమలతాతయదేశిక, వరశిష్యున కనుపమేయవైదుష్యునకున్
పరభూపాలతమస్సం, హరణాదిత్యునకుఁ బల్లవాదిత్యునకున్ 78

క. హరిపాదపద్మసేవా, పరచిత్తున కధికతరకృపామత్తునకున్
నిరుపమవినయసమన్విత, గురువాచాలునకు రాయగోపాలునకున్. 79

యర్థము. 73 చేతోజాత...చాతుర్యుఁడు = మన్మథునితో సరిపోల్పఁదగిన శృంగార విద్యయందు నేర్పరియైనవాఁడు. 75 బిసిడితనము = లోభిత్వము, కంతునిన్ = మన్మథుని. 76 చేతులయందమునన్ = చేతుల విధమున, త్రిజగత్పూతాత్ముఁడు=మూఁడులోకములను పావనములనుగా చేయు మనస్సుగలవాఁడు. 77 పంటకులాంబుధిసోమునకున్ = పంటకులమను సముద్రమునకు చంద్రుఁడైనవానికి, అనంతభోగసుత్రామునకున్ = మేరలేనిభోగమునను దేవేంద్రుఁడైనవానికి, హేమాద్రి = బంగారుకొండ, ప్రతాపసంభృతనభోమణికిన్ = ప్రతాపమును ధరించుటయందు సూర్యుఁడైన వానికి—మిక్కిలి ప్రతాపము కలవానికనుట. 78 తిరుమలతాతయదేశికవరశిష్యునకున్ = తిరుమలతాతాచార్యులనెడు గురుశ్రేష్ఠునికి శిష్యుఁడైనవానికి, అనుపమేయ వైదుష్యునకున్ = సరిలేని విద్యాప్రవీణతకలవానికి, పరభూపాలతమస్సంహరణాదిత్యునకున్ = శత్రురాజులనెడు చీఁకటిని హరించుటయందు సూర్యుఁడైనవానికి, పల్లవాదిత్యునకున్ = పల్లవాదిత్యుఁడు అను బిరుదుపేరుగల వానికి. 79 హరిపాదపద్మసేవాపరచిత్తునకున్ = శ్రీవిష్ణువుయొక్క పాదకమలములను సేవించుటయందు ఆసక్తమైనమనస్సుగలవానికి, అధికతరకృపామత్తునకున్ = మిక్కిలి అధికమయిన దయచేత పరవశుఁడయినవానికి, వినయసమన్విత గురువాచాలునకున్ = అణఁకువతోఁగూడుకొన్న గౌరవము

క. విజయరమాపరిశోభిత, భుజబలపార్థునకు నమితపురుషార్థునకున్
సుజనహృదయాంబురుహపం, కజమిత్త్రున కమ్మలాంబికాపుత్త్రునకున్. 80

క. రావురితమ్మయబసవ, త్త్రావరసూనునకు బంధుసన్మానునకున్
సేవాగతరిపుభూపా, లాననశుభమతికి రాఘవావనిపతికిన్. 81

వ. అభ్యుదయపరంపరాభివృద్ధిగా నాయొనర్పం బూనినయాదిమహాపురాణం బగు బ్రహ్మాండపురాణంబునందలిపరాశరసంహితయైన శ్రీవిష్ణుపురాణంబునకుం గథాప్రారంభం బెట్టిదనిన. 82

ప్రథమాశ్వాసము.

సీ. వేదశాస్త్రపురాణవిద్యలు దమతల్లియుదరంబులోననయుండి నేర్చె
శైశవంబునఁ దపస్సామర్థ్యముఁ జేసి రాక్షసప్రళయసత్త్రంబుఁ జేసె
నిజకోపదావాగ్ని నిశ్శేషముగఁ బుచ్చి పర్వతాటవులపైఁ బాఱవైచె
నంబుజాసనపుత్త్రుఁ డగుపులస్త్యబ్రహ్మచేత దివ్యజ్ఞానసిద్ధిఁ బడసె
తే. భక్తియుక్తిప్రసన్నతఁ బంకజాక్షు, పాదపద్మంబులందునె పాదుకొల్పెఁ
జారుతరమూర్తి మునిలోకచక్రవర్తి, రమ్యతేజోధరుండు పరాశరుండు. 1

వ. అమ్మహానుభావుం డాచార్యుండుగా మైత్రేయుం డతనివలన వేదవేదాంగంబులు ననేకధర్మశాస్త్రంబులు నభ్యసించి కృతకృత్యుండై యనేకకాలంబు శుశ్రూష సేయుచున్నసమయంబున నొక్కనాఁడు ప్రభాతకాలోచితకృత్యంబులు నిర్వర్తించి సుఖాసీనుండై యున్నయాచార్యునకు నమస్కరించి బహువిధంబుల స్తుతియించి యిట్లనియె. 2

క. మునినాథ నీప్రసాదం, బున సాంగములైనవేదములు శాస్త్రములున్

గల మాటలాడువానికి. 80 విజయరమాశోభితభుజబలపార్థునకున్ = జయలక్ష్మిచేత ప్రకాశించునట్టి భుజబలమునందు అర్జునుఁడయినవానికి, సుజనహృదయాంబురుహపంకజమిత్త్రునకున్ = సజ్జనుల మనస్సులనెడు కమలములకు సూర్యుఁడయినవానికి. 82 అభ్యుదయపరంపరాభివృద్ధిగాన్ = శుభపరంపరలు మిక్కిలి పెరుగునట్లుగా.

1 శైశవము=శిశుత్వము, ప్రళయము = నాశము, అంబుజాసనపుత్త్రుఁడు = బ్రహ్మకొడుకు, భక్తియుక్తిన్ = భక్తితో, పంకజాక్షుఁడు = విష్ణువు, పాదుకొల్పెన్ = స్థిరముగా నిలిపెను, చారుతరమూర్తి = మిక్కిలి మనోజ్ఞమైన యాకృతికలవాఁడు, చక్రవర్తి = శ్రేష్ఠుఁడు. 2 కృతకృత్యుఁడు=కృతార్థుఁడు, శుశ్రూష = సేవ, ప్రభాతకాలోచితకృత్యములు = తెల్లవాఱుసమయమున చేయఁదగిన పనులు, నిర్వర్తించి = నడపి, ఆసీనుఁడు = కూర్చున్నవాఁడు. 3 ప్రసాదము = అను

ఘనముగ నేర్చితి సంవి, జ్జనకంబై మనసు సుప్రసన్నతఁ బొదలెన్. 3

తే. ఇంక నొక్కటి యడుగంగ నిచ్చపుట్టె, నాకు నీకంటె నుత్తమశ్లోకు లొరులు
లేరు గావున నడుగంగ లేను దగిన, యుత్తరంబులు నాకు నీవొప్ప నొరులు. 4

మైత్రేయుండు పరాశరమహామునికిఁ జెప్పి కొన్ని ప్రశ్నలు సేయుట.

సీ. ఏవేల్పు మూలమై యెల్లలోకంబుల వర్తిల్లు నేవేల్పు వాసవాది
సురులకు నొడయఁడై శోభిల్లు నేవేల్పు చేత భక్తులకోర్కి సిద్ధిఁ బొందు
నేవేల్పు సచరాచరావళియందుండు నేవేల్పు సకలయోగీంద్రవినుతుఁ
డేవేల్పు వేదంబులెల్లను దాసయై కనుపట్టు నేవేల్పు శిఖలు పన్న

తే. నిహపరోన్నతసౌఖ్యంబులెల్ల నాకుఁ, గలుగు నేవేల్పు విజ్ఞానకారణంబు
భువన మేవేల్పుమూలమై పుట్టు నడఁగు, నట్టివేలుపుమహిమ నా కానతిమ్ము. 5

వ. మఱియు పృథివ్యాదిభూతప్రమాణంబులు, సప్తసాగరవిస్తారంబులు సప్తద్వీప
ప్రకారంబు, సప్తకులాచలసంస్థానంబులు, సప్తాశ్వప్రముఖగ్రహతారకాసంచా
రంబులు, దేవాదిచతుర్విధభూతనిర్మాణంబు, చతుర్దశమన్వంతరప్రమాణంబులు,
చతుర్యుగప్రమాణంబులును, కల్పకల్పవిభాగంబులు, యుగధర్మంబులు దేవర్షి
చరితంబులు, రాజవంశానుకీర్తనంబు, వేదశాఖాప్రమాణంబులు, బ్రాహ్మణాది
వర్ణధర్మంబులు, బ్రహ్మచర్యాదిచతురాశ్రమక్రమంబులు మొదలుగా నఖిలంబును
వినవలతు నానతిమ్మని యడిగినఁ బరాశరుండు పరమానందహృదయుండై
యిట్లనియె. 6

క. నను నీ వడిగినయర్థము, వినిపింపందగినమతి వివేకము నాకున్
బనుపడి యున్నది పూర్వం,బున నది దలఁపింప నెఱుక పొడమెను నీచేన్. 7

శ్రీపరాశరునకు సకలపురాణకర్తృత్వము గలిగిన ప్రకారము.

మ. విను మైత్రేయ మదీయశైశవకథావృత్తాంత మంభోరుహా
సనపుత్రుండు జగన్నుతుం డగుపులస్త్యబ్రహ్మ యేతెంచి మ
న్ననలేపారఁగ నన్నుఁ గన్గొని పురాణశ్రేణికిం గర్త వీ
వని నాకున్ వరమిచ్చి పోయెఁ బ్రమదవ్యాపార మేపారఁగన్. 8

గ్రహము, సంవిజ్జనకంబు = జ్ఞానమునకు జన్మస్థానము, ప్రసన్నతన్ = తేటదనముచేత, పొదలెన్ = అతిశయించెను. 5 మూలము = ఆదికారణము, ఒడయఁడు = ప్రభువు, కనుపట్టున్ = కానఁబడునో, భువనము = లోకము, అడఁగున్ = నశించునో. 6 సప్తాశ్వప్రముఖ=సూర్యుఁడు మొదలుగాఁగల, దేవాదిచతుర్విధభూతనిర్మాణంబు = దేవతలు మనుష్యులు తిర్యక్కులు స్థావరములునను నాలుగు విధములైన భూతములయొక్క సృష్టి, వినవలతును = వినఁగోరెదను. 7 అర్థము = విషయము, బనుపడి = అభ్యస్తమై. 8 అంభోరుహాసనపుత్రుఁడు = బ్రహ్మకొడుకు, ప్రమదవ్యాపా

క. ఆదికారణంబుగా నా, కోదవెఁ బురాణప్రవీణయోగ్యత నీ వె
ట్టిది గోరి నన్ను నడిగితి, వది నీకుం జెప్పువాఁడ నాద్యంతంబున్. 9
వ. అనిన శక్తితనయునకు మైత్రేయుం డిట్లనియె. 10
క. మునివర పురాణములకెల్లను గర్తవుగాఁగ మును పులస్త్యుఁడు నీకే
మినిమిత్తంబున వర మిచ్చె ననిన వాసిష్ఠసూతి సెప్పె నతనితోన్. 11
సీ. మున్ను విశ్వామిత్రమునినాయకుండు మాతాతవసిష్ఠుతో జాతవైర
మానసుం డగుచుఁ దత్సూనుల నూర్వురఁ జంపించెఁ గ్రూరరాక్షసులచేత
మాతండ్రి శక్తి యమ్మౌనిపుత్రులతోనె మృతిఁబొందె నాఁడు జన్మింప నేను
నిండుగర్భంబుతో నుండినమాతల్లి యుదరంబులోనన యుండి క్రమత
తే. వేదశాస్త్రపురాణాదివిద్యలెల్ల, నభ్యసించితి మఱికొన్ని యబ్దములకు
జననమొంది తపోనిష్ఠ సలుపుచున్న, నంబ దృశ్యంతి నాపాలి కరుగుదెంచి. 12
ఉ. ఆగ్రహ మాత్మలోఁ జొడమునట్లుగఁ దండ్రి నకారణంబ య
త్యుగ్రనిశాచరప్రతతు లుక్కణఁగించుటఁ జెప్పి నిగ్రహా
నుగ్రహశక్తి గల్గినఘనుండవు నీవు జనించి రాక్షసో
దగ్రబలంబు మాన్పమి వృథా యని పల్కె ననేకభంగులన్. 13
ఉ. ఏనును దీవ్రకోపము వహించి కులాగతశాంత మంతయున్
మాని యథర్వణంబు లగు మానితమంత్రములన్ జగంబు లా
హానినదంబులన్ భయము నందఁగ రాక్షసలోకసత్త్రముం
బూని యొనర్చితిన్ సురలు బోరన వర్ణనసేయుచుండఁగన్. 14
వ. అమ్మహాప్రళయం బగుసత్త్రంబున ననేకశతసహస్రసంఖ్యలం గలరాక్షసులు
భస్మీభూతులై రప్పుడు. 15
ఉ. మారణహోమకృత్యముల మ్రందక నిల్చినదైత్యవర్గముల్
బోరన మత్పితామహునిపొంతకుఁ బోయి నమస్కరించి నా
దారుణమైనకోపమున దానవనాశముఁ జెప్పి సత్కృపా
పూరితుఁ గాఁగ దైన్యమునఁ బొందుచుఁ బ్రార్థనచేసి రర్థితోన్. 16
వ. ఇవ్విధంబునం బ్రార్థించినఁ బరమదయాగరిష్ఠుం డైనవసిష్ఠుండు రాక్షసుల
కభయంబిచ్చి నాపాలికి వచ్చి పరమాదరంబు లైనవాక్యంబుల నాతో నిట్లనియె.

రమము=సంతోషవృత్తి. 9 ఒదవెన్ = లభించెను. 11 వాసిష్ఠసూతి=వసిష్ఠునికొడుకైనశక్తియొక్క కుమారుఁడు. 12 జాతవైరమానసుఁడు = పుట్టినపగగల మనస్సుకలవాఁడు, తత్సూనులన్ = ఆయనకొడుకులను, అబ్దము = సంవత్సరము, అంబ=తల్లి. 13 ఉక్కణఁగించుట = చంపుట, నిగ్రహానుగ్రహశక్తి=శిక్షింపను రక్షింపను జాలిన సామర్థ్యము. 14 కులాగతము = తనవంశస్థులైన పెద్దలనాటనుండివచ్చినది. మానితమంత్రములన్ = పూజ్యములైన మంత్రములచేత, సత్త్రమున్=దుష్టనాశకమైన యజ్ఞవిశేషము. 16 మ్రందక = చావక, బోరనన్ = శీఘ్రముగా, పొంతకున్ = దగ్గఱకు. 17 పరమదయాగరిష్ఠుఁడు = మేలైనదయచేత మిక్కిలి గొప్పవాఁడు.

ఉ. ఏమిటి కింతకోపము వహించితి వన్న కుమార రాక్షస
స్తోమముఁ జంపఁగా నకట దోషము చెందదె క్షత్రియోచితం
బీమహనీయకృత్యము మునీశ్వరధర్మము గాదు జీవహిం
సామతులైనవారలకు సద్గతి లేదయు నీ వెఱుంగవే. 18

క. కోపము గల్గినచోటన, పాపము వర్తిల్లుఁ బాపపరులకుఁ గోప
వ్యాపారంబులె తోఁచును, గోపము పాపంబు నొక్కకుదురై నడుచున్. 19

క. అపవర్గము స్వర్గంబును, దపమును సుకృతంబు యశము ధర్మముఁ బాపున్
విపులక్రోధము గావునఁ, దపసులకుం గ్రోధ మింతదగునే తండ్రీ. 20

తే. తండ్రిఁ జంపినపగఁ దీర్పఁ దలఁచి యిట్లు, చింతచేసెద విది నీకు నేల వారి
వారికర్మఫలంబు లవశ్యభుక్తి, కారణంబులు గా కెందుఁ గడవవశమె. 21

వ. కావున: బరమశాంతుండవై నిరపరాధులై దైన్యంబుతోడ నున్నరాక్షసుల రక్షింపు మని యనేకప్రకారంబులం బ్రార్థించుచున్నపితామహునివచనంబు లాదరించి యుపసంహృతరక్షస్సత్రుండ నైతి నిట్లు పరమశాంతుండ నైననాపాలికి దైత్యదానవచోదితుండును మహామునిగణసమేతుండును నై పులస్త్యబ్రహ్మ వచ్చి మాతాతచేత నర్చితుండై కూర్చుండి నిజకులప్రసూతు లైనరాక్షసుల యందు నత్యాదరచిత్తుండ నై యున్నన న్నవలోకించి యిట్లనియె. 22

ఉ. నిష్ఠురకోపమున్ విడిచి నిర్మలశాంతి వహించితీవు వా
సిష్ఠభవన్మనోరథవిశేషము లిచ్చెదఁ జెప్పు మిమ్మని
శ్రేష్ఠులు మెచ్చ నంచు విలసిల్లుచుఁ బల్కిన నేను దేవతా
జ్యేష్ఠతనూజుపాదములు చేరి ప్రణామముచేసి పల్కితిన్. 23

శా. నాచిత్తంబు నిరంతరంబును పురాణగ్రంథశాస్త్రక్రియా
వైచిత్రిన్ విలసిల్లుచున్న యది భవ్యజ్ఞానసంసిద్ధియున్
వాచామాధురియున్ మహాప్రతిభయున్ వైదగ్ధ్యముం బెంపుతో
నౌచిత్యంబుగ నాకు నిమ్మని పులస్త్యబ్రహ్మఁ బ్రార్థించితిన్. 24

క. నాకోరినట్ల వరమ, స్తోకంబుగ నిచ్చి బ్రహ్మసూనుఁ డరిగె సు
శ్లోకుఁడు తాతయు నేత, త్ప్రాకామ్యము కరుణచేసి పలికె సదయుఁడై. 25

వ. అదికారణంబుగా నమ్మహానుభావులయనుగ్రహంబునం జేసి. 26

చ. దేవరహస్యకార్యములు దీపము వెట్టినయట్ల వేదవి
ద్యావిషయస్థితుల్ కరతలామలకంబు లనేకధర్మశా

---

20 అపవర్గము=మోక్షము. 21 భుక్తి=అనుభవము, కడవన్=మీఱుటకు. 22 ఉపసంహృతరక్షస్సత్రుండను=ఉపసంహరింపఁబడిన రాక్షససంబంధిసత్రముగలవాఁడు-రాక్షసులను నశింపఁజేయుచున్న సత్రయాగమును నిలిపినవాఁడనుట, నిజకులప్రసూతులు=తనవంశమునఁబుట్టినవారు. 23 దేవతాజ్యేష్ఠతనూజుఁడు=బ్రహ్మకొడుకు, ప్రణామము=నమస్కారము. 24 ప్రతిభ=సమయోచితస్ఫురణగలబుద్ధి, వైదగ్ధ్యము=విదగ్ధత-మిక్కిలి నేర్పరితనము. 25 అస్తోకంబుగన్=ఘనముగా, సుశ్లోకుఁడు=మంచికీర్తి

స్త్రావళు లాటపాటవచరాచరభూతగణప్రవర్తనం
బీవిధమంచుఁ జెప్పఁగలనేను బులస్త్యవరంబు పెంపునన్. 27

వ. కావున నీ వడిగినయర్థంబులు పురాణరూపంబుగా వక్కాణించెద. 23

ఉ. విష్ణుఁడె భక్తవత్సలుఁడు విష్ణుఁడె దేవమయుండు వేల్పులన్
విష్ణుఁడె ప్రోవనేర్చు మఱివిష్ణుఁడె విశ్వగురుండు సర్వమున్
విష్ణుమయంబులై నడుచు వేయును జెప్పఁగనేల నీవు శ్రీ
విష్ణుపురాణమున్ వినుము వేదసమానముఁ దాపసోత్తమా. 29

సీ. వేదంబులందెల్ల వేదంబు ధర్మశాస్త్రంబులలోపల ధర్మశాస్త్ర
మాగమార్థములలో నాగమార్థం బగుజ్యోతిషంబులలోన జ్యోతిషంబు
బహుపురాణములలోఁ బురాణం బితిహాసంబులం దితిహాస మఖిల
నీతిశాస్త్రములలో నీతిశాస్త్రము మహాయోగవిద్యలలోన యోగవిద్య

తే. కావ్యములలోనఁ గావ్యంబు భవ్యతరము, పలుకలోకైక వేద్యంబు సకలసుజన
చిత్తరంజనకారణం బుత్తమంబు, క్షోణి నొప్పారు విష్ణుపురాణ మనఘ. 30

క. పరమాత్ముఁ డైనవిష్ణుని, చరితంబులు గలపురాణసంహిత లోకో
త్తరుఁ డైనబ్రహ్మదేవుఁడు, వివరించెం దొల్లి మతివివేకముపేర్మిన్. 31

వ. అమ్మహానుభావుం డఖిలమునిగణసమేతుం డైనదక్షప్రజాపతికిం జెప్పె నతండు నర్మదాతీరంబునఁ జక్రవర్తిత్వంబునకుఁ దపంబు సేయుచున్న పురుకుత్సుం డనురాజన్యునకుం జెప్పె నతండు సారస్వతునకు వక్కాణించె నతనిచేత నేను విన్నవిధంబు నీ కెఱింగించెద సావధానుండవై వినుమని యిట్లనియె. 32

మ. అవికారున్ జగదేకవీరు మహిమాయత్తుం గృపాచిత్తు దా
నవసంహారు మహాఘదూరుఁ బరమానందుం జగద్వంద్యు భా
గవతాధీశు నతామరేశు మునిలోకస్తుత్యు నిత్యున్ రమా
ధవునిన్ వర్ణనసేయఁగల్గెను గృతార్థంబయ్యె నాజన్మమున్. 33

వ. అని భగవద్ధ్యానపూర్వకంబుగా భగవంతుం డైనవాసుదేవున కభివాదనంబు సేసి వసిష్ఠపులస్త్యబ్రహ్మలం దలంచి నిమీలితలోచనుండై యున్నకొండొక

గలవాఁడు, ప్రాకామ్యము=ఐశ్వర్యము. 29 వేదసమానముఁ గ్రా- ఇది విష్ణుపురాణమున్ అనుదానికి విశేషణము. 32 సావధానుఁడు=ఎచ్చరికగలవాఁడవు. 33 అవికారుఁడు=వికారములేనివాఁడు, జగదేకవీరుఁడు = జగత్తునందు ఒక్కఁడైన వీరుఁడు—ఇతనికంటె వీరుఁడు లోకమునందు లేఁడు అనుట, మహిమాయత్తుఁడు = మహిమకు అధీనుఁడు—మిక్కిలి మహిమగలవాఁడు, మహాఘదూరుఁడు = గొప్పపాపములకు దూరమైనవాఁడు – పాపములేనివాఁడు, నతామరేశుఁడు = మ్రొక్కిన దేవతలు గలవాఁడు, నిత్యుఁడు = శాశ్వతుఁడు, మాధవుఁడు = లక్ష్మీపతి, కృతార్థము = ధన్యము. 34 అభివాదనము = నమస్కారము, నిమీలితలోచనుఁడు = మూయఁబడిన కన్నులుగలవాఁడు = కన్నులు మూసికొన్నవాఁడు, కొండొక = కొంత, అతీతము=కడచినది, అనాగతము = రాఁగలది,

నేపునకు నతీతానాగతవర్తమానంబులుం దనకు జ్ఞానగోచరంబు లగుటయుఁ
దెలివినొంది యతిప్రసన్నహృదయుండును సకలజనశ్రవణానందవచనరచనా
విశారదుండును నై యిట్లనియె. 34

వాసుదేవశబ్దనిర్వచనము.

క. విను మైత్రేయ జగంబులు, దనలోనను జగములోనఁ దానును వసియిం
చునిమిత్తంబునఁ జిష్ణా, యనఘాత్ములు వాసుదేవుఁ డండ్రు ముకుందున్. 35
ఆ. అట్టివాసుదేవుఁ డఖిలంబుఁ దనరూప, మై వెలుంగు నీచరాచరములు
లేక సర్వశూన్యమై కనుపట్టెడు, నవుడు కాలపురుషుఁడై చెలంగు. 36
మ. అమలం బచ్యుత మప్రమేయ మఖిలవ్యాపార మాద్యంతశూ
న్య మశేషంబు సమస్తముం దనమయంబై మించి వర్తించుఁ గా
లము కాలం బన వాసుదేవునకు లీలారూప మాకాలరూ
పము నిత్యంబు దివానిశాప్రకృతిఁ జూపట్టున్ మునీంద్రోత్తమా. 37
ఆ. విను మనాదినిధనుఁడును విశ్వమయుఁడును, నైనవాసుదేవుఁ డనఁగఁ గాల
పురుషుఁ డనఁగ వేదములమున్నువెనుకయుఁ, జెప్పలేదు విత్తు చెట్టునట్లు. 38
వ. అట్టివాసుదేవుండు కాలరూపధరుండును నిరపాయశీలుండును నిర్వికారాకారుం
డును నిరాలంబవర్తియును నిష్కళంకతేజుండును నైననతనియందును. 39
మ. దినముల్ రాత్రియు భూనభోంతరములున్ దేజోంధకారంబులున్
ఘనశీతోష్ణము లాదియౌ నొకటియుం గా కంతయుం దానయై
జననంబొందెఁ బ్రధానపూరుషుఁడు శశ్వద్బోధ్యబోధానువ
ర్తనవృత్తిం బ్రకృతిస్వరూపమహిమన్ రంజిల్లి విప్రోత్తమా. 40
ఆ. ఆప్రధానపురుషుఁ డన వాసుదేవస్వ, రూప మతఁడు కాలరూపవృత్తి
సర్గకాలవేళ సంక్షోభ మొనరింప, నందు శబ్ద ముదయమయ్యెఁ జూవె. 41

విశారదుఁడు = నిపుణుఁడు. 35 అనఘాత్ములు = పాపములేని మనసుకలవారు. 36 చరాచరములు=చరములును అచరములును, (చరములు=తిరిగెడి మనుష్యాదులు, అచరములు=తిరుగని వృక్షాదులు.) 37 అమలము=నిర్మలము, అచ్యుతము = చ్యుతిలేనిది, (చ్యుతి=జాఱుట - నాశము,) అప్రమేయము= ఇట్టిదని నిశ్చయింపరానిది, ఆద్యంతశూన్యము = మొదలు తుదలులేనిది, అశేషము = మిగులులేనిది, దివానిశాప్రకృతిన్=పగలు రేయి యను స్వభావముతో, చూపట్టున్ = కనఁబడును. 38 అనాదినిధనుఁడు = పుట్టుకయు చావు లేనివాఁడు, విశ్వమయుఁడు = ప్రపంచస్వరూపుఁడు. 39 నిరపాయశీలుఁడు = అపాయములేని మంచినడవడికలవాఁడు, నిర్వికారాకారుండు = వికారములేని ఆకృతిగలవాఁడు, నిరాలంబవర్తి = అవలంబములేక వర్తించువాఁడు, నిష్కళంకతేజుఁడు = కళంకములేని తేజస్సుకలవాఁడు. 40 శశ్వద్బోధ్యబోధానువర్తనవృత్తిన్ = మేలైన బోధింపఁదగిన బోధమును అనువర్తించునట్టి వ్యాపారముచేత. 41 సర్గకాలవేళన్ = సృష్టికాలమైనసమయమందు.

సృష్టిక్రమము.

వ. అట్టిశబ్దతత్త్వంబువలన నాకాశతత్త్వంబు పుట్టె నయ్యాకాశంబునకు శబ్దంబు గుణంబయ్యె నాశబ్దంబునకు స్పర్శంబు తన్మాత్రగుణంబయ్యె నాస్పర్శగుణంబువలన వాయుతత్త్వంబు పుట్టె నవ్వాయువునకు రూపంబు తన్మాత్రగుణంబయ్యె నారూపంబువలన వహ్నితత్త్వంబు పుట్టె నావహ్నికి రసంబు తన్మాత్రగుణంబయ్యె నారసగుణంబువలన నుదకతత్త్వంబు పుట్టె నయ్యుదకంబునకు గంధంబు తన్మాత్రగుణంబయ్యె నాగంధంబువలన భూమితత్త్వంబు పుట్టె నాభూమికి శబ్దాదులేనును తన్మాత్రగుణంబులయ్యె నివ్విధంబున. 42

క. ఈపంచభూతములు దను, లోపలిశబ్దాదిగుణములు ప్రవర్తింపన్
వ్యాపించి విశ్వమయమై, చూపట్టుట విష్ణుశక్తి చూవె నరేంద్రా. 43

వ. అట్టిపృథివ్యప్తేజోవాయ్వాకాశంబు లనుభూతపంచకంబును, శబ్దస్పర్శరూపరసగంధంబు లనుగుణపంచకంబును, త్వక్చక్షుశ్శ్రోత్రజిహ్వాఘ్రాణంబు లనుబుద్ధీంద్రియపంచకంబును, వాక్పాణిపాదపాయూపస్థ లనుకర్మేంద్రియపంచకంబును, మనోబుద్ధ్యహంకారంబులతోడ రాజసతామససాత్త్వికగుణోద్రిక్తంబుగాఁ బ్రజాసృష్టి విస్తరిల్లె. 44

ఉ. ఈవిధమై నిరస్తగతి నేచినయున్నియు నాదిభూతముల్
గావున నీప్రపంచ మనఁగా నొకదేహము దేహధారి ల
క్ష్మీవసుధాకళత్రుఁ డగుకేశవుఁ డాతఁడు గాని వెవ్వియున్
లేవు తదీయకృత్యముల లీలలు సూవె చరాచరస్థితుల్. 45

క. ఈసకలభూతసర్గ, వ్యాసక్తిం దగిలి విశ్వమంతయుఁ దానై
భాసిల్లువాసుదేవుఁడు, శ్రీసంపద మెఱసి యేమిచెప్ప మునీంద్రా. 46

క. ఈయాదిభూతసర్గ, క్రీయంతయు వాసుదేవుచేత వినోద
ప్రాయమున విస్తరిల్లెఁ జుమీ యబ్జభవాండసృష్టి యింకను వినుమా. 47

మ. పరమాత్ముండును బంచభూతమయుఁడున్ బ్రహ్మణ్యుఁడున్ దానయై
హరినారాయణమూర్తి తా ననుపమంబై యొప్పి యంభోధిపై
నురగాధీశ్వరతల్పుఁడై మెఱసి తా నున్నప్పు డాత్మీయమూ
ర్తి రజోవృత్తి వహింప మానసమునన్ దీపించె సర్గక్రియల్. 48

వ. అంత. 49

మ. అమలంబై జలబుద్బుదప్రతిమమై యంభోధిలో నొక్కయం

---

45 నిరస్తగతిన్ = తడఁబడనివిధముగా, ఏచిన=విజృంభించిన, లక్ష్మీవసుధాకళత్రుఁడు = శ్రీభూములు భార్యలుగాఁ గలవాఁడు. 46 భూతసర్గవ్యాసక్తిన్ = భూతసృష్టివ్యాసంగమును, తగిలి = పూని. 48 బ్రహ్మణ్యుఁడు = వేదోక్తాచారములను నడపువాఁడు. ఉరగాధీశ్వర తల్పుఁడు=శేషుఁడు పాన్పుగాఁగలవాఁడు, ఆత్మీయమూర్తి = తనదైన ఆకృతి, సర్గక్రియలు = సృష్టికార్యములు. 50 జలబుద్బుద ప్రతిమము = నీటిబుగ్గతో సమానమైనది, నిరూఢధ్వాంకమధ్యంబునన్ = మిగుల దట్టము

డము జన్మించి క్రమక్రమంబున నిరూఢధ్వాంతమధ్యంబునన్
సుమహత్త్వంబున నుండె దానివెలి నస్తోకంబులై వారిన
హ్నిమరుద్విష్ణుపదంబు లావృతములై యేపారె గాఢంబుగన్. 50

క. ఆనాలుగుభూతంబులు, మానుగ నొక్కొకటి యేనుమాఱులు పొదువన్
బానీయంబునఁ దేలుచుఁ, గానంబడు నారికడపుకాయయుఁబోలెన్. 51

తే. అట్టియండంబులోన మహానుభావుఁ, డైనవిష్ణునిరాజసం బవతరించి
సర్గకారణకర్తయై సంభవించె, బ్రహ్మదేవుండు నా నొక్కభవ్యమూర్తి. 52

ఉ. ఆతనిగుల్భకంబు కనకాద్రి జరాయువు ధారుణీధర
వ్రాతము గర్భవారిజలరాసులు మూర్తివిశేష మున్నత
జ్యోతియునై వెలుంగ మధుసూదనుఁ డంతకుఁ దాన కర్తయై
యాతతశక్తిపెంపున నజాండము మున్ సృజియించెఁ బెంపుతోన్. 53

ఉ. అట్టియజాండమధ్యమున నచ్యుతురాజస మబ్జగర్భుఁడై
పుట్టి సృజించు లోకములఁ బూర్వపుతత్త్వము విష్ణురూపమై
నెట్టన భూతరాసులకు నెమ్మి యొనర్చుఁ దమంబు రుద్రుఁడై
పుట్టి చరాచరప్రళయముల్ వెసఁ జేయు ననేకభంగులన్. 54

క. ఇమ్మెయి బ్రహ్మాండప్రళ, యమ్ము లనేకములు సనియె నవియెల్ల వినో
దమ్ములు నారాయణునకు, సమ్మహిమలఁ జెప్ప బ్రహ్మకైనను వశమే. 55

వ. అనిన మైత్రేయుం డతని కిట్లనియె. 56

క. నిర్గుణుఁడని శ్రీరమణు న,నర్గళముగఁ జెప్పు వేద మట్టివిభుం డీ
సర్గస్థిత్యంతము లగు, మార్గములం జెందు టేమిమహిమ మునీంద్రా. 57

చ. అనినఁ బరాశరుం డనియె నంబుజనాభున కీపసంబులె
ల్లను జననస్థితిప్రళయలక్షణవృత్తులఁ బొందఁజేయుటల్
విను సహజంబుగాని మఱి వేఱొకచందము గాదు వహ్నికిన్
ఘనతరమయినయుష్ణము జగన్నుత నైజము నొప్పు చాడ్పునన్. 58

గా కప్పుకొన్న చీఁకటినడుమ, వారి=జలము, వహ్ని=అగ్ని, మరుత్=వాయువు, విష్ణుపదము = ఆకాశము, ఆవృతములు = ఆవరించినవి - కప్పుకొన్నవి. 51 మానుగన్ = క్రమముగా, పానీయంబునన్=జలమునందు, నారికడపుకాయ = టెంకాయ. 53 గుల్భకము = గుల్ఫము - చీలమండ, కనకాద్రి=మేరుపర్వతము, జరాయువు=మావి, ధారుణీధరవ్రాతము = కొండలసమూహము, ఉన్నతజ్యోతి=గొప్పతేజస్సు, ఆతతశక్తి పెంపునన్ = మిక్కుటమైన బలముయొక్క అతిశయముచేత, అజాండమున్=బ్రహ్మాండమును, పెంపుతోన్=మహిమతో. 54 నెట్టనన్=క్రమముగా, నెమ్మి=సేమము - రక్షణమనుట. 57 నిర్గుణుఁడు = త్రిగుణవ్యాపారశూన్యుఁడు, అనర్గళముగన్ = అడ్డిలేక, సర్గస్థిత్యంతములగు మార్గములన్ = సృష్టిస్థితిసంహారములైన నడవడులను. 58 సహజంబు=తనతోఁబుట్టినది - సాధారణవృత్తియనుట, నైజము నొప్పుచాడ్పునన్ = స్వభావగుణముగా ఒప్పు

వ. అదియట్లుండె నారాయణాభిధానంబునకు నిర్వచనంబుఁ జెప్పెద. 59

నారాయణశబ్దనిర్వచనము.

క. నారములు నాఁగ నుదకము, చారుతరాయనము నాఁగ సంచారం బా
నీరధిశయనుని కిమ్మెయి, నారాయణుఁ డనఁగ దివ్యనామము గలిగెన్. 60
తే. అట్టినారాయణుం డైనయాదిమూర్తి, భూతరాసులనెల్లను బుట్టఁజేయఁ
దాఁ బ్రజాపతిరూపంబుఁ దాల్చి నూఱు, హాయనంబులుపరమాయువై జనించు.
తే. అబ్జగర్భునిపరమాయు వైననూఱు, వత్సరంబులలో మనవంటివార
లకుఁ దలంప ననేక కాలములు వోవు, నట్టికాలక్రమము విను మనఘచరిత. 62

నిమేషాదిమహాకల్పపర్యంతకాలవిభాగక్రమము

సీ. లఘు వుచ్చరించు కాలము నిమేషం బగు నవి పదునెనిమిదియైన కాష్ఠ
కాష్ఠలు ముప్పది కళ కళ లన్నియ క్షణమగుఁ బండ్రెండుక్షణము లొకము
హూర్తము త్రింశన్ముహూర్తంబు లొకయహోరాత్రకం బయ్యహోరాత్రపంచ
దశకంబు పక్షంబు తద్ద్వితయంబు మాసంబు మాసద్వితయంబు ఋతువు
తే. అయనమగు మూఁడుఋతువుల నవియు నుత్త
రాయణంబును మఱిదక్షిణాయనంబు
ననఁగ నవి రెండు వత్సరంబై తనర్చు
నది యహోరాత్రమై చెల్లు నమరులకును. 63
వ. అది సౌరమానం బనంబడు నివ్విధంబున. 64
సీ. పదియేడులక్షలపై నిరువదియెనిమిదివేలవర్షముల్ మొదలియుగము
సమలు పండ్రెండులక్షలమీఁదఁ దొంబదియాఱుసహస్రంబులయ్యెఁ ద్రేత
యష్టలక్షలమీఁద నిరువదినాలుగువేలేండ్లు ద్వాపరవేళ చెల్లె
మొగి నాల్గులక్షలు ముప్పదిరెండువేలబ్దముల్ కలియుగమై తనర్చు
తే. నొలి నాలుగుయుగములు నొక్కదివ్య
యుగము నాఁ జను నమ్మహాయుగము సంఖ్య
వెలయ నలువదిమూఁడులక్షలు నిరువది
వేలహాయనములు గల్గి విప్రముఖ్య 65
తే. ఇట్టియుగములు వేయివోయినఁ బితామ, హునకు నాలుగుజాములదినము వోవు
నిండు నన్నూటముప్పదిరెండుకోట్ల, హాయనంబుల వర్తిల్లు నాదినంబు. 66
క. అంతియ కాలము వాణీ, కాంతుని రాత్రియును దానిఘస్రము లామ

నట్టు. 59 నిర్వచనము = అర్థవివరణము. 60 నీరధిశయనునికిన్ = సముద్రమునందు శయనించిన వానికి - వటపత్రశాయియైన విష్ణుమూర్తికి. 61 హాయనము = సంవత్సరము, పరమాయువు = పూర్ణాయుస్సు. 63 త్రింశన్ముహూర్తంబులు = ముప్పదిముహూర్తములు, పంచదశకము = పదియేను, అహోరాత్రము = పగలు రాత్రియును. 64 సౌరమానము = సూర్యుని తిరుగుటచేత అగునట్టి కాలపరిమాణము. 65 సమలు = సంవత్సరములు. 67 ఘస్రము = పగలు.

న్వంతరములు పదునాలుగు, సంతతమును జెల్లుచుండు సరియై యొందున్. 67

క. ఒక్కొక్కమనువు డెబ్బది, యొక్క మహాయుగము లింతయును నేలు సుధా
భుక్కులము మునులు నింద్రులు, నక్కాలమునందు మనువులట్లు మునీంద్రా. 68

ఆ. మనువు మనువు నూని మనువు వచ్చినదాక, నంబురాసు లేకమై చెలంగు
నట్టి ప్రళయకాల మాదియుగక్రమా, ణాబ్దకాలమయ్యె ననఘచరిత. 69

క. వినుము పితామహుదివసం, బును సృష్టియు రాత్రి ప్రళయమును బాటిల్లున్
మునివర యిది నైమిత్తిక, మనుకల్పం బిట్లచెల్లు ననవరతంబున్. 70

క. ఇట్టిదినంబులు ముప్పది, నెట్టనఁ బద్మజున కొక్కనెల యట్టినెలల్
గట్టిగఁ బండ్రెండగు సమ, మట్టిసమలు నూఱు బ్రహ్మాయాయుస్సు చుమీ. 71

తే. అది మహాకల్పమై చెల్లు నంబుజాత, భవుని ప్రథమపరార్ధంబు పద్మకల్ప
మగు ద్వితీయపరార్ధంబు దగు వరాహ, కల్ప మిప్పాట వర్తిల్లుఁ గాలగతులు.

క. కల్పాదులఁ బరమేష్ఠియు, నల్పీకృతసత్త్వయుక్తుఁడై లోకంబుల్
కల్పించును నారాయణ, కల్పంబగు దివ్యమూర్తిఁ గైకొని గరిమన్. 73

క. అనవుడు మైత్రేయుం డి, ట్లనుఁ గల్పాదిని బయోరుహాసనుఁ డేలా
గున లోకము సృజియించెను, మును కొని నారాయణత్వమున సాత్త్వికుఁడై. 74

శ్రీమన్నారాయణుండు వరాహరూపంబునొంది సముద్రమగ్నంబై యున్న భూమిని నుద్ధరించుట.

వ. అనిన నతం డిట్లనియె నతీతకల్పావసానకాలంబున నిశాకాలనిద్రాప్రబుద్ధుం డైన బ్రహ్మదేవుండు పరమసాత్త్వికుండును నారాయణధ్యానసమాధానమానసుం డును నై పరమశూన్యం బైనలోకం బాలోకించి తొల్లింటిమత్స్యకూర్మావతా రంబులచందంబున మహావరాహరూపంబు ధరియించి యగాధం బైనపాథోని ధానంబున మునింగినవసుంధర నుద్ధరింపం దలంచి యమ్మహార్ణవంబుఁ బ్రవేశించి.

శా. భూదారాధిపుఁ డుగ్రఘుర్ఘురరవంబుల్ నింగిఁ బొంగార హే

---

68 సుధాభుక్కులము=దేవతాసమూహము. 69 మనువు మాని=జీవితకాలముపోయి-గతించి. 72 ఇప్పాటన్=ఈచొప్పున, వర్తిల్లున్=ఉండును. 73 పరమేష్ఠి=బ్రహ్మ, అనల్పీకృతసత్త్వయుక్తుఁడై=అధికముగాఁ జేయఁబడిన సత్త్వగుణముతోఁ గూడినవాఁడై, కల్పించున్=సృజించును, నారాయణకల్పము=నారాయణమూర్తితో తుల్యము, గరిమన్=గురుత్వముతో-మహిమతో. 74 పయోరుహాసనుఁడు=బ్రహ్మ, సాత్త్వికుఁడై=సత్త్వగుణయుక్తుఁడై. 75 అతీతకల్పావసానంబునన్=కడచిన కల్పము ముగియుకయందు, నిశాకాలనిద్రాప్రబుద్ధుండు=రాత్రికాలమునందలి నిద్రవలన మేలుకొన్నవాఁడు, ఆలోకించి=చూచి, అగాధము=మిక్కిలి లోఁతుగలది, పాథోనిధానంబునన్=సముద్రమునందు, వసుంధరన్=భూమిని, ఉద్ధరింపన్=మీఁదికెత్తను, మహార్ణవము=గొప్పసముద్రము. 76 భూదారాధిపుఁడు=వరాహప్రభువు, నింగిన్=ఆకాశమునందు, పొంగారన్=ఉప్పొంగఁగా.

లాదరోద్ధతశక్తియుక్తి నవలీలన్ గహ్వరిం జేరి దం
ష్ట్రాదండంబునఁ గ్రుచ్చి యెత్తె నఖిలాశావిహ్వలీభూతసం
పాదస్ఫారసటాకలాపనిబిడప్రక్రీడసంధిల్లఁగన్.

క. ధరణీచక్రము నీగతి, వరాహదేవుఁడు మహార్ణవంబునఁ దేల్చెన్
శరనిధి మునిఁగిననావను, దరిఁజేరఁగఁ దెచ్చుకర్ణధారుఁడుఁబోలెన్. 77

క. నాళీకదళము సరసిం, దేలినచందమున వసుమతీసతి జలధిం
దేలిన నుదకంబులు పా, తాళతలంబునకుఁ జనియెఁ దద్రంధ్రములన్. 78

క. సూకరవరఘోణోద్గత, భీకరవాయువులవలనఁ బృథ్వీస్థలిపైఁ
బైకొన్నయడుసుఁ బదునుగ, లేక కడుఁగ సుపథగతి గలిగె ధాత్రీతలంబున్. 79

మ. ధరణీమండల మమ్మహాంబునిధిమీఁదన్ నిల్పి నల్దిక్కులన్
ధరణీధ్రంబులు గెంటకుండ నిడి యాధారంబుగాఁ గచ్ఛపే
శ్వరశేషాహులక్రిందఁ బూన్చి మఱి విశ్వవ్యాపియై యంతయున్
భరియింపం దనవిశ్వశక్తి నునిచెం బద్మాక్షుఁ డత్యున్నతిన్. 80

నారాయణుండు బ్రహ్మరూపంబుదాల్చి దేవాసురమనుష్యాదుల సృజించినక్రమము.

వ. ఇవ్విధంబున వసుంధరాచక్రంబు నిర్వక్రపరాక్రమంబున నుద్ధరించి యన్నారాయ ణుండు ప్రజాపతిబ్రహ్మరూపంబు ధరించి రాజసగుణోద్రిక్తుండై సకలసరిత్సాగర పర్వతద్వీపంబులును దేవాసురమనుష్యపితృలోకంబులును గరుడగంధర్వసిద్ధ విద్యాధరపశుపక్షిమృగాది నానావిధభూతజాలంబులును మొదలుగాఁ గలచరా చరంబుల బురాతనసర్గంబులచందంబున నిర్మించి గుణరూపస్వభావచేష్టలు గలుగునట్లుగా నొనరించె ననినవిని మైత్రేయుం డిట్లనియె 81

క. మునివర సంక్షేపముగా, వినిపించితి బ్రహ్మసృష్టి విస్తారముగా
వినవలయు ననిన వాసిష్ఠనందనుఁడు వినిచె వేడ్కఁ జతురప్రౌఢిన్. 82

వ్యాపింపంగా, హేలాదరోద్ధతశక్తియుక్తిన్=విలాసరూపమైన గర్వముచేత నిక్కినబలముతో, అవ లీలన్=అనాయాసముగా, గహ్వరిన్=భూమిని, దంష్ట్రాదండంబునన్=కోఱపల్ల నెడు దుడ్డుకఱ్ఱతో, అఖిలాశావిహ్వలీభూతసంపాద స్ఫారసటాకలాపనిబిడప్రక్రీడ=ఎల్లదిక్కులం చేష్టలు తక్కినవి యగు నట్టి (విధమును)కలిగించునట్టి నిక్కబొడుచుకొన్న మెడవెండ్రుకల సమూహముచేత అతిశయించిన మేలైనఆట్లాట, సంధిల్లఁగన్=కలుగఁగా. 77 ధరణీచక్రమున్=భూమండలమును, శరనిధిన్= సముద్రమునందు, కర్ణధారుఁడు=ఓడనడుపువాఁడు. 78 నాళీకదళము=తామరపాకు, సరసిన్= సరస్సునందు. 79 సూకరవరఘోణోద్గత భీకరవాయువులవలనన్=వరాహమూర్తియొక్కముట్టె వలన మీఁదికివ్యాపించిన భయంకరమైనవాయువులచేత, పైకొన్న=అతిశయించిన,సుపథగతి=మంచిత్రో వవిధము. 80 ధరణీధ్రంబులు=కొండలు, గెంటకుండన్=చలింపకయుండ, కచ్ఛపేశ్వరశేషాహు లన్=ఆదికూర్మమును ఆదిశేషునిని, విశ్వవ్యాపి=అంతట వ్యాపించినది, విశ్వశక్తిన్=సర్వశక్తిని. 81 ప్రజాపతి బ్రహ్మరూపంబు=దక్షాదిప్రజాపతులయొక్కయుం బ్రహ్మయొక్కయుం రూపమును, ఉద్రి క్తుఁడు=ఉద్రేకించినవాఁడు=విజృంభించినవాఁడు, సరిత్సాగరపర్వత ద్వీపంబులును=నిండ్లసముద్ర

క. విను వత్స యాదికాలం,బున బ్రహ్మ ప్రజాపతిత్వమునఁ జతురాస్యుం
డును రాజసగుణసంవ,ర్ధనుఁడును నై నిలిచి సావధానప్రౌఢిన్. 83

వ. సృష్టిఁ జింతించునప్పుడు బుద్ధిపూర్వకంబు గాని ధ్యానంబునఁ దమోమయంబును
తమోమోహంబును మహామోహంబును దమిస్రంబును నంధతమిస్రంబునుఁ
బుట్టె నయ్యైనును జగంబులకు ముఖ్యభూతంబు లయ్యుం దనకు సాధనంబులు
గాకున్న మఱియును. 84

క. ఆనలినగర్భుఁ డాత్మ, జ్ఞానాజ్ఞానములఁ దామసం బగుతిర్య
గ్ధ్యానము తిర్యక్స్రోతం, బై నెగడెను దానఁ బశుమృగాదులు పుట్టెన్. 85

ఆ. కమలభవునిసాత్త్వికము సుఖప్రీతుల, వెలసి కడుఁ బ్రకాశవృత్తి నూర్ధ్వ
మగుట నట్టియూర్ధ్వ మైనస్రోతంబునఁ, బొదలె నందు నమరు లుదయమైరి 86

తే. రాజసోద్రిక్తమును దమోరంజితంబు, నై ప్రకాశబాహుళ్యత నమరు నజుని
తలఁ పథోగతి వర్తింపఁ దాన మనుజు, లవతరించి రవాక్స్రోత మయ్యె నదియు.

క. ఆవనజసంభవుని నిఖి,లావయవంబుల జనించె నత్యున్నతితో
దేవాసురపితృమనుజో, చ్చావచభూతములతోడ సచరాచరమున్. 88

వ. మఱియు నానావిధంబు లగుచరాచరభూతజాలంబులు పురాతనసర్గంబులచం
దంబున వారివారికర్మంబులు కారణంబులుగా నుద్భవించి హింసాహింసలును
మార్దవక్రౌర్యంబులును నిందానిందలును ధర్మాధర్మంబులును సత్యాసత్యంబు
లును జ్ఞానాజ్ఞానంబులునుం గలిగి యింద్రియవ్యవహారంబులం దగిలి నానా
విధంబు లగురూపంబులును వర్తనజాతిస్వభావచేష్టాగుణంబులును తత్తత్ప్రకా
రంబులు నేర్పడునట్లుగా సృజించె ననిన విని మైత్రేయుం డిట్లనియె. 89

క. మనుజుల నర్వాక్స్రోతులె, యని చెప్పితి వారు బ్రహ్మయంగమ్ముల నే
యనువున నేగుణములతో, జనియించిరి చెప్పవయ్య సన్మునితిలకా. 90

వ. అనినం బరాశరుం డిట్లనియె. 91

సీ. సాత్త్వికోదయుఁ డైనశారదావల్లభువదనంబులను విప్రు లుదయమైరి
రాజసోన్నతుఁ డైనరాజీవగర్భునిభుజములఁ బుట్టిరి భూమిభుజులు
రాజసతామసప్రకృతిఁ జెందినవిధి యూరులయందు వైశ్యులు జనించి
రతితామసోద్రిక్తుఁ డైనప్రజాపతిపదముల శూద్రు లుద్భవము నొంది

ఆ. రిట్లు వెలయువీరి కెల్ల వేదాధ్యయ, నంబు భూమిపాలనంబు కృషియు
విప్రభక్తి మఱియు విహితకర్మంబులై, యవనియందుఁ బరఁగె ననఘచరిత. 92

ములు కొండలు దీవులును, పురాతనసర్గంబుల చందంబునన్ = పూర్వసృష్టులవలె. 83 చతురాస్యుఁడు = నలువ - బ్రహ్మ, సంవర్ధనుఁడు = చక్కఁగా వృద్ధిపొందినవాఁడు. 84 విను = అయిదు. 85 నలిన గర్భుఁడు = బ్రహ్మ, స్రోతము = ప్రవాహము. 87 ప్రకాశబాహుళ్యతన్ = ప్రకాశాతిశయము చేత. 88 ఉచ్చావచ = నానావిధములైన. 89 మార్దవక్రౌర్యములు = మృదుత్వక్రూరత్వములు,

క. ఇలఁ బరఁగినయీనాలుగు, కులములమానవులు సాధకులు క్రతుతంత్రం
బులకు నటుగాన వీరలు, వలయుఁ జుమీ యజ్ఞముల కవశ్యం బనఘా. 93

తే. యజ్ఞములచేత నమరు లాప్యాయనంబుఁ
బొందుదురు దేవతలకు నానందమైన
నఖిలమునకుఁ బ్రజావృద్ధి యవనిఁ గల్గుఁ
గానఁ గ్రతువులు కల్యాణకారణములు. 94

చ. బలువిడిఁ బాపకర్మములపై మనమూఁదక దుర్జనక్రియల్
దలఁపక ధర్మమార్గములు దప్పక నిందలు వచ్చుత్రోవలన్
మెలఁగక యొల్లవారుఁ దమమెచ్చుఁగ నొచ్చెము లేకయుండుమ
ర్త్యులు దలపోయ దేవతలతో సరివత్తురు గాక తక్కువే. 95

క. మానవులు దాము చేసిన, దానఫలంబులను దేవతలకు నగమ్యం
బైనయపవర్గభోగం, బానందముతోడఁ గాంతు రతిసులభమునన్. 96

వ. మఱియు సమ్యక్ఛ్రద్ధాసమాచారప్రవణులును యథేచ్ఛాచారరతులును సర్వబాధావివర్జితులు నంతఃకరణశుద్ధులు నైనవిష్ణుభక్తిపరాయణులు తమతమపూర్వజన్మంబులం జేసినపుణ్యఫలంబులు కారణంబులుగాఁ గొందఱు మానవులు బ్రహ్మచేత నిర్మింపఁబడుదురు. 97

ఉ. తామసలోభమోహమదతాపములం బడి పుణ్యసంశ్రయం
బేమియు లేక రోగముల నింద్రియముల్ పెనుపంగ ద్వంద్వదుః
ఖామయబాధలం దగిలి యొంతయుఁ గాననిపాతకంబులం
బామరులైనమానవులఁ బద్మభవుండు సృజించుఁ గొందఱిన్. 98

ఉ. కొందఱు పుణ్యవంతులును గొందఱు కేవలపాపకర్ములుం
గొందఱు రాజులున్ భటులు గొందఱుఁ గొందఱు మాననీయులుం
గొందఱు సంపదున్నతులు గొందఱు పేదలు నైనయట్లుగా
నందఱ నన్నిచందముల నబ్జభవుండు సృజించె మర్త్యులన్. 99

---

94 ఆప్యాయనము=తృప్తి. 95 బలువిడిన్=మిక్కిలి విశృంఖలముగా, ఊఁదక=నిలుపక, ఒచ్చెము=తక్కువ, మర్త్యులు=మనుష్యులు, సరివత్తురు=సరిపోలుదురు. 97 సమ్యక్ఛ్రద్ధాసమాచారప్రవణులు=మేలైనశ్రద్ధతోడి వృత్తియందు ప్రీతికలవారు, యథేచ్ఛాచారరతులు=ఇచ్చవచ్చినట్లు ప్రవర్తించుటయందు ఆసక్తులు, సర్వబాధావివర్జితులు = ఎల్లకష్టములచేతను విడువఁబడినవారు - కష్టము లేనివారనుట, అంతఃకరణశుద్ధులు = మనశ్శుద్ధిగలవారు - నిర్మలచిత్తులనుట. 98 పుణ్యసంశ్రయము=పుణ్యముయొక్క ఆశ్రయించుట - పుణ్యముయొక్క కలిమి, పెనుపంగన్ = పెంచఁగా, ద్వంద్వదుఃఖామయబాధలన్ = (పుణ్యపాపములు శీతోష్ణములు శత్రుమిత్రులు అనెడు) ద్వంద్వముల వలనిదుఃఖము లనెడు రోగబాధలను, తగిలి = అంటి-పొంది, పామరులు = అజ్ఞానులు. 99 మాననీయులు = పూజ్యులు, సంపదున్నతులు = సంపదచేత అధికులు, మర్త్యులన్ = మనుష్యులను.

సీ. అన్యోన్యధనకాంక్షులై పోరుధరణీశులకు నెల్లనాడ కాడకును శైల
దుర్గంబులను వనదుర్గంబులను జలదుర్గంబులను మహీదుర్గములను
బుట్టించి వారికిఁ బురములుఁ దగినయావరణంబులును గృహావళులు నస్త్ర
శస్త్రాదిసంగరసాధనంబులు రథవారణహయభటావళులుఁ దగిన
తే. చటులచతురంగబలములు సంపదలును
గ్రామములుఁ బొలిమేరలుఁ గాణయాచి
దేశములు మరియాదలు దేటపడఁగ
నబ్జగర్భుండు గల్పించె నాదియందు. 100
తే. శీతవాతోష్ణబాధలచేత నరులు, నలఁగకుండంగ నుపకరణములు దగిన
భంగి సృజియించి భూషణాంబరవిలేప, నాదులెల్లను గల్పించె నవ్విధాత. 101
క. ఒకొ్కకపని సాధింపఁగ, నొకొ్కకసాధనము గల్గి యుండఁగఁజేసెన్
బెక్కువిధంబులయుపమల, నక్కమలాసనునిబుద్ధి యది యొట్టిదొకో. 102
క. పైరును వ్యవహారంబును, గోరక్షయు యాచనంబుఁ గూలియు సేవా
పౌరుషము లాదిగాఁగల, కారణముల నరుల బ్రతుకఁగాఁ గల్పించెన్. 103
వ. మనుష్యులకు జీవనోపాయంబులుగా వ్రీహులును, గోధూమంబులును, యవ
లును, అణువులును, తిలలును, ప్రియంగువులును ఉదారంబులును, కోద్రవంబు
లును, సతీనకంబులును, మాషంబులును, ముద్గంబులును, మసూరంబులును,
నిష్పావంబులును, కుళుత్థంబులును, ఆఢక్యంబులును, చణకంబులును, శణంబు
లును అనుధాన్యంబులు పదియేడు గల్పించె నందుఁ గోద్రవంబులును, కుళు
త్థంబులును, చణకంబునుం దక్కఁ దక్కినపదునాలుగు ధాన్యంబులును యజ్ఞం
బులకు యోగ్యంబులని పురాణవిదులచేతఁ జెప్పంబడు. ఈధాన్యంబులచేత
యజ్ఞకర్మంబులు నడచు, యజ్ఞంబులచేత మహీతలంబున సస్యసమృద్ధంబగుఁ
గావున ధాన్యంబులు మానవులయట్ల యజ్ఞంబుల కవశ్యంబులై యుండు నని
చెప్పి మఱియు నిట్లనిరి. 104

---

100 అన్యోన్యధనకాంక్షులు=ఒకరొకరిధనము నపేక్షించువారు, పోరు=కలహించు, దుర్గము=అగడ్త మొదలగువానిచే చొరరానికోట మొదలగునది. ఇక్కడ ఇతరులకు చొరరానిచోటు అనియర్థము. ఆవరణంబులు = వెలుగుమరుగు మొదలగునవి, సంగరము = యుద్ధము, వారణము=ఏనుఁగు, కాణయాచి=నిక్షేపము, మరియాద=పొలిమేర, దేటపడఁగన్ = విశదమగునట్లు. 101 విలేపనము=పూఁత, విధాత=బ్రహ్మ. 102 ఉపమలన్ = ఉపాయములచేత. 103 పైరు=పైరుపెట్టుట - సేద్యము, వ్యవహారము = వర్తకవ్యాపారము, పౌరుషము=పురుషప్రయత్నము-ఒకనికొలువుచేయక జీవించుట యనుట. 104 వ్రీహులు=వడ్లు, గోధూమంబులు = గోదుమలు, తిలలు=నువ్వులు, ప్రియంగువులు = కొఱ్ఱలు, ఉదారంబులు = ఊదర్లు, కోద్రవంబులు=ఆర్లు, సతీనకంబులు = లంకలు, మాషంబులు=మినుములు, ముద్గంబులు = పెసలు, మసూరంబులు = చిఱుసెనగలు, నిష్పావంబులు = అనుములు, కుళుత్థంబులు = ఉలవలు, ఆఢక్యంబులు = కందులు, చణకంబులు = సెనగలు, శణంబులు = జనుములు,

ఉ. అంబుజగర్భుఁ డీక్రియ నొకప్పుడు నూఱటలేక సర్వలో
కంబులఁ బ్రాణులం గడుఁ బ్రకాశమతిన్ సృజియింప శూన్యభా
వంబునఁ బొందఁగాని బహువంశపరంపరలన్ జగంబులె
ల్లం బరిపూర్ణతావహిమలన్ విలసిల్లక యున్న వేసటన్. 105

క. తనతో సరియగువారల, ఘనులఁ బ్రజాపతుల మునులఁ గల్పించి జగం
బునను బ్రజాపరిపూర్ణం, బొనరించెద ననుచుఁ దలఁచి యున్నతబుద్ధిన్. 106

భృగుపులస్త్యాదులసృష్టిక్రమము.

వ. తనమానససృష్టియందు భృగుపులస్త్యపులహక్రత్వంగిరోమరీచిదక్షాత్రివసిష్ఠులన నవబ్రహ్మలం బుట్టించి మఱియు ఖ్యాతియు భూతియు సంభూతియు క్షమయుఁ బ్రీతియు సన్నతియు నూర్జయు ననసూయయు నరుంధతియు ననువారినిఁ దొమ్మండ్రు కన్యకలం బుట్టించి క్రమంబున నవబ్రహ్మలకు భార్యలం జేసె మఱియును. 107

చ. అహిమకరోపమానుల దయాపరతంత్రుల సౌష్ఠవక్రియా
మహితుల వీతరాగుల విమత్సరులన్ సనకాదిమానులన్
బహుళతమోగుణాపనయభాస్కరులన్ శమచిత్తులన్ బితా
మహుఁడు సృజించెఁ దొల్లి తనమానసపుత్రులుగా ముదంబునన్. 108

క. వారు జితేంద్రియులై సం, సారసుఖశ్రీలయందు సంయములై యి
చ్ఛారతుల బ్రహ్మవిద్యా, పారగులై చనిరి పటుతపశ్చరణలకున్. 109

క. ఆయోగీశ్వరు లీగతిఁ, బోయిన నాత్మప్రయత్నములు విఫలములై
తోయజగర్భుఁడు కోపర, సాయత్తుం డగుచు నున్నయప్పుడు కణఁకన్. 110

రుద్రోత్పత్త్యాదికథనము.

క. కుటిలభ్రూకుటి యగుత, న్నిటలస్థలియందుఁ గామినీసహితుండై

పురాణవిదులు = పురాణములు తెలిసినవారు. 105 ఊఱట=నిలుపుదల, వేసటన్ = వేసరికచేత. 107 మానససృష్టి = తలఁచుటచేతనే అగుసృష్టి. 108 అహిమకరోపమానులన్ = సూర్యునిఁబోలినవారిని, సౌష్ఠవక్రియామహితులన్ = చక్కని పనులచేత గొప్పవారైనవారిని, వీతరాగులన్ = పోయిన ఆశలుగలవారిని, విమత్సరులన్ = మత్సరములేనివారిని, తమోగుణాపనయభాస్కరులన్ = తమోగుణమనెడు చీఁకటిని పోఁగొట్టుటయందు సూర్యులైనవారిని, శమచిత్తులన్ = ఇంద్రియనిగ్రహమనసులను. 109 జితేంద్రియులు=ఇంద్రియజయముగలవారు, సంయములు=ఇంద్రియవ్యాపారములను అణఁచినవారు, ఇచ్ఛారతులన్ = ఇచ్చవచ్చినలీలలతో, బ్రహ్మవిద్యాపారగులు = తత్త్వవిద్యతుదముట్ట నెఱిఁగినవారు, పటుతపశ్చరణలకున్ = దృఢమైన (చలింపని) తపము చేయుటలకు. 110 విఫలములు = ఫలములేనివి-వ్యర్థములు, కణఁకన్ = పూనికతో. 111 కుటిలభ్రూకుటి = వంకరైన బొమముడి కలవాఁడు, తన్నిటలస్థలియందున్ = ఆతని నొసటిప్రదేశమునందు, నిటలాక్షుఁడు = నొసటుకన్నుగల

నిటలాక్షుఁడు రుద్రుఁడు ప్ర, స్ఫుటమధ్యాహ్నార్కుఁబోలెఁ బుట్టె మునీంద్రా.

వ. ఇట్లర్ధనారీసహితుండును ప్రచండదేహుండును నై తనయం దుద్భవించినరు
ద్రునివలన వెండియు నట్టిరూపంబులు పది జన్మించె నవి స్త్రీపురుషభావంబులును
సౌమ్యాసౌమ్యంబులును శాంతాశాంతంబులును శ్యామధవళవర్ణంబులును నై
వెలయ వా రేకాదశరుద్రు లైరి మఱియును. 112

క. అంభోరుహగర్భుఁడు పటు, గాంభీర్యప్రాభవములు గల్గినమతితో
డింభకుఁ బుట్టించెను స్వా, యంభువుఁ డనవంటివాని నాదిమమనువున్. 113

క. అతఁడు విమలతపోని, ర్ధూతమహాకలుష యైనతొయ్యలిఁ బుణ్యో
పేతను శతరూప నతి, ప్రీతిఁ బ్రజావృద్ధికొఱకుఁ బెండిలి యయ్యెన్. 114

తే. ఆవధూవరులందుఁ బ్రియవ్రతుండు, నాఁగ నుత్తానపాదుండు నాఁగ నిరువు
(?)రాత్మజులుఁ బ్రసూతియాకూతియనఁ గన్య, కాద్వయంబుఁబుట్టె గరిమతోడ.

క. ఆతరలాక్షులయందుఁ బ్రసూతిని దక్షుఁడు వరించె సుందరి యగునా
కూతిని రుచికుఁడు పరిణయ, మై తనరెను వారియందు యజ్ఞుఁడు పుట్టెన్.116

క. ఆయజ్ఞుఁడు దక్షిణయం, దాయతమతి నర్కసంఖ్యయాములఁ బడసెన్
స్వాయంభువమనుకాలం, బాయాములు దేవగణము లైరి మహిమతోన్. 117

క. దక్షునకు సకలవిద్యా, దక్షునకుఁ బ్రసూతికిని ముదంబున జలజా
క్షేక్షణ లిరువదినలువురు, దాక్షాయణు లుదయమైరి తాపసముఖ్యా. 118

వ. వారియందు శ్రద్ధయు లక్ష్మియు ధృతియు తుష్టియు పుష్టియు మేధయు క్రియ
యు బుద్ధియు లజ్జయు వపువును శాంతియు సిద్ధియుఁ గీర్తియు ననుపదుమువ్వు
రను ధర్ముండు వరియించె. ఖ్యాతియు సతియు సంభూతియు స్మృతియు ప్రీతియు
క్షమయు సన్నతియు ననసూయయు నూర్జయు స్వాహాయు స్వధయు ననుపదు
నొక్కండ్రఁ గ్రమంబున భృగుండును భవుండును మరీచియు నంగిరసుండును
పులస్త్యుండును పులహుండును క్రతువు నత్రియు వసిష్ఠుండును వహ్నియుఁ
బితృదేవుండును వరించిరి. మఱియును. 119

మ. అనురాగం బొదవం బితామహుఁడు కల్పారంభకాలంబునం
దనతోడన్ సరియైనపుత్రకుని నుత్పాదింతు నంచున్ ముదం

వాఁడు, ప్రస్ఫుటమధ్యాహ్నార్కుఁబోలెన్ = చక్కఁగా వెలుఁగుచున్న పట్టపగటి సూర్యునివలె. 112 అర్ధనారీసహితుఁడు = సగము ఆఁడురూపముతోఁ గూడుకొన్నవాఁడు, సౌమ్యాసౌమ్యములు = తిన్నఁదనమును బెట్టిదమును గలవి, శ్యామధవళవర్ణంబులు = నలుపును తెలుపునైన వర్ణములుగలవి. 113 గాంభీర్యము = గంభీరత, ప్రాభవము = ప్రభుత్వము, డింభకునిన్ = బిడ్డని, ఆదిమమనువున్ = మొట్టమొదటి మనువును. 114 విమలతపోనిర్ధూతమహాకలుష = నిర్మలమైన తపస్సుచేత తొలఁగఁ గొట్టఁబడిన గొప్పపాపములు గలది, తొయ్యలిన్ = స్త్రీని, పుణ్యోపేతన్ = పుణ్యముతోఁ గూడుకొన్నదానిని. 115 గరిమతోడన్ = గురుత్వముతో. 116 పరిణయమై = పెండ్లాడి. 118 సకల
',

బునఁ జింతింప నిజాంకదేశమున నుద్భూతంబునుం బొందె లో
కనుతుం డప్పుడు నీలలోహితుఁ డనంగాఁ బుత్రుఁ డత్యున్నతిన్. 120

ఆ. పుట్టి తనకుఁ బేరుపెట్టు మటంచు నా, నలువయెదుర రోదనంబు సేయ
రోదనంబుకతన రుద్రుండ వీ వని, నీరజాసనుండు పేరువెట్టె. 121

వ. వెండియు నతం డేడుమాఱు లెలుంగెత్తి యేడ్చిన వారించి యతనికి భవుండును శర్వుండును మహేశ్వరుండును పశుపతియు భీముండును నుగ్రుండును మహాదేవుండు ననునామధేయంబులు సేసి రుద్రాద్యష్టనామసహితుం డైనయతనికి సూర్యజలపృథ్వీపవనవహ్నిగగనదీక్షితచంద్రులను శరీరంబులుగా నొనర్చి యాసూర్యాదులకు సువర్చలోషాసుకేశీశివాస్వాహాదిగ్దీక్షారోహిణులం గ్రమంబునఁ బత్నులం గావించె మఱియును.* 122

క. హిమగిరికిని మేనకకును, బ్రమదంబుగఁ బుట్టినట్టిపరమేశ్వరి యా
దిమశక్తి గౌరిసతియై, యమరెఁ జామీ యష్టమూర్తి యగురుద్రునకున్. 123

ఆ. ఖ్యాతియందు భృగుఁడు ధాతృవిధాతృలు, నాఁగ సుతుల లక్ష్మి నాఁగఁ గూఁతు
నర్థితోడఁ గాంచి యట్టిమహాలక్ష్మి, బ్రియముతోడ హరికిఁ బెండ్లిసేసె. 124

వ. అనినవిని మైత్రేయుం డిట్లనియె. 125

క్షీరసముద్రపుత్రి యని ప్రసిద్ధినొందియున్నలక్ష్మీదేవి భృగుపుత్రి యెట్లయ్యె ననుశంకను పరిహరించుట.

క. భృగుకన్యక యని లక్ష్మిని, దగఁ జెప్పితి వంబురాశితనయ యటంచున్
జగమెల్లఁ జెప్ప విందుము, జగదేకస్తుత్య యేమిచందం బనినన్. 126

వ. పరాశరుఁ డతని కిట్లనియె సర్వభూతమయుం డైనవాసుదేవుని మాయాశక్తి లక్ష్మీరూపంబున నతనికి సహాయయై విహరించుం గావున జగంబులకు సంపత్కారంబు లైనపరికరంబు లెన్నిగల వన్నియును శ్రీచిహ్నంబు లనిచెప్పి మఱియు నిట్లనియె. 127

సీ. బోధబుద్ధులు శైలభూములు ధర్మక్రియలు స్రష్టసృష్టులు జలధివేల
లును దినయామినులును హుతాగ్నిస్వాహలును శంకరాంబికలును దినేశ్వ
రప్రభలును మఘప్రాగ్వంశశాలలు శ్రీపతిశ్రీలును యూపచితులు
సామగీతులు సుధాధామకాంతులు నిధ్మదర్భలు మఱియజ్ఞదక్షిణలును

విద్యాదక్షునకున్ = ఎల్లవిద్యలయందు సమర్థుఁడైనవానికి. 122 దీక్షితుఁడు = యజమానుఁడు. 123 ప్రమదంబుగన్ = సంతోషముగా. 124 నాఁగన్ = అనఁగా. 125 భృగుకన్యక = భృగువు కూఁతురు, అంబురాశితనయ = సముద్రునికూఁతురు, జగదేకస్తుత్య = లోకమునందు ఒక్కఁడవయి స్తుతింపఁ దగినవాఁడా. 127 సంపత్కారములు = సంపదను కలుగఁజేయునవి, పరికరంబులు = ఉపకరణములు, చిహ్నములు = గుఱుతులు. 128 బోధబుద్ధులు = వివేకమును బుద్ధియు, స్రష్టసృష్టులు = సృజించువాఁడును సృష్టియు, జలధివేలలు = సముద్రమును చెలియలికట్టయు, దినయామినులు =

* అష్టమూర్తి యనునభిధానంబు చేసె మఱియును - అనిపాఠాంతరము.

తే. శక్రపౌలోములును నవష్టంభశక్తు
లును నిమేషోరుకాష్ఠలు లోభతృష్ణ
లును మనోరాగవతులును లోనుగాఁగఁ
గలుగుపుంస్త్రీత్వములు విష్ణుకమల లగును. 128

మ. గరువంబారఁగ నీకు నిన్నియును వక్కాణింపఁగా నేటికిన్
సురతిర్యఙ్మనుజాదిలోకములలోఁ జూపట్టునానాచరా
చరభూతంబులయందు సందముగ స్త్రీసంజ్ఞల్ రమారూపముల్
పురుషాకారము లన్నియున్ హరిమయంబుల్ గా విచారింపుమీ. 129

ఉ. నెట్టన దుగ్ధవార్ధి జనించి రమాసతి దైత్యవైరికిం
బట్టపుదేవియై జగతిఁ బ్రస్తుతికెక్కుట వేదచోదితం
బట్టిచరిత్ర మంబుజభవాత్మజుఁ డైనమరీచిచేతనే
గట్టిగ విన్నచందము దగన్ వినిపించెద నీకుఁ బెంపుతోన్. 130

దుర్వాసునిశాపంబువలన నింద్రుసంపద సముద్రముపాలై పోవుట.

మ. అనసూయాపతి యైనయత్రికి సుతుండై శంకరాంశంబునన్
జననం బొంది పటుప్రచండతరశశ్వత్కోపదావాగ్నిచే
వనజాతాసనముఖ్యదేవతలగర్వం బైన వారింప నో
పినదుర్వాసుఁడు తాపసోత్తములలోఁ బెంపారు సత్యున్నతిన్. 131

శా. ఫాలాక్షప్రతిమానుఁ డమ్మునిమహాభాగుండు యోగీంద్రుఁ డై
బాలోన్మత్తపిశాచరూపముల భూభాగంబు సర్వంబు ని
చ్ఛాలంకారవిహారియై తిరిగి జంభారాతిలోకంబుఁ దా
నాలోకింపఁగఁ గోరి యొక్కఁడు వినోదార్థంబుగా నేగుచోన్. 132

మ. ఒకవిద్యాధరకాంత వాసవవిహారోద్యానహృద్యానవ
ద్యకరాపాదితపారిజాతసుమనోదామంబు సౌరభ్యముల్

పగలును రాత్రియు, మఖప్రాగ్వంశశాలలు = హవిర్గృహమున కెదుటిసభాగృహములును యజ్ఞశాలలును, పుంస్త్రీత్వములు = మగతనమును ఆఁడుదనమును, 129 గరువంబారఁగన్ = విపులముగా, వక్కాణింపన్ = చెప్పను, చూపట్టు = కనఁబడు. 130 దుగ్ధవార్ధి = పాలసముద్రము, దైత్యవైరి = విష్ణువు, వేదచోదితము = వేదమునందు తెలుపఁబడినది, అంబుజభవాత్మజుఁడు = బ్రహ్మకొడుకు, పెంపుతోన్ = సవిస్తరముగా. 131 పటుప్రచండతరశశ్వత్కోపదావాగ్నిచేన్ = సమర్థమై మిక్కిలి వేండ్రమైనయెడతెగనికోపమనెడి కార్చిచ్చుచేత. 132 ఫాలాక్షప్రతిమానుఁడు = శివుని తోఁతుల్యుఁడు, మహాభాగుఁడు = మహాత్ముఁడు, బాలోన్మత్తపిశాచరూపములన్ = పసివానివంటియుం పిచ్చివానివంటియు పిశాచమువంటియుం ఆకృతులతో, ఇచ్ఛాలంకారవిహారి = ఇచ్చవచ్చినఅలంకారముతో విహరించువాఁడు, జంభారాతిలోకంబు = ఇంద్రలోకము - స్వర్గము, ఒక్కఁడును = ఒక్కఁడే. 133 వాసవ... సౌరభ్యములు = ఇంద్రునియుద్యానవనమునందలిదియుం యింపైనదియు

సకలాశాపరిపూరితైకమహిమల్ సంధిల్లఁగాఁ గొంచు న
త్రికుమారుం డరుదెంచుమార్గమున నేతేరంగ దౌదవ్వులన్. 133

మ. కనియెన్ మౌని శరత్సుధాకిరణరేఖాసంగ్రహస్ఫూర్తిమై
ఘనతం బొల్చువిభావరీసతిగతిన్ గల్పద్రుమామ్లానపు
ష్పనిబద్ధాంచితదామముం గొని యథేచ్ఛన్ వచ్చువిద్యాధరిన్
వినుతానంగరతిప్రసంగమహిమావిఖ్యాతబింబాధరన్. 134

చ. పొడఁగని చేరఁబోయి మునిపుంగవుఁ డామదిరాక్షిచే బెడం
గడరెడుపువ్వుదండఁ బ్రియమారఁగ నిమ్మని సన్నచేసి త
న్నడిగిన మాఱువల్కఁగ భయంపడి చయ్యన నిచ్చి మ్రొక్కుచుం
బడఁతి నిజేచ్ఛ నేగెఁ బులిబారికిఁ దప్పినలేడికైవడిన్ 135

క. ఆదండ జడలదండను, వేదండఁ జెలంగఁ జెరివి వేదండగతిన్
వేదండముచే వీచుచు, నాదండధరారిపోలె నాడుచు వచ్చెన్. 136

వ. అట్టియెడ దేవేంద్రుండు నైరావతారూఢుండై దేవగంధర్వకిన్నరసిద్ధవిద్యాధరపతులు గొలువ నాకలోకబాహ్యంబున వాహ్యాళిగా వెడలి విహరించుచున్న సమయంబున దుర్వాసుండు దుర్వారగర్వంబున గీర్వాణవిభునిపాలికిం బోయి నీలకంధరజటామకుటమండితం బైనశశాంకరేఖయుంబోలెఁ దనజడలలోపలి మందారకుసుమదామంబుఁ గైకానుకఁగా నొసంగి దీవించిన నతం డంకుశంబున నందుకొని. 137

ఘనమైనదియుం చేతపట్టుకొఁబడినదియునైన పూవండవలని పరిమళములు, సకల...మహిమలు=ఎల్ల దిక్కులనునిండిన ప్రతిలేనిమాహాత్మ్యములు, సంధిల్లఁగాన్ = కలుగఁగాన్, కొంచున్=తీసికొని,ఏతేరంగన్=రాఁగా, దౌదవ్వులన్=కడుదూరమునందు 134 శర...స్ఫూర్తిమైన్=శరత్కాలమునందలి చంద్రరేఖను (రేఖాకారమైనబాలచంద్రుని) సంగ్రహించుటవలని ప్రకాశముతో, విభావరీసతిగతిన్ = రాత్రియనుస్త్రీవలె, కల్పద్రు...దామమున్ = కల్పవృక్షమునందలి వాడనిపూవుల చేత కట్టఁబడిన ఒప్పిదమైనసరమును, యథేచ్ఛన్ = స్వేచ్ఛగా, వినుత ... బింబాధరన్=పొగడఁదగినమన్మథక్రీడావ్యాపారముయొక్క గౌరవముజనించిన (తోఁచుచున్న) దొండపండువంటి అధరము కలదానిని. 135 మదిరాక్షిచేన్ = మైకముచు తోఁపించునట్టిమాపుతోడి కన్నులుగలదియైన ఆవిద్యాధర స్త్రీచేత, బెడంగడరెడు = అందమతిశయించుచున్న, ప్రియమారఁగన్ = ఇష్టముపూర్తి కాఁగా - మిక్కిలియిష్టముతో, సన్న = సంజ్ఞ, చయ్యనన్ = తటాలున, బారికిన్ = వశమునకు, 136 జడలదండను = జడలవెంబడి - జడలలో, వేదండన్ = (వేదు, అండన్) వెమటకంపుతోడ, చెరివి=తుఱిమి, వేదండగతిన్ = ఏనుగునడకవంటినడకతో, వేదండముచేన్ = ఏనుఁగుతొండము వంటిచేతిని, వీచుచున్=ఊఁచుకొనుచు 137 ఐరావతారూఢుఁడు=ఐరావతమనుఏనుఁగు నెక్కిన వాఁడు, నాకలోకబాహ్యంబునన్=స్వర్గలోకమునకు వెలుపల, వ్యాహ్యాళిగాన్=షికారుగా, దుర్వారణ=అణఁపఁగూడని, గీర్వాణవిభునిపాలికిన్ = ఇంద్రునియొద్దకు, నీలకంధరజటామకుటమండితంబు = శివునిజడముడియందు అలంకరింపఁబడినది, శశాంకరేఖ = చంద్రరేఖ, మందారకుసుమదామంబు=

ఉ. ఏపున మూఁడులోకముల నేలెడు రాజ్యమదంబు పెంపునన్
దాపసి చూడఁగాఁ గుసుమదామము నప్పుడు భద్రదంతికుం
భోపరిఁ జుట్టిఁ జుట్టుటయు నొప్పెసలారెను రాజతాద్రిమూ
ర్ధాపరిశోభితస్థితి బెడంగగు వేలుపుటేటి కైవడిన్. 138

వ. అట్టిమందారకుసుమదామాభిరామసౌరభంబులకుం జొక్కి యైరావతగండమం
డలనిష్యందదానధారాసారంబులకుం జొక్కి చిక్కినచంచరీకంబు లనేకంబులు
రేఁగి మూఁగి ఝంకారంబులు చేసిన ఘీంకారంబుతోడ నగ్గజేంద్రంబు దిగ్గన
బెగ్గడిలి తొండంబు సాఁచి పూర్వదండమహీమండలంబునం ద్రోచి యేచి చెలఁగి
నలంగునట్లుగాఁ బదంబులం ద్రొక్కి చిక్కుచీఱునుం జేసి చెల్లాచెదరుగాఁ
బాఱఁజల్లిన. 139

ఉ ఏనుఁగుచిట్టకంబులకు నెంతయు మెచ్చి సురాధినాథుఁ డౌ
నౌ నని సారెసారె కొనియాడె సమీరనివాసు లెల్లన
వ్వానివిధంబుఁ జూచి పలుమాఱును నవ్విరి నవ్వినన్ మహో
గ్రానలకీలలొల్కెడుకటాక్షములం గడుదుర్నిరీక్ష్యుఁడై 140

ఉ. ఆమునినాథుఁ డప్పుడు సురాధిపుఁ జూచి త్రిలోకరాజ్యల
క్ష్మీమహనీయసంపదల మించినపువ్వులదండఁ దెచ్చి సు
త్రాముఁడ వంచు నీకుఁ బ్రమదంబున నిచ్చిన నాదరింప కే
లా మదియించి తింతయని యక్షుల నిప్పులు రాల నుగ్రుఁడై. 141

చ. అతిశయమై జగత్త్రయమునందు వెలుంగుచు నున్న దేవతా
పతిసిరియంతయున్ జలధిపా లగు నంచు శపించి కోపసం

కల్పవృక్షపుష్పముల దండ. కైకానుక = చేతి కియ్యఁబడిన కానుక. 138 ఏపునన్ = గర్వముతో, తాపసి = తపస్వి - దుర్వాసుఁడు, భద్రదంతికుంభోపరిన్ = భద్రజాతిదైనతనయేనుఁగుయొక్క కుంభస్థలముమీఁద, ఎసలారెన్ = అతిశయించెను, రాజతా...స్థితిన్ = వెండికొండశిఖరమునందు శోభించునట్టియునికి చేత, వేలుపుటేఱు=దేవగంగ. 139 అభిరామసౌరభంబులకున్ =మనోజ్ఞమైన మంచివాసనలకు, చొక్కి = పరవశమై, ఐరావత...వారంబులకున్ = ఐరావతముయొక్క చెక్కిళ్లయందుండి జాఱుచున్న మదధారలయొక్క సమూహములకు, చిక్కిన = చిక్కుకొన్న-ఆసక్తములైన, చంచరీకంబులు = తుమ్మెదలు, రేఁగి = విజృంభించి, మూఁగి = ముసురుకొని, ఘీంకారంబుతోడన్ = గీఁకతో - గీఁ పెట్టుచునుట, దిగ్గనన్ = మనసుచెదరఁగా, బెగ్గడిలి = కలఁతనొంది, ఏచి = విజృంభించి, చెలంగి = ఉత్సహించి, చిక్కుచీఱు = ఛిన్నభిన్నము. 140 చిట్టకంబులకున్ = వింతపనులకు, ఔనౌను = బాగుబాగు—ఇది ప్రశంసార్థకము, కొనియాడెన్=పొగడెను, మహోగ్రా...కటాక్షములన్=మిక్కిలిభయంకరమైన అగ్నిజ్వాలలు వెడలుచున్న కడగంటిచూపులతో, దుర్నిరీక్ష్యుఁడు= చూడనశక్యమైనవాఁడు. 141 సుత్రాముఁడవు = చక్కఁగాలోకములను పాలించువాఁడవు, ఆదరింపక = లక్ష్యపెట్టక, మదియించితింత = ఇంతమదించితివి, అక్షులన్=కన్నులయందు. 142 వివృతాస్యుఁడై = తెఱవఁబడినవాఁడై - నోరు తెఱచుకొన్నవాఁడై, విశ్వజగత్త్రితయంబు = ఎల్లలోక

భృతవివృతాస్యుఁడై చనియె విశ్వజగత్ప్రళయంబు చేసి తా
మతిఁ *దనుఁబోనిరోషమున మండెడునాఁడు మహారుద్రుఁడో యనన్. 142

వ. ఇట్లు శపియించి పార్ష్ణిఘాతప్రకంపితధరాధరుండును సంచలితాధరుండును కుటిలభ్రూభ్రుకుటినటన్నిటలభాగుండును రోషారుణవిస్ఫులింగలోచనారుణరాగుండును భయంకరప్రకంపమాన దేహుండును నూర్ధ్వబాహుండును నై మొఱపెట్టుచుంబోవఁ బాకశాసనుండు విహ్వలీభూతచేతస్కుండై యైరావతంబు దిగ నుఱికి దుర్వాసుని కడ్డంబు పోయి సాష్టాంగదండప్రణామంబు లాచరించి నాచేసినయజ్ఞానంబు సహియించి న న్ననుగ్రహింపు మని యనేకభంగులం బ్రార్థించుచుండ నతం డంతకంతకు నేయివోసినయగ్నియుంబోలె మండి యాఖండలున కిట్లనియె. 143

ఉ. ఓరి దురాత్మ నీకు మొగమోట యొకింతయు లేదు నీవు నీ
వారును గూడి నాయెడ నవజ్ఞ యొనర్చితి రిట్టినీయెడన్
దారుణవృత్తి నున్న నను దక్కులఁ బెట్టఁగఁ జూచె దేని నీ
పేరును పెంపుఁ దూలఁగ శపింతుఁ జుమీ యిఁక నొండు పల్కినన్. 144

చ. పనివడి నీవు నాఁడు మునిపత్ని నహల్యను గానితప్పుచే
సిన నినుఁ బట్టి దండనము సేసి పదంపడి సత్కృపామతిం
గనుఁగొని మెచ్చ గౌతముఁడఁ గాను భయంకరకోపహవ్యవా
హనపరిపూర్ణమానసుఁడ నత్రితనూజుఁడఁ గాని వాసవా. 145

వ. నన్ను నీ వెంత ప్రార్థించినం గోపంబు నిలుపరాదు గావున నాకు నీయందు ననుగ్రహంబు సేయఁ జిత్తంబు గొలుపకున్న యది పొమ్మని దుర్వాసుండు పోయినం బురందరుండును ఖేదంబు నొందుచుండ నైరావతంబు నెక్కి. 146

ములయొక్క నాశమును, తనుఁబోని=తన్నుఁబోలిన (తనివోని = తనివితీరని - తృప్తిపడని). 143 పార్ష్ణిఘాతప్రకంపితధరాధరుఁడు = మడమతాఁకులచే వడఁకెడు కొండలుగలవాఁడు, సంచలితాధరుండు = అదురుచున్నట్టి పెదవులుగలవాఁడు, కుటిల...భాగుఁడు = వంకరైన బొమముడిచేత అదురుచున్న నొసటిప్రదేశముగలవాఁడు, రోషారుణ...రాగుఁడు = కోపముచేత ఎఱ్ఱనిమిడుఁగుఱులు రాలుచున్న కన్నులయొక్క ఎఱ్ఱదనముగలవాఁడు, ప్రకంపమానదేహుండు = మిక్కిలివడఁకుచున్న శరీరముగలవాఁడు, ఊర్ధ్వబాహుఁడు = మీఁదికెత్తఁబడిన చేతులుగలవాఁడు, విహ్వలీభూతచేతస్కుఁడు =భయముచేత వశముగానిమనస్సు కలవాఁడు, అజ్ఞానము = అవివేకము. 144 మొగమోట = దాక్షిణ్యము, అవజ్ఞ = అవమానము, తక్కులఁబెట్టఁగన్ = మోసపుచ్చుటకు, పేరు = కీర్తి, పెంపు = గౌరవము, తూలఁగన్ = నశింపఁగా, ఒండు = మఱియొకటి - వేఱొకమాట యనుట. 145 పనివడి = పూని, కానితప్పు = చేయరానితప్పు, భయంకర...మానసుఁడను = వెఱపును కలుగఁజేయునట్టి కోపాగ్నిచేతనిండిన మనస్సుకలవాఁడను. 146 చిత్తంబుగొలుపకున్నయది=మనసు

* తనివోనిరోషమున - అనిపాఠాంతరము.

మ. అమితక్రోధపరీతుఁడై నమునిచే నాక్షిప్తతేజస్కుఁడై
భ్రమతం జెందినమోముతోడఁ బరితప్తస్వాంతుఁడై బాష్పపూ
రము లొక్కుమ్మడిఁ గన్నులం దొరఁగ నారాటించుచున్ వేలుపా
యముఁ జింతించియుఁ గాన కొక్కరుఁడు పోయెన్ వీటికిన్ దీనుఁడై. 147

ఉ. ఆమఘవుండు గన్గొనఁగ నచ్చరలేమలుఁ గల్పవృక్షచిం
తామణికామధేనుసితదంతితురంగమకోశముఖ్యనా
నామహనీయసంపదలు నాశములయ్యెను నింద్రజాలవి
ద్యామయమయ్యెనో యనఁగ నయ్యమరావతి యుండె శూన్యమై. 148

సీ. మునిశాపదోషంబు ముట్టియుండుటఁ జేసి దానధర్మములు భూస్థలిఁ దొలంగె
దానధర్మములు భూస్థలిఁ దొలంగుటఁ జేసి వివిధదేశము లనావృష్టిఁ బొందె
వివిధదేశము లనావృష్టిఁ బొందుటఁ జేసి సస్యంబులెల్ల నాశంబునొందె
సస్యంబులెల్ల నాశంబునొందుటఁ జేసి ధనధాన్యములసొంపు దఱఁగిపోయెఁ
తే. బుడమి ధనధాన్యములసొంపు చెడినకతన, యజ్ఞకర్మంబులెల్లను నణఁగిపోయె
యజ్ఞకర్మంబు లణఁగిన నమరవరుల, కెల్లఁ దేజోబలంబులు పొల్లువోయె. 149

వ. ఇట్లు సర్వంబు నిశ్శ్రీకంబయ్యె నప్పుడు. 150

ఉ. శ్రీమహనీయసంపదలఁ జెందక యుండుటఁ జేసి సాత్త్వికం
బేమియు లేకపోవుటఁ జుమీ మఱి రాజసతామసంబులుం
గామము క్రోధలోభములు గల్గి మనుష్యులు క్రూరకర్ములై
క్షామజరాదిరోగములక్రందున నాశముఁ జెంది రెంతయున్. 151

వ. ఇవ్విధంబునం బాకశాసనప్రముఖదేవగణంబులు ధైర్యశౌర్యతేజోబలశూన్యు
లై రప్పుడు. 152

చ. అమరపురంబుమీఁదఁ జతురంగబలంబులఁ గూడి విప్రజి
త్ప్రముఖనిశాచరుల్ చని యపారపుసంపదలెల్లఁ గొల్లలా
డి మఘువుమీఁద సంగరపటిష్ఠతఁ జూపిన నాతఁ డుగ్రశౌ
ర్యము పఱివోయి యొక్కఁడుఁ బరాజితుఁడై చనియెన్ భయంబుతోన్. 153

రాకయున్నది, పురందరుండు = ఇంద్రుఁడు. 147 అమితక్రోధపరీతుఁడు = అధికమైన కోపముచేత ఆక్రమింపఁబడినవాఁడు, ఆక్షిప్తతేజస్కుఁడు = ఆక్షేపింపఁబడిన తేజస్సుగలవాఁడు, ఆరాటించుచున్ = ఆరాటపడుచు, వీటికిన్ = పట్టణమునకు. 148 మఘవుఁడు = ఇంద్రుఁడు, అచ్చరలేమలు = అప్సరస్త్రీలు, సితదంతి = తెల్లయేనుఁగు - ఐరావతము, కోశము = బొక్కసము. 149 ముట్టి = ఆక్రమించి, అనావృష్టి = వఱపు, సొంపు = బాగు - పంట పండుట. 150 నిశ్శ్రీకము = సంపదలేనిది. 151 క్షామజరాదిరోగములక్రందునన్ = కఱవుముసలితనము మొదలైన రోగములసందడిచేత. 153 మఘువుమీఁదన్ = ఇంద్రునిమీఁద, సంగరపటిష్ఠతన్ = యుద్ధమునందలి నేర్పును, పఱివోయి = కొల్ల

{ సంపద్విహీనుం డైనయింద్రుంబు బ్రహ్మపురస్సరుండై శ్రీమన్నారాయణసన్నిధి కేగుట. }

మ. చని పద్మాసనుఁ గాంచి మ్రొక్కి తనదుష్టం బైనదుర్వాసుశా
పనిమిత్తంబున మూఁడులోకములసౌభాగ్యంబు లెల్లన్ మహాం
బునిధిం గూలినచందముం దనబలంబుం దేజముం బోయినన్
దనుజుల్ నాకముఁ గొల్లలాడుటయు దైన్యవ్యక్తితోఁ జెప్పినన్. 154

ఉ. ఆపురుహూతుఁ జూచి జలజాసనుఁ డిట్లనుఁ దప్పెఁ గార్య మీ
పాపము నీకు నెట్లొదవె బ్రాహ్మణమాత్రుఁడె యత్రినందనుం
డాపురదాలినోరిమునికడ్డము నాఁడయ లేదు వానికిం
గోపమె కాని శాంతియును గూర్మియు లే దెటువంటివారితోన్. 155

తే. నాకవల్లభ నీమీఁద నాటుకొన్న, మౌనికోపాగ్ని దివిజసంపదలమీఁదఁ
బోయె నంతియచాలు నీపుణ్యమునను, వేయు నేటికిఁ బులి నాకి విడిచినట్లు.

ఆ. నీవు కల్గియున్న నిఖలసంపదలను, బడయవచ్చు నేఁటిబారితప్పె
నదియ చాలు వానియలుకకు నేనైన, గుండె గూడఁ బెట్టి యుండ వెఱతు. 157

ఉ. ఆపద లెల్ల మాన్పి సుఖమైనపదంబులఁ బూన్పి యాత్మసం
తాపము లెల్లఁ బుచ్చి విదితం బగుసంపద లిచ్చి భక్తులం
దేపయుఁ బోలె దుఃఖజలధిం బడకుండఁగఁ దేల్చి ప్రోవ ల
క్ష్మీపతి యున్నవాఁడు మదిఁ జింత దొఱంగుము పాకశాసనా. 158

వ. అని యతనిం బురస్కరించుకొని హుతాశనప్రముఖదిక్పతులును బృహస్పతి
ప్రముఖమునిలోకంబునుం గొలువఁ గదలి. 159

మహాస్రగ్ధర. చని కాంచెం బంకజాతాసనుఁడు సతతసంచారనక్రాదిసత్త్వం
బును గంధర్వాప్సరస్సన్మునిజనసుమనోముఖ్యసంస్తూయమానం
బును రంగత్తుంగభంగస్ఫురదురునినదాపూరితాశావిడంబం
బును గంభీరాంబుమధ్యప్రకటమణిగణోద్భాసిదుగ్ధాంబురాశిన్. 160

పోయి=అడఁగి. 154 దుష్టము=చెడ్డది, చందము=విధము, కొల్లలాడుట=కొల్లపెట్టుట, వ్యక్తితోన్-విధముతోననుట. 155 పురదాలినోరిమునికిన్ = దుడుకునోటిబుష్షికి, 156 నీపుణ్యమునన్ = నీవు చేసికొన్న పుణ్యముచేత - నీవునశింపక నీసంపదలుమాత్రము నశించుటకు నీవుచేసికొన్న పుణ్యఫలము చేతననుట. 157 బారి = ఆపద, గుండెగూడఁబెట్టి=మనస్సుదృఢపఱచుకొని. 158 పదము=స్థానము, పుచ్చి = పోఁగొట్టి, తేప = తెప్ప. 159 పురస్కరించుకొని = ముందుపెట్టుకొని, హుతాశనప్రముఖ = అగ్ని మొదలగు. 160 సతతసంచార నక్రాదిసత్త్వంబున్ = ఎల్లప్పుడు మెలఁగుచుండెడు మొసళ్ళు మొదలగు ప్రాణులుగలదానిని, సుమనో ముఖ్యసంస్తూయమానంబున్ = దేవతలు మొదలుగాఁ గలవారిచేత స్తోత్రముచేయఁబడుచున్నదానిని, రంగత్తుంగ...విడంబంబు = చలించుచున్న గొప్పఅలలచేత అతిశయించుచున్న మిక్కుటమగు ధ్వనిచేనిండింపఁబడినదిక్కులయొక్క వ్యాప్తికలదానిని, గంభీరాంబు...ద్భాసిన్ = లోఁతైననీటినడుమ నుండెడు ప్రసిద్ధములైన రత్నములసమూ

వ. అమ్మహామహిమంబునకు నద్భుతచిత్తులై యరిగి తదీయమధ్యంబున శ్వేతద్వీ
పంబుం గని రందు. 161

సీ. ఘనమైన తోఁపులై కల్పవృక్షంబులు చూపట్టుచుండు నెచ్చోట నైనఁ
గామధేనువులు పెక్కగుదుపులై దమ యిచ్చఁ జాలముల నోరంత ప్రొద్దు దిరుగు
నేడఁ జూచిన నాడకాడకుఁ దిప్పలై చింతామణిశ్రేణి చెన్ను మెఱయు
నమృతంబు పరిపూర్ణమై సర్వకాలంబుఁ బ్రవహించి నదులలోఁ బాఱుచుండు

తే. సురల పెన్నుద్దులై జరామరణభయము
లని యెఱుంగక వర్తింతు రెందుఁ బ్రజలు
సకలపుణ్యఫలైకనిష్యంద మగుచు
నుల్లసిల్లుచు నుండు నా తెల్లదీవి. 162

వ. అమ్మహాద్వీపమధ్యంబున. 163

మ. కని రబ్జాసనముఖ్యనిర్జరవరుల్ కల్పావనీజావళీ
కనదుద్యానవనోపకంఠముఁ బతాకావ్రాతహేలావిడం
బనసూర్యప్రతిభావకుంఠము నిలింపస్వాంతసంతోషసం
జనితోత్కంఠముఁ బద్మలోచననివాసావాసవైకుంఠమున్. 164

శా. ఆవైకుంఠపురంబులోపల సముద్యద్రత్నకాంతిచ్ఛటా
శ్రీవిభ్రాజిత మైనయానగరలక్ష్మీమండపం బందు ని
చ్చావృత్తిన్ సనకాదిసంయములు శశ్వద్వేదవేదాంతవి
ద్యావేదుల్ ప్రమదంబునం గొలువఁ గొల్వై యున్న యద్దేవునిన్. 165

సీ. శతకోటిభాస్కరసందీప్తతేజునిఁ బ్రావృట్పయోధరభవ్యగాత్రు
శంఖసుదర్శనశార్ఙ్గగదాహస్తుఁ బీతకౌశేయశోభితకటీరు

హము చేత మిక్కిలి ప్రకాశించుదానిని, దుగ్ధాంబురాశిన్ = పాలసముద్రమును. 161 అద్భుతచిత్తులు = ఆశ్చర్యము నొందినమనస్సుగలవారు. 162 తోఁపు = గొప్పవృక్షములు గలవనము, పెక్కగుదుపులు = గొప్పమందలు, ఓరంత ప్రొద్దు = ఎల్లప్పుడు, చెన్ను = బాగు-ఒప్పిదము, పరిపూర్ణము = కొఱఁతలేక నిండినది, ప్రవహించి=వెల్లువలై. 164 కల్పావ...కంఠమున్=కల్పవృక్షపఙ్క్తులచేత ఒప్పుచున్న ఉద్యానవనములు గలదానిని, పతాకా ... కుంఠమున్ = టెక్కెములసమూహముల యొక్క విలాసమును ప్రకటించుటచేత సూర్యకాంతిని మఱుఁగుపఱచుదానిని, నిలింప...త్కంఠమున్ = దేవతలమనస్సులకు సంతోషమును పుట్టించునట్టి వేడుకలుగలదానిని, పద్మ...వైకుంఠమున్ = శ్రీవిష్ణునియునికిచోటి గృహములు గలవైకుంఠపట్టణమును. 165 సముద్య...విభ్రాజితము=మిక్కిలి వెలుఁగుచున్న రత్నములకాంతిజాలముల కలిమిచేత ప్రకాశించునది, నగరన్=రాజసౌధమునందు, శశ్వద్వేద... వేదులు = అపారములైన వేదములు వేదాంతములు నయిన విద్యల నెఱుఁగువారు. 166 శతకోటిభాస్కరసందీప్తతేజునిన్=నూఱుకోట్లసూర్యులు వెలుంగునట్లు వెలుఁగుచున్న తేజస్సుగలవానిని, ప్రావృట్పయోధరభవ్యగాత్రున్=వానకాలపు మేఘమువలె (ఒప్పారట్టి) శ్లాఘ్యమైన దేహము గలవానిని, పీతకౌశేయశోభితకటీరున్ = పచ్చపట్టుతాపితాచేత శోభించు

లాలితశ్రీవత్సలాంఛనలాంఛితుఁ గౌస్తుభగ్రైవేయకప్రభావు
నిందిరామందిరాయితపీనవక్షునిఁ దారుణ్యకోటికందర్పమూర్తి
తే. బుండరీకాక్షు జగదేకపూతచరితు
సతతకరుణాకటాక్షవీక్షణు సమస్త
యోగినిర్మలహృదయపయోజనిలయు
విష్ణుఁ బొడగాంచి సంతోషవివశు లగుచు. 166

వ. పంకజాసనప్రముఖదేవతలు సంభ్రమభయభక్తికౌతుకంబులు చిత్తంబులం బెనం గొనఁ బునఃపునఃప్రణామంబులు సేయుచున్న సమయంబున నత్యంతవిషాదవేదనం బొగులుచున్న యింద్రునకు నిందిరావరుఁ డిట్లనియె. 167

తే. ఏమి దేవేంద్ర యున్నాఁడు లేచి నీవు. చిన్నవోయినమోముతో నున్నవాఁడ వకట బ్రాహ్మణక్షోభ నీ కయినయట్లు, తేటపడుచున్న దిది యేమొ తెలుపు మనిన

క. కోపనుఁ డగుదుర్వాసుని, శాపంబున నిజరాజ్యసంపద లెల్లన్ రూపఱినచంద మబ్జజుఁ, డాపురుషోత్తమునితోడ నంతయుఁ జెప్పెన్. 169

వ. ఇట్లు చెప్పి దేవా దీనికిఁ బ్రత్యుపాయం బెయ్యది యానతియ్యవలయు నని ప్రార్థించినఁ గరుణాతరంగితలోచనుండై పరమేశ్వరుండు నిర్జరేశ్వరు నవలోకించి యిట్లనియె. 170

సీ. ఈవు దిక్పతులతో నిప్పుడు ముస్నేగి కపటంపుసంధి రాక్షసులతోడఁ
జేసి వారును మీరు నాసహాయంబున నతిపత్వసంపన్నులై కడంగి
యోషధీలతలు దుగ్ధాబ్ధిలో వైచి మందరమహీధరము మంథంబుఁ జేసి
వాసుకిఁ దెచ్చి కవ్వపుత్రాడుగా నిడి మథియింపుఁ డమృతాదిమహితవస్తు
తే. చయముతోఁ గూడఁ ద్రైలోక్యసంపదలకుఁ, గారణం బైనవిభవంబు గల్గు నమృత
పాన మొనరించెదవు దైత్యక్షతుల మొఱఁగి, నీవు లోకంబు లేలెదు నెమ్మితోడ.

వ. అని యానతిచ్చి వీడ్కొల్పిన నప్పుడు. 172

ఇంద్రుఁడు శ్రీమన్నారాయణాజ్ఞచే రాక్షసులతోఁ గూడి సముద్రమథనంబు సేయుట

లయగ్రాహి. మందరధరుండు దమ్ము నందఱఁ గృపాంబునిధి
యొందుఁ బొరయించె నని డెందముల సత్వా

నట్టి కటి ప్రదేశముగలవానిని, లాలిత...లాంఛితుక్ = ఒప్పినదైన శ్రీవత్సమనుమచ్చచేత గుఱుతు పెట్టఁబడినవాఁడు, ఇందిరా...పీనవక్షుని = లక్ష్మీదేవికి ఇల్లుగా చేయఁబడిన విశాలమైన ఱొమ్ము గలవానిని, తారుణ్య మూర్తిక్ = తరుణభావముతోడి కోటిమన్మథులరూపమువంటి రూపముగల వానిని, జగదేకపూతచరితుక్ = లోకమునకు ఒక్కఁడైన పావనమైన నడవడిగలవానిని, సమస్త... నిలయుక్ = ఎల్ల యోగులయొక్క నిర్మలములైన మనఃపద్మములు ఉనికిపట్టుగాఁ గలవాఁడు, వివశులు = పరవశులు. 169 రూపఱిన = నశించిన. 171 మంథము=కవ్వము, మొఱఁగి=వంచించి. 173 డెందములక్ = మనసులయందు, పూరములు = ప్రవాహములు, నిలింపమునిబృందములు =

నందరసపూరములు విందఁగ నిలింపముని
బృందములు పద్మజపురందరులతో సం
దంద చెలరేఁగుచు సముందగమనంబు లొద
వం దిరిగి వచ్చి దితినందనులతో డం
బొందుపడ సంధియొక చందమునఁ జేసి చిరు
కందువల వారు నరవిందభవునాజ్ఞన్. 173
క. అమరాసురు లటఁ గాంచిరి, ప్రముదితగంధర్వయక్షవరకృతకేళీ
రమరమణీకందరమును, రమణీయమహేంద్రసుందరము మందరమున్. 174
వ. అమ్మహానగం బగలించి తెచ్చి. 175
ఉ. అవ్వనజాయతేక్షణుని యానతిఁ జేసి మహౌషధీలతల్
జువ్వన నమ్మహాంబునిధిలోపల వైచి సురాసురావళుల్
మవ్వ మెలర్ప మందరము మంథముగా వెసఁ ద్రోచి వాసుకిం
గవ్వపుత్రాడు సేయ సమకట్టుచు నున్నతఱిన్ మునీశ్వరా. 176
క. ఆధరణీధర మడుగున, నాధారము లేక మునిఁగె నాపమయమునం
దాధరణీధరమర్దనుఁ, డాధరణీధరునిఁ దలఁచె నతులితభక్తిన్. 177
వ. ఇట్లు దలంచిన సహస్రాక్షునకుఁ బుండరీకాక్షుండు ప్రత్యక్షంబై. 178
సీ. జలధిలో లక్షయోజనవిశాలంబైన కూర్మమై కవ్వపుఁగొండ యెత్తి
యాకాశభాగంబునందు శైలముమీఁద జడియకుండఁగఁ దనశక్తి నిలిపి
తరిత్రాడుగా నున్న యురగవల్లభునిగాత్రముఁ బ్రవేశించి సత్వంబు నొసఁగి
సమసత్వులైన రాక్షసదివౌకసులలోఁ గలసి యెచ్చరికలు గలుగఁజేసి
తే. యాదరంబున బ్రహ్మరుద్రాదివిబుధ, సమితితోఁ గూడి సుఖగోష్ఠి సలుపుచుండెఁ
దనమహత్త్వంబునకు సనందనసనత్సు, జాతసనకాదిమౌనులు సంతసిల్ల. 179
ఆ. భోగితలలపట్టు పూర్వదేవతలును, దోఁకపట్టు సురలు వీఁకఁబట్టి
త్రచ్చునట్లుగాఁగ దామోదరుఁడు సమ, కట్టె వారివారికడల నిలిచి. 180
క. వాసుకిసహస్రముఖని, శ్వాసవిషోద్రేకచటులవహ్నిజ్వాలల్

దేవతలయొక్కయు మునులయొక్కయు సమూహములు, బొందుపడన్ = సరిపడునట్లు, కందువ = స్థానము-తెగ. 174 ప్రముదిత...కందరమును = సంతోషించిన గంధర్వులును యక్షులు నైనభర్తలచే చేయఁబడిన క్రీడచే మనోజ్ఞురాండ్రైనవిలాసస్త్రీలుగల గుహలుగలదానిని. 175 అగలించి = పెల్లగించి. 176 జువ్వనన్ = జువ్వుఅనుధ్వని కలుగునట్లుగా, మవ్వము = బాగు - పూనికయనుట, సమకట్టుచున్ = యత్నించుచు. 177 ధరణీధరము = కొండ, ధరణీధరమర్దనుఁడు = ఇంద్రుఁడు, ధరణీధరుఁడు = విష్ణుఁడు. 178 సహస్రాక్షుఁడు = ఇంద్రుఁడు. 179 కవ్వపుకొండ = మందరపర్వతము, జడియకుండఁగన్ = తొలఁగకుండ, తరిత్రాడు = కవ్వపుత్రాడు, ఉరగవల్లభుని = సర్పరాజుయొక్క - వాసుకియొక్క, గాత్రమున్ = దేహమునందు, సత్వంబు=శక్తిని, దివౌకసులు = దేవతలు. 180 భోగి=సర్పము, వీఁకన్ = పూనికతో. 181 పర్విన్ = వ్యాపిం

డాసి తమమీఁదఁ బఱ్విన, నాసురనాయకులబలిమిఁ యల్పంబయ్యెన్. 181

తే. విషధరాధీశునిశ్వాసవిపులవాయు, ఘాతమునఁ జేసి రాక్షసగణము దిక్కు-
వారిధరములు వోయి దేవతలదిక్కు, శీకరాసారములనీడ సేయుచుండె. 182

వ. ఇవ్విధంబున దేవదానవులు మహామత్సరంబున సముద్రంబు మథియించునప్పుడు దేవధనంబు లైనకల్పవృక్షకామధేనుచింతామణులును రూపౌదార్యగుణోపేత లైనరంభాద్యప్సరసలును నైరావతోచ్చైశ్శ్రవంబులును బుట్టిన నారాయణుండు వాని నన్నింటినిఁ బురందరున కిచ్చె మఱియును. 183

క. నవనిధులును బుట్టిన వై, శ్రవణునిఁ గొమ్మనుచు నిచ్చెఁ జంద్రునికళసం
భవమైన నద్రికన్యా, ధవుఁడు శిరోభూషణముగఁ దాల్పఁగ నొసఁగెన్. 184

క. మది రాజసంబు మెఱయఁగ, మదిరాకుంభంబుఁ బూని మదఘూర్ణితయై
మదిరాసతి పుట్టిన నె, మ్మది రాక్షసవరులు గొనిరి మాధవువలనన్. 185

క. గీర్వాణమహిమఁ జెఱిచిన, దుర్వాసునికోపవహ్ని దోఁచినకరణిన్
దుర్వారవిషము పుట్టిన, దర్వీకరవరులు దానిఁ దాల్చిరి వత్సా 186

ఉ. అంతహరీతకీఫలసమంచితహస్తుఁడు దివ్యభూషణా
త్యంతవికాసుఁడున్ విలసితామృతకుంభధరుండు నౌషధా
త్యంతపరిశ్రముండు ధవళాంబరధారుఁడు నై జనించె ధ
న్వంతరి దుగ్ధసాగరమునన్ విబుధావళి సంతసిల్లఁగన్. 187

ఉ. అట్టియెడన్ ధృతాంబురుహయై జనియించె రథాంగపాణికిం
బట్టపుదేవి లోకములపాలిటివేలుపు వజ్రిముంగిటం
బెట్టిన పెన్నిధానము మనీషిజనంబులతల్లి వార్ధికిం
బట్టి త్రిలోకసుందరి యపారకృపామతి లక్ష్మి పెంపుతోన్. 188

వ. ఇట్లు జనియించిన శ్రీదేవి నవలోకించి మునిగణంబులు శ్రీసూక్తంబులం గొని యాడిరి విశ్వావసుప్రభృతు లైనగంధర్వులు సంగీతంబులు సేసిరి ఘృతాచీప్ర

మఁగా, ఆసురనాయకుల = రాక్షస రాజులయొక్క. 182 విషధర...ఘాతమునఁ జేసి = సర్పరాజగువాసుకియొక్క బుసతోడిగొప్పగాలియొక్క పెట్టుచేత, దిక్కు = తట్టు, వారిధరములు = మేఘములు, శీకరాసారములన్ = తుంపురువానలతో. 184 వైశ్రవణునిన్ = కుబేరుని, అద్రికన్యాధవుఁడు = గౌరీపతి-శివుఁడు. 185 మదిర = కల్లు. 186 దర్వీకరవరులు = సర్పరాజులు. 187 హరీతకీఫలసమంచితహస్తుఁడు = కరకకాయచేత ఒప్పిదమైనచేయిగలవాఁడు, దివ్యభూషణాత్యంతవికాసుఁడు = దివ్యములైన ఆభరణములచేత మిక్కిలి వెలుఁగువాఁడు, విలసితామృతకుంభధరుఁడు = ప్రకాశించుచున్నట్టి అమృతకలశమును ధరించినవాఁడు, ఔషధాత్యంతపరిశ్రముఁడు = మందులవిషయమున మిక్కిలివాడుకపడినవాఁడు, ధవళాంబరధారుఁడు = తెల్లనివస్త్రమును కట్టుకొన్నవాఁడు, దుగ్ధసాగరము = పాలసముద్రము. 188 ధృతాంబురుహ = ధరియింపఁబడిన కమలముగలది, వజ్రిముంగిటంబెట్టినపెన్నిధానము = ఇంద్రునియొక్కయింటి ముందఱిభాగమునందు ఉంచినగొప్పనిధి, పట్టి = బిడ్డ.

ముఖంబు లైనయప్సరోగణంబులు నృత్యంబులు సల్పె నైరావతాదిదిగ్గజంబులు
కనకపాత్రంబుల గంగాజలంబులు దెచ్చి యభిషేకించె సముద్రవల్లభుం డమ్లాన
పంకజంబులమాలిక లిచ్చె విశ్వకర్మ దివ్యరత్నవిభూషణంబు లొసంగె బ్రహ్మ
రుద్రాదిదేవతలు దివ్యమాల్యాంబరంబులఁ జందనంబునం గైసేసి రిట్లు మహావిభ
వాభిరామ యైనయద్దేవి దేవదేవుం డైనవిష్ణుదేవునిచేతం బరిగ్రహింపంబడి
తదీయ వక్షస్థలంబునన విలసిల్లెఁ ద్రిలోకంబులు సకలసంపత్సంపాదకంబు
లయ్యె నప్పుడు. 189

తే. తనకు విద్వేషు లైనట్టిదానవులకు, నొకపదార్థంబు నీక దామోదరుండు
తనకు దాసానుదాసులై యనుసరించు, వాసవాదుల ధన్యులఁ జేసె నపుడు. 190

తే. విప్రజిత్తిపురోగము లప్రమేయ, బలులు దైతేయదానవబలముతోడ
బలిసి యేతెంచి యమృతకుంభంబు గొనిరి, విబుధు లెల్లను భీతులై విహ్వలింప.

క. తోయజనాభుం డప్పుడు, మాయాసతియై నిశాటమధ్యంబునకుం
బోయి కుసుమబాణవికా, రాయత్తులఁ జేసె మోహనాకృతివలనన్. 192

చ. కలికిమొలాగులుం గురుల బాగులు బింకపుఁజన్నుదోయిమిం
చులు నిడువాలుగన్నుఁగవచూపులు తిన్ననినెమ్మొగంబునం
గలచెలువంబు మోహనవికాసము నన్నువకౌనుగల్గు న
ప్పొలఁతుకఁ జూచి చిత్తరువుబొమ్మలకైవడి నుండి రందఱున్. 193

క. ఆమాయాసతిరూపసు, ధామృతపానంబువలన ననిమిషులై తా
మేమియు నెఱుఁగక దైత్య, స్తోమంబులు పారవశ్యదోహలు లైనన్. 194

క. జగదపకారపరాక్రము, లగుదైత్యులచేత నున్నయయ్యమృతముఁ దా
మగుడంగఁ దెచ్చి దయతో, నగభేదిప్రముఖసురగణంబుల కొసఁగెన్. 195

---

189 కొనియాడిరి = స్తుతించిరి, సముద్రవల్లభుఁడు=వరుణుఁడు, అమ్లాన=వాడని, కైసేసిరి = అలంకరించిరి, సంపత్సంపాదకంబులు = కలుములను సంపాదించునవి. 190 విద్వేషులు = విరోధులు, దాసానుదాసులు = దాసులను అనుసరించినదాసులు, (దాసుఁడు = భక్తుఁడు. 191 అప్రమేయబలులు=మితి లేనిబలముగలవారు, బలిసి = ఆవరించి, విబుధులు = దేవతలు, విహ్వలింపన్ = అవయవపాటవము లేనివారుకాఁగా. 192 తోయజనాభుఁడు = విష్ణువు, మాయాసతి = కపటస్త్రీ, నిశాటమధ్యంబునకున్ = రాక్షసులనడిమికి, కుసుమబాణవికారాయత్తులన్ = మన్మథవికారమునకుఁ లోబడినవారినిగా, మోహనాకృతివలనన్ = మోహింపఁ జేయఁజాలిన ఆకారముతో. 193 బింకము=బిగువు, మించులు=మెఱుఁగులు - కాంతులు, నిడువాలుగన్నుఁగవ=విశాలములై మనోజ్ఞములైనకన్నులజంట, తిన్నని = మేలైన, చెలువంబు = అందము, అన్నువకౌను = సూక్ష్మమైననడుము, పొలఁతుకన్ = స్త్రీని. 194 అనిమిషులు = రెప్పపాటు లేనివారు, దైత్యస్తోమము = రాక్షససమూహము, పారవశ్యదోహలులు = పరవశత్వముచేత అతిశయించినవారు - మిక్కిలిపరవశులైనవారు. 195 జగదపకారపరాక్రములు = లోకమునకు చెఱుపును గలుగఁజేసెడుపరాక్రమముకల

ఆ. పాకశాసనుండు పరమానురాగియై, దివిజగణముతోడఁ దేజ మెసఁగ
నమృత మారగించి యత్యంతబలపరా, క్రమధురీణుఁడయ్యెఁ గడిమి మెఱసి. 196

వ. ఇట్లు విజృంభించి జంభారికుంభినీ భృత్పక్షచ్ఛేదదంభోళిధారావిజృంభణంబువలన రాక్షసులతోడ మహాఘోరయుద్ధంబుఁ జేసిన వెఱచి పఱచి యందఱును పాతాళలోకంబునకుం జని రప్పుడు. 197

క. మందరశైలము నెప్పటి, కందువ నిడి యురగవిభుని కారుణ్యరసా
నందపయోనిధిలోపల, నందంబుగ విడిచి చనిరి యమరులు ప్రీతిన్. 198

వ. అనంతరంబ పాకశాసనుండు మధుకైటభశాసనునకు నభివాదనంబు చేసి తదీయకృపావిధేయుండై త్రిలోకంబులను నిజశాసనంబున నిలిపె సూర్యుండు ప్రసన్నదీప్తిమంతుండై తేజరిల్లె గ్రహతారకాగణంబులు పూర్వప్రకారంబున విలసిల్లె నగ్నిహోత్రంబులు ప్రదక్షిణార్చులై వెలింగె సర్వభూతంబుల హృదయంబులును ధర్మజ్ఞానంబున విలసిల్లె మహీమండలంబును ననావృష్టిదోషంబును రాజవిద్రారంబును నుడిగి బహుసస్యసమృద్ధియును బ్రజాభివృద్ధియుచుం గలిగె సకలలోకంబులును సంపత్కరంబు లయ్యె నిట్లు లక్ష్మీవిలాసంబున సమస్తలోకంబులు పరిపూర్ణంబు లయ్యె నప్పుడు 199

క. శతమన్యుఁడు దివిజులతో, నతిముదమున విష్ణుచేత నామంత్రితుఁడై
యతులితవిభూతి నమరా, వతికిం జని ధర్మబుద్ధి వదలక యుండెన్. 200

వ. ఇట్లు నిరంతరోపాసకుండైన పాకశాసనునకు నిరంతరతామరసవాసిని యైన మహాలక్ష్మి ప్రత్యక్షంబైన నతండు దండవన్నమస్కారంబులు సేసి కరంబులు మొగిచి యిట్లని స్తుతించె 201

ఇంద్రుండు తనకుఁ బ్రత్యక్షంబైన లక్ష్మీదేవిని స్తోత్రము సేసి వరంబులు గొనుట.

క. అంబుజభవుండు మునివ, ర్గంబును జిత్తమున వెదకి కాన నలవిగా
వంబ భవదీయదివ్యప, దంబులు నే నిపుడు గాంచి ధన్యుఁడనైతిన్. 202

వారు, మగుడంగన్=మరల, నగభేది=ఇంద్రుఁడు. 196 పాకశాసనుఁడు=ఇంద్రుఁడు, పరమానురాగి=అధికమైన అనురాగముగలవాఁడు, కడిమి=శౌర్యము. 197 జంభారి = జంభునిశత్రువు, కుంభినీ ... విజృంభణంబువలనన్ = కొండలకుభయము కలుగఁజేయునట్టి వజ్రాయుధముయొక్క వాదరయొక్క విజృంభణముచేత, పఱచి=పరుగెత్తి. 198 కందువ=స్థానము, పయోనిధి=సముద్రము, అందంబుగన్=చక్కగా. 199 మధుకైటభశాసనునకున్=మధుకైటభులకు శిక్షకుఁడైనవిష్ణువునకు, అభివాదనము=నమస్కారము, కృపావిధేయుఁడు=కృపకు అధీనుఁడు, నిజశాసనంబునన్ = తనఆజ్ఞయందు, ప్రసన్నదీప్తిమంతుఁడు = మసకలేనిప్రకాశము కలవాఁడు, తేజరిల్లె = వెలిఁగెను, ప్రదక్షిణార్చులై = ప్రదక్షిణములైన మంటలుగలవై, రాజవిద్రారంబు = రాజులవలని తొందర, ఉడిగి=అణఁగి. 200 శతమన్యుఁడు = ఇంద్రుఁడు, ఆమంత్రితుఁడు = పంపఁబడినవాఁడు, అతులితవిభూతిన్ = సరిపోల్పరాని సంపదతో. 201 ఉపాసకుఁడు = సేవకుఁడు, తామరసవాసిని = తామరయందు వాసముచేయునది. 202 అలవికాదు - లభింపదనుట. 203 మూర్తిన్ = దేహ-

ఉ. ఎవ్వనిమూర్తి నార్తి యొకయించుక లేదు పథాంతరంబులం
దెవ్వఁడు పూజ్యుఁడై మఱియు నీజను లెల్ల సదావిధేయులై
యెవ్వని నాశ్రయింపుదు రహీనవచోవిభవాభిరాముఁడై
యెవ్వఁడు తేజరిల్లు నతఁ డెవ్వఁడు నీకృప వాఁడు భార్గవీ. 203

క. నేరములు పెక్కుచేసిన, నేరుపులై చెల్లుచుండు నీకృపగలచో
నేరుపున నెట్లు నడచిన, నేరములై కీడుసేయు నీకృప లేమిన్. 204

క. కలిమిగల కల్లచూపుల, కలిమి నిరంతరము నీవు గైకొని ప్రోవం
గలవారి నాశ్రయింపం, గలవారు జగంబులోనఁ గలవారెల్లన్. 205

వ. అని యిట్లు వినుతింప నిలింపవల్లభునకు విష్ణువల్లభ యిట్లనియె. 206

క. స్వారాజభక్తితో నను, నారాధన సేసినాఁడ వటుగావున నీ
కోరినవర మే నిచ్చెద, నారయ నేమేని యడుగు మని పలుకుటయున్. 207

సీ. అంబ మదభ్యస్త మైనవిద్యలయందు శరచాపఖడ్గాదిసాధనముల
రథపత్తివాజివారణచయంబులయందు గోమహిష్యాదిసద్ధామములను
మణిహేమవజ్రభూషణధాన్యములయందుఁ బరిమళద్రవ్యసంపదలయందుఁ
బుత్రమిత్రకళత్రపౌత్రబాంధవులందు శక్తిగుణేంద్రియసముదయముల
తే. రాష్ట్రముల దుర్గములయందు రాజధాను
లందుఁ గ్రీడావిహారంబు లైనయట్టి
రమ్యభూముల నాశరీరంబునందు
నీవు వసియింపుదువుగాక యింపుతోడ. 208

క. నిను నీనుతిచే నెవ్వఁడు, పనుపడి నుతియించు రాత్రిఁ బగలును వానిం
దనయుండువోలెఁ గృపతో, మునుకొని రక్షింపవలయు మురహరురాణీ. 209

క. అని యతఁ డడిగినయావర, మనురాగముతోడ నిచ్చి యంతర్ధానం
బును బొందె నాటనుండియు, వనజాలయ యింద్రుపీడు వదలక యుండున్.

వ. మఱియు దేవదేవుం డైనవాసుదేవుండు కృతయుగంబునఁ బరశురామావతారంబు నొందిననాఁడు భూమిదేవి యయ్యెఁ ద్రేతాయుగంబున రామావతారంబు నొందిననాఁడు సీతాదేవి యయ్యె ద్వాపరయుగంబునఁ గృష్ణావతారంబు నొందిననాఁడు రుక్మిణీదేవి యయ్యెఁ గలియుగంబున సూర్యావతారంబు నొందిననాఁడు పద్మిని యయ్యె నివ్విధంబునఁ బద్మాలయ పద్మాక్షునకు సహాయయై

మానందు, ఆర్తి = పీడ, పథాంతరంబులందున్ = పథలలో, నీకృపవాఁడు = నీదయకు అధీనుఁడు. 205 కల్లచూపులన్ = కపటపుచూపులతో. 206 నిలింపవల్లభునకున్ = దేవేంద్రునితో, విష్ణువల్లభ = లక్ష్మీదేవి. 207 స్వారాజ = స్వర్గమునకు రాజైన యింద్రుఁడా, ఆరాధన = అర్చన. 208 అంబ = తల్లి, మదభ్యస్తము = నాచే అభ్యసింపఁ బడినది, పత్తి = పదాతి - కాలుబలము, వాజి = గుఱ్ఱము, వారణము = ఏనుఁగు, మహిషి = ఎనుము - బఱ్ఱె, హేమ = బంగారు, రాజధానులందున్ = ప్రధానపట్టణములయందు. 210 అంతర్ధానంబును బొందెన్ = మఱుఁగుపడిపోయెను, వనజా

యుండు నతండు దేవరూపంబు ధరించిన దేవతాస్త్రీరూపంబును మనుష్య రూపంబు ధరించిన మనుష్యస్త్రీరూపంబును నై శబ్దంబు ననుసరించు నర్థంబు నుంబోలె ననుసరించునని లక్ష్మీచరిత్రంబు చెప్పినవిని మైత్రేయుం డిట్లనియె.

భృగ్వాదిముని కర్తృకసృష్టిక్రమము.

తే. అనఘ భృగుమౌని యాదిగాఁ గల్గినట్టిమునుల, సర్గములు వేఱువేఱ విస్తారఫణితి
నానతిమ్మని పల్కిన నవ్వసిష్ఠు, మనుజుఁ డిట్లని చెప్పె నమ్మౌనితోడ. 212

క. ఖ్యాతికి భృగునకుఁ బుట్టిన, ధాతవిధాతలును మేరుధరణీధ్రతనూ
జాతలనాయతనియతుల, నాతతమతిఁ బెండ్లియైరి యం దాయతికిన్. 213

తే. ప్రాణుఁ డుదయించె నియతికి భవ్యమూర్తి
యగుమృకండుండు జనియించె నతనివలన
దురితహరుఁడు మార్కండేయవరమునీంద్రుఁ
డవతరించెను దీర్ఘాయు రమలుఁ డగుచు. 214

వ. మఱియుఁ బ్రాణునకు వేదశిరుండును వానికి ద్యుతిమంతుండును అతనికి నజ రుండునుం బుట్టిరి వారివంశంబు లసంఖ్యాతంబులై జగంబుల విస్తరిల్లె మఱి యును. 215

తే. విను మరీచికి సంభూతి యనులతాంగి
యందు నుదయించెఁ బౌర్ణమాసాఖ్యసుతుఁడు
పరఁగ నతనికి విరజుండు పర్వతుండు
ననఁగఁ బుత్త్రులు జన్మించి రతులయశులు. 216

తే. అంగిరసునకు స్మృతియందు ననుమతియును
రాకయును సినీవాలియు నాఁ గుహువును
నాఁగ నలువురు పుట్టి నానాజగత్ప్ర
సిద్ధమహిమలు గాంచి రక్షీణముగను. 217

క. అత్రికి ననసూయకు స, త్పుత్రకులై చందురుండు దుర్వాసుఁడు ద
త్తాత్రేయుఁడుఁ బుట్టిరి శత, పత్రభవాభవరథాంగపాణులు దామై. 218

వ. మఱియుఁ బ్రీతి యనుదానికి దత్తాగ్ని పుట్టె నతండు స్వాయంభువమన్వంతరం బున నగస్త్యుం డయ్యెఁ బులహునకు క్షమయును దానికిఁ గర్దముండును సహి ష్ణుండు నూర్ధ్వరేతుండునుం బుట్టిరి. క్రతువునకు సన్నతి యనుదానికి నంగుష్ఠ పర్వమాత్రదేహులు నూర్ధ్వరేతస్కులును నైనవాలఖిల్యాదు లఱువదివే వురు పుట్టిరి. వసిష్ఠునకు నూర్జ యనుదానికి విరజుండును గోత్రుండును నూర్ధ్వ బాహుండును సవనుండును ననఘుండును సుతపుండును శుక్రుండును నన

లయ=లక్ష్మీదేవి, పీఠము=పట్టణము. 212 సర్గములు = సృష్టులు, ఫణితిక్=పక్కికచేత. 213 ధరణీధ్రము=కొండ. 218 శతపత్ర... పాణులు=బ్రహ్మశివవిష్ణువులు. 219 విశోనపంచాశత్సంఖ్యలు=

నేడ్వురుపుట్టిరి. వా రుత్తమమన్వంతరంబున సప్తమహర్షులైరి. వహ్నికి స్వాహా యనుదానికిఁ బావకుండును పవమానుండును శుచియునుం బుట్టిరి. వారు ముప్పురకు నలువదియేవురు పుట్టిరి. ఇట్టు లేకోనపంచాశత్సంఖ్యులైనవహ్నులు విస్తరించిరి. పితృదేవునకును స్వధ యనుదానికిని బితృగణంబులును మేనకయును వైతరణియు ననుకన్యకలు పుట్టిరి. అయ్యిరువురును దివ్యజ్ఞానమూర్తులును బ్రహ్మవాదినులును యోగినీదేవతలును నైరి. అనిన మైత్రేయుం డిట్లనియె. 219

క. మునివల్లభ స్వాయంభువ, మనువంశజులైనయట్టిమనుజేంద్రులవ
ర్తనములుఁ దదన్వయంబులు, వినవలతుం జెప్పు మనిన వేడుకతోడన్. 220

శా. సారాచారవివేకవైభవకళాసంపన్న పంటాన్వయ
క్షీరాంభోనిధిపూర్ణచంద్ర విజయశ్రీవైభవోపేతశృం
గారాకారకవీంద్రయాచకసురక్ష్మాదక్షమందారచిం
తారత్నప్రతిమానదానగుణయానంబాలగోత్రోద్భవా. 221

క. భరతభగీరథభార్గవ, మరుత్తశశిబిందురంతిమాంధాతృయయా
తిరఘుదిలీపసగరశిబి, నరరామనహుషసుహోత్రనరనాథనిభా. 222

మాలిని. అమందగుణరాజితా హరిపదాబ్జసంపూజితా
సమస్తశుభలక్షణా సకలధీరసంరక్షణా
సమగ్రవిభవాకరా సమదశత్రురాడ్భీకరా
యమానుషపరాక్రమా యఖిలదుష్క్రియాపక్రమా. 223

గద్య. ఇది శ్రీమదమరనామాత్యపుత్ర హారితగోత్రపవిత్ర సుకవిజనవిధేయ వెన్నెలకంటిసూరయనామధేయప్రణీతం బైనయాదిమహాపురాణంబగు బ్రహ్మాండపురాణంబునందలి పరాశరసంహితయైన శ్రీవిష్ణుపురాణంబునందు నాదిభూతసర్గప్రకారంబును బ్రహ్మాండోత్పత్తియు మహావరాహకీర్తనంబును బ్రజాపతిసర్గంబును దుర్వాసుశాపంబున నింద్రుండు నిశ్శ్రీకుం డగుటయు సముద్రమథనంబును లక్ష్మీమాహాత్మ్యంబును భృగ్వాదిమహామునిసర్గంబును ననుకథలం గల ప్రథమాశ్వాసము.

నలువదితొమ్మిదిసంఖ్యలు గలవారు. 221 సారాచారవివేక = సారవత్తైనదవడియుం వివేకమునుగలవాఁడా, వైభవకళాసంపన్న=విభవమనువిద్యచేత సంపన్నుఁడా, విజయశ్రీవైభవోపేత = గెలుపుసంపదయనెడు వైభవముతోఁ గూడుకొన్నవాఁడా, .మందార... దానగుణ = కల్పవృక్షముతోడను చింతామణితోడను సమానమైన యీవిగుణముగలవాఁడా. 223 అమందగుణరాజితా=చారవగల గుణములచేత ప్రకాశించువాఁడా, హరిపదాబ్జ సంపూజితా = విష్ణువుయొక్క పాదకమలములను పూజించువాఁడా, సమగ్రవిభవాకరా = సంపూర్ణమైన వైభవమునకు గనియైనవాఁడా, సమదరాడ్భీకరా = మదించినరాజులకు భయంకరుఁడైనవాఁడా, అమానుషపరాక్రమా = సామాన్యమనుష్యులయందు లేనిపరాక్రమము గలవాఁడా, అఖిలదుష్క్రియాపక్రమా = సమస్తదుష్టకృత్యములను తొలఁగించువాఁడా.

శ్రీ ర స్తు.

శ్రీ విష్ణుపురాణము

ద్వితీయాశ్వాసము.

విష్ణుపురాణకథా
ప్రావీణ్యాగణ్యవిద్యభాగ్యరమాసం
భావితకటాక్షవీక్షణ
రావురిబసవక్షితీంద్ర రాఘవభూపా. 1

వ. సకలపురాణవిద్యాధురంధరుం డైనపరాశరుండు మైత్రేయున కిట్లనియె. 2

తే. ఆదిమనువైనయట్టిస్వాయంభువునకుఁ, దనయులైరి ప్రియవ్రతోత్తానపాదు
లందు నుత్తానపాదున కాత్మసూను, లుత్తముండు ధ్రువుండు నా నుదయమైరి.

వ. మైత్రేయుం డతని నవలోకించి మహాత్మా ధ్రువుండు పరమభాగవతుండని పెద్ద
లచేత విందు నతనిచరిత్రంబు సవిస్తరంబుగాఁ జెప్పు మనినఁ బరాశరుం
డిట్లనియె. 4

ధ్రువునిచరిత్రము.

మ. ఘనుఁ డుత్తానపదుండు భూవలయమేకచ్ఛత్రమై యొప్పఁగా
ననురాగంబున నేలి పెక్కుమఘముల్ సాంగంబులై యుండఁజే
సి నిలింపప్రభునైనఁ గైకొనక శాసీభూతవిద్వేషిరా
జనికాయుం డగుచున్ మహిం బరఁగె శశ్వత్కీర్తిసంపన్నుఁడై. 5

క. సురుచియు సునీతియును నన, నిరువురుభార్యల వరించి యెంతయు నొప్పెన్
ధరణిఁ బయోనిధికన్యను, బరిణయమైనట్టిచక్రపాణియుఁ బోలెన్. 6

వ. అందు సురుచికి నుత్తముండును సునీతికి ధ్రువుండునుం బుట్టి సమానరూపరే
ఖావిలాసవిద్యావివేకంబులం బెరుగుచున్నంత నొక్కనాఁడు. 7

---

1 అగణ్యహృద్య...వీక్షణ=ఎన్నరానిమనోజ్ఞ మైనభాగ్యలక్ష్మిచేత గౌరవింపఁబడిన కడ గంటి చూపులుగలవాఁడా. 5 ఏకచ్ఛత్రము = ఒక్కగొడుగుగలది, ఇతనిరాజ్యమునందు ఇతరు లెవరును బిరుదుగొడుగును ధరియింపశక్తులు కాక యుండిరని తాత్పర్యము. మఘము = యజ్ఞము, కైకొనక = లక్ష్యపెట్టక, శాసీభూత...నికాయుఁడు = శిక్షితులగుచున్న శత్రురాజులయొక్కసమూ

క. ఉత్తానపాదుఁడు గొలువున, నుత్తమునిం దొడలమీఁద నునిచి ముదముతో
నుత్తమపీఠంబున ముని, సత్తములు భజింప నున్నసమయమునందున్. 8

ఆ. జనకుతొడలమీఁద సంతోషమున నున్న, సవతితల్లికొడుకు సంభ్రమంబు
తోడఁ జూచి వచ్చి ధ్రువుఁడు తానును తదీ, యాంకపీఠ మెక్క నాసపడుచు.

తే. రాజసింహాసనం బెక్కఁ దాఁ గడంగి, నిక్కఁ జేఁ జాఁప సురుచి సునీతితోడి
సవతిమత్సరమున రాజసమ్ముఖమున, వెఱవ కిట్లను నతనితోఁ గఱకుమతిని. 10

క. ఈసకలరాజ్యభోగ, శ్రీసంపదచేత నుల్లసిల్లి ఘనుండై
నాసుతుఁడు గాక యీసిం, హాసన మెక్కంగ నీకు నర్హం బగునే. 11

ఉ. ఎల్లవిధంబులన్ వినుతి కెక్కిన యీనృపుకూర్మిపత్నినై
మొల్లములైనసంపదలు మోచి వెలుంగుచు నున్న నాకు నీ
తల్లి సపత్ని నౌదునని తాఁ బలుమాఱును వచ్చి నాకడం
బ్రల్లదముల్ వచించు నది కల్లలు నే వినఁజాల నెన్నఁడున్. 12

తే. నాథుమన్నన వడసిన నాకుఁ దన్ను, నాడఁ జెల్లినఁ జెల్లెఁగా కంతరాంత
రములు దెలియక మీతల్లి రాజపత్ని, ననుచు గర్వించె నవి పతికప్రియములు.

క. ఉత్తానపాదుఁ డెక్కిన, యుత్తమసింహాసనమున నుండఁదగినవాఁ
డుత్తముఁడు వీనికంటెను, నుత్తముఁ డగుదేని నీవు నుండుము వేడ్కన్. 14

క. అని బెట్టిదంబు లాడుచు, జనపతి జూడంగ సురుచి సవతికొడుకుఁ జ
య్యన రెట్టఁబట్టి పొమ్మని, వెనుకకుఁ బడఁద్రోసి వీఁపు వ్రేసెం బెలుచన్. 15

చ. కనుఁగవ నశ్రుపూరములు గ్రమ్మఁగ వీడిన కాకపక్షముల్
వెనుకకు వీల దైన్యరసవేదన నిల్వఁగలేక యేడ్చుచున్
జననినికేతనంబునకుఁ జయ్యనఁ బోయి ధ్రువుండు దీనుఁడై
తనపెదతల్లి సేఁతయును దండ్రియుపేక్షయుఁ జెప్పెఁ జెప్పినన్. 16

తే. కొడుకుకన్నులబాష్పముల్ దుడిచి తల్లి
శిరసు మూర్కొని కౌఁగిటఁ జేర్చి యేడు
పుడిపి తనయును గన్నునీ రొలుకుచుండ
నతనితో గద్గదస్వర యగుచు ననియె. 17

ఆ. అన్న సురుచి చెప్పినన్నియు నిక్కంబు, లవనివిభుఁడు దానియందుఁ బ్రియము

హాములుగలవాఁడు-ఎల్లశత్రువులను అణఁచినవాఁడు. 8 అంకపీఠము = పీఁటవంటిఒడిని. 10 కఱకు = కఠినమైన, 12 కూర్మి = ప్రియమైన, మొల్లములు = అధికములు, మోచి = వహించి, సపత్నిని = సవతిని, ప్రల్లదములు = గర్వపుమాటలు. 13 ఆడన్ = నిందింప, అంతరాంతరములు= తారతమ్యములు. 15 బెట్టిదంబులు = నిష్ఠురములు, వీఁపువ్రేసెన్ = వీఁపునచఱచెను. 16 కాకపక్షము=పిల్లజుట్టు, నికేతనంబునకున్ = ఇంటికి, చయ్యనన్ = శీఘ్రముగా, చేఁత=పని, ఉపేక్ష = అనాదరము. 17 బాష్పములు=కన్నీళ్లు, మూర్కొని = మూఁచూచి, ఉడిపి = పోఁగొట్టి, ఒలుకుచుండన్ = కాఱుచుండఁగా, గద్గదస్వర = డగ్గుత్తికగలది. 18 అన్న = నాయనా - ఇది ప్రేమ

గలఁడు తత్తనూజు గారవింపక యేల, మాను నంతచనువు మాకుఁ గలదె. 18
తే. సురుచి సౌభాగ్యవతి గాన సుతుఁడుఁ దాను, మనుజనాథునివలన మన్ననలు గనిరి
మందభాగ్యుల మైనట్టిమనకు నేల, మనుజనాథునివలన మన్ననలు గలుగు. 19
చ. పుడమి సమస్తముం సురుచిపుత్త్రకుఁ డేలుచు రాజుమన్ననల్
వడసి మహోన్నతాసనముపై విలసిల్లఁగ వానిపాదముల్
విడువక గొల్చుచుం గృపణవృత్తి గొడంబడ నున్నయన్న నా
కడుపున నేలపుట్టితివి కష్టపుఁబాటునకై తనూభవా. 20
వ. అని యొలుంగెత్తి యేడ్చిన తల్లి నూరార్చి ధ్రువుం డిట్లనియె. 21
ఉ. ఏమిటి కింతదుఃఖమున నేడ్చెద వుత్తమలీల నుత్తముం
డీమహనీయభూవలయ మేలుచు రాజ్యము సేయనిమ్ము త
ల్లి మనుజేంద్రుఁ డిట్టిసిరి యెవ్వరిచే మును గాంచె నవ్విభుం
డేమియనుగ్రహించి మన కీఁడొకొ యీపరిపాటిసంపదల్ 22
ఉ. తండ్రి ప్రియవ్రతానుజునిదత్తము లైనసమస్తధారుణీ
మండలభోగముల్ నిమిషమాత్రసుఖంబులు గాన నిందు నే
నుండఁగనొల్ల వేల్పులకు నున్నతమైనపదంబునందు నే
నుండెదఁ జంద్రసూర్యులు పయోనిధులుం గలకాల మెప్పుడున్. 23
ఆ. ఏను దపముసేయ నేగెద నెమ్మది, నుండు మనుచుఁ దల్లి నూఱడించి
పలికి యొక్కరుండు పరమనిర్వేదన, పరుఁడు రాజసుతుఁడు పురము వెడలె. 24
వ. ఇట్లు పురంబు నిర్గమించునప్పుడు తదీయసమీపోద్యానవనమధ్యంబునఁ గృష్ణా
జినంబులు విష్టరంబులుగా నిడి కూర్చున్నసప్తమహర్షులం బొడగాంచి నమస్క
రించి యున్నయన్న రేంద్రనందనునకు నమ్మునీంద్రు లిట్లనిరి. 25
ఆ. ఎందునుండి వచ్చి తెవ్వరివాఁడవు, తెలియఁ జెప్పు నామధేయ మేమి
యిప్పు డొంటి నేల యీ విచ్చటికి వచ్చి, తనిన మునులతోడ నాతఁ డనియె. 26
తే. ఏను ధ్రువుఁ డనువాఁడ నుత్తానపాదు, నాత్మజుండఁ దపంబు సేయంగఁ గోరి
పోవుచున్నాఁడ నాతొంటిపుణ్యఫలము, కతన మీదర్శనము నాకుఁ గలిగె ననిన.
క. మునులందఱు నాశ్చర్యం, బున నాతనిఁ జూచి రాజ్యభోగ్యములుం గై
కొననొల్లక నిర్వేదిం, చినకారణమేమి యిట్లు చెల్లునె నీకున్. 28

సంబోధనము, నిక్కంబులు=నిశ్చయములు, ప్రియముగలఁడు = ప్రియముకలవాఁడు, చనువు = స్వాతంత్ర్యము. 19 సౌభాగ్యవతి = మంచియదృష్టముగలది, మన్ననలు = సన్మానములు, కనిరి = పొందిరి, మందభాగ్యులము = భాగ్యహీనులము. 20 మహోన్నతాసనము = మిక్కిలి యెత్తైన పీఠము, కృపణవృత్తికిన్=నికృష్టవ్యాపారమునకు. 22 మహనీయము = గొప్పది, సిరి = సంపద, ఈపరిపాటి = ఈమాత్రము. 24 నెమ్మదిన్=కొఱఁతలేని మనస్సుతో, ఊఱడించి పలికి=దుఃఖము చల్లాఱునట్టి మాటలుచెప్పి, పరమనిర్వేదనపరుఁడు=మిక్కిలి విచారముచేతనైన త్రొక్కుట కలవాఁడు. 25 విష్టరంబులు=ఆసనములు. 28 కైకొననొల్లక=గ్రహింప నపేక్షింపక, నిర్వేదించినకారణము

తే. నాలుగైదువత్సరముల బాలకుఁడవు, మోహనం బైనసుకుమారమూర్తి వీవు
లేశమాత్రంబు వ్యాధులు లేవు మేనఁ, దల్లిదండ్రులు గల్గినధన్యమతివి. 29

క. నీ వెక్కడఁ దప మెక్కడ, భావిశుభశ్రీదమైనఫల మెక్కడ నీ
కీవెఱ్ఱిపడుచుబుద్ధులు, పోవిడువుము వేగ మగిడిపొమ్ము కుమారా. 30

చ. అనిన ధ్రువుండు వారలకు నంజలిచేసి వివేకబుద్ధితో
జనకునిసమ్ముఖమ్మున విచారవివేకము లేశమాత్రమున్
దనమునఁ లేక యాసవతితల్లి దురాగ్రహవృత్తితోడఁ బ
ల్కినకొఱగానిమాటలు నికృష్టతయున్ వినిపించి వెండియున్. 31

క. ఏనింక నట్టిచోటికిఁ, బోనొల్లను మీప్రసాదమునఁ బుణ్యతప
శ్శ్రీనొంది మిగుల నున్నత, మైనపదంబున వసింతు నని పలుకుటయున్. 32

తే. అతనిదృఢనిశ్చయంబును నతనిసద్వి, వేకబుద్ధియు నతనియస్తోకమహిమ
యును గనుంగొని యమ్మహామునివరేణ్యు, లందఱును దమలోన నిట్లనిరి నగుచు.

చ. అనిమొన ముట్టి శాత్రవచయంబులు దారుణదివ్యబాణముల్
ఘనముగ నేయఁగాఁ దనువు గాఁడిన నొవ్వఁడు గాని రాజనం
దనుఁ డవమానపూర్వక విధానము లైనదురుక్తు లిమ్మెయిన్
మనమున నాట నన్న నొకమాటకు నోర్వఁడు వేయుఁ జెప్పినన్. 34

వ. అని పలికి యతని నవలోకించి. 35

ఉ. నీమది నిట్టిపాటిదృఢనిశ్చయ మొందెనయేని భక్తితోఁ
దామరసాయతాక్షు వినతాసుతవాహను భక్తలోకచిం
తామణి భుక్తిముక్తిఫలదాయకు సర్వసుపర్వనాయకున్
శ్రీమహిళాకళత్రుని భజింపు కుమారక యిష్టసిద్ధికిన్. 36

వ. తొల్లి మీవంశకర్త లైనస్వాయంభువుండును బ్రియవ్రతోత్తానపాదులును

నిర్వేదమునొందిన నిమిత్తము, మోహనము = మోహింపఁజేయునది. 30 భావిశుభశ్రీదము = ఇఁకమీఁద శుభమును సంపదను ఇచ్చునది, ఈవెఱ్ఱిపడుచుబుద్ధులు = ఈపిచ్చితనపు పసివానిబుద్ధులు 31 అంజలి = చేమోడ్పు, దురాగ్రహవృత్తితోడన్ = చెడ్డకోప వ్యాపారముతో, కొఱగానిమాటలు = పనికిమాలిన మాటలు-నీచపు మాటలు, నికృష్టత = (తన) నీచత్వము. 32 పదంబునన్ = స్థానమునందు. 33 అస్తోకమహిమ = గొప్పమహత్వము. 34 శాత్రవచయంబులు = శత్రుసమూహములు, దారుణదివ్యబాణములు = భయంకరములును అమోఘములు నైన బాణములు, ఘనముగన్ = దట్టముగా, గాఁడినన్ = నాటినను, దురుక్తులు = చెడ్డమాటలు, ఓర్వఁడు = సహింపఁడు. 36 ఇట్టిపాటన్ = ఈవిధముగా, వినతాసుతవాహనున్ = గరుడవాహనుని, భుక్తిముక్తిఫలదాయకున్ = భుక్తిముక్తి ఫలములను ఇచ్చువానిని, (భుక్తి = ఈలోకమునందలి అనుభవము, ముక్తి = మోక్షము.) సర్వసుపర్వనాయకున్ = ఎల్లదేవతలకు అధిపతియైనవానిని, శ్రీమహిళాకళత్రునిన్ = లక్ష్మీదేవిభార్యగాఁగలవానిని, భజింపు = సేవింపుము. 37 అవ్వాసుదేవునకున్ = ప్రసిద్ధుఁడైన శ్రీహరినిగూర్చి

నవ్వాసుదేవునకుం దపంబుఁ జేసికాదె కృతార్థులై మహనీయమహిమం బడసిరి. అస్మదాదులైనమహామునులును నద్దేవు నుపాసించి కాదె జగంబుల నందఱి కంటె నధికుల మైతిమి. కావున నీవును భక్తరక్షణపరాయణుం డైన నారాయణు నారాధింపు మతండు నీకు నభీష్టఫలంబు నిచ్చునని విధివంతంబుగా నతనికి ద్వాదశాక్షరమంత్రం బుపదేశించి తపశ్చరణప్రకారంబునుం జెప్పి కృతార్థుండవు గమ్మనిన నౌత్తానపాదియుం బ్రమోదభరితహృదయుండై యచ్చోటు గదలి చని. 37

సీ. ఆదికాలంబున యమునాతటంబున మధుఁ డనుదానవుం డధికతపముఁ
గావించి యిందిరాకాంతుఁ బ్రత్యక్షంబు చేసి యాత్మీయనివాసభూమి
యైనయావనభూమియందు నానాదేవయుక్తుఁడై యద్దేవుఁ డుండునట్లు
గా వర మర్థితోఁ గైకొని తనపేర మధురాపురంబును మధువనంబు
తే. ననఁగ లోకప్రసిద్ధిగా నలవరించె, సార్వకాలంబు పద్మలోచనుఁడు సకల
సురగణంబులు గొలువ నచ్చోట నుండు, నది తపోధనులకునెల్ల నాస్పదంబు.
ఆ. ఆకుమారచంద్రుఁ డచ్చోటు దనకుఁ ద, పంబు సేయఁదగినపట్టుగాఁగ
నిశ్చయంబు సేసి నిష్ఠతోఁ గాళింది, యందుఁ దీర్థమాడి యభిమతముగ. 39
క. ఔత్తానపాది మునినా, థోత్తము లెఱిఁగించినట్టియుపదేశవిధిన్
జిత్తంబు యోగవిద్యా, యత్తంబై చెంగలింప నప్పుడు కడఁకన్. 40
తే. షోడశాబ్దవయోమూర్తి సుందరాంగు, శంఖచక్రగదాఖడ్గశార్ఙ్గహస్తుఁ
బీతకౌశేయు లక్ష్మీసమేతవత్సు, నాదిదేవుని విష్ణుని నాత్మఁ దలఁచి. 41
క. బాలకుఁడు బ్రహ్మవిద్యా, శీలుండై చిత్సుధాభిషేచనమతితో
లోలోనిచవులమిక్కిలి, లోలుండై బాహ్యరుచులు లోఁ గొనకుండెన్. 42
చ. ముదమున సర్వలోకములు మోచి వెలింగెడివాసుదేవునిన్

అస్మదాదులు = మేము మొదలైనవారు, ఉపాసించి=సేవించి, భక్తరక్షణపరాయణుండు = భక్తులను రక్షించుటయందు ఆసక్తుఁడు, ఆరాధింపుము = అర్చింపుము, విధివంతంబుగాన్ = శాస్త్రమునందు చెప్పినక్రమముతోకూడుకొనునట్టుగా, తపశ్చరణప్రకారంబు = తపస్సుచేయు విధము, ఔత్తానపాది = ఉత్తానపాదునికొడుకు - ధ్రువుఁడు, ప్రమోదభరితహృదయుఁడు = సంతోషముతో నిండుకొన్న మనస్సు కలవాఁడు. 38 అర్థితోన్ = ప్రియముతో, అలవరించెన్ = చేసెను, సార్వకాలంబు = ఎల్లకాలము, ఆస్పదము=స్థానము. 39 పట్టు=స్థానము, కాళిందియందున్ = యమునానదియందు, తీర్థమాడి = స్నానముచేసి. 40 చెంగలింపన్ = అతిశయింపఁగా. 41 షోడశాబ్దవయోమూర్తిన్ = పదియాఱేండ్ల వయస్సుగల ఆకృతిగలవానిని, పీతకౌశేయున్ = పచ్చపట్టువస్త్రము ధరించిన వానిని. 42 చిత్సుధాభిషేచనమతితోన్ = జ్ఞానామృతమున మునుఁగు తలఁపుతో, లోలోనిచవులన్ = తనయందలి జ్ఞానామృత రుచులయందు - జ్ఞానానుభవమునందు, లోలుండు = ఆసక్తుఁడు, బాహ్యరుచులు = బయటిచవులు-భక్ష్య భోజ్యాదులవలని చవులనుట, లోఁ

హృదయములోన నిల్పి తప మిమ్ములఁ జేయుచు నున్న రాసుతున్
సదమలవృత్తిఁ బూన ధృతిచాలక భూమి వడంకె నొక్కటన్
విదితనదీనదాబ్ధిపృథివీధర ఘోరవనాళి గూడఁగన్. 43

తే. ఒక్క పాదంబు ధర మోపి యూర్ధ్వబాహుఁ
డగుచు నుగ్రతపంబు సేయంగ నతని
పదముదిక్కు వసుంధరాభాగ మెల్ల
నొరగు వారిధిలోని పేరోడవోలె. 44

ఇంద్రుఁడు ధ్రువునితపము విఘ్నముచేయఁ బూనుట.

వ. ఇట్లు సకలలోకక్షోభంబుగా నుగ్రతపంబు సేయునతని తపోవహ్ని సకలచరా
చరభూతంబులకు నసహమానం బయ్యె నప్పుడు. 45

క. దేవపతియాము లనిలుఁడు, దేవతలును దాను వాసుదేవధ్యాన
శ్రీవిభవుఁ డైనధ్రువునిత, పోవిఘ్నం బర్థిఁ జేయఁ బూని కడంకన్. 46

శా. భూతప్రేతపిశాచరూపములతోఁ బొల్పారుకూశ్మాండక
వ్రాతంబుం బిలిపించి మీరు భయదవ్యాపారులై పోయి ని
ర్ఘాతక్రూరకఠోరఘోరరవముల్ గల్పించి యబ్బాలకున్
భీతుం జేసి తపంబు మాన్పుఁ డనుచుం బ్రేరేచినన్ ధీరులై. 47

సీ. చటులదంష్ట్రావిషజ్వాలాకరాళభీకరభుజంగంబులై కఱవవచ్చుఁ
గేసరిశార్దూలకరిగండభేరుండరూపంబులై పొడచూపుచుండు
దైత్యపిశాచభూతప్రేతడాకినీసంరావములతోడ సందడించుఁ
జిటచిటార్భటిఁ బరిస్ఫుటదావపావకకీలలఁ గ్రమ్మంటలొలిఁ బొదవు

గొనక=గ్రహింపక. 43 ఇమ్ములన్=సుఖముగా, రాసుతున్ = రాజకుమారుని, సదమలవృత్తిన్ = నిర్మలమైన వ్యాపారము గలవానిని, పూనన్=వహింపను, ధృతి=ధైర్యము - ఓర్పు, విదిత...వనాళి=ప్రసిద్ధములగునదులు నదములు సముద్రములు పర్వతములు భయంకరములైన అడవుల పఙ్క్తులును. 44 ఊర్ధ్వబాహుఁడు = మీఁది కెత్తఁబడిన చేతులు గలవాఁడు, పదము దిక్కు = కాలితట్టు, ఒరగున్ = మొగ్గును, వారధి=సముద్రము, పేరోడ=పెద్దఓడ. 45 క్షోభము = కలఁతపాటు, వహ్ని=అగ్ని, అసహమానము=సహింపరానిది. 47 పొల్పారు=ఒప్పునట్టి, కూశ్మాండక వ్రాతము= ఒక విధమైన రాక్షసులయొక్క సమూహము, భయదవ్యాపారులు = భయంకరమైన వ్యాపారము గలవారు, నిర్ఘాత...రవములు = పిడుగును బోలినవియుం హింసకములును కఠినములును భయంకరములైన ధ్వనులను, భీతున్ = భయపడినవానిఁగా, ప్రేరేచినన్=ప్రేరేపింపఁగా. 48 చటుల... భుజంగంబులై=వాఁడియైన కోఱలవలని విషపుమంటలచేత వికాలముఖము గలిగిన భయంకరములైన పాములై, కేసరి...రూపంబులై = సింహము పులి పంది గండభేరుండము వీనియొక్క రూపములు గలవై, పొడచూపుచుండున్ = కనఁబడుచుండును, దైత్య...తోడన్ = రాక్షసులు పిశాచములు భూతములు ప్రేతములు డాకినులు వీనియొక్క కూఁతలతో, సందడించున్ = సందడిని కలుగఁజేయును, చిటచిటార్భటి...కీలలన్ = చిటచిటయను ధ్వనితో చక్కగా వెలుఁగుచున్న కార్చిచ్చు

తే. వదనముల మంట లొలుకంగ ముదిసినట్టి, జంబుకంబులు కొఱవిదయ్యంబులట్లు
బెట్టురాత్రులఁ గూఁతలు పెట్టుచుండు, నవిరళధ్యానపరుఁ డైన ధ్రువునికడను.

వ. ఇట్లనేకవిధంబులం దపోవిఘ్నంబు సేయునెడ నొక్కనాఁ డొక్కమాయావి యైనరాక్షసి సునీతిరూపంబు గైకొని యతనిపాలికి వచ్చి బాష్పపూరితలోచనయై గద్గదస్వరంబున నిట్లనియె. 49

ఉ. అన్న కుమారచంద్ర తగునయ్య నిరంతరదుఃఖవార్ధిలో
నన్నిటు ముంచి యీవిధమునన్ భయదాటవులం దపంబు సే
య న్నడతెంచి తిట్టినిను నన్యులు మెత్తురె పిన్నబిడ్డలన్
వెన్నుఁడు మెచ్చి యెన్నఁ డొసవెన్ వరముల్ నినువంటివారికిన్. 50

ఉ. అందనిపంటి కేమిటికి నఱ్ఱు నిగిడ్చెదు విష్ణుఁ డున్నయా
కందువచందమామగుటకల్ విను మీపని గట్టిపెట్టి నా
డెందములోనియుమ్మలిక డిందుపడం జనుదెమ్ము పోద మిం
పొంద సమస్తభోగములఁ బొందెదుతండ్రికి వేడ్క సేయఁగన్. 51

శా. ఆరం బండినపైరు వోవిడిచి దుర్వ్యాపారచిత్తంబుతో
ఘోరారణ్యములోన మోడునఱకన్ గొడ్డండ్లు సేయించిన
ట్లీరాజ్యంబు సమస్తమున్ విడిచి నీ వేలా తపోనిష్ఠకుం
జేరన్ వచ్చితి భావికాలఫలముల్ చింతించి సత్పుత్రకా. 52

శా. బాలక్రీడలఁ దల్లిదండ్రుల నదభ్రప్రీతి నొందించి యి
చ్ఛాలంకారవిహారముల్ సలిపి పూజ్యం బైనరాజ్యస్థితుల్
చాలం గైకొని వార్ధకంబునఁ దపస్సంపత్తిఁ గైకొంటగా
కేలా దేహము దుఃఖపెట్టెదవు తండ్రీ చిన్నిప్రాయంబునన్. 53

ఉ. దట్టపులజ్జతో సవతితల్లి దురుక్తులు నెమ్మనంబునం
బెట్టి విరక్తిపుట్టి పటుభీషణవృత్తిఁ జరింపనేల నీ
కిట్టిచలంబు చాలఁ గలదేని మహీతలమెల్ల నేలఁగాఁ
బట్టముఁ గట్టునేర్పున కుపాయ మెఱింగితి రమ్ము పుత్రకా. 54

మంటలచేత, క్రొమ్మంటలు = క్రొత్తమంటలు, ఓలిన్ = వరుసగా, పోదువున్ = క్రమ్ముకొనును, వదనములన్ = ముఖములందు, బెట్టు = భయంకరముగా, అవిరళధ్యానపరుఁడు = ఎడతెగని ధ్యానసమాధియందు ఆసక్తుఁడు. 49 బాష్పపూరితలోచన = కన్నీళ్లచే నిండిన కన్నులు గలది, గద్గద = డగ్గుత్తికగల. 50 నడతెంచితి = నడచితివి - వచ్చితివి, ఒసవెన్ = ఒసఁగెను - ఇచ్చెను. 51 పంటికిన్ = పండునకు, అఱ్ఱు = మెడ, నిగిడ్చెదు = చాఁచెదవు, కందువ = స్థానము, చందమామగుటకలు = పొందరానిదనుట, కట్టిపెట్టి - మానుకొని, ఉమ్మలిక = దుఃఖము, డిందుపడన్ = అడఁగ. 52 ఆరన్ = పూర్ణముగా - చక్కఁగా, మోడు = మోటు, భావికాలఫలములు = రాఁగల కాలపు ప్రయోజనములు, 53 అదభ్రము = సార్థకము, చాలన్ = తృప్తిగా, వార్ధకంబునన్ = ముదిమియందు, కైకొంట = కైకొనుట - గ్రహించుట. 54 దట్టపు = అధికమైన, దురుక్తులు = చెడ్డమాటలు, భీషణవృత్తిన్ = భయంకర

శా. నోముల్ పెక్కులు నోచి యుజ్జ్వలతపోనుష్ఠానకర్మంబు ల
ద్దామప్రీతి నొనర్చి సత్సుతునిఁ గాఁ డండ్రీ నినుం గాంచితిన్
నామాటల్ విను రాజ్యభోగములకున్ రమ్మింక రాకుండినన్
నీమీఁదం బడి ప్రాణముల్ విడిచెదన్ నిక్కంబుగా నిచ్చటన్. 55

మ. అనుచుం దెంపుతలంపునన్ బలుక మాయామాతదుర్వాక్యముల్
వినఁగా నొల్లఁడు చూడ నొల్లఁడు మనోవీథిన్ వినోదించు న
వ్వనజాతాక్షునిమూర్తియందు లయమై వర్తించుచిత్తంబుతో
నొనరన్ బాహ్యవివేకశూన్యుఁడు ధ్రువుం డుద్యచ్ఛిలారూపమై. 56

వ. అట్టిసమయంబున ననేకశస్త్రాస్త్రపాణులును భయంకరసింహనాదులును వికృతవే
షధారులును నైనరాక్షసు లనేకసహస్రసంఖ్యలు వచ్చి యబ్బాలునిం బొదివి
వెఱపించి యుద్ధతిఁ జూపిన నవియెల్లను భగవద్ధ్యానపరాయణుం డైనయౌత్తాన
పాదియందు దురాత్మునకుం జేసినయుపకారంబులుంబోలె విఫలంబు లగుటయు
నప్పుడు. 57

ఉత్సాహ. యామగణసమేతుఁడై మహాభయంబుతోడ సు
త్రాముఁ డప్పు డక్కుమారుతపముఁ జెఱుప నుపమ యొం
డేమియును నెఱుంగలేక హృదయతాప మగ్గలం
బై మునీంద్ర యావద్రాగినట్టికంటకంబునన్. 58

క. ఆతనితపోమహత్త్వము, శ్రీతరుణీశ్వరునితోడఁ జెప్పి యుడుపలే
కీతఱి నుపేక్ష సేసిన, భూతగణంబులకు హాని పుట్టు నటంచున్. 59

మ. చని వైకుంఠమునందు మందరధరుం జంద్రార్కనేత్రున్ సురా
వనకేళీరతు నంబురాశితనయావక్షోజకుంభోపగూ
హనబాహాపరిశోభితుం గని తదీయశ్రీపదాంభోరుహా
వనతోదంచితమస్తకుం డగుచు దేవస్వామి దా నిట్లనున్. 60

వ్యాపారముతో, చదింపన్ = మెలఁగ. 56 తెంపుతలంపునన్ = తెగువ గలతలఁపుతో, లయమై = ఐక్యమై, బాహ్యవివేకశూన్యుఁడు = బయటి తెలివి లేనివాఁడు - ప్రపంచజ్ఞానము లేనివాఁడనుట. 57 శస్త్రాస్త్రపాణులు = శస్త్రములును అస్త్రములును చేతులయందు గలవారు (శస్త్రము = కత్తి మొదలైనది, అస్త్రము = మంత్రపూతమైన బ్రహ్మాస్త్రము మొదలగునది), పొదివి = చుట్టుకొని, ఔత్తానపాది = ఉత్తానపాదునికొడుకు, దురాత్మునకున్ = దుష్టస్వభావము కలవానికి. 58 సుత్రాముఁడు=ఇంద్రుఁడు, ఉపమ=ఉపాయము, ఒండు=అన్యము, అగ్గలంబు=అధికము, కంటకంబునన్ = సంకటముతో. 59 శ్రీతరుణీశ్వరుఁడు=లక్ష్మీపతి-విష్ణువు, ఉడుపలేక=మాన్పలేక. 60 సురావన కేళీరతున్ = దేవతలను రక్షించుట యనెడు క్రీడయందు ఆసక్తుఁడైనవానిని, అంబురాశి...శోభితున్ = లక్ష్మీదేవియొక్క కుచకలశములను ఆలింగనము చేసికొనెడు చేతులచే ప్రకాశించువాఁడు, తదీయ...మస్తకుఁడు=అతనిదైన శ్లాఘ్యమైన పాదకమలములయందు (సోఁకునట్లు) వంపఁబడిన తల

శా. ఓలోకేశ్వర చిత్తగింపుము ధ్రువుం డుత్తానపాదక్షమా
పాలశ్రేష్ఠునినందనుండు మిగులన్ బాలుండు నీభక్తుఁడై
యేలోకాని మహాతపోనిరతుఁడై యిట్లున్నవాఁ డాతనిం
బోలంజాలరు తొంటితాపసులు మాబోంట్లున్ విరించాదులున్. 61

తే. చెక్కుమీటినవసగాలు శిశువుభక్తి, నుగ్రతప మాచరించుచు నున్నయతని
యతులతపము విఘ్నంబు సేయంగఁ బూని, పెక్కుమాయలు పన్నితి బెళకు లేదు.

చ. అతులతపంబుపెంపున రమాధిప నీవలనన్ ధ్రువుండు దా
నమరపదంబుఁ గైకొనునొ యంబుజమిత్రునిఁ బాఱఁదోలునో
హిమకరు రాజ్యమేలునొ దిగీశులలో నొకఁడై చెలంగునో
ప్రమదముతోడఁ దానె మనుపట్టములన్నియు నాక్రమించునో. 63

వ. అనిన నందకపాణి వజ్రపాణి కిట్లనియె. 64

ఉ. ఇంద్రపదంబుఁ గోరఁడు దిగీశులరాజ్యము లాససేయఁ డా
చంద్రునికల్మిపై మనసుఁ జాఁపఁడు తా మును పంకజాప్తుదై
త్యేంద్రులలోకముల్ దలఁపఁ డెన్నఁడు వీరికి లేనిమేలు రా
జేంద్రసుతుండు వేఱొకటి యిచ్చఁ దలంచుట నే నెఱుంగుదున్. 65

ఉ. ఆతనికోర్కెల్లఁ బ్రియమారఁగ నిచ్చి తపంబు మాన్పెదన్
భీతిఁ దొఱఁగి యుండు మని పెంపున నింద్రునిఁ బంచి భక్తలో
కాతిశయప్రమోదకరుఁడై సముకుందుఁడు వచ్చెఁ జిన్మయో
పేతమనోరథుం డగునరేంద్రతనూజునిపాలి కున్నతిన్. 66

సీ. వారివాహముఁ బోలువక్షస్థలంబున నిందిరాశోభ పెంపొందుచుండ
భూమిపద్మమువంటిబొడ్డుదామరయందుఁ గమలజచంచరీకంబు మెఱయఁ
గల్పవృక్షంబుశాఖలమించుబాహల నరిశంఖఫలయుగం బందమొందఁ
బరిపూర్ణచంద్రుతోఁ బ్రతివచ్చుమోమున దరహాసనవసుధాధారలొలుక

కలవాఁడు, దేవస్వామి=దేవేంద్రుఁడు. 61 చిత్తగింపుము=వినుము, ఏలో=ఏమిటికో. 62 చెక్కు=చెక్కిలి, మీటినన్=కొట్టినను, బెళకు=చలనము. 63 అమరపదము=దేవస్థానము, అంబుజమిత్రునిన్=సూర్యుని, హిమకర=చంద్రునియొక్క, చెలంగున్=విజృంభించునో, ప్రమదముతోడన్=సంతోషముతో - ఉత్సాహముతో. 64 నందకపాణి=విష్ణువు, వజ్రపాణి=ఇంద్రుఁడు. 65 చాఁపఁడు=వ్యాపింపఁజేయఁడు, ఇచ్చన్=మనసునందు. 66 తొఱంగి=విడిచి, పంచి=పంపి, భక్త... కరుఁడు=భక్తులసమూహమునకు మిక్కుటమైనసంతోషమును కలుగఁజేయువాఁడు, చిన్మయోపేతమనోరథుండు=జ్ఞానస్వరూపముతోఁ గూడుకొన్న కోరికగలవాఁడు. 67 వారివాహము=మేఘము, శంప=మెఱపు, భూమిపద్మము=మెట్టదామర, చంచరీకము=తుమ్మెద, అరిశంఖఫలయుగంబు=చక్రముశంఖముననెడు పండ్లయొక్కజత, ప్రతివచ్చు=సమానమగు, మోము=ముఖము, దరహాస...ధారలు=చిఱునవ్వనెడు క్రొత్తయమృతపుధారలు, నభముతోన్=ఆకాశముతో,

తే. నభముతోఁ బ్రతిదైన నెన్నడుమునందుఁ
గనకకౌశేయసాంధ్యరాగంబు మెఱయ
భక్తలోకైకరక్షణోపాయధుర్యుఁ
డై జనార్దనుఁ డపుడు ప్రత్యక్షమయ్యె. 67

వ. ఇట్లు ప్రత్యక్షంబై.

స్వాగతావృత్తము. ఆనరేంద్రతనయాగ్రణి యోగ, ధ్యానధారణవిధాననిధానం
బైనచిత్తము లయంబగుటెల్లం, దా నెఱింగి కృపఁ దార్కొనుదృష్టిన్. 68

వ. అతనిఁ గవలోకించి కుమారా నీతపోమహత్త్వంబునకు మెచ్చితి నీయిచ్ఛకువచ్చిన
వరంబు లిచ్చెద వేఁడు మని తెలిపిన నతం డున్మీలితలోచనుండై. 69

ఆ. యోగదృష్టిచేత నోరంతప్రొద్దును, భావవీథిఁ గానఁబడినమూర్తి
బాహ్యదృష్టిఁ గానఁబడిన నిక్కంబుగాఁ, దలఁచి రాజసుతుఁడు తెలివినొంది.

వ. భయభక్తితాత్పర్యంబులు చిత్తంబునం బెనంగొన సాష్టాంగదండప్రణామంబు
లు సేసి నిలిచి కరకమలంబులు మొగిచి. 71

తే కమలలోచనురూపంబుఁ గన్నులారఁ, జూచి యానందరసకేళిఁ జొక్కి యతఁడు
తన్నుఁ దానేమి యెఱుఁగనితలఁపుతోడ, నుండియును గద్గదస్వరయుక్తిఁ బలికె.

క. వరమిచ్చెద నని లక్ష్మీ, వర వచ్చితి నాకు నిన్ను వర్ణింప మనో
హరమై యున్నది యఘసం, హర మగువాక్ప్రతిభ నాకు నంటింపఁగదే. 73

చ. అనుటయుఁ బద్మనాభుఁడు దయామృతపూరితదివ్యచిత్తుఁడై
జనపతిసూతిమస్తమునఁ జారుతరోపనిషద్రహస్యసం
జనితమృదూక్తిసంఘ మగుశంఖము మోపిన నమ్మహాత్మునె
మ్మనము మహాప్రకాశమహిమం జెలువొందె ననేకభంగులన్. 74

ఉ. అప్పుడు రాజపుత్త్రుఁడు మహాప్రతిభావిభవాభిరాముఁడై
యప్పరమేష్ఠిముఖ్యులకు నైన నగమ్యము లైనయర్థముల్
చొప్పడ నాగమోక్తఘనసూక్తులఁ జేతులు మోడ్చి భక్తితో

కనకకౌశేయ సాంధ్యరాగము = పీతాంబరముయొక్క కాంతియనెడు సంధ్యారాగము. 68 నిధానము = నిధి, తార్కొను = చేరు - పొందు. 69 వేఁడుము=కోరుము, ఉన్మీలితలోచనుఁడు=తెఱవఁబడిన కన్నులుగలవాఁడు. 70 ఓరంతప్రొద్దును = ఎల్లప్పుడును, భావవీథిన్ = మనస్సునందు. 71 తాత్పర్యము = తత్పరత్వము, మొగిచి = ముకుళించి. 72 చొక్కి = పరవశుఁడై, తలంపుతోన్ = ఎన్నికతో-ధ్యానముతో. 73 వాక్ప్రతిభన్=మాటలకలిమిని, అంటింపఁగదే=పొందింపుమా - కలిగింపుమనుట. 74 పూరితము = నిండింపఁబడినది, జనపతిసూతిమస్తమునన్ = రాజకుమారుఁడైన ధ్రువునిశిరస్సునందు, చారుతర...సంఘము=మిక్కిలిమనోజ్ఞములైన ఉపనిషత్తులలోని రహస్యములను పుట్టించెడు (తెలిపెడు) తిన్ననిమాటలయొక్క కూటమిగలది. 75 మహా...రాముఁడు = అధికమగుప్రతిభాసంపత్తిచేత ఒప్పినవాఁడు, (ప్రతిభ=సమయోచితస్ఫూర్తిగలబుద్ధి) పరమేష్ఠి = బ్రహ్మ, అగమ్యములు = తెలియరానివి, ఆగమోక్తఘనసూక్తులన్=వేదమునందు చెప్పఁ

నప్పరమేశ్వరేశుఁ గొనియాడఁ దొడంగె వికాసభాసియై. 75

ఉ. శ్రీవనితాకళత్ర సరసీరుహసన్నిభనేత్ర భాగధే
యావహ దివ్యరూప నిగమాంతరహస్యకళాకలాప నా
నావరయోగినిర్మలమనస్సరసీరుహభృంగ చిత్సుధా
ప్లావితభక్తసంగ నిరపాయగుణోన్నతలోకసన్నుతా. 76

ఉ. కాష్ఠగతాగ్నిపోలెఁ ద్రిజగంబులభూతములన్ గుణంబులం
గాష్ఠలయామినీదినవికారములన్ ఘటికాశరత్కళా
కాష్ఠలు మేరగాఁ గలుగుకాలములన్ భవదీయమూర్తిసు
శ్రేష్ఠతఁ జూపురూపమునఁ జెందుచు నుందుఁ బయోజలోచనా. 77

చ. అగణితలీల నొప్పు సచరాచరభూతసమగ్రమైనయీ
జగములపుట్టువున్ బ్రతుకుఁ జావును నీవలనన్ స్వభావమై
నెగడినరాజసాదికమనీయగుణత్రయచేష్టితంబు లి
ట్లగుట యెఱింగియుం దలఁప రక్కట నిన్ను దురాత్ము లీశ్వరా. 78

ఉ. ఆవులచేతఁ బాలుగొని యందుఁ గ్రమంబున నెయ్యి పుచ్చి య
య్యావుల కాఘృతం బిడి ప్రియం బొనరించినయట్ల కాదె నీ
చే వరవాక్యవైఖరులు చేకొని నిన్ను నుతింపఁగా ముదం
బీవు వహింతు వీనటనలెల్లను జిత్రములో జనార్దనా. 79

వ. అని యనేకప్రకారంబుల గొనియాడుచున్న యన్నరేంద్రనందను నవలోకించి భవదీయస్తోత్రారాధనంబువలన సంతుష్టహృదయుండనైతి మద్దర్శనంబు వ్యర్థ గాదు వరంబు వేఁడు మనినఁ బరమేశ్వరునకు నతం డిట్లనియె. 80

క. సర్వప్రాణులయందును, సర్వాంతర్యామి వైనసర్వేశుఁడవున్
సర్వజ్ఞుండవు నగు నీ, కుర్వీధరకోర్కి సెప్ప నుచితమె కృష్ణా. 81

బడిన గురుత్వము గలమేలైనమాటలచేత, వికాసభాసి = తేటదనముచేత ప్రకాశించువాఁడు. 76 శ్రీవనితాకళత్ర=లక్ష్మీదేవి భార్యగాఁ గలవాఁడా, సరసీ...నేత్ర=కమలములను బోలినకన్నులుగలవాఁడా, భాగధేయావహ=భాగ్యమును పొందించువాఁడా, దివ్యరూప = దేవతామూర్తివైనవాఁడా, నిగమా...కలాప=వేదాంతరహస్యము లైనవిద్యలే అలంకారముగాఁ గలవాఁడా, నానా...భృంగ=పెక్కండ్రు ఉత్తమయోగులయొక్క నిర్మలమైన హృదయకమలములకు తుమ్మెదవైనవాఁడా, చిత్సుధా...సంగ=జ్ఞానామృతమున ముంచఁబడిన భక్తులయొక్క కూడికగలవాఁడా,నిరపాయగుణోన్నత=చెఱుపులేనిగుణములచేత గొప్పవాఁడా. 77 కాష్ఠగతాగ్ని=కట్టెయందలినిప్పు, కాష్ఠలన్=దిక్కులయందు, యామినీ=రాత్రి, ఘటికా...కాష్ఠలు=గడియలు సంవత్సరములు కాష్ఠ అనుకాలవిశేషములును. 78 అగణితలీలన్=ఎన్నరానివిలాసముతో, సమగ్రము=పూర్ణము, నెగడిన=అతిశయించిన, చేష్టితములు=చేష్టలు, దురాత్ములు=చెడ్డమనస్సుగలవారు. 79 నటనలు=నడవళ్లు, చిత్రములు=వింతలు. 81 సర్వాంతర్యామి = అంతటనిండివర్తించువాఁడు, ఉర్వీధర = భూమినిధరించినవాఁడా, చిత్తగిం

శా. ఐనం జెప్పెదఁ జిత్తగింపుము మహాత్మా తండ్రి సింహాసనా
సీనుండై కొలువున్న నే నచటికిం జేరంగ నాసించితిన్
దానిం గన్గొని పెద్దతల్లి కినుకన్ ధట్టించి యిందుండ మ
త్సూనుం డర్హుఁడు గాని నీవు దగవంచున్ నన్నుఁ బల్కెన్ వెసన్. 82
శా. ఏ నవ్వాక్యము లాత్మలో నిలిపి లోకేశుండ వైనట్టినీ
చే నత్యున్నత మైనదివ్యపద మక్షీణప్రభావంబునుం
బూనన్ వచ్చితి నాకు నవ్వరము సంపూర్ణంబుగాఁ జేయవే
ధ్యానారూఢమునీంద్రహృత్కమలసద్మా పద్మపత్రేక్షణా. 83
వ. అనిన నద్దేవుండు నరదేవనందనునకుఁ గరుణారసకందళితహృదయుండై యి
ట్లనియె. 84

ధ్రువునిపూర్వజన్మవృత్తాంతము.

సీ. భూమీశనందన పూర్వజన్మంబున నీవు బ్రాహ్మణుఁడవై నిఖలవేద
శాస్త్రంబులును నేర్చి సాధుసమ్మతిఁ గులాచారముల్ దప్పక జననియందు
జనకునియందును సద్భక్తి వదలక జపతపోనుష్ఠాన సద్విధులను
నను నుపాసించుచు నాయందు లగ్నమై యున్నచిత్తంబుతో నుండి యుండి
తే. యఖిలసౌభాగ్యనిరతుఁడు నధికరూప, వంతుఁడును నవయౌవనవైభవుండు
నైనయొకరాజుతోడ సఖ్యంబుచేసి, యతనివంటిప్రభుత్వము నాత్మఁ గోరి. 85
తే. ప్రాభవమునఁ గులస్థానపౌరుషములు, నాధిపత్యంబు గలిగినయట్టిరాజ
వరతనూజుఁడవై పుట్టవలయు ననుచు, నన్ను నారాధనము చేసినాఁడ వీవు. 86
తే. అదినిమిత్తంబు నీవు జన్మాంతరమున, వచ్చి కులశీలగుణవైభవములు గలిగి
నట్టియుత్తానపాదున కాత్మసుతుఁడ, వై జనించితి తొల్లిపుణ్యంబువలన. 87

ధ్రువుండు విష్ణుదేవునివలన ధ్రువస్థానంబుఁ బడయుట.

మత్తకోకిల. ఓకుమారక శైశవంబున నుల్లసిల్లుచు నుండియున్
మాకు భక్తుఁడవై తపోనియమవ్రతంబులు సల్పి య
స్తోకపుణ్యపరుండ వైతివి తొంటిజన్మము కోరికల్
నీకు నేడు ఫలించునట్లుగ నెమ్మితో వరమిచ్చెదన్. 88
క. త్రిదశగ్రహతారాముని, పదముల కన్నిటికి నుపరిభాగంబునఁ బెం

పుము = వినుము. 82 ఆసించితిన్ = ఆశపడితివి, కినుకన్ = కోపముతో, ధట్టించి = ఉద్ధతిని బొంది. 83 ధ్యానా... సద్మా = నిశ్చలధ్యానయుక్తులైన మునిశ్రేష్ఠుల హృదయకమలములు ఉనికిపట్టుగాఁ గలవాఁడా. 85 ఉపాసించుచు = సేవించుచు, లగ్నమై = అంటినదై. 86 ప్రాభవమునన్ = ప్రభుత్వముతో - ఘనతతో, పౌరుషము = మగతనము - శూరత్వము, ఆధిపత్యము = అధికారము, ఆరాధనము చేసినాఁడవు = ఆరాధించితివి. 88 శైశవంబునన్ = శిశుత్వమున - కడుబాల్యమున ననుట, అస్తోక = అధికమైన, నెమ్మితోన్ = ప్రేమతో. 89 త్రిదశ... పదములకున్ =

పాదపుధ్రువస్థానం బున్నది యచ్చోటిత్తు నీకు నరవరపుత్రా. 89

క. అమ్మహనీయపదంబున, సమ్మదమున నీవు మాతృసహితుఁడవై మో
దమ్మును నొందుచు నుదురూ, పమ్మున విలసిల్లు కల్పపర్యంతంబున్. 90

క. అంతంబున మోక్షము న, త్యంతగరిమతోడ నిత్తు ననుచు ధరిత్రీ
కాంతసుతుఁ బలికి దేవుం, డంతర్ధానంబు నొందె నాసమయమునన్. 91

క. నరనాథసుతుఁడు దనుజా, మరకిన్నరసిద్ధసాధ్యమహితస్తుతులం
బరఁగుచు జననియుఁ దానును, సరసవిమానంబు లెక్కి చనిరి మహిమతోన్.

వ. ఇవ్విధంబున సూర్యమండలంబునకుం జని సూర్యునిచేతఁ బూజితుండై చంద్ర మండలంబుఁ బ్రవేశించి చంద్రునిచేత సంభావితుండై నక్షత్రమండలంబునకుఁ బోయి నక్షత్రరూపంబుల నున్న పుణ్యవంతులచేతఁ బ్రీణితుండై బుధమండలం బున కరిగి బుధారాధనశీలుండై శుక్రమండలంబుఁ బ్రవేశించి యతనిచేత స్తోత్రంబులు గొని యంగారకమండలంబుఁ జొచ్చి యతనివలనఁ దేజోలాభం బునుం బొంది బృహస్పతిమండలంబున నిలిచి తదీయగౌరవంబున కర్హుండై శనై శ్చరమండలంబు దర్శించి యతనిచేత ననుగ్రహంబు వడసి సప్తర్షిమండలంబుఁ జూచి వారలవలన మహనీయమహిమలు గాంచి. 93

క. చని ధ్రువలోకంబున న, త్యనుపమసౌభాగ్యయుక్తుఁడై లోకంబుల్
దనక్రిందను వర్తింపఁగ, ననుపమసంపదల నేఁడు నందెడుఁగరిమన్. 94

క. మానుగ నీధ్రువచరితము, మానవు లెవ్వారు వినిన మహనీయయశ
శ్శ్రీనిరతి నొందుదురు మఱి,స్థానభ్రష్టతయు లేక తనయులఁ దారున్. 95

వ. అట్టిధ్రువుండు శంభు వనుభార్యయందు శిష్టియు భవ్యుండు ననుపుత్రద్వ యంబుఁ బడసె నందు శిష్టి యనువాఁడు సుచ్ఛాయ యనుభార్యయందు రిపుం డును రిపుంజయుండును విప్రుండును వృకలుండును వృకతేజుండును ననువారి నేవురం బడసె నందు రిపునకు బృహతి యనుదానియందుఁ జాక్షుషుండు పుట్టె వానికి వరుణవంశజాత యైన పుష్కరిణి యనుదానియందుఁ జాక్షుషమనువు పుట్టె వానికి వైరాజప్రజాపతిపుత్రి యైనసద్వల యనుదానియందు నూరుం డును బూరుండును శతద్యుమ్నుండును తపస్వియు సత్యభాక్కును శుచియు నగ్నిష్టోముండును నతిరాత్రుండును సుద్యుమ్నుండును నభిమన్యుండును నను పదుండ్రు పుట్టి రందు నూరునకు నాగ్నేయి యనుదానియందు నంగుండును సుమనసుండును స్వాతియును క్రతువును నంగిరసుండును శిబియు ననునా

దేవతలు గ్రహములు నక్షత్రములు సప్తమహర్షులు (వీరియొక్క) స్థానములకు, ఉపరిభాగంబునన్ = మీఁదిభాగమునందు, పెంపు = మేలిమి. 90 మోదమ్మును = సంతోషమును, ఉడురూపమ్మునన్ = నక్షత్రాకృతితో, కల్పపర్యంతంబున్ = ప్రళయమువఱకు. 91 గరిమ = గౌరవము, ధరిత్రీకాంతసుతున్ = రాజకుమారునితో. 93 ప్రీణితుండై = సత్కరింపఁబడినవాఁడై. 96 పదుండ్రు =

ర్వారు పుట్టిరి. అందు నంగునకు మృత్యుపుత్రి యగుసునీథయందు వేనుండు
పుట్టె. 96

చ. జనసుత వేనుదక్షిణభుజంబు మునుల్ మథియింపఁగాఁ బృథుం
డనుపరనాయకుం డుదయమై జనలోకము బాహువిక్రమం
బొనరఁగ నేలి భూవలయ మున్నతి ధేనువుఁ జేసి దుగ్ధదో
హన మొనరించి తన్పె సచరాచరభూతములం బ్రియంబుతోన్. 97

చ. అనవుడు శిష్యుఁ డగ్గురున కంజలిచేసి మహాత్మ యమ్మహా
మునివరులేల వేనుభుజముల్ మథియించిరి యాపృథుండు దా
జననము నొందుటెట్లులు రసాసతి ధేనువుఁ జేసి లోకముల్
గొనయఁగ నేలపాలు పిదికెన్ వినిపింపుము నాకు నేర్పడన్. 98

వ. అనినం బరాశరుం డిట్లనియె. 99

వేనునిచరిత్రము.

ఉ. అంగుఁడు మృత్యుపుత్రి యగునట్టిసునీథను బెండ్లియాడి య
య్యంగనయందు వేనుఁ డనునాత్మజునిం గని రాజయోగ్యభో
గాంగము లైనభాగ్యముల కాతని పట్టముగట్టుచుం దప
స్సంగతి నేగె నానృపతిసత్తముఁ డాలును దానుఁ గానకున్. 100

క. మాతామహదోషంబున, నాతఁడు రాజ్యంబు సేయునప్పుడు పుణ్యో
పేతక్రియ లొనరింపక, పాతకములు సేయుచుండె బహుగర్వమునన్. 101

సీ. ఆదికాలమునాఁటియగ్రహారంబులు బందెలు గల్పించి పాడుసేయు
నన్యాయమున విత్త మార్జించి పరలోకసాధనంబులు గానిజాడ నొసఁగు
వేదాంతవిదు లైన విద్వజ్జనంబుల వెదకించి దేశంబు వెడల నడుచు
వరశుభప్రద మైనవైష్ణవధర్మంబు మఱచి పాషండధర్మముల నడపు
తే. జారచోరదురాచారసమితిఁ బ్రోచు
ననృతమును నాస్తికతయును బెనుచుచుండు
ధర్మమెల్లఁ డతిక్రూరదండనంబు
సాధుజనులందుఁ గావించు జనవిభుండు. 102

చ. శ్రుతులు పరిత్యజించి విధిచోదితకర్మము లుజ్జగించి సు
వ్రతములు గట్టిపెట్టి గరువంపుఁదపంబులు పీటిఁబుచ్చి స
త్క్రతువుల యాస మాని సతతంబును దన్నునె కొల్వుఁడంచు నా

నదిమంది. 97 మథియింపఁగా = తరువఁగా, దుగ్ధదోహనము = పాలుపిదుకుటను, తన్పెన్ = తని
యించెను - తృప్తినొందించెను. 98. అంజలి = చేమోడ్పు, రసాసతి = భూదేవి, గొనయఁగన్ =
తనియఁగా. 102 బందెలు = పన్నులు, పాషండధర్మములు = వేదవిరుద్ధాచారములు, జారచోర...
సమితిన్ = విటులయొక్కయు దొంగలయొక్కయు చెడునడవడికలవారియొక్కయు గుంపును,
నాస్తికత = దేవుఁడు లేఁడనుతలఁపు. 103 ఉజ్జగించి = విడిచి, పీటిఁబుచ్చి = వ్యర్థపఱిచి, సిరథు

క్షితిపతి చాటఁగాఁ బనిచె సింధుపరీతమహీతలంబునన్. 103
సీ. తనదుర్గుణంబులఁ గొనియాడ నొల్లనిసాధులోకంబుల సంహరించుఁ
దనకుఁ జెప్పక మహాధ్వరములు సేసినసోమయాజులయిండ్లు చూఱలాడుఁ
దనదురాచారవర్తనములు గాదన్న గురుజనంబులనైనఁ బరిభవించుఁ
దనుఁగూర్చి బుద్ధిసెప్పినబంధువులనైనఁ బ్రాణాభిమానముల్ భంగపఱచుఁ
తే. దనకు ననుకూలవృత్తి నుద్దండలీల, నుండుపాపాత్ములకు నెల్ల నుల్లొసంగుఁ
దన్ను దైవంబుగాఁ గొల్చుచున్నవారి, కొసఁగరానిపదార్థంబు లొసఁగు నతఁడు
క. ఇల నెవ్వఁడు తనయాజ్ఞకు, వెలియై వర్తించు వేదవిప్రునినైనన్
దలఁ ద్రెవ్వనేసి చంపుఁడు, తొలఁగక మీరనుచుఁ బల్కు దుష్టభటాలిన్.
శా. వేనుం డీగతిఁ బాపకర్మములు గావింపంగ నాకీడున
న్వాన ల్గల్గక మానె నారబము లెండన్ జొచ్చెఁ బెక్కాపదల్
గాన న్వచ్చె సమస్తదేశముల మొక్కల్ దాఁక నన్యోన్యదు
ర్మానక్రోధమునం బ్రజ ల్చెడిరి తాపంబయ్యె నానాటికిన్. 106
చ. మునివరులెల్ల నానృపతిమూఢవివేకముఁ బాపకర్మవ
ర్తనమును జూచి యాతనికి ధర్మగుణంబులు బోధచేసి స
జ్జనసుతమార్గము న్దెలిపి సాత్త్వికబుద్ధియు విష్ణుభక్తియుం
బనుపడఁ జెప్పి పాపములఁ బాపి కృతార్థునొనర్ప మర్థితోన్. 107
చ. అని తలపోసి యాతపసు లంగతనూజునిపాలి కేగి యా
తనిబహుమానపూర్వకవిధానము లైననృపాలయోగ్యపూ
జనములఁ దన్పి తొల్లిటిధరాతలనాథులసచ్చరిత్రముల్
మునుకొని చెప్పి యాకుమతిముక్కునఁ గోపము పిక్కటిల్లఁగన్. 108
తే. తొంటి నీవంశకర్తల దొరతనములఁ, బ్రబలుసచ్చరితంబులు భావికాల
మేదినీనాథులకు నెల్ల మేలుబంతి, గాఁ బ్రవర్తింప కేల దుష్కర్మివైతి 109
చ. తపసుల నేలచంపెదవు ధర్మము లేటికి సాగనీవు పా
పపతుల నేలఁగూడెదవు బ్రాహ్మణనింద యొనర్చెదేల స

పరీత = సముద్రముచే చుట్టఁబడిన. 104 చూఱలాడున్ = కొల్లపెట్టును, ఉద్దండలీలన్ = ఉద్ధతిగలరీతితో. 105 వేదవిప్రుఁడు = వేదముచదివిన బ్రాహ్మణుఁడు, త్రెవ్వనేసి = తెగఁగొట్టి, తొలఁగక = తప్పక. 106 కీడునన్ = దోషముచేత, ఆరబములు = పైరులు, మొక్కల్ దాఁకన్ = కొఱఁతలుతోఁచఁగా. 107 మూఢవివేకమున్ = తెలివిమాలినతనమును, వర్తనమున్ = ప్రవర్తించుటను, పనుపడన్ = అలవాటుపడ. 108 విధానములు = విధులు, తన్పి = తనియఁజేసి-తేర్చియనుట, మునుకొని = పూని, ఆకుమతి = కుత్సితబుద్ధిగలవానియొక్క, పిక్కటిల్లఁగన్ = అతిశయింపఁగా. 109 తొంటి = తొల్లిటి, భావికాలమేదినీనాథులకున్ = ఇఁకమీఁదటిరాజులకు, మేలుబంతి = శ్రేష్ఠము-సరియైనదని గ్రహింపఁదగినది, దుష్కర్మివి = చెడ్డనడతకలవాఁడవు. 110 సాగనీవు = జరగనియ్యవు, పాపపతులన్ = పాపకృత్యములు చేయుచున్నరాజులను, కూడెదవు =

తత్కృపచెడి దుష్టకర్మములఁ గిల్కొనెదేటికి వేద మెల్ల వే
ల పరమవైష్ణవంబును దొలంగితి వేమి నరేంద్రనందనా. 110

తే. అప్రసాదంబు నమృతంబు నాడిరైన, రాజదోషంబు లేల తిరస్కరింప
నఖిలదేవతాప్రీతిగా నార్యజనులు, మెచ్చఁ గ్రతువులు నడప వేమిటికి నధిప.

చ. క్రతువులు చేసినన్ సురనికాయము సంతసమందుచుండు దే
వత లతితృప్తులైన మహి వానలు గల్గు సువృష్టిగల్గినన్
క్షితిబహుసస్యసంపదలఁ జెన్నగుఁ బంటలచేత మర్త్యులు
న్నతి వహియింతు రందు నరనాథుఁడు సుస్థితిఁ గాంచు నెప్పుడున్. 112

వ. అదియునుంగాక యజ్ఞంబులు చేయు రాజ్యంబుల యజ్ఞమూర్తి యైననారాయణుండు ప్రత్యక్షుండై యుండుఁ బుండరీకాక్షుండు విహరించు రాష్ట్రంబున ఫలసస్యసమృద్ధియు గోతురంగమాతంగాదిమహిషలుం గలుగుం గావున యజ్ఞంబులు రాజులకుఁ గల్యాణకారణంబులు భవదీయవంశకర్తలైనరాజులచరిత్రంబులు దలంచి ధర్మంబులు నిలుపుము యజ్ఞంబులు గావింప ననుజ్ఞ యిమ్మనినం గోపించి వేనుండు మునీంద్రులతో నిట్లనియె. 113

క. నాకంటె నధికుఁ డెవ్వఁడు, లోకంబునఁ గలఁడు విష్ణులోకోత్తరుఁ గాఁ
జేకొని చెప్పెదరే యవి, వేకంబున మీర లిట్టి వెఱ్ఱులు గలరే. 114

తే. బ్రహ్మవిష్ణుమహేశ్వరప్రముఖులైన, దేవతలయంశములచేత దేజరిల్లి
భూమిపాలించుకొఱకునై పుట్టినాఁడ, నేను నాకంటె దైవంబు లెంతపెద్ద. 115

తే. భర్తృశుశ్రూష కాంతకుఁ బరమధర్మ, మయినవిధమున నాయాజ్ఞ నఖిలజనులుఁ
బూని నడచుట ధర్మంబు దీని నెఱిఁగి, కాదె మాన్పితి ధరలోనఁ గ్రతువులెల్ల.

మునులు వేనుని శపించుట.

తే. అనిన మునినాథులందఱు నంగసుతునిఁ
బ్రియము పుట్టఁగఁ బ్రార్థించి పెద్దఁజేసి
యెన్ని చెప్పిన నన్నిటి కన్ని చెప్పి
దేవతానింద యొనరించి ధిక్కరించె. 117

క. అప్పుడు మునివరు లందఱు, నప్పాపాత్మకునివలన నవమానితులై

అంటెదవు = ఆవలంబించెదవు. 111 అప్రసాదంబు = మొగము ముడుచుకొనియుండుట, రాజదోషంబులు = రాజులవలని లోపములు, క్రతువులు = యజ్ఞములు. 112 నికాయము = సమూహము, సువృష్టి = మంచివాన, చెన్నగుఁ = అందమగును - ఒప్పును, ఉన్నతిన్ = గొప్పను, సుస్థితిన్ = మంచియునికిని. 113 యజ్ఞమూర్తి = యజ్ఞస్వరూపుఁడు, గోతురంగమాతంగాదిమహిషలు = ఆవులు గుఱ్ఱములు ఏనుఁగులు మొదలగువానికలుములు, కల్యాణకారణంబులు = మేలుంగలుగుటకు మూలములు. 115 ఎంతపెద్ద = ఎంతగొప్ప - హెచ్చుకాదనుట. 116 భర్తృశుశ్రూష = పెనిమిటియొక్క సేవ, కాంతకున్ = ఆఁడుదానికి. భార్యకనుట.

కప్పిన కోపాగ్నిశిఖల్, ముప్పిరిగొనఁ గలుషవాక్యములు దమలోనన్. 118

మ. మునిలోకస్తుతిపాత్రుఁ డైనకరుణామూర్తిన్ హరిన్ బద్మలో
చను నిందించినపాపకర్ముఁడు మహీసామ్రాజ్యభోగంబుఁ గై
కొనఁగా నర్హుఁడు గాఁడు వీని నతులక్రోధాగ్నిఁ జేఁ జంపి లో
కనిరూఢం బగుధర్మ మొంద మఖముల్ గావింత మత్యున్నతిన్. 119

క. అని నిశ్చయించి దర్భలు, గొని మారణమంత్రములను ఘోరతరముగాఁ
జొనిపినదివ్యాస్త్రములై, మునుకొని యానృపతిదేహమున నాటుటయున్. 120

క. దేవబ్రాహ్మణనిందలు, గావించినయతఁడు పాపకర్మపరుండై
జీవంబు విడిచె ధరణీ, దేవత లానందవార్ధిఁ దేలిరి వేడ్కన్. 121

వ. ఇట్లు విగతజీవుం డైనవేనునికళేబరంబు తైలపాకంబు చేయించి యవనీరాజ్యంబుఁ బాలింపఁ బ్రధానుల నియమించి మహీసురవరులు తదీయవంశసంభవుండు బలపరాక్రమధురీణుండు పరమధర్మశీలుండు విష్ణుభక్తిపరాయణుండు నైనరాజు నెవ్వని నభిషిక్తుం జేయుద మని విచారించుచున్నసమయంబున. 122

సీ. బలిమితో దుర్గాధిపతు లొండొరులతోడఁ బోరాడి తమలోనఁ బొలిసి చనిరి
హావళిమూకలై యాడకాడకుఁ గుత్రమన్నీలుసాదుల మన్నిగొనిరి
చోరసంచయ మగ్రహారముల్ బందెలు పట్టి సమస్తసంపదలు గొనిరి
నాకతాయలు మూఁకలై దేశమంతయుఁ జెఱిచి పుణ్యస్త్రీల చెఱలుగొనిరి

తే. దండుతఱచున ధారుణీమండలమున, వివిధధనధాన్యసస్యము ల్వీటిపోయెఁ
బ్రజలు వనవాసములుచేసి భంగపడిరి, యవనియందు నరాజకం బైనకతన 123

వ. ఇవ్విధంబున నరాజకం బైనకతన రాజవిద్వరంబున రాజ్యంబునఁ బ్రజానాశం బయ్యె నప్పుడు. 124

తే. రాజులేనిరాష్ట్రంబునఁ బ్రజలకెట్లు, నిర్వహింపంగ నగునని నిర్జరులకు
ధరణి మొఱపెట్టఁబోవుచందమున నెగసె, నిబిడతరమైన పెంధూళి నిఖిలదిశల.

తే. రేణుపటలసంఛన్నగీర్వాణపదవి, లోకనాలోలమానసులును మహోద్ధ

---

120 మారణ=చంపునట్టి, ఘోరతరముగాన్=మిక్కిలి భయంకరముగా, చొనిపినన్=(వానియందు) చొప్పింపఁగా-ప్రయోగింపఁగా. 122 కళేబరము=దేహము, తైలపాకంబు చేయించి=నూనెలో వ్రేల్పించి, ప్రధానులన్=మంత్రులను, విచారించుచున్=ఆలోచించుచు. 123. దుర్గాధిపతులు=పాళెపట్టు దొరలు, హావళి=ఉపద్రవము, కుత్రమన్నీలు= కుత్సితులైన సామంతరాజులు, మన్నిగొనిరి = చంపిరి, బందెలు = బందిపోట్లు, ఆకతాయలు = ధూర్తులు, మూఁకలై = గుంపులుకూడి, పుణ్యస్త్రీలన్ = ఇల్లాండ్రను, దండుతఱచునన్ = సేనాబాహుళ్యముచేత, వీటిఁబోయెన్=నశించెను, అరాజకము= రాజులేనిది-ఇక్కడ రాజులేమియనియర్థము. 124 రాజవిద్వరంబునన్ = రాజులవలని యుపద్రవము చేత. 125 రాష్ట్రంబునన్ = రాజ్యమునందు, నిర్జరులకున్ = దేవతలకు, నిబిడతరము= మిక్కిలిదట్టము, పెంధూళి = మిక్కుటమగుదుమ్ము. 126 రేణుపటల...మానసులు = రేణుజాలము

తత్ప్రకంపితవర్ణనోద్యములు నగుచు, క్షోణిదేవత లాదిక్కు చూచునపుడు. 126

క. పారిఁబోరిఁ బోరులవలనన్, ధరణీసురవరులు సంపదలు సకలంబుల్
బఱిపోయి రక్తధారలు, దొరఁగెడు దేహములతోడఁ దూలుచుఁ బెలుచన్.

క. పరిదేవన మొనరించుచు, నరుదేరఁగఁజూచి మిగుల నాశ్చర్యరసం
భరితాత్ము లగుచు మీఁకీ, పరిభవ మెట్లయ్యె నని తపసు లడుగుటయున్. 128

ఉ. ఈధరణీతలంబునకు నేలిక యొవ్వఁడు లేఁడు గావునన్
సాధుమతంబు లెవ్వియును సాగవు మ్లేచ్ఛకిరాతు లొక్కటన్
బాధ యొనర్పఁగాఁ బ్రజలు ప్రాణభయంబున నున్నవారు నా
నాధనధాన్యసంపదలు నాశమునొందె ననేకభంగులన్. 129

ఉ. బందులఁ బట్టి చోరకులు బాధ యొనర్పఁగ ధారుణీసురుల్
గుంది సమస్తసంపదలు గోల్పడి కానలలోన నుండఁగాఁ
గొంద ఱెఱింగి కట్టి వెసఁగొట్టుచు భంగము లెల్లఁ జేయఁగాఁ
గొందలమంది యేడ్చుచును గూఁతలు పెట్టెద రాలకింపుఁడా. 130

చ. అదె ధరణీపరాగము భయంకరమై వినువీథిఁ బర్వుచు
న్నది పరికించి చూడుఁడి యనాథజనంబులదీననాదముల్
పొదలి వినంగవచ్చె మునిపుంగవు లందఱు వచ్చి యిట్టియా
పద లుడిగింపరే యనుచుఁ బ్రార్థనచేసి రనేకభంగులన్. 131

ఉ. ఆవసుధామరుల్ పటురయంబున నచ్చటి కేగి దోఁపులన్
బోవుట కెంతయుం బొగిలిపోయినవారలఁ దోడితెచ్చి సం
భావన చేసి రిట్లు తమబాసటచేత సమీపదేశముల్
పోవలిఁ బోవకుండఁ దగునట్లుగ నారయుచుండి రెంతయున్. 132

వ. ఇవ్విధంబున నరాజకం బైనరాజ్యంబు నిర్వహింపం దగినరాజు నభిషిక్తుఁ జేయ
కున్నఁ బ్రజానాశం బగునని విచారించి మహీసురవరులు సుస్వరంబులుగా వేద

చేత కప్పఁబడిన ఆకాశమును. చూచుటయందు ఆసక్తమైన మనస్సుకలవారు, మహోద్ధత...ఉద్యములు = మిక్కిలియాశ్చర్యముచేత తడఁబడిన వ్యాపారప్రయత్నములు గలవారు, క్షోణిదేవతలు = బ్రాహ్మణులు. 127 పొరిఁబొరిన్ = క్రమక్రమముగా, పఱివోయి=కొల్లపోయి, తొరఁగెడు = కాఱుచున్న, తూలుచు = వివశులగుచు. 128 పరిదేవనము = విలాపము, అరుదేరఁగన్ = రాఁగా, పరిభవము = అవమానము - భంగము. 130 బందులన్ = బందిపోటులతో, కుంది = ఖిన్నులై, చోరకులు = చోరులు - దొంగలు, గోల్పడి = పోఁగొట్టుకొని, కొందలము = దుఃఖము, ఆలకింపుఁడా = వినుఁడు. 131 పరాగము=దుమ్ము, వినువీథి = ఆకాశమార్గము, పర్వుచున్ = వ్యాపించుచు, దీననాదములు = పేదలయొక్క (మొఱ) చప్పుడులు, పొదలి=అతిశయించి. 132 వసుధామరులు = బ్రాహ్మణులు, దోఁపులన్ = దోఁపిడులచేత, పొగిలి = పరితపించి, సంభావన=మన్నన, బాసటచేతన్ = సహాయముచేత, పోవలిన్ = ఉపద్రవముచేత, అరయుచుండిరి = విచా

మంత్రంబు లనుష్ఠించుచు వేనునియూరుదేశంబు మథియింపఁ దొడంగి రప్పుడు.

ఉ. కాలినమోటువంటికొఱగానిశరీరము పల్లవెండ్రుకల్
గ్రాలెడుబూచిగడ్డమును ఖల్వటకంబును నీరెలుంగునన్
జేలగుమూఢవాక్యములు బీఱనరంబులతోడికుక్షియున్
దూలెడువక్రదంతములనోరును గల్గి యొకండు పుట్టినన్. 134

క. మునులెల్ల వెఱఁగుపడి తనుఁ, గనుఁగొనుచుండంగ వాఁడు గలఁగుచు నేనే
పనియొనరింపుదుఁ జెప్పుం, డనుటయు నందఱు నిషీద యని యుడుపుటయున్.

వ. అది నిమిత్తంబుగా వాఁడు నిషాదుం డనునామంబునం బరఁగె నట్టినిషాదుని నృశంసాకారం బుపలక్షించి వీఁడు రాజ్యపరిపాలనంబున కర్హుండు గాఁడని వింధ్యదేశవనశైలంబుల మ్లేచ్ఛకిరాతాధిపత్యంబునకుఁ దగుదు వం దరుగు మని నియమించి పంచిరి. ఇట్లు వేనునిశరీరంబున నున్నపాతకంబు నిషాదరూపంబై తదీయదేహద్వారంబున వెడలె నంత నమ్మహీపతిదురితరహితశరీరంబునందు దక్షిణభుజంబు నమందానందంబున నుదాత్తానుదాత్తస్వరితప్రచయంబులు గల వేదమంత్రంబు లనుష్ఠించుచు మథియించిన. 136

పృథుచక్రవర్తిచరిత్రము.

శా. అక్షీణప్రకటప్రతాపనిధిబాహాగర్వదుర్వారశ
త్రుక్షోణీశభయంకరుండు సుజనస్తోత్రుండు సర్వంసహా
రక్షాదక్షుఁడు విష్ణుమూర్తి పృథుఁ డుగ్రస్ఫారతేజంబుతో
సాక్షాదగ్నియుఁబోలె వేనునిభుజస్తంభారణిం బుట్టినన్. 137

ఆ. పుష్పవృష్టి గురిసె బోరన దేవదుం, దుభులు మ్రోసె జగము లభినుతించె
గరుడఖచరసిద్ధగంధర్వపన్నగ, పతులు సంతసములఁ బరఁగి రపుడు. 138

వ. ఇవ్విధంబున నుదయించి సంప్రాప్తయౌవనుండై వైన్యుండు మహనీయమహిమం దేజరిల్లుచుండె నంత. 139

తే. అతులకరవాలమును విల్లు నక్షయోగ్ర, బాణతూణీరయుగము నక్షీణవజ్ర

రించుచుండిరి. 133 ఊరుదేశంబు = తొడప్రోటు, మథియింపన్ = తరువ. 134 బూచి = వికృతమైన, ఖల్వటకంబును = తలబట్టయు, ఈరెలుంగు ...వాక్యములు = హీనస్వరముతో దైన్యమును దెలుపునట్టి తెలివిమాలిన మాటలు, బీఱ = పెద్దవైన, కుక్షి = కడుపు, తూలెడు = మీఁదికెగసిన = మిట్టలైన. 136 నృశంసాకారంబు = ప్రాణిహింసచేయువాని యాకృతివంటి యాకృతి, ఉపలక్షించి = చూచి. 137 అక్షీణ...నిధి = తఱుఁగనిప్రసిద్ధమైనపరాక్రమమునకు గనియైనవాఁడు, బాహా... భయంకరుండు = భుజగర్వముచేత అణంపరానిశత్రురాజులకు భయమును గలుగఁజేయువాఁడు, సుజనస్తోత్రుఁడు = మంచివారిచేత పొగడఁబడువాఁడు, సర్వంసహారక్షాదక్షుఁడు = భూమినిరక్షించుటకు చాలినవాఁడు, ఉగ్రస్ఫారతేజంబుతోన్ = భయంకరమై యతిశయించినతేజస్సుతో, భుజస్తంభారణిన్ = స్తంభమువంటిచేయియనెడుఅరణియందు. (అరణి = అగ్నికొఱకుతరువఁబడుమాను.) 139 వైన్యుఁడు = వేనునివలనజనించినవాఁడు, మహనీయ = పూజ్యమైన. 140 కరవాలము = కత్తి, అక్షయ...

కవచమును వచ్చె దేవలోకమునుండి, యవి మహాసాధనము లయ్యె నవ్విభునకు.

క. అపరిమితపాపకర్మము, లపగతమై యుంగసూనుఁ డగు వేనుఁడు ధ
ర్మపరాయణశీలుం డగు, సుపుత్త్రజననంబువలన సుగతికిఁ జనియెన్. 141

క. ఉదధులగంగాదిమహా, నదులందును మునులు మణికనకపాత్త్రములం
దుదకంబు దెచ్చి భద్రము, లొదవఁగఁ బుణ్యాభిషేక మొనరించి రొగిన్. 142

క. అట్టియెడ సకలసురలును, నెట్టనఁ గొలువంగ వచ్చి నీరజభవుఁ డా
జెట్టిని భూలోకమునకుఁ, బట్టము తగఁ గట్టి సార్వభౌమునిఁ జేసెన్. 143

క. హరిచక్ర మతనిదక్షిణ, కరమున విలసిల్లె నపుడు కమలజుఁడు చరా
చరభూతంబులు వినఁగా, నరుదారఁగఁ జక్రవర్తి యని కొనియాడెన్. 144

వ. ఇవ్విధంబునఁ బృథుచక్రవర్తి యత్యంతధర్మమూర్తియు మహదైశ్వర్యసమేతుం
డు ననవరతసేవాగతచరాచరభూతుండును నై రాజ్యంబు సేయు నపుడు. 145

క. జొన్నలు గలయడవుల మహి, దున్నక విత్తక ఫలించుఁ దోరపుమొదవుల్
చన్నవిసి పాలు పిదుకును, వన్నెగ నెలనెలకు మూఁడు వానలు గురియున్. 146

క. పృథుచక్రవర్తి యప్పుడు, పృథివీవలయమున సకలపీడలు పొలియఁగ
పృథుపైతామహయజ్ఞము, ప్రథితంబుగఁ జేసె సురలు ప్రస్తుతిసేయన్. 147

క. క్రతుహోమసూత్రసూత్యా, హుతులవలన శిశువు లిరువు రుదయించిరి య
ప్రతిమానవాక్సమంచిత, మతుల న్విలసిల్లి సూతమాగధు లనఁగన్. 148

ఉ. వారలసౌకుమార్యములు వారల సొంపులు వారిపెంపులున్
వారలవాగ్విలాసములు వారలకోమలకంఠనాదవి
స్తారము చూచి మెచ్చి మునిసంఘములందఱు మీర నీధరి
త్రీరమణుం బృథుం బృథుమతిన్ వినుతింపుఁడు నేటనుండియున్. 149

యుంగము = అక్షయములై భయంకరములైనబాణములుగల అమ్ములపొదులజంట, వజ్రకవచము=రవ్వలుచెక్కినలోహపుచొక్కాయి. 141 అపగతమై = తొలఁగి, సుగతికిన్ = సద్గతికి. 142 నెట్టనన్ = పూనికతో, జెట్టిని = శూరుని, సార్వభౌముని = చక్రవర్తిని. 145 అనవరత... భూతుండును = ఎడతెగకకొలువ వచ్చునట్టి చరములును అచరములునైన భూతములుకలవాఁడు. (చరములు = తిరుగునవి. అచరములు = ఉన్నచోటనుండికదలనివి.) 146 జొన్నలు = తేనెతెట్టెలు, చన్నవిసి = చన్నులనుండి తనంత నుబికి. 147 పొలియఁగన్ = నశింప, పృథుపైతామహయజ్ఞమున్ = పృథుపైతామహము అను యజ్ఞమును (పృథు = గొప్పది, పైతామహము = పితామహుఁడనఁబడిన బ్రహ్మసంబంధమైనది.) ప్రథితంబుగన్ = ప్రసిద్ధముగా. 148 సూత్యాహుతులవలనన్ = బిడ్డలుకలుగునట్టి మంత్రములుచెప్పి వేల్చునట్టి ఆహుతులవల్లనుండి, (ఆహుతి = ఒకసారి అగ్నిలో వేల్వఁబడు ద్రవ్యము.) అప్రతిమానవాక్సమంచితమతులన్ = సరిపోల్పరానిమాటలతోను ఒప్పిదమైనబుద్ధితోను. 149 సౌకుమార్యములు = సుకుమారత్వములు, సొంపులు = చక్కఁదనములు, పెంపులు = గొప్పతనములు, వాగ్విలాసములు = మాటలచమత్కృతులు, కోమలకంఠనాదవిస్తారము = మృదువైనకంఠధ్వనియొక్క అతిశయము, పృథుమతిన్ = గొప్పబుద్ధితో, నేటనుండియున్ = ఈ

క. అని సూతమాగధులకును, ఘనతరవాగ్విభవమహిమ గలిగింపఁగ వ
మ్మునులెల్లను విని ప్రమదం, బునఁ బొందఁగ వారు రాజుఁ బొగడిరి గరిమన్.
ఉ. ఆతతధర్మశీలుఁడు దయాపరతంత్రుఁడు సర్వలోకవి
ఖ్యాతయశుండు సాధుహితకారి మహీసురరక్షణక్రియా
కౌతుకుఁ డున్నతోన్నతవికాసితభాసితుఁ డంచు నాధరి
త్రీతలసార్వభౌము వినుతింతురు నిత్యము సూతమాగధుల్. 151
వ. ఇట్లు సూతమాగధస్తోత్రంబులకు మెచ్చి పృథుచక్రవర్తి స్తోత్రంబులకు సర్వంబు
లైనచరిత్రంబులం బ్రవర్తించుచుండె. 152
తే. ధరణిపులు నాటనుండియుఁ దమకుఁ గలిగి, నట్టికీర్తిప్రతాపాదు లహరహమును
సూతమాగధనిర్మలస్తోత్రవచన, రచనలను వినుచుండుదు రుచితగతుల. 153
తే. ఇట్లు పృథుచక్రవర్తి యనేకక్రతువు
లొనరఁ గావించి మించి యథోక్తభూరి
దక్షిణలు భూమిసురులకుఁ దనియ నిచ్చి
భూమి పాలించె సంపూర్ణకాముఁ డగుచు. 154
శా. క్షోణీమండలిలోపలం గలప్రజల్ క్షుత్తృట్ప్రపీడార్తులై
ప్రాణంబు ల్విలుపంగ నోపక శరీరంబు ల్విపం దూలఁగాఁ
ద్రాణ ల్దప్పి త్వగస్థిమాత్రు లగుచున్ దైన్యంబు నొందంగఁ బ్ర
క్షీణప్రాభవులై వెసం జనిరి దుఃఖభూతచేతస్కులై. 155
వ. ఇట్లరిగి పృథుచక్రవర్తిం బొడఁగాంచి యిట్లనిరి. 156
చ. నరవర యెల్లధర్మములు నష్టములయ్యెను దానఁజేసి లే
బరములు సర్వదేశములఁ బాటిలె దానను జేసి వర్షముల్
గురియక మానె దైవ మనుకూలము చాలనికీడు చెంది చె
చ్చెర బహుసస్య మోషధులు జీర్ణములై చెడిపోయె మేదినిన్. 157

దినము మొదలుకొని. 150 ఘనతరవాగ్విభవమహిమ = మిక్కిలి గౌరవమును (సూచించునట్టి) మాట లయొక్క వైభవాతిశయమును, గరిమన్ = గురుత్వముతో. 151 ఆతతధర్మశీలుఁడు = అధికధర్మము చేయుటయే స్వభావముగాఁగలవాఁడు, సర్వలోకవిఖ్యాతయశుఁడు = ఎల్లలోకములయందు ప్రసిద్ధమైనకీర్తిగలవాఁడు, సాధుహితకారి = యోగ్యులకు మేలుచేయువాఁడు, మహీసురరక్షణక్రియాకౌతుకుఁడు = బ్రాహ్మణులను రక్షించెడుపనియందు కుతూహలముగలవాఁడు, ఉన్నతోన్నతవికాసితభాసితుఁడు = గొప్పవారియందు గొప్పవాఁడై వెలయుటచేత ప్రకాశించువాఁడు. 153 ధరణిపులు = రాజులు, అహరహము = ప్రతిదినము, ఉచితగతుల్ = తగినరీతులతో. 155 క్షోణీమండలి = భూమండలము, క్షుత్తృట్ప్రపీడార్తులు = ఆఁకలిదప్పులచేత మిక్కిలి పీడింపఁబడినవారు, తూలగాన్ = బలహీనములు కాఁగా, త్రాణలు = సత్తువలు, త్వగస్థిమాత్రులు = తోలుఎముకలు మాత్రము కలవారు, ప్రక్షీణప్రాభవులు = క్షీణించిన ప్రభుత్వములుగలవారు, దుఃఖభూతచేతస్కులు = దుఃఖము నొందినమనస్సుకలవారు. 157 లేబరములు = దారిద్ర్యములు, పాటిలెన్ = కలిగెను, బహుసస్యము = అనేకవిధములైనపైరు, ఓషధులు = ఫలించుటతోడ నశించునట్టి అరఁటిమొదలైనవి, జీర్ణ

తే. అదినిమిత్తంబు సకలధాన్యములు లేక, పెద్దకాలంబు కఱవయ్యె పృథివియందుఁ
గందమూలఫలాశులై కానలందుఁ, గుందుచున్నారు మనుజులు కువలయేశ.
క. అన్నంబు ధాన్యమూలం, బన్నంబు సమస్తజనుల కాధారంబౌ
యన్నంబు లేక ప్రాణము, లెన్నం డెవ్వారికైన నేగతి నుండున్. 159
శా. అన్యాయము మాకుఁ జేయుమని త న్నర్థింప నుగ్రక్షుధా
పన్నానేకజనావనుం డగుచు భూపాలుండు కారుణ్యసం
పన్నంబైనమనంబుతోడ నుచితోపాయంబు వేఱొండు లే
కున్నన్ క్షత్త్రియధర్మ మూఁది పటుకోపోద్యుక్తుఁడై యుద్ధతిన్. 160
తే. సస్యనాశంబు గావించి జనులకెల్లఁ, గర్వ్వచేసినయామహీకాంతఁ బట్టి
సంహరించెద నని శరాసనముఁ బట్టి, దివ్యబాణంబు సంధింపఁ దివురుటయును.
క. ఆ రాజన్యునిచలమును, వీరత్వముఁ జూచి వెఱచి విశ్వంభర దా
గోరూపంబునఁ బఱచెను, సారసభవలోకమునకు సంభ్రమ మెసఁగన్. 162
మత్తకోకిల. ఎక్కువెట్టినవింట సాయక మేర్చుచుఁ వసుధావరుం
డక్కజంబుగ మార్వెటంక్రితు లాకసంబున నొక్కటఁ
బిక్కటిల్ల భయంకరాకృతిఁ బృథ్వి వెన్కొని యింక నీ
వెక్కడెక్కడఁ బోయిన న్వధియింతు నెవ్వరు గాచినన్. 163
ఉ. నావుడు భూమిపల్కు నరనాథునితో భయకంపితాంగియై
భూవరచంద్ర నీవు ననుఁ బూని వధింపఁగ నింతయేటికిఁ
స్త్రీవధపాపమూల మటు సేయఁగ నీ కగులాభ మేమి నే
జావఁగ నేవిధంబునఁ బ్రజాపరిపాలన మాచరించెదో. 164
వ. అనినం బృథుండు పృథివి కిట్లనియె. 165
క. విను నిన్ను దుష్టచారిణిఁ, దునిమిన మానవులు గరిమతో నుండుదు రీ
జనులం గాచినపుణ్యము, నినుఁ జంపినపాతకంబు నీఁగఁగ లేదే. 166
తే. నీవు లేకున్న నేమి నే దైవయోగ, బలము పెంపున భరియింతుఁ బ్రజలనెల్ల

ములు = సారహీనములు. 158 పెద్దకాలంబు = చిరకాలము, కందమూలఫలాశులు = దుంపలు వేళ్లు పండ్లు తినువారు, కానలందుఁ = అడవులయందు, కుందుచుఁ = దుఃఖించుచు, కువలయేశ = పుడమి ఱేఁడా. 160 ఉగ్రక్షుధాపన్నానేకజనావనుండు = భయంకరమైన (ఓర్వరాని) ఆఁకలిచేత ఆపద నొందినవారైన పెక్కండ్రు జనులనురక్షించువాఁడు, కారుణ్యసంపన్నంబు = దయకలిమికలది, ఊఁది = అవలంబించి, పటుకోపోద్యుక్తుఁడు = దృఢమైనకోపపుపూనిక కలవాఁడు. 161 మహీకాంతఁ = భూదేవిని, తివురుటయుఁ = ఉద్యుక్తుఁడు కాఁగానే. 162 విశ్వంభర = భూమి, సారసభవ లోకమునకుఁ = బ్రహ్మలోకమునకు, సంభ్రమము = తొట్రుపాటు, ఏర్చుచుఁ = జ్వలింపఁ జేయుచు. 163 మార్వి = అస్త్రాదు, పిక్కటిల్లఁ = నిండఁగా, వెన్కొని = వెంబడించి. 164 భయకంపితాంగి = భయముచేత వడఁకుచున్న దేహముగలది. 166 దుష్టచారిణిఁ = చెడ్డ నడవడిగలదానిని, ఈఁగఁగలేదే = పోఁగొట్టఁజాలదా. 168 జీర్ణంబులు = అడఁగినవి, వత్సంబు =

ననుచు గర్వించి పల్కిన యవనికాంత, వెఱచి యతనికి నెంతయు వినతి చేసి 167

వ. నీవు నిష్కారణంబుగ నన్ను వధియింప వలవదు ప్రజాసంరక్షణ కుపాయంబు చెప్పెద వినుము సమస్తసస్యంబులు మహౌషధులు నాయందు జీర్ణంబులై యున్నయవి యిప్పుడు గోరూపంబున నున్ననాకు వత్సంబు గలిగెనేని నీవలన దుగ్ధదోహనంబు సేయంబడఁ దదీయక్షీరప్లావనంబునం జేసి మహీమండలంబున నోషధులును బీజంబులు నుద్భవిల్లు నీప్రయత్నంబు చేయు మనిన నొడంబడి.

తే. తఱుచుగా నున్నకుత్కీలతతులవలన, మిఱ్ఱుపల్లంబు లైనట్టి మేదినీత
లంబు సకలంబును సమతలంబు సేయు, కున్నఁ గాదని తనలోన నూహ జేసి. 169

ఉ. చండతరప్రతాపగుణశాలి పృథుం డురుబాహుదండకో
దండముల న్మహీధ్రములు ధన్వములన్ బడమీటి ధారుణీ
మండలదంతురావళులు మాన్పి సమస్థలిగా నొనర్చె నా
ఖండలుఁ డాదిగా సురనికాయము నివ్వెఱగంది చూడఁగన్. 170

ఉ. ఆమనుజేశ్వరుండు మహీయందు సమస్థలు లైనకావులన్
గ్రామములం బురంబులను ఖర్వటకంబుల రాజధానులన్
సీమలు వేఱువేఱ విభజించి ఫలాశను లైనమానవ
స్తోమము నన్నపానపరితుష్టులఁ జేయఁ దలంచి పెంపుతోన్. 171

క. సుకర మగువ్రీహిధాన్య, ప్రకరాఖిలకాలఫలితభవ్యనదీమా
తృకదేవమాతృకాదులు, సకలావనియందుఁ గలుగ సంపాదించెన్. 172

వ. మఱియు మనుష్యులకుం దగినజీవనోపకరణంబులు సర్వసంపన్నంబులు గా సమ
కూర్చి. 173

క. పాయక భూధేనువునకు, స్వాయంభువుఁ గ్రేపు గాఁగ సమకట్టి మహీ
నాయకుఁడు పిదికె దుగ్ధ, ప్రాయంబై జగములెల్లఁ బరిపూర్ణముగన్. 174

దూడ, దుగ్ధదోహనంబు = పాలుపిదుకుట, ప్లావనంబునంజేసి = తడియుటచేత, ఒడంబడి = ఒప్పుకొని. 169 కుత్కీలతతులవలనన్ = పర్వతసమూహముల వలన, ఊహచేసి = ఊహించి. 170 చండతర ... శాలి = మిక్కిలి తీక్ష్ణమైనప్రతాపగుణముచేత ఒప్పినవాఁడు, మహీధ్రములు = కొండలు, ధన్వములన్ = మరుభూములయందు - నీళ్లు లేనిభూములయందు, మీటి = ఎగఁజిమ్మి, దంతురావళులు = మిట్టలసముదాయములను, సమస్థలిగాన్ = చదరపునేలగా, ఆఖండలుఁడు = ఇంద్రుఁడు, నికాయము = గుంపు, నివ్వెఱఁగంది = అత్యాశ్చర్యమునుపొంది. 171 కావులన్ = ప్రదేశములయందు, ఖర్వటకంబులన్ = బోయపల్లెలను, రాజధానులన్ = రాజునివసించు పట్టణములను, సీమలు = ఎల్లలు, విభజించి = విభాగించి, ఫలాశనులు = పండ్లుఆహారముగా చేసికొనువారు, పరితుష్టులన్ = మిక్కిలితృప్తి పొందినవారినిగా, పెంపుతోన్ = గౌరవముతో. 172 వ్రీహి... ఆదులు = వరిధాన్యపుతెగలయొక్క యెల్లకాలములపంటలచేత మేలైన యేటినీళ్ల పాఱుదలకలవియుం నైనపొలములు మొదలగునవి. 173 జీవనోపకరణములు = బ్రదుకుఁదెరువు కొఱముట్లు, సర్వసంపన్నంబులుగాన్ = కొఱఁతలేకుండునట్లుగా. 174 క్రేపు = దూడ, సమకట్టి = ఏర్పఱచి, దుగ్ధప్రా

శా. ఆదుగ్ధంబులచేత భూమివలయం బాప్లావమై సస్యముల్
ప్రాదుర్భూతము నొందె మానవులకుం బాటిల్లె సౌఖ్యంబు నా
నాదేశంబులయందుఁ గల్గె ధనధాన్యంబు ల్సమగ్రంబుగా
మోదం బారఁగఁ గోరినట్లు పిదుకన్ మువ్వేళలన్ ధేనువున్. 175

క. తోరముగ వత్సదోగ్ధృ, క్షీరంబులు దేవదైత్యకిన్నరగంధ
ర్వోరగనరమృగముల కా, యారూపము లైనయట్టియశనము లయ్యెన్. 176

వ. ఇవ్విధంబున దేవతిర్యఙ్మనుష్యాదినానాలోకంబులకును వృక్షలతాపర్వతనికరంబులకుం దగినయాహారంబులు గల్పించి నిర్వక్రపరాక్రమంబున సకలప్రజానురంజనంబుగా ననేకకాలంబు రాజ్యంబు సేయుచుఁ దనపేర భూమికి పృథివి యనునామంబు గల్పించె నని చెప్పి మఱియును. 177

ఉ. ఈపృథుచక్రవర్తికథ యెవ్వరు విన్నను వారి కెన్నఁడుం
బాపము లేదు తేజమును భవ్యసుఖంబును నిత్యరాజ్యల
క్ష్మీపరిపాలనస్థితియుఁ గీర్తియుఁ జేకుఱు నిత్యకృత్యముల్
శ్రీపతి యశ్వమేధ మొనరించినపుణ్యము నిచ్చుఁ బెంపుతోన్. 178

వ. అట్టిపృథుచక్రవర్తికి నంతర్ధియు వార్ధియు నన నిరువురు పుట్టి రందు నంతర్ధికి శిఖండి యనుదానికి హవిర్ధానుండు పుట్టె వానికి నాగ్నేయి యైనధిషణ యనుదానికి నొక్కతనయుండు పుట్టె వాఁడు కుశలుండై యజ్ఞకాలంబునం గుశనిచయంబుఁ బ్రాచీనాగ్రంబుగా నొనరించుటం జేసి ప్రాచీనబర్హి యనం బరఁగె నట్టిప్రాచీనబర్హికి సముద్రపుత్రి యైనసౌవర్ణ యనుదానికి ధనుర్వేదపారగు లగు ప్రచేతసులు పదుండ్రు పుట్టిరి వారు పృథగ్భేదంబులు లేనిధర్మంబులం బ్రవర్తిల్లుచు దశసహస్రవర్షంబులు సముద్రమధ్యంబునం దపంబు చేసి రనిన మైత్రేయుం డిట్లనియె. 179

ప్రచేతసులు తపస్సు చేసి శ్రీహరివలన వరంబులు వడయుట.

తే. ఆప్రచేతసు లబ్ధిలో నధికతపము, దశసహస్రవర్షంబులు దమకుఁ జేయఁ
గారణం బేమి నాకు నీకథ వినంగ, వలయు ననుటయు నిట్లనిపలికె నతఁడు. 180

క. ప్రాచీనబర్హి పటుధర్మాచరణసమగ్రవైభవాతిశయములన్
ప్రాచీనబర్హి కైవడి, నేచి మహీరాజ్య మెల్ల నేలె గరిమతోన్. 181

యంబు = కొంచెమెచ్చుతక్కువగా పాలవంటిది. 175 ఆప్లావము = అంతటఁ దడుపఁబడినది, ప్రాదుర్భూతము నొందెన్ = పుట్టెను, పాటిల్లెన్ = కలిగెను, సమగ్రంబుగాన్ = పూర్తిగా, ముప్వేళలన్ = మూఁడువేళలయందును. 176 వత్సదోగ్ధృక్షీరములు = దూడయుం పిదుకువాఁడును పాలును. 177 నిర్వక్రపరాక్రమంబునన్ = మొక్కపోని పరాక్రమముతో, ప్రజానురంజనంబుగాన్ = ప్రజలకు ఉల్లాసము కలుగునట్టివిధముగా. 178 భవ్యసుఖంబును = మేలైనసౌఖ్యమును, చేకుఱున్ = సిద్ధించును. 179 ఆగ్నేయి = అగ్నివలనఁ బుట్టినది, పృథగ్భేదంబులు = వేఱువేఱుగా నుండుటలు, ధర్మంబులన్ = నడవడులతో. 181 ప్రాచీనబర్హి కైవడిన్ = ఇంద్రునివలె, ఏచి =

క. సతతంబును దనయాజ్ఞకు, మితిదాఁటక భక్తియుక్తి మెలఁగుచు వినయా
న్వితు లగుసుతులకు లోక, స్తుతచరితులకును బ్రచేతసుల కిట్లనియెన్. 183
తే. వేఱు లేనిధర్మంబుల విస్తరిల్లు, మీకుఁ బరయంగ రానిదేమియును లేదు
కాన నాయాజ్ఞఁ బూని యుగ్రంపుఁ దపము, సలిపి పంకజనాభుఁ బ్రసన్నుఁ జేసి.
తే. భావికాలంబునకుఁ బ్రజాపతివిలాస, ములు వహించి చరాచరభూతసృష్టి
నర్థిఁ గావింపుఁ డనుటయు నట్ల కాక, యని యొకంబడి రందఱు నధికభక్తి. 184
క. జనకునినియోగమున వా, రానరఁ బ్రజార్థంబు సాగరోదకమధ్యం
బునఁ బదివేలేండ్లు దపం, బొనరించిరి విష్ణుఁ గూర్చి యున్నతభక్తిన్. 185
వ. ఇవ్విధంబున ఘోరతపంబు సేయుచున్న వారలకుఁ బ్రసన్నుఁడై వెన్నుఁడు. 186
శా. ఆదిత్యప్రతివీరవాహనముతో నత్యుజ్జ్వలప్రావృడం
భోదప్రాయశరీరవైభవముతో భూరిప్రభాజాలసం
పాదోదంచితశంఖచక్రములతోఁ బ్రస్ఫీతపీతాంబరుం
డై దామోదరుఁ డేగుదెంచెను బ్రమోదాయత్తచిత్తంబునన్. 187
తే ఇట్లు ప్రత్యక్షమై జగదీశ్వరుండు, వారిఁ గనుఁగొని మీ రెల్లఁ గోరినట్టి
వరము లెల్లను గృపసేయువాఁడ నగుదు, ననిన నభివాదనముచేసి యధిపసుతులు.
ఉ. ఓకమలామనోరమణ యోజగదేకపవిత్ర యోశుభా
లోకన యోపయోజదళలోచన యోమహనీయకౌస్తుభ
స్వీకృతవక్ష యోసుగుణశేఖర యోకరుణాపయోనిధీ
మాకుఁ బ్రజాపతిత్వములు మన్ననతోడ ననుగ్రహింపవే. 189
వ. అనిన నద్దేవుండు వారుకోరినట్ల భవదీయపుత్త్రుండు దక్షనామంబునం బ్రజాపతి
యగునని వరంబిచ్చి యంతర్ధానంబునుం బొందెఁ బ్రచేతసులును సముద్రంబు
వెడలి వచ్చి. 190

అతిశయించి. 183 మితిదాఁటక = మేరమీఱక, వినయాన్వితులు = అడఁకువతోఁ గూడుకొన్నవారు. 184 భావికాలంబునకున్ = భవిష్యత్కాలమునకు - రాఁగల కాలమునకు. 185 నియోగమునన్ = నియమనముచేత. 186 వెన్నుండు = విష్ణువు. 187 ఆదిత్యప్రతివీరవాహనముతోన్ = గరుత్మంతునితో (గరుత్మంతుఁడు అమృతముకొఱకు దేవతలతో ఎదిరించినవాఁడు కాఁబట్టి ఆదిత్యప్రతివీరుఁడని ప్రయోగింపఁబడెను), అత్యుజ్జ్వల... వైభవముతోన్ = మిక్కిలి వెలుఁగుచున్న వానకాలమునందలి మేఘమువంటి దేహకాంతిసంపత్తితో, భూరి...చక్రములతోన్ = మిక్కుటమైన కాంతిసముదాయమును కలిగించుటచేత ఒప్పినదైన శంఖచక్రములతో, ప్రస్ఫీతపీతాంబరుండు = ఆధిక్యమును దెలుపునట్టి పచ్చపట్టుతాపితాను ధరించినవాఁడు. 188 అభివాదనముచేసి = కులగోత్రనామములను చెప్పినమస్కరించి. 189 కమలామనోరమణ=లక్ష్మీదేవికి ప్రియుఁడా, శుభాలోకన=మేలుకలిగించెడు చూపుగలవాఁడా, పయోజదళలోచన=తామరరేకులవంటి కన్నులుగలవాఁడా, మహనీయ=మహాత్ముఁడా, కౌస్తుభస్వీకృతవక్ష=కౌస్తుభమను మణిని తాల్చిన ఱొమ్ముగలవాఁడా, కరు

క. వారాశిజలములోపల, నారీతిం దపము దశసహస్రాబ్దంబుల్
వారలు సేయ నరాజక, మై రాష్ట్రములందు నెల్ల నడవులు పెరిగెన్. 191
క. ఋక్షకిరిహరిణగజహ, ర్యక్షులలాయాదిమృగభయంకర మగుచున్
వృక్షంబులట్లు పెరిగి ప్ర, జాక్షయ మొనరించు టెఱిఁగి జనపతితనయుల్. 192
వ. నిజతపోమహత్త్వంబులం జేసి ఝంఝానిలంబు గల్పించి మహీరుహంబు లున్మూలంబుగాఁ జేసి యాత్మీయకోపానలంబున భస్మీభూతంబు సేయుచున్నసమయంబున. 193
క. మానుగఁ గించిచ్ఛేషము, లైనమహీరుహములందు నతులితకరుణా
నూనమతితోడ నాసిత, భానుఁడు చనుదెంచి వృక్షపతి దా నగుటన్. 194
క. చటులక్రోధపరీత, స్ఫుటమానసులై వెలుంగుభూపతిసుతులం
బటుగతి శాంతులఁగాఁ జే, యుటకై మఱియొండువెరవు లోదవక యున్నన్.
సీ. ముఖమనుశశిబింబమునకుఁ గస్తూరికాతిలకకళంకంబు చెలువుమెఱయ
ధమ్మిల్ల మనుగాఢతమసంబులోఁ బుష్పచయతారకావళి సౌరుమీఱఁ
గనుచూపులను మన్మథునిమోహనాస్త్రంబులందుఁ గాటుకమచ్చు సందడింప
శృంగార మనుసుధాసింధుమధ్యంబున వళితరంగశ్రేణి వన్నెకెక్క
తే. ఘనకుచములను కిన్నెరకాయలకును, బట్టుపయ్యెద గవుసెన బాగుసూప
సకలసౌభాగ్యలక్షణచారుమహిమ, నుల్లసిల్లెడుకన్యక నొర్తుఁ దెచ్చి. 196
క. మానవపతినందనులకుఁ, గానుకగా నిచ్చి వారిఘనకోపంబుల్
మానిచి వినయవిధేయుం, డై నలినవిరోధి వారి కనియెం బ్రీతిన్. 197
ఆ. మీరు లేనినాఁడు మేదినీజనులకు, బాధ చేసినట్టి పాదపముల
నింతయాజ్ఞవెట్టు టెంతయు నర్హమె, యైనదీర్ఘకోప మనుచితంబు. 198

తాపరోషాగ్ని=దయాసముద్రుఁడా. 191 వారాశి=సముద్రము, దశసహస్రాబ్దంబులు=పదివేలసంవత్సరములు. 192 ఋక్ష..భయంకరము = ఎలుఁగుగొడ్డు అడవిపందులు జింకలు ఏనుఁగులు సింహములు శారదున్నపోతులు మొదలుగాఁ గలమృగములచేతభీతినికలుఁగఁజేయునది. 193 ఝంఝానిలంబున్ = వానగాలిని, ఉన్మూలంబులు = పెల్లగిల్లినవి, ఆత్మీయ = తమదైన. 194 మానుగన్ = చక్కఁగా, కించిచ్ఛేషములు = కొంచెముమిగిలినవి, అతులిత...తోడన్ = సరిపోల్పరానిదయచేత తక్కువగాని బుద్ధితో - మిక్కిలిదయగలవాఁడై, సితభానుఁడు = చంద్రుఁడు. 195 చటుల...మానసులు = అధికకోపముచేత ఆక్రమింపఁబడుటచే ప్రకటిల్లుచున్న మనస్సులుకలవారు, ఒండువెరవులు = ఇతరమైన యుపాయములు. 196 శశిబింబమునకున్ = చంద్రబింబమునకు, కళంకము = చిహ్నము, ధమ్మిల్లము = కీలుగంటు, గాఢతమసంబులోన్=దట్టపుఁజీఁకటిలో, పుష్పచయతారకావళి = పూసరమనెడు నక్షత్రపఙ్క్తి, సౌరు = అందము, మచ్చు = చొక్కుమందు, సందడింపన్=అతిశయింపఁగా, సుధాసింధుమధ్యంబునన్ = సముద్రమునడుమ, వళితరంగశ్రేణి=కడుపుమీఁద ముడుతలనెడుఅలలవరుస. 197 నలినవిరోధి = చంద్రుఁడు. 198 లేనినాఁడు = లేకుండునట్టికాలమున, పాదపములన్=వృక్షములను, ఆజ్ఞవెట్టుట = శిక్షించుట, ఎంతయునర్హమె =

తే. కానఁ దరువులు మీరు సఖ్యంబు సేయ
వలయు నీకన్య బహుపుణ్యవతి మహీరు
హముల కుదయించె మారిష యంద్రు నాసు
ధామయూఖములను ప్రవర్ధనము నొందె. 199

క. ఈకన్యను మీరందఱుఁ, జేకొని పాణిగ్రహణము సేయుండీ నా
ళీకనిభాయతనేత్రకు, మీకును జన్మించు సుతుఁ డమేయబలుండై. 200

వ. వాఁడు యుష్మదస్మత్తేజోభాగంబులఁ గైకొని దక్షనామంబునం బ్రజాపతి యగు
నతనివలనఁ బ్రజాసమృద్ధి యగు ననిన నొడంబడి ప్రచేతసులు చంద్రున కిట్లనిరి.

ఆ. ఈలతాంగిజన్మ మెవ్విధం బవనిరు, హంబులందు నెట్టు లవతరించె
నీసుధామయూఖనివహంబుతో నెట్లు, వృద్ధిఁ బొందెఁ జెప్పవే మహాత్మ. 202

మారిషవృత్తాంతము చంద్రుండు ప్రచేతసులకుఁ జెప్పుట.

వ. అనినం జంద్రుం డిట్లనుఁ దొల్లి కంధుం డనుమునీంద్రుండు గోమతీతీరంబున ఘోర
తపంబు సేయుచున్న నతనితపోమహాత్త్వంబునకు సంక్షోభించి దేవేంద్రుండు ప్ర
మ్లోచన యను నప్సరసం బిలిచి బహుమానపురస్సరంబుగా నిట్లనియె. 203

ఆ. కాంత నీవు వోయి కంధమునీంద్రుని, మదనరాగతంత్రమగ్నుఁ జేసి
వానితపము చెఱిచి వలసినయప్పుడ, రమ్ము పొమ్ము చెలుల నెమ్మిఁ గూడి. 204

వ. అని నియమించి పంచిన 205

సీ. పడఁతిబింకపుగుబ్బపాలిండ్లు కంతునిగిరిదుర్గములతోడఁ గ్రీడసేయఁ
గమలాక్షినిడువాలుకన్నులు కుసుమాస్త్రక్రొవ్వాఁడితూపులఁ గొఱఁతపఱుప
నలివేణినూగారుసొరు శంబరవైరినిడువాలువాలుతో నెయ్యమాడఁ
జిగురాకుబోఁడిభ్రూయుగ మంగజాతునిచెఱకుసింగిణివింటి కొఱపుగఱప

మిక్కిలియుక్తమే. 199 సుధామయూఖములన్ = అమృతకిరణములచేత, ప్రవర్ధనము=వృద్ధిని.
200 పాణిగ్రహణము సేయుఁడు = పెండ్లియాడుఁడు, నాళీకనిభాయతనేత్రకున్ = తామర
(రేకుల) వలె విశాలములైన కన్నులుగలదానికిని, అమేయబలుఁడు = మేరమీఱినబలముగలవాఁడు.
201 యుష్మదస్మత్తేజోభాగంబులన్=మీయొక్కయు నాయొక్కయు తేజస్సునందలి యంశములను.
202 లతాంగి=తీఁగవంటిదేహము గలది-ఆఁడుది. 203 సంక్షోభించి=కలఁతనొంది. 204 మదనరాగ
తంత్రమగ్నున్ = కామాసక్తమైన క్రియయందు మునిఁగినవానిఁగా - మిక్కిలి కామాసక్తినొందిన
వానిఁగాననుట. 206 బింకపుగుబ్బపాలిండ్లు=బిగువైనగుబ్బలవంటి స్తనములు, కంతునిగిరి దుర్గముల
తోడన్=మన్మథునియొక్క పర్వతదుర్గములతో, (దుర్గము=ఇతరులకు చొరనశక్యమైనకోట,) నిడు
వాలు=మిక్కిలిదీర్ఘములైన మిక్కిలి విశాలమైనఅనుట, క్రొవ్వాఁడి=క్రొత్తగా చేయఁబడిన వాఁడిమిగల,
సొరు=అందము, శంబరవైరి=మన్మథునియొక్క, నిడువాలువాలుతోన్=మిక్కిలినిడుపైన కత్తితో-
నెయ్యమాడన్ = చెలిమిసేయఁగా, భ్రూయుగము = కనుబొమలజంట, అంగజాతుని = మన్మథు
నియొక్క, సింగిణివింటికిన్ = శృంగధనుస్సునకు, ఒఱపు = నాగరికతను, జఘనయుగము = పిఱుఁ
దులజంట, (ఇచ్చట రథచక్రములతోడ పోల్చియుండుటచేత జఘనశబ్దమునకుఁ గళ్లపొడికట్టు అను

తే. సరసిజాయతలోచనజఘనయుగము, మరునిరథచక్రములతోడ మాఱుమలయ
మేఘమండలిలోనుండి మెఱుగు కడఁగి, వెడలివచ్చినదై వడిఁ బుడమికి డిగి. 206

క. వనజాక్షి గాంచె నప్పుడ, త్యనుపమతేజఃప్రభాసితాంబుజబంధున్
జనవినుతసత్యసంధుని, ననవరతానూనచిత్సుధాంధున్ గంధున్. 207

మ. అతులధ్యానపరాయణత్వమున బ్రహ్మానందుఁడై యున్న యా
క్షితిదేవోత్తముఁ జేరఁగా వెలిచి యా శీతాంశుబింబాస్యయు
న్నతపీనస్తనభారనమ్ర యగుచు న్వర్తించె నాళీజనా
న్వితయై తద్వనవాటికాచయములన్ లీలావినోదంబులన్. 208

క. ఆకాంత చెలులతో బి, బ్బోకవినోదములవలనఁ బుష్పాపచయా
నేకానోకహవనకే, ళీకౌతుకవృత్తి మదిఁ దలిర్పఁగ నుండెన్. 209

వ. అప్పుడు. 210

మ. మలయక్ష్మాధరకూటదంతురశిలామార్గంబులన్ డస్సి త
ద్విలసన్నిర్ఝరవారిదీర్ఘికలలో విశ్రాంతిఁ గావించి పు
ష్పలతామంజులకుంజపుంజముల నిచ్ఛావృత్తి వర్తించుచున్
బొలసెన్ దక్షిణవాతపోతములు సంపూర్ణప్రమోదంబునన్. 211

వ. ఇట్లు మనోహరం బైనసమయంబున. 212

సీ. తనశరీరము కమ్మతావిమూర్కొనునట్లుగా వినోదమునఁ బైగాలిఁ బొలయుఁ
దనమోహనాకృతిఁ గనుఁగొనునట్లుగా ముందరబిబ్బోకముగ నటించుఁ

అర్థమును మాని పిఱుఁదులు అని గ్రాహ్యము.) మాఱుమలయన్ = ప్రతిఘటింపఁగా. 207 అనుప మ...అంబుజబంధున్ = ఈడులేని తేజస్సుచేత వెలుఁగుచున్న సూర్యుఁడైనవానిని, అనవరత...సుధాంధున్ = ఎడతెగక తక్కువకాని జ్ఞానామృతమును పానముచేయువానిని. 208 అతులధ్యానపరాయణత్వమునన్ = సాటిలేని ధ్యానమునందు ఆసక్తికలవానితనముచేత, బ్రహ్మానందుఁడై = బ్రహ్మానందము కలవాఁడై, క్షితిదేవోత్తమున్ = బ్రాహ్మణశ్రేష్ఠుని, శీతాంశుబింబాస్య = చంద్రబింబమువంటి ముఖముగలది, ఉన్నత...నమ్ర = నిక్కినవియు బలిసినవియు నైన స్తనములవలని బరువుచేత వంగినది, వర్తించెన్ = ఉండెను, ఆళీజనాన్విత = చెలికత్తెలతో కూడుకొన్నది, తద్వనవాటికానిచయములన్ = ఆవనపఙ్క్తుల సమూహములందు. 209 బిబ్బోకము = స్త్రీవిలాసచేష్టావిశేషము, పుష్పా...వృత్తిన్ = పువ్వులుకోయుచు పెక్కువృక్షములు గలవనములో విహరించుటయందలి వేడుక గలిగిన వ్యాపారము. 211 మలయ...మార్గంబులన్ = మలయపర్వతపు శిఖరములయందలి మిట్టపల్లములైన త్రోవదారులయందు, తద్విలస...దీర్ఘికలలోన్ = ఆగంధపుకొండయందలి యొప్పిదములైన సెలయేటినీళ్లచే నిండినదబావులలో, విశ్రాంతిఁ గావించి = బడలికదీర్చుకొని, పుష్ప...పుంజములన్ = పూఁదీఁగెలచేత మనోజ్ఞములైన పొదరిండ్లగుబురులందు, ఇచ్ఛావృత్తిన్ = ఇచ్చవచ్చిన వ్యాపారముతో, వర్తించుచున్ = మెలఁగుచు, పొలసెన్ = ప్రసరించెను, దక్షిణవాతపోతములు = దక్షిణదిశనుండి వచ్చునట్టి పిల్లవాయువులు - చల్లగాలియనుట. 213 కమ్మతావి = ఇంపైనసువాసన, పొలయున్ = వ్యాపించును - మెలఁగుననుట, మోహనాకృతి = మోహమును కలిగించునట్టి

దనకంఠరవములు వినవచ్చునట్లుగాఁ బరివాదినులు ముట్టి పాడుచుండఁ
దనమోవిరుచికిఁ జైకొని వచ్చునట్లుగాఁ దియ్యనిఫలములు దెచ్చియిచ్చుఁ
తే. దనకరాలింగనమునకుఁ దగులునట్లు, గా శరీరంబుమోవంగఁ గదిసి మ్రొక్కు-
నిత్తెఱంగున నమ్మునిచిత్తవృత్తిఁ, గలఁచిమదనాతురునిఁజేసె కమలనయన 213
వ. ఇవ్విధంబున మదనాతురుండై యమ్మునివరుండు. 214
తే. పొలఁతికెమ్మోవి చవిచూచి పొదలుగుబ్బ
గబ్బిపాలిండ్లు గదియంగఁ గౌఁగిలించి
సురతసుఖములఁ దనివోవఁ జొక్కకున్నఁ
గాని పుష్పాస్త్రుచే బ్రతుకంగఁజాల. 215
వ. అని యయ్యింతికిఁ దనయభిప్రాయం బెఱింగించి యిట్లనియె. 216
తే. తరుణి నీచేత మదనతంత్రంబు లెఱుఁగఁ
గోరి యున్నాఁడ నాయాస కొంచెపడక
యుండ సురతసుఖాంభోధి నోలలార్చి
యింపు సొంపార నన్ను మన్నింపవలయు. 217
వ. అనుటయు నయ్యింతి యమ్ముని కాంతు నంతరంగంబునఁ గంతుకుంతంబులు నాటు
టెఱింగి యిట్లనియె. 218
తే. మీకు నామీఁద మిక్కిలి మేలు గలిగె,నేని దేవర యూడిగం బిచ్చవచ్చి
నట్లు గావింపకుండ నే నంతకుమతి,నయ్య మీచిత్త మెట్లుండె నట్ల నడతు.219
క. అని యొడఁబడుటయు నమ్ముని, యనురాగము చెంగలింప నంబురుహానిభా
ననతోడిసురతసుఖమున, ననువై పెక్కేఁడులు నటనంబులు చేసెన్: 220
వ. ఇవ్విధంబున నయ్యిందువదనతోడికందర్పరతిక్రీడానందంబులం జెంది మందర
గిరికందరంబున నూఱుసంవత్సరంబులు వినోదించుచున్నంత నొక్కనాఁడు. 221
క. చొక్కపుమరుమంత్రంబులఁ, జొక్కించి వినోదకేళిఁ జూపుచుఁ గళలం

రూపమును, బిబ్బోకముగన్ = బిబ్బోకమనువిలాసచేష్టతో, నటించుచున్ = మెలఁగుచు, పరివా
దినులు = ఏడుతంతులవీణెలు, రుచికిన్ = చవికి, మోవంగన్ = తాఁకునట్లు, కలఁచి = కలఁత
నొందించి. 215 కెమ్మోవి = ఎఱ్ఱనిఅధరము, పొదలు = వర్ధిల్లు, తనివోవన్ = తృప్తికలుగున
ట్లుగా, చొక్కక = పరవశత్వము నొందక, పుష్పాస్త్రుచేన్ = మన్మథునిచేత. 217 ఓలార్చి =
ఈఁదునట్లుగాఁజేసి, సొంపారన్ = సంతోషమతిశయించునట్లుగా. 218 అంతరంగంబునన్ =
మనసునందు, కంతుకుంతంబులు = మన్మథునియీఁటెలు. 219 మేలు = మంచి - ఆపేక్షయనుట,
దేవరయూడిగంబు = దేవరవారియొక్కసేవ, కుమతినయ్య = కొంచెపు బుద్ధిగలదాననా - బుద్ధి
హీనురాలనా. 220 చెంగలింపన్ = అతిశయింపఁగా, ననువై = అనురాగము గలిగి, నటనంబు
లుచేసెన్ = నటించెను. 221 కందర్పరతిక్రీడానందంబులన్ = కామాసక్తితోడి కేళివలనిసం
తోషములను, కందరంబునన్ = గుహయందు. 222 చొక్కపు = నిర్దుష్టములైన, చొక్కించి =

పెక్కుఁగ నధరం బిచ్చుచు, నక్కమలదళాక్షి పలికె నమ్మునితోడన్. 222
క. మునినాథ యేను నిరతము, ననిమిషపతి కొలువులంజియను సురపురికిన్
జనియెద నెన్నాళ్లైనను, నినుఁ గూడి రమింపఁ జెల్లునే నాకనినన్. 223
ఆ. ఇపుడు నీవు వచ్చి యించుకపడవులే, దిట్టి సురతసుఖము లెల్ల విడిచి
పోవఁ జూచెదేనిః బుష్పాయుధునిచేత, భంగపడుదుఁ గాని బ్రతుకనోప. 224
ఆ. అనిన నమ్మృగాక్షి యతనికామాతుర,భావ మెఱిఁగి యొండుపలుక వెఱచి
వేడ్క నతనిఁ గూడి వెండియు నూతేడు,లర్థి సురతసుఖము లనుభవించి. 225
క. ఒకనాఁ డమ్ముని తనతో, మకరధ్వజకేళి దేలి మమకారమునన్
వికసిల్లుచున్నఁ గరములు, ముకుళించి ప్రియంబుతోడ ముద్దియ పల్కెన్ 226
ఆ. ఎంతకాలమైన నీరీతి మీతోడఁ,గలసి మదనకేళి సలుప నాకుఁ
దగదు లంజెఁగాని యోగి నీకు భార్యఁగా, నది యెఱిఁగి నన్ను ననుపవలదె.
క. అనుటయు నమ్ముని యిట్లను, వనజాయతనేత్ర నీవు వచ్చి ముహూర్తం
బును లేదు పోవఁ దమకిం,చిన నేమని నీకుఁ బ్రియము చెప్పుదు గరిమన్. 228
ఉ. ఇప్పుడు నామనోరథములెల్ల వితాకులవిత్తుచేసి యీ
తప్పులు వెట్టెదేమిటికిఁ దక్కుఁ దలంచెద వెన్ని చెప్పినం
జెప్పుము కమ్మక్రొవ్విరులసెజ్జపయి న్నినుఁ గూడి యుండలే
నప్పుడె మంటమారికుసుమాస్త్రుఁడు నన్ బ్రదుకంగనిచ్చునే. 229
తే. అనిన నొండాడ వెఱచి యయ్యలరుబోఁడి,వలపు లేపార నిన్నూఱువత్సరములు
వెండియును పంచశరుకేళి విస్తరిల్లు,చుండి యమ్మునిఁ గనుఁగొని యొక్కనాఁడు.
ఆ. కమలనయన మౌనిఁ గనుఁగొని యప్సరః, కాంత నగుట నమరకాంతపురికి
నాకుఁ బోవవలయు నానతి యిమ్మన్న, నతఁడు మదనభూత మావహించి. 231
క. మగువఁ బ్రియోక్తులు పలుకుచు, బిగియంగాఁ గౌఁగిలించి బింబాధర మిం
పుగ నానుచు సిగ్గెలుఁగని, తగులున నిట్లనియె మిగులఁ దమకం బొదవన్. 232
ఉ. మొల్లసుగంధి నామనసు మోహము నాఁటిపెట్టి నీవు న
న్నొల్లక వీడనాడెద వయో తగవా మగవారిచిత్తముల్
ఝల్లసిలంగఁ జేయఁ బొరపొచ్చెములాడఁగ నాఁడువారికే
చెల్లును జెల్లఁబో వ్రతముచెడ్డ సుఖంబును దక్కదయ్యెఁగా. 233

పరవశతనొందించి. 223 నిరతము = ఎల్లప్పుడు, అనిమిషపతికొలువులంజియను = ఇంద్రునిసభ యందుండు భోగముదానను. 226 మకరధ్వజకేళిన్ = మన్మథక్రీడయందు, తేలి = విహరించి, మమకారమునన్ = మమత్వముచేత. 228 తమకించినన్ = తమకపడినను. 229 మనోరథములు = కోరికలు, వితాకులవిత్తు = నిశ్చేష్టతలకు బీజము - వ్యర్థము, తక్కన్ = మోసపుచ్చుటకు, క్రొవ్విరులసెజ్జ = క్రొత్తపూలపాన్పు, మంటమారి = మండిపడునట్టి స్వభావముగలవాఁడు. 231 అమరకాంతపురికిన్ = ఇంద్రుని పట్టణమునకు, మదనభూతము = మన్మథుఁడనెడుదయ్యము, ఆవహించి = సోఁకి. 232 తగులునన్ = ఆసక్తిచేత. 233 మొల్లసుగంధి = మొల్లపూవులపరిమళమువంటి

వ. అని యివ్విధంబున నమ్మునివరుండు. 234

చ. అది యొడఁబాటులేక తను నాడుచునున్నఁ గడుం గలంగి య
మ్మదవతి శాపభీతి మఱుమాటలు వల్కక తాపసోత్తముం
మదనకళావిలాసరసమగ్నునిఁ జేయుచుఁ దొంటికంటె నిం
పొదవఁగఁ బెక్కుకాల ముపయోగము చేసె రతిప్రసంగముల్. 235

వ. అంత నొక్కనాఁ డపరసంధ్యాసమయంబున నమ్మునీంద్రుండు పర్ణశాలవెడలి
నదీతీరంబున కరుగ నవలోకించి యెందుఁబోయెద వని యడిగిన ప్రమ్లోచికిఁ
గంధరుం డిట్లనియె. 236

శా. సాయంకాలము వచ్చె నిప్పు డిదిగో సంధ్యాద్యనుష్ఠానముల్
సేయం బోయెద బ్రాహ్మణక్రియ లధిక్షేపించి వర్తించు ట
న్యాయం బన్న మృగాక్షి నవ్వుచు మహాత్మా యొన్నఁడుం లేనిమీ
కీయుద్యోగము గల్గు టెట్లనిన మౌనీంద్రుండు దా నిట్లనున్. 237

ఉ. ఏనిట నేటి రేపకడ నీనదిలోనఁ బ్రభాతకాలసం
ధ్యానియమంబు లెల్ల నుచితస్థితిమై నొనరించుచుండఁగా
మానిని నీవు వచ్చి తిదె మాపటిసంధ్య యొనర్పఁ బోవఁగా
దీనికి నేల నవ్వితివి తెల్లము నాకెఱిఁగింపు నావుడున్. 238

ఉ. అచ్చపలాక్షి యిట్లనియె నాతనితోడఁ బ్రభాతకాలమే
వచ్చుటయు న్నిజంబు మునివర్య పితృప్రసు విప్పుడౌటయుం
బొచ్చెమునొంద దీనడుమఁ బోయినయేఁడులు తొమ్మనూటిపై
నచ్చుగ నేఁడు మీఁద నెల లాఱు దినంబులు మూఁడు నేటితోన్. 239

మ. అనిన న్నివ్వెఱఁగంది మౌని యిది మిథ్యావాదమో నిక్కమో
వనితా చెప్పుము నీవు నేను మదనవ్యాపారవారాశిలో
ననురాగంబున నుండు టేకదిన మైనట్లుండెఁ జూడంగ నీ
యనుమానం బుడిగింపవే యనిన నయ్యబ్జాక్షి తా నిట్లనున్. 240

క. మౌనీంద్ర నీవు బ్రహ్మజ్ఞానివి నీతోడ నా కసత్యము పలుకన్

పరిమళముగలదానా (ఇది అనింద్యగ్రామ్యము), ఆఱడిపెట్టి = వ్యర్థముచేసి, తగవా = న్యాయమా, పుల్లసిలంగన్ = ఉవ్విళ్ళూరఁగా, పోరచొచ్చెములు = భేదవాక్యములను, చెల్లఁబో = ఔరా. 235 ఒడఁబాటు=సమ్మతి. 237 అధిక్షేపించి=విడిచి, వర్తించుట=మెలఁగుట, ఉద్యోగము=ప్రయత్నము. 238 రేపకడన్=ప్రాతఃకాలమునందు, మాపటిసంధ్య=సాయంసంధ్య, తెల్లము=విశదముగా. 239 ప్రభాతకాలము=ప్రాతఃకాలమునందు, పితృప్రసువు=సాయంసంధ్య, పొచ్చెమునొందదు=మ్యాన తనుపొందదు-అబద్ధము కాదనుట, అచ్చుగన్=సరిగా. 240 నివ్వెఱఁగంది=నిశ్చేష్టత్వమునుపొంది, మిథ్యావాదమో=అసత్యపువాదో-నన్ను వంచించుటకై యిట్లు చెప్పెదవా యేమి యనుట, వారాశిలో=

గానేల చెప్పినన్నియు, సూనృతములు యోగదృష్టిఁ జూడుము తెలియన్. 241

వ. అనిన నమ్మునీంద్రుం డట్లు కాదగుచి మదపరభూతావేశంబు మాని మానిని దెలిపినం దెలివిఁబొంది నిరర్థకప్రయోజనంబునం దపోధనంబుఁ గోలుపోయితి నని దుఃఖించుచు బ్రమ్లోచితో నిట్లనియె. 242

క. చపలాక్షి నీనిమిత్తము, తపమెల్లను నేఁగిఁ బోయెఁ దథ్యంబుగ నీ
యుపమ సురేంద్రుఁడు చేసిన, కపటము నీవింక తప్ప గలదానైనన్. 243

తే. ఇంతకాలంబు నాతోడ నెరవులేక, కూడి యుండితి వటుగాన కోపమెల్ల
నుపశమించితి నీవింక నుండవలదు, పొమ్ము పోకుండితేని యిప్పుడ శపింతు. 244

క. అని మొగము జేవురింపఁగఁ, గనుఁగవఁ గోపాగ్ని లోలుకఁగాఁ బల్కిన న
మ్మునియెదుర నిలువ భయపడి, తనువునఁ బెంజెమట లొదవఁ దరుణి వడంకెన్.

వ. ఇట్లు భయాకులితమానసయై గగనంబున కెగసి చనుచోఁ దనలేఁతచూలుగల గర్భంబు ప్రవించి శరీరంబునవయవంబులయందు నమ్మునివీర్యంబు స్వేదరూపంబున నుద్గమించినం జలించి యాచంచలాక్షి బాలతరుపల్లవంబులఁ జెమటఁ దుడుచుకొనుచు దేవలోకంబున కరిగె కంధమునీంద్రుండును నచ్చోటువాసి పురుషోత్తమతీర్థంబునకుం జని పరసతీసంగమదోషంబును జిరకాలం బనుష్ఠానలోపంబైనపాపంబునుం బాయునట్లుగా బ్రహ్మపారస్తోత్రంబు లనుష్ఠించుచు నూర్ధ్వబాహుండై జనార్దను నారాధించుచుఁ దపంబు సేయుచుండె నంత నిట. 246

క. తరుపల్లవముల నమ్ముని,వరువీర్యము నిలిచి వాయువశమున నమృతో
త్కర మగునాకిరణంబులఁ, బరివృతమై యాలతాంగి ప్రభవించె నొగిన్. 247

క. మును కంధునకును బ్రమ్లో,చనకు సమీరునకు నాకు సాలంబులకున్
వినుఁ డొక్కరూప మారిష, యనఁబరఁగిన యామృగాక్షి కతివలు సరియే 248

సముద్రమునందు. 241 సూనృతములు=సత్యములు. 242 అట్లు కావగది=అట్లైయగుట విచారించి, నిరర్థకప్రయోజనంబునన్=వ్యర్థమైనవ్యాపారముచేత, కోలుపోయితిని = పోఁగొట్టుకొంటిని. 243 నేఁగిబోయెన్=చెడిపోయెను, తథ్యంబుగన్=నిజముగా, ఉపమ=ఉపాయము, తప్పగలది=తప్పగలదానవు. 244 ఎరవు = భేదము, ఉపశమించితి = అణఁచితిని. 245 జేవురింపఁగన్ = ఎఱ్ఱవాఱఁగా, కనుఁగవన్ = కన్నులజంటయందు, ఒలుకఁగాన్ = రాలఁగా, పెంజెమటలు = అధికమైన చెమటలు, ఒదవన్ = కలుగఁగా. 246 భయాకులితమానస = భయముచేత కలఁతనొందిన మనసుగలది, గగనంబునకున్ = ఆకాశమునకు, ప్రవించి = (నీరై) కాఱి, శరీరంబు నవయవంబులయందున్ = దేహముయొక్క అవయవములయందు. వీర్యంబు = రేతస్సు, స్వేదరూపంబునన్ = చెమటరూపకృతితో, ఉద్గమించినన్ = పైకుబుకఁగా, బాలతరుపల్లవంబులన్=లేఁతయైన చెట్లయందలి చిగురాకులచేత, బ్రహ్మపారస్తోత్రంబులు=వేదపారస్తోత్రములను, అనుష్ఠించుచున్=చేయుచు, ఇట = ఇక్కడ. 247 తరుపల్లవములన్ = చెట్టుచిగుళ్లయందు, అమృతోత్కరము = అమృతరాశి, పరివృతమై=తెప్పగా ఆవరింపఁబడినదై, ప్రభవించెన్=పుట్టెను, ఒగిన్=క్రమముగా. 248 సాలం

మారిష యను స్త్రీ పూర్వజన్మవృత్తాంతము.

వ. కావున వృక్షరక్షణార్థంబుగా నీమృగాక్షిం బాణిగ్రహణంబు సేయించెద భవదీయం బైనభావికాలకార్యగౌరవంబునకు దీనిపూర్వజన్మప్రకారంబుఁ జెప్పెద వినుండు. 249

క. తొల్లి యిది యొక్కధరణీ, వల్లభునిల్లాలు బాల్యవైధవ్యమునం
దెల్లసుఖంబులు విభవముఁ, నొల్లక హరిఁ గొల్చుచుండె నున్నతభక్తిన్. 250

క. ఆపడఁతికిఁ బ్రత్యక్షం, బై పురుషోత్తముఁడు నిలిచి యంబుజముఖి నీ
వేపుణ్యఫలముఁ గోరితి, వాపుణ్యఫలంబు నిత్తు నడుగుము ప్రీతిన్. 251

వ. అనిన నక్కాంత లక్ష్మీకాంతునకు సాష్టాంగనమస్కారంబు చేసి దేవా నాకు బాల్యవైధవ్యం బారోపించినకతంబునఁ గామభోగేచ్ఛ పెద్దయుం గలదని మఱియును. 252

ఆ. మదనపరవశత్వ మొదవంగఁ బతిఁ గృప, సేయు మనుచు నమ్మృగాయతాక్షి
మదనగురునిఁ గదిసి పదిమాఱు లడిగిన, నతఁ డనుగ్రహింప నతివ చూచి. 253

వ. దేవా యివ్విధంబున వరంబు గృపచేసి పదుగురుపతుల నొసంగెదేని నే నయోనిజనై జన్మించి ప్రజాపతిత్వంబు గలపుత్త్రునిం బడసి మహావిభవంబు లనుభవించునట్టివరంబుఁ గృపసేయు మనిన నద్దేవుం డట్లకాక యని యనుగ్రహించి యంతర్ధానంబు నొందె నయ్యింతి యీజన్మంబున నిక్కాంతయై జన్మించె దీని మీరు పరిగ్రహంబు సేయునది మీకు దీనియందు మహాభాగుండును నతివీర్యపరాక్రముండును బ్రజాపతిగుణోపేతుండు నైనపుత్త్రుండు జన్మించు వాఁడనేకవంశంబులకుఁ గర్తయై చరాచరంబులు నిర్మింప సమర్థుం డగునని సోముండు ప్రచేతసులకు మారిషం బాణిగ్రహణంబు సేయించె నంత. 254

క. ఆరాజన్యతనూభవు, లారమణిఁ బరిగ్రహించి రాపతివలనన్
నీరజభవనిభుని మహో,దారునిఁ బుత్త్రకునిఁ గనిరి దక్షుం డనఁగన్. 255

వ. ఆదక్షప్రజాపతివలన దేవదానవగరుడగంధర్వసిద్ధవిద్యాధరాది నానాభూతంబులును ద్విపదచతుష్పదాదినానాజంతుజాతంబులును బుట్టె ననిన మైత్రేయుం డిట్లనియె. 256

బులకున్ = వృక్షములకును. 219 భావికాలకార్యగౌరవంబునకున్ = రాఁగలకాలమున (జరగవలసిన) పనులయొక్కగురుత్వమునకు. 250 ధరణీవల్లభునిల్లాలు = రాజభార్య, బాలవైధవ్యమునన్ = పసితనమునందేముండమోయుటచేత. 251 ఆరోపించిన = ఎక్కిన - కలిగినయనుట. 253 పరవశత్వము = పరాధీనత్వము, కదిసి = చేరి. 254 పరిగ్రహంబుసేయునది = భార్యగాఁజేసికొనవలసినది, మహాభాగుఁడు = గొప్పమహిమగలవాఁడు. 255 రాజన్యతనూభవులు = రాచకొమరులు, నీరజభవనిభుని = బ్రహ్మను పోలినవానిని, ఉదారునిన్ = తిన్నని మనసుగలవానిని. 256 ద్విపద ... జాతంబును = రెండుకాళ్లుగలమనుష్యులు నాలుగుకాళ్ల

తే. అజునిదక్షిణాంగుష్ఠంబునందు దక్షుఁ, డవతరించి నవబ్రహ్మలందు నొక్కఁ
డై తనర్చె నతండు ప్రచేతసులకుఁ, దనయుఁడై పుట్టు టేమివిధంబు చెప్పుఁడ.

వ. అనినం బరాశరుం డిట్లనియె బ్రహ్మమానసపుత్త్రుం డైనదక్షప్రజాపతి మహాత పోధనుండు గావున నతనికి నెన్నండును గల్పంబులు లేవు. సృష్ట్యర్థంబుగాఁ బ్రతిమన్వంతరంబునందును యుగంబుల నొక్కొక్కప్రజాపతి దక్షనామంబున జన్మించి సృష్టికిం గర్తయై యుండుఁ గావునఁ బ్రచేతసపుత్త్రుం డైనదక్షునిచరిత్రంబు పవిత్రతరంబుగాఁ జెప్పెద నాకర్ణింపుము. 258

ప్రచేతసపుత్త్రుం డగుదక్షునిచరిత్రము.

ఉ. అక్షయపుణ్యమూర్తియు సమంచితకీర్తియు నైనయట్టియా
దక్షుఁడు పెద్దకాలము ముదంబున ఘోరతపంబు పుండరీ
కాక్షునిఁ గూర్చి చేసి సచరాచరభూతగణైకసృష్టికిన్
దక్షుఁడుగా వరంబుఁ గొని తామరచూలియనుజ్ఞ పెంపునన్. 259

ఉ. కిన్నరసిద్ధసాధ్యమునిఖేచరభూచరదేవదైత్యులం
బన్నగమానవాలి మృగపక్షుల మానససృష్టియందుఁ దా
పన్నియగా సృజింప బహువంశపరంపరలం బ్రవృద్ధి లే
కున్న నతండు వేసటి పయోరుహగర్భునిచే నియుక్తుఁడై. 260

వ. మిథునకర్మంబుచేతఁగాని ప్రజావృద్ధి లేదనుచుఁ దలంచి వరుణప్రజాపతిపుత్త్రి యైనయసిక్ని యనుదానిం బాణిగ్రహణంబు చేసి దానియందు హర్యశ్వు లనుపంచసహస్రసంఖ్యలం గలకుమారులం బడసి వారల నందఱఁ బ్రత్యేకంబ ప్రజాపతు లగునట్లుగా నియమించిన నారదుండు విఘ్నంబు సేయం దలంచి వారిపాలికి వచ్చి యిట్లనియె. 261

క. జలజభవాండము సర్వముఁ, గలయంగాఁ జూచి దేశకాలక్రమముల్
దెలియక ప్రజఁ బుట్టింపం, దలఁచుట మీకెల్ల వెఱ్ఱితన మౌఁగాదే. 262

గలమృగములు మొదలుగాఁగలిగిన అనేకములైన ప్రాణిసమూహమును. 257 అజునిదక్షిణాంగుష్ఠంబునందున్ = బ్రహ్మయొక్క కుడికాలిబొటనవ్రేలియందు, అవతరించి = జనించి, తనర్చెన్ = ప్రసిద్ధిఁబొందెను. 258 కల్పములు = ప్రళయములు - నశించుటలు, సృష్ట్యర్థంబుగాన్ = సృష్టికొఱకు, ఆకర్ణింపుము = వినుము. 259 అక్షయపుణ్యమూర్తి = తఱుగనిపుణ్యమే స్వరూపముగాఁగలవాఁడు, సమంచితకీర్తి = ఒప్పిదమయినకీర్తిగలవాఁడు, పెద్దకాలము = చిరకాలము, దక్షుఁడుగాన్ = చాలినవాఁడు అగునట్లు, తామరచూలి = బ్రహ్మ. 260 ఖేచర=ఆకాశమునందు తిరుగునట్టివారును, భూచర = భూమియందు తిరుగునట్టివారును, పన్నగమానవాలి = పాములయొక్కయు మనుష్యులయొక్కయు సమూహము, మానససృష్టియందున్=తలంపుననే సృజియించుటయందు, పన్నియగాన్ = ప్రశస్తముగా, ప్రవృద్ధి=అభివృద్ధి, వేసటి = ఉత్సాహముచెడి, పయోరుహగర్భునిచేన్=బ్రహ్మచేత, నియుక్తుఁడై=నియోగింపఁబడినవాఁడై-నియమింపఁబడినవాఁడై. 261 మిథునకర్మంబుచేతన్=దంపతులకూటమిచేత, పాణిగ్రహణంబుచేసి=పెండ్లియాడి. 262 జలజభవాండము = బ్రహ్మాండము,

వ. అని చెప్పి నారదుండు వోయె వారలందఱు నన్నిదిక్కులకుం బోయి సముద్రంబు ప్రవేశించినయేఱులచందంబున మరల నెఱుంగక పోయిరి. దక్షుండు వెండియు వైతరణియందు వేవురుకొడుకులం బడసి వారికి శబళాశ్వు లనునామధేయం బులుచేసి పూర్వప్రకారంబునఁ బ్రజాపతిత్వంబునకు నియమించిన నారదుండు వెండియును వచ్చి తొంటిహర్యశ్వులం బలికినయట్ల పలికి పోయిన. 263

ఆ. అప్పు డతనిమాట లగుఁగాక యని వార, లగ్రజన్ము లరిగినట్ల యరిగి
మరల కెందుఁబోయి మడిసిరో నేఁడును, దెలియ నలవిగాదు దివిజులకును.

వ. అదికారణంబుగా నాటనుండియు. 265

క. పరదేశము చరియింపఁగ, నరిగినయగ్రజుల వెదక ననుజన్ములు వో
యిరయేని వారు వారును, మరలక యొండైనఁ బోయి మడియుదు రనఘా. 266

వ. ఇవ్విధంబున దక్షుండు నష్టసంతానుండై నారదునిం గోపించి వెండియుఁ దనభార్య యైనవైతరణియందు నఱువండ్రుకన్నియలం బుట్టించె వారియందుఁ బదుండ్ర ధర్ముండును, పదుమువ్వురఁ గశ్యపప్రజాపతియును, ఇరువదియేడ్గురఁ జంద్రుండును నలుగుర నరిష్టనేమియు, ఇరువుర బహుపుత్రుండును, ఇరువుర నంగిరసుండును, ఇరువురఁ గృతాశ్వుండును వరియించి రందు. 267

తే. ధర్మపత్నులు పదుగురు ధర్మమతులు, వారు హరిఁ గూర్చి తపము పెంపారఁ జేసి
వివిధసంతానవతులైరి విప్రముఖ్య, వినుము నీ కవ్విధంబెల్ల విస్తరింతు. 268

వ. అది యెట్లనిన ధర్మునిపత్నులు పదుండ్రయందు విశ్వయనుదానికి విశ్వేదేవతలు పుట్టిరి. సాధ్య యనుదానికి సాధ్యులు పుట్టిరి. అరుణ యనుదానికి నరుణ్వంతులు పుట్టిరి. భాన వనుదానికి భానుండు పుట్టె. ముహూర్తయనుదానికి ముహూర్తంబులు పుట్టె. లంబ యనుదానికి ఘోషాదులు పుట్టిరి. జామి యనుదానికి జామీగణంబులు పుట్టె మరుత్వతి యనుదానికి పృథ్వివిషయంబులు పుట్టె. సంకల్ప యనుదానికి సంకల్పంబులు పుట్టె. వసువనుదానికి నావుండును ధ్రువుండును సోముండును ధర్ముండును అనిలుండును అనలుండును ప్రత్యూషుండును ప్రభాసుండును నననెనమండ్రు వసువులు పుట్టిరి. అందు నావునకు శ్రముండును విశ్రాంతుండును బుట్టిరి. ధ్రువునకు కాలుండు పుట్టె. సోమునకు వత్సరుండు పుట్టె. ధర్మునకు ద్రవిణుండును హుతవహుండును బుట్టిరి. అనిలునికిఁ బురోజ వుండు నవిజ్ఞాతియుఁ బుట్టిరి. అనలునకుఁ గుమారుండు పుట్టె. ప్రత్యూషునకు దేవలుండును క్షమావంతుండును బుట్టిరి. ప్రభాసునకు బృహస్పతిచెలియ లైన యోగశిద్ధకు విశ్వకర్ముండు పుట్టె. 269

కలయంగాక = కడవెళ్ల. 263 వేవురు=వేయిమంది. తొంటి=మునుపటి. 264 అగ్రజన్ములు= ముందు జనించినవారు - అన్నలు, ఎందుఁబోయిమడిసిరో = ఎక్కడ పోయిచచ్చిరో, దివిజు లకును=దేవతలకును. 266 అనుజన్ములు = వెనుకపుట్టినవారు - తమ్ములు, మరలక = తిరిగిరాక. 267 నష్టసంతానుఁడు = చెడిన సంతతిగలవాఁడు, అఱువండ్రు = అఱువదిమంది, పదుండ్రను =

వసంతతిలకావృత్తము. ఆవిశ్వకర్మ సముదంచితశిల్పవిద్యా
ప్రావీణ్యతం ద్రిదశపట్టణతక్షకుండై
భావంబునందు బహుభంగుల నేమియైనన్
గావించుచుండుఁ దనకౌశల ముల్లసిల్లన్. 270

వ. అట్టివిశ్వకర్మ ప్రజాపతికిఁ ద్వష్ట పుట్టె. వానికి మహాతపోధనుం డైనవిశ్వరూపుండు పుట్టె. వానికి హరుండును బహురూపియు త్ర్యంబకుండును అపరాజితుండును వృషాకపియు శంభుండును కపర్దియు రైవతుండును మృగవ్యాధుండును శర్వుండును కపాలియు నన నేకాదశరుద్రులు పుట్టిరి. మఱియును. 271

ఆ. ఆమరీచిపుత్త్రుఁ డగుకశ్యపప్రజా, పతివరించినట్టిభామినీత్ర
యోదశంబునందు నుద్భవించినవారిఁ, దెలియ వినుము భూమిదేవముఖ్య. 272

వ. అదియెట్లనినఁ గశ్యపుభార్య లైనయదితియు దితియు ధనువును నరిష్టయు సురసయు శ్వేతయు సురభియు వినతయు తామ్రయు క్రోధవశయు నిరయు కద్రువయు మునియు ననుపదుమువ్వురయందును బుణ్యవతి యైనయదితికి శక్రుండును చక్రధరుండును బుట్టిరి మఱియును. 273

క. మును చాక్షుషమన్వంతర, మున దేవగణంబునందు ముఖ్యులు తుషితుల్
జనియించి రదితికడుపున, ననఘాత్ములు వారు ద్వాదశాదిత్యు లనన్. 274

వ. వారు వైవస్వతమన్వంతరంబున నర్యముండును ధాతయుఁ ద్వష్టయుఁ బూషుండును రవియు వివస్వంతుండును సవితయు మిత్త్రుండును వరుణుండు నంశుండును భగుండును తేజుండు నన ద్వాదశాదిత్యులై పుట్టిరి బహుపుత్త్రునకుఁ బదునలువురు మనువులు పుట్టిరి. అంగిరసునకు రుచికుం డను బ్రహ్మర్షి పుట్టె. కృతాశ్వుం డను దేవమునికి దేవప్రహరణంబులు పుట్టె 275

క. ఈయమరావళియంతయు, వేయిమహాయుగము లైనవిధిదివసమునం
దాయాయుగముల మఱియును, బాయకపుట్టుదురు యజ్ఞభాగంబులకై. 276

ప్రహ్లాదచరిత్రము.

వ. మఱియుఁ గశ్యపప్రజాపతికి రెండవభార్య యైనదితియందు హిరణ్యకశిపుహిరణ్యాక్షులును సింహికయునుం బుట్టిరి. అందు సింహికను విప్రచిత్తి యనురాక్షసుండు పరిగ్రహించె హిరణ్యకశిపునకుఁ బ్రహ్లాదుండు ననుహ్లాదుండును సంహ్లాదుండును హ్లాదుండు నన నలువురు పుట్టి రందుఁ బరమభాగవతుం డైనప్రహ్లాదునిచరిత్రంబు చెప్ప నవాఙ్మానసగోచరం బది యెట్లనిన. 277

వనిమందిని. 270 సముదంచిత ... ప్రావీణ్యతన్ = మిక్కిలి యొప్పిదమైన శిల్పవిద్యలయందలి నేర్పుచేత, త్రిదశపట్టణ తక్షకుఁడు = దేవలోకమునకు వడ్లవాఁడు, ఏమియైనన్ = ఏశిల్పమునైనను, కౌశలము = నేర్పు. 273 శక్రుండును = ఇంద్రుఁడును, చక్రధరుండును = విష్ణువును - వామనుఁ డనుట. 275 ప్రహరణంబులు = ఆయుధములు. 276 అమరావళి = దేవతాపఙ్క్తి - దేవసమూహము, విధిదివసమునన్ = బ్రహ్మదినమునందు. 277 అవాఙ్మానసగోచరంబు = నోటికిని మన

క. దితిజుఁడు హిరణ్యకశిపుఁడు, పితామహునిఁ గూర్చి తపము పెద్దయుఁ గాలం
బతిభక్తిఁ జేసి త్రిభువన, పతి యగువర మతనిచేతఁ బడసి కడంకన్. 278

వ. సర్వలోకకంటకంబుగా రాజ్యంబు చేయుచు నశేషంబులుగా యజ్ఞభాగంబులు తాన కైకొనిన దేవతలు వెఱచి మనుష్యరూపంబులఁ బృథివియందు వర్తించుచుండ నైశ్వర్యదర్పితుండై నిఖిలలోకంబుల బాధించుచు సిద్ధగంధర్వపన్నగాదులు దన్నుపాసింప సకలరాక్షసదైత్యదానవలోకంబులు జయజయశబ్దంబులు గావింపఁ బొంపిరివోవుచు నొక్కనాఁడు మద్యపానమత్తుండై మణికనకమయ ప్రాసాదతలంబున సకలలోకంబులు గొలువఁ గొలువుండి బాలపాఠ్యంబులైన చదువులు నేర్చుచున్న ప్రహ్లాదుని గురుసమేతంబుగా రావించి గారవించి యిట్లనియె. 279

ఉ. ఏమిసుభాషితంబు పఠియించితి పుత్రక రాజనీతులే
మేమి యెఱుంగఁజెప్పె గురుఁ డిప్పుడు నీదగుపుస్తకంబునం
దేమి లిఖించి యున్నయది యిప్పుడు పాఠకశక్తిఁ జూచెదన్
మామది కింపుగాఁ జదువుమా యొకపద్యము వీరిముందఱన్. 280

వ. అనినఁ దండ్రికిఁ గొడుకిట్లనియె. 281

ఆ. ఏను సారభూతమైనసుభాషితం, బెఱిఁగినాఁడ దానవేంద్ర వినుము
విష్ణుభక్తికంటె విష్ణువినుతికంటె, నెక్కుడైనచదువు లెందుఁగలవు. 282

చ. అనవుడు దైత్యలోకవిభుఁ డవ్వచనంబు నిశాతశూలమై
తనదగుకర్ణరంధ్రములఁ దాఁకిన మిక్కిలికోపరక్తలో
చనములతోడఁ బుత్రకుని సన్నిధియం దుచితాసనంబునం
దనరుచు నున్నతద్గురునిఁ దప్పక చూచి యదల్చి యిట్లనున్. 283

చ. కటకట బ్రహ్మబంధుఁడవు గాని గురుండవు గావు చిన్నకూఁ

సునకును కానరానిది - చెప్పను తలఁపను శక్యము కానిదనుట. 278 పితామహునిన్ = బ్రహ్మను, త్రిభువనపతి = స్వర్గమర్త్యపాతాళము లనెడు మూఁడులోకములకు ప్రభువు, పడసి = పొంది, కడంకన్ = ఉత్సాహముతో. 279 సర్వలోకకంటకంబుగాన్ = ఎల్లలోకములకు ముల్లుగా - సమస్తలోకములకు బాధకుఁడుగా ననుట, అశేషంబులుగాన్ = మిగతలేకుండునట్లుగా, పృథివియందున్ = భూమియందు, వర్తించుచుండన్ = మెలఁగుచుండఁగా, ఐశ్వర్యదర్పితుఁడు = సంపదచేత గర్వించినవాఁడు, ఉపాసింపన్ = సేవింపఁగా, పొంపిరివోవుచు = విఱ్ఱవీఁగుచు, మద్యపానమత్తుండై = మద్యముత్రాగుటచేత దేహము తెలియనివాఁడై, మణి...తలంబునన్ = రత్నములు చెక్కిన బంగారు మేడమీఁద, బాలపాఠ్యంబులు = బాలురకు చదువఁదగినవి. 280 సుభాషితంబు = మంచిమాట - నీతియనుట. 282 సారభూతము = సత్తైనది. 283 నిశాత = వాఁడియైన, కోపరక్తలోచనములతోడన్ = కోపముచేత ఎఱ్ఱనైనకన్నులతో, సన్నిధి = సమీపప్రదేశము, ఉచితాసనంబునన్ = తగినపీఠమునందు, తనరుచున్ = ఒప్పుచు, తద్గురునిన్ = ఆకొడుకును చదివించునట్టి యయ్యవారిని, తప్పక = చూపుతప్పక. 284 కటకట = అయ్యయో, బ్రహ్మబంధుఁడవు =

కటిపసిబిడ్డనిన్ దనుజకంటకుఁ డైనపయోరుహాక్షు నే
మిటికి నుతింపుమంచు నియమించితి వేమనువాఁడ నిన్ను నీ
కుటిలచరిత్రము ల్విననఁ గోపముపుట్టదె యెట్టివారికిన్. 284

చ. అనవుడు నాగురుండు దివిజాంతక నాయెడఁ దప్పులేదు నీ
తనయునిచేత లీదనుజదారకకోటి యొఱుంగు వీఁడు నా
పనుపున గద్యపద్యములు పాఠముచేయఁడు చేసెనేనియున్
మనమున విష్ణుచింతనము మానఁడు వీనివిరాళి యెట్టిదో. 285

ఉ. నావుడు దానవేశ్వరుఁడు నందనుఁజూచి గురుండు చెప్పిన
ట్లీవు పఠింతుగాని యిఁక నెన్నఁడు నాకు విరోధి యైనల
క్ష్మీవిభుఁ బ్రస్తుతించెదు సుమీ మనవంశములోన లేనియీ
కావల మేల నాకుహితకంబగు వానిమహత్వ మెక్కడే. 286

ఆ. పొమ్ము పుత్ర నీవు బుద్ధిమంతుండవై, చదువు మనుచు బుద్ధి చాలఁ జెప్పి
పనుప నింటి కరిగి ప్రహ్లాదుతోడ న, గ్గురుఁడు పలికెఁ జాలఁ గుస్తరించి. 287

మ. విను మీతండ్రి సమస్తలోకములకు న్నీశ్వరుండు పంకేరుహా
సనునిం గూర్చి తపంబుచేసి మహిమన్ సంధిల్లుచున్నాఁడు గా
వున లక్ష్మీవిభుఁ గొల్వ నొల్లఁ డివె నీవుం జూడ నాతోడ నా
డినవాక్యంబులపద్ధతుల్ చదువురాఢి న్నీతిశాస్త్రావళుల్. 288

వ. అనిన దైత్యనందనుం డతని కిట్లనియె. 289

క. విను నాతండ్రికిఁ బుట్టిన, పెనువేదుఱు నీకుఁ బుట్టె పీతాంబరునిన్
వినుతించి కొలువఁగా వల, దని పలికెద వకట యెంతయజ్ఞానివోకో. 290

ఉ. కేవలపాపకర్మములఁ గిల్కొని యున్న నిశాటకోటి నీ
కైవసమై పురోహితము గైకొని సేయుటఁజేసి నీకు ల
క్ష్మీవిభుని న్భజించుటకుఁ జిత్తము గొల్పదు గాన నెంతయున్
నీవు వివేకహీనుఁడవు నీచదువు ల్వినవొల్ల నెన్నఁడున్. 291

చ. అనిమిషలోకరక్షణపరాయణు దానవదైత్యభీకరున్
వనరుహలోచనున్ సుజనవత్సలునిన్ గరుణాపయోనిధిన్

జాతిమాత్రమునబ్రాహ్మణుఁడవు - నీచబ్రాహ్మణుఁడవు అనుట, చిన్నితూఁకటి పసిబిడ్డనిన్ = మిక్కిలి పసివాఁడైన చిన్నవానిని, దనుజకంటకుఁడు = రాక్షసబాధకుఁడు, పయోరుహాక్షున్ = కమలముల వంటి కన్నులుగలవానిని - విష్ణువును, కుటిలచరిత్రములు = వంకరనడకలు. 285 దివిజాంతక = దేవతలకు యముఁడవైనవాఁడా, చేఁతలు = చేష్టలు, దారకకోటి = బాలురసమూహము, నాపనుపున్ = నాయాజ్ఞచొప్పున, విరాళి = ఆసక్తి. 286 కావలము = మూఢత్వము. 287 కుస్తరించి = బుజ్జగించి. 288 సంధిల్లుచున్నాఁడు = కూడుకొనుచున్నాఁడు, పద్ధతులు = మార్గములను. 290 వేదుఱు = పిచ్చి, పీతాంబరునిన్ = విష్ణుని, అకట = అయ్యో. 291 కిల్కొని = అంటి, నిశాటకోటి = రాక్షసనమూహము, కైవసము = స్వాధీనము, కొల్పదు = ఉత్సహింపదు. 292 అనిమిష... పరాయణున్ = దేవతాసమూహముకు కాపాడుటయందు ఆసక్తుఁడైనవానిని, దైత్య

మనమునఁ గొల్వలేక యభిమానముచేఁ జెడిపోవ నున్న నా
జనకునియట్ల నీవును విచారవిహీనుఁడ వైతి వక్కటా. 292

క. అని యిట్లు పెక్కువిధముల, దనుజేశ్వరనందనుండు తద్దయుఁ గోపం
బున ధిక్కరించి యాడిన, విని గురుఁ డొండాడలేక వివశత నుండెన్. 293

వ. అంత నొక్కనాఁడు హిరణ్యకశిపుండు శతయోజనప్రమాణోన్నతంబై కనక శైలంబు ననుకరించుహిరణ్యప్రాసాదతలంబున శీధుపానవినోదంబులఁ దగిలి యంగనాజనసహితుండై యుండి ప్రహ్లాదుని రావించి నీతిశాస్త్రంబులు పఠియింపు మనిన నతం డిట్లనియె. 294

ఉ. శ్రీతరుణీకళత్త్రు సరసీరుహనేత్త్రుని సర్వలోకవి
ఖ్యాతచరిత్త్రు దైత్యమదగర్వవిదారణు వాసుదేవునిం
బ్రీతి మెయిన్ భజించి వలపించితి ధన్యుఁడ నైతి నింక నీ
నీతులుగీతులున్ జదువు నేర్పులుగీర్పులు నాకు నేటికిన్. 295

చ. అనవుడు రాక్షసేంద్రుఁడు భయంకరకోపవిఘూర్ణమానలో
చనములతోఁ దనూభవునిఁ జక్కఁగఁ జూచి దురాత్మ నీవు నా
తనయుఁడవై కులోచితముఁ దప్పి నిశాచరవైరి యైనదు
ర్జనుని ముకుందు నెన్నెదవు సారెకు నాదగుసమ్ముఖమ్మునన్. 296

ఉ. ఎల్లజగంబులన్ బలిమి నేలెడునామహనీయవైభవం
బొల్లక నేఁడు నీవు పురుషోత్తమునిన్ భజియింపఁ గోరితి
కల్ల సహింపఁజాల నినుఁ గట్టి వధించెదఁ జూత మింక నా
బల్లిదుఁ డైనవిష్ణుని ప్రభావము నీదగుభక్తి యుక్తియున్. 297

భీకరున్ = రాక్షసులకు భయమును కలుగఁజేసెడువానిని, వనరుహలోచనున్ = కమలములవంటి కన్నులు గలవానిని, సుజనవత్సలునిన్ = సజ్జనులయందు వాత్సల్యముగలవానిని, కరుణావరానిధిన్ = దయాసముద్రుని, అభిమానమునన్ = అహంకారముచేత. 293 ధిక్కరించి = తిరస్కరించి, ఒండు = వేఱొకమాటను, వివశతన్ = పరవశత్వమును. 294 శతయోజనప్రమాణోన్నతంబు = నూఱామడకొలఁది పొడవుగలది, కనకశైలంబు = బంగారు కొండ, అనుకరించు = సరిపోలు, ప్రాసాదతలంబునన్ = మేడమీఁద, శీధుపాన = మద్యపానము వందలి, తగిలి = ఆసక్తుఁడై, అంగనాజన = స్త్రీసమూహముతోడ. 295 శ్రీతరుణీకళత్త్రున్ = లక్ష్మీదేవిభార్యగాఁ గలవానిని, సరసీరుహనేత్త్రునిన్ = కమలములవంటి కన్నులుగలవానిని, సర్వ...చరిత్త్రున్ = ఎల్లలోకములయందు ప్రసిద్ధినొందిన నడవడికలవానిని, దైత్య...విదారణున్ = రాక్షసులయొక్క మదమును అహంకారమును భేదించునట్టివానిని, భజించి = సేవించి, వలపించితిన్ = ప్రీతినొందించితిని. 296 భయంకర...లోచనములతోన్ = వెఱపును కలుగఁజేయునట్టి కోపము చేత తిరుగుచున్నకన్నులతో, దురాత్మ = చెడ్డబుద్ధిగలవాఁడా, కులోచితమున్ = కులమునకుఁదగిన నడవడిని, నిశాచరవైరి = రాక్షసులకు పగవాఁడు, సారెకున్ = మాటిమాటికి, సమ్ముఖమ్మునన్ = ఎదుట. 297 కల్ల = కపటము, బల్లిదుఁడు = బలవంతుఁడు, ప్రభావము = మహిమము.

వ. అని యతండు గోవిందపదారవిందస్మరణాహ్లాదుం డగు ప్రహ్లాదునిసర్వాంగం
బులు కాలపాశంబులంబోని ఘోరపాశంబులతో బంధించిన నతండు విశ్వంభర
ధ్యానానూనమానసుండు గావునఁ దద్బంధంబు లెల్లం దెగియె అప్రమాదంబు
లైనదిగ్గజంబులచేఁ బొడిపించిన నతండు నరసింహస్తోత్రపవిత్రుండు గావునఁ
దద్వారణవిషాణంబు లంగంబున భంగంబులయ్యె మఱియు నొక్కనాఁడు సూప
కారు లగు రాక్షసులచేత విషం బన్నంబుతోడం బెట్టించిన నతండు భగవద్ధ్యా
నామృతపాననిరతుండు గావున నవ్విషం బన్నంబుతోడన జీర్ణంబయ్యె. వెండియు
నొక్కనాఁడు భార్గవనిర్మిత యగుకృత్తిచేతం జంపింప సమకట్టిన నతండు జనార్దన
భక్తజనబంధుండు గావునఁ దదీయమాయాపనేయుండయ్యె. వెండియు నొక్క
నాఁడు శంబరాదిరాక్షసులచేత మహామాయాంధకారంబు గల్పించిన నతండు
సుదర్శనధరమంత్రానుష్ఠానపరుండు గావునఁ బ్రకాశదేహుండయ్యె. మఱియొక్క
నాఁడు మహాప్రళయవాయువుఁ గల్పించి శోషింపం జేసిన నతండు భుజంగశ
యనసంగతహృదయుండు గావున సప్రాణుండయ్యె. ఇట్లు హిరణ్యకశిపుమాయో
పాయనికషణంబులు ప్రహ్లాదభక్తిజాంబూనదం బొరయుచుండె నంత. 298

ఉ. విస్మయ మొప్పఁగా దనుజవీరులమాయలచేత బ్రుంగుఁడై
భస్మములోపల న్మెఱయు పావకమూర్తియుఁబోలె వాసుదే
వస్మరణప్రభావమున వర్ధితుఁడై వెలుఁగొందుచుండె మం
దస్మితసుందరాననమునన్ దనుజేంద్రసుతుండు పెంపుతోన్. 299

చ. ఒకమరి విష్ణుభక్తిగలయుత్తములన్ గొనియాడు మెచ్చు వే
ఱొకమరి విష్ణునిం గొలువ నొల్లనిమూఢులఁ జూచి నవ్వు నొం
డొకమరి విష్ణుభక్తి మది నుబ్బిన నిబ్బరమందుచుండు నా

---

298 గోవింద...హ్లాదుండు = శ్రీహరియొక్క పాదపద్మములను స్మరించుటచేత సంతోషమునొందినవాఁడు, కాలపాశంబులంబోని = యమపాశములవంటి, ఘోరపాశంబులతోన్ = భయంకరములైనత్రాళ్లతో, విశ్వంభర... మానసుండు = ఎల్లలోకములను భరించునట్టివాఁడైన శ్రీహరియొక్క ధ్యానముచేత కొఱఁతలేనిమనసుకలవాఁడు, అప్రమాదంబులు = ఏమఱుపాటులేనివి, తద్వారణవిషాణంబులు = ఆయేనుఁగులకొమ్ములు, సూపకారులు = వంటవారు, కృత్తిన్ = కృత్రిమభూతమును, అపనేయుఁడు = పోఁగొట్టఁదగినవాఁడు, సుదర్శన...పరుఁడు = చక్రధరుఁడైన శ్రీవిష్ణునిమంత్రమును అనుష్ఠించుటయందు ఆసక్తుఁడు, భుజంగ...హృదయుండు = శేషశాయితో కూడుకొన్న హృదయము గలవాఁడు - శ్రీవిష్ణువును మనసున నిలిపి ధ్యానముచేయువాఁడు అనుట, నికషంబులు = ఒరగండ్లు, జాంబూనదంబు = బంగారు. 299 విస్మయము = ఆశ్చర్యము, బ్రుంగుడు = కూడినది - కప్పఁబడినదనుట, పావకమూర్తి = అగ్నియొక్క ఆకృతి, వర్ధితుఁడు = పెంపఁబడినవాఁడు, మందస్మితసుందరాననమునన్ = చిఱునవ్వుచేత అందమైన మొగముతో. 300 ఒకమరి = ఒకసారి, గొనియాడన్ = పొగడును, నవ్వున్ = పరిహసించును, ఉబ్బినన్ = పొంగినను, నిబ్బరము =

ప్రకటగుణాభిరాముఁ డగుభాగవతోత్తముఁ డాత్మఁ జొక్కుచున్. 300

వ. ఇట్లు వినోదించుచుండి యొక్కనాఁడు హిరణ్యకశిపుకడకుం జని నమస్కరించి
కనకమలంబులు మొగిచి యిట్లనియె. 301

—హిరణ్యకశిపుఁడు తనకు జ్ఞానోపదేశము చేయవచ్చినకొమరునకు శిక్షించుట.—

మ. దనుజాధీశ్వర నీకు నేమిటికి మిథ్యావైర మానీరజా
సనసంకల్పిత లైనయాయుసురరాజ్యశ్రీల నీనెమ్మనం
బున నిక్కంబులుగాఁ దలంచి సకలంబుం దానరై తేజరి
ల్లినవిష్ణుం భజియింప కేల కడుజాలిం బొందఁగా నక్కటా. 302

క. ని న్నింతవానిఁ జేసిన, యన్నలినజుతండ్రి విష్ణుఁ డట్టివిభునిచే
మన్ననలు గన్నవారల, కెన్నఁడు దుఃఖములు చెంద వెఱుఁగుము తండ్రీ. 303

క. నీవంటిఘనుఁడు సాత్త్వికుఁ, డై విష్ణునిఁ గొలువ కేల యతితామసమో
హావేశబుద్ధి మూఢుఁడ, వై విడిచితి మోక్షకరము లగుమార్గంబుల్. 304

మ. అనినం దానవచక్రవర్తి పటుకోపావేశదుర్వారుఁడై
ఘనహుంకారముతోడ లేచి వెస వక్షం బుద్ధతిం దన్నెఁ ద
న్నిన గోవిందపదారవిందములపై నెక్కొన్నచిత్తంబుతో
నను రాగంబున నుండె ధైర్యనిధి ప్రహ్లాదుండు సాహ్లాదుఁడై. 305

వ. అంత దేవాంతకుం డంతకాకారుండై పౌలోమకాలకేయవిప్రచిత్తిరాహుప్ర
ముఖు లైనదానవులం బిలిచి యిద్ధరాత్ముని పాశంబుల బంధించి సముద్రంబు
లోన వైచి చదియునట్లుగాఁ బర్వతంబులు శతయోజనప్రమాణంబులుగా వైచి
వధియించి రం డనినఁ దత్క్షణంబ వార లమ్మహాత్మునిం గొనిపోయి. 306

ఉ. క్రన్నన నాగపాశములఁ గట్టి మహాంబుధిలోన వైచి మీఁ
ద న్నిబిడంబు లైనవసుధాధరముల్ శతయోజనంబు ల

కదలక మెదలక యుండుటను, ప్రకటగుణాభిరాముఁడు = ప్రసిద్ధమైన గుణములచేత ఒప్పినవాఁడు, చొక్కుచున్ = పరవశత్వమునొందుచు. 302 మిథ్యావైరము = అబద్ధపువిరోధము - వ్యర్థపుపగయనుట, ఆనీరజాసన సంకల్పితలు = ప్రసిద్ధుఁడైన బ్రహ్మచేత కలుగఁజేయఁబడినవి, తేజరిల్లిన = వెలిగిన, జాలిన్ = దుఃఖమును. 303 నలినజు = బ్రహ్మయొక్క, మన్ననల్ = ఆదరణలను, కన్నవారలకున్ = పొందినవారికి. 304 సాత్త్వికుఁడు = సత్త్వగుణమువలనఁగలిగిన సాధుభావముగలవాఁడవు, తామసమోహావేశబుద్ధిన్ = తమోగుణమువలనఁగలిగిన అజ్ఞానమును పొందినబుద్ధితో, మోక్షకరములు = ముక్తిని కలుగఁజేయునవి. 305 దుర్వారుఁడు = అడ్డగింపఁగూడనివాఁడు, వెసన్ = వేగముగా, వక్షంబు = ఱొమ్మును, ఉద్ధతిన్ = మిడిసిపాటుతో, నెక్కొన్న = నెలకొనిన - చలింపకనిలిచిన, సాహ్లాదుఁడు = ఆహ్లాదముతో కూడుకొన్నవాఁడు. 306 అంతకాకారుఁడు = యమునివంటి ఆకృతిగలవాఁడు, ప్రముఖులు = మొదలగువారు, చదియునట్లుగాన్ = నలఁగి అణఁగి పోవునట్లుగా. 307 క్రన్ననన్ = శీఘ్రముగా, నాగపాశములన్ = పాములనెడుత్రాళ్లచేత, నిబిడంబులు = దట్టములైనవి, వసుధాధరములు = కొండలు, ఉద్ధతిన్ = నిక్కుతో, నెన్న

త్యున్నతభంగిగా నసుసు లుద్ధతిమైచిన భక్తిభావసం
పన్నుని వెన్నునిన్ హృదయపద్మములో నిడియుండె నవ్వుచున్. 307

క. వారిధి సంక్షోభించి మ, హారభసముతోడఁ దరఁగలను హస్తములన్
దీరంబుఁ జేర్చె విష్ణుం, మారాధనసంప్రమోదు నాప్రహ్లాదున్. 308

వ. ఇట్లు హిరణ్యకశిపుప్రయత్నంబులనైన యుపద్రవంబులవలన ముక్తుండైనభగవ ద్భక్తుని మహానుభావంబును చూచి సకలభూతంబులు నతని వాసుదేవునియప రావతారమూర్తి యని కొనియాడుచుండె నట్టిసమయంబున. 309

భక్త్యతిశయముచే వినుతించు ప్రహ్లాదునకు శ్రీహరి ప్రత్యక్షంబగుట.

తే. తనకు నట్టిమహామహత్వంబు కరుణ, నొసఁగి మన్నించినట్టిపయోజనాభు డెందమున నిడి సంతతానందహృదయుఁ, డగుచు వేదార్థయుక్తి నిట్లని నుతించె.

సీ. నారాయణాయ పంకేరుహనేత్రాయ వాసుదేవాయ శ్రీవల్లభాయ
నిత్యాయ పరమాత్మనే నిర్వికారాయ శుద్ధరూపాయ జగద్ధితాయ
గోబ్రాహ్మణహితాయ గురుధర్మమూర్తయే బ్రహ్మణ్యదేవాయ పరమపావ
నాయ సదైకరూపాయ గోవిందాయ సనకాదియోగీంద్రసన్నుతాయ

ఆ. త్రిగుణవిరహితాయ శ్రీహృషీకేశాయ, కీర్తితాఖిలాయ కేశవాయ
దురితనిరసనాయ తుభ్యం నమోనమో, యనుచు భక్తియుక్తి నభినుతించె.

చ. అని వినుతించుచున్నసమయంబున శ్రీతరుణీకుచోపగూ
హనపరిశోభితంబు లగుహస్తపయోజవిరాజితంబులై
యనుపమశంఖచక్రము లుదంచితచంద్రదినేశకాంతులన్

నిన్ = విష్ణుదేవుని. 308 వారిధి = సముద్రము, సంక్షోభించి = కలఁగి, మహారభసముతోన్ = అధికమైనత్వరతో, తరఁగలు=అలలు, విష్ణుసమారాధన సంప్రమోదున్ = విష్ణుని లెస్సగా నారాధించుట చేత సంతోషమునొందినవానిని. 309 ముక్తుఁడు = విడువఁబడినవాఁడు, మహానుభావంబులు=ప్రభావములు, అపరావతారమూర్తి=రెండవయవతారమునొందినమూర్తిగలవాఁడు. 310 మహామహత్వంబు=మహిమకలిగినవానితనము, డెందమునన్ = మనసునందు, సంతతానందహృదయుఁడు = ఎడతెగనియానందముతోడి మనసుగలవాఁడు. 311 పంకేరుహనేత్రాయ = తామరలవంటి కన్నులుగల, నిత్యాయ = శాశ్వతుఁడయిన, నిర్వికారాయ = వికారరహితుఁ డయిన, జగద్ధితాయ = లోకములకు మేలుచేయునట్టి, గురుధర్మమూర్తయే=పూజ్యమైన ధర్మమే స్వరూపముగాఁగల, బ్రహ్మణ్యదేవాయ = బ్రాహ్మణులకు సేవ్యుఁడైన, సదైకరూపాయ = సత్తై ఒక్కటియైన రూపముగల, త్రిగుణవిరహితాయ = సత్వరజస్తమస్సులనెడుమూడుగుణములు లేని, హృషీకేశాయ = ఇంద్రియాధిదేవతయైన, కీర్తితాఖిలాయ = స్తోత్రముచేయఁబడిన సర్వలోకములుగల - ఎల్లవారిచేతను పొగడఁబడిన, దురితనిరసనాయ = పాపములను పోఁగొట్టునట్టివాఁడైన, తుభ్యమ్ = నీకొఱకు, నమోనమో = మాటిమాటికి నమస్కారము (చేసెదను), అభినుతించెన్ = స్తోత్రముచేసెను. 312 శ్రీతరుణీ... శోభితంబులు = లక్ష్మీదేవియొక్క స్తనములను కౌఁగిలించుకొనుటచేత మిక్కిలి శోభిల్లునవి, హస్తపయోజవిరాజితంబులు=కమలములవంటి హస్తములయందు ప్రకాశించునవి, ఉదంచిత... కాంతులన్ =

దనరంగ శౌరి వచ్చె వినతాసుతు నెక్కి రమాసమేతుఁడై. 312

వ. ఇట్లు ప్రత్యక్షం బైనపుండరీకాక్షునకు దండవన్నమస్కారంబులు చేసి కరం
బులు మొగిచి యానందబాష్పధారానిష్యందలోచనారవిందుండును హర్షపుల
కాంకురదంతురితాంగుండును బరమసంతోషసముద్గతగద్గదస్వరుండును నైనయ
బ్బాలకుశరీరంబు నాభికమలసంభూతచతుర్ముఖగండమండలస్పర్శోత్సుకలాలననిపుణ
ప్రశస్తంబు లైనహస్తంబుల నిమిరి గారవించి యిట్లనియె. 313

క. నీతండ్రి నీకుఁ జేసిన, పాతకములఁ జెడక పరమపరిశోభిత పు
ణ్యాతిశయంబున ననుఁ గడుఁ, బ్రీతునిఁ జేసితివి చిన్నబిడ్డఁడవయ్యున్. 314

వ. కావున నీకోరినవరం బిచ్చెద వేఁడు మనిన. 315

క. ఏయేజన్మంబులయం, దేయేజంతువులయందు నెచ్చో నెచ్చో
నేయేగతి జన్మింపుదు, నాయాజన్మంబులందు నాకాలములన్. 316

క. అవివేకికి సంసార, వ్యవహారమునందుఁ గల్గువాంఛ నిరతమున్
భవదీయపదంబులపైఁ, దవుల న్వరమిచ్చి నన్ను దయఁ జూడఁగదే 317

వ. అనినఁ బరమేశ్వరుం డిట్లనియె. 318

ఉ. నీవు మహానుభావుఁడవు నీహృదయంబు మదీయభక్తితోఁ
జేవ వహించి యుండుట ప్రసిద్ధము ముక్తియెకాని యొమ్మెయిన్
భావిభవంబు లేదసురబాలక వైష్ణవకోటికెల్ల నీ
త్రోవయ మేలుబంతి యఘదూరుఁడ వైతివి చెప్పనేటికిన్. 319

వ. అదియట్లుండె నింక నొక్కవరం బడుగుమనిన నతం డిట్లనియె. 320

మ. అమరారాతిదితిప్రసూతి మదగర్వాంధుండు నీభక్తి వై
రమునన్ నాయెడ పెక్కుదోషములు దుర్వారస్థితిం జేసె నా

ఒప్పిదమైన చంద్రసూర్యులకాంతులవంటి కాంతులతో, తనరఁగన్ = ఒప్పుచుండఁగా, వినతాసుతున్ = గరుత్మంతుని, రమాసమేతుఁడై = లక్ష్మీదేవితోఁగూడుకొన్నవాఁడై. 313 దండవన్నమస్కారంబులు = సాగిలఁబడిచేయఁబడిన నమస్కృతులు, ఆనంద...విందుండు = సంతోషబాష్పముల ధారలు జాఱుచున్నకన్నులనెడుకమలములు కలవాఁడు - కన్నులయందు ఆనందబాష్పములను విడుచుచున్నవాఁడు, హర్ష...అంగుండు = సంతోషముచేత కలిగిన గగుర్పాటుచేత ఎగుడుదిగుడయిన అవయవములు గలవాఁడు, పరమ...స్వరుఁడు = అధికసంతోషముచేత వెడలుచున్న డగ్గుత్తికతోడి కంఠస్వరముగలవాఁడు, నాభి...ప్రశస్తంబులు = బొడ్డుదామరయందు జనించిన బ్రహ్మయొక్క చెక్కిళ్లనుఅంటి బుజ్జగించుటయందలి నేర్పుచేత ప్రశంసింపఁబడినవి, గారవించి=మన్నించి. 314 పాతకములన్ = పాపకృత్యములచేత, చిన్నబిడ్డఁడవు = పసిబాలుఁడవు. 319 చేవ=బలమును - దార్ఢ్యమును, భావిభవంబు = పునర్జన్మము, అఘదూరుఁడవు = పాపములకు దూరమైనవాఁడవు - పాపములఁబొందనివాఁడవు. 321 అమరారాతి=దేవతలకుపగవాఁడయిన, దితిప్రసూతి=హిరణ్యకశిపువు, మదగర్వాంధుండు = క్రొవ్వుచేతను అహంకారముచేతను కన్నుగాననివాఁడు, నీభక్తివైరమునన్ = నీయందలి భక్తివలనఁ గలిగిన విరోధముచేత, దోషములు = తప్పులు, దుర్వారస్థితిన్ =

కుమతిన్ దప్పులు పట్టఁగాఁ జనదు తద్ఘోరాఘముల్ వాపి పు
ణ్యమతిం జేయుము భక్తరక్షణకళావ్యాపారపారాయణా. 321

మ. హిమవత్పర్వతకూటసానువులనుం డేతెంచు హైమాంబుపూ
రముఁ జండాలగృహాగ్రభాగజలధారాసారభూరిప్రవా
హము భాగీరథిలోనఁ గూడి సమమైన ట్లొక్కరూపంబ హృ
త్కమలజ్ఞానియుఁ బాపకర్ముఁడుఁ ద్రిలోకాధీశ లక్ష్మీశ్వరా. 322

ఆ. అనిన దేవదేవుఁ డాతనిగురుభక్తి, యుక్తి మెచ్చి నీకు నుచితమేని
నీదుతండ్రి పుణ్యనిధిఁ జేసి మోక్షంబు, వర్ధిత్రోవ నిత్తు నంతమునను. 323

క. ఇంకొక్కవరము వేఁడుము, శంకాతంకములఁ బొందఁ జనవనినఁ గృపా
లంకారమూర్తి యగునా, పంకజనేత్రునకు దైత్యబాలకుఁ డనియెన్. 324

క. ధర్మార్థకామమోక్షద, కర్మంబుల శైశవాదికాలంబుల నీ
నిర్మలభక్తియుఁ గల్గఁగ, బేర్మిం గృపసేయు మిదియె ప్రియము ముకుందా 325

వ. అనిన నద్దేవుం డతనికిఁ గైవల్యపదంబు మొదలుగాఁ గోరినవరంబు లొసంగి యంతర్హితుం డైనంత దితిజబాలకుండు నిజపురంబునకుం జని తండ్రికి నమస్కరించి కరంబులు మోడ్చియున్న యప్పుడు. 326

క. హరివరమువలన నప్పుడు, హిరణ్యకశిపుఁడును దొంటియీరస మెల్లన్
బరిహృతమై సత్వగుణ, స్ఫురణమెయిం గౌఁగిలించె సుతుఁ బ్రహ్లాదున్. 327

వ. ఇట్లు గౌఁగిలించి మూర్ధాఘ్రాణంబు చేసి యానందబాష్పపూరితలోచనుండై కుమారా నాచేత ననేకదురవస్థలం బొందిన బొంది యిందిరామందిరుం డైనను కుందుభక్తిపెంపునఁ జెడక నిలిచె. నాభాగ్యంబుగదా యని యతని నాశ్వాసించి

అడ్డములేనివిధమున, కుమతిన్ = బుద్ధిహీనుని, తద్ఘోరాఘములు = అతనియొక్క భయంకరములైన పాపములను, పాపి = పోఁగొట్టి, పుణ్యమతిన్ = ధర్మబుద్ధిగలవానిఁగా, భక్త...పారాయణా = భక్తులను రక్షించుపట్టి విద్యయనెడు వ్యాపారమునందు ఆసక్తుఁడయినవాఁడా, 322 హిమ...సానువులనుండి = మంచుకొండయొక్క శిఖరమునందలి చరియలనుండి, హైమాంబుపూరముఁ = మంచునీళ్ల వెల్లువయు, చండాల...ప్రవాహముఁ = మాలవానియింటి ముంగటి వాననీళ్లచేతనైన గొప్ప వెల్లువయు, భాగీరథిలోనన్ = గంగానదిలో. 323 గురుభక్తియుక్తిన్ = తండ్రియందలి భక్తితోడి కూడికను - తండ్రియందు భక్తికలిగియుండుటను, ఉచితమేని = తగునని తోఁచిన పక్షమున. 324 శంకాతంకములన్ = సంకోచభయములను. 325 శైశవాది=శిశుత్వము మొదలైన, పేర్మిన్ ప్రేమతో. 326 కైవల్యపదము = ముక్తిస్థానము, దితిజబాలకుండు = రాక్షసకుమారుఁడు - ప్రహ్లాదుఁడు, నిజపురంబునకున్ = తనయింటికి. 327 ఈరసము=ఈర్ష్య - విషమనిపగ, పరిహృతమై= పోయి, సత్వస్ఫురణమెయిన్=సత్వగుణముయొక్క ప్రకాశించుటచేత. 328 మూర్ధాఘ్రాణంబు= నడితల మూర్కొనుట, ఆనందబాష్పపూరితలోచనుండు=ఆనందబాష్పములచేత నిండిన కన్నులు గలవాఁడు, దురవస్థలన్ = దుర్దశలను - బాధలను, ఇందిరామందిరుఁడు = లక్ష్మికి ఉనికిపట్టయిన

కొడుకుతోడి వినోదంబులం దగిలి యనేకదివ్యసహస్రవర్షంబులు రాజ్యంబుఁ జేసి తనిసి విష్ణుసాయుజ్యంబుఁ జొంద నిశ్చయించియు దనకు జన్మత్రయావసానంబునంగాని కైవల్యప్రాప్తి లేకుండుటం జేసి రజోగుణప్రేరితుండై క్రమ్మఱ విష్ణుదేవునితో బద్ధవైరుం డైన 328

శా. అంభోజాక్షుఁడు దుర్నిరీక్ష్యమగు ఘోరాకారమూర్తిన్ సభా
స్తంభస్థానమునం జరాచరభయత్రస్తంబుగా భీమసం
రంభం బొప్ప నృసింహుఁడై పొడమి యారాత్రించరాధీశ్వరున్
శుంభద్దర్వనిప్రాణముం గొనియె నస్తోకప్రభావంబునన్. 329

వ. ఇవ్విధంబున. 330

ఉ. మోదముతోడ దైత్యవిభు మోక్షపదంబున నుంచఁ జేసి ప్ర
హ్లాదుఁ దదీయరాజ్యమున కర్హునిఁగా నభిషిక్తుఁ జేసి దే
వాదిసమస్తలోకముల నంచితసంపద నొంద నిల్పె దా
మోదరుఁ డమ్మహాత్మునిగుణోన్నతు లిట్లని చెప్పవచ్చునే. 331

మ. భగవద్భక్తిపరాయణుం డయినయాప్రహ్లాదుఁ డత్యున్నతిన్
జగమెల్లం దనధర్మమార్గము నిరస్తక్రోధవాక్యంబులం
బొగడన్ రాక్షసలోక మేలి మహిమం బొల్పారె సర్వంకషం
బగుకీర్తిన్ బహుపుత్రమిత్రసహితుండై యున్నచందంబునన్. 332

తే. అనఘ యష్టమి ద్వాదశి నమవసలను, బౌర్ణమాసినిఁ బ్రహ్లాదు భవ్యచరిత
మర్థిఁ బఠియించువారల కర్థసిద్ధి, గలిగి భూదానగోదానఫలము లొదవు. 333

వ. అట్టిప్రహ్లాదునకు విరోచనుండును ఆయుష్మంతుండును శిబియును భాష్కలుండును నన నలువురు పుట్టిరి. అందు విరోచనునకు బలి పుట్టె. బలికి బాణాసురప్రముఖు లగురాక్షసులు నూర్వురు పుట్టిరి. మఱియుఁ బ్రహ్లాదవంశసంభవులై నివాతకవచులు మూఁడుకోట్లు పుట్టిరి. హిరణ్యాక్షునికి ఝర్ఝరియు శకునియు

వాఁడు, పెంపునన్ = అభివృద్ధితో, ఆశ్వాసించి=ఊఱడించి, తగిలి=ఆసక్తుఁడై, జన్మత్రయావసానంబునంగాని = మూఁడుపుట్టుకల ముగియుకయందుఁగాక, బద్ధవైరుండు=కట్టఁబడిన విరోధముగలవాఁడు- స్థిరమైనవిరోధముకలవాఁడు. 329 అంభోజాక్షుఁడు = తామరలవంటి కన్నులుగలవాఁడు - విష్ణువు, దుర్నిరీక్ష్యము = చూడశక్యముగానిది, ఘోరాకారమూర్తిన్ = భయంకరమైన ఆకృతిగలదేహముతో, చరాచరభయత్రస్తంబుగాన్ = చరములును అచరములును అగుప్రాణులు భయముచేత చలించినవి కాఁగా, భీమసంరంభంబు=భయంకరమైన ఆటోపము, శుంభద్దర్వని=అతిశయించిన గర్వముగల హిరణ్యకశిపునియొక్క, అస్తోక = అల్పముకాని. 331 మోక్షపదంబునన్ = ముక్తిస్థానమునందు, గుణోన్నతులు = గుణాధిక్యతలు, చెప్పవచ్చునే = చెప్పశక్యమగునా. 332 భగవద్భక్తిపరాయణుండు = భగవంతునిభక్తియం దాసక్తుఁడు, అత్యున్నతిన్ = మిక్కిలి ఘనతతో, నిరస్తక్రోధవాక్యంబులన్=తొలఁగఁద్రోయఁబడిన కోపముతోడిమాటలతో - ఈర్ష్యలేని మాటలతో, సర్వంకషము=అంతటవ్యాపించినది. 333 అమవస=అమావాస్య, పౌర్ణమాసి=పున్నమ

భూతసంతాపనుండును మహానాగుండును మహాభాగుండును కాలనాభుండును
నన నార్వురు పుట్టిరి కశ్యపునిముద్దుభార్య యైనదను వను వానికి వైశ్వాన
రుండును ద్విమూర్ధుండును శంకుండును శంకుశిరుండును అయోముఖుండును
కపిలుండును శంబరుండును ఏకచక్రుండును తారకుండును దుర్వాహుండును
వృషపర్వుండును పులోముండును విప్రచిత్తియు ననుదానవులు పదుమువ్వురు
పుట్టి రందు. 334

తే. దానవశ్రేష్ఠుఁ డైనవైశ్వానరునకు, ననఘ కాలకపాలోమ లనఁగఁ గన్య
లిరువు రుదయించి మించి రయ్యిందువదన, లను మరీచి వరించె నాలలనలకును.

వ. కాలకేయపౌలోము లన నఱువదివేవురు పుట్టిరి. విప్రచిత్తి యను వానికి సింహిక
యందుఁ ద్ర్యంశుండును శల్యుండును నభుండును వాతాపియు నిల్వలుండును
నముచియు ఖసృముండును నంధకుండును నరకుండును కాలనాభుండును
స్వర్భానుండును వక్త్రయోధియు నసం బుట్టిరి. మఱియుఁ దార యనుదానికి
శుకియును శ్యేనియు భాసియు సుగ్రీవియు శుచియు గృధ్రియు నన
నార్వురు పుట్టిరి. అందు శుకికి శుకంబులు పుట్టె. శ్యేనికి శ్యేనకపోతంబులు పుట్టె.
శుచికి జలపక్షులు పుట్టె సుగ్రీవికి నశ్వోష్ట్రగార్దభంబులు పుట్టె. 336

క. వినత కనూరుఁడు గరుడుఁడు, జనియించిరి వారిలోన సర్పాశనుఁడై
పెనుపొందెను దార్క్ష్యుఁడు మఱి, వనరుహనాభునకు నతఁడు వాహనమయ్యెన్.

క. సురసకుఁ గశ్యపునకు ఖే, చరులు భయంకరులు సర్పసత్తము లుదయిం
చిరి వేవురు బహువదనులు, నురుదీర్ఘశరీరులును విషోల్బణయుతులై. 338

తే. కద్రువకు శేషవాసుకికాలనాభ, శంఖపద్మమహాభోగశంబతక్ష
కాదులై వేవు రుదయించి రందఱును సు, పర్ణునికి వశులైరి దృక్కర్ణపతులు.

వ. మఱియుఁ గ్రోధవశ యనుదానికిఁ గ్రోధమూర్తులై దంష్ట్రిసమేతంబు లయిన
క్రూరజంతుజాలంబులు పుట్టె. సురభి యనుదానికి గోమహిష్యాదులు పుట్టె. ఇల
యనువానికి యక్షరాక్షసులు పుట్టిరి. ముని యనుదానికి నప్సరోగణంబులు పుట్టె
అరిష్ట యనుదానికి గంధర్వులు పుట్టిరి. 340

తే. ఇట్లు కశ్యపవంశ మనేకశతస, హస్రసంఖ్యలఁ బుత్రపౌత్రాంతరముగ
వెలసె జంగమస్థావరంబులు జగంబు, లందుఁ బరిపూర్ణమై మించె ననఘచరిత.

క. శాంతినిధి యైనలక్ష్మీ, కాంతుని రాజసగుణప్రకల్పిత మిది తా
నింతయు స్వారోచిషమ, న్వంతరసర్గంబు మునిగణాధిప వినుమా. 342

భవ్య = మేలైన, అర్థిక్ = శ్రద్ధతో. 336 శ్యేనకపోతంబులు = డేగలుపావురములు. 337
సర్పాశనుఁడు = పాములను భక్షించువాఁడు, తార్క్ష్యుఁడు = గరుత్మంతుఁడు, వనరుహనాభునకున్ =
విష్ణువునకు. 338 విషోల్బణయుతులై = విషముయొక్క పొంగుటతో కూడుకొన్నవారై. 338
వేవురు = వేగురు - వేయిమంది, సుపర్ణునికిన్ = గరుత్మంతునికి, దృక్కర్ణపతులు = సర్పరాజులు. 344
శాంతినిధి = ఓర్పునకుస్థానమైనవాఁడు, ప్రకల్పితము = కల్పింపఁబడినది, ఇంతయు = ఈసమస్తమును,

చ. అదితితనూజుఁ డైనయమరాధిపు దారుణవజ్రధారచే
మదమఱి దైత్యదానవసమాజము గూలిన నష్టపుత్రయై
హృదయము విహ్వలింప దితి యిమ్ములఁ గశ్యపుఁ జేరి కాలముల్
వదలక సేవచేసెఁ దనవంటిసపత్నులు తన్ను మెచ్చఁగన్. 343

క. అంతట వైవస్వతమ, న్వంతరమునఁ గశ్యపుఁడు నయంబునఁ బ్రీత
స్వాంతుండై యిచ్చెద నో, కాంతా నీ కేమివరము గావలయు నొకో. 344

క. అనవుడు దితి దా నిట్లను, మునివర దేవేంద్రుఁ జంపి మునుమున శచితో
ననిమిషరాజ్యం బేలెడు, తనయుని నిమ్మనిన నతఁడు తగ నిట్లనియెన్. 345

ఆ. ఏను నీకు గర్భ మిచ్చెద నూఱేఁడు, లంగశుద్ధి యైనయట్టివ్రతము
సలుపు మట్లయైన సత్పుత్రుఁ డుదయించు, నశుచివైన గర్భ మంతరించు. 346

క. అనిచెప్పి పుత్రదానం, బొనరించి మునీంద్రుఁ డరిగె నుత్పలదళలో
చన మగఁడు చెప్పినట్టుల, ఘనముగ శుద్ధాంగి యగుచు గర్భముఁ దాల్చెన్.

క. దేవేంద్రుం డంతయు విని, తా వేడుకపుట్ట సవతితల్లికిఁ గడుమి
థ్యావినయంబులు సేయుచు, సేవించుచు నుండెఁ గపటశీలము మెఱయన్. 348

వ. ఇవ్విధంబునఁ దొంబదితొమ్మిదివత్సరంబులు చనిన నొక్కనాఁడు భోజనంబుచేసి పాదప్రక్షాళనంబు సేయ మఱచి వికీర్ణశిరోజయై నిద్రించుచున్న సమయంబున నింద్రుండు గర్భంబు ప్రవేశించి యర్భకుండు రోదనంబు సేయుచుండ నతండు మారోదీ ర్మారోదీ యని పలుకుచు వజ్రంబుచేత శరీరంబు సప్తఖండంబులు చేసి వానిన వెండియు నలువదితొమ్మిది తునియలు చేసి యింద్రుండు వోయెను. అట్టి యేకోనపంచాశత్ఖండంబులు రూపంబులు ధరియించి యింద్రునకు సహాయు లైరి. ఇంద్రుండు మారోదీ యనుటంజేసి వారు మరుద్గణంబు లైరి యని చెప్పి మఱియు నిట్లనియె. 349

క. మును వైన్యుఁ డైనపృథునికి, మునులందఱు గూడి రాజ్యమున కధిపతిఁగా
నొనరించినయది మొదలుగ, వనజాసనుఁ డధిపతుల నవశ్యము నిలువున్. 350

సర్గంబు=సృష్టి. 343 దారుణవజ్రధారచే=భయంకరమైన వజ్రాయుధముయొక్క వాదరచేత, మదమఱి=క్రొవ్వుచెడి, సమాజము=సమూహము, నష్టపుత్ర=నశించినకొడుకులు గలది, విహ్వలింపన్=దుఃఖపరవశముకాఁగా, ఇమ్ములన్=బాగుగా, సపత్నులు=సవతులు. 344 నయంబునన్=మిన్న వినయపడి చేత, ప్రీతస్వాంతుండు=ప్రీతినొందినమనసుగలవాఁడు. 346 అంగశుద్ధి=అవయవముల పరిశుద్ధతగలది, అంతరించున్=నశించును. 347 ఉత్పలదళలోచన=నల్లగలువరేకులవంటికన్నులు గలది - దితి. 348 వేడుక=కుతూహలము - ప్రియము, మిథ్యావినయంబులు=అబద్ధపువినయములను, కపటశీలము=వంచనతోఁగూడిన నడవడి. 349 వికీర్ణశిరోజ=విరియఁబోసికొన్న వెండ్రుకలుగలది, మారోదీర్మారోదీః=ఏడువకేడువకుము, సప్తఖండంబులు=ఏడుతునకలు, ఏకోనపంచాశత్ఖండంబులు=నలువదితొమ్మిదితునియలు. 350 వైన్యుఁడు=వేనునికొడుకు, వన

చంద్రాదులయాధిపత్యవివరణము.

వ. అదియెట్లనిన నక్షత్ర గ్రహవిప్ర ప్రభృతులతోఁగూడ్లతపోయజ్ఞంబులకుఁ జంద్రుండును, రాజులకు వైశ్రవణుండును, జలంబులకు వరుణుండును, ఆదిత్యుల కింద్రానుజుం డైనవిష్ణుండును, వసువులకుఁ బావకుండును, ప్రజాపతులకు దక్షుండును, మరు ద్గణంబులకు వాసవుండును, మునులకుఁ గపిలుండును, దైత్యదానవులకుఁ బ్రహ్లా దుండును, పితృగణంబులకు యముండును, గజంబులకు నైరావతంబును, పక్షు లకు గరుత్మంతుండును, మహానాగంబులకు వాసుకియు, అశ్వంబులకు నుచ్చై శ్శ్రవంబును, గోవులకు వృషభంబును, మృగంబులకు సింహంబును, వనస్పతు లకు ప్లక్షంబును, పర్వతంబులకు హిమవంతంబును నధిపతులుగా నొనరించె నిట్లు సప్తద్వీపసమేతం బైనపృథివిం పృథివీపతి పాలనంబు సేయుచుండు. 351

ఉ. ఇప్పుడు చెప్పఁగాఁబడినయిందఱు విష్ణునియంశజాతులై
చొప్పడుచున్నవారు మధుసూదనమూర్తి వహింపనుండిరఁ
జెప్పఁగలేదు పాలనవిశేషములఁ సచరాచరంబులం
దెప్పుడు నొక్కొకొంతు గలఁ డేలికధర్మము నిర్వహింపఁగన్. 352

సీ. అయనర్తుపక్షమాసాబ్దకళాక్షణకాష్ఠానిమేషాదికాలములును
బంకజాతభవాండభవ్యసప్తద్వీపబహుసరిత్సాగరపర్వతములు
సురగరుడోరగాసురయక్షగంధర్వవరమునియక్షకిన్నరచయంబు
లధ్యాత్మవిద్యామహాధ్వరజపతపోమంత్రార్థగురుదేవమంత్రములును
తే. మహితభూతవ్రజంబు తన్మాత్ర లింద్రి, యాదిగా నాదిగుణనయభేదములు న
భేదములు బుద్ధికర్మేంద్రియాదివిధులు, విష్ణురూపంబు లెఱుఁగుము విప్రముఖ్య.

వ. మఱియు ఋగ్యజుస్సామాథర్వణవేదంబులును వేదాంతరహస్యంబులును నీతి శాస్త్రంబులును మన్వాదిగ్రథితంబు లైనధర్మశాస్త్రంబులును పురాణాఖ్యానం బులును అనువాకంబులును కావ్యాలాపంబులును సంగీతాదివిద్యలును మూర్తా మూర్తంబులును పురుషోత్తమునిమూర్తిభేదంబులై చెల్లునని పలికి మఱియును.

ఉ. ఇమ్ముల వైష్ణవవ్రతము లెంతయు భక్తి నొనర్చి ద్వాదశా
బ్దమ్ములు గార్తికంబున ముదంబునఁ బుష్కరిణీపవిత్రతో
యమ్ములఁ దీర్థమాడినమహాఫలము ల్సమకూఱు నీపురా
ణమ్మును నిచ్చరిత్రము వినంగలపుణ్యులకుఁ మునీశ్వరా. 354

వ. అనిన సంతోషపరిపూర్ణహృదయుండై మైత్రేయుం డిట్లనియె. 355

ఉ. భూనుతకీర్తియాదిమనుపుత్రకులందుఁ బ్రసిద్ధు లైనయు
త్తానపదాన్వయక్రమముఁ దప్పక చెప్పితి వాప్రియవ్రతా

జానసుఁడు = బ్రహ్మ. 351 వైశ్రవణుండు = కుబేరుఁడు, వాసవుండు = ఇంద్రుఁడు, వనస్పతు లకు = వృక్షములకు. 353 పంకజాతభవాండము = బ్రహ్మాండము, సరిత్సాగరపర్వతములు = ఏడ్లు సముద్రములు కొండలు. 354 గ్రథితములు=కూర్పఁబడినవి-రచితములు. 358 శుంభద్విక్రమవి

ఖ్యానము దత్తనూభవులయన్వయసంభవు లైనరాజులం
బూని వినంగఁ గోరెదను బూర్వగతి న్నిరుపింపు నావుడున్. 357

శా. శుంభద్విక్రమవిక్రమార్కసుజనస్తోత్రైకసంపర్కసం
స్తంభీభూతరిపుప్రతాపమృదువాచాచారసల్లాపదు
గ్ధాంభోరాశిమహాగభీరవిజయవ్యాపారదోస్సారని
ర్దంభానేకశుభప్రయోజనజగద్రమ్యార్థసంయోజనా. 358

క. సుకవిప్రణీతవాచా, సకలపురాణేతిహాససంశ్రవణసురేం
ద్రకుమారకుమారనిభ, ప్రకటపరాక్రమవివేకభాషాచతురా. 359

స్వాగతము. గర్వితారిలతికాలిలవిత్రా, పూర్వరాజనిభపూర్వచరిత్రా
నిర్వికారకమనీయసుగాత్రా, గీర్విలాసశుభకీర్తికళత్రా. 360

గద్య. ఇది శ్రీమదమరనామాత్యపుత్ర హారితసగోత్ర సుకవిజనవిధేయ వెన్నెలగంటి సూరయనామధేయప్రణీతం బైనయాదిమహాపురాణం బగుబ్రహ్మాండపురాణంబునందలిపరాశరసంహిత యైనశ్రీవిష్ణుపురాణంబునందు ధ్రువచరిత్రంబును బృథూపాఖ్యానంబును బ్రచేతసులకథయును గంధమునితపోమహత్వంబును బ్రహ్లాదచరిత్రంబును హరికీర్తనంబును సకలభూతసంభవంబు నన్నది ద్వితీయాశ్వాసము.

క్రమార్క = అప్రతిహతమైన పరాక్రమముచేత విక్రమార్కుఁడా, సుజనస్తోత్రైకసంపర్క=సజ్జనుల యొక్క పొగడ్తయొక్కటిచేతనే కూడుకొన్నవాఁడా, సంస్తంభీభూతరిపుప్రతాప = నిలువఁబడిపోయిన వైరిశత్రువుల ప్రతాపముగలవాఁడా, మృదువాచాచారసల్లాప = మెత్తనిమాటలతోడిసంభాషణముగలవాఁడా, దుగ్ధాంభోరాశి మహాగభీర = పాలసముద్రమువంటి అధికగాంభీర్యగుణముగలవాఁడా, విజయవ్యాపారదోస్సార =గెలుచుటయే వ్యాపారముగాఁ గలభుజబలము గలవాఁడా, నిర్దంభానేకశుభప్రయోజన=దంభములేని పెక్కుశుభప్రయోజనములు గలవాఁడా, జగద్రమ్యార్థసంయోజనా = లోకమునకు ఇంపైన ప్రయోజనములను కూర్చువాఁడా. 359 సుకవి...సంశ్రవణ=సత్కవులచేత కూర్పఁబడినవాక్కులచేనైన యెల్లపురాణములయొక్కయు వినికిగలవాఁడా, సురేంద్ర... పరాక్రమ=ఇంద్రపుత్రుఁడైన యర్జునునితోడను కుమారస్వామితోడను సరిపోల్పఁదగిన ప్రసిద్ధమైన పరాక్రమముకలవాఁడా, వివేకభాషాచతురా=వివేకయుక్తములైన మాటలయందు నిపుణుఁడైనవాఁడా. 360 గర్వి...లవిత్రా=గర్వించిన శత్రువులనెడు తీఁగలకు కొడవలియైనవాఁడా, పూర్వ...చరిత్రా=తొల్లిటిరాజులనుపోలిన పురాతనప్రవర్తనముకలవాఁడా నిర్వి...సుగాత్రా=వికారరహితమైమనోజ్ఞమైన మంచిశరీరముగలవాఁడా, గీర్వి...కళత్రా = సరస్వతియొక్క విలాసమువలె ధావళ్యము కలిగి వెలుఁగునట్టి కీర్తియను భార్యగలవాఁడా.

శ్రీ ర స్తు.

శ్రీ విష్ణు పు రా ణ ము

తృ తీ యా శ్వా స ము.

శ్రీచతురకీర్తినయధ
ర్మోచితకారుణ్యలబ్ధఘనవైష్ణవధ
ర్మాచరణహృదయసుమనా
రాచప్రతిమానరూప రాఘవభూపా. 1

ప్రియవ్రతునివంశానువర్ణనము.

వ. సకలవిద్యాధురంధరుం డైనపరాశరుండు మైత్రేయుని కిట్లనియె స్వాయంభువనందనుం డైనప్రియవ్రతుండు కర్దమప్రజాపతిపుత్త్రి కుక్షి యనుదానిం బాణిగ్రహణంబు చేసి దానియందు నాగ్నీధ్రుండును మేధాతిథియును వపుష్మంతుండును జ్యోతిష్మంతుండును ద్యుతిమంతుండును హవ్యుండును సవనుండును మేధుండును నగ్నిబాహుండును బుత్త్రుండును ననుకుమారులం బదుండ్రం గాంచె వారియందు. 2

క. మేధాగ్నిబాహుపుత్త్రులు, సాధుజనస్తుతులు ముగురు జాతిస్మరులై
యీధర నేలఁగ నొల్లక, సాధించిరి దివ్యయోగసంపద లెల్లన్. 3

వ. తక్కినకుమారసప్తకంబునం దాగ్నీధ్రునకు జంబూద్వీపంబును, మేధాతిథికిం బ్లక్షద్వీపంబును, వపుష్మంతునకు శాల్మలద్వీపంబును, జ్యోతిష్మంతునకుఁ గుశద్వీపంబును, ద్యుతిమంతునకుఁ గ్రౌంచద్వీపంబును, హవ్యునకు శాకద్వీపంబును, సవనునకుఁ బుష్కరద్వీపంబును విభజించి యిచ్చి రాజ్యాభిషిక్తులం జేసిన. 4

శా. ఆభూపాలశిఖామణుల్ చటులబాహాగర్వదుర్వారశో
భాభూరిప్రతిభాప్రతాపముల సప్తద్వీపసామ్రాజ్యల

---

1 శ్రీ...హృదయ = సంపత్ప్రదమును చతురతకలదియుఁ గీర్తికిని నీతికిని పుణ్యమునకును తగిన దయచేత బొందఁబడిన ఘనమైనవైష్ణవధర్మమును నడపునట్టిదియు నైన మనసుగలవాఁడా, సుమ... రూప = మన్మథునితోఁ బోలినచక్కఁదనముగలవాఁడా. 2 పాణిగ్రహణంబుచేసి = పెండ్లాడి, పదుండ్రన్ = పదిమందిని, గాంచెన్ = కనియెను. 3 సాధుజనస్తుతులు = సజ్జనులచేత కొనియాడఁబడినవారు, ముగురు = ముగ్గురు, జాతిస్మరులు = పూర్వజన్మస్మృతిగలవారు. 5 భూపాలశిఖామణులు = రాజశ్రేష్ఠులు, చటుల...ప్రతాపములన్ = మిక్కుటమైన భుజగర్వము అణఁపఁగూడని విఖ్యాతి

త్సీభోగంబుల నుల్లసిల్లిరి సునాసీరాదులుం దారు నే
కీభూతంబుగ ధర్మమార్గమున నక్లేశప్రభావోన్నతిన్. 5

వ. అందు జంబూద్వీపాధిపతి యైనయాగ్నీధ్రుండు, నాభియు కింపురుషుండును
హరివర్షుండును నిలావృతుండును రమ్యుండును హిరణ్వంతుండును కురుండును
భద్రాశ్వుండును కేతుమాలుండును ననుకుమారులఁ దొమ్మండ్రం గాంచె. 6

క. ఇమ్ముగ జంబూద్వీపము, తొమ్మిదిఖండములు చేసి తోడ్తో సుతులం
దొమ్మండ్రను రాజులఁగా, సమ్మునజేంద్రుండు చేసె ననుపమలీలన్. 7

వ. ఇట్లు రాజ్యంబు విభాగించి యిచ్చి యాగ్నీధ్రుండు సాలగ్రామతీర్థంబునకుఁ
దపంబు సేయం జనియె. ఆనవఖండంబులు నారాజన్యులపేర వర్షసంజ్ఞలం
ప్రసిద్ధంబు లయ్యె నందు. 8

క. శీతగిరదక్షిణం బగు, భూతలపతినాభి యతనిపుత్త్రుఁడు వృషభుం
డాతని కొగిఁ బుత్త్రశతం, బాతతయశులు ఉద్భవించి రందఱియందున్. 9

మ. భరతుం డగ్రజుఁడై సమస్తధరణీభాగంబుఁ బాలించి దు
ష్టరిపువ్రాతము నుక్కడంచి మఖముల్ సమ్యగ్విధిం జేసి ని
ర్జరలోకేశ్వరుతోడి వాఁ డగుచు శశ్వత్కీర్తి యార్జించుచుం
బరఁగెం దొంటిప్రియవ్రతాదులగతిన్ భవ్యప్రతాపోన్నతిన్. 10

వ. వానిపేర నాభివర్షంబు భరతఖండం బనంబరఁగె నట్టిభరతునకు నిజరాజ్యవైభవం
బొసంగి వృషభుండు పులహాశ్రమంబునకుఁ దపంబు చేయంజని. 11

శా. వానప్రస్థవిధిన్ శతాబ్దములు దుర్వారస్థితిన్ నిల్చి క
ర్మానుష్ఠానము లన్నియున్ విడిచి దివ్యజ్ఞానసంపన్నతా
నూనప్రౌఢియు నగ్నరూపమును వీర్యోద్రేకముం గల్గి ని
ర్దీనుండై యవధూతమార్గమున ధాత్రిన్ సంచరించెన్ ధృతిన్. 12

క. భరతుండు పెక్కుకాలము, ధరణీతల మేలి చాలఁ దనిసి కుమారున్
దరుణార్కతేజు సుమతిని,జరమతి రాజ్యాభిషిక్తుఁ జేసి కడంకన్. 13

క. సాలగ్రామమునకుఁ జని, శ్రీలలనాధీశుఁ గొలిచి చిన్మయసుఖముల్

శేషబుద్ధికౌశల్యము ప్రతాపముపీసిచేత, ఉల్లసిల్లిరి = వెలసిరి, సునాసీరాదులున్ =ఇంద్రుఁడు మొదలగు వారును, ఏకీభూతంబుగన్ = ఒక్కటిగా, అక్లేశ = పీడారహితమైన. 9 శీతగిరి=హిమవత్పర్వతము, ఒగిన్ =క్రమముగా, ఆతతయశులు=విశేషకీర్తిగలవారు. 10 దుష్టరిపువ్రాతమున్ =దుష్టులైనశత్రు వులసమూహమును, ఉక్కడంచి = చంపి, సమ్యగ్విధిన్ =క్రమమైనవిధమున, నిర్జర... వాఁడు=ఇంద్రునితోసమానుఁడు, శశ్వత్కీర్తి = అధికకీర్తిని, పరఁగెన్ =ప్రఖ్యాతికెక్కెను, భవ్య = మేలైన. 12 శతాబ్దములు=నూరేండ్లు, దుర్వారస్థితిన్ = ఆఁగఁగూడనియునికితో, దివ్య...ప్రౌఢియున్ = తత్త్వ జ్ఞానముయొక్కకలిమిచేత కొఱఁతలేనినిపుణత్వముతో, నగ్నరూపము = దిగంబరాకారము, వీర్యోద్రేకము = వీర్యాతిశయము - ఊర్ధ్వరేతస్త్వము, నిర్దీనుఁడు = దైన్యములేనివాఁడు, ధృతిన్ = ధైర్యముతో. 14 చిన్మయసుఖములు = జ్ఞానమయమైనసౌఖ్యములను, శీలించి = శ్లాఘావముగా

శీలించియు జన్మాంతర,కాలంబున విప్రుఁ డయ్యెఁ గర్మవశమునన్. 14

క. ఆనరపతిచరితం బెంతైనఁ గలదు దానిఁ బిదప నంతయుఁ దెలియం
గా నీకు నేర్పరించెదఁ,గాని యిపుడు చెప్పుచున్నకథ విను తెలియన్. 15

వ. అట్టిభరతనందనుం డైనసుమతికి నింద్రద్యుమ్నుండు పుట్టె. వానికిఁ బరమేష్ఠియు వానికిఁ బ్రతిహారుండును వానికిం బ్రతిహర్తయు వానికి నుత్పన్నుండును వానికి భవుండును వానికి గీతుండును వానికిఁ బ్రస్తారుండును వానికిం బృథుండును వానికి నక్తుండును వానికి గయుండును వానికి నరుండును వానికి విరోచనుండును వానికి ధీమంతుండును బుట్టిరి. అట్టిరాజన్యులవంశసంభవు లయినమానవులు స్వాయంభువమన్వంతరంబున డెబ్బదిమహాయుగంబుల నేకవంశపరంపరులై ప్రవర్తిల్లి రనిన మైత్రేయుం డిట్లనియె. 16

క. భువనైకవంద్య స్వాయంభువమన్వంతరనృపాలముఖ్యుల నెల్లన్
వివరించి చెప్పితివి నా, కవియెల్లం దెలిసె నింక నడిగెద నిమ్మున్. 17

మ. ధరణీమండలవిస్తృతంబు మఱి సప్తద్వీపరూపంబులన్
సరిదంభోనిధివర్షశైలవనవిస్తారంబులన్ దైత్యని
ర్జరగంధర్వపురక్రమంబుల సమస్తంబున్ వినంగోరెదన్
సరవిం జెప్పుఁడటన్న శిష్యునకు నాచార్యుండు దా నిట్లనున్. 18

క. నీయడిగినప్రశ్నలు మైత్రేయ శతాబ్దములనైనఁ దీఱదు చెప్పం
దోయజభవునకు నైనను, జాయలుగా వినుము కథల సంక్షేపంబుల్. 19

వ. అదియెట్లనిన జంబూప్లక్షశాల్మలకుశక్రౌంచశాకపుష్కరంబు లనెడుసప్తద్వీపంబులం బరివేష్టించి లవణేక్షుసురాసర్పిర్దధిదుగ్ధజలసముద్రంబు లేడు నొకటి కొకటి ద్విగుణవిస్తారంబులై యుండు నీసకలద్వీపమధ్యంబున జంబూద్వీపంబు విస్తరిల్లు. తదీయమధ్యంబునఁ గనకరత్నమయం బయినమేరుపర్వతం బుండు. 20

చ. అనుపమలీల నొప్పు కనకాద్రికి ముప్పదిరెండువేల యో
జనములు మీఁదివిస్తరము సన్నుతమై పదియాఱువేల యో
జనములు లోవిశాలము నిజంబుగ నంతియపాతు నున్నతం
బెనుబదినాల్గువేలు గణియింపఁగ యోజనము ల్మునీశ్వరా. 21

క. భూపద్మమునకు నడుమై, యాపర్వత మొప్పుఁ గర్ణికాకారమునం

గ్రహించి. 15 నేర్పరించెదన్ = విశదపఱిచెదను. 16 పరంపరులై = పరంపరగలవారై, ప్రవర్తిల్లిరి = ఉండిరి. 18 విస్తృతంబు = విరివి, సరిత్ = నదులయొక్కయు, అంభోనిధి = సముద్రములయొక్కయు, నిర్జర = దేవతలయొక్కయు, సరవిన్ = క్రమముగా. 19 తీఱదు = ముగియదు, చాయలుగాన్ = జాడగా - కొంచెకొంచెముగా. 20 పరివేష్టించి = చుట్టుకొని, ద్విగుణవిస్తారంబులు = రెండంతలవిరివిగలవి. 21 పాఁతు = భూమిలోపలిక్రుంగుడు, ఉన్నతము = ఎత్తు. 22 భూపద్మమునకున్ = పద్మాకారమైనభూమికి, కర్ణికాకారమునన్ = దుద్దువంటి యాకృతి

జూపట్టు యక్షకిన్నర, తాపసగంధర్వదేవతాసేవ్యంబై. 22

ఆ. ఎనయ శీతగిరియు హేమకూటంబును, నిషధపర్వతంబు నింగి మోచి
తనరు మేరునగము దక్షిణభాగంబునందుఁ బూర్వపశ్చిమాయతముల. 23

క. నీలాచలమును సితకుత్కీలంబును శృంగ మనఁగ క్షితిధరము నిలిం
పాలయనగోత్తరంబునఁ, గ్రాలుం బూర్వాపరములఁ గడుదీర్ఘములై. 24

వ. ఒక్కొక్కపర్వతంబు రెండువేలయోజనంబుల విస్తారోన్నతంబులు గలిగి యుండు దక్షిణోత్తరాయతంబులైన మర్యాదాపర్వతంబులు తూర్పున దేవకూటంబును బడమట జఠరపర్వతంబు నుండు వానినడుమఁ గనకాద్రిచతుర్భాగంబుల వర్షంబులు విలసిల్లు నెట్లనిన మేరుపర్వతంబునకు దక్షిణంబున భారతకింపురుషహరివర్షంబులు మూఁడును, నుత్తరంబున రమ్యకహిరణ్మయకురువర్షంబులు మూఁడును, తూర్పున భద్రాశ్వవర్షంబును, పడమటఁ గేతుమాలావర్షంబును, వానినడుమ మేరుచతుర్భాగంబులఁ దొమ్మిదివేలయోజనంబుల విశాలంబై యిలావృతవర్షంబును మెఱయును మఱియును. 25

తే. మందరముఁ దూర్పునను గంధమాదనంబు
దక్షిణంబున విపులభూధరము పశ్చి
మమునఁ బార్శ్వపర్వత ముత్తరమున మెఱయు
హేమధాత్రీధరంబున కివ్విధమున. 26

తే. ఆనగోన్నతశృంగంబులందు మెఱయు, బోధిజంబూకదంబన్యగ్రోధతరువు
లేచి వేయింటిమీఁద నూఱేసియోజనములపొడవున ఘనకేతనములువోలె.

క. జంబూవృక్షము పేరను, జంబూద్వీపం బనంగ జగములను బ్రసి
ద్ధంబు వహించె న్దద్వృక్షంబుఫలంబులు మహాగజప్రతిమంబుల్. 28

తే. ఆఫలంబులు హేమకూటాచలంబు, సానుభూములఁ దఱుచుగాఁ బడియఁబడి ర
సంబు ప్రవహించి జాంబూనదం బనంగ, మేరుశైలంబుచుట్టును మెఱసి యుండు.

ఉ. ఆరసపానులై గరిమ నచ్చటఁ ద్రిమ్మరుచున్న వారికి
న్జైరవు రోగము ల్చెమట చెందదు మేనులఁ బూతిగంధము
న్ఘోరజరాదిదోషములుఁ గూడవు ఖేచరవృత్తి గల్గి యో
ప్పారుదు రింద్రియోల్బణ మొకప్పుడు పుట్టదు తాపసోత్తమా. 30

తో, చూపట్టున్ = కనఁబడును, సేవ్యంబై = సేవింపఁదగినదై. 23 నింగిమోచి = ఆకాశము నంటి. 24 సితకుత్కీలంబు = తెల్లకొండయు, నిలింపాలయనగము = మేరుపర్వతము, క్రాలున్ = ప్రకాశించును. 25 మర్యాదాపర్వతంబులు = ఎల్లలుగానుండు కొండలు, చతుర్భాగంబులన్ = నాలుగుతట్టులను. 27 బోధిజంబూకదంబన్యగ్రోధతరువులు = రావి నేరేడు కడిమి మఱ్ఱి మ్రాఁకులు. 28 ప్రతిమములు = సమానములు. 29 సానుభూములన్ = చఱులనేలలయందు, పడియఁబడి = నలఁగునట్లుగాఁబడి. 31 పూతిగంధము = గదురుకంపు, ఘోరజరాదిదోషములు = భయంకరమైనముసలితనము మొదలైనలోపములు, ఖేచరవృత్తి = ఆకాశమునందు తిరిగెడు వర్తనము,

ఆ. ఆరసంబు పోఁకి నచ్చటిమన్నెల్లఁ, గాంచనంబ యట్టికారణమున
జగతిఁ బసిఁడిపేరు జాంబూనదం బన, సుప్రసిద్ధమయ్యె విప్రముఖ్య 31

వ. మఱియుఁ జైత్రరథగంధమాదనవైభ్రాజితనందనంబు లనునుపవనంబులు నరుణోదధరమహాభద్రనీలోదకమానసంబు లనుసరోవరంబులును గనకశైలంబునకుఁ బూర్వంబు మొదలుగా నాలుగుదిక్కులను నిలింపులకు నిత్యోపభోగంబులై యుండు నమ్మేరుకర్ణికకుఁ గేసరంబులై పూర్వభాగంబున సీతాంభముద్గత్కురరీమాల్యవద్వైకంకప్రముఖంబు లైనపర్వతంబులును దక్షిణంబునఁ ద్రికూటశిశిరపతంగరుచకనిషధాదు లైనశైలంబులును బశ్చిమంబున శిఖివాసోవైడూర్యకపిలగంధమాదనజారుధులు మొదలైననగంబులును నుత్తరంబున శంఖకూటవృషభహంసనాగకాలాంజనంబులు లోనుగాఁ గలకొండ లనేకంబులు నుండు. 32

చ. కనకనగంబుమీఁదఁ ద్రిజగన్నుతమై పదునాల్గువేలయో
జనములసంఖ్య నాయతవిశాలమునై కనుపట్టుచుండు న
య్యనిమిషరాజధాని సముదంచితకాంచనరత్నగోపురా
ద్యనుపమరమ్యహర్మ్యవివిధావరణప్రకరప్రసిద్ధమై. 33

వ. మఱియు విష్ణుపాదవినిష్క్రాంతయు శశాంకమండలప్లావయు నైనయాకాశగంగ చతుర్భేదంబై సీతయు నలకనందయుఁ జక్షువును భద్రయు నన నమరావతి నాల్గుదిక్కులం బ్రవహించి. 34

తే. ఖ్యాతి భద్రాశ్వభారతకేతుమాల, కురుమహావర్షముల మహీసరసిజంబు
నందు తేకులమర్యాద లైనగిరుల, బాహ్యభూములయందుఁ జూపట్టుచుండు. 35

వ. ఇత్తెఱంగున నాల్గుదెసల సీతాదివాహినీచతుష్టయంబు ప్రత్యంతపర్వతంబుల నడుమఁ బ్రవహించి యతిమనోహరంబై యుండు మఱియు సిద్ధచారణసేవితంబు లగుపురంబులు గాననంబు లనేకంబులు గల వవి లక్ష్మీవిష్ణుసూర్యాదిదేవతలకు నివాసంబులై యుండు గంధర్వయక్షరాక్షసాదులు నిరంతరవినోదంబులం

ఇంద్రియోల్బణము = రేతస్సుయొక్క ఉబుకుట. 30 కాంచనంబ = బంగారే, పసిఁడి = బంగారు. 32 నిత్యోపభోగంబులు = ఎల్లప్పుడు పొందుచున్న భోగములు గలవి. 33 అనిమిషరాజధాని = దేవతలపట్టణము, సముదంచిత ... ప్రసిద్ధమై = మిక్కిలి యొప్పినదైన బంగారుచే రత్నములు పొదిఁగి కట్టఁబడిన గోపురములు మొదలైనవానిచేతను ఈడులేని మనోజ్ఞములైన మేడలు మొదలైనవానిచేతను నానావిధములైన ఆవరణములచేతను ప్రసిద్ధిఁబొందినదై. 34 విష్ణుపాదవినిష్క్రాంత = విష్ణువుయొక్క అడుగులనుండి వెడలినది, శశాంకమండలప్లావ = చంద్రమండలమును తడుపునది. చతుర్భేదంబు = నాలుగు భేదములుగలది. 35 మహీసరసిజంబునందున్ = భూమియనెడు కమలమునందు, తేకులమర్యాదలు = తేకులయొక్క క్రమముగలవి, బాహ్యభూములయందున్ = బయటినేలలయందు. 36 వాహినీచతుష్టయంబు = నాలుగునదులు, నిరంతరవినోదంబులన్ = ఎడతెగని వేడుకలయందు, తగిలి = ఆసక్తులై, భౌమస్వర్గంబులు = భూసంబంధియైన స్వర్గములు - స్వర్గ

దగిలి క్రీడించుచుండుదురు భౌమస్వర్గంబు లైనకింపురుషాదివర్షంబులయందును.

ఆ. అధికపుణ్యమూర్తులకు విష్ణుభక్తుల, కందు నుండు టెల్ల నరిది గాదు
పాపకర్ములకును బది వేలజన్మంబు, లందునైన నుండ నలవిగాదు. 37

వ. వాసుదేవుండు భద్రాశ్వవర్షంబున హయగ్రీవరూపంబున, భారతవర్షంబునఁ గూర్మరూపంబునఁ, గేతుమాలావర్షంబున వరాహరూపంబునఁ, గురువర్షంబున మత్స్యరూపంబునఁ, దక్కినవర్షంబుల నానారూపధరుండై యుండు నట్టికింపురుషాదివర్షంబు లెనిమిదింట నుండు వారికి శోకంబును నాయాసంబును నుద్వేగంబును దీపనంబును లేక నిరాతంకమానసు లగుచుఁ బదియును బండ్రెండు వేల వత్సరంబులు పరమాయువులై సుఖియింతురు. అద్దేశంబుల భౌమోదకంబులే కాని వానలు లేవు భారతవర్షంబున. ప్రత్యేకంబ కులపర్వతంబులును మహానదులు ననేకంబులు గలవు. 38

సీ. మునినాథ హిమశైలమునునుండి దక్షిణాలవణాంబునిధిదాఁక నవసహస్ర
యోజనవిస్తీర్ణయుక్తమై భారతవర్షంబు మెఱయు నావర్షమెల్లఁ
గర్మభూమియు పుణ్యఘనులకెల్లను స్వర్గమోక్షంబులెల్లఁ బ్రత్యక్ష మతుల
దోషచిత్తులకు నధోలోకమార్గముల్ ప్రాపించుమునులు సుపర్వవరులు

తే. నిందె వర్తింపఁ గోరుదు రెల్లనాఁడు
జపతపోదానయజ్ఞాదిసకలకర్మ
ములు యథాశక్తిఁ గావించి వలసినట్టి
లోకముల నుండుదురు బుధశ్లోక వినుము. 39

తే. మలయము మహేంద్రమును శుక్తిమంతవింధ్య
పారియాత్రంబులును ఋక్షపర్వతంబు
సహ్యగిరియును నాఁగఁ బ్రశస్తి నెగడె
భరతఖండంబునను గులపర్వతములు. 40

వ. అందు శతద్రూచంద్రభాగాదులు మహేంద్రంబునను, వేదస్మృత్యాదులు పారియాత్రమ్మునను, నర్మదాసురసాదులు వింధ్యంబునను, తాపీపయోష్ణీనిర్వింధ్యాదులు ఋక్షంబునను, గోదావరీభీమరథీకృష్ణవేణ్యాదులు సహ్యంబునను, తామ్రపర్ణీకృతమాలాదులు మలయంబునను, త్రిసామాఋషికుల్యాదులు

మునకు భోగాస్పదములైన ప్రదేశములు. 37 అరిది = దుర్లభము, అలవి = శక్యము. 38 ఉద్వేగము = మనోవ్యథ - వగపు, దీపనంబు = ఆఁకలి, నిరాతంకమానసులు = భయములేని మనసుగలవారు, భౌమోదకంబులు = భూమియందలియూటనీళ్లు. 39 కర్మభూమియు = వైదికకర్మములను నడపుటయే ప్రధానకృత్యముగాఁగలభూమియే, పుణ్యఘనులకున్ = పుణ్యకర్మలచేత అధికులైనవారికి, అతులదోషచిత్తులకున్ = సరిపోల్పరాని పాపబుద్ధి గలవారికి, సుపర్వవరులు = దేవతాశ్రేష్ఠులు, ఎల్లనాఁడున్ = ఎల్లప్పుడును, యథాశక్తిన్ = శక్తికొలఁదిని, బుధశ్లోక = పెద్దలచేత

మహేంద్రంబునను, ఋషికుల్యాకుమారాదులు శుక్తిమంతంబునను నుద్భవించె.
మఱియు ననేకపుణ్యనదులు శతసహస్రంబులు గలవు. 41

క. ఇల నీభారతవర్షము, నలువుర వేయేసి యోజనంబులవెడలిన్
వెలయుచుఁ దొమ్మిదిదీవులు, గలయవి జలరాశిలోనఁ గడునధికములై. 42

క. ఇట్టిమహాద్వీపంబులు, నిట్టిమహానదులు గిరులు నిట్టిసుహిమలుం
బుట్టవు తక్కినభూముల, గట్టిగ నీవర్షభూమిఁ గల్గినరీతిన్. 43

క. చొక్కపుభారతవర్షం, బొక్కటి యగుఁ గర్మభూమి యుర్వీస్థలిలోఁ
దక్కినవి భోగభూములు, నిక్కంబుగఁ దెలిసికొనుము నీవని మఱియున్. 44

క. ధరలో జంబూద్వీపము, నరపన్నుత లక్షయోజనంబులు దానిం
దిరిగి లవణాబ్ధి యెంతయు, విరివిం గనుపట్టు లోకవిశ్రుతమహిమన్. 45

క. ఆక్షారోదధి కవ్వలఁ, బ్లక్షద్వీపంబు వలయభంగిఁ దనర్చున్
లక్షింపఁ దద్విశాలము, లక్షద్వయయోజనంబులం గనుపట్టున్. 46

క. మోదంబున మేధాతిథి, యాదీవికి రాజు వానియాత్మజులై బా
హాదర్పోజ్జ్వలు లేడుగు, రాదిత్యసమానతేజులై పుట్టుటయున్. 47

ఆ. ఆకుమారకులకు నాద్వీప మేడుభాగములు చేసి రాజ్యగౌరవములఁ
బెట్టుటయును వారిపేర వర్షంబులై, జగములందుఁ గడు బ్రశస్తి నొందె. 48

వ. తదీయనామధేయంబులు వినుము శాంతహయశిశిరసుఖోదయనందశివక్షేమక
ధ్రువవర్షంబు లయ్యె. అవ్వర్షంబులనడుమం బొలిమేరలై గోమేధచంద్రనారద
దుందుభిసోమకసుమనోవైభ్రాజంబు లనుసప్తవర్షాచలంబులు మెఱయు. ఆపర్వ
తంబు నుద్భవిల్లి యనుతప్తయు శిఖియు విపాపయుఁ ద్రిదివయుఁ గ్లమయు
నమృతయు సుకృతయు ననుమహానదులు సముద్రగామినులై ప్రవహించు
చుండు. మఱియు క్షుద్రనదులు పర్వతంబులు ననేకశతసహస్రంబులు గలవు. 49

క. ఆవర్షంబులమనుజులు, దేవతలుం దారు గలసి తేజోధికులై
జీవింతురు వారికి రోగావస్థలు లేవు ధర్మ మధికం బగుటన్. 50

సీ. ఆదీవిఁ బ్రవహించినట్టియేఱులనీరు ద్రావినమానవతతులు నిరత
సంతోషహృదయులై సార్వకాలంబును దుఃఖమెఱుంగరు దుర్వివేక
మణుమాత్రమును లేక యైదువేలేడులు పరమాయువై నట్టిబ్రదుకుఁ గలిగి
తేజరిల్లుదు రందుఁ ద్రేతాయుగమునకు సమకాలధర్మముల్ జరిగి వచ్చుఁ

బొగడఁబడినవాఁడా. 42 జలరాశిలోనన్ = సముద్రమునకంటె. 44 చొక్కపు = స్వచ్ఛమైన, ఉర్వీస్థలిలోన్ = భూప్రదేశమునందు. 46 క్షారోదధికిన్ = ఉప్పునసముద్రమునకు, వలయభంగిన్ = కడియమువలె. 49 పొలిమేరలు = ఎల్లలు, సముద్రగామినులు = సముద్రమును గూర్చిపోవునవి (లేక) సముద్రమును పొందునవి. 51 మానవతతులు=మనుష్యసమూహములు నిరత...హృదయులై=ఎల్లప్పుడు సంతుష్టి నొందినమనసుగలవారై, దుర్వివేకము = చెడ్డతెలివి-మూర్ఖతయనుట,

తే. గృతయుగాద్యవస్థలు లేవు సతతమును మనోహరములైన రాజధానులు వనములు
సంబుజాకరములు నెన్నియైనఁ గలవు, ఇందురూపంబుతో నుండు నందు శౌరి.

క. అందుల నార్యకకురరక, వింశకభావినులు నాఁగ విప్రమహీభృ
ద్బృందంబులు విట్ఛూద్రులు, సంవంబుగఁ బిలువఁబడుదు రాదేశమునన్. 52

క. జంబూవృక్షముతోడ సమానంబగుచున్నతము గల్గి మహానీయప్ల
క్షం బొప్పం బ్లక్షద్వీపం బన నాతరువు పేరఁ బరఁగు మునీంద్రా. 53

క. ప్లక్షద్వీపము నవ్వల, నక్షీణగభీరతామహత్వంబులతో
నిక్షురసవార్ధి మెఱయును, లక్షద్వయయోజనంబులవిశాలంబై. 54

సీ. ఆయిక్షురసవార్ధి యవ్వల శాల్మలద్వీపము మెఱయు నాదీవివిరివి
నాల్గులక్షలయోజనంబులు దానివపుష్మంతుఁ డేలు నాభూమివిభుని
సుతులైరి శ్వేతహరితులు జీమూతరోహితులు సుప్రభుఁడు వైద్యుతియు మాన
సుఁడు నాఁగ నేడ్వు రాక్షోణీశ్వరులపేర వర్షంబులై వారివారిదేశ

తే. ములు మెఱయు వానినడుమ గుముదము నున్న
మును వలాహకమును ద్రోణమును మహిషముఁ
గంకమును గకుద్వన్నగంబు నాఁగ
సప్తకులపర్వతములు ప్రశస్తి నొందు. 55

క. స్మయనాశలయ య్యోనిజయు యమాయామియును దృష్ణయును జంద్రయు శు
క్రయు నిర్వీర్యయును విమోహియు నన నాగిరులఁ బుట్టె నీనదు లేడున్. 56

తే. బ్రాహ్మణాదులు కపిలచారణకపీత, కృష్ణనామంబులు వహించి కీర్తిఁ బరఁగు
చుండుదురు వాయురూపియై పుండరీక, నయనుఁడా దీవియందు నున్నతి వహించు.

క. విను మేకాదశశతయోజనములయున్నతము గలిగి శాల్మలతరు వొ
ప్పును దానిపేర లోకములను వినుతికి నెక్కె శాల్మలద్వీపమనన్. 58

తే. శాల్మలద్వీపమంతవిస్తరముతో సురాంబునిధి చుట్టుకొనియుండు నాపయోధి
యవ్వలను దాని కినుమడియైనవిరివిఁ, దేజరిల్లుచు నాకుశద్వీప మమరు. 59

క. ఖ్యాతిగ తద్ద్వీపము మును, జ్యోతిష్మంతుండు తనదుసుతు లేడ్వురకుం
బ్రీతిమెయిఁ బంచిపెట్టిన, నాతనయులపేరఁ బరఁగు నావర్షంబుల్. 60

ఆ. వేణుమాల లంబనోద్భిదసైవ్రరథ,కపిలవిధృతిభానుకరము లనఁగ

అంబుజాకరములు=సరస్సులు, ఇందురూపంబుతోన్=చంద్రాకృతితో. 52 మహీభృద్బృందంబులన్=రాజసమూహములు, విట్ఛూద్రులన్=వైశ్యులును శూద్రులును, 54 ప్లక్షము=జువ్విమాను, అక్షీణ... మహత్వంబులతోన్=తగ్గనిలోఁతుతోడను గొప్పతనముతోను, ఇక్షురసవార్ధి=చెఱకుపాలసముద్రము. 56 స్మయనాశలు = శ్రమతమ పోఁగొట్టునవి. 57 పుండరీకనయనుఁడు = విష్ణువు, 58 శాల్మలతరువు=బూరుగుమాను. 59 సురాంబునిధి=కల్లుసముద్రము, పయోధి=సముద్రము, ఇనుమడి = రెండంతలు, వర్షసప్తకంబు = ఏడువర్షములు, అనఘచరిత = పాపరహితమైన నడవడిగలవాఁడా.

వర్షసప్తకంబు వర్ణింప నాదీవి, యందు వినుతికెక్కె ననఘచరిత. 61

క. ఆదేశంబులకును మర్యాదాగిరు లగుచు విద్రుమాగద్యుతిమా
నావిత్యపుష్పవంతకు, శాదహనానందమందరాద్రులు మెఱయున్. 62

క. శివయును విధూతపాపయుఁ, బవిత్రయును సుమతియునుం బాపహారయు హై
మవతియును విద్యుదంభయు, నవతీర్ణములయ్యె నేఱు లాశైలములన్. 63

తే. దైత్యదానవదేవగంధర్వయక్ష, సిద్ధసాధ్యాదులును దాము చెలిమిచేసి
మనుచు నుండుదు రాదీవిమనుజులెల్ల, వర్ణసంకరములు గానినిర్ణయముల. 64

తే. బ్రాహ్మణాదివర్ణంబులు పరఁగు దమిన, శుష్మిణస్నేహమందేహసురుచిరాభి
ధానముల బ్రహ్మరూపంబు దాల్చి శౌరి,యజ్ఞములఁ బూజలందుచు నతిశయిల్లు.

క. అంబరతలమందు కుశస్తంబం బాదీవి నున్నతం బైననిమి
త్తంబునఁ గాదె కుశద్వీపం బన లోకంబులందుఁ బ్రస్తుతికెక్కెన్. 66

తే. ఆకుశద్వీపమునకు నీడైనవిరివి, యమరి ఘృతవార్ధి పరివృతంబై తనర్చు
నాపయోనిధి కినుమడి యగువిశాలమై చెలఁగెఁ గ్రౌంచ మన్ద్వీప మనఘచరిత.

సీ. ద్యుతిమంతునకుఁ గూర్మిసుతులై మనోనుగుండును పీవరుండు నుష్ణుండు నంధ
కారుండు మునియును గౌశలుండును దుందుభియు నాఁగ నేడ్గురు భీమబలులు
జనియించి యాదీవి సప్తవర్షంబులు గావించి యేలి రాఖండములకుఁ
బొలిమేరలై క్రౌంచమును వామనము నంధకారంబు హయము రక్తము దివంబుఁ

తే. బుండరీకంబు నన నుండుఁ గొండలందు
ఖ్యాతియును గుముద్వతియును గౌరియును మ
నోజవయు సంధ్యయును రాత్రియును బ్రపుండ
రీకయును నన నదు లేడు జోకఁ బరఁగు. 68

ఉ. భూమిసురాదివర్ణములు పుష్కరపుష్కలధన్యతిష్యులన్
నామములన్ మునీశ్వర వినంబడు నచ్చట రుద్రరూపియై
శ్రీమహిళాకళత్రుఁడు వసించు మఖంబులఁ బూజలందుచున్
గామితసంపదల్ తపముఁ గైకొని సేయక గల్గ వేరికిన్. 69

క. మానుగ క్రౌంచద్వీపన, మానవిశాలంబు గలిగి మహనీయగభీ
రానూనదధిసముద్రము, తా నాద్వీపంబుచుట్టుఁ దనరుచు నుండున్. 70

క. లోకస్తుత యాజలనిధి, యాకడఁ దద్విగుణగుణితమైనవిశాల

---

63 అవతీర్ణములు=దిగినవి - ప్రవహించినవి. 66 అంబరతలము=ఆకాశప్రదేశము, కుశస్తంబంబు = దర్భగంట. 67 ఈడు=సమానము, ఘృతవార్ధిపరివృతంబు = నేతిసముద్రముచేత చుట్టంబడినది, పయోనిధికిన్ = సముద్రమునకు, ఇనుమడి=ఇబ్బడి-రెండంతలు. 68 జోకన్ = ఒప్పిదముగా. 69 శ్రీమహిళాకళత్రుఁడు = లక్ష్మీపతియైన శ్రీహరి, కామితసంపదలు = కోరినకలుములు. 70 మానుగన్ = ఒప్పిదముగా-సరిగాననుట, మహ ...సముద్రము = గొప్పదియైలోఁతుచేతతక్కువగాని పెరుగుసముద్రము, తనరుచున్ = అతిశయించును. 71 ఆకడన్ = అవల, తద్విగుణ...శ్రీకము

శ్రీకముగఁ జుట్టి యుండును, శాకద్వీపంబు భవ్యసంరక్షితమై. 71

మ. అతులప్రాభవవైభవానుభవరాజ్యశ్రీలచే ధన్యుఁడై
యతఁడా ద్వీపము నేడుభాగములుగా నర్థి న్విభాగించి యా
త్మతనూసంభవసప్తకంబునకు నిత్యప్రీతితో నిచ్చె నా
క్షితిపవ్రాతము పేర వర్షములుగాఁ జెల్వొందె నాదేశముల్. 72

వ. వానినామంబులు వినుము జలద కుమార సుకుమార మరీచక కుసుమోద సుమోద మహాద్రుమంబు లనంబరఁగు నద్దేశంబులకు మర్యాదాపర్వతంబులై యుదయజలధరరైవతాంభోంబికేయరమ్యకేసరీపర్వతంబులు మెఱయు. తదీయోద్భవంబులై కుమారియును సుకుమారియును నలినియును వేణుకియును ఇక్షువును ధేనుకయును గభస్తియు ననుమహానదులు ప్రవహించియుండు. 73

క. ఆయాఱుదీవులం గల, యాయావర్షంబులందు నతులమహిమలం
బాయనివేఱులు శైలని, కాయంబులు పెక్కువేలు గలవు మునీంద్రా. 74

సీ. అట్టిశాకద్వీపమందుఁ జాతుర్వర్ణ సముదయంబులు పుణ్యజనపదములుఁ
బుణ్యదేశములు నగణ్యంబు లదియు భౌమస్వర్గ మచ్చటిమనుజులందు
ధర్మంబె కాని పాతక మించుకయు లేదు మర్యాద లుడిగిన మనికి యొల్ల
రన్యోన్యవైరంబు లాత్మల భావింపఁ గడఁగరు హీనాధికములు లేవు

తే. మంగమాగధమానసమందగు లన, బ్రాహ్మణాదివర్ణంబు లుపన్యసింపఁ
బడుదివాకరమూర్తియై పద్మనాభుఁ, డచట యజ్ఞంబులను బూజ లందుచుండు.

క. శాకమహీజము పేరను, శాకద్వీపంబు నాఁగ సన్నుతికెక్కెన్
లోకస్తుత యాదీవికి, నాకడ దుగ్ధాబ్ధి మెఱయు నంతియ విరివిన్. 76

ఆ. ఆపయఃపయోధి యవ్వలదానికి, ద్విగుణగణిత మైనవిస్తరమున
సమరియుండుఁ బుష్కరాఖ్యమహాద్వీప, మచటిమహిమ చెప్ప నలవిగాదు. 77

సీ. ఆపుష్కరద్వీప మర్థితోఁ బాలించె సవనుఁడారాజన్యచంద్రునకును
వీరయుక్తుఁడు మహావీరధాతకుఁ దన నిరువురు పుట్టి రయ్యిరువురకును
సమభాగములుగ రాజ్యముఁ బంచిపెట్టిన దానికి మానసోత్తరనగంబు
మర్యాద యగును నమ్మధ్యభాగంబునఁ బరివేషమునుబోలెఁ బరఁగియుండు

గన్ = దానికి రెండంతలుగా గుణింపఁబడినదై విరివి కలిమిగలది గా - దానికి రెండంతలవిరివిగలది గా. 72 అతుల... శ్రీలచేన్ = సరిపోల్పరాని ప్రభుత్వముయొక్క ఐశ్వర్యమును అనుభవింపఁగలరాజ్యసంపద చేత, ఆత్మ... సప్తకంబునకున్ = కొమరులు ఏడుగురకును. 74 శైలనికాయంబులు = కొండలసమూహములు, 75 చాతుర్వర్ణసముదయంబులు = బ్రాహ్మణక్షత్రియవైశ్యశూద్రులనెడునాలుగువర్ణముల యొక్కసమూహములు, జనపదములు = పట్టణములు లేక గ్రామంబులు, అగణ్యంబులు = లెక్కింపనలవిగానివి, భౌమస్వర్గము = భూమిసంబంధియైనస్వర్గము, మనికి = ఉనికి, ఒల్లరు = అపేక్షింపరు, కడఁగరు = యత్నింపరు, ఉపన్యసింపఁబడున్ = చెప్పఁబడును, దివాకరమూర్తి = సూర్యమూర్తి. 76 శాకమహీజము = శాకవృక్షము, ఆకడన్ = అవతల. 78 మర్యాద = ఎల్ల, పరివేషము = గాలిగుడి,

తే. విరివి యక్కొండ కేఁబదివేలయోజ, నంబు లంతియపొడవునై యంబరంబు
మోచి సురసిద్ధగంధర్వఖేచరులకు, నునికియై యుండులోకైకవినుత మగుచు.

క. ఆరాజన్యతనూజుల, పేరఁ వర్షంబులయ్యె ఖేన ముడిగి బృం
దారకులయట్ల మానవు, లారాజ్యంబున వసింతు రనవరతంబున్. 79

ఉ. ఆరమణీయశైలమున కవ్వల నేలుచు నుండు నమ్మహా
వీరుఁడు వీరవర్ష మతివీరుఁడు ధాతకి యేలు నెమ్మెయిన్
వారల రెండుదేశముల వారల కెప్పుడు రోగశోకదు
ర్వారవిమోహదుష్టగుణవైరజరాదులు చెంద వెయ్యెడన్. 80

తే. తాపసోత్తమ పుష్కరద్వీపమనను
మానసోత్తరశైలంబె కాని యొండు
క్షుద్రగిరులును నదులును జూడ నరిది
యందు వసియించుమనుజు లానందకరులు. 81

క. మదిలోఁ గోరినయప్పుడె, ముదమున నిష్టాన్నపానములు సమకూరన్
బదివేలవత్సరంబులు, బ్రదుకుదు రాదీవి నున్నప్రజలు మునీంద్రా. 82

తే. దండనీతిశుశ్రూషావిధానములను
నిపుణవర్ణాశ్రమాచారనిర్ణయముల
నుడిగి వార్తావిహీనులై యుండుదురు మ
నుష్యు లమరులయట్ల వినోదములను. 83

క. మానుగ నచ్చట బ్రహ్మ, స్థానం బగువటము మెఱయుఁ దద్దేశమునన్
నానామునిసంసేవితుఁ, డైనజనార్దనుఁడు బ్రహ్మయై తా నుండున్. 84

క. ఆదీవిఁ దిరిగియుండును, స్వాదూదకజలధి దానిసమవిస్తృతమై
భూదేవ యిట్లు సప్త, ద్వీపముల నంబుధు లెక్కుడు నొనరు జలంబుల్. 85

తే. అబ్ధు లేడును జంద్రోదయాస్తకలిత
వేళలందును గాఁగినపాలఁ బోలె
మీఱి వేయింటిమీఁద నేనూఱువ్రేళ్ల
పొడవు పోటును నాటునై పొలుపుమిగులు. 86

క. అరుదైనశుద్ధజలసా, గర మవ్వలిభూమి కెల్లఁ గడపటిదెస నా

అంబరంబుమోచి = ఆకాశమునంటి. 79 బృందారకులయట్ల = దేవతలవలెనే, అనవరతంబున్ = ఎల్లప్పుడును. 80 వైరజరాదులు=విరోధము పగ మొదలగునవి. 81 ఒండుక్షుద్రగిరులు=ఇతరము లైన చిన్నకొండలు. 83 వార్తావిహీనులు = జీవనోపాయముచేత తక్కువైనవారు - జీవనోపాయ మును అపేక్షింపనివారు, 85 స్వాదూదకజలధి = మంచినీళ్లసముద్రము, సమవిస్తృతము = సమాన మైనవిరివిగలది. 86 చంద్రోదయాస్తకలితవేళలందున్ =చంద్రునిఉదయముతోడను అస్తమయము తోడను కూడినకాలములయందు-చంద్రుఁడు ఉదయించునప్పుడును అస్తమించునప్పుడును, పోటు= ఉబుకుట, ఆటు=అడుగు-అలలతగ్గుట అని యర్థము. పొలుపు=బాగు. 87 శుద్ధజలసాగరము =

వరణంబుఁబోలె నెంతయుఁ, బరివృతమై చక్రవాళపర్వత మమరున్. 87

ఆ. అయుతయోజనంబు లైనవిశాలంబు, దత్సమానవిస్తృతంబు గలిగి
యఖిలజంతుమాన్య మైనలోకాలోక, ధారుణీధరంబు దనరుచుండు 88

ఉ. కాంచనతుంగశృంగములు గల్గి ధరిత్రికిఁ గోటకైవడిన్
మించినచక్రవాళగిరిమీఁదను దారువుఁబెట్టె మూసిన
ట్లంచితమై బెడంగగు నజాండకటాహము దానివెల్పలన్
మించినయంధకార మతినిర్భరమై కనుపట్టు దట్టమై. 89

వ. అట్టిబ్రహ్మాండంబునందు సప్తసాగరసప్తద్వీపసమేతయు స్థావరజంగమాదినానాభూతసహితయు నైనభూమి ధాత్రియు విధాత్రియు ననునామంబులం బరఁగుచుండు నట్టిభూమండలంబునకు నుచ్ఛ్రాయంబు డెబ్బదివేలయోజనంబులందుఁ బదేసివేలయోజనంబులక్రింద నతలవితలనితలగభస్తిమంతమహాతలసుతలపాతాళంబు లనుసప్తలోకంబులు నుండు నవి శుక్లకృష్ణారుణపీతశర్కరశైలకాంచనవర్ణంబు లైనభూములం గలిగి యనేకభుజంగమదైత్యదానవనివాసంబులై యుండు వినుము. 90

ఉ. నారదమౌనినాథుఁ డొకనాఁడు రసాతలలోకసప్తకం
బారసి చూచి నాకుఁ దెలియన్ వినిపించిన వింటి సర్వబృం
దారకసిద్ధసాధ్యనరదానవనాయకు లున్నలోకముల్
భూరిభుజంగలోకములఁ బోలవు లాలితభాగ్యరేఖలన్. 91

శా. పాతాళంబులరాజధానులు బహుప్రాసాదయుక్తంబులై
చేతోమోద మొనర్చుభూషణములన్ జీనాంబరశ్రేణియున్
దైతేయోరగదానవావలికి హృద్యంబై తనర్చున్ మణి
వ్రాతంబు ల్గల వెన్నియైన నతిశుభ్రస్ఫారవర్ణంబులన్. 92

క. తోయజబాంధవుఁ డెండలు, గాయు ననుష్ణంబు లైనకాంతులతోడం
బాయక చంద్రుఁడు వెన్నెల, గాయును శైత్యంబు లేనికాంతులతోడన్. 93

మంచినీళ్లసముద్రము, ఆవరణము = వెలుగు. 88 అఖిలజంతుమాన్యము = ఎల్లజంతువులచేతను గౌరవింపఁదగినది, లోకాలోకధారుణీధరంబు = చక్రవాళపర్వతము, తనరుచున్ = వన్నెకెక్కుచు. 89 కాంచనతుంగశృంగములు = బంగారుమయములై ఉన్నతములైనశిఖరములు, దారువుపెట్టె = బరణివంటిపెట్టె, అంచితము = మనోజ్ఞము, బెడంగు = అందము, అజాండకటాహము = బ్రహ్మాండమనెడుకొప్పెర, అతినిర్భరము = మిక్కిలి యతిశయించినది. 90 ఉచ్ఛ్రాయంబు = ఉన్నతము. 91 లాలితభాగ్యరేఖలన్ = మనోజ్ఞమైనయదృష్టచిహ్నములచేత. 92 బహుప్రాసాదయుక్తంబులు = పెక్కులైన నగళ్లతోఁ గూడుకొన్నవి, చేతోమోదము = మనస్సంతోషము, చీనాంబరశ్రేణి = చీనదేశపుపట్టువస్త్రములసమూహము, హృద్యంబు = ఇంపైనది-మనోజ్ఞమైనది, మణివ్రాతములు = మణులసమూహములు, అతిశుభ్రస్ఫారవర్ణంబులన్ = మిక్కిలి స్వచ్ఛమై యతిశయించిన వన్నెలచేతను. 93 తోయజబాంధవుండు = సూర్యుఁడు, అనుష్ణంబులు = వేఁడిమిలేనివి, శైత్యము = చల్లదనము

ఆ. భక్ష్యభోజ్యలేహ్యపానీయచోష్యాదు, లతిమనోహరంబు లైనయట్లు
కలవు గంధసారకర్పూరకస్తూరి, కాదులందుఁ గొఱఁత లరయ లేవు. 94

క. వేడుకతో మేళంబులు, గూడి భుజంగీకుందకోరకరదనల్
ప్రోడలు సంగీతంబులు, పాడుదురు మృదంగవేణు పరివాదినులన్. 95

క. ఆసర్వాలయముల గడు, భాసిలు జలజాతకుసుమబంధురసురభి
వ్యాసక్తమత్తభృంగవి, కాసవిలాసంబు లైనకాసారంబుల్. 96

క. అరయ ననేకములు గల, వారూఢప్రసవఫలసమగ్రము లగుచున్
భూరిభుజంగమవరక, న్యారామములై తనర్చు నారామంబుల్. 97

క. ఈతెఱఁగునఁ బెంపారెడు, పాతాళంబుల కధోవిభాగంబున వి
ఖ్యాతుఁ డనంతుఁ డనంతవి, భూతిన్ విలసిల్లు నపరపురుషోత్తముఁడై. 98

ఉ. నెట్టన దైత్యదానవమునిప్రవరామరసిద్ధసాధ్యు ల
ప్పట్టున నిల్చి నిత్యము నుపాస్తులు సేయఁగ నుండు నవ్విభుం
డట్టియనంతదేవుని మహామహిమల్ గొనియాడ శక్యమే
యెట్టిమహానుభావులకు నేమని చెప్పఁగవచ్చు నాతనిన్. 99

సీ. చారుసహస్రమస్తకవిభూషణమణిచ్ఛాయలు దిక్కుల సందడింప
దివ్యహాలామదోద్వేలఘూర్ణితనేత్ర తారకాచయము నృత్యములు సలుప
నానాకిరీటవిన్యస్తప్రసూనసౌరభము లొండొంటితో రాయడింప
శరదభ్రశుభ్రనిశ్చలదేహవిస్ఫురద్ధాళధళ్యములు బిత్తరము లాడ
తే. నిబిడకటితటఘటితవినీలి కాంశు, కముల దిక్కులఁ జిమ్మచీఁకట్లు గ్రమ్మ

---

94 గంధసార...కస్తూరికాదులందున్ = మంచిగంధము కర్పూరము కస్తూరి మొదలైనవానియందు. 95 కుందకోరకరదనలు = మొల్లమొగ్గలవంటి దంతములుగలవారు, ప్రోడలు = నేర్పుగలవారు, మృదంగవేణుపరివాదినులన్ = మద్దెలపిల్లఁగ్రోవి యేడుతంతుల వీణలచేత. 96 జలజాత...విలాసంబులు = తామరపువ్వులవలని మిక్కుటమైనపరిమళమునందు ఆసక్తములై మత్తుగొనిన తుమ్మెదల యొక్క వికాసముచేత మనోజ్ఞములైనవి, కాసారంబులు=సరస్సులు. 97 ఆరూఢ...సమగ్రములు= ఎక్కిన (మీఁదనున్న) పూవులచేతను పండ్లచేతను పరిపూర్తినొందినవి, భూరి...రామములు=పెక్కండ్రు నాగరాజకన్యకలును వారిభర్తలునుగలవి, ఆరామములు=ఉపవనములు. 99 అప్పట్టునన్=ఆస్థానమునందు, ఉపాస్తులు=సేవలు. 100 చారు...ఛాయలు=మనోహరములైన తలలకు అలంకారములై యుండెడు మాణిక్యములకాంతులు, సందడింపన్=వ్యాపింపఁగా, దివ్య...చయము=దివ్యమైన మద్యపానమువలని మత్తుచేత సొంపుగలిగి తిరుగుడుపడుచున్న కంటి నల్లగ్రుడ్లగుమి, నృత్యములుసలుపన్= నాట్యమాడుచుండఁగా, నానా...సౌరభములు=అనేకములైన కిరీటములయందు ఉంచఁబడిన పువ్వుల పరిమళములు, రాయడింపన్ = ఒరసికొనఁగా, శరదభ్ర...ధాళధళ్యములు = శరత్కాలమేఘములవలె తెల్లనై చలింపని దేహముయొక్క స్ఫురత్తైనతళతళని కాంతులు, బిత్తరములాడన్ = విలాసముగా చేష్టింపఁగా, నిబిడ...అంశుకములన్ = దట్టమైన మొలను ధరింపఁబడిన నీలవస్త్రముయొక్క

శేషుఁ డత్యంతభాషావిశేషుఁ డగుచు, భూరిభూమండలం బెల్లఁ బూనియుండు.

క. కైలాసనగముమీఁదను, గ్రాలెడు నాకాశగంగ కాలువలపిధం
బై లాంగలముసలములు లిరు, గేలులఁ గనుపట్టు నతనికిని దివ్యములై. 101

క. అతఁ డొక్కొకపరి కోపో, ద్ధతుఁ డై నవిశేషతద్వదననిశ్వాస
ప్రతతులచేతఁ జరాచర, తతులకుఁ బాటిల్లుఁ బ్రళయదహనక్రీడల్. 102

క. ఆపరముఁడు సంకర్షణ, రూపంబున నుండు నాదిరుద్రుండై కాఁ
గోపించినపుడు ప్రళయము, దీపించు జగంబులెల్లఁ దెగు నందఱితోన్. 103

శా. హాలాపానమదోద్ధతిన్ ఫణివిభుం డత్యంతఘూర్ణాయమా
నాలంకారకటాక్షవీక్షణయుతుండై దేహ ముబ్బంగ భో
గాలిన్ విస్తృతిఁ బొందఁజేసిన సదైత్యామర్త్యమర్త్యంబుగా
నోలిన్ లోకములన్నియు శిరమునం దుఱ్ఱూఁత లూఁగన్ వెసన్. 104

వ. ఇవ్విధంబున నమ్మహానుభావుండు సకలపరిఖాసాగరపర్వతద్వీపవనారణ్యసమేతం
బును జరాచరభూతసంచారంబును బంచాశత్కోటియోజనవిస్తారంబును నైన
భూమండలంబు శిరోమండనం బైనపూవుదండచందంబున నందంబుగా
భరియించు. 105

క. ఈక్షితిమండలమంతయు, నక్షీణప్రౌఢిఁ దాల్చునట్టిమహిమ యా
చక్షుశ్శ్రవునకుఁ గల్గుట, సాక్షాద్విష్ణుప్రభావశక్తియసుమ్మీ. 106

ఉ. చంచలచారునేత్రలు భుజంగమకన్యలు సౌరభంబులన్
మించినచందనం బతనిమేన నలందుచు నుండఁ దన్ముఖా

కాంతులచేత, చిమ్మచీఁకట్లు = చిఱుచీఁకట్లు, క్రమ్మన్ = కమ్ముకొనఁగా, భాషావిశేషుఁడు = మాటల
చేత మించినవాఁడు, భూరిభూమండలంబు = విస్తారమైన భూగోళమును, పూని = వహించి. 101
క్రాలెడు = ఒప్పునట్టి, లాంగలముసలములు = నాఁగేలును రోఁకలియు, ఇరుగేలులన్ = రెండుచేతు
లందును, కనుపట్టున్ = కనఁబడును - ఉండుననుట. 102 ఒక్కొకపరి = ఒక్కొక్కసారి, ఉద్ధ
తుఁడు = నిక్కినవాఁడు, తద్వదన...చేతన్ = అతనియొక్క ముఖములవలని నిట్టూర్పు సమూహ
ములచేత, పాటిల్లున్ = కలుగును, ప్రళయదహన క్రీడలు = ప్రళయకాలమునందలి అగ్నియొక్క
లీలలు. 103 పరముఁడు = శ్రేష్ఠుఁడు, తెగున్ = నశించును. 104 హాలాపానమదోద్ధతిన్ =
మద్యపానముచేతఁ గలిగిన మత్తువలని నిక్కుచేత, ఫణివిభుండు = సర్పరాజు - శేషుఁడు, అత్యంత
...యుతుండై = మిక్కుటముగఁ ద్రిప్పఁబడుచున్న అందమైన కడకంటి చూపులతోఁగూడుకొన్న
వాఁడై, ఉబ్బంగన్ = ఉబ్బొంగఁగా, భోగాలిన్ = పడగలవరుసను, విస్తృతిఁబొందఁజేసిన్ =
విరియఁజేసినను, సదైత్యామర్త్యమర్త్యంబుగాన్ = దైత్యులతోడను బ్రాహ్మణులతోడను మనుష్యులతో
డను గూడుకొన్నది యగునట్టుగా, ఓలిన్ = వరుసగా, ఉఱ్ఱూఁతలూఁగన్ = ఉఱ్ఱట్లూఁగును. 105
పంచాశత్కోటియోజనవిస్తారంబు = ఏఁబదికోట్ల ఆమడల విరివిగలది, శిరోమండనంబు = శిరో
భూషణము. 106 అక్షీణప్రౌఢిన్ = తగ్గనిసామర్థ్యముచేత, చక్షుశ్శ్రవునకున్ = పామునకు -
శేషునికి, 107 చంచల...నేత్రలు = చలించుచున్న మనోజ్ఞములైన కనులు గలవారు, అలందు

భక్ష్యంచితవాయువుల్ పరిమళాస్పదఖేలన వృత్తిఁ బోలువా
సించు సమస్తదిక్కుల నశేషము లైనరసాతలంబులన్. 107

క. దుర్గుణవిరహితుఁ డగునా, గర్గుం డవ్విభునిగురువుగాఁ గొల్చి మహా
నర్గళము లైన జ్యోతి, శ్శాస్త్రంబులు శకునశాస్త్రమహిమలు నేర్చెన్. 108

ఆ. అట్టిశేషవాస మైనపాతాళంబు, క్రింద పుణ్యఫలనికృష్టములయి
యమునివిషయభూము లై ఘోరనరకంబు, లస్త్రవహ్నియుతము లై తనర్చు 109

వ. అట్టినరకలోకంబుల ననేకనరకభేదంబులు గల వెట్లనిన రౌరవంబును సూకరంబును రోధనంబును తాలంబును విశసనంబును మహాజ్వాలంబును తప్తకుంభంబును లవణంబును విలోహితంబును రుధిరాంభంబును నంధకారంబును వైతరణియు క్రిమిశంబును క్రిమిభోజనంబును అసిపత్త్రవనంబును కృష్ణంబును లాలాభక్షణంబును దారుణంబును పూయవహంబును వహ్నిజ్వాలంబును అధశ్శిరంబును సందంశంబును కృష్ణసూత్రంబును మహాతమంబును వీచీతమంబును అవీచియు శ్వభోజనంబులు మొదలైననరకంబు లనేకశతసహస్రంబులు కృతాంతకింకరభయంకరంబులును పాపకర్మఫలక్షణనివాసంబులు నై యుండు నందు. 110

ఆ. వినుము పక్షపాతమునఁ గూటసాక్షులఁ, గూడి బుధుల కియ్యకోలుగాని
తగవుచెప్పి సూనృతము దప్పి వర్తించు, వాఁడు గూలు రౌరవంబునందు. 111

ఆ. కుతికఁ బిసికి చంపి గురువుప్రాణముఁగొని, యావు నఱకి భ్రూణహత్య చేసి
నట్టినరులు రోధ మనునరకంబునఁ, బడుదు రవధిలేనిపాపములను. 112

తే. మద్యపానంబు చేసినమానవుండు, పసిఁడి దొంగిలువాఁడును బ్రహ్మహత్య
చేసినయతండు వీరితోఁ జెల్మి కాఁడు, సూకరం బనునరకంబు సొత్తు రనఘ. 113

క. గురుతల్పగతులు ధరణీ, వరవైశ్యులఁ జంపువారు వసుధేశధనా
హారులును సోదరిఁ బొందిన, నరులును బో తప్తకుంభనరకనివాసుల్. 114

తరలము. హితము భక్తియుఁ గల్గుమిత్త్రుల కెగ్గుచేసినవారలున్
సతుల నమ్మినవారలుం జెఱసాలఁ గాచినవారు దు
ర్వ్రతపరాయణు లైనవారును వాజిపణ్యులుఁ జొచ్చి సం
తతము భీకరతప్తలోహమునం జరింతురు దీను లై. 115

చుక్ = ప్రాయించు, తన్మఖా...వాయువులు = ఆచందనముగుండ వీచునట్టి మనోజ్ఞములైనవాయువులు, పరిమ...వృత్తిక్ = మంచివాసనకు స్థానభూతమైన విలాసముతోడి వ్యాపారముతో, వాసించుక్ = వాసనగొట్టును, అశేషములు = సమస్తములు. 108 మహానర్గళములు = గొప్పవియును ధారాళములును. 109 కృతాంతకింకరభయంకరంబులు = యమకింకరులచేత భయమును కలుగఁజేయునవి, పాప...నివాసంబులు = పాపకర్ములకు అనుగుణములైన యునికిపట్లు, 111 కూటసాక్షులక్ = తప్పుసాక్షులను, ఇయ్యకోలు = సమ్మతి, తగవు = న్యాయము, సూనృతము = సత్యము. 112 కుతిక = గొంతు, భ్రూణహత్య = కడుపులోని శిశువును చంపుట, అవధి = మేర. 114 గురుతల్పగతులు = గురుభార్యను పొందినవారు. 115 ఎగ్గు = కీడు, కాచినవారు = కాపలియున్నవారు. దుర్వ్రతపరాయణులు = చెడువ్రతములయందు ఆసక్తులు, వాజిపణ్యులు = గుఱ్ఱముల బేర

క. వేడుకతోడం గూఁతును, గోడలిఁ గామించువారు గురుజనములకుం
గీడొనరించినవారును, గూడి మహాజ్వాలయందుఁ గూలుదురు సుమీ. 116
ఆ. వేదవిక్రయులును వేదదూషకులు న,గమ్యగాము లైనకష్టమతులు
పోయి లవణనరకమునఁ గూలియుందురు, రధికపాపకర్ము లై మునీంద్ర. 117
తే. దేవతారత్నగురుజనద్విజసమాజ, దూషకులును మర్యాదలఁ ద్రోచి నడచు
వారుపరధన మాశించునోరకులు వి,లోహనరకాంతరమునఁ గూలుదురు సూవె.
క. దేవాతిథిఋషిపితృపూ,జావిరహితు లైనదుష్టజనములు క్రిమిభ
క్ష్యావేశమతులుఁ గూలుదు, రావల గతిలేక క్రిమిశ మనునరకమునన్. 119
క. సంతతముఁ జక్రసాయక, కుంతాసులు సేయుకారుకులు గూలుదు ర
త్యంతభయదవిశసననర, కాంతరమున వెసలలేక యయుతాబ్దంబుల్. 120
సీ. అపవిత్రదానంబు లందినవాఁడు నయాజ్యయాజకుఁడు వృష్టాన్న మొరుల
కిడక తా నొంటిమైఁ గుడిచినవాఁడు నక్షత్రసూచకుఁడు దుర్జనరతుండు
లవణంబు పాలు బెల్లము నెయ్యి మాంసంబు తిలలు తైలము చల్ల తేనె పెరుగు
విక్రయించినయట్టివిప్రుండు మార్జాలకుక్కుటచ్ఛాగాదికులవరాహ
ఆ. సారమేయపక్షిజాలంబుఁ బెంచిన, వాఁడు కరుణలేనివాఁడు విప్ర
వరుఁ డధోముఖాఖ్యనరకంబులోపల, నుండు ఘోరమైనయునికితోడ. 121
సీ. కైవర్తకుఁడును రంగముఁ జెప్పువాఁడును విషము పెట్టినవాఁడు వెలఁదివలన
బ్రతికెడువాఁడును బర్వకారియుఁ బాపసూచకుండును గ్రామయాజకుండు
నిల్లు గాల్చినవాఁడు హితునిఁ జంపినవాఁడు శకునజ్ఞుఁడును గ్రతుసమయములను
సోమ మమ్మినమహీసురుఁడు దారుణరుధిరాంభంబులోపల నవధిలేక
తే. చెందుదురు తేనెపెరలు రేఁచినయతండు
తొంటిమర్యాద లుడిపినదోషయుతుఁడు
గ్రామమునఁ గీడొనర్చినపామరుండు
వైతరణిఁ గూలుదురు బహువత్సరములు. 122
క. ఆచార్యనిందకులు వం,శాచారం బుడిగినట్టియధమాధములున్
ఏచికుహకములు పన్నెడు, నీచులుఁ గూలుదురు కృష్ణనిరయములోనన్. 123
క. నిరతము వనిలోఁ బఱచిన, నరుఁ డాయసిపత్రవనమునం బడియుండున్

ముచేయువారు. 117 అగమ్యగాములు = పొందరానివాని పొందినవారు. 119 క్రిమిభక్ష్యావేశమతులు = పురుగులను భక్షించుటయందు మిక్కిలి ప్రీతిగలబుద్ధిగలవారు. 120 కారుకులు = శిల్పులు, అయుతాబ్దంబులు = పదివేలేండ్లు. 121 అవి = గొఱ్ఱె, సారమేయ = కుక్క, జాలంబున్ = సమూహమును. 122 కైవర్తకుఁడు = చేఁపలఁబట్టి జీవించువాఁడు, రంగము = నాట్యము, పర్వకారి = ధనాదిలోభముచేత అపర్వమందు పర్వక్రియాప్రవర్తకుఁడు, సూచకుఁడు = కొండెము చెప్పువాఁడు, గ్రామయాజకుఁడు = ఊరిపురోహితుఁడు. 123 కుహకములు = కపటములు. 124 వనిన్ = వనమును, లోఁబఱచిన నరుఁడు = తక్కువపడఁజేసిన మనుష్యుఁడు = నూలపేయుట పొంద

ధన నౌరభ్రకమృగయులు, స్థితవహ్నిజ్వాలఁ గూలి చిక్కుదురు సుమీ. 124

క. వ్రతలోపం బొనరించిన, యతఁడు నిజాశ్రమము విడుచునతఁడును బాక
చ్యుతిఁ జేసి కుడుచునాతఁడు, సతతము గూలుదురు సూవె సందంశమునన్.

ఆ. పగలు నిద్రవోవుబ్రహ్మచారియు దివా, స్ఖలితమతియు మిత్రఘాతుకుండు
నాశ్రితఘ్నుఁ డైనయధమాధముండు శ్వభోజనమునఁ గూలి పోదు రనఘ.

వ. ఇవ్విధంబునం జెప్పంబడినరకంబులకంటె నత్యంతదారుణంబు లైనదుర్గతు లనేక
శతసహస్రంబులు గలవు. అందు నత్యంతదుష్కృతకర్ము లైనమానవులు యాత
నాగతు లై పడియుండుదు రవియన్నియు నొకటికొకటి కనుభవహేతుఘాతంబు
లై యుండు మఱియును. 127

క. పాతకము లెన్ని నరక, వ్రాతంబులు నన్ని గలవు వానివలన హీ
నాతిశయంబులు లేక సుఖాతీతములై భయంకరాకృతి నుండున్. 128

క. నరకముల నున్నవారలు, సురల నధోవదను లగుచుఁ జూతురు సురలున్
నరకస్థులఁ జూతు రధశ్శిరములతో నెల్లప్రొద్దుఁ జెచ్చెరఁ దమలోన్. 129

ఆ. పుణ్యపరులు స్వర్గమున కెట్టు లరుగుదు, రట్ల పాపకర్ము లైనవారు
ఘోరమైన నరకకూపనివాసులై, యవధి లేకయుందు రనఘచరిత. 130

క. హృదయమునకు సంతోషం, బొదవుట స్వర్గంబు దుఃఖ మొందుట నరకం
బది వినుము మేలు గీడును, సదమలయశ స్వర్గనరకసంజ్ఞలు సుమ్మీ. 131

క. ఏపునఁ దమదుష్కృతములఁ, బాపఁగ నర్హంబు లైనప్రాయశ్చిత్త
వ్యాపారంబులు విడిచిన, పాపాత్ములు నరకలోకపతితులు సుమ్మీ. 132

వ. తొల్లి స్వాయంభువాదు లైనమనువులును మహామునులును మనుష్యులపాత
కంబులకుం దగినప్రాయశ్చిత్తంబులు సకలలోకోపకారకంబులుగాఁ గల్పించి
రట్టిప్రాయశ్చిత్తవిధులవలనఁ బాపంబు లుపశమించుఁ బాపరహితులు పుణ్యలో
కసుఖంబు లనుభవింతురు వినుము. 133

లగువానికై పూచి కాచియుండు వృక్షములను నఱికిన మనుష్యుఁడు, ఔరభ్రకమృగయులు = గొఱ్ఱెలను మేపి జీవించువాఁడును వేఁటాడి జీవించువాఁడును. 126 దివాస్ఖలితమతి = పగలు రేతస్సును జార్చునట్టి బుద్ధిగలవాఁడు, మిత్రఘాతుకుఁడు = మిత్రుని జెఱుచువాఁడు, ఆశ్రితఘ్నుఁడు = తన్ను ఆశ్రయించినవానిని చెఱుచువాఁడు. 127 దారుణంబులు = భయంకరములు, దుర్గతులు = నరకములు, దుష్కృతకర్ములు = పాపకర్ములు, యాతనాగతులు = తీవ్రవేదనను పొందువారు, హేతుఘాతంబులు = కారణములైనవి. 128 హీనాతిశయములు = తక్కువ యెక్కువలు, సుఖాతీతములు = సుఖమును అతిక్రమించినవి - సుఖములేనివి. 129 అధోవదనులు = తలక్రిందైన మొగములు గలవారు, నరకస్థులన్ = నరకములయందుండువారిని, అధశ్శిరములతోన్ = క్రిందికివంపఁబడిన మొగములతో, ఎల్లప్రొద్దున్ = సర్వకాలమును. 130 నరకకూపనివాసులు = నరకముల నెడు నూతులయందు వసించువారు, అవధి = మేర. 131 సదమలయశ = నిర్మలమైన కీర్తిగలవాఁడా, సంజ్ఞలు = పేర్లుగలవి. 132 ఏపునన్ = గర్వముతో, దుష్కృతములన్ = పాపములను, పతితులు =

క. స్వాయంభువాదిమతములఁ, బ్రాయశ్చిత్తంబు లేనిపాతకములకుం
బ్రాయశ్చిత్తం బగునా, రాయణనామైకసంస్మరణము మునీంద్రా. 134

సీ. అధ్యాత్మవిదులచే నడఁగనిదురితంబు దానముల్ చేసినఁ బోనికీడు
ఘనతపోనియతిఁ గ్రాఁగనికలుషంబులు జపముచేసిన నశించనియఘంబు
లుపవాసములచేత సుడివోనికలుషముల్ పరహితంబులఁ బోనిపాతకములు
వ్రతములచేత నొవ్వనిదుష్కృతంబులు క్రతువులఁ బొలియనికల్మషములు
తే. దేవపూజలఁ బొలివోనికావలములు, బ్రాహ్మణోపాస్తిఁ జెడిపోనిపాపచయము
లచ్యుతానంత గోవింద హరి మురారి, యని తలంచిన యప్పుడే యడఁగిపోవు.

మ. సుతభక్తిన్ మనుజుండు తా జపతపోనుష్ఠానధర్మక్రియా
గతుఁడై విష్ణు భజింపఁగా నతనికిం గైవల్యభోగంబు న
చ్యుతమై యింద్రపదంబు గల్గుటఁ దదుద్యోగార్చనాకర్మముల్
శతసాహస్రము లైనవిఘ్నములతోఁ సంధిల్లఁ బోలుం జుమీ. 136

చ. హరి భజియించి నిత్యముఁ దదర్చనచేసి కృతార్థుఁ డైనయా
నరునకు నాకపృష్ఠగమనం బగుఁ జూవె యధఃపథంబునన్
మరలుట లింద్రభోగములు మానిన నంతకు నెక్కుడైనచో
మరిగి వసించుగాని మఱిమానుషభావముఁ బొందఁ డెన్నఁడున్. 137

ఉ. ఇమ్ముగ భక్తిబీజ మన నెన్నిక కెక్కినవాసుదేవనా
మంబు దివానిశంబు గరిమం జపియించునరుండు విష్ణులో
కంబున నుండుఁగాని నరకంబునఁ గూలఁడు వాని కెన్నిజ
న్మంబులనైనఁ బాపములు నాటవు పుణ్యపరుండు గావునన్. 138

క. కోపప్రసాదగుణములు, పాపంబును బుణ్యఫలము బహుసుఖదుఃఖ

పడినవారు. 134 నారాయణ నామైకస్మరణము = ఒక్కటి యైననారాయణనామమును స్మరించుట - నారాయణనామమునే పలుమాఱు తలఁచుచుండుట. 135 అధ్యాత్మవిదులచేన్ = తత్త్వానుసంధానక్రియలచేత, దురితము = పాపము, కీడు = చెఱుపు - పాపము, క్రాఁగని కలుషములు = నశించని పాపములు, అఘము = పాపము, ఉడివోని = చెడని, పరహితంబులన్ = పరోపకారములచేత, నొవ్వని = బాధనొందని - చెడని, పొలియని కల్మషములు = నశించని పాపములు, పొలివోనికావలములు = నశించని పాపములు, బ్రాహ్మణోపాస్తి = బ్రాహ్మణపూజ. 136 సుత = కొనియాడఁబడిన, ధర్మక్రియాగతుఁడు = పుణ్యకర్మలను పొందువాఁడు - పుణ్యకర్మలను చేయువాఁడనుట, భజింపఁగాన్ = సేవింపఁగా, అచ్యుతము = జాఱనిది - తొలఁగనిది, తదుద్యోగార్చనాకర్మములు = వానియొక్క ప్రయత్నపూర్వకములైన పూజాకృత్యములు. 137 నాకపృష్ఠగమనంబు = స్వర్గమునకు మీఁది మార్గమున పోవుట, అగుఁజూవె = కలుగునుజుమీ, అధఃపథంబునన్ = క్రింది మార్గమున, అంతకున్ = ఆయింద్రలోకమునకంటె, మరిగి = పరిచయముగలిగి. 138 బీజము = విత్తు - పుట్టుకకుహేతువు, ఎన్నికకున్ = గణనకు - ప్రసిద్ధికి, దివానిశంబు = పగలును రేయును, గరిమన్ = గురుత్వముతో. 139 కోపప్రసాదగుణములు = కోపగుణమును శాంతిగుణమును, దీపింప

వ్యాపారంబులు నరులకు, దీపింపఁగఁ జేయు జ్ఞానదృష్టి మునీంద్రా. 139

క. జ్ఞానము జ్ఞానమునకు నజ్ఞానమునకుఁ గారణంబు జ్ఞానాజ్ఞానా
ధీనము విజ్ఞానం బగుఁ, గాన నరుం డెప్పుడు జ్ఞాని గావలయుఁ జుమీ. 140

వ. అని యనేకవిధంబుల సుజ్ఞానప్రతిపాదనంబు చేయుచున్న గురునకు శిష్యుం డిట్లనియె. 141

క. మునినాథ నాకు నీచే, వినఁగలిగె సమస్తకథలు విస్పష్టముగా
నొనర భువర్లోకాదులు, వినవలతుం జెప్పవే వివేకప్రౌఢిన్. 142

వ. అనిన నతనికిఁ బరాశరుం డిట్లనియె. 143

క. మైత్రేయ వినుము పంకజ, మిత్రసుధాకరులరుచులు మెఱసి వెలుంగన్
బాత్రమగుచోటు సాగర, గోత్రద్వీపములతోడి కుంభిని యయ్యెన్. 144

ఆ. అవని యెంతపరిధి యైయుండు నింగియు, నంతవిరివితోడ నతిశయిల్లు
దృష్టిగోచరములు దివియును భువియును, గాన నెందుఁ జూడఁ గడలు లేవు.

వ. అట్టిభూమండలంబునకు లక్షయోజనంబుల సూర్యమండలంబు దివాకరునకుఁ జంద్రునకు నంతియదూరంబు సోమమండలంబుమీఁద నక్షత్రమండలం బన్ని యోజనంబులు దానికి రెండులక్షలయోజనంబులు బుధమండలంబు బుధమండలంబున కంతియదూరంబు శుక్రమండలంబు శుక్రమండలంబునకుఁ దావత్ప్రమాణంబున నంగారకమండలంబు దానికి రెండులక్షలయోజనంబుల బృహస్పతిమండలంబు దానికిఁ దదీయప్రమాణంబున శనైశ్చరమండలంబు దానికి శతసహస్రయోజనంబుల సప్తర్షిమండలంబు దానికి నంతియదూరంబున. 146

శా. వైభూత్యాధికుఁడై చరాచరతతు ల్వర్ణింప నుద్యత్తపో
లాభప్రాప్తి సహస్రదివ్యయుగము ల్కల్పాంతరస్థాయిగా
భూభాగగ్రహతారకామునిపదంబుల్ క్రింద వర్తింప మే
ధీభూతుం డగుచున్ ధ్రువుం డమరు జ్యోతిశ్చక్రసంయుక్తుఁడై. 147

వ. అట్టిధ్రువమండలంబునకుఁ గోటియోజనంబులమహర్లోకంబును దదీయద్విగుణితం

వెలుఁగన్ = వెలుఁగఁగా - ప్రకాశింప. 141 ప్రతిపాదనంబు = చెప్పట - స్వరూపమును నిరూపించి చెప్పట. 142 విస్పష్టముగాన్ = విశదముగా. 144 పంకజ ..రుచులు = సూర్యచంద్రుల కాంతులు, సాగర...కుంభిని=సముద్రములతోడను పర్వతములతోడను దీవులతోడను గూడినభూమి. 145 నింగియున్=ఆకాశమున్, కడలు=తుదలు. 146 తావత్ప్రమాణంబునన్ = అంతటిమేరను. 147 వైభూత్యాదికుఁడు = ఐశ్వర్యముచేత అధికుఁడు, ఉద్య...ప్రాప్తిన్ = అతిశయించిన తపః ఫలము కలిమిచేత, కల్పాంతరస్థాయిగాన్ = మరియొక ప్రళయము వఱకైన నిలుకడకలవాఁడుగా, క్రిందవర్తింపన్ = తనకు దిగువనుండఁగా, మేధీభూతుండు=మేధిగా చేయఁబడినవాఁడు - చలింపని యునికి గలవాఁడనుట. (మేధి= కళ్లములో పసులను గట్టుటకు పాఁతిన మేఁకు.) జ్యోతిశ్చక్రసంయుక్తుఁడు = జ్యోతీరూపములైన నక్షత్రములకు ఉనికిపట్టైన చక్రముతో కూడుకొన్నవాఁడు,

బైనపొడవున జనర్లోకంబును నుండు నందుఁ గల్పాంతనాశు లైనసనకాదియో
గిబృందంబు వసియించు నాజనర్లోకంబునకుఁ జతుర్గుణోత్తరంబై నయున్నతంబునం
దపోలోకంబు వర్తించు దానికి నాఱుమడుంగు లైనపొడవున సత్యలోకంబు
మెఱయు నందుల వసియించు మహాత్ములు పునరావృత్తిభయంబులు లేక
సానందులై యుండుదు రని చెప్పి మఱియు నిట్లనిరి. 148

సీ. పాదగమ్యం బగు మేదినీవలయంబు భూలోక మయ్యె నాభూమినుండి
వనజాప్తుదాఁక భువర్లోక మగుఁ బద్మమిత్రమండలినుండి మీఁద నయుత
సప్తద్వితీయయోజనముల ధ్రువుఁ డుండులోకంబుదాఁక స్వర్లోక మిట్టి
భూర్భువస్స్వర్లోకములు మూఁడు కృతకంపుజగము లాజనతపస్సత్యలోక
తే. ములును గృతకము లవిగావు మునివరేణ్య
యానడుమను మహర్లోక మడఁగుఁ గొంత
కొంత చెడిపోవకుండుఁ గల్పాంతవేళ
నివ్విధంబున లోకంబు లేడు సమరు. 149

క. అలఘుచరాచరభూతంబులఁ గలపదునాల్గులోకముల విశ్రుతమై
నలినభవాండం బీక్రియ, విలసిల్లుఁ గపిత్థఫలమువిధమున ఘనమై. 150

వ. అట్టిబ్రహ్మాండకర్పరంబునకు వెలుపల దశోత్తరగుణితం బైనవిస్తారంబున మహాజ
లంబు పరివేష్టించి యుండు నాజలంబులకుఁ బదిమడుంగు లెక్కువై నవిస్తీర్ణం
బున మహానలంబు చుట్టుకొనియుండుఁ దదీయబాహ్యంబున మహావాయువునట్ల
పొదివియుండు దానికిం బఙ్క్తిభాగాధికం బైనవిశాలంబున నాకాశంబు
చుట్టియుండు నీభూతపంచకంబుఁ బొదివి మహద్వస్తువు మెఱయు నామహత్తు
నకు బహిఃప్రదేశంబు ప్రధానపురుషపరివేష్టితం బై యుండు నన్నింటికి నాధా
రభూతయు ననంతరూపయు నైనవిష్ణుమాయాశక్తి సర్వాక్రాంతయై యుండు.

మ. మొదల న్బీజము గల్గియుండఁగఁగదా మోసెత్తి మూలంబుతో
విదితస్కంధము మించి కొమ్మల గడుఁ విస్తారమై పత్రసం

---

148 ఆఱుమడుంగులు=ఆఱంతలు, పునరావృత్తిభయంబులు=మరలపుట్టుటలు వెఱపును, సానందులు=సంతోషయుక్తులు. 149 పాదగమ్యంబు = అడుగును బొందఁదగినది, వనజాప్తుదాఁకన్ =సూర్యుని వఱకు, కృతకంపు జగములు = కృతకలోకములు, (కృతకము = చేయఁబడినది.) కృతకములవి గావు - అకృతకములనుట, ఆనడుమను మహర్లోకము = కృతకములును అకృతకములునైన ఆలోకములకు నడుమ మహర్లోకము ఉండును, అడఁగుఁగొంత = ఆమహర్లోకమునందు కొంతభాగము (అణఁగి పోవు) నశించును. 150 నళినభవాండంబు = బ్రహ్మాండము, కపిత్థఫలము విధమునన్ = వెలఁగ పండువలె. 151 కర్పరంబునకున్ = కొప్పెరకు, దశోత్తరగుణితంబు = నూఱింటి మీఁద గుణింపఁబడినది, విస్తారంబునన్ = విరివిచేత, పరివేష్టించి = ఆవరించి, పదిమడుంగులు = పదంతలు, తదీయబాహ్యంబునన్ = దానికి వెలుపల, పొదివి = చుట్టుకొని, పఙ్క్తిభాగాధికంబు = పదిపాళ్లు హెచ్చువ, సర్వాక్రాంత = అన్నిటిచేతను ఆక్రమింపఁబడినది. 152 మోసు = మొలక, మూలంబు

వడ నేపారుసుమంబులన్ ఫలములన్ భాసిల్లువృక్షంబునం
దుదయంబంది మహీం దరు ల్వనములై యొప్పారుచందంబునన్. 152

సీ. అరుదైన విష్ణుమాయాశక్తివలనను బ్రకృతిపూరుషుఁడు సంభవమునొందుఁ
దత్పురుషునకుఁ బ్రధానభూతము పుట్టు నతనికి మహదాదు లవతరించు
నందు నాకాశంబు నాకాశతత్త్వంబువలన గాలియు గాలివలన వహ్ని
యును వహ్నివలన నయ్యుదకము నుదకంబువలన భూమియు భూమివలనఁబుట్టు

తే. దేవదైతేయపితృనరాదికము లైన
సృష్టియందుఁ జరాచరశ్రేణి యెల్లఁ
బుత్రపౌత్రాంతరముల నుద్భూతమొందు
నిట్లు కడలేక బ్రహ్మాండకోట్లు మెఱయు. 153

ఆ. వ్రీహిబీజ మంకురించుచు మూలంబు, గలిగి నాళపత్రకాండకోశ
పుష్పతండులములఁ బొదలి యంతంబునఁ, జెడుచు బీజవృద్ధి చేసినట్లు. 154

ఉ. పంబినవిష్ణుశక్తి నొకపద్మభవాండము పుట్టు నమ్మహాం
డంబు విశాలమై చనునెడన్ శతకోటిసహస్రధావిలా
సంబులఁ బొందఁజేయునది సర్వము నట్ల బహుప్రకారరూ
పంబుల నుల్లసిల్లు నిరపాయతఁ గాలవశంబు పెంపునన్. 155

క. అని బ్రహ్మాండమహత్త్వము, వినిపించి పరాశరుండు పెండియు నతనిం
గనుఁగొని జ్యోతిశ్చక్రము, నినునిం జెప్పంగఁగోరి యిట్లని పలికెన్. 156

ఆ. నవసహస్రయోజనముల సూర్యునిరథం, బీష యొప్పుదాని నినుమడించి
యొనయ నూటయేఁబదేనులక్షలయోజనములు మొదలియక్ష మమలచరిత.

ఆ. అంచు లైదు నెమ్ము లాఱు నాభులు మూఁడు, గలిగి సూక్ష్మగమనకలిత మగుచు
సంయమీంద్ర వినుము సంవత్సరాకృతిఁ, గాలచక్రమందుఁ గ్రాలుచుండు. 158

తే. దాని రెండవయక్షంబు మానిచంద్ర
వినుము నలువదివేలయోజనము లగుచు

తోన్ = వేరుతో, స్కంధము = ప్రకాండము - బోదె, పత్రసంపదన్ = ఆకులకలిమిచేత, వి
పారుసుమంబులన్ = అతిశయించునట్టి పుష్పములచేతను, ఉదయంబంది = పుట్టి, తరులు = వృక్షములు.
153 అరుదు = ఆశ్చర్యము - వింత, సంభవము నొందున్ = పుట్టును, ఉద్భూతమొందున్ = పు
ట్టును, వ్రీహిబీజము = వరివిత్తనము, అంకురించుచున్ = మొలచుచు, నాళ...తండులములన్ =
కాఁడ ఆకు పొట్ట యెన్ను బియ్యము వీనిచేత, పొదలి = అభివృద్ధినొంది, అంతంబునన్ = కడపట.
155 పంబిన = సర్వవ్యాపకమైన, పద్మభవాండము = బ్రహ్మాండము, (అండము = గ్రుడ్డు,) సహ
స్రధా = వేయివిధములైన, నిరపాయతన్ = అపాయములేమిచేత. 157 ఈష = నొగ, ఇను
మడించి = ఇబ్బడించి, ఎనయన్ = కలయ, అక్షము = ఇరుసు (దీనికి బండి చక్రమని అపరమ
గు నొక అర్థము వ్రాయఁబడియున్నది, సందర్భమును బట్టి యిక్కడ నీయర్థమగుచున్నది.) 158
నెమ్ములు = కదకమ్ములు, నాభులు = తూములు, సూక్ష్మగమనకలితము = సూక్ష్మమైన నడకతో ఒప్పి

బెరయు మూడవయిరుసు దా నిరువదేను
వేలయోజనములతోడ వెలసియుండు. 159

తే. వర్షశీతోష్ణజాలముల్ వరుసతోడ, దత్తదృక్త్రయంబు తన్నాభులందుఁ
దగిలి కాలక్రమంబులు దప్పకుండఁ, దిరుగుచక్రంబు వక్రమై దిశలయందు.

వ. మఱియు నేఁబదివేలయోజనంబు లైనబండి కాఁడికి వలపలయును యిరుసువలప
లయును ధ్రువునిదృఢబంధంబు లైయుండు. యుగంబుడాపల గాయత్రియు
బృహతియు నుష్ణిక్కును జగతియు. త్రిష్టుప్పును అనుష్టుప్పును బజ్క్తియు నను
ఛందంబు లేడును రథతురంగంబు లైయుండు నట్టిరథచక్రంబు మానసోత్తర
శైలంబుమీఁదం దిరుగుచుండు నమ్మహానగంబునందు. 161

సీ. ప్రథమదిక్కున నుండు పర్జన్యపాలితప్రకటవస్వౌకసారాపురంబు
దక్షిణంబున నుండు దండధరాధీననిరుపాధిసంయమనీపురంబు
పశ్చిమంబున నుండుఁ బాశపాణిసురక్షితప్రసిద్ధము సుఖోదయపురంబు
ఉత్తరంబున నుండు నొగి సోమపాలిత శ్రీకరంబుగ విభావరిపురంబు

తే. ఇట్టిపురములు నాల్గు ననేకయోజ,నముల విస్తీర్ణములు గల్గి యమలమహిమఁ
దనరుఁ బుష్కరద్వీపమధ్యంబునందు, మానసోత్తరనగబాహ్యమండలములు.

క. ఈనగరంబులు నాల్గిట, భానుఁడు చరియించుచుండుఁ బ్రభ లేపారఁ
గాన నుదయాస్తమానము,లై నరులకుఁ దోఁచు జగము లన్నిటియందున్.

శా. జ్యోతిశ్చక్రసమేతుఁడై మెఱసి సూర్యుం డిట్లు త్రింశన్ముహూ
ర్తాతీతం బగునట్టికాలమున నిర్యాణంబు గావించుఖ
ద్యోతుం డెక్కడఁ దోఁచు నక్కడ దినం బుగ్రాంశుదీప్తిచ్ఛటా
వీతస్థానములెల్ల రాత్రు లగు నుర్వీభాగ మాద్యంతమున్. 164

వ. ఇట్లు ముప్పదిముహూర్తంబుల సూర్యుం డింద్రయమవరుణసోమపట్టణంబులకుం
గ్రమంబునఁ బ్రభాతమధ్యాహ్నసాయంకాలమధ్యరాత్రంబులఁ గావించు
చుండు. 165

క. తోయజహితుఁ డెవ్వారికి, నేయెడఁ గాన్పించె నది మునీంద్రా పూర్వం

నది, క్రాలుచు = వర్తించుచు. 159 బెరయుఁగా = ఉండును. 160 యుగంబు = కాఁడి, అమ్మ
హానగంబునందున్ = ఆగొప్పకొండయందు. 162 పర్జన్యపాలిత=ఇంద్రునిచేత పాలింపఁబడు
చున్న, వస్వౌకసారాపురంబు = దేవతల పట్టణము, దండధరాధీన నిరుపాధి = యమునియధీనమైన
యుపాధిలేనిదైన, పాశపాణి = వరుణునిచేత, సోమపాలిత శ్రీకరంబుగన్ = శివునిచేపాలింపఁ
బడి సంపద కలుగఁజేయునదిగా, బాహ్యమండలములు = బయటిప్రదేశములుగలవి. 163 ప్రభ
లు = కాంతులు, ఏపారన్ = అతిశయింపఁగా. 164 త్రింశన్ముహూర్తాతీతంబు = ముప్పది ముహూ
ర్తములచేతఁ గడచినది, నిర్యాణంబుగావించున్ = అస్తమించును, ఖద్యోతుండు = సూర్యుఁడు,
ఉగ్రాంశు దీప్తిచ్ఛటా వీతస్థానములు = సూర్యుని కిరణసమూహములచేత పోఁగొట్టఁబడిన చోటులు -
సూర్యప్రకాశములేనితావులు. 166 తోయజహితుఁడు = సూర్యుఁడు, పూర్వంబు = తూర్పు, అప్ప

బై యమరు నదృశ్యంబై, పోయిన దెస పశ్చిమంబు భూజనములకున్. 166

తే. కాన మేరువు మర్త్యలోకమున కెల్ల
నుత్తరంబట్టికనకాద్రియుపరియందు
బ్రహ్మసభయుండు దానికిఁ బద్మహితుఁడు
తాఁ బ్రవర్తించుచుండుఁ బ్రదక్షిణముగ. 167

చ. ఇనుఁ డనిశంబు బ్రహ్మసభ కెల్లఁ బ్రదక్షిణ మాచరింపఁగా
ననుపమదేవలీలఁ బితృయానములం జరియింప నుత్తరా
యణమును దక్షిణాయమునై కడ నున్నతనిమ్నవృత్తులం
దనరుచు నుండు నంబరపథంబునఁ గాలగతి న్మునీశ్వరా. 168

తే. మకరమాసంబు మొదలు యుగ్మంబు తుదిగ
నాఱునెల లుత్తరాయణమయ్యె రవికి
నందు రాత్రులు కుఱుచలై యహము లెక్కు-
డగుచు నడుచును గాలపర్యాయమునను. 169

తే. కర్కటం బాదిచాపంబు గడపలైన, యాఱుమాసంబులును దక్షిణాయనంబు
అందు నహములు గొంచెంబు లగుచునుండు, దినదినంబుల రేలు వర్ధిల్లుచుండు.

వ. మేషతులాసంక్రమణంబులు విషువ లట్టివిషువకాలంబుల దివారాత్రంబులు సమంబులై నడచు నయ్యహోరాత్రంబులు మేదినీభాగపర్యాయంబులు ముప్పదిముహూర్తంబులను ద్వాదశరాసులం బ్రవర్తిల్లు నొక్కొక్కరాశి యందు రెండునక్షత్రంబు లొక్కపాదంబు లెక్క నిరువదేడునక్షత్రంబులఁ గ్రమంబున ననుగమించు నుత్తరాయణంబున దివాకరుం డమందవిక్రముండై దివసంబులందు పదుమూఁడున్నరనక్షత్రంబు బదునెనిమిదిముహూర్తంబులఁ జరియించు రాత్రి శీఘ్రగమనుండై యన్నినక్షత్రంబులం దష్టాదశముహూర్తంబుల నిర్యాణంబు చేయుఁ జక్రసంచారవశంబున నహోరాత్రంబులు సమాధిక హీనంబులై వర్తించు. 171

శ్యంబై పోయినదెస = కనఁబడకపోయిన దిక్కు - అస్తమించినదిక్కు. 167 మర్త్యలోకమునకున్ = మనుష్యలోకమునకు, కనకాద్రి యుపరియందున్ = మేరుపర్వతముయొక్క మీఁదిభాగమునందు. 168 అనిశము = ఎల్లప్పుడు, ఉన్నత నిమ్నవృత్తులన్ = మిట్టపల్లముల వ్యాపారములతో - మిట్టలును పల్లములునుగా, అంబరపథంబునన్ = ఆకాశమార్గమున. 169 యుగ్మము = మిథునము, అహములు = పగళ్లు, కాలపర్యాయమునన్ = కాలక్రమమున. 170 చాపంబు = ధనుస్సు, కడపల = తుద, రేలు = రాత్రులు. 171 విషువలు = విషువత్పుణ్యకాలములు, దివాకరుఁడు = సూర్యుఁడు, అమంద విక్రముఁడు = మందముగాని విక్రమముగలవాఁడు - మిక్కిలి వేగము గలిగి ప్రకాశించువాఁడు, నిర్యాణంబు చేయున్ = అస్తమించును, సమాధిక హీనంబులు = కొన్నాళ్లు సమముగాను కొన్నాళ్లు ఎక్కువగాను కొన్నాళ్లు తక్కువగాను ఉండునవి. 172 కులాల

ఉ. పూని కులాలచక్రమునుబోలె రయంబునఁ గాలచక్రము
గ్రానిలవేగమై తిరుగు నానడుమం గడుమందయానుఁడై
భానుఁడు సంచరించుచు నభస్థ్సలినెల్ల వెలుంగఁజేసి తే
జోనిధియై సుమేరుగిరిచుట్టుఁ బ్రదక్షిణ మాచరింపఁగన్. 172

ఆ. తీవ్రవృత్తితోడఁ దిరుగుకులాలచ, క్రంబు [illegible]గతి ధ్రువుండు
మందగతిఁ జరించు మహనీయతరకాల, చక్రమధ్యమునను సంతతంబు. 173

వ. ఇవ్విధంబునఁ గాలాత్ముండైన ద్వాదశాత్ముని దర్శనాదర్శనంబు లైనదివారాత్రంబులువృద్ధిక్షయము నుపయునగుఁ దదీయమధ్యంబులు సంధ్యాకాలంబులయ్యెనండు.

క. భానుని తేజంబు బృహ, ద్భానుఁడు గొను రాత్రులందుఁ బావకుతేజం
బానలినాప్తుఁడు గైకొను, మానుగ దివసంబులందు మర్యాదలతోన్. 175

ఆ. కానఁ బద్మహితుఁడు ఘస్రకాలంబున, దీప్తిమంతుఁ డగుచుఁ దేజరిల్లు.
రాత్రులందు వీతిహోత్రుఁడు తేజంబు, గలిగి దూరమునకుఁ గానవచ్చు. 176

వ. ఉభయసంధ్యాకాలంబుల సూర్యాగ్నితేజంబులు జలంబులం బ్రవేశించి తదీయచ్ఛాయలు గగనతలంబునఁ బ్రతిబింబితంబులగుటం జేసి ప్రభాతసాయంకాలంబు లరుణారాగంబు లయ్యె నట్టిసంధ్యాకాలంబుల. 177

క. బాహుపరాక్రము లక్షయ, దేహులు మందేహనామధేయనిశాట
వ్యూహములు పెక్కుగోట్లు, త్సాహంబునఁ దొల్లి బ్రహ్మశాపమువలనన్. 178

వ. సూర్యమండలంబు భక్షింప సమకట్టి పొదువు నప్పుడు. 179

సీ. భూసురోత్తములు సంధ్యాసమయంబుల వైదికప్రణవపూర్వముగ వేద

చక్రము = కుమ్మరిసారె, ఉగ్రానిలవేగమ = భయంకరమైన గాలియొక్క వేగముగలది, కడుమందయానుఁడు = మిక్కిలి తిన్నని నడకగలవాఁడు, సుమేరుగిరి = మేరుపర్వతము. 173 తీవ్రవృత్తితోడన్ = అధికవేగము గలవర్తనముతో, సంతతంబు = ఎల్లప్పుడు. 174 కాలాత్ముండు = కాలస్వరూపుఁడు, ద్వాదశాత్ముని దర్శనాదర్శనంబులు = సూర్యునియొక్క చూచుటయుఁ జూడమియుఁ గలవి - సూర్యుఁడు కనఁబడుటయు కనఁబడమియుఁ గలవి. దివారాత్రంబులు = పగలు రేయును, తదీయ=ఆదివారాత్రములదైన. 175 బృహద్భానుఁడు = అగ్ని, పావకు = అగ్నియొక్క, నలినాప్తుఁడు = సూర్యుఁడు. 176 ఘస్రకాలంబునన్ = పగటికాలమందు, దీప్తిమంతుఁడు = ప్రకాశముగలవాఁడు, వీతిహోత్రుఁడు = అగ్ని. 177 ఉభయసంధ్యాకాలంబులన్ = ప్రాతస్సంధ్యాకాలమునందును సాయంసంధ్యాకాలమునందును, తదీయచ్ఛాయలు = ఆతేజస్సులవైనచాయలు, గగనతలంబునన్ = ఆకాశప్రదేశమునందు, ప్రతిబింబితంబు = ప్రతిబింబించినవి, ప్రభాతసాయంకాలంబులు = ప్రాతఃకాలసాయంకాలములు, అరుణరాగంబులు = ఎఱ్ఱనికాంతిగలవి. 178 అక్షయదేహులు = క్షయింపని దేహములు గలవారు, నిశాటవ్యూహములు = రాక్షసులమూఁకలు. 179 సమకట్టి = యత్నించి, పొదువునప్పుడు = ఆక్రమించు నప్పుడు. 180 భూసురోత్తములు = బ్రాహ్మణశ్రేష్ఠులు, వైదికప్రణవపూర్వముగన్ = వేదసంబంధియైన ప్రణవము ముందు కలుగునట్లుగా—

మాతయై విలసిల్లు మంత్రంబుచే భక్తి నర్ఘ్యంబు లిచ్చుచో నాజలములు
వజ్రంబులై దైత్యవరుల నందఱ వధియించి తేజంబు గావించు రవికి
నీచందమున యామినీచరశ్రేణికిఁ బ్రతిదినంబును గల్గుఁ బ్రాణహాని

తే. యగ్నిహోత్రంబులను బ్రథమాహుతుల వి
కర్తనాహ్వాయనంబయి కడునతనిక్
ఘనమయూఖంబు లెంతయుఁ గాంతి మెఱసి
భువనమంతయు నభివృద్ధిఁ బొందఁజేయు. 180

క. కావున బ్రాహ్మణులకు సం, ధ్యావిధు లొనరింపవలయుఁ దత్కాలమునన్
భూవినుత యగ్నిహోత్రము, గావింపఁగవలయు రెండు కాలములందున్. 181

ఆ. కాల మెఱిఁగి సంధ్య గావింప నేరక, యగ్నిహోత్రవిధియు నాచరింప
నొల్లఁడేని యెంతయోగ్యుఁడై యున్ననా, బ్రాహ్మణుండు ద్రోహి భాస్కరునకు.

వ. ఇట్లు భగవంతుం డైనయంశుమంతుండు పరమవైఖానసు లయినవాలఖిల్యాది బ్రాహ్మణోత్తములచేత సంరక్షితుండై కాలంబు గడపుచు జగంబులు పరిపాలించుచుండు నమ్మహాత్మునియుదయంబు మొదలుగా మూఁడేసిముహూర్తంబులపర్యాయంబునం బ్రాతస్సంగవమధ్యాహ్నాపరాహ్ణసాయాహ్నంబులను కాలపంచకంబు పదియేనుముహూర్తంబులై నడుచు రాత్రియు నంతియ కాలంబగు నుత్తరదక్షిణాయనంబులం జేసి దివసరాత్రంబులు హానివృద్ధులై నడుచు మేషతులాసంక్రమణంబులు రేలుఁ బగళ్లు సమంబులై యుండు నట్టివిషువకాలంబులు దేవపితృసంతర్పణజపతపోనుష్ఠానదానంబులకు యోగ్యంబులై ప్రవర్తిల్లు నని చెప్పి మఱియును. 183

తే. సప్తమునిమండలముమీఁద శతసహస్ర
యోజనంబులపొడవున నుండు ధ్రువుఁడు
అదిగదా విష్ణుపదమయ్యె నట్టివిష్ణు
పదమునందుఁ జరింతురు బ్రహ్మవిదులు. 184

సీ. సంతతంబును గాలచక్రమధ్యమున వేదియుఁబోలె ధ్రువుఁడెందుఁ దేజరిల్లు

తొలుత ప్రణవము నుచ్చరించుచు ననుట, వేదమాత = గాయత్రి, అర్ఘ్యంబులు = మంత్రోదకములు, వజ్రంబులు = వజ్రాయుధములు, తేజంబుగావించు = తేజస్సుకలుగఁజేయును, యామినీచరశ్రేణికిన్ = రాక్షససమూహమునకు, ప్రాణహాని = చావు, వికర్తనాహ్వాయనంబయి = రాక్షసులయొక్క రాయిడివలని బడలికతీఱి, మయూఖంబులు = కిరణములు, భువనము = లోకము. 183 అంశుమంతుండు = సూర్యుఁడు, వైఖానసులు = విష్ణుభక్తులు, సంరక్షితుఁడు = లెస్సగా రక్షింపఁబడినవాఁడు, పర్యాయంబునన్ = క్రమముగా, కాలపంచకంబు = కాలములయొక్క అయిదు - అయిదుకాలములును, యోగ్యంబులు = తగినవి. 184 బ్రహ్మవిదులు = పరతత్త్వము నెఱిఁగినవారు. 185 వేది = వేదిక - యజ్ఞకుండము, (దీనికి మఱియొక అర్థము అరుఁగు,) చరింతురు = మెలఁగు

నారదసనకసనందసనత్సుజాతాదు లెచ్చోటఁ బాయక చరింతు
రాకల్పపర్యంత మైనకాలంబు సుపర్వు లేలోకంబుఁ బాసి చనరు
భూర్భువస్స్వర్లోకములకెల్ల నున్నతస్థానమై యేవంకఁ దనరియుండు
తే. హరిపదధ్యానపూజాప్రయత్నవిముఖు, లైనవారికి దురవగాహప్రదేశ
మెద్ది యది నిరుపాధియై యెల్లప్రొద్దుఁ, బరఁగుచుండు విష్ణుదేవుని పరమపదము.
క. నిరతాష్టాక్షరవిద్యా, పరతంత్రులు చిత్సుఖానుభవనిత్యాత్మల్
హరిభక్తులు "తద్విష్ణోః, పరమం పద" మనుచు నెచట భక్తిఁ దలంతుర్. 186

వ. అట్టివిష్ణుపదంబున విష్ణుపాదాంగుష్ఠనిష్ఠ్యూతయును త్రిలోకాధారభూతయును సకలపాపనివారణయును దేవాంగనావిహారకారణయును నైనయాకాశగంగ నిర్భంగతరంగడోలాలోలమరాళజాలయై ప్రవహించి సర్వజ్ఞుం డైనవ్యోమకేశు జటామకుటమండితయై సంతతప్రాణాయామపరాయణు లైనసప్తమునిమండలంబు పరిపూరితంబుచేసి గ్రహతారకాలోకంబులాలోకించుచు నష్టాశీతిసహస్రయోజనవిస్తీర్ణం బైనశశాంకమండలం బాప్లావనంబుచేసి తదీయమయూఖస్రావసుధాధారాపూరధావళ్యధాళధళ్యంబులతోడఁ గనకాచలంబుమీఁదఁ బ్రవహించి యమరావతి నాల్గుదిక్కులందును సీతాలకనందాచక్షుర్భద్రాభిధానంబుల వాహినీచతుష్టయం బై జంబూద్వీపంబుఁ బరమపావనంబుఁ జేసి యలక

గుదురో, ఆకల్పపర్యంతము = ప్రసిద్ధమైన ప్రళయకాలము వఱకు, సుపర్వులు = దేవతలు, ఏవంక = ఏతట్టు-ఏచోటు అనుట, విముఖులు = మాఱుమొగము గలవారు - చేయనివారు, దురవగాహప్రదేశము = దుర్లభమైనచోటు, నిరుపాధి = ఉపాధిలేనిది - నిర్వికారమైనది, పరమపదము = ఉత్కృష్టస్థానము. 186 నిరత...తంత్రులు = ఎడతెగని అష్టాక్షర విద్యయందలి యాసక్తిగల వారు, చిత్సు...నిత్యాత్మలు = జ్ఞానామృతమును అనుభవించునట్టి చెడనిమానసములు గలవారు. 187 విష్ణు...నిష్ఠ్యూత = విష్ణుదేవుని కాలిబొటనవ్రేలిచే ఉమియఁబడినది - విష్ణుపాదమునందు పుట్టినది, త్రిలోకా...భూత = మూఁడులోకములకు నాధారమైనది, దేవాంగనా...కారణ = దేవతాస్త్రీలను విహరించుటకొఱకు పిలుచునది - దేవతాస్త్రీలకు క్రీడాస్థానము అనుట, నిర్భంగ...జాల = భంగము పొందని (అణఁపఁబడిన) అలలనెడి యుయ్యాలలయందు ఊఁగుచున్న హంసల గుంపులుగలది, సర్వజ్ఞుండు = అంతయుఁ దెలిసినవాఁడు, వ్యోమ..మండిత = ఆకాశమే శిఖగాఁగల వాఁడైన శివునియొక్క జడముడి యను కిరీటమునకు అలంకారమైనది, సంతత...పరాయణులు = ఎల్లప్పుడు ప్రాణాయామమునందు ఆసక్తులైనవారు, పరిపూరితము = పరిశుద్ధము, ఆలోకించుచున్ = చూచుచు - సమీపించియనుట, అష్టాశీతి...విస్తీర్ణంబు = ఎనుబదియెనిమిదివేల ఆమడల విరివిగలది, శశాంకమండలంబు = చంద్రమండలము, ఆప్లావనంబు = అంతట తడిసినదానిఁగా, తదీయ...తోడన్ = ఆచంద్రునివైన కిరణములనుండి కాఱుచున్న అమృతధారాప్రవాహముయొక్క తెల్లఁదనముచేత తళతళయనెడు కాంతులతో, కనకాచలంబు మీఁదన్ = మేరుపర్వతముమీఁద, సీతా...ధానంబులన్ = సీత అలకనంద చక్షువు భద్ర అను పేళ్లచే, వాహినీచతుష్టయంబు = నాలుగునదులు,

నంద సకలలోకానంద యగుచు దివ్యశతవత్సరంబులు త్రిపురమర్దను కపర్దంబున ధరియింపంబడి తపోమహాత్మ్యసాధితమనోరథుం డైనభగీరథుని ప్రయత్నంబునం జేసి మహీమండలంబున కవతరించి కపిలవిప్రులకోపాటోపవహ్నిజ్వాలామాలికా దగ్ధగాత్రు లైనసగరపుత్రులఁ బరమపవిత్రులఁ జేసి దక్షిణసముద్రంబునం గలసె నట్టి భాగీరథీతీరంబున. 187

ఉత్సాహ. దేవదేవుఁ డైనవాసుదేవుఁ డెల్లనాఁడుఁ ద
త్పావనైకతీరములఁ దపంబు లర్థిఁ జేయుభూ
దేవకోటికెల్ల ముక్తితెరువు చూపుచుం రమా
దేవితోడఁ గూడియుండు దేవకోటి గొల్వఁగాన్. 188

ఉ. గంగకుఁ బోయి యం దుచితకర్మగతిం మనుజుండు పుణ్యరూ
పాంగము లైనకాలములయందుఁ దిలోదకపిండదానముల్
సంగతభక్తితోడ నొకసారి యొనర్చినఁ దత్కులంబు ని
ర్భంగపవిత్రతామహిమ పాటిలనుండు ననేకకాలముల్. 189

క. శాంతిగ ద్వీపాంతరదే, శాంతరముల నుండియైన యాగంగ మదిం
జింతించిన జన్మత్రయ, సంతాపము లెల్లఁ బాసి చను మనుజులకున్. 190

క. గంగానది గంగానది, గంగానది యనుచు రేపకడ మేల్కనుచుం
గంగానదిఁ బ్రణుతించిన, మాంగల్యసుఖంబు లెల్ల మనుజుల కొదవున్. 191

వ. ఇట్లు త్రైలోక్యపావని యైనగంగానదికి జన్మస్థానం బైన విష్ణుపదంబున. 192

పరమపావనంబుగన్ = మిక్కిలి పవిత్రముగా, సకలలోకానంద = ఎల్లలోకములను సంతోషింపఁ జేయునది, దివ్య...వత్సరంబులు = నూఱుదేవతా సంవత్సరములు, త్రిపురమర్దను కపర్దంబునన్ = శివునియొక్క జడముడియందు, తపో...మనోరథుఁడు = తపస్సుయొక్క మహిమచేత సాధింపఁబడిన కోరికకలవాఁడు - అధికతపస్సుచేసి కోరికను నెఱవేర్చుకొన్నవాఁడు, అవతరించి = దిగి, కపిల ...గాత్రులు = కపిలమహామునియొక్క మిక్కుటమైన కోపముయొక్క విజృంభణముచేత కలిగిన నిప్పుమంటల వరుసలచేత కాలిన దేహములుగలవారు, పరమపవిత్రులన్ = మిక్కిలి పరిశుద్ధులనుగా. 188 ఎల్లనాఁడు = ఎల్లప్పుడు, తత్పావనైకతీరములన్ = దానిదైన కేవలము పరిశుద్ధములైన దరులయందు, అర్థిన్ = అనురక్తితో, భూదేవకోటికిన్ = బ్రాహ్మణ సమూహమునకు, ముక్తితెరువు = మోక్షమార్గమును, రమాదేవితోడన్ = లక్ష్మీదేవితో, కొల్వఁగాన్ = సేవింపఁగా. 189 ఉచితకర్మగతిన్ = తగిన కర్మలను నడపునట్టి విధముతో, పుణ్యరూపాంగములు = పుణ్యమును నిరూపించునట్టి స్వరూపముగలవి, తిలోదకపిండదానములు = నువ్వులునీళ్లు విడుచుటయుఁ పిండములు పెట్టుటయును, సంగత = పొందిన, నిర్భంగ...మహిమ = కొఱఁతలేని పరిశుద్ధత్వముయొక్క మేలిమి, పాటిలన్ = కలుగఁగా. 190 శాంతిగన్ = ఓర్పుతో, చింతించినన్ = ధ్యానించినను, జన్మత్రయ సంతాపములు = మూఁడు జన్మములయందలి దుఃఖములు, పాసిచనున్ = తొలఁగిపోవును. 191 రేపకడన్ = ప్రాతఃకాలమున, ప్రణుతించినన్ = స్తోత్రముచేసినయెడ, మాంగల్యసుఖంబులు = శుభమును సౌఖ్యమును, ఒదవున్ = కలుగును. 192 త్రైలోక్యపావని = మూఁడులోకములను పరిశుద్ధ

మ. అతులాకాశము సర్వముఁ దనమయంబై కాలచక్రంబుతో
సతతంబుం హరి నాత్మలో నిడి యథేచ్ఛం శింశుమారప్రజా
పతి త్రైలోక్యసమున్నతిం మకరరూపవ్యక్తిమై యుండు వి
స్తృతుఁడై మీఁద ధ్రువుండు దావెలుఁగుఁ దత్పుచ్ఛాగ్రదేశంబునన్. 193

తే. సతతమును శింశుమారాఖ్యచక్ర మెపుడు
చంద్రసూర్యగ్రహాదినక్షత్రసమితిఁ
ద్రిప్పుచును దాను నొక్కటఁ దిరుగుచుండు
నన్నిటికి మీఁద ధ్రువుఁడును నట్ల తిరుగు. 194

వ. సూర్యచంద్రగ్రహనక్షత్రతారకాగణంబులు వాయునాళంబులచేత ధ్రువుని యందు దృఢబంధంబులై యుండును. 195

క. మును శింశుమారుఁ డబ్జా, క్షునకుఁ దపం బాచరించి జ్యోతిశ్చక్రం
బున నిల్చె ధ్రువుఁడు నవ్విధ,మునఁ గొల్చి తదీయపుచ్ఛమున విలసిల్లెన్. 196

వ. కావున సర్వాధ్యక్షుం డైనపుండరీకాక్షుండు శింశుమారచక్రంబునకు నాధారంబు శింశుమారుండు ధ్రువునకు నాధారంబు ధ్రువుఁడు సూర్యునకు నాధారంబు సూర్యుండు సదైవాసురమానుషంబైనలోకంబునకు నాధారంబై సమస్తభూతంబుల నన్నపానాదులఁ బరితృప్తులం జేయు నెట్లనిన. 197

చ. ఎనిమిదిమాసముల్ రవి మహీవలయంబునఁ గల్గుతోయముల్
దనకిరణంబులందుఁ గొని తక్కినమాసచతుష్టయంబునన్
ఘనతరవృష్టిరూపములుగా జలముల్ గురియింప లోకమె
ల్లను బరితృప్తిఁ బొందును జలంబును నన్నముఁ గల్గి పెంపుతోన్. 198

సీ. కాలాత్ముఁ డైనభాస్కరదేవుఁ డాత్మీయచండాంశువులచేత జగతియందుఁ

ములనుగాఁ జేయుఁనది. 193 తనమయంబు = తనయొక్క స్వరూపము నే అంతటఁ గనఁబడుచు నది, యథేచ్ఛన్ = ఇచ్ఛవచ్చినట్టు, త్రైలోక్యసమున్నతిన్ = మూఁడులోకములకు మీఁదిపొడువున, మకరరూపవ్యక్తిమై = మొసలిరూపముయొక్క తెలివిడితో - మొసలిరూపుతో, విస్తృతుఁడు = గొప్ప ఆకృతి గలవాఁడు, తత్పుచ్ఛాగ్రదేశంబునన్ = ఆశింశుమారప్రజాపతియొక్క తోఁక కొన యైనచోట. 194 శింశుమారాఖ్యచక్రము = శింశుమారము అను పేరుగల చక్రము, సమితిన్ = సమూహమును, ఒక్కటన్ = ఒక్కసారిగా. 195 వాయునాళంబులచేన్ = గాలిత్రాళ్లచేత, దృఢబంధంబు = గట్టికట్టుగలది. 196 అబ్జాక్షునకున్ = విష్ణువును గూర్చి, జ్యోతిశ్చక్రంబునన్ = నక్షత్రమండలమునందు. 197 సర్వాధ్యక్షుండు = అన్నిటికి నధిపతి, సదైవాసురమానుషము = దేవతల తోడను అసురులతోడను మనుష్యులతోడను గూడినది, భూతంబులన్ = ప్రాణులను. 198 రవి = సూర్యుఁడు, మహీవలయంబునన్ = భూమండలమునందు, తోయములు = నీళ్లను, వృష్టి = వాన, పరితృప్తిన్ = తనివిని, పెంపుతోన్ = అభివృద్ధితో. 199 కాలాత్ముఁడు = కాలస్వరూపుఁడు, చం

గలిగిన సకలోదకములఁ బీల్చి దెచ్చి యమృతాంశుమండలమందు నునుచు
నాయబ్జవైరియు వాయునాళంబుల నాకాశభాగంబునందు దాఁచు
మారుతసలిలధూమజ్యోతి సంయోగమునఁ జేసి జలధరంబులు జనించి

తే. వృష్టిసంస్కారకాలప్రవృత్తివలన, వాయుబంధంబులెల్లను వదలి నింగి
నున్నజలములు చెందుఁ బయోధరముల, దానఁ జేసియు జగతిని వాన గురియు.

మ. పొరి నూర్ధ్వాభిముఖంబులైన రవిదీప్తుల్ దివ్యగంగాసము
త్కరతోయంబులు పీల్చి తెచ్చి ధరమీఁదన్ జల్లుగాఁ జల్లినన్
ధరణీముఖ్యసమస్తఘస్రముల నభ్రశ్రేణి లేకుండియున్
దొరఁగున్ వృష్టి తదీయపుణ్యజలబిందుస్నానముల్ దివ్యముల్. 200

ఉ. కృత్తికనుండి చేసి యగు ఋక్షములందుఁ బయోధరావలీ
వృత్తి యొకండు లేక మహి వృష్టిమయంబగు దిగ్గజంబు లు
ద్వృత్తిమెయిన్ వియత్తలనదిన్ విహరించుచు నీరుచల్లు వి
ప్రోత్తమ దివ్యతీర్థ మది యోగ్యము స్నానముసేయఁ గల్గినన్. 201

క. మేఘములు గురియు వాన ల,మోఘములై భూమిభాగమున నిండినస
స్యౌఘంబులు నోషధులు ని,రాఘాటములై జనించునట్లుగఁ జేయున్. 202

చ. అవి ఫలపాకసాధకములై యభివృద్ధి వహింపఁ జేయుచున్
భువనములం బ్రజాజనపోషణకారణహేతుకంబులై

డాంశువులచేతన్ = తీక్ష్ణములైన కిరణములచేత, పీల్చి = ఆకర్షించి, అమృతాంశుమండలమునందున్ = చంద్రబింబమునందు, ఉనుచున్ = ఉంచును, అబ్జవైరి = చంద్రుఁడు, మారుత...చేసి = వాయువు ఆవిరి వెలుఁగు వీనియొక్కకూడికచేత, జలధరంబులు=మేఘములు, వృష్టి...వలనన్ = వాన చక్కఁగాఁ గురియఁదగిన కాలముయొక్క రాకచేత, వాయుబంధంబులు = గాలివలని నిర్బంధములు, నింగిన్ = ఆకాశమునందు, చెందుఁ బయోధరములన్ = మేఘములయందు పొందును, దానఁ జేసియుం = దానిచేతను, జగతిని = భూమియందు. 200 పొరిన్ = క్రమముగా, ఊర్ధ్వాభిముఖములు = మీఁదితట్టునకు తిరిగినవి, రవిదీప్తులు = సూర్యకాంతులు, జల్లుగాన్ = దట్టపుబిందువులు గలవానగా, ధరణీముఖ్య = భూమియందు శ్రేష్ఠుఁడైన మైత్రేయుఁడా, సమస్తఘస్రములన్ = రోహిణ్యాది సమస్తనక్షత్రములయందు సూర్యుఁడుండునపుడు పగళ్లయందు, అభ్రశ్రేణి = మేఘపఙ్క్తి, తొరఁగున్ = స్రవించును-వర్షించును, తదీయజలబిందుస్నానములు = ఆ కురియునట్టి జలబిందువులచేతనైన స్నానములు, దివ్యములు = స్వర్గసంబంధులు గనుక దివ్యాఖ్యములు, ఇట్టి దివ్యస్నానము చేసినవానికి నరకములేదని చెప్పఁబడియున్నది. 201 చేసి = వినుము, ఋక్షములందున్ = నక్షత్రములయందు, పయోధరావలీవృత్తి = మేఘపఙ్క్తియొక్క వ్యాపారము, ఒకండున్ = ఒకటియైనను, వృష్టిమయము = వానచేనిండినది, ఉద్వృత్తిమెయిన్ = నిక్కుతో, వియత్తలనదిన్ = ఆకాశగంగయందు. 202 అమోఘములు = మొక్కపోనివి - తక్కువకానివి, సస్యౌఘంబులు = పైరుల సమూహములు, ఓషధులు = మూలికలు, నిరాఘాటములు = అడ్డిలేనివి. 203 ఫలపాకసాధకములు = ఫలసిద్ధిని చేయునవి, భువనములన్ = లోకములయందు, ప్రజా...హేతుకంబులు =

యవిరళవృత్తి నొందుపట్టులైన నిమిత్తము విప్రకోటిచే
సవనములెల్ల నెల్లెడల సాగు సుపర్వులు తృప్తిఁ బొందఁగన్. 203

ఉ. కావున నిజ్జగంబుల మఖంబులు వేదములున్ వసుంధరా
దేవముఖైకవర్ణములు దేవతలుం బశుపక్షియక్షవృ
క్షావలి మీరగాఁగ సచరాచరకోటులు వృష్టిచేతఁ గా
దే వహింపఁ బెంపలరె వృష్టికి మూలమా భానుఁ డెమ్మెయిన్. 204

ఆ. ఇనుని తేరు నూటయెనుబదిమండల, గతుల నడుచు నుభయకాష్ఠలందు
నయనకాలవశత నారోహణావరో, హములవలన వత్సరముల నెపుడు. 205

క. నెలనెల నినునరదము తపసులు యతులు నా దివౌకసులు భుజగులు దై
త్యులు నచ్చరలును గంధర్వులు రక్షింపంగ భాస్కరుఁడు వెలుఁగొందున్. 206

క. హరిదివ్యశక్తిపెంపున, సరసీరుహబాంధవుండు సప్తగణములుం
బరివేష్టింపఁగఁ దేజో,త్కరుఁడై లోకముల యంధకారం బడఁచున్. 207

సీ. ఆదిత్యు లధిపతులై యుందు రావాలఖిల్యాదిమౌనులు కీర్తనములు
సేయుదు రప్సరస్స్త్రీలు నాట్యము లాడుదురు పరివారమై బెరసి పనులు
గావింతురు సురలు ఘనభుజంగాధిపు లరదంబునకు మోకులై వహింతు
రరుదొప్ప గంధర్వవరులు పాడుదురు యతులు సమస్తంబు గైకొని భరించి

తే. నడుపుచుండుదు రిబ్భంగి నలినహితుఁడు, శీతఘర్మాంబురోచులచేత విష్ణు
దివ్యశక్తిప్రభావసందీప్తుఁ డగుచు, నఖిలలోకంబులకుఁ దానరయై వెలుంగు. 208

వ. అనిన మైత్రేయుం డిట్లనియె. 209

ఉ. భానుని తేరు నీ విపుడుపల్కినసప్తగణంబులన్ సమా
ధానములన్ భరింప నతితాపహిమాంబుచయంబు దీప్తుఁడై
పూని వెలుంగునంచు మునిపుంగవ నీ విపు డానతిచ్చిన
ట్లైనఁ బయోజబాంధవుమహత్త్వము లేదని చెప్పవచ్చునే. 210

త్రజలయొక్క పుట్టుకకును బ్రతుకునకును కారణములైన క్రియలకు నిమిత్తములు, అవిరళవృత్తిన్ = స్థిరమైన వర్తనమును, సవనములు = యజ్ఞములు, ఎల్లెడలన్ = సర్వప్రదేశముల యందును. 204 మఖంబులు = యజ్ఞములు, వసుంధరా...వర్ణములు = బ్రాహ్మణాది ముఖ్యవర్ణములు, మీరగాన్ = ఎల్లగా - తుదగా, మూలము = ఆదికారణము. 205 ఉభయకాష్ఠలందున్ = దక్షిణోత్తరదిక్కులు రెంటియందును, ఆరోహణావరోహములవలనన్ = ఎక్కుట దిగుటవలన. 206 దివౌకసులు = వేవతలు. 207 సరసీరుహబాంధవుండు = సూర్యుఁడు, సప్తగణములున్ = తపసులు మొదలయిన యేడ్గురి సమూహములును, పరివేష్టింపఁగన్ = చుట్టుకొనఁగా, తేజోత్కరము = వెలుఁగు గుమి, అంధకారము = చీఁకటిని. 208 బెరసి = చుట్టుకొని, భుజంగాధిపులు = సర్పరాజులు, అరదంబునకున్ = రథమునకు, నలినహితుఁడు = సూర్యుఁడు, శీతఘర్మాంబురోచులచేతన్ = చల్లవేడినీళ్లరూపమైన కిరణములచేత, సందీప్తుఁడు = లెస్సగా ప్రకాశించువాఁడు. 210 అతితాపహిమాంబుచయంబున్ = మిక్కిలియుష్ణమును శీతలమునైన నీటిసమూహమును, దీప్తుఁడు = వెలుఁగువక్తి

వ. అనినఁ బరాశరుం డిట్లనియె. 211

చ. అమరులలోన నామిహిరుఁ డారయ నేమిగ నెక్కుడయ్యె నా
కమలహితుం డనంగ నధికారితనం బొనరించునంతమా
త్రమె యగు నమ్మహాత్మునిప్రతాపముఁ దేజము నెట్లుగల్గినన్
గమలభవాండమధ్యమునఁ గ్రమ్మినచీఁకటిఁ బాపనోపునే. 212

క. సప్తగణపరివృతుం డగు, సప్తాశ్వుఁడు నామధేయసాక్షి యగుచు సం
ప్రాప్తీకృతహరితేజో, దీప్తుండై వెలుఁగఁజేయు ధృతిలోకంబుల్. 213

తే. ఆదినారాయణాంశంబులై వెలుంగు, ఋగ్యజుస్సామవేదంబు లినునిమూర్తి
నుండి ప్రకటంబులై ప్రాతరాదులైన, మూఁడుకాలంబులును దేజమునఘటించు.

శా. భూదేవోత్తమ భూరిపావకశిఖాపుంజంబునన్ సంభవం
బై దీపం బొకయిక్కనుండి గృహమధ్యధ్వాంతముల్ బాపిన
ట్లాదామోదరుదీప్తిలో బహుసహస్రాంశంబు మార్తాండునం
దాదింబెట్టి మహాతమంబడఁచు బ్రహ్మాండాంతరాళంబునన్. 215

వ. కావునఁ జైత్రాదులైనద్వాదశమాసంబులఁ బ్రత్యేకంబ దేవర్షియక్షరాక్షసగంధర్వోరగాప్సరోగణంబులచేతఁ బరివృతుండై శీతోష్ణజలంబులు కిరణంబులుగా విష్ణుతేజోవిరాజితుండై దేవపితృమనుష్యలోకంబులకు నాప్యాయనంబు సేయుచుండును. అట్టిసూర్యకిరణములందు సుషుమ్న యనుకళ సుధాకరమండలంబునకు నభివృద్ధిభూతయై యుండు. 216

చ. అమృతమయంబులైనజలజాప్తమయూఖములం బ్రవృద్ధమై
యమరినచంద్రమండలసుధామృతముల్ సురకోటికృష్ణప
క్షమున భుజించి పెద్దయు వికాసము నొందునతండు శుక్లప

వాఁడు, పయోజ...మహాత్త్వము = సూర్యునిమహిమము. 212 మిహిరుఁడు = సూర్యుఁడు, ప్రతాపము = వేండ్రము, తేజము = తేజస్సును, కమల ..మధ్యమునన్ = బ్రహ్మాండమునడుమ, క్రమ్మిన = క్రమ్ముకొనిన. 213 సప్తాశ్వుఁడు = సూర్యుఁడు, సంప్రాప్తీ ... దీప్తుఁడు = పొందఁబడినదిగాఁ జేయఁబడిన శ్రీహరియొక్క తేజస్సుచేత వెలుఁగునట్టివాఁడై. 214 ఇనుని = సూర్యునియొక్క, ప్రకటంబులై = ప్రసిద్ధములై, ప్రాతరాదులు = ప్రాతఃకాలము మొదలైనవి, ఘటించున్ = కూర్చును. 215 భూరి...పుంజంబునన్ = విస్తారమైన నిప్పుమంటల సమూహమునందు, సంభవంబై = పుట్టినదై, ఇక్కన్ = స్థానమునందు, ధ్వాంతముల్ = చీఁకటిని, దీప్తిలోన్ = ప్రకాశమునందు, మార్తాండునందున్ = సూర్యునియందు, మహాతమంబు = గొప్పచీఁకటిని, అంతరాళంబునన్ = మధ్యప్రదేశమునందు. 216 విష్ణుతేజోవిరాజితుండు = విష్ణుతేజస్సుచేత ప్రకాశించువాఁడు, ఆప్యాయనంబు = తనుపును, సుధాకరమండలంబునకున్ = చంద్రబింబమునకు, అభివృద్ధిభూత = అభివృద్ధినిచేయునది. 217 జలజాప్తమయూఖములన్ = సూర్యకిరణములచేత, ప్రవృద్ధమై = చక్కఁగా పెరిగినదై, చంద్ర...సుధామృతముల్ = చంద్రబింబమువలనఁ గలిగి స్వచ్ఛమైన యమృతమును, పెద్దయున్ = మిక్కిలి, వికాసము నొందున్ = వికసించును,

తమున దివాకరప్రభలు గైకొని పుష్టివహించు నెంతయున్. 217

ఆ. అమృతకిరణువలన నర్ధమాసము తృప్తి, దేవతలకు మాసతృప్తి సకల
పితృగణములకును సతతంబు తృప్తిమ, ఋష్యలకు నమృతమయమయూఖములను.

సీ. వనజారి తేరియశ్వంబు లంభోగర్భసంభవంబులు కుందసన్నిభములు
మిథ్యాక్రమంబులై మెఱయుచు నౌత్తానపాది యాధారమై పటురయమున
సంచరించుచు నుండు సవ్యాపసవ్యభాగంబుల నారెండు కల్పకాల
పర్యంతమును దృఢబంధంబులై పంకజాప్తునియరదంబు హయులయట్ల
తే. యుండు నాసీతకరుని మయూఖసమితి, హానివృద్ధులనుండు నుష్ణాంశునట్టు
లంబుసంభూత మైనయాయమృతకరుని,పుష్టి కారణభూతమై పొలుచు నినుఁడు.

క. అందంద గృష్ణపక్షము, నందుఁ గళాశేషముగ సుధాంశము లగు న
య్యిందుకళలు పదియేనును, బృందారకకోటిచేతఁ బీతమగుఁ జుమీ. 220

ఆ. అమృతమయము లైనయర్కునికిరణంబు, లొనర శుక్లపక్షమునఁ బదేను
తిథులయందు వరుస ద్విజరాజుఁ దృప్తిగా, వించు దానఁ గళలు వృద్ధిఁ బొందు.

క. సితకరునిపదేనవకళ, పితృగణములచేత నెల్లఁ బీతంబగుటన్
క్షితిదేవముఖ్య యమవస, పితృతిథి యని చెప్పఁబడును బెద్దలచేతన్. 222

చ. అమవసనాఁడు చంద్రుఁడు లతావలియందు వసించి ప్రాఁకులం
దమృతము నించి సూర్యగతుఁడై చనుఁ గావున నెవ్వఁడేని ప
త్రము కొనగోరఁ గిల్లినను బ్రాహ్మణహత్య యొనర్చినట్టిపా
పమున నధోగతిం బడి విపద్దశ నొందు ననేక కాలమున్ 223

దివాకరప్రభలు = సూర్యకిరణములు, పుష్టివహించుట = బలియును. 218 అమృతకిరణువలనన్ = చంద్రునివలన, అమృతమయ = అమృతస్వరూపములైన, మయూఖములను = కిరణములచేత. 219 వనజారి = చంద్రునియొక్క, అంభోగర్భసంభవంబులు = జలగర్భమునఁబుట్టినవి—జలమయము లనుట, కుందసన్నిభములు = మొల్లపువ్వులనుబోలినవి, మిథ్యాక్రమంబులు = క్రమములేనివి - వెనఁ గొన్నవి, ఔత్తానపాది = ధ్రువుఁడు, పటురయమునన్ = మిక్కిలివేగమున, సవ్యాపసవ్యభాగంబులన్ = కుడియెడమతట్టులను, కల్పకాలపర్యంతమును = ప్రళయకాలమువఱకును, పంకజాప్తునియరదంబుహయులయట్లు = సూర్యునితేరిగుఱ్ఱములవలెనే, శీతకరుని మయూఖసమితి = చంద్రకిరణసమూహము, ఉష్ణాంశునట్టులు = సూర్యునివలె, అంబుసంభూతము = నీటివలనఁబుట్టినది, అమృత...పొలుచున్ = చంద్రునిబలుపునకు హేతువైనదైయుండును. 220 అందంద = పునఃపునః - మరల మరల, కళాశేషముగన్ = ఒక్కకళయొక్కమిగులుగా, సుధాంశములు = అమృతభాగములు, ఇందుకళలు = చంద్రునికళలు, బృందారకకోటిచేతన్ = దేవతాసమూహముచేత, పీతము = పానముచేయఁబడినది. 221 ద్విజరాజున్ = చంద్రుని. 222 సితకరుని = చంద్రునియొక్క, అమవస = అమావాస్య. 223 లతావలియందున్ = తీఁగలపఙ్క్తులయందు, నించి = నింపించి, చనున్ =

సీ. పావకుం డాదిముప్పదిమూఁడుకోట్ల నిర్జరులును గృష్ణపక్షమున నాసు
ధాంశునికళలు పాయక పాన మొనరింప ద్వికళావశిష్టుఁడై దీప్తి యడఁగి
సూర్యమండలమునఁ జొచ్చు నాసూర్యేందుసంగమంబును సర్వసంజ్ఞమయ్యె
నాపర్వకాలంబునందుఁ బదేఁవయమువపకళ భానునందుఁ గలియు
తే. నదినిమిత్త మమావాస్య యగుసుధాక
రుండు నాఁడెల్ల జలములోనుండి పిదప
లతలయందును భూరుహతతులయందు
నధివసించుఁ గళామాత్రుఁడై మునీంద్ర. 224
క. లతలును నోషధులును బశు, తతులు మనుష్యులును మఱియుఁ దక్కినజంతు
ప్రతతియు బ్రతుకును ద్రిజగ, ద్ధితనిర్మలమూర్తి యైనహిమకరువలనన్. 225
క. అనిలాగ్నిద్రవ్యంబుల, జనియించినరథమునను బిశంగాభములై
ఘనవాయువేగతురగము, లెనిమిది విలసిల్లనుండు నిందుజుఁ డెలమిన్. 226
క. సోపాసంగంబుగ నప, రూపం బగుపడగతో హారులతో మిగులన్
దీపించుదివ్యరథమున, నేపారును దనుజమంత్రి యెంతయు గరిమన్. 227
తే. పద్మరాగవర్ణంబునఁ బరఁగు హారుల, తోడ నెనిమిదియంచుల దొరసి వహ్ని
సంభవంబైన కాంచనస్యందనంబు, నందు నంగారకుఁడు చెలువారుచుండు. 228
క. ఘనపాండురవర్ణములౌ, నెనిమిదిగుఱ్ఱముల నమరి హేమమయంబై
తనరినరథ మెక్కి గురుం, డొనరఁగ నేఁ డాది రాశినుండి చరించున్. 229
తే. శబళవర్ణంబులై నభస్సంభవంబు
లైనఘోటకములతోడఁ బూన్చు నరద

తగుట - ఒప్పునుట, పత్రము = ఆకు, విపద్దశన్ = ఆపదను. 224 పావకుండు = అగ్ని, నిర్జరులును=దేవతలును, సుధాంశునికళలు = చంద్రునికళలను, ద్వికళావశిష్టుఁడు = రెండుకళలచేత మిగిలినవాఁడు, దీప్తి = ప్రకాశము, సూర్యేందుసంగమంబును = సూర్యచంద్రులయొక్కచేరికయు, పర్వసంజ్ఞము = పర్వమనుపేరుగలది, భూరుహతతులయందున్ = వృక్షసమూహములయందు, అధివసించున్ = నివసించును - ఉండును, కళామాత్రుఁడు = ఒకకళమాత్రముకలవాఁడు. 225 ప్రతతి = తతి - సమూహము, త్రిజగ...మూర్తి=మూఁడులోకములకు మేలుచేయునట్టి స్వచ్ఛమైన యాకృతి గలవాఁడు, హిమకరువలనన్ = చంద్రునివలన. 226 పిశంగాభములు=గోరోజనపువన్నెగలవి, ఇందుజుఁడు = చంద్రునికొడుకు - బుధుఁడు. 227 సోపాసంగంబుగన్ = అమ్ములపొదితోఁగూడినదిగా, అపరూపంబు = అపూర్వము, పడగతోన్ = టెక్కముతోను, హారులతోన్ = గుఱ్ఱములతోను, ఏపారున్ = అతిశయించును, దనుజమంత్రి = శుక్రుఁడు. 228 పద్మరాగవర్ణంబునన్ = కెంపువన్నెతో, దొరసి = కలిగి, వహ్నిసంభవంబు = అగ్నివలనఁబుట్టినది, కాంచనస్యందనంబునందున్ = బంగారు రథమునందు, చెలువారు = ఒప్పు. 229 పాండురవర్ణములు=తెల్లనివన్నెగలవి, హేమమయంబు = బంగారుతోఁ జేయఁబడినది, తనరిన = ఘనతకెక్కిన, ఏఁడాదిరాశినుండి=ఒక్కొక్కసంవత్సరము ఒక్కొకరాశియందుండి. 230 శబలవర్ణంబులు = చిత్రవర్ణములు కలవి, నభస్సంభ

మెక్కుడుమందవృత్తితో నినసుతుండు
మించి యత్యుగ్రుఁడై సంచరించుచుండు. 230

క. భృంగాభములై మెఱయుచు, రంగాష్టక మమరి ధూసరచ్ఛాయలచేఁ
బొంగారురథమునందుఁ జెలంగును స్వర్భానుఁ డతివిలాసముతోడన్. 231

తే. పర్వములయందు రాహువు భానుచంద్ర, మండలగ్రసనములకు మలయుచుండు
*నొనరఁగా సూర్యశశధరు లున్నఋక్ష, ములకుఁ దా వచ్చినప్పుడ మొనసి పట్టు.

తే. అనిలవేగంబు లగుచు లాక్షాదిశోణ, వర్ణములతోడిరొనిమిదివాహనముల
నమరి ధూమ్రపలాలవర్ణమునఁ దనరు, నరదమునందుండి కేతుగ్రహంబు మెఱయు.

వ. ఇట్టిసూర్యాదినవగ్రహనక్షత్రతారాధిష్ణ్యాదులు ధ్రువునందు దృఢబంధంబులై నవాయునాళంబు లాధారంబులుగా నుచితసంచారంబులుగాఁ బ్రవర్తిల్లుచుండు.

క. చక్రధరునాజ్ఞ జ్యోతి, శ్చక్రం బీరీతిఁ దైలచక్రముగతి ని
ర్వక్రముగఁ దిరుగుచుండు న,నుక్రమమున నాసమీరణునివశగతులన్. 235

శా. జ్యోతిశ్చక్రమునందుఁ దా నధికతేజోయుక్తమై లోకవి
ఖ్యాతిం జెందినశింశుమార మొనరంగా నర్థి నెవ్వారతి
ప్రీతిన్ రాత్రులు చూతు రాఘనులు గారే సార్వకాలంబు ని
ర్ధూతానేకకళంకులౌదురు మహాత్ముల్ వారివర్ణింపఁగన్. 236

సీ. అనయంబు శింశుమారాకృతి నున్నజ్యోతిశ్చక్రమును దదధిష్ఠితార్క-
చంద్రాదులును దివిజేంద్రాదిసురులును ధిష్ణ్యాదినక్షత్రదేవతలును

వంబులు = ఆకాశమునందుఁబుట్టినవి, ఘోటకములతోడన్ = గుఱ్ఱములతో, పూన్చినరదము = వహించునట్లు చేసినరథమును, మందవృత్తితోన్ = మెల్లనివర్తనముతో, ఇనసుతుఁడు = సూర్యునికొడుకు - శనైశ్చరుఁడు, అత్యుగ్రుఁడై = మిక్కిలిభయంకరుఁడై. 231 భృంగాభములు = తుమ్మెదవన్నెగలవి - నల్లనివి, తురంగాష్టకము = గుఱ్ఱములయెనిమిది - ఎనిమిదిగుఱ్ఱములు, ధూసరచ్ఛాయలచేన్ = బూడిదవన్నెచే, పొంగారు = పొంగు - అతిశయించు, చెలంగును = ఒప్పును, స్వర్భానుఁడు = రాహువు. 232 భానుచంద్రమండలగ్రసనములకున్ = సూర్యచంద్రబింబములను మ్రింగుటకు - గ్రహణముకొఱకు అనుట, మలయుచుండున్ = ఉత్సహించుచుండును - తమకపడుచుండును, శశధరుఁడు = చంద్రుఁడు, ఋక్షములకున్ = నక్షత్రములకు, మొనసి = పూని. 233 అనిలవేగములు = గాలివలెవేగముగలవి, లాక్షా...వర్ణములు = లత్తుకరొఱుపుచాయకలవి, ధూమ్రపలాలవర్ణమునన్ = పొగవన్నెయుఁ పూరికఱవన్నెయుఁగలసినవన్నెతో. 234 సగ్రహనక్షత్రతారాధిష్ణ్యాదులు = తొమ్మిదిగ్రహములయొక్కయుఁ ఇరువదియేడునక్షత్రములయొక్కయుఁ నక్షత్రస్థానములు మొదలగునవి, వాయునాళంబులు = గాలిత్రోవలు, ఉచితసంచారంబులుగాన్ = తగిన సంచారములు కలవిగా. 235 తైలచక్రముగతిన్ = గానుఁగవలె, నిర్వక్రముగన్ = వంకరలేక - సరిగా, సమీరణుని = వాయువుయొక్క. 236 శింశుమారము = శింశుమారచక్రమును, సార్వకాలంబును = ఎల్లప్పుడు, నిర్ధూతానేకకళంకులు = సమస్తదోషములును దూరముగా ఎగఁజిమ్మినవారు. 237 తదధిష్ఠితార్కచంద్రాదులు = దానియందు నిలిచినసూర్యుఁడు చంద్రుఁడు మొదలగువారు, విశ్వంభర =

* ఇందునందుండి సూర్యునియందు (?) నందునుండి సుధాకరునందు మెలఁగు. అని పాఠాంతరము.

విశ్వంభరయు మహాద్వీపంబులును బర్వతంబులు బహుసముద్రములు నదులు
వర్షంబులును బుణ్యవనదేశములు మానసాదిపుష్కరిణులు వేదములును
తే. భూర్భువాదిలోకంబులుఁ బుణ్యపాప, కర్మములు మేరగాఁ బద్మగర్భసృష్టిఁ
గలిగి నన్నియు నిందిరాకాంతుఁడైన, విష్ణుదేవునిరూపముల్ విప్రముఖ్య. 237
క. విష్ణుఁడె జ్యోతిశ్చక్రము, విష్ణుండే భువనగిరులు విష్ణుఁడె నదులన్
విష్ణుఁడె మహాపయోధులు, విష్ణుఁడె పూర్వాదిదిశలు విష్ణుఁడె జగముల్. 238
తే. సంయమీశ్వర యతులవిజ్ఞానమహిమ, వలన సకలంబు నైక్యభావము వహించి
నవి పృథగ్భేదరూపంబు లగుచు నామ, ధేయసంజ్ఞల వాగ్వృత్తిఁ దేజరిల్లు 239
తే. పుడమిమన్ను ఘటత్వంబుఁ బొంది యది క
పాలమై మఱి లోష్టరూపము వహించి
భాసపరమాణువృత్తులఁ బరఁగినట్టు
లొక్కటియుఁ బెక్కువిధముల నుల్లసిల్లు. 240
క. వనజభవుసృష్టివలనన్, జనియించినయీప్రపంచసంచారము లె
ల్లను విష్ణుమూర్తులగు నైనను వస్తువిభేదవృత్తి నడుచు మునీంద్రా. 241
వ. అని యిట్లు సంక్షేపంబుగా సకలంబును బరమోపదేశంబు చేసిన యాచార్యు
నకు శిష్యుం డిట్లనియె. 242

జడభరతోపాఖ్యానము.

సీ. దురితదూరుఁడు భరతుండు సాలగ్రామతీర్థంబునకుఁ బోయి దివ్యయోగ
విద్యావిలాసుఁడై విష్ణుని పరమాత్ము భజియించి మునుము క్తిఁ బడయలేక
జన్మాంతరంబున సద్బ్రాహ్మణుండయ్యె ననిమున్ను చెప్పితి రట్టులైన
విధమేమి యాతఁడు విప్రుఁడయ్యు గృహస్థధర్మంబు లైనబంధములఁ దగిలి
తే. యుండెనో కాక పరతత్త్వయోగవిద్య, నొంది కైవల్యసౌఖ్యంబు నొందెనో మ
హాత్ము యాచరితంబు నా కానతియ్య, వలయు ననుటయు నిట్లనిపలికె నతఁడు.
మ. అకలంకప్రమదంబుతోడ భరతుం డారీతి సంసార మొ
ల్లక కైవల్యసుఖంబుఁ గైకొనఁగ సాలగ్రామతీర్థంబునం

సమస్తమును భరించునది - భూమి, వర్షంబులు = భరతవర్షము మొదలగునవి, పుష్కరిణులు=సర
స్సులు, పద్మగర్భసృష్టిన్ = బ్రహ్మసృష్టియందు, ఇందిరాకాంతుఁడు = లక్ష్మీపతి - విష్ణువు. 238
మహాపయోధులు = గొప్పసముద్రములు. 239 ఐక్యభావము = ఒక్కటియగుట, పృథగ్భేదరూ
పంబులు = వేఱైనయితరరూపములు. 240 పుడమి = భూమి, ఘటత్వము = కుండతనము-కుండ
యగుట, భాస = తోఁచునట్టి, ఉల్లసిల్లున్ = ఒప్పును. 241 ప్రపంచసంచారములు = ప్రపంచ
మునందు సంచరించునవి, వస్తువిభేదవృత్తి = వస్తువులయందలిభేదవ్యాపారము. 243 దివ్య...విలా
సుఁడు = ఉత్తమమైనయోగవిద్యయందు క్రీడించువాఁడు, భజియించి = సేవించి, ఆచరితంబు=అత
నిచరిత్రము. 244 అకలంకప్రమదంబుతోడన్ = కళంకములేనిసంతోషముతో,
కైవల్యసుఖంబున్ = పరమపదసౌఖ్యమును, ఇహసౌఖ్యోపాయంబులు=ఈలోకమునందు పొందు

దొకపుణ్యాశ్రమభూమిచేరి యిహసౌఖ్యోపాయముల్ చింతసే
యక నారాయణు దివ్యమూర్తియెడ సోహంభావముం జేయుచున్. 244

శా. ఈరీతిన్ మునివృత్తి గైకొని త్రిలోకేశుం జగత్పావనా
కారున్ సాగరకన్యకాకుచతటీకస్తూరికాపంకవ
క్షోరమ్యుం బరమాత్మునిం గొలుచుచున్ శుద్ధాత్ముఁడై సాత్త్విక
ప్రారంభీకృతపుణ్యకర్ముఁ డగుచున్ భాసిల్లె యోగీంద్రుఁడై. 245

ఉ. కేశవ పద్మనాభ హరి కృష్ణ జనార్దన వాసుదేవ య
జ్ఞేశ సరోరుహాక్ష పరమేశ్వర యచ్యుత దేవ శ్రీహృషీ
కేశ యటంచుఁ జిత్తమున నెప్పుడుఁ బల్కుచు నుండుఁ గాని భూ
మీశుఁడు తప్పియైన నితరేతరవాక్యము లాడఁ డెన్నఁడున్. 246

క. హరిసంకీర్తన సేయుచు, హరిభక్తులగోష్ఠిఁ జెంది హరిపదపూజా
పరికరములు తగఁ గూర్చుచు, హరిసేవ దొలంగకుండె నతఁడు మునీంద్రా. 247

ఆ. కర్మహేతుకములు గానికర్మంబులు, నడపి పాశబంధనములు ద్రెంచి
సంగమంబు లుడిగి సకలజీవంబుల, యందు సమమనస్కుఁ డగుచు నుండె. 248

వ. అట్లుండి యమ్మహీపతి యొక్కనాఁడు మధ్యాహ్నసమయంబున నొక్కపర్వత సమీపంబునఁ బ్రవహించునట్టి పుణ్యనదీజలంబులఁ దీర్థంబాడి తత్తీరంబునఁ గాలోచితకర్మంబు లాచరించుచున్న సమయంబున. 249

ఆ. ఈనసైన యొక్కయేణి నిరంతర, ప్రసవవేదనలఁ గరంబు నొచ్చి
యడవినుండి దప్పి నరుదెంచి నదిలోనఁ, దఱియఁ జొచ్చి నీరు ద్రావునపుడు.

క. కకుబంతఘూర్ణితోగ్ర, ప్రకటితలయకాలరుద్రపటునినదగతిన్

దగిన సౌఖ్యములకు అనుకూలమైన మార్గములను, చింతసేయక = విచారింపక - తలఁపక, సోహంభావమున్ = అదియేనేను అనుటను. 245 త్రిలోకేశున్ = మూఁడులోకములకు నీశ్వరుఁడైనవానిని, జగత్పావనాకారున్ = లోకమును బవిత్రమును గాఁ జేయునట్టిఆకృతిగలవానిని, సాగర...రమ్యున్ = లక్ష్మీదేవియొక్క వక్షస్థలమునందలి కస్తూరికలపముతోడిఱొమ్ము చేతమనోజ్ఞుఁడైనవానిని, శుద్ధాత్ముఁడు = నిర్మలచిత్తముగలవాఁడు, సాత్త్విక...కర్ముఁడు = సత్త్వగుణప్రధానమైనప్రవర్తనముచేత ప్రారంభింపఁబడిన సుకృతకర్మలుకలవాఁడు, భాసిల్లెన్ = ప్రకాశించెను. 246 ఇతరేతరవాక్యములు = అన్యోన్యములైనమాటలు, (ఇచ్చట ఇతరసంబంధపుమాటలు అనిఅర్థమగుచున్నది.) 247 గోష్ఠిన్ = సభయందు, పరికరములు = ఉపకరణములు, (లేక) వస్తువులు, తొలంగక = విడువక. 248 కర్మహేతుకములు = వ్యాపారాంతరములకు కారణములు, పాశబంధనములు = (అపేక్షారూపకములైన) త్రాళ్లకట్టులు, త్రెంచి = తెగఁగొట్టి, సంగమంబులు = (ఇతరులతోడి) కూడికలు, జీవంబులయందున్ = ప్రాణులయందు, సమమనస్కుఁడు = సమబుద్ధిగలవాఁడు. 249 తీర్థంబాడి = స్నానముచేసి, కాలోచిత = వేళకుఁదగిన. 250 ఈనసైన = ఈనునట్టికాలముసమీపించిన, ఏణి = ఆఁడుజింక, నిరంతర = ఎడతెగని, నొచ్చి = నొప్పినిపొంది - బాధపడి, దప్పిన్ = దాహముచేత, తఱియన్ = చేర - నీళ్లున్నచోటును చేరననుట. 251 కకుబంత...గతిన్ = దిక్కులకడలతిరుగుడుపడునట్టిభయంక

సకలప్రాణులు వెఱవఁగ, సోకసింహము ఘోరనాద మొనరించుటయున్. 251

తే. ఆపటుధ్వని విని యేణి యధికభీతి, తోడ నీరాన వెఱచి ప్రోత్తుంగలంఘ
నంబు గావించుటయును గర్భంబు పతన, మయ్యె నావాహినీసలిలాంతరమున.

చ. మృగితయును నానదీజలసమీపమునం బడి చచ్చె బ్రాముతోఁ
దగిలి తదీయశాబకము తత్సలిలంబులఁ దేలి పోవఁగా
జగతివిభుండు చూచి విలసత్కరుణారసపూరితాత్మకుం
డగుచు రయంబునం జని ప్రియం బోదవం దరియందుఁ బెట్టినన్. 253

తే. కొంతసేపున కాయిఱ్ఱికొదమ లేచి, యల్లనల్లన మెలఁగుచు నాఁకటికిని
దల్లి చన్నులు గుడువంగఁ దత్తఱించు, చున్నఁగనుఁగొనియా రాజయోగివరుఁడు.

తే. దానిప్రాణంబు రక్షింపఁ దలఁపుచేసి
యతఁడు దనయాశ్రమమునకుఁ గుతుక మొదవఁ
దెచ్చి పోషించుచుండంగ దినదినంబు
వృద్ధిఁ బొందుచునుండెను విప్రముఖ్య. 255

క. నానాఁటికి మృగశాబం, బానరనాయకపరిగ్రహంబునఁ బోదలెన్
భానునిచే సితపక్షక, ళానిధి యభివృద్ధిఁ బొందులాగున ననఘా. 256

సీ. పూరిమేయఁగ దవ్వు వోయి బెబ్బులిపిండు దిగులునఁ గ్రమ్మఱఁ దిరిగివచ్చు
సారెసారెకుఁ దదాశ్రమసమీపంబున వేడ్కతో గంతులు వేయుచుండు
మలయుచు వచ్చి కోమలశృంగయుగ్మంబుచేత నెమ్మేనికండూతి దీర్చు
యోగాసనంబున బాగుమీఱఁగ నుండ మువ్వంపుఁదొడలపైఁ బవ్వళించుఁ

ఆ. బర్ణశాలచుట్టుఁ బరువులు పెట్టుచు, లేఁతయైన పూరిమేఁత మేయు
ననుదినంబు నిట్టు లామృగశాబంబు, ముద్దుచూపుచుండు మునివరునకు. 257

క. ఒక్కొకనాఁ డాకటితో, మిక్కిలి దూరంబు వోయి మృగశాబము ప్రా

కరమై ప్రసిద్ధమైనప్రళయకాలపురుద్రమూర్తియొక్కగొప్పధ్వనివలెనే. 252 నీరానన్ = జలపానముచేయ, ప్రోత్తుంగలంఘనంబు = మిక్కిలియెత్తుగాదాఁటుటయు, పతనమయ్యెన్ = దిగఁబడియెను, వాహినీసలిలాంతరమునన్ = ఏటినీళ్లలో. 253 మృగి = ఆఁడుమృగము, శాబకము = పిల్ల, తత్సలిలంబులన్ = ఆనదినీళ్లయందు, జగతివిభుండు = భూపతి - రాజు, విలస...పూరితాత్ముఁడు = ఒప్పిదమైనదయారసముచేత నిండింపఁబడిన మనసుగలవాఁడు - మిక్కిలిదయగలవాఁడు, రయంబునన్ = శీఘ్రముగా. 254 కొదమ = పిల్ల, అల్లనల్లనన్ = మెల్లమెల్లగా, తత్తఱించుచున్ = తమకపడుచుండఁగా. 255 తలంపుచేసి = తలఁచి, కుతుకము = కుతూహలము. 256 మృగశాబంబు = జింకపిల్ల, పరిగ్రహంబుచేన్ - పోషణచేతననుట, సితపక్షకళానిధి = శుక్లపక్షచంద్రుఁడు. 257 పూరి = గడ్డి, బెబ్బులిపిండుదిగులునన్ = పెద్దపులుల గుంపులవలని భయముచేత, మలయుచున్ = మసలుచు, కోమలశృంగయుగ్మంబుచేతన్ = లేఁతకొమ్ములజంటచేత, కండూతి = దురద, తీర్చున్ = పోఁగొట్టును, మువ్వంపు = మనోజ్ఞమైన, అనుదినంబు = ప్రతిదినమును. 258 ప్రాక్తొక్కనదాఁకన్ =

దెక్కినదాఁక వనంబునఁ, జిక్కిన దుఃఖించు రాజు చిత్తములోనన్. 258

క. నెయ్యము నా కొనరించుచు, నియ్యాశ్రమభూమిఁ బాయ దే కాలము నేఁ
డయ్యో మృగశాబం బే, మయ్యెనొకో దుష్టమృగచయంబులచేతన్. 259

తే. సామవేదగానంబులు చదువుచున్న
బ్రహ్మచారులకరణిఁ జూపట్టు నిచట
బాలతృణకాండములు గానఁబడఁగ మేయ
కేలపోయెనొకో దూర మీమృగంబు. 260

వ. అని యనేకప్రకారంబులం జింతించుచు. 261

సీ. ఏణశాబకముచొప్పెంతయుఁ బరికించి నెమకంగఁ గొండొకనేల యరుగుఁ
గానలో మృగడింభకము వోవఁ బెంచిన యిత్తెరో యని పట్ట నేగుదెంచుఁ
దోరంబుగా మింట ధూళి రేఁగినఁ జూచి హారిణపోతము వచ్చె నని చెలంగుఁ
బొదలలో నేమేనిఁ గదలినఁ దనకురంగార్భకమో యని యాసఁ జెందు

ఆ. నెందునుండియైన నింతకు రాకుండ, దనుచు మగిడివచ్చు నాశ్రమమున
కివ్విధమున నానరేంద్రయోగీశ్వరుఁ, డధికమోహయుక్తుఁ డగుచు నుండె. 262

మ. సుతులం గాంతల రాజ్యవైభవములం జుట్టాలనుం బాసి యు
న్నతకైవల్యపదంబుఁ గైకొనుటకే నారాయణుం గొల్చుచున్
ధృతి వర్తించు మహాత్ముఁ డాభరతధాత్రీభర్త యయ్యేణసం
గతదోషంబున మోహియయ్యె ఘనయోగధ్యాననిష్ప్రాప్తుఁడై. 263

వ. ఇవ్విధంబునఁ బూర్వపరిచితం బైనయోగసమాధివదలి తదాసక్తచేతస్కుండై
యుండి కొండొకకాలంబునకు దేహధారి గావున శరీరంబు విడుచుచుండె. 264

క. పెంచినమృగశాబము వీక్షించి తదాసక్తమైన చిత్తముతో నా
క్కించుకయు వివేకము మది, నెంచక బాష్పాంబుపూరనేత్రంబులతోన్. 265

క. ఆమృగపోతముఁ గన్గొని, యోముద్దులకుట్టి నిన్ను నొంటివిడిచి నా

మిక్కిలిప్రొద్దుపోవునంతవఱకు. 259 నెయ్యము = స్నేహము - ప్రియము. 260 చూపట్టున్ = కనఁబడును, బాలతృణకాండములు = లేఁతగడ్డిపోఁచలు. 262 ఏణశాబకముచొప్పు = జింకపిల్ల జాడ, నెమకంగన్ = వెదక, కొండొక = కొంత, కానలోమృగడింభకము = అడవియందలిజింక పిల్ల, తోరంబుగాన్ = అధికముగా, మింటన్ = ఆకాశమునందు, హారిణపోతము = జింకపిల్ల, చెలంగున్ = సంతోషించును, కురంగార్భకము = జింకపిల్ల. 263 ధృతిన్ = ధైర్యముతో, ఏణ సంగతదోషంబునన్ = జింకయొక్క సహవాసమువలని లోపముచేత, మోహి = మోహముగల వాఁడు, నిష్ప్రాప్తుఁడు = పొందనివాఁడు. 264 పూర్వపరిచితంబు = మునుపు అలవాటుపడినది, తదాసక్తచేతస్కుండు = ఆజింకపిల్లయందు ఆసక్తమైన మనసుగలవాఁడు. 265 బాష్పాంబు పూర్ణనేత్రంబులతోన్ = శోకజలముల ప్రవాహముచేత నిండినకన్నులతో - కన్నులనిండ నీళ్లు పెట్టుకొనియనుట. 266 కుట్టి=బిడ్డ, పాటిలెన్ = కలిగెను. 267 అప్పుడున్ = ఎప్పుడును, జాతి

క్రమేను విడువఁ బాటిలె, నేమని దుఃఖింతు నైన నెంతకుఁ దెచ్చెన్. 266

వ. అని బహుప్రకారంబుల నాయుక్తికొఱఁదమ వక్కాణంగఁ బలికి పదిమి దుఃఖించుచు తదీయమోహపాశబద్ధుండై ప్రాణపరిత్యాగంబుచేసి దేహాంతరంబున జాతిస్మరత్వంబు గలిగి యేణసంగదోషంబువలన జంబూమార్గంబున నొక్కపుణ్యారణ్యంబున హరిణంబై జన్మించి పూర్వజన్మసంస్కారంబున నైనపుణ్యంబునం జేసి మాతృపరిత్యాగం బొనరించి. 267

క. సాలగ్రామమునకుఁ జని, తాలిమితోఁ బూర్వపరిచితం బగుయోగ
శ్రీలలితబుద్ధిఁ దప్పక, యాలీలఁ జరించుచుండె హరిణము తెలివిన్. 268

క. వెస వో నెండినయాకులు, గసువులు మేయుచును దేహగౌరవ మొకరీ
తి సమాప్తిఁ బొందఁజేయుచు, వివదృశగతి సంచరించు నామృగ మచటన్. 269

వ. ఇవ్విధంబున దేహయాత్ర చేసి కొంతకాలంబునకు శరీరంబు విడిచి. 270

మ. సకలామ్నాయరహస్యవేది యగుచుఁ శాస్త్రార్థతత్త్వజ్ఞుఁడై
ప్రకటజ్ఞానగరిష్ఠుఁడై యతులితబ్రహ్మజ్ఞుఁడై నిర్మల
స్వకులాచారపరాయణప్రముఖుఁడై జాతిస్మరత్వంబుతో
నొకవిప్రోత్తముఁడై జనించె ధరపై యోగీంద్రవంశంబునన్. 271

వ. ఇట్లు జన్మించి జడవేషంబునం బెరిగి యథాకాలంబునఁ గృతోపనయనుండై గురూపదేశమార్గంబు లైనవేదపాఠంబులు తనవివేకంబునకు నిస్సారభూతంబు లైనం దిరస్కరించి పూర్వజన్మంబున హరిణసంగతదోషంబున ననేకదుఃఖంబు లనుభవించినవాఁ డగుటం జేసి నిస్సంగహేతుకంబులును సకలజనావమానంబులును నైనకర్మంబు లాచరించుచు నుండె. 272

తే. యోగి ప్రచ్ఛన్నవృత్తిమై నుండకున్నఁ, బరమతత్త్వైకచింత కుపాధి పుట్టు
ననుచు మును పంకజాసనుఁ డానతిచ్చి, నట్టివేదార్థపద్ధతు లాత్మఁ దలఁచి. 273

మ. జడవేషంబును గ్రామ్యభాషలు నవిస్పష్టానులాపంబులుం
గడుమాలిన్యశరీరముం బటుపరాగాక్రాంతకేశంబులున్
బెడఁగుంజూపులు క్లిన్నదంతచయముం బెట్టాటలుం బాటలున్

స్మరత్వంబు = పూర్వజన్మమునందు తానున్నవిధము తెలిసినతనము. 269 దేహగౌరవము = శరీరముయొక్క ఘనత. 271 ఆమ్నాయరహస్యవేది = వేదార్థరహస్యముల నెఱిఁగినవాఁడు, గరిష్ఠుఁడు = గొప్పవాఁడు. 272 యథాకాలంబునన్ = తగినకాలమున, నిస్సంగహేతుకంబులు = సంగములేమికి కారణములైనవి. 273 ప్రచ్ఛన్నవృత్తిమైన్ =మఱుఁగుపడిన వర్తనముతో, ఉపాధి=లోపము. 274 జడవేషంబు = మూఢునివేషమువంటి వేషము, గ్రామ్యభాషలు=అపభ్రంశపు మాటలు, అవిస్పష్టానులాపంబులు = చక్కగా తెలియఁబడక మాటికిమాటికి చెప్పినదానినే చెప్పుట, పటు...కేశంబులున్ = మిక్కిలి దుమ్ముకమ్మిన వెండ్రుకలును, బెడఁగుంజూపులు = బెదరుచూపులు, క్లిన్నదంతచయమున్ = తడిసినపండ్లసమూహమును - జొల్లుకారుటచేత తడిసినవనుట, దడకొట్టుందపనమున్ = ఖ్రమించు నక్షత్రమనను, స్ఫుటముగన్ = చక్కగా (చూచువారికి) కనఁ

దడఁబోటుందనముం బరిస్ఫుటముగాఁ దా నుండెఁ బ్రచ్ఛన్నుఁ డై. 274

ఆ. కడుపువెంట లాల గాఱంగ మూసిన, పాఁతగట్టి జనులు రోఁతపుట్టి
చేరకుండ నుపమ చేసె నాత్మజ్ఞాన, సిద్ధి వృద్ధిఁ బొందఁ జేయుకొఱకు. 275

సీ. చదువు మానిపి బ్రహ్మచారులుఁ దాను నిచ్చవచ్చినయాటఁ బెచ్చుపెరుగు
వేదవాదము సేయువిద్వజ్జనంబుల వీక్షించి నవ్వుచు వెక్కిరించు
నెల్లవారును దన్ను హేయంబు గావింప నపవిత్రకర్మంబు లాచరించు
వర్ణాశ్రమాచారవర్తనంబులు మాని యాహారవాంఛ యొండైనఁ దీర్చు
తే. జనులపరిభూతి నొందుచు సంతతంబు, నీచగుణములనేకాకియై చరించు
జాల్మవేషంబుతోఁ బిశాచంబురీతి, వికృతభావంబుతో నుండు విప్రవరుఁడు.276

వ. ఇట్లు బాలోన్మత్తపిశాచభావంబులు గైకొని కుల్మాషఖాద్యశాకవన్యఫలాదు
లుపయోగించుచు దేహయాత్ర నడుపుచున్నంత తండ్రి పరలోకగతుం డగుట
యును. 277

తే. భ్రాతృభ్రాతృవ్యబాంధవప్రతతులెల్ల
క్షేత్రకర్మంబు లొనరింపఁ జేనిపనికిఁ
దాను నొక్కొకవేళ ముందఱనె పోయి
యారబము సేయు మిథ్యాప్రయత్నమునను. 278

వ. మఱియు రూఢపీనావయవగాత్రుండును జాడ్యకర్మఠుండును నై సకలజనోప
కారం బైనయాహారవేతనాపరుండై సంస్కారరహితంబు లైనపనులు సమస్త
జనంబులకుం జేయుచు సాధారణబ్రాహ్మణుండై వర్తించుచున్నంత నొక్కనాఁడు.

తే. వీరరాజనున్నృపతి వివేకశాలి
ప్రకటసంసారదుఃఖపరంపరలను
నలఁగి నిర్వాణసౌఖ్యంబునకుఁ దలంపు
చేసి సర్వంబు మది విసర్జించి యతఁడు. 280

బడుచుండఁగా. 275 లాల = జొల్లు, ఉపమ = ఉపాయము. 276 పెచ్చుపెరుగక్ = జృం
భించును, హేయంబు = రోఁత, అపవిత్రకర్మంబులు = అపరిశుద్ధములైన పనులు, ఎండైనక్ =
ఎక్కడనైనను, పరిభూతిక్ = అవమానమును, జాల్మవేషముతోక్ = నీచవేషముతో. 277 ఉన్మత్త =
పిచ్చివానియొక్కయు, కుల్మాషఖాద్యశాకవన్యఫలాదులు = గుగ్గిళ్లు కజ్జాయము కూరలు అడవియందలి
ఫండ్లు మొదలగునవి, దేహయాత్ర = శరీరసంరక్షణమును. 278 క్షేత్రకర్మంబులు = సేద్యపుఁ
బనులు, ఆరబము = పైరు. 279 రూఢ...గాత్రుండు = వయస్సై బలిసినయవయవములతోఁడి
దేహముగలవాఁడు, జాడ్యకర్మఠుండు = మోటుతనపు పనులు చేయువాఁడు, ఆహారవేతనాపరుఁడు
= కడుపుకూటికి పనిచేయుటయందు ప్రియముగలవాఁడు, సంస్కారరహితంబులు = చక్కఁదనము
చుటతోఁగూడినవి. 280 నిర్వాణసౌఖ్యంబునకుక్ = మోక్షసుఖమునకు, శిఖిశారోహణంబు చేసి =

వ. బ్రహ్మవిద్యార్థియైన యిక్షుమతీతీరంబునఁ దపంబు చేయుచున్న కపిలమహాముని
కడకుం జనువాఁడై శిబికారోహణంబుచేసి చనునప్పుడు. 281

క. ఆదివ్యయోగి నృపురక్ష, చోదకుచే నెంతయును బ్రచోదితుఁడై న
వ్యోదనవేతనుఁ డగుచును, మోదంబున రాజుశిబికి మూఁపునఁ దాల్చెన్. 282

వ. ఇట్లు వాహకులం గలసి తాను నంపతియట్ల యరుగుచుండి పురోభాగంబున
నాత్మీయదృష్టి యుగప్రమాణమాత్రంబున నిలిపి మందమందగమనంబునఁ బోవు
చుండి శిబిక జడిసి విషమంబుగా నరుగుచున్నం గనుంగొని రాజు వాహకులం
జెక్కుమాఱులు గోపించి విషమగమనంబు మాని నడువుం డనిన వార లిట్లనిరి.

తే. ఎవ్వఁడో కాని పీఁడు నరేంద్ర శిబిక
పూని మముఁ గూడి నడచి రాలేనికతన
జడియుచున్నది యనిన నాజనవిభుండు
మందహాసంబుతోడ బ్రాహ్మణునిఁ జూచి. 284

ఆ. త్రోవ నడిచి మిగుల దూరంబు వచ్చుట, వీఁక శిబిక మోవలేక మిగుల
నలసినాఁడవో ప్రయాసంబు నీకౌట, యెట్లు పీవరాంగ మింతగలిగి. 285

వ. అనిన బ్రాహ్మణుం డిట్లనియె.

క. బడలికయు లేదు త్రోవయు, నడచి యరుగుదేను శిబిక నాచేఁ బూన్పం
బడదెట్లు నీవు చూచితో, కడుబలిసినమేను నాకుఁ గలుగుట యెట్లో. 286

వ. అనిన రా జిట్లనియె. 287

క. ఇట్టివిధంబులు నిఖిలము, నెట్టనఁ బ్రత్యక్షముగను నీవలనను జూ
పట్టఁగ శిబికాభారం, బెట్టో లేదంచుఁ బలికి తిప్పుడు నాతోన్. 288

వ అనిన బ్రాహ్మణుం డిట్లనియె. 289

క. విను నీవు శిబికనుండుట, యును నే నీభరముఁ దాల్చి యుండుటయును రెం
డును మిథ్య లెవ్వ రెవ్వరి, నోపఁగ భరియింతురో నరోత్తమ వినుమా. 290

సీ. పాదయుగ్మమువ్రేఁగు భరియింప వసుమతి జంఘలఁ బదపంకజములు పూనె
నూరువులను జంఘ లోనరంగఁ దాలిచె నూరువుల్ భరియించె నుదరభరము
వక్షస్స్థలం బల్లవహించె నుదరంబు వక్షంబు భుజగౌరవంబుఁ బూనె
శిబికభుజంబులచే భరింపఁగనుండె శిబికయుఁ దదుపలక్షితశరీర

తే. భారమెల్ల వహించె నిప్పాట నొక్క
రొకరిభారము భరియించుచున్నవారు

అందలమునెక్కి. 282 రథచోదకుచేత్ = రథమతోలువానిచేత - సారథిచేత, ప్రచోదితుఁడు = ప్రేరేపింపఁబడినవాఁడు, వన్యోదనవేతనుఁడు = కూలికడుపుకూటివాఁడు. 283 ఆత్మీయదృష్టిన్ = తనచూపును, యుగప్రమాణ = కాఁడికట్టువంతటిపొలఁడిగల, జడిసి = అదిరి, విషమంబుగాన్ = ఎగుడుదిగుడుగా. 284 మందహాసంబుతోడన్ = చిఱునవ్వుతో. 285 వీఁకన్ = ఆడఁకువతో, పీవరాంగము = బలిసిన దేహము. 288 పట్టఁగన్ = మిక్కిలి. 290 భరము = భారము, భరియింతురో = మోయుదురో. 291 యుగ్మము = జంట, వ్రేఁగు = భారము, జంఘలన్ = పిక్కలను, ఊరువులను =

నిన్ను నన్నును దక్కఁగ నిఖిలజంతు
వులఁ బృథివ్యాది యగుభూతములు వహించు. 292

ఆ. త్రిగుణప్రవాహపతితమై యీభూత, పంచకంబు వేఱయుఁ బార్థివేంద్ర
సాత్వికాదులైనసకలగుణంబులు, బహుళకర్మవశతఁ బఱఁగుచుండు. 293

ఆ. అట్టికర్మచయము లఖిలజంతువులందుఁ, గానఁబడు నవిద్యకలిమిఁజేసి
యాత్మమాయఁ బొరయ దక్షరంబతిశాంత, మగుచుగుణములందుఁదగులకుండు.

క. హానియు వృద్ధియు దేహా, ధీనంబులు గాని వసుమతీవర యాత్మా
ధీనములు గావు గావున, నేనేర్పనఁ బీవరుండ పీవంటి ననున్. 295

వ. ఈచెప్పినభూపాదజంఘాకట్యూరుజఘనోదరవక్షోభుజంబులచేత భరియింపంబడి
న యీశిబికాభారంబు నాకుఁ గల్గెనేని నీకుం గల్గుట తెల్లంబు. 296

క. తక్కక నీవును నేనుం, దక్కనభూతములు శిబిక ధరియింపఁగ నా
కొక్కనికి భార మగునని, యక్కజముగఁ జెప్పి తెట్టు లది తెలియవొకో. 297

క. విను మీశిబికాభారము, జననాయక భూమివృక్షశైలంబులలో
నొనరంగ సేపదార్థం, బునఁ బుట్టిన దది వివేకమున నెఱిఁగితివా. 298

క. పురుషునికరచరణాదుల, భరమేమిటిచేతఁ దాల్పఁబడు నట్టులపో
నరవర శిబికాభారము, భరియించినవారు లేరు పరమార్థమిలన్. 299

వ. అని పల్కి మౌనంబున నెప్పటియట్ల తదీయభారంబు వహించి చనుచున్నయవ్వి
ప్రుం జూచి శిబికావతరణంబుచేసి యతనిపాదంబుల వ్రాలి కరకమలంబులు
మొగిచి యిట్లనియె. 300

క. అనఘాత్మ శిబిక విడువుము, ననుఁ గృపతోఁ జూడు తప్పు నాయెడ లేశం
బును జెంద నీకు మెఱుఁగక, నను మోపించితి మదంబునను నీచేతన్. 301

ఆ. జాల్మవృత్తి నేల చరియించుచున్నాఁడ, వెందు కేగుదెంచి తెవ్వరీవు
నీకు నేల యిట్టినీచకర్మము సేయ, ననిన విప్రముఖ్యుఁ డతనిఁ జూచి. 302

తే. సోహమనువాక్యమేమియు నూహసేయ
వశము గా దుపభోగైకవాంఛ లేక
యేలవత్తురు నృప దేశకాలవశతఁ
జేసి సుఖమును దుఃఖంబుఁ జేరుచుండు. 303

తొడలను, అల్ల = మెల్లగా - తాలిమితో ననుట, గౌరవంబు = గురుత్వము - భారము, ఇప్పాటన్ = ఈరీతిగా. 293 గుణప్రవాహపతితము = గుణపరిణామరూపమైన వెల్లువయందుపడినది, బహుళకర్మవశతన్ = విశేషకర్మలను నడపుటయందలి యధీనత్వముతో. 294 అవిద్యకలిమిన్ = అజ్ఞానము కలుగుటచేత, జ్ఞానములేమిచేననుట, అక్షరము = చెడనిదైన పరబ్రహ్మము. 296 భూ...భుజంబులచేతన్ = భూమిపాదములు పిక్కలు తొడలు మడికట్టు కడుపు ఱొమ్ము భుజములు వీనిచేత, తెల్లము = స్పష్టము. 297 తక్కక = తప్పక, అక్కజముగన్ = ఆశ్చర్యముగా. 300 శిబికా

క. వెలయఁగ ధర్మాధర్మం, బులు రెండును నధికసౌఖ్యమును దుఃఖంబున్
గలిగించు దేశకాలం, బులవలనను జంతువులకు భూవరముఖ్యా! 304
క. ధన ధర్మాధర్మంబులు, మనునకు సుఖభోగకారణంబులు ధరణీ
ధవ ప్రాప్తికి నాగమన, స్మరణప్రయోజనము కొఱకె పో తలపోయన్. 305
వ. అనిన నమ్మహీవిభుండు. 306
తే. నీవు చెప్పినవన్నియు నిశ్చయార్థ
యుక్తములగు సోహ మను మాట యొక్కటియును
జెప్ప శక్యంబు గాదని యిప్పు డాన
తిచ్చి తవియెట్లు చెప్పవే యిద్ధచరిత. 307
క. భూదేవ సోహ మనుపలు, కేదే నొకవస్తువందు నెమ్మెయిఁ జెప్పన్
గాదో యాత్మను జెప్పన్, రాదో యెఱిఁగింపు మనిన బ్రాహ్మణుఁ డనియెన్.
క. నరనాథ సోహ మనుపలు, కిరువొందఁగ నాత్మయందు నేఁ జెప్పఁదగున్
ధర దేహాదులయందును, బరమాత్మునిఁ జెప్పుటెల్ల భ్రాంతులు సుమ్మీ. 309
వ. జిహ్వాతాల్వధరోష్ఠపుటవ్యాపారంబులచేత నీశబ్దం బుచ్చరింపంబడుంగాని యహ మనుశబ్దంబు విషయభూతంబు గాదు గావునఁ దాల్వాదులు సోహ మనుశబ్దంబునకు స్వరూపంబులు గావు కరచరణమస్తకోదరాదులు గలశరీరం బాత్మ యని నిరూపించుట వివేకంబు గాదు. 310
క. నీకును నాకును దక్కిన, లోకులకును బరముఁడై త్రిలోకంబులయం
దేకాకారుం డగుసు,శ్లోకుఁడు గోచరుఁడు రాజ సోహ మనుటకున్. 311
చ. భువనములం దఖండపరిపూర్ణమహత్త్వముతోడ నేకమై
యవిరళవృత్తి నున్నపరమాత్మునిఁ గాదని బాహుమస్తకా
ద్యవయవయుక్తదేహములయందును సోహ మటంచు ధారుణీ
ధవ పలుకంగఁ గోరుట వృథా యగు నిత్యవివేకశాలికిన్. 312
ఆ ధరణినాథ శిబిక దారువో వృక్షమో, యెఱిఁగికొనుము దారువేని ప్రజలు
నిన్ను దారువెక్కి యున్నాఁ డనరు వృక్ష,మైన వృక్ష మెక్కె ననరు సువ్వె.
క. దారుసమూహంబులచే, నీరీతి నొనర్పఁబడినయది శిబిక యనన్
బేరు వహించెను నిను శిబి,కారూఢుం డనుచుఁ జెప్ప నగు మనుజులచేన్. 314
క. ధరగలచరాచరంబుల, సరవిన్ భేదములు లోకసంజ్ఞార్థములై

పతరణంబు చేసి = అందలమునుండిదిగి. 305 ఉపభోగకారణంబులు = అనుభవించుటకు నిమిత్తములు, ఆగమనస్మరణ = వచ్చుటయొక్క తలఁపిక. 307 ఇద్ధచరిత = మేలైననడవడిగలవాఁడా. 308 ఎమ్మెయిన్ = ఏవిధముచేతను. 309 ఇరువొందఁగన్ = స్థిరముగా, ఆత్మయందు నేన్ = ఆత్మయం దయినయెడ. 310 జిహ్వ... వ్యాపారంబులచేతన్ = నాలుక దవుడ పెదవులు వీనియొక్క వ్యాపారములచేత. 312 అవిరళవృత్తిన్ = చేరికగలయునికిచేత, ముక్త = విడువఁబడిన. 313 దారువు = కొయ్య.

పరఁగుం గాని యఖండపుఁ, బరమాత్మకు సంజ్ఞ గాదు పార్థివచంద్రా! 315

తే. దేవతిర్యఙ్మనుష్యాదిదేహభిత్తు, లెవ్వియును నాత్మ గాదు నరేంద్ర యీవి
కారదేహంబులెల్లను గర్మయోను,లనుచుఁ జెప్పుదు రప్పరమార్థవిదులు. 316

క. పలుమాఱు రాజభృత్యా,దులు వస్తువు లంటిమేని తొల్లిటితమసం
జ్ఞలు మాని యన్యనామం,బులఁ జెందెడుఁ గానఁ జెప్పఁబోలదు నియతిన్. 317

తే. అనఘ కాలంబువలన నామాంతరమునఁ
బొంద దెయ్యది యదియపో భూరివస్తు
వట్టివస్తువునకును బాల్యాదిసంజ్ఞ
లేమియును లేవు నీ వది యెఱిఁగికొనుము. 318

తే. ఎల్లప్రజలకు రాజగుఁ దల్లిదండ్రు,లకు సుతుం డగు సత్పుత్రులకును దండ్రి
తనదుభార్యకు మగఁ డగు ధరణినాథ, యిన్ని సంజ్ఞలు గలనిన్ను నెవ్వఁ డండ్రు.

తే. ఇట్టిసకలావయవములకెల్ల నన్యుఁ, డగుదు వేనియు నహ మంట దగును నిట్లు
గాకయుండిన నెట్లు పల్కంగవచ్చు, నిది వివేకించి చూడు నరేంద్రచంద్ర 320

వ. కావునఁ దత్త్వంబు పృథక్కరణనిష్పాద్యంబై యున్నయది సోహంభావన నెట్లు సేయుదువని పరమార్థయుక్తంబుగా నుపన్యసించిన విని రాజు విచారవిభ్రాంతచిత్తుండై యిట్లనియె. 321

తే. నీవు చెప్పినపరమార్థనిశ్చయముల,వలన నాచిత్త మేమియుఁ దెలివిలేక
యధికవిభ్రాంతి నొందిన ట్లగుచు నున్న,యది మహాత్మక నాసంశయంబు మాన్పు.

క. అనఘాత్మ మీరు నాకును, వినిపించిన యావివేకవిజ్ఞానము భూ
జనులందును బ్రత్యక్షం, బొనరించుచు నున్నయది సముజ్జ్వలవృత్తిన్. 323

వ అదియట్లుండెఁ బరమార్థంబైనశ్రేయస్స్వరూపంబు నాకు నెఱుంగవలయు నేతన్నిమిత్తంబుగాఁ బరమతత్త్వబోధకుండైనకపిలమహామునినడుగఁబోవుచున్నాఁడ నమ్మహాత్మునకుం గలపరమార్థతత్త్వపరిజ్ఞానంబు మీయందును గలదు గావున మిమ్ము నే యుపాసించెద నన్నుఁ బరిగ్రహించి నామనోరథంబు లీడేర్పుండనినఁ బుడమితేనికి నప్పాఱుం డిట్లనియె. 324

క. ఎడపక పరమార్థము న,న్నడిగెదవో శ్రేయ మిప్పు డడిగెదవో యే
ర్పడఁ జెప్పెద శ్రేయంబులు, కడుఁ బరమార్థప్రదములు గావు నరేంద్రా. 325

క. శ్రేయము పరమార్థము గాం,దా యని యడిగెదవయేని ధరణీవర యా
శ్రేయోలక్షణములు ప,ర్యాయంబునఁ బెక్కువిధములై చూపట్టున్. 326

చ. గొనకొని యిష్టదైవతము గొల్చి వరంబులు గొంట శ్రేయమా
నని తలపోసెదేని మనుజాధిప నిర్మలరాజ్యభోగనం

---

315 పరఁగ = క్రమముగా. 316 దేహభిత్తులు = దేహములపెడు గోడలు. 321 పృథక్కరణనిష్పాద్యంబు = వేఱుచేసి చెప్పఁదగినది, ఉపన్యసించినన్ = చెప్పంగా, అవిచారవిభ్రాంతచిత్తుఁడు =

వనధనధాన్యబాంధవజనంబులఁ గోరుట యెల్ల హేతువై
యనయము నుంచుఁ గావఁ బరమార్థము గాదు తలంచి చూచినన్. 327

క. పవనము శ్రేయస్కరమని, వివరించిన ఫలములందు వేడుకగలమా
నవులకు స్వర్గము నిచ్చిన, యవనీశ్వర యదియుఁ బారమార్థిక మగునే. 328

మ. పరమధ్యానము సేయుమంచును మదిన్ భావించినన్ జీవుఁడున్
బరమాత్మందును యోగవిద్యవలనన్ బ్రాపింతు రేకస్థితిన్
ధరణీనాథ తదీయవస్తుసహితత్వప్రాప్తికిన్ హేతువై
పరఁగుం గావునఁ బారమార్థికము చెప్పన్ వచ్చునే యొమ్మెయిన్. 329

సీ. ధర్మార్థు లగుచుఁ గొందఱు ధనంబు వ్యయంబు సేయంగ ధర్మంబుఁ జెందు నందుఁ
గొందఱు తమతమకోర్కి కర్మము లిత్తు రందుఁ గామఫలంబు లనుభవింతు
రవి మొదలయిన యనేకధర్మంబులు పరమార్థములుగఁ జెప్పంగరాదు
పుత్త్రునిఁ బరమార్థముగ నిరూపించినఁ దాఁ దనతండ్రికిఁ దనయుఁ డగుటఁ

తే. బట్టి పరమార్థములు పరంపరలఁ జెల్లుఁ, గాని యిదమిత్థమని పలుకంగఁబోల
దవనిరాజ్యంబు పరమార్థ మనిన నది కలిగినఁ గలుగును లేకున్న లేకపోవు.

తే. ఋగ్యజుస్సామములయందు నీడితంబు, లైనయాగంబులును బరమార్థములుగ
నెట్లు చెప్పంగవచ్చు నరేంద్ర కర్మఫలనిరూపణవృత్తిఁ జూపట్టు నవియు. 331

క. ఏయే కారణములచే, నేయే కార్యములు పుట్టు నీప్సితములతో
నాయా హేతువు క్రియలం, దాయాఫలములు ఘటిల్లు నదిరొ ట్లనినన్. 332

ఆ. ధారుణీవశేమును గారణరూప మై, నట్టిమంటివలనఁ బుట్టినట్టి
కార్యరూప మయినఘటములు గారణరూప మయినమంటిరూప కాన. 333

ఉ. కావున నాశభావములు గైకొనుచున్న సమిత్కుశాజ్యతా
జ్యావలిచేత వేల్వఁబడు యాగపుఁగర్మములున్ వినాశమై
పోవునె కాని సుస్థిరతఁ బొంది వెలుంగవు దీర్ఘకాలమున్
భూవర కార్యకారణములుం బరమార్థము లే తలంపఁగన్. 334

ఆ. విమలకర్మగోచరము లైనఫలములు, బుద్బుదములపోలెఁ బుట్టు నణఁగు
దేశకాలముల కధీనంబు లైనవి, తత్త్వ మనుచుఁ జెప్పఁ దగుట యెట్లు. 335

క. భూపాలతిలక కడుసంక్షేపంబుగ నీకుఁ దెలియఁజెప్పెదఁ బరమా
ర్థోపాయరహస్యంబులు, దీపింపఁగ సూక్ష్మబుద్ధిఁ దెలియుము మదిలోన్. 336

శా. ఏకవ్యాపకమై సమస్తగతమై హేవాకమై శ్రీకరం

విచారణలేమిచే శ్రమనొందిన మనసుగలవాఁడు. 329 ప్రాపింతురు = పొందుదురు. 330 ఇదమిత్థమని = ఇదియిట్లు అని, పలుకఁబోలదు = చెప్పఁదగదు. 331 ఈడితంబులు = కొనియాడఁబడినవి - చెప్పఁబడినవియనుట. 332 ఈప్సితములతోన్ = కోరికలతో, ఘటిల్లున్ = కలుగును. 335 బుద్బుదములపోలెన్ = నీటిలోని బుగ్గలవలె. 336 భూపాలతిలక = రాజశ్రేష్ఠుఁడా. 337 ఏకవ్యాపకము = ఒక్కటైనది వ్యాపించునది, హేవాకము = దేదీప్యమాన ప్రా[illegible]గలది,

బై కల్యాణవిహారమై నిబిడమాయాతీతమై నిర్గుణం
బై కైవల్యవిహారమై జననాశాతీతమై యుత్తమ
శ్లోకంబై పరమార్థతత్త్వము నటించుఁ నిత్యశుద్ధస్థితిన్. 337

సీ. విను నామజాత్యాదులును యోగవిషయంబులును మహాధ్యానంబులును స్వదేహ
పరదేహభేదసంపాదకంబులు లేక యేకస్వరూపమై యెపుడు నుండు
నద్వైతరూపమై యమరినపరమాత్మునికి విశేషజ్ఞాననిశ్చయంబు
రూపమై వెలుఁగొందు నాపురుషుఁడు భేదవృత్తిమై నొక్కొక్కవేళ నుండు
తే. నిల నభేదస్వరూపతఁ బొలుచు గాలి, వేణురంధ్రంబులను జెంది వివిధగతుల
షడ్జముఖ్యస్వరంబుల సంజ్ఞ లమరుఁ, దనకు భేదంబు లేదు యథాస్థితులను.

వ. కావున బ్రహ్మాదిభేదరూపంబులు పరమాత్మునికంటె నన్యంబులు గావు. ఏకపదా
ర్థంబునకు రూపభేదంబులు బాహ్యాభ్యంతరప్రవృత్తులవలనం గలుగు దేవాది
భేదంబు లేక సకలంబు నేకస్వరూపంబై యుండుం గాని పరమాత్మునికి
భేదంబు లేదనిచెప్పిన రాజు చింతాపరుండై తెలియక యూరకుండిన. 339

క. ఆవసుధామరుఁ డానృపు, భావం బద్వైతవృత్తిఁ బాటిలకున్నన్

ఋభుమహర్షి నిదాఘునకు తత్త్వోపదేశంబు సేయుట.

భావించి తదీయరహస్యావహముగ నొక్కచిదితిహాసము చెప్పెన్. 340

చ. వినుము నరేంద్ర తొల్లి యరవిందభవాత్మతనూజుఁడై ఋభుం
డనుమునిపుంగవుం డుదయమై కడుబాల్యమునందు బ్రహ్మత
త్త్వనిరతి నుల్లసిల్లుచు నిదాఘుఁ డనంగఁ బులస్త్యమౌనినం
దనుఁ దనశిష్యుఁగా నతిముదంబునఁ జేకొని ప్రీతచిత్తుఁడై. 341

తే. ఒక్కయద్వైతవాసన దక్క సకల, మైనసుజ్ఞానమును జెప్పి యతికృతార్థుఁ
జేసెఁ బౌలస్త్యుఁడును గురుశాసనమున,నరిగి గృహమేధిధర్మంబు లలవరించి.

తే. దేవికాఖ్యమహానదీతీరభూమి, నాపులస్త్యనివేదితం బైనవీర
నగరబాహ్యోపవనములోనను గృహస్థ,ధర్మములు మాన కాలును దాను నుండె.

వ. అంత దివ్యవర్షసహస్రంబునకు ఋభుండు శిష్యునకద్వైతవాసన యుపదేశించు
వాఁడై వచ్చె నప్పుడు. 344

శ్రీకరంబు = సంపత్కరమైనది, కల్యాణవిహారము=శుభకరమైన విహరించుటగలది, నిబిడమాయాతీతము=అంతట వ్యాపించియుండు మాయను కడచినది, నిర్గుణంబు=రజస్సత్త్వతమస్సులనెడు మూఁడు గుణములును లేనిది, కైవల్యవిహారము = పరమపదమునందలి విహారముగలది, అతీతము = కడచినది, ఉత్తమశ్లోకంబు= మేలైనకీర్తిగలది, నటించున్=వర్తించును, నిత్యశుద్ధస్థితిన్=శాశ్వతమై నిర్మలమైన యునికితో. 338 వేణువు=పిల్లనగ్రోవి, 339 బాహ్యాభ్యంతర = వెలుపలను లోపలను, చింతాపరుండు = విచారగ్రస్తుఁడు. 340 పాటిలక=పొందక, చిదితిహాసము = జ్ఞానబోధకమైన పూర్వకథను. 342 శాసనమునన్=ఆజ్ఞచేత, గృహమేధిధర్మములు = గృహస్థునినడవళ్లను. 347 కద

ఆ. గరిమ వైశ్వదేవికముఁ జేసి బలిహారకుఁ డార్థమై నిదాఘుఁ డాత్మగృహము
వెడలి వచ్చునపుడు వెలుపట నిలుచున్నఁ, యతనిఁ దెలియలేక యతిథి యనుచు.
తే. ఆదరంబునఁ గొనివచ్చి యాసనార్ఘ్య, పాద్యములఁ బూజ గావించి బడలివచ్చి
నారు వంటకమైనది యారగింపుఁ, డనిన నవ్విప్రుఁ డిట్లను నతనితోడ. 346
క. నాకుఁ గదన్నంబుల పై, నేకాలము మనసుపుట్ట దిపుడు పదార్థా
నీకము లెట్టివి వరి, పాకము సేయించి తనినఁ బౌలస్త్యుండున్. 347
క. తనయింట నప్పు డాయిత, మొనరించినకమ్మతావు లొలుకునపావ
ళ్లును మినుపవడలుఁ జాపట్లును గోదుమపిండివంటలుం గలవనినన్. 348
ఆ. ఇపుడు చెప్పినట్టి వన్నియుఁ గడుఁ గద, న్నంబు లింక షడ్రసంబులందు
మించియున్న మంచిమృష్టాన్నపానంబు, లాయితంబుగాక యారగింప. 349
చ. అనిన నిదాఘుఁ డప్పుడు కులాంగనశాలినిఁ జూచి వేగ నీ
యనకు భుజింపఁగా దగినయన్నము పాకముఁ జేయుమన్న న
వ్వనరుహనేత్ర చిత్రముగ వండి భుజింపఁగఁ బెట్టె నమ్మహా
త్మునకును బ్రాణనాథునకు మోదముతో సరసాన్నపానముల్. 350
వ. ఇట్లు భుజించి స్వస్థచిత్తుండై కూర్చున్న ఋభునకు నిదాఘుం డిట్లనియె. 351
క. ఇయ్యాహారంబులచే, నయ్యా బడలికలు దీఱెనా సంతోషం
బయ్యున్నదె పరితుష్టం, బయ్యెనె ప్రొద్దెక్కె మిగుల నాఁకొంటివిగా. 352
క. ఎందుండి వచ్చితిరి మీ, రెందుల కేగెదరు నిలయ మెచ్చోటనినన్
మందస్మితుఁ డగుచు ద్రుహిణ, నందనుఁ డిట్లనుఁ బులస్త్యనందనుతోడన్.
క. కడు నాఁకలిగొని యన్నము, గుడిచినవారలకుఁ దృప్తి గూరుచు మున్నె
ప్పుడు నాఁకలి చెందకయుం, డెడునను నేమిటికి ని ట్లడిగితి మహాత్మా. 354
చ. అనవరతంబుఁ బార్థివములై కనుపట్టెడుధాతుసంచయం
బును దనమేనునున్న జలముల్ జఠరాగ్నియ కాల్చు విప్రనం
దన కడలేనియాఁకలియు దాహము రెండును దేహధర్మముల్
మునుకొని యావికారములు మున్నును నేడును లేవు నా కిలన్. 355
వ. అని మఱియును. 356
ఆ. కాన నాకుఁ దృప్తి గల దెల్లకాలంబు, తనకు నొదవుతుష్టియును సుఖంబుఁ
జిత్తధర్మములు విశేషచిత్తము గల, యట్టివారి నడుగు మవ్విధములు. 357
వ. కావునఁ బరమాత్మునకు నివ్విధంబులు లేవు. 358

న్నంబుల పైన్ = కుత్సితాన్నము మీఁద. 348 కమ్మతావులొలుకు = మధురమైనవాసనలను వ్యాపింపఁ జేయుచున్న, చాపట్లు=దోసెలు. 349 మృష్ట = మధురమైన, ఆయితంబు = సిద్ధము. 352 పరితుష్టంబు = చక్కఁగా తృప్తిపొందినది, ఆఁకొంటివిగా=ఆఁకలిగొంటివికదా. 353 మందస్మితుఁడు= చిఱునవ్వుగలవాఁడు. 354 కూరుచు=కలుగును. 355 పార్థివములు = పృథివివలనఁ గలిగినవి,

ఆ. ఆత్మతత్త్వపురుషుఁ డాకసముఁబోలె, నెందునైన నుండు నెల్లప్రొద్దు
కాన నేను రానుబో నొక్కచో నుండ, నివ్విధములు నీవె యెఱిఁగికొనుము.
తే. నీవుఁ దక్కినవారలు నిర్ణయముగఁ, దత్త్వమనువచనమునకుఁ దగరు సూవె
యేను దక్కినవారలు మానినాథ, సోహమనుటకుఁ దగ మాత్మ సూహ నెఱుఁగ.
వ. అన్నంబునం గలమృష్టామృష్టభేదంబులు నీవలన నెఱుంగువాఁడనై యడిగితి
మృష్టాన్నం బమృష్టంబును నమృష్టాన్నంబు మృష్టంబును నై శరీరంబున కనుద్వే
గోద్వేజనంబులు గావించుం గావున నన్నం బెప్పుడును రుచిగాదు. 361
తే. మృత్తికాగేహములు మంటిమెత్తడముల
దృఢము లగుగతిఁ బార్థివదేహచయము
పార్థివము లైనగోధూమఫలయవాఖ్య
పోష్యమాణంబులై దార్ఢ్యమునఁ జెలంగు. 362
క. ఊరక మృష్టామృష్టవిచారంబులు మాని ముక్తి సంధిలుమార్గం
బారసి చిత్తముఁ బరతత్త్వారూఢముఁ జేసి విడువు మైహికవిధులన్. 363
చ. అనిన నిదాఘుఁ డాతనికి నంజలిచేసి మహాత్మ మీరు చె
ప్పినపరమార్థతత్త్వమున పెంపున నాహృదయంబులోనఁ గ
ల్గినయవివేక మంతయును గీటడఁగెన్ సుఖినైతి నీవిధం
బును నభిధానమున్ నిఖిలమున్ వినిపింపుము నాకు నావుడున్. 364
ఉ. ఏను ఋభుండ నీగురుఁడ నిద్ధవివేకము నీకుఁ దెల్పఁగాఁ
బూనినవేడ్క వచ్చితి నపూర్వరహస్యము నీకుఁ జెప్పితిం
గానఁ బ్రపంచమంతయు జగత్పరిపూరితుఁ డైనయచ్యుతా
ధీనముఁ జేసి సుస్థిరగతిన్ విలసిల్లుము పోయివచ్చెదన్. 365
క. అనిచెప్పి యథేచ్ఛాగతిఁ, జని వెండియు వేయుదివ్యసంవత్సరముల్
చనఁగ నొకనాఁడు బ్రహ్మఋః, జనుదెంచి తదీయనగరసామీప్యమునన్. 366
ఉ. ఏనుఁగునెక్కి యానగర మేలెడుభూరమణుండు సర్వసే
నానికరంబుతోడ సదనంబునకుం జనుచుండ నొక్కఁడున్
గ్లాని వహింపఁ బేరడవిఁ గాయలు బండ్లు సమిత్కుశాదులుం
దాని వహించి వచ్చుచు నిదాఘుఁడు తత్పురబాహ్యవీథులన్. 367

(పృథివి=భూమి,) ధాతుసంచయము=ధాతుపదార్థముల సమూహము. 361 మృష్టామృష్టభేదంబులు=స్వాదువు స్వాదువుకానిది అను భేదభావములు, అనుద్వేగోద్వేజనంబులు=వేదనలేమిని వేదనను, రుచి=ఇష్టము. 362 మెత్తడములన్ = దట్టముగా పూయుటలచేత, పోష్యమాణంబులు = పోషింపఁబడుచున్నవి, దార్ఢ్యమునన్ = దృఢత్వముచేత, చెలంగున్ = అతిశయించును. 364 గీటడఁగెన్=నశించెను, అభిధానమున్ = పేరును. 365 ఇద్ధవివేకము = ప్రకాశించుచున్న తెలివిని, జగత్పరిపూరితుఁడు = లోకమునం దెల్లయెడల నిండుకొన్నవాఁడు. 367 భూరమణుండు=రాజు, నికరంబుతోడన్=సమూహముతో, సదనంబునకున్ = ఇంటికి, ఒక్కఁడున్ = ఒక్కఁడే, గ్లాని = బడలిక,

వ. రాజసేనాసమ్మర్దంబునకు నోడి తెరువు దొలంగి కూర్చున్నవానిం బొడగాంచి నమ
స్కారంబు చేసి ఋభుం డిట్లనియె. 368

ఆ. ఒంటి నేల యిచట నున్నాఁడ వనిన నీ, బలము క్రందువలనఁ బథమునందు
నరుగ రాక పోయి యడప్రదు పేరిలో, నెవ్వఁ డవనినాథుఁ డెద్ది బలము. 369

క. నీ వెఱుఁగుదు వని యడిగితి, నివివర మెఱిఁగింపు మనిన నేనుఁగుమీఁదన్
బోవఁగ నున్నాఁ డతఁడె మహీవిభుఁ డని చెప్పుటయును ఋభుఁ డాతనితోన్.

క. అవనీపతి సింధురముల, వివరంబుగఁ జెప్పవైతి వీరు పృథగ్రూ
పవికారంబుల నున్నారు వారణం బెద్ది భూవరుం డెవ్వఁడొకో. 371

వ. అనిన నిదాఘుండు. 372

ఆ. మీఁద నున్నవాఁడు మేదినీపతి క్రింద, నున్నయది గజంబు పిన్నబిడ్డ
యైన నెఱుఁగ నేర్చు ననినఁ గిందును మీఁదుఁ, దెలియఁ జెప్పు మనిన నలిగి యతఁడు.

తే. ఋభుని మెడ వంచి వీఁపుపై నెక్కి నేను
నృపునిగతి మీఁద నున్నాఁడ నీవు గంధ
నాగమునుబోలె క్రింద నున్నాఁడ వనిన
నానిదాఘునితో ఋభుం డనియె మఱియు. 374

తే. ఈవు నే ననునర్థంబు లెఱుఁగవలయుఁ
జెప్పు మనుటయుఁ బరమార్థసిద్ధతత్త్వ
సోహ మనువాక్యములు రెండుఁ జూడ నేక
మైన యద్వైతవాసన యాతఁ డెఱిఁగి. 375

వ. సత్వరంబుగా దిగనుఱికి నమస్కారంబు చేసి మహాత్మా మద్గురుండ వైన ఋభుండ
వీవు కాకయున్నఁ దక్కినవారిచిత్తంబు లమ్మహాత్ముచందంబున నద్వైతవాసనా
సంస్కారంబుచేత నావృతంబులు గావని వివేకించితి ననిన ఋభుం డతని కిట్లనియె

ఆ. ఏను ఋభుఁడ నగుదు నీవు చేసినపూర్వ, సేవవలన మిగులఁ జిత్త మలరి
బ్రహ్మవిద్యఁ దేటపడ నుపదేశింప, వచ్చినాఁడ గౌరవంబు గదుర. 377

వ. నీ కద్వైతవిజ్ఞానంబు గొఱంత లేదు సుఖివై యుండు పోయివచ్చెద నని
ఋభుం డరిగె నిదాఘుండును గురూపదేశమార్గంబున సమస్తభూతంబులఁ దన
యాత్మతోడ నభేదంబుగాఁ జూచుచు బ్రహ్మంబు నెఱింగి ముక్తుం డయ్యె.

పేఁదలక్ = గొప్పయడవియందు. 368 సమ్మర్దంబునకుక్ = సందడికి (రేక) త్రొక్కిడికి, తెరువు తొలంగి = దారివిడిచి. 369 క్రందు = సందడి, పథమునందుక్ = త్రోవను, అవనినాథుఁడు = రాజు, బలము = సేన. 371 అవనీపతిసింధురములక్ = రాజును ఏనుఁగును, పృథగ్రూపవికారంబులక్ = వేఱువేఱురూపములవల్లనైన మాఱువడుటలచేత, వారణము = ఏనుఁగు. 374 గంధనాగమునుబోలెక్ = మదపుటేనుఁగువలె. 376 సత్వరంబుగాక్ = త్వరతో కూడుకొనునట్లుగా, వివేకించితిని = తెలిసికొంటిని. 378 బంధురిపుతుల్యుండవు = చుట్టమును పగవానిని నొక్కటిగాఁ

నీవును నతనియట్ల బంధురిపుతుల్యుండవై యాత్మసర్వాంతర్యామి యని తెలిసి
సమచిత్తుండవై యుండుము. 378

ఉ. భూవరముఖ్య యీసకలభూతములున్ హాదికంబె నన్యముల్
గా నటుగాన లోకములఁ గల్గినయీసచరాచరంబులున్
నీవును నేను నాత్ముని వినిశ్చలశాశ్వతమూర్తిభేదముల్
కావున భేదమోహపరికల్పన లిన్నియు మాను జ్ఞానివై. 379

క. అని నిర్దేశించిన న, మ్మనుజేంద్రుఁడు బ్రహ్మయోగ మహితాత్ముండై
తనరుచు నద్వైతస్థితిఁ, జని యాతఁడు పొందె విష్ణుసాయుజ్యంబున్. 380

క. ఆజడభరతుఁడును ఘనుం, డై జాతిస్మరణచేత నాత్మజ్ఞాన
వ్యాజమహత్త్వం బొదవఁగ, నాజన్మమునందె ముక్తి కరిగె నరేంద్రా. 381

క. మానుగ నీజడభరతా, ఖ్యానముఁ జదివినను విన్న నాత్మలు మోహా
ధీనములు గాక సంసా, రానందములందె ముక్తు లగుదురు మనుజుల్. 382

వ. అని యిట్లు ద్వితీయాంశంబు సమాప్తంబుగాఁ జెప్పి మఱియును. 383

ఉ. శ్రీమహనీయగేహసరసీరుహబాంధవతుల్యదేహసం
గ్రామధనంజయాంకరిపుగర్వవిదారణకారణక్రియా
భీమతరోగ్రఖడ్గకవిబృందవచఃప్రియచిత్తసద్గుణ
స్తోమసమస్తలోకపరితోషణదానకళావిశారదా. 384

క. నరరుక్మాంగదభీష్మాం, బరీషశౌనకవసిష్ఠబకదాల్భ్యపరా
శరనారద దైత్యజపుం, డరీకశుకమునివిభీషణవ్యాసనిభా. 385

మాలినీ. సమరపరశురామా చారుసౌభాగ్యధామా
సమదరిపువికీర్ణా శౌర్యవిద్యాసుపర్ణా

జూచువాఁడవు, సర్వాంతర్యామి = అన్నిటిలో వర్తించునది. 380 నిర్దేశించి = తెలియఁజెప్పి. 382 మానుగన్ = ఒప్పిదముగా, ఆఖ్యానము = కథను. 384 శ్రీమహనీయగేహ = సంపదచేత గొప్పదైనయిల్లుగలవాఁడా, సరసీరుహబాంధవతుల్యదేహ = సూర్యునివంటి తేజస్సుగల దేహముగలవాఁడా, సంగ్రామధనంజయాంక = సంగ్రామధనంజయుఁడు అను బిరుదుపేరుగలవాఁడా, రిపుగర్వవిదారణక్రియా = శత్రువులగర్వమును పోఁగొట్టుటకు హేతుభూతమైన పనులనుచేయువాఁడా, భీమతరోగ్రఖడ్గ = మిక్కిలి భయంకరమైన కత్తికలవాఁడా, కవిబృందవచఃప్రియచిత్త = కవుల సమూహములయొక్క మాటలయందు ప్రీతిగలమనస్సుగలవాఁడా, సద్గుణస్తోమ = మంచిగుణముల సమూహములుగలవాఁడా, సమస్తలోక పరితోషణదాన కళావిశారదా = ఎల్లలోకులను చక్కగా సంతోషింపఁజేయునట్టి దానవిద్యయందు కుశలుఁడా. 386 సమరపరశురామా = యుద్ధమునందు పరశురామునిఁ బోలినవాఁడా, చారుసౌభాగ్యధామా = మనోజ్ఞమైన చక్కఁదనమునకు ఉనికిపట్టయినవాఁడా, సమదరిపువికీర్ణా = మదముతోఁగూడుకొన్న శత్రువులను చెదరగొట్టువాఁడా, శౌర్య

వ. రాజసేనాసమ్మర్దంబునకు నోడి తెరువుదొలంగి కూర్చున్నవానిం బొడగాంచి నమ
స్కారంబు చేసి ఋభుం డిట్లనియె. 368

ఆ. ఒంటినేల యిచట నున్నాఁడ వనిన నీ, బలము క్రందువలనఁ బథమునందు
నరుగ రాకపోయి యనవుడు వీరిలో, నెవ్వఁ డవనినాథుఁ డెద్దిబలము. 369

క. నీ వెఱుఁగుదు వని యడిగితి, నీవిధ మెఱిఁగింపు మనిన నేనుఁగుమీఁదన్
బోవఁగ నున్నాఁ డతఁడె మ,హీవిభుఁ డని చెప్పుటయును ఋభుఁ డాతనితోన్.

క అవనీపతి సింధురముల, వివరంబుగఁ జెప్పవైతి వీరు పృథగ్రూ
పవికారంబుల నున్నా,రు వారణం బెద్ది భూవరుం డెవ్వఁడొకో. 371

వ. అనిన నిదాఘుండు. 372

ఆ. మీఁద నున్నవాఁడు మేదినీపతి క్రింద, నున్నయది గజంబు పిన్నబిడ్డ
గ్రైన నెఱుఁగ నేర్చు ననినఁ గిందును మీఁదుఁ,దెలియఁజెప్పు మనిన నలిగియతఁడు.

తే. ఋభునిమెడ వంచి వీఁపుపై నెక్కి నేను
నృపునిగతి మీఁద నున్నాఁడ నీవు గంధ
నాగమునుబోలె గ్రింద నున్నాఁడ వనిన
నానిదాఘునితో ఋభుం డనియె మఱియు. 374

తే. ఈవు నే ననునర్థంబు లెఱుఁగవలయుఁ
జెప్పు మనుటయుఁ బరమార్థసిద్ధతత్త్వ
సోహ మనువాక్యములు రెండుఁ జూడ నేక
మైనయద్వైతవాసన యాతఁ డెఱిఁగి. 375

వ. సత్వరంబుగా దిగనుఱికి నమస్కారంబుచేసి మహాత్మా మద్గురుండవైనఋభుండ
వీవు కాకయున్నఁ దక్కినవారిచిత్తంబు లమ్మహాత్ముచందంబున నద్వైతవాసనా
సంస్కారంబుచేత నావృతంబులు గావని వివేకించితి ననిన ఋభుం డతని కిట్లనియె

ఆ. ఏను ఋభుఁడ నగుదు నీవు చేసినపూర్వ, సేవవలన మిగులఁ జిత్త మలరి
బ్రహ్మవిద్యఁ దేటపడ నుపదేశింప, వచ్చినాఁడ గౌరవంబు గదుర. 377

వ. నీ కద్వైతవిజ్ఞానంబు గొఱంతలేదు సుఖవై యుండు పోయివచ్చెద నని
ఋభుండరిగె నిదాఘుండును గురూపదేశమార్గంబున సమస్తభూతంబులఁ దన
మహాత్మతోడ నభేదంబుగాఁ జూచుచు బ్రహ్మంబు నెఱింగి ముక్తుండయ్యె.

పేరడవిన్ = గొప్పయడవియందు. 368 సమ్మర్దంబునకున్ = సందడికి (లేక) త్రొక్కిడికి, తెరువు
తొలంగి = దారివిడిచి. 369 క్రందు=సందడి, పథమునందున్ = త్రోవను, అవనినాథుఁడు =
రాజు, బలము=సేన. 371 అవనీపతిసింధురములన్ = రాజును ఏనుఁగును, పృథగ్రూపవికారం
బులన్ = వేఱువేఱురూపములవల్లనైన మార్పుపడుటలచేత, వారణము = ఏనుఁగు. 374 గంధనాగ
మునుబోలెన్ = మదపుటేనుఁగువలె. 376 సత్వరంబుగాన్ = త్వరతోకూడుకొనునట్టుగా, వివే
కించితిని = తెలిసికొంటిని. 378 బంధురిపుతుల్యుండవు = చుట్టమును పగవానిని నొక్కటిగాఁ

నీవును నతనియట్ల బంధురిపుతుల్యుండవై యాత్మసర్వాంతర్యామి యని తెలిసి
సమచిత్తుండవై యుండుము. 378

ఉ. భూవరముఖ్య యీసకలభూతములున్ హరికంటె నన్యముల్
గా వటుగాన లోకములఁ గల్గినయీసచరాచరంబులున్
నీవును నేను నాత్ముని వినిశ్చలశాశ్వతమూర్తిభేదముల్
కావున భేదమోహపరికల్పన లిన్నియు మాను జ్ఞానివై. 379

క. అని నిర్దేశించిన న, మ్మనుజేంద్రుఁడు బ్రహ్మయోగ మహితాత్ముండై
తనరుచు నద్వైతస్థితిఁ, జని యాతఁడు పొందె విష్ణుసాయుజ్యంబున్. 380

క. ఆజడభరతుఁడును ఘనుం, డై జాతిస్మరణచేత నాత్మజ్ఞాన
వ్యాజమహత్త్వం బొదవఁగ, నాజన్మమునందె ముక్తిఁ గరిగె నరేంద్రా. 381

క. మానుగ నీజడభరతా, ఖ్యానముఁ జదివినను విన్న నాత్మలు మోహా
ధీనములు గాక సంసా, రానందములందె ముక్తు లగుదురు మనుజుల్. 382

వ. అని యిట్లు ద్వితీయాంశంబు సమాప్తంబుగాఁ జెప్పి మఱియును. 383

ఉ. శ్రీమహనీయగేహసరసీరుహబాంధవతుల్యదేహసం
గ్రామధనంజయాంకరిపుగర్వవిదారణకారణక్రియా
భీమతరోగ్రఖడ్గకవిబృందవచఃప్రియచిత్తసద్గుణ
స్తోమసమస్తలోకపరితోషణదానకళావిశారదా. 384

క. నరరుక్మాంగదభీష్మాం, బరీషశౌనకవసిష్ఠబకదాల్భ్యపరా
శరనారద దైత్యజపుం,డరీకశుకమునివిభీషణవ్యాసనిభా. 385

మాలినీ. సమరపరశురామా చారుసౌభాగ్యధామా
సముదరిపువికీర్ణా శౌర్యవిద్యాసుపర్ణా

జూదువాఁడవు, సర్వాంతర్యామి = అన్నిటిలో వర్తించునది. 380 నిర్దేశించి = తెలియఁజెప్పి. 382 మానుగన్ = ఒప్పిదముగా, ఆఖ్యానము = కథను. 384 శ్రీమహనీయగేహ = సంపదచేత గొప్పదైనయిల్లుగలవాఁడా, సరసీరుహబాంధవతుల్యదేహ = సూర్యునివంటి తేజస్సుగల దేహముగలవాఁడా, సంగ్రామధనంజయాంక = సంగ్రామధనంజయుఁడు అను బిరుదుపేరుగలవాఁడా, రిపుగర్వవిదారణక్రియా = శత్రువులగర్వమును పోఁగొట్టుటకు హేతుభూతములైన పనులనుచేయువాఁడా, భీమతరోగ్రఖడ్గ = మిక్కిలి భయంకరమైన కత్తికలవాఁడా, కవిబృందవచఃప్రియచిత్త = కవుల సమూహములయొక్క మాటలయందు ప్రీతిగలమనస్సుగలవాఁడా, సద్గుణస్తోమ = మంచిగుణముల సమూహములుగలవాఁడా, సమస్తలోకపరితోషణదానకళావిశారదా = ఎల్లలోకులను చక్కఁగా సంతోషింపఁజేయునట్టి దానవిద్యయందు కుశలుఁడా. 386 సమరపరశురామా = యుద్ధమునందు పరశురామునిఁ బోలినవాఁడా, చారుసౌభాగ్యధామా = మనోజ్ఞమైన చక్కఁదనమునకు ఉనికిపట్టయినవాఁడా, సముదరిపువికీర్ణా = మదముతోఁగూడుకొన్న శత్రువులను చెదరగొట్టువాఁడా, శౌర్య

విమలశుభవిధేయాపీరకేళాదిరాయా
ప్రముదితసుకవీంద్రా పంటవంశాబ్ధిచంద్రా. 386

గద్యము. ఇది శ్రీమదమరనామాత్యపుత్ర హారితసగోత్రపవిత్ర సుకవిజనవిధేయ వెన్నెలగంటి సూరయనామధేయ ప్రణీతంబైన యాదిమహాపురాణంబగు బ్రహ్మాండంబునందలి పరాశరసంహితయైన శ్రీవిష్ణుపురాణంబునందుఁ బ్రియవ్రతు వంశంబును సప్తసాగరసప్తద్వీపప్రకారంబులును బాతాళనరకలోకకీర్తనంబులును భూర్భువాదిలోకవర్ణనంబులును జ్యోతిశ్చక్రక్రమంబును జడభరతోపాఖ్యానంబును నన్నది తృతీయాశ్వాసము.

విద్యాసువర్ణా = శూరత్వమనెడు విద్యయందు గరుత్మంతునిఁ బోలినవాఁడా, విమలశుభవిధేయా = నిర్మలమైన శేషమునకు విధేయుఁడవైనవాఁడా, ప్రముదితసుకవీంద్రా = మిక్కిలి సంతోషింపఁ జేయఁబడిన సత్కవిశ్రేష్ఠులు గలవాఁడా.

శ్రీ ర స్తు.

శ్రీ వి ష్ణు పు రా ణ ము

చతుర్థాశ్వాసము.

శ్రీమత్సకలపురాణక
థామధురసుధానుభవబుధవ్రతనుత సం
గ్రామధనంజయజగదభి
రామవపుఃపుష్పచాప రాఘవభూపా. 1

వ. సకలపురాణవిద్యాధురంధరుం డైనపరాశరుండు మైత్రేయున కిట్లనియె. ఇట్లు నావలన భూవిస్తారంబును సముద్రవర్ణితంబులును సూర్యాదినవగ్రహస్థానంబులును జ్యోతిశ్చక్రప్రభావంబును దేవర్షికీర్తనంబును చాతుర్వర్ణ్యోత్పత్తియును దిర్యగ్యోనిజన్మంబులును ధ్రువప్రహ్లాదచరిత్రంబులును వింటి వింక నేమివినవలయునని యడిగిన నతం డిట్లనియె. 2

క. మునివర మన్వంతరముల, మనుపుత్రుల సురల సప్తమౌనుల దేవేం
ద్రనికాయంబుల నేర్పడ, వినవలతుం జెప్పవే సవిస్తరఫణితిన్. 3

మన్వంతరమనుపుత్రాదివివరణము.

వ. అని యడిగిన పరాశరుం డిట్లను నతీతానాగతంబు లైనచతుర్దశమన్వంతరంబులం జెప్పెద స్వాయంభువ స్వారోచిషోత్తమ తామసరైవతచాక్షుషమన్వంతరంబులాఱును గడచనియె. వైవస్వతమన్వంతరంబు వర్తమానంబై నడుచుచున్నయది. కల్పాదికథలవలన స్వాయంభువమన్వంతరప్రకారంబు వింటి వింక స్వారోచిషమన్వంతరంబుఁ జెప్పెద వినుము. 4

క. స్వారోచిషాంతరమ్మునఁ, బారావతతుషితముఖసుపర్వగణము లే
పారువిపశ్చిత్తుం డను, స్వారాజు వెలుంగు లోకసన్నుతమహిమన్. 5

తే. ప్రాణవాతాగ్నివృషనిస్వరాహ్వయులును
స్తంబకుండును మఱియు నూర్జకుఁ డనంగ

---

1 జగదభిరామవపుఃపుష్పచాపఁ=లోకమునందు మనోజ్ఞమైనశరీరముచేత మన్మథుఁడైనవాఁడా.

2 చాతుర్వర్ణ్యోత్పత్తి = బ్రాహ్మణవర్ణము మొదలుగాఁగల నాలుగువర్ణముల సముదాయముయొక్క

సప్తమౌనులు వెలసిరి చైత్రచిత్ర
మదనకింపురుషాదు లమ్మనువుసుతులు. 6

వ. ఉత్తమమన్వంతరంబున సుశాంతుండు దేవేంద్రుండయ్యె. సుధామసత్యశివ ప్రత
ర్దనవశవర్తు లనుద్వాదశగణంబులు దేవతలు తొల్లి నీకుం జెప్పిన వసిష్ఠతనయు
లేడ్గురు సప్తమహర్షు లైరి మఱియును. 7

సీ. నాలవమనువు నానాలోకనుతకీర్తి యయ్యెఁ దామసుఁ డనుమహాత్ముఁ
డతనికాలంబున నమరాధిపతి యయ్యె శిబి యనునాతండు విబుధవరులు
హరసత్యరూపాదు లన సప్తవింశతిగణములై మెఱసిరి కావ్యచైత్ర
పృథుకావ్యవర్ణాగ్నిపీవరజ్యోతిధాములు సప్తమౌనులై రలఘుమతులు

ఆ. ఖ్యాతిజానుజంఘకేతురూపనరాది, మనుజనాథవరులు మనువుతనయు
లమ్మహానుభావు లత్యంతధర్మాత్ము, లైరి పెక్కుక్రతువు లాచరించి. 8

తే. రైవతాహ్వయమన్వంతరంబునందు, విభుఁ డనెడువాఁడు దేవతావిభుఁడు దేవ
గణము లమితాభవైకుంఠకావ్యభూత, దయు లనంగఁ జతుర్దశద్వయము వెలసె.

తే. ఊర్ధ్వబాహుఁడు దేవబాహుఁడు హిరణ్య
రోముఁడును వేదవంతుండు ధామకుండు
శ్రీమతుండు పర్జన్యుఁడు నా మునీంద్ర
సప్తకము సప్తమును లైరి సంయమీంద్ర. 10

క. బలబంధూజ్జ్వలసంభా, వ్యులు మొదలుగ రాజులందు నొగి మనువుకుమా
రులు దేవేంద్రుని పెన్ను, ద్దులగతి విలసిల్లి రధికదోర్బల మహిమన్. 11

ఉ. ఏచినయాప్రియవ్రతమహీతలనాథుఁడు తొల్లి పుష్పనా
రాచగురుం గుఱించి యనురాగముతోఁ దప మాచరించి స్వా
రోచిషుఁ డాదియౌ నలువురుం దనవంశజులై వెలుంగఁ బు
ణ్యోచితవృత్తిఁ దాఁ బడసె నుజ్జ్వలరాజ్యరమావిభూతితోన్. 12

క. ఆతనివిమలతపోమహి, మాతిశయమువలన మనువులై వెలసిరి యీ
భూతలనాయకు లతులవి, భూతిఁ విలసిల్లి రవనిఁ బుణ్యోదయులై. 13

వ. మఱియు షష్ఠం బైనచాక్షుషమన్వంతరంబునకు మనోజవుం డను దేవేంద్రుం
డును, నార్యప్రభూతభవ్యపృథుకలేఖాదు లైనయష్టకాగణంబులు దేవతలును,
సుమేధుండును విజరుండును హవిష్మంతుండును నుత్తముండును మధుండును
సహిష్ణుండును అతినామకుండును అనువారలు సప్తమహర్షులును, పూరుశత
ద్యుమ్నప్రముఖు లైనవారలు మనుకుమారులు నై విలసిల్లిరి. తదనంతరంబ.

తే. అనఘ సాంప్రతమైనమన్వంతరమున, కధిపుఁడై విలసిల్లె నయ్యనఘమూర్తి

పుట్టుక, తిర్యగ్యోనిజన్మంబులు = పశుపక్ష్యాదులపుట్టుకలు. 5 స్వారాజు=ఇంద్రుఁడు. 12 పుష్ప
శరాసనుతాతన్=మన్మథునితండ్రిని - విష్ణువును. 15 సాంప్రతము = వర్తమానము-ఇప్పుడు జరు

వనజబాంధవసుతుఁడు వైవస్వతాఖ్యుఁడందు దేవేంద్రుఁ డయ్యె పురందరుండు.

సీ. ఆదిత్యవసురుద్రు లమరగణంబులు గౌతమజమదగ్నికశ్యపాత్రి
మునులు భరద్వాజుఁడును వసిష్ఠుండు విశ్వామిత్రుఁడును నాఁగ సప్తమౌను
లిక్ష్వాకునాభాగధృష్టనరిష్యంతశర్యాతివృష దాదిజనపతులును
మహనీయమతులు తొమ్మండ్రు వైవస్వతమనుకుమారులు జగన్మాన్యయశులు

తే. వారలెల్లను వేర్వేఱ వంశకర్త, లై తురంగమమేధాదు లైనయాగ
ములు సమగ్రంబుగాఁ జేసి యలఘుబాహు, శక్తిఁ బాలించి రిమ్మహీచక్రమెల్ల.

క. అగణితము నప్రమేయము, నగువిష్ణునిశక్తి యాచరాచరపహితం,
బగుమన్వంతరములతో, జగములు రక్షించుచుండు సాత్వికయుక్తిన్. 17

క. తోయజనాభునియంశము, లాయామన్వంతరముల నవతారములై,
ధీయుక్తి నెల్లజగములఁ, బాయక రక్షించుచుండుఁ బరమప్రీతిన్. 18

వ. అది యెట్లనిన స్వాయంభువమన్వంతరంబున నాకూతిదేవికి యజ్ఞుం డన మానస పుత్రుండై పుట్టె, స్వారోచిషమన్వంతరంబునం దుషితాదేవికిఁ దుషితాదిదేవ గణంబులతోడఁ దుషితుండై పుట్టె, ఉత్తమ మన్వంతరంబున సత్యాదేవికి సత్యాదిదేవగణంబులతోడ సత్యుండై జన్మించె, తామసమన్వంతరంబుర హార్య యనుదానికి హరిప్రముఖదేవగణంబులతోడ హరిమూర్తియై పుట్టె, రైవతమ న్వంతరంబున సంభూతికి రైవతు లనుదేవగణంబులతోడ సంభూతుండై పుట్టె, చాక్షుషమన్వంతరంబున వికుంఠాదేవికి వైకుంఠాదిదేవగణంబులతోడ వైకుం ఠుండై జన్మించె, వైవస్వతమన్వంతరంబునఁ గశ్యపప్రజాపతికి నదితియందు నాది త్యాది దేవగణంబులతోడ వామనుండై పుట్టి త్రివిక్రమంబునం ద్రిలోకంబు లాక్రమించి నిహతకంటకం బైనత్రిలోకంబును పురందరునకు నొసంగె, ఇట్లు సప్తావతారాదివిహారంబులవలన సమస్తలోకంబులుం దాన యై విష్ణుండు ప్రతి పాలించును. 19

ఆ. ఇవ్విధముననైన నీవిశ్వమున నమ్మ, హాత్ముశక్తి విష్ట మగుటఁ జేసి
విష్ణునామ మయ్యె విశధాతువు ప్రవేశ, నార్థయుక్తితోడ నమరుఁ గాన. 20

చ. అనిమిషసిద్ధసాధ్యులుఁ జరాచరభూతములున్ సుపర్వులున్
(?)మానులు ఖేచరుల్ మనుకుమారులు లోనగు నీజగంబులె
ల్లను బహుసాత్వికస్ఫురణలన్ వెలుఁగొందుచు నుండు నన్నియున్
వినుతకృపావిధేయుఁ డగువిష్ణువిభూతులుగా నెఱుంగుమీ. 21

వ. అని చెప్పి వెండియు ననాగతమన్వంతరంబులు వినిపించువాఁడై యిట్లనియె. 22

గునది, వనజబాంధవసుతుఁడు = సూర్యునికొడుకు. 16 జగన్మాన్యయశులు = లోకమునందు గౌర వింపఁదగిన కీర్తిగలవారు. 17 అగణితము = లెక్కపెట్టరానిది, అప్రమేయము = మేరలేనిది. 18 తోయజనాభుని = విష్ణునియొక్క. 20 విష్టము = ప్రవిష్టము. 25 చండ = సేంద్రమైన,

ఆ. కమలహితుఁడు విశ్వకర్మతనూభవ, యైనసంజ్ఞ యనుమృగాక్షిఁ బెండ్లి
యాడి దానివలన నత్యంతసుఖలీలఁ, దేలుచుండి కొంత కాలమునకు. 23

క. మనువును యముఁడును యమునయు, ననువారల మగుడఁ బడసె నాసతివలనన్
వనరుహబాంధవుఁ డెంతయు, ననురాగరసాబ్ధి నోలలాడుచు నుండెన్. 24

వ. అంత నమ్మహాదేవియును సూర్యదేవునిచండకిరణంబులు డాయ నోపక వృద్ధ
పరిగ్రహ యైనయువతిచందంబున నిజచ్ఛాయకుం దనయట్ల శరీరంబు గల్పించి
పతిశుశ్రూష సేయ నమకట్టి పెట్టి యరణ్యమధ్యంబునకుం జని వాజిరూపంబు ధరి
యించి యజ్ఞాతవాసంబునఁ దపంబు సేయుచుండె నంత. 25

ఉ. ఛాయయు సంజ్ఞయట్ల జలజప్రియసేవ యొనర్చుచుండ నా
తోయజబాంధవుండు తనతొయ్యలియట్ల మనోనురాగముల్
సేయఁగ నుండె సంజ్ఞ మును చేసినసేఁత లెఱుంగ కిమ్మెయిన్
మాయలు పన్ను భామినుల మంచితనంబులు నమ్మవచ్చునే 26

వ. ఇట్లు కపటరూపసేవావిధేయ యైనఛాయయందు మనువును శనైశ్చరుండును
దపతియు జన్మించి పెరుగుచున్నయప్పుడు. 27

తే. ఛాయ నిజపుత్రకులయట్ల సవతిసుతుల
గారవంబునఁ జూడక కడు నుపేక్ష
సేయుచుండంగ యముఁడు వీక్షించి కోప
మాత్మఁ బెనఁగొనఁ బినతల్లి కనియె నపుడు. 28

ఆ. తల్లివయ్యు నీవు తనయుల నందఱ, నొక్కభంగిఁ జూడ కుండు టెట్టు
లిట్టిబుద్ధి నీకు నేటికిఁ బొటమ్మె, ననిన నతనిమీఁద నాగ్రహించి. 29

క. మానక విన నర్హంబులు, గానియుదాసీనవచనఘనకంటకముల్
వీనులలో నాటించిన, నానలినదళాక్షిఁ దన్నె నాతఁడు కిన్కన్. 30

వ. ఇట్లవమానంబుఁ బొంది యమ్మానవతి యతనిచరణంబులు భంగంబు లగునట్లుగా
శపియించె నప్పుడు సూర్యుం డదియేమికారణం బనియడిగిన యముం
డిట్లనియె. 31

ఉ. అన్నలు దమ్ము లైనమము నందఱ నొక్కవిధంబునం గృపన్
మన్నన సేయవేల యనినన్ నను నూరక తిట్టెఁ దిట్టినం
దన్నితిఁ దన్నినం దనపదంబులు గూల శపించె నిట్టికో
పోన్నతబుద్ధి తల్లులకు యుక్తమె పుత్రకులన్ శపింతురే. 32

ఆ. తల్లియైన నేల తన్నుదు సుతుఁడైన, నేల నను శపించు నీమృగాక్షి
యేను గాను సుతుఁడ నీయమ తల్లియుఁ, గాదు చిత్తగింపు కర్మసాక్షి. 33

డాయన్ = సమీపింప, వృద్ధపరిగ్రహ = ముసలివానిఁ జేపట్టినది, వాజి=గుఱ్ఱము. 26 తొయ్యలి=
ఆఁడుది - భార్య. 30 ఉదాసీనవచనఘనకంటకములు=ఉచ్చరింపరాని మాటలనెడి గొప్పముండ్లు,

మ. అనినం బంకజబాంధవుం డపుడు ఛాయాదేవి నీక్షించి యో
వనితా యెవ్వతె వీవు దండధరుఁ దీవ్రక్రోధవృత్తిన్ శపిం
ప నిమిత్తం బది యేమి నీవలనఁ గాపట్యంబు గాన్పించె నం
దనుపై నిర్దయకర్మముల్ చనునె కాంతా యింతగా వింతురే. 34

క. నీవలన మిగులఁ గపటపు, భావంబులు పెక్కు గానఁబడుచున్నవి కాం
తా వెరవవలదు నాయెడ, నీవెవ్వర వింతయలుక నీ కేమిటికిన్. 35

క. నిక్కము చెప్పుము చెప్పక, తక్కిన నిన్నిపుడు పట్టి దండింతు సనన్
స్రుక్కి దివాకరుఁ గనుఁగొని, యక్కమలదళాక్షి కడురయంబునఁ బల్కెన్. 36

తే. అబ్జబాంధవ నీభార్య యైనసంజ్ఞఁ
గాను నాపేరు ఛాయను గమలవదన
నిన్ను డాయంగ శంకించి నన్ను నునిచి
తా నరణ్యంబునకుఁ బోయెఁ దపము సేయ. 37

వ. అనినం గర్మసాక్షి యాతామరసాక్షి నొండేమియుం బలుకక ధర్మరాజుపాదం బులు పూర్వప్రకారంబున నుండునట్లుగా ననుగ్రహించి వాజిరూపంబున నున్నసంజ్ఞానివాసంబు ఛాయాదేవివలన నెఱింగి యచ్చోటికిం జని తాను నశ్వరూపంబు ధరియించి యయ్యింతితోడం గ్రీడించెఁ దత్సమాగమంబువలన నశ్వినీదేవతలును రేవంతుండునుం బుట్టిరి ఇట్లు భార్యాసమేతుండై నిజనివా సంబునకు వచ్చి సుఖంబుండె నంత. 38

తే. తృష్ట చనుదెంచి లోకబాంధవునిఁ గాంచి, దేవి సంజ్ఞవిధం బెల్లఁ దెలియఁజెప్పి యతనితీవ్రమయూఖసహస్రకమున, నెనిమిదవపాలు కరసానఁ దునియఁబట్టె 39

తే. చండకిరణంబు లీరీతి సానఁబట్టి, కొంతశాంతంబుగావించి కూఁతుఁ దెచ్చి యల్లునికిఁ బ్రియమారంగ నప్పగించె, వివిధశిల్పకళాకర్మ విశ్వకర్మ. 40

వ. ఇట్లు సూర్యకిరణంబులవలన రాలినరజంబు శంకరునకుఁ ద్రిశూలంబును, విష్ణు నకుఁ జక్రంబును, కుబేరునకు ఖడ్గంబును, కుమారునకు శక్తియును, మఱియు నానాదేవతలకు ననేక దివ్యాయుధంబులుం జేసె నిట్లు వైష్ణవతేజంబు పెక్కు విధంబులఁ బ్రవర్తిల్లుచుండె నంత. 41

కిన్కన్ = కోపముతో, 36 స్రుక్కి=సంకోచించి, (శేక) వెఱచి. 38 ఒండు=ఇతరము, తత్స మాగమంబునన్ = ఆకూడికచేత. 39 తీవ్రమయూఖసహస్రకమునన్ = తీక్ష్ణములైన వేయికిరణ ములయందు, కరసానన్ = కత్తులకు పదును పెట్టెడు చక్రాకారమైన సానయందు. 40 చండకిరణం బులు=వేండ్రమైనకిరణములు, శాంతము=వేండ్రములేనిది. 41 రజము=పొడి, త్రిశూలము=మూఁడు మొనలు గలశూలము. 42 తోయజవనబంధునికిన్ = కమలముల పజ్జ్కలకు మిత్రుఁడైనసూర్యుని వలన, పూర్వతనయప్రాయమహితున్ = నునుపటికొడుకులను బోలినమహిమగలవానిని. 44 సం

క. ఛాయాసంజ్ఞలు గాంచిరి, తోయజవనబంధునికి సుతున్ సావర్ణిన్
ధీయుతునిఁ బూర్వతనయ, ప్రాయమహితు సుజనలోక పావనమూర్తిన్. 42

వ. అట్టిసావర్ణితపోమహత్త్వంబునను విష్ణుప్రసాదంబునను మన్వంతరపట్టంబునకుఁ
దపంబు సేయుచున్నవాఁడు రసాతలంబునకుం బతి యైనవిరోచనకుమారుం
డగుబలీంద్రుం డింద్రపదంబుఁ గోరి వాసుదేవు నారాధించుచున్నవాఁడు సుత
పాది వింశతిగణంబులు దేవత్వంబునకుఁ దపంబు సేయుచున్నవారు గాలవుం
డును దీప్తిమంతుండును బరశురాముండును గృపాచార్యుండు నశ్వత్థామయుఁ
గృష్ణద్వైపాయనుండును ఋశ్యశృంగుండును ననువారు సప్తమహర్షులు నిర్మో
హవీరబాహు లైనరాజులు సావర్ణినందనులుగాఁ గలవార లిట్లమ్మన్వంతరంబు
చనినపిదప. 43

సీ. మఱి దక్షసావర్ణిమన్వంతరమున మహావీర్యుఁ డనువాఁడు దేవవిభుఁడు
ధారామరీచిసుధర్మగర్భాదులు ద్వాదశగణదేవతలును సవనుఁ
డును భవ్యుఁడును ధర్మ్యుఁడును ద్యుతిమంతుండు దీప్తియు మేధుండు దీప్తకుండు
జ్యోతిష్మతియు నన నొనరినసంయమము లేడ్వురు సప్తమునీంద్రు లైరి

తే. దివ్యకేతు మహాకేతు దీప్తికేతు
పంచహస్తనిరామయప్రముఖు లైన
మనుజనాథులు పెక్కండ్రు మనువుసుతులు
ఘనులుగా నున్నవారు జగంబునందు. 44

తే. బ్రహ్మసావర్ణిమన్వంతరంబునందు, శాంతి యనువాఁడు దేవతాచక్రవర్తి
సుఖసుఖాత్మసుధర్మాదిసురలు నూర్వు, రందు దేవపదంబుల నందఁగలరు. 45

తే. సత్యుఁ డనఁగ నాభాగుఁడు సంస్తుతి యన
సత్యకేతుప్రతిమహారిష్మంతు లనఁ ద
పోధనుండును ననువారు పుణ్యఘనులు
సప్తమునులు గాఁగలవారు సంయమీంద్ర. 46

వ. సుక్షేత్రభూనిషేణాదు లైన రాజులు పదుండ్రు బ్రహ్మసావర్ణిపుత్త్రులై మేదినీ
తలంబు రక్షింపం గలవారు మఱియును. 47

తే. పదునొకండవమనువు భూవిదితకీర్తి
విష్ణుసావర్ణి యనుపేర వెలయు నతని
యంతరంబునఁ బృషుఁ డందు రమరవిభుఁడు
విహగకారుగమాదులు విబుధగణము. 48

యమ్షులు = ఋషులు, 45 దేవతాచక్రవర్తి = దేవరాజు - ఇంద్రుఁడు. 47 పదుండ్రు = పది మంది. 48 భూవిదితకీర్తి = భూమియందు ప్రసిద్ధమైన యశస్సుగలవాఁడు.

వ. శనైశ్చరుండును సంస్తుతియును వహ్నితేజుండును వపుష్మంతుండును ననుజ్జ్వ లుండును జ్వలనుండును ననుభవ్యమూర్తులు సప్తసంయములు సర్వత్రగసుధ ర్మదేవానీకాదులు విష్ణుసావర్ణినందనులు గాఁగలవారు మఱియును. 49

తే. రుద్రసావర్ణి యనువాఁడు రుద్రసుతుఁడు
ద్వాదశాంతరమనువు తద్రాజ్యమునను
దైవతప్రభుఁడై ఋతుధాముఁ డుండు
హరితరోహితదేవాదు లమరవరులు. 50

వ. తపస్వియును దపోమయుండును దపోమూర్తియుఁ దపోరతియును దపోధృతి యును దపోధనుండును ద్యుతిమంతుండును ననువారు సప్తమహర్షులు దేవోప దేవదేవశ్రేష్ఠాదు లైన రాజులు మనుపుత్త్రులు గాఁగలవారలు. 51

సీ. మఱి పదుమూఁడవమనువు రౌచ్యుం డను నవనీశ్వరుఁడు వానియంతరమున
సుత్రాముఁ డనువాఁడు సురలోకనాథుండు ధర్మసుధర్మసుకర్మముఖులు
ముప్పదిమువ్వురై యొప్పారెదరు సురగణములు నిర్మోహకప్రదర్శ
నిష్ప్రకంపావ్యయనిత్యనిరుత్సుకహితమతు లనుమును లేడుగురును

తే. సప్తసంయము లాదిత్యసవనచిత్ర, చిత్రసేనవిచిత్రాదిధాత్రిపతులు
మనుతనూభవులై మహీమండలంబు, తమభుజాశక్తిఁ బాలింతెదరు మునీంద్ర.

వ. పదునాలవమన్వంతరంబున శుచి యనువాఁడు దేవేంద్రుండు గాఁగలవాఁడు. చాక్షుషసావిత్రకనిష్ఠవాచావృద్ధాదులు దేవగణంబు లయ్యెదరు. అగ్నిబాహుం డును శుచిచిత్తుండును శుక్రుండును మాగధుండును నగ్నిరథుండును యుక్తుం డును నజితుండును ననువారు సప్తమహర్షు లయ్యెదరు. గురుగంభీరముఖ్యా దులు మనుతనూభవు లయ్యెదరు. 53

క. ఈమనువులు నీయింద్రులు, నీమరాములు నీనృపతులు నీదేవతలున్
శ్రీమహిళావల్లభుతేజోమండితులైరి పద్మజునిదివసమునన్. 54

చ. వినుము చతుర్యుగాంతమున వేదము లన్నియు విప్లవంబులై
చనినమహీతలంబునకు సప్తమునీంద్రులు నేగుదెంచి పెం
పున బహువేదశాస్త్రములు మున్నిటియట్ల ప్రతిష్ఠచేసి రా
ఢిని నొనరించుచుందురు డెబ్బదియొక్కమహాయుగంబునన్. 55

క. స్మృతులు ప్రతిష్ఠింతురు ప్రతి,కృతయుగముల మనువు లవనిఁ గీర్తులు వెలయన్
క్షితి పాలింపుదు రమ్మను, సుతులు దివిజవరులు క్రతుభుజులుఁ బెంపెసఁగన్. 56

క. మనువులు మనుపుత్త్రులు న,య్యనిమిషులును సప్తఋషులు నమరాధిపులున్
విను మాయా మన్వంతర, మున కధికారులు జగంబుఁ బోషింపంగన్. 57

---

54 శ్రీమహిళావల్లభుతేజోమండితులు=శ్రీవిష్ణునియొక్క తేజస్సుచేత అలంకరింపఁబడినవారు, పద్మ జునిదివసమునన్=బ్రహ్మదినమునందు. 55 విప్లవంబులు=ప్రళయమునుపొందినవి - చెడినవి, ప్రతిష్ఠ చేసి=నిలిపి. 56 క్రతుభుజులు=దేవతలు. 58 నిశ్శేషకల్పంబులు=మిగులులేనిదిగా లయము నొంది

వ. ఇట్లు చతుర్దశమన్వంతరంబులును మనుసంధికాలంబులునుంగూడ సహస్రదివ్య యుగంబులై పితామహదివసం బగునప్పుడు నిశ్శేషకల్పంబై యుండుఁ దావ త్ప్రమాణకాలంబై నిశాసమయంబునుం జెల్లుఁ బరమేశ్వరుండు బ్రహ్మరూప ధరుండై మహార్ణవంబున శేషపర్యంకంబున నిజమాయామోహంబున సకలలో కభూతంబులను సంగ్రహించినవిశేషంబగుమహత్త్వంబున యోగనిద్ర నొంది ప్రభాతసమయంబున మేలుకొని రాజసగుణోద్రిక్తుండై సృష్టిగావించు నిట్లు నానాకల్పంబులు ననల్పప్రకారంబున నిర్మించు మఱియును. 58

క. మనువులు మనువులసుతులును, మునులు సుపర్వులు సురేంద్రముఖ్యులు నబ్జా క్షునిసాత్త్వికగుణసంవర్ధనులై పాలింతు రతిముదంబున జగముల్. 59

క. ఆదియుగకాలమునఁ గపి, లాదులరూపములు దాల్చి యఖిలమునకు దా మోదరుఁ డతులజ్ఞానం, బాదేశించుచు వెలింగె నతులప్రీతిన్. 60

తే. చక్రవర్తిరూపంబులఁ జక్రధరుఁడు, తొడరి త్రేతాయుగంబున దుష్టశిక్ష ణంబు గావించి శిష్టలోకంబునెల్ల, లీల ధర్మంబు మెఱయఁ బాలించుచుండు. 61

క. ఆదేవుఁడు ద్వాపరమున, వేదవ్యాసత్వమునఁ బ్రవీణతతోడన్ వేదంబు లుద్ధరించుచు, నాదరమునఁ బెక్కుశాఖలై విలసిల్లన్. 62

ఆ. కలియుగంబునందు గమలాయతాక్షుండు, కల్కిరూపమున జగంబునందు వేదశాస్త్రమార్గవితతులు చెడకుండ, నరయుచుండుఁ గరుణ బెరయుచుండ. 63

వ. ఇట్లు భూతభవిష్యద్వర్తమానకాలాత్ముం డైనయమ్మహాత్మునియధీనంబై సమస్తం బు విస్తరిల్లు ననిచెప్పిన విని మైత్రేయుం డిట్లనియె. 64

వ్యాసకృతవేదవిభాగాదిక్రమము.

సీ. ధరణీధరుండు వేదవ్యాసరూపంబు దానె గైకొని ప్రతిద్వాపరమున
వేదంబులను మఱి వేదశాఖాసహస్రంబును మఱి ధర్మశాస్త్రములఁ బ్ర
తిష్ఠించునని చెప్పితివి యతీతము లైనయేయేయుగంబుల నెవ్వరెవ్వ
రనఘ వేదవ్యాసు లైరి వా రెట్టెట్టి విధముల వేదముల్ విస్తరించి
తే. చదివి రీవేదముల కెన్నిశాఖలుగ నొ, నర్చి రెబ్భంగి దీపించినారు చెప్పు
నాకు ననుటయు వాసిష్ఠనందనుండు, పలికె మైత్రేయసంయమిప్రవరునకును.
మ. చలితాఘం బగువేదభూజమునకున్ శాఖోపశాఖాచయం
బులు పెక్కుల్గల వన్నియుం బ్రకటితంబుల్గా వివక్షింప నా
జలజాతాననుఁడైన నోపఁ డిపుడే సంక్షేపరూపంబుగా

నది, పర్యంకంబు=శయ్య, ప్రభాతసమయంబునన్ = వేగుజామున, అనల్పప్రకారంబునన్ = అల్పము కానివిధమున. 59 సంవర్ధనులు=చక్కగా వృద్ధిపొందినవారు. 60 ఆదేశించుచున్ = ఉపదేశించుచు. 61 తొడరి = పూని - లీలన్ = విలాసముగా. 63 బెరయు=ప్రసరించు. 65 ధరణీధరుండు=విష్ణువు. 66 చలితాఘంబు=చలించినపాపముగలది—పాపహరము, భూజము=వృక్షము,

వెలయం జెప్పెద సావధానమతితో విన్నంత విప్రోత్తమా. 66

ఉ. తేజములున్ వివేకములు ధీరతలున్ గడునల్పముల్ గదా
భూజనకోటికంచుఁ దలపోసి తదీయహితార్థకారినై
యాజలజాక్షుఁ డేకవిధమై కడగానఁగరాని వేదముల్
నైజముగా నొనర్చె మును నాలుగుభేదములై వెలుంగఁగన్. 67

వ. ఆనాలుగువేదంబులకును ఋగ్యజుస్సామాథర్వణంబులను సంజ్ఞలుచేసి సాంప్రతంబయిన వైవస్వతమన్వంతరంబున నతీతంబు లైనయష్టావింశతిమహాయుగంబులం గలద్వాపరంబులయందుఁ గ్రమంబున బ్రహ్మయుఁ బ్రజాపతియు శుక్రుండును బృహస్పతియును సూర్యుండును మృత్యువును దేవేంద్రుండును వసిష్ఠుండును సారస్వతుండును త్రిధాముండును త్రివృషుండును భరద్వాజుండును నంతరిక్షుండును ధర్ముండును త్రయ్యారుణియును ధనంజయుండును గృతంజయుండును సంజయుండును భరద్వాజుండును గౌతముండును ఉత్తముండును* వాజిశ్రవుండును సోమశుష్మాయణుం డనుతృణబిందుండును వాల్మీకియు మజ్జనకుం డైనశక్తియును నేనును జాతుకర్ణుండును మత్పుత్రుం డైనకృష్ణద్వైపాయనుండును వేదవ్యాసరూపంబులు ధరియించి వేదవేదాంగధర్మశాస్త్రపురాణాగమంబులు మొదలుగాఁ బదునెనిమిదివిద్యలు జగంబులం బ్రసిద్ధంబు చేసితిమి. ద్రోణపుత్త్రుం డైనయశ్వత్థామ ముందరిద్వాపరయుగంబున వేదవ్యాసుండు గాఁ గలవాఁ డివ్విధంబున నానామన్వంతరంబులయందునుం గలనానాద్వాపరంబుల నొక్కొక్కమహాత్ముండు వైష్ణవాంశంబున వేదవ్యాసుండై వేదంబు లుద్ధరించు నని చెప్పి మఱియు నిట్లనియె. 68

క. వేదంబు తొల్లి నాలుగు, పాదంబులతో సహస్రభావమ్ముగ సం
పాదించి రంబుజాతభ, వాదులు వ్యాసస్వరూపులై క్రతువులకున్. 69

క. నాపుత్త్రుఁ డైనకృష్ణ, ద్వైపాయనమౌని వైష్ణవం బగుమహిమన్
దీపించెఁ గాకయుండిన, నీపాటికవిత్వరచన నెవ్వఁడు నేర్చున్. 70

వ. తొల్లి వల్మీకసంభవుం డైనవాల్మీకి బ్రహ్మచేత నియుక్తుం డై రామాయణం బేడు కాండంబులు నేనూఱుసర్గలు నిరువదినాలుగువేలశ్లోకంబులుగాఁ దేర్చి కావ్యంబుచేసె నతనియట్ల కృష్ణద్వైపాయనుండును మహాభారతంబు హరివంశయుక్తంబుగా నూఱుపర్వంబులు సపాదలక్షగ్రంథంబునుగాఁ జేసి జగంబులఁ బ్రసిద్ధంబు గావించె. ఆవ్యాసవాల్మీకు లిరువురు నాదికవీంద్రు లైరి వారియందు. 71

వివక్షింపన్ = విశదపఱుప, వెలయన్ = ప్రసిద్ధముగా. 67 హితార్థకారి = మేలైనప్రయోజనమును చేయువాఁడు, నైజముగాన్ = స్వభావముగా. 63 సంజ్ఞలు = గుఱుతులు - పేరులు, సాంప్రతంబు = ఇప్పుడు జరుగునది, అతీతంబులు = కడచినవి. 69 అంబుజాతభవాదులు = బ్రహ్మ మొదలగువారు. 71 వల్మీకసంభవుండు = పుట్టయందుఁ బుట్టినవాఁడు, నియుక్తుండు = నియో

*ఇతనికి హార్యాత్ముఁడు అని నామాంతరము.

శా. వేదత్రాతగుహామూలకంద మసకృద్విజ్ఞానభానుప్రభా
చ్ఛాదీభూతమహోగ్రపాతకతమశ్ఛాదంబు నానారస
ప్రాదుర్భూతమహాకవిత్వరచనాపారీణుఁ డైనట్టియా
వేదవ్యాసమునీశ్వరుండు వెలసెన్ విష్ణుప్రభావంబునన్. 72

వ. అట్టివేదవ్యాసుం డైనకృష్ణద్వైపాయనుండు బ్రహ్మచేత నియుక్తుండై వేదంబులు నాలుగుపాదంబులుగాఁ జతుర్భేదంబుఁ జేసి యందు ఋగ్వేదంబు పైలుండును యజుర్వేదంబు వైశంపాయనుండును సామవేదంబు జైమినియు నథర్వవేదంబు సుమంతుండును పురాణేతిహాసంబులు రోమహర్షణపుత్త్రుం డగుసూతుండునుం జదువునట్లుగా నియమించె. వారలందఱు దమతమశిష్యప్రశిష్యసంతతులచేతం జదివించిన వారివారి వేఱ శాఖాసహస్రంబు లయ్యె నెట్లనిన. 73

క. పైలుఁడు ఋగ్వేదము గుణ, శీలుర బోధాయనాదిశిష్యవరులచే
నాలోడింపఁగఁ జేసె వి, శాలగతిన్ బహుసహస్రశాఖలు గల్గన్. 74

క. ధీయుతమతి యగువైశం, పాయనుఁ డాత్మీయవేదపాఠంబునకున్
భూయిష్ఠమహిమ నధికుం, డై యిరువదియేడుశాఖ లమరఁగఁ జేసెన్. 75

తే. చేసి యాశాఖలన్నియు శిష్యవరుల, చేతఁ జదివించె వారు విశేషమహిమ
దనర శిష్యప్రశిష్యసంతతులవలనఁ, బెక్కుశాఖలు గావించి రక్కజముగ. 76

వ. అట్టివైశంపాయనశిష్యులలోన. 77

ఉ. పుణ్యుఁడు బ్రహ్మరాతమునిపుత్త్రుఁ డుదంచితవేదపాదపా
రణ్యవిహారసింహుఁడు విరాజితభూరితపోమయుండు బ్ర
హ్మణ్యుఁడు యాజ్ఞవల్క్యుఁ డనుమౌనిగురున్ భజియించి వానికా
రుణ్యకటాక్షవీక్షణపరుం డగుచున్ విలసిల్లెఁ బెంపుతోన్. 78

ఉ. అమ్ముని యొక్కనాఁడు పరమార్థరహస్యము లైనవేదవా
దమ్ములు చేయుచున్ మునికదంబము లెల్ల వినంగ సప్తరా
త్రమ్ములలోన మద్గురుఁడు బ్రాహ్మణహత్య యొనర్చునట్టిపా
పమ్ము హరింప నోపుపరిపాటిమహత్త్వము గల్గు నాయెడన్. 79

వ. అని యిట్లు యాజ్ఞవల్క్యు పల్కినవచనంబులు శిష్యులవలన విని వైశంపాయనుం డతనిమీఁదం గోపించియుఁ దనయం దతండు పరమభక్తుండు గావున నొండేమియు ననక యొప్పటియట్ల వేదంబులు చెప్పుచుండి తనయాజ్ఞలో నడవక ప్రల్ల

గింపఁబడినవాఁడు. 74 ఆలోడింపఁగన్ = విచారింప, విశాలగతిన్ - విశేషముగా ననుట. 76 అక్కజముగన్ = ఆశ్చర్యముగా. 78 వేదపాదపారణ్యవిహారసింహుఁడు = వేదములనెడువృక్షములుగల అడవియందు విహరించుటయందు సింహమైనవాఁడు - వేదములన్నియుం జక్కగా చదివినవాఁడు అనుట, విరాజితభూరి తపోమయుండు = మిక్కిలి ప్రకాశించునట్టి అధికతపస్స్వరూపముగాఁగలవాఁడు, బ్రహ్మణ్యుఁడు = వేదవిహితమైన యాచారమునడపువాఁడు, పెంపుతోన్ = గౌర

దంబున దురాచారంబు చేసినమేనల్లునిం గోపంబు నిలుపనోపక తన్నిన. 80
ఆ. బ్రహ్మహత్యతోడఁ బ్రతియైనయాపాప, మతనిఁ జెందె నవ్వ దమ్మహాత్ముఁ
డిచ్చలోనఁ గలఁగి యింకఁ బ్రాయశ్చిత్త, కర్మ మెవ్విధమునఁ గలుగునొక్కొ.
తే. అని విచారించి శిష్యుల నపుడు పిల్చి, మీరలందఱు ననుసంక్రమించినట్టి
పాప ముడుగంగ వ్రతము సద్భక్తితోడ, నాచరింపుఁడు నావుడు యాజ్ఞవల్క్య.
క. గురువులఁ గనుఁగొని యే నీ, దురితముఁ బాపంగ నోపుదును వీరలు నా
సరిగారు నామహత్వం, బరయుము నాయంతవారలా యీవిప్రుల్. 83
క. అనియిట్లు గురుసన్నిధిఁ, దనగర్వము మెఱసి విప్రతతులను నిందిం
చిన నావైశంపాయన, ముని మండుచు యాజ్ఞవల్క్యఋషుని కిట్లనియెన్. 84
తే. ఓరి నాముందఱనె మొగమోటలేక, నీవు గర్వించి బ్రాహ్మణనిందచేసి
తిది మహాపాతకముగాన నింక నిన్ను, నొల్ల నినుఁ జూచినను గోప ముడుపలేను.
వ. కావున నీవు నావలన నేర్చినవేదంబు మరలం గ్రక్కి పొమ్మనిన. 86
చ. అనఘుఁడు యాజ్ఞవల్క్యగురుసంప్రులకున్ బ్రణమిల్లి నామదిన్
ననిచినభక్తితోఁ బలికినాఁడను గర్వములేదు దుష్టుగా
ననుటయు నంతకంత కతఁ డాడినమాటయె యాడుఁగాని శి
ష్యునిఁ బరమానురాగమునఁ జూడఁడు కోపభరంబు పెంపునన్. 87
వ. యాజ్ఞవల్క్యుయు ననేకప్రకారంబులం బ్రార్థించి యతనివలన మెత్తఁబాటుగానక
మున్ను తననేర్చినవేదంబులు రుధిరరూపంబుగా ఛర్దిచేసి యొండుకడకుం బోయి
గురువు బ్రహ్మహత్యవాయునుపాయంబులైనవ్రతంబులు సేయుచుండె నంత.
క. అత్తపసి యిట్లు గ్రక్కిన, నెత్తురుమాంసములు నైననిఖిలశ్రుతులున్
దిత్తిరిపక్షులు మ్రింగినఁ, దిత్తిరు లనుశాఖలయ్యె ధృతి నెల్లెడలన్. 89
ఆ. అంత యాజ్ఞవల్క్యయాచార్యదోషంబుఁ, బాపి గురువుమీఁదిభక్తిఁ జేసి
దోషరహితబుద్ధితోడఁ బ్రాణాయామ, మహితుఁడై తపస్సమాధివలన. 90
వ. సకలవేదమయుం డైనసూర్యదేవుని నారాధించుచుండె నంత. 91
తే. వాజిరూపంబుతో వచ్చి వనజహితుఁడు, యాజ్ఞవల్క్యకుఁ బ్రత్యక్షమై వరంబు
వేఁడు మనుటయు భక్తిని వినుతిచేసి, బహువిధంబుల వినుతించి పల్కె నతఁడు.
తే. అనఘ నాగురుఁ డెఱుఁగనియతిరహస్య, మగుయజుర్వేద మిపుడు నే నభ్యసింప

వముతో. 79 కదంబములు = సమూహములు, పరిపాటి = అనుసరించునది - అంతమాత్రము అనుట. 80 వ్రల్లదంబునన్ = ముష్కరత్వముతో, దురాచారంబు = చెడ్డనడత. 81 కలఁగి = కలఁతనొంది. 82 సంక్రమించినట్టి = పొందిన, ఉడుగంగన్ = అణఁగ-పోవ. 83 దురితము = పాపము. 84 మండుచున్ = కోపవికారమును జూపుచు 85 మొగమోట = దాక్షిణ్యము. 87 ననిచిన = అతిశయించిన, కోపభరము = కోపముయొక్క అతిశయము. 88 మెత్తఁబాటు = మృదుత్వము - దయకలిగినతనము, రుధిరరూపంబుగాన్ = నెత్తురుగా, ఛర్దిచేసి = క్రక్కి. 92

వలయు నీచేత ననిన నావనజహితుఁడు, గరుణ దైవాఱఁ గతిపయకాలమునకు.

వ. పరమరహస్యం బైనశుక్లయజుర్వేదంబు చదివించె నవ్వేదంబు పదియేనుదెఱం గులై వాజిశాఖ లనం బ్రసిద్ధంబు లయ్యె నాశాఖలు కణ్వాదిమహామునుల చేత నభ్యస్తంబు లయ్యె మఱియును. 94

క. జైమినిముని తా నేర్చిన, సామమునకు బహుసహస్రశాఖలు గలుగం
గా ము న్నొనర్చి శిష్యుల, చే మూఁడుజగంబులందుఁ జెలఁగఁగఁ జేసెన్.. 95

క. ఆది సుమంతుఁ డథర్వణ, వేదము బహుసంహితలుగ విరచించి మనో
మోదమున శిష్యవరులస, మాదరమున నభ్యసించు నట్లుగఁ జేసెన్. 96

వ. మఱియు వేదవ్యాసశిష్యుం డైనసూతుండు సకలపురాణంబులు నాఖ్యానోపాఖ్యానంబులు నేర్పడునట్లుగాఁ దనశిష్యు లైనసుమతియు నగ్నివర్చుండును మిత్రుండును శంఖపాలుండును కృతవ్రణుండును సావర్ణియు ననునార్వర చేతం జదివించిన. 97

క. వా రఖిలద్వీపంబులఁ, బౌరాణికులై యనేకభంగుల గీర్వా
ణోరగనరకిన్నరదే, వారులలోకములఁ జదివి రధికప్రీతిన్. 98

అష్టాదశపురాణముల యనుక్రమణికయు, చతుర్దశవిద్యల తెలివిడియు.

మ. భువి బ్రహ్మాండము వామనంబు గరుడంబుల్ స్కాందముల్ గూర్మభా
గవతాగ్నేయకమాత్స్యలైంగములు మార్కండేయముల్ బ్రాహ్మవై
ష్ణవశైవంబులు నారదీయము భవిష్యద్బ్రహ్మకైవర్తది
వ్యవరాహంబులు నాఁ బురాణములు ముయ్యాఱయ్యె విప్రోత్తమా. 99

వ. అవి సర్గప్రతిసర్గవంశమన్వంతరవంశానుచరితంబు లనుపంచలక్షణంబులం జెప్పఁ బడియుండును 100

ఆ. ఏను నీకు నిప్పు డెఱిఁగించుచున్నవై, ష్ణవపురాణ మఖిలజగములందు
వేదసమ్మతంబు వివరించి చెప్పఁగాఁ, బడుటఁ జేసి చాలఁ బ్రభవహించె. 101

వ. మఱియును వేదంబులు నాల్గును వేదాంగంబు లాఱును మీమాంసయును న్యాయశాస్త్రంబును ధర్మశాస్త్రంబును సకలపురాణజాలంబును జతుర్దశవిద్య లయ్యె నివియును నాయుర్వేదంబును ధనుర్వేదంబును నీతిశాస్త్రంబును నర్థశాస్త్రంబునుంగూడఁ బదునెనిమిదివిద్యలని చెప్పంబడి బ్రహ్మర్షి దేవర్షి రాజర్షుల చేత నుపన్యసింపంబడు ననిన మైత్రేయుం డిట్లనియె. 102

క. నా కిపుడు మీరు చెప్పిన, యాకథ లన్నియును వింటి నింకను సుగుణ

వాజి=సూర్యుఁడు, వనజహితుఁడు = సూర్యుఁడు. 93 దైవాఱన్=అతిశయింపఁగా, కతిపయకాలమునకున్ = కొంతకాలమునకు. 94 అభ్యస్తములు=అభ్యసింపఁబడినవి. 95 చెలఁగఁగన్=ప్రసిద్ధముగునట్లు. 98 గీర్వాణ=దేవతలయొక్క, దేవారుల = దానవులయొక్క. 99 భువిన్=భూలోకమునందు, ముయ్యాఱు = పదునెనిమిది. 101 ప్రభవహించెన్ = ప్రకాశమును పొందెను. 102 ఆయుర్వేదము = వైద్యశాస్త్రము, ఉపన్యసింపంబడును = చెప్పఁబడును. 103 సుగుణస్వీకార=

స్వీకార మొకరహస్యము, గైకొని చెప్పంగవలయుఁ గరుణాదృష్టిన్. 103

యమయాతనానివృత్త్యుపాయమును దెలుపుట.

సీ. పాతాళలోకసప్తకము సప్తద్వీపములు సప్తసాగరములును సప్త
లోకంబులును మొదలుగఁ గలబ్రహ్మాండభాండమధ్యంబున నిండియున్న
స్థూలరూపంబులు సూక్ష్మరూపంబులు స్థూలంబులకు నతిస్థూలములును
సూక్ష్మంబునకు నతిసూక్ష్మమై చెలువొందు ప్రాణికోటులచేతఁ బట్టు చాల
తే. కున్నయది కర్మబంధనియుక్తిఁ బరఁగు, జంతువులు దండధరుచేతఁ జచ్చి తీవ్ర
వేదనలఁ గుందుచుందురు వీర లధిక, దుఃఖములఁ బొందకుండెడుత్రోవ గలదె.
క. అనవుడుఁ బరాశరుం డి, ట్లనుఁ దొల్లి మహానుభావుఁ డగుకాళింగుం
డనుమౌని నాకు నెంతయు, వినయంబున సేవచేసి వేడుకతోడన్. 105
ఆ. అధికభక్తి నున్నయతనికి జాతిస్మ,రత్వ మొసఁగి ధర్మరతునిఁజేసి
యున్న యతఁడు నాకు నొక్కనాఁ డేకాంత, వేళ నధికభక్తి వినతిచేసి. 106
క. ఇప్పుడు నను నీ వడిగిన, చొప్పున నేతద్రహస్యసూక్ష్మంబులు వా
తప్పక ప్రశ్న మొనర్చినఁ, జెప్పితి విను తత్కథావిశేషము లనఘా. 107
వ. తొల్లి నకులుం డనుమహాముని యమకింకరభయంకరం బైననరకలోకంబున
నత్యంతదుఃఖిభూతులై యున్నప్రాణులం జూచి వగచుచుఁ బితామహుపాలికిం
జని నీవు నన్నడిగినయట్ల యడిగిన నతనితోడ యమకింకరసంవాదం బను
నొక్కకథ గలదు వినుమని యిట్లనియె. 108
ఆ. యమునిచే నియుక్తులై కింకరులు పాశ, దండహస్తు లగుచు దండితోడ
నొప్పఁ దప్పు నరసి యుర్విలోఁ బ్రాణులఁ, బట్టి తెచ్చుటకును బైనమైన. 109
తే. యముఁడు కింకరవరుని డాయంగఁ బిల్చి
వానికర్ణములందు నెవ్వరు నెఱుంగ
కుండ నేకాంతమునఁ గొన్ని యుగ్గడించి
పనిచె నావచనంబు లేర్పడఁగ వినుము 110

యముండు తనకింకరులకు వైష్ణవమాహాత్మ్యమును దెలుపుట.

ఉ. నీవు మహీతలంబునకు నేగి ముకుందునిమీఁది భక్తిచేఁ
జేవ వహించి యున్నగుణశీలురఁ దెచ్చెదు సుమ్ము వైష్ణవుల్
పావను లమ్మహాత్ములకుఁ బాపము లెన్నఁడుఁ జెంద వెమ్మెయిన్

మంచిగుణమును వహించినవాఁడా. 104 చెలువొందు=ఒప్పు, పట్టు=స్థానము. 106 జాతిస్మరత్వము=పూర్వజన్మమునందిట్టివాఁడనై యుంటిని అనుజ్ఞానము కలిగియుండుట, ..ధర్మరతునిన్=ధర్మమునందాసక్తునిఁగా, వినతి=నమస్కారము. 107 ఏతద్రహస్యసూక్ష్మములు=ఈరహస్యమైన సూక్ష్మవిషయములను, వాతప్పక = మాటపొరపాటులేక. 109 పాశదండహస్తులు = త్రాళ్లు కఱ్ఱలు చేతఁ బట్టినవారు, దండితోడన్=గంభీరత్వముతో. 110 కింకరవరునిన్=కింకరులలోముఖ్యుని, ఉగ్గడించి =

గావున వారు లోకములకంటెను మాన్యులు ధన్యు లెంతయున్. 111

చ. నలినదళాక్షురాజపగుణంబునఁ బుట్టినతమ్మిచూలికిన్
దలవరివాఁడనై తగినదండనముల్ గడుఁజేయునాకు ను
జ్జ్వలమహిమాఢ్యులై వెలయువైష్ణవులెల్ల నజేయు లట్టివా
రలదెస పోకుమీ బ్రతుకఁ బ్రాణములున్ వలతేని కింకరా. 112

వైష్ణవలక్షణము.

చ. అనుటయుఁ గింకరుండు జలజాప్తతనూజునిఁ జూచి దేవ యా
వనరుహనాభభక్తజనవర్గము వేషము వారిశీలవ
ర్తనములు వారిచర్యలును వారిగుణంబులు నానతీఁగదే
యనుటయు నమ్మహాభటున కంతకుఁ డిట్లనిపల్కెఁ బెంపుతోన్. 113

ఆ. శత్రుమిత్రులందు సమబుద్ధియై నిజా, చారవర్తనములవలన మెలఁగి
యల్పమైన నధికమైనఁ బరద్రవ్య, వాంఛ లేనివాఁడె వైష్ణవుండు. 114

తే. పసిఁడియైనను దృణమైనఁ బరులసొమ్ము, ఏకతంబునఁ దన కబ్బెనేనిఁ గొనక
యధికశుద్ధాత్ముఁడై యుండు నాశలేక, వాఁడె లోకోత్తరుం డైనవైష్ణవుండు.

క. తనకుఁ గలికలుష మొదవిన, మనసున దుఃఖంబులేక మధుసూదనుపైఁ
గొనకొన్న భక్తి వదలని, మనుజుఁడెపో విష్ణుభక్తిమహితుఁడు జగతిన్. 116

తే. స్ఫటికశైలశిలామలోద్భాసివాసు, దేవుఁ డెక్కడ మత్సరాధీనమలిను
లైనమానవు లెక్కడ యమృతకిరణు, తుహినరశ్మిమధ్యంబున దహనునట్లు. 117

వ. అని విచారింపుము. 118

తే. అమలహృదయవిమత్సరులై ప్రశాంతు
లై సమస్తభూతంబులయందు మిత్రు

చెప్పి, పనిచెన్=పంపెను. 111 చేవ=సత్త, లోకములకంటెన్ = ఎల్లలోకములకంటెను, మాన్యులు = గౌరవింపఁదగినవారు, ధన్యులు=కృతార్థులు. 112 తమ్మిచూలికిన్ = బ్రహ్మకు, తలవరివాఁడను = బంటను, ఉజ్జ్వలమహిమాఢ్యులు = మిక్కిలి ప్రకాశించునట్టి మహిమగలవారు, వలతేని =అపేక్షించువాఁడవైతివేని. 113 జలజాప్తతనూజునిన్ = సూర్యునికొడుకును—యముని, శీలవర్తనములు = మంచియాచారములు, చర్యలు=చేష్టలు, అంతకుఁడు = యముఁడు. 115 పసిఁడి = బంగారు, ఏకతంబునన్ = ఏకాంతమునందు-సొమ్ముగలవారు ఎదుటలేనియెడ, అబ్బెనేని = దొరకిన పక్షమున, కొనక=తీసికొనక, అధికశుద్ధాత్ముఁడు = మిక్కిలి పరిశుద్ధమైన మనసుగలవాఁడు, లోకోత్తరుండు=ఎల్లలోకులకును ఆవలివాఁడు-అందఱియందును ముఖ్యుఁడు. 116 కలుషము = పాపము, కొనకొన్న = తుదముట్టిన - అతిశయించిన, మహితుఁడు = శ్రేష్ఠుఁడు. 117 స్ఫటికశైలశిలామలోద్భాసి = పటికపుకొండయందలి రాళ్ళవలె స్వచ్ఛముగా ప్రకాశించువాఁడు, మత్సరాధీనమలినులు = విడువని విరోధమునకు అధీనులగుటచే ప్రకాశహీనులైనవారు, అమృతకిరణుతుహినరశ్మిమధ్యంబునన్ =చంద్రుని చల్లనికిరణములనడుమ, దహనునట్ల = అగ్నిహోత్రునివలెనే. 119 అమలహృదయ

లై యతిప్రియవాక్యులై నట్టివారి
హృదయములయందు వర్తించు నీశ్వరుండు. 119

క. హరికరుణవలనఁ బొదలిన, పురుషుం డత్యంతసౌమ్యమున విలసిల్లున్
సరస మగుభూమిఁ బుట్టిన, ధరణీరుహ మెలమిఁ బొంది తనరినభంగిన్. 120

చ. యమనియమాదియోగనియతాత్ముల నిర్గతమానమత్సరో
ద్యములఁ బరాంగనాజనపరార్థ పరాఙ్ముఖులన్ సమస్తధ
ర్మమయుల సర్వలోకజనమాన్యుల నచ్యుతపాదపద్మస
క్తమతులఁ జేరఁబోవకుము ధన్యులు వారలు గానఁ గింకరా. 121

తే. శంఖచక్రగదాభయచారుహస్తుఁ
డైనయావాసుదేవుని నాత్మఁ దలఁచు
వారి కెన్నఁడు మనవంటివారు వెఱతు
రంధకారంబు నిలుచునే యర్కు నెదుర. 122

ఆ. ప్రాణిహింస చేసి పరులయర్థము గొని, యనృతనిష్ఠురోక్తు లాడి యశుభ
కర్మనిరతుఁ డైనదుర్మతి కతిదూరుఁ, డగుచు నుండు విష్ణుఁ డనుదినంబు. 123

ఆ. ఒరులకలిమి చూచి యోర్వక సుజనుల, నిందచేసి యధికనీచకర్ము
లై నయధములకు ననంతుఁడు కడుదూర, వర్తి యగుచు నుండు వసుధయందు.

ఆ. అధికదుష్టచిత్తుఁడై యర్థతృష్ణతో, మిత్రబంధుసుతకళత్రమాతృ
సహజపితృధనములు చౌర్యంబు గావించు, నతనియందు విష్ణుఁ డలిగియుండు.

వ. కావున విష్ణుపరిగ్రహంబు లేనిదురితమతులు మనవలనియతిక్రూరదండంబునకు
నర్హులు పరమవైష్ణవులకు సకలశోభనకల్యాం బగుకైవల్యంబు గాని మనలో
కంబు దుర్గమంబు. అని యిట్లు వైవస్వతుండు భీష్ముం డనుకింకరునకుం జెప్పిన
విధంబు పద్మయోనివలన నకులుం డెఱింగెఁ దదీయవృత్తాంతం బేను గాలింగున
కుపన్యసించిన నతండు గృతార్థుండై పోయెం గావున నీవు నీయర్థంబులు యథా

విమత్సరులు = నిర్మలమైన మనస్సుచేత మత్సరములేనివారు. 120 పొదలిన=వృద్ధిపొందిన, సౌమ్యమునన్ = తిన్నఁదనముచేత, ఎలమిన్ = వికాసమును, తనరినభంగిన్ = వృద్ధిఁబొందినట్లు. 121 నిర్గతమాన మత్సరోద్యములన్=పోయిన గర్వముయొక్కయు చలముయొక్కయు పూనికగలవారిని, పరాంగనాజనపరార్థపరాఙ్ముఖులన్=అన్యస్త్రీలయందును అన్యులధనమునందును మాఱుమొగముగల వారిని, సమస్తధర్మమయులన్=ఎల్లధర్మములును స్వరూపముగాఁగలవారిని, సర్వలోకజనమాన్యులన్= ఎల్లలోకములలోని ప్రజలచేతను గౌరవింపఁదగినవారిని, అచ్యుతపాదపద్మసక్తమతులన్ = విష్ణుపాద కమలములయందాసక్తిగలమనసుగలవారిని. 123 అర్థము=ధనము, అనృతనిష్ఠురోక్తులు=అసత్యము లును కఠినములునైనమాటలను, అనుదినంబు=ప్రతిదినము-ఎల్లప్పుడును. 124 దూరవర్తి=దూరముగా నుండువాఁడు. 125 అర్థతృష్ణతోన్=ధనమునందలి యాశచేత, చౌర్యంబు=దొంగతనము. 126 పరిగ్రహంబు=కైకోలు-అంగీకారము, దురితమతులు=పాపబుద్ధులు, సకలశోభనకల్యాంబు=ఎల్లమేలులను

ర్థంబులుగా విచారింపుము వాసుదేవారాధనతాత్పర్యహృదయులై యుండు
వారికి నరకలోకంబులు నుద్దండదండధరదండనంబులును లేవు విను మన
మైత్రేయుం డిట్లనియె. 126

తే. అనఘ సంసారవిజిగీషు లగుమహాత్ము, లాదిదేవు ననంతుని నవ్యయాత్ము
నిందిరానాథు భజియించి యెట్టిఫలము, లందుదురు నాకుఁ దెలియంగ నానతిమ్ము.

క. అనవుడుఁ బరాశరుం డి, ట్లను సగరుఁడు దొల్లి యేతదర్థము నౌర్వుం
డనుదివ్యయోగి నడిగిన, వినిపించె నతండు లోకవిస్పష్టముగన్. 128

వ. అది యెట్లనిన నిక్ష్వాకుకులసంభవుం డైనసగరచక్రవర్తి భార్గవుం డైనయౌర్వు
కడకుం జని నమస్కరించి యిట్లనియె. 129

తే. భూసురోత్తమ విను మహాపురుషులకును
మాధవారాధనోపాయమహిమ యెట్టు
లమ్ముకుందుని భజయించు నమ్మహాత్ము
లేమిఫలములఁ బొందుదు రెఱుఁగవలయు. 130

వ. అనిన నౌర్వుం డిట్లనియె. 131

తే. వసుమతీశ మనోరథవర్గమైన, భౌమమైనను నాకసంప్రాప్తియైన
మోక్షమైనను గాంతు రబ్జాక్షుఁ గొలిచి, కోరినట్ల ఘనంబైనఁ గొంచెమైన. 132

క. తమతమవర్ణాశ్రమధ, ర్మములయెడన్ నిరతులైనమనుజులచేతన్
గమలాక్షుఁ డగుముకుందుఁడు, ప్రమోదమతియై యభీష్టఫలముల నొసఁగున్.

తే. యజ్ఞకర్మాదివిధులచే యాజ్యుఁ డగును
జపవిధేయులచేతను జప్యుఁ డగును
దూషకులచేత నత్యంతదూష్యుఁ డగుఁ బ
ద్మనాభుండు భూతమయుండు గాన. 134

సీ. పరధనంబుల కాసపడక పరస్త్రీలఁ దలఁపక జీవహింసలకుఁ జొరక
యొకరిఁ గోపించి తిట్టక సాధుజనులకుఁ గీడుసేయక తనతోడ నెమ్మి
గలవారియెడ దురాగ్రహము వాటింపక గురుజనంబులయెడఁ బరమభక్తి
వదలక సకలదేవబ్రాహ్మణోపాస్తి విడువక రిపునైనఁ గొడుకునైన

తే. నాత్మయట్లు పాలించి వర్ణాశ్రమక్ర, మమున నియతాత్ములై శాస్త్రమార్గములను
ధీరులై యున్నవారిచే దేవదేవుఁ, డగుముకుందుండు పూజితుం డగుచు నుండు.

తెలుపునది, దుర్గమంబు = పొందరానిది, వైవస్వతుండు = యముఁడు, పద్మయోనివలనన్ = బ్రహ్మ
వలన, ఉద్దండ = ఉద్ధతమైన. 127 విజిగీషులు = జయింపనిచ్ఛయించువారు. 132 భౌమము =
భూసంబంధియైనది, నాకసంప్రాప్తి=స్వర్గప్రాప్తి. 133 ప్రమోదమతి = సంతోషించిన మనసుగల
వాఁడు. 134 యాజ్యుఁడు=యజింపఁదగినవాఁడు-యజ్ఞమునందు పూజింపఁదగినవాఁడు, జప్యుఁడు=
జపింపఁదగినవాఁడు, భూతమయుండు=సర్వజీవస్వరూపుఁడు. 135 నెమ్మి=స్నేహము, ఆత్మయట్లు=

క. ధాత్రీశ వినుము విప్ర, క్షత్రియవిట్ఛూద్రజాతిజనులు నిజాచా
రత్రాణపరత నడిపిన, స్తోత్రారాధనల శౌరి తుష్టుఁ డగుఁ జుమీ. 136

వ. అనిన నమ్మహీపతి యతని నవలోకించి మహాత్మా వర్ణాశ్రమధర్మంబు లెఱుంగ
వలయు నానతి మ్మనిన నార్యుం డిట్లనియె. 137

వర్ణాశ్రమ ధర్మాద్యభివర్ణనము.

సీ. ఉచితజ్ఞుఁడై దాన మొసఁగుచు దేవార్చనాశీలుఁడై కరుణంబు గలిగి
యగ్నిపరిగ్రహుం డగుచు నిరంతర స్వాధ్యాయతత్పరుండై కుటుంబ
వృత్త్యర్థయజనంబు వేదవిక్రయమును మాని శుక్లముఁ గొని దాన మొరుల
వలనఁ గైకొనక సర్వప్రాణులకు హితకారియై మైత్రియు గౌరవంబు

తే. మనుజులకునెల్లఁ జేయుచు మణియు శిలయుఁ
దనకు సరియకాఁ జూచుచు ధర్మపత్ని
నొనర ఋతుకాలములయందె యనుభవించి
నియతుఁడై యుండుటది విప్రునికి మతంబు. 138

సీ. క్రతువులు సేయుట శ్రుతు లభ్యసించుట దానంబు లొసఁగుట ధర్మి యగుట
శస్త్రజీవికయు భూచక్రరక్షణమును మఱవకుండుట వేద నెఱిఁగి తగిన
భంగిఁ బోషించుట పరబాధలు లేకుండఁ బ్రజలరక్షించుట బ్రాహ్మణులకు
భక్తిఁ గావించుట పాపకర్ముల వధించుట శిష్టజనులఁ బ్రోచుట త్రివర్గ

తే. పరత నేమఱకుండుట పార్థివునకుఁ
బరమధర్మంబు లగు నిట్లు బ్రతికెనేని

తనవలె, పూజితుండు = పూజింపఁబడినవాఁడు. 136 నిజాచారత్రాణపరతన్ = తమనడవడిని కాపాడుకొనుటయందు ఆసక్తిగలవారగుటచేత, తుష్టుఁడు = సంతోషించినవాఁడు. 138 వృత్త్యర్థయజనంబున్ = జీవనార్థమైనయజ్ఞముచేయుటను - యజ్ఞముచేయుం సెపముపెట్టి ధనమార్జించుట, వేదవిక్రయమును = జీతమునిర్ణయించుకొని వేదముచెప్పుటను, సంస్కృతమునందు శ్లో. "వృత్త్యర్థం యాజయేచ్చాన్యానన్యానధ్యాపయేత్తథా,కుర్యాత్ప్రతిగ్రహాదానం శుక్లార్థాన్న్యాయతోద్విజః."అని యాజనాధ్యాపన ప్రతిగ్రహములు బ్రాహ్మణులకు ముఖ్యవృత్తులుగాఁ జెప్పఁబడియుండుటవలన ఇచ్చుట (వృత్త్యర్థయజనంబు వేదవిక్రయమును మాని) అనుచో యజ్ఞముచేయుం సెపంబున ధనమార్జించుటయుం, జీతమునిర్ణయించుకొని వేదముఁజెప్పుటయును అని అర్థము వ్రాయఁబడెను. కాఁబట్టి జీవనార్థమై యాజనాధ్యాపనములుచేసి శాస్త్రసమ్మతముగా వచ్చిన దక్షిణాదులఁ బ్రతిగ్రహింపవచ్చు నని భావము. శుక్లమున్=స్వవృత్తిచే ధనమార్జించునట్టి విప్రాదులవలని పరిశుద్ధద్రవ్యమును, ఈశుక్లశబ్దార్థమును శ్లో."క్రమాగతం ప్రీతిదాయం ప్రాప్తంచ సహాభార్యయా, అవిశేషేణ సర్వేషాం ధనం శుక్లముదాహృతమ్."అని,విష్ణువును,శ్లో."శ్రుతశౌర్యతపఃకన్యాయాజ్యశిష్యాన్వయాగతం,ధనం సప్తవిధం శుక్లం."అని నారదుఁడును వివరించి యున్నారు. హితకారి=మేలుచేయువాఁడు, మతంబు - ధర్మము. 139 ధర్మి=ధర్మముచేయువాఁడు, త్రివర్గపరతన్ = ధర్మార్థకామముల యం

లోకములు మెచ్చ నభిమతలోకములకుఁ
బోవు నాభూమిపాలుఁడు భూవరేణ్య. 139

సీ. బ్రాహ్మణక్షత్రియోపాస్తి దప్పక శ్రుతు లభ్యసించుచు దాన మర్థావృత్తి
నొసఁగుచుఁ బరధనం బొల్లక నిత్యనైమిత్తికక్రియలను మేరచెడక
నిర్మలానుష్ఠానకర్ముఁడై క్రయవిక్రయములందు నెంతయు విమలుఁ డగుచు
ధర్మమార్గమున నర్థముఁ గూడఁబెట్టుచు వ్యవహారపరిశుద్ధవర్తి యగుచుఁ
తే. సైరు వాణిజ్యమును బశుపాలనంబు, వదలకుండంగవలయును వైశ్యవరుని
కనుచు లోకపితామహుం డాదియందుఁ, బలికె వేదార్థసరణిగాఁ బార్థివేంద్ర.

సీ. వసుధామరక్షత్రవైశ్యజాతులకు శుశ్రూషలు గావించుచును గులోచి
తాచారనియతాత్ముఁడై పంచయజ్ఞంబు లాచరించుచుఁ బాత్ర మరసి దాన
మొనరించుచును సర్వజనులయందును బ్రీతికారవాత్సల్యశాకలితుఁ డగుచుఁ
బరనిందయును నాత్మపౌరుషస్తుతియును జేయక తనచేయుసేవవలన
తే. నఖిలజనములు ప్రియమందునట్టిమహిమ
గలిగి ఋతుకాలములయందుఁ గాంత గవిసి
నిష్ఠనుండుట సచ్ఛూద్రునికి మతంబు
చేసెఁ బద్మాసనుఁడు పూర్వసృష్టియందు. 141

ఉ. మైత్రియు సత్యముం దయయు మంచితనంబును మాయలేమియుం
బాత్ర మెఱింగి యిచ్చుటయుఁ బ్రాణులయందు సమత్వముం గుణా
మిత్రతయుం బ్రశాంతమును మేళనమై విలసిల్లుబ్రాహ్మణ
క్షత్రియవైశ్యశూద్రులకు సంతతముం ధరణీతలేశ్వరా. 142

తే. ఎంతదురవస్థవచ్చిన నెంతగీడు, గల్గియుండిన నెన్నివిఘ్నంబులైనఁ
దనకులాచారమార్గముల్ దప్పనడుచు, టనుచితం బని చెప్పెఁ బద్మాసనుండు.

వ. అనియిట్లు వర్ణాశ్రమధర్మంబు లుపన్యసించి యాశ్రమంబులు చెప్పువాఁడై
భృగువంశసంభవుండు కాకుత్స్థవంశసంభవున కిట్లనియె. 144

తే. బాలకుం డుపనీతుఁడై బ్రహ్మచర్య, మాచరింపంగఁ బూని వేదాధ్యయనము
గోరి తనభక్తియుక్తి నెక్కొనినయట్టి, గురువు నత్యంతశాంతు సద్గుణవిశాలు.

తే. వేదశాస్త్రపురాణార్థవేది విగత, రాగు గుణవంతు నానావిధాగమజ్ఞు

దాన క్తికలిగినతనముచేత, పార్థివునకుఁ = రాజునకు. 140 ఉపాస్తి=ఉపాసన - అర్చన, నిత్యము =ప్రతిదినము తప్పకచేయవలసినది, నైమిత్తికము = ఏదేనినిమిత్తముచేత పితృదేవతాదుల నుద్దేశించి చేయవలసినది, మేర=మర్యాద - క్రమము, సరణి=మార్గము. 142 మాయ = వంచన, మేళనము = కలగలుపు. 146 వేదశాస్త్రపురాణార్థవేదిన్ = వేదములయొక్కయుం శాస్త్రములయొక్కయుం పురాణములయొక్కయు యర్థములను తెలిసినవానిని, విగతరాగున్ = పోయిన విషయానురాగముగలవానిని, గుణవంతున్ = ఎల్లసద్గుణములుగలవానిని, ఆగమజ్ఞు=ఆగమములను తెలిసినవానిని,

నుభయకులశుద్ధు విజితేంద్రియుని మహాత్ము, నరసి యతనికి శిష్యుఁడై యధికభక్తి.

ఉ. సమ్మదమొప్పఁగా వినయసమ్మదముల్ దళుకొత్త గోత్రనా
మమ్ములు చెప్పి సాగిలి నమస్కృతిఁజేసి తదాజ్ఞతోడ ని
త్యమ్మును సేవచేసి తనయందుఁ బ్రసన్నత గల్గియున్నచో
నమ్మహనీయుచేత శ్రుతు లభ్యసనం బొనరించు టొప్పగున్. 147

చ. గురువుల కెన్నఁడేని బ్రతికూలము లాడక సాధువృత్తితో
బెరయుచుఁ దోడిశిష్యులకుఁ బ్రీతియొనర్చుచు నమ్మహాత్ముపై
నెరవును సేవయుం విడిచి యెక్కువతక్కువ లైనసేవలం
బొరయక వేదముల్ చదువఁ బూనిన మేలగు బ్రహ్మచారికిన్. 148

క. స్నానము సంధ్యయు జపమును, మానక హోమంబు రేపు మాపు నడిపి క
ర్మానుష్ఠానపరాయణుఁ, డై నిత్యముఁ జదువు టుచిత మగు వేదంబుల్. 149

క. తనగురుమతమున భిక్షా, శనము భుజించుచును సాధుజనమార్గముచే
నొనరినవ్రతములు సేయుచు, ననఘా వేదములు చదువ నగు వడువునకున్. 150

తే. పత్రభాజనములును సంపన్నకంద
మూలములు సమిధలు జలంబులు ఫలంబు
లును మొదలుగాఁగ వదలక యనుదినంబు
నిచ్చి గురుకృప వేదంబు లెఱుఁగవలయు. 151

క. ఆచార్యునిసమ్ముఖమున, నీచగతి మెలంగి వినయనిపుణతఁ దత్కా
లోచితసేవాపరుఁడై, యేచినవేదములు శిష్యుఁ డెఱుఁగఁగవలయున్. 152

వ. ఇవ్విధంబున బ్రహ్మచర్యాశ్రమంబున వేదాధ్యయనంబుచేసి గురుదక్షిణ యథా
శక్తిపూర్వకంబుగా నొసంగి యాచార్యుచేత ననుజ్ఞాతుండై విధివంతంబుగా
దారపరిగ్రహంబుచేసి ధర్మమార్గంబున నర్థం బుపార్జించి శక్త్యనుసారంబుగ
గృహస్థధర్మంబులు నడుపుచు సత్పుత్రులం బడసి పితృఋణంబును యజ్ఞంబులం
జేసి దేవతలఋణంబు నధ్యయనంబుచేసి మునీంద్రులఋణంబును బలిహరణా
దులచేత భూతములఋణంబునుం దీర్చి వాత్సల్యంబున సకలలోకంబులను
సంతోషింపంజేయుచు. 153

సీ. సన్న్యాసులును బ్రహ్మచారులు వేదవిద్యార్థులుఁ దీర్థయాత్రాభిముఖులుఁ
బరదేసులై భూమిఁ దిరిగెడువారును గతిలేక యాఁకటఁ గ్రాఁగువారు

ఉభయకులశుద్ధున్ = తల్లిదండ్రులైనయుభయులయొక్క వంశములవలన పరిశుద్ధుఁడైనవానిని, విజి
తేంద్రియునిన్ = గెలువఁబడిన యింద్రియములుగలవానిని. 147 అభ్యసనము=అభ్యాసము. 148
బెరయుచున్ = చేరుచు, ఎరవు=భేదము, ఏవ=జుగుప్స-రోఁత, పొరయక=పొందక. 150 వడువు
=వడుగు-బ్రహ్మచారి. 152 నీచగతిన్=తక్కువైనవిధమున, ఏచిన=అతిశయించిన. 153 అనుజ్ఞాతుఁడు
=అనుజ్ఞనుపొందినవాఁడు, దారపరిగ్రహంబుచేసి=పెండ్లిచేసికొని, ఉపార్జించి=సంపాదించి. 154
ఆఁకటఁగ్రాఁగువారు = ఆఁకటిచే తపించువారు, తెరువరులు=బాటసారులు, సదనములకున్=ఇండ్లకు,

దూరంబు నడచి ప్రొద్దునఁ బోక వచ్చిన తెరువరులును మఱి దిక్కులేని
వేదబ్రాహ్మణులు వినోదంబులకుఁ దమ్ముఁ బొడగనవచ్చినభూమిసురులు

తే. మొదలుగ నతిథులయి తమసదనములకు
నేగుదెంచిన భక్తితో నెదురువోయి
తోడుకొనివచ్చి తనయింట దొరకినట్టి
లన్నపానంబులకు నుపాయంబు సేయఁ
గలుగుగృహమేధి పుణ్యలోకముల కరుగు. 154

ఆ. ఇంటఁ గలపదార్థ మేమియు దాఁపక, లేకయున్న ఋణము దేక యతిథి
కధికభక్తితోడ నన్నపానాదులఁ, దృప్తిసేయవలయు దినదినంబు. 155

తే. అతిథి యాఁకలిగొని యింటి కరుగుదెంచి, కడునుదాసీనమునఁ బొంది వెడలెనేని
తనకుఁ గలపాప మాగృహస్థునకు నిచ్చి, వానిపుణ్యంబు గొనిపోవు వసుమతీశ.

ఆ. కాన నతిథియందు గర్వంబు మదమును, బరుసఁదనము బెరుకుఁ బ్రల్లదంబుఁ
బొడమకుండఁజేసి భోజనశయనాస, నములఁ బ్రీతుఁ జేయు టమరు గృహికి.

వ. మఱియు ననేకప్రకారంబులైనగృహస్థధర్మంబుల నిర్మలులై కంటులేక వర్తించు
మహాత్ములు పుణ్యలోకసుఖంబుల ననుభవింతురు. ఇప్పు డతిథిసత్కారంబులు
సేయుగృహపతులు గలగ్రామంబులు సకలశోభనధామంబులు నానారిష్టవిరా
మంబులు నగు నట్టిగృహమేధిధర్మంబు విడుచుటకంటెను బాతకంబు లేదు
సుమీ యని పలికి మఱియును. 158

చ. పరమగృహస్థధర్మపరిపాలనఖేలనవృత్తి ధన్యుఁడై
పురుషుఁడు వార్ధకంబు తనుఁబొందినఁ బుత్రకులం దదాశ్రమా
కరులుగఁజేసి తానుఁ దనకాంతయుఁ గానకు నేగి సత్తప
శ్చరణవిధంబు లేమఱక సంతతముం దప మాచరించుచున్. 159

సీ. దినము దప్పకయుండఁ ద్రిషవణస్నానంబు జరిపి గడ్డము పెంచి జడలుగట్టి
భూశాయియై ఫలంబులు శాకములుఁ గందమూలంబులును భుజింపుచుమహాజి
నము కుశంబులు వల్కలములును దేవపూజనము భూదేవతర్పణముచేసి
మంత్రతంత్రముల హోమంబు యథాప్రకారంబునం జేసి భిక్షంబు బలియు

తే. నొనరఁ బెట్టి వనస్నేహమున శరీర
మెల్ల నభ్యంగ మొనరించి హిమనిదాఘ

గృహమేధి = గృహస్థుఁడు. 156 ఉదాసీనమునన్ = ఆదరింపమిని. 157 పరుసఁదనము = గడుసుఁదనము, బెరుకు = భేదము, ప్రల్లదంబు = దుష్టత్వము, గృహికిన్ = గృహస్థునకు. 158 కంటు = విరోధము, శోభనధామంబులు = శుభస్థానములు, అరిష్టవిరామములు = కీడులను పోఁగొట్టునవి. 159 ఖేలనవృత్తిన్ = క్రీడా వ్యాపారములచేత, తపశ్చరణ = తపస్సుచేయుటయొక్క. 160 త్రిషవణస్నానంబు = త్రికాలసంధ్యోపాసనార్థస్నానము, వనస్నేహమునన్ = అడవియందు దొర

ములకు నోర్చి వానప్రస్థుఁ డలఘువృత్తిఁ
దప మొనర్చినఁ గల్గు నుత్తమపదంబు. 160

వ. ఇవ్విధంబున వానప్రస్థాశ్రమంబు నడిపి చతుర్థాశ్రమంబుఁ బ్రవేశించి. 161

క. పుత్రకళత్రద్రవ్య, క్షేత్రారామముల నాస చెడి యుత్పాటక
మైత్రి యొనర్పక బ్రహ్మ, క్షత్రియవైశ్య క్రియలు విసర్జించి ధృతిన్. 162

తే. వీతమత్సరుఁడై సర్వభూతచయము
నాత్మగతిఁ జూచుచు జరాయుజాండజాది
జీవములయందు మోదస్వభావుఁ డగుచు
నమలధృతి నుండవలయు సన్యాసి యనఘ 163

క. సౌహార్దవచనరచనా, బాహుళ్యతవలన నెల్లప్రాణుల నధిక
స్నేహమున బుజ్జగించుచు, నైహికములు విడుచు టుచితమగు భిక్షునకున్.

ఉ. ఏకదినంబు గ్రామమున నేనుదినంబులు పట్టణంబునం
దేకమనంబుతోడ వసియించి త్రివర్గగృహంబులందు న
స్తోకత భిక్షమెత్తి పరితోషమునన్ భుజియించి దేహయా
త్రాకుశలంబు గైకొనుట ధర్మము భిక్షునకున్ నరేశ్వరా. 165

క. వ్యామోహంబును లోభము, కామక్రోధములు మదవికారము దర్పో
ద్దామమును లేక యాత్మా, రాముండై భిక్షుఁ డున్న రంజిల్లుఁ జుమీ. 166

క. భిక్షాకదంబకంబున, సక్షయశారీరవహ్ని యందును దినముల్
లక్షించి వేల్వఁగల్గిర, సాక్షాదీశ్వరుఁడు గాఁడె సన్న్యాసి నృపా. 167

వ. ఇట్లు సంకల్పితబుద్ధియుక్తుండును నైహికానేకభోగవిరక్తుండును నత్యంతశౌచ
చిత్తుండును పరమతత్త్వవిద్యాయత్తుండును నై మోక్షాశ్రయం బాశ్రయించు
నమ్మహాత్ముం డింధనరహితంబైన వహ్నియునుంబోలె తన్నుఁ దానె ప్రశాంతుండై
బ్రహ్మలోకసుఖంబునం బొందునని చెప్పిన సగరుం డిట్లనియె. 168

తే. ఉత్తమము లగునిత్యనైమిత్తికప్ర,కారములు మూఁడు పురుషుఁ డేగతి నొనర్ప
వలయు నిత్తెఱం గెల్లను దెలియఁజెప్పు, వే కృపాచిత్తమున మునిలోకనాథ.

క. అనవుడు భృగునందనుఁ డ, మ్మనుజేంద్రునిఁ జూచి నీవు మమ్మడిగినయా

కెడు (గార) మానెచేత, హిమనిదాఘములకున్ = శీతోష్ణములకు. 163 వీతమత్సరుఁడు=పోయిన మత్సరముగలవాఁడు, జరాయుజాండజాది = మావివలనఁబుట్టిన (మనుష్యాదులును) గ్రుడ్డువలనఁ బుట్టిన (పక్ష్యాదులును) మొదలైన, మోదస్వభావుఁడు = సంతోషస్వభావముగలవాఁడు, అమల ధృతిన్ = కళంకములేనిధైర్యముతో. 164. సౌహార్ద = స్నేహభావముగల, ఐహికములు= ఈ లోకమునందలి సుఖములను, భిక్షునకున్ = సన్న్యాసికి. 165 త్రివర్గగృహంబులందున్ = గృహస్థులయింద్లయందు, అస్తోకతన్ = గౌరవముతో, దేహయాత్రాకుశలంబున్ = దేహమును పోషించుకొనునట్టి మేలును. 166 వ్యామోహంబు = విశేషమోహము, దర్పోద్దామము=గర్వాతిశయము, రంజిల్లున్ = ప్రకాశించును. 168 ఇంధనరహితంబు = చిదుగులు లేనిది. 170 వినుతాగ

వినుతార్థరహస్యంబులు, వినిపించెద మేర్పడంగ విను మతిభక్తిన్. 170

ఆ. ధర్మపత్నియందుఁ దనకు జన్మించిన, సత్సుతునకుఁ దండ్రి జాతకర్మ
ములు యథాప్రకారముగఁ జేసి నాందీము, ఖాఖ్యమైనశ్రాద్ధ మాచరించి. 171

తే. యుగ్మసంఖ్యాకు లగుభూసురోత్తముల సు
ఖాసనమ్ములయందుఁ బూర్వాభిముఖులఁ
గా నమర్చి యభీష్టప్రకారములను
భోజనమ్ములు సేయించి పూజచేసి. 172

ఆ. యవలు పెరుగు తవుడు నాదిగాఁ గలపదా, ర్థములచేత హోమ మమర రెండు
కాలముల నొనర్పఁ గావలయును బ్రహ్మ, తీర్థమునను దేవతీర్థమునను. 173

తే. పదునొకండవనాఁడు భూపాలచంద్ర, పురుడు వెడలంగ సంతతాభ్యుదయమైన
మంగళస్నాన మొనరించి మందిరమున, శుద్ధిపుణ్యాహవాచన జోకసేసి. 174

ఆ. తనకుఁ బెద్దలైన తాతలదండ్రుల, పేరు లొండె గురులపేరు లొండెఁ
దగినయిష్టదేవతలపేరు లొండెను, దండ్రి నామ మిడఁగఁ దగు సుతునకు. 175

సీ. అర్థహీనంబులు నపశబ్దములునప్రశస్తంబులును జుగుప్సానమేత
ములు నమంగళవర్ణములు నతిదీర్ఘాక్షరంబులు గోపాక్షరములు సర్వ
గురువులు సర్వలఘువులునతిక్రూరములుగాక యెల్లవారలకుఁ బ్రియము
నతిముదంబును జేయునట్టిసమాక్షరయుక్తంబుగా నామ మొసఁగవలయు

తే. ధారణీసురు లాదివిధానశబ్ద
వాచకాంతంబులను శర్మవర్మగుప్త
దాసులను ప్రత్యయంబు లఁదగ నొనర్ప
వలయునని వేదములయందుఁ బలికె నజుఁడు. 176

వ. మఱియు యథాకాలయోగ్యంబులైనసమస్తకర్మంబులునాయావర్ణధర్మప్ర

రహస్యంబులు = పొగడఁబడిన విషయములయొక్క రహస్యములును. 172 యుగ్మసంఖ్యాకులు = జంటలెక్కగలవారు. 173 బ్రహ్మతీర్థమునన్ = పెద్దవ్రేలి మొదటనుండియు, దేవతీర్థమునన్ = వ్రేళ్లకొనలయందుండియు. 174 సంతతాభ్యుదయము = ఎప్పుడును మేలుగలది, జోక=బాగుగా. 176 అప్రశస్తములు = అయుక్తములు - లజ్జాకరములు, జుగుప్స=రోఁత, అమంగళవర్ణములుగలవి, కోపాక్షరములు = కఠినవర్ణములుగలవి, సర్వగురువులు = అన్నిగుర్వక్షరములుగానే యుండునవి, ధారణీసురులాది = బ్రాహ్మణులాదిగా - బ్రాహ్మణక్షత్రియవైశ్యశూద్రక్రమముగా, విధాన=విధ్యుక్తముగా, శబ్దవాచకాంతంబులన్ = నామవాచకశబ్దాంతములయందు, శర్మవర్మగుప్తదాసులు=శర్మ వర్మ గుప్తుఁడు దాసుఁడు, అను ప్రత్యయంబులన్ = అనునట్టి ప్రత్యయములను, తగన్=యుక్తమగునట్లు, ఒనర్పవలయున్ = చేయవలెను - అనఁగా బ్రాహ్మణనామమునకు శర్మయనియు, క్షత్రియనామమునకు వర్మయనియు, వైశ్యనామమునకు గుప్తుఁడు అనియు, శూద్రనామమునకు దాసుఁడు అనియు కడ

కారంబుగా నొనర్చునది విశేషజాతులకు బ్రహ్మోపదేశంబైనయుపనయనక్రియా
కలాపంబులు వేదోక్తమార్గంబున నిర్వర్తించి వేదాధ్యయనతత్పరుం డగుచు.

మ. చతురామ్నాయరహస్యవేది యగుచున్ శాస్త్రజ్ఞుఁడై నిర్మల
ప్రతిభోద్రిక్తమనస్కుఁడై యతికృపాపారీణుఁడై సంతత
వ్రతసంపన్నగరిష్ఠుఁడై గుణగణావష్టంభుఁడై సత్కళాం
చితుఁడైనట్టిగురున్ భజింపవలయున్ శిష్యుండు సద్భక్తితోన్. 178

క. గురుశుశ్రూష యొనర్చుచు, సరసత్వముతోడ శ్రుతులు చదువుచు నిగమా
ర్థరహస్యంబులు దెలియుచుఁ, జరితార్థుం డగును బ్రహ్మచారి నరేంద్రా. 179

వ. యథోక్తప్రకారంబున గురుదక్షిణ యొసంగి యమ్మహాత్మునిచేత ననుజ్ఞాతుండై
సంకల్పపూర్వకంబుగా గృహస్థవానప్రస్థయత్యాశ్రమంబులయందు నిష్టంబైన
యాశ్రమంబు నడుపవలయు. విశేషించియు గృహస్థాశ్రమంబు సమస్తాశ్రమం
బులకు నాశ్రయంబు గాన నమ్మహనీయపథంబునకు నభిముఖుండై. 180

సదసత్కన్యకాస్వరూపనిరూపణము.

తే. అనఘ తనవయసునఁ దృతీయాంశమైన
ప్రాయమునఁ గలకన్నియఁ బరమసాధ్వి
నుభయకులములఁ దనయట్ల యొప్పుదానిఁ
బెండ్లియాడంగవలయు సంప్రీతితోడ. 181

సీ. నైసర్గికాంగహీనను శోఫి నతికేశఁ గేశహీననతివఁ గృష్ణవర్ణ
రోమాంగిఁ గులటను రోగిని దుష్టాత్మ దుష్టవాత్సల్యనికృష్టవృత్తి
నధికపింగళవినయాచారహీనమాతాపితృప్రతికూలఁ బాపహృదయ

పటప్రత్యయరూపముగా చేర్పవలెనని తాత్పర్యము. 177 నిర్వర్తించి=నడపి. 178 చతురామ్నాయరహస్యవేది = నాలుగువేదములయందలి రహస్యార్థముల నెఱిఁగినవాఁడు, నిర్మలప్రతిభోద్రిక్తమనస్కుఁడు = కళంకములేని సమయోచితస్ఫురణగలబుద్ధిచేత అతిశయించిన మనసుగలవాఁడు, అతికృపాపారీణుఁడు = మిక్కుటమైన దయచేత పూర్ణుఁడు, సంతతవ్రతసంపన్న గరిష్ఠుఁడు=ఎడతెగని నియమములకలిమిగలవారియందు గొప్పవాఁడు - ఎల్లప్పుడు సద్వ్రతములు తప్పకనడపువాఁడు, గుణగణావష్టంభుఁడు = మంచిగుణములయొక్క సమూహములకు అవలంబమైనవాఁడు - ఎల్లమంచిగుణములు గలవాఁడు, భజింపవలయున్ = సేవింపవలెను. 180 యథోక్తప్రకారంబునన్ = శాస్త్రమునందు చెప్పఁబడిన చొప్పున, ఆశ్రయము=ప్రాపు, అమ్మహనీయపథంబునకున్ = ఆగొప్పమార్గమునకు. 181 వయసునన్ = ప్రాయమునందు, తృతీయాంశము = మూఁడింట నొకపాలు, ఉభయకులములన్ = తల్లివంశముచేతను తండ్రివంశముచేతను. 182 నైసర్గిక = స్వభావసిద్ధమైన, శోఫిన్= వాఁపుగలదానిని, కృష్ణవర్ణన్ = నల్లనిదానిని, రోమాంగిన్ = అతిరోమముగల దేహముగలదానిని, కులటన్=ఱంకులాఁడిని, రోగిన్ = రోగముగలదానిని, దుష్టాత్మన్ = చెడ్డమనసుగలదానిని, దుష్టవాత్సల్యన్ = కపటప్రీతిగలదానిని, నికృష్టవృత్తిన్ = నీచవ్యాపారము గలదానిని, అధికపింగళన్ =మిక్కిలి పచ్చవన్నెగలదానిని, వినయాచారహీనన్ = అడఁకువచేతను సదాచారముచేతను తక్కు-

శ్మశ్రుముఖిని బురుషస్వరరూక్షాక్షి ఖర్వరూపకహీనకంఠనాద
తే. వివృతబద్ధాక్షి నున్నతవిపులగుల్ఫఁ
గాకనాదను రోమజంఘను విపాండు
కరజనరుణాక్షిగండకూబరకరాళ
వదన నుద్వాహమైన నొప్పదు నరేంద్ర. 182
ఆ. హ్రస్వపాదహీన నతిదీర్ఘ వామన, క్లిన్నరక్త నతివికీర్ణకేశఁ
గపటహృదయఁ బంగుగమనఁ బాణిగ్రహణంబు గాఁగఁ దగదు నరవరేణ్య. 183
ఆ. తల్లివంక నైదుతరముల వివరించి, తండ్రివంక నేడుతరము లరసి
వారివారిగోత్రవంశసంకరము గా, నియక యతివఁ బెండ్లి యయినమేలు. 184
వ. బ్రాహ్మంబును దైవంబును నార్షంబును బ్రాజాపత్యంబును నాసురంబును గాంధ
ర్వంబును రాక్షసంబును బైశాచంబును ననునెనిమిదివివాహంబులయందును
నాయావర్ణధర్మంబు లైన వివాహంబులను దారపరిగ్రహంబుచేసి తద్ధర్మపత్నీ
సమేతంబుగాఁ బరమగృహస్థధర్మంబున నున్నమహాత్ముండు సకలలోకంబులకు
నుత్తమశ్లోకుం డగు ననిన సగరుం డిట్లనియె. 185
క. మునివర గృహస్థధర్మం, బునఁ బాయకయున్నపరమపుణ్యులయాచా
రనియతు లెల్లను దప్పక, వినవలతుఁ జెప్పు మతివివేకప్రౌఢిన్. 186
వ. అనియడిగిన యాభృగువంశశిఖామణి యన్నరేంద్రచంద్రు నవలోకించి సదా
చారవంతు లైనగృహస్థు లుభయలోకంబులయందును నత్యంతసౌఖ్యంబు
లనుభవింతురు. తొల్లి స్వాయంభువాదు లైనమనువులును సప్తమహాముని
లును బ్రజాపతులును సకలలోకోపకారకంబులుగా సదాచారమార్గంబులు
గల్పించిరి గావున నిజవర్ణధర్మంబు లైన యాచారంబు లవశ్యంబును నాచరిం
పవలయు వినుము. 187

గృహస్థసదాచారరూపము లైన నిత్యకృత్యముల వివరించుట.

మ. అనురాగం బొదవన్ గృహాధిపతి బ్రాహ్మంబౌ ముహూర్తంబునం

వైన దానిని, మాతాపితృప్రతికూలన్ = తల్లిదండ్రులకు విరుద్ధమైన నడతగలదానిని, శ్మశ్రుముఖిన్ = మీసముగలమొగముగలదానిని, పురుషస్వరన్ = మగగొంతుగలదానిని, రూక్షాక్షిన్ = కౄరపు చూపుగలదానిని, ఖర్వరూపకన్ = మిక్కిలి పొట్టిదైనదానిని, వికృతబద్ధాక్షిన్ = మిడిగ్రుడ్ల దానిని, ఉన్నతవిపులగుల్ఫన్ = పొడుపును వెడలుపునైన చీలమండలుగలదానిని, కాకనాదన్ = కాకికూఁతవంటి కంఠస్వరముగలదానిని, రోమజంఘన్ = వెండ్రుకలుగల పిక్కలుగలదానిని, విపాండుకరజన్ = తెలుపు మాసిన గోళ్లుగలదానిని, అరుణాక్షిన్ = ఎఱ్ఱనికన్నులుగలదానిని, గండకూబరన్ = నిడుకణతలుగలదానిని, కరాళవదనన్ = భయంకరమైన ముఖముగలదానిని, ఉద్వాహము = పెండ్లి. 183 క్లిన్న = తడిసిన - నీళ్లవలె వలుచనైన, అతివికీర్ణకేశన్ = మిక్కిలి విరళము లైన తలవెండ్రుకలుకలదానిని, పంగుగమనన్ = కుంటిదానిని, పాణిగ్రహణంబు = పెండ్లి. 185 దారపరిగ్రహంబు = పెండ్లామునుచేపట్టుట, ధర్మపత్ని = అగ్నిసాక్షిగా పెండ్లాడిన పెండ్లాము, ఉత్తమశ్లోకుఁడు = మంచికీర్తిగలవాఁడు. 188 ఒదవన్ = కలుగఁగా, బ్రాహ్మంబు =

దొనరఁ మేల్కని సావధానమతితో నుద్యద్విశాసంబునఁ
దనయాచార్యుని నిష్టదైవచరణధ్యానంబుఁ గావించి ధ
ర్మనిరోధంబులు గానియర్థమును గామంబుఁ విచారించుచున్. 188

తే. ప్రకటధర్మార్థకామంబులకుఁ బరస్ప
రానుకూలంబు గలయుపాయములు దలఁచి
యతిసుఖోదర్కమును జగదభినుతంబు
నైనధర్మంబు వదలనిమానసమున. 199

వ. శయ్యాగృహంబు వెడలి గ్రామంబునకు నిర్ఋతిభాగంబున నమ్మువేటునేలకంటెను దూరంబుగాఁ జని ముసుంగువెట్టుకొని మౌనంబున గోసూర్యబ్రాహ్మణవాయుగురువహ్నిదేవతల కభిముఖుండుగాక దివసంబుల నుత్తరాభిముఖుండును రాత్రుల దక్షిణాభిముఖుండును నై మూత్రపురీషోత్సర్జనంబులు సేయవలయు. 190

ఆ. వీధి నూరినడుమ విత్తినపైరులో, మ్రాఁకునీడ నాలమందలోన
నేటినడుమ వల్లకాటిలో దుక్కిలో, నీళ్లనడుమ గాదు నీరుముట్ట. 191

తే. రచ్చఁ జెరువును గృహవాటి మచ్చుమీఁద
నీటిచేరువఁ గొఱగాదు నీరుముట్ట
వసుధమీఁదను దళముగా గసవుబఱపి
వేగ మూత్రపురీషముల్ విడువవలయు. 192

ఆ. పుట్టమన్ను గోడవెట్టినమన్నును, జలములోనిమన్ను నెలుకమన్ను
దుక్కిమన్ను పురుగుచెక్కినమన్నును, శౌచమునకుఁ గాదు సంగ్రహింప. 193

తే. ధరణిఁ బరిశుద్ధమైనచోఁ దానె త్రవ్వి
మన్ను గొనివచ్చి బుద్బుదమలినఫేన
పూతిగంధాదు లెవ్వియుఁ బొరయకున్న
జలములను శౌచ మొనరింపవలయు ననఘ. 194

బ్రాహ్మమను పేరుగలది (సూర్యోదయమునకుముందు మూఁడవముహూర్తము)- వేకువజాము అనుట, ఉద్యద్విశాసంబునన్ = ప్రకాశించునట్టి తేటదనముతో, ధర్మనిరోధంబులు = ధర్మమును అడ్డగించునవి - ధర్మవిరుద్ధములు. 189 సుఖోదర్కము = సుఖకరమైన భవిష్యత్కాలఫలముగలది, జగదభినుతము = లోకమునందు మిక్కిలి కొనియాడఁబడునది. 190 అమ్ముపేటునేలకంటె = వింటిపట్టు దూరముగల భూమికంటెన్, అభిముఖుండు = ఎదురుమొగమైనవాఁడు, దివసంబులన్ = పగళ్లయందు, మూత్రపురీషోత్సర్జనంబులు = మూత్రమును మలమును విడుచుటలు. 191 ఆలమందలోనన్ = పసులమందయందు, వల్లకాటిలోనన్ = శ్మశానమునందు, కాదు=తగదు. నీరుముట్ట = మూత్రమును మలమునువిడుచుట. 194 బుద్బుదమలినఫేన పూతిగంధాదులు = నీళ్లమీఁది బుగ్గలు నురుగు మురికి చెడ్డకంపు మొదలగునవి, పొరయక = పొందక, శౌచము=శుద్ధి. 196 మాషవల్లిన

తే. తనదులింగంబునందు గుదస్థలమున
వామహస్తమునను గటిద్వయమునందు
వరుస నేకత్రిదశసప్తవారములను
మృత్తికాశౌచ మొనరింప మేలు గలుగు. 195

వ. కేశవాదినామంబులతోఁడ గోకర్ణహస్తంబున మాషమజ్జనపరిమితశుద్ధోదకంబుల
ముమ్మాఱు లోనికిం గొని యినుమాఱు పరిమార్జనంబుచేసి దక్షిణపూర్వకం
బులుగా నేత్రనాసాపుటశ్రోత్రద్వయ శిరోబాహుద్వయనాభిహృదయంబుల
న్యసించి యాచమనంబు చేసి. 196

క. తలనిమ్మపండ్లుమొదలుగఁ, బులుసులు పట్టించి పుష్పములు నంజనముం
జెలువొప్పఁ బూని కడుని, ర్మలహృదయముతోడ నుదకమధ్యంబునకున్. 197

చ. అరిగి సమస్తనిర్ఝరయంబును నవ్యసుధాకరాభముఁ
బరమపవిత్రముఁ సకలపాపహరంబును నైననీరుఁ ద
త్పరమతి విష్ణురూపముగ భావనచేసి కృతావగాహత
త్పరుఁ డగుపుణ్యపూరుషుఁడు ధన్యుఁ డగుఁ భువనత్రయంబునన్. 198

తే. నదుల నదములఁ జెఱువుల హ్రదములందు
దేవఖాతజలంబుల దీర్ఘికలను
గూపములఁ బల్వలంబులఁ గోరి దినము
తాన మాడంగవలెఁ గాని మానరాదు. 199

వ. ఇట్లు సంకల్పపూర్వకంబుగా స్నానంబుచేసి వెడలివచ్చి ధౌతవస్త్రపరిధానుం
డై దేవర్షిపితృతర్పణంబులుసేసి సంధ్యాదికక్రియలు నిర్వర్తించి సూర్యోపాస్తి
యొనర్చి నిజగృహంబునకు వచ్చి యథాప్రకారంబుగ షోడశోపచారంబుల
తోడ దేవతార్చన గావించి జపోపాసనవైశ్వదేవంబులుచేసి యుక్తప్రకారస్థా
నంబుల నాయాదేవతలకుఁ బ్రీతిగా హుతశేషాన్నంబు బలులువెట్టి గృహంబు
వెలుపలను భూతప్రేతపిశాచకూశ్మాండపిపీలికాదిజంతువులకుఁ దత్తన్మంత్రంబుల

పరిమిత శుద్ధోదకంబులన్ = మినుపగింజ మునుఁగునంతకొలఁదిగల మంచినీళ్లను, పరిమార్జనంబుచేసి = చక్కఁగా తుడిచికొని, న్యసించి = ఉంచి - ముట్టియనుట. 198 నిర్ఝరమయంబు = నదీస్వరూప మైనది, నవ్యసుధాకరాభము = లేఁతచంద్రునిఁ బోలినది, భావనచేసి = తలఁచి, కృతావగాహత త్పరుఁడు = చేయఁబడిన మునకయందు ఆసక్తుఁడు - ఆసక్తితో స్నానముచేసినవాఁడు. 199 నదములన్ = పడమరగా పాఱునట్టి యేళ్లయందును, హ్రదములందున్ = మడుఁగులయందును, దేవఖాతజలంబులన్ = దేవతలచేత్రవ్వఁబడిన (మనుష్యులుత్రవ్వఁగా ఏర్పడని) కొండదొనలోనగు వానియందలి నీళ్లయందు, దీర్ఘికలన్ = నడబావులయందును, పల్వలంబులన్ = పడెలయందును, తానము = స్నానము. 200 ధౌతవస్త్రపరిధానుండు = మడుఁగువస్త్రము కట్టుకొన్నవాఁడు, ఉపాస్తి = ఉపాసన, హుతశేషాన్నంబు = హోమముచేయఁగా మిగిలినయన్నము, భూతప్రేతపిశాచ

బలులువెట్టి గృహస్థుండు సకలభూతసమాశ్రితుండు గావున గోదోహన
మాత్రకాలంబు బహిఃప్రదేశంబున నభ్యాగతాగమనంబుఁ గోరుచు నిలుచుండి
పుణ్యవశంబున నతిథి వచ్చిన. 200

క. తనపాలిభాగ్యదేవత, యని లోనికిఁ గొంచుఁబోయి యర్హుం బగునా
సన మిడి యర్ఘ్యముఁ బాద్యము, నొనరించి మనంబులోన నొదవినభక్తిన్ 201

క. నామకులగోత్రవిద్యా, భూములు మున్నడుగ కతనిఁ బూజించి యభీ
ష్టామృతరసాన్నపానను, లామహితుఁ విష్ణుమూర్తి యని యిడవలయున్. 202

మ. నరనాథోత్తమ బ్రహ్మచారి గృహి వానప్రస్థ సన్న్యాసులం
దొరుఁ డెవ్వాఁ డట వింతబ్రాహ్మణుఁడు దా నొప్పఁ క్షుధావేదనా
పరుఁడై వచ్చిన నన్నదాన మొనరింపక లేక దుర్మార్గత
త్పరుఁడై యొంటిఁ జరించెనేని నరకప్రాప్తుం డగుఁ దీనతన్. 203

క. కావున నతిథులఁ బూజలు, గావించి యథోచితప్రకారంబున ధా
త్రీవర భిక్షంబులు నిడ, గావలయు గృహస్థధర్మకలితుల కెల్లన్. 204

క. ఆపంకజాసనుండుఁ బ్ర, జాపతులును బావకుండు శక్రుండును ల
క్ష్మీపతియును నాదిత్యము, హాపురుషులు వత్తు రింటి కభ్యాగతులై. 205

తే. అవనినాయక యన్నార్థులైనవృద్ధ
బాలకుల గర్భిణుల దుఃఖభాజనులయుఁ
గోర్కి దీర్పక తా నొంటిఁ గుడిచెనేని
వాఁడు కడుఘోర మగురౌరవమునఁ గూలు. 206

ఆ. అన్నకాంక్షులైనయఖిలజనంబులఁ, దనిపిగాని కుడువఁ దనకుఁ జనదు
మునుపు దా భుజించి వెనుక నతిథి కిడు, వాఁడు గూలు రౌరవంబునందు.207

తే. స్నానమును దర్పణంబును సంధ్యయును జ
పంబు దైవతపూజ హోమంబు వైశ్వ
దేవమును మఱి యతిథిపూజావిధంబు
మాని భుజియించు కెల్లను మలము దినుట. 208

తే. అన్నదానంబు చేసినయమ్మహాత్ము
నకును బలము నారోగ్యంబు ప్రకటశుభము

కూశ్మాండపిపీలికాది = భూతము ప్రేతము పిశాచము కూశ్మాండము (అనుభేదములుగల) భూతములు చీమలు మొదలైన, సకలభూతసమాశ్రితుండు = ఎల్లభూతములచేత ఆశ్రయింపఁబడువాఁడు, గోదోహనమాత్రము = ఆవుసుపిదుకునంతటికాలము, బహిఃప్రదేశంబునక్ = ఇంటివెలుపట, ఆగమనంబు = రాకను, 202 మహితుక్ = పూజ్యుని. 203 గృహి = గృహస్థుఁడు. 285 పావకుండు=అగ్ని, శక్రుఁడు = ఇంద్రుఁడు. 206 దుఃఖభాజనులు = దుఃఖమునకు చోటైనవారు - దుఃఖమును పొందినవారు. 207 తనిపి = తృప్తిపొందించి. 209 ఆరిష్టాత్మకములు = చెఱుపునుచు

నై యరిష్టాత్మకము లైనయరులవలని
భయము నభిచారకృత్యముల్ పరిసిపోవు. 209

వ. కావున గృహమేధి యథాప్రకారంబున స్నానతర్పణసంధ్యాజపదేవపూజాగ్ని
హోత్రవైశ్వదేవబలిహరణంబులు నిర్వర్తించి యన్నార్థులైనయభ్యాగతులం
బూజించి ప్రశస్తమణిముద్రికాధరుండును ధవళవస్త్రయుగ్మపరివృతుండును గంధ
పుష్పాలంకృతుండును శుద్ధోదకార్ద్రపాదహస్తుండును నాచమనక్రియాపరిశుద్ధ
వదనుండును నైయపరదిశాముఖుండు గాక పూర్వాభిముఖుండై సుఖాసనం
బునం గూర్చుండి ప్రశస్తశుద్ధపాత్రంబులందు సర్వగుణసంపన్నయైనధర్మపత్ని
వడ్డింప నిజశిష్యపుత్రబంధుమిత్రసహితుండై భుజియించుచు. 210

తే. మునుపు మధురాన్నములు చవిగొనియేనిని
నడుమ లవణామ్లతిక్తముల్ నంజెనేని
పిదప కటుకార్ద్రభోజనం బొదవెనేని
బలము నారోగ్యమును జాల గలిగియుండు. 211

వ. ఇవ్విధంబునఁ బంచప్రాణాహుతిపూర్వకంబుగా భుజియించి యుచ్ఛిష్టవార
ణార్థంబుగాఁ బాణిపాదప్రక్షాళనంబులుచేసి స్వస్థప్రశాంతచిత్తుండై కూర్చుండి
యభీష్టదేవతాస్మరణంబుచేసి భోజనంబు సుఖజీర్ణంబుగా నగస్త్యబడబానల
స్తోత్రంబు లనుష్ఠించి యనాయాసంబైనయానంబున నుచితప్రయోజనం
బులు నడపి వేదశాస్త్రప్రసంగంబులం బ్రొద్దుపుచ్చి యపరసంధ్యావిధులు నిర్వ
ర్తింపవలయు. 212

తే. రేపు చుక్కలఁ జూచుచు మాపు తిమిర
వైరిఁ జూచుచు సంధ్య వార్వంగవలయు
నట్టివేళలు దప్పించి యాచరించు
నిత్యసంధ్యావిధానముల్ నిష్ఫలములు. 213

వ. కావున యథాకాలంబున సంధ్యావందనంబు దీర్చి తాంబూలచర్వణం బొన
రించి శయ్యాతలంబునం బవ్వళింపవలయు. 214

ఆ. కుక్కవడిన మిగులఁ గొంగోడువోయినఁ, గుఱుచయైన విఱిగి కొంచెమైన
మలినమైన నేత పలచనైనను నల్లు, లున్న నుల్కమంచ మొప్ప దండ్రు. 215

గలుగఁజేయు స్వభావముగలవి, అభిచారకృత్యములు = మారణకర్మములు, పరిసిపోవుక్ = తేలి పోవును - తప్పిపోవుననుట. 210 గృహమేధి = గృహస్థుఁడు, ప్రశస్తమణిముద్రికాధరుండు = దోషములు లేనిరత్నములు చెక్కిన ఉంగరమును ధరించినవాఁడు. 211 చవిగొను = రుచిచూచు - భుజించు, నంజు=నంజుకొను, కటుకార్ద్ర=కారముగలదియు ద్రవమైనదియునైన. 212 ఉచ్ఛిష్టవారణార్థంబుగాక్=ఎంగిలి పోఁగొట్టుకొనుటకుఁగాను, స్వస్థ = చలనములేని, ప్రశాంత = మిక్కిలి శాంతిగల, అనుష్ఠించి=చేసి, 213 రేపు=ప్రాతఃకాలము, మాపు = సాయంకాలము, తిమిరవైరిక్ = సూర్యుని. 215 కుక్కవడినక్ = అల్లికసల్లిపల్లముపడినను, కొంగోడువోయినక్ = తడిసి

తే. పట్టెమంచంబు దలగడ పఱుపు దెరయు, మేలుకట్టును బొడవైనమేడమీఁదఁ
జల్లగాలియు ధూపవాసనలు నున్న, యట్టిశయ్యకుఁ జని నిద్ర నందవలయు.

తే. తూర్పుదక్షిణములలోన దొరికినట్టి, దిక్కు తలగడగాఁగ నిద్రించెనేని
మేలు తక్కినదిక్కులు మేదినీశ, యధికరోగంబు గావించు ననిరి బుధులు. 217

తే. అనఘ పురుషనక్షత్రంబు లైనజ్యేష్ఠ, మొదలుగాఁ గలనక్షత్రముల నయుగ్మ
కములనైనను ఋతుదివసములనైనఁ, దనకులాంగనఁ గవయుట ధర్మ మగును

సీ. పరకాంత ముట్టైన పడఁతి నన్యాసక్త యైన తొయ్యలి దుఃఖయైన చెలువ
సంతసం బెఱుఁగనిసతి ననాచారంపుటిభయాన బాలింత యిగురుబోఁడి
నిష్ఠమాలినలేమ నిర్మోహి యగుకొమ్మ కలహంబు వెట్టెడికమలవదన
రతుల నేరుపులేనిరామ జారయుఁ జోర కుమతి యా నెలనాఁగ కూటిపేద

తే. యైన మృగనేత్ర పరితుష్ట యైనయువతి, తన్ను మెచ్చనితన్వంగి దమ్ములంబు
నీనిపద్మాస్య కడురోగి యైనయువతి, రతి యొనర్పంగఁ గొఱగాదు రసికులకును.

సీ. రతితంత్రములయందుఁ బ్రౌఢయై తనమీఁద నత్యంతభయభక్తు లతిశయిల్ల
సౌకుమార్యముచేత నేకొదవయు లేక సుందరాకారత సొంపు గలిగి
సరసశృంగారవేషముల నెంతయు మించి యుచితప్రియాలాపరచన లెఱిఁగి
వినయవిధేయవివేకశీలతలచే ననుకూలమును నెఱతనము నేర్చి

తే. నిర్మలాంగియు నిపుణయు నిర్మలాభి, జాత్యయును బుణ్యవతియును సతియునైన
తనకులాంగన రతికేళిఁ దనిపెనేని, యతని కైహికలోకసౌఖ్యములు గలుగు.

తే. అనఘ విను పౌర్ణమాసుల నమవసలఁ జ
తుర్దసులయం (?)దష్టమీప్రదోషములను
సంక్రమణములయందును సతులరతుల
ననుభవింపంగ రాదని రార్యులెల్ల. 221

తే. చైత్యచత్వరగోష్ఠశ్మశానతీర్థ, వారిశృంగాటకారామవాహినీసు
రాలయగ్రామమధ్యంబులందుఁ బగలు, సతులఁ గవిసిన దోషంబు సంభవించు.

మ. పరకాంత న్మదిలోననైనఁ దలఁపం బాపంబు దుఃఖంబునుం
బరివాదంబును నొంది ఘోరనరకప్రాప్తవ్యథల్ పెక్కువ

ఒకకోడు మీఁదను ఒకకోడు క్రిందనుగా నీల్గుకొన్నను, ఒప్పదు=తగదు. 218 అయుగ్మకములు = బేసిలెక్కగలవి. 219 నిర్మోహి=మోహము లేనిది, కుమతి=అల్పబుద్ధిగలది, తన్వంగి=స్త్రీ, కొఱగాదు = తగదు. 220 ప్రౌఢ=గడిదేఱినది, ఉచితప్రియాలాపరచనలు=తగిన ప్రియవాక్యములయొక్క పొందుపఱచుటలు, నెఱతనము=చాతుర్యము, నిర్మలాభిజాత్య=శుద్ధమైన ఉత్తమవంశమునందలి పుట్టుకగలది, సతి = పతివ్రత, కులాంగనల్=ఇల్లాలి. 222 చైత్యచత్వరగోష్ఠశ్మశానతీర్థవారి శృంగాటకారామవాహినీ సురాలయగ్రామమధ్యంబులందుల్ = రచ్చచెట్టు ముంగిలి పసులమందశ్మశానము పుణ్యనదీపుణ్యస్థలములు నీరు నాలుగుత్రోవలుగూడినరాజమార్గము ఉపవనము ఏఱు దేవాలయము ఊరినడుము

త్సరముల్ చెందుదు రట్టియన్యవనితాసంభోగదోషంబు దా
నరనాథోత్తమ యింత యంత యనియెన్నన్ వచ్చునే నేరికిన్. 223

క. కావునఁ బరకాంతారతి, గావింపక ధర్మమార్గగతి దప్పక యి
చ్ఛావృత్తి నాత్మభామిని, తో వేడుక సలుపవలయు దురితవిదూరా. 224

వ. అని చెప్పి మఱియు నిట్లనియె. 225

సీ. దేవతాగోబ్రాహ్మణావలిఁ బొడగన్న మ్రొక్కి సంధ్యాద్వయంబును దిశాధి
పతులఁ బ్రార్థించి తప్పక యగ్నిహోత్రంబు లొనరించి తెల్లగా నుదికినట్టి
మణుఁగుఁజీరలు గట్టి మణిభూషణముఁ బెట్టి కస్తూరితోఁ గమ్మగంద మలఁది
సురుచిరంబైనట్టిచొక్కంపుఁబూదండ లొఱపుగా శిరమున నొప్పఁ దాల్చి
తే. మస్తకంబును నొడలును మాయనీక
యేకశయ్యనె పవళించి యిచ్చవచ్చి
నపుడు భోగించి బహుభాష లాడఁబోక
శాంతుఁడై యుండవలయును సజ్జనుండు. 226

క. పరకాంతఁ బొందఁ గోరక, పరధనములమీఁద నాస పాటింపక యె
వ్వరితోడఁ గల్లలాడక, సరసుండై యుండవలయు సజ్జనుఁ డధిపా. 227

క. వినియెడువారికి హితమై, నను సత్యముఁ దప్పఁజనదు నానయు భయమున్
మనమునఁ దలఁపక పరులను, బనివడి దూషించెనేని పాపము వచ్చున్. 228

తే. పరులతోడుత వైరంబు బంధురోష్ట్ర
వాహనారోహణంబును వానకాల
మేటిదరినీడ నిద్రింప నేగుటయును
గడుఁ బ్రమాదంబు లగు నండ్రు కార్యవిదులు. 229

మ. పతితుం దస్కరు వెఱ్ఱివానిఁ బగతున్ బాపాత్మునిన్ బంధకీ
పతి నీచున్ వ్యభిచారు సత్యరహితున్ భ్రాతృవ్యు వారాంగనా
రతు నత్యంతఋణస్థు దుర్జను ననారంభున్ సురాపానమో
హితు బాలుం బరమాప్తుఁ జేయుటలు గాదెవ్వారికిన్ భూవరా. 230

ఈ ప్రదేశములయందును. 223 పరివాదంబును = అపవాదమును, నేరికిన్ = ఎవరికేనియు 226 సంధ్యాద్వయంబును = ప్రాతస్సాయంసంధ్యలు రెంటియందు, మణుఁగు = మడుఁగు - పరిశుద్ధము, కమ్మగంధము = పరిమళచందనము, అలఁది=పూసికొని, చొక్కము = శ్రేష్ఠము, ఒఱపుగాన్ = ఒప్పిదముగా, మస్తకము = తల. 227 కల్లలు=అసత్యములు. 228 నాన=సిగ్గు, బనివడి=పూనికతో. 230 పతితున్ = ఆచారాదులచేత నిందింపఁబడినవానిని, పగతున్ = శత్రువును, బంధకీపతిన్ = లంజకాడిమగనిని, వ్యభిచారున్ = జారుని, వారాంగనారతున్ = లంజలమరిగినవానిని, అనారంభున్=సత్క్రియారంభము లేనివానిని, సురాపానమోహితున్=కల్లుత్రాగుటచే మైకముపొందినవానిని,

ఆ. ఒంటిఁ ద్రోవఁ జనుటయును నిండి పాఱెడి
యేటిలోన నుఱికి యీఁదుటయును
దహనమైనయిల్లు దఱియఁ జొచ్చుటయుఁ బ్ర
మాదమండ్రు బుధులు మనుజనాథ. 231

క. పలుమాఱు బిట్టునవ్వుట, పలుగొఱుకుట యనుచితములు భాషించుట వి
చ్చలవిడిఁ దుమ్ముట యూరక, తలఁపుడుకుట దుష్టచేష్టితము లెవ్వరికిన్. 232

క. ఊరక పుడకలు విఱుచుట, వైరంబున నోరులతోడ వాదడుచుట దు
ర్వారగతిఁ బరువువాఱుట, గోరన్ గోరొలుచుటెల్లఁ గొఱగాదు సుమీ. 233

క. ఊరక మీసము గొఱుకుట, వారక పాదమున నేలవ్రాయుట చెక్కుల్
సారెకు చేతులఁ బిసుకుట, పౌరుషములకెల్ల హాని పాటిల్లు నృపా. 234

క. రాత్రి యమేధ్యముతో న, క్షత్రగ్రహవిమలతారకాపఙ్క్తులపై
నేత్రములు నిల్పి చూచుట, ధాత్రీశ్వర దోషమండ్రు తత్త్వజ్ఞులిలన్. 235

క. భాను నుదయాస్తమయములఁ, బీనుఁగుఁబాడియను రతులఁ బెనఁగెడువారిన్
మానినుల నగ్నరూపుల, భూనాయక చూడఁజనదు పుణ్యాత్ములకున్. 236

ఆ. అసతియింటిలోన నారామములను శృం, గాటకముల వల్లకాటిలోన
యుద్ధభూమిలోన నుగ్రాటవులయందు, నొక్కరుండ రాత్రు లుండఁజనదు. 237

ఆ. శూన్యగృహములందు శూన్యదేశంబుల, నొంటి నెట్టివార లుండఁజనదు
గురుజనముల భూమిసురుల దేవతలను, నెదురుకొనినఁ దొలఁగి యేగవలయు.

క. బలిభస్మంబును గంటక, ములు విష్ఠయు ఛిన్నకేశములు నెమ్ములు నెం
గిలియును స్నానార్ద్రమహీ, తలముం ద్రొక్కంగఁ జనదు ధర్మజ్ఞులకున్. 239

క. పలుమఱు గొమ్ములు గోఱలు, గలిగినజంతువులఁ జేరఁగాఁ జన దెదురెం
డలు మంచు నెదురుగాలియు, దలసోఁకినఁ దెవులు వచ్చు ధరణీనాథా. 240

తే. లోన దోవతిగట్టక మానవేంద్ర
నిద్రవోవను నడవను నీతిగాదు

---

231 ఉఱికి = దుమికి, దహనము = కాలినది, దఱియన్ = చేర, ప్రమాదము = మోసము. 232 బిట్టు=గట్టిగా, తలఁపుడుకుట = మనస్సు తపించుట - మనస్తాపము, దుష్టచేష్టితములు = చెడునడవడ్డు. 233 వాదడుచుట = వాదాడుట, పరువువాఱుట = పరుగెత్తుట. 234 వారక = మానక, పౌరుషములకున్ = పురుషార్థములకు, పాటిల్లున్ = కలుగును. 235 అమేధ్యముతోన్ = మలముతో - పాఁచితోనుట. 236 నగ్నరూపులన్=దిసమొలవారిని. 237 అసతి = ధూర్తస్త్రీ, ఆరామములన్ = ఉపవనములందును, శృంగాటకములన్ = చదుకములయందును, వల్లకాటిలోనన్ = శ్మశానమునందును, ఉగ్రాటవులయందున్ = భయంకరమైనఅడవులయందు, ఒక్కరుండ= ఒకఁడే, చనదు=తగదు. 239 విష్ఠ=మలము, ఛిన్నకేశములు = గొఱిగినవెండ్రుకలు, ఎమ్ములు = ఎముకలు, స్నానార్ద్రమహీతలమున్ = స్నానము చేయుటచేత తడిసిన నేలను. 240 తెవులు=వ్యాధి.

తల విరియఁబోసికొని యొంటి వెలికివచ్చి
రాత్రి నిలుచుండఁ గాదండ్రు రాజముఖ్య. 241

క. జగడము పెండ్లియుఁ దనతోఁ, దగుచోటులఁ జేయవలయుఁ దా నందఱితోఁ
బగగొని వర్తించినఁ గీ, డగుఁ గాని శుభంబు నొంద దనిరి మహాత్ముల్. 242

క. బలవంతుతోడఁ బగయును, బలహీనునితోడఁ జేయుబంధుత్వముఁ దాఁ
గిలి ధనమిచ్చియు నూరక, కలహమునకుఁ గాలుద్రవ్వఁ గారాదు సుమీ. 243

ఆ. కాలు కాలఁ దోమి కడుగుట వెండ్రుకల్, విడిచి త్రిప్పుకొనుట నడుచుచుండి
కూడు గుడిచి నీళ్లు గ్రోలుట నిలుచుండి, యాచమించు టొప్పదనిరి బుధులు

ఆ. వానరైన నెండవచ్చిన గొడు గవ, శ్యంబు వలయు రాత్రి యడవిలోనఁ
దిరుగునపుడు గుదియ ధరియింపవలయును, గాలఁ జెప్పు లిడక కదలరాదు. 245

క. కెలఁకులమీఁదను దూరము, బలుమఱుఁ జూడంగఁ జనదు పయనంబునఁ గో
డెలకాఁడి యంతద వ్వేడ, గలుగఁగ ముందఱను దృష్టి గదురగవలయున్. 246

వ. ఇట్లు నీతిపరుండై నిజకులాచారం బైనధర్మంబు వదలక ధర్మార్థకామంబులయందు సమదర్శియై పాపకర్మంబులు పరిహరించి సమస్తభూతంబులయందు స్నేహార్ద్రచిత్తుండై యరిషడ్వర్గంబునందు బద్ధుండు గాక సదాచారసంపన్నుండై సాత్వికంబు వదలక పరపీడయుఁ బరనిందయుఁ జేయక తనజీవనంబు సకలప్రాణిసంఘంబులకు నవికారభూతంబుగాఁ ద్రికరణశుద్ధిగా వర్తించుపుణ్యపురుషుండు పుణ్యలోకప్రాప్తుం డగు ననిచెప్పిన నమ్మహీవల్లభుం డిట్లనియె. 247

క. భృగువంశోత్తమ నీచే, నగణితముగ వినఁగఁ గలిగె నఖిలము విశదం
బుగ నింక నాకు నపరం, బగుపైతృకకర్మకాండ మది వినవలయున్. 248

పైతృకకర్మక్రమమును వివరించుట.

వ. అనిన భార్గవనందనుండు రాజనందనున కిట్లనియె. 249

తే. పెద్దనిదురకు మాఁగన్ను వెట్టుచున్న
మానవునిఁ దెచ్చి దక్షిణ మస్తకంబు
గా మహీశయ్య నునిచి యుత్క్రాంతి దాన
మవనిదేవోత్తమున కొక్కయావు నిచ్చి. 250

తే. అచ్యుతానంతగోవింద యనుచుఁ బద్మ, నాభనామత్రయోచ్చారణంబు చేసి

---

245 గుదియ = దుడ్డుగఱ్ఱ. 247 సమదర్శి = ఎచ్చుతక్కువలు లేక చూచువాఁడు, పరిహరించి = విడిచి. 248 అగణితముగన్ = లెక్కలేక, పైతృకకర్మకాండము = పితృసంబంధమైన కర్మముల సమూహము. 250 పెద్దనిదురకున్ = చావునకు, మాఁగన్నువెట్టుచున్నమానవునిన్ = కన్నులు తేలవేయుచున్నమనుష్యుని, మస్తకము = తల, మహీశయ్యన్ = నేలమీఁదను, ఉత్క్రాంతిదానము = ప్రాణముపోవుటనుగుఱించినదానము, అవనిదేవోత్తమునకున్ = బ్రాహ్మణశ్రేష్ఠునికి. 251 నామత్రయోచ్చారణంబుచేసి=మూఁడునామములను ఉచ్చరించి, విధియుతంబుగన్=శాస్త్రవిధితో, తత్కాల

ప్రాణవాయువు దొలఁగినయంతమీఁద, విధియుతంబుగఁ దత్కాలవిధులు దీర్చి.
తే. అగ్నిసంస్కారకర్మంబు లాదిగా స, మస్తవిధులును వేదోక్తమార్గములను
బెరయఁజేసి తిలోదకపిండదాన, ములు యథావిధిఁ గావింపవలయు నెఱిఁగి.
క. ద్విజులకుఁ బదిదినములు భూ, భుజులకుఁ బండ్రెండుదివసములు విట్చూద్ర
వ్రజములకుఁ బక్షమాసము, లు జనాధిప సూతకంబులు సుమీ వరుసన్. 253
వ. ఇట్లు సూతకాంతదివసంబున నేకోద్దిష్టంబును మఱునాఁడు సపిండీకరణంబును
జేసి సంవత్సరపర్యంతంబు నేకోద్దిష్టంబు చేయుచది ప్రతిసాంవత్సరికమృతాహం
బున నన్నశ్రాద్ధంబు చేయవలయు. 254

నిమంత్రణబ్రాహ్మణనిరూపణము.

సీ. ఆచార్యుఁ ద్రిమధుఁ ద్రిణాచికేతుని ద్రిసుపర్ణు నానావేదపారగుని ష
డంగవేదిని విష్ణుసంగతహృదయుని యోగీశ్వరుని శ్రోత్రియుని మఖేజ్యు
వివిధసామజ్ఞు ఋత్విజు మేనయల్లుని నల్లుని దౌహిత్రు నతనితండ్రిఁ
బంచమహాయజ్ఞపరు మేనమామను వియ్యము నురుతపోవిభవు శిష్యు
తే. మాతృపితృభక్తుఁ గారుణ్యమయు గుణాఢ్యు
నిర్మలాచారసంపన్ను నియమహృదయుఁ
బైతృకశ్రాద్ధమునకును బ్రాహ్మణార్థ
మర్థిఁ గావింపవలయును బార్థివేంద్ర. 255
సీ. మిత్రవంచకుని స్వామిద్రోహి నతినీలదంతు జారునిఁ బరదారగమను
వేదపరిత్యాగి వేదవిక్రయు సోమవిక్రయు హరికథావిముఖు బధిరు

విధులు = ఆ కాలమునకుఁదగినపనులు, తీర్చి = నెఱవేర్చి. 252 అగ్నిసంస్కారకర్మంబులు = దహనక్రియలు, బెరయన్ = పొందునట్లు, యథావిధిన్ = విధిప్రకారము. 253 విట్చూద్రవ్రజములకున్ = వైశ్యశూద్రసమూహములకు, పక్షమాసములు = వైశ్యులకు పదియేనుదినములును, శూద్రులకు నెలదినములును. 254 సూతకాంతదివసంబునన్ = అంటుతీఱునట్టిదినమునందు, ఏకోద్దిష్టంబు = ఒకని నుద్దేశించి చేయుశ్రాద్ధము, ప్రతిసాంవత్సరికమృతాహంబునన్ = ప్రతి సంవత్సరమునందలి మృతతిథి యందు. 255 ఆచార్యున్ = గురువును, త్రిమధున్ = మధుత్రయాధ్యేతయై తదర్థానుష్ఠాతయగు వానిని, త్రిణాచికేతున్ = త్రిణాచికేతములను అనువాకములను అధ్యయనముచేసి తదర్థములను అనుష్ఠించువానిని, త్రిసుపర్ణున్ = త్రిసుపర్ణములు అనుమూఁడు అనువాకములను అధ్యయనముచేసి తదర్థములను అనుష్ఠించువానిని, నానావేదపారగున్ = ఎల్ల వేదములను తుదముట్ట చదివినవానిని, షడంగవేదిన్ = ఆఱు అంగములతోను వేదము చదివినవానిని, విష్ణుసంగతహృదయున్ = విష్ణువును మనస్సునందుంచుకొన్నవానిని, శ్రోత్రియునిన్ = శ్రుత్యాచారము తప్పక నడపువానిని, మఖేజ్యున్ = యజ్ఞములచేతఁ బూజ్యుఁడైనవానిని, వివిధసామజ్ఞున్ = నానావిధములైన సామముల నెఱిఁగినవానిని, ఋత్విజున్ = యజ్ఞము నడుపువానిని, వియ్యమున్ = వియ్యంకుని, అర్థిన్ = ప్రియపూర్వకముగా. 256 పరిత్యాగి = పొత్తిగా విడిచినవానిని, సోమవిక్రయున్ = సోమలతను అమ్మునట్టివానిని, హరికథావిము

వృషలీతనుభవుని వృషలీవిభుని గృహదాహకుఁ గానీను ధర్మరహితు
గ్రామయాజకుఁ గొండెగాని మాతాపితృభక్తిహీనునిఁ బదభ్రష్టుఁ గునఖిఁ
ఆ. గుష్ఠరోగిఁ గుండుఁ గోళకు నతివృద్ధు
షెడిఁ దేవలకునిఁ బిన్నపడుచు
వానిఁ బైతృకమున బ్రాహ్మణార్థము చెప్ప
వలవదండ్రు బుధులు వసుమతీశ. 256

ఆ. యోగ్యులైన బ్రాహ్మణోత్తములను దొలు, నాటిరాత్రి భోజనంబు పిదపఁ
బైతృకార్థముగను బ్రాహ్మణార్థము చెప్ప, వలయు వినయగౌరవములతోడ.
క. స్త్రీసంభోగము గమనా, యాసముఁ గోపంబు నుడిగి యతినియమముతో
భూసురులుఁ దాను శాంత, వ్యాసత యజమానుఁ డుండవలయు నరేంద్రా.
క. పైతృకకర్తలు భోక్తలు, నాతులతో రతులు సలిపినను వారలెపో
పాతకులు వారిపితరులు, రేతములోఁ గూలుదురు ధరిత్రీనాథా. 259

క. కావునఁ గర్తయు భోక్తయు, భావపరిజ్ఞానశుద్ధిఁ బాటించి ధరి
త్రీవరసుస్నానాదులు, గావించినపిదపఁ గుతపకాలమునందున్. 260
క. తనయింటికి విప్రులఁ గొని, చని శాస్త్రార్థంబుగాఁగ సంకల్పముతో
నొనరఁ క్షణాదికృత్యము, లొనరిచి పాదములు గడిగి యుచితప్రీతిన్. 261
వ. ఆసనంబులం బ్రవేశంబు చేయించి. 262
తే విశ్వదేవార్థ మిరువురు విప్రవరులఁ, బ్రాఙ్ముఖంబుగ నొనరించి పైతృకార్థ
మవనిదివిజుల ముువ్వుర నలవరించి, యుత్తరాభిముఖులుగఁ గూర్చుండఁబెట్టి.
వ. పితృపితామహప్రపితామహుల నిజగోత్రనామోచ్చారణపూర్వకంబుగా వసు
రుద్రాదిత్యరూపంబుల నమ్మహీసురులం బూజించి వర్గత్రయస్వరూపంబుగా నా
వాహనగంధపుష్పాదు లైనసర్వోపచారంబులును విధిప్రకారంబుగ నాచరించి

ఖుఁ = విష్ణుకథలకు మాఱుమొగమైనవానిని, బధిరుఁ = చెవిటివానిని, వృషలీ = పెండ్లిగాక రజస్వలయైనస్త్రీ లోనగునది, గృహదాహకుఁ = ఇల్లుగాల్చినవానిని, కానీనుఁ = పెండ్లికానిదాని కొడుకును, గ్రామయాజకుఁ = ఊరిపురోహితుని, పదభ్రష్టుఁ = ఉత్తమపదమునుండి తొలఁగినవానిని, కునఖిఁ = వికృతనఖుని, కుండుఁ = మగఁడుండఁగా అంకుమగనికిఁ గన్నదానికొడుకును, గోళకుఁ = మగఁడు చచ్చినపిమ్మట అంకుమగనికిఁ గన్నదానికొడుకును, షెడిఁ = నపుంసకుని (లేక) తగినవయసు వచ్చియుఁ మీసము మొలవనివానిని, దేవలకునిఁ = పూజారి వానిని, పిన్నపడుచువానిఁ = బాలుని, పైతృకంబులకుఁ = పితృకర్మలకు. 259 కర్త = చేయువాఁడు, భోక్త = భుజించువాఁడు. 260 కుతపకాలము = మట్టమధ్యాహ్నము. 261 క్షణము = నిమంత్రణార్థము నియమించి యిచ్చెడు అక్షతలు మొదలగునది. 263 ప్రాఙ్ముఖంబుగఁ = తూర్పుమొగముగా, అలవరించి = ఏర్పఱిచి, అగ్నౌకరణంబులు = అగ్నికార్యములు, రక్షోఘ్నమంత్రంబులు = రాక్షసనాశకములైనమంత్రములను, అనుష్ఠించుచుఁ = చెప్పుచు, పాయసాపూపసూపవ్యంజనంబులు = పరమాన్నము అప్పములు

విశ్వేదేవతలకు స్వర్ణపాత్రంబులను పితృదేవతలకు రజతపాత్రంబులను బెట్టి యగ్నౌకరణంబులు దీర్చి హుతశేషాన్నంబు పితృపాత్రంబులం బెట్టి రక్షోఘ్న మంత్రంబు లనుష్ఠించుచుఁ దనవలన సంపాదింపంబడినయన్నంబును బాయసాపూపసూపవ్యంజనంబులును వడ్డించుసమయంబున. 264

తే అతిథి తనయింటి కన్నార్థి యగుచు వచ్చె, నేని విప్రులయనుమతి నెదురువోయి
తోడుకొనివచ్చి సద్భక్తితోడ వారి, పఙ్క్తియందును విష్ణురూపముగఁ దలఁచి.

తే. భోజనము సేయఁబెట్టిన భూవరేణ్య
పైతృకం బొప్పు సర్వసంపన్నమగుచు
నతిథి యపుడు తిరస్కృతుం డయ్యెనేని
బైతృకక్రియ వృథ యని పల్కు శ్రుతులు. 266

తే. దేవతామూర్తి యగునట్టిదివ్యయోగి, వివిధభంగుల నజ్ఞాతవృత్తితోడ
నవనిఁ జరియించునట్టియభ్యాగతులను, బూజసేయక యుండినఁ బుణ్యహాని.

తే. రాజవల్లభ వేదశాస్త్రములయందు, వినవె "యభ్యాగతస్స్వయంవిష్ణు" వనఁగ
నతిథిసంతర్పణము వెలియైనఁ బుణ్య, మేమియున్నది యజ్ఞంబు లేలసేయ. 268

వ. ఇవ్విధంబున నభ్యాగతసమేతంబుగాఁ బైతృకంబు సేయునప్పుడు బ్రాహ్మణోత్తములు మౌనంబుతో యథేష్టంబుగా భుజియించినయనంతరంబ తదుచ్ఛిష్టసన్నిధియందు మంత్రపూర్వకంబుగా పితృపితామహప్రపితామహులకుఁ బిండదానంబుచేసి పితృతీర్థంబునం దిలోదకంబు లిచ్చి పాణిప్రక్షాళనానంతరంబున బ్రాహ్మణాశీర్వాదంబులు వడసి యథాక్రమంబున సత్కారంబులుచేసి వారి ననిచిపుచ్చి వారియనుమతంబున వైశ్వదేవంబును బలిహరణంబును దీర్చి సకలబంధుసమేతంబుగా భోజనంబుచేసి కృతార్థుండై యుండవలయు. 269

తే. పైతృకశ్రాద్ధ మొనరింపఁ బరమభక్తి
యుక్తిలేక దురాత్ముఁడై యుండెనేని
మాలఁడై పుట్టుఁ గోటిజన్మములయందు
ననుచుఁ బలుకుదు రార్యులు మనుజనాథ. 270

క. సారంగము మనుఁబోతును, సైరిభమును గొఱియ దుప్పి శశము నకులమున్
వారిచరంబును మేఁకయు, నారయఁ బలపైతృకమున కర్హ మగుఁ జుమీ. 271

పప్పుకూరలును. 267 వివిధభంగులన్ = నానావిధముల, అజ్ఞాతవృత్తితోడన్ = తెలియనివర్తనముతో. 268 అభ్యాగతస్స్వయంవిష్ణుః = అన్నార్థియై యెదురుకొని వచ్చినవాఁడు తాను విష్ణువు, సంతర్పణము = సంతుష్టి. 269 యథేష్టంబుగాన్ = ఇష్టముచొప్పున, పితృతీర్థంబునన్ = బొటనవ్రేలికొననుండి, పాణిప్రక్షాళనాంతరంబునన్ = చేతులు కడుగుకొన్నపిమ్మట.
271 సారంగము = జింక, సైరిభము = కారుదున్నపోతు, శశము=కుందేలు, నకులము = ముంగిస,

శ్రాద్ధయోగ్యాయోగ్యద్రవ్యప్రశంస.

ఆ. యవలు వడ్లు చామ లావాలు మినుములు
తిలలు పెసలు గోదుమలు ప్రియంగు
వులు వనంబులందుఁ గలయోషధులు మేలు
శ్రాద్ధకర్మములకు సంతరింప. 272

క. ఉలవలు కందులు కోద్రవ, ములు కంబులు రాజమాషములు నసుములు చో
ళ్లులు తమిదలు నూఁదరలును, గలవని యిడఁజనదు పైతృకమునకు నధిపా.

ఆ. మునగకాయ యుల్లి ముల్లంగి గుమ్మడి, కాయ నేతిబీఱకాయ పుచ్చ
కాయ నక్కదోసకాయ వట్రువసొర, కాయ గాదు శ్రాద్ధకర్మములకు. 274

ఆ. గోఁగుకూర యీలకూర చెంచలికూర, తుంటికూర పొన్నగంటికూర
నల్లతోఁటకూర పుల్లబచ్చలికూర, శ్రాద్ధములకుఁ గాదు సంతరింప. 275

ఆ. గొఱియ మేఁక కడితి గోడిగ యెనుఁబెంటి, గార్దభములపాలు గావు పూతి
గంధఫేనిలములఁ గల్గినజలములు, గావు శ్రాద్ధములకు భూవరేణ్య. 276

ఆ. పాపకర్ము వేదబాహ్యుని నతిరోగిఁ, గుక్క నక్కఁ బిల్లిఁ గ్రోఁతి గోడి
గ్రామసూకరంబు గార్దభంబును నగ్నుఁ, గాదు చూడఁ బైతృకంబునాఁడు. 277

వ. ఇవ్విధంబున శ్రాద్ధంబు యథాకాలయోగ్యంబుగా నాచరించిన మహాత్ములు కృత
కృత్యు లగుదు రనిచెప్పిన సగరచక్రవర్తి కృతార్థుండై యౌర్వోపదిష్టమార్గం
బున సదాచారసంపన్నుండై సుఖంబుండె నని చెప్పిన మైత్రేయుం డిట్లనియె. 278

తే. అనఘ పైతృకదివసంబునందు నగ్నుఁ, జూచినను కడుదోషంబు సోఁకు ననుచు
నాకుఁ జెప్పితి నగ్నుఁ డనంగ నెట్టి, వాఁడు తెలియంగ నానతీవలయు ననిన.

నగ్నలక్షణము.

ఉ. ధీమతిఁ జిన్ననాఁ డఖిలదేవతలన్ భజియించి ఋగ్యజు
స్సామము లభ్యసించి బహుశాస్త్రపరాయణుఁడై మహీసురుం
డేమియు బుద్ధిలేక శ్రుతు లెంతయు నింద యొనర్చువానిఁ బో
పామరుఁడైన నగ్నుఁడని పల్కిరి వేదవిదుల్ మునీశ్వరా. 280

వారిచరము=చేఁప, ఫలపైతృకమునకున్=మాంసము పెట్టిచేయుపితృకర్మము. 272 ప్రియంగువులు=కొఱ్ఱలు. 273 కోద్రవములు=అళ్లు, కంబులు=సజ్జలు, రాజమాషములు=అలసందెలు, చోళ్లు=నల్లరాగులు. 275 సంతరింపన్=సేకరింప. 276 గోడిగ = ఆఁడుగుఱ్ఱము, ఎనుఁబెంటి=బఱ్ఱె, పూతిగంధఫేనిలములన్=చెడ్డకంపుగల నురుగుపట్టువేళ్ల ఊటలయందు. 277 నగ్నున్=నియమపూర్వకముగ వేదశాస్త్రములను పఠించియుం వేదముల నిందించునట్టి బ్రాహ్మణుని. 278 ఔర్వోపదిష్టమార్గంబునన్=ఔర్వునిచేత ఉపదేశింపఁబడిన చొప్పున. 280 ధీమతిన్=వివేకయుక్తమైన బుద్ధితో, భజియించి=సేవించి, పామరుఁడు=జ్ఞానహీనుఁడు, వేదవిదులు=వేదముల నెఱిఁగినవారు. 281 పామం

ఆ. వేద మభ్యసించి వేదమార్గంబులు, విడిచిపెట్టి దుర్వివేకబుద్ధి
బహుమతముల నడుచు పాషండుఁడే నగ్నుఁ, డతనిఁ జూచి యర్థ మాడవలదు.

వ. నగ్నసంభాషణంబు లనేకపాతకహేతుభూతంబు లేతద్విషయం బైనయొక్క యితిహాసంబు గలదు తొల్లి శంతననందనుం డైనభీష్మునకు మత్పితామహుం డైనవసిష్ఠుండు వినిపించునప్పు డేను తెలివిపడ వింటి నత్తెఱంగు వినుము.

ఉ. పూర్వమునన్ హిరణ్యకశిపున్ గమలాక్షుఁడు నారసింహుఁడై
గర్వ మడంచి దేవతలఁ గాచిననాటివిరోధ మాత్మలో
నోర్వఁగలేక వానితనయుం డగుహ్లాదుఁడు దైత్యసేనతో
నుర్వియు నింగియుం బగుల నొక్కట నార్చుచు వచ్చి యుగ్రుఁడై. 283

మత్తకోకిల. నాకలోకముమీఁద ఘోరరణం బొనర్చిన భీతులై
పాకశాసనుఁ డాదియైనసుపర్వులందఱు దేవతా
నీకసేవితుఁ డైననీరదనీలవర్ణుని నుత్తము
శ్లోకునిం బరముం బయోరుహలోచనున్ భజియించుచున్. 284

మ. చని దుగ్ధాంబుధియుత్తరంబున వళక్షద్వీపమధ్యంబునన్
ఘనచింతామణిశైలకందరమునన్ గల్పద్రుమోద్యానశో
భనదేశంబులయందు నుజ్జ్వలతపఃపారీణులై యుండి రా
వనజాతాక్షుసహస్రనామపఠనవ్యాపారపారీణులై. 285

తే. కోరి యిబ్బంగి నత్యంతఘోరతపము, సేయుచుండంగఁ ద్రైలోక్యనాయకుండు
భక్తలోకైకరక్షణోపాయుఁ డగుచు, నతులకారుణ్యరసహృదయంబుతోను.

పంచచామరము. సముజ్జ్వలంబు లైనశంఖచక్రముల్ కరంబులం
దమర్చి పక్షివాహనంబునన్ బసిండిచీరతో
సమస్తదివ్యమౌనికోటి సన్నుతించి మ్రొక్కఁగా
రమావిభుండు వచ్చె నిర్జరవ్రజంబుపాలికిన్. 287

డుఁడే=వేదనిందకుఁడే. 282 ఇతిహాసంబు = పూర్వకథ. 283 నింగి=ఆకాశము, ఒక్కటన్ = ఏకముగా, ఉగ్రుఁడు=భయంకరుఁడు. 284 నాకలోకము=స్వర్గలోకము, ఘోరరణంబు=భయంకరయుద్ధము, పాకశాసనుఁడు=ఇంద్రుఁడు, సుపర్వులు=దేవతలు, దేవతానీకసేవితుఁడు=దేవతలసమూహములచేత సేవింపఁబడువాఁడు, నీరదనీలవర్ణునిన్=మేఘమువంటి నల్లనిచాయగలవానిని, పరమున్=అత్యుత్తముని, పయోరుహలోచనున్=కమలములవంటి కన్నులుగలవాఁడైన శ్రీహరిని. 285 దుగ్ధాంబుధి=పాలసముద్రము, వళక్షద్వీపము=తెల్లదీవి-శ్వేతద్వీపము, కందరమునన్=గుహాయందు, కల్పద్రుమోద్యానశోభనదేశంబులయందున్ = కల్పవృక్షములుగల ఉద్యానవనమునందలి పుణ్యప్రదేశములయందు, ఉజ్జ్వలతపఃపారీణులు=ప్రకాశమానమైన తపస్సుచేత గట్టెక్కినవారు. 286 త్రైలోక్యనాయకుండు=మూఁడులోకములయందలి ప్రాణులకు ప్రభువైనవాఁడు, భక్తలోకైక రక్షణోపాయుఁడు=భక్తుల సముదాయమును ముఖ్యముగ రక్షించుటయందలి ఉపాయముగలవాఁడు. 287 సముజ్జ్వలంబులు=మిక్కిలి వెలుఁగునవి, పసిండిచీరతోన్=బంగారు పచ్చడముతో, నిర్జరవ్రజంబుపాలికిన్=

వ. ఇట్లు ప్రత్యక్షుండైన. 288

శా. దేవేంద్రప్రముఖాఖిలామరవరుల్ దేదీప్యమానప్రభా
శ్రీవిభ్రాజితమూర్తియై వెలుఁగులక్ష్మీదివ్యవక్షస్స్థలుఁ
భావంబుల్ వికసింపఁ జూచి గరిమన్ భక్తిప్రణామంబు లి
చ్ఛావృత్తుల్ దళుకొత్తఁజేసి నుతిసేయం జొచ్చి రత్యున్నతిన్. 289

లయగ్రాహి. ఆదిపురుషోత్తమ యనాదినిధనాసురని
షూదన సుఖామృతరసోదనరమాసం
పాదనమహోగ్రభవశాదశుచివాసరక
రోదయవినమ్రజనఖేదహరణా ప్ర
హ్లాదహృదయస్థిత మహాదురితసంహరణ
వేదమయ దుర్జనవివాదహజగత్ప్రా
ణాదరిపువాహన పయోదనిభగాత్రసన
కాదిమునివంద్య కమలోదర నమస్తే. 290

చ. అనుచును బెక్కుచందముల నంబుజనాభునిఁ బ్రస్తుతించి యో
వనరుహనేత్ర భక్తజనవత్సల యోజగదీశ యేము వ
చ్చినపను లాదరించి విని చిత్తమునం గలయట్లు చేయవే
యనుచు వినమ్రవృత్తి నపు డయ్యమరావలి భక్తి నిట్లనున్. 291

ఉ. ధీరత లోకముల్ వొగడ దేవర నాఁడు నృసింహమూర్తివై
భూరిబలుఁ హిరణ్యకశిపుం బరిమార్చి నిలింపరాజ్యల
క్ష్మీరమణీయవైభవ విశేషము లింద్రుని కిచ్చినట్టియా
వైరము కారణంబుగ నవార్యబలోన్నతి చెంగలింపఁగన్. 292

ఉ. వానిసుతుండు ప్లాదుఁ డనువాఁడు భయంకరవీరదైత్యసే

దేవతల సమూహామువద్దకు. 289 దేదీప్యమానప్రభాశ్రీవిభ్రాజితమూర్తి = మిక్కిలి వెలుఁగుచున్న కాంతి సంపదచేత ఒప్పునట్టి ఆకృతిగలవాఁడు, ఇచ్ఛావృత్తులు=మనోవ్యాపారములు, తళుకొత్తన్ = ప్రకాశముకాఁగా. 290 అనాదినిధన = జన్మనాశములు లేనివాఁడా, అసురనిషూదన=అసురులను చంపువాఁడా, సుఖామృతరసోదన=సుఖభావమైన అమృతరసమే అన్నముగాఁగలవాఁడా-ఎల్లప్పుడు సుఖము ననుభవించువాఁడా అనుట. మహోగ్రభవశాదశుచివాసర కరోదయ = అతిభయంకరమైన పాపమనెడు బురదకు పరిశుష్కత్వమునిచ్చు సూర్యోదయమైనవాఁడా, వినమ్రజనఖేదహరణా=మ్రొక్కినవారి దుఃఖమును పోఁగొట్టువాఁడా, వేదమయ=వేదస్వరూపుఁడా, దుర్జనవివాదహ=దుష్టులవాదును పోఁగొట్టువాఁడా, జగత్ప్రాణాదరిపువాహన = వాయుభక్షకములైన సర్పములకు పగవాఁడగు గరుత్మంతుఁడు వాహనముగాఁగలవాఁడా, పయోదనిభగాత్ర = మేఘమువంటి దేహముగలవాఁడా, నమస్తే=నీకొఱకు నమస్కారము. 292 అవార్య=నివారింపరాని, చెంగలింపఁగన్=అతిశయింపఁగా. 293 నిరుపంబుఁడు = సమూహముగలవాఁడు, కదలి = వెడలి-బయలుదేఱి, కొల్లలాడి = కొల్లపెట్టి,

నానికురుంబుఁడై కదలి నాకము సర్వముఁ గొల్లలాడి దు
ర్మానమదప్రతాపమహిమల్ విలసిల్లఁగ యజ్ఞభాగముల్
తానె హరింపఁ జొచ్చె సురలన్ నిరసించుచు దుండగంబునన్. 293

శా. దేవా దేవరయందు మున్న దయమై దేవాంతకశ్రేణియున్
దేవవ్రాతము దత్తదుక్తవిధులన్ దీపించునట్లయ్యె ల
క్ష్మీవక్షస్థ్సలల యజ్ఞభాగముల శేషీభూతముల్ గాఁగ మా
కీ వర్థిం గృపసేసినాఁడ వవి మా కీదానిశాటావలుల్. 294

క. వేదములును శాస్త్రములును, వేదాంగములున్ బఠించి వివిధక్రతువుల్
మోదమునఁ జేయుచున్నా, రాదనుజాలు బెరుకులేనియాచారములన్. 295

సీ. కావున వేదమార్గములు గైకొని యజ్ఞము లాచరించుదై
త్యావలితోడ మార్కొని జయుంబు గొనంగ నశక్తులైన యీ
దేవతలన్ గృపాకలితదృష్టిఁ గనుంగొని తద్వినాశకే
లీవిధ మాచరింపుము నిలింపశుభార్జిత పాపవర్జితా. 296

క. అని విన్నపంబు చేసిన, దనుజకులాంతకుఁడు దేవతావర్గములన్
ఘనతరకరుణారసలో, చనములు వికసిల్లఁ బల్కె సదయుండగుచున్. 297

క. దైతేయులు మీ చెప్పిన, భాతిని నిజవర్ణధర్మపరిచితమతులై
శ్రౌతస్మార్తక్రియలం, దాతురులై యున్నవార లమరులకంటెన్. 298

తే. వేదవేదాంగమార్గముల్ విడువ కెవ్వఁ,డేని నిజవర్ణధర్మభూయిష్ఠుఁ డగుచు
నుండు నావీర్యవంతుని నోర్వ నెట్టి,వారుఁ జాలరు కడునిక్కువంబు వినుఁడు.

క. ఆదనుజదైత్యవీరుల, వేదబహిష్కృతులఁ జేసి వీర్యము బలమున్
ఛేదించి విజయమును సం, పాదించెద మీకు నెల్లభంగుల ననుచున్. 300

మాయామోహుండు తనమాయోక్తులచే నసురుల వేదబాహ్యులుగాఁ జేయుట.

క. తనమూర్తియందు నొకపురు, షుని మాయామోహుఁ డనఁగ సురుచిరతేజో

దుర్మానమదప్రతాపమహిమలు = చెడ్డగర్వము క్రొవ్వు పరాక్రమము వీనియొక్క ఆధిక్యములు, నిరసించుచున్ = తిరస్కరించుచు, దుండగంబునన్ = చెడ్డతనముతో. 294 దేవాంతకశ్రేణి = రాక్షసులబారు, వ్రాతము = సమూహము, తత్తదుక్తవిధులన్ = వారివారికి చెప్పఁబడినక్రమములతో, అశేషీభూతముల్ గాఁగన్ = మిగులులేనివిగా-సర్వమును 295 బెరుకు = సంకోచము. 296 తద్వినాశకేలీవిధము = వారిని నాశముచేయుట యనెడు ఆటరీతిని-వారిని చంపుటను, నిలింపసుఖార్జిత = దేవతలకొఱకు సంపాదింపఁబడిన సుఖముకలవాఁడా, పాపవర్జిత = పాపములచేత విడువఁబడినవాఁడా. 298 భాతి = విధము, నిజవర్ణధర్మపరిచితమతులు = తమ కులాచారమునందు వాడుక చేయఁబడిన బుద్ధిగలవారు, శ్రౌత = వేదమునందు చెప్పఁబడిన, స్మార్త = స్మృతులయందు చెప్పఁబడిన, ఆతురులు = ఆసక్తులు. 299 నిజవర్ణధర్మభూయిష్ఠుఁడు = తన కులాచారము తఱచుగాఁగలవాఁడు, నిక్కువంబు = సత్యము. 300 వేదబహిష్కృతులన్ = వేదమువలన వెలిఁబడినవారిని, సంపా

ధనుఁ బుట్టించి మురాంతకుఁ, డనిమిషవర్గములతోడ ననిరుఁ బ్రీతిన్. 301

తే. ఈమహామహుఁ డసురులనెల్ల వేద,శాస్త్రబాహ్యులఁ జేసి పాషండకర్మ [లు.
ములకు నూల్కొల్పిపటుతేజమునుబలంబుఁ,జెఱుచునప్పుడెమీ చేతఁజెడుదురరు

వ. అని నిర్దేశించి యద్దేవుం డంతర్ధానంబునం బొందె దేవగణంబులును మాయా
మోహాసమేతులై క్రమ్మఱ నిజనివాసంబులకుం జని రంత నమ్మాయామో
హుండును. 303

తే. బర్హిపత్రధరుండు విస్పష్టముండ
మస్తకుండును మఱిదిగంబరుఁడు జైన
శాస్త్రశీలుండు నై సర్వజనులఁ దనదు
మాయఁ జొక్కించుచును గరిమంబుతోడ. 304

తే. నర్మదాతీరమునఁ దపోనవ్యవృత్తి, నెనయుదానవవిభులసన్నిధికిఁ బోయి
వరుస దీవించి వారిచే వలయుపూజ,లంది యుచితసల్లాపంబు లాచరించి. 305

క. అతిమధురము నతిశాంతము, నతివినయము నతిహితంబు నగునర్థములన్
బ్రతిభ గలవాక్చమత్కృతి, దితిజుల నీక్షించి పలికె దివిజాలు పొగడన్. 306

క. మీ రిహలోకసుఖంబులు, గోరియొ పరలోకసుఖము గోరియొ కడుదు
ర్వారగతి దపముసేసెద, రారసి నా కెఱుఁగఁజెప్పుఁడని పలుకుటయున్. 307

తే. అనఘ మా కైహికములపై నాసలేదు, పరమపావనకైవల్యపదము నందఁ
జేయుచున్నార మీతపస్సిద్ధి మాకు,నగువిధం బెట్లు తెలియంగ నానతిమ్ము.

వ. అనిన నతం డిట్లనియె. 309

తే. మీకు నావచనంబులమీఁదఁ బరమ, మైనవిశ్వాస మొదవినయట్లయేని
*యైహికాముష్మికములప్రయత్నమెల్ల,వివరముగమీకుఁ జెప్పెదవినుఁడు తెలియ

తే. బ్రతికి యుండినయన్నాళ్లుఁ బరమసౌఖ్య, మైనయైహికమగుఁ జచ్చినపుడె ముక్తి
నాఁగఁ బరలోక మనఁగ నెక్కడిది దీని, నరసి మీవంటిపురుషు లెట్లరిగినారు.

క. ఎంతతప మాచరించిన, నెంతవివేకమునఁ జదువు లెఱిఁగిన దైవం
బెంతగలదన్న నిన్నియు, భ్రాంతిజ్ఞానములు గాక పరమార్థము లే. 312

ఉ. కావున వేదశాస్త్రములు గల్లలు యజ్ఞము లాచరించినన్
గోవధపాతకంబు సమకూరుట తథ్యము ముక్తిసౌఖ్యపుం

దించెదను=కలిగించెదను. 302 బాహ్యులన్=వెలియైనవారిని, పాషండకర్మములకున్ = వేదవిరుద్ధ క్రియలకు, నూలుకొల్పి=ప్రేరేపించి. 304 బర్హిపత్రధరుఁడు=నెమలిఱెక్కలధరించినవాఁడు, ముండమస్తకుండు=బోడితలవాఁడు, చొక్కించుచు=పరవశత్వము నొందించుచు,గరిమంబుతోడన్=గొప్పతనముతో. 305 తపోనవ్యవృత్తిన్=తపస్సుయొక్క అపూర్వమైన వర్తనమును, ఎనయు = పొందునట్టి. 308 ఐహికములు=ఈలోకమునందలి సుఖములు. 310 విశ్వాసము=నమ్మిక. 313 కల్లలు=

*పరమపావననిర్వాణపదవిహార, విభవము కుమఁ జెప్పెద వినుఁడు తెలియ. అని పాఠాంతరము.

ద్రోవ లెఱుంగఁగోరిన విసుం డధమాధమవైదికక్రియల్
పోవిడువుండు మామతముఁ బొందుఁడు పొందుఁడు ముక్తికామినిన్. 313

వ. అని యనేకవిధంబుల వేదనిందాసమర్థంబు లైననాస్తికశాస్త్రంబులు ప్రసంగించిన నాదైతేయులు మాయామోహవాక్యంబులకుం జొక్కి పూర్వపరిచితంబు లైనవేదంబులు విడిచి దురాచారులై జైనచార్వాకబౌద్ధమతంబులు గైకొని పాషండవర్తు లై యందఱు వేదతంత్రంబు లైనయజ్ఞంబుల నిందసేయుచు వైదికకర్మబాహ్యు లైరి మఱియును. 314

క. అరుణాంబరధరుఁడై యప్పురుషుఁడు వెండియును దనుజపుంగవుల నిరంతరవేదమార్గరతులఁ, నిరతము దుర్మార్గవృత్తి నెగడంజేసెన్. 315

వ. అంత నొక్కనాఁడు దనుజపరివృతుం డై నయప్పురుషుండు యజ్ఞంబు సేయుచున్నసోమయాజులపాలికిం బోయి యిట్లనియె. 316

ఆ. జీవహింసగోరి చేసినపాతకం, బనుచు శ్రుతులు చెప్పునట్టిమీరు
జీవహింస లిపుడు సేయుచు నున్నారు, కరుణలేక దుష్టకర్మ లగుచు. 317

క. పేర్మి నహింసాపరమో, ధర్మ యనెడితొంటిపలుకుఁ దలఁపుచు నేత
త్కర్మములు విడిచి తద్దయు, నిర్మల మగుమామతమున నిలుఁవుఁడు గరిమన్.

తే. ఆహుతులు వేల్వఁగా సవనాగ్ని చేత
దేవతాజ్యేష్ఠశక్రాదిదివిజులకును
దృప్తి యగు నను చెనఁటివైదికుల నమ్మి
యేల చెడిపోయెదరు మోక్ష మెఱుఁగలేక. 319

తే. దేవపితృకార్యములకు నై ద్విజుల కన్న
మిడినవారికిఁ బరితుష్టి యెట్లుకలుగు
సొరిది ఘటముల నన్నంబుఁ జూచి తృప్తి
నొందుదురయేని మఱి యిదియును నిజంబు. 320

ఉ. కల్లలు వేదముల్ స్మృతులు గల్లలు కల్లలు యజ్ఞకర్మముల్
కల్లలు పైతృకక్రియలు కల్లలు ఘోరతపఃప్రభావముల్
కల్లలు దేవకార్యములు గావున బైజలు మాని మామతం
బెల్లవిధంబులన్ నడుపుఁ డిమ్ముల ముక్తికిఁ బోవఁ గోరినన్. 321

వ. అని యనేకప్రకారంబుల బోధించి శ్రౌతస్మార్తబహిష్కృతులం జేసి శుద్ధపాషండకర్మంబులకు నాలుకొల్పిన దైత్యదానవలోకంబు లమ్మహాపాతకంబునం జేసి తేజో

అసత్యములు, తథ్యము = సత్యము. 314 సమర్థములు = చాలినవి, నాస్తికశాస్త్రంబులు = దేవుఁడు లేఁడనుటకు స్థిరపఱచునట్టి శాస్త్రములు, పూర్వపరిచితంబులు = మునుపు అభ్యసింపఁబడినవి. 315 నెగడన్ = అతిశయించ. 318 పేర్మిన్ = గౌరవముతో. 319 దేవతాజ్యేష్ఠశక్రాది = బ్రహ్మ యింద్రుఁడు మొదలైన, చెనఁటి = కుత్సితము. 321 బైజలు = అజ్ఞానములు. 322 బహిష్కృతులన్ =

బలశూన్యులై తారుదార వినాశంబునొంది రప్పుడు దేవతలు పరమధర్మపరాయణులును వేదమార్గవర్తులునై రాక్షసుల నశ్రమంబున సాధించి పూర్వప్రకారంబున యజ్ఞభాగంబు లుపయోగించుచు సుఖంబుండి రని చెప్పి మఱియును.

క. వేదములు విడిచి క్రతువులు, గాదని హోమాది పైతృకంబుల మేలుఙ్
లేదని నాస్తికవిధి సం, పాదించినవాఁడు నగ్నపాషండుఁ డగున్. 323

మ. సకలవిఖ్యాతంగల బ్రహ్మచారి గృహి వానప్రస్థ యత్యాశ్రమం
బులలో సేవియు నొల్ల కాగమచయంబు న్నింద గావించుచున్
బలుదుర్మార్గము లెల్ల నిక్కములుగా పాటించుచున్ విష్ణుభ
క్తుల నిందించినవాఁడు నగ్నుఁ డని యొందుం జెప్పు వేదార్థముల్. 324

శతధన్వుం డనురాజు పాషండసంభాషణదోషంబున శునకాదిజన్మంబులఁ బొందుట.

తే. అనఘ పాషండుఁ జూచినఁ బద్మమిత్రుఁ
జూడవలయును వానితోఁ గూడి మాట
లాడినను దుష్టజన్మంబులందుఁ బుట్టుఁ
జెలిమి చేసిన పాపంబు చెప్పరాదు. 325

వ. పాషండభాషణంబున నైనపాతకంబు తేటపడునట్టి కథఁ జెప్పెద వినుము. 326

క. శతధనుఁ డనియెడుధరణీ, పతి తొల్లి భుజప్రతాప బంధురయశుఁడై
క్షితిఁ బాలించుచు ధర్మ, స్థితిఁ గ్రతువులు భక్తితోడఁ జేయుచునుండున్. 327

తే. అమ్మహీపతికులకాంత యధికసాధ్వి, సర్వలక్షణసంపన్న సత్యశౌచ
వినయవిజ్ఞానరూపవివేకనిరత, శైభ్య యనునది పతిభక్తి సలుపుచుండె. 328

వ. అమ్మహీపతి కార్తికమాసంబున నొక్కనాఁడు యజ్ఞంబు చేసి ధర్మపత్నీసహితుండై భాగీరథియందు నవభృథస్నానంబు చేసి తత్తీరంబున బ్రాహ్మణోత్తములకు దక్షిణ లిచ్చుచున్న సమయంబున. 329

క. తనకు విలువిద్య మును చె, ప్పిన యాచార్యుని సఖుండు పీడావర్తుం
డను పాషండుం డొకరుఁడు, చను దెంచిన వానితోడ సంభాషించెన్. 330

తే. వానిఁ బొడగని యారాజవనిత దొలఁగి
పోయి హరిచింత సేయుచుఁ దోయజాప్తుఁ
జూచి దోషవిముక్తయై క్షోణివిభుని
రాక గోరుచు నున్నంత రాజవరుఁడు. 331

క. పాషండుని నతిగౌరవ, భాషణములఁ దన్పి వానిఁ బన్పి ముదముతో
యోషిత్సమేతుఁడై పరి, తోషంబున వచ్చి గరిమతో మహి యేలెన్. 332

తెలివైనవారిని, హాలుకొల్పినన్ = పురికొల్పఁగా, తారుదార = తమంతటదామే, ఉపయోగించుచున్ = అనుభవించుచు. 324 నలి = బాగు. 325 అబ్జమిత్రున్ = సూర్యుని, చెప్పరాదు = చెప్పశక్యముకాదు. 327 బంధురము = అధికము. 328 కులకాంత = భార్య. 329 అవభృథస్నానంబు = యజ్ఞమున దీక్షాంతమందు చేయునట్టి స్నానము. 332 యోషిత్సమేతుఁడు = భార్యతోఁ గూడుకొన్నవాఁడు, పరి

వ. అంతఁ గొంతకాలంబునకు నారాజు పంచత్వంబునొందె నయ్యిందువదనయు సతితోడన యగ్నిప్రవేశంబుచేసి జన్మాంతరంబున జాతిస్మరత్వంబు గలిగి సర్వవిజ్ఞానసంపన్నయై కాశీరాజునకుం గన్యయై జన్మించి పెరుగుచుండె నారాజును పాషండసంభాషణదోషంబున విదిశాపురంబునం గుక్కయై పుట్టిన. 333

తే. రాజబింబాస్య జాతిస్మరత్వమహిమ
వలనఁ దనజన్మమంతయుఁ దెలిసి ప్రాణ
నాథుఁ డెచ్చోట నేమియైనాఁడొ యనుచు
నాత్మఁ దలపోసి కుక్కపుట్టగుట దెలిసి. 334

ఆ. తండ్రి పెండ్లిసేయఁ దలఁచిన నొల్లక, పిన్నతల్లిఁ జూచు ప్రేమతోడ
నిందువదన విదిశ కేతెంచి శునకమై, యున్నప్రాణవిభుని నొనరఁ గాంచి. 335

ఆ. అధికదుఃఖనిరత యగుచు నేకాంతమై, నపుడు ప్రాణనాథు నల్లఁజేరి
పరమభక్తితోడఁ బ్రణమిల్లి యింతి యిట్లనియెఁ గరపయోరుహములు మొగిచి.

ఆ. నిన్నువంటిపుణ్యనిరతుఁడు పాషండ, భాషణమున నైనపాతకమున
నిట్టియధమజాతిఁ బుట్టఁగఁ బాలయ్యె, తప్పఁ ద్రోయరాదు దైవఘటన. 337

తే. నీవు జాతిస్మరత్వంబు నిశ్చయింప, లేక యజ్ఞానవృత్తి నీలీల నధమ
జాతి నున్నాఁడ వీపాటి చాలు నింక, నీశరీరంబు విడువంగదే మహాత్మా. 338

వ. అని పరమోపదేశంబుచేసిన యప్పుణ్యవతితోడిసంభాషణంబునంజేసి యాశునకంబు జాతిస్మరత్వంబున నిరాహారియై కతిపయదినంబులకు శరీరంబు విడిచి కోలాహలం బనుపర్వతంబున నక్కయై పుట్టిన యేడుగాలంబునకును. 339

ఆ. దివ్యదృష్టి నింతి దెలిసి యచ్చోటికి, నొక్కనాఁడు వచ్చి నక్కఁ జూచి
యల్లకుక్కతోడ నాడినవాక్యంబు, లెల్లనాడి మగుడ నేగుటయును. 340

క. ఆసగ్గారియుఁ బుణ్య, స్త్రీసంభాషణము దనకుఁ జెందినకతనం
జేసి వివేకజ్ఞానవి, కాసంబున నుల్లసిల్ల కాననభూమిన్. 341

క. ప్రాయోపవేశమునఁ దన, కాయంబు పరిత్యజించి గ్రక్కునఁ దోడే
లై యుదయించిన నచటికిఁ, బోయి యతివ తొంటియట్ల బోధించుటయున్.

వ. ఆవృకంబు పంచత్వంబు నొంది వెండియు వానరంబై పుట్టి యప్పుణ్యవతివచనంబువలన నప్పుట్టువు విడిచి కొక్కెరయై పుట్టి యారాజవదనహితోపదేశంబునంజేసి యాజన్మంబు విడిచి మయూరంబై పుట్టి వేఁటకారులచేతఁ బట్టువడి

తోషంబునన్=అధికసంతోషముతో. 333 పంచత్వంబు = చావు, కన్య=కూఁతురు. 340 దివ్యదృష్టిన్=జ్ఞానదృష్టిచేత. 341 సగ్గారి = సృగాలము=నక్క, కతనంజేసి = కారణముచేత. 342 ప్రాయోపవేశము=చచ్చుతలఁపుతో ఆహారముమాని శయనించుట, కాయంబు=దేహము. 343 వృకంబు=

కాశిరాజునివాసంబునకు వచ్చి కన్యాంతఃపురంబునం బ్రవర్తించుచున్న నక్కన్య
యొఱింగి యత్యంతగౌరవంబునం బెంచుచున్నంత 343

ఆ. జనకచక్రవర్తి జాహ్నవీతటమున, నశ్వమేధయజ్ఞ మాచరించి
ధర్మయుక్తి నవభృథస్నాన మాగంగ, యందుఁ జేయుచున్నయవసరమున. 344

క. ఆపుణ్యకాలమున ధర, ణీపాలకపుత్త్రి తాను నెమలియునుం దే
వాపగలోపలఁ గ్రుంకెను, బాపంబులు వాయ బహుశుభంబులు గలుగన్.

క. ఆలోన నెమలి కతిపయ, కాలమునకుఁ గాలవశతఁ గలిగి జనకభూ
పాలునికిఁ బుత్త్రుఁడై గుణ, శీలవివేకముల నుల్లసిల్లుచుఁ బుట్టెన్. 346

వ. పుట్టి సంప్రాప్తయౌవనుండై పెరుగుచున్నంత కాశిరాజు తనకన్నియకు స్వ
యంవరోత్సవంబు సేయ సమకట్టి సకలరాజలోకంబుల రప్పించి కూఁతునకుం
జూపిన యప్పరమపతివ్రత పూర్వజన్మంబునం దనప్రాణవల్లభుం డైన జనకునికు
మారుని వరియించి యనేకకాలంబు దాంపత్యసుఖంబు లనుభవించె. వైదే
హుండును జాతిస్మరత్వంబు గలిగి మహాధర్మశీలుండై తండ్రిపిమ్మట సముద్రము
ద్రితవసుంధరాచక్రంబు నిర్వక్రంబుగం బాలించి కృతార్థుండై యంతంబునం
గాంతాసమేతుండై విష్ణుసాయుజ్యంబునం బొందె అని పాషండసంభాషణ
దోషంబును నశ్వమేధంబున నవభృథస్నానవిశేషంబును బతివ్రతాగణ్యపుణ్యా
తిరేకంబునుం జెప్పి మఱియును. 347

మ. అనవేమక్షితిపాన్వయోత్తమ సముద్యద్వైభవోపేంద్ర కాం
చనభూమీధరధైర్యశాశ్వతయశస్సంపన్న దైతేయశా
సనపూజాపరతంత్ర నామితరిపుక్ష్మాపాలకోటీర శాం
తనవప్రాభవ సత్కవీంద్రకవితాతాత్పర్య శౌర్యోన్నతా. 348

క. గుజ్జరిదట్టవిభాళజ, గజ్జనసంస్తుత్యనిత్యకపటారివధూ
హృజ్జనితాప్రతితాపమ, రుజ్జప్రతిమానబలనిరూఢవివేకా. 349

తోఁడేలు. 345 దేవాపగ = దేవనది-గంగ. 346 కాలవశత=చావు. 347 సముద్రముద్రిత
వసుంధరాచక్రంబు = సముద్రముచే చుట్టఁబడిన భూమండలమును, నిర్వక్రంబుగన్ = విలోపమును
లేక, అతిరేకము=అతిశయము. 348 దైతేయశాసనపూజాపరతంత్ర=విష్ణుదేవుని అర్చించుటయందు
ఆసక్తమైన ప్రవర్తనముగలవాఁడా, నామితరిపుక్ష్మాపాలకోటీర=వంపఁబడిన శత్రురాజులయొక్క కిరీ
టములుగలవాఁడా, శాంతనవప్రాభవ=భీష్మునిశక్తివంటిశక్తిగలవాఁడా, సత్కవీంద్రకవితాతాత్పర్య=
సత్కవిశ్రేష్ఠులయొక్క కవిత్వమునందలి తత్పరత్వముగలవాఁడా, శౌర్యోన్నతా = శూరత్వముచేత
గొప్పవాఁడా. 349 గుజ్జరిదట్టవిభాళ - ఇది బిరుదుపేరు. జగజ్జనసంస్తుత్య = లోకులచేత స్తుతింపఁ
దగినవాఁడా, నిత్యకపటారివధూహృజ్జనితాప్రతితాప=శాశ్వతమైన కపట శత్రువుల భార్యలహృద
యములందు పుట్టింపఁబడిన సరిలేని సంతాపముగలవాఁడా, మరుజ్జప్రతిమానబల = వాయుపుత్త్రుఁ
డైన భీముని బలముతో సమానమైన బలముగలవాఁడా, నిరూఢవివేక = మిక్కిలి స్థిరపడిన తెలివి

రంజనీవృత్తము. కామధేనుశిబికల్పభూమిరుహాకంజబాంధవతనూజచిం
తామణిప్రతిమదానశోభిత నితంబినీజనమనోజ సం
గ్రామపార్థ బలగర్వితారిపురకాలకంధర మహాకవి
స్తోమసన్నుతవచోవికాస రణశూర బంధురపరాక్రమా. 350

గద్యము. ఇది శ్రీమదమరనార్యపుత్ర హారితసగోత్రపవిత్ర సుకవిజనవిధేయ వెన్నెల
కంటిసూరయనామధేయప్రణీతం బైనయాదిమహాపురాణం బగుబ్రహ్మాండంబు
నందలిపరాశరసంహిత యైనశ్రీవిష్ణుపురాణంబునందుఁ జతుర్దశమన్వంతరప్రకా
రంబును వేదవేదశాఖావర్ణనంబులును యాజ్ఞవల్క్యచరిత్రంబును సకలపురాణ
విద్యాకీర్తనంబును యమకింకరసంవాదంబును బ్రాహ్మణాదివర్ణధర్మంబులును
బ్రహ్మచర్యాది చతురాశ్రమక్రమంబులును ఆచారవర్తనంబులును పాషండో
పాఖ్యానంబును శతధన్వచరిత్రంబు నన్నది చతుర్థాశ్వాసము.

గలవాఁడా. 350 కంజబాంధవతనూజ=సూర్యునికొడుకైన కర్ణుని, ప్రతిమ=పోలిన, దానశోభిత=ఈవిచేత ప్రకాశించువాఁడా, నితంబినీజనమనోజ = స్త్రీలకు మన్మథుఁడా, సంగ్రామపార్థ = యుద్ధమునందు అర్జునుఁడా, బలగర్వితారిపురకాలకంధర = బలముచేత గర్వించిన శత్రువుల పట్టణములకు శివుఁడా, మహాకవిస్తోమసన్నుతవచోవికాస = గొప్పకవుల సమూహములచేత కొనియాడఁబడిన మాటలయొక్క వికాసముగలవాఁడా, రణశూర = యుద్ధమునందు శూరుఁడా, బంధురపరాక్రమా= మిక్కుటమైన పరాక్రమము కలవాఁడా.

శ్రీరస్తు.

శ్రీవిష్ణుపురాణము

పంచమాశ్వాసము.

శ్రీలక్ష్మీవల్లభకరు
ణాలంకృత భూమిమండలాఖండల శౌ
ర్యాలక్షితరిపుహృదయక
రాళీకృతసుప్రతాప రాఘవభూపా. 1

వ. సకలపురాణవిద్యాధురంధరుం డైనపరాశరుండు మైత్రేయున కిట్లనియె నిట్లు నావలన సమస్తంబును సవిస్తరంబుగా వింటి వింక వినవలయునవి యెట్టివి యని యడిగిన నతం డిట్లనియె. 2

తే. కీర్తిపెంపున దేవతామూర్తులైన, సూర్యసోమవంశంబుల క్షోణిపతుల
చరితములు వేఱువేఱ విస్తారఫణితి, వినఁగఁ గోరెడుఁ జిత్తంబు విప్రముఖ్య. 3

సూర్యచంద్రవంశపురాజులచరిత్రములు.

వ అని రాజవంశకథాశ్రవణకుతూహలపరుండై యడిగినమైత్రేయునకుఁ బరాశరుం డిట్లనియె. 4

ఉ. భానుసుధాకరాన్వయవిభాసితులై జగదేకవీరులై
యీనిఖిలంబునన్ వినుతి కెక్కినరాజులఁ జెప్ప నొప్పు వం
శానుచరిత్రముల్ వినిన యట్టివివేకికిఁ గల్గుఁ బుణ్యముల్
వానికి నెన్నఁడేనియును వంశవినాశము లేదు ధాత్రిలోన్. 5

వ. కావున ననేకవీరకుమారభూపాలాలంకృతం బైన మానవవంశంబులు ప్రతిదినంబు విన ననేకపాపపంకప్రక్షాళనం బగునని యిట్లని చెప్పందొడంగె. 6

---

1 శ్రీలక్ష్మీవల్లభ కరుణాలంకృత = శ్రీవిష్ణుదేవునియొక్క కృపచేత అలంకరింపఁబడినవాఁడా, శ్రీహరికరుణను బొందినవాఁడా, భూమిమండలాఖండల = భూమండలమునకు దేవేంద్రుఁడా - మహారాజా, శౌర్యాలక్షితరిపుహృదయకరాళీకృతసుప్రతాప = శూరత్వముచేత చక్కఁగా గుఱుతిడఁబడి శత్రువుల హృదయములందు భయంకరముగా (తోఁపింప) చేయఁబడిన మేలైన ప్రతాపము గలవాఁడా. 5 భానుసుధాకరాన్వయ విభాసితులు= సూర్య చంద్ర వంశములయందు ప్రకాశించువారు. 6 పాపపంకప్రక్షాళనంబు = పాపములనెడు బురదను చక్కఁగా కడుగుట.

మ. జగదారాధ్యుఁడు విష్ణుమూర్తిధరుఁడున్ సర్వాగమాధీశుఁడున్
భగవంతుండును యోగివంద్యుఁడుఁ బరబ్రహ్మస్వరూపంబునై
తగ జన్మించె హిరణ్యగర్భుఁడు జగద్రక్షాగరిష్ఠాత్మకుం
డగునారాయణునాభిపద్మమున సృష్ట్యర్థంబుగా నర్థితోన్. 7

ఆ. అబ్జభవునిదక్షిణాంగుష్ఠమున దక్షుఁ, డవతరించె నతని కదితి పుట్టె
నాసతీలలామయందుఁ గశ్యపునకు, దివసకరుఁడు పుట్టి తేజరిల్లె. 8

ఆ. కమలహితుఁడు విశ్వకర్మతనూభవ, యైనసంజ్ఞయందు నాత్మసుతుని
జనన మొందఁజేసె సాంప్రతం బేడవ, మనువు నఖిలలోకమాన్యయశుని. 9

వ. ఆవైవస్వతమనువున కిక్ష్వాకు నృగ ధృష్ట శర్యాతి నరిష్యంత నభగ దిష్ట
కరూశ పృషధ్రు లను కుమారులు తొమ్మండ్రు పుట్టి నానాద్వీపమండితం బైన
మహీమండలంబునకు రాజులైరి మఱియును. 10

క. ఆవైవస్వతుఁ డమ్మై, త్రావరుణులఁ గూర్చి కడుముదంబున భాగ్య
శ్రీవెలసిన సంతతికై, కావించె నతండు పుత్రకామేష్టి తగన్. 11

తే. అందు నపహూతమై హోతృకాపచార, దోషవశమునఁ జేసి పుత్త్రుండు జనన
మొందనేరక కన్యక యుదయమయ్యె, నవ్యసౌందర్యవతి యిళానామమునను.

వ. పదంపడి యక్కన్య మిత్రావరుణప్రసాదంబునం జేసి సుద్యుమ్నుం డను కుమా
రుండై పెరుగుచుండి యౌవనమదంబున నెవ్వరిం గైకొనక యన్యపురుషులకు
దురవగాహం బైనగౌరీవనంబున విహరించుచుండ నలిగి యీశ్వరుండు తొల్లిం
టియట్ల స్త్రీరూపం బగునట్లుగా శాపం బిచ్చిన నయ్యింతి సోమసూనుం డైన
బుధునియాశ్రమంబునఁ బరిభ్రమించుచుండె నంత. 13

సీ. మగువ కెమ్మోవికమ్మని తేనె లానంగఁ గలుగుట రసనంబు గలఫలంబు
నలినాస్యయాలింగనశ్రీలఁ దేలంగఁ గలుగుట దేహంబు గలఫలంబు
భామినీమణిమంజుభాష లాకర్ణింపఁ గలుగుట కర్ణముల్ గలఫలంబు
వనజాక్షిరూపలావణ్యసంపదఁ జూడఁ గలుగుట కన్నులు గలఫలంబు
తే. ముదితతనుసౌరభంబులు మూరుకొనెడి, ఘనతగల్గుట నాసిక గలఫలంబు
నాకు ననుచును రోహిణీనందనుండు, సొంపుతోడ నిలాకన్యఁ జూచి చొక్కె.

---

7 ఆరాధ్యుఁడు=ఆరాధింపఁదగినవాఁడు, హిరణ్యగర్భుఁడు=బ్రహ్మ, జగద్రక్షాగరిష్ఠాత్మకుండు=లోకమును రక్షించుటయందు మిక్కిలి గురుత్వమునొందిన మనసుగలవాఁడు, సృష్ట్యర్థంబుగాన్=సృష్టికొఱకు.
8 దివసకరుఁడు=సూర్యుఁడు. 9 కమలహితుఁడు=సూర్యుఁడు, సాంప్రతంబు=ప్రకృతము-ఇప్పటిది.
10 మండితము = అలంకరింపఁబడినది. 12 అందు = ఆయిష్టియందు, అపహూతమై = (కొడుకు పుట్టవలెనని మనుపత్ని కోరుటచేత) వ్యత్యస్తముగా హోమము చేయఁబడినదై, హోతృక = హోతృసంబంధమైన, ఈయర్థమందు, శ్లో. "తత్ర శ్రద్ధామనోః పత్నీ హోతారం సముయాచత, దుహిత్రర్థముపాగమ్య ప్రణిపత్య పయోవ్రతా, తేన హోత్రపచారేణ కన్యేళానామ సాభవత్" అని శ్రీశుక

ఉ. ఆనలినాయతాక్షి తనయౌవనసంపద లెల్ల రోహిణీ
సూనున కీకయుండినఁ బ్రసూనశిలీముఖుచేత నోర్వఁగా
లేనని యక్కుమారశుభలీలలు నాతనిరూపవైభవా
నూనవిలాసభాసురతయుఁ బ్రియమారఁగఁ జూచె నర్థితోన్. 15

వ. ఇట్లన్యోన్యసమాగమంబున నయ్యిద్దఱుం బెద్దకాలంబు దాంపత్యసుఖంబుల
ననుభవించుచుండ నమ్మిథునంబునకుఁ బురూరవుండు జన్మించె నంత. 16

ఆ. అప్పు డమితతేజులైనమహాముని, వరులు భక్తితోడ వైష్ణవాఖ్య
మైనక్రతువు చేసి యిచ్చెంతి సుద్యుమ్నుఁ, గా నొనర్చి రధికగౌరవమున. 17

క. మును సుద్యుమ్నుఁడు సతియై, జనియించుటఁజేసి రాజ్యసంప్రాప్తము లే
కునికి రయితెంగి వసిష్ఠుఁడు, మనువు నొడంబఱిచి యాకుమారవరునకున్. 18

వ. సకలభోగాధిష్ఠానం బైన ప్రతిష్ఠానపురంబునందుఁ బట్టంబు గట్టించిన నతండు
రాజ్యసుఖంబు లనుభవించుచు నుత్కళ గయ వినుతు లనుమువ్వురుకుమా
రులం బడసి మహాధర్మశీలుండై యనేకయజ్ఞంబులు చేసి నిజపదంబునఁ బురూ
రవుఁ బట్టంబు గట్టి తపంబునకుం జనియె. 19

తే. మనుతనూభవు లైనతొమ్మండ్రునృపుల, యందు పృషధుండు దా గురుహత్య చేసి
యది నిమిత్తము శూద్రుఁ డయ్యెను దదన్వ, యంబువారును శూద్రులై రతని
యట్ల. 20

క. క్షితిపతి యైనకరూశుఁడు, సుతులం గారూశు లనఁగ సూనృతరతులన్
ధృతిబలపరాక్రమశ్రీ, యుతులం బెక్కండ్రఁ గాంచె నున్నతమతులన్. 21

క. మనుపుత్త్రుఁ డైనదిష్టుఁడు, గనియెను నాభాగుఁ డనఁగ గాదిలిసుతునిన్
విను మతనికి వైశ్యత్వం, బనుగుణమయ్యెను ధరిత్రి యంతయు నేలన్. 22

వ. ఇట్టినాభాగునకు బలంధనుండును బలంధనునకు వత్సప్రీతియును వత్సప్రీతికి
నుదారకీర్తియును ఉదారకీర్తికిఁ బ్రాంశుప్రజాపతియును వానికి ఖనిత్రుండును
వానికి క్షుపుండును క్షుపునకు నతిబలపరాక్రమనిధి యైన వింశుండును వానికి
ఖనేత్రుండును అతనికి నతివిభూతియును అతివిభూతికి నధికబలపరాక్రముం
డైనకరంధముండును వానికి నవేక్షియును అవేక్షికి మరుత్తుం డనుచక్రవర్తియుం
బుట్టిరి. 23

మ. మనువంశోత్తముఁ డమ్మరుత్తుఁడు జగన్మాన్యుండు భూలోకమె

మహర్షి చేత శ్రీభాగవతంబునఁ జెప్పఁబడియున్నది 13 సోమసూనుండు=చంద్రునికొడుకు. 15 ప్రసూన శిలీముఖుచేతన్ = మన్మథుని చేత. 19 అధిష్ఠానము = ఉనికిపట్టు. 20 తదన్వయంబు వారు = వానివంశస్థులు. 21 సూనృతరతులన్ = నిజము చెప్పుటయందు ఆసక్తులైనవారిని, ధృతి బలపరాక్రమ శ్రీయుతులన్ = ధైర్యముతోను బలముతోను పరాక్రమముతోను సంపదతోను కూడుకొన్నవారిని. 22 గాదిలి=ప్రియమైన. 24 జగన్మాన్యుండు = లోకమునందు పూజ్యుఁడు,

ల్లను దుర్వారబలప్రతాపవిభవోల్లాసంబు శోభిల్లఁగా
ననురాగంబున నేలె నవ్విభుఁడు దా నాదేవతాసార్వభౌ
మునికంటెన్ బలవంతుఁడై రిపుకులంబుల్ గూల్చె నుగ్రాజులన్. 24

సీ. క్రతుశాలమొదలుగాఁ గలసాధనము లెల్లఁ గాంచనమయములుగా నొనర్చెఁ
బ్రత్యక్షమున సోమపానంబు గావింప దేవతావల్లభుఁ దెచ్చి తనిపె
గౌరవంబున మరుద్గణముల రావించి పరివారముగఁ జేసి పనులు గొనియె
సకలనిర్జరులను సభఁ గూర్చి యందఱ నర్ఘ్యవిధంబుల నాదరించె
తే. దక్షిణలుగా మహీదేవతలకు పసిఁడి, త్రవ్వి తండంబులుగఁ జేసి తనియ నిచ్చి
యశ్వమేధంబు గావించె నమ్మరుత్తుఁ, డఖిలలోకంబులును దన్ను నభినుతింప. 25

వ. అట్టిమరుత్తునకు నరిష్యంతుండును నరిష్యంతునకు దముండును వానికి రాజవర్ధనుండును అతనికి సుధృతియును సుధృతికి నరుండును నరునకుఁ గేరళుండును బుట్టి రట్టికేరళునిపేరం గేరళదేశం బయ్యె నాకేరళునకు బంధుమంతుండును వానికి వేగవంతుండును వానికి బుధుండును బుధునకుఁ దృణబిందుండును బుట్టిరి. 26

తే. అట్టితృణబిందునకుఁ గన్యయై జనించె
నిలబిలానామమున నొక్కయిందువదన
యామృగాక్షి యలంబస యనఁగ నొక్క
యప్సరసఁ గాంచెఁ గూఁతుఁగా నర్థితోను. 27

ఉ. ప్రీతి వహించి దానిఁ దృణబిందుఁడు పెండిలియాడి లోకవి
ఖ్యాతచరిత్రుఁడై మెఱసినట్టివిశాలునిఁ గాంచెఁ బుత్రుఁగా
నాతనిపేర నీధరణియందు వెలింగె విశాలనాఁ బురం
బాతతరాజ్యవైభవసమంచితలక్ష్మికి జన్మభూమియై. 28

సీ. ఆవిశాలునిపుత్రుఁడై హేమచంద్రుండు జనియించె నతనికిఁ జంద్రుఁ డనఁగ
దనయుఁడుపొడమెనాతనికిధూమ్రాశ్వుండుజనియించెనతఁడుసృంజయునిగాంచె
నాసృంజయునిపుత్రుఁడై సహదేవుండు పుట్టె గుణాశ్వుఁ డాభూమిపతికి
సుతుఁడయ్యె నతనికి సోమదత్తుఁడు పుట్టె నారాజచంద్రుండు నవని యేలె
తే. నర్థితోడ దశాశ్వమేధాధ్వరములు, చేసి కాంచనరత్నవిలాసినీతు
రంగమోత్తుంగగోధేనురాజినెల్ల, దక్షిణల భూమిసురులకుఁ దనియ నిచ్చి. 29

క. ఆజననాయకునకు సుతుఁ, డై జనమేజయుఁడు పుట్టె నతులితబలతే
జోజయశాలి యతనికిని, రాజన్యుఁడు సుమతి పుట్టె రాజితయశుఁడై. 30

దుర్వార = అణఁపరాని, రిపుకులంబుల్ = శత్రుసమూహమును, ఉగ్రాజులన్ = భయంకరమైన యుద్ధములయందు. 25 తనిపెన్ = తృప్తినొందించెను, మరుద్గణములన్ = దేవతాసమూహము

తే. ఆయురైశ్వర్యసంపన్ను లతులధార్మి, కులు మహాత్ములు వీర్యవంతులు ననంగ
మహి వెలింగిరి తృణబిందుమహిమవలన, సకలవైశాలికావనీశ్వరచయంబు. 31
వ. ఇది దిష్టవంశప్రకారం బనిచెప్పి మఱియును. 32
క. మనుసుతుఁ డగుసంయాతికి, జనియించెను గన్య యనఁగఁ జంద్రానన య
వ్వనితారత్నముఁ జ్యవనుం, డనుమునిభార్గవుఁడు పెండ్లియాడెఁ బ్రీతిన్. 33
వ. మఱియు నాసంయాతికిఁ బరమధార్మికుం డైన యానర్తుండు పుట్టె వానికి రేవ
తుండు పుట్టె నతండు కుశస్థలి యనుపురంబున రాజ్యంబుచేసి నూర్వురుకుమా
రులం బడసె నందు భ్రాతృశతజ్యేష్ఠుం డైనకకుద్మి యనువానికి రేవతి యను
కన్యారత్నంబు పుట్టె. 34

రేవతీబలరాములవివాహప్రకారము.

చ. అభినవచారుయౌవనవిహారసముంచితవైభవంబులం
ద్రిభువనలక్ష్మికిన్ వెనుక తీయనికన్నియఁ జూచి తండ్రి యీ
యిభగమనన్ వరింపఁ బతి నెవ్వనిఁ గట్టడ సేసెనొక్కొ ప
ద్మభవుఁడు నాకు నిట్టియనుమానము మాను నతండు చెప్పినన్. 35
వ. అని విచారించి రేవతీసమేతుండై యారాజు బ్రహ్మలోకంబునకుం బోయి నప్పు
డప్పితామహుండు హాహాహూహూ లనుగంధర్వులచేత దివ్యగాంధర్వంబు
వినుచుండుటం జేసి తనకు నవసరంబులేక ముహూర్తమాత్రంబు తానును దదీ
యసంగీతవిద్యావిలాసంబులకుం జొక్కి మసలె నక్కాలంబున ననేకమహాయు
గంబులు చనియె గీతావసానంబున సుముఖుం డైనచతుర్ముఖునకుం బ్రణమిల్లి
కరంబులు మొగిచి యిట్లనియె. 36
క. దేవా యిది నాకన్నియ, రేవతి యీకమలముఖి వరింపఁదగినధా
త్రీవరకుమారు నెవ్వనిఁ, గావించితి వానతిచ్చి కరుణించఁగదే. 37
క. అనినఁ బితామహుఁ డిట్లను, జననాయక నీకులాభిజాత్యములకుఁ దా
ననుకూలుఁ డైననృపనం, దనునకు నెవ్వనికి నొసఁగఁ దలఁచితి కూఁతున్. 38
చ. అనినఁ గకుద్మి పద్మజునియంఘ్రులకుం బ్రణమిల్లి తొల్లి రా
జ్యనిరతి నుండుకాలమున సన్నుతికెక్కినరాజకోటిలోఁ

లను, త్రవ్వితండములుగన్ = అపరిమితములుగా. 31 వైశాలికావనీశ్వరచయంబు = విశాలుని వంశస్థులైన రాజులయొక్క సమూహము. 34 భ్రాతృశతజ్యేష్ఠుండు = నూఱుగురు సహోదరులందును పెద్దవాఁడు. 35 అభినవ=క్రొత్తదైన-అపూర్వమైన, ఇభగమనన్=ఏనుఁగువలె గంభీరమైన నడకగలదానిని, కట్టడచేసెనొక్కొ = నిర్ణయించెనో. 36 గాంధర్వంబు = గానము-పాట, అవసరంబు=సమయము, మసలెన్ = ఆలస్యముచేసెను, గీతావసానంబునన్=పాటముగిసినతోడనే. 37 కన్నియ = కూఁతురు. 38 నీకులాభిజాత్యములకున్ = నీయొక్క జాతికిని ఉత్తమవంశమునందలి పుట్టుకకును. 39 అంఘ్రులకున్ = పాదములకు, పేర్కొని = పేరుగ్రుచ్చిచెప్పి.

గొనకొని వేలువేల నొకకొందఱచేఁ జెరొక్కని పేరిలోన నె
వ్వనికి మదీయపుత్త్రిని వివాహముసేయుదు నానతీఁగదే. 39

వ. అనినం దరహాసితవదనుండై పితామహుం డిట్లనియె. 40

ఆ. వసుమతీశ నీవు వచ్చి యిచ్చోట గాం
ధర్వవిద్యయందుఁ దగిలి వినుచు
నునికిఁజేసి యొకముహూర్తంబు చెల్లిన
కాలమునను బహుయుగములు చనియె. 41

క. మహిలో నిరువదియొనిమిది, మహాయుగము లరిగె నిపుడు మనుకాలంబై
సహజము లైనయుగంబుల, మహిమలు నీ కెఱుఁగరాదు మహాలోకమునన్. 42

ఉ. నీ విపు డర్థిఁ జెప్పినమహీశులు నాఁడె ధరిత్రి యేలి కా
లావధి నొంది పోయిరి తదన్వయసంభవులందుఁ బుత్త్రపౌ
త్త్రావలు లెందఱేనియు లయంబునఁ బొంది రనేకభంగులం
గావునఁ జేరువం గలియుగం బగుచున్నది రాజనందనా. 43

తే. ధాత్రిలోపల నీపుత్త్రమిత్త్రసహజ
బలకళత్త్ర సచివ భృత్య బంధుకోశ
ములు మొదలుగాఁగఁ గాలంబువలన బహుప
రంపరలు చెల్లె నిప్పుడు రాజముఖ్య. 44

క. నీవింక ధరణికిం జని, యీవనితం దగినవరున కిమ్మనిన ధరి
త్త్రీవల్లభుఁ డాశ్చర్యర, సావేశుం డగుచు మ్రొక్కి యబ్జజుఁ బల్కెన్. 45

క. జగదేకనాథ యిప్పుడు, జగతీతల మేలురాజచంద్రులలోనన్
మగువకు ననుకూలుం డగు, మగని విచారించి చెప్పి మన్నించఁగదే. 46

చ. అనవుడు సర్వలోకగురుఁ డైనపితామహుఁ డాదరంబునన్
వినమితమస్తకుండును వివేకపరిస్ఫుటమానసుండునై
యొనరఁగ గొంతసేపు దలపోసి మహాత్ము నెఱింగి సంతసం
బునఁ గరపద్మముల్ మొగిచి ముత్పులకల్ జనియింప నిట్లనున్. 47

క. జగతీశ నీతనూజకుఁ, దగినవరుం డున్నవాఁడు ధరణీస్థలిలో
జగదేకరక్షణక్రముఁ, డగువిష్ణుం డమ్మహాత్ముఁ డై జనియించెన్. 48

---

43 కాలావధిన్ = కాలముయొక్క మేరను-జీవితకాలపు పరిమితిని, లయంబునఁ బొందిరి=చచ్చిరి. 44 పుత్త్రమిత్త్రసహజబలకళత్త్ర సచివభృత్యబంధుకోశములు = కొడుకులు చెలికాండ్రు తోడఁబుట్టువులు దండుభార్యలు మంత్రులు సేవకులు చుట్టములు ధనమంచుకొట్టుల్. 45 అబ్జజున్ = బ్రహ్మతో. 47 వినమితమస్తకుండు = మిక్కిలివంపఁబడిన తలగలవాఁడు, వివేకపరిస్ఫుటమానసుండు = యుక్తాయుక్త విచారముచేత ప్రకాశించునట్టి మనసుగలవాఁడు, తలపోసి = ఆలోచించి, కరపద్మముల్ మొగిచి = ఆమహాత్మునిఁగూర్చి కరకమలములను ముకుళించి, ముత్పులకలు = సంతోషాతిశయమువలని రోమాంచములు. 48 జగదేకరక్షణక్రముఁడు=లోకమునకుముఖ్యమైన రక్షించునట్టిమర్యాదగలవాఁడు.

వ. ఆతనిమహాత్త్వంబు వినుము. 49
చ. మురహరుఁ డైన కేశవుతమోగుణ మెల్ల ననంతమూర్తియై
ధరణిభరంబు సర్వమును దాల్చు జగత్ప్రళయంబు సేయు న
ప్పురుషుఁడు చిత్రరూపమునఁ బొంది వెలుంగు నతండు నేఁడు ద్వా
పరమున భూమిభార ముడుపన్ జనియించినవాఁడు రాముఁడై. 50
సీ. మనుజేశ యతఁ డాదిమధ్యాంతశూన్యుండు నిరపాయచిత్తుండు నిర్వికల్పుఁ
డాదిదేవుఁ డనంతుఁ డవ్యయాత్ముఁడు కళాకాష్ఠానిమేషాదికాలరూపి
సర్వంకషుఁడు రజస్సత్త్వతామసగుణోద్రిక్తుండు నుద్భవస్థితివినాశ
కారణభూతుఁ డాకాశతత్త్వోపసత్సంపన్నుఁ డపహృతజన్మమరణుఁ
తే. డతులకల్యాణమూర్తి వేదాంతవేద్యుఁ
డతులయోగీంద్రహృదయవిహారశీలుఁ
డప్రమేయుం డవాఙ్మయుఁ డాహితాగ్ని
యదుకులంబున జన్మించి యవని మించె. 51
క. బలభద్రమూర్తి యగునా, బలభద్రుఁడు నీలవస్త్రపరిధానుఁడు లాం
గలముసలపాణి యాదవ, కులరత్నము నీతనూజకుం దగు ననఘా. 52
ఆ. విష్ణుదేవుఁ డతఁడు విష్ణుమాయాశక్తి, యీలతాంగి వీర లిరువురకును
దగు నరేంద్రచంద్ర దాంపత్యవైభవం, బట్లు సేయు సంశయంబు మాని. 53
వ. మున్ను నీచేతం బరిపాలింపంబడినయమరావతికంటె రమ్యంబయినకుశస్థలీపురం
బిప్పుడు యుగాంతరంబుల ద్వారావతి యనంగ యాదవరాజధానియై యున్న
యది యందు యదువృష్ణిభోజాంధకలోకంబు గొలువ వినోదించుచున్న కామ
పాలునకు నీకన్నియ వివాహంబు సేయుమీ మ్మని యామంత్రణమ్ము సేసినం
బ్రణమిల్లి వీడ్కొని రేవతీసమేతుండై భూమండలంబునకు వచ్చి. 54
క. హ్రస్వుల నిస్తేజుల దుఃఖస్వాంతుల విష్ణుభక్తిగర్హితమతులన్
స్వస్వానురూపసన్మార్గస్వల్పులఁ గాంచె నవనికాంతుఁడు నరులన్. 55
వ. ఇట్లు కనుంగొనుచుఁ జని ద్వారకాపురంబు సొచ్చి. 56
క. అతులోదీర్ణస్ఫటిక, క్షితిభృత్సమగాత్రుఁ డైనసీరధరు సము

---

51 ఆదిమధ్యాంతశూన్యుండు = జన్మస్థితి నాశములు లేనివాఁడు, నిరపాయచిత్తుండు = కీడులేని మనసుగలవాఁడు, నిర్వికల్పుఁడు = పొరపాటులేనివాఁడు, అవ్యయాత్ముఁడు = నాశరహిత స్వరూపుఁడు, సర్వంకషుఁడు = ఎల్లయెడల నిండియుండువాఁడు, ఉద్రిక్తుండు = మిక్కిలి అతిశయించినవాఁడు, అప్రమేయుండు = ఇట్టివాఁడని తెలియరానివాఁడు, అవాఙ్మయుఁడు = వాకునకు అందనివాఁడు, ఆహితాగ్ని = యజ్ఞముచేసినవాఁడు. 52 బలభద్రమూర్తి = బలముచేత పదిలుఁడైనవాఁడు - అతిబలవంతుఁడు, పరిధానుఁడు = కట్టుబట్టగాఁ గలవాఁడు. 54 ఆమంత్రణమ్ముసేసినన్ = సెలవియ్యఁగా. 55 హ్రస్వులన్ = పొట్టివాండ్రను, నిస్తేజులన్ = తేజస్సు లేనివారిని, గర్హిత = నిందింపఁబడిన, స్వస్వానురూప = తమతమకుఁ దగిన. 57 అతులోదీర్ణస్ఫటికక్షితి

స్నుత తేజోనిధిఁ గన్గొని, యతనికిఁ బ్రార్థించి యిచ్చె నాత్మతనూజన్. 57

ఉ. ఇచ్చి కృతార్థుఁ డైనమనుజేంద్రుఁడు తక్కినవారు చూడఁగా
నచ్ఛపలాయతాక్షిఁ బొడవైనశరీరము లాంగలంబునం
గ్రుచ్చి హలాయుధుండు కడుఁగొంచెముచేసి వివాహమై కడుక్
మచ్చికతో వహించె గరిమంబున నైహికభోగసంపదల్. 58

వ. ఇట్లు బలభద్రునకు రేవతిం బాణిగ్రహణంబు సేయించి కకుద్మి హిమవంతంబు నకుం దపంబు సేయం జనియె. 59

ఉ. రైవతుఁ డాదికాలమున రాజ్యముసేయక బ్రహ్మపాలికిం
బోవుట చూచి రాక్షసులు పుణ్యజనాఖ్యులు పూర్వవైరసుల్
భావములందుఁ గ్రందుకొన బల్విడి నాతనిదేశమెల్ల ని
చ్ఛావిధిఁ జూఱగైకొని కుశస్థలియంతయుఁ బాడుచేసినన్. 60

వ. కకుద్మిసహోదరులు నూర్వురుఁ బుణ్యజనభయార్తులై నానాదేశంబులనుండి రా రాజవంశంబుల ననేకులు పుట్టిరి. 61

క. భూభుజుఁ డగునభగునకును, నాభాగుఁడు పుట్టె నతఁడు నానాధర్మ
స్వాభావికుఁడై యేలెను, భూభాగంబెల్లఁ గీర్తి భువనము నిండన్. 62

శా. ఆనాభాగున కంబరీషుఁ డుదయంబయ్యెక్ విరూపాఖ్యుఁ డా
భూనాథోత్తముపుత్రుఁడై బహుమఖంబుల్ చేసె నారాజు తే
జోనీరేరుహమిత్రుఁ గాంచెఁ బృషదశ్వేక్ వాఁడు ధర్మక్రియా
నూనుం గాంచె రథీరథుం డనఁగ నత్యుగ్రప్రతాపోన్నతున్. 63

తే. ఆరథీరథువంశజు లైననృపతు, లాంగిరసనామములతోడ నవని యేలి
వంశవర్ధనులై తపోవైభవమున, నుల్లసిల్లుచు నేడును నున్నవారు. 64

క. వైవస్వతుండు తుమ్మిన, నావిభుముకుఁ గ్రోళ్లఁ బుట్టె నతులైశ్వర్య
శ్రీవిభుఁడు సాధుజనసే, వావిధుఁ డిక్ష్వాకుఁ డర్కవంశవిభుండై. 65

వ. ఆయిక్ష్వాకునకు నూర్వురుకుమారులు జన్మించి రందు గుక్షియు వికుక్షియు దుండుండు ననుమువ్వురను నిజరాజ్యపదంబున నియోగించి. 66

ఆ. తండ్రికంటె నధికధార్మికుఁడై మహీ, చక్రమెల్ల నతిపరాక్రమమున
నేలె మనుతనూజుఁ డిక్ష్వాకుఁ డయ్యయోధ్యాపురంబు రాజధానిగాను 67

వ. అమ్మహీపతి యొక్కనాఁ డష్టకాశ్రాద్ధంబు సేయువాఁడై మృగమాంసంబు దెమ్మని వికుక్షిం బనిచిన నతం డనన్యశరణ్యం బైనయరణ్యంబునకుం జని. 68

ఘృత్సమగాత్రుఁడు = సరిలేని వెలుఁగునట్టి స్ఫటికపుకొండతో సమానమైన దేహముగలవాఁడు, సీరధరుక్ = నాఁగేలుధరించినవానిని-బలరాముని. 58 మచ్చికతోక్=ప్రేమతో. 60 ఇచ్ఛావిధిక్= ఇచ్చవచ్చినట్లు, చూఱగైకొని=కొల్లపెట్టుకొని. 62 భువనము=లోకము. 63 ధర్మక్రియానూనుక్= పుణ్యకర్మములచేత తక్కువకానివానిని - ఎల్లపుణ్యకర్మములు నడపువానిని. 65 ముకుఁగ్రోళ్లక్=

క. బలువేఁటవెంట నడవిం, గలమృగములనెల్లఁ జంపి కడునాఁకటిచే
నిలువంగలేక యొకశశ, పలలము కఱకుట్లుచేసి భక్షించి యొగిన్. 69

క. ఆచిక్కినమాంసంబు య, థోచితముగఁ దెచ్చి తండ్రి కొసఁగిన మనువం
శాచార్యుఁ డగువసిష్ఠుఁడు, చూచి వివేకించి యది యశుద్ధం బగుటన్. 70

వ. ఇక్ష్వాకు నవలోకించి యిట్లనియె 71

మ. జననాథోత్తమ నేఁడు నీసుతుఁడు దా శ్రాద్ధార్థమై సంతరిం
చినమాంసంబులు మీఁదుబుచ్చి శశమున్ ఛేదించి భక్షించి త
క్కినయుచ్ఛిష్టము దెచ్చినాఁ డకట యెంగిళ్లగతిం బైతృకం
బునకుం బెట్టఁగ యోగ్యమౌనె యనినన్ భూపాలకుం డుగ్రుఁడై. 72

తే. ఆకుమారుని గోపించి యవ్వ డడవి
కరిగి మృగమాంసములు దెచ్చి యర్హమైన
యష్టకాశ్రాద్ధకర్మంబు లాచరించె
నవ్వసిష్ఠాదిమౌనీంద్రు లలరుచుండ. 73

వ. ఇవ్విధంబున నిక్ష్వాకుండు పుణ్యశ్లోకుండై యుండె వికుక్షియు శశభక్షకుం
డగుటం జేసి శశాదుం డనంబరఁగె నట్టిశశాదుండు తండ్రిపిమ్మట నఖిలభూమం
డలంబు ధర్మమార్గంబునం బరిపాలించి 74

ఉ. నెట్టన నశ్వమేధములు నెమ్మి ననేకముచేసి వైరులం
గిట్టి వధించి లోకములఁ గీర్తి దళంబుగ నించె మించఁగా
నట్టిశశాదుఁ డాత్మసుతుఁ డైనపురంజయు భూమి యేలఁగాఁ
బట్టము గట్టి కానకుఁ దపం బొనరింపఁగఁబోయెఁ బెంపుతోన్. 75

క. రంజితభువనత్రయుఁడు పు,రంజయుఁ డిక్ష్వాకుఁబోలి రమణీయయశో
మంజులుఁడై భూజనులకు, సంజీవినిఁబోలె నేలె జగతి మునీంద్రా. 76

క. ఆకాలంబున రాక్షస, నాకౌకసులకు మహారణంబైన సురా
నీకంబుల సురకోటికిఁ, గాక వెఱచిపఱచి రధికకంపితమతులై. 77

వ. ఇవ్విధంబునం బురందరప్రముఖనిఖిలదేవతలు వైకుంఠంబునకుం జని. 78

ముక్కురంధ్రములందు. 69 శశపలలము = కుందేటిమాంసము, కఱకుట్లు = కఱ్ఱచే గ్రుచ్చి కాల్పఁబడిన మాంసఖండములు. 70 వివేకించి = తెలిసికొని. 72 సంతరించిన = సంపాదించిన, ఉగ్రుఁడు = కోపముగలవాఁడు. 73 అలరు = సంతోషించు. 75 నెమ్మి = నెమ్మదిగా, దళంబుగన్ = దట్టముగా, పెంపుతోన్ = గౌరవముతో. 76 రంజితభువనత్రయుఁడు = అనురాగము నొందింపఁబడిన మూఁడులోకములుగలవాఁడు, మంజులుఁడు = మనోజ్ఞుఁడు, జగతిన్ = భూమిని. 77 నాకౌకసులకున్ = దేవతలకు, మహారణము = గొప్పయుద్ధము, సురానీకంబులు = దేవతాసమూహములు, కాక = సరిపోలఁజాలక, కంపితమతులై = చలించినమనసులుగలవారై,

సీ. సనకసనందాదిసంయమీశ్వరులకు సంతతానందంబు సలుపువాని
లీలావినోదకేళీవిలాసంబుగా భువనంబులన్నియుఁ బ్రోచువానిఁ
గలశపాథోరాశికన్యకారత్నంబు నొద్దికతోఁ గూడియున్నవాని
శతకోటిభాస్కరసందీప్తతేజుఁడై దుర్నిరీక్ష్యస్థితిఁ దోఁచువాని
తే. శంఖచక్రగదాశార్ఙ్గసాధనములు, నలుగడలఁ జేరి భజియింప నలరువానిఁ
బుండరీకాక్షు నతులభూభువనరక్షు, విష్ణుదేవునిఁ బొడగాంచి విబుధవరులు.

వ. దండవన్నమస్కారంబులుచేసి భయార్తులై దానవులచేతం దమపడినబన్నంబులు
విన్నపంబులు చేసినఁ బన్నగశయనుం డాపన్నులైనయన్నిలింపుల కిట్లనియె. 80

క. మీకేమిభయము దానవలోకంబులఁ జంపి పోరిలో జయలక్ష్మిన్
జేకొని మిము రక్షింపఁగ, భూకాంతుం డొకఁడు గలఁడు భూరిబలుండై. 81

క. రాజర్షి యగుశశాదుత,నూజుండు పురంజయుఁడు మనుజలోకమునన్
రాజిల్లు మదీయాంశము, తేజంబున నమ్మహీశతిలకం బయ్యెన్. 82

ఉత్సాహము. ఆపురంజయుండు మీకు సహితులైనదైత్యులన్
రూపుమాప నోపుఁ దదనురూపమైనవృత్తి మీ
రోపి సేయుఁ డింక శంక లుజ్జగించి యవ్విభున్
బ్రాపు వేడుకొండు పొందు పైనమై ధరిత్రికిన్. 83

మ. అని యిట్లానతి యిచ్చి పంపుటయు దేవానీకముల్ ధాత్రికిన్
జని సాకేతపురంబులో నతులరాజ్యశ్రీలఁ బెంపొందుచు
న్ననరేంద్రోత్తమునిం బురంజయుని నానాలోకసంసేవితున్
మనువంశోత్తముఁ గాంచి యాదరమునన్ మన్నించి వారర్థితోన్. 84

ఉ. ఓజననాథ మాదగుప్రయోజనముల్ విను దైత్యకోటిచే
నాజులలోఁ బరాజితులమై హరిఁ జేరితి మవ్విభుండు నీ
తేజముఁ జెప్పినం గలఁకదేఱి నినున్ భజియించినార మ
వ్యాజసుఖంబు లీయమరవర్యుల కిచ్చి వధింపు శత్రులన్. 85

వ. అని యనేకవిధంబులం బ్రార్థించినఁ బార్థివనందనుండు బృందారకబృందంబున
కిట్లనియె. 86

---

79 కలశపాథోరాశి = పాలసముద్రము, సందీప్తతేజుఁడు=లెస్సగా వెలుఁగునట్టి తేజస్సుగలవాఁడు, దుర్నిరీక్ష్యస్థితిన్ = చూడనలవిగానియునికితో. 80 బన్నంబులు = భంగములను, ఆపన్నులు= ఆపదనొందినవారు, నిలింపులకున్ = దేవతలతో. 83 రూపుమాపనోపున్ = చంప జాలును, తద నురూపము = దానికితగినది, ఉజ్జగించి = విడిచి, ప్రాపు = ప్రాపుగా - రక్షకుఁడుగా. 84 పెం పొందు = వర్ధిల్లు, నానాలోకసంసేవితున్ = అనేక జనులచేత లెస్సగా కొలువఁబడుచున్నవానిని, మన్నించి=గౌరవించి. 85 ఆజులలోన్=యుద్ధములయందు, పరాజితులము=ఓడఁగొట్టఁబడినవారము, కలఁకదేఱి=కలవరమునుండి తేఱినవారమై, భజియించినారము=సేవించినాము. 86 పార్థివనందనుండు=

చ. క్రతువులు నూఱుచేసి త్రిజగంబుల నేలి సమస్తదేవతా
ప్రతతులఁ బ్రోచువజ్రి వృషభం బగునేనియుఁ దత్కకుత్స్థలం
బతులితశక్తి నెక్కి చని యాజి నెదుర్కొని దైత్యవర్గముం
హాతముగఁ జేసి మీకు విజయం బొనరించెద నిక్క మింతయున్. 87

తే. అనిన నింద్రాదిదేవత లట్లకాక
యని యొడంబడి రప్పు డయ్యమరభర్త
వృషభరూపంబుతోడ భూవిభునియెదుర
నిలిచె శివుఁ జేరి యున్ననందియునుబోలె. 88

క. ఆవృషభకకుత్స్థుండై, భూవరుఁ డతిభక్తితోడఁ బురుషోత్తమునిన్
భావించి కొలిచి తత్తేజోవిభవముఁ దాల్చి సకలసురులుం గొలువన్. 89

క. దురమునకు నరిగి దానవవరులం బరిమార్చి వాసవప్రభృతులకున్
బరమానందముఁ బెంపును, నిరమిత్రము జేసెఁ గార్యనిధియై కడిమిన్. 90

వ. ఇవ్విధంబునం బురంజయుండు వృషభకకుత్స్థుం డగుటం జేసి కకుత్స్థనామంబునం
బరఁగె. 91

తే. ఆకకుత్స్థునినందనుం డయ్యె వేనుఁ
డెంచఁగా వేనునకు నుద్భవించెఁ బృథుఁడు
పృథుకు విశ్వగుఁ డతనికిఁ బృథుయశుండు
పుట్టె వానికిఁ జంద్రుండు పుత్త్రుఁ డయ్యె. 92

క. చంద్రునకు యౌవనాశ్వన, రేంద్రుఁడు జన్మించె నతని కిద్ధచరితుఁడౌ
నింద్రయశుఁడు శావస్తుఁడు, సాంద్రయశుం డుద్భవించె సౌజన్యనిధీ 93

క. ఆవసుధేశ్వరుపేరను, శావస్తి యనంగఁ బురి ప్రశస్తి వహించెన్
భూవలయంబున నది యమ, రావతియునుబోలె మిగుల రమ్యం బగుచున్. 94

తే. అట్టిశావస్తునకు బృహదశ్వుఁ డనఁగ
సుతుఁడు జన్మించెఁ గువలయాశ్వుండు వాని
పుత్త్రుఁ డయ్యెను విష్ణునిభూరిమహిమ
దాల్చి భూలోకమంతయుఁ దానె యేలె. 95

ఉ. తొల్లి యుదంకుశాపమున దుందుఁడు ఘోరనిశాటుఁడై జగం
బెల్లను బాధసేయఁగ మునీంద్రులు భీతిలిపోయి యమ్మహీ
వల్లభుతోడఁ జెప్పిన నవార్యబలోన్నతి యుల్లసిల్లఁగా
నల్ల ననేకవింశతిసహస్రకుమారులఁ గూడి సేనతోన్. 96

రాజకుమారుఁడు. 87 ప్రతతులన్ = సమూహములను, వజ్రి = ఇంద్రుఁడు, కకుత్స్థలంబు = మూఁపుప్రదేశము. 89 కకుత్స్థుండు = మూఁపునఁ గూర్చున్నవాఁడు, భావించి = ధ్యానించి. 90 దురమునకున్ = యుద్ధమునకు, పెంపు = గౌరవము, నిరమిత్రము=శత్రువులలేమి. 92 పృథుకున్ = పృథుచక్రవర్తికి, 96 అల్లనన్ = మెల్లగా - క్రమముగా.

ఉ. ఏమఱిపాటువోయి దనుజేంద్రునితో నతిఘోరమైనసం
గ్రామ మొనర్పఁ జొచ్చుటయు రాక్షసవీరుని వేఁడియూర్పులు
ద్దామవిషాగ్నికీలలవిధంబున నొక్కటఁ జుట్టుముట్టి నా
నాముఖవీరసేనల వినాశము చేసె భయంకరంబుగన్. 97

వ. అందు దృఢాశ్వచంద్రాశ్వకపిలాశ్వు లనుమువ్వురు కుమారులు దక్కఁ దక్కినకు
మారులందఱు భస్మీభూతులై రప్పుడు కువలయాశ్వుండు విష్ణుశక్తిప్రభావం
బునం జేసి యారక్కసు నుక్కడంచె నదికారణంబుగాఁ గువలయాశ్వుండు
దుంధుమారుం డయ్యె. 98

క ఐశ్వర్యశాలి యైనదృఢాశ్వుఁడు హర్యశ్వుఁ గాంచె నతనికి సురలో
కేశ్వరనిభుఁడు నికుంభుఁడు, శశ్వజ్జయశాలి పుట్టె సన్మునితిలకా. 99

వ. ఆనికుంభునకు సహితాశ్వుండును వానికిఁ గృతాశ్వుండును వానికిఁ బ్రసేన
జిత్తుండును వానికి యువనాశ్వుండును బుట్టి రయ్యువనాశ్వుండు మహాధర్మ
శీలుండై రాజ్యంబు చేసి సంతానంబు లేనిసంతాపంబున నిర్వేదించి యొక్కనాఁ
డాత్మగతంబున. 100

ఉ. ఏలితి లోకముల్ నిరవహిత్థవిభూతి వెలుంగ శత్రులం
దోలితి భూమిభృద్విపినదుర్గములన్ జరియింపఁ గీర్తులన్
వాలితి మూఁడులోకముల వారలు మెచ్చఁగ నిట్టులయ్యు నా
కేలని తోఁచుచున్నయవి యిన్నియు సంతతి లేకయుండుటన్. 101

ఉ. ఎడ్డమి యైనయప్పటికి నెవ్వరుఁ జేరరు లోకు లేమియున్
సడ్డలుసేయ నొల్ల రవసానపువేళల దండధారుచే
జడ్డలె కాని మేలుకొన సాగదయో తలపోసిచూచినన్
బిడ్డలు లేనివాని కడవిన్ మృగజన్మము రోఁతపుట్టదే. 102

మ. అని సర్వంబుఁ బరిత్యజించి నిజభృత్యామాత్యవర్గంబులన్
దనరాజ్యం బరయంగ నిల్పి ప్రియకాంతాయుక్తుఁడై కానకుం
జని యత్యుగ్రతపంబు సేయు నెడ నాసర్వంసహామండలా
వనకేళీరతుఁ డైనభూవిభుని సద్వంశంబు రక్షింపఁగన్. 103

97 ఏమఱిపాటు=అకస్మాత్తుగా, ఒక్కటన్ = ఏకాకారముగా. 98 ఉక్కడంచెన్ = చంపెను. 99 శశ్వజ్జయశాలి=ఎల్లప్పుడు గెలుపుచేత ఒప్పునట్టివాఁడు. 100 నిర్వేదించి = దుఃఖించి, ఆత్మగతంబునన్ = మనసులో. 101 నిరవహిత్థవిభూతి = కొఱఁతలేనిమైశ్వర్యము, భూమిభృద్విపినదుర్గములన్ = కొండలయందలియడవులనెడు (పరులకు) ప్రవేశింపరానికోటలయందు. వాలితిన్ = అతిశయించితిని - మించితిని. 102 ఎడ్డమి = హీనదశ, సడ్డలుసేయ నొల్లరు = లక్ష్యముచేయఁజాలరు, అవసానము = అంతము, జడ్డలె = నిర్బంధములే, మృగజన్మము - మృగజన్మమునకైనను అనుట. 103 కానకున్ = అడవికి, సర్వంసహామండలావనకేళీరతుఁడు = భూమండలమును ఏలుట

క. అనుకంపలు చిత్తములన్, బెనలుకొనన్ మౌనివరులు పృథివీతలనా
థునికడకు వచ్చి సంభావనలు వడసి యధికగౌరవము దీపింపన్. 104

ఉ. పార్థివచంద్ర యీగతిఁ దపం బొనరింపఁగ నేల వేల్పులన్
బ్రార్థనచేసి దుర్దశలు పాటిలనేల నిరర్థకంబు లీ
యర్థములెల్ల వీనియెడ నాసలఁ జెందకు మేము నీకుఁ బు
త్రార్థము వైష్ణవం బగుమహాక్రతు విష్ణు డొనర్తు మర్థితోన్. 105

ఆ. అందుఁ గులపవిత్రుఁ డగుపుత్త్రుఁ డుదయించు, లలిత మైనపుణ్యఫలము నీకుఁ
గలుగు ననుచుఁ బుత్రకామేష్టి వేల్చిరి, దివ్యమంత్రశక్తి తేజరిల్ల. 106

సీ. ఈరీతిఁ బుత్రకామేష్టి వేల్చి సమాప్త మగుదివసంబున నర్ధరాత్రి
వరమంత్రపూతాంబుపరిపూర్ణ కాంచనకలశంబు వేదిపైఁ నిలిపి జాగ
రము సేయ మఱచి సంయములు నిద్రాసక్తు లైయున్న యాసమయంబునందు
యువనాశ్వుఁ డనవరతోపవాసపిపాస నొంది యచ్చోటికి నొయ్యవచ్చి

తే. వేదిపై నున్న మంత్రపూతోదకములు, గ్రోలి తాను నిద్రించెఁ గొంతసేపు
నకు మునీంద్రులు మేల్కని యరసి రిత్త, యైనకలశంబు చూచి యిట్లనిరి కినిసి.

క. సంతానార్థం బీనృపు, కాంతకుఁ బానంబు సేయఁగా నునిచినకుం
భాంతరమంత్రోదకములు, చింతింపక గ్రోలినట్టి చెడు గెవ్వఁడొకో. 108

క. చెప్పఁడు చెప్పకయుండిన, నిప్పుడె శపియింతు మనిన నిలతేఁడు భయం
బుప్పతిల లేచి వణఁకుచు, నప్పరమమునీశ్వరులకు నర్థిం బలికెన్. 109

క. ఉపవాసాయాసంబున, నపరిమితపిపాస నొంది యంగము లెల్లం
దపియింప నోర్వఁజాలక, యిపు డుదకము గ్రోలినాఁడ నే నని పలికెన్. 110

క. తాపసవరులందఱు నా, భూపతి వీక్షించి యకట బుద్ధివిహీన
వ్యాపారదోషమున నీ, వేపుగ గర్భంబు దాల్తు వింతియుఁ బోలెన్. 111

క. జననాయక నీగర్భం, బునఁ గడుబలవంతుఁ డైనపుత్త్రుఁడు జన్మిం
చు ననుచుఁ బలికి రప్పుడు, మునివరులయనుగ్రహం బమోఘం బగుటన్. 112

వ. ఇవ్విధంబున నతండు గర్భంబు దాల్చియున్నంతఁ గొంతకాలంబునకు నతని దక్షి
ణకుక్షి భేదించి మహాబలపరాక్రమసంపన్నుం డైనపుత్త్రుండు జన్మించిన. 113

తే. విరులవాన గురిసె సురదుందుభులు మ్రోసె, దివ్యవాణి పొగడె దివిజఖచర

యనెడు క్రీడలయందు ఆసక్తుఁడు - వినోదముగా భూమి నేలువాఁడు. 104 అనుకంపలు = దయలు. 105 ఈగతిన్ = ఈవిధమున, నిరర్థకంబులు = వ్యర్థములు, ఈయర్థములు = ఈప్రయోజనములు - ఈపనులనుట. 106 లలితము = మనోజ్ఞము. 107 పూతము = పరిశుద్ధము, కాంచనకలశము = బంగారుకుండ, వేదిపై = వేదికమీఁద - అరుఁగుమీఁద, పిపాసన్ = దప్పిని, ఒయ్యన్ = మెల్లగా, గ్రోలి = త్రాగి, రిత్త = వట్టిది, కినిసి = కోపించి. 109 ఇలతేఁడు = భూపతి - రాజు, ఉప్పతిలన్ = పుట్టఁగా. 111 బుద్ధివిహీనవ్యాపారదోషమునన్ = బుద్ధితక్కువపనివలనికష్టముచేత, ఏపుగన్ =

గరుడసిద్ధసాధ్యగంధర్వపన్నగ, వరులు గొల్వవచ్చె వాసవుండు. 114

వ. వచ్చి యమ్మహామునుల నవలోకించి యీయర్భకుండు మదీయరాజ్యంబును నన్నును భరియింప సమర్థుండగుటం జేసి మాంధాత యను నామంబు చేసితి నని పలికి. 115

తే. వరసుధామృతధారలు దొరఁగుచున్న, తనప్రదేశని నమ్మహీవరకుమారు
నోరిలోపల నిడి కడుపారఁ దుష్టిఁ, జేసె బంద్రెండుసమములు వాసవుండు.

వ. ఇవ్విధంబునఁ బంద్రెండేండ్లకుమారుండై మాంధాతసప్తద్వీపసమేతం బైనవసుంధరాచక్రంబవక్రపరాక్రమంబున ననుభవించి చక్రవర్తియైన. 117

తే. సూర్యుఁ డుదయించి క్రుంకెడుచోట్ల నడిమి
ధాత్రి యెల్లను యువనాశ్వపుత్త్రుఁడైన
యట్టి మాంధాతృక్షేత్రంబె యని జగంబు
లభినుతించుచు నుండుదు రనుదినంబు. 118

వ. అట్టి మాంధాత శశిబిందుపుత్త్రి యైనబంధుమతిం బాణిగ్రహణంబు చేసి దాని యందుఁ బురుకుత్సాంబరీషముచికుందు లనుకుమారుల ముగ్వురం బడసి మఱియును. 119

తే. మెఱుఁగుఁదళుకు లనఁగ మెలఁగెడుబంగారు, బొమ్మ లనఁగ గమ్మపువ్వుతీఁగె
లనఁగ మోహనాంగు లైనకన్నియల నేఁబండ్రఁ గాంచె రాజు ప్రమదమునను.

వ. ఇవ్విధంబున లబ్ధసంతానుండై మాంధాత రాజ్యంబు సేయుసమయంబున. 121

క. జనుతచరితుఁడు సౌభరి, యనఁగా నొకదివ్యమౌని యంతర్జలముల్
తన కునికిపట్టుగాఁ దప, మొనరించె శతాబ్దకాల మున్నతభక్తిన్. 122

ఉ. అందు నతిప్రమాణసముదంచితదేహముతోడ నందనీ
నందనబంధుమిత్త్రులు మనఃప్రమదంబున నిత్యకృత్యముల్
క్రిందను మీఁదఁ బార్శ్వములఁ గ్రీడ యొనర్పఁగ సంచరించుచో
నందుఁ డనంగఁ బేరుగల మత్స్యవిభుం డొకఁ డుండె నర్థితోన్. 123

క. బహువిధముల నాజలచర, విహారసౌఖ్యములుచూచి వేడుకతో న
మ్మహితాత్ముఁడు గృహపతియై, యిహసౌఖ్యము లనుభవింప నిచ్చఁ దలంచెన్.

వ. ఇవ్విధంబునం దపస్సమాధివలన నిలిపినలక్ష్యంబు వదలి సంసారసుఖంబులకు నభిముఖుండై యంతర్జలంబులు వెలువడి కన్యార్థియై మాంధాతపాలికివచ్చిన. 125

ఉ. ఆదర మొప్పఁగా నృపకులాగ్రణి యమ్ముని కాసనార్ఘ్యపా
ద్యాదిబహూపచారవిధు లర్థి నొనర్చి నమస్కరించి పు

అతిశయముగ - అపూర్వముగా. 116 తొరఁగు = స్రవించు, ప్రదేశిని = చూపుడువ్రేలు. పంద్రెండుసమములు = పంద్రెండేండ్లు. 120 తళుకులు = తళతళయను కాంతులు, కమ్మ = పరిమళము గల. 121 లబ్ధ = పొందఁబడిన. 122 అంతర్జలములు = లోపలినీళ్లు - నీళ్లలోపలిప్రదేశము.

ణ్యోదయ మీరు నాకడకు నొక్కరు రాఁబని యేమికల్గెనో
నాదెస మీకుఁ గల్గినఘృణారసవారిధి యిట్టు లుబ్బెనో. 126
క. నావుడు మునినాథుఁడు వసు, ధావల్లభు నుచితవాగ్విధానంబుల సం
భావించి నీవు దాతవు, గావున నిన్నొకటియడుగఁగాఁ దగుమాకున్. 127

సౌభరి యనుమునీంద్రుండు మాంధాతకూఁతులఁ బెండ్లియాడి భోగంబు లనుభవించుట.

ఆ. ఎవ్వ రేపదార్థ మేవేళఁగోరిన, వారి కుచితమైనవానినెల్ల
నిచ్చి యనుపకునికి యిక్ష్వాకువంశజు, లైనభూపతులకుఁ గానివావి. 128
ఉ. అదియునుగాక విన్ము జగమంతయు నుజ్జ్వలబాహుశౌర్యసం
పద వెలయంగ నేలి సురభర్తకు నైననభీప్సితంబు లీ
నొదవినదాత వీవగుట నొక్కఫలం బిహలోకసౌఖ్యమై
పొదలినదాని నిన్నడుగఁబూని ముదంబున నేగుదెంచితిన్. 129
క. క్షేత్ర మెఱిఁగి విత్తిడుటయుఁ, బాత్ర మెఱిఁగి దానమిచ్చి పనుచుటయు వివే
కత్రాణపరాయణులకు, ధాత్రీశ్వర యిందు నందుఁ దగ మేలొసఁగున్. 130
క. అనవుడు నవ్విభుఁ డిట్లను, మునినాయక యేపదార్థములు గోరినవా
నిన యిత్తు నుచితమైనవి, యనుమానము మాని యడుగు మని పలుకుటయున్.
ఉ. ఇన్నిగుణంబులందు నుతికెక్కినవాఁడవు సత్యవాక్యసం
పన్నుఁడ విట్టినీకు నరపాలక నాకొసఁగంగరానివే
మున్నవి యైననేమియును నొల్ల నరేంద్రకులావతంస నీ
కన్నియలందు నాకు నొకకన్నియ నిమ్ము గృహస్థ నయ్యెదన్. 132
వ. అనిన నమ్మహీవల్లభుండు. 133
క. బడలికయుఁ జాల నరసిన, జడలును గడ్డంబు మిగుల జర్జరితమునై
బెడగొడలినపొడవును గడు, జడతయునుం గలిగినట్టి సౌభరిఁ జూచెన్. 134
వ. ఇట్లు చూచి తనమనంబున. 135
ఆ. ఏమిసేయువాఁడ నీపని యొబ్బంగెఁ, దీర్తు ననుచు వసుమతీవిభుండు
చింతనొంది కొంతసేపున కనియె న, దుత్తరంబుగాఁగ నుపమ దలఁచి. 136
క వచ్చిన యిమ్ముని నూరక, పుచ్చినఁ గోపించుఁగాని పోవిడువఁడు దా
నిచ్చెద ననినను గన్యలు, మెచ్చరు వార్ధకముచేత మెదిగినవానిన్. 137
వ. అని యమ్ముని నవలోకించి. 138

అనుట. 126 ఘృణారసవారిధి = దయారససముద్రము. 127 సంభావించి = గౌరవించి. 128 కానివావి = వరుసకానిది - వాడుకలేనిది. 129 అభీప్సితములు = కోరికలు, ఒదవిన = కలిగిన, పొదలినదానిన్ = గొప్పవహించినదానిని. 132 నరేంద్రకులావతంస = రాజశిరోమణి. 134. జర్జరితము = శిథిలమైనది - మిక్కిలి కృశించినది, బెడఁగొడలిన = బాగుతప్పిన, పొడవు = ఆకారము. 136 తీర్తును = నెఱవేర్తును, ఉపమ = ఉపాయము.

ఉ. మున్నిటి మాకులంబు నృపముఖ్యులు కన్యలఁ బెండ్లిసేయుచోఁ
గన్యల కిచ్చువచ్చుపతిఁ గైకొనిరేనియు నిత్తు రట్లుగా
కున్నఁ గులాభిజాత్యముల నున్నతికెక్కినవారికైన నీ
రెన్నఁడు నిట్టి మాసమయ మిప్పుడు నేనుచు జెల్ల నిచ్చితిన్. 139

చ. అదియునుగాక జర్జరిత మైనశరీరముతోడఁ దద్దయుఁ
ముదిసినవాఁడ వీవు కడుమోహనరూపవిలాసరేఖలం
బొదలినవారు కన్నియలు భూరిగుణాకర నిన్నుఁ జూచినన్
హృదయములందు మెచ్చరని యిప్పుడు నామదిఁ దోఁచె నెంతయున్. 140

వ. అనిన నమ్ముని నగుచు మాంధాత కిట్లనియె. 141

ఉ. నాకిది మంచిమాట నరనాయక కన్నియ లున్నచోటికిన్
దోకొని పొమ్ము వారు పరితోషముతో నను నాదరించుచున్
జేకొనిరేనిఁ బెండ్లి తగఁజేయుము గాక తిరస్కరించినన్
బోకలఁబోక నే మగిడిపోయెద వచ్చినత్రోవ వెంబడిన్. 142

ఆ. అనిన నతనిమాట లంగీకరించి య, మ్మనుజవల్లభుండు మాఱుమాట
లాడ వెఱచి కన్యకాంతఃపురంబుల, నుండువర్షధరుని నొకనిఁ బిలిచి. 143

ఉ. ఇమ్మునినాథుఁ గన్నియలకెల్లను జూపి ప్రియంబయేనిఁ గై
కొమ్మని చెప్పు మేతరుణికోరిన దానిన పెండ్లిసేసెదన్
సమ్మద మొప్పనంచు నృపచంద్రుఁడు సౌభరిఁ గూర్చి హెగ్గడిం
బొమ్మని యాజ్ఞయిచ్చె మునిపుంగవుఁడుం బ్రియ మందె నాత్మలోన్. 144

వ. ఇవ్విధంబున సౌభరి కన్యకాంతఃపురంబుఁ బ్రవేశించి యఖిలసిద్ధసాధ్యగంధర్వమ
నుష్యులకంటె నతిశయంబైనరూపంబు ధరియించె నప్పుడు వర్షధరుండు రాజ
కన్యకాజనంబుల రావించిన. 145

ఉ. కాఱుమెఱుంగులో మెలపుఁ గైకొననేర్చిన పైఁడిబొమ్మలో
మారునిదీములో కలికిమాటలచంద్రికలో చెలంగు శృం
గారరసాధిదేవతలొ కమ్మని క్రొవ్విరితీఁగెలో యనన్
వారిజపత్రలోచనలు వచ్చిరి మోహవిలాసమూర్తులై. 146

వ. ఇట్లరుగుదెంచిన మాంధాతృదుహితలకు వర్షధరుం డిట్లనియె. 147

క. మీతండ్రికడకు ముదుసలి, యీతాపసి వచ్చి కన్య నిమ్మనిన ధరి

---

139 సమయము=ప్రతిజ్ఞ. 140 జర్జరితము=గడలి ముడుతలుపడినది, మోహనరూపవిలాసరేఖలం బొదలినవారు = మోహింపఁజేయునట్టి సౌందర్యముయొక్కయు శృంగారచేష్టలయొక్కయు మేలిమిచేత అతిశయించినవారు. 142 పరితోషముతోన్=సంతోషముతో, పోకలఁబోక=దుష్టచేష్టలేవియుం చేయక. 143 వర్షధరునిన్=కొజ్జావానిని-హెగ్గడిని. 146 మెలఁపు=మెలఁగుట-సంచారము, దీములు=మృగములను పక్షులను వశపఱచుకొనుటకై మరపిన పెంపుడుమృగములును పక్షులును, చంద్రిక=చంద్రకళ,

శ్రీతలపతి మాటాడక, యీతనిఁ బుత్తెంచె మీర లిందఱుఁ జూడన్. 148

క. మీలోన నెవ్వ రీతని, లీలం గామింతు రటువలెఁ భూవిభుఁ డ
బ్బాలామణి నిమ్మానికి, నాలింగాఁ బెండ్లి సేయు నని పలుకుటయున్. 149

క. భావజుమోహనశరముల, కైవడి గుమిగూడియున్న కాంతలు ధరణీ
దేవోత్తము సౌందర్య, శ్రీవిభవముఁ జూచి మెచ్చి చిత్తము లలరన్. 150

ఉ. ఈతఁడు నాకుఁ బ్రాణవిభుఁ డీతనికిం బ్రియురాల నన్ను ము
న్నీతఁడు సూచె నీతనికి నిల్లడమానిసి నేను నాకుఁగా
నీతఁడువచ్చెఁ దండ్రి నను నీతని కిచ్చె నటంచు నొక్కమై
నాతరుణీమణుల్ జగడమాడిరి మారవికారచిత్తలై. 151

క. ఇత్తెఱఁగున నయ్యింతులు, చిత్తజుబాణములచేత సిగ్గంతయుఁ బో
నొత్తి మునిఁ బెండ్లియాడఁగఁ, దత్తఱపడు టెఱిఁగి వర్షధరుఁ డాలోనన్. 152

ఆ. అధిపుసమ్ముఖమున కరుదెంచి పాపల, విధముఁ దేటపడఁగ విన్నవించె
ముని తపోమహత్త్వమునకు నమ్మాంధాత, విస్మయమునఁ బొంది వేడ్కతోడ.

క. తనకన్యల నేఁబండ్రను, మునిసౌభరి కొక్కలగ్నమునను వివాహం
బొనరించి తగుతెఱంగునఁ, గనకాంబరభూషణములు గారవమొప్పన్. 154

వ. ఇచ్చి మణికనకశిబికారూఢులం జేసి పంపినసౌభరియును బంచాశన్నవోఢాసమేతుండై నిజాశ్రమంబునకువచ్చి యనేకశిల్పకల్పనాచార్యుం డైనవిశ్వకర్మ నాకర్షించి యతనితో నిట్లనియె. 155

ఉ. ఏను గృహస్థధర్మము వహించితి నాదగుభార్యలందఱుఁ
మానవనాథకన్యకలు మానితభోగము లందియున్నవా
రీనలినాయతాక్షులకు నిందఱకుఁ విహరింప దివ్యరత్నా
నుపమేయకాంచనగృహంబులు పెక్కొనరింపు నేర్పుతోన్. 156

వ. అనిన నతం డాక్షణంబ బహువిధద్వారోపద్వారకవాటవప్రప్రాకారపరిఖావిశాలంబులయినకనకరత్నధగద్ధగాయమానప్రాసాదంబులును నానావిచిత్రభిత్తికాసభాస్తంభసంభృతదేహళీప్రాంగణసుందరంబులైనమందిరంబులును ప్రోత్ఫుల్లనీలోత్పలపంకజకూజితకలహంసకారండవాదివిహంగమాతిశయంబులయిన జలాశ

క్రొవ్విరి = క్రొత్తగా పూచినపువ్వు. 148 పుత్తెంచెను = పంపెను. 150 భావజుమోహనశరముల కైవడిన్ = మన్మథునియొక్క మోహనములనుబాణములవలెనే. 151 ఇల్లడమానిసిన్ = నిక్షేపమువంటిదానను, ఒక్కమైన్ = ఒకవిధముగానే. 152 పోనొత్తి = పోఁగొట్టి - విడిచి. 155 పంచాశన్నవోఢాసమేతుండు = ఏఁబదియాఱుగురు కన్యకలతోడను గూడుకొన్నవాఁడు. 156 అనుపమేయ = సరిపోలఁదగని. 157 బహు...విశాలంబులు = నానావిధములైన వాకిళ్లు దిడ్డివాకిళ్లు తలుపులు కొఱ్ఱలు కోటలు అగడ్తలుపీని చేతవిరివియైనవి, ప్రాసాదంబులు = నగరులు, భిత్తికా = గోడ, సంభృతము = చక్కగా భరించినది, దేహళీ = కడప, ప్రాంగణ = ముంగిలి, ప్రోత్ఫుల్ల...అతిశయంబులు = చక్కగా

యంబులును బహువిధప్రసూనగంధబంధురానేకకీరకోకిలాదికలరవాభిరామంబు లైనయారామంబులును లలితమృదులహంసతూలికాతల్పంబు లైనతల్పంబులును వినోదకేళివిహారలోలంబు లైనడోలాజాలంబులును మొదలుగా ననేకంబు లనేకప్రకారంబులుగా నిర్మించిన. 157

క. మునినాథుఁ డైనసౌభరి, తనభార్యలనెల్ల సముచితముగను వేర్వే
ఱను గనకమందిరంబుల, నునిచి తపశ్శక్తివలన నూడిగములకున్. 158

క. యువతులుగ నప్సరస్స్త్రీ, నివహంబుల నొసఁగి రామణీయాంబరది
వ్యవిభూషణమాల్యాదులు, వివిధపరిమళానులేపవితతులు నొసఁగెన్. 159

ఆ. అతిమనోహరంబు లగుభక్ష్యభోజ్యాది, సముచితాన్నపానచయము లెల్లఁ
గలుగఁజేసి యతఁడు కాంతాజనంబుల, యందు సురతసుఖము లనుభవించె. 160

వ. ఇట్లు పరమగృహస్థధర్మంబున సంసారసుఖంబు లనుభవించుచున్న కొండొకకాలంబునకు. 161

క. బహుళీకృతరాజ్యరమా, మహనీయుండై వెలుంగు మాంధాతమదిన్
దుహితృస్నేహము పెనఁగొన, మహిళామణి యైనబంధుమతియుం దానున్. 162

చ. అడవులఁ గందమూలముల నాఁకలిదీర్చి తపంబు సేయుచున్
బడలినవృద్ధతాపసుని బాలికలన్ సుకుమారమూర్తులన్
గడుసుఖు లైనవారలను గట్టిఁడినై వెసఁగట్టి త్రోచితిన్
నడుఁకుచు వార లెవ్విధమునన్ దురపిల్లుచు నున్నవారొకో. 163

క. అని కూఁతుల సుఖదుఃఖము, లొనర విచారింపఁగోరి యుర్వీపతి స
జ్జనపరివృతుఁడై సౌభరి, మునియాశ్రమమునకు నరిగి ముందట గాంచెన్. 164

సీ. బహువిధాలంకారభర్మదీప్తిచ్ఛటాప్రాకారమణిహర్మ్యభవనములును
నానావిధప్రసూనానూనసౌరభరమణీయమందిరారామములును
కలహంసచక్రవాకక్రౌంచకలనాదజలజకైరవజలాశయచయంబు
ధనధాన్యయుతనిరాతంకశంకాచతుర్వర్ణసంకీర్ణనివాసములును

వికసించిన నల్లగలువలచేతను తామరపువ్వులచేతను తిరుగుచున్న రాజహంసలు కన్నెలేళ్లు మొదలగు పక్షులచేతను అతిశయించినవి, జలాశయంబులు = నీటితెంకులు, ప్రసూన... కలరవాభిరామంబులు = పువ్వులవాసనలచేతమిక్కిలియతిశయించిన పెక్కుచిలుకలు కోవెలలు మొదలగువానియవ్యక్తమధురధ్వనులచేత ఒప్పినవి, తల్పంబులు = పానుపులు, లోలంబులు = ఊఁగునవి, డోలాజాలంబులు = ఉయ్యాలలసమూహములు. 159 అనులేపవితతులు = పూసికొనుద్రవ్యములసమూహములు. 162 బహుళీకృతరాజ్యరమామహనీయుండు = అధికముగాఁ జేయఁబడిన దొరతనపుకలిమిచేత గొప్పవాఁడు, దుహితృస్నేహము = కొమార్తలయందలిప్రేమ, మహిళామణి = స్త్రీరత్నము. 163 కట్టిఁడిని = నీతిదప్పినవాఁడను, దురపిల్లుచున్ = దుఃఖించుచు. 165 భర్మ = బంగారు, దీప్తి = కాంతి, ఛటా = సమూహము, హర్మ్య = మేడలుగల, ప్రసూన = పుష్పములయొక్క, సౌరభ = పరిమళముచేత, నిరాతంక

27

తే. తతఘనానద్ధసుషిరాభిధానవాద్య, కేళితామరకామినీగీతరవము
గలిగి త్రిభువనలక్ష్మికి నిలయమగుచుఁ, బరఁగు సౌభరి సౌభాగ్యపురవరంబు.

వ. ఇట్లు కనుంగొని. 166

క. మున్నెన్నఁడు లే దిచ్చట, నున్నది సురపురియుఁబోలె నొకపట్టణ మ
త్యున్నతవిభూతి వెలయుచు, నిన్నగరంబునకు నాథుఁ డెవ్వఁడొ యనుచున్.

వ. చేరవచ్చి యప్పౌరజనంబులవలన సౌభరి తపఃప్రభావంబున నైనపురం బగుట యెఱింగి పరమహర్షాశ్రుపూరితలోచనుండై యమ్మహామునిం బొడగని నమస్కరించి తగుతెఱంగున సంభావితుండై. 168

క. జననాయకుండు కన్యా, జనులం జూడంగఁ గోరి చనుదెంచిన య
ప్పని విన్నవించి యమ్ముని, యనుమతి నంతఃపురము నకటఁ జని యెదురన్. 169

మ. కనియెన్ భూపతిరమ్యహర్మ్యనిలయం గర్పూరవీటీవరా
సన పద్మన్మణి డోలికాచలితనానాభూషణాలంకృతన్
ఘనదివ్యాంబరసంవృతస్తనయుగన్ గాశ్మీరకస్తూరికా
ఘనసారాంచితగంధబంధురశుభాంగశ్రీనిధిం గన్యకన్. 170

వ. ఇట్లు కనుంగొనిన. 171

క. జనకుని రాకకు వినయం, బును భక్తియుఁ బెనగొనంగఁ బూఁబోఁణి యెదు
ర్కొని దండనమస్కారము, లొనరిచి కరములు మొగిడ్చి యుచితప్రీతిన్. 172

క. తనకేళీసౌధమునకుఁ, గొని చని యాసీనుఁ జేసి కుశల మడిగినన్
జనపతి సర్వము సేమం, బని తెలియఁగఁ జెప్పి కూఁతు నాశ్వాసించెన్. 173

వ. ఇట్లు పరమానందహృదయుండై యతండు వెండియు నిట్లనియె. 174

మ. పడఁతీ నీచెలియండ్రు నీవు సుఖులై భాసిల్లుచున్నారె మీ
యెడ నత్యంతవిధేయుఁడయ్యె విభుఁ డేవేళం బ్రమోదించునే
దొడుగం బయ్యెను గట్టఁగాఁ దగినవస్త్రవ్రాతముల్ గల్గునే
కుడువంగా సరసాన్నముల్ గలవె నాకుం జెప్పుమా యేర్పడన్. 175

వ. అనినం దండ్రికిఁ గూఁతు రిట్లనియె. 176

క. నన్నిప్పుడు మీ రడిగిన, వన్నియు నొకకడమపడక యఖిలంబును సం
పన్నంబు మిమ్ముఁ జూడక, యున్నవిషాదంబె కాని యుర్వీనాథా. 177

చ. మదనసమానరూపమహిమం జెలువొంది మనోవిభుండు నా
సదనమునందయుండు ననిశంబును మన్మథరాగభోగ మే

శంకా = భయమును సంశయమును లేని, సంకీర్ణ = కలకలువుగల. 170 పీటీ = పీడెము, డోలికా = ఉయ్యెలల, కాశ్మీర...శ్రీనిధిన్ = కుంకుమపువ్వు కస్తూరి పచ్చకర్పూరము వీనియొక్క ఒప్పిదమైన వాసనలచేత అతిశయించిన మనోజ్ఞమైన అవయవసంపత్తికి స్థానమైనదానిని. 177 కడమపడక = తక్కువపడక, సంపన్నంబు = సమృద్ధము, విషాదంబె = విచారమే. 179 ఇలఱేఁడు = రాజు,

కోదవయు లేదు నన్నుఁ దనకుం బ్రియురాలిగ నేలినాఁడు సం
పదలకు నేమిటం గొఱఁత పార్థివనాయక నాకు నావుడున్. 178

క. ఇలఱేఁడు దనమనంబునఁ, గలఁగి జడుఁడు మాని యొక్కకాంతకె మిగులన్
వలచి మఱియున్న భార్యలఁ, దలఁపఁడొకో కనుచు మిగులఁ దత్తఱపడుచున్.

వ. తగుతెఱంగున నయ్యిందువదన వీడ్కొని రెండవప్రాసాదంబున కరిగి తొంటి వాలుఁగంటికంటె మహావిభవంబున నున్నపుత్త్రికారత్నంబువలన నమస్కారాద్యుపచారంబులఁ బ్రీతుండై కుశలం బడిగిన. 180

క. అప్పుడఁతి యప్ప చెప్పిన, యప్పలుకులకంటెఁ దండ్రి కానందముగాఁ
జెప్పిన సంతోషము మది, ముప్పిరిగొన మఱియు నడిగె మూఁడవకూఁతున్.

వ. ఇవ్విధంబున నందఱి నట్లయడిగిన వార లేఁబండ్రును నొక్కవాక్యంబుగా మగనివలన సకలసుఖంబు లనుభవించుచున్నవార మని చెప్పిన మాంధాత విస్మితచిత్తుండై సౌభరి తపోమహత్త్వంబునకు మెచ్చి యతనికడకుం జని నమస్కరించి యిట్లనియె. 182

క. నిన్ను వరించి సుఖస్థితి, నున్నారు కుమారికలు మహోల్లాసముతోఁ
గన్నియలను బెక్కండ్రను, గన్నఫలము నేఁడు చూడఁగంటి మహాత్మా. 183

క. అని పెక్కుచందముల మునిఁ, గొనియాడి నరేశ్వరుండు కూఁతుల కెల్లన్
ధనకనకవస్తువాహన, వనితారత్నముల గౌరవంబున నిచ్చెన్. 184

ఆ. ఇచ్చి నిజపురమున కేగె సౌభరియు మాం, ధాతృదుహిత లైనధర్మపత్ను
లందు నైహికంబు లైనభోగములు పెం, పార సురతసుఖము లనుభవించె.

వ. ఇవ్విధంబున నయ్యేఁబండ్రు భార్యలందు నూటయేఁబండ్రు కుమారులం గాంచి.

సీ. శైశవక్రీడాప్రసంగముల్ కొన్నేండ్లు కొన్నేండ్లు ముద్దుపల్కుల బెడంగు
లల్లనల్లన నడయాడంగఁ గొన్నేండ్లు గొన్నేండ్లు విద్యావినోదగోష్ఠి
వడుగుప్రాయపువైభవంబులు గొన్నేండ్లు గొన్నేండ్లు వరయౌవనోన్నతులును
వైవాహికక్రియావ్యసనంబు గొన్నేండ్లు గొన్నేండ్లు కోడండ్రకోట్రములును

తే. మనుమలును మనుమరాండ్రును మనఁగ వారి
సొబగు కొన్నేండ్లు కొన్నేండ్లు సుతుల సుతుల
తరతరంబును దామరతంపరైన
చూచి సంసారసుఖములఁ జొక్కె నతఁడు. 187

వ. ఇట్లు సంసారసాధనంబు లైనమనోరథంబులం దగిలి యనేకవత్సరంబులు వినోదించి యొక్కనాఁడు పరతత్త్వచింతాసమాధానమానసుండై. 188

---

180 తొంటివాలుఁగంటికంటెన్ = మునుపటి చిన్నదానికంటె. 181 అప్ప = అక్క. 182 విస్మితచిత్తుండు = ఆశ్చర్యమునొందిన మనసుగలవాఁడు. 187 శైశవక్రీడాప్రసంగములు = శిశుత్వమునందలి యాటలయొక్క మేలైనకూడికలు, కోట్రములు = కోడంట్రికములు, తామరతంపర=అభివృద్ధి

ఆ. ఐహికంబు లైనమోహాలతా నేక, బంధనంబు లెల్లఁ బరమ యోగ
విమలతత్త్వమనులవిత్రమునను గోసి, వైచి నిష్కళాత్మవర్తి యగుచు. 189
క. దుస్సహమిహసౌఖ్యంబొ, దుస్సంగతి పుత్ర మిత్ర దుహితృతతియిసీ!
నిస్సారము సంసారము, లెస్స యనుచు మనుజు లేల లెక్కింతురొకో. 190
క. పది వేలవిధంబులనే, వదలక విషయోపభోగ వాంఛలవలనం
బొదలియు నాచిత్తము తని, యదు మిక్కిలి నాడు నాటి కధికం బగుచున్. 191
సీ. అంతర్జలంబులయందుఁ దపోవృత్తిఁ జరియించు నాకు మత్స్యప్రసంగ
వశమునఁజేసి వివాహంబునకు నేకకన్యార్థినై పోవఁగా ననేక
భార్యాజనంబులఁ బరిణయం బొనరింపఁ బొటిల్లె మఱి కుటుంబములఁ బ్రోవ
బాహుళ్య మైనసంపదలు సంపాదింపవలసెఁ దదాసక్తివలనఁ జేసి
తే. పుత్రపౌత్ర దౌహిత్ర కళత్ర మిత్ర, బంధుధనధాన్య వైభవప్రాభవములు
చూచి పెక్కేండ్లు సంసారసుఖములందు,గాసిపడితి వృథాపోయెఁ గాలమెల్ల.
క. యోగముగల్గినచోటను, భోగంబులు లేవు భోగములు గల్గినచో
యోగంబు లేదు గావున, యోగము భోగంబుఁ బడయ నొరులకు వశమే 193
మ. అని సర్వంబుఁ బరిత్యజించి నిజ భార్యాయుక్తుఁడై కానకుం
జని పెక్కేండ్లు తపంబుచేసి పిదపన్ సన్యాసియై వార్ధకం
బున సాంగత్యవశంబు లైనవిషయంబుల్ మాని యాంత్యంబునన్
గనియెన్ సౌభరి విష్ణుభక్తివలనః గల్యాణకైవల్యమున్. 194
క. ఈసౌభరికథ దలఁచిన, వ్రాసినఁ జేర్కొనిన వినిన వర్ణించిన న
భ్యాసముచేసిన వారికి, శ్రీసంపద లొనరి మోక్షసిద్ధియుఁగలుగున్. 195
వ. అనిచెప్పి పరాశరుండు మాంధాతృపుత్రసంతతి వినుమని యిట్లనియె. 196
తే. తాపసోత్తమ మాంధాతతనయుఁ డైన
యంబరీషున కుదయించె ననఘుచరితుఁ
డైనయువనాశ్వుఁ డతనికి హారితుఁ డనఁగఁ
బుత్త్రుఁ డుదయించె నమ్మహీభుజునియందు. 197
తే. అంగిరసు లనుగంధర్వులారుకోట్లు, పుట్టి పాతాళమునఁజొచ్చి భుజగపతుల
కెల్ల నుపహతిచేసి యనేకదివ్య, రత్నములతోడఁ గామినీరత్నములను. 198
క. బలిమిం గైకొనిన రసా, తలలోకము వెడలి భుజగతతులెల్ల భయా
కులితాత్ము లగుచుఁ జని యా, జలనిధిపై యోగనిద్ర సలిపెడువానిన్. 199
శా. కాలాత్మున్ భువనైకసేవితు జగత్కల్యాణమూర్తిన్ దయా
శీలున్ బన్నగతల్పు సన్నిహితరాజీవాసనున్ సర్వలో

మితము. 189 లవిత్రము=కొడవలి. 190 దుస్సహము = సహింపరానిది, సంగతి = సంసర్గము,
ఇచ్చి—టి. 192 కుటుంబములన్ = పోష్యవర్గములను, ప్రాభవము = ప్రభుత్వము. 194 కల్యా
ణకైవల్యమున్ =శుభకరమైనపరమపదమును. 198 ఉపహతి = బాధ. 200 సన్నిహితరాజీవా

కాలంకారుని శంఖచక్రధరునుద్యద్భానుకోటిప్రభా
జాలోదంచితదివ్యతేజు నసకృత్సౌభాగ్యలక్ష్మీయుతున్. 200

క. పరివేష్టించి సముచ్చ, స్వరముల గాంధర్వగానసము పేతముగాఁ
బోరిఁ బోరి బొగడినలక్ష్మీ, శ్వరుఁడు నిదురమేలుకొని ప్రసన్నుండయ్యెన్. 201

వ. ఇట్లు యోగనిద్రాప్రబుద్ధుం డైనయద్దేవదేవునకు దండప్రణామంబులు సేసి గంధర్వులచేతఁ దమకు నైనబన్నంబులు విన్నవించిన మన్నించి వెన్నుండు పన్నగేంద్రుల కిట్లనియె. 202

క. ధరఁ జక్రవర్తి యగు నా, పురుకుత్సుఁడు నామహాత్త్వమున నున్నాఁ డా
ధరణీశుఁడు గంధర్వులఁ, బరిమార్పఁగ నోపు నతనిఁ బ్రార్థింపుఁ డొగిన్. 203

క. అని యానతిచ్చిపీడ్కొలి, పినఁ బన్నగముఖ్యులెల్లఁ బీతాంబరుచె
ప్పినయట్ల నాగలోకం, బునకు మగిడివచ్చి యొక్కప్రోవై తమలోన్. 204

తే. కార్యచింత యొడంగి యిక్ష్వాకువంశ
సంభవుం డైనపురుకుత్సచక్రవర్తి
పాలి కెవ్వరిఁ బనుపంగఁ బాడియొక్కొ
యని విచారించుచున్న యయ్యవసరమున. 205

క. మునియొకఁడు వచ్చి భుజగులఁ, గనుఁగొని మీతలఁచినట్టికార్యము సంఘు
ట్టన సేయఁదగినవారల, వినిపించెద మీరు వోయి వేఁడుకొనుఁ డొగిన్. 206

వ. పురుకుత్సుండు నర్మదానదియందు బద్ధానురాగుండై యున్నవాఁ డన్నదియు నంతకంటె నతనియందుఁ బ్రియంబు గలిగియున్నయది మీర లాసోమపుత్త్రిం బ్రార్థించి పంపిన నారాజన్యుండువచ్చి మీపగసాధింప నోపునని నిర్దేశించిపోయె నప్పుడు. 207

శా. ఆరేవానది దైవయోగమునఁ దా నచ్చోటికిన్ దేవతా
నారీరూపముతోడ వచ్చిననహీంద్రశ్రేణి యేతెంచి య
త్యారూఢప్రియభాషలం దనిపి యయ్యాసన్నగంధర్వులన్
బోరం జంపి భుజంగనాథులకుఁ బెంపున్ సొంపుఁ గావింపఁగన్. 208

నసున్ = సమీపించిన బ్రహ్మగలవానిని, ఉద్యద్భానుకోటిప్రభాజాలోదంచితదివ్యతేజున్ = మిక్కిలి వెలుఁగునట్టి కోటిసూర్యులవలె వెలుఁగుచున్న కాంతిసమూహములో యున ఒప్పుచున్న దివ్యమయిన తేజస్సుకలవానిని, అసకృత్సౌభాగ్యలక్ష్మీయుతున్ = ఎడతెగక సౌభాగ్యలక్ష్మితో కూడుకొని యుండు వానిని. 201 సముచ్చస్వరములన్ = గట్టిగా వినవచ్చుకంఠస్వరములతో, పోరిఁబోరిన్ = క్రమ క్రమముగా, యోగనిద్రాప్రబుద్ధుఁడు = యోగనిద్రనుండి మేలుకొన్నవాఁడు, బన్నంబులు = భంగము లను. 204 పీతాంబరుచెప్పినయట్ల = పీతాంబరమును ధరించిన శ్రీహరి చెప్పినచొప్పున, ప్రోవై = గుంపు గూడి. 205 పాడి = ధర్మము - యుక్తమనుట. 206 సంఘుట్టన = సంఘటన - ఇది యపూర్వప్రయోగము. 207 పగ = శత్రువును, నిర్దేశించి = చెప్పి 208 అత్యారూఢప్రియభాషలన్ = అతి గౌరవములును ప్రియములును

క. పురుకుత్సుఁ డోపుననుచును, హరి యానతియిచ్చె మాకు నటుఁగాన సుధా
కరపుత్త్రి నీవు చని యా, వరనాథునిఁ దెచ్చి కావు నాగకులంబున్. 209

వ. నీవు మాకు నియ్యుపకారంబు సేయు మిట్లయిన నీకుఁ బ్రత్యుపకారంబు సేయు వార మని ప్రార్థించిన నొడంబడి నర్మదానది భూలోకంబునకువచ్చి మాంధాత పుత్త్రుం జూడఁగాంచి భుజంగభయాపనయార్థంబు గా నిష్టోపభోగంబులం దనుపు నట్లుగా నియ్యకొని రసాతలంబునకుఁ దోడి తెచ్చిన. 210

క. భుజగేశ్వరులు ధరిత్రీ, భుజునిం బూజించి కదనమున గంధర్వ
ప్రజలను మర్దింపు మథో, క్తిజాపలుకులు నిట్టివనుచు సమకట్టుటయున్. 211

మ. హరితేజోవిమలప్రతాపములచే నాప్యాయితుండై మహీ
శ్వరచూడామణి సంగరాంగణమునన్ షట్కోటిగంధర్వులన్
వరవజ్రప్రతిమానదారుణశరవ్రాతంబులం ద్రుంచి ని
ర్భరసంతోషము చేసెఁ బన్నగులకుం బాతాళలోకంబునన్. 212

వ. ఇవ్విధంబున రసాతలలోకంబునకు నిరాతంకంబు చేసి పన్నగేంద్రులవలన నిజకు లాభివృద్ధి యగునట్లుగా వరంబు వడసి నిజపురంబునకు వచ్చి సుఖంబుండె నంత.

క. తమకెల్లను గడునుపకా, రము చేసిననర్మదకు వరం బొసఁగ భుజం
గమవరులందఱు నానదిఁ, బ్రమదంబునఁ బూజచేసి పలికిరి దయతోన్. 214

తే. అంబ నీదివ్యనామధేయముఁ జతుర్థి, నమరఁజేసి నమఃపదాంతముగ నుభయ
సంధ్యలందును దప్పక స్మరణసేయు, నతని కెన్నఁడు విషమెక్కఁ దహులవలన.

వ. మఱియు నీదివ్యనామోచ్చారణంబు చేసినవారలకు భోజనసమయంబున విషంబు భుజియించిన నమృతంబగునని వరం బొసంగిన నొడంబడి నర్మదానది పురుకుత్సు కడకుం బోయి యతనియందు బద్ధానురాగయై యతని వరియించిన. 216

క. పురుకుత్సునకును రేవకుఁ, దరణిప్రతిమానుఁ డగుచు త్రసదస్యుఁడనన్
నరసుతుఁడుపుట్టె నతనికి, హరివిక్రముఁ డుదయమయ్యె ననరణ్యుఁడనన్. 217

క. ఆయనరణ్యుఁడు జన్మము, నేయంగా రావణుం డశేషబలాఢ్యుం
డై యేగుదెంచి దుర్జయుఁ, డై యజ్ఞముఁ జెఱిచి యతనియసువులు గొనియెన్.

వ. అయ్యనరణ్యునకు హర్యశ్వుండును హర్యశ్వునకు వసుమనుండును వానికిం ద్రియారుణుండును నతనికి సత్యవ్రతుండునుం బుట్టిరి. ఆసత్యవ్రతుండు త్రిశంకునామంబున వసిష్ఠుశాపంబునఁ జండాలుండై యుండె నక్కాలంబున. 219

సైనమాటలతో, ఆసన్న=(బాధింప)సమీపించిన. 209 సుధాకరపుత్రి =ఓ చంద్రునికూఁతురా. 210 భుజంగభయాపనయార్థంబు = పాముల భయమును పోఁగొట్టుట కొఱకు. 211 ధరిత్రీభుజునిన్ = రాజును, కదనమునన్ = యుద్ధమునందు. 212 ఆప్యాయితుఁడు = ఊరడింపఁబడినవాఁడు, చూడామణి = శిఖామణి - శ్రేష్ఠుఁడు, ప్రతిమాన = సమానమైన, నిర్భర = మిక్కిలి యధికమైన. 213 నిరాతంకంబు = నిర్భయము. 215 చతుర్థిన్ = చతుర్థీవిభక్తితో. 218 అసువులు =

సీ. ధరణిఁ బండ్రెండువత్సరము లనావృష్టియై మహాదుర్భిక్షమైన నాత్రి
శంకుండు వచ్చి విశ్వామిత్రుపుత్రమిత్రకళత్రములకు నిత్యంబు నడవి
మృగమాంసములు దెచ్చి మెఱసి చండాలప్రతిగ్రహమునకు ననుగ్రహింపఁ
డోయని కొంకి తా నొరు లెఱుంగకయుండ జాహ్నవితరిఁ దదాశ్రమసమీప
తే. వటమహీరుహశాఖనావటము గాఁగఁ, గట్టెఁ గౌశికుఁ డందుచేఁ గఱవుదీర్చి
వసుమతీనాథుఁ బరమపావనునిఁ జేసి, బొందితోడ నసురపురంబునకు ననిచె 220

వ. అట్టి త్రిశంకునకు హరిశ్చంద్రుండు పుట్టె. 221

సీ. సకలసంపదలు విశ్వామిత్రునకు నిచ్చి సత్యవ్రతంబు శాశ్వతము చేసె
బాహుగర్వమున సప్తద్వీపములఁ దనయాజ్ఞ చెల్లంగ రాజ్యంబు సేసె
నవ్యాహతైశ్వర్యుఁడై పెక్కువేలేండ్లు హరిమూర్తిఁ దాల్చి విఖ్యాతిఁ గాంచె
నర్థితో రాజసూయాశ్వమేధాదిమహాధ్వరంబులు పెక్కు లాచరించె
తే. నంతమున దేవలోకంబునందు నింద్రు, సరస సింహాసనంబున బెరసియుండె
నిఖిలమున ధర్మమార్గంబు నించి మించె, సాంద్రయశుఁడు హరిశ్చంద్రచక్రవర్తి.

వ. అట్టి హరిశ్చంద్రునకు లోహితాశ్వుండును వానికి హరితుండును వానికిఁ జం
చుండును నతనికి విజయవసుదేవు లన నిరువురును బుట్టి రందు విజయునకు
రురుండును రురునకు వృకుండును వృకునకు బాహుండునుం బుట్టిరి. 223

క. బాహుళ్యమహిమతో న, బ్బాహుఁ డయోధ్యాపురంబుఁ బాలింపంగా
హైహయులు మొదలుగా నృపు, లాహవమున నతనిరాజ్యమంతయుఁ గొనినన్.

క. ఆనృపతి నిండుగర్భిణి, యైనమహిషితోడ నౌర్వు నాశ్రమమునకున్
దీనతఁ జనియుండఁగ, నమ్మానినికి సపత్నియైన మగువ కడంకన్. 225

క. అర్భకుఁడు దనకుఁ గలుగని, నిర్భాగ్యత్వంబు దెలియనేరక కినుకన్
గర్భస్తంభంబుగ నా, గర్భిణికిన్ విషముఁ బెట్టెఁ గ్రౌర్యముతోడన్. 226

వ. ఇట్లు గర్భస్తంభంబై యేడుసంవత్సరంబు లుండునంత బాహుండు వయో
వృద్ధుండు గావున పరలోకగతుండయ్యె. 227

సగరునిచరిత్రము.

క. మృతుఁడైన ప్రాణవల్లభుఁ, జితిపై నిడి యగ్రమహిషి చిత్తములోనన్
ధృతిదళుకొత్తఁగఁ దానును, బతితో ననలంబుఁ జొరఁగఁ బయనం బయ్యెన్.

ప్రాణములు. 220 కొంకి = సంకోచించి, ఆవటము గాఁగన్ = అనుకూలముగా. 222 అవ్యాహతైశ్వర్యుఁడు = కొంచెమేనియుఁ గొఱఁతలేని యైశ్వర్యము కలవాఁడు, సరసన్ = వెంబడి, బెరసి = పొంది. 226 గర్భస్తంభంబుగన్ = గర్భము నిలఁబడిపోవునట్లు. 228 తళుకొత్తఁగన్ = ప్రకాశింపఁగా.-కళు

వ. అంత నతీతానాగతవర్తమానకాలత్రయవిజ్ఞానవిద్యాఖర్వుం డైనయౌర్వుండు
నిజాశ్రమంబు వెలువడివచ్చి యయ్యంబుజాక్షి నగ్నిప్రవేశంబు సేయకుండ
నివారించి యిట్లనియె 229

క. సుదతీ యేటికి సొదసొ, చ్చెదు నీయుదరంబులోని శిశువు విరోధి
ప్రదముఁడు వీర్యపరాక్రముఁ, డుదితార్కసమానుఁ డుర్వియొక్కఁడ యేలున్.

తే. సకలయజ్ఞంబులును జేసి చక్రవర్తి యై యనేకకుమారుల నర్థిఁ గాంచి
వంశకరుఁ డగుఁ గావున వలదు నీకు, నింత సాహసమన్న యయ్యిందువదన.

క. మరణంబు మాని పతికిం, బరలోకక్రియలు సేసి పరమానందో
త్కరమతితో నమ్మౌనీ, శ్వరు నాశ్రమభూమియందు వర్తించుతఱిన్. 232

క. కతిపయదినములలోన, య్యతివ గరముతోడఁ గూడ నాత్మజుఁ గనినన్
ధృతి నౌర్వుఁడు సగరుండని, యతనికి నామంబుచేసె నర్హస్థితితోన్. 233

వ. జాతకర్మాదిక్రియలు నిర్వర్తించి పెంచి చౌలోపనయనాదికృత్యంబు లుదాత్తం
బులుగా నడపి వేదశాస్త్రపురాణంబులం బ్రవీణుం జేసి యనేకశాస్త్రశిక్షాదక్ష
విద్యలు దెలిపి రథాశ్వగజారోహణాదు లైనరాజవర్తనంబుల నేకొంతయు
లేకుండ శిక్షించె. ఇట్లు కృతకృత్యుం డై సగరుండు జననికడకుం జనుదెంచి
యొక్కనాఁ డిట్లనియె. 234

క. జననీ యడవులనుండఁగ, మన కేటికి నెందుఁ బోయె మజ్జనకుఁడు నా
విని తల్లి పుత్రుతోడను, మునుకొని కన్నీరు దొరుఁగ మొగి నిట్లనియెన్. 235

క. తనయా యేమని చెప్పుదు, ననిలోపల హైహయాదు లగు రాజులు మీ
జనకుని గెలిచి సమస్తముఁ, గొని పాఱఁగఁ దోలి రట్టి ఘోరాటవికిన్. 236

వ. అనిపలికి సవతి తనకు గర్భస్తంభం బగునట్లుగా విషంబుఁ బెట్టుటయును వార్ధకం
బున రాజు పరలోకగతుం డగుటయు నౌర్వప్రసాదంబునఁ దమకు సకలరాజ్యం
బును దొల్లింటియట్ల యనుభవింపఁ గలుగుటయునుం జెప్పినఁ గోపించి 237

చ. మదమునఁ దండ్రిరాజ్యము సమస్తముఁ గొన్న విరోధివర్గముం
గదనములోనఁ జంపి త్రిజగంబునఁ గీర్తి వెలుంగునట్లు చే
సెద ననుచుం బ్రతిజ్ఞ దగఁ జేకొని హైహయవంశరాజులం
బొదివి నిశాతఘోరశరపుంజముల న్వధియింప బల్విడిన్. 238

వ. అంత శకయవనకాంభోజపారదపహ్లవాదిదేశంబులరాజులు ప్రాణభయార్తులై
తత్కులగురుం డైనవసిష్ఠు శరణుచొచ్చిన నమ్మునీంద్రుండు వారల నిజకులాచార
ధర్మంబులు విడిపించి జీవన్మృతులం జేసి సగరున కిట్లనియె. 239

గఁగానుట. 229 అఖర్వుఁడు = గొప్పవాఁడు. 230 ప్రదముఁడు = లెస్సగా అణఁగఁగొట్టువాఁడు. 234 ఉదాత్తంబులుగాన్ = ఘనములుగా. 238 పొదివి = ఆక్రమించి, నిశాతఘోరశరపుంజములన్ = చురుకుగల భయంకరములైన బాణసమూహములచేత, బల్విడిన్ = అతిశౌర్యముతో. 239 జీవన్మృతులన్ = బ్రతికియుం జచ్చినవారినిఁగా.

క. నీవింక వీరిఁ జంపకు, భూవల్లభ నీప్రతిజ్ఞ భూయిష్ఠముగా
జీవన్మృతులం జేసితి, నీవసుధేశ్వరులనెల్ల నిది యెట్లనినన్. 240

క. ధారుణిఁ దమతమవంశా, చారంబులు విడుచుటెల్లఁ జచ్చుట కాదే
వైరుల జీవన్మృతు లగు, వారల నెవ్వారుఁ జంపవలదు నరేంద్రా. 241

వ. అదియునుం గాక ప్రాణభయార్తులై శరణుచొచ్చినవారిని రక్షించుటకంటెఁ బరమధర్మంబు లేదు. విశేషించి మద్వచనంబు లంఘనీయంబు గాదు గావున వీరియందు బ్రతిజ్ఞాభంగంబున నైనదోషంబు లేదు వీరియందుఁ గోపోపశమంబు సేయుమనిన గురువచనంబు లభినందించి యారాజులం గాచి విడిచె నాటనుండియు యవనులు ముండితోత్తమాంగులును శకులర్ధముండితులును పారదులు ప్రలంబకేశులును ప్లవులు శ్మశ్రుధరులును కాంభోజు లస్వాధ్యాయపరులును నై నిజకులాచారపరిత్యాగంబు చేసి బ్రాహ్మణులచేత విడువంబడి మ్లేచ్ఛులై రివ్విధంబున సగరుండు విజయసంపన్నుండై స్వాధిష్ఠానంబునకు వచ్చి రాజ్యాభిషిక్తుండై సప్తద్వీపసమేతంబుగా మహీమండలంబుఁ బరిపాలించుచుండి. 242

తే. వినతకును గశ్యపునకును, దనయలైన, సుమతియు విదరరాజన్యసుతసుకేశి
యిరువురును భార్యలై రమణీయసురత, సుఖవినోదంబు లొనరింప క్షోణి యేలె.

క. అంతట నాసగరమహీ, కాంతుఁడు పుత్రార్థియై వికాసప్రీతిం
గాంతలు దానును నౌర్వుని, రంతరమును సేవచేసి యారాధింపన్. 244

క. ఒకసతికి వంశవర్ధను, నొకతనయుని నిత్తు నొకపయోరుహాసమనే
త్రకు నఱువదివేవురుపు, త్రకుల నొసఁగువాఁడ ననుచు దాపసి పలికెన్. 245

క. పలికిన విదర్భనందన, కులదీపకు నొక్కసుతునిఁ గోరుకొనియె ని
మ్ముల నఱువదివేవురు తన, యులఁ గాశ్యపి కోరె మునియు నొసఁగెం బ్రీతిన్.

వ. ఇవ్విధంబున నౌర్వప్రసాదబునం జేసి కతిపయకాలంబునకు సుకేశికి నసమంజసుఁ డనుకుమారుం డొక్కరుండును సుమతికి నఱువదివేవురుకుమారులు జన్మించి పెరుగుచుండ నసమంజసుండు బాల్యంబుననుండియుఁ బాపకర్మపరుండై తమ్ములుం దానును సాధుజనంబుల బాధించుచుండఁ దండ్రికి నసహ్యంబయ్యెను భావికాలంబున బుద్ధిమంతుండగునో యనునాసం జేసి సంప్రాప్తయౌవనుం డగునంతకుం బెనిచిన నతఁ డంతకంతకు దుర్గుణంబులు విడువక వర్తించుచున్న నయ్యసమంజసునకు నంశుమంతుం డనుకుమారుండు జన్మింపఁ బౌత్రపరిగ్రహంబుఁ జేసి పాపాత్ముం డైనకుమారుని వెడలనడిచిన. 247

---

240 భూయిష్ఠము=అంతట వ్యాపించినది. 242 లంఘనీయంబు = దాఁటఁదగినది, అభినందించి= కొనియాడి - ఆదరించి యనుట, అర్ధముండితులు = సగము గొఱుగఁబడినవారు, ప్రలంబకేశులు= మిక్కిలి వ్రేలుచున్న తలవెండ్రుకలుకలవారు, శ్మశ్రుధరులు=గడ్డము మీసమును ధరించినవారు, స్వాధిష్ఠానంబునకున్ = తనయునికిపట్టునకు. 247 కతిపయకాలంబునకున్ = కొంతకాలమునకు, అస

క. అసమంజసచరితుం డగు, నసమంజసు నట్లతమ్ము లందఱు నతిపా
పసమన్వితమానసులై, వసుమతిఁ గలగుండుపెట్టి వర్తించి రొగిన్. 248

క. యాగములు చెఱిచి తపములు, సాగంగా నీక సాధుజనమార్గపరి
త్యాగక్రియ లొనరించిన, సాగరులం జూచి సుర లసహ్యాత్మకులై. 249

తే. సకలవిద్యామయుండును సంహృతాఖి, లాఘుఁడును భగవంతుఁడు నంబుజేక్ష
ణాంశసంభూతుఁడును నైనయట్టి కపిల, సంయమీశ్వరు కడ కేగి శరణుసొచ్చి.

ఆ. ధర్మహీనులై యధర్మోపలక్షణ, దారుణక్రియావిహారులైన
సగరసుతులదుష్టచరితంబు లేర్పడ, విన్నవించి మఱియు విబుధవరులు 251

ఆ. దుష్టశిక్షణమును శిష్టరక్షణమును, నర్థిఁ జేయఁబూని యవనియందు
నవతరించినట్టి హరిమూర్తి వగుట నీ, కెఱుఁగఁ జెప్పవలసె నింతవట్టు. 252

వ. ఇద్దురాత్ములచేత జగంబు లేమిగాఁగలవొకో యనినఁ గపిలమహాముని దేవ
తల కిట్లనియె. 253

తే. పాపకర్ములై యొరుల కుపద్రవములు, సేయువారల దైవంబు చెఱుచుఁగాన
వారి నెవ్వరుఁ జెఱుపంగవలదు దమకు, హానివృద్ధులు పాపపుణ్యములఁ గలుగు.

వ. కావున నల్పకాలంబున సగరసుతులు దమ్ముందార వినాశంబై పోవంగలవారు
మీరు పొండని యమ్మునీంద్రుండు తపంబు సేయుచుండె నంత. 255

ఆ. సగరుఁ డశ్వమేధసవనంబు గావింప, దీక్షఁబూని యశ్వరక్షణార్థ
మాత్మసుతులఁ బనుప నఱువదివేవురు, నాతురంగమంబు నరయు నపుడు. 256

చ. అనిమిషదూత యొక్కఁడు రయంబున నానరనాథసూనులన్
గను మొఱఁగించి యజ్ఞతురగంబును భూమిబిలంబులోనికిం
గొని చని నాగలోకమున ఘోరతపం బొనరించుచున్న స
జ్జనుతమూర్తి యాకపిలసంయమియాశ్రమభూమిఁ గట్టినన్. 257

చ. తురగముఁ గాన కానృపసుతుల్ పటుబాహుబలప్రతాపులై
యురుతరశక్తితో నవని నొక్కొకఁ డొక్కొకయోజనాయతం
బురవడిఁ ద్రవ్వి కానక మహోగ్రతఁ బన్నగలోకమంతయుం
దిరుగుచు నచ్చటం గనిరి దివ్యమునిం గపిలున్ మహాత్మునిన్. 258

హ్యంబు = సహింపరానిది, భావికాలంబునన్ = రాఁగలకాలమున. 248 అసమంజసచరితుఁడు = చెడ్డనడవడికలవాఁడు, కలగుండుపెట్టి = కలఁతపెట్టి. 249 అసహ్యాత్మకులు = ఓర్వలేనిమనసుగలవారు. 250 సంహృతాఖిలాఘుఁడు = సంహరింపఁబడిన యెల్లపాపములుగలవాఁడు - ఎల్లపాపములను తొలఁగించినవాఁడు, భగవంతుఁడు = షడ్గుణైశ్వర్యసంపన్నుఁడు. 251 అధర్మోపలక్షణదారుణక్రియావిహారులు = అధర్మమును సూచించునట్టి భయంకరమైన పనులయందు వినోదముగా తిరుగువారు. 252 ఇంతవట్టు=ఇదంతయు. 255 తమ్ముందార=తమంతటఁ దామే. 257 కనుమొఱఁ

వ. ఇట్లనతిదూరంబున శరత్కాలదివాకరుండునుంబోలె ననవరతతేజోవిభాసితుండై యశేషదిశాసముద్యోతమానుం డగునమ్మునీంద్రు నాశ్రమంబునంగట్టియున్నయధ్వరాశ్వంబుఁ బొడగని సముద్యతాయుధహస్తులై యతనిం బరివేష్టించి. 259

క. మనతండ్రి యధ్వరాశ్వముఁ, గొనివచ్చిన దొంగవీఁడె గుఱ్ఱముతోడం
జనఁ జోటులేక నిక్కపు, మునిగతి నున్నాఁడు వీని మోఁదఁగవలయున్. 260

ఉత్సాహము. అనుచు బెట్టిదంబులాడునవనినాథసూనులం
గినిసి మౌనిముఖ్యుఁ డగ్నికీలగ్రమ్ముచుండు లో
చనకటాక్షవీక్షణములఁ జలనవృత్తిఁ జూచినన్
దనువులందు నగ్నిపొదువ దగ్ధమైరి వారొగిన్. 261

తే. ఇవ్విధంబునఁ గపిలమునీంద్రు కోప
పావకముచేతఁ బుత్రులు భస్మమైన
వార్త సగరుండు విని శోకవార్ధి మునిఁగి
యధ్వరాశ్వంబుఁ గొని తేర నంశుమంతు. 262

వ. పనిచిన నయ్యసమంజసపుత్రుండు నరిగి. 263

ఆ. సగరసుతులు మున్ను చనినమార్గమునంద, యరిగి కపిలమౌని నర్థిఁ గాంచి
పరమభక్తితోడఁ బ్రణమిల్లి కరములు, మొగిచి పెక్కుచందముల నుతింప. 264

క. కపిలుఁడు ప్రసన్నమతియై, నృపనందనుఁ జూచి పుత్ర నీ కీహయమున్
గృపతో నిచ్చితిఁ గొనిపో,యి పితామహు నశ్వమేధ మీడేర్పు మొగిన్. 265

వ. అనిన నంశుమంతుండు కృపాయత్తచిత్తుం డైనయమ్మునీంద్రునకుఁ గృతాంజలియై దేవా బ్రహ్మదండోపహతులైనమత్పితృవర్గంబులకు స్వర్గప్రాప్తికరం బైనవరంబుఁ బ్రసాదింపవలయు ననిన నతం డిట్లనియె. 266

శా. నీపౌత్రుండు భగీరథుం డతితపోనిష్ఠాపరుండై త్రిలో
కీపూతం బగువేల్పుటేటి జిలఁ జెలంగించుం దదీయాంబువుల్
పైపైఁబర్వఁగ నస్థిభస్మనికరప్లావం బగున్ నీపితృ
స్తోమాపాలావళి కంతటం గలుగుశశ్వత్స్వర్గసౌఖ్యోన్నతుల్. 267

ఉ. పూని ముకుందుపాదమునఁ బుట్టి జగత్పరిపూత యైనగం

గించి=వీమటించి - ఇది యపూర్వప్రయోగము. 259 అశేషదిశాసముద్యోతమానుఁడు=ఎల్లదిక్కులను ప్రకాశింపఁజేయుచున్నవాఁడు, సముద్యతాయుధహస్తులు = ఎత్తఁబడిన ఆయుధములు చేతులందుఁగలవారు. 261 బెట్టిదంబులు = పరుషవాక్యములు. 267 త్రిలోకీపూతంబు = మూఁడులోకములను పావనములనుగాఁ జేయునది, వేల్పుటేఱు = దేవగంగ, చెలంగించున్ = ప్రవహింపఁజేయును, ప్లావంబు = తడియుట, శశ్వత్స్వర్గసౌఖ్యోన్నతులు = మేలైన స్వర్గసుఖముయొక్క ఘనతలు. 268 జగత్పరిపూత = లోకమును పరిశుద్ధమునుగాఁజేయునది, అరిది = దుర్లభము

గానదిలోపలఁ మునుఁగఁ గల్గిన శాశ్వతనాకసౌఖ్యముల్
మానక గల్గుచే యరిది మర్త్యులయంగములందు నొక్కచే
దేనియు నజ్జలంబు లొకయించుక సోఁకినఁ గల్గు స్వర్గమున్. 268

క. అని యిట్లు పలికి యానృప,తనయునిఁ బొమ్మనిన నతఁడు తాపసికి ముదం
బున మ్రొక్కి యశ్వరాశ్వముఁ, గొనివచ్చి పితామహునకుఁ గొమ్మని యిచ్చెన్.

ఆ. సగరచక్రవర్తి శాస్త్రమార్గంబున, నశ్వమేధయజ్ఞ మాచరించె
జలధి నాటనుండి సాగరుం డనుపేర, వినుతికెక్కె సగరతనయుఁ డయ్యె. 270

వ. సగరుపరోక్షంబున నంశుమంతుండు రాజ్యాభిషిక్తుం డయ్యె నతనికి దిలీపుండు
పుట్టె నతనికి భగీరథుండు జన్మించె. 271

క. ఘన మైనతపము పెంపున, ననిమిషనది నిలకుఁ దెచ్చి యఖిలము నెఱుఁగం
దనపేరను భాగీరథి, యనునామముఁ గలుగఁ జేసె నతఁ డావనికిన్. 272

వ. అట్టి భగీరథునకు సుహోత్రుండును సుహోత్రునకు నాభాగుండును నాభాగు
నకు నంబరీషుండును నంబరీషునకు సింధుద్వీపుండును సింధుద్వీపునకు నయుతా
యువును నయుతాయువునకు ఋతుపర్ణుండునుం బుట్టె రట్టిఋతుపర్ణుం డక్షవిద్యా
ప్రవీణుండై జూదంబున రాజ్యంబుఁ గోలుపోయిన నలచక్రవర్తికి సాహాయ్యంబు
చేసి తపోమహత్త్వంబున రాజఋషియయ్యె నట్టిఋతుపర్ణునకు సర్వకాముం
డును సర్వకామునకు సుదాసుండును సుదాసునకు మిత్రసఖుండునుం బుట్టె రట్టి
మిత్రసఖుండు రాజ్యంబుసేయుచుండి యొక్కనాఁడు. 273

క. కానకు వేఁటాడఁగ నా, భూనాథుఁడు వోయి రెండుపులుల మహోగ్ర
ధ్వాన మొనరించుచుండెడు,వానిం బొడగాంచి చేరవచ్చి మనములోన్. 274

క. ఈకోలుపులులకతమున, నీకాననమున మృగంబు లెవ్వియు లేవం
చాకరశరమున నందొక, భీకర మగుమృగముఁ బడఁగఁ బెలుచన నేయన్. 275

క. దనుజాకృతి నాబెబ్బులి, తనువు విడిచె నున్నయదియు ధరణీపతి దా
విన దీనికిఁ బ్రతికారం, బొనరించెద నీవు మఱవకుండు మటంచున్. 276

క. పగచాటుచు దనుజుండై, యొగసి చనియె నపుడు విస్మయాభూతాత్ముం
డగుచుఁ దనరాజధానికి, మగుడం జనుదెంచి నృపకుమారుం డుండెన్. 277

సౌదాసుండు వసిష్ఠశాపంబున నరమాంసభక్షకుం డగుట.

వ. అంత నాసౌదాసుండు నిజకులాచార్యుం డైనవసిష్ఠుండు పురోహితుండుగా

271 పరోక్షంబునన్ = అనంతరము. 272 పెంపునన్ = అతిశయముచేత. 275 కోలుపులులు = పెద్ద పులులు, పెలుచనన్ = దురుసుతనముతో. 276 బెబ్బులి = పెద్దపులి, ఉన్నయదియు = మఱియొక పెద్దపులియును. 277 పగచాటుచున్ = విరోధమును ప్రసిద్ధపఱచుచు, విస్మయాభూతాత్ముండును =

యజ్ఞంబు నేసె నయ్యజ్ఞసమాప్తదివసంబున నమ్మునీంద్రుం డనుష్ఠానార్థంబుగాఁ
జనినసమయంబు వేచి. 278

క. మును పగచాటుచుఁ బోయిన, దనుజుండు వసిష్ఠురూపుఁ దాల్చి ధరిత్రీ
శునికడకుఁ జని రహస్యం,బున నరమాంసంబుతోడి భోజన మడిగెన్. 279

చ. జనపతి యట్లకాక యని సమ్మతిచేసెను సూపకారుఁడై
దనుజుఁడువచ్చి యవ్విభుమతంబున మానవమాంస మిమ్ముగాఁ
గొని చని వండి బంగరపుఁగోరను గోరికమీఱఁ బెట్టి య
మ్మునిపతి కిమ్మటంచు నృపుముందఱఁ బెట్టి యదృశ్యుఁడై చనెన్. 280

ఆ. అంత నవ్వసిష్ఠుఁ డరుదెంచి భోజన, మర్థిఁ జేయునప్పు డవ్విభుండు
మునికిఁ గడురహస్యమున నరమాంసంబుఁ, దెచ్చిపెట్టె మీఁదు దెలియలేక.

క. మౌనీశ్వరుండు దానిన్, మానవమాంసంబుగా సమంజసదివ్య
జ్ఞానమునఁ దెలిసి యోనృప, సూనునెడం దప్పులేమిఁ జూడక కినుకన్. 282

ఉ. శ్రీకరమైనపుణ్యములఁ జెందఁగ ఘోరతపంబు సేయఁగా
మాకు నభోజ్యమైననరమాంసము బెట్టుట యాసురంబు నీ
వీకపటంబుఁ జేసితివి యింతటనుండియు రాక్షసత్వముం
జేకొని యిట్టిభోజనము సేయు మటంచు శపించె నుగ్రుఁడై. 283

వ. ఇట్లు శపించినవసిష్ఠునకు నరేంద్రుం డిట్లనియె. 284

తే. నీవ కావె మునీశ్వర నేటిరేపు, మనుజమాంసంబుతోడి భోజనము నన్ను
నడిగినాఁడవు నీ విప్పు డదితలంప, కేల శపియించితివి కృప యింతలేక. 285

వ. అనిన నమ్మునీంద్రుండు క్రమ్మఱం దనయోగసమాధిం జూచి రాజువలన నపరా
ధంబు లేకుండు టెఱింగి పండ్రెండువత్సరంబులకు శాపమోక్షణం బగునని
యనుగ్రహించిన శాపానుగ్రహంబులు గైకొని నరేంద్రుండు మునీంద్రున
కిట్లనియె. 286

ఆ. నిరపరాధి నన్ను నిష్కారణము శపి,యించినాఁడ వింక నీవు సూర్య
కులము భూపతులకు గురువవుగాఁగ స్వర్గాఁడవుగాక నవయుచుందుగాక. 287

క. అని ప్రతిశాపజలంబులు, గొనఁగా నపు డెఱిఁగి యతనికులసతి మదయం
తి నరేశ్వర యోహోహో,యను నే గురువునకు నలిగి శాపం బీయన్. 288

వ. అని నివారించిన నతండు మనసువిఱిగి యాశాపజలంబులు భూనభంబులం జల్లిన
లోకంబులకు నుపద్రవం బగునని తనపాదంబులయంద చల్లుకొనిన నాత్మీయకో
పానలాశ్రితంబు లైనయాజలంబులచేతం దనపాదంబులు దగ్ధచ్ఛాయ లైన

ఆశ్చర్యము నొందినమనసుగలవాఁడు. 278 వేచి=కనిపెట్టి. 280 ఇమ్ముగాన్=బాగుగా, బంగ
రపుఁగోరన్ = బంగారుగిన్నెయందు. 283 ఆసురంబు = అసురకృత్యము. 285 నేటిరేపు =
ఈదినము ప్రాతఃకాలమున. 287 నిరపరాధిన్ = తప్పులేనివానిని, నవయుచుండు = అలయుచుం
డువు. 289 ఆత్మీయకోపానలాశ్రితంబులు = తనకోపమనెడు నిప్పును ఆశ్రయించినవి - కోపా

కల్మాషత్వంబున నుపగతంబయ్యె నట్టికారణంబున నారాజు కల్మాషపాదుండయ్యె నంత. 289

ఉ. అమ్ముని శాపదోషమున నాసురవృత్తి నతండు రాత్రికా
లమ్ములయందుఁ జేరడవులన్ నరులన్ వధియించి మాంసముల్
సమ్మతిమై భుజించి దివసంబుల మానుషభంగి నుండు ని
ట్లమ్మనుజేంద్రచంద్రుని భయంకరవేషముఁ జెప్పఁ జిత్రమా. 290

సీ. ఇవ్విధంబున నన్నరేంద్రుండు రాక్షసాకారంబుతోడ నరణ్యాననముల
నొంటిమైఁ దిరుగుచు నున్నకాలంబునం దొకనాఁడు బ్రాహ్మణుం డొక్కరుండు
ఋతుమతి యైనట్టి సతితోడ సుఖకేళిగావించు చున్నయక్కాల మెఱిఁగి
పటువేగమున వానిఁబట్టి వధింపంగఁ బఱతెంచుకల్మాషపాదుఁ జూచి
తే. భయముతోడ వెఱచి పఱచుచునుండ నా, రక్కసుండు విప్రు నుక్కణంగఁ
బట్టుకొనిన నతనిభార్య శోకించుచు, నతనికడకువచ్చి యర్థిఁ బలికె. 291

క. లోకస్తుతమిత్రసఖాఖ్యాకుఁడవు మహాత్ముఁడవు దయామూర్తివి యి
క్ష్వాకుకులాధారుండవు, నీకేటికి విప్రుఁ జంపి నెత్తురు ద్రావన్. 292

వ. నీవు ధర్మసుఖాభిజ్ఞుండవు గావున నీ వెఱుంగనిధర్మంబు లేమిగలవు నేను ప్రాణవల్లభునివలన సురతసుఖంబులఁ దృప్తింబొందక యున్నదానఁ గావున నాకుం బతిదానంబు సేయుము బ్రాహ్మణహత్య మహాపాతకం బిట్టి నీచకర్మంబులు ధర్మంబులుగావని పెక్కువిధంబులం బ్రార్థించుచుండ నప్పాపాత్ముండు.

క. పులి పసరముఁ జంపినగతి, బలువిడి బ్రాహ్మణునిఁ జంపి భక్షించిన యా
తులువం గనుఁగొని బ్రాహ్మణకులసతి నిలుపంగరాని కోపవశమునన్. 294

తే. నిర్దయాత్మక నాపతి నిరపరాధి, జంపితివిగాన నీవును సతులతోడి
సంగతికిఁ బోయినప్పుడ చత్తువనుచు, శాపమిచ్చి యగ్నిప్రవేశంబుచేసె. 295

వ. ఇవ్విధంబున నారాజుచేసిన యన్యాయంబునకు సకలభూతంబులును హాహాకారంబుల నాక్రోశించె నప్పుడు. 296

క. మునివరుశాపంబున న, జ్జననాథుఁడు పదియు రెండుసంవత్సరముల్
దనుజుండై దుష్కర్మము, లొనరించె జగంబులెల్ల నోహో యనఁగన్. 297

క. ఘను లైనవసిష్ఠమహా, ముని ముఖ్యులువచ్చి నృపతి మొక్కలమునఁ జే
సినపాతకములు శాంతిగ, ఘనయజ్ఞముఁ జేసి సుకృతిఁ గావించి రొగిన్. 298

వ. ఇట్లు నిష్కల్మషుండైన కల్మాషపాదుండు. 299

స్నిచే వేఁడిమి నొందినవి, దగ్ధచ్ఛాయలై = కాలినవర్ణముగలవికాఁగా, కల్మాషత్వంబున్ = చిత్రవర్ణత్వమును, ఉపగతంబు = పొందఁబడినది. 290 దివసంబులన్ = పగటివేళలయందు. 291 పటువేగమునన్ = మిక్కిలి వడిగా, ఉక్కణంగన్ = చిక్క. 292 మిత్రసఖాఖ్యాకుఁడవు = మిత్రసఖుఁడను పేరుగలవాఁడవు. 298 మొక్కలమునన్ = ముష్కరత్వముచేత.

ఉ. ఇమ్ముల భూమియంతయును నేలుచు నాత్మవధూటితోడ సౌ
ఖ్యమ్ములు గోరియున్న మదయంతియుఁ దొల్లిటి విప్రకాంతశా
పమ్మెఱిఁగించి నీకు నిది ప్రాణభయం బగునన్న నాత్మలో
నుమ్మలికించుచున్ సతుల నొల్లకయుండెను మందుకైవడిన్. 300

వ. ఇట్లు స్త్రీసంగమపరాఙ్ముఖుండై పెద్దకాలంబు రాజ్యంబుచేసి సంతానార్థంబుగా వసిష్ఠుఁ బ్రార్థించి తనభార్య యైనమదయంతిని సమర్పించిన నమ్మునీంద్రుం డయ్యింతికి గర్భాధానంబు చేసి బలపరాక్రమసంపన్నుం డైనకుమారుండు జన్మించు నని చెప్పి చనియె నంత 301

ఆ. అధిపుకాంత గర్భమై యేడుసంవత్స, రంబు లుండి పుత్రరత్న ముద్భ
వింపకున్నఁ జాల వేసఱి భరియింప, లేక యొక్కనాఁడు భీకరముగ. 302

తే. అశ్మమునఁ దనగర్భమయ్యంబుజాక్షి, పొడిచికొనుటయు జన్మించెఁ బుత్రకుండు
వాని కశ్మకుఁ డనునభిధాన మర్థిఁ, జేసి నవయౌవనంబునఁ జెలఁగుటయును

క. ఆకల్మాషపదుం డ, స్తోకముదముతోడఁ దనదుసుతు నశ్మకునిన్
సాకేతరాజ్యవిభవము, చేకొన నియమించి తపము సేయంబోయెన్. 304

క. ఆయశ్మకుండు రాజై, యాయతముగ భూమి యేలె నాతనికిసుతుం
డై యుదయించెను మూలకుఁ, డాయవనిపుఁ డుర్వియేలె నాకాలముననన్. 305

ఉ. రాజుల నందఱం బరశురాముఁడు ద్రుంచెడునాఁడు వాఁడు ఘోరా
జి నెదుర్కొనన్ వెఱచి ప్రాణభయంబున నగ్నవేషకాం
తాజనకోటిలో నొదిఁగినన్ వనితాసముఁ డంచుఁ గాచి యా
రాజులవైరి వోరెు సమరంబున నన్యనృపాలహింసకున్. 306

వ. ఇట్లు నారీజనరక్షితుం డగుటంచేసి యామూలకుండు నారీకవచుండనం బరఁగె నట్టినారీజనకవచునకు నిలబిలుండును వానికి ఖట్వాంగదిలీపుండును బుట్టిరి. అద్దిలీపుండు రాజ్యంబు చేయుసమయంబున. 307

మ. చల మొప్పారఁగ దేవదానవులకున్ సంగ్రామరంగంబు వా
టిలినన్ దేవగణంబు లయ్యసురకోటిన్ మార్కొనన్ లేక
భీతిలి ఖట్వాంగదిలీపభూమిపతి నర్థిం దెచ్చి విద్వేషులం
గలనం జంపి జయంబు చేకొని భుజాగర్వంబు లేపారఁగన్. 308

ఆ. ఉన్నయవసరమున మన్నించి వేల్పులు, వరము వేఁడుమనిన వసుమతీశుఁ
డట్లయేని నాకు నాయుఃప్రమాణ మెం, తనిన రెండుగడియ లనిరి సురలు. 309

ఉ. నవ్వి మహీశుఁ డాసురగణంబులఁ గన్గొని యట్లయేని నే
నవ్వర మొల్ల నన్నునుపుఁ డంచుఁ బసిండివిమాన మెక్కి తా

300 ఉమ్మలికించుచున్ = విచారపడుచు. 303 అశ్మమునన్ = రాతితో. 308 కలనన్ = యుద్ధరంగమునందు, ఏపారఁగన్ = అతిశయింపఁగా.

నువ్వన నచ్చరల్ గొలువ నుర్వికివచ్చి ముహూర్తమాత్రలో
మవ్వపు టైహికక్రియలు మాని పరాపరతత్వవేదియై. 310

తే. వమస బ్రహ్మాదులకునైన వశముగాని
సచ్చిదానందయోగవాసనలఁ బొదలి
యొకముహూర్తములో నృపాలకుఁడు మిగుల
విష్ణుసాయుజ్యమునఁ బొందె విస్మయముగ. 311

క. ఆరాజు యోగవిద్యా, సారస్యముఁ జూచి మెచ్చి సత్తర్షులు కై
వారములు సేయుచుండుదు, రారయ నొక్కొక్కవేళ నలరుచుఁ దమలోన్.

క. ఏపున నొక్కముహూర్తము, లోపల గైకొనియె విష్ణులోకసుఖంబుల్
తాపసులీ ఖట్వాంగది, లీపుని సరిగారు యోగలీలాప్రౌఢిన్. 313

క. అని యిట్లు నేటికాలముఁ, గొనియాడుదు రాదిలీపకువలయపతికిం
దనయుండు రఘునృపాలుఁడు, జనియించె నతిప్రతాపసంపద మెఱయన్. 314

ఉ. ఆరఘుభూమిభర్తసుతుఁడై జనియించె నజుండు వానికిం
దోరపుకీర్తిచే దశరథుం డుదయించె నతండు వైరి దు
ర్వారపరాక్రమక్రమనివారణకారణమండలాగ్రుఁడై
ధారుణియెల్ల నేలె విదితంబుగ షష్టిసహస్రవర్షముల్. 315

శ్రీరామచరిత్రము

క. ఆదశరథేశునకు దా, మోదరుఁడు త్రిలోకరక్షణోద్యమలీలం
గాదె తనమూర్తి నాలుగు, భేదంబులుగా జనించెఁ బెం పేపారన్. 316

క. ఇల విష్ణుమూర్తివలనన్, నలువొందిన రామలక్ష్మణభరతశత్రు
ఘ్నులు బాహాబలదర్పో, జ్జ్వలులై విలసిల్లుచున్న వారలలోనన్. 317

ఉ. భూచరఖేచరాభినుతపుణ్యుఁడు రాముఁడు శైశవంబునం
దేచినతాటకన్ రణమహిం బడనేసి సుబాహు నొక్కనా
రాచమునన్ వధించి ప్రమదంబున నంబుధిలోఁ బడంగ మా
రీచుని నొంచి కౌశికు వరించినయజ్ఞముఁ గాచెఁ బెంపుతోన్. 318

---

310 ఉవ్వనన్ = తటాలున, మవ్వపు = మనోజ్ఞమైన. 312 సారస్యము = సరసత్వము, కైవారములు = స్తోత్రములు. 313 ఏపునన్ = ఉత్సాహముతో. 315 వైరి...మండలాగ్రుఁడు = శత్రువులయొక్క అడ్డగింపరాని పరాక్రమమర్యాదను పోఁగొట్టుటకు హేతువైనఖడ్గముగలవాఁడు-అణఁపరానిశత్రువుల పరాక్రమమును అణఁచినవాఁడనుట. 316 పెంపు = గౌరవము. 318 భూచరఖేచరాభినుతపుణ్యుఁడు = భూమియందు సంచరించునట్టి మనుష్యులచేత ఆకాశమున సంచరించునట్టి దేవతలచేతను కొనియాడఁబడిన ధర్మముగలవాఁడు, శైశవంబునందున్ = శిశుత్వమునందు-పసితనమునందే, ఏచిన=చెలరేగిన, నొంచి=నొప్పించి.

తే. గౌతమునిశాపదోషంబుకతన నడవి
యందుఁ బాషాణమైయున్న యయ్యహల్యఁ
దనపదాంగుష్ఠసంభూతధారుణీప
రాగదర్శనమునఁ బాపరహితఁ జేసె. 319

చ. జనకుఁడు మెచ్చఁగా హరునిచాపము రూపఱఁజేసి పెంపుతోఁ
దనభుజవీర్యశుల్కముకతంబున సీత నయోనిజాతనే
ర్పున వరియించి హైహయపురోగఘరాజకులాంబుదప్రభం
జను జమదగ్నిసూనుభుజసత్వమపాస్తముచేసె ధీరతన్. 320

ఉ. ఆతతరాజ్యవైభవవిహారసమంచితమైనయీధరి
త్రీతల మేలనొల్లక ధృతిం దలిదండ్రులయాజ్ఞయూఁది యా
సీతయు లక్ష్మణుండును భజింపఁగఁ గాననభూమియందు సం
ప్రీతిమెయిన్ వసించె మునిబృందము లెల్లను సంతసిల్లఁగన్ 321

చ. అనిమొనలో విరాధుఁ దెగటార్చి భయంకరవృత్తితోడ శూ
ర్పణఖను భంగపెట్టి పటుబాణములన్ ఖరదూషణాదిదై
త్యనికరముం జతుర్దశసహస్రరథంబుల మేటివీరులన్
దునిమి కబంధుఁ జంపి రిపుదుర్జయు వాలి నడంచె నర్థితోన్. 322

క. తపనజుఁ డగుసుగ్రీవునిఁ, గపిరాజ్యంబునకు రాజుఁగాఁజేసి దశా
స్యపురంబునఁ జెఱఁజిక్కిన, విపులాసుతఁ జూడఁ బ్లవగవిభు హనుమంతున్.

వ. పనిచి సీతావృత్తాంతంబు దెలిసి. 324

చ. అలఘుమతిన్ మహావనచరావళి డెబ్బదిరెండువెల్లువల్
గొలువఁగ నేగివారినిధిఁ గొండలచేతను గట్టి లంకపై
బలువిడి సేనతో విడిసి బాహుపరాక్రము లైనదైత్యులం
గలహములోఁ గులక్షయముగా నొనరించె మహానుభావుఁ డై. 325

ఉ. రావణకుంభకర్ణులశిరంబులు వజ్రసమానదారుణా
స్త్రావళిపాలుసేసి యనలార్చులఁ బావనరైనజానకీ
దేవి నశేషదేవగణదివ్యమునిస్తవనీయశీలన

---

319 సంభూత=పుట్టిన. 320 రూపఱఁజేసి = స్వరూపనాశముచేసి - విఱిచి, శుల్కము = ఓలి హైహయ...ప్రభంజనుక్ = హైహయవంశస్థులు మొదలుగాఁగల రాజసమూహములనెడు మేఘము లను పడఁగొట్టుట యందుగాలివంటివాఁడైన, అపాస్తముచేసెను = అణఁచెను. 321 ఊఁది =అవలంబించి, భజింపఁగన్ = సేవింపఁగా. 322 తెగటార్చి=చంపి, రిపుదుర్జయుఁన్=శత్రువులకు జయింపరానివానిని, అడంచెన్=చంపెను. 323 తపనజుఁడు = సూర్యునికొడుకు, విపులాసుతన్= భూపుత్త్రిని—సీతను, ప్లవగవిభున్ = వానరశ్రేష్ఠుని. 325 వెల్లువలు=వాహినులు, (వాహిని=81 రథములు, 81 ఏనుఁగులు, 243 గుఱ్ఱములు, 405 గుఱుపదాతులునుగలసేన) బలువిడిన్ = అతిశౌర్యముతో. 326 అనలార్చులన్ = నిప్పుమంటలచేత, సద్భావము=శ్రేష్ఠత్వము. ఎలర్పన్ = చిగుర్పఁ

ద్భావ మెలర్పఁ గైకొని యపారకృపామహిమాభిరాముఁ డై. 326

తే. పక్షికంధరుతమ్మునిఁ బరమభాగ, వతు విభీషణుఁ దనకీర్తి వసుధఁ గలుగు
నంతకాలంబు లంకకు నధిపుఁ జేసి, యయ్యయోధ్యాపురంబున కరుగుదెంచి.

మ. జగదానందచరిత్రుఁ డై మెఱసి రాజ్యం బర్థిఁ బాలించుచో
నొగి గంధర్వుల మూఁడుకోట్లభరతుం డుగ్రాజిలోఁ జంప దు
ష్టగణాధ్యక్షు మధుపుత్రకు లవణునిన్ శత్రుఘ్నుఁ డేపారి యా
శుగజాలంబులఁ జంపి యాతనిపురిన్ శోభిల్లఁ దా నేలఁగన్. 328

వ. ఇట్లు పెంపున బలపరాక్రమధుర్యులై రామలక్ష్మణభరతశత్రుఘ్నులు దుష్టనిగ్రహ
శిష్ట ప్రతిపాలనంబు సేయుచుఁ బదునొకండు వేలసంవత్సరంబులు రాజ్యంబు
చేసి సుఖంబు లనుభవించుచు నంత్యంబునఁ గోసల రాజ్యంబునంగల నానావర్ణ
జనంబులతోడ దివంబునకుం జనిరి. 329

సీ. రామచంద్రుఁడు సమగ్రశ్రీవిలాసులఁ గుశలవాఖ్యులఁ గాంచె విశదయశుల
లక్ష్మణుం డతులబలప్రతాపులఁ గాంచె నంగదచంద్రసేనాఖ్యసుతుల
భరతుండు రాజన్యవరుల నిద్దఱఁ గాంచెఁ బుత్రుల దక్షకపుష్కరులను
శత్రుఘ్నుఁడొగిఁగాంచెఁజతురాత్ములను బాహుశూరసేనులనంగసుతయుగంబు
తే. వీర లెనమండ్రు జలరాశివేష్టితాఖి
లావనీచక్రమున హరిదష్టకమున
నాజ్ఞ వెలయంగ మెఱసి రాజ్యములుసేసి
రందుఁ గులకర్త యై మించె నాకుశుండు. 330

వ. అట్టికుశునకు నతిథియను వానికి నిషధుండును నిషధునకు నలుండును వానికి నభ
సుండును నభసునకుఁ బుండరీకుండును బుండరీకునకు క్షేమధన్వుండును వానికి
దేవానీకుండును వానికి నహీనుండును వానికిఁ బారియాత్రుండును నతనికి
దళుండును దళునకుఁ జలుండును చలునకు యుక్తుండును యుక్తునకు వజ్ర
నాభుండును వానికి శంఖణుండును వానికి నుషితాశ్వుండును వానికి విశ్వసఖుం
డును వానికి హిరణ్యనాభుండునుం గ్రమంబునఁ బుట్టి రాహిరణ్యనాభుండు.

తే. అర్థి జైమినిమునిశిష్యుఁ డైనయాజ్ఞ
వల్క్యయోగీశ్వరునిచేత వాఁడు యోగ

గా-అతిశయింపఁగా. 328 ఒగిన్-పూనికతో, ఉగ్రాజిలోన్ = భయంకరమైన యుద్ధమునందు, ఏపారి=చెలరేఁగి, ఆశుగజాలంబులన్ = బాణసమూహములచేత. 330 సమగ్రశ్రీవిలాసులన్ = సంపూర్ణమైనకలిమిగలవారిని, అతులబలప్రతాపులన్ = సరిపోల్పరానిశక్తియు తేజస్సుగలవారిని, రాజన్యవరులన్ = క్షత్రియశ్రేష్ఠులను, చతురాత్ములన్ = చతురమైన మనసుగలవారిని, జలరాశివేష్టితాఖిలావనీచక్రమునన్ = సముద్రముచేత చుట్టఁబడిన సమస్తభూమండలమునందును, హరిదష్టక

విద్య నేర్చి మహాత్ముఁడై వెలసె నవని
నతఁడు సుతుఁగాంచెఁ బుణ్యు నున్నతగుణాఢ్యు. 332

వ. తదీయవంశపరంపరలై ధ్రువుండును ధ్రువునకు సుధన్వుండును సుధన్వునకు నగ్నివర్ణుండును వానికి శీఘ్రుండును శీఘ్రునకు మరుండు నను రాజులు క్రమంబునం బుట్టి రందు నమ్మరుండు. 333

క. విను మాగామియుగంబున, నినవంశము నిలుపఁగా నహీనప్రయోగం
బున నేఁడు నున్నవాఁడ, త్యనఘుండు కలాపమను మహాగ్రామమునన్. 334

వ. అట్టి మరువంశపరంపరలు విను మమ్మునకుఁ బ్రత్యాకుండును వానికి సుగంధియు సుగంధికి నమర్షణుండును వానికి సహస్వంతుండును వానికి విశ్వభవుండును విశ్వభవునకు బృహద్బలుండునుం బుట్టి రాబృహద్బలుం డర్జునపుత్త్రుం డైనయభిమన్యునిచేత భారతయుద్ధంబునం బరలోకగతుండయ్యె నని యిక్ష్వాకుపుత్త్రుం డైనశశాదునివంశంబునఁ బ్రసిద్ధులైన రాజులచరిత్రంబులు సెప్పి పరాశరుండు వెండియు నిట్లనియె. 335

నిమిచక్రవర్తి వసిష్ఠశాపంబున విదేహుండై లోకులనేత్రముల నుండునట్లు
దేవతలవలన వరంబు వడయుట.

మ. లలి నిక్ష్వాకుతనూజుఁ డైననిమి లీలన్ వేయిసంవత్సరం
బులు సత్త్రం బొనరింపఁబూని కరుణామూర్తిన్ వసిష్ఠున్ దపో
బలసంపన్నుని హోతఁగాఁగ నతనిన్ బ్రార్థించినన్ ధారణీ
తలనాథోత్తముఁ తోడ నమ్ముని సముద్యత్ప్రీతితో నిట్లనున్. 336

క. భూనాయక పురుహూతుం, డేనూఱేఁడులు మఖంబు హితమతిఁ జేయం
బూని మును నన్ను హోతం, గా నియమించెను నపారగౌరవ మొప్పన్. 337

తే. అతనియజ్ఞంబు గావించి యది సమాప్త
మైన మఱి నీమహాక్రతు వాచరింతు
ననిన నేమియుఁ బలుకక యానరేంద్రుఁ
డుండె నది సమ్మతంబని యొనరఁ దలఁచి. 338

క. మునివరుఁడు వజ్రియాగం, బొనరింపఁగఁ జని సమాప్తినొందించి ముదం
బున నిమియజ్ఞము సేయం, జనుదెంచి నతిప్రయత్నసంభ్రమ మెసఁగన్. 339

వ. ఇట నిమిచక్రవర్తియు యజ్ఞోపకరణంబు లైనపదార్థంబు లనేకంబులు సంపాదించినవాఁడగుటం జేసి వసిష్ఠాగమనంబు మనంబునఁ దూష్ణీంకృతంబుచేసి గౌతముఁ బురోహితుంగా వరియించి యజ్ఞంబు సేయుచున్నసమయంబున వసిష్ఠుండు గర్మ

మునన్ = దిక్కులెనిమిదింటియందును. 334 ఆగామి=రాఁగల. 336 సత్త్రము = యాగము, హోతఁగాఁగన్ = ఋగ్వేదవేత్తయైన మహర్త్విజునిగా. 339 వజ్రి=ఇంద్రుఁడు. 340 తూష్ణీం

కర్తయైనగౌతమునుం జూచి కోపాటోపావేశితాధరుండును కలుషితతామ్రఘూర్ణాయమానలోచనుండును నై యజ్ఞవాటంబు సొచ్చివచ్చి నిద్రించుచున్న యారాజుంజూచి నన్ను నుదాసీనంబుచేసిన దోషంబున వీఁడు విదేహుండగుఁ గాకయని శపియించి ధిక్కరించి వీక్షించిన. 340

క. జననాథుఁడు మేల్కొని యా, మునినాథునిఁ జూచి కోపమున నిట్లను నే
మును నీయెడఁ జేసినతప్పు నిరూపింపక శపింపఁబోలునె నీకున్. 341

తే. నిరపరాధుల శిష్యుల నిగ్రహించి, శాపమిచ్చినగురుఁ డెంతశాంతుఁ డైన
వానియెడ భక్తియుక్తులు వదలి శిష్యుఁ, డేమిసేసిన దోష మొకింతలేదు. 342

క. కావున నిట్టి దురాత్ముఁడ, వీవును దేహంబు విడిచి హీనప్రవృత్తిం
బోవుదు వనుచును గోపవుఁ, జేవను బ్రతిశాప మవ్వసిష్ఠున కిచ్చెన్. 343

వ. ఇట్లు శపియించి యారాజు శరీరంబు విడిచె వసిష్ఠుండును విగతదేహుండై యాత్మీయతేజంబు యోగవిద్యాబలంబునం జేసి మిత్రావరుణులయందు నివేదించి పదంపడి యూర్వశీదర్శనంబువలన మిత్రావరుణులవీర్యంబులు స్ఖలితంబులైననిమిత్తంబున వసిష్ఠుండు దేహధారియయ్యె నంత. 344

తే. నిమిశరీరంబు తైలగంధములచేతఁ, బాక మొందించి గౌతమప్రముఖమునులు
వేయిసంవత్సరంబులు విధివదుక్త, మార్గములు దప్పకుండ సమ్మఖముసేయ. 345

చ. సవనముఁ దీరఁజేయుదివసంబున నింద్రపురోగమాదితే
యవరులు యజ్ఞభాగములకై చనుదెంచిన వారి కెంతయుం
బ్రవిమలతృప్తిసేయఁగ సుపర్వవరుల్ నిమికిం శరీరమీ
సవరణ యైనమాటలు ప్రసంగముచేసిరి మౌనికోటితోన్. 346

తే అప్పుడశరీరియయ్యును నచట సంచ, రించుచున్నట్టి విభుఁడు నిలింపవరుల
తోడ నిట్లను నీదేహదుఃఖ మింక, నొల్లఁ దొల్లింటి దుఃఖంబు లెల్లఁజాలు. 347

క. దేహంబు దుఃఖహేతువు, దేహము రోగాస్పదంబు దేహంబు మహా
మోహాంధకారభూతము, దేహం బేమిటికిఁ గోరి దీనతనొందన్. 348

కృతంబు = నిరాశ, కోపాటోపావేశితాధరుండు = కోపముయొక్క త్వరనుపొందిన పెదవులుగలవాఁడు - కోపాతిశయముచేత అదరుచున్న పెదవులుగలవాఁడు, కలుషితతామ్రఘూర్ణాయమానలోచనుండు = కోపమునొందుటచేత ఎఱ్ఱనైతిరుగుడుపడుచున్న కన్నులుగలవాఁడు, యజ్ఞవాటంబు = యజ్ఞశాలయందు, ఉదాసీనంబు = అలక్ష్యము, విదేహుండు = దేహములేనివాఁడు. 343 చేవను = బలము చేత - అతిశయముచేతననుట. 344 నివేదించి - ప్రవేశింపఁజేసి, స్ఖలితంబులైన = జాఱిన, 345 పాకమొందించి = పరిపక్వముచేసి, విధివదుక్తమార్గములు = శాస్త్రప్రకారము చెప్పఁబడినరీతులను. 346 సవనము = యజ్ఞము, ఇంద్రపురోగమాదితేయవరులు = ఇంద్రుఁడు మొదలగుదేవతాశ్రేష్ఠులు, సుపర్వవరులు = దేవతాశ్రేష్ఠులు, ఈశ = ఇప్పుటను, సవరణ = బాగు - అనుకూలము, ప్రసంగముచేసిరి - చెప్పిరి.

ఉ. కైకొని యెల్లవారు నను గన్నులఁ గప్పుచు గారవింపఁగా
లోకుల నేత్రపద్మములలోన శరీరియుఁబోలెనుండి య
స్తోకసమస్తవస్తువులు చూచుచునుండెదునట్లుగా వరం
బేకమనస్కులై కరుణ నీవుత నాకు సుపర్వులందఱున్. 349

ఆ. అనిన నట్లకాక యని యవ్వరం బిచ్చి, యపుడ దివికి దివిజు లరిగి రిట్లు
నిమియు నఖిలజనులనేత్రాబ్జములయందుఁ, దదనురూపముగను దనరుచుండె.

క. ఇమ్ముగ నున్మేషనిమే, షమ్ములు మనుజులకునెల్ల సమకూడెను
నేత్రమ్ములలోపలనేరూ, పమ్ములుఁ బొడసూపఁ దొడఁగెఁ బరమమునీంద్రా. 351

వ. ఇవ్విధంబున నిమిచక్రవర్తి విగతదేహుం డగుటం జేసి విదేహుం డనం బరఁగె
రాజులేనిరాష్ట్రంబునఁ బ్రజాపీడ పాటిల్లునని గౌతమాదిమహామునీంద్రులు నిమి
పూర్వదేహంబునందు దక్షిణభుజంబు మథించినఁ గుమారుండు జననంబునొందె
నదినిమిత్తంబున వానికి జనకుండను నామధేయంబుచేసి పట్టంబుగట్టిరి. ఆజన
కునిరాజ్యప్రదేశంబు విదేహప్రదేశం బయ్యె నివ్విధంబున. 352

క. మిథిలుం డాజనకునకును, బ్రథమసుతుండయ్యె నానృపాలునిపేరన్
మిథిలాపురి ధరలోపల, నధికశ్రీనుల్లసిల్లె ననఘచరిత్రా. 353

జనకవంశానుక్రమము.

వ. అమ్మిథిలాన్వయసంభవులైన రాజులవంశపరంపరలు వినుము. అట్టి మిథిలునకు
నింద్రావసుండును వానికి నందివర్ధనుండును వానికి సుకేతుండును వానికి దేవ
రాతుండును దేవరాతునకు బృహదుక్థుండును నతనికిఁ మహావీర్యుండును
మహావీర్యునకు సుధృతియు వానికి ధృష్టకేతుండును వానికి హర్యశ్వుండును
నతనికి మరుండును మరునకుఁ బ్రతిధరుండును వానికిఁ గృతిరథుండును వానికి
దేవమీఢుండును వానికి బుధుండును వానికి మహాధృతియు నతనికిఁ గృతరా
తుండును వానికి మహారోముండును నతనికి సువర్ణరోముండును వానికి హ్రస్వ
రోముండు నతనికి సీరధ్వజుండునుం బుట్టి రట్టిసీరధ్వజుం డనేకకాలంబు సంతాన
హీనుండై రాజ్యంబు సేయుచు. 354

తే. పుత్రకామేష్టి సేయంగఁ బూని యతఁడు
యజనభూమి దున్నింపంగ నవనియందుఁ
బుట్టె సీతామహాదేవి భువనమాత
యైనయాదిమహాలక్ష్మియంశమునను. 355

349 ఏకమనస్కులు=ఒకమనసుగలవారు - ఒకవిధమైన అభిప్రాయముగలవారు, ఈవుతన్ = ఇత్తురుగాక. 350 తదనురూపముగన్ = దానికితగినట్లు. 351 ఉన్మేషమ్ములు = కన్నుతెఱచుటయుమూయుటయు, సమకూడెను = కలిగెను, పొడచూపన్ = కనఁబడ. 352 మథించినన్ = తరువఁగా,

క. అట్టి సిరధ్వజుసుతుఁడై, పుట్టెఁ గుశధ్వజుఁడు వాఁడు భూరిబలుండై
నెట్టన కాశీనగరము, పట్టమునకు నర్హుఁడయ్యె భవ్యప్రాభిఁ. 356

వ. అట్టి కుశధ్వజునకు భానుమంతుండును వానికి శతద్యుమ్నుండును వానికి శుచియును వానికి నూర్జనాముండును వానికి సనధ్వజుండును వానికిఁ గృతియును కృతికి రంజకుండును వానికిఁ బురుజిత్తుండును వానికి నరిష్టనేమియు నతనికి శ్రుతాయువు వానికి సుపార్శ్వుండును వానికి సంజయుండును నతనికి క్షేమారియు క్షేమారికి సత్యరథుండు వానికి నుపగూహుండును నతనికి నుపగుప్తుండును నతనికి స్వాగుండును నతనికి స్వాపనుండును వానికి సువర్చసుండును వానికి ననుభాషుండును నతనికి శ్రుతుండును నతనికి జయుండును జయునకు విజయుండును విజయునకు ఋతుండును ఋతునకు నయుండును వానికి వ్రాతహావ్యుండును వానికి ధృతియును నతనికి బహుళాశ్వుండును నతనికి సంతుష్టుండునుం బుట్టి రిది జనకవంశప్రకారంబు. 357

తే. జనకవంశంబునృపులెల్ల జనకనామ, ధేయసంజ్ఞల నవనిలోఁ దేజరిల్లి
యాత్మవిద్యాపరాయణు లగుచు ముక్తి, కామినీపరిరంభసౌఖ్యములు గనిరి.

క. అని యిట్లు సూర్యవంశం, బున ఘనులగురాజవరులపుణ్యకథలు నే
ర్పున వినిపించినవాసి, ష్ఠునినందనుతోడ నతఁడు సమ్మతిఁ బలికెన్. 359

క. భానుకులంబున వెలసిన, భూనాథులనెల్ల వింటి భూయిష్ఠముగా
మౌనీంద్ర సోమవంశము, హీనాథుల వినఁగ నాకభీష్టం బనినన్. 360

శా. సారాచారవివేక శాత్రవమహీశవ్రాతసంహార దో
స్సారప్రాభవబాహులేయ విలసత్సంగీతసాహిత్యవి
ద్యారత్నాకర యానపాలవరగోత్రాధీశ విశ్వంభరా
భారప్రౌఢతరోధ యచ్యుతపదాబ్జధ్యానపుణ్యోదయా. 361

క. అభ్రేభామరతరుశర, దభ్రసురాహారహీరహారవాగ్వనితా
శుభ్రాంశుకుందచంద్రా, దభ్రామలధాళధళ్యధావళ్యయశా. 362

---

360 భూయిష్ఠముగాన్ = సమగ్రముగా. 361 సారాచారవివేక = సత్తైననడవడిని తెలిసినవాఁడా, శాత్రవ... సంహార = శత్రురాజులసమూహమును చంపినవాఁడా, దోస్సారప్రాభవబాహులేయ = భుజబలముయొక్క మహిమచేత కుమారస్వామివంటివాఁడా, విలస...రత్నాకర = ప్రకాశించునట్టి సంగీతము సాహిత్యము అనువిద్యలనురత్నములకు గనియైనవాఁడా, యానపాలవరగోత్రాధీశ = శ్రేష్ఠమైనయానపాలగోత్రమునకు రాజైనవాఁడా, విశ్వంభరాభార ప్రౌఢతరోధ = భూభారమునుమిక్కిలి నేర్పుతో వహించినవాఁడా, అచ్యుతపదాబ్జధ్యానపుణ్యోదయా = విష్ణుదేవునియొక్క పాదకమలములను ధ్యానించుటవలనఁ బుట్టిన పుణ్యముగలవాఁడా, 362 అభ్రేభ = ఐరావతమును, అమరతరు = కల్పవృక్షమును, శరదభ్ర = శరత్కాల మేఘమును, సురాహార = అమృతమును, హీర = వజ్రమణిని, హార = శివుని, వాగ్వనితా = సరస్వతిని, శుభ్రాంశు = చంద్రుని, కుంద = మొల్లపువ్వులను, చంద్ర = కర్పూరమును, (పోలిన) అదభ్ర = అల్పము

పంచచామరము. కరూశకాశలాటభోటగౌళచోళహూణబ
ర్బరాంగవంగశూరసేనపాండ్యసింధుమండలే
శ్వరోపగీయమానభూరిసత్కథాభివైభవా
ధరాధరాధరోపమానధైర్యశౌర్యశోభితా. 363

గద్యము. ఇది శ్రీమదమరనామాత్యపుత్త్ర హారితసగోత్రపవిత్రసుకవిజనవిధేయ వెన్నెలగంటి సూరయనామధేయ ప్రణీతం బైనయాదిమహాపురాణంబగు బ్రహ్మాండంబునందలి పరాశరసంహితయైన శ్రీవిష్ణుపురాణంబునందు సూర్యవంశంబున మనుకీర్తనంబును శశాదుకథయును దుందుమారుచరిత్రంబును మాంధాతృజన్మంబును సౌభరిపరమగృహస్థధర్మంబున నుండుటయు పురుకుత్సుండు జన్మించుటయు సగరుచరితంబును కల్మాషపాదునివర్తనంబును దాశరథివంశపరంపరాప్రభావంబును నిమిచక్రవర్తి యజ్ఞప్రశంసయు జనకవంశానుక్రమంబును నన్నది పంచమాశ్వాసము.

గాని, ధావళధళ్య = తళతళలుగల, ధావళ్య = తెల్లనైన, యశా = కీర్తిగలవాఁడా. 363 మండలేశ్వర = రాజులచేత, ఉపగీయమాన = కొనియాడఁబడుచున్న, భూరి = అధికమైన, సత్కథాభివైభవా = మంచికథల కలిమిగలవాఁడా, ధరా...శోభితా = భూమివలె చలింపనిధీరత్వముచేతను పర్వతము వలె ఉన్నలిగల శూరత్వముచేతను ప్రకాశించువాఁడా.

శ్రీరస్తు.

శ్రీవిష్ణుపురాణము

షష్ఠాశ్వాసము.

శ్రీజనకజనకనిభవి
భ్రాజితగాంభీర్యసామరస్యవివేక
వ్యాజజగనబ్బగండవి
రాజితకరుణాకలాప రాఘవభూపా. 1

వ. సకలపురాణవిద్యాధురంధరుం డైనపరాశరుండు మైత్రేయున కిట్లనియె. 2

చంద్రవంశపురాజులచరిత్రము.

ఆ. అఖిలమునకు స్రష్టయైననారాయణు, నాభిసరసిజమున నలినభవుఁడు
జననమొందె నతని కొనర మానసపుత్త్రుఁ, డైజనించి మించె నత్రిమౌని. 3

క. అత్త్రిమునీంద్రుని దక్షిణ, నేత్రంబున నుదయమయ్యె నిర్మలతేజో
గాత్రుఁడు సుధాకరుఁడు శతపత్రభవాంశంబుఁ దాల్చి బంధురయశుఁడై.

క. బాల్యమున నతఁడు మతిచాం, చల్యం బొకయింత లేక సమధికనిష్ఠా
కల్యాత్ముం డగుచును బ్రహ్మాఖ్యం బగుతపము పద్మయోనికిఁ జేసెన్. 5

క. వృక్షలతౌషధితతులకు, నక్షత్రంబులకు ద్విజగణంబుల కమృత
ప్రేక్షణకిరణములకు నధ్యక్షుఁడుగా వరముఁ గొనియె నబ్జజువలనన్. 6

వ. మఱియు రాజసూయాదిమహాయజ్ఞంబులు సేసి సర్వోత్కృష్టం బైనగృహిత్వంబుఁ గైకొని యమ్మహనీయవైభవంబున నశ్విన్యాదు లైనదాక్షాయణుల నిరువదియేడుగురి వరియించి వారివలన నభిమతభోగము లనుభవించుచు మన్మథాకారం బైనసౌకుమార్యంబునం బెరుగుచుండి. 7

---

1 శ్రీజనక జనకనిభవిభ్రాజితగాంభీర్య సామరస్యవివేక = లక్ష్మీదేవికిఁ దండ్రి యైన సముద్రుని బోలి ప్రకాశించునట్టి గంభీరభావంబును జనకచక్రవర్తిని బోలి ప్రకాశించునట్టి సామరస్యముతోడి వివేకంబును గలవాఁడా, జగనబ్బగండ = ఇది బిరుదుమాట, విరాజితకరుణాకలాప = ప్రకాశించునట్టి దయయే ఆభరణముగాఁ గలవాఁడా. 3 స్రష్ట=సృష్టికర్త. 4 శతపత్రభవాంశంబునన్ = బ్రహ్మయొక్క అంశమును, బంధుర = అధికమైన, 5 సమధికనిష్ఠాకల్యాత్ముఁడు = మిక్కుటమైన నిష్ఠతో శుభస్వరూప (నిర్మల) మైనమనసుగలవాఁడు. పద్మయోనికిన్ = బ్రహ్మనుగూర్చి. 6. అమృతప్రేక్షణకిరణములకున్ = అమృతమును చిలుకుచున్న కిరణములకును. 7 గృహిత్వము = గృహస్థుని

తారాశశాంకకథ.

క. ముదమున నాశీతాంశుఁడు, త్రిదశగురుం డగుబృహస్పతికి శిష్యుండై
విదితంబుగ శాస్త్రంబులు, చదువుచు వర్తించు నతనిసదనమునందున్. 8

క. వెరవున నీగతి గురునకు, గురుపత్నికి నధికభక్తి కొనసాగంగాఁ
బరిచర్య నేసి చదువుచు, బెరయుచు వర్తించు నతఁడు ప్రియశిష్యుండై. 9

వ. అంత నొక్కనాఁడు. 10

ఆ. దేవవిభుని క్రతువు గావింప దేవలో, కమున కేగుచుండి యమరగురుఁడు.
చదువుచుండుమనుచుఁ జంద్రునిమందిరాం,తరమునందునునిచి యరుగుటయును

చ. వనజవిరోధియున్ వినయవర్తనుఁడై గురుపత్నికిన్ ముదం
బునఁ బరిచర్య సేయుచు నపూర్వపుశాస్త్రము లభ్యసించుచున్
దనచెలువంబురూపము నుదారతయున్ లలితాంగి యైన
యవ్వనితకుఁ జెప్పరానివలవంతలు సేయుచునుండెఁ బెంపుతోన్. 12

వ. అప్పుడు. 13

సీ. బంగారుచెఱఁగులపట్టుపుట్టముఁగట్టి కమ్మకస్తురితిలకంబుఁ దీర్చి
ముత్యంపుసరులును మొగవుతీఁగెయఁ బెట్టి యవయవంబుల సొమ్ము లలవరించి
కలికి కన్నులయందుఁ గజ్జలం బమరించి యరజారుకొప్పున విరులు దుఱిమి
తలుచుగాఁ గర్పూరతాంబూలకములునేసి పాలిండ్లఁ గుంకుమపంకమలఁది
తే. బొసఁగ వజ్రంపుఁ బాపటబొట్టు పెట్టి, రవళిమెట్టెలమ్రోఁతలు రాయడింపఁ
బంచసాయకుమోహనబాణ మనఁగ, నిందుబింబాస్య మెలఁగు నమ్మందిరమున.

వ. ఇట్టి విలాసంబుల నుల్లసిల్లుచున్నంత 15

క. తారన్ సురగురుదారన్, దారాధిపవదనఁ దరళతారానయనన్
దా రాజసంబు పెంపునఁ, దారాపతి సూచె మోహతత్పరుఁ డగుచున్. 16

క. చూచి మదనాతురుండై, యాచంద్రుఁడు దేవగురునియంగనసౌభా
గ్యోచితశృంగారకళా, శ్రీచాతుర్యములఁ జిక్కి చిత్తం బలరన్. 17

సీ. తిలకించు నయ్యింతిచెలువంబుఁ బలుమాఱుఁ గిలకించితాదులఁ గెల్లుచూచుఁ
గోరి యవ్వనిత నిగ్గులుదేఱుపాలిండ్ల నింపారఁగాఁ గౌఁగిలింపఁ గోరు

తనము, దాక్షాయణులన్ = దక్షునికూఁతులను. 9 బెరయుచున్ = అతిశయించుచు. 12 వనజవిరోధియున్ = చంద్రుఁడును, చెలువంబు = సౌందర్యమును, వలవంతలు = మోహములు, పెంపుతోన్ = గౌరవముతో. 14 పుట్టము=వస్త్రము, కమ్మ=మధురమైన, కలికి=విలాసయుక్తములైన కజ్జలంబు=కాటుకను, దుఱిమి = లోపలచొప్పించి-ముడిచి, పాలిండ్లన్ = స్తనములయందు, రవళి=ధ్వనించుచున్న. రాయడింపన్ = ఒరయఁగా - హెచ్చఁగాననుట, ఇందుబింబాస్య = చంద్రబింబమునుబోలిన మొగముగలది. 16 తరళతారానయనన్ = తిరుగుచున్న నల్లగ్రుడ్లతోఁగూడిన కన్నుగలదానిని. 17 మదనాతురుండు = మన్మథునిచేపీడింపఁబడినవాఁడు. 18 తిలకించున్ = చూచును, కిలికించితాదులన్ = కిలికించితము మొదలుగాఁగల శృంగారచేష్టలను [కిలికించితము=ఘం

గరిమతో నాలేమ సరససల్లాపంబు లాలించి యేకాంతమాడఁ గోరుఁ
దమకంబుతోడ న త్తరుణీశిరోమణియధరసుధారసం బానఁ దివురు
ఆ. నింతి యవయవముల నెపఁగు సౌందర్యంబుఁ, గన్నులారఁజూచు కాంక్షతోడ
మదనబాణభిన్నహృదయుఁడై యాతని, తలఁపుఁ దెలిసి తగులు దలఁపుచేసి. 18
సీ. ఎలనాఁగ దాపచ్చి యప్పటప్పటికి సమేలంపుమాటల మేలమాడుఁ
బలుమాఱుఁ దనమ్రోల కలికినేఁతలకోడి వలకారితనమున వన్నెఁబెట్టు
నన్యాపదేశంబులాడి నెచ్చెలులచేఁ బ్రియమూర నేమేనిఁ బెట్టిపంపు
నేకాంతమైనచో నెవ్వరు వినకుండ నూరకవచ్చి నర్మోక్తులాడు
తే. గబ్బిగుబ్బచన్నుఁగవమీఁదిపయ్యెద, జాఱద్రోచు తీఁగె సాగనవ్వు
విరులుఁ జందనంబు వీడెంబు నూరక, యడుగ నంపు జారయై మృగాక్షి. 19
వ. ఇవ్విధంబున నన్యోన్యసరససల్లాపంబులవలనం బరస్పరస్నేహకుతూహలంబు లంత కంతకుం బెరిగివచ్చుచున్న నొక్కనాఁ డేకాంతంబున. 20
ఉ. మేలము లాడుచుం దనసమీపమునన్ విహరించుచున్న య
బ్బాలికగుబ్బచన్నుఁగవపైఁ యరజాఱినయుత్తరీయపుం
జేలముపట్టి రాఁదిగిచి చెక్కులు నొక్కుచు బుజ్జగించి హే
లాళము లైనమోహపువిరాళితనంబుల నాతఁ డిట్లనున్. 21
క. తరళాక్షి నీతిశాస్త్రము, లిరవుగ గురువలనఁ బెక్కులెఱిఁగితి నింకన్
గురుపత్నివైననీచే, వరుసన్ మరుశాస్త్ర మెఱుఁగవలయున్ నాకున్. 22
చ. అనవుడు లేఁతనవ్వు వదనాంబురుహంబునఁ జెంగలింప న
వ్వనరుహనేత్ర కన్నుఁగవ వాలికతెప్పలగప్పి పెద్దయుం
బెనఁగొన మన్మథుండు పిరువీఁకులు సేయఁగఁ ద త్తరించుచుం
దనువునఁ గ్రొత్తముత్పులకదంతురపక్కులు నివ్వటిల్లఁగన్. 23
క. చిత్తజుచేఁ దలిరాకుల, విత్తైతనధైర్యమెల్ల వెడల నడిచి యా

తోషరోమాశ్రుభయాదుల కలయిక], గెల్లుచూచున్=నిక్కిచూచును, నిగ్గులుదేఱు = నిగనిగలాడు, ఏకాంతము = రహస్యము, అనన్=త్రాగ, తివురున్ = యత్నించును, భిన్న=భేదింపఁబడిన, తగులు =పొందునట్టి. 19 సమేలంపు = కలగలుపుగల, మేలమాడున్ = పరసమునాడును, కలికినేఁతలకున్=విలాసచేష్టలకు, వలకారితనమునన్ = మోహముగల స్వభావముతో, వన్నెబెట్టున్ = అలంకరించుకొనును. అన్యాపదేశంబులు = వేఱొకదానిజూపి తనయభిప్రాయమును దెలుపునట్టిమాటలు, నర్మోక్తులు = శృంగారహాస్యాస్పదములైన ప్రియవాక్యములు, తీఁగసాగన్=దీర్ఘధ్వనికలుగునట్లుగా. 21 మేలములు = పరిహాసపుమాటలు, చేలము = వస్త్రము, విరాళితనంబులన్ = ఆసక్తతలతో. 22 ఇరవుగన్=విశదముగా. 23 చెంగలింపన్ = వ్యాపింపఁగా, వాలిక=వాలుగల, పిఱువీఁకులు = పీఁకుపీఁకిళ్లు, ముత్పులకదంతురపక్కులు=సంతోషమువలనఁ గలిగినగగుర్పాటుయొక్క యెక్కుడైన చొక్కు, నివ్వటిల్లఁగన్ = అతిశయింపఁగా. 24 తలిరాకులవిత్తై = చిగురుటాకుల పరంపరగలదై -

మత్తేభగమన మిగులం, దత్తరపడి సమ్మదమునఁ దమకించుటయున్. 24

క. పరకాంతబ్రాహ్మణస్త్రీ,గురునాథుని భార్య దీనిఁగూడిన మిగులన్
దురితంబువచ్చునని మదిఁ, బరికింపక విధుఁడు తారఁ బైకొని కలసెన్. 25

వ. ఇవ్విధంబున నయ్యిరువురు నన్యోన్యసరససంభోగంబులవలనం జొక్కి వర్తించుచుండి రంత. 26

ఉ. చిక్కులుపడ్డవెండ్రుకలు చిక్కినలంగినకమ్మపూవులుం
జక్కెరమోవులుం గుసుమసాయకముద్రలు చిట్లుగందపుం
బక్కులతోడి దేహములుపాయనిమోహములున్ సమంబులై
చొక్కపుజారదంపతులు చూడఁ బ్రకాశతనొంది రెంతయున్. 27

వ. అంత నొక్కనాఁడు రోహిణీకాంతుండు గురుకాంత కిట్లనియె. 28

క. మగువా మనచేఁతలు నీ,మగనికి వినఁబడినఁ గడుబ్రమాదమువచ్చున్
జగముల మిగులఁ బ్రకాశం, బగుచున్నది యిచట నుండ నగునే మనకున్. 29

వ. అనిన నతని నవలోకించి. 30

క. ఎక్కడిమగఁ డెక్కడిబ్రతు, కెక్కడిసంసారచింత లేటికి నాకుం
దక్కక నీబిగికౌఁగిట, నొక్కటియై రతుల నలువకుండినఁ జంద్రా. 31

క. నీవెంటఁ దోడునీడై, నేవచ్చెదఁ దోడుకపొమ్ము నీకును నాకున్
దైవంబు లంకెసేసెను, జైవాతృక పంచశరుఁడు సాక్షిగ మనకున్. 32

వ. అని యిట్లు మరులేచిపలికిన నాకమలవైరియుఁ గమలలోచనం దోడ్కొని నిజనివాసంబునకుంబోయి నిరుపాధికంబులును నిరాతంకంబులునైన యభిమత భోగంబు లనుభవించుచుండె నంత. 33

చ. అమరగురుండు దేవపతియాగము సాంగముగా నొనర్చి సం
భ్రమమున నెల్లవారు బహుమానము సేయఁగ వేడ్కతో నిజా
శ్రమమున కేగుదెంచి వ్యభిచారితనంబునఁ జంద్రువెంటమా
రుమనువుతార వోవుటయు రోసి నిరంతరదుఃఖతాత్ముఁడై. 34

చ. సురగురుఁ డాలిఁ గోలుపడి సోముఁడు సేసినధార్త్యమంతయున్
సురపతితోడఁ జెప్పిన వృషుం డతిభీషణకోపవేష్టితా

చిగుళ్లను కత్తులచేతి బాధచేచలించినదై యనుట, తమకించుటయున్ = వేగిరపడఁగా. 25 పరికింపక = విచారింపక, విధుఁడు = చంద్రుఁడు, పైకొని=పైఁబడి. 27 కమ్మ=పరిమళముగల, చక్కెరమోవులు = చక్కెరవలె మాధుర్యముగలయధరములును, ముద్రలు = చిహ్నములు, పక్కులతోడి= పెల్లలతోఁగూడిన. 29 చేఁతలు=చేష్టలు, ప్రకాశంబు=ప్రసిద్ధము. 32 తోడుకపొమ్ము=తోడుకొనిపొమ్ము, జైవాతృక = చంద్రుఁడా. 33 మరులేచి = మోహముతిశయించి, నిరుపాధికంబులు = చింతలేనివి, నిరాతంకంబులు = భయములేనివి, సాంగముగాన్ = తుదముట్ట. 35 కోలుపడి=పోఁగొట్టుకొని, ధార్త్యము=ధూర్తత్వము, వృషుండు = ఇంద్రుఁడు, భీషణకోపవేష్టితాధరుఁడు=దారుణ

ధరుఁ డగుచున్ మహాత్ములగు తాపసులన్ బిలిపించి యాసుధా
కరుఁ డొనరించినట్టి కొఱగామి సమస్తముఁ జెప్పి యిట్లనున్. 35

క. మీరు సుధాకరుపాలికిఁ, గారవమునఁ బోయి బుద్ధిగాఁ జెప్పి పర
ద్వారం బొనరించిన యా, పేఱఁడి గోపించి తార విడిపింపుఁ డొగిన్. 36

తే. అని నియోగించిపంచిన యమ్మునీంద్రు, లమృతకిరణునిపాలికి నరుగుదెంచి
యతనిచేతసంభావన లర్థిఁ గాంచి, ప్రియముపుట్టంగ నెంతయుఁ బెద్దచేసి. 37

మ. నవశృంగారవిలాసముల్ కువలయానందప్రభావంబులున్
దివిజాభీష్టఫలప్రదానగుణముల్ దీపించు నిసత్పథ
వ్యవహారస్థితియుం దొఱంగి గురుభార్యన్ మోహివై తెచ్చి నాఁ
డవు పాపంబులు నీచరిత్రములు చూడన్ రోహిణీవల్లభా. 38

ఉ. భూసురకాంత నెత్తుకొనిపోవుట దోషము యామినీశ నీ
చేసినదుర్వివేకములు సెప్పఁగ నొప్పము లిట్టిసేఁతకున్
వాసవుఁ డాదిగా దివిజవర్గము మిక్కిలి కోపగించినా
రీసతి నీకు నేల జగ మింతయు నీ కపకీర్తి సేయఁగన్. 39

చ. అనుటయు రోహిణీరమణుఁ డమ్మునినాథులఁ జూచి దేవమం
త్రి నెలఁత నిట్లు నేను గొనితెచ్చినమాత్రన తప్పుచేసి య
య్యనిమిషభర్త మిమ్ము నిట కంపెనఁటే విడిపింప నింక నే
మనిమిముదూఱువాఁడ నహహా తనచేఁతలు మీకు వింతలే. 40

ఉ. కాయజుచేత గాసిఁబడి గౌతముభార్యకుఁ బోయి కొక్కొరో
కో యనికోడికూఁత లొగిఁ గూసి మునీంద్రునిచేత శప్తుఁడై
పోయినవజ్రిమేటిదొరవోలె బృహస్పతిపత్నికై ననున్
రోయఁగనాడ నేల తనరోఁతలు లోకమువారు నవ్వఁగన్. 41

తే. అనుచు నింద్రునిమర్మంబు లైనయుల్ల, సములు పెక్కాడి యాబృహస్పతివధూటి

మైన కోపముచేత చుట్టఁబడిన (అదరుచున్న) పెదవులుగలవాఁడు, కొఱగామి = చెఱుపు—దుష్కార్యము. 36 పరద్వారంబు = అన్యమార్గమును - అక్రమమును, పేఱఁడిన్ = దుష్టుని, ఒగిన్ = క్రమముగా. 37 సంభావనలు = మర్యాదలను. 38 కువలయానందప్రభావంబులు = భూమండలమునకు సంతోషము పుట్టించునట్టి మహిమలు, కలువలకు వికాసముగలుగఁ జేయునట్టి మహిమలు అని యర్థాంతరము, దివిజాభీష్టఫలప్రదానగుణములు = దేవతలు కోరినఫలములను ఇచ్చునట్టి గుణములు - దేవతలకోరికదీర అమృతమును వర్షించునట్టి గుణములను, సత్పథవ్యవహారస్థితి = మంచి మార్గమును అనుసరించినవాఁడు అనువాడుకయొక్క రీతిని - నక్షత్రవీథియందు మెలఁగుటను అని యర్థాంతరము. 39 యామినీశ = చంద్రుఁడా, దుర్వివేకములు = వివేకముమాలినపనులు, ఒప్పములు = చెడ్డవి. 40 తప్పుచేసి = తప్పుగా నేర్పఱిచి, అంపెనఁటే = పంపెనా, తనచేఁతలు = ఆయింద్రుని చేష్టలు. 41 కాయజుచేతన్ = మన్మథునిచేత, శప్తుఁడై = శపింపఁబడినవాఁడై. 42 ఉల్లసములు =

విడువఁ బొండన్నఁ గడుసిగ్గుపడి మునీంద్రు, లమరవల్లభుపాలికి నరుగుదెంచి 42
చ. హిమకరుచందమంతయును నేర్పడఁ జెప్పిన సప్పురందరుం
డమరగణంబు గొల్వఁగ బృహస్పతిఁ దోడ్కొని సంభ్రమంబునన్
గమలజుపాలికేగి గురుకాంతవిధంబును జంద్రు దుశ్చరి
త్రముఁ దెలియంగఁ జెప్పినఁ బితామహుఁ డెంతయుఁ గోపదీప్తుఁడై. 43
తే. పెద్దల మునులఁ గొందఱఁ బిలిచి మీరు, పోయి యాశీతకరునకు బుద్ధిగలుగ
నేను జెప్పితినని చెప్పి యానిలింప, గురునియిల్లాలి విడిపించికొంచు రండు 44
క. అని పనిచిన వారు రయం, బున నాహిమకరునికడకుఁ బోయి పయోజా
సనువాక్యంబుల పద్ధతి, వినిపించి సురేజ్యుదార విడువు మనుటయున్. 45
ఉ. ఇంచుక నవ్వి శీతకరుఁ డిట్లనుఁ బద్మభవుండు చెప్పి పు
త్తెంచినమాటలన్నియును దెల్లముగాఁ బరికించి వింటి నీ
చంచలనేత్ర నే విడువఁజాలను గాదనినేని తన్నుఁ బు
ట్టించినదైవమైన నను డీకొనియీపని మాన్పనోపునే. 46
తే. అనిన వార లుదాసీనులై పయోజ, భవునిపాలికి నరుదెంచి పద్మవైరి
బలిమిఁ జెప్పిన నేమియుఁ బలుకకాతఁ, డూరకుండెను మఱియొక యుపమలేక.
ఉ. అంగిరసాదులైనమును లగ్గురుతోఁ బురహూతుఁగూడి య
య్యంగజవైరిపాలికి రయంబునఁ బోయి నమస్కరించి య
వ్వెంగలి యైనచంద్రు నవివేకము గీష్పతిపత్ని యైనతా
రాంగనవర్తనంబుఁ దెలియన్ వినిపించిన నుగ్రుఁ డుగ్రుఁడై. 48
మ. దివిజానీకసమేతుఁడై చటులవృత్తిం జంద్రలోకంబుపై
నవలీలం జనుదెంచె నప్పు డతఁ డుద్యత్కోపసంప్రీణిత
ప్రవణోదగ్రభయంకరాకృతిదలిర్పన్ వీరసేనాయుతుం
డవుచున్ బిట్టెదిరించి తాఁకెను త్రిలోకాధీశుతో నీశుతోన్. 49
వ. ఇవ్విధంబునఁ జంద్రశేఖరచంద్రులకు మహాఘోరయుద్ధం బయ్యెనప్పుడు. 50
చ. సురగురుతోడివైరమున శుక్రుఁడు కుంభనికుంభముఖ్యులం
బరబలికాలనాభవృషపర్వపురోగములైనరాక్షసే

మర్మభేదములైన పరిహాసపుమాటలు. 44 నిలింపగురుని = బృహస్పతియొక్క. 45 సురేజ్యుదారన్ = బృహస్పతిభార్యను. 46 పుత్తెంచిన=పంపిన, తెల్లముగాన్ = విశదముగా. 47 ఉదాసీనులు = అనాదరము చేయఁబడినవారు, ఉపమ=ఉపాయము. 48 అంగజవైరి = శివునియొక్క, వెంగలి=మూర్ఖుఁడు, గీష్పతి=బృహస్పతి, ఉగ్రుఁడు=శివుఁడు-భయంకరుఁడు. 49 దివిజానీక=దేవతాసేనతో, చటులవృత్తిన్ = పరుషవ్యాపారముతో, ఉద్యత్కోప...రాకృతి = అతిశయించిన కోపముచేత చక్కఁగా తృప్తినొందింపఁబడి యాదరింపఁబడుచున్న మిక్కిలి భయంకరమైన యాకారము - అధికకోపముచే నైనభయంకరమైన యాకృతి, తలిర్పన్ = వికాసమును వహింపఁగా

శ్వరచతురంగసైన్యములఁ జక్రధనకుం బటుసంగరక్రియా
పరిణతి దోడుసూపుటకుఁ బంపె సహాయముగాఁగనుద్ధతిన్. 51

మ. జయకాంతాపరిరంభకౌతుకములన్ శర్వామృతాంశుల్ జగ
ద్భయదాకారవిహారసంగరకళాపాండిత్యముల్ సూపుచు
న్నరయొదన్ బంకజసంభవుం డమరగంధర్వాప్సరోయుక్తుఁ డై
రయ మేపారఁగవచ్చి యాఘనుల సంగ్రామంబు వారించుచున్ 52

క. హిమకరునిదోడుకొని చని, క్రమమొప్పఁగ బుద్ధిచెప్పి కామాతురభా
వము మాన్పి తారఁగొని చని, యమరాచార్యునకు నిచ్చె నభవుఁడు మెచ్చన్.

వ. అప్పుడు వాచస్పతి యాసన్నప్రసవగర్భవతి యైన తనభార్యంజూచి మదీయక్షే
త్రంబున నన్యవీర్యం బుదయించు నిక్కుమారుని విసర్జించి రమ్మనినఁ బతివచ
నం బలంఘనీయం బగుటంజేసి యప్పరమపతివ్రత యీషికాస్తంబమధ్యంబున
నక్కుమారునిం గనిన. 54

తే. దివ్యతేజోవిలాససందీప్తుఁ డగుచు, మోహనాకారమున నున్నముద్దుకొడుకుఁ
జూడ ననిమిషగురునకు సోమునకును, బుత్రమోహంబు లగ్గలంబుగఁ దనర్చె.

తే. వీఁడు నాసుతుండు వీఁడు నాముద్దుల
కొడుకుఁ గుఱ్ఱ యనుచుగురుఁడు విధుఁడుఁ
బూని యొకరికొకరు పుత్రమోహంబున
జగడమాడుచున్నసమయమునను. 56

క. దేవతలు మునులు తారా, దేవిన్ వీక్షించి వీఁడు దేవగురుసుతుం
డో వనజారిసుతుండో, నీవింతయుఁ దెలియఁజెప్పు నిక్కం బనినన్. 57

క. నలువురు నాలుగుదిక్కులఁ, దలలెత్తుక చూడమగఁడు దలవంపఁగ నీ
చులుకఁదన మింక నేమని, పలుకుదు నని చెప్పి సిగ్గుపడియుండుటయున్. 58

వ. అప్పు డప్పితామహుం డప్పువ్వుఁబోణిం బుజ్జగించి యిట్లనియె. 59

క. సిగ్గేల నీకు నీపని,యొగ్గని పాటించి యాడ రెవ్వరు నీకున్
లగ్గగు నీమగఁడును మది, నెగ్గింపం డెవ్వ రిట్లు చేయరు తన్వీ. 60

ఉ. సోమునిఁ జూచియున్ గురునిజూచియుఁ బతుపుమాట మాను తే
జోమహనీయమూర్తి యగుచుం జెలువొందెడు నీకుమారుఁ డీ

---

51 పటుసంగరక్రియాపరిణతిన్ = సమర్థమైన యుద్ధవ్యాపారముయొక్క పరిపూర్తిచేత. 52 పరిరంభ = ఆలింగనమువలని, శర్వామృతాంశులు = శివుఁడును చంద్రుఁడును, సంగరకళా=యుద్ధము సెడి విద్యయందలి, ఏపారన్ = అతిశయింప. 54 ఆసన్న = సమీపించిన, అలంఘనీయము = దాఁటఁదగనిది, ఈషికాస్తంభమధ్యంబునన్ = కసవుగంటనడుమ. 55 అగ్గలంబుగన్ = అధికముగా. 60 ఎగ్గు = కీడు - దోషము, లగ్గు = మేలు - శుభము, నెగ్గింపఁడు = రోఁతపడ్డఁడు.

సోముని పుత్త్రుఁడో గురునిసూనుఁడో నాకెఱిఁగింపుమన్న నీ
సోమసుతుండుగాని గురుసూనుఁడుగాఁడని పల్కె నేర్పడన్. 61

వ. ఇవ్విధంబునం బలికినయప్పలుకులు విని బృహస్పతి కుమారునియందు మోహంబు విడిచి పత్నీసమేతుండై యరిగె. మహాదేవపితామహప్రముఖులైనదేవర్షిగణంబులు నిజనివాసంబులకుం బోయిరి. చంద్రుండును నక్కుమారు నాలింగనాదివిశేషంబుల గారవించి బుధుం డనునామధేయంబుచేసి నిజభార్య యైనరోహిణీదేవి కిచ్చిన. 62

తే. రోహిణీదేవి యక్కుమారునకుఁ గన్న, తల్లికంటెను మిగులఁ దాత్పర్యవృత్తి
నడపి పెంచుచు నుపలాలనంబుచేసెఁ, జంద్రుఁ డెంతయు నాత్మలో సంతసిల్ల.

ఆ. బుధుఁడు తపముచేసి యధికతేజోనిధి, యగుచు గ్రహపథంబునందు నిలిచె
నతఁడు మనుతనూజయగు నిళయందుఁ బురూరవుండు నాఁగుమారుఁ గనియె.

పురూరవుండు ఊర్వశీసక్తుండై విహరించుట.

సీ. భూభరణక్రియాస్ఫురణఁ గుంభీనసక్రోడేభములనైనఁ గొంచెపఱచు
దానవైఖరిఁ గామధేనుకల్పద్రుమచింతామణులనైన సిగ్గుపఱచు
సౌందర్యమున సురేశ్వరతనూభవసోమపంచబాణులనైన భంగపఱచు
విమలధైర్యంబున హిమమహీధరమేరుమందరాద్రులనైనఁ గ్రిందుపఱచు
తే. దీవులేడింటఁ దనయాజ్ఞ దేజరిల్ల, నిజచరిత్రంబు భావిభూభుజులకెల్ల
మేలుబంతిగా వసుంధర యేలుచుండె, భూరివిక్రముఁ డైనపురూరవుండు. 65

వ. అట్టి పురూరవుండు నిజరాజధాని యైనప్రతిష్ఠానపురంబున రాజ్యంబుసేయుచుండి యొక్కనాఁడు. 66

సీ. మందారచందనమాకందశాకోటజంబీరనీపకదంబతరులు
మల్లికామాధవీమాలతీచంపకకుందాదిసంఫుల్లకుసుమలతలు
కలనాదకలహంసికాచక్రవాకవిస్తారకాసారకాసారములును
కీరపారావతశారికామృడభంగపరపుష్టపరితుష్టపరిచితంబు
తే. మందమలయానిలోద్ధూతమానసుమన, రాగధూసరితాకాశభాగతలము
గలిగివనదేవతాసముత్కరమనోభి, రామమైయొప్పుచున్నయారామములను.

వ. ఇట్టివినోదంబులం దగిలి వినోదించుచున్న సమయంబున. 68

సీ. తనకొప్పులోనికమ్మనిపూవుతావులసొబగుదిక్కులనెల్లసోఁడుముట్టఁ
దననిడువాలునేత్రముల యల్లార్పుచూపులు పాంథజనులగుండెలు పగుల్పఁ

---

65 కుంభీనసక్రోడేభములన్ = ఆదిశేషుని ఆదివరాహమును అష్టదిగ్గజములను, సురేశ్వరతనూభవసోమపంచబాణులన్ = జయంతుని చంద్రుని మన్మథుని. 67 శాకోట = వెల్లతేఁకుచెట్టు, నీపము=కడపచెట్టు. 69 సొబగు=బాగు, సోను=బ్రహ్మరంధ్రము, చిమ్మచీఁకట్లు = అధికమైన చీఁకట్లు, ఖేల

దనమేని మెఱుఁగుల ధాళధళ్యంబుల మించు చూడ్కులు మిఱుమిట్లు గొనఁగఁ
దనచన్నుఁగవయొప్పిదము మన్మథుని రాజ్యలక్ష్మీవిలాస మలంకరింపఁ
తే. దనవిలాసయానంబును దర్పకాంధ
కార మొక్కటఁ జిమ్మచీఁకట్లుఁ గ్రమ్మఁ
జెలులుఁ దానును మోహనశ్రీలు బెరయ
నింద్రపురినుండి యూర్వశి యేగుదెంచె. 69

వ. ఇవ్విధంబునవచ్చి వినయావనత యగుచు బాలరసాలంబుప్రోలం గ్రాలుచున్న కమ్మపూఁదీఁగెచందంబున సమీపంబున నున్నయన్నాతిం జూచి పురూరవుం డిట్లనియె. 70

ఉ. ఎవ్వరిదాన వీవు జలజేక్షణ నీదగువాలుచూపులున్
నవ్వుదొలంకుమోము గమనంబు విలాసము కల్కిపల్కులున్
జవ్వన మొప్పిదంబు వలిచన్నులచెన్నును నీక యొప్పు నీ
మవ్వముఁ జూడ వాసవతిమార్గము దోఁచుచునున్న దెంతయున్. 71

చ. అనుటయు నింతి యానృపకులాగ్రణిరూపవిలాసరేఖలున్
వినయవిధేయవాక్యములు వెన్నెలతేటమొగంబుఁ బ్రాభవం
బును బెనఁగొన్న తేజమును బుణ్యమయం బగుచున్న దేహముం
గనుఁగొని పంచబాణవిశిఖంబులతాఁకున కోర్వ కిట్లనున్. 72

క. ఉర్వీశతిలక నాపే, రూర్వశి నొకపనికిఁగా దివౌకసమహిమల్
సర్వమును విడిచివచ్చితి, నుర్వర నొకకొంతకాల ముండెదు కొఱకున్. 73

క. నినుఁజూడఁ గోరివచ్చితి, ననుటయు నారాజచంద్రుఁ డయ్యిందునిభా
ననఁ దగిలి పాయనేరక, మనసిజబాణములయందు మగ్నుండయ్యెన్. 74

క. అలఘుప్రగల్భవచనం, బుల నూర్వశిఁ జూచి యబల పుష్పాయుధుచే
సలజడిఁ బెట్టకి నాతోఁ, గలిసి వినోదింపవలయుఁ గామసుఖములన్. 75

వ. అనిన నక్కాంత మహీకాంతు నవలోకించి నాయందు నీకుఁ బ్రియంబుగల దేనియు నాసమయంబు వినుము నాకు నురణకద్వయపోషణం బవశ్యం బైన వ్రతంబు. ఈయురణకంబులు రెండును నీచేత నపనేయంబులు గాకుండవలయు నగ్నరూపంబుననున్న నిన్నవలోకించినప్పుడె పాసిపోవంగలదాన నాకు ఘృతంబ యాహారంబుగా నుండునది యని సమయంబుచేసిన నొడంబడి యమ్మానవపతి యమ్మానినితోడ సురతసుఖంబు లనుభవించుచు. 76

యన్ = పొందఁగా. 70 బాలరసాలంబు ప్రోలన్ = లేఁతలియ్యమామిడిచెట్టునొద్ద, గ్రాలు = వర్తించు. 71 తొలంకు = చిందు, కల్కి = మనోజ్ఞమైన, వలి = వలువనైన, మవ్వము = ఒప్పిదము - విధము. 73 దివౌకస = దేవతాసంబంధియైన. 75 ప్రగల్భ = ప్రౌఢమైన, అలజడి = సంకటము. 76 ఉరణకద్వయ = గొఱ్ఱెపిల్లలజంటయొక్క, అపనేయంబులు = పోఁగొట్టఁదగినవి, నగ్నరూపంబునన్ =

మ. లలితానేకవినోదముల్ సలిపెఁ గైలాసోపకంఠంబునం
దలకం జైత్రరథంబునం గమలషండాఖ్యప్రదేశంబులన్
విలసద్దివ్యమనస్సరోవరములన్ విశ్రాంతరమ్యస్థలం
బుల నాభూపతి యేకషష్టిసమ లాపూర్ణేందుబింబాస్యతోన్. 77

తే. వనజనేత్రయుఁ బ్రతిదినవర్ధమాన, మగుతదుపభోగసుఖములఁ దగిలి పాయ
లేక నృపుఁగూడి విహరించె లెక్కలేక, బహువినోదంబులందు నిస్పృహ జనింప.

క. ఊర్వశి సురపురినుండక, యుర్విఁ బురూరవునిఁ గూడియున్నకతన గం
ధర్వవరసిద్ధసాధ్యసు, పర్వలవిభవములు గొంత పాడై యుండెన్. 79

వ అంత విశ్వావసుం డనుగంధర్వుం డూర్వశీపురూరవులసమయం బెఱింగి వారి
కన్యోన్యవియోగంబు సేయువాఁడై నిశాసమయంబున నేకాంతసమేతులై యున్న
వారికడకు వచ్చి యొక్కయురణకంబు నపహరించుకొనిపోయిన. 80

ఉ. ఆయజపోతకంబు దివియందు నిరంతరవిహ్వలధ్వనిం
గూయఁగ వేల్పుకొమ్మ నృపకుంజరుఁగన్గొని వీఁడె యెవ్వఁడో
మాయలు వన్నిమత్ప్రియకుమారకు నెత్తుకపోయె నీవు వే
పో యిట తెత్తుగా కనిశభూవరుఁ డేమియుఁ బల్కఁ డింతితోన్. 81

తే ఏకవస్త్రంబు ధరియించి యిందువదనఁ, గలసి యేకాంతసుఖకేళి నలరువిభుఁడు
నగ్నవేషంబుతోఁ జనినను మృగాక్షిఁ, గాంచి తనుఁబాయునో యని కదలకుండె.

క. వెండియు గంధర్వవరుల్, రెండవ యురణకము నపహరించి దివికి ను
ద్దండత నరిగిన ధరణీ, మండలపతిఁ జూచి దివిజమానిని కినుకన్. 83

క. నాపుత్త్రకు లభియాతుల, చేపడి యఱవఁగ నుపేక్షసేసితి నీ కీ
కాపురుషత్వం బేటికిఁ, బ్రాపించె ననాథవృత్తిపాటిలె నాకున్. 84

వ. అని బహుప్రకారంబుల నార్తకారిణియై యురణకనిమిత్తంబుగా బెట్టిదంబులు
వలుకుచున్న నన్నరేంద్రుండు కోపించి యంధకారంబు గావున నయ్యింతి నాది
గంబరత్వంబుఁ జూడ దని ఖడ్గంబుఁగొని దురాత్మా పోకు పోకుమని యదలిం
చుచు వెనుదగలి గగనంబునం జనుసమయంబున గంధర్వు లతిప్రకాశంబుగా
నుజ్జ్వలం బైనవిద్యుద్భ్రమంబుఁ గల్పించిన. 85

తే. నగ్నవేషంబుతోఁ జను నరవరేణ్యుఁ, గన్నులారంగఁ జూచి యాకమలవదన
మున్ను చేసినసమయంబు మొగిఁ దలంచి, రోసి యాతనిఁ జాలించి పాసి చనియె.

దిగంబరత్వముతో. 77 ఉపకంఠంబునందు = సమీపమునందు, ఏకషష్టిసమలు = అఱువదియొక్క యేండ్లు. 78 నిస్పృహ = అపేక్షలేమి. 80 సమయంబు = ఏర్పాటు, వియోగంబు = ఎడఁబాటు 81 అజపోతకంబు = గొఱ్ఱెపిల్ల, విహ్వలధ్వనిన్ = పరాధీనత చేతనైన ఆర్తధ్వనితో, వేల్పుకొమ్మ = దేవతాస్త్రీయైన యూర్వశి. 84 అభియాతుల = పగవారియొక్క, కాపురుషత్వంబు = కుత్సితపురుషునితనము. 85 విద్యుద్భ్రమంబున్ = మెఱపుయొక్క చలనమును

వ. అంత. 87

క. గంధర్వు లురణకముల వ, సుంధరపైఁ బొఱవైచి సురపురమునకుఁ
బంధురగతి నేగిరి నృప, సింధురుఁ డాశాబకములఁ జేకొని వేడ్కన్. 88

తే. మగిడి శయ్యకు నరుదెంచి మగువ నచట, వెదకి కానక యత్యంతవిరహతాప
వేదనలదీనచిత్తుఁడై వెఱ్ఱివాఁడుఁ, బోలెఁ దనుఁదానెఱుంగక భూవిభుండు. 89

వ. దిగంబరవేషంబునఁ బరిభ్రమించుచుండె. 90

సీ. పువ్వుఁదీఁగెలఁజూచి పొలఁతుక నూఁగారుతనువల్లియనిడాయఁదలఁపుసేయు
బాలపల్లవము లేర్పడఁజూచి మృగనేత్రయధరామృతం బని యానఁబోపుఁ
గుసుమగుచ్ఛముల పెక్కువచూచి లలితాంగి కుచకుట్మలములని గోళ్లనదుము
గండుతుమ్మెదపిండుఁ గనుఁగొని తన్వంగి నెఱిమీఁరుకొప్పని నిమురఁ జూచుఁ.

తే. గోకిలాలాపములు విని కొమ్మ దన్నుఁ, బిలిచెనో యని యాలించుఁ బ్రేమతోడ
మన్మథాతురుఁ డగుచు నున్మత్తవృత్తి, నతఁడు వనవాటికలయందు నభిచరించు.

వ. ఇవ్విధంబున నా రాజమన్మథుం డున్మత్తవేషంబునఁ బరిభ్రమించుచు నొక్కనాఁడు
కురుక్షేత్రంబున నంభోజసరోవరతీరంబున సఖీజనం బైనయప్సరోంగనాచతుష్ట
యసమేతయై విహరించుచున్నయూర్వశిం బొడగాంచి. 92

చ. వదనము చెంగలింప నిడువాలికకన్నులవాడు దేరప
మ్మదమును నుబ్బునుం బెరయ ముత్పులకల్ తనువల్లి నిండఁగఁ
గదిమినపంచసాయకవికారము లించుక కట్టిపెట్టియు
మ్మదవతిఁ జేరి యానృపకుమారుఁడు కౌఁగిటఁజేర్చి యిట్లనున్. 93

ఆ. పువ్వుఁబోఁణి వినుము పువ్వునుదావియుఁ, బోలె గుసుమబాణకేళిఁ దేలు
చుండి నెపములేక యూరకనన్నేల, విడిచిపుచ్చి తింత వెఱ్ఱిఁజేసి. 94

క. ఉన్మత్తవేషమున నే, నున్మాదముఁబొంది తిరుగుచున్నాఁడను నీ
సన్మాన మింతగలిగిన, మన్మథతాపంబులెల్ల మాను లతాంగి. 95

క. అనిపలుకుచున్నబుధనం, దనునిపయిం గరుణపుట్టి ధవళాయతలో
చన సఖులు దన్నుఁ దూఱఁగ, వినయవిధేయముగ గారవించుచుఁ బలికెన్.

క. ఈజగమంతయు నేలెదు, రాజవు నీకేల దైన్యరప మీవిరహ

---

88 నృపసింధురుఁడు = రాజశ్రేష్ఠుఁడు, శాబకములఁ = పిల్లలను. 90 పరిభ్రమించుచుఁ = తిరుగుచు. 91 పెక్కువ = ఆధిక్యమును, కుట్మలములు = మొగ్గలు, గండు = బలిసిన, పిండు = సమూహము, తన్వంగి = కృశాంగముగల యూర్వశియొక్క, నెఱి = వక్రత, అభిచరించుఁ = అంతటతిరుగును. 92 ఉన్మత్తవేషంబునఁ = పిచ్చివాని వేషముతో, అంభోజసరోవరతీరంబునఁ = తామరకొలని దరిని. 93 చెంగలింపఁ = వికసింపఁగా, వాలిక = దీర్ఘములైన, సమ్మదమును = సంతోషమును, ఉబ్బును = పొంగును, ముత్పులకలు = సంతోషముచేనైన రోమాంచములు, కదిమిన = ఆక్రమించిన. 94 తావి = పరిమళము, ఊరక = నిమిత్తములేక. 95 ఉన్మాదముఁబొంది = పిచ్చిపట్టి, ఘన్మా

వ్యాజమున నిను నలంపుచు, నీజాడలఁ బెట్టె దైవ మేమనవచ్చున్. 97

క. అనిమిషలికి గారవించుచు, ననురాగము చెంగలింప నారాత్రి నరేం
ద్రునకు మనోభవసౌఖ్యము, లొనరించి బహుప్రకారయుక్తం జేసెన్. 98

వ. ఇవ్విధంబున సురతసుఖంబు లనుభవించిన మఱునాఁడు ప్రభాతసమయంబున నారాజవదన యారాజుతో నిట్లనియె. 99

మ. ధనదప్రాభవ నీప్రసాదమున నంతర్వత్నినై యున్నదా
నను సత్పుత్రకుఁ డొందుకాలమునకున్ జన్మించు నా డీవువ
చ్చిన నీకెల్లశుభంబులుం గలుగు విచ్చేయంగదే యంచుఁ బ
ల్కిన రాజేంద్రుఁడు పట్టణంబునకు నేగెన్ సమ్మదం బొప్పఁగన్. 100

క. ఊర్వశి దనచెలులకు న, య్యుర్వీశుఁడు దానుఁ గలిసియుండుటయును గం
ధర్వులు పోయినపోకలు, సర్వంబును దెలియఁజెప్పెఁ జతురప్రౌఢిన్. 101

ఉ. ఆచెలు లవ్విధంబు దెలియన్ విని నివ్వెఱఁగంది యూర్వశిం
జూచి లతాంగి యీనృపతిసూనుఁడు రెండవమన్మథుండు నీ
కీచతురాత్మతోఁ గలయు టించుక చాలదె యేము నైతమున్
వాఁచినవారియట్లు గరువంబునఁ గన్గొనుచుంటి మివ్విభున్. 102

ఆ. ఇతనితోడఁ గూడి యింకను గొంతకా, లమ్ము కుసుమబాణలలితసుఖము
లనుభవింపు మనిన నగుఁగాక యని సమ్మ, తించి యిష్టలీలఁ దేలుచుండె. 103

వ. అంతఁ బురూరవుండు సంవత్సరకాలంబునకు వచ్చిన నూర్వశి యాయువను కుమారుం గాంచి యతనికి సమర్పించి యారాజుతోడం గలసి తొంటియట్ల యిష్టవినోదంబులు సలుపుచుండె. మెండియుఁ బుత్రపంచకంబునకు జననకారణం బైనగర్భంబుఁ దాల్చె నాసమయంబున. 104

క. విరసంబునఁ దము నిరువుర, విరిదట్టుగఁ జేసినట్టి విశ్వావసుఁ డా
ధరణీవల్లభుపాలికి, గరిమం జనుదెంచె సకలగంధర్వులతోన్. 105

వ. ఇట్లువచ్చి గంధర్వులానరేంద్రు నవలోకించినీవు మాకపటకృత్యంబులవలన ననేక దుర్దశలం బొందితివి కావున నీకుం గరుణించి వరంబు లిచ్చెదము వేఁడుమనిన నతం డట్లకాక యని వినమ్రమస్తకుండై సకలారాతిభయంకరప్రతాపంబును జితేంద్రియసామర్థ్యంబును నానామిత్రబాంధవదీనావనప్రభావంబును నమితబల

నముఱమన్నన. 97 వ్యాజమునన్ = నెపముచేత, అలంపుచున్ = శ్రమపెట్టుచు. 98 చెంగలింపన్ = అతిశయింపఁగా. 100 ధనదప్రాభవ = కుబేరుని ప్రభుత్వసంపదవంటి ప్రభుత్వసంపద గలవాఁడా, అంతర్వత్నిని = గర్భిణిని. 102 నివ్వెఱఁగంది = మిక్కిలి యాశ్చర్యమును పొంది, గరువంబునన్ = గౌరవముతో. 105 విరిదట్టుగన్ = ఎడఁబాయునట్టుగా, గరిమన్ = గౌరవముతో. 106 వినమ్రమస్తకుండు = మిక్కిలి వంపఁబడిన మొగముగలవాఁడు, సాలోక్యంబు =.

కోశాదినానామహిమలు నూర్వశీసాలోక్యంబుం గలుగునట్లుగా వేఁడిన నను
గ్రహించి యొక్కయగ్నిస్థాలి యిచ్చి యిట్లనిరి. 106

మ. మనుజాధీశ్వర యిమ్మహానలము నామ్నాయానుసారక్రమం
బునఁ ద్రిత్వం బొనరించి యాగము జగత్పూతంబుగాఁ జేయుమా
ఘనపుణ్యంబున నీకు నిట్టి మహిమల్ గల్గుం జుమీ యూర్వశీ
వనితాసంగమవైభవస్థితులతో వాంఛాసముద్వృత్తమై. 107

వ. అనిచెప్పి గంధర్వులుపోయిన బుధనందనుండు నగ్నిస్థాలిఁ గైకొనివచ్చి బహు
విచారభ్రాంతివలనం జిత్తంబు గలంగి తనలో నిట్లనియె. 108

మ. నను గంధర్వవరుల్ వరం బడుగుమన్నన్ దుర్వివేకంబుతో
ననలస్థాలియకొంటిఁగాని ప్రమదం బారంగ నీయూర్వశీ
వనజాతేక్షణ నాకు నిండనుచు నే వాంఛింపలేనైతి నె
ట్టన నాయత్నము కొండఁ ద్రవ్వెలుకఁ బట్టంబోయిన ట్లయ్యెఁగా. 109

ఉ. ఎక్కడియజ్ఞకర్మ మిఁక నెక్కడియూర్వశి యేడ జీవనం
బెక్కడి కెక్కడంచు మదినెంతయు రోసి వనాంతరంబులో
నొక్కెడనమ్మహానలము నుంచి పురంబున కేగి యాత్మలోఁ
బొక్కుచు నర్ధరాత్రమున బుద్ధిఁ దలంచుచు నాతఁ డిట్లనున్. 110

మ. కృప గంధర్వులు నాకు నిచ్చిన మహాగ్నిస్థాలి యెట్లోటి కా
విపినాంతంబున వైచివచ్చితి మనోవిభ్రాంతి దుర్యత్నముల్
విపరీతంబునఁ బోఁచెఁ బోయినపనుల్ వేచెప్పగానేల నే
నిపు డచ్చోటికిఁ బోయి తెచ్చి సవనం బీడేర్తు సాంగంబుగన్. 111

సీ. అని యిట్లు దలపోసి యాప్రొద్దె కదలి యయ్యడవిలోనికి వచ్చియగ్ని నచటఁ
గానక యొకశమీగర్భస్థమై యున్న యశ్వత్థభూరుహం బచటఁ గాంచి
యయ్యగ్ని యీతరువయ్యెఁగా కేమని తలపోసి తాపసోత్తములతోడ
వేదమాతృకరైన విమలమంత్రం బనుష్ఠించుచుఁ దత్తరుచ్ఛేదనంబు

తే. రమణఁ జేసి తన్మంత్రాక్షరములసంఖ్య, నమరు నంగుళములనిడుపైన యరణి
నెమ్మి నొనరించి యం దనలమ్ము వడసి, యజ్ఞ మొనరించె లోకంబు లభినుతింప.

వ. ఇట్లు కృతకృత్యుండై యప్పుణ్యకర్మంబువలన నూర్వశీసాలోక్యంబు మొదలుగా
సమస్తంబునుం బడసి గంధర్వాది నానా లోకంబుల విహరించుచు రాజసూయా
శ్వమేధాదియజ్ఞంబులు యథాయోగ్యంబులుగా ననుష్ఠించుచు రాజ్యంబు
సేయుచుండె. 113

తే. ఆదిమనుకాలమం దేకమైన క్రతుమ, హాగ్ని వైవస్వతాగ్నిమన్వంతరమున

సమానలోకత్వము. 107 ఆమ్నాయ = వేదములను, త్రిత్వము = మూఁడుగానగుట, జగత్పూతంబుగాన్ = లోకపావనముగా. 113 యథాయోగ్యంబులుగాన్ = తగినట్లు, అనుష్ఠించుచున్ =

గరిమతోడ నాహవనీయ గార్హపత్య, దక్షిణాగ్నులు నాఁ ద్రివిధంబు లయ్యె.

పురూరవవంశానుక్రమము.

వ. అట్లు పురూరవుం డూర్వశియందు నాయువును ధీమంతుండును నమావసుండును
విశ్వావసుండును శతాయువుఁ జిరాయువు నను కుమారుల నార్వురం గాంచె
నందు నమావసుం డనువానికి భీమసేనుండుపుట్టె వానికిఁ గాంచనుండును వానికి
సుహోత్రుండును వానికి జహ్నుం డనురాజర్షియుం బుట్టిరి. 115

సీ. అమ్మహీతలభర్త యజ్ఞంబుఁ గావించువేళ గంగానది వెల్లివిరిసి
యాగవాటము మీఁద నరుదేరఁగాఁ జూచి యత్యంత కోపరక్తాత్ముఁ డగుచు
నాయజ్ఞపురుషు నాత్మారోపణము చేసి యోగసమాధిమై నుండి యమ్మ
హాధుని యుదకంబు లన్నియు నిశ్శేషముగఁ గ్రోలి నిలిచిన మునులు సురలు
తే. వివిధభంగుల నుతియించి వేఁడుకొన్నఁ
గరుణ మదిఁ బుట్టి పూర్వప్రకారమున నొ
నర్చి కూఁతుగ నమ్మహానది నను గ్ర
హించి క్రమ్మఱఁ గ్రతువు గావించె నతఁడు. 116

వ. అది కారణంబుగా గంగానది జాహ్నవియనం బరఁగె నట్టిజహ్నునకు సుమం
తుండు పుట్టె వానికి జనకుండు పుట్టె వానికిబలాశ్వుండు పుట్టె నతనికిఁ గుశుండు
పుట్టెఁ గుశునకుఁ గుశాంబ కుశనాభాధూర్తరజోవసువులన నలువురు పుట్టిరి
వారిలోనం గుశనాభుండు. 117

మ. శతమన్యుప్రతిమానుఁ డైన సుతు నిచ్ఛం గోరి భక్తిం దపం
బతిఘోరంబుగఁ జేయుచుండ సురలోకాధీశుఁ డుద్యత్కృపా
యతచిత్తంబునఁ దాన వచ్చి తనయుండై జన్మమొందెన్ సము
న్నత తేజోఘనుఁడైన గాధియను భూనాథోత్తమశ్రేష్ఠుఁడై. 118

చ. సురపతితుల్యుఁ డానృపతిసూనుఁడు ధర్మము దప్పకుండ నీ
ధరణితలంబు సర్వమును దానపరాక్రమలీల నేలుచుం
జెరిగియుఁ జెక్కుకాల మిల బిడ్డలులేక యనేకలేఖులన్
వరములు వేఁడి సత్యవతినా నొక కన్యకఁ గాంచెఁ బెంపుతోన్. 119

క. ఆతరుణిఁ బెండ్లియాడెదు, ప్రీతిన్ రుచికుండనంగ భృగువంశవిభుం
డేతెంచి గాధి నడిగిన, నాతఁడు నగి తపసి వృద్ధుఁడని మదిఁగొంకెన్. 120

ఉ. ఆరుచికుండు వెండియుఁ గుశాంబతనూజునిఁ బెద్దచేసి యీ
నీరజనేత్ర కేను ధరణీవర యుంకువయేమిదైన నీ

నడపుచు. 116 వెల్లివిరిసి = ప్రవహించి, ఆత్మారోపణముచేసి = తనయందావహింపఁజేసికొని. మహాధుని=నది, నిశ్శేషముగన్ = మిగులు లేకుండ. 118 ఇచ్ఛన్ = మనసునందు, ఉద్యత్కృపాయత చిత్తంబునన్ = పుట్టుచున్నదయచేత విశాలమయిన మనసుతో. 119 లేఖులన్ = దేవతలను, పెంపుతోన్ = గౌరవముతో. 120 కొంకెన్ = సంకోచించెను. 121 ఉంకువ=ఓలి =

కోరికదీరునట్లు సమకూర్చెదఁ బెండిలిసేయుమన్న నా
త్మారమణుండు శాపభయమానసుఁడై మునిఁజూచి యిట్లనున్. 121

ఉ. ఇమ్మదిరాక్షి నీకుఁ బ్రియమేని మునీశ్వర యేకనీలక
ర్ణమ్ములు చంద్రచంద్రికల నవ్వెడుమేనులు తీవ్రవాయు వే
గమ్ములు గల్గునట్టి తురగంబుల వేయిటిఁగొంచువచ్చి మా
కిమ్మటులైన నీతరుణి నిచ్చి ప్రియంబుగఁ బెండ్లిసేసెదన్. 122

ఆ. అనిన నట్లకాకయని వరుణాలయం, బునకుఁ బోయి నిజతపోమహత్త్వ
మునఁ దురంగతీర్థ మనుమహాక్షేత్రంబు, నందుఁగోరినట్ల హరులఁ బడసి. 123

జమదగ్నివిశ్వామిత్రులజన్మప్రకారము.

ఆ. తెచ్చి కౌశికునకు నిచ్చి యమ్మునిపతి, సత్యవతి వరించి సమ్మదమున
నిజగృహస్థధర్మమున నైహికములెల్లఁ, దప్పకుండ నడపి తపముచేసె. 124

క. అమ్మునినాథుఁ డపత్యా, ర్థమ్ము విమలమంత్రసంయుతమ్ముగ ఋతుకా
లమ్మునఁ దనభార్యకుఁజరు, వి ముగఁ బాకంబుసేసి యీనున్నయెడన్. 125

ఆ. పతికి మ్రొక్కి సత్యవతి పల్కె మాతల్లి, పుత్రహీన తోడఁ బుట్టు నాకుఁ
గలుగునట్టుగాఁగఁ గరుణించి యీయుము, కిందు కొంతచరువు నిందులోన. 126

వ. అనిన నట్లకాకయని ఋతుస్నాతయైయున్న తన్మాత రావించి యిరువురకు యథా
యోగ్యంబుగా బ్రాహ్మణక్షత్రియపాత్రంబులయిన సౌమ్యక్షాత్రమంత్రంబులఁ
జరుద్వయంబుఁ జేసి యయ్యిరువురకు నిచ్చి యుపయోగింపుండని చెప్పి సమి
త్కుశఫలార్థంబుగా వనంబునకుం జనియె నంతఁ దల్లి కూఁతుర కిట్లనియె. 127

ఉ. లోకములోన సర్వజనులుందమపుత్రులు మంచివారుగాఁ
గైకొనఁ గోరుచుందుదురు గావున నీపతి సత్సుతార్థియై
నీకనిపెట్టినట్టి చరు వెంతయు మంచిది లాఁతిగావునన్
నాకబళంబు గీడని మనంబున నిప్పుడు నిశ్చయించితిన్. 128

తే. ఆఁడుబిడ్డ సహోదరుఁ డఖిలగుణస, మగ్రుఁడుగఁ గోరుఁ గావున మదిఁదలంచి
మనము చరువులు రెండును మాఱుపడఁగ, నారగింతము మంచిదియట్లులైన. 129

కన్యాశుల్కము. 122 నవ్వెడు = పరిహసించునట్టి. 123 వరుణాలయంబునకున్ = సముద్రమునకు, హరులన్ = గుఱ్ఱములను. 124 ఐహికము = ఇహలోకకర్మము. 125 అపత్యార్థమ్ము = సంతానమునిమిత్తము, చరువు = అగ్నియందు వేల్చుటకుఁ దగినపక్వాన్నము, పాకంబుచేసి = వండి, ఈనున్నయెడన్ = ఇయ్యయత్నించి యున్నసమయమునందు. 127 పాత్రములు = తగినవి, సౌమ్యక్షాత్రమంత్రంబులన్ = శాంతతను క్షత్రియులకుముఖ్యమైన శౌర్యమును కలిగించునట్టి మంత్రములచేత, చరుద్వయంబు = రెండుచరువులు. 128 లాఁతి = అన్యులను, కబళంబు = చరువుకూడు. 129 అఖిలగుణసమగ్రుఁడు = ఎల్లమంచిగుణములచేతను పూర్ణుఁడు.

తే. బ్రాహ్మణుని బలవీర్యసంపద నిరర్థ, కంబు భూలోకమంతయు ఘనప రాక్ర
మప్రతాపంబులేపార మహిమతోడ, నేలునాపుత్త్రుఁ డది నీకు మేలుగాదె. 130

వ. అని బెలుపెట్టి కూతురుం దానును జరుద్వయంబు వీడుపడ నుపయోగించి నిజ
గృహంబులకుం జని రంత. 131

చ. వనముననుండి వచ్చి భృగువంశశిఖామణి భార్యఁ జూచి నీ
జననియు నీవు నాపలుకుచందముఁ దప్పిచరుద్వయంబు నే
డొనరఁగ మార్చుడంగ నుపయోగము చేసితి రింతయేల పో
వనరుహనేత్ర రౌద్రగతివర్తిలుచున్నది నీదుగర్భమే. 132

మ. భయదక్షత్త్రియకర్మఠుండును మహాభాగుండు శస్త్రాస్త్రపా
ణియుఁ గానున్నసుతుండు పుట్టెడునుమీ నీయందు వేదాంతవే
దియు నత్యంతతపోధనుండు నవనీదేవాన్వయాచారవ
ర్తియుఁగానున్నతనూభవుండు గలుగుం దెల్లంబు మీతల్లికిన్ 133

చ. అనవుడు వేఁడినిప్పువలె నవ్వచనంబు మృగాక్షి నెమ్మనం
బునకు నసహ్యమైన మునిముఖ్యపదంబులమీఁదవ్రాలి యో
యనఘ భవత్ప్రసాదజనితాత్మజుఁడే యిటువంటి క్రూరక
ర్మనిరతుఁ డప్రబుద్ధనపరాధినినన్ను ననుగ్రహింపవే. 134

క. మీపలికినట్టివన్నియు, నాపుత్త్రునియందువలదు నరవరధర్మ
వ్యాపారము మనుమనియం, దాపాదింపుదురు కానియనిపలుకుటయున్. 135

వ. అట్లకాకయని యనుగ్రహంబునేసిన కొండొకకాలంబునకునాసత్యవతి జమదగ్ని
నింగాంచెఁ దదీయజనని విశ్వామిత్త్రుం గాంచె నంత నారుచికుండు తపోవనంబు
నకుం జనియె సత్యవతికౌశికియనుపుణ్యనదియై ప్రవహించె జమదగ్నియు నిక్ష్వాకు
వంశసంభవుండైన రేణువను రాజుపుత్త్రియైన రేణుకను వివాహంబై దాని
యందు. 136

మ. సకలక్షత్త్రకులప్రభంజనకళాసంపన్నబాహాబల
ప్రకటీభూతసమస్తలోకుఁడు మహీభారావతీర్ణప్రభా

---

130 ఏపారన్ = అతిశయింప. 131 బెలుపెట్టి = వంచించి, వీడుపడన్ = మాఱుపడ. 133 భయదక్షత్త్రియకర్మఠుండు = భయంకరమైన క్షత్త్రియకర్మలను నడపువాఁడు, మహాభాగుఁడు = గొప్పతనమును వహించినవాఁడు, వేదాంతవేది = ఉపనిషదర్థముల నెఱింగినవాఁడు, అవనీదేవాన్వయాచారవర్తి = బ్రాహ్మణవంశస్థుల నడవడిగలిగి వర్తించువాఁడు. తెల్లంబు = స్పష్టము. 134 అసహ్యము = సహింపరానిది, వ్రాలి = పడి, భవత్ప్రసాదజనితాత్మజుఁడే = నీయనుగ్రహమువలనఁ బుట్టిన కొడుకా, అప్రబుద్ధన్ = అజ్ఞానురాలను. 135 ఆపాదింపుదురు = కలుగఁజేయుదురు. 136 కొండొక = కొంత. 137 సకల...లోకుఁడు = ఎల్లరాజవంశములను భంగపెట్టుటయను విద్య తోఁగూడిన భుజబలముచేత ప్రసిద్ధినొందిన సకలలోకములుగలవాఁడు, మహీ...; కార్యుండు = భూభార

వకళాకర్మఠవైష్ణవాంశజననవ్యాపారశౌర్యుండు శం
భుకుమారప్రతిమానుఁడై పరశురాముం డుద్భవించెన్ ధరన్. 137

వ. మఱియు విశ్వామిత్రునకు భార్గవుండైన శునశ్శేఫుండు దేవతలవలన దత్తపుత్రుం
డయ్యె నా శునశ్శేఫునకు దేవరాతుండు పుట్టె మఱియు విశ్వామిత్రునకు మధు
చ్ఛందకృతదేవాష్టకహారీతులను వారు జన్మించి పరమర్షికన్యకల వివాహంబైరని
యమావసువంశంబు చెప్పి పరాశరుండు వెండియు నిట్లనియె. 138

నహుషక్షత్రవృద్ధరజిప్రముఖులజననము.

తే. విను పురూరవునకు నగ్రతనయుఁడైన, నాయువనురాజు రాహువు నాత్మపుత్రిఁ
బరిణయం బొనరించె నాభామయందుఁ, గనియె నేవురుకొడుకుల గరిమతోడ.

వ. వారినామధేయంబులు వినుము నహుషక్షత్రవృద్ధరంభరజ్యనేనస్సులనం బ్రసి
ద్ధులైరి. 140

తే. వారిలోన నేనుం డనువానికిని సు, హోత్రుఁ డుదయించె నతనికిఁ బుత్రులైరి
కృత్సమద కాశ్య కాశులు కీర్తిధనులు, రాజసూయాదియజ్ఞముల్ రమణఁజేసి.

ఆ. అందుఁ గృత్సమదునియందుఁ జాతుర్వర్ణ్య, సంప్రవర్తకుండు శౌనకుండు
పుట్టెఁ గాశ్యునందు భూరితపోనిధి, తనయుఁడయ్యె దీర్ఘతపుఁ డనంగ. 142

వ. ఆదీర్ఘతపునకు ధన్వంతరి జనియించె నట్టిధన్వంతరికిఁ గేతుమంతుండు పుట్టె వానికి
వారణాసీపతియైన దివోదాసుండు పుట్టె వానికిఁ బ్రతర్దనుండు పుట్టె నతండు.

ఆ. కువలయంబునాఁగ గుఱ్ఱంబు నెక్కి యీ, కువలయమున దినముఁ గ్రుమ్మరంగ
నతఁడు కువలయాశ్వుఁ డనునామధేయంబు, గలిగి గౌరవమున నలరుచుండు.

ఆ. వత్స వత్స యనుచు వాత్సల్యమునఁదండ్రి, తన్నుఁ బిలుచుచున్న తన్నిమిత్త
మున నతండు వత్సుఁ డనుమహీవిభుఁడయ్యె, వత్సదేశమయ్యె వానిపేర. 145

ఉ. క్షాత్రవమండలేశ్వరుల సంగరరంగములన్ జయించఁగా
శత్రుజయుండు నాఁబరఁగె సత్యము దప్పక రాజ్యవైభవం
బా త్రిదశేంద్రుఁ బోలి యరయంగ ఋతుధ్వజుఁడయ్యె నిమ్మెయిన్
క్షత్రియవంశజాతులకుఁ గల్గు సమంచితనామకర్మముల్. 146

వ. అట్టి కువలయాశ్వుండు పరమపతివ్రతయైన మదాలసయందు నలర్కుం డను రాజుం
గాంచె నయ్యలర్కుండు. 147

తే. అవనియెల్లను నఱువదియాఱువేలు, వత్సరంబులు నూత్నయౌవనము దనకు
గెంటిపోకుండఁ బాలించెఁ గీర్తి వెలయ, భూపకోటియలర్కునిఁ బోల రెందు.

మును అణఁచునట్టి మహిమయనెడు కళను పరించిన పనులను నడపునట్టి విష్ణ్వంశమైనపుట్టుకయు వ్యాపారమును శూరత్వమునుగలవాఁడు, శంభుకుమారప్రతిమానుఁడు = శివుని కుమారస్వామినిపోలిన వాఁడు. 142 చాతుర్వర్ణ్యసంప్రవర్తకుండు = బ్రాహ్మణక్షత్రియ వైశ్య శూద్రులనెడు నాలుగు వర్ణములవారి నడవడ్లను ప్రవర్తింపఁజేయువాఁడు. 146 క్షాత్రవమండలేశ్వరులన్ = శత్రురాజులను, త్రిదశేంద్రున్ = ఇంద్రుని. 148 గెంటిపోక = తొలఁగి, భూపకోటి = రాజసమూహము.

రజియనువానికింద్రపదమువచ్చుట.

వ. అయ్యైలరకు నిపుత్రపౌత్రాంతరంబు లనేకతరంబులుగలిగె వారియందుఁ జాతుర్వర్ణ్యంబులు ప్రవర్తిల్లె నిది కౌశేయవంశప్రకారం బని వెండియు. 149

క. అనఘాత్మ విను పురూరవు, మనుమండగు రజి ప్రతాపమహితుల సుతులం
గనియెను బంచశతకముల, ననిమిషపతి నైనఁ గెల్వ నతిబలయుతులన్. 150

శా. ఆకాలంబున దేవదానవులు ఘోరాకారసంగ్రామకే
ళీకౌతూహలచిత్తులై యరిగి నాళీకాసనుం గాంచి దే
వా కయ్యం బొనరింపుచో జయమునన్ వర్తిల్లువారెవ్వరో
మాకుం జెప్పుమటన్నఁ బద్మజుఁడు సమ్యగ్బుద్ధితో నిట్లనున్. 151

క. నిజము పురూరవుమనుమఁడు, రజి యెవ్వరివంక నిలిచి రణరంగములో
భుజబలముఁ జూపువారలె, విజయముఁ జేకొందు రనుచు వినిపించుటయున్.

క. అనిమిషులకంటె ముందఱ, దనుజులు సనుదెంచి రాజతనయునిఁ బ్రార్థిం
చిన నతఁడు వారినందఱఁ, గనుఁగొని యిట్లనియె వినయగౌరవ మొప్పన్. 153

క. అనిలోన మీకుఁ దోడై, యనిమిషులను గెలిచి విజయమనురాగముతో
నొనరింతునేని మీకిం, ద్రునిఁగా నను జేయనోపుదురె మీ రనినన్. 154

క. మాకెల్లఁ గర్త పుణ్య, శ్లోకుఁడు ప్రహ్లాదుఁ డతనిశుభముకొఱకె పో
యీకయ్య మిట్లుగాదని, నీ కింద్రత్వంబు నొసఁగ నేర్తుమె యనుచున్. 155

ఆ. ఇయ్యకొనక దనుజు లేగిరి పదపడి, యమరవరులువచ్చి యసురవీరు
లట్ల వేఁడుకొన్న నారాజు దైత్యులఁ, బలికినట్ల సురలఁ బలుకుటయును. 156

వ. నిలింపులు దమలో విచారించి కార్యదాహంబునం జేసి దేవేంద్రత్వం బతని కిచ్చుటకు నొడంబడిరి రజియును దేవసైన్యసహాయుండై రణంబున దైత్యదానవుల మర్దించి విజయంబుఁ గైకొనియున్న యతనిపాలికిఁ బురందరుండువచ్చి సాష్టాంగదండప్రణామం బాచరించి చేతులు మొగిచి యిట్లనియె. 157

చ. కడుభయ మైనవేళఁ గృపఁ గాచిన యాతఁడుఁ గన్నతండ్రి యున్
జడియక యొక్కరూపగుట సత్యము దుష్టవిరోధికోటిచేఁ
బొడమిన భీతిమాన్పి దయఁ బ్రోచితి గావునఁ దండ్రి వీవు నే
కొడుకను నీమహామహిమకుం దగువాఁడనె కాక లాఁతినే. 158

ఆ. ఇంతకంటె నీకు నింద్రత్వమేటికి, నేమి ఘనము మానవేంద్రచంద్ర
నన్నుఁ గరుణఁ జూచి నాలోకముననిల్పి, యలరఁ జేయుమన్న నవ్విభుండు. 159

మ. పగవాఁడైనను వచ్చి క్రిందుపడి తాఁ బ్రార్థించినన్ వానికిం

---

151 సంగ్రామకేళీ = యుద్ధక్రీడయందు, నాళీకాసనున్ = బ్రహ్మను, సమ్యగ్బుద్ధితోన్ = మంచి బుద్ధితో. 152 వంక=తట్టు. 156 దైత్యులఁబలికినట్లు = రాక్షసులతో చెప్పినట్లె. 157 నిలింపులు=దేవతలు, కార్యదాహంబునం జేసి=(పొసఁగిన) కార్యమువలని సంతాపముచేత. 158 జడియక=తొలఁగక - తప్పకయనుట. 160 క్రిందుపడి = అణఁగి, సంభావన=మన్నన, దైన్యవ్యక్తులు=

దగుసంభావన లిచ్చిపుచ్చుటయె పోధర్మంబు లోకేశ్వరుం
డగుదేవేంద్రుఁడు వచ్చి నాయెదుర దైన్యవ్యక్తులాడంగ నీ
చగుణంబుల్ పచరింపఁగాదని కృపాసందీప్తచేతస్కుఁడై. 160

క. అనిమిషపతి కింద్రత్వం, బను రాగముతోడ నిచ్చి యమరావతికిం
జనుమని నిజపురమునకును, జననాథుఁడు వచ్చియున్నసమయమునందున్. 161

క. నారదుకుటిలవిచార, ప్రేరితులై వానిసుతులు పితృధనమగు నా
స్వారాజ్యపదముఁ గైకొనఁ, బౌరుషమున నింద్రుపీటిపై నరుగుటయున్. 162

ఆ. పాకశాసనుండు నాకంబువిడిచి యెం, దేని మానిపోయె మానవేంద్ర
తనయు లమరపురముఁ దామ కైకొని యజ్ఞ, భాగములు నిలింపతుల కీక. 163

తే. తామ కైకొని పెక్కేండ్లు ధర్మవృత్తి
నున్నసమయంబునం దింద్రుఁ డొక్కనాఁడు
దేవతాగురుపాలి కేతెంచి మంత
నమున నిట్లనిపలికె దైన్యంబుగదుర. 164

క. మునినాథ పురోడాశం, బునకుం గడువాఁచినోరుపుతపుత మనఁగా
నినువేఁడెద యజ్ఞములకుఁ, జనియించుక దాఁచితెచ్చి చవి చూపఁగదే. 165

క. అనిన బృహస్పతి మిక్కిలి, దనమనమున వగచి దేవతాపతికి శుభం
బును రిపులకు నశుభంబును, నొనఁగూడఁగ నాభిచారహోమముచేసెన్. 166

ఉ. అందుల కీడుదాఁకి మనుజాధిపపుత్త్రులు దుర్వివేకముల్
చెంది మహాక్రతుక్రియలుచెల్లుట కోర్వక వేదమార్గముల్
నింద యొనర్చుచుఁ ద్విజుల నెక్కొని చంపుచుఁ బాపకర్ములై
యందఱుఁ దమ్ముఁదామె హతులై చెడిపోయిరి నాఁడునాఁటికిన్. 167

వ. ఇట్లుపాయంబున రిపులవలన జయంబుగొని యింద్రుండు నిజపురోహితువలన నాప్యాయితయజ్ఞభాగుండయి దివంబున సుఖంబుండె నీచరిత్రంబు వినినవారికి స్థానభ్రష్టత్వంబు లేదనిచెప్పి మఱియు నిట్లనియె. 168

తే. క్షత్త్రవృద్ధునిసంతతి జగతియందు, బహుపరంపరలై కడుఁ బ్రబలమయ్యె

దీనత్వముతోడిమాటలు, పచరింపన్ = ప్రకటింప, కాదు=తగదు, కృపాసందీప్తచేతస్కుఁడు=దయచే ప్రకాశించునట్టి చిత్తవృత్తిగలవాఁడు. 162 కుటిలవిచార = కపటమైన యాలోచనచేత, పితృధనము = తండ్రిసొత్తు, స్వారాజ్యపదమున్ స్వర్గరాజ్యస్థానమును - స్వర్గలోకపు దొరతనమును, పీటిపైన్ = పట్టణముమీఁదికి. 163 ఎందేనిన్ = ఎక్కడనో, మానిపోయెన్ = అణఁగిపోయెను. 164 మంతనమునన్ = ఏకాంతమునందు. 165 పురోడాశంబునకున్ = హవ్యమునకు. 166 వగచి=విచారపడి, అభిచారహోమమున్ = పరహింసాకరమైన హోమమును. 167 చెల్లుటకున్ = జరుగుటకు, నెక్కొని=పూని, తమ్ముఁదామె = తమకుఁదామే. 168 రిపులవలనన్=శత్రువులవలన, ఆప్యాయితయజ్ఞభాగుండు=యజ్ఞభాగములచేత తనుపునొందిపుష్టి నొందినవాఁడు.

రంభుఁ డనురాజు దనకుఁ బుత్రకులు లేక, తపము సేయుచునుండె నుదగ్రవృత్తి.

యయాతిచరిత్రము.

వ. మఱియు నహుషునకు యతి యయాతిసంయాత్యాయాతి నియతి కృతు లను కుమారు లార్వురుపుట్టి రందు యతి రాజ్యసుఖంబు లొల్లక యతీశ్వరుండై పోయె యయాతి రాజ్యాభిషిక్తుండై భార్గవపుత్రి యైనదేవయానయు వృషపర్వపుత్రి యైన శర్మిష్ఠయును ధర్మపత్నులుగా నభిమతసుఖంబు లనుభవించుచుండ. 170

క. యదుదుర్వసు లనుపుత్రకు, లుదయించిరి దేవయాన కున్నతమతులై
ముద మొదవఁగ శర్మిష్ఠకు, నొదవిరి ద్రుహ్యానుపూరు లుత్తములగుచున్. 171

క. జననాథుఁడు శర్మిష్ఠకు, నను రాగము చేసి దేవయానకు నహితం
బొనరించుచుండ శుక్రుఁడు, జనవరునకు శాపమిచ్చె జరుఁడై యుండన్. 172

వ. ఇట్లు జరాభారపీడితుండై యయాతి శుక్రునియనుగ్రహంబుఁ బడసి తనకుమారులనందఱం బిలిచి యిట్లనియె. 173

ఆ. వినుఁడు తనయులార విషయోపభోగంబు, లందు నేను తనివిఁ బొందకున్న
వాఁడ నింక వేయివత్సరంబులకు నిం, ద్రియములెల్లఁ దృప్తిఁ దేలు నాకు. 174

క. కావున మీలో నొకరుఁడు, నావార్ధక మర్థిఁ బూని నవయావనముం
గావలనంగొనుఁ డీపనిఁ, గావించినవాని రాజుఁగా నొనరింతున్. 175

తే. అనినఁ బూరుఁడు దక్కఁ దక్కినతనూజు
లందఱును దండ్రిపలుకుల కపహసించి
జవ్వనం బిచ్చి ముదిమి గోఁజాలమనుచుఁ
దలఁగిపోయిన నహుషపుత్రకుఁడు గినిసి. 176

వ. భవదీయప్రసూతు లైనవారు రాజ్యార్హులుగారని శాపం బిచ్చి తనవచనంబు లాదరించిన పూరునకు ముదిమియిచ్చి యతని జవ్వనంబుఁ గైకొని యథాకాలోపపన్నంబు లైనకామోపభోగంబులు ధర్మమార్గంబు దప్పకుండ సమ్యక్ప్రకారంబున విశ్వాచి యనునప్సరతోడంగూడ ననుభవించి సహస్రవత్సరంబులు పరిపూర్ణం బైననొక్కనాఁడు యయాతి దనమనంబున. 177

తే. అనుభవించితి నిన్నినాళ్లఖిలవిషయ
భోగములు కోర్కిలేమిఁయుఁ బొలిసిపోవు

యజ్ఞభాగములచేఁ దనిసినవాఁడనుట. 172 జరుఁడు=ముసలివాఁడు. 173 జరాభార = ముదిమియొక్క యతిశయముచేత. 176 గోఁజాలము = తీసికొలేము, గినిసి=కోపించి. 177 యథాకాలోపపన్నంబులు = తగినకాలములయందు పొందఁబడినవి, సమ్యక్ప్రకారంబునన్ = క్రమమైనరీతితో. 178 పొలిసిపోవు = నశింపవు, విపులతరము = మిక్కిలి యధికము.

విపులతర మైనవహ్ని హవిస్సువలన
హానిఁబొందక వర్ధిల్లు నట్ల తలఁప. 178

క. జీర్ణించు వెండ్రుకలు గడు, జీర్ణించును లోచనములు చెవులును ముక్కున్
జీర్ణించుగాని యాశలు, జీర్ణింపవు ముదిమి నరునిఁ జెందినవేళన్. 179

క. అవివేకులు తృష్ణలచేఁ, దగిలి ప్రవర్తింతు రధికతరదుఃఖములన్
సువివేకులు తృష్ణలచేఁ, దవులక వర్తింతు రధికతరసౌఖ్యములన్. 180

ఉ. ఏను సహస్రవర్షములు నీగతి నీవిషయోపభోగసౌ
ఖ్యానుభవస్థితిం బ్రమదమారఁగ నుండితి నెట్టులుండినన్
మానదు తృష్ణ యింక ననుమానము మాని సుఖైకభోగముల్
మానినఁగాని కోరికలు మానవు కాకని నిశ్చితాత్ముఁడై. 181

క. పూరునకు యౌవనముఁ గడు, గారవమున నిచ్చి వార్ధకముఁ బూని ధరి
త్రీరమణుఁ డతని నవనీ, భారధురంధరునిఁగాఁగఁ బట్టముగట్టెన్. 182

వ. కట్టి యయాతి వనంబునకుఁ దపంబు సేయం జనియెఁ బూరుండు పూర్వాదిదిశా చతుష్టయంబునకు యదుప్రముఖుల నలుగుర రాజులం జేసి సకలంబునకుఁ దాన కర్తయై రాజ్యంబు సేయుచుండె నిట్లు పరమధర్మపరుం డైనయయాతిపుత్రకు లందు జ్యేష్ఠుం డైనయదునివంశంబుఁ జెప్పెద. 183

యదువంశమహిమానువర్ణనము.

క. వెలయఁ జరాచరభూతం, బులకును ధర్మార్థకామమోక్షము లొసఁగం
గల నారాయణుఁడట యదు, కులసంభవుఁడయ్యె మంచికుల మదిగాదే. 184

క. పరమపవిత్రుం డగునా, హరి కృష్ణుఁ డనంగ మానవాకృతితో నీ
వరవంశంబునఁ బుట్టెను, నరు లీకథ వినినఁ గలుగు నానార్థంబుల్. 185

వ. అని యనేకవిధంబులఁ గృపావర్ధిష్ణుం డైనశ్రీకృష్ణుని ప్రశంసచేసి పరాశరుండు మైత్రేయున కిట్లనియె. 186

ఆ. విను సహస్రజిత్తుఁ డనఁగఁ గ్రోష్టుఁ డనన
లుండు నహుషుఁ డనఁగ లోకనుతులు
నలుగు రుదయమైరి నందనుల్ యదునకుఁ
బూరుషార్థచయము పుట్టినట్లు. 187

వ. అందు సహస్రజిత్తునకు శతజిత్తుండును వానికి హైహయతాలజంఘవేణుహ యులను బుత్రత్రయంబు పుట్టెనందు హైహయునకు ధర్ముండును ధర్మునకుఁ గుంతలుండునుం బుట్టి రట్టికుంతలుని పేరఁ గుంతలదేశంబయ్యె నట్టికుంతలునకు

---

180 తృష్ణలచేన్=ఆశలచే, తగిలి=ఆసక్తులై. 181 ప్రమదమారఁగన్=సంతోషముతిశయింపఁగా, అనుమానము=ఊహ-అదిగావలె ఇదిగావలెననియూహించుటయనుట. 184 నారాయణుఁడఁట యదుకుల సంభవుఁడయ్యె=నారాయణుండు యదుకులసంభవుఁడయ్యె నఁటయనియన్వయము. 186 వర్ధిష్ణుండు=

సభాజిత్తుండును వానికి మహిష్మంతుండునుం బుట్టిరి. వానిపేర మాహిష్మతీ పురంబయ్యె నట్టిమహిష్మంతునికి భద్రశ్రేణియు వానికి దుర్దముండును వానికి ధనకుండును వానికిఁ గృతవీర్యుఁడును కృతాగ్నియు కృతధర్ముండును గృతౌజుండు నన నలువురుపుట్టిరి. వారిలోనఁ గృతవీర్యునకు నర్జునుండన సహస్ర బాహుండు పుట్టి. 188

క. అత్రికి ననసూయకు స, త్పుత్రకుఁడై విష్ణుసంశమునఁబుట్టిన ద
త్తాత్రేయమౌని కృపకుం, బాత్రుండై యతనిఁ గొలిచి పరమప్రీతిన్. 189

ఉ. ఆహవభూమియందు నభియాతులచే నపరాజితత్వముం
బాహుసహస్రకంబు నిరపాయపరాక్రమముం ధరిత్రి ను
త్సాహ మెలర్ప నేలుటయు సర్వజనప్రియవర్తనంబు నా
శ్రీహరిచేతఁ జావుదనుఁ జెందఁగ గోరె వరంబు లర్థితోన్. 190

క. సప్తాశ్వసదృశ తేజో, దీప్తుండై రిపుల గెలిచి దీనావనుఁడై
ప్రాప్తశ్రీనిధి యేలెను, సప్తద్వీపములతోడి జగతీతలమున్. 191

క. భవ్యగతి కార్తవీర్యుం, డవ్యాహతవిభవయుక్తుఁ డగుచు ననష్ట
ద్రవ్యులఁగా జనులను లో, కవ్యవహారంబు నడపెఁ గౌతుక మమరన్. 192

ఉ. ఊర్జితధర్మవృత్తిఁ గ్రతువుల్ పదివేలొనరించి మించి యా
నిర్జరకోటిఁ దన్పి కమనీయగతిన్ నిజబాహువిక్రమో
పార్జిత మైనయర్థము వ్యయం బొనరించి యెలర్చెఁ గార్తవీ
ర్యార్జునచక్రవర్తి సముదంచితనిర్మలపుణ్యమూర్తియై. 193

ఆ. అట్టి కార్తవీర్యుఁ డంగనాజనసహ, స్రముతోడఁగూడి నెమ్మి నేగు
దెంచి నర్మదానదీజలంబులలోన, నొనరఁ గేళిసలుపుచున్నయంత. 194

క. ఆవేళ యక్షకిన్నర, దేవాసురులను జయించి దిగ్విజయముతో
రావణుఁ డఖిలామరవి, ద్రావణుఁ డరుదెంచి విడిసెఁ దనసైన్యముతోన్. 195

వ. ఇట్లు విడిసి. 196

క. రేవానదిలోపల సం, ధ్యావిధు లొనరించుచున్న నది యెుతేఁగి ధరి

వర్ధిల్లుస్వభావముగలవాఁడు. 190 అభియాతులచేన్ = శత్రువులచేత, అపరాజితత్వమున్ = ఓటమిలేని తనమును, ఎలర్పన్ = చిగుర్ప - పెరుగ. 191 సప్తాశ్వసదృశతేజోదీప్తుండు=సూర్యుని తేజస్సునుబోలిన తేజస్సుచేత ప్రకాశించువాఁడు, దీనావనుఁడు = దరిద్రులను రక్షించువాఁడు, జగతీతలమున్ = భూప్రదేశమును. 192 భవ్యగతిన్ = (లోకమునకు) మేలుగలుగునట్టి రీతితో, అవ్యాహతవిభవయుక్తుఁడు = కొట్టుపడనియైశ్వర్యముతో కూడుకొన్నవాఁడు, అనష్టద్రవ్యులఁగాన్ = చెడనిధనముగలవారినిఁగా - ధనసమృద్ధిగలవారు అగునట్లుగా. 193 ఊర్జిత = నానాటఁ పెరిగిస్థిర పడిన, తన్పి=తృప్తినొందించి, ఎలర్చెన్ = వికాసమును వహించెను. 194 నెమ్మిన్=నెమ్మదితో. 195 అఖిలామరవిద్రావణుఁడు = ఎల్లదేవతలను తఱుమఁగొట్టినవాఁడు.

త్రివిభుఁడు వేయిచేతుల, నావాహిని నీరు దొట్టునట్లుగఁ జేసెన్. 197

క. పడపడి చేతులు దిగిచిన, నదిజలములతోడఁ గూడ నానావిధసం
పద లెల్ల వఱదఁ బోయినఁ, ద్రిదశాంతకుఁ డలిగి కోపదీప్తహృదయుండై. 198

క. చతురంగబలముతోను, ద్ధతుఁడై కృతవీర్యపుత్త్రుఁ దాఁకిన నతఁ డా
శతమఖవిరోధి మార్కొని, యతిభీషణవృత్తిఁ బోరి యతులితశక్తిన్. 199

తే. పశువుఁ బట్టినక్రైవడిఁ బట్టి తెచ్చి
బందిగములోన శృంఖలాబద్ధుఁ జేసి
పెక్కువత్సరములు చెఱఁ బెట్టి విడిచె
నాపులస్త్యాదిమౌనీంద్రు లడిగికొనఁగ. 200

క. ఈ తెఱఁగున బహుబలసం, స్ఫీతుండై యెదురు లేని పెంపునఁ బంచా
శీతిసహస్రాబ్దంబులు, భూతలమంతయును నేలె భూరిప్రౌఢిన్. 201

తే. అతఁడు కాలావసానంబునందు నరిగి
యాదినారాయణాంశజుండైన పరశు
రాముశాతకుఠారధారావిభిన్న
బాహుమస్తకుఁడై కాంచెఁ బరమపదము. 202

వ. అట్టి కార్తవీర్యార్జునునకు నూర్వురు కుమారులు జన్మించి రందు శూరసేన వృష
సేన మధు జయధ్వజు లన నేవురు ముఖ్యులైరి. వారియందు జయధ్వజునకు తాళ
జంఘుండు పుట్టె. ఆతాళజంఘునకుఁ దాళజంఘాఖ్యులు నూర్వురుతనయులు
జనించి రం దగ్రజుండు వీతిహోత్రుండును దదనుజన్ముండు భరతుండు ననం
బరగిరి. అందు భరతునకు వృషుండును, వృషునకు మధుండును వానికి వృష్ణి
ప్రముఖులు నూర్వురుకొడుకులునుం బుట్టిరి. ఆవృష్ణిపేర వృష్ణివంశంబు ప్రవృ
త్తంబయ్యె. మఱియు యదుపుత్త్రుండైన క్రోష్టునకును. 203

ఆ. వంశకారుఁడైన ధ్వజినీశుఁ డనుకళా, వంతుఁ డుదయమయ్యె వానియందు
స్వాతిపుట్టె వానివరపుత్త్రుఁడై ఋశం, కుండు జననమయ్యె గుణయుతుండు.

క. పంకజహితనిభుఁడైనఋ, శంకునకును జిత్రరథుఁడు జన్మించె నిరా
తంకయశుఁ డతఁడు లోకవ, శంకరు శశిబిందుఁ గాంచె సత్పుత్త్రునిఁగాన్. 205

వ. అతఁడు చతుర్దశలోకచక్రవర్తియై. 206

---

197 తొట్టు=ఉబుకు. 198 వఱద=ప్రవాహము, త్రిదశాంతకుఁడు=దేవతలపాలిటియముఁడైన రావణుఁడు. 199 ఉద్ధతుఁడు=నిక్కుగలవాఁడు, శతమఖవిరోధిక్=ఇంద్రునికిపగవాఁడైన రావణుని, భీషణవృత్తిక్=భయంకరమైన వ్యాపారముతో. 200 బందిగములోనక్=చెఱసాలయందు, శృంఖల=సంకెల. 201 సంస్ఫీతుండు = విజృంభించినవాఁడు. 202 శాతకుఠారధారావిభిన్నబాహుమస్తకుఁడు = కఱుకైనగండ్రగొడ్డటిపాదరచేత నఱకఁబడిన భుజములను తలయుఁగలవాఁడు, కాంచెక్ = పొందెను. 205 పంకజహితనిభుఁడు = సూర్యునింబోలినవాఁడు, నిరాతంకయశుఁడు = కళంకములేని

చ ఒలసిన వేడ్కనా నానృపతి యొక్కమహార్థమునందు లక్షభా
ర్యల వరియించి యందఱకు నన్నివిధంబుల నిష్టసౌఖ్యముల్
సలుపుచునుండ నొక్కొకవిలాసిని వేవురు వేవురాత్మసూ
నులఁ గనఁగా జగన్నుతఘనుల్ పదికోట్ల తనూజులై రొగిన్. 207

ఉ. నీతివివేకధుర్యగుణనిర్మలులై పదికోట్లపుత్రులున్
భూతలమంతయున్ నిజవిభూతి యెలర్పఁగ నేలుచుండఁగా
నాతతచక్రవర్తి మహిమాతిశయంబున నేడుదీవులుం
బ్రీతివహింపనేలె శశిబిందుఁడు సాధుజనైకవిందుఁడై. 208

ఉ. ఆపదికోట్లపుత్రులకు నగ్రజుఁడైనపృథుశ్రవుండు ధా
త్రీపతియయ్యె నానృపవరేణ్యునకుం దముఁ డుద్భవించె నా
భూపకులావతంసునకుఁ బుత్రకుఁడై యుశనుండు పుట్టి వాఁ
డేపున దక్షిణల్ ద్విజుల కిచ్చి యొనర్చె దశాశ్వమేధముల్. 209

మణిగణనికరవృత్తము. ఉశనునిగతిమతియుతుఁ డనఁదగు న
య్యుశనునకును దనయుఁడు గలిగె జగ
ద్వశదయశుఁడు జనవినుతుఁడు కరుణా
తిశయుఁడు నితపుఁడు దినకరనిభుఁడై. 210

వ. వానికి మధుండు పుత్త్రుండయ్యె వానికిఁ బరాజితుండును రుక్మండును పృథు
రుక్మండును జ్యామఘుండును పలితహరితుండును నన నేవురు పుత్త్రులైరి
వారియందు. 211

తనపుత్త్రుం దగువిదర్భునకు వయోధికస్త్రీని పెండ్లిసేసిన జ్యామఘునివంశానుక్రమము.

క. జ్యామఘుఁడు శైబ్య యనుకాం, తామణి వరియించి తాను దానికి వశుఁడై
యామగువ దనకు నేలిన, స్వామివిధంబునను రాజసంబున నుండెన్. 212

క. భామినులకు వశులై యీ, భూమండలిలోనఁ దిరుగుపురుషులలోనన్
జ్యామఘుఁడె యొక్క వనుచును, వేమఱుఁ జెప్పదురు జనులు విచ్చలవిడితోన్.

క. ఆలు దనరాజ్యమంతయుఁ, బాలించఁగ దానిఁ గొల్చి బంటై యుండెన్
లీలఁ దనవంటిరాజులు, మేలంబున నపహాసింప మెలఁగుచు వేడ్కన్. 214

వ. ఇట్లు భార్యావశుండై జ్యామఘుండు సంతానార్థంబుగాఁ దపంబు సేయం
జనుటయు. 2·5

కీర్తిగలవాఁడు, లోకవశంకరుఁడు=లోకమునంతవశపఱుచుకొన్న వాఁడు. 207 ఒలసిన=పొందిన. 208
అతత=అధికతరమైన, సాధుజనైకవిందుఁడు=సాధువులైన జనులచేతనే తెలియఁబడువాఁడు. 209
భూపకులావతంసునకున్ = రాజవంశశ్రేష్ఠునకు. 212 స్వామి=ఒడయఁడు. 214 మేలంబునన్ =

ఉ. వైరిపతుల్ మహోగ్రరథవారణఘోటకపఙ్క్తియుక్తులై
భూరిబలంబుతో నతనిభూమి సమస్తము చూఱలాడఁగాఁ
జారులచే నెఱింగి నృపచంద్రుఁడు భార్యయనుజ్ఞఁ బూని దు
ర్వారపరాక్రమక్రమవిరాజితుఁడై రథమెక్కి సేనతోన్. 216

మ. చని సంగ్రామమునందు దారుణరిపుక్ష్మాపాలలోకంబులన్
ఘనవజ్రప్రతిమానశాతవిశిఖాఘాతంబులం బ్రాణముల్
గొనినన్ మాఱ్కొని నిల్వలేక కడుసంక్షోభించి నానాదిశాం
తనితాంతక్షితిభృద్గుహావళులలోనం దూఱి రత్యుద్గతిన్. 217

వ. ఇవ్విధంబున నరాతిచక్రంబు పరాక్రమింపనోపక నిజపుత్రమిత్రకళత్రబంధుబల
కోశాదినానాసంపదలతోడఁ దమతమనివాసంబులు విడిచి పలాయితులైన
రాజన్యచూడామణి విజయసంపన్నుండై శత్రుపులసమీపంబున మగిడివచ్చువాఁ
డెదుర. 218

మ. కనియెన్ దైన్యరసప్రపూరితముఖిన్ గండస్థలన్యస్తహ
స్తను బాష్పాంబునిమజ్జమానకుచ నంచత్ప్రాయనాత్తోపకం
ఠను సంత్రాసవిలోలలోచననిరూఢన్ స్రస్తధమ్మిల్లబం
ధను నత్యంతభయాపనేయజనశూన్యన్ రాజకన్యామణిన్. 219

చ. కనుఁగొని చేరవచ్చి భయకంపితగద్గదకంఠనాదయై
జనకునిఁ దల్లిఁ బేరుకొని సంతతముం బరిదేవనంబు మా
నని నృపకన్య నూఱడిల నమ్మికమాటలు పల్కి దానిచే
నొనరఁగఁ బేరుఁ బెంపుఁ గులముల్ విని మన్మథరాగచిత్తుఁడై. 220

ఉ. ఈయొలనాఁగఁ దోడుకొని యిప్పుడ యేను పురంబులోనికిం
బోయి మదీయమోహమును బుత్రులు లేమియు శైబ్యతో నభి

నరసత్వముతో. 216 వైరిపతులు = శత్రురాజులు, చూఱలాడఁగాన్ = కొల్లపెట్టఁగా. 217 దారుణ = క్రూరమైన, శాతవిశిఖాఘాతంబులన్ = తీక్ష్ణములైన బాణముల ప్రేటులచేత, సంక్షోభించి = కలఁతపడి, నానాదిశాంతనితాంతక్షితిభృద్గుహావళులలోనన్ = పలుదిక్కుల కడలయందలి విశాలములైన కొండగవుల పఙ్క్తులయందు, అత్యుద్గతిన్ = అతివేగముగలగమనముతో. 218 అరాతిచక్రంబు = పగవారిగుంపు, కోశాది = బొక్కసము మొదలగు, పలాయితులైనన్ = పాఱిపోఁగా. 219 ప్రపూరిత = మిక్కిలి నిండింపఁబడిన, గండస్థలన్యస్తహస్తను = చెక్కిళ్లయందుంచఁబడిన చేతులుగలదానిని, బాష్పాంబునిమజ్జమాన = కన్నీళ్లచేత తడియుచున్న, అంచత్ప్రాయన్ = మనోజ్ఞమైన యౌవనముగలదానిని, ఆత్తోపకంఠన్ = పొందఁబడిన సమీపముగలదానిని, (లేక) అంచత్ప్రాయసీతోపకంఠన్ = మనోజ్ఞయౌవనముచేత పొందింపఁబడిన సమీపముగలదానిని, సంత్రాసవిలోలలోచననిరూఢన్ = భయముచేత చలించుచున్న చూపులను వహించినదానిని, స్రస్తధమ్మిల్లబంధన్ = వీడినకొప్పుగలదానిని, అత్యంతభయాపనేయజనశూన్యన్ = మిక్కుటమైనభయమును పోఁగొట్టునట్టి జనులులేనిదానిని. 220 పేరుకొని = పేరుగ్రుచ్చి-తలఁచు

ప్రాయ మెలర్పఁజెప్పి యనురాగముతోడ వివాహమయ్యెదఁగా
నారయెడఁ దప్పఁబట్టదు మనంబున నాసతి గొడ్డు గావునన్. 221

వ. అని నిశ్చయించి యక్కన్యారత్నంబుఁ దోడుకొని యతిప్రయత్నంబున రథం బెక్కించుకొని విజయలక్ష్మీసమేతుండై వచ్చునప్పు డతనికిఁదోడుగాఁ బౌరజన భృత్యామాత్యవర్గంబుతో శైబ్య వచ్చి జీవితేశ్వరు సవ్యభాగంబున నున్నయ కన్యఁజూచి కలుషతామ్రలోచనయై యదరిపడి యిట్లనియె. 222

ఉ. ఈహరిణాక్షి యెవ్వరిది యేటికిఁ దెచ్చితి నీకు దీనిపై
మోహము గల్గెనో ముదిసి మున్నన నన్నుఁ దిరస్కరించి యు
ద్వాహముగాఁ దలంచితొకదా యనినం గడు భీతమానసుం
డై హృదయంబు జల్లుమన నంగనతోడ నృపాలుఁ డిట్లనున్. 223

తే. కోడలిదిమనయింట నీకోమలాంగి, యుండఁదగు నని తెచ్చితినో మృగాక్షి
నీకుఁ బ్రియమేని నీయొద్ద నిలుపుకొనుము, కాకయుండిన వేఱొకకడకు ననుపు.

చ. అనవుడు నేనువంధ్యను నరాధిప వేఱొకభార్యలేదు నీ
కును సుతుఁ డెవ్వఁ డీతరుణికోడలుగాఁగతమేమి యన్న న
వ్వనిత యొడంబడం దగినవాక్యముఁ గానక కొంతసేపు మె
ల్లన వినయంబుఁజేసి తెరలంబడి యాసతితోడ నిట్లనున్. 225

తే. నీవు గొడ్రాలవై యుండెదే కుమారుఁ
డుదయమందకపోవునో యువిద సుతుఁడు
గలిగినప్పుడు కోడలు గలదె నీకు
ననుచు నేరమిమొఱఁగు లిట్లాడుటయును. 226

తోటకవృత్తము. దరహాసముతో వనితామణి యా, ధరణీవరుఁ బ్రమదంబున మం
దిరసౌధములోనికిఁ దెచ్చి మనో, హరసౌఖ్యములందుచు నాతనికిన్. 227

క. గర్భంబుఁ దాల్చి యాసతి, యర్భకునిం గాంచెఁ బటుతరాహితరాజ్య
స్వర్భానుఁ డైనయతని వి, దర్భుం డనుపేరుపెట్టి ధర్మస్థితితోన్. 228

క. తామును గొనివచ్చిన క, న్యామణిఁ బరిణయముచేసి యాతనయుని ధా
త్రీమండలాధిపతిగా, జ్యామఘుఁ డొనరించి తపము సలుపఁగఁ జనియెన్. 229

వ. అట్టి విదర్భునేర నారాజ్యంబు విదర్భదేశంబయ్యె నట్టివిదర్భునకుఁ గ్రథకైశిక రోమపాదు లనంగ నిరువురుకుమారులు జన్మించి రందు. 230

సీ. రోమపాదునకు విభ్రుఁడు పుట్టె వానికి ధృతి పుత్త్రుఁడయ్యె నాధృతికిఁ గౌశి
కుఁడు గల్గె నాకౌశికునకుఁ జేది జనించె నాచేదివంశజు లైనవారు

కొనియనుట, పరిదేవనంబు = విలాపంబును. 222 కలుషతామ్రలోచన = కోపముచేత ఎఱ్ఱవాఱిన కన్నులుగలది. 225 వంధ్యను=గొడ్డురాలను, తెరలంబడి=తేఱుకొని. 226 నేరమిమొఱఁగులు = నేర్పుచాలని వంచనమాటలు. 227 దరహాసముతోన్ = ఓలినవ్వుతో. 228 స్వర్భానుఁడు =

చైద్యులై ధరణిఁ బ్రశస్తి కెక్కిరి వారిచేత నాదేశంబు చేదిదేశ
మనఁ బ్రసిద్ధికెక్కెఁ గ్రథకైశికున కిందుమతి యనుకూఁతు కుంతియు మఱికుంతి యనఁ గు
తే. మారుఁడును గల్గి రాయిందుమతిఁ గకుత్స్థ
వంశజుం డైన యజుఁడు వివాహమయ్యెఁ
గుంతి యత్యంతభోగనిరంతుఁ డగుచు
ధరణిఁ బాలించెఁ గడలేనిధర్మములను. 231
వ. ఆకుంతికి వృష్ణియు నతనికి ధృతియును ధృతికి దాశార్హుండును నతనికి వ్యోముం
డును వానికి వసుండును వసునకుఁ బూరుహోత్రుండును వానికి నంశుండును
నతనికి సత్వతుండును నతనికి సాత్వతుండునుం బుట్టిరి. 232
క. జ్యామఘువంశానుక్రమ, భూమీశులకథలు భక్తిపూర్వకముగ ని
చ్చామతులవిన్నవారికి, నేమియుఁ బాపములు సెంద వేకాలమునన్. 233
వ. మఱియు సాత్వతునకు భజమాన దివ్యాంధ దేవావృధమహాభోజవృష్ణు లనంగ
నార్వురు పుట్టి రందు భజమానునకు నిమియును వృష్ణుండును వృష్ణియు శత
జిత్తును సహస్రజిత్తును యుతజిత్తును ననంగ నార్వురు కుమారులు పుట్టిరి
మఱియును. 234
క. దేవావృధునకు బభ్రుఁడు, దేవవిభుం డుద్భవించె దీప్తయశుండై
యావసుధేశునిచరితము, లీవార్ధిపరీతభూమియంతయు నెగడెన్. 235
వ. మఱియు మహాధర్ముం డైనమహాభోజునకు భోజమూర్తులు పుట్టిరి. వృష్ణికి
సుమిత్రుండు పుట్టె వానికి నమిత్రుండును శిబియునుం బుట్టి రందు నమిత్రు
నకు నిఘ్నుండు పుట్టె వానికిఁ బ్రసేన సత్రాజిత్తులనంగ నిరువురు పుట్టి రందు
సత్రాజిత్తుండు. 236

సత్రాజిత్తునకు సూర్యునివలన శ్యమంతకమణి లభించుట.

మ. వనజాతప్రభవాండపూరితమహాధ్వాంతప్రణాశప్రభా
ఘనసాహస్రగుసబ్ధమాసకళాకాష్ఠానిమేషాదికా
లనియుక్తుం బరముం బరాపరకళాలంకృతుం జిత్రభా
నుని నారాధనసేసె రాజితతపోనుష్ఠానకర్మంబులన్. 237
తే. అతనిసద్భక్తియుక్తికి నాత్మ మెచ్చి, నీరజాప్తుండు ముందర నిలుచుటయును
దుర్నిరీక్ష్యప్రభలచేతఁ దోఁచుచున్న, దేవదేవునిఁ గానక దృష్టి చెదరి. 238
శా. ఓనారాయణమూర్తి నీమహిమ నేఁడుగ్రాగ్నిపిండోపమం

రామంపు. 231 నిరంతుఁడు=అంతములేనివాఁడు. 235 వార్ధిపరీత=సముద్రముచే ఆవరింపఁబడిన.
237 వనజాత ప్రభవాండపూరిత మహాధ్వాంత ప్రణాశప్రభాఘనసాహస్రగుక్ = బ్రహ్మాండమునందు
నిండిన దట్టమైన చీకటిని చెఱుచునట్టి వెలుఁగుచేత ఘనమైన వేయి కిరణములుఁగలవానిని, పరముఁ =
సర్వోత్కృష్టుఁ డైనవానిని, పరాపరకళాలంకృతుఁ = పరాపరవిద్యలచేత సాక్షాత్కరింపఁబడిన
వానిని, చిత్రభానునిన్ = సూర్యుని. 238 నీరజాప్తుండు = సూర్యుఁడు, దుర్నిరీక్ష్యప్రభలచేతన్ =
చూడశక్యముగాని కాంతులచేత. 239 ఉగ్రాగ్నిపిండోపమంబు = తీక్ష్ణమైననిప్పుముద్దవంటిది.

బై నాదృష్టికిఁ దోఁచుచున్న యది దివ్యంబైనయాకారముం
గానంజేసి కృతార్థుఁ జేయు మని భూకాంతుండు ప్రార్థించినన్
భానుం డెంతయు నాదరం బొదవ సంభావించి సంప్రీతితోన్. 239

క. తన గ్రైవేయకములలో, ఘనతేజముగల శమంతకంబనురత్నం
బొనరఁగ దెచ్చి రహస్యం,బున నాతనికంఠలగ్నమును జేయుటయున్. 240

క. మిత్రుని నీషత్పింగళ, నేత్రుని నత్యంతవామనీకృతసమ్య
గ్గాత్రునిఁ గవిజననుతి స,త్పాత్రునిఁ బొడగాంచె లోకబాంధవు సూర్యున్.

ఆ. చూచి పెక్కుగతులఁ జొక్కుచు ముందర,నున్న నతనితోడ నొక్కవరము
నిత్తు వేఁడుమనిన నీశమంతకరత్న, మిమ్మటన్న నిచ్చి యినుఁడు సనియె. 242

వ సత్రాజిత్తుండును లోకబాంధవదత్తంబైనశమంతకరత్నంబు నాయకరత్నంబుగాఁ గంఠమాలికయందు నిడి మగిడి ద్వారకాపురంబునకు వచ్చుచున్నంతఁ దదీయ రత్నప్రభాజాలంబులవలన రెండవసూర్యుండునుంబోలె నశేషదిశాసముద్భాస మానుం డైనవానింజూచి పౌరజనంబు లత్యాశ్చర్యధుర్యాయత్తచిత్తులై చని.

మ. భవసంహారుని నాదిదేవుని మహీభారావతారక్రియా
ప్రవణవ్యాజమనుష్యరూపుని నదభ్రప్రాభవోద్దామవై
భవతేజోవిభవప్రతాపుఁ గరుణాపారీణునిన్ యాదవ
ప్రవరుం గృష్ణునిఁ గృష్ణవర్ణతనునిం బద్మాయతాక్షున్ హరిన్. 244

క. కని దండనమస్కారము, లొనరించి కరములు మొగిచి యాదేవ దివం
బున నున్నసూర్యదేవుఁడు, చనుదెంచుచు నున్నవాఁడు సాంద్రప్రభలన్. 245

వ. అనినం ద్రికాలవేది యగుదామోదరుండు దరహసితవదనుం డగుచు వారలతో నిట్లనియె. 246

క. రాజీవాప్తుఁడుగాఁడు ప,యోజహితుం బ్రీతుఁ జేసి యొకరత్నము స
త్రాజిత్తుఁడు గొనిరాఁ ద,త్తేజంబు వెలింగె నిట్టి దీప్తిచ్ఛటలన్. 247

---

240 గ్రైవేయకము=కంఠభూషణము, కంఠలగ్నమున్=మెడనుబొందినది యగునట్టుగా. 241 ఈషత్పింగళనేత్రునిన్ = కొంచెము పసుపువన్నెగల కన్నులుగలవానిని, అత్యంతవామనీకృతసమ్యగ్గాత్రునిన్ = మిక్కిలి పొట్టిగాచేయఁబడిన మంచిదేహము గలవానిని. 243 అశేషదిశాసముద్భాసమానుండు = ఎల్లదిక్కులయందు చక్కగా ప్రకాశించుచున్నవాఁడు. 244 భవసంహారునిన్ = పుట్టుకలనుమాన్పువానిని, మహీభారావతారక్రియాప్రవణవ్యాజమనుష్యరూపునిన్ = భూభారమును దించుటయను పనియందలి యాసక్తతయనెడు నెపముచేత నైనమనుష్యరూపముగలవానిని, అదభ్రప్రాభవోద్దామవైభవతేజోవిభవప్రతాపున్ = అల్పముకానిమహిమయు, అధికమైన యైశ్వర్యమును, తేజోవైభవమును, పరాక్రమమునుగలవానిని. 245 దివంబునన్ = ఆకాశమునందు. 246 త్రికాలవేది = భూతభవిష్యద్వర్తమానములనెడు మూఁడుకాలముల నెఱిఁగినవాఁడు.

వ. అని యాశ్వాసించిపుచ్చె నంత సత్రాజిత్తుండును నిజనివాసంబునకు వచ్చి సుఖం
బుండె నాశమంతకరత్నంబు. 248

క. ఎనిమిదిబారువు లర్థము, దినదినమును గురియుచుండ దీనార్థిజనా
వనుఁడై సత్రాజిత్తుఁడు, ఘనసంపదవలన మహిమ గైకొనియుండెన్. 249

మ. ఉపసర్గాధికహీనవృష్టి పటువాయువ్యాజనానాసరీ
సృపదుర్భిక్షజలాగ్నిదుష్టవిమతక్షోభాదిదోషంబులం
దపనీతం బగుచున్ మహామహిమతో నా రాష్ట్ర మత్యంతధ
ర్మపరంబై వెలిఁగెన్ శమంతకమహారత్నప్రభావంబునన్. 250

వ. అంత నొక్కనాఁడు మురాంతకుం డత్యంతగుణవంతం బైనశమంతకంబు మహీ
కాంతుం డైనయుగ్రసేనుని నిశాంతంబుననుండ సర్వం బతని కిప్పింతమని
యేకాంతంబున నభ్యంతరజనంబులతోడం జింతసేసి బలవంతంబుచేసిన బంధు
ద్రోహం బగునని శంకి యెప్పటియట్ల యుండెఁ దద్వృత్తాంతంబంతయు
సత్రాజిత్తుం డెఱింగి యంతరంగంబున గలంగి. 251

క. ఇమ్మణిరత్నము కృష్ణుం, డిమ్మనినఁ బ్రియంబుతోడ నీవలయును నీఁ
బొమ్మని త్రోచినఁ గడువిర, సమ్మగు బలవంతుతోడి చల మేమిటికిన్. 252

తే. అని తలంచి సహోదరుఁ డగుప్రసేను, నపుడ రప్పించి యిచ్చిన నతఁడు దానిఁ
గంఠమాలికలోఁ గ్రుచ్చి కట్టికొనియె, నెంత యాప్తులచేతికి నీఁదలంకి. 253

చ. నరవరసూనుఁ డొక్కఁ డొకనాఁడు తురంగము నెక్కి వేఁటపై
నరిగి వనంబులోనఁ దిరుగాడఁగ సింహము వచ్చి యావిభుం
దురగముతోడఁ బట్టికొని దుష్టగతిన్ వధియించి మించి త
ద్వరమణిరత్నముం గొని జవంబునఁ బోవుచు నున్న యత్తఱిన్. 254

తే. చటులగతిఋక్షపతి యైనజాంబవంతుఁ
డామృగేంద్రముఁ బరిమార్చి యాశమంత
కంబుఁ గొనిపోయి తనదుబిలంబుఁ జొచ్చి
తనయుఁ డగుసుకుమారున కొసర నిచ్చె. 255

సీ. అంత యాదవవీరు లాప్రసేనుని చావు విని యెంతయును దుఃఖవివశులగుచు
దామోదరుఁడు శమంతక ముగ్రసేనున కిప్పింత మనుచుండు నెల్లనాఁడు

---

248 ఆశ్వాసించి=సమాధానపఱిచి. 249 దీనార్థిజనావనుఁడు=దరిద్రులను యాచకులనురక్షించువాఁడు. 250 ఉపసర్గ...దోషంబులన్ = మారీఉపద్రవము మొదలగ ఉత్పాతములు మితిమీఱిన వానలు వానలేమి పెనుగాలి వీచుటబహువిధములైన సర్పములవలనిభయము కఱవునీళ్లు నిప్పుదుర్జనులుశత్రువులు వీరివలనికలఁతపాటు మొదలగుగలదోషములు, అపనీతంబు = తొలఁగింపఁబడినది. 251 నిశాంతంబునన్ = ఇంట, బలవంతంబు = నిర్బంధము, శంకి = సంకోచించి. 252 త్రోచినన్ = విడనాడినను. 253 తలంకి = వెఱచి. 254 ఒక్కఁడు = ఒక్కఁడే, వేఁటపైన్ = వేటాఁడుట కొఱకై. 255 ఋక్షపతి = ఎలుఁగులరాజు. 256 సామవాదములన్ = మంచిమాటలతో, పౌర

దానికి సామవాదముల సత్రాజిత్తుఁ డీనేరఁడని కదా యిప్పు డతని
తమ్ముని జంపి రత్నముఁ దెచ్చుకొన్న వాఁ డింత సాహసకృత్య మెవ్వఁడోపుఁ

తే. బసులవలనఁ గీడు వొరసినఁ జెడకుండఁ, నాదరమునఁ బ్రోచు నవ్విభుండు
తానె కరుణ మాని దండించువాఁడగు, నేని సుజనవర్గ మేమిసేయు. 256

వ. అని యిట్లు పలుకుచున్న లోకాపవాదంబునకు వెఱచి నారాయణుండు. 257

శ్యమంతకమణిమూలంబున శ్రీకృష్ణునకు జాంబవతీసత్యభామలు భార్యలగుట.

సీ. నేనలుఁ దాను బ్రసేనుండు మును గానకరిగినచొప్పార నరిగి యొక్క
యెడ మృగేంద్రునిచేతఁ గెడసిన యానిఘ్నుసుతు నెల్లవారికి జూపి సింహ
పదమార్గమున నేగి భల్లూకనిహతపంచాస్యకళేబర మచటఁ గాంచి
ఋక్షవల్లభుజాడ నేగి ముందఱ నొక్కగిరిగహ్వరముఁ గని కేశవుండు

తే. నిఖిలబలమును నచ్చోట నిలిపి బిలము
దఱియఁజొచ్చి కొండొక నేల యరిగి యచట
గాంచె నానామణిప్రభాకలితమహిమ
తోరమైయున్న జాంబవంతునిపురంబు. 258

క. అక్కడ నొక్కకుమారుని, నక్కున నిడి యొక్కదాది యనురాగముతో
మిక్కిలి నుపలాలింపఁగ, నక్కమలాక్షుండు వినియె నవ్వాక్యంబుల్. 259

(శ్లో. సింహః ప్రసేనమవధీత్సింహో జాంబవతా హతః,
సుకుమారక మా రోదీ స్తవ హ్యేష శమంతకః.)

ఆ. హరి ప్రసేనుఁ జంపె నమ్మృగేంద్రంబును, జాంబవంతుచేతఁ జచ్చె నిపుడు
గలిగె నీశమంతకము నీకు సుకుమార, యేడు పుడుప వన్న యింకనైన. 260

వ. అనియిట్లు పలుకుచున్న దాది పలుకు లాకర్ణించి ముందట. 261

తే. జలజనాభుఁడు పొడఁగాంచె జాంబవత్కుమారుకంఠప్రదేశమం దంచితప్ర
భావిభాసితమై నూత్నభానురుచికి, మాఱుమలయుచు నున్న శమంతకంబు.

క. చేరంగవచ్చి శౌరికుమారునికంఠమున నున్న మణిరత్నము దు
ర్వారగతిఁ బుచ్చుకొన్న మహారభసముతోడ దాది యాక్రోశించెన్. 263

ఆ. అంత జాంబవంతుఁ డత్యంతదారుణ, కోపదీప్తుఁ డగుచు నాపురాణ
పురుషవరునితోడఁ బోరాడె నేకవింశతిదినంబు లతులసాహసమున. 264

చ. వనరుహనాభు రాకగరువంబునఁ గోరుచు నేనలెల్ల నే

సినన్ = కలిగినను. 258 కెడసిన = చచ్చిన, భల్లూకనిహతపంచాస్యకళేబరము = ఎలుఁగుగొడ్డు చేతఁజంపఁబడిన సింహముయొక్క దేహమును, గహ్వరమున్ = గుహను, తోరము = అధికము. 259 అక్కునన్ = రొమ్మునందు, ఉపలాలింపఁగన్ = బుజ్జగింపఁగా. 262 అంచితప్రభావిభాసితము = ఒప్పిదమైన కాంతిచేత ప్రకాశించునది. నూత్నభానురుచికిన్ = బాలసూర్యునివెలుఁగునకు. మాఱుమలయుచున్ = ప్రతిఘటించుచు. 263 దుర్వారగతిన్ = అడ్డములేనివిధమున, మహారభసముతోడన్ = మిక్కిలిత త్తఱపాటుతో, ఆక్రోశించెన్ = ప్రలాపించెను. 265 గరువంబునన్ =

యెనిమిదినాళ్లు సూచి యతఁ డీల్గెనో కాకని ద్వారకాపురం
బున నిరుదెంచి భక్తిపరిపూర్తిఁ దిలోదకపిండదానముల్
గొనకొని చేసె బంధుజనకోటి యథావిధిపూర్వకంబుగన్. 265

ఆ. అందువలనఁ గృష్ణుఁ డాప్యాయితశరీరుఁ, డగుచు నతులశక్తి నని యొనర్చె
నపుడు జాంబవంతుఁ డాహారనిద్రలు, లేమిఁ జేసి బలిమి లేక పోరె. 266

ఉ. బల్లిదు లైనఋక్షయదుభర్త లుదగ్రపరాక్రమంబులన్
మల్లు పెనంగునంత మురమర్దనుముష్టిహతాఖిలాంగుఁడై
తల్లడపాటుచిత్తమునఁ దార్కొన బీరముఁ గట్టిపెట్టి యా
భల్లవిభుండు కృష్ణునకు భక్తిమెయిం బ్రణమిల్లి యిట్లనున్. 267

మ. మును లంకాపురిలోన రావణుబలంబుల్ రామసైన్యంబుతో
ననిగావించు నెడన్ నిశాచరుల నుద్ఘాటించి రామావనీ
శుని మెప్పించితి నట్టి నాకొకమనుష్యుం డెంత నాపేరు వి
న్నను దేవాసురవీరసైన్యములకైనన్ గర్వముల్ బెండగున్. 268

ఉ. నిన్ను మనుష్యమాత్రుఁడని నిక్కముఁ జెప్పఁగరాదు సత్త్వసం
పన్నత జూపి నన్ను బహుమానము సేయఁగవచ్చినట్టి యా
పన్నగశాయి యట్ల కనుపట్టెద వింక ననుగ్రహింపవే
యన్న మురాంతకుండు దరహాసము మోమున నివ్వటిల్లఁగన్. 269

చ. తను నెఱిఁగించి చిత్తమునఁ దార్కొని యున్నకృపాంబురాశిలో
ననయము నోలలార్చి చటులాహవఖేదము లెల్లఁ బుచ్చి వై
చినఁ బరమానురాగమునఁ జెంది ముకుందుని మేడలోనికిం
గొని చని పూజసేసి తనకూఁతును జాంబవతిం బ్రియంబునన్. 270

ఉ. కానుక యిచ్చి పెండ్లి యొడికంబుగఁ జేసి శమంతకంబుతో
మానితవస్తుజాలము సమగ్రముగా నుపదాన మిచ్చినన్
దానవసూదనుండు ప్రమదంబున జాంబవతీసమేతుఁడై
తా నరుదెంచె లోకవిదితంబుగ ద్వారకకున్ బ్రియంబుతోన్. 271

గౌరవముతో, ఈల్గెనో కాకని = చచ్చెనేమోయని, కొనకొని = పొంతముగా. 266 ఆప్యాయిత శరీరుఁడు = బడలిక తీఱిన దేహము కలవాఁడు, అనియొనర్చెన్ = యుద్ధము చేసెను. 267 మల్లుపెనంగునంతన్ = మల్లయుద్ధము చేయునపుడు, ముష్టిహతాంగుఁడు = పిడికిటిపోటులచేత కొట్టుబడిన యొల్లయవయవములుగలవాఁడు, తల్లడపాటు = విచారము, బీరముల్ = శూరత్వమును, కట్టిపెట్టి = మాని, భల్లవిభుండు = భల్లూకరాజు, ప్రణమిల్లి = నమస్కరించి. 268 ఉద్ఘాటించి = చంపి, బెండగున్ = నిస్సారములగును. 269 నివ్వటిల్లఁగన్ = అంకురింపఁగా. 270 అనయము = మిక్కిలి, ఓలలార్చి = తేల్చి, చటులాహవఖేదములు = ఘోరయుద్ధమువలని బడలికలు, పుచ్చివైచినన్ = పోఁగొట్టఁగా. 271 ఒడికంబుగన్ = ఒప్పిదముగా, ఉపదానము = అరణము, దానవసూదనుడు = రాక్షసులను చంపువాఁడైన శ్రీకృష్ణుఁడు, లోకవిదితంబుగన్ = ఎల్లజనులకుఁ దెలియునట్లు

ఉ. వచ్చినకృష్ణునిన్ సుజనవత్సలుఁ గన్గొని ద్వారకాజనుల్
ముచ్చటలెల్ల దాపుకొని మ్రొక్కుచు సొక్కుచు సంతసంబునన్
మచ్చికలుం బ్రమోదములు మన్ననలుం గని రష్వఘుండుఁ దా
నచ్చపలాక్షి జాంబవతి నంతిపురంబున నుంచి పెంపుతోన్. 272

శా. సత్రాజిత్తున కాశమంతకము వాత్సల్యంబుతో నిచ్చి లో
కత్రాసం బగునిందఁ బాపుకొని నిష్కాపట్యుఁడై దేవకీ
పుత్రుం డుండె జగంబులెల్లను జగత్పూతాత్మునిన్ శుద్ధచా
రిత్రుం గృష్ణుని మెచ్చి రాదరవిహారీభూతచేతస్కులై. 273

మ. తనచిత్తంబు భయంబుఁ బాయుటకు సత్రాజిత్తుఁ డాత్మీయనం
దనఁ జంద్రాస్యను సత్యభామ యనుకన్యారత్నమున్ గోపికా
జనవక్షోరుహశాతకుంభకలశాంతర్న్యస్తకస్తూరికా
ఘనసారాంచితపీనవక్షునకు వేడ్కన్ బెండ్లి గావించినన్. 274

క. కృతవర్మయు నక్రూరుఁడు, శతధన్వునికడకుఁ బోయి సమధికకోపా
న్వితులై సత్రాజిత్తుని, యతిధౌర్త్యం బుగ్గడించి యని రాతనితోన్. 275

ఆ. మునుపు సత్యభామ మనలోన నొకరున, కిత్తు ననుచు నిశ్చయించి పలికి
యాలతాంగి నిప్పుడబ్జాక్షునకుఁ బెండ్లి, సేసె మమ్ము నిన్ను సిగ్గుపఱచి. 276

తే. ఇంతసేసిన దుష్టాత్ము నెట్టులైన
సంహరించి శమంతకచారురత్న
మపహరించినఁ బగయెల్ల నణఁగిపోవు
ననిన శతధన్వుఁ డగుఁగాక యనుచు నుండె. 277

{ సత్రాజిత్తునిజంపి శ్యమంతకము నపహరించిన శతధన్వుని శ్రీకృష్ణుండు
సంహరించి అక్రూరునియొద్దనున్న ఆశ్యమంతకమణిని గ్రహించుట. }

వ. అంత నొక్కనాడు దేవకీనందనుండు పాండునందనులు వారణావతంబున దుర్యో
ధనుకపటకృత్యంబుల నైనలక్కయిండ్ల నగ్నిభయంబుఁ బొరయకుండ రక్షించు
వాఁడై యరిగిన సమయంబు వేచి. 278

క. రాత్రి సుఖనిద్రఁ జెందిన, సత్రాజిత్తును వధించి శతధన్వుఁడు త
త్పుత్రకళత్రము లఱవఁగ, క్షాత్రంబున నాశమంతకముఁ గొని చనియెన్. 279

క. కృతవర్మాక్రూరుల యను, మతమునఁ దమతండ్రిఁ జంపి మణిరత్నం బా
శతధన్వుఁ డపహరించిన, మతమంతయు సత్యభామ మదినెఱిఁగి వెసన్. 280

---

273 లోకత్రాసంబు = లోకమునకుభయంకరము. 274 గోపికా...వక్షునకున్ = గొల్లపడుచుల యొక్క స్తనములనెడు బంగారుకలశములయందు ఉంచఁబడినకస్తురిగంధముచేత మనోజ్ఞమై విశాలమైనఱొమ్ముగలవానిని. 275 ధౌర్త్యంబు = ధూర్తత్వము - ఆకతాయితనము. 276 సిగ్గుపఱిచి = అవమానపఱిచి. 278 వేచి = కనిపెట్టి. 279 క్షాత్రంబునన్ = బలముతో. 280 మతము =

ఆ. అరదమెక్కి యతిరయంబునఁ దగువారుఁ, దాను వారణావతమున కరిగి
పాండుసుతులఁగూడి ప్రమదంబుతో నున్న, యబ్జనాభుకడకు నరుగుదెంచి. 281
చ. ఉడుగనిబాష్పపూరముల నుగ్మలి యవ్విభుపాదపద్మముల్
దడుపుచు నర్ధరాత్రి శతధన్వుఁడు తండ్రి నకారణంబ రూ
పడఁచుటయున్ శమంతకమహామణిరత్న మతిప్రయత్న మే
ర్పడఁ గొని చన్నధార్త్ర్యము నపారపుదుఃఖముతోడఁ జెప్పినన్. 282
క. వెఱఁగంది శౌరి యిట్లనుఁ, దెఱవా మీతండ్రి నిట్లు దెగి చంపిన యా
మొఱకు శతధన్వు నిప్పుడ, నఱకెద మోమోటలేక నాచక్రమునన్. 283
క. అని సత్యభామ నూఱ, ర్చి నళినదళలోచనుండు చెచ్చెరఁ గుంతీ
తనయుల వీడ్కొని నిజపుర, మునకుం జనుదెంచెఁ బయనముల వేగమునన్.
తే వచ్చి యేకాంతమునఁ దమవారలైన, యుగ్రసేనాదిబలభద్రయోధవరుల
తోడ శతధన్వుచేసిన తులువతనము, నెఱుకపడఁజెప్పి వెండియు నిట్టులనియె.
మ. రవిదత్తం బగునాశమంతకమహారత్నార్థమై దారుణా
టవిలో నాఁడు ప్రసేనుప్రాణములు గొంటం జేసె సింహంబు బాం
ధవుఁడయ్యున్ శతధన్వుఁ డిప్పు డిదె సత్రాజిత్తునిం జంపె ని
ట్లు వృథాదుర్మరణంబునం బడిరి తోడ్తో నన్నయుం దమ్ముఁడునున్. 286
క. అనిపలికి శౌరి సీరిం, గనుఁగొని యిట్లను శమంతకము ముల్లోకం
బునకు నుపకారభూతము, మనకర్హముగాక యితరమనుజుల కగునే. 287
తే. ఇంతసేసినదుష్టాత్ము నిపుడెపట్టి, గెడపకుండిన మన కపకీర్తివచ్చు
ననిన శతధన్వుఁ బరిమార్చి యమ్మణీంద్ర, మర్థితోఁ బుచ్చుకొన సీరి యాససేసి.
తే. శౌరికంటెను గోపరసప్రపూర్ణ
హృదయుఁడై యుండె నావిధంబెల్ల నెఱిఁగి
వెఱచి శతధన్వుఁ డెంతయు విహ్వలించి
యన్యు లెఱుఁగకయుండ నేకాంతమునను. 289
క. కృతవర్మకడకుఁ జని య, చ్యుతుఁడు తనుం జంప నున్నయుద్యోగముఁ జె
ప్పి తనకుఁ దోడై రమ్మని, యతనిం బ్రార్థించి పిలిచె నాహవమునకున్. 290
క. అవ్వచనములకు మదిలో, నవ్వుచుఁ గృతవర్మ పలికె ననుఁ బిలిచెదు నీ
వవ్వనజాక్షుని మార్కొన, నివ్వెడఁగుందనము నీకు నేటికిఁ గలిగెన్. 291
ఉ. ఏనును నీవు నేల జగ మింతయు నొక్కటఁ గూడివచ్చినన్

అభిప్రాయము - వృత్తాంతమనుట. 283 తెగి = సాహసించి, మొఱకు = మూర్ఖుఁడైన. 286 గొంటంజేసెన్ = పోఁగొట్టెను. 287 సీరిన్ = బలరాముని. 288 కెడపకుండినన్ = చంపకున్న. 289 విహ్వలించి = చిత్తస్వాస్థ్యముతప్పి. 280 ఉద్యోగము = ప్రయత్నము, ఆహవమునకున్ = యుద్ధమునకు. 291 వెడఁగుందనము = పిచ్చితనము. 292 దుర్విచారము = చెడ్డ

దానవవైరి ముందరఁ బ్రతాపముఁ జూపఁగరాదు కావునన్
మానుము దుర్విచారము మనంబున నెమ్మెయి మానకుండినన్
మానముఁ గోలుపోదు వసుమానము మాను మనం గలంగుచున్. 292

మ. అతఁ డక్రూరునిపాలికేఁగి తనకార్యంబంతయుం జెప్పి య
చ్యుతునిన్ మార్కొనిపోరఁ దోడుపడుమంచున్ బిట్టు ప్రార్థించినన్
శతధన్వా యెటువంటిదుర్మతివి నీసామర్థ్య మాశౌరిపై
మతి నూహింప వినాశహేతువగు నీమాటల్ వినంగూడునే. 293

వ. అదియునుంగాక యమ్మహాత్ముండు నిశాచరాధిపశుద్ధాంతకాంతావైధవ్యకారణావక్రవిక్రమోపక్రమచక్రపాణియును, పాపప్రహారప్రకంపితజగత్త్రయప్రాణియును, పురందరాదిదిక్పాలకఫాలపట్టికాసంఘటితపదారవిందుండును, సనకసనందనాదిభక్తజనవిందుండును నైన గోవిందుం డెవ్వరికి నజేయుండు గావున బుద్ధిమంతుండవై యెటకేనియుం దొలంగిపొమ్మనిన నాడంబడి యతం డిట్లనియె.

ఉ. ఏ నెటకేనియుం దొలఁగి యేఁగెద నీమహనీయరత్నమున్
మానుగ నీవు దాఁపుము రమాపతి బారికిఁ దప్పివచ్చినన్
గానుక నాకు నిచ్చె దటుగా కొకతైనను నిన్నెచేరెదుం
గాని కడున్ రహస్యముగఁ గైకొనుమా నిను నమ్మి యిచ్చెదన్. 295

చ. అని తనచేతిరత్నముఁ బ్రయత్నముమీఱఁగ నిచ్చె నిచ్చినన్
మనమున సంతసిల్లియు సమంజసబుద్ధిఁ దలంచి యింక నీ
పని యొరుతోడఁ జెప్పనని బాస యొనర్చినఁ గాక యొల్ల నే
ననుటయు నట్లకాక యని యాతనికిన్ శపథంబు పల్కినన్. 296

ఆ. సంతసిల్లి యాశమంతకం బతిరహ
స్యంబుగాఁగ దాఁచె నంతలోనఁ
దన్నుఁబట్టికొనఁగఁ దగువారిఁ గృష్ణుండు
పనుచు టెఱిఁగి యతఁడు భయము గదుర. 297

క. అతితీవ్రవాయువేగియు, శతయోజనవాహినియును సమధికసత్త్వో
ద్ధతియును నగుగోడిగఁ దా, శతధన్వుం డెక్కి చనియె సత్వరవృత్తిన్ 298

వ. అంత బలదేవుండు దోడురా వాసుదేవుండు సైన్యసుగ్రీవమేఘపుష్పవలాహ

యాలోచన. 293 బిట్టు = మిక్కిలి. 294 నిశాచరా...చక్రపాణి=రాక్షస రాజులయొక్క యంతఃపురస్త్రీలవిధవాత్వమునకు కారణమైన బుజాపైనపరాక్రమమును జూపుటకు చక్రమును చేతఁ బట్టినవాఁడు, పాపప్రహారప్రకంపిత జగత్త్రయప్రాణి = పాపమును (తొలఁగ) కొట్టుటచేతవణఁకఁ జేయఁబడినమూఁడులోకములలోనిప్రాణులునుగలవాఁడు, ఫాలపట్టికాసంఘటిత = పట్టెలవంటి నొసళ్ల యందుఁ జేర్పఁబడిన, విందుఁడు = తెలిసికొనువారుగాఁగలవాఁడు. 295 దాఁపుము=దాఁచిపెట్టుము 296 బాస = ప్రమాణము. 298 గోడిగన్ = ఆఁడుగుఱ్ఱమును.

కంబులను తురంగంబులం బూన్చినరథంబు సూతుం డైనదారుకుండు తెచ్చు
టయు రథారోహణంబుచేసి యతిత్వరితవేగంబున వెనుకొని చనిన. 299

చ. గురుతరవాయువేగమున గోడిగయుక్ శతయోజనంబు లు
ద్ధురగతిఁ బాటిపాటి దగతో మిథిలానగరోపకంఠభా
సురసహకారనీపవటచూతమధూకకదంబమాధవీ
మరువకశోభితోపవనమధ్యమునంబడి చచ్చెఁ జచ్చినన్. 300

తే. పాదచారియై రయమునఁ బాటిపోవఁ
జొచ్చుటయు దవ్వుదవ్వులఁ జూచి శౌరి
సీరికిట్లను నీవిందు నీరథంబు
నందుఁ జూచుచునుండు మే నరిగి యిపుడు. 301

మ. తులువం జంపి శమంతకంబుఁ గొనివత్తున్ మీరు మెచ్చంగ నే
నలఘుప్రౌఢి నటంచుఁ దేరు డిగి రంహస్స్ఫూర్తి సింహంబు వే
రలుకన్ నీచమృగంబుపై నరిగినట్లై క్రోశ మేతెంచి ద
వ్వుల నోహో నిలు పోకు మంచు శతధన్వుం బల్కి యత్యుగ్రతన్. 302

ఉ. వారిజలోచనుండు బలవద్రిపుమండలఖండనక్రియా
దారుణశాతచక్రమునఁ దచ్ఛిరముగ్రతఁ ద్రుంచి యాతనిం
జేరఁగఁబోయి మస్తకముచీర పటంబులు కంఠహారకే
యూరము లాదిగా వెదకియుం బొడగానఁడు రత్నరాజమున్. 303

వ. ఇట్లు కానక మగిడివచ్చి యావృత్తాంతంబంతయు బలభద్రునకుం జెప్పుటయు
నతండు దన్ను మొఱఁగి యారత్నం బీజాలండో యని విశ్వసింపక కోపించి
యిట్లనియె. 304

క. తమ్ముఁడవని ని న్నెగతి, నమ్మంగావచ్చు నెట్లు నాకొసఁగక ర
త్నమ్మటమటించుకొంటివి, పొమ్మిఁక నీతోడిపొత్తు పొరపొచ్చె మగున్. 305

చ. అనుటయుఁ బద్మనాభుఁడు హలాయుధుఁ గన్గొని యేను నీకు వం
చన మొనరించి దివ్యమణి యైనశమంతకము దాఁచలేదు నీ
మనమున శంకగల్గిన ప్రమాణముచేసెద నీవు గోరినన్
వనరుహమిత్రుచేతఁ గొనివచ్చెద నవ్విభుకంఠమాలికల్. 306

---

300 ఉద్ధురగతిన్ = మిక్కిలివడిగలనడకతో, దగతో = దప్పితో, ఉపకంఠ=సమీపమునందలి. 302 రంహస్స్ఫూర్తిన్ = వేగముయొక్కస్ఫురణతో, క్రోశము = ఒకకోసెడుదూరము. 303 బలవద్రిపుమండల = బలవంతులైన శత్రుసమూహములయొక్క, దారుణశాతచక్రమునన్ = భయంకరమై కఱకైన చక్రముచేత, మస్తకముచీర = తలగుడ్డ, పటంబులు = పైబట్టలు, పొడగానఁడ = చూచినవాఁడు కానేకాకపోయెను—కనఁబడకపోయెననుట. 304 మొఱంగి = వంచించి, ఈజాలండో = ఇయ్యఁడో యేమో. 305 అటమటించుకొంటివి=అపహరించుకొంటివి, పొత్తు=స్నేహము, పొరపొచ్చము = మిక్కిలితక్కువైనది. 306 శంక = సందేహము.

మ. అని యిట్లెన్నివిధంబులం బలికినన్ హాలామదోద్వేగలో
చనఘూర్ణీకృతుఁడై హాలంబురుభుజాస్తంభంబుపై నిల్పి కో
పనిరూఢోక్తులఁ గృష్ణునిం బలికి నీబంధుత్వముం ద్వారకా
జనసాంగత్యము నొల్లనే నిఁక యథేచ్ఛావృత్తిమైఁ బోయెదన్. 307

వ. అనిపలికి మహారోషంబున బలభద్రుండు కృష్ణుండు దన్ను నెంత పెనంగి ప్రార్థించినను విడుపించుకొని మావంతుని చేత విడివడిన భద్రదంతావళంబు చందంబున మిథిలాపురంబునకుం జని జనకచక్రవర్తి చేతఁ బూజితుండై యారాజయోగివలన నధ్యాత్మవిషయంబులయిన యితిహాసంబులు వినుచు ధృతరాష్ట్రనందనుండైనదుర్యోధనునకు గదావిద్య సెప్పువాఁడై సంవత్సరత్రయం బుండె నంత. 308

ఆ. ద్వారవతికి మగిడివచ్చి దామోదరుం, డిట్టినింద దనకు నేలవచ్చె
ననుచు రేయిపగలు నాత్మఁ జింతించుచు, నుచితవర్తనమున నుండె నంత. 309

ఆ. జలజనయనువలన సంశయంబేమియు, నొందకుండు టెఱిఁగి యుగ్రసేన
బభ్రుముఖ్యు లరిగి బలభద్రుఁ దోడ్కొని, తెచ్చి రతని కలఁక దేర్చి పురికి.

క. ఆరీతిని రత్నం బ, క్రూరుఁడు గొనిపోయి దాఁచి గోప్యము సేసెన్
వారక నిత్యము నెనిమిది, బారువు లర్థంబు గురియఁ బరమప్రీతిన్. 311

వ. కుబేరుండునుం బోలె మహాధనవంతుండై యుండి తనయర్థంబు నిరర్థకం బగువ్యయంబు సేయక పరమేశ్వరార్పణంబుగా యజ్ఞంబులు సేయుచుండి యజ్ఞదీక్షాపరులైన క్షత్రియవైశ్యులవధియించిన వారు బ్రహ్మహంతలగుదు రని పెద్దలచేత నెఱుంగుటం జేసి సవనదీక్షాకవచంబువలన సురక్షితుండై యఱువదిరెండు సంవత్సరంబు లుండె నమ్మణిప్రభావంబునం జేసి యాదేశంబు మారికోపసర్గాది దోషంబులు లేక విలసిల్లె నంత. 312

ఆ. భోజముఖ్యులయిన రాజు లక్రూరుని, బంధువరులు రాచపాడిదప్పి
సత్వతప్రపౌత్రుశత్రుఘ్నుఁ డనువానిఁ, ద్రుంచి రాగడమున దొమ్మిచేసి. 313

తే. తన్నిమిత్త మక్రూరుఁడు దనకునెంత, యొప్పములువచ్చునోయని యుండవెఱచి
భోజసహితుఁడై కాశికాపురికిఁ బోయెఁ, బోయిన మొదలు యాదవభూమియందు

సీ. జగతిపైఁ గాలవర్షంబులు లేవయ్యె సస్యంబులెల్ల నాశంబుఁ బొందె
నత్యంతదుర్భిక్షమై దేశములు నొచ్చె ధారణ లెంతయుఁ దఱిగివచ్చె

---

307 హాలామదోద్వేగలోచనఘూర్ణీకృతుండై=మద్యపానమువలనిమత్తుచేతనైనకన్నులయొక్క త్రిప్పుటగలవాఁడై. 308 మావంతుని చేతన్=మావటివాని చేత, భద్రదంతావళంబు=భద్రజాతియేనుఁగు. 309 రేయిపగలు=రాత్రియుఁబగలును. 311 వారక=తప్పక. 312 సవనదీక్షాకవచంబువలన=యజ్ఞదీక్షయనెడుకవచమువల్ల, మారికోపసర్గాదిదోషంబు=మారిఉపద్రవము మొదలైనకీడులు. 313 రాచపాడి=రాజనీతి, ఆగడముగన్=దుష్ప్రవర్తనముచేత. 314 ఒప్పములు=ఆపదలు. 315 దుర్భిక్షము=కఱవు, ధారణ=

వ్యాధులు దఱుచయి బాధించెఁ బ్రజలను జావు లగ్గలమయ్యె జనులయందుఁ
బ్రళయానిలంబు లుత్పాతంబుగా వీచె ఘోరాగ్నిభయములు గోడుకొనియె

తే. దుష్టభుజగంబు లందందఁ దోలికఱచెఁ
గ్రూరమృగచయ మెల్లఁ ద్రెక్కోలుగొనియె
జారచోరభయంబులు సంక్రమించె
ద్వారకానగరంబునఁ దఱుచుగాఁగ. 315

క. ఇట్టి మహోత్పాతంబులు, పుట్టినఁ గృష్ణుండు వృష్ణిభోజాంధకులన్
జుట్టములఁ బిలిచి వారల, కట్టియుపద్రవముఁ జెప్పె నతిదుఃఖితుఁడై. 316

తే. చెప్పి దీనికిఁ బ్రతికార మిప్పుడేమి, చేయుదము బుద్ధిమంతులు సెప్పుఁడనిన
నందఱుం డనుయదువృద్ధుఁ డబ్జనాభుఁ, జూచి యిట్లనిపలికె నస్తోకమతిని. 317

క. విను మాధవ యక్రూరుని, జనకుండు శ్వఫల్కుఁ డమరసన్నిభుఁ డతఁడుం
డిన దేశంబులలో నెం, దును జెందవు మారికాదిదుర్దోషంబుల్. 318

వ. తొల్లి కాశీరాజు తనదేశంబున ననావృష్టిదుర్భిక్షమారికాదిదోషంబులు పుట్టిన
శ్వఫల్కుం బ్రార్థించి వారణాశీపురంబునకుఁ దోడ్కొనిపోయి సకలకల్మషంబులు
వాపుకొని యాసన్నప్రసవయై యున్నతనభార్యగర్భంబులో నున్నయిక్కన్నియ
నిమ్మహాత్మునకు వివాహంబుచేసి కృతార్థుండ నగుదునని యున్న నదిపంద్రెం
డేండ్లు జనించక తల్లియుదరంబునంద పెరుగుచు నొక్కనాడు తల్లి సంకటపాటు
నకు దుఃఖించి తండ్రి కి ట్లనియె. 319

తే. ఇంక మూఁడేండ్లకునుగాని యే జనింప
నన్నిదినములు దినమొక్క యావు లెక్క
ధరణి దేవోత్తములకును దానమొసఁగు
మట్లయైనను నా కుదయంబుగలుగు. 320

ఆ. అనిన నట్లకాక యని నిత్యకృత్యంబు
నతఁడు గురున కొక్కయావు లెక్క
దాన మొసఁగుచుండెఁ దత్పుణ్యవశమునఁ
గూఁతు రుదయమయ్యెఁ గొమరు మిగిలి. 321

వ. అదినిమిత్తంబుగా నక్కన్నియకు గాందినీనామధేయంబుచేసి శ్వఫల్కున కిచ్చె
నాదంపతులకుఁ బరమభాగవతోత్తముండైన యక్రూరుండు జన్మించెఁ దల్లిదం
డ్రులు నేసిన పుణ్యంబువలన నతఁ డున్నదేశంబులు సుభిక్షంబులై యుండు ననవ
రతయజ్ఞదీక్షాపరతుం డైనపుణ్యపురుషుండు సమస్తదురితంబులఁ బాపనోపు
నతండు చేసినయల్పాపరాధంబు నేరంబుగా విచారింపక లోకోపకారంబుగా
విచారించునది యనిన నందకువచనంబు లాదరించి. 322

క్రయునిర్ణయము, గోడుకొనియెన్ = దుఃఖపెట్టెను, త్రెక్కోలు గొనియెన్ = హింసింప నారంభించెను, సంక్రమించెన్ = ఆక్రమించెను. 317 ప్రతికారము = ప్రతిక్రియ. 319 కల్మషంబులు = కీడులను,

క. బాణాంతకుఁ డక్రూరుని, ప్రాణార్థంబులకుఁ దప్పనని శపథం బ
క్షీణగతి నిచ్చి పిలువఁగ, క్షోణీసురవరులఁ దగినచుట్టలఁ బనిచెన్. 323

తే. గాందినేయుఁడు శౌరివాక్యములు నమ్మి
ద్వారకకు వచ్చి పూర్వప్రకారమునను
యాగములు సేయుచుండెఁ గృష్ణార్పణముగఁ
దచ్ఛమంతకరత్నార్థధాముఁడగుచు. 324

మ. కురిసెన్ వానలు సస్యవృద్ధి గలిగెన్ గొల్చెక్కుడై యమ్మె నె
వ్వరు రోగంబులచేతఁ జావరు మృగవ్యాళాదిదుర్దోషముల్
విరిసెన్ సాధుమతంబు లెల్ల నడిచెన్ విఖ్యాతసౌఖ్యంబుతో
ధరశోభిల్లె శమంతకాఖ్యమణిరత్నస్థైర్యసంపత్తిచేన్. 325

వ. ఇట్లు సకలదురితనివారణం బగుటకు వెఱఁగుపడి పుండరీకాక్షుండు తనమనం
బున నిట్లని వితర్కించె. 326

సీ. కడునల్పపుణ్యులు గాందినియును శ్వఫల్కుండును వారలకొడుకుఁగుఱ్ఱఁ
డక్రూరుఁ డితనిపుణ్యము చెప్పఁబడఁజాల దితనికి మహిమ దా నెట్లుగలిగె
నదియునుగాక నిత్యమును దప్పకయుండఁ గ్రతువులు సేయుచు సతతభూరి
దక్షిణల్ ద్విజులకుఁ ద్రవ్యౌతండములుగా నిచ్చుచున్నాఁడు నే నెఱుఁగకుండ

తే. నింత యర్థంబు వీనికి నెట్లుగలిగె, నింత తేజోవిశేషంబు నిట్టిపాటి
మహిమయును గల్గుటెల్ల శమంతకప్ర, భావమిది నిశ్చయంబని తలఁచియంత. 327

క. ఒకనాఁడు సకలయాదవ, నికరంబులతోడ గాందినీసుతుఁ బిలిపిం
చి కడుం బ్రియపూర్వకముగఁ, బ్రకటవినోదములు నడపెఁ బరిహాసముగన్.

వ. ఇవ్విధంబున నక్రూరునిచిత్తం బక్రూరంబుగాఁ బ్రతులు సేసి యిట్లనియె. 329

సీ. అనఘ నీచేఁ గమలాప్తదత్తం బైనయాశమంతక మవశ్యంబు నుండు
నేనెఱుంగుదు నదియొఱిఁగియు నీవనవరతయజ్ఞక్రియాపరుఁడ వగుటఁ
జూచి నీతో నది సూచింపకుండితి నది నాకుఁ దెలియదో యని రహస్య
వృత్తిమై దాఁచితి వీవు గావున దాఁగినట్లయ్యె నీవిధం బరసిచూడ

తే. వీర లిందఱు నామీఁద విశ్వసింప, కున్న వా రపకీర్తి నా కొదవకుండఁ
జూపుమా సకలబంధులఁ జూడవలయు, నిందు నీ కపరాధ మొక్కింతలేదు.

వ. అనిన గాందినీనందనుండు దేవకీనందనుపలుకుల కులికిపడి మొగంబు వెల్లనై
ధైర్యం బొక్కింతచేసికొని తనమతంబున. 331

క. మానికము దాఁచిలేదని, పోనాడి మొఱంగి తొలఁగిపోయిన నెందుం
బోనియ్యఁ డడిగినప్పుడె, యేను సమర్పింతు ననుచు హితమతితోడన్. 332

ఆసన్నప్రసవ = కనఁబ్రొద్దులైనది. 323 చుట్టలన్ = చుట్టములను. 325 కొల్చు = ధాన్యము. విరిసెన్ = తొలఁగెను. 327 ద్రవ్యౌతండములు = అపరిమితములు. 332 పోనాడి = పరిహరించి.

క. మును శతధన్వుఁడు దనకి, చ్చినచందముఁ దెలియఁజెప్పి చెచ్చెరఁ దనక
ట్టినపట్టుదట్టి పొరలో, నునిచినరత్నంబు దిగిచి యొసఁగెన్ హరికిన్. 333

పంచచామరము. సముజ్జ్వలారుణప్రభావిశాలభాసురోదయా
ర్కమండలోపమానమై జగజ్జనైకదుర్నిరీ
క్ష్యమై సభాజనప్రశస్తసాధువాదయోగ్యమై
శమంతకాఖ్యరత్న మొప్పె శౌరిసమ్ముఖంబునన్. 334

వ. ఇట్లు జాజ్వల్యమానంబై వెలుంగుచున్నరత్నంబు సకలజనంబులు పట్టిపట్టిచూచి సాధువాదంబులఁ బెద్దయుం బ్రొద్దు గొనియాడి రప్పు డక్రూరుండు కమలనాభున కిట్లనియె. 335

క. లోకేశ యిమ్మణీంద్రము, నీకృప నామీఁదఁ జాలనిలిచినకతనం
జేకొని దాఁపఁగ నెఱసిరి, నాకుఁ గలిగె నిట్లుకానినాఁ డోపుదునే. 336

ఉ. ఇమ్మహనీయరత్నమున కెంతయు నాసలఁ జిక్కి చచ్చినా
రమ్మెయి నాప్రసేనుఁడుఁ దదగ్రజుఁడున్ శతధన్వుఁడున్ వినా
శమ్మును బొందె నట్లగుట సంతతమున్ దలపోసి యేను బ్రా
ణమ్ములు నమ్మకుండుదు జనస్తుత నేఁడు సుఖంబుఁ జెందితిన్. 337

క. లోకోపకారముగ నిది, నాకడ దాఁచితిని దీని నారాయణ యీ
పోకలు దెలిసియు నడుగక, నీ కీననియుండితిన్ వినిశ్చితబుద్ధిన్. 338

చ. అడుగక కాని దాఁచినపదార్థము లిచ్చుట నీతిగాదు నీ
వడిగితిగాన నిప్పుడు సమర్పణసేసితి నింక నాయెడన్
గొడవలు లేవు నీమనసుకోరిక యేగతినుండునట్లుగా
నడుపుము భక్తవత్సలత నన్నుఁ గృతార్థునిఁ జేయు కేశవా. 339

తే. అనిన గాందినినందను నమ్మురారి, గారవించుచు నుచితవాక్యములు పలుకు
చుండె జాజ్వల్యమానమైయొప్పుచున్న, మానికముమీఁది పేరాస మానలేక.

శ్రీకృష్ణుం డక్రూరునకు శ్యమంతకమణి నొసంగుట.

ఆ. తనకు మీఁదుగట్టి తగనియ్యఁ బాడినాఁ, డనుచు సీరపాణి యాసనేసెఁ
దండ్రిసొమ్ముగానఁ దనకిత్తురో యని, సత్యభామ మిగులఁ జనువు నెఱపె. 341

క. వారిరువురు దమలోపలఁ, బేరాసల నుండు టెఱిఁగి పీతాంబరుఁ డ
క్రూరుని దెసఁ గలిగినకరు, ణారసము దొలంకులోచనంబులతోడన్. 342

---

334 సముజ్జ్వలా...మానము=మిక్కిలి వెలుఁగునట్టియెఱ్ఱనికాంతులయొక్క యతిశయము చేత ప్రకాశమానమైనయుదయకాలమునందలి సూర్యబింబముతో పోల్పఁదగినది, దుర్నిరీక్ష్యము=చూడనలవిగానిది, సభా...యోగ్యము = సభయందలి జనులవలన ప్రశంసింపఁబడునట్టి మేలుమేలు అను వాక్యములకుఁ దగినది. 335 జాజ్వల్యమానంబు=దేదీప్యమానము. 336 నెఱసిరి=పూర్ణమైనసంపద. 339 గొడవలు=

క. సతతంబు బ్రహ్మచర్య, వ్రతస్థులకుఁగాని యున్న వారలకును సం
గతిగా దీమణిఁ దాల్పఁగ, నతిశయదుఃఖంబుఁ బ్రాణహానిం జేయున్. 343

సీ. షోడశసాహస్రసుందరీజనమోహితుఁడఁగాన నే నోప నెడభరింప
నామీఁదికూర్మి యెన్నఁడుఁ బాయ దటుగాన సత్యభామకుఁ బూన్ప శక్తిలేదు
ప్రతిదినంబును మద్యపానంబు గావించు బలభద్రునకు భరింపంగరాదు
సతులతోఁగూడ సంసారముల్ సేసెడువా రెవ్వరును దాల్ప లేరు భూమిఁ

తే. గాన నాకును జూడ నిష్కల్మషుండు
బ్రహ్మచర్యవ్రతస్థుఁడై పరఁగు భాగ
వతుఁడు సంతతయజ్ఞదీక్షితుఁడు నైన
యట్టి యక్రూరునకు నిది యర్హమగును. 344

మ. అని యారత్నము కాందినేయునకు నెయ్యంబారఁగా నిచ్చి పా
ష్మని వీడ్కొల్పిన సంతసంబు మదిఁ బొంగారంగ నాఁ డాదిగా
జను లెల్లం గొనియాడ లోకవిదితాచారుండు గ్రైవేయకం
బునకున్ నాయకరత్నమై మెఱయఁగాఁ బూనెన్ మునీంద్రోత్తమా. 345

తే. శౌరి తనకైనమిథ్యాభిశస్తిదోష, మంతయును బాపుకొని సముదగ్రవైభ
వమునఁ బెంపారె ద్వారకావతిపురమున, భక్తరక్షావిచక్షణప్రౌఢి మెఱసి.

తే. మునివరోత్తమ యీకథ వినిన సాధు, జనులు మిథ్యాభిశస్తిదోషములులేక
పుత్రపౌత్రాభివృద్ధిచేఁ బొదలియుండు, దురు యశం బెల్లదిక్కులఁ బరిమళింప.

అనమిత్రప్రభృతులవంశానుక్రమము.

వ. అనిచెప్పి పరాశరుండు వెండియు సోమవంశంబు కొంత సెప్పువాఁడై
యిట్లనియె. 348

క. అనమిత్రునకును శినియును, శినికిన్ సత్యకుఁడు నాతనికి సాత్యకియున్
జనియించిరి యుయుధానుం, డనువేఱొకపేరుగలిగె నాసాత్యకికిన్. 349

క. అనమిత్రుని యన్వయమున, జనియించె శ్వఫల్కుఁ డతని చరితం బెల్లన్
మునువింటి వామహీపతి, తనయుం డక్రూరుఁ డయ్యెఁ దాపసముఖ్యా. 350

ఆ. అంధకునితనూజులై రుచికంబళ, కుకురబర్హు లనఁగఁ బ్రకటయశులు
పుట్టిరామహీశపుంగవవంశజు, లంధకాఖ్యులైరి యనఘచరిత. 351

క. అనునకు నానకదుందుభి, జనియించెఁ బునర్వసుండు తత్పుత్రుఁడై యా
తని కుదయించెను నాహుకుఁ, డననాతనిపుత్రుఁడయ్యె నానరపతికిన్. 352

వ. దేవకోగ్రసేను లనుపుత్రద్వయంబును వృకదేవయు నుపదేవయు దేవరక్షితయు
శ్రీదేవియు శాంతిదేవియు సహదేవియు దేవకియు ననంగ నేడుగురు కన్యక

అపరాధములు, 342 తొలంకు=పొంగు. 343 సంగతి=యుక్తము. 345 నెయ్యంబారఁగాన్=స్నేహమతిశయింపఁగా, గ్రైవేయకంబునకున్ = కంఠహారమునకు. 346 మిథ్యాభిశస్తి=అసత్యా

లును బుట్టి రయ్యిందువదనల సందఱ వసుదేవుండు వివాహంబయ్యె నుగ్రసేను
నకునుఁ గంసప్రముఖులైనకుమారులు పదుండ్రు పుట్టిరి. 353

క. భజమానునకు విదూరథుఁ,డు జనించె నతనికి శూరుఁడు గలిగె నాభూ
భుజునకుఁ బ్రతిక్షత్రుం డను, సుజనహితుఁడు పుట్టె విజయశోభితుఁ డగుచున్.

క. వానికి భోజుఁడు భోజ, క్ష్మానాథునకును హృదీకజననాథుఁడు నా
భూనాథునకును గృతవ, ర్మానందప్రముఖు లుదయమయిరి గరిమతోన్. 355

క. శూరుఁడు మారిష యనువని, తారత్నమునందుఁ బుత్రదశకముఁ బడసెన్
వారలలో వసుదేవుఁడు, ధీరుండై జగములందుఁ దేజముఁ గాంచెన్. 356

ఉ. ఆవసుదేవుజన్మసమయంబున వేల్పులుగూడి ధాత్రిలోఁ
మావిభుఁ డీమహాత్మునికుమారకుఁడై యుదయించి శ్రీలుమా
కీవుతమంచు మించి మొరయించిరి యానకదుందుభిప్రవా
ద్యావళిఁ దన్నిమిత్త మతఁ డానకదుందుభియయ్యె ధాత్రిలోన్. 357

వ. మఱియు నవ్వసుదేవునికి భగినులై పృథయును శ్రుతదేవయు శ్రుతకీర్తియు
శ్రుతశ్రవయు రాజాధిదేవియు నను వారేవురుకన్యకలు పుట్టి రందు. 358

క. కుంతి యనుధరణినాథుఁడు, సంతానములేక శూరు సమ్మతమున నా
యింతులలోపలఁ బృథ యను, కాంతం గొనిపోయెఁ బుత్రికామోహమునన్.

ఉ. ఆనళినాక్షి పౌరవకులాగ్రణి పాండునిఁ బెండ్లియాడి ధ
ర్మానిలవాసవాంశభవులైనయుధిష్ఠిరభీమపార్థులన్
సూనుల ముప్పురం బడసె సూర్యువరంబునఁ బెండ్లిలేనినాఁ
డానతవైరిఁ గర్ణుఁ డనునంగపతిన్ గనియెం బ్రియంబుతోన్. 360

క. ఆవనిత సవతి మాద్రీ, దేవి వడసెను నకులసహదేవు లనంగా
దేవత లగునశ్వినుల మ, హావరముల పెంపువలన నాపాండునకున్. 361

వ. మఱియు శ్రుతదేవను వృద్ధధర్ముండనుకరూశపతివివాహంబై దానియందు నేవురు
కుమారులం బడసె రాజాధిదేవి నవంతీశ్వరుండు వివాహంబై విందానువిందుల
నిరువురం బడసె శ్రుతశ్రవ యనుదానిఁ జేదివిభుండయిన దమఘోషుండు
వివాహంబయి శిశుపాలుం డనుకుమారునిం బడసె. 362

సీ. పూర్వకాలంబునఁ బురుషోత్తమునితోడివైరంబువలన నుదారవిక్ర
మాసురపతిదితియందు హిరణ్యకశిపుఁ డనఁబుట్టి నృసింహువలన
వధనొంది వెండియు నధికప్రతాపంబు దనర దశాననత్వము వహించి
యఖిలభోగంబుల ననుభవించి త్రిలోకసేవితుఁ డగు రాముచేతఁ జచ్చి

షవాదరూపమైన, 357 ఆనకదుందుభిప్రవాద్యావళిన్ = తప్పెటభేరిమొదలుగాఁగల వాద్యసమూహమును. 358 భగినులు = తోడఁబుట్టిన ఆఁడువారు. 360 పౌరవకులాగ్రణి = పూరువంశశ్రేష్ఠుఁడు, ధర్మానిలవాసవాంశభవులు = యముఁడు వాయువు దేవేంద్రుఁడు వీరియంశములయందు జనించినవారు, ఆనతవైరిన్ = వంగఁబడినశత్రువులుగలవానిని - ఎల్లశత్రువులను లోఁబఱచుకొన్న

తే. పిదప శిశుపాలుఁడై పుట్టి పిన్ననాఁట
గోలెఁ బూర్వవిరోధంబు కొనలుసాగ
భూమిభారావతరుణుఁడై పుట్టినట్టి
మురహరునిచేత మృతిఁ బొంది ముక్తిఁ గాంచె. 363

వ. అనిన మైత్రేయుం డిట్లనియె. 364

ఉ. అందముగా నతండు దివిజాదులుగాననివైభవంబులం
బొందుచు నాహిరణ్యకశిపుత్వమునన్ దశకంధరాకృతిం
జెంది ముముక్షుభోగములు చేకొనకా శిశుపాలుఁడై ముదం
బందుచు విష్ణునందు లయమాటకుఁ గారణమేమి గల్గెనో. 365

వ. అనినం బరాశరుం డిట్లనియె. 366

సీ. ఆదైత్యనాథువధార్థమై హరి నారసింహరూపంబును జెందినపుడు
పరమాత్ముఁ డగురమాపతి యని మది వివేకింపక రాజసోద్వృత్తుఁ డగుచు
మృతిఁబొందె బూర్వసంచితపుణ్యఫలమున దశకంధరుండై ప్రతాపమునను
సకలలోకంబులు సాధింప సర్వకంటక మైనరాజసప్రకృతివలన
తే. జానకీసక్తచిత్తుఁడై శాశ్వతాప
వర్గఫలదాయి యగురామవసుమతీశు
నధమమానవనాథుఁగా నాత్మఁ దలఁచెఁ
గాని హరి యని తలపోయఁ గానఁడయ్యె. 367

తే. పూర్వపుణ్యఫలంబునఁ బొలిచినట్టి, యంచితైశ్వర్యసంపద లనుభవింప
నాదిజన్మంబులును జాల కతఁడు చేది, రాజకులమున శిశుపాలుఁడై జనించె.

తే. అఖిలభూమండలశ్లాఘ్యమైన సకల, భాగ్యమహిమ లవ్యాహతప్రౌఢి ననుభ
వించి రాజసోద్రిక్తుఁడై మించి పూర్వ, జన్మవైరానుబంధంబు సంధిలంగ. 369

ఆ. పిన్ననాఁటఁగోలె వెన్నునిఁ జంపుదు, ననుతలంపుఁ దన్ను నతఁడు వెదకి
యేపుఱించివచ్చి యెప్పుడు చంపునో, యనుతలంపుఁగలిగి యాతఁ డుండె.

ఉ. పిమ్మటవారిముందర నుపేంద్రునిఁ గైకొన కచ్యుతాదినా
మమ్ము లుపన్యసించి పలుమాఱును నవ్వుచు నిందసేయుచి
త్తమ్మునఁ దద్విరోధగతి దప్పక యోజనసేయుచుండి ని
త్యమ్మును నాత్మరక్షవిదితంబుగఁ జేయుఁ దదీయభీతుఁడై. 371

వానిని. 363 పిన్ననాఁటఁగోలెన్ = బాల్యమునుండియు, కొనలుసాగన్ = వర్ధిల్లఁగా. 365 ముముక్షు = మోక్షాపేక్షగల. 367 రాజసోద్వృత్తుఁడు = రజోగుణసంబంధమైన నిక్కుగలవాఁడు, సర్వకంటకము = ఎల్లవారికిబాధకము, రాజసప్రకృతి - రజోగుణయుక్తమైన స్వభావము, సక్తచిత్తుఁడు = ఆసక్తితోఁడి మనసుగలవాఁడు, శాశ్వత...దాయి = శాశ్వతమైన మోక్షఫలము నిచ్చునట్టివాఁడు. 369 అవ్యాహతప్రౌఢిన్ = కొట్టుపడనిసామర్థ్యముతో, వైరానుబంధంబు =

వ. ఇట్లు మనోవాక్కాయకర్మంబులందును. 372

సీ. ఇంద్రనీలచ్ఛాయ నేపారుమేనును బంగారుచాయలపచ్చడంబు
వెలిదమ్మిపువ్వులఁ దెగడునేత్రమ్ములు చక్కనిపీనవక్షస్స్థలంబు
కౌస్తుభమణితోడి గ్రైవేయకంబును మృగనాభితిలకంబు మెఱయు మోము
శార్ఙ్గగదాశంఖచక్రహస్తంబులు లాలితశ్రీవత్సలాంఛనంబు.

తే. కటకకంకణమణిముద్రికాకిరీట, హారకేయూరమకరకుండలాభిరామ
మైనకృష్ణునిదివ్యరూపాతిశయము, మఱపుపుట్టక తలఁచు నమ్మనుజవిభుఁడు.

వ. ఇవ్విధంబున నవ్వ్యాసుదేవుని వైరానుభావంబునఁ బర్యటనభోజనస్నానాసన
శయనాదికాలంబులను జాగ్రత్స్వప్నసుషుప్త్యాద్యవస్థలయందును తదాసక్త
చిత్తుండై యుండె. 374

సీ. ఉదయించి వచ్చుఖద్యోతబింబము శౌరిచక్రమో యనిభీతి సంచలించు
శక్రచాపముతోడి జలధరం బుఱిమిన హరిశార్ఙ్గగుణనాద మని కలంగుఁ
బరిపూర్ణచంద్రబింబము వాసుదేవుని పాంచజన్యం బని భ్రమత నొందుఁ
బోలుచు నీరదవిధంబులు విష్ణుకౌమోదకీనందకములని దీనుఁ డగును

తే. నపరసంధ్యారుణం బైనయాకసంపుఁ, గనకవస్త్రంబు విష్ణుదిగాఁ దలంచు
సంతతంబును వేఱొకచింత లేక, బాల్యమునఁగోలె నాశిశుపాలనృపతి 375

వ. ఇవ్విధంబునం బరమార్థతత్త్వభావుం డయినయవ్వ్యాసుదేవునియందు లయం
బయినచిత్తంబుతోనుండి యంతరంగంబున సంగరోద్వృత్తుండై భగవద్ధస్తనిర్ముక్త
చక్రధారావిదారితమస్తకుండై సకలకలుషంబులం బాసి సాయుజ్యంబునుం
బొందెను. 376

క. రిపులకు నీగతి మోక్షము, కృపసేయసమర్థుఁ డైనకేశవునకు న
చ్ఛపుభక్తితో భజించిన, ప్రపన్నులకు నొసఁగు టరిది పనికాదు సుమీ. 377

విరోధముయొక్క సంబంధము, సంధిలంగన్ = అనుసరింపగా. 373 కటకకంకణమణిముద్రికా= అందెలు కడియములు రత్నములు చెక్కినయుంగరములు, అభిరామము = ఒప్పిదమైనది, 374 పర్యటన=తిరుగుట, తదాసక్త = ఆకృష్ణునియందంటిన. 375 ఖద్యోతబింబము = సూర్యబింబము, శక్రచాపము = ఇంద్రధనుస్సు, జలధరము = మేఘము, గుణనాదము = అల్లెత్రాటిమ్రోఁత, పోలుచు =కంటికితోఁచునట్టి, నీరదవిధంబులు = మేఘములయొక్కరీతులు, అపరసంధ్యారుణంబు = సాయంసంధ్యయందు ఎఱ్ఱగాఁదోఁచునట్టి, ఆకసంపుఁగనకవస్త్రంబున్ = ఆకాశమనెడు బంగారుపచ్చడమును, విష్ణుదిగాన్ = విష్ణునిదిగా, సంతతంబును = ఎల్లప్పుడు, 376 లయంబు = అభేదమైకలసినది, సంగరోద్వృత్తుండు = యుద్ధోత్సాహముగలవాఁడు, భగవద్ధస్తనిర్ముక్తచక్రధారావిదారితమస్తకుండు = భగవంతుఁడైన శ్రీకృష్ణునిచేతినుండి విడువఁబడినచక్రధారలచేత భేదింపఁబడిన తలగలవాఁడు, కలుషంబులన్ = పాపములను, సాయుజ్యమున్ = మోక్షమును, 377 అచ్ఛపుభక్తితోన్ = స్వచ్ఛమైన భక్తితో, ప్రపన్నులకున్ = శరణాగతులకు, అరిదిపని = దుర్లభ

వ. అనిపలికి వెండియుఁ దరువాతికథావిధానం బెఱింగించువాఁడై యిట్లనియె. 378

తే. రమణరోహిణీదేవకీ ప్రముఖసతుల, బ్రీతితో వసుదేవుండు పెండ్లియాడ
నందు రోహిణీదేవికి నాదిరుద్ర, మూర్తి సంకర్షణుండు రాముఁడు జనించె. 379

వ. ఆబలభద్రవంశపరంపర లనేకంబులు ఁ బయ్యె. 380

తే. దేవకీదేవి కావసుదేవునకుఁగు, మారషట్కంబు జనియించి వారలెల్లఁ
గంసుచేఁ జచ్చి రేడవగర్భమునను, యోగనిద్రను సిద్ధి నచ్యుతుఁడు వనుప.

వ. వచ్చి దేవకీదేవిగర్భంబున నున్నయర్భకుం గొనిపోయి రోహిణీజఠరంబున నునిచె
నిట్లు సంకర్షణభావంబు నొందుటం జేసి బలభద్రుండు సంకర్షణుండయ్యె. అంత
నెనిమిదవగర్భంబున సకలజగన్మహాతరుమూలభూతుండును, అతీతానాగతవర్త
మానకాలసమేతుండును, సమస్తసురాసురమునిజనజ్ఞానగోచరుండును, మహీ
భారావతరణమనుష్యకర్మసమాచరణుండును, నిరంతరకృపాపరిపూర్ణుండును, నైన
కృష్ణుండు పుట్టె. 382

ఆ. యోగనిద్ర హరినియోగంబుననునందు, కాంత యగుయశోదగర్భమునను
జనన మొందెఁ గాళి యనుమహాశక్తియై, పుడమిజనుల చేతఁ బూజనొందుచు.

వ. కృష్ణుండు పదాఱువేలు న్నూటయెనమండ్రు భార్యల వివాహంబై వారియందు
లక్షయు నెనుబదివేవురుకుమారులం బడసె, వారిపుత్రపౌత్రవర్గంబు లసంఖ్యాం
బులయ్యె. ఇట్లు యాదవవంశవిస్తారంబు వేలువేలు నుపన్యసింప నూఱుసంవత్స
రంబులు చెల్లు. 384

క. పదివేలును పదివేలును, మొదలన్ గుణియించి నియుతమున నది నిహాతం
బొదవింపఁగ నగు సంఖ్యలు, యదువీరప్రముఖులైనయవనీనాథుల్. 385

ఉ సంగరభూమియందు మును చచ్చినదానవదైత్యదేవతా
పుంగవు లందఱున్ ధరణిఁబుట్టిరి యాదవవంశ్యులై ధరి
త్రిం గడుసాధుబాధ లొనరించుచు నుండిరి తత్కులంబులో
నం గులదీపకుండు యదునాథుఁడు కృష్ణుఁడు మించెఁ బుణ్యుఁడై. 386

వ. మఱియు యయాతి రెండవపుత్రుం డైనదుర్వసువంశంబు తండ్రిశాపంబునఁ
బౌరవకులంబునం గలసె, ద్రుహ్యువంశంబురాజులు మ్లేచ్ఛకిరాతధర్మంబులం

మైనపని. 379 రమణన్ = ఒప్పిదముగా, సంకర్షణుండు = ఎల్లలోకములను లయకాలమునందు చక్కఁగ నాకర్షించువాఁడు. 382 సంకర్షణభావము = లెస్సగా ఆకర్షించునట్టి భావమును, సకల జగన్మహాతరుమూలభూతుఁడు = ఎల్లలోకములనెడు గొప్పవృక్షమునకు వేరైనవాఁడు - లోకముల కెల్ల ముఖ్యకారణమైనవాఁడనుట, అతీతానాగతవర్తమాన కాలసమేతుండు = కడచినదియుఁ రాఁ గలదియుఁ జరుగునదియు నైనకాలములతోఁ గూడుకొన్నవాఁడు - కాలత్రయము నందు నుండువాఁడనుట, మనుష్యకర్మసమాచరణుండు = మనుష్యులు చేయుపనులను నడపువాఁడు. 383 నియోగంబునన్ = ఆజ్ఞచేత. 386 సంగరభూమి = యుద్ధభూమి.

బొందిరి, అనువంశసంభవు లయ్యంగవంగ కళింగాదిరాజపరంపరలై విస్తరిల్లిరి. 387

క. ధీరుఁడు యయాతిధరణీ, భారధురంధరునిఁ గాఁగఁ బట్టముగట్టెన్
పౌరభృఘునయశగ క, ర్పూరుఁ గారుణ్యహృదయుఁ బూరుఁ బూరున్. 388

పౌరవవంశానుక్రమము.

వ. అట్టిపూరునకు జనమేజయుండును జనమేజయునకుఁ బ్రచిన్వంతుండు నాతనికి ప్రవీరుండును ప్రవీరునకు సుమనసుండును నతనికి సుద్యుమ్నుండును వానికి బహుగుండును నతనికి సంయాతియు వానికి నహంయాతియు వానికి రౌద్రాశ్వుండును రౌద్రాశ్వునకు ఋతేపుప్రభృతులు పదుండ్రును బుట్టిరి. అందు ఋతేపునకు రంతినారుండును వానికి సుమతియు నప్రతిరథుండును ధ్రువుండును అంతినారుండు ననసలువురు పుట్టిరి. అప్రతిరథునకుఁ గణ్వుండును కణ్వునకు మేధాతిథియునుంబుట్టిరి. వానివంశపరంపరలు కాణ్వాయనులను బ్రాహ్మణులైరి. మఱియు నప్రతిరథునకు నైలీనుండు పుట్టె. వానికి దుష్యంతుండును నతనికి భరతుండును నతకి బృహత్క్షత్రుండును నతనికి సేనజిత్తుండును నతనికి బ్రహ్మదత్తుండును నతనికి జయత్సేనుండును నాతనికిఁ గురుండును నతనికి దిలీపుండును దిలీపునకుఁ బ్రతీపుండును ప్రతీపునకు దేవాపిశంతనుబాహ్లికులును శంతనునకుఁ జిత్రాంగదవిచిత్రవీర్యులునుంబుట్టి రందుఁ జిత్రాంగదుండు బాల్యంబునఁ జిత్రాంగదుం డనుగంధర్వునితోడ యుద్ధంబుచేసి హతుండయ్యె విచిత్రవీర్యుండు. 389

ఆ. కాశిరాజకన్యకల నంబికాంబాలి, కలవివాహమై వికాసవీలఁ
దదుపభోగరతులఁ దగిలి తుయవ్యాధిఁ, బొంది యతఁడు దివిజపురికి నరిగె 390

వ. అంత సత్యవతీనియుక్తుండై కృష్ణద్వైపాయనుండు దేవరన్యాయంబున నంబికయందు ధృతరాష్ట్రుని నంబాలికయందుఁ బాండురాజును విచిత్రవీర్యునిభోగస్త్రీయందు విదురుం బుట్టించె నందు ధృతరాష్ట్రునికి గాంధారియందు దుర్యోధనదుశ్శాసనప్రముఖులు నూర్వురు పుట్టిరి. పాండురాజునకుఁ గుంతీమాద్రులయందు ధర్మానిలశక్రాశ్వినులవరంబున యుధిష్ఠిరభీమార్జున నకులసహదేవులనంగా నేవురు పుట్టిరి. వారలందఱకుఁ బాంచాలి ధర్మపత్నియయ్యె. దానియందు ధర్మరాజునకుఁ బ్రతివింద్యుండును భీమసేనునకు శ్రుతసోముండును నర్జునునకు శ్రుతకీర్తియు నకులునకు శతానీకుండును సహదేవునకు శ్రుతధర్ముండనను నుపపాండవులు పుట్టిరి. మఱియు ధర్మరాజునకు నౌధేయియందు దేవకుండును భీమసేనునకు హిడింబయందు ఘటోత్కచుండును నకులునకు రేణుమతియందు నిరమిత్రుండును సహదేవునకు విజయయందు సుహోత్రుండును అర్జు

391 దేవరన్యాయంబునన్ = (దేవరేణసుతోత్పత్తిః) అనెడు న్యాయముచేత - మఱఁదివరుసచేత, సాంప్రతంబునన్ = ఆకాలమందు.

నునకు నులూచియందు నిలావంతుండును చిత్రాంగదయందు బభ్రువాహనుండు ను సుభద్రయందు నతిబలపరాక్రముం డైనయభిమన్యుండును అభిమన్యునకు విరాటపుత్త్రి యైనయుత్తరయందు పరీక్షితుండును బుట్టిరి. ఆపరీక్షితుండు వర్తమానకాలంబున రాజ్యంబుచేయుచున్నవాఁడు. అట్టి పరీక్షితునకు మహాధర్మశీలుం డైనజనమేజయుండు పుట్టి వేదవ్యాసశిష్యుం డైనవైశంపాయనువలన శ్రీమహాభారతంబు విని యనేకయజ్ఞంబులు సేసి సాంప్రతంబున రాజ్యంబుసేయుచున్నవాఁడుం మఱియును. 391

ఆ. భూతవర్తమానభూపాలకులనెల్ల, వింటి తేటపడ భవిష్యదవని
పతులలోన ఘనులఁ బ్రకటించి చెప్పెద, వినుము సావధానవిమలబుద్ధి. 392

క. జనమేజయుండు త్రిజగ, జ్జనవినుతుం డైనయాశతానీకుని బు
త్త్రునిఁ గాంచు నమ్మహీపతి, జనకునిచందమున ధర్మసంతతి నమరున్. 393

ఆ. యాజ్ఞవల్క్యువలన నధ్యయనముఁ గృపా, చార్యువలన నస్త్రశస్త్రములును
శౌనకమునివలన సచ్చిదానందవి, ద్యలు నెఱుంగు లోకములు నుతింప. 394

—కలియుగదోషాదివివరణము.—

వ. అట్టి సూర్యసోమవంశంబుల రాజపరంపరలు కలియుగంబునఁ గొంతకాలంబునకు హీనబలులై యల్పవైభవంబుల రాజ్యంబులు సేయుచుండి తమతమయధర్మవర్తనంబుల వినాశంబై పోవంగలవారు. వారిప్రధానులు స్వామిద్రోహంబులుసేసి రాజ్యంబులు గైకొని యేలంగలవారు. మూర్ధాభిషిక్తు లైనరాజన్యుల వెడలనడిచి గంగాప్రయాగమధ్యదేశంబులు పద్మవర్ణ్యులనుమాగధు లేలంగలవారు నర్మదాతీరదేశంబుల వ్రాత్యు లైనబ్రాహ్మణులు చేకొనంగలవారు. చంద్రభాగాతీరంబు లైనకాశ్మీరదేశంబు లాభీరు లేలంగలవారు. వీరలెల్ల తుల్యకాలవ్యవహారవయోధర్మపరాయణులై యుండెదరు. 395

క. అల్పప్రసాదములుఁ గడు, నల్పవివేకములు నాయు వల్పముమఱి య
ల్పాల్పపరిజ్ఞానంబులు, నల్పము లగువైభవములు నగు రాజులకున్. 396

ఉ. కోపము దుర్వివేకమును క్రూరతయుం జపలత్వముం మన
స్తాపము దుష్టవృత్తియును ధార్త్యము చౌర్యము హీనభావముం
బాపముగల్గు మర్త్యులకుఁ బాడియుఁ బౌరుషముం బ్రతాపముం
దాపసముఖ్య లేదు వసుధం గలికాలము పోవునంతకున్. 397

క. మెలఁకువలధమాధమములు, పలుకు లసత్యములు లేవుపౌరుషములు నే
ర్పులు రిత్తబ్రతుకులు తఱచు, గలవవి చెప్పంగరాదు కలియుగవేళన్. 398

---

396 వివేకము=యుక్తాయుక్తపరిజ్ఞానము, పరిజ్ఞానము = ఎల్లవిషయములందును సామాన్యమైన తెలివి. 397 ధార్త్యము = ధూర్తత్వము, చౌర్యము = దొంగతనము, హీనభావము = హీనత్వము, పాడి= న్యాయము. 398 మెలఁకువలు = జాగరూకతలు, రిత్త=వట్టిది - శూన్యము, బ్రతుకులు=బ్రతుకుఁ

క. ఆవులఁ బడఁ బోడుచుటయును, స్త్రీవధ లొనరించుటయును శిశువుల హత్యల్
గావించుటయును నైజము, లై వెలయును జగమునందు నఖిలజనులకున్. 399

సీ. పరధనపరదారహరులు నల్పాల్పసారులు మృతప్రాయమూర్తులు నసత్య
వచనులు పాషండవర్తనులునుభూమిఁ దఱచుగాఁగలరు వేదములు యజ్ఞ
తతులును లేవు సంతతము నుత్తమవంశజాతులు మ్లేచ్ఛకిరాతధీవ
రాదులసేవించి యధమాధమము లైనపను లాచరింపుదు రనదవృత్తి

తే. బలిమిగలవాఁడె రాజు సంపదలు గలుగు
నతఁడె మాన్యుఁడు సభల మాట్లాడనేర్చు
నతఁడె పూజ్యుండు కొల్చినయతఁడె హితుఁడు
జనులకెల్లను గలియుగసమమునను. 400

వ. మఱియు ధనంబ కులాభిజాత్య హేతువు బలంబ ధర్మ హేతువు మనోహరంబ
దాంపత్య హేతువు శౌర్యంబవ్యవహార హేతువు స్త్రీత్వంబయుపభోగ హేతువు
లింగధారణంబ యాశ్రయ హేతువు అన్యాయంబ వృత్తి హేతువు దార్బ
ల్యంబ యధమ హేతువు దానంబ ధర్మ హేతువు: స్వీకారంబ వివాహ హేతువు
సద్వేషధారణంబ పాత్ర హేతువు నై యనేకభీషణదోషవిశేషంబులు సమస్త
వర్ణంబులయందును గలిగియుండు. మనుష్యులకు నూటయిరువదివత్సరంబు
లాయుపరిమాణం బగు మధుశాకమూలపత్రపుష్పాదు లాహారంబుగాఁగల
యవి తరువల్కలాజినపర్ణంబులు వస్త్రంబులగు నొక్కొకరికి బహుప్రజావృద్ధి
యగు దానంజేసి శీతవాత పీడితులుగాఁగలవారు. శ్రౌతస్మార్తంబులు విప్లవంబు
లుగాఁ గలయవి యిట్టివర్తనంబులు గలకలికాలంబునందు. 401

ఉ. భూమిని ధర్మముల్ నిలుపఁ బూని ముకుందుఁడు సర్వలోక
రక్షామణి భక్తవత్సలుఁడు సాత్వికబుద్ధి యొలర్ప శంబళ
గ్రామమునన్ బ్రధానుఁ డనుబ్రాహ్మణు నింట జనించుఁ గల్కియై
యామహనీయమూర్తి తెగటార్చును మ్లేచ్ఛకిరాతజాతులన్. 402

మ. నిజధర్మంబున వేదముల్ ధరణిపై నిండన్ బ్రతిష్ఠించి సా
ధుజనవ్రాతము నాదరించి యొకచో దోషంబు లేకుండఁ జే
సి జగంబుల్ పరమానురాగమునఁ దాఁ జెందించువాఁడై యధో
క్షజుఁ డుండున్ బటుసాత్వికస్ఫురణతోఁ గల్కిస్వరూపంబునన్. 403

దరువులు, తఱచు=బహువిధము. 399 పడఁబోడుచుట = పడఁగొట్టుట - చంపుట, హత్యలు = చంపుటలు, నైజములై=స్వభావసిద్ధములై. 400 అల్పాల్పసారులు = మిక్కిలి యల్పమైనబలముగల వారు, మృతప్రాయమూర్తులు=కొంచెము తక్కువగా చచ్చిన యాకృతిగలవారు, పాషండవర్తనలు= వేదవిరుద్ధములైన నడవళ్లగలవారు, ధీవరాదులన్=చేఁపలఁబట్టి జీవించునట్టి బెస్తలు మొదలగువారిని, అనదవృత్తిన్=అసాధవర్తనతో. 401 భీషణ=దారుణములైన, విప్లవంబులు=చెడినవి. 403 ప్రతి

తే. కలియుగము దీఱి కృతయుగకాలమైన, ధర్మమార్గంబు నాల్గుపాదముల నడచు
ననిమిషులు భూమి కరుదెంచి మనుజకోటిఁ, గలసి వర్తింతు రత్యంతగౌరవమున.

క. కలియుగదోషములకుఁ గడు, నులికి తపము లాచరించుచున్ననరేంద్రుల్
నలినాప్తసోమవంశజు, లెలమిఁ దొల్లింటియట్ల యేలుదు రవనిన్. 405

వ. అని యిట్లు సూర్యసోమవంశానుచరితంబులపరిపాటి నెఱింగించి పరాశరుండు
వెండియు నిట్లనియె. 406

మ. విను మైత్రేయ జనార్దనాంశభవులై విశ్వంభరామండలం
బున ధర్మస్థితి నుల్లసిల్లి మహిమం బొల్పారుభూపాలుర
న్వినినం బేర్కొనినం శుభంబు లొదవుం నిత్యంబు యజ్ఞంబుచే
సినపుణ్యంబులు గల్గు మానవులకుం శ్రీమీఱ నేకాలమున్. 407

సీ. ఇక్ష్వాకుమాంధాతృఋతుపర్ణయువనాశ్వసగరశంతనుహరిశ్చంద్రనహుష
రామలక్ష్మణభగీరథశశిబిందుభార్గవనిమిసంయాతికార్తవీర్య
నలరంతిదుష్యంతనాభాగముచికుందపురుకుత్సవైదేహపూరుభరత
రఘుదిలీపసుహోత్రరంతిపురూరవజ్యామఘుతృణబిందుసోమదత్త

ఆ. భీష్మధర్మపుత్రభీమభీబత్సపాం
చాలకేకయవైరాటసత్యసేన
ముఖ్యనృపులచరితములు విన్నఁ బేర్కొన్న
మహితశుభము లొదవు మానవులకు. 408

వ. ఇట్లు సూర్యసోమవంశాధిపతులం జెప్పి మఱియును. 409

ఉ. చాటుతరప్రబంధకవిసన్నుత సంగరపార్థ ధీరతా
హాటకశైల నిత్యవినయప్రతిభావిభవాఢ్య భూమిభృ
త్కూటగుహావహిత్థనృపకుంజర సంగడి రక్షపాలక
ర్ణాట నరేంద్రదత్తసముదంచితశాశ్వతరాజ్యవైభవా. 410

క. రాజీవనయనపదయుగ, రాజీవభ్రమరశత్రురాజన్యరమా
రాజీవకుముదబాంధవ, రాజీవహితప్రతాపరాజీవముఖా. 411

ష్ఠించి = స్థాపించి. 404 తీఱి = కడచి. 405 నలినాప్తసోమవంశజులు = సూర్యచంద్రవంశములయందు జనించినవారు. 406 వంశానుచరితంబులు = వంశములను అనుసరించిన చరిత్రములను, పరిపాటిన్ = క్రమముగా. 407 విశ్వంభరామండలంబునన్ = భూమండలమునందు. 410 ధీరతాహాటకశైల = ధైర్యముచేత మేరుపర్వతమైనవాఁడా, నిత్యవినయప్రతిభావిభవాఢ్య = స్థిరమైన వినయముతోడి ప్రతిభకలిమిగలవాఁడా, (ప్రతిభ = సమయోచితస్ఫురణగలబుద్ధి) భూమిభృత్కూటగుహావహిత్థనృపకుంజర = కొండకొమ్ములయందును గుహలయందును దాఁగినరాజశ్రేష్ఠులుగలవాఁడా. 411 శత్రురాజన్యరమారాజీవకుముదబాంధవ = పగవారైన రాజులయొక్క సంపదలనెడు కమలములకు చంద్రుఁడైనవాఁడా, రాజీవహితప్రతాప = సూర్యునిప్రతాపమువంటి ప్రతాపముగలవాఁడా.

శాంతియనువృత్తము. బాహులేయసంగరో
త్సాహ సాహసాభినేయసాహసాంక సర్వప
న్నాహవాహినీసమేత నవ్యకీర్తిచంద్రికా
రోహిణీహృదీశ దానరోహణావనీధరా. 412

గద్య. ఇది శ్రీమదమరనామాత్యపుత్ర హారితగోత్రపవిత్ర సుకవిజనవిధేయ వెన్నెలగంటి సూరయనామధేయప్రణీతంబైన ఆదిమహాపురాణంబగు బ్రహ్మాండంబునందలి పరాశరసంహిత యైన శ్రీవిష్ణుపురాణంబునందుఁ జంద్రుండు బృహస్పతిపత్ని నపహరించుటయు పురూరవుకథయును రుచికుండు సత్యవతి వరించుటయు విశ్వామిత్రజమదగ్నులజన్మంబును రజిపుత్రు లింద్రునిరాజ్యం బపహరించుటయు యదువంశకీర్తనంబును జ్యామఘుచరితంబును శమంతకరత్నోపాఖ్యానంబును వసుదేవాది యాదవుల జన్మంబును పౌరవవంశకీర్తనంబును పాండవవంశానుక్రమంబును కలియుగధర్మంబునన్నది షష్ఠాశ్వాసము.

---

412 బాహులేయసంగరోత్సాహ = కుమారస్వామిదయిన-యుద్ధోత్సాహమువంటి యుద్ధోత్సాహము గలవాఁడా, సాహసాభినేయసాహసాంక = సాహసముచేత అభినయింపఁదగినవిక్రమార్కుఁడుగలవాఁడా - సాహసాంకుఁ డనుబిరుదువహించి విక్రమార్కునికంటె సాహసముగలవాఁడా యనుట, నవ్యకీర్తిచంద్రికారోహిణీహృదీశ = అపూర్వమైనకీర్తియనెడు వెన్నెలచేత చంద్రుఁడైనవాఁడా, దానరోహణావనీధరా = దానమునందు రత్నపర్వతమైనవాఁడా.

శ్రీరస్తు.

శ్రీవిష్ణుపురాణము

సప్తమాశ్వాసము.

శ్రీరావూరిపురాధిప
వారాశిగభీర వంశవర్ధన బసవ
త్మారమణపుత్ర సంప
త్ప్రారంభకళాదిలీప రాఘవభూపా. 1

వ. సకలపురాణవిద్యాధురంధరుం డైన పరాశరుండా మైత్రేయున కిట్లనియె నట్లు రాజ
వంశంబులపరిపాటి నేర్పరించి చెప్పితి నింక నెయ్యది విన నిష్టంబనిన నతం డిట్లనియె.

క. యాదవవంశంబున దా, మోదరుఁ డగుకృష్ణుఁ డతిసముజ్జ్వలమహిమన్
బ్రాదుర్భవించిబాల్యం, బాదిగ నేమేమిసేసె నది వినవలయున్. 2

వ. అని శ్రీకృష్ణకథాశ్రవణకుతూహలుండయి యడిగిన మైత్రేయునకుఁ బరాశరుం
డిట్లనియె. 4

క. దేవసమానుండగువసు, దేవుఁడు దేవకునికూఁతు దేవకి నవనీ
దేవినిభఁ బెండ్లియాడి మ, హావిభవము దొంగలింప నాలుందానున్. 5

శ్రీకృష్ణావతారకథాప్రస్తావము.

ఆ. అరదమెక్కి సూతుఁడై కంసుఁ డేతేరఁ, దగినవారుఁ దానుఁ దనపురమున
కరుగుదేర నడుమ నందఱు వెఱఁగంద, గగనవాణి పలికెఁ గంసుతోడ. 6

క. ఇమ్మగువయెనిమిదవగ,ర్భమ్మున నుదయించునట్టిబాలుఁడు నీప్రా
ణమ్ములు రాజ్యము గొనియెడు, సుమ్మీ యనిపలికె మనసు చుఱ్ఱుమనంగన్. 7

ఉ. అవ్వచనంబు చిత్తమున నారటపాటొదవింప నెంతయున్
నివ్వెఱఁగంది యొం డుపమ నేరక యారకయుండి యింతలో

---

1 వారాశిగభీర = సముద్రమునుబోలిన గాంభీర్యగుణముగలవాఁడా, సంపత్ప్రారంభకళాదిలీప = సంపదను వృద్ధిచేయునట్టి ప్రయత్నముచేత దిలీపుఁడా. 2 పరిపాటిన్ = క్రమముగా. 3 ప్రాదుర్భవించి = పుట్టి. 5 అవనీదేవినిభన్ = భూదేవివంటిదానిని, దొంగలింపన్ = అతిశయింప. 6 పురమునకున్ = ఇంటికి, వెఱఁగందన్ = ఆశ్చర్యమునొందఁగా. 8 ఆరటపాటు = సంకటము, నివ్వెఱఁగంది = నిశ్చేష్టతనుపొంది, ఒండుపమ = ఒకయుపాయమును, ఉవ్విళన్ =

సువ్వినఁ జేవ గైకొని సహోదరిపాడి దొఱంగి చెల్లెలిన్
మవ్వపుముద్దరాలి నభిమానవతిన్ వధియించు తెంపుతోన్. 8

ఉ. అందఱుఁ జూచి యింతదుడుకా యని దూఱఁగఁ గ్రొమ్మెఱుంగు లం
దంద చెలంగుభీకరకరాసి వెసన్ జళిపించి దేవకిన్
ముందలపట్టి వంచి తెగమొత్తఁ గడంగినఁ గంసుఁ గేలితో
డం దగులంగఁ బట్టుకొని డాసికడున్ వసుదేవుఁ డిట్లనున్. 9

క. ఓహో యీనేఁత మహాద్రోహము నీవంటిమేటిదొర చుట్టఱికం
బూహింపక చెలియలిపై, స్నేహము చెడి యిట్లు నఱకఁ జేయెత్తునొకో. 10

ఉ. ఈయవివేకపుంబనుల కెట్లు దొడంగితి వొప్ప దింతయ
న్యాయము గాలిపోయెడు దురాగతముల్ విని పాపబుద్ధి న
య్యో యిటువంటిముద్దులసహోదరిముందలపట్టి యీడ్చి గో
గో యని కూయఁగాఁ గుతికకోసిన లోకమువారు తిట్టరే. 11

ఆ. నిన్న పెండ్లిచేసి నేడిదె చెలియలి, నత్తవారియింటి కనుపుచుండి
తప్పులేనితప్పు తలగోసి చంపిన, నెంతరట్టుపుట్టు నెఱిఁగికొనుము. 12

ఆ. ఇప్పు డాకసమునఁ జెప్పినయశరీరి, పలుకువలన నీకు భయము మిగులఁ
గలిగెనేని దీనికన్నబిడ్డలనెల్లఁ, బుట్టినపుడె నీకుఁ బట్టియిత్తు. 13

తే. పురిటిలోనన వారిఁ జంపుదువు గాని, దీనిప్రాణంబులకు నేఁడు తెగకు పంచ
భూతములసాక్షిగా నేను బొంక నిట్టు, లైన నపకీర్తి కొంత నీకణఁగిపోవు. 14

క. అనిపలికిన నాతఁడు తన, మనసు దిరిగి మగుడఁ దెచ్చి మఱఁదిఁ జెలియలిన్
దనవీటఁ దుష్టిఁ గావలి, నునిచి పరామరిక సేయుచుండె మునీంద్రా. 15

భూదేవి ప్రజాభారపీడితయై తనమనఃక్లేశమును బ్రహ్మకుఁ దెలుపుట.

క. అంత నొకనాఁడు ధరణీ, కాంత ప్రజాభారపీడఁ గ్రాఁగి బడలి య
త్యంతవిషాదపరీత, స్వాంత యగుచు వదనపంకజము కడు వాడన్. 16

క. ఆదిత్యయక్షగంధ, ర్వాదులు తను దేరఁ గూడి యటఁ జని కాంచెన్
బ్రాదుర్భూతవివేక, చ్ఛేదీకృతహృదయకలుషజిహ్మున్ బ్రహ్మన్. 17

తటాలున, చేవ = బలమును - ధైర్యమనుట, సహోదరిపాడి = తోడఁబుట్టువను న్యాయమును, తొఱంగి = విడిచి, మవ్వపు = మనోజ్ఞురాలైన. 9 అందంద చెలంగు = మిక్కిలి వ్యాపించునట్టి, భీకరకరాసి = భయంకరమైన చేకత్తిని, జళిపించి = ఆడించి, డాసికడున్ - కడున్ డాసి యని యన్వయము. 10 ఈనేఁత = ఈపని. 11 తొడంగితివి = ఆరంభించితివి, దురాగతములు = రాఁగలచెఱుపును దెలుపునట్టి యాకాశవాణిమాటలను. 12 తప్పులేనితప్పు - లేనితప్పును కలుగఁజేసికొని యనుట, రట్టు = అల్లరి. 14 తెగకు = సాహసింపకుము. 15 తనవీటన్ = తనపట్టణమునందు, తుష్టిన్ = సంతుష్టితో. 16 క్రాఁగి = సంతాపమునొంది, అత్యంతవిషాదపరీతస్వాంత = మేరలేనిదుఃఖముచేత ఆక్రమింపఁబడిన మనసుగలది. 17 ప్రాదుర్భూత...జిహ్మున్ = పుట్టినవివేకముచేత ఛేదింపఁబడిన

వ. ఇట్లు కనుంగొని వినయావనతవదనయై తనకున్న ప్రజాభారపరిపీడవలనఁ గలిగినబడలిక యెఱింగించి నాకునయిన యమ్మహాభారం బపనయింపఁబడిన నిర్వహింపనోపనని కంసశిశుపాల జరాసంధ దుర్యోధన బాణాసురనరక ధేనుకారిష్ట ప్రలంబశంబరకేశిప్రముఖు లనువారి వారిబంధుమిత్రపుత్త్రభ్రాతృసుహృత్ప్రధానవర్గంబులను వేలువేలం జేర్కొని వీరివలనిభారంబు మానుటకు నుపాయంబు సేయుమనిన. 18

ఉ. నీరజసంభవుండు ధరణీసతిఁ గన్గొని నీకు నైనయీ
భూరిభరంబు మాన్ప ననుబోఁటి కశక్యము భక్తలోకర
క్షారతుఁడుఁ జగంబులకుఁ గారణభూతుఁడునై వెలుంగు ల
క్ష్మీరమణుండు నేర్పు నెఱిఁగింపుద మిప్డిదె మమ్మహాత్ముతోన్. 19

వ. అని యాప్రొద్దె కదలి. 20

మ. దివిజశ్రేష్ఠుఁడు తాపసోత్తములతో దిక్పాలకశ్రేణితో
నవనిం దోడ్కొనివచ్చి కాంచె జగదేకానందచిద్రూపముం
వివిధామ్నాయకళాకలాపము సుపర్వీగీతసల్లాపముం
ధవళద్వీపముఁ బుణ్యరూపము నవిద్యావేద్యసంతాపమున్. 21

వ. అమ్మహాద్వీపమధ్యంబ నేకశతసహస్రసూర్యకిరణంబులను సోల్లుంఠనంబుగావించు నకుంఠతేజంబుగల వైకుంఠపురోపకంఠంబునఁ గంఠోపరికంఠీరవుండును సకలదేవతాకంఠీరవుండును నై యిచ్ఛావిహారంబులు సలుపుచున్న పన్నగాశన వాహనుం బొడగాంచి సాష్టాంగదండప్రణామంబులు చేసి యిట్లని స్తుతియించె

సీ. చంద్రశేఖరవంద్య చంద్రార్కలోచన చంద్రశైలాధార చంద్రవక్త్ర

మనసులోనిపాప కౌటిల్యములుగలవాఁడు - దుఃఖోపశమనసమర్థుఁడనుట. 18 పరిపీడ = అంతట వ్యాపించినపీడ, అపనయింపఁబడినన్ = పోఁగొట్టఁబడిన, నిర్వహింపన్ = చెడక మనుటకు. 19 భూరిభరంబున్ = మిక్కుటమైన బరువును, ననుబోఁటికిన్ = నావంటివానికి, అశక్యము = శక్యము కాదు, భక్తలోకరక్షారతుఁడు = భక్తులసమూహమును రక్షించుటయందాసక్తుఁడు. 20 ఆప్రొద్దె = అప్పుడే. 21 జగదేకానందచిద్రూపమున్ = లోకమునందు ముఖ్యమైన జ్ఞానానందస్వరూపము గలదానిని, వివిధామ్నాయ కళాకలాపమున్ = నానావిధములైన వేదవిద్యలయొక్క సముదాయము గలదానిని, సుపర్వీగీతసల్లాపమున్ = దేవతాస్త్రీలయొక్క పాటలనెడు ముచ్చటలుగలదానిని, ధవళద్వీపమున్ = శ్వేతదీపమును, పుణ్యరూపమున్ = పుణ్యమే ఆకృతిగాఁగలదానిని, అవిద్యావేద్యసంతాపమున్ = అజ్ఞానముచేత తెలియఁదగిన సంతాపముగలదానిని - అజ్ఞానమును పోఁగొట్టుదాని యనుట. 22 సోల్లుంఠనంబు = మర్మభేదకమైన పరిహాసము, అకుంఠ = మొక్కపోని - తక్కువకాని ఉపకంఠంబునన్ = సమీపమునందు, కంఠోపరికంఠీరవుండు = మెడమీఁదసింహాకృతిగలవాఁడు-నరసింహుఁడు, పన్నగాశనవాహనున్ = గరుడవాహనుని. 23 చంద్రశైలాధార = మేరుపర్వతమునకు ఆధారమైనవాఁడా-కూర్మవరాహరూపములతో మేరువుతోడ సర్వభూమిని శ్రీవిష్ణుదేవుఁడు

కమలసన్నిభనేత్ర కమలామనోహర కమలనివాస యోకమలనాథ
ధరణీధరాధార ధరణీభరనివార ధరణీధ్రమంథాన ధరణినాథ
దశదిశాపరిపూర్ణ దశకంఠ విదళన దశరూపధారణ దశపగమన
తే. పంచభూతరూపపంచేంద్రియాకార, పంచబాణజనక పంచపంచ
తత్త్వబోధవితతసత్త్వాదిగుణకర్మ, మమ్ముఁ గరుణతోడ మనుపు మనుచు. 23
క. వినుతించి నలువ దనపై, ననుపమకారుణ్యనవసుధామృతధారల్
వనజాక్షుఁడు దొరగించుట, మనమునఁ దలపోసి పలికె మఱియుఁ హరికిన్. 24
శా. దేవా యీవసుధావధూటి సమదాంధీభూతభూతంబులన్
మోవంజాలక జాలిఁ బొందుచు బలంబుల్ జేవయుఁ బోయి దుః
ఖావస్థందురపిల్లుచున్నయది దైన్యం బొంది యేతద్వ్యథల్
పోవం జేయఁగ నీవ నేర్తువు కృపాపూతాత్మ విశ్వాత్మకా. 25
క. అని విన్నపంబు చేసిన, వనజభవుని నాదరించి వసుధాసతిఁ గ
న్గొని నీ కిప్పుడు చెందిన, ఘనభారము మాన్పి జగము గాచెదఁ గరుణన్.
చ. అని తన మేనియందు ధవళాసితరోమయుగంబుఁ బుచ్చి య
య్యనిమిషకోటిఁ గన్గొని మదంశము లై యివి రెండు భూమిపై
జననము నొంది దుష్టజనసంహరణంబును సాధురక్షణం
బును నొనరించు భూభరము బోయెడు నెంతయు నిశ్చయంబుగన్. 27
మ. పురుహూతప్రముఖాఖిలామరచయంబుల్ తత్తదంశంబులన్
ధరణిన్ సూర్యసుధాకరాన్వయములన్ ధాత్రీశులై పుట్టిన
స్ఫురదుభక్తిన్ భజియించుచున్ రణమునందుగ్రాహితానీకముల్
బోరిమార్పంగలవారు నామహిమచేఁ బొల్పారు శౌర్యంబులన్. 28
క. జగతి వసుదేవుప్రియసతి, యగు దేవకియందు నెనిమిదవగర్భమునన్
జగతీభరనాశార్థం, బుగఁ బుట్టెదఁ గృష్ణనామమున మర్త్యుఁడనై. 29
వ. పుట్టి కంసాదిరాక్షసులం జంపి జగంబులకు సుఖంబు సేయువాఁడ ననిపలికి
యద్దేవుం డంతర్ధానంబునం బొందె నప్పుడు. 30

ధరించుట ప్రసిద్ధము, చంద్రవస్త్ర = బంగారుపచ్చడము గలవాఁడా, కమలనివాస = జలమునందు నివసించువాఁడా - వటపత్రశాయియనుట, ధరణీధరాధార = రాజులకెల్లనాధారభూతుఁడైనవాఁడా, ధరణీభరనివార = భూభారమును నివారించువాఁడా, ధరణీధ్రమంథాన = కొండకవ్వముగాఁ గలవాఁడా, దశఖగమన = గరుడవాహనుఁడా, పంచపంచతత్త్వబోధవితత = ఇరువదియైదు తత్త్వముల బోధను విస్తరించువాఁడా, మనుపుము = రక్షింపుము. 24 నలువ = చతుర్ముఖుఁడు - బ్రహ్మ. 25 సమదాంధీభూతంబులన్ = మదముతోఁగూడుకొనిన పగుటచేతకన్నులుగాననివిగా చేయఁబడిన ప్రాణులను, జాలిన్ = దుఃఖమును, జేవ = సత్త్త, దురపిల్లుచున్నయది = విలపించుచున్నది, ఏతద్వ్యథలు = ఈభూదేవియొక్క సంకటములను, కృపాపూతాత్మ = దయచేత పరిశుద్ధమయిన మనసుగలవాఁడా, విశ్వాత్మకా = ప్రపంచస్వరూపుఁడా. 28 పురుహూతప్రముఖ = ఇంద్రుఁడు మొదలుగాఁగలఁ

మత్తకోకిల. వాసుదేవునియాజ్ఞ పెంపున వారిజాసనుపంపునన్
వాసవాదిసుపర్వు లందఱు వచ్చి మేరువు చేరువన్
డాసి యొక్కెడఁ గార్యచింత యొనర్చుచుండిరి సంతతో
ల్లాసభాసురులై ధరిత్రి చెలంగుచుండె మనంబునన్. 31

వ. అంత. 32

క. ఆవైకుంఠములోపలి, దేవరహస్యంబు లెల్లఁ దెలిసి రయమునన్
దేవముని యైననారదుఁ, డావార్తలు చెప్పిపోయె నాకంసునకున్. 33

తే. నాటనుండియుఁ గంసుండు నాటుకొన్న, దిగులు పెంపున వసుదేవదేవకులను
మిగులఁ బదిలంబు గావించి మెదలనీక, యొక్కకారాగృహంబున నునిచియుండె.

తే. గరిమ నాహిరణ్యకశిపునితనయు లా, రుర్వ మహోగ్రదానవులును విష్ణు
మాయవలన వచ్చి మహియందు దేవకీ, వనిత కుదయమైరి వరుసతోడ. 35

క. మును కంసునితో నాడిన, తనసత్యము దప్పనీక తనయులఁ దోడ్తోఁ
గొని చని వసుదేవుం డా, తని కిచ్చిన వాఁడు వారిఁ దడయక చంపెన్. 36

ఉ. ఏడవగర్భ మాజలరుహేక్షణ దాల్చిన లోకమంతయున్
వేడుక నొందె భూసతికి వింత విలాసము తొంగలించె నీ
రేడుజగంబులుం బొగడ నీశ్వరుఁ డప్పుడు దేవబృందముల్
చూడఁగ యోగనిద్ర దెసఁ జూచి ముదం బొదవంగ నిట్లనున్. 37

సీ. భూభార ముడుపంగ భూమిఁ బాతాళాధిపతి యైన శేషాహిపతి మదీయ
తామసోద్వృత్తుఁడై ధరణీతలంబున జన్మింప దేవకీజఠరమునను
బెరుగుచు నున్న యాపిన్నపాపని నీవు గొనిపోయి నందగోకులమునందు
వర్తించుచున్న యావసుదేవపత్నులలోన రోహిణి యనులోలనేత్ర

తే. యుదరమున నొరు లెఱుఁగక యుండ బెట్టు, కంసుభయమున దేవకీకమలముఖికిఁ
గడుపు దిగఁబడిపోయె నక్కట యటంచుఁ వెల్లివిరిగాఁగ నాడుదు రెల్లవారు.

తే. గర్భసంకర్షణం బైన కారణమున, నాకుమారుండు సంకర్షణాఖ్యమహిమ
గలిగి ధవళాద్రినిభమైనగాత్రమునను, భూమిలోపల భద్రుఁడై పుట్టఁగలఁడు.

వ. ఏను బ్రావృట్కాలంబున శ్రావణమాసంబున శుక్లపక్షాష్టమియందు మహా

భజియించుచున్ = కొలుచుచు, ఉగ్రాహితానీకము = భయంకరులైన శత్రువులసమూహము, పారిమార్పం గలవారు = చంపఁగలరు. 31 పంపునన్ = ఆజ్ఞచేత, డాసి = చేరి. 33 వార్తలు = వృత్తాంతములు, 34 నాటుకొన్నదిగులుపెంపునన్ = స్థాయిపడిన భయాతిశయముచేత. 37 తొంగలించెన్ = అతిశయించెను. 38 తామసోద్వృత్తుఁడు = తమోగుణముయొక్క విజృంభణముగలవాఁడు, జఠరమునన్ = కడుపునందు, వెల్లివిరి = ప్రసిద్ధము. 39 గర్భసంకర్షణంబు = గర్భముయొక్క లెస్సగా ఆకర్షించుట, ధవళాద్రినిభము = తెల్లనికొండను పోలినది, గాత్రమునన్ = దేహముతో. 40 ప్రావృట్కాలంబునన్ = వానకాలమునందు, మహానిశీథసమయంబునన్ = మంచియర్ధరాత్ర

నిశీథసమయంబున దేవకీదేవియందు జనియించెదఁ దత్కాలంబున నీవును యశో
దాదేవి గర్భంబున నుదయింపుము. మదీయశక్తిప్రేరితుండయి వసుదేవుండు
బాలవేషంబున నున్న నన్నుం గొనిపోయి నందుభార్యాశయనంబున నునిచి
నిన్నుం గొనివచ్చినఁ గంసుండు తొల్లింటియట్ల వధ్యశిలాతలంబున వైచిన. 40

తే. ఆది మాయామహాశక్తి వగుచు నరిగి, దుర్గవై యష్టభుజములతోడ నిలిచి
యెగసిపోయెద వింద్రాదు లెల్ల నిన్ను, జయజయధ్వానములతోడ సన్నుతింప.

క. క్రమమున శుంభనిశుంభా, దిమహారాక్షసులనెల్లఁ దెగటార్చి త్రిలో
కములకు నభయం బిచ్చుచుఁ, బ్రమదంబుననుండు నీకు భద్రము లొదవున్.

వ. మఱియు నీవు నానాస్థానంబులందును భూతి సన్నతి క్షాంతి వృద్ధి ధృతి లజ్జా
పుష్టి రుషా నీతి ప్రశ్రయ ఆర్య దుర్గ దేవగర్భ అంబిక భద్రకాళి భద్రక్షమ
క్షేమంకరి అనునామంబులం బరఁగి ప్రాతరపరాహ్ణకాలంబులందు భక్తిపరిపూర్ణ
హృదయులై సురామాంసోపహారంబులం బూజించువారికి నభీష్టఫలంబు లిచ్చు
చుండు మని పనిచిన. 43

క. శ్రీవల్లభుండు పనిచిన, కైవడి నాయోగనిద్ర గ్రక్కునఁ జని యా
దేవకిగర్భములోని మ, హావీరుని శేషమూర్తి యగునాశిశువున్. 44

క. కొనిపోయి కడురహస్యం, బున రోహిణిగర్భదేశమున నునిచెను గం
సునిభీతిఁ గడుపుదిగఁబడె, నని దేవకిఁ జూచి వగచి రందఱుఁ గరుణన్. 45

శ్రీకృష్ణావతారఘట్టము.

క. దేవసమానుం డగువసు, దేవునిపుణ్యమున విష్ణుదేవునిమహిమన్
దేవకి యష్టమగర్భము, పావనముగఁ దాల్చె జగతి ప్రస్తుతిసేయన్. 46

సీ. కోరి దేవతలకోర్కులు వృద్ధిఁ బొందినగతి నాఁడు నాటికిఁ గొనుబలిసె
గంసాదివీరులగర్వంబు పొలియించు పోలుపునఁ జనుమొనల్ నలుపులయ్యె
వసుదేవు సత్కీర్తి వన్నియ కెక్కినవిధమునఁ జెక్కులు వెలుకఁబాఱె
దనుజశుద్ధాంతకాంతలు చిన్నవోఁ గొడువడుపున వదనంబు వాడువాఱె

తే. గోపకాంతలయాసలు కొనలుసాగు, చందమునఁ గోర్కు లెంతయు సందడించెఁ
గడుపులోపల సర్వలోకములు నిడిన, బాలకునితల్లి యైనయప్పద్మముఖికి. 47

కాలమున, వధ్యశిలాతలంబునన్ = చంపుడుబండమీఁద. 42 తెగటార్చి = చంపి, ప్రమదంబునన్ = సంతోషముతో, భద్రములు = శుభములు, ఒదవున్ = కలుగును. 43 ప్రాతరపరాహ్ణకాలంబులందున్ = ప్రొద్దుటివేళలను మాపటివేళలను, సురా = కల్లు, ఉపహారంబులన్ = కానుకలచేత. 47 నాడునాటికిన్ = దినక్రమమున, కొను = నడుము, పొలియించుపోలుపునన్ = నశింపఁజేయు విధమున, వన్నియకెక్కినవిధమునన్ = ప్రసిద్ధిఁబొందినట్లు, చెక్కులు = చెక్కిళ్లు, వెలుకఁబాఱెన్ = తెల్లఁదనము పొందెను, దనుజశుద్ధాంతకాంతలు = రాక్షసులయొక్క అంతఃపురస్త్రీలు, వాడువాఱెన్ = వాడెను, కొనలుసాగు = నెఱవేఱు, సందడించెన్ = అతిశయించెను, ఇడిన = ఉంచు
—.

వ. ఇట్లు సకలలోకోపకారభూతుం డయినభూతేశ్వరుండు దేవకీగర్భంబున నర్భ
కుండై జన్మించుసమయంబున. 48

ఆ. నందగోపపత్నియందు వైష్ణవశక్తి, యైనయోగనిద్ర యవతరించె
నంబుజాక్షుఁ డుదయ మైనలగ్నంబున, గ్రహవితతులు వక్రగతులు విడిచె. 49

ఆ. సకలభువనపంకజము లుల్లసిలఁజేయ, విష్ణుసూర్యుఁ డుద్భవించఁజేయు
పూర్వసంధ్యకరణిఁ బొలిచి తేజోరాశి, యై వెలింగె దేవకీవధూటి 50

వ ఇట్లు జాజ్వల్యమాన యైనయమ్మానవతిం జూచి దుర్నిరీక్ష్యులై సహస్రాక్ష
ప్రముఖదేవగణంబులు గగనంబుననుండి యిట్లనిరి. 51

చ. కడుపున సర్వలోకములు గైకొని చాఁచినయాదిమూర్తి నీ
కడుపున నుద్భవించు నటు గాన జగంబులకెల్లఁ దల్లివై
పొడమితి విష్ణుఁ డీపరమపూరుషుఁ డచ్యుతుఁ డుద్భవించఁగా
జడిసి ప్రసూతివేదనలసంకటపాటు వహింపకుండుమీ. 52

వ. అని యనేకప్రకారంబులం గొనియాడుచున్నసమయంబున. 53

ఉ. నల్లనిమేను పూర్ణశశి నవ్వెడుమోము నురంబు మచ్చయుం
దెల్లనికన్నులుం గరుణ దేటెడుచూపులు పచ్చపట్టురం
జిల్లుకటిప్రదేశమును జేతులు నాలుగు నై విభూతితో
నెల్లజగంబులం బలిమి నేలెడువాఁ డుదయించె బాలుఁడై. 54

వ. ఇట్లు సకలభువనరక్షణదక్షుం డైన పుండరీకాక్షుండు శంఖచక్రగదాభయచారు
హస్తుండును వినమితాఖిలదేవగణమస్తుండును నై జన్మించె నప్పుడు నానాలో
కంబులకు నాహ్లాదంబయ్యె సాధుజనులకుఁ బరమసంతోషంబుగలిగెఁ జండమా
రుతంబులు ప్రశాంతంబులయ్యె యమునానదీప్రముఖమహావాహినులు ప్రసాద
వాహినులయ్యె సముద్రంబులు నిజశబ్దవాద్యంబులు మొరసె గంధర్వులు సం
గీతంబులు చేసిరి యప్సరోగణంబులు నృత్యంబులు సలిపిరి భూనభోంతరవర్తు
లయినదేవతలు పుష్పవర్షంబులు గురియుచు దివ్యదుందుభులు మొరయించిరి

కొనిన. 48 భూతేశ్వరుఁడు = పంచమహాభూతములకు ఒడయఁడైనవాఁడు, అర్భకుండు=శిశువు, 50 భువనపంకజములు = లోకములనెడు కమలములను, ఉల్లసిలఁజేయన్ = వికసింపఁజేయుటకు. పూర్వసంధ్య = ప్రాక్సంధ్య, పొలిచి=తోఁచి. 51 జాజ్వల్యమాన = జ్వలించుచున్నది, సహస్రాక్షప్రముఖ = ఇంద్రుఁడు మొదలుగాఁగల. 52 పొడమితివి=పుట్టితివి, జడిసి=వెఱచి. 54 నవ్వెడు= అపహసించునట్టి, తేటెడు=తేటయయ్యెడు, విభూతితోన్ = సంపదతో. 55 వినమితాఖిలదేవగణమస్తుండు = మిక్కిలి వంపఁబడినయెల్ల దేవతాసమూహములతలలుగలవాఁడు - ఎల్లదేవతలచేత మ్రొక్కించుకొనువాఁడు, చండమారుతంబులు = భయంకరములైన తీక్ష్ణవాయువులు, ప్రశాంతంబు లయ్యెన్ = అణఁగెను, మహావాహినులు = పెద్దయేఱ్లు, ప్రసాదవాహినులు = తేటనీటిప్రవాహము గలవి, భూనభోంతరవర్తులు = భూమియందునాకాశమందును మెలఁగువారు, [illegible]

యజ్ఞంబులు ప్రదక్షిణార్చులై వెలింగె మేఘంబులు మందగర్జితంబులై వర్షించె
నప్పుడు. 55

తే. దేవకీవసుదేవులు దివ్యమూర్తి, యైనయావాసుదేవునియమితమహిమ
చూచి తమలోన నెంతయుఁ జొక్కి మ్రొక్కి, పలికి రత్యంతసంతోషభరితు లగుచు.

ఉ. దేవ జగజ్జనస్తుతివిధేయ చరాచరభూతనాథ ల
క్ష్మీవసుధాకళత్ర సరసీరుహసన్నిభచారునేత్ర నా
నావిబుధావనస్ఫుటఘృణారసపూరితవాసుదేవ మా
కీవు జనించినాఁడవఁట యెంతకృతార్థులమో కదా హరీ 57

ఆ. దివ్యమూర్తి నధికతేజంబుతో నిట్టు, లున్నఁ గంసుఁ డెఱిఁగి మున్నవచ్చి
మమ్ము నిలువనీక మాప్రాణములమీఁద, వచ్చునంతపనులు వాఁడు సేయు. 58

ఉ. కావున నిట్టిరూపము జగన్నుత మాని నరార్భకుండవై
నీవు నటింపుమన్న జలజేక్షణుఁ డవ్వసుదేవదేవకీ
దేవుల నెంతయుం గరుణ దేఱెడు చూపులఁ జూచి మీకు నే
లా వెఱవంగఁ గంసునిబలంబుఁ జలంబును మీఱఁ జంపెదన్. 59

వ. అని యభయం బిచ్చి మనుష్యబాలవేషంబు గైకొని యూరకుండె నంత. 60

క. శ్రీధరునియోగమాయా, బోధవలన దేవకీవిభుండు ప్రయత్నం
బాధిక్యంబుగఁ గంసభ, యాధీనం బైనచిత్త మల్లలనాడన్. 61

క. బాలుఁ గపటక్రీడా, లోలుఁ నానానిశాటలోకసమీర
వ్యాళుఁ భక్తజనావన, శీలుఁ గొని చనియెఁ గంసచిత్తనిమీలున్. 62

వ. ఇట్లొక్కరుండును నయ్యర్ధరాత్రంబునఁ గారాగృహంబు వెడలి వచ్చునప్పుడు.

క. ఆనగరంబునఁ గలిగిన, నానాజంతువులు కమలనాభునిమాయా
ధీనత నిద్రామోహితు, లై నిశ్చలవృత్తి నుండి రాసమయమునన్. 64

సీ. ఏవుతోఁ జెఱసాలయింట నల్దిక్కులఁ గావున్నవారలఁ గన్ను మొఱఁగి
పారికాఁపులతోడఁ బరగడంబులు వచ్చియున్నవారల నెల్ల నోసరించి

చుచు, ప్రదక్షిణార్చులు = ప్రదక్షిణముగా వెలుఁగునట్టి మంటలుగలవి, మందగర్జితంబులు = మెల్లని యురుములుగలవి. 56 చొక్కి = పరవశులై. 57 చరాచరభూతనాథ = చరములును అచరములునైన ప్రాణులకు ప్రభువైనవాఁడా. 58 ప్రాణములమీఁద వచ్చునంతపనులు ప్రాణాంతములైనపనులు. 59 నరార్భకుండవు = మనుష్యశిశువవు, నటింపుము = ప్రవర్తింపుము. 64 అల్లలనాడఁ = తత్తఱింపఁగా. 62 లోలుఁ = ఆసక్తుని, నిశాటలోకసమీరవ్యాళుఁ = రాక్షససమూహమనెడు వాయువునకు సర్పమైనవానిని - సర్పములు వాయువును హరించునట్లు రాక్షసులను హరించువాఁడనుట, అవన = రక్షణమునందు, నిమీలుఁ = మూయువానిని - జడత్వము నొందించువాని ననుట. 63 ఒక్కరుండును = ఒక్కఁడే. 65 ఏవుతోఁ - హెచ్చరికతో ననుట, కాఁపు = కావలి, కన్నుమొఱఁగి = వీమఱించి, పాలికాఁపులతోడఁ = పరిచారకులతో, పరగడంబులు =

కరదీపికలతోడఁ బురిరాజవీథులవర్తించు తలవరివారిఁ ద్రోచి
కోటవాకిట నున్నకొలువుమోసలలోని ద్వారపాలుర నిద్రఁగూలఁజేసి
తే. బీగములువుచ్చి గడియలు పెకలఁజేసి
బోరుతలుపులు దెఱచి గొబ్బునఁ బురంబు
వెడలె నానకదుందుభి విష్ణుమాయ
యఖిలమును గప్పి తనకుఁ దోడై నటింప. 65

వ. అంత. 66

క. సంపాదితశంపావళిఁ, బెంపారిన మేఘచయము పృథివియు నభముఁ
గంపింపఁగ బెట్టుఱుముచు, నంపాచారంపువాన లప్పుడు గురిసెన్. 67

ఆ. వనజనయనుమీఁదఁ జినుకులుపడకుండ, గాలిసోఁకకుండ ఘనసహస్ర
భోగమయకుటీరములు మాటుగాఁబట్టె, నయ్యనంతదేవుఁ డాకసమున. 68

ఆ. విష్ణుమహిమవలన వేగంబె మోఁకాలి, బంటినీళ్లఁ దఱిసి భానుపుత్త్రి
యైనయమున దాఁటి యవ్వలిదరి కేగె, దేవనిభుఁడు దేవకీవరుండు. 69

క. హరిసేవకులకు భవసా, గరకోట్లరకాలిబంటిగావఁట హాహా!
హరితంత్రికి యమునానది, యరయఁగ మోఁకాలిబంటి యగుటది యరుదే. 70

వ. అని దేవతలు గొనియాడుచుండ రప్పుడు. 71

క. వానలలో మొగమడిచిన, గానంగా రాని యంధకారములోనన్
దానొక్కరుండుఁ బోవుచు, నానదితీరమున నోలలాడెడుచోటన్. 72

ఆ. నందుఁ డాదిగాఁగఁ గొందఱుఁ గొల్లలు, పగిదిధనము దీర్పఁ బోలుఁ జమురు
నులుప గొంచుఁ గంసుఁ డున్నచోటికిఁ బోవు, వారిఁ గాంచె ననతిదూరమునను.

వ. కని తన్నెఱంగించుకొనక చని గోకులంబు ప్రవేశించి నందగోపమందిరంబుఁ
జొచ్చె నప్పుడు సద్యః ప్రసవవేదనాఖేదమానసయు యోగనిద్రామోహిత
యునై. 74

క. తన కాఁడుబిడ్డపుట్టుట, యును నెఱుఁగక నిద్రవోవుచున్న యశోదం
గనుఁగొని శయ్యాతలమునఁ, దనయుని నిడి కూఁతుఁగొని ముదంబున వెడలెన్.

పరస్థలవాసముగా, ఓసరించి = తొలఁగించి, కరదీపికలతోడన్ = చేదివటీలతో, త్రోచి=తఱిమి - ఆవలికిదాఁటిపోనిచ్చియనుట, కొలువుమోసల = చావడిముందరిచోటు, పెకలన్ = పెల్లగిల, బోరు= పెద్ద, గొబ్బునన్ = తటాలున. 67 సంపాదిత = కలిగింపఁబడిన, శంపావళిన్ = మెఱుపుచాలు చేత, పెంపారిన = సర్వత్రవ్యాపించిన, బెట్టు = భయంకరముగా, అంపాచారంపు = నిరంతరధార లుగల. 66 భోగమయ = ఫణారూపములైన, కుటీరములు = ఎత్తుగుడిసెలను. 69 తఱిసి = చేరి. 72 ఓలలాడెడుచోటన్ = స్నానముచేయునట్టి సమయమందు. 73 పగిదిధనము = పన్ను రూకలు, ఉలుప=ఉపాయనము. 74 సద్యః=అప్పుడు, ఖేదమానస = సంకటముతోడి మనసుగలది.

తే. గొల్లపల్లియలో నున్నగొల్లవారు, చొక్కపల్లినకై పడి సొక్కిరైన
మేలుకొనక నిద్రింప నామేటి యప్పుడు, తిరిగి చెఱసాలలోని కేతెంచియుండె.

ఉ. కావలివారు మేలుకొని కంసునిపాలికిఁ బోయి దేవకీ
దేవి ప్రసూతియయ్యె నని తెల్పిన వాఁడును నిప్పుద్రొక్కిన
ట్లై వెసఁ బాఱుతెంచి హృదయంబునఁ గొంకక కల్కిచిల్కపై
బావురు బిల్లిబిట్టుఱుకుభంగి నరిష్టము సొచ్చె నుద్ధతిన్. 77

క. వచ్చినకంసునిఁ బొడఁగని, వెచ్చని నిట్టూర్పు గదుర విహ్వలమతితో
ఱిచ్చవడి బాష్పధారలు, పిచ్చిల నయ్యిందువదన బెగడుచుఁ బలికెన్. 78

తే. అన్న నిన్నువంటి యన్నకుఁ దోఁబుట్టి, యాఁడుబిడ్డపోఁడిమంద లేక
సుతులఁ గన్నకడుపు చుఱ్ఱురఁ గాలఁగా, నలమటింప వలసె నకట నాకు. 79

తే. ముద్దుకొమరుల నార్వుర ముందు దింటి
వింతపాపంబు సేయంగ నేమిగలిగె
యాఁడుఁబసిబిడ్డ యీబిడ్డనైనఁ గాచి
విడువు కాయుల్లమునఁ గొంత యుడుకుదీఱ. 80

వ. అని బహుప్రకారంబుల విలాపించుచు హాహాకారంబుల నక్కుమారిక నక్కున
నిడి పెనంగుచున్న యన్నలినలోచన నదల్చుచు బిట్టుదిట్టుచు శిశువుకడకా
లొడిసి తిగిచి బిరబిరం ద్రిప్పి చట్రాతితోడ వ్రేసిన నక్కుమారికయును. 81

క. ఆకాశంబునఁ గడుభయ, దాకారముతోడ నిలిచి యాయుధనికర
స్వీకారాష్టభుజంబులు, గైకొని కోపించి నవ్వి కంసునిఁ బలికెన్. 82

క. నన్నేల యింతసేసితి, మున్నిటి నీవైరి దివిజముఖ్యులకెల్లన్
బెన్నిధి యెప్పుడు పెరుగుచు, నున్నాఁడు నినున్ వధింప నొకచో శిశువై. 83

వ. అనిపలికి యతండు చూచుచుండ గంధర్వవరులచేత దివ్యంబులైనగంధమా
ల్యంబులం బూజితయై యదృశ్యయయ్యె నప్పుడు. 84

ఉ. గ్రక్కున నేటువాఁకినమృగంబునుబోలె నతండు తద్దయున్

---

76 చొక్కు = మైకముపుకలుగఁజేయు పొడి, మేటి = గొప్పవాఁడు. 77 ప్రసూతియయ్యెన్ = కనియెను, వెసన్ = వడితో, పాఱుతెంచి = పరుగెత్తివచ్చి, కొంకక = శంకింపక, బావురుఁబిల్లి = గండుపిల్లి, బిట్టుఱుకు = తటాలున దుముకునట్టి, అరిష్టము = పురిటింటియందు, ఉద్ధతిన్ = దిట్టతనముతో. 78 విహ్వల = విచారముచేత కలఁతనొందిన, ఱిచ్చవడి = నిశ్చేష్టురాలై, బాష్ప = కన్నీటియొక్క, పిచ్చిలన్ = ఉబికిరాఁగా, బెగడుచున్ = బెదరుచు. 79 అలమటింపవలసెన్ = దుఃఖింపవలసివచ్చెను. 80 తింటివి = చంపితివనుట, ఉడుకు = తాపము. 81 అక్కునన్ = ఱొమ్మునందు, చట్రాతితోడన్ = చట్టురాతిమీఁద. 82 స్వీకార = పట్టిన, కైకొని = వహించి, కంసునిన్ = కంసునితో. 83 మున్నిటి = మునుపు ఆకాశవాణిచెప్పిన, పెన్నిధి = పెద్దనిధివండివాఁడు. 85 ఏటు =

స్రుక్కిమనంబులోనఁ గడుశూరతయున్ బలమున్ బ్రతాపమున్
మొక్కలుపోవఁగాఁ గొలువు మోసలలోనికిఁ బోయి మిత్రులన్
దక్కినవారుఁ గొల్వ వెడదండితనంబున నుండె నుద్ధతిన్. 85

వ. తనకుం బరమాప్తులైనపూతనారిష్టప్రలంబకేశిధేనుకాదులైనరాక్షసులం బిలిపించి సవినయంబుగా నిట్లనియె. 86

చ. వినుఁడు సురేంద్రులార నెఱవీరుఁడనై జగమెల్ల నేలుచున్
ఘనమహిమం జెలంగునను గయ్యములోన సాధించుయత్నముల్
పనివడి చేసినారఁట సుపర్వులు నేను శ్రుతాశ్రుతంబుగా
నొనరఁగ వింటి నాకడిమి కోర్వఁగ నెంతటివారు దేవతల్. 87

తే. మీరెఱుంగరె వజ్రి నామీఁదవచ్చి, వేయుమాఱులు పాఱకను వీఁకఁ బోట్ల
తోడఁ బొడుచుట లిటువంటి తులువవచ్చు, సిగ్గుచెడకింక నేరీతిఁ జెనకునొక్కొ.

తే. బ్రహ్మవిష్ణుమహేశ్వరప్రభృతులైన
దివిజవర్గంబు నాకును దృణకణాయ
మాన మటువంటి పటువిక్రమప్రతాప
శాలి యగునాకు నెదురె యీజగతి నొరులు. 89

క. బంధురయశుఁ డైనజరా, సంధుం డొకరుండు దక్క సమరంబుల గ
ర్వాంధు లగునృపపిశాచపు, టింధనములు నిలువఁగలవె యే నను శిఖికిన్. 90

ఉ. కావున నన్ను మార్కొన జగంబుల నెవ్వఁడు లేఁడు నేఁడు మా
దేవికిఁగన్నబిడ్డ ననుఁ దిట్టుచు నన్నని జంపనెవ్వఁడో
దేవుఁడు బాలుఁడై వసుమతిన్ జనియించినవాఁ డటంచు నా
తో వివరించి పోయె నిదె తొల్లియు నారదుచే నెఱింగితిన్. 91

ఉ. మీరిఁక నేటనుండియును మేదినిలోఁ గలపిన్నబిడ్డలన్
వారక చంపుఁ డంచు బలవంతులఁ దెంపునఁ బంపువెట్టినన్
వారలు పెక్కురూపముల వచ్చి శిశుప్రకరంబు నెల్ల సం
హారము చేయుచున్ రుధిరమానిరి మానిరి పుణ్యకర్మముల్. 92

బాణప్రయోగముదెబ్బ, స్రుక్కి = డస్సి - పౌరుషముపోయినవాఁడై, మొక్కలువోవఁగాన్ = వ్యర్థములై పోఁగా, కొలువుమోసలలోనికిన్ = కొలువుకూటముముందరిచావడిలోనికి, వెడదండితనంబునన్ = అల్పపౌరుషములో. 87 నెఱవీరుఁడను = మహాశూరుఁడను, పనివడి = పూని, సుపర్వులు = దేవతలు, శ్రుతాశ్రుతంబుగాన్ = వినీవినట్టు—జాడగా ననుట, ఒనరఁగన్ = యుక్తముగ, కడిమికిన్ = పరాక్రమమునకు. 88 వజ్రి = ఇంద్రుఁడు, చెనకునొక్కొ = ఎదిరించునో. 89 తృణకణాయమానము = గడ్డిపోఁచవంటివారు. 90 ఇంధనములు = సమిధలు, శిఖికిన్ = అగ్నికి. 91 వివరించి = విశదపఱిచి - చెప్పి యనుట. 92 వారక = సంకోచింపక, పంపువెట్టినన్ =

వ. అంత కంసాసురుండు శుద్ధాంతమందిరంబునకుం బోయి దేవకీవసుదేవుల రావించి
మిథ్యావినయంబున నిట్లనియె. 93

చ. కటకట మిమ్ము వంటిగుణగణ్యుల బుణ్యులఁ జెప్పరానిసం
కటములఁ బెట్టి యెట్టికొఱగాములు చేసితిఁ బెక్కు నాకు నీ
కిటుకున నేమిమేలుగలిగెన్ సుతులందఱుఁ జచ్చి రంచు ము
చ్చటచెడి వంతనొందకుఁడు సర్వము దైవము సేఁతగావునన్. 94

వ. అని యాశ్వాసించి వారల కారాగృహనిరోధంబు మాన్పి యుద్విగ్నచిత్తుండై
యుండె. 95

వసుదేవుఁడు శ్రీకృష్ణునిఁ జూడ గోకులంబునకు వచ్చుట.

క. వసుదేవుఁ డంతఁ దనబా, లసఖుం డగునందుగోకులమునకుఁ జనియిం
పెసలార గోపగోపీ, విసరంబులు సంతసిల్ల వేడుకతోడన్. 96

క. నందునిఁ బుత్రవిభూతిముకుందుని సేవావిధేయగోపాలజనా
నందునిఁ గరుణారసనిష్యందునిఁ బొడగాంచె నధికసంభ్రమ మొదవన్. 97

వ. కని యతనిచేతఁ దగుతెఱంగున సంభావితుండై యావృద్ధగోపదంపతులు సంత
సిల్లి మానుషవేషంబు ధరించి యున్నకపటబాలకునిఁ దనచేతికిచ్చిన నెత్తుకొని
ముద్దులాడుచు వారి కిట్లనియె. 98

మత్తకోకిల. మీకుఁ గల్గినభాగ్యదేవత మిమ్ము ధన్యులఁ జేయఁగా
నీకుమారునిఁ దెచ్చి ముప్పున నిచ్చె నీతనిఁ జూచినన్
నాకు నైనను బుత్రమోహము నాటియున్నది యిట్టియ
స్తోకపుణ్యుఁడు ముద్దుసేఁతలఁ జొక్కఁజేయఁడె మీమతుల్. 99

ఆ. ఇతనిఁ జూచి మీకు నెంతమోహముగల
దంతకంటె నాకు నధికమైన
మోహరసము మీఱి మోచియున్నది యాకు
మారుఁ డొక్కరూప మాకు మీకు. 100

ఉత్తరువుచేసిపంపఁగా, ఆనిరి = త్రాగిరి. 93 శుద్ధాంత = అంతఃపురమునందలి. 94 కొఱగా
ములు = అకృత్యములు, కిటుకునన్ = అకృత్యముచేతననుట, వంతన్ = సంతాపమును, చేఁత=కృ
త్యము. 95 ఆశ్వాసించి = ఊఱడించి, నిరోధంబు=నిర్బంధము, ఉద్విగ్నచిత్తుండు=వేదననొందిన
మనసుగలవాఁడు. 96 గోకులమునకున్ = గొల్లపల్లెకు, ఇంపెసలారన్ = ప్రియము అతిశయిం
పఁగా, విసరంబులు = సమూహము. 97 పుత్రవిభూతిముకుందునిన్ = పుత్రసంపదయైన విష్ణు
మూర్తిగలవానిని, విధేయ = అడఁకువగల, నిష్యందునిన్ = జాఱుటగలవానిని, సంభ్రమము=త్వర.
98 సంభావితుండు = గౌరవింపఁబడినవాఁడు. 99 ముప్పునన్ = ముసలితనమునందు, నాకునై
నను = నాకుఁగూడ, అస్తోక = అల్పముగాని, ముద్దుసేఁతలన్ = ఇంపుపుట్టించునట్టిచేష్టలచేత,
చొక్కన్ =పరవశతనొంద. 100 మీఱి=మించి, మోచి=అంటి.

వ. అనిపలికి మఱియు నిట్లనియె. 101

తే. నందగోపకరోహిణీనందనుండు, పెరుగుచున్నాఁడు మీయొద్ద గరిమతోడ
నీకుమారునిఁ బెంచిన ట్లాకుమారు, నరసి రక్షింపు మీమది బెరుకులేక. 102

క. అని యిట్లుపలికి మంతన, మున కాతనిఁ బిలిచి మీరు మొల్లమిగలవా
రని కంసుఁ డెఱిఁగియుండును, జన దిచ్చట నుండ నొండుచాయకుఁ జనుఁడీ.

క. నెట్టన వర్షావధికిం, బెట్టంగలయప్పనములు పెట్టియు మథురా,
పట్టణసమీపమున మీ, రొట్టినసంపదలతోడ నుండఁగ నేలా. 104

తే. పావకుండును గపటంపుభూవరుండుఁ, దమ్ముఁ గడుఁజేరి మందెమేలమ్ముతోడ
నున్నవారికిఁ గీడుసేయుదురు వారి, కంచితస్నేహమున మంట లధికమగును.

మ. అని గర్భీకృతవాక్యపద్ధతుల నధ్యాహారముల్ సేయ హో
యిని నందాదులు గోసమూహములతో నేపారి దూరంబుగాఁ
జని రమ్యాటవులందు నుండిరి యథేచ్ఛావృత్తితోడన్ దృణం
బును నీరున్ గలతావులన్ బసులగుంపుల్ మేసి సొంపారఁగన్. 106

పూతనావధశకటాసురవిధ్వంసనాదివివరణము.

వ. అంత నానందగోకులంబున నత్యంతసుందరాకారంబున నందనందనుండు పెరుగు
చుండుట విని పూతన మనోహరం బైనయాకారంబు దాల్చి యర్ధరాత్రసమ
యంబున యశోదానివాసంబు సొచ్చి. 107

తే. నిద్రవోవంగ మెల్లన నిమిరి యెత్తి, మేలుకొనఁజేసి చెక్కులు మీటిమీటి
విష మమర్చినచన్ను తావిషధిశయను, నోరిలోపల నిడి చేత నొక్కుటయును.

తే. చన్నుఁబాలతోఁగూడ నాజంతయొడలి
ప్రాణవాయువు లన్నియు బలిమిఁ గ్రోలె
నప్పు డుద్విగ్నచిత్తయై యసురవనిత
బిట్టు రవమున హో యని పృథివిఁ గూలె. 109

వ. ఇవ్విధంబున. 110

క. పూతనఁ గంసవచోమృత, వేతనఁ బ్రాణప్రయాణవిహ్వలచేతో

102 బెరుకు=భేదము, 103 మంతనమునకున్ = రహస్యస్థలమునకు, మొల్లమి=ధనసంపద. 104 నెట్టనన్=తప్పక, వర్షావధికిన్=సంవత్సరాంతమునకు, పెట్టంగలయప్పనములు పెట్టియున్=ఇయ్యవలసి నపన్నులు ఇచ్చియు, ఒట్టిన=అధికమైన. 105 మందెమేలమ్ముతోడన్ = సరసత్వముతో, స్నేహమునన్=మిత్రత్వముచేత, నూనెచేత, మంటలు=మనస్తాపములు, మండుటలు. 106 గర్భీకృతవాక్యపద్ధతులన్ = లోపలవిశేషార్థము కలిగియుండు మాటలరీతులను, అధ్యాహారములు = ఊహలు, హోయిని=నిశ్చింతతో. 108 నిమిరి=తడవి, మీటి=వ్రేళ్లతో తాటించి, విషధిశయనునిన్ = క్షీరసముద్రమునందుపండుకొనువాఁడైన శ్రీకృష్ణునియొక్క, నొక్కుటయున్ = ఒత్తిపట్టఁగా. 109 జంత = ధూర్తురాలియొక్క, క్రోలెన్=త్రాగెను, బిట్టు=అధికమైన. 111 కంసవచోమృతవేతన=

యాతనఁ బాతకజాతని, కేతనఁ బరిమార్చె గరుడకేతనుఁ డలుకన్. 111

మ. ఘనవజ్రాహతిఁ గూలు సీలగిరిశృంగప్రాయమై విహ్వల
ధ్వనితో నిట్లు వసుంధరం బడినఁ దద్ధ్వానంబు ఘోరంబుగా
విని గోగోపకగోపికానికరముల్ విభ్రాంతిమైఁ బిట్టు మే
ల్కని చూడం జనుదెంచి యర్భకుల కెల్లన్ వెక్కసింపన్ రక్కసిన్. 112

వ. అంత యశోదానందు లప్పాపాత్మురాలియంకంబున నిశ్శంకితుండై యాడు
చున్న యర్భకు నెత్తుకొని భూతభయనివారణంబుగా గోపుచ్ఛంబు సురాళించి
గోమయంబునఁ దిలకంబు పెట్టి నారాయణస్తోత్రకవచంబులు పఠియించి దమ
గృహోపకరణంబులు నిండిన బండిక్రింద నుయ్యాలతొట్టిలో నుంచి పెట్టి. 113

క. రక్కసురాలికళేబర, మొక్కఁడొకడు నీడ్చి యిట్టియుత్పాతము నే
డిక్కడికి నెట్లు వాటిలె, నొక్కో యని గోపవృద్ధు లున్నట్టియెడన్. 114

క. ప్రకటముగ గపటబాలుఁడు, వికటముగాఁ బాదపద్మవిక్షేపములన్
నికటమున సకలపరికర, శకటంబై యున్న యట్టిశకటముఁ దన్నెన్. 115

ఆ. నిండుబండి నేఁడు నిష్కారణం బేల, బోరలె నొకొక్కొ యనుచుఁ బొక్కిపడుచు
నున్నగోపసతులయొద్దకు నచ్చోట, నాడుచున్నపడుచు లరుగుదెంచి. 116

ఆ. ఈయశోదపట్టి యిప్పు డీమెల్లను, జూచుచుండ బండిఁద్రోచెఁ బోరల
ననుచుఁ జెప్పిపోయి రప్పు డచ్చటనున్న, వ్రేతలెల్లఁ జూచి వెఱఁగుపడిరి. 117

ఆ. ఆయశోదవచ్చి యాబండిలో నిండి, యుండినట్టి కుంభభాండతతుల
పాలు నెయ్యి నేలపాలైనఁ జిడిముడిపడుచుఁ బడుచుఁ బిఱిఁది నడిచిపడుచు.

వ. వచ్చి యచ్చిన్నిపాపనిపాదవిక్షేపంబువలన విధ్వస్తంబు లయిన సమస్తవస్తువులను
బొందుపఱిచి దధిగంధపుష్పాక్షతంబులచేత శకటంబుఁ బూజించిన. 119

ఉ. గోపిక లెల్ల నచ్చటికిఁ గూడి యశోద వినంగ నమ్మ నీ

కంసునిప్రియవాక్యములచేతఁ సంబళముగలది, విహ్వలఽస్వాధీనము గాని, చేతోయాతనఽమనోవేదన గలది, పాతకజాతనికేతనఽపాపసమూహములకుని ల్లైనది. 112 ఘనవజ్రాహతిన్ఽగొప్పవజ్రాయుధము యొక్కదెబ్బచేత, శృంగప్రాయముఽశిఖరమువంటిది, ధ్వానంబుఽధ్వని, ఘోరంబుగాన్ ఽ భయంకరముగా, విభ్రాంతిమైన్ ఽ దిగ్భ్రమముతో, బిట్టుఽకటాలున, అర్భకులకెల్లన్ఽపసిబిడ్డలకెల్లను, వెక్కసిన్ఽహింసకలుగఁజేయుదానిని. 113 అంకంబునన్ఽపిడిలో, నిశ్శంకితుండుఽభయపడనివాఁడు, సురాళించిఽదిగదుడిచి, 114 కళేబరముఽదేహము, వాటిలెన్ఽకలిగెను. 115 ప్రకటముగన్ఽప్రసిద్ధముగా, వికటముగాన్ ఽ పొలియొంగుమదిగుడుగాపడఁగా, విక్షేపములన్ఽఎగఁజాచుటలచేత, నికటమునన్ఽసమీపమున, సకలపరికరశకటముఽఎల్లవస్తువులను వహించినది. 116 పడుచులుఽబాలకులు, వ్రేతలు ఽ గోపికలు, వెఱఁగుపడిరి ఽ ఆశ్చర్యపడిరి. 108 కుంభభాండతతుల ఽ కడవలయందును తావలయందునునుండిన, చిడిముడిపడుచున్ ఽ ముఖవికారమును కలుగఁజేసికొనుచు, అడిచిపడుచున్ ఽశోకించుకొనుచు. 119 విధ్వస్తంబులు ఽ మిక్కిలి చెదరిపడిపోయినవి, పొందుపఱిచిఽఅనువుగా

పాపఁడు మొన్న మేరుగిరిపాటినిశాచరి నంతసేసె నే
డేపునఁ గట్టుబండి నిదె నిందఱు సూడఁగ నింతసేసె నీఁ
డోపిక ముందరన్ బ్రతికియుండిన నెవ్వరి నెంతసేయునో. 120

రామకృష్ణుల జాతకర్మ నామకరణాదిప్రశంసనము.

వ. అని యిట్లు సల్లాపంబులు చేసి రంత వసుదేవుండు నిజపురోహితుం డయినగర్గు రావించి తనపుత్త్రులైన రోహిణీదేవకీనందనులకు నామకరణంబులు సేయుటకు నియోగించి నందగోకులంబునకుం బంచిన. 121

క. గర్గుఁడు పరివేష్టితముని, వర్గుఁడు సంపాదితాపవర్గుఁడు భవనై
సర్గుఁడు పరతత్త్వకళా, మార్గుఁడు చనుదెంచె నందమందిరమునకున్. 122

వ. వచ్చి యభ్యాగతవ్యాజంబున యశోదానందులం బొడగాంచి యెవ్వరు నెఱుంగకుండ వసుదేవనందను లిరువురకు జాతకర్మాదికృత్యంబులు నిర్వర్తించి రోహిణీనందనునకు రామనామంబును దేవకీనందనునకుఁ గృష్ణాభిధానంబును జేసి పోయె నంత. 123

క. ఆ రామకృష్ణు లిరువురు, గారామున నందగోపకవ్రజమున నొ
ప్పారుచు నాసితనీలశ, రీరంబులతోడఁ బెరిగిరి ముదం బొప్పన్. 124

సీ. ఉయ్యాలతొట్టిలో నునిచి చేతులు వట్టి యూఁచి యాడెడుపాట నుబ్బ నేర్చెఁ
బసిఁడికుందియనలోపలఁ బట్టుపొత్తులయొత్తున నొఱగి కూర్చుండ నేర్చె
నించుకించుకదూర మిందుఁ గమ్మనిపిల్వ నల్లనల్లన డోఁగియాడ నేర్చె
వ్రేలు చేతికి నిచ్చి విద్దెంబు లాడంగ నిలిపిన గొంకుచు నిలువ నేర్చె
తే. వేడ్కమాటల విందులు వింపులనుచుఁ, బిలిచి చేచాఁప నడుగులు పెట్ట నేర్చెఁ
దల్లిదండ్రులమనములు పల్లవింపఁ, గృష్ణుఁ డొప్పారె శైశవక్రీడలందు. 125

వ. మఱియు నానందనందనుండును రోహిణీనందనసమేతుండయి యథాకాలంబుల

నుంచి. 120 మేరుగిరిపాటి = మేరుపర్వతమంత, అంతసేసెన్ = అంతటియవస్థను పొందించెను-చంపెననుట, కట్టుబండిన్ = గృహోపకరణము లుంచుకొనెడు బండిని, ఓపికన్ = సమర్థతచేత, ముందరన్ బ్రతికియుండినన్ ఓపికన్ ఎవ్వరి నెంత సేయునోయని యన్వయము. 122 పరివేష్టిత మునివర్గుఁడు = చుట్టుకొనఁబడిన మునిసమూహముగలవాఁడు, సంపాదితాపవర్గుఁడు = సంపాదింపఁబడిన మోక్షముగలవాఁడు- మోక్షమును బొందఁగలవాఁడనుట, భవనైసర్గుఁడు = శివస్వభావముగలవాఁడు- శివునిఁబోలినవాఁడనుట, పరతత్త్వకళామార్గుఁడు = పరతత్త్వవిద్యయొక్క మార్గమును తెలిసినవాఁడు. 123 అభ్యాగతవ్యాజంబునన్ = తనంతట ఇల్లు వెదకుకొని వచ్చినయతిథియను నెపముచేత, నిర్వర్తించి = జరపి. 124 గారామునన్ = గారాబముతో. 125 ఉబ్బన్ = సంతోషింప, కుందియనలోపలన్ = కూర్చుండ నేరని పసిబిడ్డలు కూర్చుండుటకై ఒకతట్టుదారి యేర్పఱచి చేయఁబడిన తొట్టిలో, పొత్తులయొత్తునన్ = పొత్తిగుడ్డలయొక్క ఒత్తుచేత, విద్దెంబులు = వెకిలి పంచుకొని కాళ్లయడుగులను బిడ్డల కడుపున నానించి పైకెత్తి త్రిప్పించి యాడించునాటలు, గొంకుచున్ = బెదరుచు, శైశవక్రీడ

గోకరీషధూళిధూసరితశరీరంబుతోడ వాడవాడలం బరువులు వెట్టుచు వెండియునుం గ్రీడ లాడుచున్న లేఁగదూడలతోఁకలు పీఁకలం బట్టుకొని వెనుచనిన నవి యఱచుచుం దుల్లిపల్లాడుచుం బాఱిపోయినఁ బోనీక యాఁగియును పిలికి తెచ్చి పసిండిభాండంబులనిండంబోసినపాలలోనఁ దననీడచూచి బూచివచ్చె నని విచ్చలవిడిఁ బెచ్చుపెరిగి నెచ్చెలులతోడం జెప్పియును చిలికి చిలికి వెలికి వచ్చిన గొల్లగుబ్బెతల మొఱంగి పెరుంగుబానలోనం దనపాదంబులు వెట్టి బిట్టు వెదచల్లియును గోవులం గావంబోయినమగలతగులున కాసపడి నిజకుటీరద్వారంబులకవాటంబులు వాటంబులుచేసి చనిన జవరాండ్రయిండ్లు సొచ్చి సమస్తంబును విధ్వస్తంబుచేసియును ఏమఱించివచ్చి కాఁగుచున్న కాఁగులమీఁదిమీఁగడలు మెల్లమెల్లనె పుడుకవెఱఁజి యారగించియును మందపాలకుంబోయిన యిందువదనలమందిరంబులు మొఱంగి సొచ్చిన నెఱింగి పొరుగులచంచలాక్షులదలించుచుఁ జిట్టకంబులకుఁ బట్టుకొనవచ్చిన మచ్చికలతోడి యిచ్చకంబులు చేసియును పసులమందకుం బోవ్రేతలు తనకు నందరాకుండ కుండలం బెట్టి యుట్టిమీఁద నిడినవెన్న యులూఖలంబులు దాపులుగా నిడి యెక్కి నిక్కి యందుకొని యన్నయుం దానును గడుపుకొలందియు నారగించియు ఇట్లు బహుప్రకారంబులఁ గపటబాలక్రీడలాడుచున్న నీలవర్ణుదుండగంబులకు వేసఱి యొక్కనాడు. 126

తే. వెన్నఁ డొకయింటిలోఁ జొచ్చి వెన్నదినఁగ
నెఱిఁగి కొందఱు గోపిక లేగుదెంచి
వీఁడె కృష్ణుఁడు పెనుదుండగీఁడు మనకుఁ
జిక్కెఁ బోనీకుఁడీ యంచుఁ జేరవచ్చి. 127

తే పట్టవచ్చినఁ గనుఁబ్రామి పాఱిపోయి, జననియంకతలంబున సాధువృత్తి
ముద్దుచూపుచు నొయ్యారమున నటింప, గోపకాంతలు గుంపులుగూడివచ్చి.

గోపికలు శ్రీకృష్ణునిదుండగములు యశోదతోఁ జెప్పుట.

ఆ. అయ్యశోదఁ జూచి యమ్మ దయ్యపుబిడ్డ, నెట్లుగంటి కృష్ణుఁ డెదురులేక
వచ్చి వెన్నలెల్ల మ్రుచ్చిలుచున్నాఁడు, మమ్ము నిండ్లలోన మనఁగనీక. 129

లందుఁ = పసిబిడ్డల యాటలయందు. 126 గోకరీషధూళి ధూసరిత శరీరంబుతోడన్ = ఎండిన ఆవుపేఁడ వల్లనైనదుమ్ము చుట్టుకొనుటచేత ఇంచుక తెల్లనైన దేహముతో, పీఁకలన్ = నిక్కులలో, దుల్లిన్ = పీడ, పల్లాడుచున్ = పెనఁగులాడుచు, ఆఁగియును = నిలిపియు, గుబ్బెతలన్ = స్త్రీలను, మొఱఁగి = ఏమఱించి, తగులునకున్ = కూటమికి, కుటీర = గుడిసెలయొక్క, వాటంబులుచేసి = ఓరవాకిలిగా వేసికొని, జవరాండ్ర = యౌవన స్త్రీలయొక్క, విధ్వస్తంబు = పాడు, వెఱఁజి = ఊడ్చిరొత్తి, చిట్టకంబులకున్ = వేడుకలకు, ఇచ్చకంబులు ప్రియములు, ఉలూఖలంబులు = రోళ్లు, దాపులు = సమీపములు, పా, తాఁపలు = మెట్లు, దుండగంబులకున్ = దుష్టచేష్టలకు. 127 దుండగీఁడు = దుష్టుఁడు. 128 కనుఁబ్రామి = ఎకుఱించి, అంకతలంబులన్ =

ఆ. ఉవిద నీకుఁ దెలియదో కాని యేయింట, నైనఁ జొచ్చి యెప్పుడైన వచ్చి
వెదకి వెదకి వెన్న వెరఁజాడుచున్నాఁడు, నీసుతుండు మమ్ము నిలువనీక. 130
ఆ. చూచి చూచి యేము రాచకుమారుని, నాడ వెఱతు మైన నాడకుండ
రాదు కృష్ణుచేతిరాయిడి యింతంత, యనఁగరాదు మాకు మనఁగరాదు. 131
వ. అని యంత నిలువక గోపబాలికలు కపటబాలునికోమలాంగుళీరేఖాచిహ్నితంబు లగునవనీతభాండంబులు చూపిన యశోదాదేవి కొడుకుమీఁదం గోపించి యిట్లనియె. 132
మత్తకోకిల. ఎల్లభాగ్యములుం గృహంబున నెప్పు డుండఁగ నేల రా
గొల్లపల్లియ యంతయుం గలగుండు పెట్టి సమస్తముం
గొల్లలాడెదు నిన్ను నేఁగతిఁ గుస్తరించి యదల్చినం
దల్లిదండ్రులయాజ్ఞ నిల్వవు దంటవయ్యెపు బిడ్డఁడా. 133
తే. ఏల పొరిగిండ్లు చొచ్చెద వేల వెన్న, లెల్ల వెరఁజెదవింటిలో నేలయుండ
వేల యీసరివారిలో నింతఅట్టు, చేసెదవు నీచరిత్రంబు చెప్ప నరుదు. 134
క. అని దామపాశమున నా,తని నెన్నడు ముగ్గఁగట్టి తక్కినకొన త్రా
డొనరఁగ నులూఖలముతో, జనని వెసం ముడిచి నిలిపె సదనమునందున్. 135

శ్రీకృష్ణుండు ఉలూఖలబద్ధుండై యమళార్జునభంజనంబు చేయుట.

క. ఉనిచి కడుఁగోపసంభ్రమ, మున చిడిముడిపడుచునుండెఁ బురుషోత్తముఁడుం
జనని తనుఁబట్టి కొట్టునొ, యనుభయమునఁ బాఱిపోయినట్లు రయమునన్.
తే. గొల్లపడుచులు చని గుండుగూడి చూడ
ఱోలు దామెనత్రాడును లీలతోడ
నీడ్చుకొనివచ్చి దమయింటియెదురుకట్లఁ
దనరు యమళార్జునంబులఁ దగులఁ బెట్టి. 137
క. బద్ధులఁ దొలుపుట్టుకవెడ, బుద్ధుల నొండొంటితోడఁ బురుణించినపె
న్నిద్దుల మద్దుల ముద్దుల, సుద్దులబాలకుఁడు ద్రోచె క్షోణిఁబడంగన్. 138
వ. ఇవ్విధంబున నయ్యమళార్జునంబులు రెండునుం గటకటధ్వానంబులతోడ విఱి

తొడమీఁద. 130 వెరఁజాడు = ఊడ్చియెత్తు కొనితిను. 131 రాయిడి = బాధ. 132 కోమలాంగుళీరేఖా చిహ్నితంబులు = మెత్తని వ్రేళ్లగీఱగుఱుతులు గలవి. 133 భాగ్యములు = సంపదలు, కలగుండు పెట్టి = కలయవెదకి, కుస్తరించి = పట్టుపఱిచి, దంట = దిట్టతనముగల. 134 అట్టు = అల్లరి. 135 దామపాశము = దామెనత్రాటితో, ముగ్గన్ = బిగియ. 137 గుండుగూడి = చుట్టుచుట్టుకొని, ఎదురుకట్లన్ = ఎదుటి ప్రదేశమునందు, ధవళార్జునంబులన్ = తెల్లమద్దిచెట్లను. 138 బద్ధులన్ = అశాశ్వతములైన, తొలుపుట్టుక వెడబుద్ధులన్ = పూర్వజన్మమునందు దుర్బుద్ధులైన, పురుణించిన = సరిపోలిన, ముద్దుల సుద్దుల బాలకుఁడు = ఒప్పిదములైన వృత్తాంతములు గలపిన్నవాఁడు, క్షోణిన్ = భూమిమీఁద. 139 యమళార్జునంబులు = జంటమద్దిచెట్లు,

గిన నా ఘోషంబు ఘోషంబునకెల్ల నత్యంతవిభీషణంబయ్యె నప్పు డచ్చటివార
లాబాలగోపాలంబుగా వచ్చి చూచి ఱిచ్చలువడియుండి రంత. 139

ఆ. పెద్దఱోలితోడ బిగువు దామెనతోడఁ, బడినమద్దిచెట్లనడుమ ముద్దు
లైనతొక్కుఁబలుకులాడుచు నిలుచున్న, కపటబాలుదుండగములు చూచి.

ఉ. గోపిక లయ్యశోదకడకుం జని నీతనయుండు వాఁడె నే
డాపెనుమద్దిమ్రాఁకుల రయంబునఁ బెల్లగిలంగఁ ద్రోచినాఁ
డీపసిబిడ్డ దయ్యము సుమీ యని పల్కిన యామృగాక్షి యు
ద్దీపితశోకసంభ్రమవిధేయమతిన్ బఱతెంచి గ్రక్కునన్. 141

వ. ఉలూఖలంబులతోడఁ గట్టువడియున్న బాలకృష్ణుని యుదరబంధం బైనదామం
బు విడిచి యెత్తుకొని యక్కునం జేర్చి మూర్ధాఘ్రాణంబుచేసి యానందబాష్ప
ధారాసారంబున నతని నభిషేకించె నిట్లు దామం బుదరబంధనం బగుటం జేసి
కృష్ణుండు దామోదరుం డనంబరఁగె నప్పుడు 142

నందాదిగోపకులు రామకృష్ణసమేతులై బృందావనంబునకుఁ బోవుట.

క. వారక యందఱుఁ జూడఁగ, ధారుణిపై మద్దిచెట్లు తమయంతన ని
ష్కారణము విఱిగిపడుటా, భీరవరుల్ చూచి భయము పెద్దయుఁ గదురన్.

క. నా డర్ధరాత్రి పూతన, పోడిమిచెడె మున్న బండి పొరలఁగఁబడియెన్
నే డిదె యీమద్దులకును, మూఁడెను నిష్కారణంబు మూలాగ్రముగన్. 144

తే. ఇంక నిచ్చోటనుండిన నేమికీడు
పుట్టునో యొండుచోటికిఁ బోవవలయుఁ
బూరియును నీరుఁ గడుఁ బఱివోయెఁ బసులు,
కందుచున్నవి మనకేల యిందునుండ. 145

చ. తొలుకరివానలుం గురిసి తోరపుఁ బూరియుఁ దేటవారియున్
గలిగిననెంతయున్ గుబురుకానలు వానలు లేకయుండినన్
కాలమున నెమ్మెయిన్ బసరముల్ చెడ వెన్నఁడు నెల్లియాలగుం
పుల గదలించి బృందకును బోద మటంచు వినిశ్చితాత్ములై. 146

ఘోషము = ధ్వని, గొల్లపల్లె, భీషణంబు = భయంకరము, ఱిచ్చలువడి = చేష్టలు దక్కినవారై. 140 తొక్కుఁబలుకులు = వచ్చిరానిమాటలు. 141 ఉద్దీపితశోక సంభ్రమవిధేయమతిన్ = మిక్కిలి యతిశయించిన దుఃఖమునకును తొట్రుపాటునకును లోఁబడినమనసు గలదై. 142 ఉదర బంధంబు = నడుముకట్టు, దామంబు = దామెన, అక్కునన్ = ఱొమ్మునందు, ఆసారంబునన్ = ఎడతెగని వానచేత. 143 నిష్కారణము = కారణము లేక, ఆభీరవరులు = గొల్లదొరలు, పెద్ద యున్ = మిక్కిలి, కదురన్ = కలుగఁగా. 144 పోఁడిమిచెడెన్ - చచ్చెననుట, మూఁడెను - కీడుకలిగెననుట, మూలాగ్రముగన్ = తుదముట్ట. 145 పఱివోయెన్ = కొల్లపోయెను - తగ్గిపోయెననుట, కందుచున్నవి = కృశించుచున్నవి. 146 తోరవు = అధికమైన, ఎల్లి = రేపు.

వ. ఉండి రమ్మఱునాటి వేకువ నతిరతిశ్రాంతులైన కాంతలతోడం గవలుఁగూడి నిద్రాసక్తులైయుండి వేగుఁబోకను శునకభాంక్రియానాదంబులకు బిట్టులికి మేల్కాని గృహాంగణప్రదేశంబులం దమసఖులతోడం ద్రిమ్మరువారును ప్రయాణసందర్భంబులు డెందంబున సందడింప సరగునం బెరుగులు భాండంబుల నించి బంధురంబు లయినమంథంబులు వన్నియాలీఢపాదంబులతోడఁ గృష్ణలీలలు పాడుచుం జిలుకుచు చిలుకుచూపుల గోపికలవచనరచనామృతపానంబుల మేనులెఱుంగక చొక్కుచున్నవారును రాత్రి కదలిపోయి చెదరి కదుపులంగలసిన మొదవుల వెదకి తెచ్చి తమతమవెరవుల నిరవులఁ గూడం దోలువారును లేఁగదూడలకు మెంపుచు గుంపులై యఱ్ఱులెత్తి యంబేయని యఱచుచు జఱ్ఱజఱ్ఱన నఱ్ఱాడు ధేనువులఁ బేరుపేరం బిలుచువారును దూడలం గుడువవిడిచి దుగ్ధదోహనంబునకుం జేరవచ్చిన బెదరి పసులసందునం బాఱిపోవు గోవావుల వెనుదగిరి సాదుసులచాటునం బొంచికూడ ముట్టితలకోలలు వెట్టి యాఁగువారును మస్తరించుచు నుఱ్ఱుద్రాళ్లంగట్టి కుక్కుటాసనంబునం గూర్చుండి భాండంబులు జానులగ్నంబులుచేసి ఘుమఘుమధ్వానంబున ఫేనంబు లొదువ పాలుపిదుకువారును పచ్చిపాలలో నుడుకువంటకంబు నులివేఁడిగాఁగలిపి గొల్లగుబ్బెతలు వడ్డింప గ్రామ్యాహారంబులతోడ వలయాకారంబులుగా గొంతులుగూర్చుండి పాణిపాత్రంబులవరుసతోడ నారగించువారును దామెనలుచుట్టి తలకోలలుగట్టి మూపులంబెట్టుకొని యీలలు వెట్టుచు గోగణంబులఁ జెదరందోలి వెనుక చిక్కిన బక్కపసులఁగూడం బిలుచువారును దధిక్షీరాజ్యపూరితంబులైన భాండప్రకరంబులు సుకరంబులుగా నమర్చినశకటంబుల సాదుబుద్దులు గల యెద్దులంగట్టి సరళపథంబున నడపించువారును బేగడలతోడి బిల్లలచెప్పులు

147 శ్రాంతలు=అలసినవారు, కవలు=జతలు, వేగుఁబోకన్ = తెల్లవాఱుకట్ట, భాంక్రియా = భాం అనునట్టి, బిట్టులికి = మిక్కిలి యదరిపడి, త్రిమ్మరు = తిరుగు, సందడింపన్ = మెదలఁగా, సరగునన్ = శీఘ్రముగ, బంధురంబులు = పొడవులైకొంచెము వంగినవి, మంథంబులు = కవ్వములు, ఆలీఢపాదంబు = ముందరికి చాఁచినిలుపఁబడిన కుడికాలు, చిలుకుచూపుల = బాణములను బోలినచూపులుగల, చెదరి = తొలఁగి కదుపులన్ = పసులగుంపులను, మొదవులన్ = పాఁడియావులను, మెంపుచున్ = ఎదురుకొని వచ్చుచు, నఱ్ఱాడు = మెలఁగునట్టి, ధేనువులన్ = వేఁగటి యావులను, దుగ్ధదోహనంబునకున్ = పాలుపితుకుటకు, గోవ = బెదరుగల, తలకోలలు = కొనను ఉచ్చువేసిన త్రాళ్లు గట్టిననిడుపాటికఱ్ఱలు, (ఈకోలలు గోవావుల కొమ్ములకు తగిలించి కదలనీక పట్టుకొందురు) మస్తరించుచున్ = చనువుపఱచుచు, కుక్కుటాసనంబునన్ = కాలిమడమలమీఁద పిఱ్ఱలుమోప, జానులగ్నంబులుచేసి = మోఁకాళ్లమీఁద పొందికగానుంచుకొని, ఫేనంబులు = నురుఁగులు, ఉడుకువంటకంబు = వేఁడియన్నము, నులివేఁడిగాన్ = కొంచెము వెచ్చగానుండునట్లు, గ్రామ్యాహారంబులతోడన్ = మాంసాద్యాహారములతో, పాణిపాత్రంబులన్ = దోసిళ్లయందు, సుకరంబులుగాన్ =

దోడిగి చెంగావికాసెకోకలుకట్టికొని భారంబువలన వీఁకలుగల కోరకావళ్లు
మోచికొని యొండొరులతోడఁ బంతంబులాడుచు గునిసి గునిసి నడచువారు
నుం గలిగి గోష్ఠీనంబు మశకమక్షికకాకకంకసమాకీర్ణంబులవలన సర్వశూన్యం
బగునట్లుగాఁ గదలి బృందావనంబునకుం జని. 147

తే. యమునచేరువ నొక్కరమ్యప్రదేశ, మున విశాలస్థలంబున నొనర విడిసి
యర్ధచంద్రాభముగ శకటాళినిలిపి, పారివెలుఁగులు దొడ్లు నేర్పడ నమర్చి. 148

ఉ. గోవుల లేఁతపూరిగల కొండలదండల మేపి తెచ్చి నా
నావిమలోద రైనయమునానదిలోపల నీళ్లువెట్టి త
త్పావనతీరదేశములఁ బాటల నాటల క్రీడలాడి బృం
దావనభూమియందుఁ బ్రమదంబున గోపకు లుండి రిమ్ములన్. 149

క. ఆ రాముఁడు కృష్ణుఁడు నా, భీరకుమారకులఁగూడి బృందాటవి నే
పారుచు దూడలఁ గాచిరి, గారవమున జగముగావఁ గలవారయ్యున్. 150

సీ. బర్హిపత్రములు సంపాదించి శృంగార మొనరించుచుండుదు రొక్కవేళ
మురళీరవంబులు మొరయించి తమలోన నుల్లాస మొనరింతు రొక్కవేళఁ
గాకపక్షంబులఁ గమ్మపూవులుచుట్టి యొయ్యారులై యుందు రొక్కవేళ
నిడుపున నాకులు మడిచి పీఁకెలుచుట్టి యూఁదుచు నటియింతు రొక్కవేళ

తే. నిగురుపాన్పులపైఁ బొదరిండ్లలోన, నొలసి నిద్రించుచుండుదు రొక్కవేళ
రామకృష్ణులు బాల్యాభిరామవర్తనములఁ బెంపారి బృందావనంబునందు 151

వ. ఇవ్విధంబున వినోదించుసమయంబున. 152

సీ. వసుధాభిహతపూర్వవాతసంఘాతంబు సంచితోదగ్దిశాచంచలంబు
పర్జన్యధనురాత్తపశ్చిమాకాశంబు సంఛాదితాఖిలాశాఘనంబు
పటపటధ్వానవిభ్రాజితస్తనితంబు ప్రస్ఫుటద్బహుళతరేరమ్మదంబు
ప్రశమితాంభోజాతబంధుమయూఖంబు చంద్రనందనశుక్రసంయుతంబు

పొందికగా, సరళపథంబునన్ = చదరమైనమార్గమున, చేగడ = కాకిబంగారు, వీఁకలు = వంగుటలు కోరకావళ్లు = మీఁది వంపుగానుండు బద్దలు గలకావళ్లు, గునిసిగునిసి = క్రుంగుచు నిక్కుచు, గోష్ఠీనంబు = మనుపటిమంద, కంక = బోరువ. 148 అర్ధచంద్రాభముగ = అర్ధచంద్రాకారముగా, పారివెలుఁగులు = కంపకోటలు. 149 దండలన్ = సమీపములందు, విమలోద = తేటనీళ్లుగలది, ఇమ్ములన్ = నెమ్మదిగా. 151 బర్హిపత్రములు = నెమిలియీఁకలు, మురళి = పిల్లంగ్రోవి, కాకపక్షంబులన్ = పిల్లజుట్లయందు, ఒయ్యారులు = విలాసవంతులు, పీఁకెలు = చప్పటగా మడిచి యూఁదెడు సాధనములు. 152 అభిహత = ఎదురుతాఁకినట్టి, పూర్వవాత = తూర్పుగాలియొక్క ఉదగ్దిశా = ఉత్తరపు దిక్కుయొక్క, పర్జన్యధనురాత్త = ఇంద్రధనుస్సుచే పొందఁబడిన, సంఛాదిత = లెస్సగాకప్పఁబడిన, అఖిలాశా = సమస్తదిక్కులుగల, ఘనంబు = మేఘము, విభ్రాజితస్తనితంబు = ప్రకాశింపఁజేయఁబడినయుఱుములు, ప్రస్ఫుటద్బహుళతరేరమ్మదంబు = చక్కగాతోఁచుచునధికమైనట్టి మెఱుపులు, ప్రశమితాంభోజాతబంధుమయూఖంబు = చల్లగాఁ జేయఁబడిన సూర్య

తే. భూరిధారానితాంతోగ్రవారివృష్టి, పూరితాఖిలనిమ్నగాంభోచయంబు
సంతతధ్వానదర్దురసంచయంబు, గలిగి వర్షాగమంబు ప్రకాశమయ్యె. 153

చ. అమరిన లేఁతపచ్చికబయళ్లను దట్టములైన యింద్రగో
పములు నటింపఁగా నవనిభాగము తద్దయుఁ జూడ నొప్పెఁ గ్రొ
త్తమరకతంబులన్ విఘటితం బగుపేటికయందుఁ బద్మరా
గము లనురత్నముల్ దఱుచుగా నమరించినసోయగంబునన్. 154

క. నీలాంబుదములక్రేవలఁ, గ్రాలెడుకొక్కెరలగుంపు కడుఁజూపట్టెన్
మాలిన్యమతులచే నుప, లాలితులై యున్ననిష్కళంకులభంగిన్. 155

క. కడునధికవృష్టిగురియఁగ, వడితో నదులెల్ల నుబ్బి వఱదలువాఱెన్
నడుమంత్రపుసంపదగల, వెడఁగుమతులు నుబ్బి వెల్లివిరిసినభంగిన్. 156

ఆ. పూరి మిగులఁ బెరిగి పొదియంగఁబడిన మా
ర్గములమేర లెఱుఁగరాకయుండె
నల్పబుద్ధియుక్తు లాడిన మాట ల
ర్థాంతరములఁ బొంది యణఁగినట్లు. 157

తే. నీలజలధరములలోన నిర్మలేందు, మండలము గానరాకుండె మలినహృదయు
లైనదుర్జనకోటితో నాడినట్టి, సత్యసంధప్రగల్భవాక్సరణి యట్లు. 158

వ. ఇట్టి జలధరకాలంబున సహోదరులైనరామదామోదరులు గోపాలురం గలసి గోవులం గాచుచుఁ బరిమళకదంబంబు లయినకదంబదామకంబుల శృంగారించుకొనియును బర్హిపత్త్రంబులు విచిత్రంబుగా గాత్రంబు లలంకరించుకొనియును యీలలువెట్టుచు సాళగంబులతోడ నేలపాటలు వాడుచుఁ బిసాళించియును స్వైరికవేషంబుల గైరికనికరంబులు శరీరంబులఁ దోరంబుగా నలందియును

కిరణములుగలది, చంద్రనందన = బుధునితోడను, భూరిధారానితాంతోగ్రవారివృష్టి = ఎడతెగనిధారలచేత నధికమైన నీళ్లతోడివాన, పూరితాఖిలనిమ్నగాంభోచయంబు = నిండింపఁబడిన యెల్లనదులలోని నీళ్లసముదాయముగలది, వర్షాగమంబు - వానకాలము అనుట. 154 ఇంద్రగోపములు = పట్టుపురుగులు, విఘటితము = విశేషముగా కూర్పఁబడినది, పేటిక = పెట్టె, పద్మరాగములు = కెంపులు, సోయగంబునన్ = అందముగా - విధముగా. 155 నీలాంబుదముల క్రేవలన్ = నల్లమబ్బులపార్శ్వములందు, గ్రాలెడు = ప్రకాశించునట్టి, కొక్కెరల = కొంగలయొక్క, మాలిన్యమతులచేన్ = కపటబుద్ధిగలవారిచేత, ఉపలాలితులు = లోఁబడింపఁబడినవారు, నిష్కళంకులు = కపటములేనివారు. 156 వఱదలు = వెల్లువలు, నడుమంత్రపు = నడుమవచ్చిన, వెడఁగుమతులు = అల్పమైనబుద్ధి తక్కువవారు, వెల్లివిరిసిన = ప్రసిద్ధినొందిన. 157 పొదియంగఁబడిన = కప్పుకొన్న. 158 ఇందుమండలము = చంద్రబింబము. 159 జలధరకాలంబునన్ = వానకాలంబునందు, కదంబంబులు = సమూహములుగలవి, కదంబదామకంబులన్ = కడపపువ్వులదండలను, బర్హిపత్త్రంబులు = నెమలియీఁకలు, గాత్రంబులన్ = దేహములయందు, సాళగంబులతోడన్ = మేళనములతో, పిసాళించి = అతిశయించి, స్వైరిక = దుర్మార్గులవారివలె, గైరికనికరంబులు = కావిరాళ్ల

జీమూతంబులు గర్జించినయాకారంబులఁ గ్రేళ్లుదాఁటియును తమతోడియాభీర
కుమారులు పాడినం దోడున శిరఃకంపంబులుచేసి మెచ్చుచు వినోదకృత్యంబు
లాడియును కలాపంబులు విచ్చి విలాసంబులుగా నాడుచున్నమత్తమయూరం
బుల వెనువెంటందగిలియును నిట్లు నానావిధంబు లయినబాల్యవినోదంబులం
బరమసంతోషచిత్తులై యుండి రంత. 159

కాళియమర్దనము.

ఉ. శ్రీవిభుఁ డొక్కనాఁడు విలసిల్లెడుచిత్తముతోడ లాంగలిన్
గోవుల గావ నంపి యొకకొందఱు బాలురతోడఁగూడి బృం
దావనమెల్లఁ జూచి యమునానదికిం జని తత్సమీపనీ
పావళినీడలం గడువిహారముసేయుచు నున్నయత్తఱిన్. 160

ఉ. ఆరయ నమ్మహాతటినియం దొకచోట హ్రదంబులోపలన్
దారుణమైనహాలహాలతాపవిషోల్బణమైనగాలిచేఁ
జేరువ నున్నవృక్షములజీవములం బరిమార్చుచుండు దు
ర్వారుఁడు కాళియాహి యనువాఁడు భయంకరవేషధారి యై. 161

ఆ. ఉగ్రభుజగవిషసముజ్జ్వాల లెప్పుడు, నిగిడి వేఁడిసెగల పొగల మిగుల
నుడికి పొరలఁబడుచు నుండు నాయుదకంబు, లధికతప్తతైల మనఁగ మెఱసి.

ఉ. అట్టి హ్రదంబు తద్దయు రయంబున డగ్గఱి క్రూరకర్ముఁడై
యిట్టి భుజంగుఁ డిందు వసియించుటఁజేసి కళిందకన్యము
చ్చుట్టును బాడువాఱి కడుశూన్యము నొందును వీని నెమ్మెయిన్
బట్టి వధింతు నంచుఁ జలపట్టి యదూద్వహుపట్టి దిట్టయై. 163

ఉ. తటమునఁ బూచి యేచిన కదంబమహీరుహశాఖ యెక్కి యు
త్కటగతి కుప్పి గంతు గొని తద్ధ్రదమెల్ల గలంచుచుండె ను
ద్భటపటుగంధసింధురము పల్వలముం గలగుండువెట్టి ప
ర్యటనము సేయునట్లు జలమంతయు భగ్గున మంట లుబ్బగన్. 164

సముదాయములను, తోరంబుగాన్ = దట్టముగా, జీమూతంబులు = మేఘములు, క్రేళ్లుదాఁటి యును = కేకలువేయుచు కుప్పిగంతులు వేసియు, ఆభీరకుమారులు = గొల్లపిల్లకాయలు, కలాపంబులు = పింఛెములు, మత్తమయూరంబుల = మత్తుగొన్న నెమిళ్లయొక్క. 160 లాంగలిన్ = బలరాముని, నీపావళి = కదపచెట్లచాలుయొక్క. 161 తటిని = యేఱు, హ్రదంబులోపలన్ = మడుఁగులో, హాలహాల = హాలాహలమనెడు విషముయొక్క, ఉల్బణము = ఉప్పొంగినది. 162 విషసముజ్జ్వాలలు = విషముయొక్కచక్కగా మీఁదికెగయునట్టి మంటలు, అధికతప్తతైలము = మిక్కిలి తెర్లినసూనె. 163 కళిందకన్య = యమునానది, ముచ్చుట్టును = మూఁడుప్రక్కలను, యదూద్వహుపట్టి = శ్రీకృష్ణుఁడు. 164 తటమునన్ = గట్టునందు, ఏచిన = అతిశయించిన, కదంబ = కడపచెట్టుయొక్క, ఉత్కటగతిన్ = ఉద్ధతితోడిరీతితో, గంధసింధురము = ఏనుఁగు, పల్వలమున్ = మడియును,

చ. కదుఁ బెనుమంటలైనయుదకంబు తొలంకున వారిబిందువుల్
మిడిసి సమీపభూజములమీఁద వెసంబడి మండుచుండ నె
క్కుడురభసంబుతో దివియకోలలకైవడి భంగసంగతిన్
బొడమినఫేనముల్ మెఱసె బోరునఁ జల్లిన నిప్పులోయనన్. 165

ఉ. అంతట కాళియాహివిభుఁ డారవముల్ విని కోపతప్తుఁడై
సంతతకాలకూటనిభచండవిషోల్బణఫూత్కృతుల్ జగం
బంతయు మూఁడఁజేయఁగ రయంబునవచ్చె ననేకభృత్యులన్
గాంతలుఁ బుత్త్రులుం గొలువఁగా పటుకోపపరీతచిత్తుఁడై. 166

ఉ. మించి మహోగ్రపావకసమేతవిషానలముల్ ముఖంబుపై
నుంచియు దష్ట్రలం గఱచియున్ బెనుతోఁకను వీఁపుత్రో విభా
ళించియు గాలుఁజేయు మెదలింపకయుండ శరీరమెల్ల బం
ధించియు నిట్లు దుర్దశకుఁ దెచ్చెను గృష్ణుని లోకజిష్ణునిన్. 167

ఉ. అమ్మురవైరి యిట్లు విషమాహికిఁ జేపడి వెళ్ల లేక దుః
ఖమ్మున నున్నవాఁడనుచు గ్రక్కున గోపకుమారు లందఱున్
గ్రమ్మిన శోకవార్ధి కడగానక యేడ్చుచుఁ బాలుతెంచి ఘో
షమ్మునఁ జెప్పనాపిడుగుచందపుమాటల కుల్కి యత్తఱిన్. 168

ఉ. నందయశోదలున్ బరిజనంబులుఁ దక్కినగోపబాలికా
బృందము సీరపాణియును బెద్దయు నేడ్చుచు శోకవార్ధినం
దంద మునుంగుచున్ బటురయంబొదవం జని కాంచి రంత గో
విందునిఁ గాళియాహిఫణవేష్టితచారుముఖారవిందునిన్. 169

మ. ఘనదర్వీకరభోగవేష్టనముచేఁ గంపించుచున్నట్టి యా
తనయుం గన్గొనినప్డు డాత్మల యశోదానందు లత్యంతదుః
ఖనితాంతాత్మకులైరి గోపకులు శోకవ్యాకులాలోలవ
ర్తనులై యేడ్చిరి గోపికాజనులు చింతాక్రాంతులై యొంతయున్. 170

వ. ఇవ్విధంబున నాక్రోశించుచున్నవారల వారింపనోపక బలభద్రుండు దామోదరు
నవలోకించి యిట్లనియె. 171

కలగుండువెట్టి=కలఁచి, పర్యటనముసేయు = తిరుగు. 165 తొలంకునన్ = తొనుకుటచేత, మిడిసి=మీఁదికెగసి, దివియకోలలకైవడిన్=దివటీలవలె, భంగసంగతిన్=అలలచేరికచేత, బోరునన్=అధికముగా. 166 చండ=తీక్ష్ణమైన, మూఁడఁజేయన్ = నశింపఁజేయఁగా. 167 విభాళించియున్=చఱచియు, లోకజిష్ణునిన్ = లోకమునందలివారి (నందఱను) జయించు స్వభావముగలవానిని. 168 చేపడి=చిక్కి, ఉల్కి=భయపడి. 169 పటురయంబునన్=మిక్కిలి వడితో, వేష్టిత=చుట్టఁబడిన. 170 ఘనదర్వీకరభోగవేష్టనముచేన్ = గొప్పసర్పదేహము చుట్టుకొనుటచేత, శోకవ్యాకులాలోలవర్తనులు = శోకముచేత కలఁతనొంది, మిక్కిలి చలించుచున్న ప్రవర్తనముగలవారు. 171 ఆక్రో

ఉ. నెట్టన నీమహాత్త్వమును నీభుజశక్తియు నీచలంబు నీ
గుట్టు నెఱుంగలేక పటుఘోరవిషాహికిఁ జిక్కితంచు నీ
చుట్టలుఁ దల్లిదండ్రులును శోకపయోధి మునుంగుచున్న వా
రట్టె మహాత్మ యెంతదడ వైనను మానుషలీల లేటికిన్. 172

శా. భూలోకంబున దుష్టశాత్రవచయంబుం జంపి ధర్మజ్ఞులన్
బాలింపంగ జనించినాఁడవు మహీభారావతీర్ణక్రియా
శీలత్వంబువహించి నీ విపుడు లక్ష్మీనాథ యీపాముతో
బాలక్రీడలు సల్ప నేమిటికి నిర్బంధించి మర్దింపవే. 173

చ. అనవుడు లేతనవ్వొలయ నాజలజాక్షుఁడు దివ్యమూర్తిఁ గై
కొని తనువుబ్బఁజేయుటయు ఘోరభుజంగమబంధనంబు లె
ల్లను వెస వీడె నప్పుడు బలంబుఁ జలంబునుమీఱ పన్నగేం
ద్రునిశిరముల్ పదంబులును ద్రొక్కి విచిత్రగతుల్ చెలంగఁగన్. 174

తే. కడఁగిహస్తంబులను రెండుకడలనున్న, రెండుతలలును వెసఁబట్టి దండిమెఱయ
నడిమి శిరమెక్కి కడుఁగఠినంబులైన, పాదఘట్టనములచేతఁ బగులదన్నె. 175

క. తల యీగతి నలినలియై, సొలవక నెత్తురులు గ్రక్కుచును దైన్యముతో
పొలుపఱిన కాళియాహిని, వెలుచన నొక్కింతవెలితి పీనుఁగుఁజేసెన్. 176

మ. వివశుండై వెనుమూర్ఛనొందినవిభున్ వీక్షించి యత్యంతశో
కవిలాపంబులతోడ నంగలతికల్ కంపింప నాగేంద్రమా
నవతుల్ వచ్చి భుజంగరాజశయనున్ నాళీకపత్రాక్షు యా
దవచూడామణిఁ జేరి యిట్లనిరి తాత్పర్యంబుతో మ్రొక్కుచున్. 177

ఉ. దేవ సమస్తలోకనుత దివ్యమునీంద్రమనోనివాస ల
క్ష్మీవర వాసుదేవ సరసీరుహనేత్ర యనాథనాథ లో
కావనదక్ష నిర్జరగణాధిప కేశవ యీశ పీతవ
స్త్రావృత దేవకీసుత దయాపర మమ్ము ననుగ్రహింపవే. 178

తే. నిఖిలలోకాశ్రయం బైననీపదోగ్ర, ఘట్టనంబున నెట్లోర్చుఁ గమలనాథ
యల్పబలుఁ డైనయీకాళియాహిశిరము, హస్తిమశకాంతరము నీకు నాతనికిని.

శించుచున్ = విడ్చుచు. 172 నెట్టనన్ = దృఢముగా, పయోధిన్ = సముద్రమునందు, అట్టె=అత్యంతము, మానుషలీలలు = మనుష్యక్రీడలు. 173 శాత్రవచయంబు=పగవారికూటమిని. 174 ఒలయన్ - కలుగఁగాననుట, బంధనంబులు = కట్లు. 177 నలినలియై = నజ్జునజ్జై - మిక్కిలి నలఁగి, సొలవక = తగ్గక, పొలుపఱిన=బాగుచెడిన - దీనత్వమునొందిన, వెలుచన=క్రూరత్వముతో, 177 వివశుఁడు = పరవశుఁడు, అంగలతికలు = తీఁగలవంటిదేహములు, నాళీకపత్రాక్షున్=తామర రేకులవంటికన్నులుగలవానిని. 178 లోకావనదక్ష = లోకులను రక్షించుటకుఁ జాలినవాఁడా, పీత

క. దేవర కడుఁగోపంబున, నీవిధమున నాజ్ఞ వెట్ట నీక్షణమందున్
జీవంబు విడుచుచున్నాఁ, డీవాతాశనుఁడు కోప మేటికిఁ గృష్ణా. 180
ఆ. మాకు పురుషభిక్ష మన్ననతోఁ గృప, సేయుమయ్య యనుచుఁ జిన్నవోయి
మ్రొక్కుచున్నఁ గరుణ మొలచు చిత్తంబుతోఁ, గాళియాహివిభునిఁ గాచి విడిచె.
క. ముక్కున నోరున నెత్తురు, గ్రక్కుచుఁ దలదిమ్ము వట్టి కడుదీనతతో
నొక్కింత యీరెలుంగున, నక్కమలదళాక్షుఁ జూచి యతఁ డిట్లనియెన్. 182
క. ఏ నేమి తప్పు చేసితి, నోనలినదళాక్ష నీనియోగంబునఁగా
దే నాడు జలధినుండుట, మాని యిటకు వచ్చినాఁడ మగువలు దానున్. 183
ఆ. ఓరపడఁగఁ బెట్టి యోరంత ప్రొద్దును, గుటిలవృత్తితోడఁ గ్రూరకర్మ
ములకు నోర్చి లోకములకుఁ గీడొనరించు, పాపజాతిజాతి పాఁపజాతి. 184
వ. అట్టి మాజాతిరూపానురూపస్వభావంబులు దప్పి యన్యథామార్గంబుల నాజ్ఞ వెట్టుట యుచితంబుగాక నన్ను నిట్టిక్రూరజాతియందుఁ బుట్టించిన నీవుమానడవడులకు విరోధించి యిట్లు చేసినయపరాధంబు నిరూపింపక రక్షించి వలయు పనులకు నియోగింపు మనినఁ గరుణించి కృష్ణుం డిట్లనియె. 185
క. నీ వింక నిందు నుండక, నావచనముఁ బూని యంగనామిత్రసుపు
త్రావళితో జలరాశికి, వేవేగమ కదలిపొమ్ము విషధరముఖ్యా. 186
క. నీపడగమీఁదనుండెడు, నాపదచిహ్నములు చూచినను గరుడుఁడు ని
న్నేపున భక్షింపఁడు నా, నాపన్నగవరులనట్టులడుచు నతుండున్. 187
వ. అని యానతిచ్చినఁ బ్రసాదంబని యాప్రొద్దె కదలి చని సముద్రంబ ప్రవేశించెనంత.
క. మడుఁగు వెడలి హరివచ్చినఁ, గడుమోదముతోడ గోపికలు గోపకులున్
వడి గ్రుచ్చి కౌఁగిలించిరి, కొడుకుం దలిదండ్రు లెత్తికొనిరి ముదమునన్. 189
వ. ఇవ్విధంబునం గాళియాహిమర్దనుం డైనజనార్దనుం బ్రశంసించుచు నతండు చేసినపరాక్రమంబు లుగ్గడించుచుఁ బ్రమోదభరితమానసులై గోకులంబునకు వచ్చి సుఖంబుండి రంత. 190

ధేనుకాసురసంహారము.

ఉ. గోవులఁ గాచుచున్ బలముకుందులు తొల్లిటియట్ల గోపపు
త్రావళిఁ గూడి శైశవవిహారవినోదములం గడింప బృం

వస్త్రావృత = పీతాంబరమును దాల్చినవాఁడా. 180 ఆజ్ఞ వెట్టన్ = శిక్షింప, వాతాశనుఁడు = సర్పము. 182 ఈరెలుంగునన్ = అల్పస్వరముతో. 183 నీనియోగంబునన్ = నీయాజ్ఞ చేత, దానున్ = నేనును. 184 ఓరంత ప్రొద్దును = ఎల్లప్పుడును, కుటిలవృత్తి = వంకరనడత, పాపజాతి = దుర్జనత్వముగల, పాఁపజాతి = సర్పకులము. 187 విషధరముఖ్యా = సర్పశ్రేష్ఠుఁడా. 188 ప్రసాదంబు = చిత్తము. 190 ప్రశంసించుచున్ = కొనియాడుచు, ఉగ్గడించుచున్ = చెప్పికొనుచు. 191 మహోగ్రనిశాటకోటికిన్ = మిక్కిలి క్రూరులైన రాక్షసులసమూహమునకు, తాళవనంబునకున్ = తాటి

దావనభూమినుండి యొకనాడు మహోగ్రనిశాటకోటికిం
దావలమై మహింబరఁగుతాళవనంబున కేగి యచ్చటన్. 191

క. పచ్చనికసవులు పసులను, విచ్చలవిడి మేయఁదోలి వేడుకతోఁ గ
న్నిచ్చకువచ్చిన యచ్చటి, మెచ్చులతాళములలోన మెలఁగుచు నున్నన్. 192

క. కొండలు గోవులు రామము, కుందుల కడ కేగుదెంచి గోగణములతో
నిందు మనమున్న నొప్పమి, చెందుఁ జూమీ యసురకోటిచేఁ బశుతతికిన్. 193

ఆ. ధేనుకాదు లైనదానవు లీతాళ,వనములోన నున్న వారు దీని
సొచ్చి వాసవాదిసురగణంబులకైన, వెక్కసంబు బ్రతికి వెడలి చనుట. 194

చ. అని వినిపించినన్ బలము రాంతకు లుక్కునఁ జేరి యవ్వనం
బునఁ గల దైత్యకోటి బొరిపుచ్చక లోకము బాదమూనదం
చు నరిగి చండకేసరికిశోరయుగంబును బోలె భీకర
ధ్వను లొనరించుచున్ జెలఁగి తాళవనాంతరభూమి సొచ్చినన్. 195

ఉ. అనినదంబు బిట్టు విని యప్పుడు గార్దభరూపధారులై
ధేనుకముఖ్యరాక్షసులు తీవ్రగతిం బఱతెంచి దేవకీ
సూనునిఁ దన్నుచున్ గఱచుచున్ సమరం బొనరింపఁ జొచ్చినన్
భానునిభప్రతాపబలభద్రుఁడు యాదవవీరుఁ డుగ్రుఁడై. 196

క. తనుఁబొదివి బిట్టుకదిసిన, ఘనగార్దభదైత్యకోటికడకాళ్లం గై
కొని త్రిప్పి త్రాటిమ్రాఁకుల, కొనలు దునిసి నేలమీఁదఁ గూలఁగ వైచెన్.

క. ధేనుకుఁడు చటులగార్దభ, మై నిష్ఠురవృత్తితోడ నాహవమునకున్
బూని చనుదెంచుటయు హరి, వానిం గడకాలువట్టి వడిగా నింగిన్. 198

చ. బిరబిరఁ ద్రిప్పివైచుటయు బెట్టుగ నెత్తురు నోరఁ గ్రక్కుచున్
ధరణితలంబునంబడియెఁ దక్కినరక్కసులెల్ల భీతులై
యరిగి ప్రలంబుఁ జేరి శరణాగతులై యనిలోన ధేనుకా
సురవరుచావు చెప్పుటయు శోకసమాకులుఁడై ప్రలంబుఁడున్. 199

బలభద్రుండు ప్రలంబాసురుని సంహరించుట.

వ. మాయోపాయంబుల బలభద్రకృష్ణులఁ బరిభవించువాఁడై తదీయరంధ్రాన్వే

తోపునకు. 192 కన్నిచ్చవచ్చిన = చూపునకుమనోజ్ఞమైన. 193 గోపులు = గొల్లవాండ్రు, ఒప్పమి=చెఱుపు. 194 వెక్కసము=కష్టతరము. 195 ఉక్కునన్ = బలముతో, బొరిపుచ్చక=చంపక, చండకేసరికిశోరయుగంబు=కోపించినసింహపుపిల్లలజంట, చెలఁగి = విజృంభించి. 196 నినదంబు = ధ్వని, బిట్టు=అకస్మాత్తుగా, సమరంబు = యుద్ధము, భానునిభప్రతాప బలభద్రుఁడు = సూర్యునితో సమానమైన ప్రతాపముగలవాఁడైన బలరాముఁడు. 197 తునిసి = తునిఁగి. 198 నిష్ఠురవృత్తితోడన్ = పరుషప్రవర్తనముతో, నింగిన్ = ఆకాశమునందు. 200 పరిభవించు వాఁడు = భంగపెట్టఁదలఁచినవాఁడు, రంధ్రాన్వేషణంబు = సందువెదకుట, నిష్కంటకంబు=బాధ

షణంబు సేయుచుండె నిట్లు తాళవనంబు నిష్కంటకంబుచేసి దైత్యకంటకు లచ్చటం బసులగుంపుల నింపుల మేపుచుఁ దాళఫలంబులు సమస్తజనులకుఁ జూఱలువిడిచి యిష్టవినోదంబులం దగిలియుండె నంత. 200

ఆ. సీరచక్రపాణు లిరువురు విజయసంపన్నులై చెలంగి పసుల మేపు
చుండి యొక్కనాఁడు భాండీరవటమున, కరిగి యచట నిష్టమైనగతుల. 201

సీ. కోలక్రోఁతులు బిల్లగోళ్లు దూరనఁ గోల లందలంబులు మఱికుంటికాళ్లు
పుల్లచెండ్లుప్పనఁబట్టె లాలంకులు గుడుగుడుగుంచాలు గుంటచాళ్లు
చీఁకటిమొట్టికిళ్లు చిమ్ముబిల్లలు నెట్లు బొట్టనఁగోలలు బొమ్మరాలు
కుప్పిగంతులు పిడిగ్రుద్దులాటలు పిల్లదీవులు గొబ్బిళ్లు గూవనాలు
తే. గుళ్లు దాఁగిలిమ్రుచ్చులు గోడిపట్టె, లేలపాటలు సరిబేసు లీలకూఁత
లాదిగా శైశవక్రీడ లాడి రచట, రామకృష్ణులు గోపదారకులఁ గూడి. 202

వ. ఇవ్విధంబున వినోదించుచున్నయొక్కనాఁడు ప్రలంబుండు గోపబాలవేషంబు గైకొని వారలలోపల వర్తించుచుండె. 203

క. ఇరువురు నిరువురు జోడై, బెరసి యొకరినొకరు మోచి పెద్దయుదూరం
బరుగుచు గెల్చుచు నోడుచు, నరుదగుక్రీడలఁ జెలంగి రందఱుఁ దమలోన్.

ఆ. హలిప్రలంబు మోచె హరిసుదాముఁడు మోచె
నిట్టు లొక్కరొకరి నెక్కివచ్చు
వారి మోచివచ్చు వారలోడిన వారి
భుజములందు నెక్కి పోవునపుడు. 205

చ. చెలఁగి సుదాము నెక్కి హరి సీరధరుండు ప్రలంబు నెక్కి వి
చ్చలవిడి నందఱుం దగినచందములన్ దమతోడియుద్దులన్
బలువిడి నెక్కిపోవు నెడ బంధురవిక్రముఁ డైనదానవుం
డలుకమెయిన్ హలాయుధుని నవ్వడు మూఁపునఁ దాల్చె దండితోన్. 206

క. ఘనశకటచక్రనిభమగు, కనుఁగవయును దగ్ధశైలగాత్రము వికటా
ననమును లంబోదరమును, గనకాభరణములు బూని గగనమునందున్. 207

తే. పూర్ణచంద్రసమేతమై పొలుచు వర్ష, కాలమేఘంబుకైవడి కపటదనుజుఁ
డభ్రమార్గంబునందు హలాయుధప్రయుక్తుఁడై చనె లోకమోహనో యనంగ.

లేనిదిగా, దైత్యకంటకులు = రాక్షసులకు హింసకులు, ఇంపులన్ = మనసువచ్చినట్లు, చూఱలువిడిచి = కొల్లపెట్టి, తగిలి = ఆసక్తులై. 201 సీరచక్రపాణులు = బలరాముఁడును కృష్ణుఁడును. 202 శైశవక్రీడలు = పసితనపుఆటలు, దారకులన్ = పిన్నవాండ్రను. 204 బెరసి = కూడుకొని. 205 హలి = బలరాముఁడు, ఉద్దులన్ = జతలను. 206 బంధురవిక్రముఁడు = మంచిపరాక్రమము గలవాఁడు, దండితోన్ = సామర్థ్యముతో. 207 దగ్ధశైలగాత్రము = కాలినకొండను బోలినదేహము, వికటాననము = వికృతమైనముఖము, లంబోదరము = వ్రేలుచున్నకడుపు. 208 కాలమేఘంబు = నల్లనిమబ్బు, అభ్రమార్గంబునన్ = ఆకాశమునందు, ప్రయుక్తుఁడు = చక్కగా కూడుకొన్నవాఁడు.

క. బలభద్రుని భరియింపఁగ, నలవుచెడి ప్రలంబదైత్యుఁ డయ్యెడ ధరణీ
తలమునకు వచ్చె నప్పుడు, జలజాక్షుం డెచ్చరింపఁ జటులప్రౌఢిన్. 209

వ. దనుజునిశిరోరుహంబులు వామహస్తంబునం జుట్టి పట్టి చరణంబులఁ గంఠంబు బిగియించినం గళవట్టి గ్రుడ్లు వెలికుఱికి కదలనేరక యున్నసమయంబున దామోదరచోదితుండై బలభద్రుండు. 210

క. ఘనతరకోపారుణలో, చనములఁ గల్పాంతకాలశమనునిగడతో
నెనవచ్చుముష్టిచేతను, దనుజునిమస్తకము బెట్టిదంబుగఁ బొడిచెన్. 211

క. పొడిచిన మెదడును నెత్తురు, వడి దొరుఁగఁగ శిరము పగిలి వాఁడు ధరిత్రిన్
బడి చచ్చె గోపబాలకు, లుడుగక బలభద్రుఁ బొగడుచుండిరి వేడ్కన్. 212

వ. ఇవ్విధంబున. 213

క. బలభద్రుఁడు మర్దించెను, బలవద్రిపుభయదభూరిబాహువిడంబున్
ఘనదనుజజనకదంబున్, లలితేతరదుర్గుణావలంబుఁ బ్రలంబున్. 214

మ. బలవద్వైరిమదప్రభంజనకళాపారీణు లారామకృ
ష్ణులు గోపాలకుమారులం గలిసి తేజోమూర్తులై నందగో
కులవాసుల్ గొనియాడ నిష్టగతులన్ గోపాలవేషంబులన్
బొలుపైయుండిరి తల్లిదండ్రులకు సమ్మోదంబు సంధిల్లగన్. 215

శరత్కాలవర్ణనము.

వ. అంత శరత్కాలంబు ప్రవేశించిన. 216

క. అడవులలోన ముదంబులు, విడిచి మయూరములు మౌనవృత్తుల నుండెన్
గడునొప్పనిసంసారము, లుడిగిన యోగీంద్రు లూరకుండినకరణిన్. 217

తే. భానుదీప్తులవేఁడిచేఁ బల్వలంబు, లెండి పిండలివండుగా నింకిపోయె
దారుణం బైనసంసారతాపములను, నలఁగి చిక్కినదుర్గ్రహస్థునివిధమున. 218

ఆ. నీరదములులేక నిర్మలాకారమై, యాకసంబు చూడ నతిశయిల్లె
విగ్రహంబులెల్ల విడిచి సౌమ్యజ్ఞాన, యుక్తుఁ డైనదివ్యయోగిఁబోలె. 219

209 అలవు=శక్తి. 210 కళవట్టి=స్మృతిచెడి, వెలికుఱికి = బయటికుబికి, చోదితుండు=ప్రేరేపింపఁబడినవాఁడు. 211 కల్పాంతకాలశమనుని = ప్రళయకాలపుయమునియొక్క, ఎనవచ్చు=సమానమగు, బెట్టిదంబుగన్ = పరుషముగా. 214 బలవద్రిపు...విడంబున్ = బలవంతులైన శత్రువులకుభయమును పుట్టించునట్టి నిడుపులైన బాహువులచేత ఒప్పువానిని, ఘనదనుజజనకదంబున్=గొప్పవారైనరాక్షసుల సమూహములుగలవాని, లలితేతరదుర్గుణావలంబున్ = మంచికంటె ఇతరములైన చెడ్డగుణములకు నాధారమైనవానిని. 215 ప్రభంజన=మిక్కిలి భంగపెట్టుటయందు, బొలుపై= ఒప్పిదముగలిగి, సమ్మోదంబు=సంతోషము. 217 ముదంబులు=సంతోషములు. 218 పిండలివండుగాన్=పిడుచగట్టినబురద పట్టిగలదిగా. 219 నీరదములు=మేఘములు, విగ్రహంబులు=వాదములు.

ఆ. సూర్యదీప్తివల్ల శోషించుచున్నప, ద్మాకరంబులెల్ల నతిశయిల్లె
బెక్కులంపటములఁ జిక్కి మమత్వముల్, మానకున్న జనులమనసు లట్ల. 220
క. అమలోదకములలోపలఁ, గుముదములు వికాసవృత్తిఁ గొమరై యుండెన్
విమలాత్మునిసంగతమున, నమరి వికాసమున నున్న యధికులఁబోలెన్. 221
ఆ. తొల్లి విడిచి యున్న తోయజాకరముల, యందు మరలఁ జేరె నంచపిండు
పూర్వసంచితాశములకు యోగజ్ఞాను, లంద మగుడనిల్చు నవ్విధమున. 222
ఆ. సలిలంబు వినిర్మలమై, పొలుపారెను విష్ణుభక్తిపూతంబై ని
శ్చలయోగవిద్య పెంపునఁ, జెలువొందెడు యోగివరుల చిత్తములగతిన్. 223
ఆ. నేలమీఁదియదను నింగిపై ఘనములు, జలముగలుగుటయును బొలిసిపోయె
నింద్రియంబులందు నింద్రియార్థములు ప్ర, త్యాహతంబులైనయవ్విధమున.
వ. ఇట్టి శరత్కాలంబు వ్రజనివాసు లయిననందాదిగోపాలవర్గంబు లనర్గళంబు లయినప్రయత్నంబులతోడఁ బురుహూతప్రీతిగా యాగంబు చేయం దలంచి సకలపదార్థంబులు సంపాదించుచున్న యప్పుడు యజ్ఞమూర్తి యైననారాయణుండు నందున కిట్లనియె. 225

శ్రీకృష్ణుఁడు గోవర్ధనపర్వతము నెత్తుట.

ఆ. ఏమిఫలముగోరి యింద్రునిఁగూర్చి యీ, యాగకర్మ మిప్పు డాచరించు
చున్నవారు చెప్పుఁడన్న నాదామోద, రునకు నందగోపుఁ డొనరఁ బలికె. 226
సీ. దేవతాధీశచోదితములై మేఘముల్ వసుమతీతలమున వానగురియు
వానగల్గిన మహీవలయంబు సస్యసమృద్ధయై ధాన్యంబు మిగులఁగల్గు
ధాన్యంబు గల్గిన ధరణీప్రజలకెల్ల సంతతానందంబు సలుపుచుండుఁ
బ్రజలకానందంబు పాటిల్లినను దేవసంతర్పణంబులు సాగివచ్చు
తే. నావులెల్లను బ్రతుకు క్షీరంబు వలసి
నటులఁ బిదుకును మొదవులు నట్టులైన
నెల్లప్రజలకు మనకు నచ్చికము లేక
యుండగలుగు మహిమ లుల్లసిల్ల. 227
వ. కావున లోకోపకారంబుగా నేఁటేఁట నింద్రోత్సవంబు సేయుదు మనిన ముకుందుండు పురందరునకుఁ గోపంబు పుట్టునట్టుగా నందున కిట్లనియె. 228
ఆ. పైరువలన మనము బ్రతికెడువారము, గాము విపణివర్తకంబుచేత

---

220 సూర్యదీప్తిన్=ఎండచేత, అల్లన్=మెల్లగా-దినక్రమము ననుట, లంపటములన్ = విషయాశల యందు, మమత్వములు=మమకారములు. 221 అమల=నిర్మలమైన, కొమరై=మనోజ్ఞమై, సంగతమునన్=సహవాసముచేత. 222 తోయజాకరములయందున్=సరస్సులయందు, అంచపిండు=హంసలగుంపు, అందన్=పొందుటకు. 224 అదను=సమయము, పొలిసిపోయెన్=నశించెను, ప్రత్యాహతంబులు=సంకోచింపఁబడినవి-అణఁగినవనుట. 225 అనర్గళంబులు=ధారాళములు, పురుహూత=ఇంద్రునికి. 227 పాటిల్లినను=కలిగినను, అచ్చికము=కొఱఁత. 229 విపణివర్తకంబుచేతన్=బజారుబేరముచేత.

జీవనంబు నడుపమాపులే దైవంబు, లనుచు నుండువారమగుటం జేసి. 229

వ. అన్వీక్షికీత్రయీవార్తాదండనీతులను విద్యాచతుష్టయంబునందు వార్త యను విద్య కృషివాణిజ్యగోపాలనంబులవలనను వృత్తిత్రయాశ్రయంబైయుండుకర్షకులకు కృషియును విపణిజీవులకు వాణిజ్యంబును మనకు గోపాలనంబును బరమవృత్తులగు నీమూడుదెఱంగులవారికిం దమతమవృత్తులే పరమదైవంబులగు నవియె వారికి బూజనీయంబులయి యభీష్టఫలంబుల నొసంగుచుండు. 230

ఆ. తనకు నిష్టమైనదైవంబు కృపచేత, బ్రతికి యన్యదైవభజనసేయు
వార లిందు నందు వరపుణ్యహీనులై, పొలిసి తమ్ముదారె పోదు రనఘ. 231

ఆ. సీమ యగును పైరుచేసినచో నెల్ల, నందు నుండియరయ్య నడవిబీడు
కాననాంతమద్రికటకంబులును బర్వ, తములు మనకుఁ బరమదైవతములు. 232

తే. ఇల్లు ముంగిళ్లు మొదలుగా నెల్లవియును
విడిచి పశువులకై వడి నడవులందుఁ
గొండలందును వర్తించుచుండు మనకుఁ
బరమదైవంబు లగుఁగదా పర్వతములు. 233

ఉ. కొండలు కామరూపములఁ గ్రుమ్మరుచున్ విపినాంతరంబులం
దుండుమహాపరాధులవనౌకసులం జటులోగ్రగండభే
రుండగజేంద్రదుష్టమృగరూపములన్ వధియించు సజ్జనుల్
నిండినభక్తిఁ గొల్చినను నెక్కొనఁ జేయు ననేకభాగ్యముల్. 234

క. కావునఁ బర్వతములకును, గోవులకుఁ బ్రియంబుగాఁగఁ గోరి మఖంబుల్
గావింత మెన్నివిధముల, భావించిన నింద్రుతోడి పని మనకేలా. 235

ఆ. భూసురులకు మంత్రపూజలు హలపూజ, కర్షకులకు గోనికాయశైల
పూజ మనకు నధికపుణ్యఫలంబుల, నొసఁగు విపినచరుల కొండువలదు. 236

వ. కావున నొండువిచారంబులు విడిచి మీరు సర్వఘోషసమేతంబుగా గోవర్ధనశైలంబునకు నుత్సవంబు పాటించి గాటంబుగా వేటలం జంపి బహుప్రకారంబులయినపూజలతోడ జాతరలు చేసి యాగమోక్తప్రకారంబున హోమకృత్యంబు నిర్వర్తించి పాయసాపూపవ్యంజనరంజితంబులుగా బ్రాహ్మణులకు

---

230 వృత్తులు=జీవనోపాయములు, పూజనీయంబులు = పూజింపఁదగినవి. 231 భజన=సేవ, పొలిసి తమ్ముఁదారేపోదురు = తమకుఁదామే నశింతురు. 232 సీమ=దేశము, అద్రికటకంబులు = కొండనడుములు. 234 కామరూపములన్ = ఇష్టమువచ్చినయాకారములతో, వనౌకసులన్ = వనమునందుండువారిని, చటులోగ్ర = కఠినములును భయంకరములునైన, నెక్కొనన్=నిలుకడనొందునట్లు. 236 విపినచరులకున్ = అడవియందు మెలఁగువారికి, ఒండు=ఇతరము. 237 సర్వఘోషసమేతంబుగా = ఎల్లమందలతోడ, గాటముగాన్ = విశేషముగా, వేటలన్ = పొట్టేళ్లను, జాతరలు = ఉత్సవములు, పాయస = పరమాన్నము, అపూప=పిండివంటలు, వ్యంజన = కూరలు,

భోజనంబులు పెట్టించి గంధపుష్పాక్షతల నలంకరించిన మొదవులతోడ గిరి ప్రదక్షిణంబు చేసిన మనకు శోభనంబు గలుగునని చెప్పిన నతనివచనంబు లాదరించి సాధువాదంబులఁ గొనియాడి. 237

క. ఆగోవిందుఁడు చెప్పిన, లాగున నందాదిగోప లావాసులు నా
నాగతుల నాచరించిరి, గోగిరియజ్ఞములు భక్తి గొనసాగంగన్. 238

వ. ఇట్లు గోవర్ధనమహోత్సవంబు చేసి గర్జితాభ్రంబులచందంబున నర్తనంబులు చేయు దుర్దమవృషభంబులతోడ సర్వాలంకారశోభితంబులైన గోగణంబులు మున్నుగా సమస్తగోపాలవర్గంబులు పర్వతప్రదక్షిణంబులు చేసి యనేకస్తోత్రంబులతోడ నమస్కారములు చేసి రంత. 239

క. ఆపర్వతాగ్రమునఁ దన,రూపము బలభద్రసోదరుఁడు చూపుచు నా
గోపాలవర్గమునకును, నేపార ననేకఫలము లిచ్చి చనుటయున్. 240

వ. ఇవ్విధంబున. 241

క. గోవర్ధనశైలమునకు, గోవులకును మఘముచేసి గోపాలురతో
నావులగుంపులతోడను, గోవిందుఁడు మరలివచ్చె గోకులమునకున్. 242

క. వాసవుఁడు నందగోపుఁడు, చేసినయపరాధమునకుఁ జిత్తములోనన్
గాసిలి మేఘగణంబుల,లో సంవర్తాఖ్యజలదలోకముఁ బెలుచన్. 243

క. రప్పించి యధికసంభ్రమ, ముప్పొంగఁగ నందగోపుఁ డున్నవ్రజముపై
చెప్పరపుటాలవర్షము, గుప్పింపుఁడు గోగణములు గోవులు మడియన్. 244

క. ఇది యనుచితకృత్యంబని, మదిఁ దలఁపక యరుగుఁ డభ్రమాతంగముపై
ముదమొప్ప నెక్కి యేనుం, గదలి మిముం జూడ వత్తుఁ గడు నెచ్చరికన్. 245

వ. అని యనేకప్రకారంబుల బుజ్జగించుచు నెచ్చరించిన ప్రసాదంబని యాసంవర్తనమేఘగణంబు చని పర్జన్యుండు మెచ్చునట్లు నిర్ఘాతవాతవర్షంబులు గురియంజొచ్చిన. 246

మ. శతమన్యుండు తటిత్కరావళులచే ఝంఝాగతిం గొట్టఁగా
నతిభీతిన్ మొఱవెట్టెనో యనఁగ నుద్యల్లీల గర్జించి యు
ద్ధతవృత్తిన్ జటులాంబుదంబులు తదీయానేకభూపామణి
ప్రతతుల్ రాలినయట్లు రాలె పిడుగుల్ ప్రస్ఫీతమై భూస్థలిన్. 247

రంజితంబులు = మనోజ్ఞములు, శోభనంబు = శుభము. 238 కొనసాగంగన్ = అతిశయింపఁగా, గర్జితాభ్రంబులచందంబునన్ = ఉఱుముచున్న మేఘములవలె, దుర్దమ = అణఁపరాని. 243 గాసిలి = కోపించి, పెలుచన్ = ఉద్ధతితో. 244 చెప్పరపు = అపవనొందించునట్టి, గుప్పింపుఁడు = కురియుఁడు, మడియన్ = చావఁగా. 245 అభ్రమాతంగము = ఐరావతము. 246 నిర్ఘాతవాతవర్షంబులు = పిడుగులతోడి గాలివానలు. 247 శతమన్యుఁడు = ఇంద్రుఁడు, తటిత్కరావళులచేన్ = మెఱుపులను చేతులచేత, ఝంఝా = వానగాలి, చటులాంబుదంబులు = భయంకరములైన మేఘములు, ప్రస్ఫీతము = మిక్కిలి

మ. ధరణీదిగ్గగనంబు లేకముగ నుత్పాతాంబుదశ్రేణి ని
ర్భరవృత్తిఁ క్షణమాత్రలో నిబిడధారాసారాపూరంబుగాఁ
గురిసెన్ వానలు చండవాతములతో ఘోరాంధకారంబుతో
నురునిర్ఘాతతటిత్పరంపరలతో నొక్కుమ్మడిన్ బెట్టుగన్. 248

వ ఇట్లు మహోత్పాతవర్షంబులు గురియునప్పు డత్యంతదుర్నిరీక్ష్యప్రకంపితశంపా
తేజంబులవలనను బధిరీకృతసమస్తభూతవ్రాతఘుమఘుమారావస్తనితశబ్దంబుల
వలనను మహోగ్రతుంగశృంగమహీధరచూర్ణితనిర్ఘాతపాతమహోగ్రధ్వానం
బులవలనను చండశుండాలశుండాదండసమానధారాసారకరకావర్షంబులవలనను
దుర్దినీభూతసకలదిశాపరిచ్ఛిన్నజీమూతజాతఘనాంధకారంబులవలనను బ్రమసి
నందగోకులంబునం గలనానాగోగణంబులును జచ్చియును నొచ్చియును
వడఁకులుపట్టియును మెడలు మడంగియును నఱచియునుం బఱచియును జెల్లా
చెదరయ్యును వఱదలంగలసియును నిట్లు బహువిధంబుల నింద్రజాలంబు
చూపినవిధంబునఁ బసులు నేలపాలైనం గనుగొని గోపికాగోపవర్గంబు లార్తనా
దంబులతోడ నున్నం జూచి దామోదరుఁ డిట్లనియె. 249

క. తనయాగము విఘ్నము చే, సినకీడున వజ్రి యింత చేసెను మీగో
ధనమును మిమ్మును గాచెద, మనికితములు మానుఁ డనుచు మదిఁ గృపమెఱయన్.

క. గోపాలురు వెఱఁగందఁగ, గోపీజనవల్లభుండు గొడుగుగఁ బట్టెన్
గోపీగోపకగోగణ, గోపనసద్వర్తనమును గోవర్ధనమున్. 251

వ. ఇట్లు గోవర్ధనశైలంబుఁ జేతికి సకలచరాచరభూతసంజాతకంజాతభవాండభార
వహనప్రశస్తం బైనయపసవ్యహస్తంబున విచిత్రంబుగాఁ దాళచ్ఛత్రంబునుం
బోలె గోపాలగోపాంగనాగోగణంబులమీఁద పురందరచోదితసంవర్తధారా
ధరప్రయుక్తం బైనయమ్మహావర్షంబు గురియకుండఁబట్టె ని ట్లేడహోరాత్రం

వెలు. గుసట్టిది. 248 ఉత్పాతాంబుదశ్రేణి=ప్రళయమేఘపఙ్క్తి, నిబిడ=దట్టమైన, చండ=వేగము గల, ఉరు=అధికమైన, ఒక్కుమ్మడిన్=ఒక్కసారిగా. 249 దుర్నిరీక్ష్యప్రకంపితశంపాతేజంబులవలనను=చూడశక్యముగాని మిక్కిలి చలించునట్టి మెఱుపుల వెలుఁగులవల్లను, బధిరీకృత=చెవుడుగలుగఁ జేయఁబడిన, వ్రాత=సమూహముగల, స్తనిత=ఉఱుములయొక్క, తుంగ=ఉన్నతమైన, చూర్ణిత=పొడి చేయఁబడిన, నిర్ఘాతపాత = పిడుగుపడుటయొక్క, శుండాలశుండాదండ= ఏనుఁగుతొండముతోడ, కరకా=వడగండ్లతోడి, దుర్దినీభూత = సూర్యప్రకాశములేని పగలుకలదిగానగుచున్న, అపరిచ్ఛిన్న =కమ్ముకొనుటచే మితిలేని, జీమూతజాత = మేఘసముదాయముచేనైన, వఱదలన్=ప్రవాహములలో, ఆర్తనాదంబులతోన్ = మొఱ్ఱోయనుకూఁతల చప్పుళ్లతో. 250 కీడునన్=లోపముచేత, మనికితములు = సందేహములు. 251 గోపన=దాఁచుటచేత. 252 సంజాత=పుట్టిన, కంజాతభవాండ భారవహనప్రశస్తంబు = బ్రహ్మాండముయొక్క భారమునువహించుటచేత మెచ్చఁబడినది, తాలచ్ఛత్రంబు = తాటాకుగొడుగు, ధారాధరప్రయుక్తంబు = మేఘములవలన ప్రయోగింపఁబడినది,

బులు సుత్రాముండు పరుషంబుగఁ గరకావర్షంబు గురియించి గోష్ఠంబునకు నేయపాయంబును జేయనేరక విషణ్ణహృదయుండై మేఘంబుల వారించిన నాక్షణంబ. 252

క. ఆకాశంబు పయోదా, నీకంబులు లేక మిగుల నిర్మలమయ్యెన్
భీకరతరసంసార, వ్యాకులములు లేనియోగి యాత్మయుఁ బోలెన్. 253

క. ఈవిధమున నాఘోషము, గోవిందుఁడు గాచి కరుణ కొనసాగంగా
గోవర్ధనాద్రిఁ దొల్లిటి, తావున నిడి మహిమతో విడంబించుటయున్. 254

శ్రీకృష్ణునిసన్నిధికి నింద్రుండువచ్చుట

ఆ. పాకశాసనుండు పరమానురాగంబు, తోడ నందసుతునిఁ జూడఁగోరి
యభ్రగజమునెక్కి యరుదెంచి పొడగాంచె, నఖిలలోకజిష్ణుఁ డైనకృష్ణు. 255

క. గరుడుఁడు గగనమునను నెవ్వరికిం గానంగరాక వరపక్షములన్
గరువమున నీడపట్టఁగఁ, బరమానందమున నున్న భవ్యునిఁ గాంచెన్. 256

వ ఇట్లు కనుంగొని యైరావతావతరణంబుచేసి సకలభువననిక్షేపీకృతోదరుండైన దామోదరు నాలింగనాద్యుపచారంబుల సంభావించి యిట్లనియె. 257

ఉ. ఏపున నాదితేయ దనుజేంద్రగణంబులు దేఱిచూడఁగా
నోపని యమ్మహీధరము నొక్కకరంబునఁ దాల్చి గోపికా
గోపకగోనికాయములకున్ బటువృష్టిభయంబు మాన్చి యు
ద్దీపితబాహుగర్వమునఁ దేజము నొందితి నందనందనా. 258

తే. ఇట్టి యద్భుతకర్మంబు లీవుబాల్య, కాలమున నాచరించితి గానఁ గృష్ణ
భావికాలంబునందు భూభార ముడుప, నీవు చాలుదు వని నిశ్చయించినాఁడ.

క. నీవు జగంబులు మెచ్చఁగ, గోవర్ధనపర్వతంబు గొడుగుగ నిడి యీ
గోవులఁ గాచితి గావున, గోవిందుఁడవైతి నందగోపకుమారా. 260

క. అనఘాత్మ గోగణంబుల, యనుమతమున నీకు గోగణాధిపతిత్వం
బొనరింతు నుపేంద్రత్వం, బున నుండుము సకలలోకములు జయపెట్టన్. 261

వ. అనిపలికి యైరావతంబుచేతం బవిత్రోదకంబులు దెప్పించి యభిషేకించె నదినిమిత్తంబుగాఁ గృష్ణుం డుపేంద్రుండును గోవిందుండును ననంబరఁగె నప్పుడు గోగణంబు లత్యంతప్రసన్నమూర్తులై యయ్యాదిమూర్తికి క్షీరధారాభిషేకంబుచేసె సురాసురయక్షగంధర్వకిన్నరకింపురుషసిద్ధవిద్యాధరగణంబులు గగన

సుత్రాముండు = ఇంద్రుఁడు, పరుషంబుగన్ = గడుసుగా, కరకావర్షంబు = వడగండ్లవాన, గోష్ఠంబునకున్ = మందకు, విషణ్ణ = విషాదమునొందిన. 253 పయోదానీకంబులు = మేఘసమూహములు. 254 విడంబించుటయున్ = ఒప్పఁగా. 255 పాకశాసనుండు = ఇంద్రుఁడు, అభ్రగజమున్ = ఐరావతమును. 257 అవతరణంబుచేసి = దిగి, నిక్షేపీకృత = నిక్షేపముగాఁ జేయఁబడిన. సంభావించి = గౌరవించి. 261 జయపెట్టన్ = జయజయమని పొగడఁగా. 262 ప్రసన్నమూర్తులు = కళంకములేని యాకృతి

మార్గంబున నిలిచి జయజయశబ్దంబులఁ బుష్పవర్షంబులు గురియుచు దివ్యదుం
దుభినినాదంబులు రోదసీకుహరంబున బెరయ మొరయించి రప్పు డేకాంతంబున
శచీకాంతుండు లక్ష్మీకాంతున కిట్లనియె. 262

ఉ. ఈజగతీభరం బుడుప నీవు గడంగెదునాడు నీకుఁ దో
డై జయలక్ష్మిఁ జేకొనఁగ నర్జుననామముతో మదంశజుం
డై జనియించినాఁడు పృథయందుఁ గుమారుఁడు వానిఁ గావు మీ
యాజులలోన శాత్రవభయంబునఁ బొందకయుండఁ గేశవా. 263

సీ. అనిన నుపేంద్రుఁ డయ్యమరేంద్రుతోడ నిట్లను నేను నెఱుఁగుదు నవ్విధంబు
పాండవకౌరవుల్ బలసి యష్టాదశాక్షౌహిణీబలముతో నాహవంబు
గావించునప్పుడు కవ్వడితోఁ బాండుసుతుల కేవ్వరకు నెచ్చోటఁ గీడు
రాకుండ నారసి రక్షింతు నాశరీరప్రాణముల యట్లు రమణతోడ

తే. భూమిభారంబు సర్వంబుఁ బొలియఁజేసి, యేను బరమపదంబున కేగునంత
కాలమును భూమి నేలింతుఁగాని మాన, వారికీర్తులు ధరణిలో వన్నెకెక్క.

వ. ఇప్పుడే నరిష్టకంసకేశినరకాసురాదు లైనవారలం బరిమార్చి పదంపడి భారత
యుద్ధంబునఁ బ్రజాక్షయంబునేయువాఁడ నర్జుననిమిత్తంబుగా నీకు నింతపరి
తాపంబు వలవదని చెప్పినఁ బురందరుండు సంతుష్టహృదయుండై యతనిం
గౌఁగిలించి యామంత్రితుండై యైరావతంబునెక్కి దేవలోకంబునకుం బోయె
నంత. 265

మ. అమరేంద్రాదులకైన భారమగుకార్యంబుల్ ముకుందుండు బా
ల్యమునం జేసినఁ జూచి గోపవరు లత్యాశ్చర్యచేతస్కులై
సముదగ్రోచ్చరవంబులం బొగడి యాసర్వేశ్వరుఁ జుట్టి యో
విమలాకారవికారదూరకరుణావిఖ్యాతదామోదరా. 266

ఆ. కొండ గొడుగుఁజేసి గోవులతోఁగూడ, మమ్ముఁ గాచినట్టి మహితకృత్య
మమరు లైననోప రట్టిపౌరుషము నీ, వాచరించు టెల్ల నద్భుతంబు. 267

క. మాగొల్లపల్లెలోపల, నీగతిఁ గ్రీడించుచున్న నీ వమరుఁడవో
నాగేంద్రుఁడవో సిద్ధుఁడ, వో గంధర్వుఁడవొ దానవుండవొ చెప్పుమా. 268

ఆ. నిను మనుష్యమాత్రుఁడని నమ్మఁగారాదు, మాకు నీస్వరూపమహిమయెల్ల
నిజముచెప్పకున్న నీకు నీపాదంబు, లాన తండ్రియాన యావులాన. 269

గలవి, రోదసీకుహరంబునక్ = భూమ్యాకాశ మధ్యమనెడుగుహయందు, బెరయక్ = వ్యాపిం
పఁగా. 263 జగతీభరంబు = భూభారము, ఆజులలోనక్ = యుద్ధములయందు. 264 కవ్వ
డితోక్ = అర్జునునితో, పొలియక్ = నశింప. 265 పదంపడి = పిమ్మట, ఆమంత్రితుఁడు =
పంపఁబడినవాఁడు. 266 భారము = అశక్యము, చేతస్కులు = మనసు గలవారు, సముదగ్రోచ్చర
వంబులక్ = గంభీరములైన గట్టిచప్పుళ్లతో, చుట్టి = చుట్టుకొని.

చ. అనవుడుఁ గొంతసేపు జలజాయతలోచనుఁ డూరకుండి గ్ర
క్కున నలవోకగాఁ బ్రణయకోపము గైకొని వారితోడ ని
ట్లను నను నొత్తి మీ రడుగు టర్హమె నందునకున్ యశోదకున్
దనయుఁడఁగాని కాను మఱితక్కినవారలలోన నెవ్వఁడన్. 270

క. నాయందు మీరు బాంధవు, లైయుండుట నీతిగాక యన్యవిచార
ప్రాయవిధినీయపృచ్ఛలు, సేయుటయే నీతియేమి చెప్పుదు మీకున్. 271

ఆ. అనుచు వారిమతులకాంధ్యంబు గల్పించి, వలయుభంగి బాంధవంబు నడపి
నందనందనుండు బృందావనమున గో, పాలబాలకేళిఁ దేలుచుండె. 272

శ్రీకృష్ణుండు వేణుగానముసేయఁగా గోపికలు విని మోహించుట.

వ. అంత వికాసభాసురకుముదసౌరభసంవాసితసకలదిశాభాగంబును నిందీవరమకరందబైందవానందసుందరేందిందిరఝంకారరావంబును షోడశకళాపూర్ణచంద్రచంద్రికాసాంద్రసమస్తభువనతలంబును నైన శరత్కాలంబునఁ గృష్ణుండు గోపికాజనమనోహారంబయిన సౌకుమార్యంబుతోడ వినోదించుచుండి యొక్కనాఁడు నిశాసమయంబున. 273

ఉ. పున్నమవన్నె శంభుతలపువ్వు ముకుందునిచూపు దట్టపుం
వెన్నెలదుంప జక్కవలవేసడి చీఁకటిమూఁకవిప్పు వా
రాన్నిధియుబ్బుతామరలరాయడి వేల్పులపంటమింటిపైఁ
దిన్ననిపూర్వచంద్రికలు దిక్కులకుం వెదచల్లుచుండఁగన్. 274

మ. తనసౌందర్యవికాసయౌవనము కందర్పాభిరామంబుగాఁ
దనయొయ్యారపునీతి గోపికలచిత్తప్రీతిగావింపఁగాఁ
దనసంగీతవచోవిలాసము సుధాధారాప్రపూరంబుగా
వనజాతాక్షుఁడు సర్వమోహనకళావర్ధిష్ణుఁడై పెంపుతోన్. 275

సీ. పరఁగు షడ్జాదిసప్తస్వరంబులు మంద్రమధ్యతారకతానమార్గములును
బురుషాంగనారాగములు ముప్పదియు రెండు వానిమిత్రంబులు వరుస నెఱిఁగి
కాలక్రియామానగతులతోఁ దాళంబు లెఱిఁగి మూర్ఛనవృత్తు లేర్పరించి
గీతంబు దరువు జక్కిణిచిందు మొదలుగా నొక్కొక్కవర్ణంబు నుగ్గడించి

---

270 అలవోకగాన్=విలాసముగా, ప్రణయకోపము=ప్రేమతోఁగూడిన కోపము. అపృచ్ఛలు=తగని ప్రశ్నలు. 272 ఆంధ్యము=గుడ్డితనము-అజ్ఞానమనుట. 273 సంవాసిత= చక్కఁగా పరిమళింపఁజేయఁబడిన. మకరందబైందవ=పూఁదేనెబిందువులవల్లనైన, చంద్రికా=వెన్నెలచేత. 274 దుంప-రాశియనుట, వేసడి=చెఱుపరి, చీఁకటి మూఁకవిప్పు=చీఁకటిని పోఁగొట్టువాఁడు, వారాన్నిధియుబ్బు=సముద్రమును ఉప్పొంగునట్లుచేయువాఁడు, రాయడి=పీడ, వేల్పులపంట=దేవతలఫలము, తిన్నని=సౌమ్యమునైన. 275 ఒయ్యారపు = విలాసముయొక్క, ప్రపూరంబు = మేలైన ప్రవాహము, వర్ధిష్ణుఁడు = వృద్ధిపొందు నిచ్ఛగలవాఁడు. 276 తాన = మెట్టువరుసలయొక్క, మూర్ఛన = రాగములయారోహణావ

తే. శుద్ధసాళగసంకీర్ణశోభితముల
శ్రుతులు చెడకుండఁ జెవులకు సొగసు గులుక
వేణునాదంబు మొరయించె రాణ మెఱయ
మదనగోపాలమూర్తి యమ్మాధవుండు. 276

వ. ఇట్లు సకలజనప్రమోదంబుగా వేణునాదంబు పూరించిన గోపాలగోపాంగనాగో
గణంబులును బశుపక్షిమృగాదినానాజంతుజాలంబును బర్వతవృక్షలతాగుల్మాది
సమస్తస్థావరభూతంబులును దమకుఁ దారె చొక్కి చిత్రరూపంబుల చందం
బులనుండి రప్పుడు వల్లవపల్లవాధరలమ్మోహనాకారునందు బద్ధానురాగలై.

క. పెనిమిటికి నత్తమామల,కును దలిదండ్రులకు బంధుకోటికిఁ దోఁబు
ట్టిన మగవారికి వెఱవక, ననుపునఁ జని రతని వేణునాదంబునకున్. 278

సీ. ప్రాణేశ్వరుని శయ్యపైనుండి యొకయింతి కృష్ణలీలలు సాళగించి పాడె
నత్తమామలు చూడ నలివేణియొక్కతె తతకారములు చేసి తాళమొత్తె
దల్లిదండ్రులమ్రోలఁ దమకించి యొకలేమ లీలాగతులసుమాళించి పాడెఁ
జుట్టంబులెల్లను జూడ నొక్కమృగాక్షి మెల్లనఁ దలయూఁచి మెచ్చె నతని

తే. వనజనయనుమీఁదివలపున నొకకొమ్మ, యిల్లు వెడలివచ్చి యెదురుకట్ల
పెద్దవార లున్నఁ బెద్దయు శంకించి, మమతతోడ మేను మఱచియుండె. 279

క. వల్లవసతియొక్కతె తన,వల్లభు నిరతిప్రసంగవైభవములపొం
దొల్లక మెల్లనె లక్ష్మీ,వల్లభునిం జూడవచ్చె వల పేహరన్. 280

ఆ. లేఁగదూడ నొక్కలేమచిక్కముతోడఁ, గుడువ విడిచె నొక్కకోమలాంగి
కాఁగి పొంగుచున్న గాఁగులపాలలో, నీరుచల్ల మఱచి నిలిచియుండె. 281

ఆ. ఆవుఁ బిదుకఁబోయి యలివేణియొక్కతె, దూడ వెనుక కాళ్లతోడ నావు
నడగఁగట్టి యొద్ది యాఁబోతుఁ దలకోలఁ, బట్టి యుట్టుగట్టి బయలు బితికె. 282

ఆ. వనితయొకతె పతికి వడ్డించి వడ్డించి, బానతోడ నున్న యానవాలు
కుమ్మరించి తోడికోడండ్రు వదినెలు, మేలమాడుచుండ మేను మఱచె. 283

ఆ. మందలోననుండి మగఁడేలరాఁడొకో, యనుచు నత్తమొఱఁగి యరిగె నొకతె
యావు వెదకి తెత్తునని యొక్కగొల్లత, విభునిఁ గికురువెట్టి వెడలిపోయె. 284

ఆ. మగఁడుచూడ నత్తమామలు కోపింప, నిండ్లు విడిచి మీకు నేల పోవఁ
బోలఁతులార యనుచు బుద్ధిచెప్పఁగఁబోయి, నట్లుపోయె నొక్కయబ్జవదన.

రోహణములయొక్క, సాళగ=కలగలుపుతోడి రాగాలాపముచేతను, రాణ=మనోజ్ఞత, 277 గుల్మాది = పొదలు మొదలైన, స్థావర = తమయున్నచోట నుండి కదలనేరని, చొక్కి = పరవశత్వము నొంది. 278 ననుపునన్ = మోహముచేత. 279 సాళగించి = రాగమును ఆలాపనచేసి, తత కారము = తత అనుధ్వని, సుమాళించి = చొక్కి, ఎదురుకట్ల = ఎదుట, 283 ఆనవాలు = పానదియ్యము, మేలము = ఎగతాళి. 284 మొఱఁగి = వంచించి, కికురువెట్టి = మోసపుచ్చి.

వ. మఱియు ననేకప్రకారంబుల నాభీరవారిజాక్షు లమ్మదనగురుకడకుం జని యతనిం బరివేష్టించి మురళీనాదంబు వినుచుఁ జిత్రరూపంబులచందంబున నుండి రంత. 286

మ. మురళీనాదముచేత గోపికలకుఁ మోహంబు పుట్టించుచున్
సరసత్వంబున మేనిచక్కఁదనముం సంగీతపాండిత్యమున్
బెరయన్ వారలు దన్నుఁగూడి నడవన్ బృందాటవీమధ్యభా
సురరమ్యస్థలులందుఁ గ్రీడ సలిపెన్ సొంపారి లీలాగతిన్. 287

క. బృందావనమున నీగతి, బృందారకచక్రవర్తి ప్రియమున గోపీ
బృందయుతుండై మోహము, చెందఁగఁ బుష్పాపచయము సేయుచునుండెన్.

ఉ. వ్రేతలఁగూడి యిట్లు వనవీథులఁ బూఁబొదరిండ్లు దూఱియున్
జేతులువ్రేసి పాఱియును జెచ్చెర దాఁగిలి మ్రుచ్చులాడియున్
గీతము నేర్పి యొండొరుల గెల్వఁగఁజేసియు నిట్లు శంబరా
రాతిగురుండు యావనము రంజిలఁగా విహరించె నొక్కెడన్. 289

ఉ. వల్లవకాంత యోర్తు యదువల్లభునిం దననేర్పు చూపి రం
జిల్లఁగఁజేసి తోడిసరసీరుహనేత్రను గానకుండఁ దా
నల్లనఁ గొంచుఁబోయి సముదంచితశీతలవారిబిందువుల్
చల్లుచు నున్నయయ్యమున సైకతభూములఁ గ్రీడలాడఁగన్. 290

ఉ. గోపమృగాక్షులందఱు ముకుందునిఁ గానక తద్వియోగసం
తాపము లంతకంతకు మనంబున నివ్వటిలంగ నవ్విభుం
డేపాల మేగెనో వెదకరే చెలులార యటంచు మాధవీ
నీపరసాలసాలరమణీయతలంబులఁ జూచి యొక్కెడన్. 291

క. గోపసతి యొకతె గాంచెను, జాపకలశవజ్రశంఖచక్రజలజరే
ఖాపరిశోభితమహిమలఁ, జూపట్టెడుహరిపదముల చొప్పొకచోటన్. 292

చ. కని తనుఁగూడివచ్చు చెలికత్తియలన్ గుమిగూర్చి యీకుఁ గృ
ష్ణునిపదపంకజాతముల చొప్పిదె చూపెద భాగ్యరేఖలన్
దనరుచు నున్న దెవ్వతకుఁ దాఁ బ్రియుఁడై రతిసల్పఁబోయెనో
గొనకొని యొక్కయింతి యడుగుంజనుచున్నది దీనివెంబడిన్. 293

క. చనుఁగవయు గొప్పపిఱుఁదును, ఘనభారము లగుటఁజేసి కడుఁగుంగిన యా
వనితపదంబులు కుఱుచై, చనుచున్నవిహారిపదముల సవ్యములందున్. 294

సీ. మునివ్రేళ్లు భూమిపై మోవ నిచ్చుట నిక్క యల్లచెట్టున బువ్వు లందికొనె

---

286 అభీరవారిజాక్షులు = గోపికలు, మురళీ=పిల్లంగ్రోవి. 288 బృందారక చక్రవర్తి=దేవతలలో శ్రేష్ఠుఁడైన కృష్ణుఁడు, పుష్పాపచయము = పువ్వులుగోయుట. 291 వియోగ = విరహామువలని, నివ్వటిలంగన్ = అతిశయింపఁగా. 292 చొప్పు = జాడ. 295 మోవన్ = ఆనఁగా, సరులు

నచట నయ్యింతి యొయ్యారంపుఁ గొప్పులో వెనుకదిక్కునుండి విరులు దుఱిమె
సరులు చిక్కులువడ్డఁ జక్కఁ ద్రోయఁగఁబోలు నెదురనై యున్నవి యివె పదమ్ము
లివె తనపాదంబు లవ్రుంగియున్నవి యువిదకుఁ గైదండ యొసఁగఁబోలు
తే. నడచి బడలినసతిఁ దనతొడలమీఁద, నునిచి కౌఁగిటఁ జేర్చి కూర్చుండె నచట
నలిగి మరలినప్రియురాలి యలుకదీర్చి, యల్ల పొదరింటిలో రతు లనుభవించె.
చ. అని తనతోడియింతులకు నంబుజలోచనుచొప్పుఁ జెప్పుచున్
జని చని ముందటం గనిరి చంద్రనిభాస్యలు మందవాతసం
జనితకళిందజాసలిలసంభృతశీకరశీతలంబులై
తనరుచు నున్నయట్టి సికతామయవేదుల నున్నవెన్ననిన్. 296
ఉ. పెన్నిధిఁ గాంచి సంతసిలువేదలకైవడి గోపికాజనుల్
వెన్నునిఁ జూచి చిత్తముల వేడుక లుల్లసిలంగ నిప్పుడీ
వెన్నలదొంగఁ జూడఁగలిగెన్ మనపాలిటిభాగ్య మబ్బెనో
కన్నియలార యంచుఁ బులకల్ తనువల్లుల నివ్వటిల్లఁగన్. 297
సీ. తరళాక్షి యొక్కతె త్రస్తరిగావించెఁ జేయెత్తి యంజలిచేసె నొకతె
యాలింగనముచేసె యలరించె నొక్కర్తు తనమోవి చవిచూపి తనిపె నొకతె
పులకాంకురంబులు పొదలించె నొకతె లేమ చూపులు నాటించి చొక్కె నొకతె
యొకతె పువ్వులదండ యుపధాన మొనరించె నొకయింతి తరులకు నొయ్యఁ బిలిచె
తే. సతని వదనాంబుజముదరహాసరసము
కాంత యొక్కతె నేత్రభృంగములఁ దనిపె
నివ్విధంబున గోపికలెల్ల నధిక
సంభ్రమంబుననుండి రాసమయమునను. 298

రాసక్రీడావిహారము.

క. ఎందఱు గోపవధూమణు, లందఱకును నన్నిరూపులై యప్పుడు గో
విందుఁడు రాసక్రీడా, నందంబున రతులుసలిపె ననువేపారన్. 299
క. ఒక్కొకకృష్ణుఁడు గోపిక, యొక్కతెయును వరుస నిలిచి యొండొరుకరముల్
మక్కువఁ గైకొని యందఱు, నక్కజముగ రాసమండలాకృతిబెరయన్. 300
వ. ఇట్లు రాసమండలప్రమాణంబుచేసి పెద్దయుం బ్రొద్దు నటియించి యత్యంతపరి
శ్రాంతలైనయక్కాంతల నాలింగనంబునం జుంబనసంభాషణసంభోగాది విశే
షంబులం దనిపి సేదలుదేర్చి తాళమానంబుగా నందఱు రాససంగీతంబుచేసి
ప్రభాతసమయంబున గోకులంబునకువచ్చి యథాప్రకారంబున నుండి రిట్లు ప్రతి
రాత్రంబును గోపికలతోడఁ గైశోరవినోదంబుల రాసక్రీడలాడుచుండె. 301

= హారములు, కైదండ = చేయూసరా. 296 కళిందజా = యమునయందలి, శీకర = తుంపురుల
చేత, సికతామయ = ఇసుకదిన్నెలగనెడు. 298 త్రస్తరి = క్రిందు, పొదలించెన్ = వృద్ధిపొందిం
చెను, ఉపధానము = తలగడ. 301 పరిశ్రాంతలు = బడలికనొందినవారు, సేదలు = బడలికలు,

తే. అఖిలభూతమయుం డైనయమ్మహాత్ముఁ, డనిలమునుబోలె సకలమునందు నుండుఁ
గాన గోపాంగనలతోడఁ గలసి రతులు, సలిపె లోకాపవాదంబు గలుగకుండ.
వ. ఇవ్విధంబున వినోదించుసమయంబున. 303

అరిష్టాసురవధ.

సీ. మీఱిన క్రొవ్వాఁడికోఱకొమ్ములపుట్టలాడ కాడకును గోరాడియాడి
కడునుబ్బునను గణింగని అంకెవేయుచు ధరణీతలము కాలఁద్రవ్వి త్రవ్వి
కాలాహికంబు భీకరమైనవాలంబు దిక్కులు కంపింపఁ ద్రిప్పి త్రిప్పి
చటులతరస్కంధసంఘర్షణంబునతోడ మ్రాఁకులు గూలఁ ద్రోచి త్రోచి
తే. నీలమేఘంబుకైవడిఁ గ్రాలుచున్న, రూపమున భీకరాకృతి చూపిచూపి
వృషభరూపంబు గైకొని వెస నరిష్టుఁ, డేపుతో గోకులంబున కేగుదెంచె. 304
క. కంజాకరంబుఁ జొచ్చిన, కుంజరమునుబోలెఁ బసులగుంపులలో లీ
లం జొచ్చి గోగణంబుల, భంజించుచునుండె నధికభయదాకృతితోన్. 305
వ. అప్పు డాభీరవరు లత్యంతభయాకులమానసులై మొఱవెట్టుచుఁ గృష్ణుని
మఱుంగుసొచ్చినం గరుణించి. 306
మ. హరి గోపాలుర నోడకుండుఁడని కోపాటోపసంపీడితా
ధరుఁడై యావృషభాసురుం గదిసి యుద్యద్ఘోరహుంకారము
ద్ధురతన్ జేసినకృష్ణు కుత్తుకపయి దైత్యుం డుద్ధతిన్ గ్రుచ్చినన్
మురవిధ్వంసి నిశాచరాధమునికొమ్ముల్ వట్టి బిట్టార్చుచున్. 307
ఉ. మిక్కుట మైనతీవ్రమున మింటిపయిన్ వెసఁ ద్రిప్పి నేలతో
నుక్కణఁగంగ వైచుటయు నొక్కట ముక్కున నోర నెత్తురుల్
గ్రక్కుచుఁ బ్రాణముల్ విడిచెఁ గంజదళాక్షునిఁ జూచి గోపకుల్
మ్రొక్కుచు హస్తపద్మములు మోడ్చి నుతించి రనేకభంగులన్. 308
క. హరి బిట్టుగిట్టిచంపెను, బరమమునివ్రాతశాపపన్నగదష్టున్
సురసంఘస్ఫీతరిష్టున్, దురహంకృతచేష్టులోకదుష్టునరిష్టున్. 309

{ కంసుండు నారదువలన రామకృష్ణులప్రభావము విని సహింపక ధనుర్యాగవ్యాజంబున వారల మథురకుఁ దోడ్కొనిరమ్మని యక్రూరు నంపుట. }

వ. అంత నొక్కనాఁడు నారదుండు కంసుపాలికింబోయి యతండు చేయుసత్కారంబులు వడసి యతనితోడ వైష్ణవాంశంబుల దేవకీదేవియందు రామకృష్ణులు

కైశోర = పసితనపు. 304 ఘోరకొమ్ములన్ = మీఁదికి నిక్కిన కొమ్ములతో, స్కంధసంఘర్షణంబునన్ = మూఁపురాపిడిచేత, క్రాలు = ప్రకాశించు. 305 కంజాకరంబు = తామరకొలను, కుంజరము = ఏనుఁగు. 308 తీవ్రమునన్ = వాఁడిమితో, ఉక్కణఁగంగన్ = చావ. 309 దష్టున్ = కఱవఁబడినవానిని, సురసంఘస్ఫీతరిష్టున్ = దేవతాసమూహమునకు మిక్కుటమైన కష్టిమొసఁగెడువానిని, 311 విధ్వంసుఁడు = చెఱుచువాఁడు, నృశంసుఁడు = హింసకుఁడు.

జన్మించి నందగోకులంబునం బెరుగుటయును గృష్ణుండు పూతనచన్నుఁబాలతో
డంగూడఁ బ్రాణంబులు గ్రోలుటయును శకటపరివర్తనంబు సేయుటయును యమ
ళార్జునంబులఁ గూలఁద్రోచుటయు యమునాహ్రదంబున నున్న కాళియాహి
మర్దించుటయు ధేనుకాసురుం బరిమార్చి తాళవనంబు నిష్కంటకంబు సేయుట
యును భాండీరవనంబున నున్న ప్రలంబుని బలభద్రుచేతం జంపించుటయును
బర్జన్యప్రయుక్తం బైనవర్షంబువలన నందగోకులనివాసులకు నుపద్రవంబుగా
నుండ గోవర్ధనశైలంబు ఛత్రంబుగాఁ బట్టుటయును గోపికాజనసమేతుండై
రాసక్రీడలవినోదించుటయును అరిష్టాసురుం బరిమార్చుటయును మొదలుగా
సమస్తంబును సవిస్తరంబుగాఁ జెప్పిపోయిన. 310

క. కంసుఁడు భోజేంద్రకులో, త్తంసుఁడు శక్రాదిదేవతాగణశుభవి
ధ్వంసుఁడు భగినీపుత్రనృ, శంసుఁడు నానాసురప్రశంసుఁడు కినుకన్. 311

సీ. ఆనకదుందుభి ననరాని వినరాని దుర్వాక్యసూచులఁ దూలపుచ్చి
వృష్ణిభోజాంధకవీరవర్గము నెల్లభంగుల సకలసంపదలు గొనియె
నందగోపునియాలమందల నన్నింటి బలిమిఁ గైకొని వీరభటుల నిలిచెఁ
దనమేలు చూడఁజాలనివీరవర్గంబు క్రొవ్వాఁడి గొఱ్ఱులగ్రుచ్చఁ బనిచె
తే. ధర్మమార్గంబుదప్పనితండ్రి నుగ్ర, సేనుశృంఖలాబద్ధునిఁజేసి బంది
గమున నిడి మేటిదైత్యులఁ గాపువెట్టి, కంసుఁ డత్యంతభీకరాకారుఁ డగుచు.

ఉ. జన్మము పేరుచెప్పి పటుసత్త్వసమగ్రులరామకృష్ణులన్
మిన్నక పిల్వఁబంచి బలిమిన్ వధియించెద నొండె నట్లుగా
కున్నను జెట్లచేత వధ మొందఁగఁజేసెద నొండెఁ బోరిలో
నెన్నివిధంబులం బగఱ నేపణఁగించెద నిన్ని నేర్పులన్. 313

వ. అని యిట్లు తనలో విచారించి. 314

సీ. అక్రూరుఁ బిలిచి యిట్లను నన్నుఁ జంపుటకై విష్ణుదేవునియంశమునను
వసుదేవదేవకీవరపుత్రులై రామనారాయణులు పుట్టి నందగోప
గోకులంబున బెరుగుచునుండి నావారి నందఱఁ జంపినా రనుచు నేఁడు
నారదుం డేతెంచి నాతోడ సకలంబు నేకాంతమునఁ జెప్పి యిప్పు డేగె
తే. నెంతచేసిరి చూచితే యీవుదక్క, నకట నాతండ్రి యుగ్రసేనాదులైన
యాదవులు నాకుఁ గీడుసేయంగఁ బూని, యున్నవా రింక నేమని యుగ్గడింతు

మ. అది యట్లుండెను గాందినీసుత ధనుర్యజ్ఞంబు గావింపఁగా
నిదె యొల్లుండి యుపక్రమించెదను నీవే తన్నిమిత్తంబుగా
ముదమొప్పన్ రథమెక్కి వేగదలి రాముం గృష్ణునిన్ నందగో
పదురాత్ముం గొనిరమ్ము వచ్చినను దత్పాపాత్ములం జంపెదన్. 316

---

312 సూచులన్ = సూదులచేత, శృంఖలాబద్ధునిన్ = సంకెలవేయఁబడినవానిని, బందిగమునన్ = కారాగృహమునందు, పగఱన్ = శత్రువులను.

క. ముష్టికచాణూరాదుల, ముష్టిహతులనైనఁ బ్రాణములు గొనిపింతున్
దుష్టాత్ములలోకములన, వష్టంభం బైనఁబ్రాభవము నాకొదవన్. 317
సీ. తొలిదొలి రామకృష్ణులఁ జంపి మఱి దేవకీవసుదేవుల గీటణంచి
నందగోపాదుల నందఱఁ బెదపెద కొఱ్ఱుల నిడి వారి గోధనంబు
హరియించి మాతండ్రి యగునుగ్రసేనునితోఁగూడ నాకతిద్రోహులైన
యదువంశజులనెల్లఁ బొదివిదామెనకట్టుగాఁగట్టి వెసఁ గులక్షయము చేసి
తే. యేచి నిష్కంటకం బైనయీజగంబు, నేన యేలెద లోకంబులెల్లఁ బొగడ
నీవు నాకుఁ బ్రియంబుగా నీప్రయోజ, నంబు గావించుటకుఁ బయనంబుగమ్ము.
క. చాలఁగ నేతులు పెరుగులు, పాలును గోపకులచేతఁ బట్టించుక ర
మ్మాలస్యముసేయక యని, లాలనగావించుటయుఁ జెలంగుచు మదిలోన్. 319
వ. పరమభాగవతుం డైననాశ్వఫల్గునందనుండు దనకుఁ గృష్ణసందర్శనంబుగలిగెఁ గృతార్థుండనయితి నని సంతసిల్లుచు రథారూఢుండై మధురాపురంబు నిర్గమించె నప్పుడు. 320

కేశి యనువాని వధించుటవలన నారదుండు కృష్ణునికిఁ గేశవుఁ డని పేరిడుట

మ. అట కంసాసురదూత కేశి యనువాఁ డశ్వాకృతిన్ దారుణ
స్ఫుటహేషారటనంబు లాకసమునన్ బూరింపఁగాఁ జేయుచున్
సటలం బుట్టినగాలిచే జలధిసంఛన్నంబు గావించుచున్
జటులోదగ్రఖురాగ్రఘట్టనలభూచక్రంబు భేదించుచున్ 321
మ. చని బృందావనవీథిలో మెఱయు గోష్ఠం బుద్ధతిన్ జొచ్చి గ్ర
క్కున గోవిందునిమీఁద వచ్చునెడ నాగోపాలగోపాంగనా
జనులెల్లన్ మొఱవెట్టుచున్ బఱచినన్ సంరంభచండప్రతా
పనిరూఢుం డగుచవ్విభుం డసురుపైఁ బ్రస్వేదకోపంబునన్. 322
మ. ఎదు రేతెంచి యదల్చుచున్నహరిపై హేషారవోద్వృత్తుఁడై
వదనద్వారము విచ్చి బిట్టు గఱవన్ వల్గింపఁగా లీలతో
యదుచూడామణి ముష్టిహస్తము తదీయాస్యంబునన్ జొన్పినన్
రదముల్ శారదవారిభృచ్ఛకలవిభ్రాంతిన్ వెసన్ డుల్లినన్. 323
ఉ. అక్కమలాయతాక్షుఁడు భయంకరబాహువు దైత్యుకుక్షిలోఁ
గ్రుక్కినఁ దద్దయున్ బలిసి రోగముపేక్షలచేత మేనికిన్
వెక్కసమైనచందమున విహ్వలభావముఁజేసి దేహమున్

---

317 అవష్టంభము = అవలంబము. 321 హేషారటనంబు = సకిలింతచప్పుడు, సటలన్ = జూలువలన, సంఛన్నంబు = చక్కఁగా కప్పఁబడినది, ఖురాగ్ర = గిట్టమొనలచేతనైన. 322 సంరంభ = వేగిరపాటుతోడి, చండ = వేండ్రమైన, ప్రస్వేద = మిక్కిలి వేండ్రమైన. 323 వల్గింపఁగాన్ = చుట్టు పరుగుపాఱఁగా, శారదవారి భృచ్ఛకలవిభ్రాంతిన్ = శరత్కాల మేఘఖండము లనెడు భ్రమగల్గించుటతో, డుల్లినన్ = రాలఁగా. 324 విహ్వలభావమున్

వ్రక్కలు వాపి చంపె సురవర్గము కో యని యార్చుచుండఁగన్. 324

ఉ. ఆదనుజేంద్రు నిట్లు దెగటార్చి వికాసవిభాసి యైనదా
మోదరు విక్రమక్రమము నున్నతి గోపకగోపికాజనుల్
సాదరచిత్తులై పొగడి రప్పుడు నారదమౌనివచ్చి యం
భోదపథంబునన్ నిలిచి బోరునఁ గృష్ణునిఁ బ్రస్తుతించుచున్. 325

చ. కలహము నాకుఁ గన్గొనఁగఁ గల్గిన సంతిరియె చాలు నెమ్మెయిన్
బిలువని పేరఁటం బరిగి ప్రేమముతోఁ గనుఁగొందు గావునన్
జలరుహనేత్ర యీహయనిశాచరవీరునిచావు చూడఁగా
వలసి యతిప్రయత్నమున వచ్చితిఁ జూచితిఁ జాల మెచ్చితిన్. 326

ఉ. ఓశతపత్రనేత్ర కరుణోదయనందకుమార దేవతా
ధీశునకైన మార్కొని జయింపఁగరాని బలాఢ్యుఁడైన యీ
కేశిని జిత్రయుద్ధమున గీటణఁగించితి గానఁ బెంపుతోఁ
గేశవనామకంబు గలిగించితి నీకు జగత్ప్రసిద్ధిగన్. 327

ఉ. నిక్కముగాఁగఁ గంసునకు నీకును నాలుగుమూడునాళ్లలో
నక్కజమైన యుద్ధ మగునప్పుడు వానికి బూని భూపతుల్
స్రుక్కక యొండఁజేనియును రూపఱిపోయెద రట్టివైభవం
బొక్కటియుం గనుంగొనఁగ నుత్సవ మేర్పడ నేగుదెంచెదన్. 328

వ. నీకు నభ్యుదయం బగుఁ బోయివచ్చెద నని నారదుండు పోయె నంతట. 329

అక్రూరుండు వ్రేపల్లెకువచ్చి భగవత్సందర్శనంబు సేయుట.

మ. అరదం బెక్కి ప్రమోద మేర్పడఁగ నయ్యక్రూరుఁ డేతెంచుచున్
బరమాహ్లాదము భక్తియుక్తియును దాత్పర్యంబుఁ జిత్తంబులోఁ
బెరయన్ గృష్ణునిఁ బుండరీకనయనున్ బీతాంబరున్ ధారుణీ
ధరునిన్ జూడఁగ నేడుగల్గెను గృతార్థంబయ్యె నాజన్మమున్. 330

సీ. తలఁచినమాత్రఁ బాతకముల నెడఁబాపు సుజనవత్సలు నేడు చూడఁగలిగె
బ్రహ్మాదులకునైనఁ బ్రణుతులకోపనిమురవిరోధికి నేడు మ్రొక్కఁగలిగె
నఖిలవేదాంతవిద్యారహస్యంబుల ప్రౌఢతో నేడు మాటాడఁగలిగెఁ
బ్రాపంచికముఁ దృణప్రాయంబు గావించు ప్రభువుమన్నన నేడు పడయఁగలిగె
తే. సత్త్వగుణలేశములచేత జగముఁ గాచు
పురుషవర్యుండు నను నేడు ప్రోవఁగలిగె
నెంత భాగ్యోత్తరుఁడనొకో యేను గమల
నాభుసేవించి భక్తి యొనర్పఁగలిగె. 331

= వివశతను. 325 అంభోదపథంబునన్ = ఆకాశమార్గమున, బోరునన్ = మిక్కిలి. 328 అక్కజము = అధికము, స్రుక్కక = వెనుకదీయక, బెరయన్ = నిండుకొనఁగా. 331 ఓపని = అనువుపడని, ప్రౌఢ = ప్రౌఢుఁడు, ప్రాపంచికమున్ = ప్రపంచమునందలి వ్యవహారమును.

వ. అని యివ్విధంబున విష్ణుభక్తియుక్తం బైనడెందంబు పరమానందంబునం బొందఁ దదనులాపంబులు చింతించుచు నరిగి యరిగి నందగోకులంబునకువచ్చె నంత. 332

చ. పడమటివంకఁ గ్రుంకఁ జను భాస్కరబింబముఁ దూర్పుకొండపైఁ
బొడిచినచంద్రమండలముఁ బొల్పెసలారెఁ బయోజసంభవుం
డెడపకరాసిమాసగతు లెక్కవతక్కువ లైనకాలముల్
తడఁబడు నంచుఁ దూస్చునెడఁ ద్రాసునఁ దేలెడు చిప్పలో యనన్. 333

వ. ఇట్టి సాయంకాలసమయంబున రామకృష్ణులు వల్లవకుమారసమేతులై పసులకదుపుల నెల్లను గోష్ఠంబునకుఁ దెచ్చి తమతమ వెరవులం గుదురఁ ద్రోలి దుగ్ధదోహనంబునకు సమకట్టుచున్న సమయంబున. 334

మ కనియెన్ భాగవతోత్తముండు త్రిజగత్కల్యాణవర్ధిష్ణునిన్
వనజాతాసనవాసవప్రభృతిదేవప్రాభవాధిష్ణునిన్
ఘనగర్వాంధనిశాచరేంద్రవరభాగ్యప్రక్రియాజిష్ణునిన్
కనదంభోధరకృష్ణునిన్ సుజనరక్షాతృష్ణునిన్ గృష్ణునిన్. 335

మ. లలితాంభోరుహపత్రనేత్రుఁ గరుణాలంకారు నాజానుబా
హులతాశోభితుఁ బీతవస్త్రకటిభాగోదగ్రుఁ గస్తూరికా
తిలకున్ మండితమందహాసవదనున్ దేదీప్యమానప్రభా
కలితున్ భూషితవన్యపుష్పుఁ ద్రిజగత్కల్యాణపారీణునిన్. 336

సీ. అరుణారుణచ్ఛాయ లగుపాదములు నేల సూఁది చక్కఁగ నిలుచున్నవానిఁ
బరిమళించుచునున్న విరితెల్లదామర నెలమితో నవతంస మిడినవాని
గోధూళిపాదివినకుండలంబులతోడ నింద్రనీలచ్ఛాయ నెసఁగువాని
వక్షంబునందు శ్రీవత్సచిహ్నము ప్రక్కవ బెడఁగుగా వనమాల యిడినవాని

తే. పేరుకొని లేఁగటావులఁ బిలిచి పిలిచి, పిచ్ఛలించుచుఁ గ్రేపుల విడుచువాని
క్షీరకలశంబు నుబ్రాళ్లఁ జేతఁబట్టి, యమరు గోపాలకృష్ణు నల్లంతఁ గాంచె.

332 అనులాపంబులు = మాటిమాటికి మాటలాడుటలు. 333 ఎడపక=ఎడపడక. 334 దుగ్ధదోహనంబునకున్ = పాలుపిదుకుటకు. 335 వర్ధిష్ణునిన్ = వృద్ధిపొందించుశీలముగలవానిని, వనజాతాసన = బ్రహ్మ, ప్రాభవాధిష్ణునిన్ = ప్రభుత్వము నధిష్ఠించియుండువానిని, ప్రక్రియా = అధికారము, జిష్ణునిన్ = జయించు శీలముగలవానిని, కనదంభోధరకృష్ణునిన్ = ప్రకాశించునట్టి మేఘమువలె నల్లనైనవానిని, తృష్ణునిన్ = ఆసక్తిగలవానిని. 336 అంభోరుహపత్ర = తామరరేకులవంటి, ఆజానుబాహులతా = మోఁకాళ్లనుతాఁకునట్టి చేతులనెడుతీఁగలచేత, పీతవస్త్రకటిభాగోదగ్రున్ = పచ్చని వస్త్రముగల పిఱుఁదులచేత ప్రకాశించువానిని, మండిత = అలంకరింపఁబడిన, దేదీప్యమానప్రభాకలితున్ = మిక్కిలి వెలుఁగునట్టి కాంతితో కూడుకొన్నవానిని, వన్య = అడవియందుఁబుట్టిన, 337 అరుణారుణ = సూర్యునియెఱుపువంటి యెఱుపుగల, విరి = వికసించిన, అవతంసము = శిరోభూషణముగా, కుండలంబులతోడన్ = ముంగురులతో, ప్రక్కన్ = పార్శ్వమునందు, పిచ్ఛలించుచున్

వ. మఱియును. 338

క. కైలాసనగమునందును, గ్రాలెడుప్రావృట్పయోధరముచందమునన్
లాలితకటిభాగంబున, నీలాంబర మమరు రామునిం బొడగాంచెన్. 339

వ. ఇవ్విధంబున నయ్యిరువురం బొడగాంచి యక్రూరుండు. 340

మ. భగవంతుం డగువిష్ణుదేవుఁడు మహీభారంబు వారింపఁగా
జగతీమండలి రామకృష్ణు లనఁగా జన్మించె నీమూర్తులై
జగదేకస్తుతిపాత్రులన్ భువనరక్షాదక్షులన్ సంతసం
బిగురొత్తం గనుఁగొంటి నాకొదవె కాదే జన్మసాఫల్యముల్. 341

వ. అని తలంచి దంతురీభూతపులకితశరీరుండై రథంబు డిగ్గి వినయసంభ్రమభక్తి
తాత్పర్యంబులు చిత్తంబునం బెనంగొనవచ్చి దామోదరునకు సాష్టాంగదండ
ప్రణామంబుచేసిన. 342

క. బలి యవని దానధారా, జలములు చిలికించి యతని శతమన్యునిగాఁ
నిలిపి కులిశాబ్జరేఖలు, గలశ్రీహస్తములు నెత్తి కౌఁగిటఁజేర్చెన్. 343

వ. తదనంతరంబ గాందినేయుండు రౌహిణేయునకు నభివాదనంబుచేసిన నతండును
నట్లగారవించి కుశలం బడిగి యర్ఘ్యప్రకారంబుల మన్నించి యాత్మీయమంది
రాంగణంబున నొక్కరమ్యప్రదేశంబున నమ్మువ్వురుం గూర్చుండి యిష్టసల్లాపం
బులు సేయుచుండి తగుతెఱంగున మజ్జనభోజనంబులు దీర్చి పథశ్రాంతివలననైన
బడలిక తమ కరుణామృతసేచనంబుల నపనయించి యతనితోడ మధురాపురం
బునఁ బుట్టినవిశేషంబు లడుగుటయుఁ జక్రధరునకు నక్రూరుం డిట్లనియె. 344

తే. నీవు సర్వజ్ఞమూర్తివి నీకుఁ దెలివి
పడని యదియేమి యున్నది పద్మనాభ
యయిన నావిన్నపం బెల్ల నాదరించి
వినుము నీచిత్త మటమీఁదిపనులు నడప. 345

వ. అని పలికి కంసుండు నారదప్రచోదితుండై యాదవసభామధ్యంబున దేవకీవసు
దేవుల నుదాసీనంబు లాడుటయు పితృగౌరవంబు విచారింపక యుగ్రసేనుని
నిగళప్రాప్తునింజేసి కారాగృహంబున నునుచుటయును తనతోడ బంధుద్రోహం
బునేయ విచారించుటయు నద్దురాత్ముని దుర్మంత్రంబున నుపాయసంబులు గొని

= త్వరపడుచు. 339 ప్రావృట్పయోధరము = వానకాలపుమబ్బు. 342 దంతురీభూత = ఎగుడు దిగుడుగానైన. 343 శతమన్యునిఁగాన్ = ఇంద్రునిఁగా, కులిశాబ్జరేఖలు = వజ్రమువలెను కమలమువలెను కనఁబడుగీఱలు. 344 గాందినేయుండు = అక్రూరుఁడు, అభివాదనంబు = నమస్కారము, పథశ్రాంతి = మార్గశ్రమము, సేచనంబునన్ = తడుపుటచేత, అపనయించి = పోఁగొట్టి. 346 ప్రచోదితుండు = ప్రేరేపింపఁబడినవాఁడు, ఉదాసీనంబులు = చెప్పరానిమాటలు, నిగళప్రాప్తునిన్ = సంకెళ్లువేయఁబడినవానిఁగా, విచారించుట = ఆలోచించుట, దుర్మంత్రంబు = దురాలో

ధనుర్యజ్ఞవ్యాజంబున నందాదిగోపకులతోడఁ దమ్ముం బిలువవచ్చుటయును
విన్నవించిన నాప్రపంచవేది యతని కిట్లనియె. 346
క. నీ విపుడు నాకుఁ జెప్పిన, యీవచనములెల్ల నేను నెఱుఁగుదు నక్రూ
రా వినుము కంసు నసువులు, లేవనియుండుదువు గాని లెక్కింపకుమీ. 347
తే. నీవు మెచ్చంగ నెల్లుండి నేను గంసు, ప్రాణములు గొని మానవప్రతతులెల్ల
నుల్లసిల్లంగ భూమికి నుగ్రసేనుఁ, బట్టభద్రునిఁ జేసెదఁ బ్రాభవమున. 348
ఉ. ఎల్లి ప్రభాతకాలమున నిచ్చటఁ గల్గిననెయ్యిపాలు కా
వళ్ల సమర్చికొన్చవఁగ వల్లవులన్ సమకట్టి సంబరం
బెల్లవిధంబులన్ మెఱయ నేనును నీవును నందశౌరులున్
గొల్లలలోనఁ బెద్దలనుఁ గూడి రయంబునఁ బోద మర్థితోన్ 349
వ. అనిపలికి యా రాత్రి నందుమందిరంబున నందఱు వసియించి మఱునాఁడు ప్రభా
తసమయంబునఁ గాలోచితకృత్యంబులుదీర్చి దధిక్షీరాజ్యాద్యుపాయనంబుల
తోడం దగువారిముందర ననిపి యక్రూరుండు సారథిగా బలభద్రసహితం
బుగా రథారోహణంబుచేసి చనునప్పుడు. 350

గోపికలు శ్రీకృష్ణవిరహభీతలై చింతించుట.

ఉ. అచ్చటిగోపభామలు మురారిప్రయాణము చూచి యెంతయున్
ముచ్చట లగ్గలింప మరుమోహనబాణవిభిన్నచిత్తలై
వెచ్చనియూర్పులు న్నిగుడ వేదనలం దురపిల్లి కన్నులన్
బిచ్చిలుబాష్పవారిఁ దఱబింకపుఁజన్నులు దొప్పఁదోఁగఁగన్. 351
క. విరహాగ్నివలన దేహము, లరవరలై హస్తభూషణావళులెల్లన్
హారిఁ గోరి జాఱిపడఁగా, నరుదుగ నొకచోటఁగూడి యందఱుఁ దమలోన్.
ఉ. ఇందునిభాస్యలార మన కెల్ల మనోహరమూర్తియైన యీ
నందతనూభవుండు కరుణారస మించుకయైనలేక తా
నిందఱఁగూడి యామధుర కిచ్చ మెయిం జనుచున్నవాఁడు. సొం
పొందఁగ వీనితోఁ గలసియుండుట కింకొకనాడు గల్గునే. 353
ఆ. పౌరసతుల సరసభాషామృతంబుల, సోన లితనిచెవులసోఁకె నేని
గొల్లసతులతోడి కూరిమి దలపోసి, యితఁడు చౌకసేయ కేలమాను. 354
ఆ. ఏమిసేయువార మీతనిఁ బెడఁబాసి, కంతుసాయకముల గాసిపడక

చన, వ్యాజంబునన్ = నెపముచేత, ప్రపంచవేది = సర్వము తెలిసినవాఁడు. 347 అసువులు = ప్రాణములు. 349 ఎల్లి = రేపు, సంబరంబు = వేడుక. 351 అగ్గలింపన్ = అతిశయింప, విభిన్న = మిక్కిలి భేదిల్లిన, దురపిల్లి = శోకించి, పిచ్చిలు = ప్రవించు, బింకపు = బిగువులైన, తొప్పఁదోఁగఁగన్ = మిక్కిలి తడియఁగా. 352 అరవరలు = కృశించినవి. 354 సోనలు = ధారలు, చౌక = అలక్ష్యము. 355 కంతుసాయకములన్ = మన్మథుని బాణములచేత.

పడఁతులార యెట్లు బ్రతుకువారము దైవ, మేల వాపె నొక్కొ యితని మనల.

తే. నందసూనుండు పౌరాంగనావిలాస, నిగళములఁ జిక్కి యచ్చట నిలుచుఁగాక
యిచటి కేటికిఁ దావచ్చు నుచితవాక్య, చతురవచనలు లేని గొల్లతలకడకు. 356

క. ఈరీతి మనకు విరహము, ప్రేరేప యశోదపట్టిఁ బెడఁబాపిన యీ
క్రూరుని నక్రూరుం డని, యేరీతిం బిలువవచ్చు నింతులు వినరే. 357

తే. కొండఱము పోయి కృష్ణుని కొంగువట్టి
యాఁగి మము నిట్లు విరహాగ్నిఁ గ్రాఁగఁజేసి
యేలపోయెదు మము డించి యేము వత్తు
మనిన మనపెద్ద లచట నేమందురొక్కొ. 358

ఆ. మాధవుండు లేని మనగొల్లపల్లియ, నేడు మొదలుగాఁగ నెలఁతలార
చిన్నవోయియుండుఁ జెల్లఁబో యీదైవ, మెంతకీడుచేసె నిపుడు మనకు. 359

వ. అని యిట్లత్యంతవిరహవ్యథాధీనహృదయ లగుచు ఘోషకాంతలు ధేనుకాంతకు వలనుచూచుచు దృష్టి కగోచరం బగుటంజేసి మగిడి తమతమనివాసంబులకువచ్చి యథాప్రకారంబుల నుండి రంత. 360

ఆక్రూరునకు యమునానదీజలమునందు శ్రీకృష్ణభగవంతుఁడు ప్రత్యక్షమగుట

క. సారథియై యక్రూరుఁడు, తేరితురంగముల నధికతీవ్రతఁ బఱపన్
వారలు మధ్యాహ్నమునకు, బోరనఁ గాళిందిదరికిఁబోయి మునీంద్రా. 361

క. అరదము డిగి యక్రూరుఁడు, హరితో మాధ్యాహ్నికాదు లగుకృత్యంబుల్
పరిపాటిఁ దీర్చివచ్చెద, నరగడియకు మీరు నిలువుఁ డని చని భక్తిన్. 362

ఉ. ఆనదిలోపల స్మునిఁగి యాచమనం బొనరించి నిశ్చల
ధ్యానసమాధినుండి పరతత్త్వమహాత్త్వము నాసికాగ్రసం
ధాననిరీక్షణంబుగ నొనర్చుచు వెండియుఁ దీర్థమాడినన్
మానుగఁ గానవచ్చెఁ బరమం బగువైష్ణవతత్త్వ మేర్పడన్. 363

సీ. కుందేందుధవళితాంగుని నీలపరిధానపరిశోభితునిఁ గదంబప్రసూన
వనమాలికాభూషితుని రత్నకుండలాంచితగండమండలు నతుల వికసి
తాంభోజదళనేత్రు రంభాదిదేవాంగనాజనస్తోత్రు ఫణాసహస్ర
భాసితు వాసుకిప్రముఖనానాపన్నగేశ్వరపరివృతు నిద్ధచరితు

తే. ముసలలాంగలపాణిత మోఘగుణప్ర, శస్తు నాద్యు ననంతు సమస్తభువన
భారవహుబలభద్రునిఁ బరమపురుషు, దివ్యతేజోవికాససందీప్తుఁ గాంచె. 364

---

356 నిగళములన్ = సంకెళ్లయందు. 358 ఆఁగి = నిలిపి, క్రాఁగన్ = తపింప. 359 చెల్లఁబో = అయ్యో.
361 బోరనన్ = క్రమముగా. 362 పరిపాటిన్ = క్రమముగా. 363 నాసికాగ్రసంధాననిరీక్షణంబుగన్ = ముక్కుమొనను గూర్చిన చూపుగలుగునట్లుగా. 364 కుందేందు ధవళితాంగునిన్ = మల్లెపువ్వులవలెను చంద్రునివలెను తెల్లనైన దేహముగలవానిని, పరిధాన = కట్టువస్త్రముచేత, కదంబప్రసూన = కడిమిపువ్వులచేనైన, అంచితగండమండలున్ = ఒప్పిదములైన గండస్థలములు

వ. మఱియు నాబలభద్రుని యుత్సంగంబున నతసీకుసుమవర్ణుండును వనమాలావిరాజితుండును పీతాంబరధరుండును నై శక్రచాపతటిన్మాలికాపరిశోభితంబైన నీలమేఘంబుచందంబున నున్నకృష్ణునిం బొడగాంచి పులకదంతురాంచితశరీరుండై నాసికాగ్రంబున దృష్టినిలిపి పెద్దయుం బ్రొద్దుచూచి సంశయాద్భుతచిత్తంబున లేచి బహిఃప్రదేశంబునం జూచిన. 365

ఆ. తేరిమీఁద నధికదివ్యతేజోవిలా
సముల నున్న రామచక్రధరులఁ
దెలియఁ జూచి మఱియు సలిలంబులోపల
మునిఁగి కాంచెఁ దోంటిమూర్తి యుగము. 366

చ. కనుఁగొని యద్భుతంబును వికాసము భక్తియుఁ జెంగలింప న
య్యనఘుఁడు యోగదృష్టిఁ బరమార్థమహామహిమాఢ్యులైన యా
ఘనులవికాసమూర్తు లొడికంబుగఁ గన్గొని వారియందు నె
మ్మనమున యందు నొందఁగ నమర్చి కడుం దడ వుండి పెంపుతోన్. 367

వ. మనోమయంబులైనగంధపుష్పధూపదీపనైవేద్య నమస్కారాద్యుపచారంబులు గావించి కృతార్థుండై జలంబులు వెడలి దామోదరుపాలికివచ్చి గమనంబునకు సంభ్రమించుచున్నయక్రూరునకుఁ జక్రధరుం డిట్లనియె. 368

క. నీవదనంబు వికాసము, శ్రీవెలయుచు నున్న దిపుడు చెచ్చెర యమునా
పావనజలంబులోపల, భూవినుతవిశేష మేమి పొడగంటివొకో. 369

చ అనవుడు గాందినీతనయుఁ డమ్మురమర్దనుఁ జూచి నీవెఱుం
గని పని యేమియున్నది జగన్నుత నన్నుఁ గృతార్థుఁ జేయఁగా
మనమునఁ గల్గి యీసలిలమధ్యమునం దటువంటి నీపు రా
తన మగుదివ్యమూర్తి విదితంబుగఁ జూపితి వద్భుతంబుగన్. 370

క. నీకరుణ యివ్విధంబున, నేకొఱఁతయు లేక యున్న యేను దురాత్మం
డై కపటవృత్తు లుడుగని, యాకంసునిఁ గొలిచియుండ నర్హుఁడ నైతిన్. 371

ఆ. వలసినట్లు తనకు వర్తింపఁగాఁ జెల్ల, దొడలి సుఖము లాసపడఁగరాదు
పరులఁగొలిచి కుడిచి బ్రతికెడుఁవాఁడు జీ, వన్మృతుండు వాఁడె వారిజాక్ష. 372

గలవానిని, వికసిత = వికసించిన, ఇద్ధ = ప్రకాశించునట్టి. 365 ఉత్సంగంబునన్ = ముందఱిభాగమునందు, శక్రచాపతటిన్మాలికాపరిశోభితంబు = ఇంద్రధనుస్సుచేతను మెఱుపుచాలుచేతను ప్రకాశించునది, అద్భుత = ఆశ్చర్యమునొందిన. 367 చెంగలింపన్ = హెచ్చఁగా, ఒడికంబుగన్ = చక్కఁగా, వారియందున్ = సిద్ధులో. 369 వికాసము = తేటదనము. 370 విదితంబుగన్ = తెలియఁబడునట్లు, అద్భుతంబుగన్ = వింతగా, 372 జీవన్మృతుండు = బ్రతికియుఁ జచ్చిన

వ. అని యిట్లు పలుకుచున్న యతనిచిత్తంబున నున్నఖేదం బుడిపి నారాయణుండు మన్నించె నిట్లు వారలు రథారూఢులై యచ్చోటుగదలి సాయాహ్నకాలంబునకు మధురాపురంబున కరిగి రప్పుడు సీరిచక్రుల కక్రూరుం డిట్లనియె. 373

ఆ. అరదమెక్కి మీర లరుగుదెంచినఁ గంసుఁ, డలిగి నన్ను నేమిరయినఁ బలుకుఁ
గానఁ బాదచారులై నడతెందు మీ, రుపదలెల్లఁ గొనుచు నిపుడు పురికి.

వ. మీరు దేవకీవసుదేవులం బొడగనుటకై తదీయనివాసంబునకుఁ బోయిన మీమీఁదివిరోధంబున నావృద్ధదంపతుల కద్దురాత్ముం డైనకంసుం డుపద్రవంబు సేయందలంచుఁ గావున నవ్విధంబు పరిహరించునది యని నిర్దేశించి యామంత్రితుండై కంసుపాలికిం జని తనపోయివచ్చినవృత్తాంతంబును రామదామోదరానుగమనంబునుం జెప్పి నిజనివాసంబునకుం జనియె నంత. 375

—శ్రీకృష్ణుండు మధురాపురంబుఁ బ్రవేశించి రజకుని వధించి చలువవలువలు గొనుట—

ఉ. గోపకుమారకుల్ బలసి కొల్వఁగఁ గృష్ణుఁడు సీరపాణితో
నాపురిరాజమార్గమున నంచితమోహనదివ్యమూర్తియై
యేపున మత్తదంతిగతి నేగుచునుండెను భక్తిసంభ్రమ
స్థాపితచిత్తులై నిలిచి సర్వజనంబులుఁ జేరి చూడఁగన్. 376

క. చనుదెంచుచున్న సమయం, బున నొకరజకుండు మడుఁగుపుట్టంబులు కం
సునినగరికిఁ గొనిపోవఁగఁ, గనుఁగొని వస్త్రములు దనకుఁ గట్టఁగ నడిగెన్. 377

క. నీచగుణవర్తి గావున, నాచాకి వివేకహీనుఁడై మురవైరిన్
జూచి నిరసించి మదమున, నేచినదుర్వాక్యపరణి నిట్లనిపలికెన్. 378

మ. విను మాయేలికకంసుఁ డీవచనముల్ విన్నన్ నినున్ బ్రాణముల్
గొను గోపాల మదించి గోధనములన్ గోల్పోయెదో పోయెదో
యనుచుం బల్కినశౌరి కోపహృదయుండై తచ్ఛిరం బుద్ధతిన్
దునియంగొట్టెఁ బళాకహస్తనిహతిన్ దోరంబు లీలాగతిన్. 379

తే. సీరపాణికి నందులో జిలుఁగువన్నె, పట్టుపచ్చడ మొక్కటి గట్టనిచ్చి
పసిఁడి చెఱఁగులపచ్చనిపచ్చడంబు, తాను ధరియించెఁ గృష్ణుఁ డుద్దండమునను.

వ. తక్కిన వస్త్రంబు లన్నియు వల్లవకుమారుల కొసంగి పుష్పలావికగృహంబునకుంబోయి తమకు ముడువందగిన సురభికుసుమనికరంబు లడిగిన వాఁడు భయ

వాఁడు. 373 ఖేదంబు = విచారమును. 374 నడతెందు = రండు, ఉపదలు = కానుకలు. 375 పరిహరించునది = మానుకోవలసినది, నిర్దేశించి = చెప్పి, ఆమంత్రితుండు = సెలవుపొందినవాఁడు. 376 బలసి = చుట్టుకొని, ఏపునన్ = విజృంభణముతో, మత్తదంతిగతిన్ = మదపుటేనుఁగువలె. 377 రజకుండు = చాకలవాఁడు, మడుఁగు పుట్టంబులు = చలువవస్త్రములు. 378 నిరసించి = తిరస్కరించి, ఏచిన=మీరిన - తనయధికారమునకు మించినయనుట. 379 ఏలిక = ఏలినవాఁడు-రాజు, ప్రాణముల్ గొనున్ = చంపును. 380 జిలుఁగువన్నె = చిత్రవర్ణముగల, ఉద్దండమునన్ = ఉద్ధతితో. 381 పుష్పలావిక=పువ్వులవానియొక్క, సురభి=పరిమళముగల, హుంకరించి=

భక్తితాత్పర్యంబులతోడ మోఁకరించి కరంబులు నేలనూఁది నమస్కరించి పరి
మళమిళితంబు లైనపూవుదండ లొసంగి వారిజాక్షున కిట్లనియె. 381

ఉ. దేవా దేవరవంటివారు కరుణాదృష్టిన్ ననున్ బుణ్యునిన్
గావింపఁగఁ దలంచి పుష్పములకుం గామించి యేతెంచి నా
రివేళన్ మిముఁ బూజసేయఁగలిగెన్ హేలావినోదాత్మ నా
సేవల్ గైకొనుమంచు మ్రొక్కినఁ గృపాచిత్తంబునన్ గృష్ణుఁడున్. 382

క. అతనికిఁ గులాభివృద్ధియు, నతులితమోక్షంబుఁ గలుగునట్టివరంబుల్
ధృతి నొసఁగి శౌరి యామంత్రితుఁడై పురవీథి నరుగుదేరఁగ నెదురన్. 383

శ్రీకృష్ణుండు తనకు పరిమళగంధం బొసంగిన కుబ్జను సుందరాంగిగాఁ జేయుట.

ఉ. దేవకిపట్టి గాంచెను ధృతిన్ మృగనాభియు హైమవారియున్
గోవజవాదియుం బునుఁగుఁ గుంకుమపంకముఁ గప్పురంబుఁ గ్రొ
త్తావులు పిక్కటిల్లఁగఁ గదంబముగూర్చినచందనంబు హే
లావిధిఁ జంద్రకాంతపుశిలామయపాత్రికఁ దెచ్చుజవ్వనిన్. 384

వ. ఒక్కకుబ్జకాంతం గనుంగొని చందనం బడుగుటయు నయ్యిందువదన ముకుం
దునిసౌందర్యంబు మెచ్చుచు నిట్లనియె. 385

సీ. నిత్యకృత్యంబుగ నేరుపుతో నేను దిగిచినగంధంబు మృగమదంబు
మొదలుగాఁ బరిమళంబులు కదంబముగూర్చి పూడిదగాఁగఁ గంసునికినిచ్చి
కడలేనిమన్ననల్ గైకొనునన్ను నీ విట్లడుగంగవా కాని యెల్లవారు
వినియుండుదురు మీరు వేడుకపడియున్న నీరానివస్తువు లేమిగలవు
ఆ. నాకు మిమ్మువంటిలోకోత్తరుల కియ్యఁ, గలిగె నింతకంటె ఘనతగలదె
యనుచుఁ గోరలోనిఘనసారగంధంబు, వలసినట్ల యొసఁగె వారలకును. 386

క. తనువున నెఱపూఁతలుగా, నొనరఁగ గంధంబుఁ బూయుచుండి వినోదం
బున సల్లాపములాడుచు, వనజాక్షుఁడు కుబ్జకాంతవరచిబుకంబున్. 387

తే. తనకరాంగుళములఁబట్టి దానిపాద
యుగముపై నిజచరణంబు లొనరఁబెట్టి
నిక్కఁ దిగిచి విక్షేపణ మక్కజముగఁ
జేయుటయు మోహనాకృతిఁ జెలఁగెఁ దరుణి. 388

మోఁకాళ్లనేల మోపనిలిచి, ఊఁది = ఊని. 382 కామించి = కోరి, హేలావినోదాత్మ = లీలచే కాలముగడుపుటయందు మనసుగలవాఁడా. 384 మృగనాభి = కస్తూరి. హైమవారి = పన్నీరు, గోవ = మనోజ్ఞమైన, క్రొత్తావులు = అపూర్వవాసనలు, కదంబము = నానావిధపరిమళము, హేలావిధిన్ = విలాసముగా. పాత్రికన్ = గిన్నెయందు. 385 కుబ్జకాంతన్ = మఱుగుజ్జు దానిని. 386 తిగిచిన = తీసిన, మృగమదంబు = కస్తూరి, పూడిద = కానుక. 387 సల్లాపములు = ముచ్చటలు, చిబుకంబున్ = గడ్డమును, 388 విక్షేపణము = ఎగయనెత్తుట.

ఆ. కృష్ణుఁ గొంగుఁ గేలఁ గీలించి నేఁడు మా, యింట విడిదిచేసి యేగుఁ డెల్లి
యనిన నేఁడు దీర దరుగుము నీవంచుఁ, బలికి మాధవుండు బలుఁడుఁ దాను.

వ. ఒండొరుచేతులుప్రేసి పెద్దయెలుంగున నవ్వుచుం జని రాజద్వారంబున నున్న
ధనుశ్శాలలోపలి కరిగి యచ్చట గంధపుష్పంబుల నలంకృతంబై నకంసుని ధనువుఁ
గనుంగొని యమ్మహోత్సవంబుఁ జూచువారిచేత ధనుర్మహాత్త్వంబు విని. 390

శ్రీకృష్ణుండు కంసుని ధనుర్యాగార్థ మలంకరింపఁబడినవిల్లు విఱుచుట.

క. శ్రీపతి యాచాపముఁగొని, మోపెట్టి చెలంగ మౌర్వి మ్రోయించుచు
నాటోపంబు మెఱయఁగాఁ దెగ, వాపినల స్తకము పటురయంబున విఱిగెన్.

తే. ఆయుధాగారరక్షకు లైనవారు
కలహ మొనరింపఁ దమమీఁదఁ గడఁగుటయును
వారినందఱఁ దెగటార్చి ఘోరసింహ
నాద మొనరించెఁ బౌరజనములు వొగడ. 392

తే. అపుడు హతశేషు లగువార లరిగి కంసు, గాంచి యారామకృష్ణులు గబ్బితనము
తోడ నరుదెంచిచేసిన దుండగములు, విన్నవించినఁ బటుకోపవివశుఁ డగుచు.

ఉ. భూరినియుద్ధకౌశలము పొంపిరివోయి వెలుంగుచున్న చా
ణూరుని ముష్టికుం బిలిచి నూతనవస్తువు లిచ్చి నామదిన్
వైరము రేఁచుచున్న బలవంతుల నాబలభద్రకృష్ణులన్
మీరు వధింపుఁ డెల్లి కడుమీరిన మీభుజదర్ప మేర్పడన్. 394

ఉ. ఏపున దొమ్మినైన మఱియొక్కటి పోరుననైన వైరులన్
రూపఱఁ జేసి నాహృదయరోగము మాన్పుఁడు మీరు నేఁడు నా
కీపగదీఱఁ జేసితిరయేని మదీయవిభూతి కెల్ల మీ
ప్రాపులు కాపులై నిలుచు బ్రహ్మకునైనఁ జలింపకుండుదున్. 395

క. ఎల్లి ప్రభాతంబున మీ, మల్లురతోఁగూడి రంగమధ్యంబున మీ
రెల్లవిధంబులఁ జంపుఁడు, గొల్లపడుచులను నియుద్ధకుశలత మెఱయన్. 396

వ. మఱియుఁ గువలయాపీడం బనుగంధసింధురంబు మావంతునిచేతఁ బ్రచోదితం
బయి రంగద్వారంబున నిలిచి బలభద్రకృష్ణులు వచ్చినప్పుడె వధియింపంగల
యది సమస్తసైన్యంబులు కట్టాయితంబయి బలసి నగరివాకిటికివచ్చునది యని

391 మోపెట్టి = ఎక్కు-పెట్టి, మౌర్వి = అల్లెత్రాఁడు. 392 తెగటార్చి = చంపి, 393 హతశేషులు = చావఁగామిగిలినవారు, గబ్బితనము = గాంభీర్యము. 394 నియుద్ధకౌశలము = బాహుయుద్ధము నందలి నేర్పు, పొంపిరివోయి = అతిశయించి. రేఁచు = పెంచు. 395 దొమ్మినైనన్ = గుంపుగాఁ బోయి ఆక్రమించునట్టియుద్ధమునందైనను, ఎక్కటి = ఒంటరి, రూపఱన్ = నశింప, ప్రాపులు = తోడుపాటులు. 396 గొల్లపడుచులన్ = గొల్లపిల్లకాయలను. 397 గంధసింధురము = మదపుటేనుఁగు, కట్టాయితంబు = మిక్కిలి సిద్ధపడినది, శుద్ధాంతమందిరంబునన్ = అంతఃపురమునందు,

నియమించి కృష్ణునితో వైరానుబంధంబునకైన కోపంబు ప్రేరేప శుద్ధాంతమందిరంబునకుం జని యుచితమార్గంబుననుండి మఱునాఁడు ప్రభాతసమయంబున.

శ్రీకృష్ణబలభద్రులు కువలయాపీడం బనుగజంబును చాణూరముష్టికు లను మల్లులను జంపుట.

ఉ. తమ్ములు బంధుమిత్రులును దాను సమాత్యచయంబు రాజలో
కమ్మును బౌరులుం గొలువఁ గంసుఁడు రంగసమీపతుంగసం
చమ్మున నెక్కియుండెను విశాలసమున్నతభర్మరమ్యహ
ర్మ్యమ్ములనుండి చూడఁగఁ బురాంగనలున్ మఱి రాజపత్నులున్. 398

వ. మఱియు వసుదేవాక్రూరాదియాదవులును నందాదిగోపకులును మొదలుగా సమస్తజనంబులును సముచితప్రదేశంబులఁ జూచుచుండిరి. మల్లయుద్ధసన్నద్ధులై చాణూరముష్టికాదివీరులు మల్లప్రాశ్నికులతోడ రంగమధ్యంబు ప్రవేశించిరి. కువలయాపీడగజేంద్రంబుతోడ మావంతుండు వచ్చి రంగద్వారంబున నొలసియుండె. సమస్తసైన్యంబులును జతురంగసమేతంబుగాఁ గట్టాయితంబయియుండె. అప్పుడు రాజానుమతంబున బలసి బలభద్రదామోదరులు గోపాలకుమారులతోఁ గూడవచ్చి రంత. 399

సీ. కంసచాణూరాదికపటాయితశ్రేణి కలఁగుచు మృత్యువుగాఁ దలంప
సురపథంబుననుండి చూచి వియచ్చరౌఘము పరదైవముగాఁ దలంపఁ
గృతకృత్యు లగుదేవకీవసుదేవులు గరువంపుఁబుత్రుఁడుగాఁ దలంప
గోపాంగనాజనకోటిమోహనరూపకందర్పనిభమూర్తిగాఁ దలంపఁ
తే. గోరి యాభీరదారకకోటి తమ్ముఁ
గలసి యాడెడుచెలికానిఁగాఁ దలంప
భూమిభారావతరణుఁడై భుజగనాథ
శయనుఁ డరుదెంచె బలభద్రసహితుఁ డగుచు. 400

వ. అప్పుడు. 401

ఉ. ఏపున రామకేశవుల నెక్కటి మాఱొకని బాహుశౌర్యముల్
చూపెడుమల్లు రెవ్వ రనుచున్ జను లెల్లఁ దలంచుచుండఁగాఁ
బాపవిచారులై యచటిప్రాశ్నికవర్గము కంసుచే సను
జ్ఞాపరులై సమస్తజనసంఘములన్ వెఱఁగందిచూడఁగన్. 402

క. నారాయణుతోడను జాణూరుఁడు మఱి రోహిణీతనూజునితో దు
ర్వారబలుఁ డైనముష్టిక, వీరుఁడు యుద్ధంబుసేయ విభజించుటయున్. 403

వ. అచ్చటిపెద్ద లయ్యుద్ధులంజూచి. 404

---

398 భర్మహర్మ్యమ్ములనుండి = బంగారుమేడలలోనుండి. 399 ప్రాశ్నికులతోడన్ = సభికులతో, కలసి = కూడి. ఆభీరదారకకోటి = గొల్లపిల్లకాయలగుంపు.

ఉ. భూరినియుద్ధచాతురిని బ్రోడలుచూడఁగ ముష్టికుండుఁ జా
ణూరుఁడు వీరితో యదుతనూభవు లెంతయుఁ బిన్నబిడ్డలే
పోరెడువారలంచుఁ దలపోయుచు నుండిరి యొక్కమ్రోఁతగా
నారభసంబు కంసుహృదయంబునకుం బగయయ్యె నత్తఱిన్. 405

క. మావంతునిచేఁ బ్రేరిత,మై వెసఁ బఱతెంచి కువలయాపీడగజం
బావసుదేవతనూజుల,పై వెసఁగవియుటయు వారు పటుకోపమునన్. 406

ఉ. పొంగుచు నైపుణంబులును భూరిబలంబులు నివ్వటిల్ల మా
తంగవిషాణముల్ వెఱికి తత్క్షణమాత్రన దానిఁ జంపి ప్రో
త్తుంగతదీయదంతములు దోల నమర్చినఁ జూడ నొప్పి రా
చెంగటఁ గాలదండములు చేకొనియున్న యమద్వయం బనన్. 407

వ. ఇట్లు విజృంభించి రంగమధ్యంబున నిలిచి చాణూరముష్టికులతోడం దలపడి భద్రమూర్తులైన కృష్ణబలభద్రులు పెద్దయుం బ్రొద్దు పోరి రప్పు డన్యోన్యభుజాస్ఫాలనధ్వానంబులును సముద్దండసింహనాదంబులును సకలసామాజికానేకకలకలంబులును భేరీమృదంగతూర్యాదివాద్యఘోషంబులును వియచ్చరజయజయశబ్దంబులును దివ్యదుందుభినినాదంబులును మేదురంబయి రోదసీకుహరంబు నిండె నప్పుడు. 408

మ. హరిచాణూరునితో నియుద్ధకుశలుండై పెద్దయుంబ్రొద్దు భీ
కరవృత్తిన్ సరిపోరుచున్నసుర లాకాశంబునన్ నిల్చి యీ
దురితాత్మున్ వధియించి కంసునసువుల్ త్రుంగించవే వేగనం
చు రణోద్యుక్తునిఁ జేసినన్ నగుచు యాశోదేయుఁ డుగ్రాకృతిన్. 409

మ. చతురుండై కడకాలు బిట్టొడిసి యాచాణూరునిన్ బల్విడిన్
శతవారంబులు ద్రిప్పెఁ గర్ణముఖనాసాగర్తలన్ ఘోరశో
ణితముల్ గాఱఁగ నంగముల్ దునిసి క్షోణీమండలిన్ రాల దై
వతలోకంబు నభంబునన్ నిలిచి కైవారంబు గావింపఁగన్. 410

క. హరి చాణూరునిఁ జంపిన, కరణిన్ హలపాణిముష్టికనిశాచరునిన్
బరిమార్చి వారల కళే,బరయుగమీడ్చుచును రంగభాగమునందున్. 411

వ. తమతోడిగోపబాలురనెల్లను బలాత్కారంబునం జేతులుపట్టి రంగస్థలంబునకుం దిగిచి వారలుందామును నుగ్రసేననందనుకర్ణంబులకసహ్యంబులుసేయుచుఁ జేరెంబులు పాడుచుండి రప్పుడు కంసుండు కోపరక్తలోచనుండై తనయమాత్యులం బిలిచి యిట్లనియె. 412

405 రభసంబు = సందడి. 407 నైపుణంబులు = నేర్పులు, విషాణములు = కొమ్ములు, దోలన్ = చేతులయందు, చెంగటన్ = సమీపమునందు. 408 వియచ్చర = దేవతలవలని. 409 త్రుంగించవే = చంపవయ్యా, యాశోదేయుఁడు = యశోదకొడుకైన కృష్ణుఁడు. 410 శతవారంబులు = నూఱుమార్లు, గర్తలన్ = రంధ్రములనుండి, కైవారంబు = స్తోత్రము. 411 కరణిన్ = విధమున.

సీ. వసుదేవుఁ దేవకీవనితను జెఱసాల నునుపుఁడు మాతండ్రి నుగ్రసేను
దలనఱకుఁడు నందుఁ దక్కినగోపులనెల్లను సంకెళ్లనిడి తదీయ
గోధనంబులనెల్ల గొల్లలాడుఁడు యదువృష్ణిభోజాంధకవీరవరుల
గొట్టులనిడుఁడు గ్రక్కున నేను బలభద్రకృష్ణులఁ బోనీక గీటణంతు
తే. ననుచు సంభ్రమించి ఘనవాద్యరవములు, మొరయకుండఁ జేసి కరితురంగ
రథపదాతిచయము రావించుచున్న యా, కన్నెఱింగి కోప కలితుఁ డగుచు.

— శ్రీకృష్ణుండు కంసుని సంహరించుట. —

మ. లలిమీఱన్ హరి కంసుమంచమునకున్ లంఘించి యమ్మేటియు
జ్జ్వలమాణిక్యకిరీటముర్వరపయిన్ జాఱన్ శిరోజాతముల్
బలిమిం బట్టి వెసన్ బడందిగిచి లీలన్ వక్షమున్ మస్తమున్
నలియం బెట్టుగఁ గుప్పిగంతుగొని విన్నాణంబు గావించినన్. 414
వ. ఇట్లు విచిత్రంబుగా సకలలోకవిధ్వంసుం డైనకంసుండు ప్రాణపరిత్యాగంబు
చేసె నప్పుడు. 415
క. కురిసెన్ బువ్వులవానలు, మొరసెన్ సురదుందుభులు సముజ్జ్వలమహిమన్
బెరసెన్ గంధర్వనుతుల్, సరసన్ వినువీథియందు సంభ్రమములతోన్. 416
క. అవలీలను బలభద్రుఁడు, బవరంబునఁ గంసునసుజుఁ బరిమార్చినయా
దవవరులును నందాదులు, నవిరళసంతోషహృదయు లైరి మునీంద్రా. 417
ఆ. అంత రామకృష్ణు లవ్వసుదేవదే, వకులకడకు వచ్చి వారిపాద
పంకజాతములకుఁ బ్రణమిల్లుటయు వేడ్కఁ, గౌఁగిలించి హర్షకలితు లగుచు.
వ. కరంబులు మొగిచి నిలిచి యిట్లనిరి. 419
సీ. అనిమిషాసురకోట్లకైన నసాధ్యంబు లైనయంతేసికార్యములు మీరు
చిఱుతప్రాయంబునఁ జేయుట లెంతయు నద్భుతంబులు పుట్టినట్టి మీరు
పరమపూరుషు లబ్జభవముఖ్యులకుఁ దండ్రియగువాసుదేవునియపరమూర్తు
లగుమిమ్ముఁ బుత్రకు లనుచు మోహావేశమతులఁ జెందితిమి మీమాయఁ బలన
తే. నిట్టి మాయపరాధంబు లెల్ల మఱచి
కరుణ మెఱయ రక్షింతురు గాక యనుచుఁ
బరమవిజ్ఞానచిత్తులై భక్తినున్న
తల్లిదండ్రులఁ జూచి యాధన్యమతులు. 420
వ పెద్దయుం బ్రొద్దు గొనియాడి రప్పుడు కృష్ణుండు కృతాంజలియై మీ రిట్లు పలు
కుట కర్తవ్యంబుగాదు మాయందుఁ బుత్రస్నేహంబు వాటించి గారవింతురు
గాక యనుచు వారివివేకంబు గప్పునట్లుగాఁ దనమాయాయవనికచేత నాచ్ఛా

413 కన్నె = జాడ. 414 శిరోజాతములు=తలవెండ్రుకలు, మస్తమున్=తలయును. 415 విధ్వంసుఁడు=చెఱుచువాఁడు. 416 బెరసెన్=వ్యాపించెను, సరసన్=సమీపమునందు. 421 కర్తవ్యంబు=

డించి బంధుమిత్రపౌరజనంబుల నర్హతెఱంగుల సంభావించె నప్పుడు. 421

సీ. కంసు నంతఃపురకాంత లెంతయు దుఃఖపరవశలై వచ్చి ప్రాణవల్ల
భునికళేబరముపైఁ బొరిఁబొరిఁ బడి శోకముల ముఖంబులు నురములును మోదు
కొనుచుఁ బెద్దయుఁ బ్రొద్దు ఘనవిలాపంబులు గావించుచుండంగఁ గమలనయనుఁ
డతికృపామూర్తియై యశ్రుధారాపూరితాయతలోచనుం డగుచు వచ్చి
తే. యేడ్పు లుడిపి వారినెల్ల నర్హవిధంబులను గారవించి పుచ్చి బంధు
మిత్రసచివులెల్ల మెచ్చ జగంబెల్ల, నభినుతింప నుచితమగువిధమున. 422

ఆ. మును యయాతిశాపమున యదువంశంబు, వారలకును రాజ్యవైభవములు
చేకొనంగఁ దగవుచెల్లక యుండుట, దలఁచి తదభిలాష తనకు లేక. 423

ఉగ్రసేనుండు యాదవరాజ్యమందు పట్టాభిషిక్తుఁ డగుట.

వ. కారాగృహంబున నిగళబద్ధుండై యున్నయుగ్రసేనుని విడిపించి తదీయరాజ్యం
బున కభిషిక్తునిం జేసి యతనిచేతఁ గంసునికిఁ బరలోకక్రియలు సేయించి య
త్యంతకృపాతరంగితలోచనుండై యతని సింహాసనాసీనుం జేసి సమస్తరాజలో
కంబును గనిపించి యిట్లనియె. 424

ఉ. ఈయదువృష్ణిపుంగవులు నేనును రాముఁడు నెల్లవారలున్
బాయక నిన్నుఁ గొల్చి నిరపాయత నుండెద మింక నెన్నఁడున్
మాయెడ శంకయున్ భయము మాని పనుల్ గొనుఁ డీజగంబు ని
త్యాయతబాహుశౌర్యగతమై విలసిల్లుచు నుండఁ జేసెదన్. 425

ఆ. అనుచు నుగ్రసేను ననునయోక్తులచేతఁ
దేర్చి యపుడు వాయుదేవుఁ బిలిచి
నిర్జరేంద్రుకడకు నీవు నాపనుపున
నరిగి యమ్మహాత్ము నర్థిఁ గాంచి. 426

ఆ. యాదవులకుఁ గర్త యగునుగ్రసేనుని, కమరసభ సుధర్మ యడిగితెమ్ము
నావుడును నతండు దేవేంద్రు నడిగి సు, ధర్మఁ దెచ్చె నవనితలమునకును. 427

క. అమ్మహనీయసభామ,ధ్యమ్మున యాదవులు గొలువ హరి ప్రాపునలో
కమ్మలర నుగ్రసేనుం, డమ్మధురానగర మేలె నతులవిభూతిన్. 428

క. అనవుడు మైత్రేయుం డి, ట్లను మునివర లోకవంద్యుఁ డైనయశోదా
తనయుని శైశవశుభవ, ర్తనములు విన మిగుల నద్భుతము మది కొదవెన్.

తే. అమ్మహాత్ముఁడు తరువాత హలధరుండు
దాను నేమేమిచేసిరి తత్కథాక్ర
మములు విశదంబుగా నను క్రమముతోడఁ
జెప్పి నన్నుఁ గృతార్థునిఁ జేయుమనిన. 430

యుక్తము, యవనికచేతన్ = తెరచేత, ఆచ్ఛాదించి = కప్పి. 422 అశ్రు = కన్నీళ్లయొక్క'

చ. శరనిధిమేఖలాఖిలరసావలయప్రచురప్రతాపభా
స్కర చతురప్రబంధకవికల్పితకావ్యరసజ్ఞతాధురం
ధర జగరక్షపాలబిరుదప్రకటీకృతభూమిభృత్సభాం
తర జగనబ్బగండ వనితాజనమోహనపుష్పసాయకా. 431

క. లలితకృపారసనేత్రో, త్పలవిష్ణుపురాణసంహితశ్రవణకుతూ
హలచపలువాడ రాఘవ,విలసత్కారుణ్యలబ్ధవిగతస్పర్ధా. 432

లయగ్రాహి. శ్రీరమణపాదసరసీరుహమదభ్రమర వారిధిగభీర చటులారిబలదు
ర్వారపవమానహిత మేరునగధైర్య ఘనసారశరదభ్రబలవైరిగజవాణీ [ష్కం
పారదమరాళనిభచారుతరకీర్తియుత సూరినుత పంటకులనీరనిధిరాకా
కైరవహితప్రతిమ ధీర బసవప్రభుకుమార రిపుభంజనకుమార సుకుమారా. 433

గద్యము. ఇది శ్రీమదమరనామాత్యపుత్ర హరితసగోత్రపవిత్ర సుకవిజనవిధేయ వెన్నెలకంటి సూరయనామధేయప్రణీతంబైన యాదిమహాపురాణం బగుబ్రహ్మాండంబునందలి పరాశరసంహితయైన శ్రీవిష్ణుపురాణంబునందు: గంసుం డశరీరవాణిపలుకుల కులికి దేవకీవసుదేవులం గారాగృహంబున నునుచుటయు భూమిదేవి దేవతలతోడం జని వైకుంఠంబున విష్ణుదేవునకుం దనభారదుఃఖంబు చెప్పుటయు రామకృష్ణులజన్మంబును పూతనవధయును శకటపరివర్తనంబును యమళార్జునపాతంబును బృందావనగమనంబును కాళియాహిమర్దనంబును ధేనుకాసురవధయును ప్రలంబనిధనంబును గోవర్ధనధారణంబును రాసక్రీడావిహారంబును కేశిదనుజవినాశంబును అక్రూరుండు రామకృష్ణులమధురానగరంబునకుం దోడుకొనిపోవుటయును కంసుమరణంబును ఉగ్రసేనుని యాదవరాజ్యంబునకుం బట్టంబుగట్టుటయు నన్నది సప్తమాశ్వాసము.

పూరిత = నిండింపఁబడిన. 431 శరనిధిమేఖలాఖిలరసావలయ = సముద్రము మొలనూలుగాఁ గలసకలభూమండలమునందు. 433 పవమానహిత = అగ్నిదేవుఁడు, ఘనసార = కర్పూరముతోడను, బలవైరిగజ = ఐరావతముతోడను, పారద = పాదరసముతోడను, మరాళ = హంసతోడను, నిభ = సమానమైన, రాకాకైరవహితప్రతిమ = పున్నమనాఁటి చంద్రునిఁబోలిన.

శ్రీరస్తు.

శ్రీవిష్ణుపురాణము

అష్టమాశ్వాసము.

శ్రీమహితయాశ్రితామర
భూమీరుహ పంటవంశభూషణ సుగుణ
స్తోమ పటుప్రాభవజిత
రామభగీరథదిలీప రాఘవభూపా. 1

వ. సకలపురాణవిద్యాధురంధరుం డైనపరాశరుండు మైత్రేయున కిట్లనియె నట్లు
ఉగ్రసేనుని యాదవరాజ్యంబునకుఁ బట్టంబుగట్టి యతనిచేత ననేకయజ్ఞంబులు
సేయించుచు నెదురులేనివిభవంబుతో నుండి. 2

శ్రీకృష్ణబలరాములు సాందీపునియొద్ద విద్యాభ్యాసంబు నేసి సాందీపునికి మృతపుత్రుని బ్రదికించియిచ్చుట.

ఆ. ముసలచక్రధరులు మొదమొప్ప విద్యార్థు, లై యవంతిపురికి నరిగి వేద
శాస్త్రనిరతుఁ డైనసాందీపుని న్నిజా, చార్యుఁగా వరించి సరసమతుల. 3

క. అఱువదినాలుగువిద్యలు, నఱువదినాలుగుదినంబులందుఁ గ్రమముతో
నెఱిఁగిన సాందీపుఁడు కడు, వెఱఁగుపడి తదీయమతి వివేకంబులకున్. 4

తే అద్భుతమనస్కుఁడై యున్నయట్టి గురునిఁ
జూచి మీకెద్ది యిష్టంబు సుజనవినుత
తత్ప్రయోజనములు గురుదక్షిణలుగఁ
జేసెదము చెప్పుమనుటయుఁ జెలఁగి యతఁడు. 5

తే. ఈలవణసాగరముపొంత నీప్రభాస
మనుమహాతీర్థమున మృతుఁడయ్యె నాసు
తుండు కడుబాలుఁ డాసుతుఁ దోడితెచ్చి
నాకుఁ గృపసేయవలయు మన్ననల ననిన. 6

ఉ. బోరన నస్త్రశస్త్రములు పూని రయంబున నేగుఁదేరఁగా

---

1 అమరభూమీరుహ = కల్పవృక్షమా. 3 ముసలచక్రధరులు = బలరామకృష్ణులు.
5 అద్భుతమనస్కుఁడు = ఆశ్చర్యము నొందినమనసు గలవాఁడు, చెలఁగి = సంతోషించి.
6 పొంతన్ = సమీపమున, మన్ననలన్ = గౌరవములతో, 7 బోరనన్ = తటాలున.

వారిధి భీతినొంది యదువర్యులఁ గాంచి ధరామరాత్మజుం
దారుణశంఖరూపమున దైత్యుఁడు పంచజనాభిధానుఁ డీ
నీరుననుండి చంపె నని నిక్కముగా నెఱింగించిపోయినన్. 7

క. శరనిధి చొచ్చి ముకుందుఁడు, సరభసగతి నరిగి పంచజనరాక్షసునిం
బరిమార్చి తదస్థిభయం, కరనాదముతోడ మెఱయఁగాఁ జేయుటయున్. 8

క. ఆనాదము దానవులకు, హానియు నాదిత్యవరుల కభివృద్ధియునై
మానుగ నయ్యదువర్యుఁడు, తా నరిగి రణమున దండధరు నోర్చి వెసన్. 9

తే. యాతనాగతుఁడై నరకాంతరమునఁ, బూర్వదేహంబుతో నున్నభూసురేంద్ర
బాలకునిఁ దెచ్చి గురుని కర్పణముచేసి, యెలమితో మధురాపురి కేగుదెంచె.

జరాసంధుండు పదునెనిమిదిమాఱులు మధురాపురముపై దండెత్తివచ్చి యోడిపోవుట.

వ. అంత జరాసంధుండు కంసుభార్య లయినయస్తిప్రాప్తులు తనదుహితలగుటం జేసి పుత్రికారత్నంబుల వైధవ్యంబు మనంబు నెరియించినఁ గృష్ణుతోడివిరోధంబున బలిప్రముఖం బయిన మాగధబలంబులో నిరువదిమూఁడక్షౌహిణులతోడ మధురాపురంబుపై విడిసిన నల్పపరివారంబుతోడఁ బురంబువెడలి రామదామోదరులు ప్రతిబలంబుతో మహాఘోరయుద్ధంబుసేయ సమకట్టుచున్న నమరపథంబుననుండి. 11

తే. దారుణాక్షయబాణతూణీరములును
శార్ఙ్గధనువును గదయును సన్నిధాన
మైన హరిపూనె ముసలంబు హల మునింగి
నుండివచ్చిన బలభద్రుఁ డొనరఁ దాల్చె. 12

తే. ఇట్లు దివ్యాస్త్రములు పూని యేవు మిగిలి
యాజరాసంధుతోడ మహారణంబు
చేసి దర్పించి కడుఁబరాజితునిఁ జేయు
టయును నతఁ డోడిపాఱె మహాభయమున. 13

వ. ఇవ్విధంబున నతండు యాదవులతోడ బద్ధవైరుండై పదునెనిమిదిమాఱు లెత్తి వచ్చి సంగ్రామంబుచేసి రామకృష్ణులచేత నోటువడిపోయె నంత. 14

---

8 శరనిధి=సముద్రము, తదస్థి=వానియెముక. 9 ఆదిత్యవరులకున్=దేవతాశ్రేష్ఠులకు, మానుగన్=ఒప్పిదముగా, ఓర్చి=ఓడించి - గెలిచి, వెసన్=శీఘ్రముగా. 10 యాతనాగతుఁడు=తీవ్రవేదనను పొందినవాఁడు, ఎలమితోన్=క్షేమముతో. 11 వైధవ్యంబు=విధవాత్వము, ఎరియించినన్=సంతాపము నొందఁజేయఁగా, అమరపథంబు=ఆకాశము. 12 దారుణ=భయంకరములైన, తూణీరములు=అమ్ములపొదులు, నింగి=ఆకాశము. 13 ఏవు=విజృంభణము, దర్పించి=గర్వించి, పరాజితునిఁ జేయన్=ఓడఁగొట్టఁగా. 14 ఎత్తి=దండెత్తి, ఓటువడి=అపజయము

ద్వారకానిర్మాణ కాలయవనవధ ముచికుందానుగ్రహాదివివరణము.

సీ. కల్పాంతకాలభీకరమూర్తి యగుకాలయవనుఁడు నానొక్కయవనవిభుఁడు
నారదమునిచేతఁ బ్రేరితుండై మ్లేచ్ఛకోటిసహస్రంబు గొలువ మథుర
పై దండువెడలి యుద్భటశక్తి నేతెంచుచుండుటఁ దెలిసి దామోదరుండు
చటులశౌర్యుఁడు జరాసంధునిపగమీఁద నిదియుఁ బాటిల్లె నింకెట్టులోర్వ
తే. వచ్చు నేరికి సాధింపవశముగాని, దుర్గ మొక్కటి గావింతు దుష్టశాత్ర
వుల కజేయంబుగాను నజ్జలధిలోన, ననుచుఁ దలపోసి యాలవణాబ్ధియందు.
వ. ద్వాదశయోజనవిశాలంబై ప్రాకారవప్రమహోద్యానతటాకానేకసుందర మం
దిరం బగుచు నమరావతికంటె రమ్యంబుగా ద్వారకాపురంబు నిర్మించి మథు
రాపురంబున నున్నసమస్తజనంబుల నందునుండ నియమించి చతురంగసమేతం
బుగా దుర్గరక్షసేయబలభద్రునిం జాలించియుండె నంత. 16

ఆ. కాలయవనుఁ డపుడు ఘనసైన్యములతోడ
మథురమీఁద విడిసి మలయుటయును
వాని నుపమచేత వధియింపఁగాఁదగు
ననుచుఁ దలఁచి కృష్ణుఁ డాక్షణంబ. 17

తే. ఒగినిరాయుధహస్తుఁడై యొక్కరుండు, కాలయవనునికడ కేగి గబ్బితనము
వెలయఁ దనపేరుచెప్పి గర్వించి తన్నుఁ, దఱిమి పట్టంగ నోపినఁ దగిలిరమ్ము.
చ. అనుటయుఁ గోపదీప్తహృదయంబున నాన్నృపుఁ డమ్మురాంతకున్
వెనుకొని పాఱుచుండ యదువీరవరుం డెలయించుకొంచుఁ జ
య్యన నొకశైలగహ్వరమునందుఁ బ్రవేశముజేసెఁ జేసినన్
గనుఁగొని వాఁడు నాబిలము గ్రక్కున జొచ్చి చనంగ నచ్చటన్. 19
వ. తొల్లి దేవాసురయుద్ధంబున నింద్రునకు సహాయంబై రాక్షసులఁ బెక్కండ్రం
జంపి సంగరపరిశ్రాంతుండై దేవతలవలనఁ బెద్దగాలంబు సుఖనిద్రఁ జెందునట్లును
బలాత్కారంబునఁ దన్ను మేలుకొలిపినవారు తనయుగ్రదృష్టివలన భస్మం బగు
నట్లుంగా వరంబుగొని తదీయగిరికందరంబున విశాలవేదికాతలంబున ముసుంగు
వెట్టుకొని నిద్రించుచున్న ముచికుందుం గనుంగొని కృష్ణుండని నిశ్చయించి
వామపాదంబునం దన్నుటయును. 20

నొంది. 15 కల్పాంతకాలభీకరమూర్తి=ప్రళయకాలమునందలియమునివలె భయంకరమైన ఆకృతి గలవాఁడు, యవనవిభుఁడు = అరబ్బిదొర, ఉద్భటశక్తిన్ = అణఁపరాని బలిమితో, దుర్గము = పర్వతములు (లేక) నీళ్లు ఆవరించియుండుటచే చొరశక్యముగాని పట్టణము. 16 వప్ర = కోట కొఱడు, చాలించి=నిలిపి. 17 మలయుటయున్ = ముట్టడింపఁగా, ఉపమచేతన్ = ఉపాయము చేత. 18 ఒగిన్ = పూనికతో, గబ్బితనము = గాంభీర్యము, తన్నున్ - నన్నునుట, తగిలి = వెంటనంటి. 19 వెనుకొని = వెంబడించి, ఎలయించుకొంచున్ = వెంటఁదీసికొనుచు, గహ్వరము

మ. అవనీనాథుఁడు బిట్టు మేలుకొని కోపాటోపముల్ చూడ్కులన్
నివుడన్ దారుణవృత్తిఁ గాలయవనున్ వీక్షించినన్ వాఁడు భీ
మవిశాలానలకీల లంగమునఁ గ్రమ్మం గూలె నాలోన యా
దవచూడామణి తత్ప్రదేశమున నుద్యన్మూర్తియై నిల్చినన్. 21

క. జననాయకుఁ డెవ్వఁడవని, తనునడిగిన శౌరి కరుణ దళుకొత్తంగా
మనుజేశ్వర వసుదేవుం, డనుయాదవుసుతుఁడఁ గృష్ణుఁ డందురు నన్నున్. 22

మ. అనినన్ దిగ్గనలేచి సంభ్రమముతో సాష్టాంగదండంబుచే
సి నితాంతప్రమదంబు చిత్తమున నుత్సేకింపంగాఁ బద్మలో
చనునిన్ గృష్ణుని వాసుదేవుని జగత్స్రష్టన్ సమస్తామరా
వనకేలీరతునిన్ గృపానిరతునిన్ వర్ణించి సద్భక్తితోన్. 23

సీ. దనుజారిఁ జూచి యిట్లను దేవ నేఁడొల్లి యింద్రునిపనుపున నీగుహాంత
రమున నిద్రింపంగ సమకట్టివచ్చుచో గార్గ్యుండు నను బొడగాంచి విష్ణు
దేవుఁడు యదువంశదీపకుండై దేవకీదేవి కుదయించి కృష్ణుఁ డనఁగ
నిరువదిరొనిమిదివరదివ్యయుగములు వరుసతోఁ జనఁగ ద్వాపరయుగాంత

తే. మున మహీభార ముడుపంగ జననమొందు, నతఁడు నీకును బ్రత్యక్షమై శుభంబు
లొసఁగునని చెప్పె నట్టిపుణ్యోదయుండ, నీవు నాపాలఁ గలిగితి దేవదేవ. 24

వ. అని యిట్లుపలికినఁ బ్రసన్నుఁడై సర్వభూతేశ్వరుం డైనముకుందుండు ముచికుం
దున కిట్లనియె. 25

తే. ధరణినాయక మత్ప్రసాదమున దివ్య, భోగములఁ జెంది సత్కులంబున జనించి
వైభవంబు జాతిస్మరత్వంబుఁ గలిగి, యభిమతం బైనలోకంబులందునుండు. 26

ఆ. మోక్ష మంత్యకాలమునఁ గృపచేసితి, ననుచు వరము లొసఁగి యరిగె శౌరి
రాజవరుఁడు గహ్వరము నిర్గమించి క, న్గొనియె నల్పులైన మనుజతతిని. 27

మ. కని తొల్లింటివిధంబుగాక పెరమార్గం బైనకాలంబుగ
న్గొని యింకన్ గలికాలమయ్యెడుఁగదా కొన్నాళ్లకంచున్ మనం
బున శంకించి యధర్మమార్గమగు నాభూమిన్ బ్రవర్తింప రో
సినవాఁడై చని గంధమాదనగిరిన్ జేరెన్ దపోనిష్ఠసన్. 28

వ. ఇట్లు నరనారాయణస్థానంబునం దపంబుసేయుచుండె నటఁ గృష్ణుం డుపాయం
బున రిపుం బరిమార్చి తదీయం బైన సకలసంపదలునుం గొని. 29

ఉత్సాహ. అరిగి యుగ్రసేనునకుఁ బ్రియంబుతోడ నన్నియున్

సందున్ = గుహాయందు. 21 నివుడన్ = వ్యాపింపఁగా - తోఁచఁగాననుట, ఉద్యన్మూర్తి = ప్రకాశమానమైన యాకృతిగలవాఁడు. 23 ఉత్సేకింపఁగా = అతిశయింపఁగా, జగత్స్రష్టన్ = లోకములను సృజించువానిని, అవన = రక్షించుటయందు. 26 మత్ప్రసాదమునన్ = నాయనుగ్రహముచేత. 27 నిర్గమించి = వెడలి, తతి=సమూహము. 28 పెర = వేఱైన, రోసినవాఁడై=

వరుసనుపదయిచ్చె యాదవప్రవీరవంశమే
యరులవలన భయములేక యంబుజాతురక్షణ
స్ఫురణవలన నధికవృద్ధిఁ బొందె ద్వారకాపురిన్. 30

వ. అంత నొక్కనాడు. 31

బలభద్రుండు వ్రేపల్లెకు వచ్చియుండి వరుణదేవునివలన వరంబుగొనుట.

క. బలభద్రుండు ప్రశాంతా, ఖిలవిగ్రహుఁ డైనదేవకీసుతు నచటన్
నిలిపి యదువరులు దన్నుం, గొలువంగా నరిగె నందగోకులమునకున్. 32

వ. అరిగి యశోదానందులకు నమస్కరించి తనకు బాలసఖులయిన గోపకుమారుల
నర్హోపచారంబుల నాదరించి గోపికాజనంబులకు మనోహరంబు లయినవస్త్ర
భూషణంబు లొసంగి గోగణంబుల కుశలం బరయుచు నిష్టవినోదంబులం దగిలి
కతిపయదినంబు లుండునంత. 33

మ. వరభూషాదులరత్నదీధితులు దుర్వారంబులై దిక్కులం
బరువుల్ వెట్టఁగ నుత్తమాంగనవపుష్పశ్రేణిసౌరభ్యముల్
గరుసుల్ మీఱఁగ గ్రాహవాహనపరిష్కారంబు తోరంబుగా
వరుణుం డక్కడి కేగుదెంచెఁ బ్రమదవ్యాపార మేపారఁగన్. 34

వ. ఇట్లు వచ్చి యత్యంతవినయపూర్వకంబుగా నతనిం బొడఁగాంచి యనేకమణి
మయభూషణజాలంబు లొసంగి యిష్టవినోదంబుల నున్నవరుణదేవునకు బలదే
వుం డిట్లనియె. 35

తే. అనఘ పూర్వంబునందు నీయందుఁ బుట్టి, నట్టి వారుణిసేవ ప్రియంబుతోడఁ
జేయుదురు కొంద ఱార్యులు సిద్ధమతులు,వారి కేమిఫలంబులు వచ్చునొక్కొ.

క. నావుడు నావరుణుఁడు బల, దేవున కిట్లనియెఁ దొల్లి దేవతలును దై
త్యావళియు నార్తిఁ దరువఁగ, నావారుణి యుద్భవించె నమృతముతోడన్ 37

మ. పరమానందకరంబు రోగహరణోపాయంబు నానారసో
త్కరమత్యంతబలప్రహేతువు జగత్కల్యాణరూపంబు ని
ర్జరసేవ్యంబు వరాంగనాజనరతస్వచ్ఛందమానందసుం
దరమామద్యము మద్యపానరతుఁ డేతన్మాత్రుఁడే లాంగలీ. 38

మ. సురసేవించికదా సురాసురవరస్తోమంబు లెల్లప్పుడున్
బరమానందపరంపరాభినయులై భాసిల్లుచున్నారు సు
స్థిరతన్ దొల్లిటిశుక్రశాపభయబుద్ధిన్ మద్యపానక్రియా
పరతన్ జెందనివానిజన్మము వృథాపాకంబు నీలాంబరా. 39

రోతపడినవాఁడై. 30 ఉపద = కానుక. 32 ప్రశాంతాఖిలవిగ్రహుఁడు = మిక్కిలియణఁగిన కలహములుగలవాఁడు. 34 సౌరభ్యములు = పరిమళములు, గరుసులు = పేరలు, గ్రాహవాహనపరిష్కారంబు = మొసలివాహనము యొక్క అలంకారము, తోరంబు - మితమీఱినదనుట. 38 ఉత్కరము = రాశి, స్వచ్ఛందము = స్వతంత్రమైనది. 39 అభినయులు = ప్రకాశింపఁజేయు

క. నీవింక నేటినుండియు, నావచనము లాదరించి నచ్చినమతితో
దేవతలకైనదొరకని, యావారుణి సేవసేయు మతులితభక్తిన్. 40

క. అని వారుణీమహత్త్వము, గొనియాడి తదీయపానగోష్ఠీరతికిన్
మన మలరి యున్న బలభ, ద్రునికోర్కి యొనర్పఁగా వరుణదేవుండున్. 41

తే. నెమ్మితోడ బృందావననీపకోట, రమ్మునను వారుణీకలశమ్ము నిలిపి
పోయె నామద్యగంధమపూర్వ మగుచు, నవ్వనంబున బెరసె నయ్యవసరమున.

ఉ. సింధురవైరివిక్రముఁడు సీరధరుం డొకనాడు వృష్ణిభో
జాంధకవీరులం గలసి యచ్చటఁ ద్రిమ్మరువారిపాలికిన్
గంధవహుండు దెచ్చె నధికప్రమదాభినయానుబంధమున్
బంధురషట్పదాంధము నపారమదాంధము సీధుగంధమున్. 43

వ. ఇట్లతిమనోహరంబైనమదిరాగంధం బాఘ్రాణించి యవ్వలను గైకొని చని కదంబతరుకోటరంబుననున్న దివ్యహాలాకుంభంబుఁ గనుంగొని వరుణప్రయుక్తంబుగా నెఱింగి తదాసక్తచేతస్కుండై కైకొని చని. 44

మ. యమునాతీరమునందు నందమగుబృందారణ్యనీపప్రదే
శమునన్ నిర్మలచంద్రకాంతమణిరాజద్వేదిపైఁ బూర్ణచం
ద్రమయూఖంబులు దట్టమై పొలయ నుద్యల్లీలతో మద్యపా
నముచేసెన్ బలభద్రుఁ డంగనలతో నానావిధోల్లాసియై. 45

వ. అప్పుడు. 46

చ. కమలనిభాస్య యోర్తు చషకంబున మద్యము నిండఁబోసి యిం
దమనుచు నొక్కచంద్రముఖిఁ దార్కొని యిచ్చినవారివక్త్రయు
గ్మము ప్రతిబింబముల్ దనరెఁ గంజసుధాకరు లబ్జనామలా
భములకుఁ బోరుచున్ బుడుకుబానకునందు మునింగిరో యనన్. 47

పారు. 40 నచ్చిన = నమ్మిన. 42 నీపకోటరమ్మునన్ = కడపచెట్టుతొఱ్ఱయందు, బెరసెన్ = వ్యాపించెను. 43 సింధురవైరివిక్రముఁడు = సింహపరాక్రమముగలవాఁడు, 'అధికప్రమదాభినయానుబంధమున్ = మిక్కిలి సంతోషమును తోఁచించునట్టి సంబంధముకలదానిని, బంధురషట్పదాంధమున్ = మనోజ్ఞమైనతుమ్మెదలకు అన్నమైనదానిని, సీధు = మద్యముయొక్క-కల్లుయొక్క. 44 మదిరా = కల్లుయొక్క, అవ్వలను గైకొని = ఆదిక్కునుబట్టి, హాలాకుంభంబున్ = కల్లుకుండను, ప్రయుక్తంబు = చక్కగా చేర్పఁబడినది, చేతస్కుండు = మనసుగలవాఁడు. 45 రాజద్వేది = ప్రకాశించుచున్నయరుఁగు, మయూఖంబులు = కిరణములు, పొలయన్ = ప్రసరింపఁగా, ఉద్యల్లీలతోన్ = వృద్ధిఁబొందుచున్నవిలాసముతో. 47 చషకంబునన్ = త్రాగెడుగిన్నెయందు, తార్కొని = ఎదుర్కొని, వక్త్రయుగ్మము = మొగములజంటయొక్క, కంజసుధాకరులు = కమలమును చంద్రుఁడును, పుడుకుబానకున్ = (అడుగున్ననిచ్చునట్టిదైన) అమృతఘటముకొఱకు.

మ. మదిరాపానముచేత నొక్కసతితామ త్తిల్లి వేఱొక్కతెన్
హృదయేశుండని కౌఁగిలించె నది దానిం బ్రాణనాథుం డటం
చొదవన్ గొమ్మని మోవియిచ్చె నటు లన్యోన్యప్రవృత్తక్రియల్
ముదితల్ కొందఱు చూచి నవ్వి సరసంబుల్ పల్కి రత్యున్నతిన్. 48

వ. ఇవ్విధంబున నయ్యిందువదనలవిలాసంబులును బహువిధోల్లాసంబులును పరస్పరకోలాహలహాసంబులును సరససంగీతవిద్యావికాసంబులును బెరయ మద్యపానంబుచేయుచున్న నయ్యిందువదనలుం దానును బరమసంతోషహృదయుండై నృత్తగీతవాద్యవిశేషంబులఁ బెద్దయుం బ్రొద్దువర్తించి శరీరోద్గతంబు లైన ఘర్మకణంబులు మౌక్తికాహారంబుల నలంకరింప వారిజాక్షులుం దానును వారివిహారంబునకుద్యోగించి మదిరాపానపరవశత్వంబునం బోవనోపక యున్నతవచనంబుల యమునాతటినిం జేరెలుంగునం బిలిచిన రాకున్నం గోపించి. 49

క. ఈలాంగలపాతముచేఁ, గాళిందీ నిను సహస్రగతులుగఁ బఱపన్
జాలుదు నావిధ మెఱుఁగక, యేలా మదియించి తనుచు నెంతయు బలిమిన్.

క. యమునాతీరమునకువ, చ్చి మహాలాంగలము పూని చెచ్చెరఁ దత్కూ
లమునఁ దగిలించి తిగిచిన, నమరులు వెఱఁగందిచూడ నవ్వాహినియున్. 51

సీ. పెదపెదపాయలై బృందావనంబునఁ బ్రవహించి కడునపూపంబుచేసె
బలభద్రుఁ డంగనాపరివృతుండై యందు జలకేళి లీలమై సలుపుచున్న
నపుడు కాళింది భయభ్రాంతయై నిజరూపంబుఁ బొడచూపి యాపురాణ
పురుషునిఁ బ్రార్థించి శరణంబు వేడిన నభయదానం బిచ్చి యనిపిపుచ్చి
తే. మోదమున మద్యపానవినోదగోష్ఠిఁ, దగిలి రేవతీసతియును దాను సురత
కేళిఁ దేలుచుఁ దనివోని క్రీడసలిపె, మమతలగ్గలమైన సౌమ్యాకృతులను. 52

వ. ఇవ్విధంబున వినోదింపుచున్నంత నొక్కనా డతనికడకు వరుణదేవుండు వచ్చి నీలోత్పలావతంసంబును కనకరత్నకుండలయుగళంబును నీలాంబరంబును ధవళచ్ఛత్త్రంబును నొసంగిపోయినఁ గైకొని మహనీయవిభవంబున మెఱసి నందగోపవ్రజంబున మాసద్వయం బుండి కృష్ణసందర్శనకుతూహలుండై ద్వారకానగరంబున కరిగియుండునంత. 53

రుక్మిణీకల్యాణము.

ఉ. అంచితుఁడై విదర్భవిషయంబునకుండినమన్ పురంబుపా

---

48 మత్తిల్లి = మత్తుకొని. 49 హాసంబులు = నవ్వులు, బెరయన్ = కూడుకొనఁగా, ఉద్గతంబులు = పొటమరించినవి, ఘర్మకణంబులు = చెమటబొట్లు, వారివిహారంబునకున్ = జలక్రీడకు, ఉన్నత = గంభీరములైన. 50 పఱపన్ = ప్రవహింపఁజేయ, మదియించితి = మదించితివి. 51 కూలమునన్ = గట్టునందు, తిగిచినన్ = లాగఁగా, వాహిని=ఏఱు. 52 అనూపము = అంతట నీళ్లు గలదిగా, తనివోని = తృప్తికలుగని, అగ్గలము = అధికము, 54 విషయంబునన్ = దేశమునందు.

లించుచు భీష్మకుండు సుఖలీల నతండు తపంబు భక్తిఁ గా
వించి సురూపవైభవవివేకుల రుక్మిని రుక్మిణీసతిన్
గాంచి ప్రియంబుతోఁ బెనిచె గౌరవమున్ గుతుకంబు నేర్పడన్. 54

తే. అంత రుక్మిణి పెండ్లిప్రాయమున నున్న, నాలతాంగి మనోహరంబైన సౌకు
మార్యములుగోరి ఘనులైనమనుజనాథు, లడుగనంపిన నీకుండు నవ్విభుండు.

క. హరిఁ గోరె రుక్మిణీసతి, హరియును నయ్యింతిఁ గోరె నయ్యిరువురు నీ
వెరవున మోహమువలనను, బరస్పరము లైనతగులు వాయక యున్నన్. 56

క. హరి దనకు నడుగ నంపిన, హరిపగతుం డైనరుక్మి యతనికి నీకా
హరిమధ్యకు శిశుపాలుఁడు, వరుఁ డని యాతనికి నిచ్చువాఁడై యుండెన్. 57

వ. ఇట్లు జరాసంధప్రచోదితుండై వివాహంబునకు శిశుపాలుం బిలువంబంపిన నతండు సకలమేదినీపతులతోడఁ గదలి కుండినపురంబునకు వచ్చె కృష్ణుండు బలభద్రాక్రూరకృతవర్మసాత్యకిప్రముఖు లగుయాదవులతోడఁ గూడి కట్టాయితంబై వివాహసమయంబున నేమఱియున్న రాజమందిరంబుచొచ్చి యానవోఢం దనరథం బెక్కించుకొని యుద్ధసన్నద్ధుండై యరిగిన. 58

మ. బలవద్వైరినిదాఘమేఘుఁ డగునాపద్మాక్షుమీఁదన్ సము
జ్జ్వలులై చైద్యుఁడు దంతవక్త్రుఁడు జరాసంధుండు సాళ్వుండు
పేరలుకం దాఁకి రణంబు సేసిరి యవశ్యాయాంబుదవ్రాతముల్
జలజాప్తుం గని బిట్టుముట్టినగతిన్ సన్నద్ధులై యుద్ధతిన్. 59

వ. ఇట్లు పొదివి మహాఘోరయుద్ధంబు సేసిన బలభద్రసాత్యకికృతవర్మాదులు నయ్యాయోధంబుపయిం గవిసి ప్రచండకోదండనిర్ముక్తనిశాతసాయకపరంపరలు గురియించి రథికులం బరిమార్చియు సారథుల రూపుమాపియు సిడంబులఁ ద్రుంచియు ఛత్త్రంబుల ఖండించియు చక్రరక్షకుల విదళించియు ఏనుంగులఁ బీనుంగులు గావించియు దంతంబుల రాల్చియు తొండంబులఁ ద్రుంచియు కుంభంబులఁ బగిలించియు తురంగంబుల రూపఱ సేసియు రౌతుల ప్రాణంబులు గొనియు పక్కెరలు చెక్కులు చేసియు కవచంబులు చించియు పదాతులబారి సమరియు చక్రకుంతపట్టసప్రాసకోదండగదాదండశూలాదిసాధనంబులు విటతాటంబులు చేసియు నిట్లు విజృంభించిన సంగ్రామం బతిదారుణంబయ్యె నయ్యాహవంబునకు నోహటించి యందఱు బహుముఖంబులం బఱచిరి శిశుపాలుండును సిగ్గువడి నిజపురంబున కరిగె నంత రుక్మియును. 60

---

56 తగులు = మనస్సంగము. 58 ప్రచోదితుండు = ప్రేరేపింపఁబడినవాఁడు, నవోఢన్ = పెండ్లికొమార్తెను. 59 నిదాఘ = వేసంగికాలమనెడు, అవశ్యాయ = మంచు. 60 యాయోధంబు = సేనాసమూహము, నిర్ముక్త = విడువఁబడిన, నిశాత = వాఁడియైన, సాయక = బాణములయొక్క, సిడంబులన్ = ధ్వజములను, విదళించి = నఱికి, రూపఱన్ = స్వరూపనాశమగునట్లు, పక్కెరలు = గుఱ్ఱములకవచములు, బారిసమరి = చంపి, విటతాటంబులు = తుత్తుమురులు, ఓహటించి = విముఖులై.

క. హరిఁ జంపక కుండినపురిఁ, జొర ననుచుఁ బ్రతిజ్ఞ సేసి శూరతతో నా
సరసీరుహలోచను నిర్భరశక్తిం దాఁకి బాహుబల మేపారన్. 61

మ. తురగస్యందనపత్తివారణములం దోర్దండ మేకొల్పి యా
హరితోడన్ బటుఘోరసంగరము సేయం బూనినన్ యాదవే
శ్వరచూడామణి శాతబాణముల నాసైన్యంబు దైన్యంబునన్
బొరయంజేసి విరోధిఁ బట్టుకొని సొంపుం దెంపు నేపారఁగన్. 62

క ఆవనిత చూచుచుండఁగ, వావిరియై పాఱవాతి వాఁడిశరమునన్
బావా మేలము సూ యని, తేపులుగా నతనితల గొఱిగి పోవిడిచెన్. 63

తే ఇట్లు విజయంబు గైకొని యేగుదెంచి, ద్వారకానగరమున నాతలిరుబోణి
రాక్షసవివాహమున నభిరామలీలఁ, బరిణయం బయ్యె జగములు ప్రస్తుతింప.

ప్రద్యుమ్నానిరుద్ధాదులచరిత్రములు.

క. ముదమున నాలలితాంగికి, నుదయించెను రూపవైభవోపేతుండై
మదనాంశమున విరోధి, ప్రదమనుఁ డగుధర్మమూర్తి ప్రద్యుమ్నుఁ డనన్. 65

సీ. అతఁడు జన్మించిన యాఱవదినమున శంబరుం డనఁగ రాక్షసవరుండు
తనకు నాబాలుచేతను జావుగలదని యశరీరిపలికిన యర్ధరాత్ర
సమయమునం దరిష్టముఁ జొచ్చికొనిపోయి వనరాశిలోఁ బాఱవైచుటయును
మీనమామిషబుద్ధి మ్రింగె జాలరి దానిఁ బట్టి యాదైత్యునిపట్టి కిచ్చి

తే. చనిరెు నాయింతియును జలచరము దఱుగు
నపుడు ప్రాణంబుతో నున్నయట్టి శిశువుఁ
జూచి వెఱఁగందుచున్న యచ్చోటి కమర
మౌని యగునారదుఁడు వచ్చి మంతనమున. 66

మ. హరికిం బుత్రుఁడు వీఁడు వీనిఁ బ్రమదం బాఱంగ రక్షింపుమీ
యరవిందానన యంచుఁ జెప్పుటయు నయ్యబ్జాక్షి యాఁగాక యం
చు రహస్యంబునఁ జెప్పినన్ దెలిసి రక్షోనాథుఁ డవ్వీరునిన్
బరిమార్పన్ సమకట్టి తాను మడిసెన్ బ్రద్యుమ్నుచేఁ బోరిలోన్. 67

ఉ. ఆవసుదేవపౌత్రునిమహత్త్వముఁ గన్గొని యామృగాక్షి మా
యారతి పుష్పసాయకశరాహతినొంది తదీయరూపరే
ఖావిభవంబు మెచ్చుచును గ్రక్కున మేఘపథంబునందు ల
క్ష్మీవిభుఁ డేలు ద్వారవతికిన్ జని యంతిపురంబులోపలన్. 68

ఉ. వాలినఁ గృష్ణుభార్య లగువారిరుహానన లద్భుతక్రియా

---

62 పత్తి=పదాతి, మేకొల్పి=ప్రూపుకొనునట్లు చేసి. 63 వావిరి=ఘూర్తుఁడు, మేలముసూ=ఎగతాళి సుమీ. 65 ప్రదమనుఁడు =చక్కఁగా నణఁగఁగొట్టువాఁడు. 66 అరిష్టము = పురిటిల్లు, వనరాశిలోన్=సముద్రమునందు, ఆమిషబుద్ధిన్=మాంసమను తలంపున, జాలరి = చేఁపలనుబట్టువాఁడు. 68 మేఘపథంబునందున్ = ఆకాశమార్గమునందు.

లోలతఁ జూచుచుండిరి త్రిలోకమనోహరమూర్తి యైనయా
బాలునిఁ జూచి రుక్మిణి యపారవిషాదము మానసంబునన్
గ్రాలఁగఁ బుత్త్రునిం దలఁచి కన్నులబాష్పము లొల్కుచుండఁగన్. 69

క. ఈలలితాత్ముం డెవ్వరి, బాలుఁడొకో వీనిఁ గన్నపద్మానన ము
న్నేలీలఁ దపముచేసెనొ, కో లోకమువారికంటెఁ గోరికమీఱన్. 70

తే. శివుఁడు చిచ్చుఱకంటఁ బ్రేల్చినప్రసూన
నాయకుఁడు వచ్చి క్రమ్మఱ జననమందఁ
బోలుఁ గాకున్న నిటువంటిపుణ్యమూర్తి
కలఁడె లోకంబులందు నేకాలమునను. 71

తే. నాకుమారుని దైవంబు నాఁచుకొనక
యున్న వీనిప్రాయంబున నుండకున్నె
యనుచు దుఃఖించుచున్న యయ్యవసరమున
నందసుతుఁ జూడఁ జనుదెంచి నారదుండు. 72

తే. శంబరునిచేత నా డరిష్టంబులోనఁ
గోలుపోయినబాలుఁ డీకొడుకుఁ గుఱ్ఱి
యనుచుఁ బ్రద్యుమ్నువృత్తాంత మాలతాంగి
తోడ వివరించి యమ్మునీంద్రుండు మఱియు. 73

ఉ. ఈకమలాక్షుఁ డాదిహరి నీవు రమాసతి వీకుమారకుం
డాకుసుమాస్త్రుఁ డీయతివ యారతి గావున మీమహత్త్వముల్
నాకును శక్యమే పొగడ నన్నుఁ గృతార్థునిఁ జేయుఁ డంచు నా
పోకలప్రోక యైనముని పోయెఁ బురందరరాజధానికిన్. 74

వ. తదనంతరంబ కృష్ణుండు ప్రద్యుమ్నునకు నమ్మాయావతిం బాణిగ్రహణంబు సేయించె. మఱియు నారుక్మిణియందుఁ జారుదేష్ణుండును చారుదేహుండును వీర్యవంతుండును సుషేణుండును చారుగుప్తుండును భద్రచారుండును సుచారుండును మహాచారుండు నన నెనమండ్రుకుమారులను చారుమతి యనుకన్యకనుం బడసె మఱియును. 75

ఉ. ఆనలినాక్షు పెద్దకొడుకు కంచితరూపవిలాసచారుతే
జోనిధి పెండ్లియాడె నతిశోభనమూర్తిని రుక్మికూఁతురిన్
మేనఱికంబుగా నఖిలమేదినినాథులు చూచుచుండఁగా
నానలినాయతాక్షిని స్వయంవర మైనవివాహసంపదన్. 76

క. మించిన యాప్రద్యుమ్నుఁడు, గాంచెన్ బుత్త్రకుని రుక్మికన్యకయందున్

69 విషాదము = విచారము, గ్రాలఁగన్ = వర్తింపఁగా. 71 చిచ్చుఱకటన్ = అగ్నినేత్రముచేత, ప్రేల్చిన = దహించిన. 74 పోకలప్రోక = తనయందు రాశిగాఁగూడుకొన్న అపుచేష్టలుగలవాఁడు,

ప్రాంచద్వివేకశుద్ధు ను, దంచితవిభవానిరుద్ధు నయ్యనిరుద్ధున్. 77

తే. రుక్మిణీసతి యనిరుద్ధు రుక్మిమనుమ, రాలినుద్వాహ మొనరించి లీలతోడ
సకలలోకంబులును దన్ను సన్నుతింప, నుజ్జ్వలం బైనమహిమతో నుండునపుడు.

నరకాసురవధప్రస్తావము.

సీ. మహిమతో ముడిచిన మందారసుమపుసౌరభము తుమ్మెదల కా రమ్మనంగ
దివ్యభూషణరత్నదీప్తులుతోరమై సకలదిక్కులఁ బ్రతిచ్ఛాయ లెసఁగఁ
గరపంకజంబునఁ గ్రాలెడిదంభోళి మెఱుఁగులు కడుమిఱుమిట్లు గొనఁగ
గంధర్వకిన్నరగాననాదంబులు చెవుల కానందంబు సేయుచుండ
తే. దివ్యదుందుభిరవములు దిక్కులెల్లఁ, బిక్కటిల్ల దిగీశులు బెరసికొలువ
నభ్రమాతంగపతి నెక్కి యమరలోక, నాయకుఁడు వచ్చె ద్వారకానగరమునకు.

ఉ. వారిజనాభుఁ డప్పుడు దివస్పతి రాక యెఱింగ గ్రక్కునన్
సీరధరాదు లైనయదుసింహులుఁ దక్కినబంధుమిత్త్రులున్
బౌరులుతోడరా సుచితభంగి నెదుర్కొని తోడితెచ్చి బం
గారుమెఱుంగు లుప్పతిలుగద్దియపై నిడి పూజ లిచ్చినన్. 80

క. సురలోకసార్వభౌముఁడు, పరితోషమునొంది దిగధిపతులున్ దానున్
హరిఁ బ్రస్తుతించి యవ్విభుఁ, గరుణవడసి వినయపూర్వకముగ నిట్లనియెన్. 81

ఉ. యాదవవంశశేఖరుఁడవై విలసిల్లి యనాథు లైననా
నాదివిజవ్రజంబులకు నాథుఁడవై యుదయించియున్న య
య్యాదిమపూరుషుండవుగదా జలజాయతనేత్ర లోకముల్
నీదయచేతఁ గాదె రమణీయగతిన్ విలసిల్లు నెంతయున్. 82

ఆ. అమరవరులు సోమయాజులు యజ్ఞాంశ, ములు కృశానురూపముల భుజింతు
రవ్విధంబులెల్ల ననఘాత్మ నేటితో, మానవలసెఁ గాదె మాకునెల్ల. 83

సీ. విను మవ్విధంబు పృథ్వీపుత్త్రుఁ డగునరకాసురేంద్రుఁడు జగదహితకారి
తనవంటిదుష్టదైత్యశ్రేణితోఁగూడి ప్రాగ్జ్యోతిషం బనుపట్టణమున
వసియించి గర్వదుర్వారుఁడై లోకంబు కెల్ల నుపద్రవం బెపుడుఁ జేయు
యజ్ఞభాగంబుల కర్హుండుదానని సవనాదు లెవ్వియు సాగనీఁడు
తే. సంగరమున సిద్ధసాధ్యబృందారక, మనుజవరులనెల్ల మదమణంచి
సుందరాంగకముల శోభిల్లుకన్యల, నపహరించి తనగృహమున నునిచె. 84

---

77 ప్రాంచద్వివేకశుద్ధున్ = ఒప్పిదమైన తెలివిచేతస్వచ్ఛమైనవానిని, ఉదంచిత విభవానిరుద్ధున్ = మిక్కుటమైన భోగముచేత అడ్డగింపఁబడనివానిని - ఎల్లభోగములుగలవానినను ట. 79 దంభోళి = వజ్రాయుధము, బెరసి = పరివేష్టించి, అభ్రమాతంగపతిన్ = ఐరావతమును. 81 పరితోషము = సంతోషము. 83 కృశాను = అగ్ని. 84 జగదహితకారి = లోకమునకుఁ గీడుచేయువాఁడు, సవనాదులు = యజ్ఞములు మొదలగునవి.

వ. మఱియు సలిలప్రదం బయినవరుణదేవుని ధవళాతపత్త్రంబును దివ్యరత్నమయం
బయిన మందరాచలశృంగంబును నమృతస్రావంబు లైనమజ్జనకుండలంబులును
గైకొని యెదురులేక మదీయరాజ్యలక్ష్మీవిభవంబులకుఁ బరమచిహ్నంబయిన
యైరావతంబుఁ గైకొనుతలంపునఁ దెంపుచేయుచున్నవాఁడు. నీవు దుష్టనిగ్రహ
శిష్టానుగ్రహంబులు చేయువాఁడవు కావున నెఱింగింపవలసె నీయుపద్రవంబు
మాన్చి జగంబులకు భద్రంబుసేయు మనిన జనార్దనుండు దయార్ద్రచిత్తుండై
యతనికరంబు తనహస్తంబునఁ గీలించి యిట్లనియె. 85

తరల. జగములెల్లను దోఁడువచ్చిన సంగరాంగణభూమిలో
జగదుపద్రవకారియైన నిశాచరున్ నరకాసురున్
దెగి వధించెద నింతవట్టును నిశ్చయంబు మనంబులో
వగవకుండుము పొమ్ము నీవని వారిజాక్షుఁడు పల్కినన్. 86

క. పురుహూతుఁడు సంతోష, స్ఫురితుండై యుల్లసిల్లెఁ బురుషోత్తముఁ డా
దరమొప్పఁ దలఁచె వినతా, వరతనయునిఁ బక్షిలోకవరుసత్త్వాఢ్యున్. 87

చ. తలఁచిన వచ్చి తార్క్ష్యుఁడు ముదంబునఁ దామరసాక్షుసన్నిధిన్
నిలిచిన శత్రుభంజనవినిశ్చయబుద్ధి మనంబులోపలన్
దలకొన సత్యభామయును దాను దశాధిపు నెక్కి శౌరి యా
బలరిపుఁ గూడి యేగె బహుభంగుల లోకము ప్రస్తుతింపఁగన్. 88

వ. ఇవ్విధంబునఁ బ్రాగ్జ్యోతిషపురంబున కరిగి రప్పు డింద్రుం డుపేంద్రుని వీడ్కొని
నిజలోకంబునకుం బోయె కృష్ణుండును యుద్ధసన్నద్ధుండై ప్రకంపితాఖిలనిశాచర
సంఘంబయిన శంఖంబు పూరించిన. 89

ఉ. ఆనినదంబుచేత జగమంతయుఁ గంపమునొందె గోత్రభృ
త్సానులయందు నెల్లఁ బ్రతిశబ్దము లొక్కట నుప్పతిల్లె నా
దానవనాథువీట బెడిదంబుగ నుల్కలు రాలుచుండె నం
భోనిధులెల్ల మ్రోసె మునిపుంగవు లెంచిరి సంతసిల్లుచున్. 90

వ. తదనంతరంబున. 91

మ. నరకప్రేరితులై రథేభభటగంధర్వాదిసంఘంబుతో
గిరిభేదిప్రతికూలు రమ్మురహయగ్రీవుల్ రణోద్యోగవి

---

85 ధవళాతపత్త్రంబు=తెల్లగొడుగు, భద్రంబు=మేలు, దయార్ద్ర=దయారసముచేత తడిసిన-దయగల. 86 తెగి=తెగఁబడి, ఇంతవట్టును=ఇదంతయు, 88 భంజన=భంగపెట్టుటయందు, తలకొనన్=పుట్టఁగా, దశాధిపున్=పక్షిరాజైన గరుత్మంతుని. 89 ప్రకంపితాఖిలనిశాచరసంఘంబు = మిక్కిలివడఁకింపఁబడిన రాక్షససమూహములుగలది. 90 గోత్రభృత్సానులయందున్ = కొండచఱులయందు, ఒక్కటన్=ఒక్కసారిగా, వీటన్=పట్టణమునందు, బెడిదంబుగన్ = భయంకరముగా, ఉల్కలు=కొఱవులు, ఎంచిరి = పొగడిరి. 92 రథేభభటగంధర్వాది = రథములు ఏనుఁగులు కాలుబంట్లు గుఱ్ఱములు మొదలైన, గిరిభేదిప్రతికూలురు = ఇంద్రశత్రువులు - రాక్షసులు, ద్విడ్భంజనాచిరచక్రానల-

స్ఫురితస్వాంతులు వచ్చి కేశవునితోఁ బోరాడి దివ్యక్షుణజనా
చిరచక్రానలవిస్ఫులింగముల భస్మీభూతులై రెంతయున్. 92

వ. ఇట్లు శతసహస్రబలంబులతోడ నగ్మగలు దెగుటంజూచి. 93

చ. నరకుఁడు రోషశోకములు నాటినచిత్తముతోడ నుగ్రుఁడై
హారిరథమత్తవారణభటావళితోఁ బటుదైత్యదానవే
శ్వరనికరంబుతో మెఱసి సంగరభూమికి నేగుదెంచి ని
ర్భరగతిఁ దాఁకె శాత్రవధరాధరభంజనజిష్ణుఁ గృష్ణునిన్. 94

వ. ఇట్లు తాఁకి మహాఘోరయుద్ధంబు చేసి యనేకశస్త్రాస్త్రజాలంబులు జగదాభీలం
బులుగా వెరసి కురిసినం దెమలక కమలనాభుండును శార్ఙ్గధనుర్విముక్తచండ
కాండపరంపరలచేత నిలింపవిరోధియూథంబులఁ గృతాంతునంతికంబునకుఁబనిచి.

క. శక్రాదిసురులు పొగడఁగఁ, జక్రధరుఁడు భంజితారిచక్రం బగునా
చక్రంబుఁ బూని రాక్షస, చక్రేశ్వరుశిరము నఱికె సక్రోధమునన్. 96

వ. అప్పుడు. 97

ఉ. కాటుకకంటినీరుఁ జనుఁగట్టునఁ బాసినచీరకొంగుఁ బేర్
బీటలతోడివాతెఱయుఁ బెద్దయుఁ దూలెడుమేను వెన్నుపై
వాటములై నునుల్ గురులు వాడినమోముసుగల్గి పుత్రశో
కాటవిలోనఁ జిక్కి వసుధాంగన వచ్చె ముకుందుపాలికిన్. 98

వ. ఇట్లు వచ్చి సాష్టాంగదండప్రణామంబు సేసి గద్గదకంఠంబున. 99

ఉ. అమ్మదిరా! యిట్లనిరొ నంబురుహాయతనేత్ర మున్ను నీ
విమ్ములఁ సూకరాకృతివహించినకాలమునందు నీప్రసా
దమ్మున నీనిశాటుఁడు ముదమ్మున నాకుదయించె నేడు నీ
విమ్మెయి వీని నేల వధియించితి తప్పు సహింపఁ జెల్లదే. 100

విస్ఫులింగములన్ = శత్రునాశమునందు ఎడతేనిచక్రాయుధమువలనఁ బుట్టినయగ్నివలని మిడుఁగుఱుల చేత. 93 మగలు = శూరులు, తెగుట=చచ్చుట. 94 హారి=గుఱ్ఱములు, మత్తవారణ = మదపు టేనుఁగులు, మెఱసి=బయలుపడి, నిర్భరగతిన్ = చలింపనివిధమున, శాత్రవధరాధరభంజనజిష్ణున్= శత్రువులనుకొండలను భంగించుటయందు ఇంద్రుఁడైన. 95 జగదాభీలంబు = లోకభయంకరము, తెమలక=చలింపక, విముక్త = విడువఁబడిన, చండకాండ = కఱుకైనబాణములయొక్క, నిలింపవిరోధియూథంబులన్ = రాక్షససేనలను, కృతాంతునంతికంబునకున్ = యమునియొద్దకు. 96 భంజితారిచక్రము=భంగింపఁబడినశత్రుసమూహముగలది, చక్రేశ్వరు=రాజుయొక్క. 98బీఁటలతోడి= బీఁటికలతోఁగూడిన,వాతెఱ=పెదవి,తూలెడు=తేరిపోవునట్టి, వాటములు=జాఱినవి. 100 ఇమ్ములన్= పిస్పిదముగా, ప్రసాదమ్మునన్ = అనుగ్రహముచేత, నిశాటుఁడు = రాక్షసుఁడు, చెల్లదే=తగదా,

క. తనయుండు తప్పుచేసిన, జనకుఁడు తగుబుద్ధిచెప్పఁ జనుగాక రణం
బున నిట్లు పగతుకైవడి, మనమున దయలేక పిలుకుమార్పం దగునే. 101

వ. అనిన నవ్విశ్వంభరుండు విశ్వంభర కిట్లనియె. 102

ఉ. నాదెస భక్తిచాలనిజనంబులు చుట్టములైన నేమి కం
సాదుల యట్ల చంపుదు మదాప్తచయంబు లలంతులైన ప్ర
హ్లాదవిభీషణాదిసుకృతాత్ములకైవడి నాదరింతు శా
తోదరి పుణ్యశీలుఁడు మహోన్నతిఁ బొందఁడె యేయుగంబులన్. 103

వ. కావున సకలలోకాపకారి యగునరకాసురుండు వధకు నర్హుండుగాని పుత్ర స్నేహంబున రక్షింపందగఁడు వీనికై శోకింపఁదగదు నేను భూమిభారం బుడిగింప మనుష్యరూపంబున నవతరించుట నీవెఱుంగవే యనిన ధరణి ధరణీధరున కిట్లనియె. 104

క. నరకుఁడు చేసినతప్పును పరికింపక వానిసుతుని బహురాజ్యరమా
భరితునిఁగాఁ బాలింపుము, శరణాగతరక్ష యనుచుఁ జాగిలి మ్రొక్కెన్. 105

ఆ. శౌరి యాధరిత్రి కోరినలాగున, నరకసుతుని రాజ్యభరితుఁ జేసె
నదితి కుండలమ్ము లమ్మరారాతికి, నిచ్చి యాలతాంగి యేగుటయును. 106

శతాధికషోడశసహస్రకన్యాపరిగ్రహేంద్రలోకగమనాదిశ్రీకృష్ణదివ్యచరితానువర్ణనము.

వ. కృష్ణుండు ప్రాగ్జ్యోతిషపురంబు ప్రవేశించి నరకాసురసంపాదితంబు లైనశతాధికషోడశసహస్రకన్యాజనంబులను చతుర్దంతదంతావళంబు లాఱువేలును సర్వలక్షణసంపన్నంబు లైనకాంభోజహయంబులు రెండువేలును మనోహరంబు లైన కనకరత్నరాసు లసంఖ్యంబులును నరకకింకరులచేత ద్వారకానగరంబున కనిచి పుచ్చి. 107

క. వరుణునిగొడుగును మందర, గిరి మణిశృంగంబు గొనుచు గిరిరిపుఁ జూడన్
హరి యేగె గరుడవాహన, పరిశోభితుఁ డగుచు సత్యభామయుఁ దానున్.

మ. చని దేవేంద్రపురోపకంఠమున నాసర్వంసహామండలా
వనకేళీరతుఁ డైనకేశవుఁడు దుర్వారధ్వనుల్ దిక్కులె
ల్లను భేదింపఁగఁ బాంచజన్య మవలీలన్ బిట్టు పూరించినన్
విని బృందారకవల్లభుండు ప్రమదావిర్భూతచేతస్కుఁడై. 109

క. కొనిపోయి రత్నసింహాసనమున నాసీనుఁ జేసి జలజాతున క
య్యనిమిషపతి యర్ఘ్యాదులు, తనగురుఁ డగుగురునిచేతఁ దగఁ గల్పించెన్. 110

తే. ఇట్లు పూజితుఁడై యాదవేశ్వరుండు
తీపు లొలికెడుసరససల్లాపవిధులఁ

101 పగతుకైవడిన్ = శత్రువువలె, పిలుకుమార్పన్ = చంప, 103 నాదెసన్ = నాయందు, అలంతులు = అల్పులు. 107 దంతావళంబులు = ఏనుఁగులు. 108 గిరిరిపున్ = ఇంద్రుని. 109 ఉపకంఠమునన్ = మొగసాలయందు, ప్రమదావిర్భూత చేతస్కుఁడు = సంతోషముపుట్టిన మనసుగల

బెద్దదడ విం ద్రుఁడును దానుఁ బ్రోదువుచ్చి
కుండలము లదితి కర్పింపఁగోరి యపుడు. 111

చ. అనఘ సితాద్రిశృంగశిఖరాకృతి నెంతయుఁ జూడ నొప్పు న
య్యనిమిషమాతయున్నయెడ కాహరితో హరి కూడివచ్చి పెం
పునఁ బ్రణమిల్లి యవ్వెలఁది భూరిసుధామయకుండలద్వయం
బనుపమలీల నిచ్చి నరకాసురుచావు నెఱుంగఁ జెప్పినన్. 112

క. ప్రీతాత్మ యగుచు నిర్జర, మాత జగన్నాథుఁ డైనమధుసూదను వి
ఖ్యాతచరిత్రునిఁ ద్రిజగ, త్పూతాత్మునిఁ జూచి హర్షమున నిట్లనియెన్. 113

సీ. భూతేశ భూతాత్మ భూతనాథస్తుత సర్వేశ సర్వజ్ఞ సర్వవినుత
నిర్ద్వంద్వ నిశ్చల నిగమార్థగోచర యవ్యయ యచ్యుత యాదిదేవ
త్రిదశనాథ త్రిలోకదేవ త్రివిక్రమ పరమ పరాపర పరహితార్థ
కమలాక్ష కమలేశ కమలరాశినివాస నరసింహ నరవంద్య నరకదమన
తే. భక్తరక్షణ భవనాశ భవ్యరూప, నిగ్రహానుగ్రహవిధేయ నిత్యనిపుణ
కరుణతో నన్ను రక్షించి కావు మనుచు, భక్తితోఁ గొనియాడె నప్పరమసాధ్వి.
తే. అర్థితోఁ గల్పవృక్షంబు నాశ్రయించి, యల్పదానంబు కౌపీన మడిగినట్లు
నాడు నిన్ను దయార్ద్రమానసునిఁ జేసి, కొడుకుగాఁ గోరితిని ముక్తి గోరలేక.

చ. అనుటయు దేవమాతవదనాబ్జమునం దనచూడ్కి నిల్పి యా
ననమున మందహాసము పెనంగఁగ నిట్లనుఁ దల్లి యివ్విధం
బునఁ బలుకంగ నేమిటికిఁ బుణ్యచరిత్రవు దేవమాతవై
ఘనతపమొంచి పుణ్యమును గాంచితి మోక్షము నీకుఁ బెద్దయే. 116

వ. అని పలుకుసమయంబున శచీదేవి సత్యభామం దోడుకొనివచ్చి యదితిం బొడ
గానిపించిన నద్దేవియుఁ గోడలి నాదరించి యిట్లనియె. 117

ఆ. ముదితమత్ప్రసాదమున సార్వకాలంబు, ముదిమియును విరూపమును దొలంగి
సంతతానవద్యసౌభాగ్యమూర్తివై, యుల్లసిల్లు మనుచు నొసఁగె వరము. 118

క. తదనంతరంబ సురపతి, యదితియనుమతమున యాదవాధీశుని స
మ్మద మొప్ప వీడుకొలిపినఁ, గదలెఁ గృష్ణుండు ద్వారకాపురమునకున్. 119

వ. ఇట్లు సత్యభామాసమేతుండై గరుడారోహణంబుచేసి చనునప్పుడు అనవరత

వాఁడు. 112 సితాద్రి = వెండికొండయొక్క, హరితో = ఇంద్రునితోఁగూడ, పెంపునన్ = గౌరవముతో. 114 భూతనాథస్తుత = శివునిచే నుతింపఁబడినవాఁడా, నిర్ద్వంద్వ = సుఖదుఃఖములు మొదలైన ద్వంద్వములులేనివాఁడా, నిగమార్థగోచర = వేదార్థములయందు కనఁబడువాఁడా, అవ్యయ = నాశరహితుఁడా, త్రిదశనాథ = దేవతలకు ప్రభువైనవాఁడా, పరాపర = మాయాతీతుఁడా, పరహితార్థి = పరులమేలుకోరువాఁడా, నిత్యనిపుణ = శాశ్వతమైన నేర్పుగలవాఁడా. 115 అర్థితోన్ = కోరికతో. 118 అనవద్య = నింద్యముగాని, సౌభాగ్య = సౌందర్యముగల.

దివ్యగంధప్రసూనబంధురంబును వికసితకుసుమనిష్యందమకరందపానానంద మి
ళిందఝంకారంబును మందమలయానిలప్రకంపితబాలపల్లవశోభితలతాన్తర్నాభి
రామంబును నైన పాకశాసనునియారామంబు పొడగని యందుఁ గొండొక
సేపు వసియించునప్పుడు. 120

ఉ. ఆతరళాక్షి గాంచె సమదాళిపరీతము నందనాంతర
ఖ్యాతము కీరకోకిలనికాయనికేతము నాశ్రితామర
వ్రాతము పుష్పసౌరభపరాగసమేతము బాలపల్లవ
ద్యోతము దుగ్ధసాగరపయోవనజాతము పారిజాతమున్. 121

క. కని సత్యభామ తద్దయు, ననురాగము బొంది యాదవాధీశున కి
ట్లను నీభూరుహమీనం, దనవనమున కెల్ల భూషణం బయ్యెఁగదా. 122

తే. సంతతముఁ గడివోనివాసనలు గలుగు
పారిజాతమహీజపుష్పములు ముడిచి
సఖులు దానును సుఖకేళి సలుపుచున్న
యమరపతిభార్య యెంత భాగ్యవతియొకో. 123

తే. అమరపతికంటె సకలభోగముల నీవ, యెక్కుడని కొనియాడుదు రెల్లవారు
నట్టి నీపత్నినయ్యు నే నతనికాంతఁ, బోల లేనైతి నత్యంతభోగములను. 124

సీ. ద్వారకాపురికి నీపారిజాతముఁ గొని యరిగి మదీయగృహాంగణమున
నుపవనంబులలోన నునిచిన నేను నీకారుణ్యమునఁ జేసి కమలనాభ
యీతరుపుష్పంబు లెలమితోఁ గొనివచ్చి చెలికత్తె లెత్తులు చేసి యొసఁగ
ముడిచి యొక్కొకవేళ ముదముతో నారుక్మిణీమిత్రవిందాదిభామినులకుఁ

తే. బెట్టి పంపఁగ వారు నాపెంపుసూచి, సిగ్గుపడుచుందు రట్లుగాఁ జేసితేని
యనఘ నీపాల నాకును జనవుగలదు, సవతు లెవ్వరు నాతోడ సవతుగారు.

పారిజాతాపహరణము.

ఉ. అనవుడు సత్యభామ పలు కాదరణీయము చేసి దేవకీ
తనయుఁడు పారిజాతవసుధారుహముం దనరాజధానికిం
గొని చనఁబూని యాతరువు కూఁకటివేళ్లకుఁ బెల్లగించి గై
కొని బలముం జలంబు నొడఁగూడఁగఁ బోవఁగ నున్నయత్తఱిన్. 126

---

120 దివ్యగంధప్రసూనబంధురంబు=మేలైనవాసనగలపువ్వులచేత ఒప్పిదమైనది, నిష్యంద=జాఱుచున్న, మిళింద=తుమ్మెదలయొక్క, బాలపల్లవ=లేఁతచిగుళ్ల చేత. 121 సమదాళిపరీతము = మదముతోఁ గూడిన తుమ్మెదలచేత ఆవరింపఁబడినది, నికేతము = ఇల్లైనది, పరాగ=పుప్పొడితోడ, బాలపల్లవద్యోతము = లేఁతచిగుళ్లచేత ప్రకాశించునది, దుగ్ధసాగరపయోవనజాతము = పాలసముద్రమునందలి పాలసముదాయమునందు జనించినది. 123 కడివోని = తఱుఁగని. 125 అంగణమునన్ = ముంగిటియందు, ఎత్తులు = దండలు పెంపు=ఆధిక్యము, సవతు=సమానము. 126 ఆదరణీయము = ఆదరింపఁదగినది, వసుధారుహముం = వృక్షమును, కూఁకటివేళ్లకుం = క్రుంగుడువేళ్లతో.

క. వనరక్షకు లడ్డముగాఁ, జనుదెంచి ముకుందుఁ గాంచి శతముఖుసతి కై
కొనఁగఁదగు దీనిపువ్వులు, మనుజసతులు ముడువ నర్హమా తలపోయన్. 127

మత్తకోకిల. నీకు దేవధనంబు లేటికి నిర్జరేంద్రుఁడు విన్నఁ జీ
కాకుసేయుక కొంచుఁబొమ్మని గారవింపఁడు గావునన్
నాకవల్లభుతోడ మైత్రి యొనర్పఁగోరెదవేని యీ
పోకలెల్లను మాని నెమ్మనిఁ బొమ్ము నీవని పల్కినన్. 128

క. వనజనయనుఁ డొండేమియు, ననక నగుచు నూరకుండె నాదిత్యుల కి
ట్లను సత్యభామభావము, మనమునఁ బెనఁగొనఁగఁ గఱుకుమాటలతోడన్ 129

క. ఎక్కడిదేవేంద్రుఁడు మఱి, యెక్కడిపౌలోమి వీరి కీభూజాతం
బెక్కడి దీలోకములో, నెక్కుడు వీరేల యైరి యెవ్వరికంటెన్. 130

తే. జలధిఁబుట్టిన యీపారిజాతవృక్ష, మఖిలలోకమ్ములకు సమ మదియుఁగాక
నామగఁడు శౌరి మీశచీనాథుకంటె, బల్లిదుండౌట యెఱుఁగరె యెల్లవారు.

క. నామగఁడు సకలలోక, గ్రామణి దేవేంద్రుఁ డాదిగాఁగలదివిజ
స్తోమములు గొలువనుండుట, యేమీ పౌలోమి యెఱుఁగదే మఱచెనొకో.

క. తనమగఁడు బాహువిక్రమ, ఘనుఁ డయ్యెడు నేనిఁ గృష్ణుఁ గయ్యములో మా
ర్కొని గెలిచి పారిజాతము, గొనిపోవుంగాక యేల గొణఁగులు తనకున్. 133

క. అనుసత్యభామపలుకులు, విని వనరక్షకులు పోయి విబుధేశకులాం
గన యైనశచికిఁ జెప్పినఁ, గినియుచు నద్దేవి వజ్రికిం జెప్పుటయున్. 134

మ. దివిజాధీశ్వరుఁ డంత్యకాలశిఖిలీలన్ మండుచున్ దేవతా
నివహంబుల్ రథపత్తివారణహయానీకంబుతోఁ గొల్వ రా
నవలీలన్ జనుదెంచి యాదవకులాధ్యక్షున్ వెసం దాఁకినన్
బవరం బచ్చట నయ్యె నింగియును భూభాగంబుఁ గంపింపఁగన్. 135

వ. ఇట్లు దలపడి ఖడ్గపరశుకుంతప్రాసతోమరగదాచక్రకచభల్లపరిఘాదిసాధనంబులు బెట్టిదంబులుగాఁ బ్రయోగించిన సకలశత్రుమర్దనుం డైన జనార్దనుండు చటుల దనుజశుద్ధాంతకాంతావిభవశూన్యం బయినపాంచజన్యంబు ఘోషంబుచేత దిశలనెల్లఁ బ్రతిశబ్దంబు గల్పించి శార్ఙ్గంబు గుణధ్వనిచేసి శతసహస్రాయుత నిశాతసాయకంబులు గురిసి యాకాశంబు నిరవకాశంబుఁజేసిన నాదైవతలోకం బుతమతమశస్త్రాస్త్రంబులు దివ్యమంత్రపూర్వకంబులుగా నడరించిన నవి బహు

128 చీకాకు=గాసి, నాకవల్లభుతోడన్=ఇంద్రునితో, పోకలు=చేష్టలు, 129 ఆదిత్యులకున్=దేవతలతో, కఱకు=కఠినములైన. 130 పౌలోమి=శచి, ఎవ్వరికంటెన్ = ఎల్లవారికంటెను. 134 కినియుచున్ = కోపగించుకొనుచు. 135 శిఖి=అగ్ని, బవరంబు = యుద్ధము, నింగి = ఆకాశము. 136 భల్లి=బల్లెము, చటుల=భయంకరులైన, శుద్ధాంతకాంతా = అంతఃపురస్త్రీలయొక్క, శూన్య ము=లేకుండఁజేయునది, కురిసి=కురిపించి, నిరవకాశంబు = ఎడములేనిది, దైవతలోకంబు=దేవతల

సహస్రరూపంబులయి తన్నుం బొదివిన వానినిజబాణానలంబునకు నింధనంబులు
గాఁ జేసి వెండియు వసురుద్రాదిత్యగణంబుల గంధర్వసిద్ధవిద్యాధరాది యోధ
వీరుల నాయోధనపరాఙ్ముఖులం జేసె వెండియు. 136

క. వినతాతనయుఁడు తుండంబున తెక్కలచేత నఖరముల రిపుసేనన్
దునిమి యణంచియుఁ జించియుఁ, బెనుపీనుఁగుపెంటఁ జేసె భీషణవృత్తిన్. 137

మ. అంత బలాంతకుండు సముదంచితబాహుబలప్రతాపదు
ర్దాంతగతిన్ సితద్విపకులాధిపు నెక్కి నిలింపసేనతో
నెంతయుఁ దీవ్రకోపమున నేగి సముద్ధతశక్తితోడఁ గం
సాంతకుమీఁద వైచె సముదగ్రరుచుల్ వెలుఁగొంద వజ్రమున్. 138

వ. అమ్మహనీయసాధనంబు మాధవునియందుఁ గృతఘ్నునకుం జేసినయుపకారంబు
నుంబోలె నిష్ఫలంబయ్యె నంత నమ్మహాత్ముండు సకలసాధుసుదర్శనం బయినసుద
ర్శనంబు గైకొనిన సకలభూతంబులు హాహాకారంబుల నాక్రోశించుచుండె నంత
నింద్రాణి భయాకులితమానసయై సకలశరణాగతరక్షణదక్షుం డగుపుండరీకాక్షు
నకు వినయవినమితోత్తమాంగ యగుచు నిట్లనియె. 139

ఉ. దేవముకుంద కృష్ణ జగతీధర కేశవ వాసుదేవ పు
ణ్యావహ పద్మనాభ జలజాయతలోచన వాసుదేవ యీ
దేవవరేణ్యుతప్పులు మదిన్ బరికింపక భర్తృభిక్ష నా
కీవలయున్ జుమీ యనుచు నెంతయు మ్రొక్కుచు విన్నవించినన్. 140

ఉ. శౌరి పులోమజావిమలసంస్తుతు లెంతయు నాదరించి పెం
పారెడుచల్లచూపుల సురాధిపునిన్ గడునాదరించి నీ
వీరసమెత్తి యీపనికి నేటికివచ్చితి వింద్ర నాకు నీ
భూరుహ మిచ్చినం దఱఁగిపోయెడినే భవదీయసంపదల్. 141

మ. పురుహూతా విను పారిజాతకుసుమంబుల్ సత్యభామామనో
హరముల్ గావున నిమ్మహీజము మదీయద్వారకన్ నిల్పి యీ
యరవిందాననకోర్కిదీర్చెద మహాత్మా దీనికై నీవు కో
పరసావేశముఁ జెందనేటికి నిలింపప్రేరితోద్యోగి వై. 142

సీ. అనుటయు దేవేంద్రుఁ డంబుజాక్షునిఁ జూచి యీపారిజాతమహీరుహంబు
నథమలోకం బగునట్టిమర్త్యమునకుఁ గొని చన్న నిన్ను నేమనఁగవచ్చు
నైనను నీపత్ని యగుసత్యభామకుఁ బ్రీతి గావున నిది పెద్దలెస్స

సమూహము, అడరించినన్ = ప్రయోగింపఁగా, ఆయోధన = యుద్ధమునకు. 137 తుండంబునన్ = ముక్కుచేత. 138 సితద్విపకులాధిపున్ = వెల్లయేనుఁగును, నిలింపసేనతోన్ = దేవతాసైన్యముతో. 139 ఆక్రోశించు = మొఱపెట్టు, ఇంద్రాణి = ఇంద్రునిభార్య, వినయవినతోత్తమాంగ = అణఁకువచేత మిక్కిలి వంపఁబడిన శిరస్సుగలది. 141 ఈరసమెత్తి = ఈర్ష్యకలిగి. 142 మనోహర

కమలాక్షు నీపరోక్షమున నీవృక్షంబు క్రమ్మఱ నాకలోకమునఁ జేరు
ఆ. ననిన వాసుదేవుఁ డట్లకాకని యింద్రుఁ, వీడుకొలిపి తరువు వేగ గొనుచు
ధరణి కరుగుదెంచి ద్వారకాపురసమీపమున శంఖమొత్తె పటురవమున. 143

వ. ఇవ్విధంబునం జని యంతఃపురసమీపంబున సత్యభామానివాసంబున భాసిల్లు నుద్యానవనమధ్యంబునఁ బారిజాతమహీజంబుఁ బ్రతిష్ఠించి నరకాసురపురంబునఁ దెచ్చిన పదాఱువేలు నన్నూర్వురఁగన్యకల నొక్కముహూర్తంబున వివాహం బయి వారికిం బ్రత్యేకంబ గృహంబులును రమ్యహర్మ్యంబులు నుపవనంబులును కేళీజలాశయంబులును పరిచారికాజనంబులును వస్త్రభూషణాదినానా పదార్థంబులును గొఱంతలేకుండ నొసంగి యవ్విశ్వరూపుం డందఱకు నన్ని రూపంబులుగాఁ గామకేళీసుఖంబులు సంపాదించుచుండె నంత. 144

తే. నలిననాభుఁడు నరకకన్యకలయందుఁ
బ్రియతనూజుల ముప్పదిరెండువేల
మీఁద నిన్నూర్వురను గాంచె మేటిఘనుల
వార లత్యంతశౌర్యదుర్వారు లైరి. 145

వ. మఱియుఁ బ్రద్యుమ్నాదు లయినరుక్మిణీతనూజులును భానుకాదు లయినసత్యభామాకుమారులును సాంబాదు లయినజాంబవతీపుత్రులును నాగ్నజితీసూను లయినభానువిందాదులును సంగ్రామజిత్తాదు లయినశైబ్యాత్మజులును ప్రకాశాదు లయినలక్ష్మణాపత్యంబులును శ్రుతాదు లయినకాళిందీసుతులును మొదలుగాఁ గృష్ణుం డెనుబదివేలయొక్కవేలు నన్నూర్వురుకుమారులం బడసి లబ్ధసంతానుండయి యుండునాకాలంబున. 146

ఆ. బలితనూజుఁ డైనబాణాసురుఁడు పెక్కు, వేలవత్సరములు నీలకంఠు
నకుఁ దపంబుసేయ నగజాధినాథుండు, మెచ్చి వానియెదుర వచ్చి నిలిచి. 147

వ. సహస్రబాహుత్వంబును గాణపత్యంబును కౌమారత్వంబును మొదలుగా ననేకవరంబు లొసంగి మఱియు వాని నగరద్వారపాలత్వంబు నియ్యకొని తదీయ రాజ్యవిభవంబునకు నొకకీడుఁ బొరయకుండ రక్షించుచుండ. 148

క. బాణుఁడు బాహాశౌర్య, త్రాణపరాయణతతోడ దనుజులు గొలువన్
శోణపురంబునఁ గడున, క్షీణమహీరాజ్యమహిమఁ జేకొని బలిమిన్. 149

మ. అలము గోరిపోయినసురాంతకుఁ గన్గొని స్వర్గమర్త్యపా
తాళనివాసు లైనబలదర్పసమేతులు వానిడాకకున్
జాలక జాలిఁబొంది తమసంపద లెల్లను దెచ్చియిచ్చినన్

ములు = ఇం పైనవి, నీపరోక్షమునన్ = నీకుఁ బిమ్మట. 144 ప్రతిష్ఠించి=నాటి, జలాశయంబులు= సరస్సులు, సంపాదించుచు = కలుగఁజేయుచు. 147 నీలకంఠునకున్ = శివునిఁగూర్చి, గాణపత్యంబు=ప్రమథగణాధిపతిత్వము. 150 అలము=యుద్ధము, డాకకున్=పరాక్రమమునకు, జాలి = విచా

వాలినబాహుగర్వమున వైరములేని రమావిభూతితోన్. 150
ఆ. ఇట్లనేకకాల మేపున రాజ్యంబు, చేసి కడుమదించి యాసురారి
యుద్ధమాత్మఁగోరి యొకనాడు పార్వతీ, విభునికడకు నేగి విన్నవించె. 151
ఉ. చేతులు వేయు నాకుఁ గృపచేసితి బాహుబలంబు భీకరా
రాతులమీఁదఁ జూపి సమరంబులలో జయలక్ష్మిఁ బొందు పు
ణ్యాతిశయంబు లేదు త్రిపురాంతక మన్ననతోడ నింక నా
చేతులతీఁటవో రణము సేయఁగ నాకు ననుగ్రహింపవే. 152
చ. అనవుడు నవ్విశంభుఁడు సురారికి నిట్లను నీమయూరకే
తనము ధరిత్రిపైఁబడిన దానవనాయక నీకుఁ బ్రీతిగా
ఘనతరమైనసంగరము గల్గెడు బొమ్మని పల్కినన్ ముదం
బునఁ దనమందిరంబునకుఁబోయి నిజాంకముఁ జూచు నత్తఱిన్. 153
ఆ. అనఘ యేమిచెప్ప నమ్మయూరధ్వజ, మవనిమీఁదఁ గూలె నప్పురమునఁ
గలిగె సమరసూచకంబు లనేకముల్, బాణుఁ డాత్మలోనఁ బరిణమింప. 154
తే. అంత నొకనాడు సంతోష మావహిల్లఁ, బార్వతీపరమేశ్వరుల్ బహువిధముల
దనుజకన్యలు నప్సరాంగనలుఁ గొలువ, నుపవనక్రీడ సలుపుచునున్న వేళ. 155
క. బాణునిసుతయుష దనకున్, బ్రాణేశుఁడు లేమి దుఃఖపరవశ యగుచున్
రాణ చెడియుండఁ గని య, య్యేణాక్షింజూచి గౌరి యిట్లని పలికెన్. 156
వ. వైశాఖశుక్లపక్షంబున ద్వాదశినాటిరాత్రి కలలోన నెవ్వఁడేని నీసురతసౌఖ్యం
బులనుభవించు నతండు నీకుఁ బతియగునని చెప్పి యుషాకన్యయుఁ దదీయ
వాక్యంబులకు సంతోషించి యుండె నంత. 157
మత్తకోకిల. గౌరిచెప్పిన నాటిరాత్రి వికాసభాసురమూర్తి యై
మారసన్నిభుఁ డైనయొక్కకుమారచంద్రుఁడు వచ్చి య
న్నీరజాననతోడికూటమి నిల్పి తత్సురతంబులన్
గారవించి యదృశ్యుఁడయ్యెను గన్నుమాయువిధంబునన్. 158
ఉ. అక్కమలాక్షి మేలుకని యద్రిజ చెప్పినమాటలన్నియున్
నిక్కములయ్యె నన్నుఁ దననేర్పునఁ బొందినప్రాణవల్లభుం
డెక్కడనున్నవాఁడొ యతఁ డిచ్చటికేగతి నేగుదెంచునో
యక్కట మూఁగగన్నకల యయ్యెను నాకలయేమిసేయుదున్. 159
క. అని చింతించుచుఁ జనియె, య్యన బాణాసురునిమంత్రి యగునాకుంభాం
డునిపుత్రి చిత్రరేఖకు, మనసునగలకోర్కె యొల్లమానుగఁ జెప్పెన్. 160
తే. చిత్రరేఖయు బాణునిపుత్రి తనకుఁ, బ్రాణసఖిగాన నయ్యంతిపలుకు లెల్ల

రము, వాలిన=హెచ్చిన. 153 నిజాంకమున్ = తనటెక్కెమును. 154 పరిణమింపన్=కృతార్థత్వమునొందఁగా. 156 రాణ=ఒప్పిదము. 158 మారసన్నిభుఁడు = మన్మథునిఁబోలినవాఁడు.

నాదరించి నీ కింతేల యమ్మ వగవ, నేను గలుగంగ నీవిభు నిపుడె తెత్తు. 161

క. ఏడెనిమిదిదినముల నీ, రేడుజగంబులను వ్రాసి యిచ్చెద నీకున్
జూడుము చిత్రపటములోఁ, బోడండై నిన్నుఁ బొందిపోయినవానిన్. 162

చ. ఆతనిఁ దెచ్చి నీకుఁ బ్రియమారఁగఁ బెండిలి యేను జేసెదన్
బ్రీతివసింప నుండుమని పెంపునఁ జిత్రపటంబునందు వి
ఖ్యాతిగ మూఁడులోకములఁ గల్గినయట్టిమహానుభావులన్
బ్రాఁతిగ వ్రాసి కొమ్మనుచు బాణతనూభవచేతి కిచ్చినన్. 163

వ. ఉషాకన్యయు స్వర్గపాతాళలోకంబులం దనమనోహరుం గానక భూలోకం బవలోకించుచు ద్వారకాపురంబుఁ బరికించి యందు ననిరుద్ధుం గనుంగొని లజ్జావనతవదనయును బులకాంకురదంతురితశరీరయు నై చిత్రరేఖకు నతనిం జూపిన నమ్మాయలాఁడి యక్కుమారునిం జొక్కుపెట్టి తెచ్చుతలంపున ద్వారకానగరంబునకుం జని యంతఃపురంబున నంగనాజనపరివృతుండయి నిద్రించుచున్న యక్కుమారుం దెచ్చి చెలికిఁ గానుకగా నిచ్చె నప్పు డుష యనిరుద్ధునియందు సురతసౌఖ్యంబులు సలిపి కొన్నాళ్లు చనిన పిదప. 164

క. కన్యాంతఃపురములలో, నన్యపురుషుఁ డుంట యెఱిఁగి యసురేశుఁడు లో
కన్యాయముదప్పిన నిజ, సైన్యంబులతోడవచ్చి సమరము సేయన్. 165

మ. అనిరుద్ధుం డతిఘోరదర్పమున దైత్యశ్రేణిపై ఖేటకం
బులు వాలుం గొనివచ్చి పెల్లడిరి యార్పుల్ నింగిముట్టంగఁ ద
ద్ఘనసైన్యంబులనెల్ల నేలఁ గలిపెన్ గల్పాంతకాలాగ్నికా
ననభూముల్ దహియించుచందమున నానాచిత్రయుద్ధంబులన్. 166

క. అప్పుడు బాణుఁడు కన్నుల, నిప్పులు రాలంగ నతని నిశితాస్త్రములన్
నొప్పించి వేఁడి కోపము, ముప్పిరి గొన నాగపాశముల బంధించెన్. 167

తే. అట్లు బంధించి కారాగృహంబునందుఁ
గూఁతుతోఁగూడ యాదవకులజు నునిచి
రాక్షసులను బెక్కండ్రను రాకుమారుఁ
మీఁదఁ బైకావలుంచి సోమించియుండె. 168

వ. అంత నొక్కనాడు నారదుండు కృష్ణునిపాలికిం బోయి. 169

సీ. కరుణతో నచలేంద్రకన్యక యుషతోడఁ బలికినవిధమును బాణపుత్రి
కలలోన ననిరుద్ధుఁ గలిసినచందంబుఁ జిత్రపటంబునఁ జిత్రరేఖ
లోకంబులెల్ల నాలోకింపఁజేయుటయును దైత్యతనయ ప్రద్యుమ్నతనయుఁ
జూపినఁ గుంభాండు సుత వానిఁ గొనివచ్చునప్పుడు దన కెదురైనక్రమము

---

163 బ్రాఁతిగన్ = ప్రియముగా, కొమ్ము = తీసికొనుము. 164 చొక్కుపెట్టి = దేహము తెలియకుండునట్లుచేసి, చెలికిన్ = స్నేహితురాలికి, 166 ఖేటకము = డాలువాలు, వాలు = ఖడ్గము, ఆర్పులు = సింహనాదములు. 168 సోమించి = తృప్తినొంది.

తే. నుషయు ననిరుద్ధుఁడును గూడియుండుటయును
గయ్యమైనవిధంబు రాక్షసుఁడు నాగ
పాశబద్ధునిగాఁ జేసి బందిగమున
నిడుటయును జెప్పి మునినాథుఁ డేగుటయును. 170

బాణాసురయుద్ధము.

క. ఆమఱునాడు ముకుందుఁడు, రామప్రద్యుమ్ను లుగ్రరణకోవిదు లు
ద్దామగతిఁ గూడి రాఁగ న, నోముదమున గరుడవాహనుండై యరిగెన్. 171

వ. ఇట్లు శోణితపురంబున కరిగి బధిరీకృతనిశాచరసైన్యంబయిన పాంచజన్యంబు
పూరించుటయును. 172

మ. ధరణీచక్రము దిర్దిరం దిరిగె గోత్రవ్రాతముల్ గ్రుంగె భా
స్కరు నశ్వంబులు త్రోవదప్పె నుడుసంఘంబుల్ వెసండుల్లె సా
గరముల్ ఘూర్ణిలె నాకమెల్ల బెదరెన్ గంపించె శేషాహి భీ
కరమై బాణపురంబులోఁ దొరిఁగె నుల్కాపాతముల్ బెట్టుగన్. 173

వ. అప్పుడు. 174

ఆ. దనుజనాథు రాజధాని రక్షింపంగ, భూతనాథువలనఁ బుట్టి నట్టి
మూడుకాళ్లు తలలుమూడును గల్గిన, జ్వరమువచ్చి తాఁకె సరభసమున. 175

ఆ. తాఁకి యాజ్వరంబు తనచేతనున్న భస్మము సమంత్రకముగఁ జటులవృత్తి
నొఱులెఱుంగకుండ నురుసత్వనిధియైన, సీరపాణిమీఁదఁ జిమ్ముటయును. 176

మ. జ్వరహస్తప్రవిముక్తభస్మనిహతిన్ సంతాపముం బొంది భీ
కరదావానలరేఖనంగ మొలయంగా భీతచేతస్కుఁడై
హరిచూడంగ హలాయుధుం డొఱఁగినన్ హాహానినాదంబు లం
బరభాగంబునఁ బుట్టె దేవతలచేఁ బ్రస్ఫీతమై యెల్లెడన్. 177

ఉ. అప్పుడు పద్మనాభుఁడు హలాయుధుఁ గన్గొని రోషశోకముల్
కప్పికొనంగ వచ్చి తనకౌఁగిటఁ జేర్చిన యమ్మహాత్ముఁడున్
దెప్పిఱి లేచి యార్చె మఱి దేవతలున్ వినువీథి చక్కటిన్
జొప్పడ నాపురాణపురుషుం గొనియాడిరి తాపసోత్తమా. 178

మ. పరమాత్ముం డగుశౌరి యప్పు డనలప్రాయంబు మాహేశ్వర

---

170 బందిగమునన్ = కారాగృహమునందు. 172 బధిరీకృత = చెవుడుపఱుపఁబడిన. 173 గోత్రవ్రాతములు = కొండలసమూహములు, ఉడుసంఘంబులు = నక్షత్రసమూహములు, డుల్లెన్ = రాలెను, ఘూర్ణిలెన్ = కలఁగెను, తొరిఁగెన్ = వర్షించెను, ఉల్కాపాతములు = కొఱవులయొక్క పడుటలు. 175 భూతనాథువలనన్ = శివునివలన. 176 చిమ్ముటయున్ = ఎగఁజల్లఁగా. 177 ప్రవిముక్త = విడువఁబడిన, నిహతిన్ = దెబ్బచేత, రేఖన్ = విధమున, ఒలయన్ = ఆవరింపఁగా, ఒఱఁగినన్ = సొక్కఁబడఁగా, ప్రస్ఫీతమై = మిక్కిలి యధికమై. 178 చక్కటిన్ = సమీపమునందు.

జ్వరదర్పం బణఁపం దలంచి నిజతేజస్ఫూర్తి శోభిల్లదు
ర్భరహైమం బగునట్టిశీతము జనింపంజేసి పొమ్మన్న ని
ష్ఠురవృత్తిన్ జని పట్టితెచ్చి కొను మంచున్ శౌరి కొప్పించినన్. 179

చ. జ్వరము పయోజనాభునకుఁ జాఁగిలిమ్రొక్కి నుతించి యేను నీ
శరణము వేఁడికొంటి ననుఁ జంపక కావు మటంచుఁ బల్కినన్
హరి కరుణారసంబున భయంపడకుండ ననుగ్రహించె, స
త్పురుషులు దీనమానసులఁ బ్రోవక మానుదురే సురేశ్వరా. 180

క. జ్వరశీతంబుల రెంటిని, సరిగా మన్నించి శౌరి జగతీస్థలిపై
నురుతరరోగమ్ములతోఁ, దిరుగుఁడు హరిభక్తిలేని దీనులకడలన్. 181

క. అని యానతిచ్చి వీడ్కొలి, పిన నారోగములు రెండు పృథివీస్థలి వి
ష్ణుని భక్తిఁ గొలువనేరని, జనులం బాధించుచుండె సన్మునితిలకా. 182

వ. అంత. 183

మ. అట బాణాసురుపంపునన్ సకలదైత్యానీకముల్ దారుణ
స్ఫుటరోషంబున వచ్చి యాదవులతోఁ బోరాడినన్ మాధవో
త్కటకల్పాంతదవానలంబు నిఖిలాస్త్రజ్వాలలం గాల్చెఁ ద
చ్ఛటులారణ్యము తాళకేతనమరుత్సంప్రేరితంబై వెసన్. 184

ఉ. అంతఁ బురాంతకుండు ప్రమథావళి గొల్వఁగఁ గార్తికేయుఁడున్
దంతిముఖుండుతో నడవ దానవనాథునిపంపు పూని య
త్యంతభయంకరస్ఫురణనాహవభూమికి నేగుదెంచి కం
సాంతకుఁ దాఁకి పోరె విబుధావళి యచ్చెరువంది చూడఁగన్. 185

వ. ఇవ్విధంబునఁ బినాకశార్ఙ్గపాణులు తలపడి పరస్పరజయకాంక్షులయి యనేకదివసంబులు మహాఘోరయుద్ధంబుసేసిన సకలలోకంబుల మహోత్పాతంబులు పుట్టె నప్పుడు గగనవాణీవచనప్రబోధితుండై పురాంతకుండు సురాంతకుకడకుం బోయి యిట్లనియె. 186

ఉ. చేతులతీఁటవో రణముసేయఁగ నిమ్మని నీవు నాడు నా
చేత వరంబు గొంటి వది సిద్ధముగా నిపు డుగ్రశాత్రవ
వ్రాతభయంకరుండు యదువర్యుఁడు వచ్చినవాఁడు వీఁడె నీ
చేతులతీఁటవో రణము చేయుము పొమ్ము నిశాచరేశ్వరా. 187

క. అనిపలికిన బలిపుత్త్రుఁడు, దనచేతులలావు నమ్మి ధవళాంశుధరుం
బనిచి నిజసైన్యములతోఁ, జని కృష్ణునిఁ దాఁకి పోరె సరభసవృత్తిన్. 188

---

184 పంపునన్=ఆజ్ఞచేత, తాళకేతన=బలరాముఁడనెడు. 186 పినాకశార్ఙ్గపాణులు = శివుఁడును కృష్ణుఁడును, గగనవాణీవచనప్రబోధితుండు=ఆకాశవాణిమాటలచేత దెలుపఁబడినవాఁడు, సురాంతకుకడకున్ = బాణాసురుని యొద్దకు. 188 లావు=బలము, ధవళాంశుధరున్=శివుని.

వ. ఇవ్విధంబున మహాఘోరయుద్ధంబు సేయుచున్నప్పుడు. 189

ఆ. హరి సుదర్శనమున నసురేశ్వరుని వేయ, చేతులందు రెండుచిక్క నఱకెఁ
బార్వతీశుఁ డపుడు పఱతెంచి బాణునిఁ, గావు మనుచు వాసుదేవుఁ బలికె.

వ. కృష్ణుండును మహేశ్వరప్రార్థితుండై బాణాసురుం గాచిపుచ్చి కారాగృహంబున
నున్న యుషాకన్యకానిరుద్ధులం దోడ్కొని ద్వారకానగరంబునకు వచ్చి సుఖం
బుండె నంత. 191

క. వారాణసిపుర మేలెడు, ధీరాత్ముఁడు పౌండ్రవాసుదేవుఁ డనంగాఁ
బేరుగలరాజు తనతో, నే రాజులుఁ బోలరని మునీశ్వర యుండున్. 192

శ్రీకృష్ణుండు పౌండ్రకవాసుదేవుని సంహరించుట.

తే. వాసుదేవాభిధానగర్వమునఁ జేసి
పాంచజన్యసుదర్శనప్రముఖనిఖిల
చిహ్నములుఁ బూని రాజ్యంబు సేయుచుండె
నన్యభూపాలకులు దన్ను నపహసింప. 193

వ. ఇవ్విధంబున నద్దురాత్ముండు దురహంకారంబునఁ దనకొలంది తా నెఱుంగక
కృష్ణుని మహానుభావత్వంబునకు నసహ్యపడి యతని పరిభవించుతలంపున నొక్క
దూతతోడ సమస్తంబు నిర్దేశించి కృష్ణునిపాలికిం బనిచిన వాఁడును సకల
బంధుమిత్రసమేతుండయి పేరోలగంబుననున్న కృష్ణునిం గాంచి యిట్లనియె.

క. విను పౌండ్రవాసుదేవుఁడు, నను నీకడ కనిచె నందనందన నీతోఁ
బనివడి నీవారెల్లను, వినఁగా ననుమన్నమాట వినుమా తెలియన్. 195

మ. జగదేకప్రభుఁడన్ సముజ్జ్వలరమాసంపన్నుఁడన్ శంఖచ
క్రగదాశార్ఙ్గధరుండఁ గౌస్తుభమణిగ్రైవేయుఁడన్ నేమహో
రగవైరిధ్వజచారుపీతవసనప్రాప్తుండ శ్రీవత్సచి
హ్నగరిష్ఠుండను వాసుదేవుఁడ నృపుల్ నాతోడ నీడాదురే. 196

చ. బెదరక వాసుదేవుఁ డనుపేరును జక్రముఁ బాంచజన్యమున్
గదయును శార్ఙ్గచాపమును గైకొనియుండిన నోర్వవచ్చునే
యదుకులజుండ నీకు నివి యర్హమె యిన్నియు నుజ్జగించి స
మ్మదమున నన్నుఁ గొల్వు మనుమానము మానుము నందనందనా. 197

---

194 కొలంది=అంతరము, అసహ్యపడి=రోసి, నిర్దేశించి=చెప్పి, పేరోలగంబునన్=పెద్దకొలువునందు.
195 పనివడి=ప్రయత్నపూర్వకముగా. 196 మహోరగవైరిధ్వజ=గొప్పదైన గరుడధ్వజమును, చారుపీతవసన ప్రాప్తుండన్ = మనోజ్ఞమైనపచ్చనివస్త్రమును పొందినవాఁడను, గరిష్ఠుండన్ = మిక్కిలి గౌరవముగలవాఁడను. 197 ఉజ్జగించి = విడిచి.

మ. అటుగా కొండుదలంపు గైకొని మదీయంబైన సామర్థ్య మే
మిటికిం గైకొనకుండితేని నిను నెమ్మైనైన నుగ్రాజిఁ బ్ర
స్ఫుటశస్త్రాస్త్రహతిన్ వధించి వరుసన్ భూతంబులన్ దృప్తి సే
యుటకుం బూనుదు నీశ్వరాదులు సహాయుల్ గాఁగ నేతెంచినన్. 198

క. అనియె ననిపల్కుటయు న,వ్వనజాయతలోచనుండు వానికిఁ దా ని
ట్లను మీయేలిక కోపిం,చిన నెవ్వరికైన నేమిసేయఁగవచ్చున్. 199

ఆ. శంఖచక్రములును శార్ఙ్గంబు గదయును
నిచట విడువ నచటి కేనువచ్చి
పోరిలోనఁ దన్నుఁ బొడగాంచి ప్రాణముల్
విడుచునట్లుగాఁగ విడుచువాఁడ. 200

మ. మదవద్వైరికులంబు నాహవములన్ మర్దించి మత్కీర్తిసం
పదఁ బొందించితి నెల్లలోకముల మద్బాహాబలస్ఫూర్తిచే
నిది నాకొక్కటియుం గొఱంత యగునే యొల్లుండిలోఁ దీర్చెదన్
వెదకంబోయినతీఁగె కాళ్లఁ జెనఁగెన్ వేయేల యూహింపఁగన్. 201

క. మీయేలిక కీమాటలు, పోయి యెఱింగింపుమన్న బోరనఁ జని వాఁ
డాయంబుజనాభువచః, ప్రాయంబును దెలియఁజెప్పెఁ బౌండ్రునితోడన్. 202

సీ. తదనంతరంబ మాధవుఁడు యాదవకోట్ల నిలిపి యాచతురంగబలముతోడ
బలభద్రసాత్యకిప్రముఖుల నిజరాజధానికిఁ గాపిడి వైనతేయు
నెక్కి యొక్కరుఁడు దేవేంద్రాదిదివిజులు జయపెట్టఁ జక్రాదిసాధనములు
గైకొని గగనమార్గంబునఁ జని పౌండ్రవాసుదేవుని పురద్వారసీమ

ఆ. నిలిచి సకలదిశలు పెలుచఁ జెవుడ్పడ, నసురవరులగుండె లవియుచుండఁ
గాశిజనులు బెదరి కంపింప శాత్రవ, సంఘభయద మైనశంఖ మొత్తె. 203

ఉ. అట కాశీపతియున్ మురాంతకుఁడు యుద్ధార్థంబుగా నేగుదెం
చుటకున్ జిత్తములోనఁ గోపములు నిష్ఠ్యూతంబులై యుండఁ బ్ర
స్ఫుటనాగాశ్వవరూథినీభటచయంబుల్ గొల్వఁగా వచ్చెఁ ద
మ్మటభేరీముఖవాద్యఘోషము నభోభాగంబునన్ నిండఁగన్. 204

వ. ఇట్లువచ్చి యబ్బలంబు నిబ్బరంబుగాఁ గృష్ణునిమీఁదం బురికొల్పిన. 205

ఆ. పౌండ్రవాసుదేవపవనప్రయుక్తమై, యబ్బలంబులనుమహాభ్రపటలి
కమలనాభపర్వతముమీఁదఁ బైకొని, యంపవాన గురిసె నతిరయమున. 206

---

198 ఒండు = ఇతరమైన, ఎమ్మైనైనన్ = వివిధము చేతనైనను, ఉగ్రాజిన్ = భయంకరమైన యుద్ధమునందు. 203 సీమన్ = ప్రదేశమునందు, అవియుచుండన్ = భేదిల్లుచుండఁగా. 204 నిష్ఠ్యూతంబులు = వెడలఁగ్రక్కఁబడినవి, నాగ = ఏనుఁగులయొక్కయు. 206 మహాభ్రపటలి = గొప్ప మేఘముల సమూహము, పైకొని = ఆక్రమించి, అంపవాన = బాణవర్షము.

వ. అప్పు డప్పౌండరీకాక్షుండు దుర్నిరీక్ష్యుండై శార్ఙ్గంబు గుణధ్వనిచేసి కనకపుంఖ నానావిధబాణంబుల నబ్బలంబుఁ బీనుంగుపెంటలుచేసె నయ్యవసరంబున. 207

క. ఆపౌండ్రవాసుదేవమహీపాలుఁడు నిజబలంబు నెల్లను బాహా
టోపమున శౌరి చంపినఁ, గోపించి రథంబు దోలుకొని యేతెంచెన్. 208

వ. అప్పుడు. 209

సీ. చక్రాదిసాధనసముదగ్రహస్తునిఁ గౌస్తుభగ్రైవేయకప్రభాసు
గరుడకేతన పరిష్కారరథస్థునిఁ గనకరత్నోజ్జ్వలఘనకిరీటు
సురభిచందనలిప్తశోభితగాత్రుని దివ్యవిభూషణదీప్తమూర్తి
రమణీయపీతాంబరప్రస్తకటిభాగు శ్రీవత్సచిహ్నవిశేషవక్షు

తే. వాసుదేవాభిధాను దుర్వారఘోర, సమరసన్నద్ధు నానాస్త్రశస్త్రజాల
ధరునిఁ బౌండ్రునిఁ జూచియాధరణిధరుఁడు, మందహాసవికాసాననేందుఁడయ్యె.

వ. ఇవ్విధంబునం గనుంగొని వాని కిట్లనియె. 211

ఆ. దూతచేత నీవు తొల్లి చెప్పంపిన, మాట కింతయైన దాఁటరాదు
గాన నేడు రణముఖంబున నీమీఁదఁ, జక్ర మిపుడు విడుతు సరభసమున. 212

వ. అనిపలికి సంభూతమహోత్పాతభూతధాత్రీచక్రం బయినచక్రంబు ప్రయోగించిన. 213

క. మండితమణిమయకాంచన, కుండలముకుటములతోడ గూడఁగ నాభూ
మండలపతి తల ధాత్రీ, మండలమునఁ గూలె నమరమండలి పొగడన్. 214

మ. జలజాతాక్షుఁడు శార్ఙ్గముక్తనిఖిలాస్త్రశ్రేణి నిశ్శ్రేణిగా
నలఘుప్రౌఢిఁ దదీయసైన్యములతో నాధారుణీవల్లభున్
జెలికాఁ డున్నసురాలయంబునకుఁ బుచ్చెన్ దేవతాసంఘముల్
బళిరే యంచు ననేకభంగుల నుతింపన్ దేవమార్గంబునన్. 215

క. హరి యీబలుమస్తకమున్, జరణాంగుష్ఠమున మీటె సరభసగతి నం
బరవీథి నరిగి కాశీపురిలోపలఁ బడఁగ విప్రపుంగవ బలిమిన్. 216

వ. ఇవ్విధంబున విజయలక్ష్మీసమేతుం డగుకృష్ణుండు ద్వారకానగరంబునకు వచ్చి యథోచితప్రకారంబున నుండె నంత. 217

క. పౌండ్రునితనూభవుఁడు తమ, తండ్రిపగఁ దలంచి శౌరిఁ దాఁ జంపుటకై
పుండ్రేక్షుచాపహరునకుఁ, బండ్రెండేఁడులు తపంబు పాయకచేసెన్. 218

---

207 కనకపుంఖ = బంగారు పింజగల. 210 పరిష్కార = అలంకారముగల, ప్రస్త = జాఱిన - జాఱుగాకట్టఁ బడినయనుట, ధరణిధరుఁడు = కృష్ణుఁడు. 213 భూతధాత్రీచక్రంబు = భూమండలముగలది. 214 మండిత = అలంకరింపఁబడిన, మండలి = సమూహము. 215 నిశ్శ్రేణి = నిచ్చెన, సురాలయంబునకున్ = స్వర్గమునకు. 218 పుండ్రేక్షుచాపహరునకున్ = శివునిఁ

ఆ. మృడునివలన వరముఁ బడసి యాదవులతోఁ, నబ్జనాభు గెలుచునట్టి కృత్తి
కలుగఁజేసి ద్వారకానగరంబుపై, ననుపుటయును గృష్ణుఁ డది యుఱింగి. 219

క. యదువరులకెల్ల సంతస, మొదవఁగ నాకృత్తిపైఁ బ్రయోగించె వెసన్
మదవదరివిభవవక్రము, ముదితాఖిలదేవచక్రముఁ జక్రంబున్. 220

వ. ఇట్లు ప్రయోగించిన సుదర్శనంబు సకలలోకదర్శనీయంబయి చని కృత్తితోడఁ
బౌండ్రనందనుం బరిమార్చి కాశీపురంబు భస్మంబుచేసి క్రమ్మఱి దామోదరు
పాలికిం జనుదెంచె నివ్విధంబున. 221

క. వారిజనాభుఁడు చేసిన, పౌరుషము లమానుషములు బలభద్రునిదు
ర్వారపరాక్రమములు వి, స్తారఫణితిఁ జెప్ప దేవతలకున్ వశమే. 222

మ. ధరణీభారము మాన్పఁగాఁ దలఁచి యాదామోదరుం డిమ్మెయిన్
నరరూపంబున నుద్భవించి యనిలోనన్ దేవగంధర్వు ల
చ్చెరువొందన్ నిజబాహువిక్రమము లుత్సేకింప విద్వేషులన్
బరిమార్చెన్ బలమిత్రపౌత్రకసుహృద్బంధుప్రయుక్తంబుగన్. 223

వ. మఱియు సకలలోకత్రాణపరాయణుం డయిననారాయణుండు భూభారంబు
మాన్పుట తనకు నవశ్యకర్తవ్యంబు గావున ద్వాపరయుగాంతంబున జ్ఞాతు
లయిన పాండవకౌరవులరాజ్యభాగంబునకునై యన్యోన్యవిరోధంబులు గల్పించి
సముద్రముద్రితం బయిన మహీచక్రంబునం గలరాజులతోడంగూడ నేడు
పదునొకొండు నక్షౌహిణు లుభయంబులం గూర్చి మహాఘోరయుద్ధంబు
సేయించి సవ్యసాచికి సారథియై పాండవుల నెపం బిడి పరస్పరయుద్ధంబుల నం
దఱం బరలోకగతులంజేసె పదంపడి యాదవులలోన నొండొరులకు విరోధం
బులు గల్పించి యందఱ నిరవశేషంబుచేసి తాను బలదేవుండు మున్నుగాఁ
బరమపదంబునకుం జనిరి యని మైత్రేయుం డిట్లనిరి. 224

దుర్వాసఋషిశాపవ్యాజంబున యాదవవంశము పరిసమాప్తినొందుట.

మ. మునినాథోత్తమ యావదార్తులభయంబుల్ మాన్పు నాకృష్ణుఁ డే
మినిమిత్తంబున నాత్మవంశజుల కెమ్మై పోరు గావించి చం
పెను రాముండును దాను నెట్లు సుగతిప్రీతాత్ములై పోయిరో
వినిపింపం దగునన్న నాతనికి నావిప్రోత్తముం డిట్లనున్. 225

తే. అనఘ యాదవవంశ మత్యంతవృద్ధిఁ
బొంది యింద్రాదిసురులచే బోలుపోఁక

గూర్చి. 219 మృడునివలనన్ = శివునివలన. 220 మదవదరివిభవవక్రమన్ = మదించిన శత్రువులయైశ్వర్యమును చెఱుచుదానిని, ముదిత = సంతోషింపఁబడిన. 222 అమానుషములు = మనుష్యులకు అవిషయములైనవి. 223 ఉత్సేకింపన్ = అతిశయింప. 224 అవశ్యకర్తవ్యంబు = తప్పక చేయఁదగినపని. 226 బోలుపోక = భేదింపరాక, తలఁపుచేసెన్ = తలఁచెను,

యున్న నొకనాఁడు చూచి దామోదరుండు
తనమనంబున నిట్లని తలఁపుచేసె. 226

క. ఈవంశంబు వినాశము, గావింపక యున్నఁ దగవుగాదు ధరిత్రీ
దేవికి భారము మానదు, గావున నవ్విధము సేయఁగాఁదగు నంచున్. 227

తే. తనమనంబున నిబ్భంగి దలఁచుచున్న, యవసరంబున దుర్వాసుఁ డనుమునీంద్రుఁ
డొక్కనాఁ డప్పురంబున కొంటినరిగి, కృష్ణు దర్శింపఁగోరి వాకిటికిఁ జనిన. 228

తే. దైవకృతమునఁ జేసి యాదవకుమార, వరులుకొందఱు సాంబునివనితరూపు
గా నలంకార మొనరించి మౌనివరుని, కర్థి మ్రొక్కించి నవ్వుచు ననిరి వారు.

తే. అనఘ యీలతాంగియందుఁ గుమారకుఁ, డెన్నఁ డుద్భవించు నెఱుఁగఁజెప్పు
డనినఁ దెలిసి మౌని ఘనకోప మూర్తులో, నెసఁగవానితోడ నిట్టు లనియె. 230

మ. ఇది మిథ్యాసతిలోహరూప ముసలం బీయింతిగర్భంబులో
నుదయంబయ్యెడు నిందుచేత నుడియందుగ్రాహవశ్రేణిలో
యదువంశంబు సపుత్ర బాంధవముగా నంతంబునం బొందుఁ ద
ప్పదు బ్రహ్మాదులువచ్చి మాపినను నాపల్కించు నత్యుగ్రుఁడై. 231

క. శాపం బిచ్చి యథేచ్ఛం, దాపసవరుఁ డరిగె నపుడు తద్దయు భయసం
తాపములతోడ యాదవు, లేపెల్లను బొలిసి శౌరి కెఱిఁగించుటయున్. 232

ఉ. శ్రీరమణీశ్వరుండు మునిసేఁతకు శాంతియొనర్ప నేర్చియుఁ
నేరని యట్లు చిత్తమున నివ్వెఱఁగందుచు నుండె నప్పుడ
ప్పౌరులు బంధువర్గమును బ్రార్థనచేసిన మాఱుమాటలే
కూరకయుండెఁ గాని మఱియొండొకకార్యముసేయఁ డెన్నఁడున్. 233

వ. అంతఁ గొన్నిదినంబులకును. 234

ఉ. జాంబవతేయుగర్భమున సంభవమొందె మహోగ్రలోహరూ
పంబును గల్గురోఁకలి తపస్విమహోగ్రప్రకోప మెల్లఁ గా
నంబడెనో యనంగను ఘనం బగునంధకభోజవృష్ణివం
శంబులపాలి మృత్యువని సర్వజనంబులుఁ దన్నుఁ జూడఁగన్. 235

క. అమ్ముసల ముగ్రసేనుని, సమ్ముఖమునఁ బెట్టుటయు విషాదము భయముం
గ్రమ్మంగఁ జేవచెడి యు, ల్లమ్మున దుఃఖించె యదుకులమునకు నెల్లన్. 236

చ. మది నొకతెంపుచేసి తనమంత్రులఁ గన్గొని వేగపోయి మీ
రిదికరసాన రూపుసెడ నెంతయుఁ ద్రెవ్వఁగఁబట్టి యారజం
బుదధిజలంబులం గలిపి యూఱడి నెమ్మది నుండుఁ డంతలో

---

227 తగవు = యుక్తము. 228 దర్శింపన్ = చూడ. 231 నుడియందున్ = మాటలో-మాటమాత్రమున ననుట. 233 చేఁతకున్ = పనికి, నివ్వెఱఁగందుచున్ = నిశ్చేష్టతనుపొందుచు. 236 చేవచెడి = నిస్సారుఁడై. 237 కరసానన్ = గఱుకులుగలసానయందు, త్రెవ్వఁగఁబట్టి = అఱుగ

యదుకులమాపదందోఁగి యభ్యుదయంబును బొందుచుండెడిన్. 237

వ. అని నిర్దేశించుటయు వార లమ్ముసలంబు రజంబుసేసి సముద్రజలంబులం గలిపి రారజంబు దైవకృతంబునం జేసి ముఖ్యంచుతుంగరై యుండె నమ్ముసలశేషం బొక్కింత చిక్కిన నొక్కమత్స్యంబు మ్రింగిన కొండొకకాలంబునకు వేటకరులు దానిగర్భగతంబయిన యినుపములికి యొక్కలుబ్ధకున కిచ్చిన వాఁడునుం దాని దనశరంబునం దమర్చియుండె నంత. 238

సీ. అఖిలంబునందుభూతాక్రోశములుపుట్టెఁ బగలు చుక్కలుగానఁబడియె దివిని
గలిగె నుల్కాపాతములు పెక్కుదిక్కులఁ బురవీధి మృగధూర్తములు చరించె
నిండి మేఘంబులు నెత్తురు వర్షించె సందడించుచుఁ బిశాచములు దిరిగెఁ
బ్రతికూలనిర్ఘాతపవన ముగ్రతవీచె గ్రహములన్నియు వక్రగతుల నడచె

తే. నిండ్లపై నెక్కి శునకంబు లేడ్చుచుండె
మలినమై యగ్నిహోత్రముల్ మండఁదొణఁగెఁ
గాకఘూకనినాదముల్ గలయఁబర్వె
ద్వారకానగరంబునఁ దఱుచుగాఁగ. 239

వ. ఇట్లనేకదుర్నిమిత్తంబులు యదువంశవినాశకంబులయి కానిపించిన నొక్కనాదుద్ధవుండు కమలోదరుపాలికిం జని యేకాన్తంబున నిట్లనియె 240

శా. ఓనారాయణ నీవెఱుంగనివిధం బొం డిద్ధియుం గల్గునే
యైనం జెప్పెద యాదవాన్వయవినాశార్థంబు సూచించుచుం
నానాదిక్కుల దుర్నిమిత్తములు గానంవచ్చె నీపుత్రమి
త్రానీకంబుల చేటుగాదె యని దుఃఖావేశుఁడై పల్కినన్. 241

ఉ. అమ్మురవైరి యాతనిముఖాబ్జమునం దనచూడ్కినిల్పి మో
దమ్ముదలిర్ప నిట్లనియె ద్వాపరమంతయుఁ జెల్లె నింక కా
ల మ్మెడలేదు యాదవకులం బోకయించుకదప్ప భూమిభా
రమ్మఖిలమ్ము మాన్చి సమరమ్మునఁ జంపితి నెల్లవారలన్. 242

క. ఈవంశంబు వినాశము, గావింపఁ దలంపుచేసికాదే మునిశా
పావసరమున నశక్తుని, కైవడిఁ బ్రతికారరహితకరుఁడను నైతిన్. 243

క. నీవును మద్భక్తుండవు, గావున సాయుజ్యపదవిఁ గావించెద స
ద్భావమున నన్నుఁ దలఁపుచుఁ, గావింపుము తపము కొంతకాలము భక్తిన్.

వ. ఏనును మానుషదేహంబువిడిచి దివ్యపదంబున కరిగెద మత్పరోక్షంబున ద్వారకాపురంబు సముద్రంబునం గలయంగలయది యీవాక్యంబులు పరమరహస్యంబులు సుమ్మీయని వీడుకొలిపిన నతం డచ్చోటువాసి గంధమాదనంబునకుం జని బదరికాశ్రమంబున నరనారాయణస్థానంబునఁ దపంబు సేయుచుండె నంత

రావి, రజము = దుమ్ము, అభ్యుదయంబున్ = శుభమును. 238 ముయ్యంచు=మూడంచులుగల. 239 మృగధూర్తములు = నక్కలు. 240 కమలోదరుపాలికిన్ = కృష్ణునియొద్దకు. 243 ప్రతి

నొక్కనాడు దేవలోకంబుననుండి యొక్కదూతవచ్చి సముచితప్రకారంబునం
గమలనాభునిం గాంచి దేవేంద్రునివచనంబుగా నేకాంతంబున నిట్లనియె. 245

సీ. వసుమతీభారంబు వారించుకొఱకునై మనుజవేషమున జన్మంబుఁబొంది
యఖిలభూతములకు నన్యోన్యవైరంబు గల్పించినానాప్రకారములను
రమణీజనావశిష్టము లగునట్లుగా నందఱఁ బరిమార్చి తాహవమున
నియ్యాదవుల నింక నేయుపాయంబుననైనను మృతిఁబొందునట్లుచేసి

తే. మనుజలోకసుఖంబులు మాని నీవు, పరమపదమున కరుగుము పద్మనాభ
నీవు మహిమీఁద నూతేండ్లకెక్కుడుండఁ,దగునె కాలక్రమంబులుదలఁపవలదె.

వ. అనిన నాదేవదూతకు వాసుదేవుం డిట్లనియె. 247

క. దేవేంద్రునివచనస్థితి, గావించెద యాదవప్రకాండమునెల్లన్
వేవేగ నేడుదినముల, లో వధ యొందించువాఁడ లోకోన్నతిగన్. 248

ఆ. ఏను బరమపదముకేతెంచుచున్నాఁడ, నివ్విధంబుఁ జెప్పు మింద్రుతోడ
ననుచు దేవదూత ననిచిన వాఁడేగి, దివిజవిభునితోడఁ దెలియఁజెప్పె. 249

వ. అంత యాదవులు విష్ణుమాయాప్రేరితులై సముద్రతీరంబునఁ బ్రభాసతీర్థంబునఁ
గృతస్నానులై మహోత్సవవ్యాజంబున మద్యపానంబుఁజేసి శరీరంబు లెఱుంగక
యొండొరులకు వివాదంబులువుట్టి యనేకశస్త్రాస్త్రంబులను ముష్టిఘట్టనంబు
లను శిలాఘాతంబులనుం బోరాడి మఱియును. 250

తే. ఆపయోనిధితీరంబునందు మొలిచి, యున్నముయ్యంచుతుంగమహోగ్రగతులఁ
బూని పోరాడఁ దొడఁగిన భూరివజ్ర,ధారలై తాఁకు హరిమహత్త్వమునఁజేసి.

వ. ఇట్లు నిరవశేషంబుగా యాదవలోకంబు పరలోకప్రాప్తిం బొందె. 252

తే. శంఖచక్రగదాశార్ఙ్గసాధనములు, హరికి వలగొని మ్రొక్కి మాయమునుబొందె
దనుజవైరియు సీరియు దారుకుండు, రథముపై నెక్కి జలధితీరమునఁ జనిరి 253

సీ. అప్పుడు బలభద్రుఁ డలసుఁడై యొకతరుచ్ఛాయఁ గూర్చుండె నాసమయమునను
హాలపాణివదనగహ్వరమునుండి శేషాహినిజాకృతి నవతరించి
వారాశిలోఁ జొచ్చి వాసుకిమొదలుగాఁ బన్నగేంద్రులు దన్ను బలసి కొలువఁ
జనుచుండ నెదురుగా జలరాశి యేతెంచి యతిభక్తి నర్ఘ్యపాద్యాదివిధులఁ

తే. బూజ లిచ్చుటయును బ్రీతిఁ బొంది నాక
లోకమున కేగుటయుఁ బద్మలోచనుండు
తాను బరలోకమున కేగఁ దలపుచేసి
సూతుఁ డగుదారకుని మోముఁ జూచి పలికె. 254

కారరహితకరుఁడను - ప్రతికారము చేయనివాఁడనుట. 246 అవశిష్టము = మిగులుగలది. 248 ప్రకాండము = సమూహము. 253 వలగొని = ప్రదక్షిణము చేసి. 254 అలసుఁడు = బడలిక నొందినవాఁడు, వారాశిలోన్ = సముద్రమునందు, బలసి = చుట్టుకొని.

క. ఏ నిఁక ద్వారావతికిన్, గాను బరమపదమునకును రయమునఁ బోవం
గా నుద్యోగము చేసితి, నీ నీరధితీరభూమి నెంతయు గరిమన్. 255

ఉ. ద్వారవతీపురంబున సుదగ్రగతిం జని యుగ్రసేనుఁడున్
శౌరులు మద్గురుండు తగుబంధుజనంబులు వించునుండ దు
ర్వారబలాఢ్యులైన యదువంశ్యుల చావును మత్పరోక్షమున్
సీరధరుండు పోవుటయుఁ జెప్పు సవిస్తరభంగి నేర్పడన్. 256

వ. అర్జునుండు వచ్చి మదీయవనితాజనంబులం దనపురంబునకుఁ దోడుకొనిపోవంగల
వాఁడు సవ్యసాచి వెడలునప్పుడు ద్వారకాపురంబు సముద్రంబునం గలసిపోవం
గలయది యాదవులకుఁ బరలోకక్రియలు నిర్వర్తించి వజ్రుండు వజ్రధరనంద
నుతోడనె యరుగంగలవాఁడు నీవు నాయందుఁ బరమభక్తుండవు గావున నవ్య
యలోకంబులు గృపసేసితి నరుగుమనిన దారుకుండు పునఃపునఃప్రదక్షిణప్రణా
మపరుండయి వీడుకొని చనియె నంత. 257

శ్రీకృష్ణనిర్యాణము.

క. పరమాత్ముఁ డగు ముకుందుఁడు, పరమబ్రహ్మైక్యతత్త్వభావనమతితో
నురుతరయోగాసనత, త్పరుఁడై కూర్చుండె సురలు ప్రస్తుతిసేయన్. 258

క. కోపనుఁ డగు దుర్వాసుని, శాపము ప్రేరేచుచుండ జరుఁ డను మ్లేచ్ఛుం
డాపొలమున వేఁటాడుచు, శ్రీపతిపదము గని మృగము చెవి యని యేసెన్.

వ. ఇట్లేసి యామ్లేచ్ఛుండు డగ్గఱవచ్చి. 260

తే. శంఖచక్రగదాభయచారుహస్తు, సజలజలదాభగాత్రుని సకలలోక
వంద్యు శ్రీవత్సలాంఛను వాసుదేవు, విష్ణుఁ బొడగాంచి సంతోషవివశుఁ డగుచు.

వ. పునఃపునః ప్రణామంబులు సేయుచున్న కిరాతునకుఁ బ్రసన్నుండయి యుత్తమ
లోకంబునకుఁ గృపసేసి యున్న సమయంబున. 262

క. అనిమిషవనితలు నాకం, బుననుండి విమాన మొకటి బోరనఁ గొనివ
చ్చిన నెక్కి దేవు నాజ్ఞను, చనియెన్ వైకుంఠమునకు శబరుఁడు మహిమన్. 263

క. పరమాత్ముఁ డప్పుడు సచరా, చరభూతము లుల్లసిల్లి జయ పెట్టంగా
గరుడారూఢుం డగుచును, పరమపదంబున వసించెఁ బ్రమదం బొప్పన్. 264

క. దారుకుఁ డవ్విధమున నా, ద్వారవతికిఁ బోయి యదుకదంబము చావున్
సీరి పరోక్షంబును నం, భోరుహలోచనుఁడు సిద్ధిఁ బొందినవిధమున్. 265

క. వినిపించిన వసుదేవుం, డును శౌరులు నుగ్రసేనుఁడును బంధులుఁ జే
ర్చినదుఃఖవార్ధిలోపల, మునుఁగుచు నట్లున్న సమయమున నచ్చటికిన్. 266

ఆ. వాసుదేవుఁ జూడ వాసవపుత్త్రుండు, ద్వారవతికి వచ్చి దారుకాఖ్యు

---

256 పరోక్షము=నిర్యాణము. 257 అవ్యయ=చెడని. 259 ప్రేరేచు=ప్రేరేపించు. 261 సజలజలదాభగాత్రునిన్ = నీళ్లతోడి మేఘమువలె నల్లనైన దేహముగలవానిని, లాంఛనున్ = చిహ్నముగలవానిని, వివశుఁడు=పరవశుఁడు. 265 కదంబము = సమూహము.

వలన యదుకులంబు పొలిసినచందంబు, విని నిశాంతదుఃఖవివశుఁ డగుచు. 267

వ. ఉగ్రసేనవసుదేవులతోడ రామకృష్ణులకళేబరంబులకడకుం జని తనమనంబున.

క. ఇల నుత్పత్తిస్థితిలయ, ములకుం గర్త యైనమురవైరి యఁటే
జలధిదరి నొకకిరాతుని, వలన నధమవృత్తిఁ జావవలసెను నకటా! 269

వ. అని దుఃఖించె నప్పుడు రుక్మిణీసత్యభామాదిభార్య లెనమండ్రును గృష్ణునితోడ సహగమనంబు చేసిరి రేవతియును బలభద్రునితోడ ననలముఖంబునఁ బరలోకంబున కరిగె దేవకీవసుదేవులు నుగ్రసేనాదిపరమబంధుజనంబులును వారియట్ల పుణ్యలోకంబునకుం జనిరి. అప్పు డర్జునుండు వజ్రుచేత సకలయాదవులకుఁ బరలోకక్రియలు సేయించి ద్వారవతికి వచ్చె నంత. 270

తే. వాసుదేవుండు పరలోకవాసి యైన
దివసమునఁ బారిజాతంబు దివికి నరిగె
ద్వాపరం బంతయును సమాప్తముఁ నఁబొందెఁ
గలియుగంబు ప్రవేశించి కానిపించె. 271

వ. అర్జునుండును ద్వారకానగరంబునఁ గలసమస్తజనంబుల వెడలించి యొక్కరమ్యప్రదేశంబున నునిచె నప్పుడు వాసుదేవుని యంతిపురంబు దక్క నప్పురంబు సముద్రంబునం గలసెను. 272

సీ. వాసుదేవుఁడు భక్తవత్సలుఁ డెప్పుడు నచ్చోట ప్రత్యక్షమై వసించు
నదికారణంబుగ నమ్మహాస్థానంబు పుణ్యంబులకు జన్మభూమి యయ్యె
నచ్చోట విష్ణువిహారస్థలముగాన సతతంబు పాపనాశము సమస్త
సుఖనివాసంబునై పొంపారు నమ్మహాదేశంబు ప్రజలమందిరములందు

తే. బహుళధనధాన్యసంపదల్ పరఁగియుండు, నమ్మహాక్షేత్రసందర్శనానురాగ
మానసుం డగుచు వచ్చినమానవునకుఁ, బద్మలోచనుఁ డిచ్చుఁ గైవల్యపదము.

అర్జునపరాజయము.

క. సురరాజతనయుఁ డప్పుడు, హరిభార్యలనెల్లఁ గొని రయంబున నరిగెన్
శరచాపహస్తుఁడై సిం, ధురపురిమార్గంబు పూని దోర్బలశక్తిన్. 274

వ. ఇట్లు మహారణ్యమధ్యంబున నరుగునప్పు డచ్చేరువపల్లెలబోయలు మూఁకలు గూడి యడ్డంబునని సవ్యసాచి కిట్లనిరి. 275

మ. శరచాపంబులు పూని పౌరుషమహోత్సాహైకశీలుండవై
యరవిందాక్షునిభార్యలం గొని మహోగ్రారణ్యదేశంబులో
నరుగం జూచెదు తొంటిబీరములు నీ కాలాగునం జెల్లునే
గరిమన్ వీరలఁ గొంచు నిన్ను నరుగంగా నిత్తురే లుబ్ధకుల్. 276

మ. అని గర్వించి కిరాతదస్యులు మహోగ్రాకారులై పద్మనా

---

267 పొలిసిన = నశించిన, నిశాంత = మేరలేని. 274 సింధుపురి = హస్తినాపట్టణము. 277 దస్యులు =

ఘనిభార్యానివహంబులందు నొకరిన్ బోనీక కొల్లాడినన్
ఘనుఁ డప్పార్థుఁడు గాండివంబుగొని పీఁకన్ నారి యెక్కింపఁబో
యిన దోశ్శక్తి దొలంగిపో నబలుఁడై యెంతేని దుఃఖంబునన్. 277

ఆ. నలిననాభుతోడ నాబాహుశక్తియుఁ, బోలియఁబోలు ననుచు భూరిదివ్య
బాణపూర్ణమైనతూణీరములుచూడ, నవియు రిత్తలయ్యె నద్భుతముగ. 278

ఆ. మహితదివ్యబాణమంత్రాధిదేవత, లందునొకఁడుఁ దోఁపదయ్యె మదిని
సమరరాజతనయుఁ డప్పుడు జీవచ్ఛ్రి, తుండుఁబోలె నుండె దండి వొలిసి. 279

వ. ఇట్లెత్తువడినమత్తమాతంగంబునుంబోలె బలారాతినందనుండు గాండీవంబు
వీచుచు నదల్చుచున్నయతనిం గయికొనక చోరు లన్నవనీతచోరుభార్యలఁ
జెఱలుగొనిపోయి రంత. 280

క. శ్రీపతి భార్యలఁ గోల్పడి, యాపార్థుఁడు చిన్నవోయి యప్పుడు చనియెన్
ఏఁపున గోవులఁ గోల్పడి, గోపాలకుఁ డరిగినట్లు ఘోరాటవిలోన్. 281

వ. ఇట్లరిగి తనకు నభిముఖుండయివచ్చు కృష్ణద్వైపాయనునుం బొడగాంచి విన్ననై
కృష్ణాదియాదవులు పరలోకగతులగుటయుఁ గృష్ణునిభార్యలం గిరాతులపహరిం
చుటయుఁ దనబలంబు చేవయుడంగుటయుఁ జెప్పిన నమ్మునీంద్రుం డింద్రనందనున
కిట్లనియె. 282

ఆ. కాలగతుల దైవఘటనల నొక్కొక్క, వేళ నధికుఁ డైనవీరముఖ్యుఁ
డల్పబలునిచేత నవమానమునఁ బొందు, నపుడ వానిబలము నడఁగునొక్క.

సీ. మధుకైటభులతోడ మచ్చరంబునఁబోరి యిందిరాధీశుండు క్రిందుపడఁడె
యొకొక్కవేళ రాహుగ్రహంబున కోడి భానుశీతాంశులు పట్టువడరె
వృత్రాసురునితోడి వైరంబునకుఁగాక బలవైరి భీతుఁడై పాఱిపోఁడె
గంగాతనూజుతో సంగరం బొనరించి పరశురాముఁడు మున్ను పంతమోడె

తే. ద్రోణభీష్మాదు లగుమేటి దొరలు నీమ, హోగ్రబాణములకుఁగాక యోటువడరె
వారలెల్లను బాహుగర్వప్రతాప, ఘనులుగారనవచ్చునే కౌరవేంద్ర. 284

క. ఒడలెల్ల నేలపాలై, మడియును జన్మంబులెల్ల మరణములై యె
ల్లెడలం జెల్లును దీనికి, వడి సుఖదుఃఖములు నొందవలదు కుమారా. 285

క. హరిభార్యలు బోయలచేఁ, బరిభవమునఁబొంది కొలుపడి రని మదిలోఁ
బరితాప మొందకుము భూసురశాపము మున్ను గలదు సూ వారలకున్. 286

అష్టావక్రచరిత్రము.

వ. అదియెట్లనినం దొల్లి యష్టావక్రుం డనుబ్రాహ్మణుండు హేమనగసమీపంబున

దొంగలు, పీఁకన్ = కడఁకతో. 278 రిత్తలు వట్టివి. 279 ఒకఁడున్ = ఒకటియును, జీవచ్ఛ్రితుండు=ప్రతికియుఁ జచ్చినవాఁడు, దండి = బలిమి. కైకొనక = లక్ష్యపెట్టక, నవనీతచోరు= కృష్ణునియొక్క. 281 ఏఁపునన్ = సంతాపముచేత. 282 విన్ననై = చిన్నవోయి, చేవ = పౌరుషము. 286 పరిభవమునఁబొంది = భంగపడి, కొలుపడిరి = కొల్లగొనఁబడిరి.

నొక్కనలినాకరంబునఁ గంఠపర్యంతజలంబులలోన విశీర్ణపింగళజటాధరుండయి యనేకకాలంబు ఘోరతపంబుసేయుచున్న నతనికడకు రంభాతిలోత్తమాదుల యిన యప్సరాంగనానివహంబు వచ్చి నృత్తగీతవాద్యంబుల నతనిచిత్తంబు ప్రసన్నంబగునట్లుగాఁజేసి రంభాతిలోత్తమాదులు నిజనివాసంబులకుం బోయిరి. అందుఁ గొందఱు దేవాంగనలమ్మునితోడి దేవా దేవదేవుం డయినవిష్ణుదేవునకు దేవీజనంబులమయియుండ ననుగ్రహింపవలయు ననినఁ బ్రసన్నుండై. 287

క. హరి యదువంశంబున ద్వా, పరయుగమునఁ గృష్ణుఁ డనఁగఁ బ్రభవించు నతం డిరవంద మీకుఁ బ్రాణే, శ్వరుఁడై యిష్టోపభోగవాంఛలు సలుపున్ 288

తే. అని వరం బిచ్చి యాచమనార్థముగను, గొలనితీరంబునకువచ్చి నిలిచియున్న మౌనిపలుకుంట్లతోనున్న మేనుజూచి, నలినవదనలు కలకలనవ్వుటయును. 289

క. అవ్వనజనేత్రలీగతి, నవ్విన లజ్జించి మౌనినాథుఁడు తనలో నివ్వటిలునలుకపెంపున, జవ్వనులకు నలిగి యొక్కశాపం బిచ్చెన్. 290

వ. నన్ను నవమానించి నవ్వితిరి గావునఁ గృష్ణునిపరోక్షంబునఁ గిరాతులచేతఁ జెఱలుపోవం గలవారలని పలికి పదంపడి యనుగ్రహించి మానభంగంబులు గాక నాకలోకసుఖంబు లనుభవించెద రనిచెప్పి మునీంద్రుండు వోయె నదికారణంబుగా వారి కివ్విధంబు వాటిల్లె నయ్యిందువదనలందఱు ప్రాణపరిత్యాగంబుచేసి నాకలోకంబునకుం జనిరి మఱియును. 291

ఆ. కలియుగంబుఁ జొచ్చెఁగాన మీరెల్ల నీ, వసుధయందు నుండవలవదింక నధికతపముచేసి యవ్యయసౌఖ్యప, దములఁ బొందవలయు ధర్మయుక్తి. 292

ఆ. ఈతెఱంగు నీవజాతశత్రునితోడఁ, దెలియఁజెప్పు మనుచు దివ్యమౌని చనియెనపుడు సవ్యసాచి వజ్రుఁడుఁ దాను, హాస్తినగరమునకు నరుగుదెంచి.

ఆ. పాండవాగ్రజునకుఁ బద్మలోచనునివృ,త్తాంతమెల్ల జెప్పి వ్యాసమౌని కలఁకదేర్చి తన్నుఁ బలికినపలుకును, విశదముగను విన్నవించుటయును. 294

వ. వ్యాసోపదేశంబున ధర్మనందనుం డభిమన్యునందనుం డైనపరీక్షిత్తునిం గౌరవరాజ్యంబునకుఁ బట్టంబుగట్టి భీమార్జుననకులసహదేవద్రౌపదీసమేతుండై తపోవనంబున కరిగె అని యిట్లు కృష్ణుచరిత్రంబులు చెప్పినమైత్రేయుండు పరమానందపరిపూర్ణహృదయుండై పరాశరున కిట్లనియె. 295

క. పరమాత్ముఁ డైనవిష్ణుని, చరితము లన్నియును నీప్రసాదంబున విస్తరఫణితి వినఁగఁగలిగెను, హరిభక్తియుఁ గలిగెఁ గడుఁ గృతార్థుఁడ నైతిన్.

ఆ. ఇంక నొక్కయర్థ మేను విన్నడుగంగఁ, గోరియున్నవాఁడ గురుగుణాఢ్య కలియుగంబునందుఁ గలధర్మములు జగ,త్ప్రళయలక్షణములు దెలుపవలయు

---

287 నలినాకరంబునన్ = సరస్సునందు విశీర్ణపింగళ జటాధరుఁడు = విరియఁదీయఁబడిన గోరోజనపువన్నెగల జడలుధరించినవాఁడు, దేవీజనంబులము = భార్యలము. 290 నివ్వటిలు = అతిశయించు.

కలియుగధర్మము.

క. అనవుడు నతఁ డమ్మునిసుతుఁ, గనుఁగొని యిట్లనియెఁ గలియుగంబున ధర్మం
బొనరంగ నేకపాదమ్మున నడచుటఁ జేసి ధర్మములు లేకుండున్. 298

ఆ. అవనియందు వైదికాచారములు తపో
యజ్ఞములును దేవతార్చనాగ్ని
హోత్రములు వివాహయోగ్యదాంపత్యక్రి
యలుఁ దొలంగిపోవుఁ గలియుగమున. 299

క. గురుశిష్యవర్తనంబులు, పరిభవములు వొందు విష్ణుభక్తియు వేదాం
తరహస్యంబులుఁ జెడు సంకరమగువర్ణాశ్రమములు కలియుగవేళన్. 300

సీ. కులహీనులకుఁ గన్యకల నిత్తు రధికులు బలవంతుఁ డగువాఁడె యిలకుఁ గర్త
ద్విజనామమాత్రులు దీక్షితు లగుదురు మనుజు లేవేల్పునైనను భజింతు
రాచరించినదె ప్రాయశ్చిత్తమగుఁ బల్కినవిశాస్త్రములు చెప్పినదియె నీతి
దానంబు గావించి తపములు విడుతురు ధర్మ మేలాగువర్తనములైన

తే ధనముగలవాఁడె రాజు మహార్ఘ్యమున నున్న
వాఁడె హీనుఁడు కల్లాడువాఁడె ప్రోడ
పాపవర్తను లగువారె భాగ్యవంతు
లెలమి గలవారె పూజ్యులు కలియుగమున. 301

క. కులసతుల విడిచి పురుషులు, కులహీనులయిండ్లఁబోయి కూటికొఱకుఁ గ
న్నెలఁ బెండ్లియాడియుందురు, నిలువరుసలుఁ బౌరుషములు నెడలి మునీంద్రా.

ఆ. అర్థ మిచ్చెనేని యధమాధమునినైన, నాశ్రయింపఁ జూతు రార్యమతులు
సూనృతంబుబలము శూరత్వమును లేదు, కల్లతనముగలదు కలియుగమున. 303

సీ. పతిభక్తి యుడిగి సంతతమును దమయిచ్చవచ్చినతెరువుల వ్యభిచరించి
పెక్కుబిడ్డలఁ గాంచి పేదఱికముచేత బడలుచు జీవనోపాయములకు
వెరవేమియును లేక విచ్చలవిడి నీచకర్మంబులకుఁ జొచ్చి గాసిపడుచుఁ
దల్లిదండ్రుల నన్నదమ్ముల నత్తమామల బంధుజనులఁ బుత్రులను విడిచి

తే. యుండుదురు రెండుచేతుల నొక్కపరియ
మస్తకము గోఁకికొందురు మగువలెల్లఁ
గల్లలాడుచుఁ బరుషవాక్యములతోడ
నలిగియును భాగ్యహీనలై కలియుగమున. 304

క. స్నానము సంధ్యయు జపమును, మాని దురాచారులై సమంజసకులధ
ర్మానుష్ఠానము లొల్లక,హీనత వర్తింపుదురు మహీసురులెల్లన్. 305

---

298 అజాతశత్రునితోఁడక్ = ధర్మరాజుతో. 301 ఎలమి = సంపద. 302 ఇలువరుసలు = పెద్దలనాటినుండి జరగుమర్యాదలు. 304 ఒక్కపరియ = ఒక్కసారే, కల్లలు = అసత్యములు.

సీ. తఱుచు వానలు లేవు ధరణిఁ బంటలు పండ రాజు లన్యాయవర్తనము లుడుగ
రుర్వీసురులు వేదమొల్లరు దుర్భిక్షమగు నెల్లకాలంబు తగవు లెడలి
వార్తావిహీనులై వైశ్యులు శూద్రుల యట్లవర్తింపుదు రధమజాతి
నాశ్రయింపుదురు ధనార్థులై యధికులు కడునీతిబాధయుఁ గలిగియుండు
తే. విప్రవరులకు శూద్రులు వేదశాస్త్ర, ధర్మములు చెప్పుదురు తల్లిదండ్రులందు
భక్తిచెడి యత్తవారలప్రాపుగోరి, మెలఁగుదురు సర్వజనములు కలియుగమున.
తే. కాంత కైదునాఱేండ్లకుఁ గలుగుసుతుఁడు
పదియు పండ్రెండు నేండ్లలో ముదిమిచెందు
మనుజుఁ డిరువదియేండ్లలో మరణమొందుఁ
దాపసోత్తమ కలియుగాంతంబునందు. 307
సీ. వేదశాస్త్రంబులు విప్లవంబును బొందుఁ బాషండమతములు ప్రబలివచ్చు
నాదిదేవుం డైనహరిఁ గొల్వ రెవ్వరు సేవింతు రల్పంపుదైవములను
శూద్రులుఁబోలె భూసురులు వర్తింతురు సకలవిద్యలు నీచజాతి నేర్చు
నుత్తము లగుక్షత్రియులు చెడిపోదురు మ్లేచ్ఛు లేలుదురు భూమీతలంబు
తే. పుణ్యవంతుల కాయువు పొలిసిపోవు, పాపకర్ముఁడు నూఱేండ్లు బ్రతికియుండు
నల్పబుద్ధులు నల్పభాగ్యములుగాని, మతులు సిరులును పస లేవు మనుజులకును.
ఆ. కృతయుగాదులందు నతులప్రయత్నంబు, సేయకున్న మేలు చెప్పలేదు
కలియుగంబునందు సులభయత్నంబున, వలన నధికమైనఫలముగలుగు. 309
తే. అనఘ యేతన్నిమిత్తమైనట్టి యొక్క
కథ వివరింతు విను మాదికాలమునను
మునులు కొందఱు సభగూడి వినుతఫలము
నల్పధర్మక్రియలు నెట్టు లబ్బు నొక్కొ. 310
తే. అనుచుఁ దమలోనిసంశయం బపనయించు, కొనఁగనేరక నాసుతు ననఘమూర్తి
యైనయట్టి వేదవ్యాసు నడుగఁగోరి, కడుఁ బ్రయత్నంబుతోఁ జని గంగయందు.
క. మౌనంబుతోడ నర్ఘ్యస్నానం బొనరించుచున్న సాత్యవతేయుం
గానిచి యమ్మౌని యనుష్ఠానాంతమునందు నడుగఁ జనుఁ బను లనుచున్. 312
తే. తపసులెల్ల గంగానదీతటమునఁ దరు
షండములలోనఁ బ్రవిమలసైకతముల
యందుఁ గూర్చుండి రప్పు డంతయు నెఱింగి
వ్యాసమునిపతి యెఱుఁగనివాఁడుఁబోలె. 313
వ. వారలందఱు వినఁ గలిస్సాధు శూద్రస్సాధు స్త్రీయస్సాధు వనుచు మున్మాఱు
మునింగి వెడలి కాలోచితకృత్యంబులు దీర్చి బ్రహ్మసభకుఁ బ్రదక్షిణప్రణామంబు

---

308 విప్లవంబుకు = చేటును. 311 అపనయించుకొనఁగన్ = పోఁగొట్టుకొన. 312 కానిచి = చూచి.
313 తటమునన్ = గట్టునందు, షండము = సమూహము, సైకతములయందున్ = ఇసుకదిన్నెలయందు.

లాచరించి వారిచేత సంభావితుండై కూర్చుండి యుచితసల్లాపంబులు సేయుచు
న్నసమయంబున నమ్మును లతని కిట్లనిరి. 314

ఆ. సారిదిఁ గలియుగంబు శూద్రులు కాంతలు, సాధు లనుచు నేటిజలములోనఁ
దీర్థమాడునపుడు తెలియంగఁ బలికితి, రివ్విధంబు మాకు నెఱుఁగవలయు. 315

వ. అనిన మందస్మితవదనారవిందుండై సత్యవతీనందనుండు వారల కిట్లనియె. 316

సీ. కృతయుగంబున భక్తి గీలించి పదియేండ్లు ధ్యానంబుచేసిన నలరు శౌరి
త్రేతాయుగంబునఁ బ్రీతితో నేఁడాదిమఖము చేసిన మెచ్చు మాధవుండు
ద్వాపరంబున రేపు మాపును నెలనాళ్లు పూజచేసినఁ బ్రీతిఁబొందు విభుఁడు
కలియుగంబున భక్తి నెలకొన నొకనాటిసంకీర్తనకు మెచ్చు శార్ఙ్గధరుఁడు

ఆ. మొదలఁజెప్పినట్టి మూఁడుయుగంబులఁ, గడుఁ బ్రయాసపడినఁగాని యల్ప
ఫలముచేర దధికఫలమప్రయాసతఁ, గలుగుఁగానఁ గలియుగంబు మేలు. 317

మ. చతురామ్నాయములన్ బఠించి క్రతుదీక్షాదక్షులై యుత్తమ
వ్రతముల్ సేయుచు దేవతాతిథిసపర్యల్ భక్తి గావించి శా
శ్వతయోగంబును బ్రహ్మచర్యముఁ గులాచారంబుఁ దోరంబుగాఁ
బ్రతిభం జేయుట నిత్యకర్మములు విప్రక్షత్రవిడ్జాతికిన్. 318

తే. వసుధ బ్రాహ్మణక్షత్రియవైశ్యులకును, నైజములు నిత్యకర్మముల్ నడపు టెల్ల
నందు నొక్కటి వెలితైన నధికమైనఁ, బాతకము చెందు జేసినఫలము లేదు. 319

ఆ. వినుఁడు పాకయజ్ఞమును విప్రసేవయుఁ, జేసి యధికఫలముఁ జెందు శూద్రుఁ
డవి దొఱంగనేని నణుమాత్రమైనను, బాతకంబు వానిపాల లేదు. 320

క. వెలయఁగఁ గర్మాకర్మంబులు పేయాపేయములును భోజ్యాభోజ్యం
బులు విప్రాదులకరణిని, గలుగవు శూద్రులకుఁ బుణ్యగతులును గలుగున్.

క. ఉపవాసాయాసంబులు, తపములు యజ్ఞములు దానధర్మంబులు లే
క పరమపుణ్యు లగుదు రచ్చపుశూద్రులు సాధు లగుదు రవనీస్థలిలోన్. 322

క. మనమును బలుకును గర్మంబును నేకముగా మనోవిభునిఁ గొల్చినయా
వనిత నిరాయాసంబునఁ, దనపతియును దాను శుభపదంబుననుండున్. 323

క. క్రతువులు జపములుఁ దపములు, వ్రతములుఁ జేయక యథాభివాంఛితమతితోఁ
బతిభక్తిఁ బుణ్యఫలశాశ్వతు లగుదురు గాన సతులు సాధులు సుండీ. 324

చ. అనవుడు సంతసిల్లి మునులందఱు సత్యవతీతనూభవున్
వినుతు లొనర్చి నిర్మలవివేకమహాత్మక యేము గోరిన

---

314 బ్రహ్మసభలన్ = బ్రాహ్మణగోష్ఠికి. 318 చతురామ్నాయములన్ = నాలుగు వేదములను, సపర్యలు = పూజలు, విడ్జాతి = వైశ్యజాతి. 320 దొఱంగనేనిన్ = విడిచెనేనియు. 321 పేయాపేయములు = త్రాగఁదగినవిత్రాగరానివి, భోజ్యాభోజ్యంబులు = భుజింపఁదగినవిభుజింపరానివి. 324 యథాభివాంఛితమతితోన్ = కోరఁదగినవానిఁ గోరునట్టిబుద్ధితో. 325 ఏము = మేము, చరితార్థులు =

చ్చిన పనులెల్ల నీ విపుడు చెప్పినపల్కులలోఁ బ్రకాశమ
య్యెను జరితార్థులైరి విను మిందఱు నీవలన న్నిజంబుగన్. 325

క. అని కృష్ణద్వైపాయన, మునివరుఁ బూజించి ప్రమదమునఁ దాపసులె
ల్లను దమతమనెలవులకున్, జనిరి తదీయంబులైనసల్లాపములన్. 326

క. అనిచెప్పి పరాశరుఁ డమ్మునిపుత్త్రునిఁ జూచి పాపములకు నిలయమై
యొసరినకలియుగమందును, ఘనమొక్కటిగలిగియుండి గణనకు నెక్కెన్. 327

క. పరమరహస్యం బీకథ, పరిపాటిగ నీకుఁ దేటపడఁ జెప్పితి నా
హరిసంకీర్తన మఱవక, చరితార్థం డగుచు నుండు సన్మునితిలకా. 328

మ. అనినన్ శిష్యుఁడు సంతసం బొదవ నయ్యాచార్యునిం జూచి యి
ట్లనుఁ గల్పాంతమునన్ జగంబుల కపాయం బెమ్మెయిం గల్గు న
వ్వనజాతాయతనేత్రుఁ డెవ్విధమునన్ వర్తించు నా కేర్పడన్
వినుపింపం దగునన్న నాతనికి నవ్విప్రోత్తముం డిట్లనున్. 329

నైమిత్తికప్రాకృతాత్యంతికము లనెడుమూఁడుప్రళయములవివరణము.

చ. అనఘ నిమిత్తమాత్రముననైన పటుప్రతిసంచరక్రియల్
వినుము మహాయుగంబు లొకవేయి చనంగ దినంబునందు న
వ్వనరుహసూతి కప్పు డనివార్యగతిన్ హరి తామసంబు పెం
పొనరఁగ రుద్రరూపమునఁ బొంది భయంకరమై చెలంగినన్. 330

క. త్రాణలుచెడి దుఃఖంబులు, ప్రాణభయంబులును గలిగి బడలిక లొదవన్
క్షోణిఁ జరాచరచయములు, క్షీణప్రాయంబులై నశించు మునీంద్రా. 331

క. ఇలపై శతసంవత్సరములు వానలులేక భూతముల నన్నింటిన్
బొలియించు నరాజకములు, గలుగుఁ బ్రజానాశమునకుఁ గారణములుగన్. 332

క. జలజహితు వేయికిరణం, బులలోపల నధికతీవ్రములు నత్యుష్ణం
బులు నైనయేడురశ్ములు, నలినాప్తుఁడు నిలిచి క్రోలు నానాజలముల్. 333

ఉ. స్థావరజంగమంబులరసంబులు సప్తసముద్రవాహినీ
గ్రావగతోదకంబులు నగాధరసాతలజీవనంబులున్
ద్రావఁగ నెల్లలోకములు దగ్ధము నొందినయట్లు యుండు న
ద్దేవునిదీప్తులేడు నవతీర్ణము నొందుఁ బ్రచండమూర్తులై. 334

క. ఆసప్తప్రళయార్కు, వ్యాసమయూఖౌఘతీవ్రవహ్నిజ్వాలా
న్యాసముల మూఁడుజగములు, భూసురపుంగవ వినాశమునఁ బొందుఁ జుమీ.

చెఱవేఁతిన ప్రయోజనము గలవారు. 330 తామసంబు = తమోగుణము. 331 త్రాణ = శక్తి. 333 రశ్ములన్ = కిరణములచేత, క్రోలున్ = పీల్చును. 334 గ్రావగత = కొండలను బొందిన, జీవనంబు = నీళ్లు, అవతీర్ణమున్ = దిగుటను, ప్రచండమూర్తులు = తీండ్రమైన రూపాకృతిగలవి, 335 వ్యాస = విస్తారముగా ప్రసరించిన, న్యాసములన్ = ఉంచుటలచేత.

మ. నదులుం గొండలు వార్ధులుం వనములుం నానాతటాకంబులుం
త్రిదశవ్రాతము మానవప్రతతియుం దిర్యక్సమూహంబులుం
దుదగా నన్నియు భస్మమైన మహిఁ జెందుం గూర్మపృష్ఠాకృతిం
మద మేపార జనార్దనుం డపుడు భీమప్రౌఢసంరూఢుఁడై 336

క. కాలాగ్నిరుద్రుఁడై బలు, కీలల క్రొమ్మంటలోలిఁ గ్రిక్కిఱియంగా
భూలోకంబున నించినఁ, ద్రైలోక్యంబునకుఁ బుట్టు దహనక్రీడల్. 337

క. శేషునిముఖనిశ్వాసవి,భీషణవాయువుల నాగబృందాలయముం
శోషింపఁజేయు నప్పుడు, వైషమ్యము నొంది వాయువహ్నులుగూడన్. 338

క. పైకొని చిచ్చును గాలియు, నేకంబై ముజ్జగంబు నేర్చుచు నుండుం
లోకాలోకాంతరభూ, లోకము ప్రాయఁబోలె మండు లోకేశనుతా. 339

క. మును వోయి మహర్లోకం,బున నున్న సనందనాదిమునిబృందంబుల్
ఘనదహనార్చులకోర్వక, జనలోకంబునకుఁ బోయి సంచారింతుర్. 340

వ. అప్పుడు రుద్రరూపియై జనార్దనుండు. 341

క. తనముఖనిశ్వాసంబున, ఘనతరసంవర్తమేఘగణములు విద్యు
జ్జనితస్తనితంబులుగా, జనియింపఁగఁ జేయుఁ జటులసంరంభమునన్. 342

వ. అవియును ననేకరూపంబులతోడ నానావర్ణసమేతంబులయి మహాఘోరసం
రావంబులు గల్పించుచు సమస్తదిశాపరిపూర్ణంబులయి మహాంధకారంబులు
గల్పించుచు విభీతకఫలప్రమాణంబులయిన యాసారవర్షంబులు గురిసి మహా
ప్రచండప్రళయదహననిచయంబులు వారించి భువర్లోకపర్యంతం బేకోదకంబు
సేయునప్పుడు. 343

క. హరి తనముఖనిశ్వాసో,త్కరములచే వాయువులను గల్పించి భయం
కరవారిధరచయంబులు, విరియఁగ నూఱేండ్లు బిట్టు వీచు మునీంద్రా. 344

తే. అట్టి ప్రళయానిలంబు జనార్దనుండు, మగుడఁ గ్రోలి సమాధానమతిఁ జెలంగి
జలధిఁ బవళించు నాశేషశయ్యయందు, వేయిదివ్యయుగంబులు విప్రముఖ్య.

వ. ఇవ్విధంబునం బవళించి యాత్మమాయామోహితుండయి వాసుదేవాత్మకం
బయినపరతత్త్వంబుఁ జింతించుచు జనలోకనివాసులయిన సనందనాదిమునిబృం
దంబులచేత వర్ణితుండయి యోగనిద్రం జెంది నిశాతీతకాలంబునఁ బ్రబుద్ధుం

---

336 వార్ధులు=సముద్రములు, కూర్మపృష్ఠాకృతిం=తాఁబేటి వీఁపుచిప్పవలె. 337 బలుకీలలక్రొమ్మంటలు=మిక్కుటపుసెగలతోడి క్రొత్తమంటలు, ఓలిన్=క్రమముగా, క్రిక్కిఱియంగాన్=మిక్కిలి కమ్ముకొనఁగా. 338 నాగబృందాలయమున్ = పాతాళమును, వైషమ్యమును = విషమభావమును, (విషమము = సరితప్పినది.) 342 సంవర్త=ప్రళయసంబంధియైన, విద్యుజ్జనితస్తనితంబులుగాన్=మెఱపులవలనఁ బుట్టినయుఱుములు గలవిగా, 343 సంరావంబులు = ధ్వనులు, విభీతకఫలప్రమాణంబులు = తాండ్రకాయలంతలేసి, ఆసారవర్షంబులు=మునురువానలు. 344 వారిధరచయంబులు=మేఘసమూహములు, విరియఁగన్ = విరిసిపోఁగా. 345 సమాధానమతిన్=నెమ్మదిగా. 346 ప్రబుద్ధుండు =

డయి రాజసగుణంబువలన బ్రహ్మరూపంబు ధరియించి ప్రజాసృష్టి యొనర్చునని
యిట్లు నైమిత్తికప్రళయంబుఁ జెప్పి యిట్లనియె. 346

ఆ. విప్రముఖ్య ప్రాకృతప్రళయంబు నీ, కేర్పరించువాఁడ నింక వినుము
మత్పితామహుఁడు జగత్పితామహుచేత, వినఁగఁ దెలిసిపడఁగ వింటిఁ దొల్లి.

క. మునుచెప్పిన నైమిత్తిక, మను ప్రళయము కరఁచి నూఱు హాయనములు భూ
మిని వానగురియకుండిన, నొనరఁగ జగములకు నగు మహోపద్రవముల్. 348

వ. అప్పు డవనికిం బ్రధానగుణం బయినగంధతన్మాత్రగుణంబు జలంబులు గొనిన
నాజలం బగ్నియందుఁ గలయు ననలంబునకుఁ దన్మాత్రగుణం బయినరూపంబు
వాయువుఁ గొనిన ననలంబు ననిలంబునందుఁ గలయు సమీరంబునకుఁ
దన్మాత్రగుణం బయినస్పర్శంబు నాకాశంబుఁ గొనిన సమీరం బాకాశంబునందుఁ
గలయు నభంబునకుఁ దన్మాత్రగుణం బయినశబ్దంబు భూతాదిచేత గ్రసింపంబడు
నట్టి భూతాదియు బుద్ధియుక్తం బైన మహద్వస్తువువలన గ్రహింపంబడు నిట్టి
సప్తావరణకంబయిన బ్రహ్మాండంబు మహార్ణవంబున మునింగి ప్రకృతియందు
లీనంబగు. 349

సీ. మునినాథ యీవిశ్వమునకుఁ బ్రధానకారణభూతమైనట్టి ప్రకృతితత్త్వ
మవ్యక్తపురుషునియందు లీనంబగు నమ్మహాత్ముఁడు శుద్ధుఁ డక్షరుండు
భవ్యుఁ డేకాకి సర్వవ్యాపియై యుండు నతఁడు సర్వాత్మకుఁ డయినయట్టి
పరమాత్మునంశసంభవుఁ డట్టి పరమాత్మునకు నామజాతు లెన్నఁడును లేవు
తే. జ్ఞానమయుఁడు సత్తామాత్రుఁడై నిరస్త
భంగిఁ జెలువందు పరముఁడు బ్రహ్మ యీశ్వ
రుం డనంగను నెగడు నిరూఢవాచ
కములకును వాచ్యుఁడై యుండు నమలగతిని. 350

తే. అట్టి పరమాత్ముఁడన విష్ణుఁ డవ్విభుండు, నిఖిలవేదాంతవేద్యుండు నిర్మలుండు
ముక్తికాముల కాహరిభక్తియుక్తి, వలనఁ బునరాగమనములు గలుగకుండు.

క. ఆపరమాత్ముఁడు విష్ణుని, లోపల లీనమునుబొందు లోకస్తుతుఁడై
దీపించు హరి సమస్త, వ్యాపియునై యెన్నఁడును లయములేదు సుమీ. 352

వ. అని యిట్లు ప్రాకృతసంచరం బెఱింగించి పరాశరుండు వెండియు నాత్యంతిక
ప్రళయంబుఁ జెప్పువాఁడై మైత్రేయున కిట్లనియె. 353

మేలుకొన్నవాఁడు. 347 ఏర్పరించువాఁడన్ = విశదముగఁ జెప్పెదను. 348 హాయనములు = సంవత్సరములు. 350 అవ్యక్త = తెలియరాని, శుద్ధుఁడు = పరిశుద్ధుఁడు. అక్షరుండు = నశింపని వాఁడు, భవ్యుఁడు = శుభస్వరూపుఁడు, ఏకాకి = ఒంటివాఁడు, సర్వవ్యాపి=అంతటనిండియుండు వాఁడు, నామజాతులు = పేరుపుట్టుకలు. 351 పునరాగమనములు = మరలవచ్చుటలు. 352 లీనము = ఐక్యము. 353 సంచరంబు = ప్రళయము.

తే. అనఘ యాధ్యాత్మికంబును నాధిభౌతి
కంబు నాధిదైవికమునాఁ గలుగునట్టి
వ్యథలు తాపత్రయంబులై యఖిలజంతు
వుల మహాదుఃఖములఁ బెట్టి యలఁచుచుండు. 354
క. శారీరమానసములన, నారయనిరుదెఱఁగులందు నాధ్యాత్మికమా
శారీరము రోగములు మ, హారోషక్రోధమదము లగుమానసముల్. 355
క. ఇలఁబరులవలనఁ బ్రాణికిఁ, గలదుఃఖము లాధిభౌతికములన వాత
జ్వలనాదులపీడలనొ, ప్పలవడియుండుటయె యాధిభౌతికమయ్యెన్. 356

దేహధారికిఁగలుగుగర్భజన్మజరాదిక్లేశములవివరణము.

వ. ఇట్టి తాపత్రయంబు శరీరికి గర్భజన్మజరాజ్ఞానమృత్యునారకసంభవంబు లైన యనేకభేదంబుల నత్యంతదుఃఖంబు లాపాదించు నెట్లనిన. 357
సీ. కోమలదేహంబుతో మలమధ్యంబునందు మావినిఁబుట్టి యధికభుగ్న
మున నురమును బృష్ఠమునుగూడి కంఠంబు కడుపులోన నడంగి కరచరణము
లంగంబుతోఁగూడి యరఁటిపూవునుబోలె ముడిఁగి మూత్రములోన ముద్దగట్టి
తీక్ష్ణోష్ణతువరామ్లతిక్తామ్లములు తల్లి భుజియింపఁ దద్దుఃఖములకు నోర్చి
తే. మేనఁ బ్రాణంబు గలిగియు మెలఁగరాక, వర్ధిలుచును బ్రజాపతి వాతనిహతి
చేతఁ దలక్రిందుగాఁబడ సూతిమారు, తమునఁ ద్రెళ్లింప మూర్ఛిల్లి ధరణిఁ ద్రెళ్లు.
తే. బాహ్యవాయువు సోఁకి విభ్రష్టమైన, యొఱుకతో దేహమంతయు నిఱచఁబట్టి
క్రకచములఁ గోసినట్టులఁ గంటకముల, నూఁదినట్లవయవంబులు నొచ్చుచుండు.
ఆ. ఒడలు గోఁకికొనఁగ నొదికిలఁ బవళింప, శక్తిలేక పెక్కుసంకటములఁ
బొంది స్నానపానభోజనోపాయంబు, లకు స్వతంత్రవృత్తి యొకటిలేక. 360
క. ప్రువ్వులు నీఁగెలు దేహము, నొవ్వం గఱవంగ మిగుల నొచ్చి యథముఁడై
యువ్విధమున దుఃఖము లెడ, తెగ్రివ్వక వర్తించు జన్మదివసమునందున్. 361
తే. ఆధిభౌతికతాపంబులందుఁ గంది
సంతతంబును నజ్ఞానసంవృతాత్ముఁ

355 శారీరమానసములు = శరీరసంధులు మనస్సంబంధులునైనవి. 356 వాతజ్వలనాదుల=వాయువు ఉష్ణము మొదలగువానివలని, నొప్పలవడు=బాధకలుగు. 357 ఆపాదించున్=కలిగించును. 358 కోమల=లేఁతయైన, భుగ్నమునన్=వంకరచేత, తీక్ష్ణ=కారము, ఉష్ణ = వేఁడియైన, తువర = వగరు, అమ్ల = పులుసు, తిక్తామ్ల = చేఁదుతోడిపులుసు, (ఇవిగలవస్తువులను,) వాతనిహతిచేతన్ = గాలి దెబ్బచేత, సూతిమారుతమునఁ ద్రెళ్లింపన్ = ప్రసూతివాయువుచేత పడఁద్రోయఁగా. 359 విభ్రష్టము = మిక్కిలిచెడినది, ఇఱచఁబట్టి = చలిచేమొద్దుపాఱి, క్రకచములన్ = అంపములచేత, కంటకములన్ = ముండ్లచేత, ఊఁదినట్లు = పొడిచినట్లు. 361 ప్రువ్వులు = పురుగులు, ఎడతెగ్రివ్వక = ఎడతెగక, 362 కంది = తపించి, సంవృత = కప్పఁబడిన.

డగుచుఁ దాఁ దన్నెఱుంగక యధికమూఢ
వృత్తితో బాల్యముననుండి విప్రముఖ్య. 362

తే. యౌవనాదికాలంబుల నధికమత్తుఁ
డగుచు ధర్మవిరోధంబులైనయర్థ
కామములు సంతరించుచుఁ గడయు గుఱుతు
లేనియీషణములచేత లీనుఁడగుచు. 363

వ. శిశ్నోదరపరాయణుండై నరకప్రాప్తిహేతుభూతంబులైనకర్మంబు లాచరించుచు వార్ధకంబున. 364

సీ. చంచలత్వముఁ బ్రతిశ్యాయంబుగలుగును దంతంబు లూడును దలవడంకు
సకలాంగకంబులఁ జపలత్వములఁ జెడు శిరమును గడ్డంబు నరసియుండు
పెద్దవిన్నపము చెప్పినఁగాని వినరాదు చెలువెలుం గిడకున్నఁ జెడును దృష్టి
శిథిలమై దేహంబు చిక్కు బీదనరంబు లవయవంబుల దట్టమగుచునుండు

తే. వెన్నెముక వంగు నాసలు విస్తరిల్లు, నల్పభోజన మగు నిద్ర యణఁగిపోవు
నడువఁగానోపఁ డూఁతకోలిడకయున్న, ముదిసిముప్పుననరుఁడిట్లు ముట్టఁబడును.

వ. ఇట్లు వార్ధకదుఃఖంబు లనుభవించి యవసానకాలంబున. 366

సీ. పలుకులు దొట్రిలు నెలుఁగుసన్నం బగు నలఁత దేహంబున నగ్గలించుఁ
గంపించు సకలాంగకములు నాఁకలిచెడు దాహంబుపొడము సత్వంబు పొలియుఁ
బరవశత్వం బంతఁ బాటిల్లుఁ జచ్చినవారితో భాషించు నోరలాల
దొరుఁగు వివర్ణంబు దోఁచుఁ జేతులు కాళ్లు మిగులశైత్యములగు మీఁదుచూచు

తే. ముక్కు గర్ణయుగంబును మణఁగివచ్చు
మర్మముల్ చించునట్టి యామయము పెరిగి
అంపములచందముల విదారింపుచుండు
మరణమాసన్నమైనను మానవునకు. 367

క. ధనధాన్యగృహసుహృజ్జన, తనయక్షేత్రాంగనావితానంబులపై
ఘనమైన మమత వొడమును, జనులకుఁ బరలోకగమనసమయమునందున్. 368

క. వ్యానాదిప్రాణంబులు, దానంబునఁ గూడ దండధరకింకరపీ
డానికరదుఃఖి యగుచును, మేను విడుచు యాతనాసమేతుం డగుచున్. 369

---

363 సంతరించుచున్ = సేకరించుచు-కూర్చుచు, గుఱుతు=గుఱి-మేర, ఈషణములచేతన్=పుత్రాదుల వలనియాశలచేత, లీనుఁడు=అణఁగినవాఁడు. 365 ప్రతిశ్యాయంబు=పీనసరోగము, పెద్దవిన్నపము=గట్టిగా, బీదనరంబులు = సారహీనములైననాడులు, ఊఁతకోల = ఊనుకొనుకఱ్ఱ, ముప్పునన్ = ముసలితనమునందు. 367 తొట్రిలు = తొట్రుపడు, అగ్గలించున్ = అతిశయించును, సత్వంబు = దేహబలము, లాల=జొల్లు, దొరుఁగున్ = కాఱును, వివర్ణంబు=వికారవర్ణము, విదారింపుచుండున్ = భేదించుచుండును. 368 వితానంబులు = సమూహములు, మమత = మమకారము.

వ. ఇవ్విధంబున యాతనాశరీరంబులఁ బ్రవేశించినజంతువులను యామ్యకింకరులు భయంకరమ్ము లైనకాలపాశంబుల సకలావయవంబులు బంధించి ప్రచండదండంబులఁ గొట్టుచు బెట్టిదిచ్చికొని దక్షిణాభిముఖులై దుష్ప్రవేశంబులు దుర్గమంబులునైన వాలుకావహ్నియంత్రశస్త్రాస్త్రభీషణంబులైన యథోచితమార్గంబులం గొనిపోయి నరకంబులం ద్రోచి. 370

సీ. బలుఱంపముల దేహములు ద్రెవ్వఁగోసి యూషరకర్దమంబులఁ జదియఁ ద్రోచి
పటుకుఠారములచేఁ బరమొండెములు చేసి తలగానరా నేలఁ ద్రవ్వి పాఁతి
వాఁడి కొఱ్ఱుల నాటవైచి మేడెములోనఁ బులులముందఱఁ గట్టి పారలఁ ద్రోచి
క్రొవ్వాఁడి యినుపముక్కుల కాకములచేతఁ బొడిపించి యుచ్చులు మెడలఁ బెట్టి
తే. వ్రేలఁగట్టి దంచనముల వ్రేసి తప్త, తైలకుండంబులోఁ ద్రోచి దారుణాస్త్ర
శస్త్రనిహతుల నొంపించి జంతుతతుల, బాధసేయుదు గాలుని భటచయంబు.

వ మఱియు ననేకపాపహేతూద్భవంబులైనదుఃఖంబు లనేకకాలం బనుభవించి తదనుభూతావసానకాలంబునఁ గ్రమ్మఱ గర్భంబు ప్రవేశించి యిప్పటియట్ల జరామరణనరకసంభవంబులైనదుఃఖంబు లనుభవించుచుండు. 372

క. పుట్టును జావును జావును, బుట్టుకయును గాని జీవముల కొకచోటన్
నెట్టుకొని యుండఁజెల్లదు, మట్టినకర్మములు మారి మోచినకతనన్. 373

తే. అర్థ మార్జించునప్పుడు నది సురక్షి, తంబు గావించునప్పుడుఁ దద్వియోగ
మైనయప్పుడు దుఃఖంబె కాని తనకుఁ, గలిమి సుఖ మని చెప్పుట కానిపలుకు.

ఆ. ప్రాప్తిలేమి మేలుపడయుదు నని ప్రయా, సంబుతోడఁ దిరిగి సంఘటింప
కున్న దుఃఖపడుచునుండుఁ గోరనినాడు, కోరనైతి నను చుఁ గోరుచుండు. 375

క. వనితలుఁ జెలులుం జుట్టలుఁ, దనయులు క్షేత్రములు నిల్లు ధనధాన్యములున్
దనకును బోయినవచ్చిన, ఘనదుఃఖమె కాని మేలుకలుగదు సుమ్మీ. 376

ఆ. పరమదుఃఖపాదపమునకు బీజముల్, కర్మచయము లిట్టుగాననుభయ
కర్మమయశరీరకార్పాసబీజంబుఁ, బోలె నవధిలేక పుట్టుఁ బొలియు. 377

జన్మజరాదిక్లేశనివృత్తిహేతుభూత భగవచ్ఛబ్దవాసుదేవశబ్దవాచ్య వస్తువివేచనము.

తే. గర్భజన్మజరామృత్యుకాలముల శ, రీరిసంసారమార్తాండఘోరతాప
ములకుఁ జిక్కక ఘనమైన మోక్షతరువు, నీడనుండక సుఖ మేల నివ్వటిల్లు. 378

---

370 యామ్యకింకరులు=యమునిభటులు, కాలపాశంబులన్=యముని సంబంధములైనత్రాళ్లచేత, దండంబులన్= దుడ్డుగఱ్ఱలచేత, దుష్ప్రవేశంబులు=చొరరానివి, దుర్గమంబులు=పొందరానివి, వాలుకా=ఇసుక. 371 త్రెవ్వన్=తెగునట్లు, ఊషరకర్దమంబులన్ = చవుటిబురదలయందు, చదియన్=చదికిలఁబడునట్లు, పరమొండెములు=పరపుగలకబంధములు, మేడెము=గుదద్వారము. 372 అనుభూతావసానకాలంబునన్=అనుభవము తీరునట్టికాలమునందు. 373 నెట్టుకొని=నిలుకడకలిగి, చెల్లదు=సరిపడదు, మారి=మోఁతి. 374 కాని = యుక్తము కాని. 377 పాదపమునకున్ = వృక్షమునకు, కార్పాస

క. ఈయాత్యంతికదుఃఖము, పాయ నుపాయంబు వినుము పరముం బగుపా
రాయణభగవన్నామము, ధ్యేయం బని జ్ఞానవిదులు తెలిసిరి మొదలన్. 379

క. భగవత్ప్రాప్తికి హేతువు, లగుకర్మజ్ఞానయుగ్మ మాగమములచేఁ
దగులు వివేకముచేతను, జగతీసురముఖ్య చెప్పఁజను పూర్వమునన్. 380

వ. అది యెట్లంటేని యాగమమయంబును జ్ఞానమయంబును నైన శబ్దబ్రహ్మపర
బ్రహ్మంబులు రెండును దారుణంబైన యజ్ఞానమహాంధకారంబునకు సూర్యదీప్తుల
విధంబునఁ దేజరిల్లు శబ్దబ్రహ్మనిష్ణాత్ము లగుమహాత్ములకుఁగాని పరబ్రహ్మస్వరూ
పంబు దెలియదు కావున నీరెండుతెఱంగులు ఋగ్యజుస్సామవేదంబులయం
దును వేదవాదులచేతఁ జెప్పంబడునని చెప్పి మఱియు నిట్లనియె. 381

క. అనఘ యథర్వణవేదం, బున నివి యపరాపరాఖ్యములుగాఁ జెప్పం
జనుఁ బరమముక్తిహేతువు, వినుము పరము కర్మకాండవేదమయ మగున్.

క. పరవిద్య యనఁగ బ్రహ్మ, స్వరూప మగుట్టిపరము సర్వజ్ఞానో
త్కరమతులు దెలిసి తక్కిన, వెరవులకుం జనరు సద్వివేకము పేర్మిన్. 383

క. అవ్యయ మచింత్య మజరం, బవ్యక్తమరూప మజరమతి శుద్ధమజం
బవ్యాహత మనపాయము, భవ్యమకారణము సూవె బ్రహ్మం బనఘా. 384

ఆ. అదియె బ్రహ్మతత్వ మదియె పరమధామ
మదియె మోక్షువృత్త మదియె విష్ణు
పదము చిద్వికాస మది భగద్వాచ్య
మదియె తెలిసికొనుము హృదయమునను. 385

వ. స్వరూపరహితం బైనభగవద్వాచకం బుపచారమాత్రం బగునివ్వచనం బత్యంత
శుద్ధంబగు నణిమాదిమహైశ్వర్యధుర్యంబునునైన బ్రహ్మంబు నందచెప్పంబడుం
గావున భగవన్నామధేయంబునకు నిర్వచనంబు చెప్పెద. 386

క. విను సంభవంబు భర్తయు, నను రెండు భకారమునకు నర్థము పుట్టిం
చినదపి లయముం బొందిం, చినకతమున నర్థయుక్తిఁ జెప్పఁగ నమరున్. 387

క. తుర్యము విజ్ఞానమునై, శ్వర్యము సంపదయు యశము వైరాగ్యంబున్
వీర్యము నను నీయాఱును, నార్య భగ మనుచు విబుధులాడిరి మొదలన్.

తే. షడ్గుణైశ్వర్యమయచరాచరమహాప్ర
పంచమునఁ దాను దనలోఁ బ్రపంచమునువ
సించియున్న కారణమునఁ జేసి బుధుల
చే భగవదర్థ మీరీతిఁ జెప్పఁబడును. 389

వ. ఇట్టి భగవద్వాచకంబు పరబ్రహ్మస్వరూపి యైనవాసుదేవవాచకంబుగాని యితర

బీజంబు = పత్రివిత్తు. 379 ఆత్యంతిక = మేరలేనిదైన, ధ్యేయంబు = ధ్యానింపఁదగినది, తెలిసిరి = తెలిసికొనిరి. 384 అజరము = ముదిమిలేనిది, అజరంబు = పుట్టుకలేనిది, అవ్యాహతము = కొట్టు

దేవతావాచకంబుగా దీయర్థంబు తొల్లి జనకసంభవుం డైనకేశిధ్వజుం డను రాజర్షి ఖాండిక్యజనకున కుపదేశించెనని మైత్రేయుం డిట్లనియె. 390

కేశిధ్వజఖాండిక్యజనకసంవాదము.

క. మునివల్లభ కేశిధ్వజుఁ, డనఁగా ఖాండిక్యజనకుఁ డనఁగా నెవ్వా
రనఘాత్మ వారలకు రో, గనిమిత్తము వాద మేలగలిగెను మొదలన్. 391

క. అనవుడుఁ బరాశరుం డి, ట్లను జనకునికికులజుఁ డైనయమితధ్వజుఁ డ
త్యనఘునిఖాండిక్యునిలోఁ, కనుతుఁ గృతధ్వజునిఁ గాంచె గాదిలిసుతులన్. 392

వ. వారిరువురుం దండ్రిపరోక్షంబునఁ బైతృకంబైన రాజ్యంబు సమభాగంబుగా ననుభవించుచుండ నాకృతధ్వజనందనుం డైనకేశిధ్వజుండు మహాతపోధనుం డును ఆత్మవిద్యాపరాయణుండును, బలపరాక్రమధుర్యుండును నై యవిద్య వలన సంసారంబుఁ దరియింతునని నిశ్చయించి తండ్రి పిమ్మట నాత్మీయరాజ్య భోగంబు ననుభవించుచుండె. 393

తే. కర్మమార్గమునను ఖాండిక్యజనకుండు, వసుధ యేలుచుండె వారిలోనఁ
గడువిరోధమైన ఖాండిక్యు గెలిచి కే, శిధ్వజుండు వాని సిరులు గొనియె. 394

క. ఖాండిక్యుఁడు సకలమహీ, మండలమును గోలుపోయి మంత్రులుఁ దానున్
జండతరదుర్గములలోఁ, నుండెను కేశిధ్వజుండ యుర్వర యేలన్. 395

మ. ఆకేశిధ్వజుఁ డొక్కనాఁ డొకమహాయజ్ఞంబు గావింపఁగా
నాకాలంబున ఘర్మధేనువు మహోగ్రారణ్యదేశంబులోఁ
జీకాకై పులిచేతఁ బట్టువడి చచ్చెన్ జచ్చినన్ దీనతన్
భూకాంతుండు మఘంబు మాని మిగులన్ దుఃఖాకులస్వాంతుఁడై. 396

వ. తదీయదోషంబునకుం దగినప్రాయశ్చిత్తంబు ఋత్విజుల నడిగిన వారెఱుంగక కశేరుం జెప్పిన నారాజమ్మునీంద్రు నడిగె నతండు భార్గవు నడుగుమనియె భార్గవుండు శునకునిం జెప్పిన నారాజు శునకు నడిగిన నతం డిట్లనియె. 397

మ. అవనీనాయక గోవధంబునకుఁ బ్రాయశ్చిత్తసత్కర్మముల్
వివరింపంగ భవద్విరోధి యగుఖాండిక్యుండు దా నేర్చువా
నివివేకంబునఁ బోల వెట్టి మతులన్ నీవేగి యారాజయో
గివరున్ వేఁడుము వానిచిత్త మకలంకీభూత మెప్పట్టునన్. 398

క. అనిచెప్పి శునకుఁ డెందేఁ, జనియెను గేశిధ్వజుండు సందేహములె
ల్లను విడిచి పూర్వవైరము, మనమునఁ జొరనీక కడుసమంజసవృత్తిన్. 399

పడనిది, భవ్యము = మేలైనది. 393 అవిద్యవలన = కర్మానుష్ఠానమువలన, తరియింతును = దాఁటుదును, 396 ఘర్మధేనువు = ప్రవర్గ్యమునందలి హావిర్విశేషముకొఱకు పాలుపిదుకునట్టియావు, (ఘర్మము = ప్రవర్గ్యమునందలిహావిర్విశేషము, ప్రవర్గ్యము = అగ్నిష్టోమాద్యంగభూతమైన యాగవిశేషము.) 395 అకలంకీభూతము = కలంకములేనిది. 399 సమంజస = యోగ్యమైన.

వ. కృష్ణాజినపరివృతుండును మృగశృంగహస్తుండును నై రథంబెక్కి యొక్కండును ఖాండిక్యుకడకు నరిగె ని ట్లనతిదూరంబునవచ్చు కేశిధ్వజుం బొడగాంచి పూర్వవైరంబు దలంచి ససంభ్రమంబుగా మంత్రులు తమరాజుతో నిట్లనిరి.

మ. మనశత్రుం డిదె జోడుమైఁ బొదివి భీమం బైనఖడ్గంబు గై
కొని తేరెక్కి రణంబుసేయ నిదె పైకొన్నాఁడు వీఁడొంటిపా
టునఁ జిక్కెన్ వధియింతమంచుఁ గడు నాటోపంబు దీపింప బో
రున శస్త్రాస్త్రచయంబు గైకొని మహారోషంబునన్ జేరినన్. 401

క. వారలఁ గనుఁగొని వినయము, తోరంబుగ నతఁడు పలుకు దోర్బలమున మీ
తో రణముచేసి గెలువం, గారాను విరోధ మాత్మఁ గలుగదు నాకున్. 402

ఆ. క్రతువు సేయునపుడు ఘర్మధేనువు పులి, చేతఁ జచ్చె నందుఁ జెందునట్టి
పాతకంబు నన్నుఁ బాయఁ బ్రాయశ్చిత్త, విధు లొనర్పఁదగినబుధుల నరసి.

క. శునకమునివలన ఖాండి, క్యునికందువ యెఱిఁగి శాస్త్రకుశలుండగు నీ
తనిచే ధర్మరహస్యము, లొనరంగా నెఱుఁగవచ్చుచున్నాఁడఁ జూఁడీ. 404

వ. అనుటయు. 405

క. ఎక్కడి ధర్మరహస్యము, లెక్కడి చుట్టఱిక మింక నేటి వినయముల్
మొక్కలపు శత్రుఁ డొంటిన్, జిక్కినఁ జంపుటయె నీతి సిరులు వలసినన్. 406

క. అని మంత్రు లిట్లుపలికిన, విని ఖాండిక్యుండు మీరు వెఱ్ఱులు దోషం
బునవచ్చు నల్పసుఖములు, గని పుణ్యము పారలౌకికము లుడుగుదురే. 407

మ. వైరి నిరాయుధుం డగుచు వచ్చినఁ గాచుటకంటెఁ బుణ్యముల్
చేరునె క్రూరకర్మములచేఁ బరమార్థరహస్యవేది యీ
ధీరుఁడు పూర్వవైరము మదిం దలపోయక సాధువేష మే
పారఁగవచ్చి నన్నొకరహస్యము వేఁడినఁ జెప్పు టొప్పదే. 408

ఆ. అనుచు వారుఁ దాను నతనికి నెదురేగి
తోడుకపోయి ప్రియముతోడఁ బూజ
లొసఁగి కుశల మడిగి యున్నఖాండిక్యునిఁ
గాంచి కేశిధ్వజుఁడు గారవమున. 409

క. తన చనుదెంచినకార్యము, వినుపించిన నవ్విభుండు వేదోక్తముగా
ఘనపాపంబులు పాయఁద, గిన ప్రాయశ్చిత్తమునకుఁ గ్రియ లెఱిఁగించెన్.

వ. కేశిధ్వజుండు నతనివలన సమస్తంబును నెఱింగి మగిడి నిజనివాసంబునకు వచ్చి యథోక్తప్రకారంబులైన ప్రాయశ్చిత్తంబువలన దోషరహితుండై యజ్ఞంబు సాంగోపాంగంబుగా నాచరించి ఋత్విజులకు సదస్యులకు యథోక్తదక్షిణ లొసంగి దీనానాథజనంబులకుఁ గోరినధనంబు లెల్ల నొసంగి కృతకృత్యుండై యొక్కనాడు. 411

401 బోరునన్=దబ్బున. 404 కందువ=జ్ఞానముయొక్కస్థితిని. 406 మొక్కలపు=ముష్కరుఁడైన.

మ. అనురక్తిన్ దనపాతకంబులకుఁ బ్రాయశ్చిత్తకర్మంబు చె
ప్పినఖాండిక్యుని కిష్టమైనయవి సంప్రీతిన్ సమర్పింతు నే
నని కేశిధ్వజుఁ డాదరం బొదవ భృత్యామాత్యవర్గంబుతోఁ
జని వైదేహకులావతంసుఁ గని శశ్వద్భక్తితో నిట్లనున్. 412

ఆ. ఆత్మఁ బూర్వవైర మణుమాత్రమును లేక, పాతకంబుఁ దనకుఁ బాపినట్టి
గురుఁడవట్టి నీకు గురుదక్షిణార్థమే, మైన నిచ్చువాఁడ నడుగవలయు. 413

తే అనిన మంత్రులు ఖాండిక్యునానసంబు
చూచి మును గోలుపడిన యస్తోకరాజ్య
మహిమ లన్నియు నాతని మగుడ నడుగు
మనిన నవ్వుచు వారితో నాతఁ డనిరా. 414

తే. అర్థమార్జించుటయు రాజ్య మాసపడుట
యును బ్రధానులమత మదియొల్ల నితని
వలనఁ బరమార్థయోగంబుఁ దెలిసి బ్రహ్మ
పదము నొందెద నీయల్పఫలము లొల్ల. 415

మ. అని కేశిధ్వజుఁ జూచి యిట్లను మహాత్మా నాకు నీచేత మో
క్షనిరూఢం బగుయోగమార్గ మెఱుఁగంగా వేడ్కమైయున్నదీ
వినుతం బైనరహస్యమున్ దెలిపినన్ విజ్ఞానపారీణుఁగా
నొనరింపం దగునన్న నాతనికి నయ్యూర్వీశ్వరుం డిట్లనున్. 416

తే. రాజవల్లభులకు రాజ్యవైభవముల, కంటెఁ బ్రియము లెవ్విగలవు నీవు
పరులయొత్తులేని ధరణి నన్నడుగక, యనఘ యోగవిద్య యడిగి తేల. 417

వ. అనిన ఖాండిక్యుం డిట్లనియె. 418

ఆ. శత్రువరులఁ బోరఁ జంపుటయును బ్రజా, పాలనంబు భూమి యేలుటయును
ధరణివల్లభులకు ధర్మంబు లివి యుప, భోగకారణములు భోగులకును 419

సీ. అవనీశ వినుమ విద్యకు మూలమగు సిరిబంధంబు కడలేనిపాతకముల
వలనఁ గల్గినయర్థములు ధర్మములకు నిరోధంబులగు సత్పురుషులు క్షత్ర
బంధులఁ బ్రార్థించి వడసిన యర్థముల్ మేలుగాఁ దలఁపరు మీఁదుదెలిసి
కావున నజ్ఞానకారణం బైనయీరాజ్యంబు మమతలఁ గ్రాఁగనున్న

తే. చెడుగుగోరు నహంమానసీధుపాన, మత్తచిత్తులనడతలు మాకు లేవు
దివ్యయోగంబు మా కుపదేశ మిమ్ము, తక్కినవి యేమియిచ్చినఁ దలఁప నొల్ల.

వ. అనినం గేశిధ్వజుం డిట్లనియె. 421

---

414 అస్తోక = అధికమైన. 417 ఒత్తుఁబొత్తడి - తొందర. 420 క్షత్రబంధులన్ = నీచులగు రాజులను, మీఁదు = అనాగతమును, అహంమానసీధుపానమత్తచిత్తులనడతలు = నేనను గర్వము నెడు మద్యపానముచేత మత్తుగొన్న మనసుగలవారి ప్రవర్తనములు.

కేశిధ్వజుండు ఖాండిక్యజనకునకు యోగవిద్య నుపదేశించుట.

ఆ. ఏనవిద్యవలన నెప్పుడు మృత్యువు, నోడుతు ననుచుఁ దలఁచుచుంటఁ జేసి
యవనిరాజ్యమెల్ల నంచితైశ్వర్యమై, కానిపించు నంతకాలములను. 422

ఆ. ఆత్మగాని వస్తువం దాత్మ యిది యని, తలఁపుసేయుటయును దనకు రాని
సొమ్ము తనది యనెడిచులుకఁదనంబు బీ, జము లవిద్యయనెడిపాలమునకు. 423

క. ఈపాంచభౌతికంబై, దీపించినదేహమునను దేహి మహామో
హోపాధికుఁడై యహమిక, యాపాదించుచు దురాత్ముఁడై యెల్లపుడున్. 424

ఆ. పంచభూతములకు బాహ్యమైయున్న నీ, యాత్మయందు నున్నయాత్మబుద్ధి
నీకళేబరముల నెవ్వఁడు సేయును, వసుధ గుమతి యైనవాఁడె కాక. 425

ఆ. ఈకళేబరముల కెప్పుడు నుపభోగ, కారణంబులైన దారగృహాధ
నాదులందు మమత లనయంబుఁ గావించు, వాఁడె దుర్వివేకి వసుమతీశ. 426

క. పురుషుఁ డుపభోగవాంఛా, పరుఁడై దేహముల నిలిచి బహుకర్మంబుల్
పరువడి నొనర్చుఁ గర్మో, త్కరములు బంధముల కెల్లఁ గారణమయ్యెన్. 427

క. పార్థివమగు నీదేహము, పార్థివవర్గముల చేతఁ బరితుష్టమగుణ
స్వార్థముగ మద్గృహంబులు, పార్థివ మృజ్జలము చేతఁ బదిలమగుగతిన్. 428

ఆ. శతసహస్రకోటిసంఖ్యలు గలుగుసం, సారవర్గములను సంచరించి
ప్రాణివాసనలను రేణువులోఁ జిక్కి, మోహగహనమధ్యమునఁ జరించు. 429

---

422 అవిద్యవలనన్ = వర్ణాశ్రమవిహితకర్మానుష్ఠానమువలన, మృత్యువున్ = జ్ఞానవిరోధియుఁ బునర్జన్మకారణంబునగు ప్రారబ్ధకర్మమును, ఒడుతున్ = గెలిచెదను, అంచితైశ్వర్యమై = పూజింపఁబడిన ఐశ్వర్యముగలదై - భగవత్ప్రీత్యర్థయజ్ఞాది సత్కర్మోపయుక్తమగుటవలన నీరాజ్యైశ్వర్యమునకు పూజితత్వము. [ఏతత్కథాసంగ్రహము - కేశిధ్వజుండను రాజయోగి తాను మిక్కిలి జ్ఞాననిష్ఠుండైనను అవిద్యచేత మృత్యువును తరించి విద్యచేత మోక్షమును బొందుదురు అనునీయర్థముగల ఉపనిషద్వాక్యమునను సరించి భగవత్ప్రీణనబుద్ధిచే బహువిధములైన యజ్ఞములు సేయుచుండ నందొకయజ్ఞంబున ధర్మధేనువునకు పులివలన నపాయము సంభవింపఁగాఁ దత్ప్రాయశ్చిత్తక్రమమును కర్మనిష్ఠాగ్రేసరుఁడైన ఖాండిక్యజనకునివలనఁ దెలిసికొని యాయజ్ఞమును సమాప్తినొందించి తనకుఁ బ్రాయశ్చిత్తక్రమంబు నుపదేశించినఖాండిక్యజనకునకు గురుదక్షిణ సమర్పింప నుద్యుక్తుండై వచ్చి యిష్టమైనదానిఁ గోరుమని ప్రార్థించెను. ఆరాజర్షి నిస్స్పృహుండుగావున రాజ్యాదులేవియుఁ గోర్లక యోగవిద్య నుపదేశింపుమని వేఁడగా నట్లే కేశిధ్వజుండాయనకు యోగవిద్య నుపదేశించెను. అవిద్యయనఁగా వర్ణాశ్రమోచితశ్రౌతస్మార్తకర్మము. విద్యయనఁగా జ్ఞానము. మృత్యువనఁగా సంరము]. 423 అట్టికర్మమును ఆత్మానాత్మభేదములేక అహంకారమమకారాదులతోఁ జేసిన నది బంధహేతువగునని యవిద్యాస్వరూపమును జెప్పుచున్నాఁడు. ఆత్మగానివస్తువందు = ఆత్మగాని దేహమునందు, ఆత్మయిదియని = ఈదేహము నేనని, అవిద్యయనెడు = సంసారమే ఫలముగాఁగల కామ్యకర్మమనెడు పాలమునకున్ = వృక్షమునకు. 427 పరువడిన్ = క్రమముగా, బంధములకు = పునర్జన్మరూపమైన బంధములకు. 428 పార్థివమగు నీదేహము = పృథివీసంబంధియైన యీశరీరము, పార్థివవర్గములచేత = పృథివీసంబంధములైన అన్నపానాదిసమూహములచేత, పార్థివ = రాజా,

ఆ. కన్నులందు ధూళిగప్పినతెరువరి, వేఁడి నీళ్లవలన విశదదృష్టి
నొందినట్లు కర్మయుతమైన యజ్ఞాన, మనఘ బోధవలన నణఁగిపోవు. 430

వ. అజ్ఞానంబు విడిచినపుడె మోక్షంబుగలుగును. 431

క. శీతలజలములు దహనము, చేతం గడునుష్ణమైన చెలువున మమకా
రాతిశయం బగు ప్రకృతిప, రీతంబై కుందుఁ బో శరీరి నరేంద్రా. 432

వ. కావునసకలకల్మషవియోగంబును గైవల్యమార్గసంయోగంబునునైనయోగంబు
నేర్పుటకంటె మోక్షసాధంబు లేదనినఁ గేశిధ్వజునకు ఖాండిక్యుం డిట్లనియె

ఆ నిమికులంబునందు నీకంటె యోగవి, ద్యాఘనుండుపుట్టఁ డవనిలోనఁ
గాన యోగవిద్యగారవంబున నాకుఁ, జెప్పి ననుఁ గృతార్థుఁ జేయవలయు. 434

వ. అనిన నతండు ప్రసన్నహృదయుండై ఖాండిక్యున కిట్లనియె. 435

సీ. జగతీశ బంధమోక్షములకు హేతువు చిత్త మాచిత్త మశేషవిషయ
తతిఁగూడెనేని బంధము నొందుఁ గూడక యున్న మోక్షంబును నొందుచుండు
గావున మనసు నానావిషయములకుఁ బోనీక బ్రహ్మంబుఁ బొందెనేని
నాత్మభావముఁ బొందు నయము సూదంటురాతికి వశమైనట్లు ప్రకటమైన

తే. వాసనలచేత నాత్మభావమునఁ బొందుఁ
బ్రాణి యాత్మప్రయత్నసంపదలఁ గడు న
పేక్షగలబుద్ధితోనుండి యెల్లప్రొద్దు
నొనర బ్రహ్మంబుఁ దలఁచుట యోగమగును. 436

ఆ. అట్టి యోగవిద్యయందు నిరూఢుఁడై, యున్నవాఁడె దివ్యయోగనిరతుఁ
డతఁడె మోక్షయుక్తుఁ డతఁడె సమాధిసం,పన్నుఁ డతఁడె బ్రహ్మపారగుండు.

ఆ. యోగపరుఁడు దివ్యయోగవిద్యాభ్యాస, మాచరించుచుండ నంతరాయ
మయ్యెనేని వాని కన్యజన్మమునందు, నైన ముక్తిగలుగు మానవేంద్ర. 438

ఆ. అప్రతిగ్రహంబు నతిశౌచమును నహింసయు నిజంబు బ్రహ్మచర్యమతము
నాత్మవశముఁ జేయునదియు నస్తేయంబు,యోగఫలము గోరకుండుటయును.

యమనియమాదియోగలక్షణములు.

క ఏచిన నియతియుఁ దపమును, శౌచము వేదమును గలిగి సంతోషముతో
వాచవులు విడిచి బ్రహ్మముఁ, జూచుట యమయోగమండ్రు సుజనులు మొదలన్

తే మనుజవల్లభ యవియె కామ్యంబులైన
కడువిశేషఫలంబులు గలుగఁజేయు
వినుము కామ్యంబు లగునేని వినుతమోక్ష
సిద్ధి గావించుఁ బ్రాణికి సిద్ధముగను. 441

---

432 పరీతంబై = చుట్టఁబడినదికాఁగా. 436 అయము = ఇనుము. 43౮. అంతరాయము = విఘ్నము. 439 అప్రతిగ్రహంబు = దానముపుచ్చుకొనమి, అస్తేయము = దొంగిలింపమి.

క. సకలాసనములలోపల, నొకభద్రాసనము పూని యోగియు గుణపం
చకయుతముగఁ దనచిత్తముఁ, బ్రకటబ్రహ్మమునఁ గూర్పఁబడ నియమ మగున్.

ఆ. ఒలసి ప్రాణవాయువులఁ దనవశముగాఁ, జేసి బ్రహ్మతత్త్వసిద్ధిఁ గాంచి
యోగమార్గసరణినుంట ప్రాణాయామ, యోగమంద్రు పరమయోగవిదులు.

తే. ఊర్ధ్వముఖమైన ప్రాణవాయువు నధోము
ఖమున వర్తిలునయ్యపానము పరస్ప
రాభిభవములు గాకుండ నాపమాన
మొనరనిలుపుట లంబనయోగమంద్రు. 444

క. ఆలంబయోగవిద్యా, శీలతశబ్దాదులకు వశీకర మగున
తూలిఁ దనవశముఁ జేయుట, వాలినఁ బ్రత్యాహారాఖ్యవరయోగముగున్. 445

తే. ఇట్టియోగంబులెల్ల నరేంద్ర పరమ
పావనుం డైనయిందిరాపతికి స్థూల
రూపములు వీనినెఱుఁగక రూఢిగాఁగ
సూక్ష్మరూపంబు దెలియదు సులభముగను. 446

క. అనవుడు ఖాండిక్యుం డిట్లను సకలాధారుఁ డైనహరి నేగతి భా
వనచేసి యోగి మోక్షం, బునఁ బొందు నెఱుంగవలయుఁ బో నాకనినన్. 447

భావనాత్రయవివరణము.

వ. కేశిధ్వజుం డిట్లనియె. 448

సీ. యోగిచిత్తంబున నోరంతప్రొద్దును దీపించువిష్ణునిదివ్యమూర్తి
స్థూలరూపంబును సూక్ష్మరూపంబును నై యుండు నిది యపరాపరాఖ్య
సంజ్ఞలఁ జెప్పంగఁ జను నివియన్నియు భావనాత్రితయసంపత్తివలన
నెఱుఁగంగఁదగు నివి యేర్పడఁ జెప్పెదఁ బ్రహ్మభావనయును బరమకర్మ

తే. భావనయు బ్రహ్మకర్మాఖ్యభావనయు న
నంగ నీభావనలచేత నంగజాత
గురుఁడు భావింపఁగాఁబడి పరమమైన
మోక్షపద మిచ్చు ముక్తికాముకులకెల్ల 449

చ. హరిపదభక్తులైనసనకాదిమునీంద్రులు బ్రహ్మభావనా
పరులు పురందరాదినిరపాయచరిత్రులు కర్మభావనా
పరిచితు లబ్జజాదు లగుభవ్యవివేకులు బ్రహ్మకర్మత
త్పరతరదివ్యభావనలఁ బాటిలినారు పురాతనంబులన్. 450

443 ఒలసి=ఆకర్షించి. 445 అక్షాళిక్=ఇంద్రియసమూహమును, 450 అబ్జజాదులు=బ్రహ్మమొదలగు

క. ఈమూఁడుభావనలచే, నేమఱక ముకుందుఁ దలఁచి యెప్పుడు యోగ
శ్రీమహితబుద్ధినుండుట, భూమీశ్వర ధారణాఖ్యముగఁ జెప్పఁబడున్. 451

తే. ఈచరాచరమైనట్టి యీప్రపంచ
మీశ్వరునిస్థూలరూపంబ యెఱిఁగికొనుము
మానవేంద్రసత్తామాత్రమైనమూర్తి
నమరుసూక్ష్మరూపమైనపరాపరములు. 452

తే. స్థూలసూక్ష్మరూపంబులతోడి వాసు
దేవు నెవ్వాఁడు భావనాత్రితయకలిత
బుద్ధిఁ దలపోయు నతఁడెపో భూవరేణ్య
ధ్యాని యాత్మజ్ఞులకు నీమతంబు మేలు. 453

తే. విష్ణుశక్తి చరాచరవితతియందుఁ, దారతమ్యప్రవృత్తులఁ దనరియుండు
నట్టి జగదాత్మకుం డైనయాదిదేవు, భేదవాదులు చూతురు భేదముగను. 454

వ. ఇవ్విధంబునఁ జెప్పంబడిన యోగవిద్యాభ్యాసంబువలన జితశ్రము లయినమహా
త్ములయాత్మయందుఁ బ్రకాశితుండయి పరమాత్ముం డయినలక్ష్మీకాంతుండు
మనోజనితంబు లయినకిల్బిషంబుల నణంచి పరమసాధనంబు లైనశుభంబులఁ
గావించునని యిట్లు సంక్షేపరూపంబుగా నధ్యాత్మవిషయం బుపదేశించినఁ
గృతార్థుండై ఖాండిక్యుం డిట్లనియె. 455

క. నృపచంద్ర నీవు నాకిపు, డుపదేశముచేసినట్టి యోగమువలనన్
విపులజ్ఞానము వొడమెను, ప్రసన్నమయ్యె మనసు పద్మాక్షునిపై. 456

వ. అని బహుప్రకారంబులం బూజించినం బ్రీతుండై కేశిధ్వజుండు నిజపురంబున
కరిగె ఖాండిక్యుండును దనరాజ్యంబునకుఁ గుమారునిం బట్టంబుగట్టి యోగ
విద్యాభ్యాసంబువలన సకలసుఖంబులం బడసి సుఖంబుండె నంత. 457

క. ఘననుతుఁ డగుకేశిధ్వజ, జనకుఁడు తనమిథిల కరిగి సత్కర్మములన్
వనజాయతాక్షు నారా, ధనసేయుచుఁ బెక్కుసప్తతంతులు సేసెన్. 458

ఆ. ఇవ్విధమున నతఁ డనేకయజ్ఞంబులు, చేసి వాసుదేవుచేత సకల
వైభవములుఁ బడసి ప్రాభవం బేపార, లీలతో ధరిత్రి యేలుచుండె. 459

వ. ఇవ్విధంబున జనకచక్రవర్తి సకలశోభనకరుం డయినలక్ష్మీవల్లభుకృపాకటాక్షంబు
వలన ననేకపుత్రపౌత్రాభివృద్ధియును సముద్రవేలావలయిత వసుంధరాచక్ర
సామ్రాజ్యలక్ష్మీనివాసంబును అణిమాదిమహైశ్వర్యధుర్యప్రాభవంబును గలిగి
సకలలోకంబులు జయపెట్ట మిథిలాపురంబున రాజ్యంబుసేయుచుండె ననిపలికి
పరాశరుండు వెండియు నిట్లనియె 460

వాఖ్య. 458 సప్తతంతులు = యజ్ఞములు. 460 జనకచక్రవర్తి = జనకచక్రవర్తివంశజాతుఁడగు

తే. సర్గమన్వంతరప్రతిసర్గములును, వంశవంశానుచరితాభివర్ణనములు
నీకు నే వినిపించితి నిపుణఫణితి, నింక నెయ్యది విన నీకు నిష్టమనిన. 461

క. మైత్రేయుఁ డతని కిట్లను, ధాత్రీసురముఖ్య నీకతంబున జగదే
కత్రాణపరాయణుఁ డగు, ధాత్రీధరుకథలు వింటి ధన్యుఁడనైతిన్. 462

క. నాకింక నడుగఁదగినవి, యేకథలును లేవు చిత్త మెంతయు విశదం
బై కడలేక వివేక, శ్రీకంబై యున్నయది విశుద్ధచరిత్రా. 463

శా. దేవా నాహృదయంబులోనఁ గలసందేహాపనాయార్థమి
చ్ఛావృత్తిన్ గడుదుస్తరంబు లగుప్రశ్నల్ పెక్కు గావించి మీ
భావం బెంతయు నొవ్వఁజేసితిఁ గృపాపారీణతన్ మన్ననల్
గావింపం దగునన్న నమ్ముని కృపాలంకారుఁడై యిట్లనున్. 464

క. నీవు మును నాకుఁ జేసిన, సేవవలన దేవతలకు సిద్ధింపని యీ
శ్రీవిష్ణుపురాణము స, ద్భావముతోఁ జెప్పవలసెఁ బరమప్రీతిన్. 465

శ్రీవిష్ణుపురాణపఠనశ్రవణలేఖనాదిఫలవివేచనము.

సీ. దేవగంధర్వదైతేయాప్సరస్సిద్ధసాధ్య కిన్నరయక్షసన్మునీంద్ర
దనుజపలాశవిద్యాధరవసుపక్షిమృగసరీసృపపశుమేదినీశ
పుణ్యనదీనదారణ్యవర్ణాశ్రమసాగరగ్రహతారకాగజేంద్ర
వర్ణాశ్రమాచారవసుమతీవల్లభజననస్థితులులయసంచరాగ్ని
తే. హోత్రమన్వంతరర్తుమాసత్రికాల, వేదశాస్త్రపురాణముల్ విష్ణుమూర్తు
లేతదాఖ్యానములు విన్న నెల్లవారు, సకలశుభములు గాంతురు సన్మునీంద్ర.

మ. ఈసకలంబునన్ వినుతికెక్కిన విష్ణుపురాణసంహితన్
వ్రాసినఁ జేరుకొన్న వినినన్ బఠియించిన భక్తిఁ నర్చనల్
చేసినఁ బుణ్యవంతులకుఁ జెందు శుభంబులు భక్తవత్సలుం
డాసరసీరుహాక్షుఁడు దయన్ గృపచేయు నభీప్సితార్థముల్. 467

ఆ. అశ్వమేధవేళనవభృథస్నానంబు, చేసినట్టిఫలముఁ జెందు నరుఁడు
విమలభక్తితోడ విష్ణుపురాణంబు, సంతసమున విన్నఁ జదువుకొన్న. 468

క. మైత్రేయ ప్రయాగఁ గురు, క్షేత్రంబునఁ బుష్కరమునఁ గేశవపూజా
స్తోత్రములఁ గొలుచు ఫలము స, ర్వత్ర గలుగు నరున కీపురాణము విన్నన్.

ఆ. అనఘ యేఁడుకాల మగ్నిహోత్రము సువ్రత్త, ముగ నాచరించు తత్ఫలంబు
గాంచు మానవుం డొకానొకవేళ నే, తత్పురాణకథలు దగిలి విన్న. 470

శోభిల్లువాఁడు. 463 వివేకశ్రీకంబు = వివేకసంపదగలది. 464 సందేహాపనాయార్థము = సందే
హములఁబోఁగొట్టుటకొఱకు. 466 పలాశ = దిక్పాలకుఁడగునైరృతుఁడు. 470 తగిలి = ఆసక్తి

ఆ. ఒనర జ్యేష్ఠమాసమున సితద్వాదశి, యందు యమునఁ దీర్థమాడి మధుర
కరిగివిష్ణుఁ గొలిచినట్టి ఫలంబులు, కలుగు నీపురాణకథలు విన్న. 471

క. ఈవిష్ణుపురాణములో, నేవంకను నొక్కకథ సమాహితబుద్ధిన్
భావించి విన్నవారికి, భావజగురుఁ డశ్వమేధఫలము నొసంగున్. 472

క. శ్రావణమాసంబున నరుఁ, డీవిష్ణుపురాణకథల నేకాధ్యాయం
బేవంకఁ బఠనచేసినఁ, బోవును దుస్స్వప్నదోషములు మనుజులకున్. 473

శా. వేదోక్తంబుల బ్రాహ్మణోత్తముల కుర్వీదానగోదానక
న్యాదానంబులు మీరగాఁ గలుగుదానంబుల్ ప్రమోదంబుతో
నాదిత్యగ్రహణంబునన్ యమునలో నర్పించుపుణ్యంబు లా
పాదించున్ నరుఁ డీపురాణ మతితాత్పర్యంబుతో వ్రాసినన్. 474

క. దురితములు పాయుఁ గీర్తియు, హరిభక్తియుఁ గలుగు నాయు రారోగ్యము భా
సురతేజంబును బొందును, నరులకు నీకథలు విన్న నతిమోదమునన్. 475

క. విను నేను బులస్త్యమహా, మునివరమున నీపురాణము సమస్తంబున్
ఒనరఁగ నినువంటితపో, ధనునకు వినిపింపఁ గంటి ధన్యుఁడనైతిన్. 476

క. ఈకలియుగాంతమునను శ,మీకుఁడు నీచేత విని సమీచీనవచ
శ్శ్రీకరముగఁ బౌరాణికుఁ, డై కృతయుగమునను జదువు నతఁ డెల్లెడలన్. 477

ఉ. కావున నీపురాణము జగన్నుతమై కలికాలదోషముల్
పోవఁగఁ జేయు భక్తిపరిపూతముగా వినినన్ బఠించినన్
నీవు మహానుభావుఁడవు నీజననంబు పవిత్రమయ్యె ల
క్ష్మీవిభుభక్తి నేమఱకు చిత్తములోపలఁ దాపసోత్తమా. 478

క. అని యిబ్భంగిఁ బరాశర,ముని మైత్రేయునకు వేదమూలంబై పెం
పొనరినవిష్ణుపురాణము, వినిపించె సమాప్తముగ వివేకప్రౌఢిన్. 479

ఉ. సత్యవచోవిలాస రిపుశాసన సంగరపార్థ పల్లవా
దిత్య సమస్తబాంధవవిధేయ వనీపకపారిజాత సా
హిత్యకళాభివర్ధన మహీనుత వెన్నెలగంటిసూరయా

గలి. 471 సితద్వాదశి = శుక్లపక్షద్వాదశి. 472 ఏవంకన్ = ఏకట్టయినను. 474 మీరగాన్ = మొదలుగా, తాత్పర్యంబుతోన్ = తత్పరత్వముతో. 476 ఒనరఁగన్ = ఒప్పిదముగా. 477 సమీచీనవచశ్శ్రీకరముగన్ = మంచివాక్సంపదను గలుగఁ జేయునట్లు. 480 సత్యవచోవిలాస = సత్యవాక్యమే లీలాప్రవర్తనముగాఁగలవాఁడా, రిపుశాసన = పగవారిని శిక్షించువాఁడా, సంగరపార్థ = యుద్ధమునందు అర్జునుఁడా, పల్లవాదిత్య = పల్లవాదిత్యుఁడు అనుబిరుదుపేరుగలవాఁడా, వనీపకపారిజాత = యాచకులకు కల్పవృక్షమైనవాఁడా, సాహిత్యకళాభివర్ధన = సాహిత్యవిద్యను అభివృద్ధిపొందించువాఁడా, మహీనుత = లోకులచేత కొనియాడఁబడువాఁడా, వెన్నెల...సరోరుహా = వెన్నెల

మాత్యకవిత్వవైభవరమాపరిశోభితహృత్పయోరుహా. 480

క. తిరుమలతాతయవంశా, భరణశ్రీసింగరార్యపరమగురుకృపా
పరిపూర్ణహృదయయాచక, వరచేతఃకమలినీదివాకరమూర్తీ. 481

శ్రీరమణవృత్తము. సంగరధనంజయవిశాలమహిమాస్పదప్రశస్తగుణశోభితమహీభృ
త్పుంగవసభాభినయభూరిగుణమండిత నభోమణినిభప్రకటతేజ
స్సంగత మహాసుకవిసన్నుతచరిత్ర రిపుశాసనపరాక్రమకనద్ది
వ్యాంగదసముజ్జ్వలమహామణివిభాంచితపదాంబురుహ భావభవరూపా. 482

గద్యము. ఇది శ్రీమదమరనామాత్యపుత్ర హారితగోత్రపవిత్ర సుకవిజనవిధేయ వెన్నెలకంటిసూరయనామధేయప్రణీతంబైన యాదిమహాపురాణంబగు బ్రహ్మాండంబునందలి పరాశరసంహితయైన శ్రీవిష్ణుపురాణంబునందు బలదామోదరులు సాందీపునివలన విద్యాభ్యాసంబుసేయుటయు కాలయవనువధయును బలభద్రుండు వరుణదేవుచేత వరంబులుఁగొనుటయు రుక్మిణీకల్యాణంబును నరకాసురవధయును పారిజాతాపహరణంబును బాణాసురయుద్ధంబును పౌండ్రవాసుదేవునిమరణంబును దూర్వాసుశాపంబునయాదవులు పరలోకగతులగుటయు రామకృష్ణులపరోక్షంబును అష్టావక్రుచరిత్రంబును కలియుగధర్మంబును నైమిత్తికప్రాకృతాత్యంతికప్రళయంబులును కేశిధ్వజఖాండిక్య జనకసంవాదంబును యోగవిద్యాప్రశంసయు నన్నదిసర్వంబును అష్టమాశ్వాసము.

కంటిసూరయమంత్రియొక్క కవిత్వవైభవమనెడులక్ష్మిచేత మిక్కిలి వికసించిన హృదయకమలముగలవాఁడా. 481 యాచకవరచేతఃకమలినీదివాకరమూర్తీ = యాచకులయొక్క మంచిమనస్సులనెడు తామరకొలఁకులకు సూర్యస్వరూపుఁడా. 482 సంగరధనంజయ=యుద్ధమునందు అర్జునుఁడా, విశాలమహిమాస్పద = మిక్కుటమైనమహిమకు ఉనికిపట్టయినవాఁడా, ప్రశస్తగుణశోభిత = మేలైనగుణములచేతప్రకాశించువాఁడా, మహీభృత్పుంగవసభాభినయభూరిగుణమండిత = రాజశ్రేష్ఠులగోష్ఠిఁదగిన అభిప్రాయమునుసూచించెడి గొప్పగుణములచే అలంకరింపఁబడినవాఁడా, నభోమణినిభప్రకటతేజస్సంగత = సూర్యునితేజస్సువంటి తేజస్సును బయలుపఱచునట్టి తేజస్సుతో కూడినవాఁడా, మహాసుకవిసన్నుతచరిత్ర =గొప్పవారైనమంచికవులచే స్తోత్రముచేయఁబడినచరిత్రముగలవాఁడా, రిపు... పదాంబురుహ=శత్రువులనుశిక్షించునట్టిపరాక్రమముచేత ప్రకాశమానమై అప్రాకృతమైన భుజకీర్తులయందు వెలుఁగునట్టి గొప్పమణులయొక్క కాంతులచేత ఒప్పునట్టి పాదపద్మములుగలవాఁడా, పాదాక్రాంతులైన శత్రువులుగలవాఁడా యనుట. భావభవరూపా = మన్మథునిసౌందర్యమువంటి సౌందర్యముగలవాఁడా.

ఇది శ్రీమత్కౌశికకులతిలకానంతార్యవిరచితంబైన శ్రీ విష్ణుపురాణటీకాసంగ్రహము.

శ్రీవిష్ణుపురాణము - సంపూర్ణము.

కృష్ణం కమలపత్రాక్షం పుణ్యశ్రవణకీర్తనం
వాసుదేవం జగద్యోనిం నౌమి నారాయణం హరిం.
కృష్ణాయ యాదవేంద్రాయ జ్ఞానముద్రాయ యోగినే,
నాథాయ రుక్మిణీశాయ నమో వేదాంతవేదినే.
యదక్షరపరిభ్రష్టం మాత్రాహీనం చ యద్భవేత్,
తత్సర్వం క్షమ్యతాం దేవ నారాయణ నమోస్తుతే.

శ్రీ కృష్ణాయ పరబ్రహ్మణే నమః

చెన్నపురి: 'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము.

ఆంధ్ర గ్రంథములు.

పద్యకావ్యము.

	ప్రతి 1-కి రూ.	అ.
అచ్చ తెనుఁగు రామాయణము, శుద్ధప్రతి	1	4
డిటో కాలికో బైండు	1	10
అడవిమల్లెలు, ఎనమండ్ర నారాయణమూర్తి గారిది	0	8
అధ్యాత్మరామాయణము, క్రొత్త కూర్పు	1	8
అనంతుని ఛందము, ఛందోదర్పణం	0	14
అనిరుద్ధచరిత్రము, కనుపర్తి అబ్బయామాత్య ప్రణీతము	0	8
డిటో కాలికో బైండు	0	14
అప్పకవీయము, శ్రీగిడుగు రామమూర్తి పంతులు గారి విమర్శతో నున్నది.	2	8
అంబరీషోపాఖ్యానము, సటీక (భాగవతములోనిది)	0	4
ఆంజనేయదండకము, హనుమద్దండకము	0	2
ఆంధ్రభాగవతము, పోతనామాత్య ప్రణీతము, ఇదివఱకు ముద్రితమైన ప్రతులకన్న అన్నివిధముల బాగుగనున్నది	5	8
,, అత్యుత్తమప్రతి, 2 సంపుటలు	7	8
,, 3 సంపుటములు	9	0
శ్రీమదాంధ్రభారతము, పద్యకావ్యము- 7 సంపుటముల ప్రతి	14	0
3 సంపుటముల ప్రతి	13	0
ఆది, సభాపర్వములుగల సంపుటం	2	0
ఆరణ్యపర్వము	2	0

	ప్రతి 1-కి రూ.	అ.
విరాటోద్యోగపర్వములు	2	0
భీష్మద్రోణపర్వములు	2	0
కర్ణశల్యసౌప్తికస్త్రీపర్వములు	2	0
శాంతిపర్వము	2	0
ఆనుశాసనిక, అశ్వమేధ, ఆశ్రమవాస, మౌసల, మహాప్రస్థానిక, స్వర్గారోహణపర్వములుగల సంపుటము	2	0
ఆదిపంచకము, ఒకటేసంపుటము	5	8
యుద్ధపంచకము స్త్రీపర్వము	~~3~~	~~12~~
శాంతిసప్తకము	3	12
ఆదిపర్వముమాత్రము, పెద్దచ్చు, చిన్నసైజు	1	8
ఆంధ్రభారత విమర్శనము, మల్లాది సూర్యనారాయణశాస్త్రి	0	8
ఆనందరంగరాట్ఛందము, కాలికో	1	8
ఆంధ్ర శ్రీమద్రామాయణము; కావ్యస్మృతితీర్థ జనమంచి శేషాద్రిశర్మ కృతము, 3 సంపుటములు	12	0
డిటో 7 సంపుటములు	14	0
ఆంధ్రబ్రహ్మాండపురాణము	5	0
ఆంధ్రలలితోపాఖ్యానము	1	8
ఆంధ్రభాషాభూషణము	0	2
ఆంధ్రభాషార్ణవము, అట్టబైండు	0	12
,, కాలికో బైండు	1	2
ఆంధ్రనామసంగ్రహము, ఆంధ్రనామశేషము, సాంబనిఘంటువు, టీకానుక్రమణికాసహితము	0	12
డిటో కాలికో బైండు	1	0

	ప్రతి 1-కి రూ.	అ.
ఆంధ్రచంద్రాలోకము, సటీక	0	8
కవిసంశయవిచ్ఛేదము, అడిదము సూరకవిది	0	6
ఉత్తరరామాయణము, కంకంటి పాపరాజప్రణీతము, చక్కని కూర్పు గిల్టుబైండు	2	0
ఉత్తరహరివంశము, నాచనసోమనాథ కృతము	1	8
కవికర్ణరసాయనము, (మాంధాత చరిత్రలోనిది)	1	8
డిటో మేలుప్రతి, కాలికో	1	14
కళాపూర్ణోదయము, దశపరి కాగితములు	2	4
కాశీఖండము, చక్కనిక్రొత్తకూర్పు	1	8
డిటో కాలికోబైండు	1	12
కుచేలోపాఖ్యానము, సటీక, (భాగవతములోనిది)	0	4
డిటో గట్టుప్రభుకృతము	0	6
కృష్ణరాయవిజయము, కుమార ధూర్జటికృతము	0	8
గజేంద్రమోక్షము, సటీక, చక్కని కూర్పు	0	6
డిటో కాలికోబైండు	0	8
గద్యపద్యసంగ్రహము	0	10
గోపీనాథరామాయణము, 2 సంపుటములు, శ్రీమద్రామాయణమునకు సరిదైనపద్యము, కవనము మిక్కిలి సొంపు; పీఠిక అతి విపులము	7	8
భాస్కరరామాయణము	4	0

	ప్రతి 1-కి రూ.	అ.
గరుడాచలము, యక్షగానము, పెద్దచ్చు	0	2
చాటుపద్యమణిమంజరి, క్రొత్త కూర్పు, ప్రథమభాగము	1	4
డిటో రెండవ భాగము, సాధారణప్రతి	1	6
డిటో మేలుప్రతి, గ్లేజుకాకితం	1	10
చెన్నబసవపురాణము, పాపకవి కృతము	1	2
జైమినిభారతము, అశ్వమేధపర్వం	1	0
డిటో కాలికోబైండు	1	6
తెనుఁగుసమస్యలు	0	2
దశకుమారచరిత్రము, పద్యకావ్యము, కేతనకవికృతము, చక్కనిప్రతి	1	8
డిటో కాలికోబైండు	1	12
దశావతారచరిత్ర, నూతనముద్రిత	2	0
దశరాపద్యములు	0	2
నరసభూపాలీయము, అట్టబైండు	0	10
డిటో మేలుప్రతి, కాలికో	1	0
నలోపాఖ్యానము, సటీక	0	6
నలచరిత్ర, ద్విపద	0	14
నిర్వచనోత్తరరామాయణము మేలుప్రతి	1	0
నీతిపద్యసంగ్రహము, సటిప్పణము	0	4
నిరంకుశోపాఖ్యానము, రుద్రకవి కృతము	0	6
నీలాసుందరీపరిణయము, కూచిమంచి తిమ్మకవికృతము	0	4
డిటో కాలికోబైండు	0	8
బ్రహ్మోత్తరఖండము	1	0

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్
292, ఎస్ప్లనేడ్, చెన్నపురి. ఈ.